శ్రీమదాంధ్ర

పద్మపురాణము

(సృష్టిఖండము)

తృతీయసంపుటము

శ్రీమహిసూరమహారాజాస్థానమహావిద్వాన్

కావ్యకళానిధి ఆశుకవికేసరి విద్యాభూషణ శతావధాని

పిసుపాటి చిదంబరశాస్త్రి ప్రణీతము

శ్రీ పిసుపాటి లక్ష్మీనారాయణ, B. A.. B. L , Advocate గారి

ద్రవ్యసాహాయ్యమున ముద్రింపఁబడినది

ప్రకాశకుఁడు

పిసుపాటి సుబ్రహ్మణ్యశాస్త్రి

చిదంబరగ్రంథమాల

రామారావుపేఁట - కాకినాడ

1956


శ్రీ [illegible]

ప్రథమసంపుటము	క్యాలికో బైండు	3 0 0
ద్వితీయసంపుటము	,,	1 0 0
తృతీయసంపుటము	,,	5—0 0
చతుర్థసంపుటము	,,	6—0—0

పుస్తకములు దొరకుచోటు

శ్రీ చిదంబర గ్రంథమాల

రామారావుపేట, కాకినాడ



తృతీయసంపుటముద్రణపర్యాప్తద్రవ్యదాత

శ్రీ పిసుపాటి లక్ష్మీనారాయణగారు, B.A., B.L., Advocate.

వారి ధర్మపత్ని సౌభాగ్యవతి కమలాంబగారు

వంశావతారము

గీ. శ్రీ మదాంధ్రపురంధ్రిక శీర్ష రత్న
భూషణంబును నిగమార్థపోషణంబు
నై సమాంధ్రపద్మపురాణమందు నాద్య
సంపుట [illegible] మందు. 1

గీ. తెలుఁగు [illegible] గడ్డ [illegible]
ననువగు [illegible]
[illegible] యుండె నందు
[illegible] లు [illegible]. 2

ఉ. [illegible] రసామృతపిచిడోలఁ దేం
[illegible] గలభావము లుబ్బిపాఱ నే
నిప్పగిదిన్ రచించి [illegible] బద్దెము లప్పురాణపుం
గొప్పతనంబు మెల్మియును గోవిదబృందము మెచ్చునట్లుగన్. 3

సీ. తనశక్తికోలఁదిని వెనుదీయఁబోక పా
త్రుల కుపకారంబు సలుపువాఁడు
తనుజన్మ లనునట్లు లనుజన్మలను సర్వ
విధములఁ గాపాడు పథమువాఁడు
పోయిన వచ్చినఁ బోగులక విజ్ఞప్తిఁ
గక యెల్లకాలంబుఁ గడపువాఁడు
కొండ పైఁబడినను గూడఁ జలింపని
నిండుమనంబుతో నుండువాఁడు

గీ. శ్రీభరద్వాజగోత్రాబ్ధిశీతకరుఁడు
భద్రభావుండు వెలనాటిబ్రాహ్మణుండు
గురుఁడు భ్రాత చిదంబరకోవిదుండు
నిలుచుఁగావుత మన్మనోనిలయమందు. 4

సీ. సంస్కృతాంధ్రములందు సవిమర్శసాహిత్య
మార్జించి ప్రకటించి యశము నించెఁ
బాపాపహం బైన శ్రీపాదుకాదీక్ష
చేకొని తేజంబుచేత మించెఁ
[illegible] రామాయణశాస్త్ర
పాండిత్యమునఁ బేరు [illegible]

శతసహస్రము లక్షశతవధానములందు
ననుపమోన్మేషధీజవము జెలఁగ

గీ. నేమహామహుఁ డసమధీమహత్త్వ
భావనత్వవిపశ్చిత్త్వభాసురుండొ
యతఁడు మాపూర్వపుణ్యంబుకతన మాకు
భ్రాత యయ్యెఁ జిదంబరప్రాజ్ఞమౌళి. 5

సీ. అలరి పద్యముఁ జెప్ప నది మహావిశాల మై
శ్రోతృపద్ధ్వంసంబు సలిపె దీఱు
అలరి కృతి రచింప నది యిష్టదైవమై
కోర్కె లెల్లను సమకూర్చి తీఱు
సరసి గ్రంథము వ్రాయ నది వేదవాక్యమై
తత్త్వవేత్తల నెల్లఁ దనిపె దీఱు
గదలి యాశువు నల్ల నది మోహనాస్త్రమై
సభ్యసమ్మోహంబు సలిపె దీఱు

గీ. నేమహామహుఁ డివిధ ధీమహత్త్వ
నిగ్రహానుగ్రహాత్త్వాదిసుగ్రహుండొ
యతఁడు మాపూర్వపుణ్యంబుకతన మాకు
భ్రాత యయ్యెఁ జిదంబరప్రాజ్ఞమౌళి. 6

సీ. పలుకుపలుకున రసం బొలుకఁ గావ్యము లల్లి
జగదేకవిఖ్యాతి సంతరించె
నాసేతుహిమభూధరాంతసత్సభలందు
నవధానములు సేసి యవఘళించె
నాంధ్రపద్మపురాణ మనునాత్మజాతను
వారణాసీశ్వరవరున కిచ్చె
సూర్యరాయనిఘంటుసూక్తులు ఘటియించి
యఖిలాంధ్రవిబుధుల కందఁజేసెఁ.

గీ. చెప్పలేనంతవాఙ్మయసృష్టి చేసి
సత్యధర్మదయాశౌచనిత్యవస్తు
తత్త్వముల బోధగావించి ధన్యుఁ డయ్యె
శ్రీచిదంబరకవిచంద్రశేఖరుండు. 7

సీ. మేలిమిబంగారుడాలు మేలొనరింపఁ
వెలిన నెమ్మేనిచాయ గలిగి
గంగాప్రవాహంబుగాఁ బ్రాఁకు గీఱంగిఁ
గాఢద్రావిడవాగ్జాలకలన గలిగి
నేవెల్లుకగణాలవెలుఁగును గిలిగించు
నాలప్రభాభాసుభరము గలిగి
మౌనీంద్రజపనిష్ఠమహిమంబు గలిగి చాలు
దేవతోపాసనాదీక్ష గలిగి.

గీ. స్వీయజననంబుతోడ దేశీయులెల్ల
ధన్యు లగునట్లు చేసినధన్యతముఁడు
శ్రీచిదంబరకవిచంద్రశేఖరుండు
నిలుచుఁగావుత మస్మనోనిలయమందు. ౪

సీ. సత్కీర్తి నిలిచిన లక్షాధిపతి నైనఁ
బిచ్చగాని నొనర్చుబిరుదులాఁడు
పట్టుపట్టినయెడఁ బార్థివేంద్రుల నైనఁ
జేతులు జోడింపఁజేయువాఁడు
ఎదురువాదము సేయ నెంతపండితు నైన
'దాసోఽహ' మనిపించువాసివాఁడు
సుకవిమార్గముఁ ద్రొక్కు సుకవిశేఖరు నైన
నో రెత్తనీయనితీరువాఁడు

గీ. భరతఖండమహారాజపండితేంద్ర
సభలలోపల దిగ్జయస్తంభములను
నాఁటియున్నాఁడు వంగవోల్ నాఁటివాఁడు
శ్రీచిదంబరసుకవీంద్రశేఖరుండు. ౫

సీ. శ్రీజగద్గురు వైన శృంగేరిమఠనేత
నానందలహరి నోలాడఁజేసి
కోసలాలంకారు వ్యాసరాయమఠేశు
నుత్సాహడోల నుయ్యాలలూఁచి
ప్రతివాదిగజసింహుఁ బరకాలపీఠేంద్రు
మఱపుమున్నీటిలో మున్గఁజేసి
సంతతస్వతంత్రుని మంత్రాలయమఠేశు
నాశ్చర్యవని నృత్యమాడఁజేసి

గీ. వ్యాకరణాగవిగంగాదిభాగవతుల
పతాల నై దుష్యమో హాతిమతులఁ జేసి
నున్నసలు దీవనలను గైకొన్నవాఁడు
శ్రీచిదంబరకవీంద్రశేఖరుండు. ||10||

సీ. నవచల్లియున్నాఁడు పశ్వమోహానికిఁ
విభవంబు మైసూరుప్రభుని చెంతఁ
గుడియించియున్నాఁడు సరసవాగమృతంబు
సర్వాంగీనుఁదనీధనప్రని చెంత
గరిగించియున్నాఁడు నిరుపమమేధామ
హిమ మనంతశయనాధిపు చెంతఁ
గనిపించియున్నాఁడు ఘనకావ్యసంపత్తి
కాశీవసుంధరాకాంతు చెంతఁ

గీ. చూపియున్నాఁడు ధారణానైపుణంబు
పండితుం డగుకొబ్బిళిభూపాలుచెంత
తెలిసియున్నాఁడు వేదముపీవిలసనమున
శ్రీచిదంబరసుకవీంద్రశేఖరుండు. ||11||

సీ. గద్వాలమేదినీకాంతునాస్థానిలోఁ
జూప అగ్గింపి వాక్పుద్ధిఁ జూపి
యాంధ్రభోజుం డన్నయభిధానమును గొన్న
పీఠికాపురరాజుపేరు నిలిపి
వేదధర్మరతుండు వేంకటగిరిరాజు
గుణసుమంబులఁ దావి గుబులుకొలిపి
బ్రాహ్మణప్రభుఁడు నబాబుపేటవిభుని
కీర్తి నద్దెసలందుఁ గీలుకొలిపి

గీ. దొంతిబొబ్బిలిముఖ్యాలదొరలసభల
నాట్యమాడినదొరసాని నలువమీఱు
శ్రీచిదంబరకవివాణి సేవనీయ
యగుట విద్వత్కవీంద్రభాగ్యంబు గాదె. ||12||

సీ. వ్యాసవాల్మీకికృతాష్టాదశపురాణ
నాటకాద్యంబు విజ్ఞానదగని

విష్ణుకళోన్నిదంతపాటింపవసంబు
మాధవహృదయంబు మోహజాలంబు
కల్పమహాకల్పగాథాదిబహుళంబు
విశ్వలోకచరిత్రవిస్తృతంబు
శ్రీహరినామమ్యావాహినీప్రాంతంబు
పద్మపురాణంబు భవ్యదంబు

గీ. నాడు తెనుఁగుఁబద్యాలలోఁ దేనెసోన
సిరియ రచియించి శ్రీచిదంబరకవీంద్రు
డెలుఁగుమహిమాన్వితుండు విద్యాధనుండు
విశ్వనాథున కర్పించె వెడలె గనిన. 13

సీ. ఎగుడుదిగుడుగాదు యొగినిజమ్మోసమా
యాంధ్రపద్మపురాణమందు లేదు
ఎగఁదీత దిగఁదీత వెగటుమాటలమాట
యాంధ్రపద్మపురాణమందు లేదు
...సమన్వయ యలవరింపనిత్రోవ
యాంధ్రపద్మపురాణమందు లేదు
అనవశితమనీర్పు లాకలింపనిమార్పు
యాంధ్రపద్మపురాణమందు లేదు

గీ. ఆంధ్రభారతభాగవతాదులట్లు
రచనమందును బురుషార్థవచనముగను
నాంధ్రపద్మపురాణంబు ననుపమంబు
దానిఁ బ్రకటించువారలు ధన్యతములు. 14

సీ. గాజుపూసలు లేవు తాలుగింజలు లేవు
జాలు అప్పులు లేవు మాలు లేదు
సందుగొందులు లేవు సందియంబులు లేవు
పారపొచ్చెములు లేవు పొల్లు లేదు
చాటువకారము లేదు మోటుమాటలు లేవు
చెప్పి చెప్పుట లేదు చెడ్డ లేదు
చిందుపొందులు లేవు చేదుమందులు లేవు
జల్లియల్లిక లేదు కల్ల లేదు

గీ. సందుబందులు బడఁదలు బట్టు లేవు
చూడవచ్చును బదిమంది నాడవచ్చు
నాంధ్రపద్మపురాణంబు ననుపమంబు
దాని బఠియించువారలు ధన్యతములు. 15

సీ. తీర్థముల్ స్వార్థముల్ దివ్యమంత్రము లుండి
క్షేత్రరాజము లుండి క్షేమ ముండి
ధర్మశాస్త్రము లుండి దర్శనార్థము లుండి
వేదవైభవ ముండి విద్య యుండి
మన్వంతరము లుండి మహానివృత్తము లుండి
సర్గమార్గము లుండి సత్య ముండి
రాజ్యతంత్రము లుండి రాజవంశము లుండి
మనతాగకధ లుండి యఖిల ముండి

గీ. శ్రీచిదంబరకవిచంద్రసృష్ట మైన
యాంధ్రపద్మపురాణంపుటమరతరువు
వెలసె నీనాఁట నేటికి వినియుఁ గనియు
నిఖిలజనులును ధన్యులై నెగడవలయు. 16

సీ. సౌకుమార్యమాధుర్యప్రసాదసమత
లనుగుణంబులఁ బొదలినయుతులమణులు
వాణియుయ్యాలసరముల వఱలుమణులు
నిహపరంబుల రహియించుమహితమణులు
సూర్యచంద్రులఁ బురుడించుసొగసుమణులు
హృదయమాలిన్యపర్వతహీరమణులు
చిత్తదీపిక వెలిఁగించుచిత్రమణులు
ముగితిపైదువఁ గై సేయుమురువుమణులు
ప్రాఁతపలుకుల మెఱయించుపూతమణులు
విశ్వనాధునితొడవుల వెలుఁగుమణులు
విష్ణుహృదయంబు వివరించువిజ్ఞమణులు
బాదరాయణుతలఁపులఁ బఱపుమణులు
శ్రీచిదంబరకవిచంద్రసిద్ధమణులు
నాంధ్రపద్మపురాణరత్నాకరంపు
మణులు సానలఁదీరినమణులు మణులు
మణులు మణు లోహొహో మోహొహోహొ మణులు మణులు. 17

క. అని యీసభలోపల నా
వినిపించినపద్యవితతి వీనులవిందై
వెనువెంటనె తినమనమును
దనుపఁగ నట నున్ననొక్కధార్మికుఁ డెలమిన్. 18

చ. పెదవులఁ బిన్ననవ్వు గనిపింపఁగఁ గన్నులఁ గాంతిపుంజముల్
పొదల లలాటదేశమునఁ బొల్పెసలారఁ బ్రసాదసంపదల్
[illegible]నందుఁ దియ్యములు వాదులుసేయఁగ నన్నుఁ గాంచి నా
[illegible] వచ్చి సోదరుఁడ యెన్నిదినాలకు నిన్నుఁ జూచితిన్ 19

క. [illegible] పలుకరింప నేనును 20

క. [illegible] వినినంతనె
[illegible] ంతి మెఱయఁ బలికితి నోహో
లక్ష్మీనా[illegible] స
ల్లక్ష్యుఁడవు సమయమునకు లభ్యంపడితె. 21

వ. అని సాభిప్రాయంబుగాఁ బలుక ధార్మికుం డగు నాలక్ష్మీనారాయణుండు
వెండియు ని ట్లనియె. 22

క. ఈమహి న్యగ్రజువంశము
కామేశ్వరశర్మ యనెడిగారాబుసుతున్
బ్రేముడి నిడి నిలిపితి వీ
వీమెయిఁ దత్కృతియు నిలుప నెంచితి వొక్కా. 23

గీ. సంస్కృతాంధ్రకవిత్వవిశారదుండు
కోవిదుఁడు సూర్యరాయాంధ్రకోశకర్త
సత్సఖుండు విశ్వేశ్వరశాస్త్రి మున్ను
వినిచెను బురాణముద్రణవిషయ మెల్ల. 24

క. అది వినినదిమొదలుగ నా
మదిలోపలఁ దత్పురాణమహిమంబు వినం
బొదలుచు నుండెను వేడుక
యది నేటికి సఫలమయ్యె హర్షం బయ్యెన్. 25

ఉ. చెవులకుఁ బ్రుప్పు డుల్చితివి చేసితి వామహితాంధ్రపాద్మసం
భవవిషయప్రశంసనము భ్రాతృకవిత్వమహత్త్వభాగ్యసం

త్తవమును వస్తుపై భవము. [illegible]
కవనము తెత్పురా. మును గన్నుల [illegible] 26

మ. మనవంశంబున నీపవిత్రమున [illegible]
ఘన మహాపద్మపురాణసంహితను [illegible]
డెనుఁగుంజేసి మృడాంకితం [illegible]
నిని ముద్రింపఁ గడంగుటల్ [illegible]. 27

క. నేనును నొకసంపుటమును
దీనను ముద్రింపఁజేసి ధిషణాద్రుహిణా
నూనచిదంబరసుకవీ
శానాశీర్వాదధన్యజనసుఁడ నగుదుఁ. 28

వ. కావున బాంధవుండవు నుభయభాషాపారంగతుండవు నగు నీ వీపవిత్రకార్యంబున నా కవ కాశంబు గల్పించి నాయర్థంబు సార్థకం బగునట్లును నాజన్మంబు ధన్యం బగునట్లును నొనర్పు మని భక్త్యాదరపురస్సరంబుగాఁ బలుక నే నమందానందకందళితహృదయారవిందుండ నై శ్రీమదాంధ్రపద్మపురాణంబునందలిసృష్టిఖండంబును దృతీయసంపుటంబుగా నిరూపించి దాని నా పిసుపాటివంశభూషణం బగులక్ష్మీనారాయణునిద్రవ్యసాహాయ్యంబున నచ్చొత్తింప నియ్యకొంటి. కావునఁ గృతజ్ఞతాసూచకంబుగా నావదాన్యుని వంశావతారం బభివర్ణించెద. 29

ఉ. నైజతపోవిశేషమున నల్వకుఁ దృష్టి ఘటించి కాంచె నే
యోజను నెవ్వరుం గననియుజ్జ్వలవేదగిరిత్రయంబు స
ద్రాజి వెలింగె సప్తఋషితల్లజులం దొకరుండుగా భర
ద్వాజమహామునీశ్వరుఁడు తామరసాసనకల్పుఁ డల్పుఁడే. 30

శా. భారద్వాజపవిత్రగోత్రమునఁ 1 బాపంభట్టు నా నుండె పి
స్తారోదారయశోదయోదయుఁడు వేదజ్ఞుండు విప్రుండు సం
స్కారోపేతుఁడు నాధ్యుఁడుగా ఖరవధగ్రామమునఁ డాసూరికిన్
ధీరుల్ వుట్టిరి మువ్వు రాత్మజులు నాణీయఃప్రభావాఢ్యు లై. 31

వ. 2 పిసుపాటివంశోద్భవు లగు నాపాపంభట్టుకుమారులు జ్యేష్ఠానుక్రమంబుగా ముత్తంభట్టు కొండుభట్టు బైరాగిభట్టు ననుప్రసిద్ధనామంబులం బడసిరి. వారియందు జ్యేష్ఠుండును గుణశ్రేష్ఠుండు నగుముత్తంభట్టునకు బంగారుభట్టు శేషంభట్టు పద్మనాభభట్టు రామంభట్టు వేంకంభట్టు ననునైదుగురు పుత్రు లుద్భవించిరి. వారు పితృశాజ్ఞాపరిపాలనపరాయణులై మైకమత్యసౌభ్రాతృత్వాదిసద్గుణసంపన్ను లై పురాణేతిహాస

1. "పాపం భొట్లు" అని వ్యవహారము. 2. "పిసుపాటి" అని వ్యవహారము.

కథాకథనధర్మాధర్మవివేచనాదక్షులై బుద్ధిబలభుజాబలసమేతులై మృష్టాన్నభోజనప్రియులై ధనాఢ్యులై దాతలై పరభయంకరులై దిట్టలై గ్రామంబునకుం బెట్టనికోటలై యుండిరి. వారియందు. 32

గీ. పద్మనాభభట్టు సుగుణపద్మ మనఁగఁ
బరగుపద్దమ్మ భార్య యై భవసుఖంబు
లొసఁగ ధర్మార్థకామముల్ పొసఁగునట్లు
కనియె నలపెదలక్ష్మయ్య యనెడిసుతుని. 33

క. పెదలక్ష్మయ్యయు గుణసం
పద గలమంగమ్మ యనెడిపత్నిం గొని య
భ్యుదయపరంపర లొదవెడి
సదమలదానంబు లెన్నొ సలిపెన్ వ్రతియై. 34

క. అతనికి వేంకటరాయఁడు
మతిమంతుం డుద్భవించె మంగమయందున్
స్థితిగతులను గని యిట నటఁ
జ్యుతి లేకుండంగ నడచుసుచరిత్రుఁడుగన్. 35

క. శ్రీవత్ససగోత్రుఁడు చి
ల్లావంశోద్భవుఁడు సుగుణలక్షితుఁడు లస
ద్భావుఁడు వేంకటసుబ్బయ
పావనచరితుండు ధరణి భాసిలుచుండెన్. 36

సీ. అతఁడు వేంకటరాయఁ డతనితనూజను
బేరమ్మ యనుకన్యఁ బెండ్లియాడెఁ
బెండ్లియాడినదాది పెరుఁగుచు ధనధాన్య
వస్తుసంపద లెల్ల విస్తరిల్లె
విస్తరిల్లినదాది వినయవిధేయతా
కలితసంతానంబు గలుగఁజొచ్చెఁ
గలుగఁజొచ్చినదాది కలుషాపహం బైన
నానధర్మాకాంక్ష తారసిల్లె

గీ. తారసిల్లినవాడిగా ధర్మకార్య
ములను జేసెఁ బుణ్యక్షేత్రములకు నడిచెఁ
దోడుసేయఁగఁ బేరమ్మ తోడ నడుమ
విమలగుణుఁడు వేంకటరాయఁ డవనిసురుఁడు. 37

గీ. ఎట్టికలహంబు లైనను రట్టు లేని
సహనమార్గంబుతోడను జక్కఁబఱచి
కష్టముల నోర్చి కృషిచేసి కలిమిఁ బెంచె
బహుళముగను వేంకటరాయబాడబుండు. 38

వ. ప్రశాంతచిత్తుండును నిరాడంబరుండును వెలనాటి బ్రాహ్మణుండును గరవదిగ్రామ వాసియు నగు వేంకటరాయనికిఁ బండితవంశసంజాతయు ననుకూలవతియు వివేకవతియుఁ బతివ్రతయు దయాశీలయు నగు పేరమ్మయం దుత్పన్న మైనసంతానం బాత్మానురూపం బై వినయగుణభరితం బై యెప్పారు చుండె. అందు సుబ్బరామయ్య రంగయ్య లక్ష్మీనారాయణుం డనువారలు జ్యేష్ఠమధ్యమకనిష్ఠపుత్రులుగను వరలక్ష్మమ్మ సరస్వతమ్మ యశోదమ్మ యనువారలు జ్యేష్ఠమధ్యమకనిష్ఠపుత్రికలుగను నలరారు చుండిరి. వారియందు లక్ష్మీనారాయణుండు. 39

ఉ. చిన్నతనంబునుండి నయశీలము గల్గినవాఁడు వర్తనం
బెన్నికఁ గాంచునట్లు పఠియింపఁగఁ జేసెను దండ్రి యాతనిన్
జిన్నెలు వన్నెలుం గలిగి చిత్తహరం బగుజ్యోతిషంబునం
దున్నత మైనయాంగ్లమున నుత్తమపాండితి గల్గె వానికిన్. 40

గీ. అతఁడు బీ. యే. పరీక్ష జయంబుఁ గాంచి
యవల బీ. యెల్. పరీక్షఁ గృతార్థుఁ డయ్యె
సునిశితం బగునాతనిఘనమనీష
కందరానిది విద్దెలయందుఁ గలదె. 41

క. న్యాయసభలందు మాటల్
జేయుచు వాదంబు లెన్నొ చేకొని జయముల్
ధీయుతుఁ డాలక్ష్మీనా
రాయణుఁడు విశదయశోవిరాజితుఁ డయ్యెన్. 42

చ. అతనికి నన్నివిద్దియల నంతయు యింతొ ప్రవేశ ముండుటన్
శ్రుతియుగళంబునం దగులుసూరిజనోక్తుల సూక్ష్మధర్మముల్
సతము గ్రహించు వాచరణసాధ్యము సేసికొనంగ దాని సం
తతమును యత్నముం జలుపు ధార్మికపండితసేవ సేయుచున్. 43

క. మాలక్ష్మీనారాయణుఁ
డేలా యులవఱుచుకొన్నాఁడో యింగ్లీషుకలా

శాలలలోఁ జదివియు వే
దాలసదాచారసరణి దాఁటనినియతిన్. 44

కం. అతఁడు బాల్యమునుండియు
మాతాపితృసేవ సేయు మల్లడి గొనఁగ-
నాతతభక్తిశ్రద్ధలు
జాతోత్సాహమయి బంధుజాతము పొగడన్. 45

శా. నానానూనసపర్యలన్ జనని కానందంబుఁ జేకూర్చుచున్
గానన్ రానివి పాత్రదానము లసంఖ్యాకంబుగాఁ జేయుచున్
శ్రీనాథాదిసుపర్వపూజనములన్ జిత్తంబు శోధించుల
క్ష్మీనారాయణుపారమార్థికమతిన్ క్షేమార్థు లగ్గింపఁగా. 46

శా. దీనానాథుల నంధపంగుల దయాదృష్టిన్ విలోకించి త
ద్దానిన్ బాపెడు సన్నవస్త్రములతో ద్రవ్యంబుతో నోర్పుతో
నేనాఁడున్ నిజబంధుసంతతిమనోఽభీష్టంబు లీడేర్చు ల
క్ష్మీనారాయణుత్యాగవైభవము లక్షీణంబు లీక్షింపఁగన్. 47

కం. ఆలక్ష్మీనారాయణుఁ
జేలెను గమలాంబ యనెడియాలువు గలయి
ల్లాలిని సద్గుణగణ మా
ప్రోలం గలసకలజనము పొగడుచు నుండన్. 48

మ. అమలాచారపరాయణాత్మ యగుచున్ బ్రాణేశ్వరున్ గొల్చుచున్
గ్రమమార్గంబున బిడ్డలన్ నడుపుచున్ బ్రాజ్ఞాళిఁ బూజించుచున్
దమసంపన్నులదీవనల్ గొనుచు నాద్యైత్యారిఁ గీర్తించుత
త్కమలాంబన్ సుగుణాలవాలఁ దగదే ఖ్యాతిన్ బ్రశంసింపఁగన్. 49

ఉ. శిష్టకులంబునం బొడమి చిన్నలపెద్దలవన్నె వాసి వి
స్పష్టము గాఁగ వర్తిలుచు భారతభాగవతాదు లెల్ల సం
తుష్టిఁ బఠించుచున్ వినుచుఁ దోరము లైనవిశేషధర్మముల్
కష్టము లేక సంస్మృతిని గ్రాలు నహో కమలాంబ ధన్యయై. 50

సీ. రేపల్లెపురమునం దేపారుబ్రాహ్మణ
వంశంబులం దెల్ల వాసిఁ గాంచెఁ
గౌండిన్యగోత్రంబు కలఁ డందు నాదినా
రాయణశాస్త్రి నా నవనిదేవుఁ

సన్న పూర్ణకు నాటి యగునన్న పూర్ణమ్మ
యతనికి భార్యయై యుండ నుండి
సంగన్న గృహమేధి సజ్జనుం డాతండు
నిరతాన్న దానంబు సేయు చుండె

ఆ. అతని కొక పుత్రు డుదయించె ననుపమాన
మేధ గలవాడు మహాణవిద్యాధికుండు
సకలకల్యలం బ్రభుమునై జయము గొన్న
రమ్యమతిశాలి వేంకటరామశాస్త్రి. 51

గీ. ఉన్నతన్యాయసభయందు నెన్నదగిన
న్యాయవాది వదాన్యుడు నాప్తజనుడు
వేదశాస్త్రపురాణాదివిద్యలందు
రక్తి గలవాడు వేంకటరామశాస్త్రి. 52

వ. ఆగొల్లపూడివేంకటరామశాస్త్రికి జెల్లెలును నన్నపూర్ణాదినారాయణశాస్త్రిపుణ్య దంపతులకు బుత్రికయు భారద్వాజగోత్రాలంకారుం డగుపిసుపాటిలక్ష్మినారాయణుని ధర్మపత్నియు సతిథ్యభ్యాగతపూజాపరతంత్రయు మృష్టాన్నదానకల్పితానేకబ్రాహ్మణ సంతర్పణయు భర్తృహృదయాహ్లాదకారిణియు బతివ్రతయు నగుకమలాంబయందు వేంకటరాయశర్మ శ్రీకృష్ణుండు శ్రీరామచంద్రమూర్తి యనుమువ్వురు పుత్రులును వరలక్ష్మమ్మ శ్యామలాంబ యిందిరాదేవి హైమవతి సరస్వతి శారదాప్రపూర్ణ యనునాఱుగురు పుత్రికలును నుదయించిరి. వారందఱును శుక్లపక్షచంద్రికలచందం బున దినదినాభివృద్ధిం గాంచుచు శ్రీమంతంబు లగునామంబుల కనురూపంబు లగు నడవడికలు గలిగియుండిరి. వారియందు వేంకటరాయశర్మ మాతాపితృభక్తియు బంధుప్రేమయు నున్నతవిద్యార్జనాసక్తియు సాధుగుణసంపత్తియు సత్యవచనపరాయణత్వం బునుం గలిగి మహావనోదయకాలంబునందు వికాసోన్ముఖం బగుమల్లికాపుష్పంబు చందంబున సుగుణపరిమళఘుమంఘుమితదిశామండలుండగా నుండు. ఇట్లు విద్యా సుగుణసంతానసంపదలు తామరతంపరలై యుండ నాలక్ష్మినారాయణుండు తనకు సకలసత్కార్యంబులందును జేదోడువాదోడుగా నుండుకమలాంబ తోడనడువ ననేక పర్యాయంబులు సకుటుంబయాత్రలు సలిపి రామేశ్వరము సేతువు అనంతశయనము చిదంబరము కంచి తిరుపతి భద్రాద్రి శ్రీశైలము పంచారామములు పూరీజగన్నా థము గోవర్ధనము గోకులబృందావనము కాశి గయ ప్రయాగ అయోధ్య హరిద్వారము బాదు హృషీకేశము మొదలగుపుణ్యక్షేత్రముల కరిగి సేతుసముద్రబ్రహ్మకుండాదుల యందును దామ్రపర్ణీకావేరీకృష్ణాగోదావరీగంగాసరయూఘల్గునీత్రివేణీయమునానర్మ

గాదిమహానదులయందును స్నానములు చేసి యథావిధి తీర్థవిధులు [illegible] త్రిదేవతా దర్శనసేవనపూజనాదులు జరిపి యక్షీణమోక్షసామ్రాజ్యసింహాసనారూఢుం డగు పరమేశ్వరునికృపాకటాక్షవీక్షణంబులకుఁ బాత్రుం డయ్యె. ఇట్లు నిరంతరసత్కార్య ప్రవృత్తుం డగు లక్ష్మీనారాయణుండు శ్రీమదాంధ్రపద్మపురాణంబునందు బరదైవతముగా నిరూపితుం డైన లక్ష్మీనారాయణునిప్రసాదంబు వలన ౯౩

క. పండితసహవాసముతోఁ
గౌండిన్యసగోత్ర యైనకమలాంబికతో
నిండినసంతానముతోఁ
బండినహృదయంబుతోడ భాసిలుఁగాతన్. ౯౪

రచయిత

పిసుపాటి సుబ్రహ్మణ్యశాస్త్రి

అ ను బం ధ ము

శ్రీమదాంధ్రపద్మపురాణముద్రణమునకుం దోడ్పడినదాతలనామధేయాదికము

మ హా రా జ పో ష కు లు

	మొత్తము
శ్రీ వెంకటగిరిరాజకళాశాలా విద్యార్థులు, నెల్లూరు. (Inter & B. A. 1952 & 1953)	1116-0-0
(Inter & B. Sc. 1954)	284-0-0

రా జ పో ష కు లు

రాజా శ్రీ [illegible] సర్వజ్ఞకుమారకృష్ణయాచేంద్రబహద్దరువారు, వేంకటగిరి.	250-0-0
శ్రీ [illegible] శివరామయ్యపంతులుగారు, B. A., B. L నెల్లూరు.	,,
శ్రీ ఇంగువ శ్రీకృష్ణయ్యపంతులుగారు, B. A., B. L. నెల్లూరు.	,,
శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు, నెల్లూరు.	,,
శ్రీ ఈదర వెంకట్రావుపంతులుగారు, Proprietor, Venkatrama & Co., Eluru.	,,

పో ష కు లు

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు, ఆంధ్రరాష్ట్రప్రధానమంత్రి, నెల్లూరు.	100-0-0
శ్రీ పిసుపాటి సుబ్బరామయ్యగారు, కరవది.	,,
శ్రీ వంక లక్ష్మీనారాయణగారు, నెల్లూరు.	,,
శ్రీ ములుమూడి లక్ష్మీనరసింహముగారు, నెల్లూరు.	,,
శ్రీ M. శ్రీవేణుగోపాల్ గారు, B. Sc. వేంకటగిరి.	,,
శ్రీ వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రిగారు, Proprietor, Vavilla Press Madras.	,,
శ్రీ త్సల్లా సుబ్రహ్మణ్యముగారు, నరేంద్రపురము.	,,

స హా యు లు

శ్రీ పిసుపాటి వేంకటరాఘవయ్యగారు, M. P. కరవది.	50-0-0
శ్రీ పంచాగ్నుల యజ్ఞేశ్వరయ్యగారు, నెల్లూరు.	,,
శ్రీమతి భాస్కర విశాలాక్షమ్మగారు, వేంకటగిరి.	,,
శ్రీ జయంతి బుచ్చిరామశర్మగారు, ముక్తేశ్వరము.	,,
శ్రీ పైడా వేంకటనరసయ్యశ్రేష్ఠిగారు, పిఠాపురము.	,,
శ్రీ నాయని నరసింహారావునాయఁడుగారు, B. A., B. L. ఒంగోలు.	,,
ఉపాధ్యాయబృందము, Taluk High School, Tenali.	,,

ప్రోత్సాహకులు

ఆంధ్రకేసరి గ్రంథాలయము, నందూరు.	25-0-0
శ్రీ జటావల్లభుల పురుషోత్తముగారు, M. A. విజయవాడ.	,,
శ్రీ చివుకుల కృష్ణయ్యగారు, B. A., L. T. విజయవాడ.	,,
శ్రీ ముష్టి విజయభాస్కరసుబ్రహ్మణ్యకుమార్‌గారు, చెన్నపురి.	,,
శ్రీ నోరి రామశాస్త్రిగారు, విజయవాడ.	,,
శ్రీ దివాకరుని లక్ష్మీనారాయణగారు, B. A., B. L. గుంటూరు.	,,
శ్రీ ముళ్లపూడి తిమ్మరాజుగారు, తణుకు.	,,
శ్రీ మంత్రిరావు సత్యనారాయణరావుగారు, M. A., LL. B. తణుకు.	,,
శ్రీ కొండముది శ్రీరాములుగారు, B. A., B. L తెనాలి.	,,
శ్రీ కూచిభొట్ల సూర్యనారాయణగారు, B. A తెనాలి.	,,
శ్రీ పిసపాటి సత్యనారాయణగారు, రేపల్లె.	,,
శ్రీ విద్వాన్, దర్భా వేంకటకృష్ణమూర్తిగారు, M. A. నెల్లూరు.	,,
శ్రీ ధరణికోట వేంకటసుబ్బయ్యగారు, M. A , BED. నెల్లూరు.	,,
శ్రీ పోలూరి హనుమజ్జానకీరామశర్మగారు, B. A. (Hons) నెల్లూరు.	,,
శ్రీ M. S. రాఘవన్‌గారు, M. A. నెల్లూరు.	,,
శ్రీ కాసుఖేల రామారావుగారు, B. A., B. L. నెల్లూరు.	,,
శ్రీ రెట్టిగంటి విశ్వేశ్వరరావుగారు, చిఱుతపూడి,	,,
శ్రీ రాళ్లపల్లి మృత్యుంజయుడుగారు, నెల్లూరు.	,,
శ్రీ ప్రభాతప్రెస్, నెల్లూరు.	,,
శ్రీ డి. వేంకటరెడ్డిగారు, B. A., B. L. నెల్లూరు.	,,
శ్రీ ఓరుగంటి నరసింహయోగిగారు, గంటి.	,,
శ్రీ గొట్టుముక్కల వేంకటనరసింహరాజుగారు, అయిభీమవరము.	,,
శ్రీమతి సుంకర మణిరామచంద్రరావుగారు, గూడూరు.	,,
శ్రీ జి. దశరథరామయ్యగారు, నెల్లూరు.	,,
శ్రీ చింతా సత్యనారాయణమూర్తిగారు, నెల్లూరు.	,,
శ్రీ పోకూరు సుబ్బరామరెడ్డిగారు, నెల్లూరు.	,,
శ్రీ దొడ్డ సుబ్బారెడ్డిగారు, వరిగొండ.	,,
శ్రీ వేమరాజు భానుమూర్తిగారు, B. A.	,,
శ్రీ దామా చెంచయ్యగారు, సాయిపేట.	,,
శ్రీ ఉదయగిరి చిన్నసిద్దయ్యగారు, గూడూరు.	,,
శ్రీ నిట్టా ఈశ్వరయ్యగారు, కురుటూరు.	,,

శ్రీ సూకరాజు వేంకటేశ్వర్లుగారు, చంద్రశేఖరపురము.	25-0-0
శ్రీ ఆర్కాటు వేంకటేశ్వర్లుగారు, నెల్లూరు,	„
శ్రీ చుండి తిమ్మారెడ్డిగారు, చేజెర్ల.	„
శ్రీ నలుబోలు శ్రీనివాసులురెడ్డిగారు, నెల్లూరు.	„
శ్రీ దొడ్డ వేంకటేశ్వరరెడ్డిగారు, మార్కాపురము.	„
శ్రీ ముప్పాళ వేంకటసుబ్బరాజుగారు, ముస్తాపురము.	„
శ్రీ సూరి శివరామమూర్తిగారు, సిద్ధవటము.	„
శ్రీ మన్నేపల్లి వేంకటనరసింహారావుగారు, కొమ్మిమ.	„
శ్రీ జల్లేళ్ళ మూడి రాధాకృష్ణమూర్తిగారు, కింగుకూరు.	„
శ్రీ సింగము సరసారెడ్డిగారు, బసివిరెడ్డిపల్లె.	„
శ్రీ పేర్ల మల్లికార్జునరెడ్డిగారు, ఎఱ్ఱగుంట్ల,	„
శ్రీ గాలి వేంకటసుబ్బరామమూర్తిగారు, కిరేమ.	„
శ్రీ ఇనుకొల్లు వెంకయ్యగారు, కనిగిరి.	„
శ్రీ వంకం తిరుమలయ్యగారు, జమ్మలమడుగు.	„
శ్రీ మేకా వెనాదినాయుడుగారు, ఏవ్వేరు.	„
శ్రీ చల్లా సూర్యనారాయణశర్మగారు, B. A. B. L. తణుకు.	„
శ్రీ వేదాంతము రాజగోపాలాచార్యులుగారు, విజయవాడ.	„
శ్రీ త్రిపురమల్లు శ్రీరాములుగారు, తెనాలి.	„
శ్రీ వినపాముల సీతారామయ్యగారు, గుంటూరు.	„
శ్రీ జనస్వామి వేంకటేశ్వరశాస్త్రిగారు, తెనాలి.	„
శ్రీ సంకా వీరభద్రయ్యగారు, తెనాలి,	„
శ్రీ సంకా వేంకటేశ్వర్లుగారు, తెనాలి.	„
శ్రీ చంద్రమౌళి సీతారామయ్యగారు, తెనాలి.	„
శ్రీ అద్దేపల్లి శ్రీమన్నారాయణగారు, తెనాలి.	„
శ్రీ కురుగంటి చిదంబరశాస్త్రిగారు, ఒంగోలు.	„
శ్రీ కాంచనపల్లి కనకాంబగారు, విజయవాడ,	„
శ్రీ మదిందిరానికాంతగ్రంధనిలయము. మూల్పూరు.	„
శ్రీ ఆంధ్ర గీర్వాణవిద్యాపీఠము, కొవ్వూరు.	„
శ్రీ జవ్వాది లక్ష్మయ్యనాయుడుగారు, పెనుగొండ.	„
శ్రీ సరస్వతీగ్రంథాలయము, ఒంగోలు.	„
శ్రీ మాక్ నారాయణం రామమూర్తి ఆచార్యులుగారు, పొన్నూరు	„
శ్రీ సామవేదము శార్ఙ్గపాణిఅయ్యంగారు, పొన్నూరు	„

శ్రీ సనాతన శైవసమాజ పుస్తకభాండాగారము, ఈమని.	25-0-0
శ్రీ మేడూరి రామనాథ దీక్షితులుగారు, కోట, కర్నూలు.	,,
శ్రీ కరుగంటి పెదసత్యనారాయణశాస్త్రిగారు, ప్రొద్దువాకఅగ్రహారము	,,
శ్రీ గొల్లపూడి వేంకటరామశాస్త్రిగారు, B. A.. B. L. గుంటూరు.	,,
శ్రీ చల్లా ధర్మారెడ్డిగారు, కలువాయి.	,,
శ్రీ టి. కాశీరెడ్డిగారు, తుమ్మలచెఱువు.	,,
శ్రీ డాక్టర్, ఏనుగు సుందరరామరెడ్డిగారు, నెల్లూరు.	,,
శ్రీ సారస్వతనికేతనము, వేటపాలెము.	,,
శ్రీ రాయసము లక్ష్మీనరసింహారావుగారు, ఒంగోలు.	,,
శ్రీ జి. రాఘవాచార్యులుగారు, M. B. B. S. ఒంగోలు.	,,
శ్రీ గొల్లపూడి కామేశ్వరశర్మగారు, B. A., B. L. ఒంగోలు.	,,
శ్రీ శ్రీరాముని శ్రీనివాసరావుగారు, B. A., B. L ఒంగోలు.	,,
శ్రీ ఠాకూరు రతన్‌సింగుగారు, టింబరు మర్చెంటు. ఒంగోలు.	,,
శ్రీ భావనారాయణస్వామి దేవస్థానము, పొన్నూరు.	,,
శ్రీ ముష్టి వేంకటశాస్త్రిగారు, మచిలీపట్టనము.	,,
శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానము, మచిలీపట్టనము	,,
శ్రీ ధూర్జటి సుబ్రహ్మణ్యముగారు, మచిలీపట్టణము	,,
శ్రీ మొలవరపు వేంకటశాస్త్రిగారు, M. A., L. L. B. రాజమండ్రి.	,,
శ్రీ ముక్కామల వేంకటసుబ్బారావుగారు, కొల్లిపర.	,,
శ్రీ మేరా శ్రీదేవమ్మగారు, ఏడవలూరు.	,,

విషయసూచి

విషయము	సృష్టిఖండము	పుట
రోమహర్షణుఁ డుగ్రశ్రవున కాదేశించుట	,,	1
నైమిశారణ్యనామ హేతుకథనము	,,	,,
ఉగ్రశ్రవుఁడు శౌనకాదిమహర్షులను దర్శించుట	,,	2
సృష్టిప్రకారకథనము	,,	,,
పులస్త్యుఁడు భీష్మునకు సృష్టిప్రకారముం జెప్పుట	,,	4
రుద్రజననము	,,	9
దక్షాధ్వరవిధానకథనము	,,	,,
దక్షప్రజాపతిసృష్టిప్రకారకథనము	,,	14
ధర్మపత్నీపుత్రపరిగణనము	,,	15
అష్టవసుపరిగణనము	,,	,,
ఏకాదశరుద్రపరిగణనము	,,	,,
కశ్యపపత్నీపుత్రపౌత్రాదిపరిగణనము	,,	,,
ద్వాదశాదిత్యపరిగణనము	,,	,,
చతుర్దశమనువృత్తాంతకథనము	,,	17
యముఁడు లోకపాలాధిపత్యాదులం బడయుట	,,	18
ఆశ్వినేయజన్మవృత్తాంతకథనము	,,	19
ఇలమహీపాలవృత్తాంతకథనము	,,	21
పితృగణవృత్తాంతకథనము	,,	25
అమావాస్యావైశిష్ట్యకథనము	,,	,,
వ్యాసజన్మహేతుకథనము	,,	26
శ్రాద్ధవిషయకథనము	,,	28
శ్రాద్ధనిమంత్రణార్హబ్రాహ్మణకథనము	,,	,,
శ్రాద్ధనిమంత్రణానర్హబ్రాహ్మణకథనము	,,	29
బ్రాహ్మణనిమంత్రణవిధానకథనము	,,	,,
శ్రాద్ధకాలకథనము	,,	,,
శ్రాద్ధార్హప్రదేశకథనము	,,	31
బ్రాహ్మణసంఖ్యాకథనము	,,	32
శ్రాద్ధకాలనియమకథనము	,,	,,
పవిత్రధారణకాలనిర్ణయకథనము	,,	33
హిరణ్యపవిత్రపరిమాణకథనము	,,	,,
హిరణ్యపవిత్రవైశిష్ట్యకథనము	,,	,,


విషయము	సృష్టిఖండము	పొరట
స్వాహాస్వధాకారనిర్ణయకథనము	,,	,,
తిథినిర్ణయకథనము	,,	,,
నామాంతరనిర్వచనము	,,	,,
పాదప్రక్షాళనవిధికథనము	,,	,,
అతిథిస్థాననిర్ణయకథనము	,,	,,
బ్రాహ్మణప్రతినిధివస్తుకథనము	,,	34
ఆచమనకాలకథనము	,,	,,
ఉపవీతప్రాచీనావీతనిర్ణయము	,,	,,
శ్రాద్ధభోజనార్హానర్హపాత్రకథనము	,,	,,
పితృప్రియపదార్థనిరూపణము	,,	,,
పితృభోజ్యాభోజ్యపదార్థనిర్ణయము	,,	,,
పరివేషణవిధికథనము	,,	35
అత్యక్తాన్నస్పర్శనిషేధకథనము	,,	,,
మధుదానవిధికథనము	,,	,,
కర్తృభోక్తృనియమకథనము	,,	,,
అర్చనాప్రకారకథనము	,,	,,
సంబంధనామగోత్రోచ్చారణకాలప్రయోజనకథనము	,,	,,
తర్పణకాలనిర్ణయము	,,	36
అన్వాహార్యశ్రాద్ధవిధానకథనము	,,	37
సాధారణపార్వణశ్రాద్ధవిధానకథనము	,,	38
వృద్ధిపార్వణశ్రాద్ధవిధానకథనము	,,	41
ఏకోద్దిష్టశ్రాద్ధవిధానకథనము	,,	,,
సపిండీకరణశ్రాద్ధవిధానకథనము	,,	42
సోమవంశవృత్తాంతకథనము	,,	,,
తారాచంద్రసమాగమకథనము	,,	44
బుధవృత్తాంతకథనము	,,	46
పురూరవశ్చరిత్రకథనము	,,	,,
రజిమహీపతివృత్తాంతకథనము	,,	48
కార్తవీర్యార్జునచరిత్రకథనము	,,	49
జ్యామఘమహీపతివృత్తాంతకథనము	,,	51
దేవావృధవృత్తాంతకథనము	,,	52
స్యమంతకవృత్తాంతకథనము	,,	53

విషయము	సృష్టిఖండము	పుటలు
కృష్ణవృత్తాంతకథనము	,,	55
దేవాసురద్వాదశసంగ్రామనిరూపణ	,,	56
శుక్రుఁడు తపంబున కరుగుట	,,	57
కృష్ణుఁడు భృగుపత్నీశిరంబు ఖండించుట	,,	58
భృగుమహర్షి కృష్ణుని శపించుట	,,	,,
శివుఁడు శుక్రునకు వరంబు లిచ్చుట	,,	59
బృహస్పతి శుక్రాచార్యరూపంబు దాల్చుట	,,	,,
బృహస్పతిశుక్రసంవాదము	,,	60
శుక్రుఁడు దైత్యులను శపించుట	,,	61
బృహస్పతి దైత్యుల కార్హతమతంబు నుపదేశించుట	,,	,,
కర్ణార్జునపూర్వజన్మవృత్తాంతకథనము	,,	64
బ్రహ్మపంచమశిరఃకర్తనహేతుకథనము	,,	67
బ్రహ్మహత్యాప్రాయశ్చిత్తకథనము	,,	69
కపాలమోచనతీర్థనిరూపణము	,,	,,
పుష్కరతీర్థోత్పత్తికథనము	,,	70
పుష్కరతీర్థమాహాత్మ్యకథనము	,,	72
బ్రహ్మ యజ్ఞంబు గావించుట	,,	74
బ్రహ్మ గాయత్రిని భార్యగాఁ గొనుట	,,	75
విష్ణువు గోపకులము దనతరించునట్లు గోపాలకు వర మొసఁగుట	,,	77
ఈశ్వరుఁడు విద్యాగర్వితబ్రాహ్మణగర్వ మడఁచుట	,,	,,
సావిత్రి బ్రహ్మాదులను శపించుట	,,	78
సావిత్ర్యష్టోత్తరశతనామతీర్థకథనము	,,	79
బ్రహ్మాదులకు గాయత్రి వరంబు లిచ్చుట	,,	81
అష్టోత్తరశతబ్రహ్మస్థాననామకథనము	,,	84
సావిత్రి బ్రహ్మకడకు వచ్చుట	,,	87
పుష్కరతీర్థమాహాత్మ్యకథనము	,,	88
సరస్వతీవృత్తాంతకథనము	,,	89
సరస్వతి బాడబాగ్నిని సముద్రములో విడుచుట	,,	90
నందాసరస్వతీవృత్తాంతకథనము	,,	91
అగస్త్యమాహాత్మ్యకథనము	,,	97
ఋషిప్రభుసంవాదకథనము	,,	101
తీర్థప్రభావకథనము	,,	103

విషయము	సృష్టిఖండము	పొరట
అన్నదానమాహాత్మ్యకథనము	,,	104
దమమాహాత్మ్యకథనము	,,	105
ఋషులు శపథంబులు చేయుట	,,	106
పుష్పవాహనపూర్వజన్మవృత్తాంతకథనము	,,	108
షష్ఠివ్రతమాహాత్మ్యకథనము	,,	110
శ్రవణద్వాదశీవ్రతమాహాత్మ్యము	,,	114
భీమద్వాదశీవ్రతమాహాత్మ్యము	,,	116
విశోకద్వాదశీవ్రతమాహాత్మ్యము	,,	,,
వైతరణీద్వాదశీవ్రతమాహాత్మ్యము	,,	117
సంవత్సరదీపవ్రతమాహాత్మ్యము	,,	118
రోహిణీచంద్రశయనవ్రతమాహాత్మ్యము	,,	119
రసకల్యాణినీవ్రతమాహాత్మ్యము	,,	120
నదీత్రిరాత్రవ్రతమాహాత్మ్యము	,,	,,
తులసీత్రిరాత్రవ్రతమాహాత్మ్యము	,,	121
సారస్వతవ్రతమాహాత్మ్యము	,,	,,
బ్రహ్మాండదానవ్రతమాహాత్మ్యకథనము	,,	122
అంగారకాష్టకివ్రతమాహాత్మ్యము	,,	,,
ఆదిత్యశయనవ్రతమాహాత్మ్యము	,,	123
గుడధేన్వాదిస్వరూపకథనము	,,	124
లవణాచలాదిస్వరూపకథనము	,,	125
సప్తమీవ్రతవిధానకథనము	,,	130
అగస్త్యకుంభోత్పత్తిహేతుకథనము	,,	133
ఊర్వశీవృత్తాంతకథనము	,,	134
కృష్ణుడు నిజాంగనలను శపించుట	,,	,,
వేశ్యాధర్మకథనము	,,	135
అశూన్యశయనవ్రతకథనము	,,	137
తటాకవిధికథనము	,,	,,
పాదపవిధికథనము	,,	139
సతీజననవృత్తాంతకథనము	,,	140
సౌభాగ్యశయనవ్రతకథనము	,,	141
భాష్కలివృత్తాంతకథనము	,,	142
నాగతీర్థహేతుకథనము	,,	147

విషయము	సృష్టిఖండము	పుట
పంచప్రేతోపాఖ్యానకథనము	,,	,,
మార్కండేయచిరాయుష్యహేతుకథనము	,,	149
అవియోగవాపీవృత్తాంతకథనము	,,	150
అజగంధేశ్వరదర్శనము	,,	151
ఇంద్రమార్గానదీక్షేత్రకుచేష్టాకథనము	,,	152
క్షేమంకరీవృత్తాంతకథనము	,,	153
మహిషాసురోత్పత్తికథనము	,,	155
మహిషాసురవధవృత్తాంతకథనము	,,	156
క్షేమంకరీస్తవకథనము	,,	157
శ్వేతోపాఖ్యానకథనము	,,	159
బ్రహ్మదత్తోపాఖ్యానము	,,	161
దండకారణ్యవృత్తాంతకథనము	,,	162
నామనప్రతిష్ఠావృత్తాంతకథనము	,,	164
దేవాసురసంగ్రామవృత్తాంతకథనము	,,	166
ఔర్వాగ్నివృత్తాంతకథనము	,,	169
వజ్రాంగవృత్తాంతకథనము	,,	172
తారకాసురవృత్తాంతకథనము	,,	173
పార్వతీదేహాన్యత్వహేతుకథనము	,,	175
పార్వత్యుత్పత్తికథనము	,,	176
నారదుండు హిమవంతునొద్దకు వచ్చుట	,,	177
మదనదహనవృత్తాంతకథనము	,,	179
శివుఁడు రతికి వరం బిచ్చుట	,,	181
పార్వతీతపోవృత్తాంతకథనము	,,	,,
పార్వతీసప్తర్షిసంవాదకథనము	,,	182
పార్వతీవివాహవృత్తాంతకథనము	,,	187
వినాయకజన్మవృత్తాంతకథనము	,,	190
అశోకతరూత్పత్తికథనము	,,	191
ఆడివధకథనము	,,	193
బ్రహ్మ పార్వతికి వరం బిచ్చుట	,,	194
వింధ్యవాసినీవృత్తాంతకథనము	,,	,,
అగ్ని శివవీర్యమును గ్రహించుట	,,	196
కుమారస్వామిజననము	,,	197

విషయము	సృష్టిఖండము	పుట
తారకాసురసంహారము	,,	198
హిరణ్యకశిపువృత్తాంతకథనము	,,	201
నారసింహుడు హిరణ్యకశిపుని వధించుట	,,	202
అంధకాసురదమనవృత్తాంతకథనము	,,	206
పంచాఖ్యానకథనము	,,	207
పుత్రకర్తవ్యవిధికథనము	,,	217
వశిష్ఠకృతబ్రాహ్మణపుత్రివృత్తాంతకథనము	,,	220
శ్రాదానకర్తవ్యతాకథనము	,,	221
స్త్రీస్నానాహారిసత్యమాహాత్మ్యకథనము	,,	222
కాంతాజనచిత్తవృత్తివిధికథనము	,,	227
అగమ్యాగమనప్రాయశ్చిత్తకథనము	,,	229
విధవాకర్తవ్యవిధికథనము	,,	230
కన్యాదానకన్యావిక్రయఫలనిరూపణము	,,	,,
అలోభమాహాత్మ్యకథనము	,,	232
అహల్యావృత్తాంతకథనము	,,	235
అప్సరఃకాంతాచండాలత్వమోచనకథనము	,,	237
లౌహిత్యతీర్థరాజోత్పత్తికథనము	,,	,,
రుద్రాక్షవృత్తాంతకథనము	,,	239
ఆమలకీమాహాత్మ్యకథనము	,,	243
అశ్వత్థమాహాత్మ్యము	,,	244
ప్రథమపూజ్యదేవతానిరూపణము	,,	245
హిరణ్యాక్షవధవృత్తాంతకథనము	,,	247
విజయస్తోత్రకథనము	,,	254
గణామృతరాక్షసజన్మవృత్తాంతకథనము	,,	,,
మహీగతనిర్ఝరస్వరూపకథనము	,,	257
భూమ్యుద్ధారకభూక్షోభకారణజననిరూపణము	,,	,,
నవగ్రహవృత్తాంతకథనము	,,	258
శనిస్తోత్రము	,,	262
దుర్గాపూజామాహాత్మ్యము	,,	264
సృష్టిఖండశ్రవణశ్రావణఫలకథనము	,,	269



శ్రీమహీశూరమహారాజాస్థానమహావిద్వాన్ కావ్యకళానిధి ఆశుకవికేసరి
విద్యాభూషణ శతావధాని శ్రీమదాంధ్రపద్మపురాణాదిబహుగ్రంథకర్త

బ్ర. శ్రీ. పిసుపాటి చిదంబరశాస్త్రి గారు

జననము
22—2—1892

★

నిర్యాణము
11—12—1951

శ్రీమదాంధ్ర పద్మపురాణము

సృష్టిఖండము



సహజపరా[illegible]మండన
దాసీభూతాబ్జజాండ ద్వైపాయనహృ
త్ప్రసాదవిహార[illegible]త్సుక
భూసురహిత విశ్వనాథ పుష్కలానాథా. 1

వ. మున్నొక్కసమయంబున నేకాంతంబుగ నాసీనుండై యుండ నుగ్రశ్రవునిం బిలిచి రోమహర్షణుం డిట్లనియె. 2

—: రోమహర్షణుఁ డుగ్రశ్రవున కాదేశించుట :—

సీ. ఆత్మజ నేను వ్యాసానుగ్రహంబున, నేర్చుకొన్న పురాణనిచయ మెల్లఁ
జెప్పితి నీకు నార్జించితివి పురాణ, తత్త్వార్థమును సమస్తమును నీవు
దానికిఁ గలుగ సార్థక్యంబు వినిచెద, నొకమాట వినుము మున్నొక్కతఱిని
మును లెల్లరును గూడి చని ప్రయాగమునకు, నచటఁ గనుంగొని యమరగురుని

గీ. భక్తివినయంబు లొదవంగఁ బ్రణతి చేసి, యనిమిషాచార్య దీర్ఘసత్త్రాదిధర్మ
కార్యములొనర్ప నర్హతఁ గాంచినట్టి, దేశమును జెప్పు మనుచుఁ బ్రార్థించి రంత.

—: నైమిశారణ్య నామ హేతు కథనము :—

సీ. వారలఁ జూచి బృందారకాచార్యుఁ డి, ట్లనియెఁ దపోధనులార వినుఁడు
విడువంగఁబడె మహావిష్ణువుచే ధర్మ, చక్రంబు ధర్మరక్షణముకొఱకుఁ
దేఱిచూడుం డదె దివ్యరూపముతోడ, నేఁగుచున్నది దెస లెల్ల వెలుఁగ
దానివెంటనె పొండు తన్నేమి పడు ధర్మ, దేశంబునం దాప్రదేశమునకు

గీ. నైమిశం బనుసార్థకనామ మొదవు, నచటఁ జేయుఁడు ధర్మకార్యంబు లెల్ల
నని వచించి యంతర్ధానమయ్యె నంత, నమ్మహర్షులు చనిరి చక్రమ్మువెంట. 4

క. చనిచని యయ్యది యొకకా, ననమున నిజనేమి విడువ నైమిశనామం
బును జెందె నాప్రదేశము, మును లెల్లరు దీర్ఘసత్త్రమును జేసి రటన్. 5

క. అది లోకపావనం బగు, పద మచ్చట నెప్పుడును దపస్వులు లోకా
భ్యుదయైకభావపూరిత, హృదయు లగుచు నుందు రరిగి యా వచ్చటికిన్. 6

క. వారలు చేసెడిధర్మవి, చారములం దేవి యేని సంశయములు చే
కూరిన నొనరింపుము త, ద్వారణమును నాఁగ నతఁడు తత్కాలమునన్. 7

—: ఉగ్రశ్రవుఁడు శౌనకాదిమహర్షులను దర్శించుట :—

క. పితృపాదపద్మములకున్, నతి యొనరిచి యరుగుదెంచి నైమిశమునకున్
యతులను వీక్షించి నమ, స్కృతి గావించుటయు వార లెంతయుఁ బ్రీతిన్. 8

క. అతనికిఁ జేయందగున, త్కృతు లొనరిచి బ్రహ్మపీఠ మిచ్చి యడిగి త
త్పితృకుశలవార్త నావలఁ, గుతుకము గల్గుటను సృష్టిఁ గూరిచి వినఁగన్. 9

క. సూత కుతూహల మొదవెను, జేతంబున మాకు వినఁగ సృష్టిక్రమమున్
నీతండ్రి గడించినప్ర, ఖ్యాతికి మెఱుఁగెక్కఁ దీర్పు మస్మత్కాంక్షన్. 10

వ. అని కోరుటయు రౌమహర్షణి వారల కిట్లనియె. 11

గీ. అజము నిర్గుణ మానంద మద్వితీయ, మప్రమేయంబు పరిపూర్ణ మవ్యయంబు
జ్ఞానము సనాతనము నిరంజనము సత్య, మైనబ్రహ్మంబె యుండె సృష్ట్యాదియందు.

క. దానినె నారాయణుఁ డని, జ్ఞానులు వచియింతు రది ప్రశాంతము పర మే
దేనియు లేనికతంబునఁ, దానె తనకు సాక్షి యగుచుఁ దనరుచు నుండెన్. 13

—: సృష్టిప్రకారకథనము :—

వ. సృష్టికాలంబు ప్రాప్తించుటయు. 14

ఆ. స్ఫటికమందు రేఖచందంబునను మఱు, భూమియందు జలముపోల్కిఁ బుట్టి
నేరుపఱుప రానినారాయణునియందు, వికృతిరూపమైనప్రకృతి యొకటి. 15

వ. ఆప్రకృతివలన మహత్తత్త్వం బుదయించె. మహత్తత్త్వంబు సాత్త్వికం బనియు
రాజసం బనియుఁ దామసం బనియును ద్రిప్రకారంబులు గలిగి త్వక్కుచే బీజ
మావరింపఁబడినట్లు ప్రకృతిచే నావృతం బయ్యె. అమ్మహత్తత్త్వంబువలన
నహంకారతత్త్వం బావిర్భవించె. అహంకారతత్త్వంబు సాత్త్వికం బనియును
రాజసం బనియును దామసం బనియును మూఁడువిధంబులు గలిగి మహత్త
త్త్వంబుచే నావరింపంబడియె. తామసాహంకారతత్త్వంబువలన శబ్దతన్మా
త్రంబు గలిగె. దానివలన శబ్దలక్షణం బగు నాకాశంబు గలిగి తామసాహం
కారతత్త్వంబుచే నావృతం బయ్యె. ఆకాశంబువలన స్పర్శతన్మాత్రంబు గలిగె.
దానివలన వాయు వుద్భవిల్లి యాకాశంబుచే నావృతం బయ్యె. వాయువువలన
రూపతన్మాత్రంబు గలిగె. దానివలన నగ్ని గలిగి వాయువుచే నావృతం బయ్యె.
అగ్నివలన రసతన్మాత్రంబు గలిగె. దానివలన జలంబు గలిగి యగ్నిచే నావృతం
బయ్యె. జలంబువలన గంధతన్మాత్రంబు గలిగె. దానివలన సర్వభూతగుణాధిక

యగుపృథివి గలిగి. జలంబుచే నావృతం బయ్యె. ఆకాశగుణంబు శబ్దతన్మాత్రంబు. వాయుగుణంబు స్పర్శతన్మాత్రంబు. అగ్నిగుణంబు రూపతన్మాత్రంబు. జలగుణంబు రసతన్మాత్రంబు. పృథివీగుణంబు గంధతన్మాత్రంబు. తత్తదవిశేష గుణంబులు మాత్రమ తన్మాత్రంబు లనం బరగు. సంక్రాంతగుణంబులు విశేష గుణంబులు. 16

గీ. ఆకసము వాయు వగ్నియు నప్పు పృథివి
యనుమహాభూతపంచకంబును సమాన
మగును గాని క్రమమ్మునగా నధిక మగుచు
నొప్పు నొక్కొక్కదాని కొక్కొక్కగుణము. 17

సీ. అంబరంబునకు శబ్దంబు వాయువునకు, నదియు స్పర్శంబును ననలమునకు
నవి రెండు రూపము నప్పున కవి మూఁడు, రసమును బృథివికి నెనఁగు చుండు
నవి నాలుగును గంధ మైదును నాగుణం, బులయం దఖిలభూతములును నిలుచు
సమముగా నవి యున్న సామ్యంబు వైషమ్య,మందె నేనియుఁ బ్రళయంబు గలుగు
గీ. నానుపూర్వ్యముగను నుదయమును నాశ
మును ఘటిల్లుచు నుండు నాగొనములకును
నలవి గా నవి యిట్టి వం చన నచింత్య
భావములు తర్కమునకు లోఁబడవు గాదె. 18

వ. అట్లు భూతాది యగుతామసాహంకారతత్త్వంబువలన భూతతన్మాత్రసృష్టి యేర్పడియె. శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణంబు లనుజ్ఞానేంద్రియంబు లైదును వాక్పాణిపాదపాయూపస్థంబు లనుకర్మేంద్రియంబు లైదును బుద్ధిప్రాణంబులును రాజసాహంకారతత్త్వంబువలనం గలిగె. ఇంద్రియాధిష్ఠానదేవతలును మనస్సును సాత్త్వికాహంకారతత్త్వంబువలనం గలిగె. నానావీర్యంబులును బృథగ్భూతంబులును నై యుండునవి యన్నియును సంఘీభావంబు లేక సృష్టిసమర్థంబులు గామింజేసి నారాయణాధిష్ఠితంబు లగుచుఁ బరస్పరాశ్రయంబు లై సంఘీభావముం జెంది ప్రకృత్యనుగ్రహంబున హైమాండంబు నుత్పాదించె. నారాయణునినాభిపద్మంబ యయ్యండంబు గా నయ్యె. అయ్యండంబు నారాయణాధిష్ఠితం బై బుద్బుదప్రాయం బగుచు సహస్రవర్షంబు లుదకమం దుండి క్రమంబుగా వృద్ధిం జెందె.సచరాచరంబు లగుప్రపంచంబు లన్నియును నారాయణాధిష్ఠితంబు లై యాయండంబునం దుండె. తదంతర్యామి యగునారాయణుండ రజోగుణధరుం డై బ్రహ్మరూపంబున సకలప్రపంచంబులును సృజియించుచు సత్త్వగుణసమన్వితుం డై రామాదిరూపంబులు వహించి జగద్రక్షణంబు చేయుచుఁ దమోగుణసహితుం డై రుద్రరూపంబు వహించి జగల్లయంబు గావించుచుండు. ఇంతియును. 19

క. నారాయణుఁ డొక్కఁడె పే, ర్కొ నను విగ్రహశక్తి నెక్కి సృష్టిస్థితిసం
హారకరుఁ డగుచు జగదా, ధారకరుం డగుచు నుండుఁ గలకాలంబున్. 20

వ. వినిర్మలం బగుదర్పణంబునందు బింబంబు శుద్ధంబుగాఁ గనంబడునట్లు సర్వజ్ఞుం డును సర్వశక్తియును నగునారాయణునిమహిమంబు పుణ్యలోకంబులందును పుణ్యక్షేత్రంబులందును పుణ్యపురుషులందును స్పష్టంబుగాఁ గానంబడుచుండు.

క. అని వచియించుటయును నా, ముని లానందాబ్ధియందు మునుఁగుచు నుండెన్
గనుఁగొని మరలను సీవిధి, వినిపింపఁ దొడంగె నవలివృత్తాంతంబున్. 22

సీ. విప్రపుంగవులార వినుఁడు భీష్ముఁడు మున్ను, శతవత్సరంబు లద్భుతము గాఁగఁ
జలుపుచుఁ ద్రిషవణస్నానంబులను హరి, ద్వారగంగాతీర్థవాటియందుఁ
గావించుచును బితృసేవ ధ్యానించుచుఁ బరమేశ్వరునిరూపు భావమందు
నియతేంద్రియుం డయి నియమంబుతో నుండఁ దన్నిష్ఠకు జనుఁడు సంతసము నొంది

గీ. యతనియభిలాష మీఁ డేర్ప నాత్మతనయుఁ, డగుపులస్త్యున కానతీయంగ నతఁడు
శీఘ్రముగ వచ్చి భీష్ముని చెంత నిలిచి, తెలుపు మభిలాషమును వత్స తీర్తు ననియె.

వ. అనవుడు భీష్ముం డుస్మితతనయునుం బ్రత్యక్షీభూతుం డగునమ్మహాత్ముని వీక్షించి సాష్టాంగనమస్కారంబు గావించి పాద్యంబును బాలాశపాత్రంబుచేఁ బయోమిశ్రిత దూర్వాక్షతకుసుమకుశసర్షపదధిక్షౌద్రయవయుతాష్టాంగార్ఘ్యంబును నొసంగి బృసిపై నిం గూర్చుండం బెట్టి యి ట్లనియె. 24

సీ. స్వామి యెవ్వఁడు సృష్టి సలిపెఁ ద్రిమూర్తులఁ, బంచభూతములఁ బ్రపంచములను
రవిచంద్రు లెట్టు లేర్పడి రెట్లు సప్తర్షు, లును బ్రజాపతులును జననమైరి
దేవదానవు లెట్టు లావిర్భవించిరి, జన్మింపఁ గలిగి రేచాయ నరులు
పురములు పర్వతంబులు గాననములును, బక్షికీటాదు లేపగిదిఁ బుట్టె

గీ. సంతయు సవిస్తరంబుగా నానతిమ్ము, వినఁగ వేడుక జనియించె మనములోన
నావుడుఁ బులస్త్యుఁ డేకాగ్రభావుఁ డగుచుఁ, గన్నులను మూసికొని క్షణకాలముండి.

—: పులస్త్యుఁడు భీష్మునకు సృష్టిప్రకారము చెప్పుట :—

గీ. సర్వమును గుర్తెఱింగి ప్రసన్నముగను, దెఱచి కన్నుల భీష్మునిఁ దేఱిచూచి
యనఘ నీ వడిగినవిషయంబు సకల, జనులకును నెఱుంగఁ దగినయంశంబ చూవె.

సీ. వినుము సృష్టికిఁ బూర్వమున నొక్కవస్తువె, కలదు దానికి లేదు కారణంబు
నామరూపగుణప్రణాశాభివృద్ధులుఁ, బూర్వాపరవిభేదములును లేవు
పరమాత్మ నాఁగను బ్రహ్మంబు నాఁగను, శాస్త్రంబులం దది చాటఁబడియె
దానిలో నవ్యక్త మైనమాయ యొకండు, సంభవించుటఁ దత్ప్రసక్తి వలన

గీ. నదియె త్రిగుణంబులను జెంది యజుఁ డనంగ, విష్ణు వనఁగను హరుఁ డన వెలసి తాన
సృష్టిరక్షణలయములఁ జేసికొనుచుఁ, గడపుచుండె యుగమ్ములు గల్పములును.

సీ. అదియె పృథివియు జలమును నదియె యదియె
యగ్నియును మారుతంబును నదియె యదియె
యాకసంబును నదియె చరాచరంబు
లన్నియును దానికంటె నన్యంబు లేదు. 28

క. తనకంటె మొదల భిన్నం, బనునది లేకునికిఁ దానె యన్నియు నగుచున్
బొనరుచుఁ దానె యన్నియుఁ, గనుఁగొన సత్యంబు నదియె కడకన్ మిగులున్.

గీ. అనుటయును దేవ నిర్గుణం బైనవస్తు
వెట్లు సృష్టి యొనర్చునో యెఱుఁగఁ జెప్పు
మని సవినయముగను ప్రష్టుఁ డడుగుటయును
నిచ్చలో మెచ్చుచుఁ బులస్త్యుఁ డిట్టు లనియె. 30

గీ. అనఘ సర్గాదు లన్నియు నాత్మభావ, శక్తులై యుండు గావు సంశయము లేదు
భావశక్తు లచింత్యప్రభావయుతము, లనుట కీయది గొప్పసాక్ష్యంబు చూవె. 31

గీ. అట్టిపరమాత్మ యక్రియుం డయ్యు నగుణుఁ
డయ్యుఁ దనయందు స్ఫురియించినట్టిమాయ
కతనఁ గలిగినసృష్టికిఁ గర్త యయ్యెఁ
గర్తయును గారణంబును గాఁ డతండు. 32

గీ. అట్లు పరమాత్మ కర్తృత్వ మంది సృష్టి, సేయ ధ్యానించుచుండంగఁ జిత్తమందు
జంగమస్థావరము లెల్ల సంభవించె, నేర్పడియె దేశకాలంబు లెల్లలట్లు. 33

క. జనియించె స్వర్గలోకము, లును నరలోకమును నూర్ధ్వలోకములును ద
ద్వినియోగార్హపదార్థము, లును లేకుండంగ నొక్కలోపం జేసిన్. 34

వ. అట్లు ప్రభవించినవారల కెల్లరకును స్వస్వమానంబులచే నాయువు శతవర్షపరి
మితంబుగా నిర్ణీతం బయ్యె. అయ్యది పరం బనియుఁ బరార్థం బనియుఁ బరా
ర్ధాగ్రం బనియుం బరగె. పంచదశనిమేషంబులు కాష్ఠ యనియు ముప్పదికాష్ఠలు
కల యనియు ముప్పదికలలు ముహూర్తం బనియు ముప్పదిముహూర్తంబు
లహోరాత్రం బనియు ముప్పదియహోరాత్రంబులు పక్షద్వయాత్మకం బగు
మాసం బనియు ద్వాదశమాసంబులు సంవత్సరం బనియు శతవర్షంబులు సంధ్య
యనియు శతవర్షంబులు సంధ్యాంశం బనియు సంధ్యాసంధ్యాంశంబులనడుమ
నుండుకాలంబు యుగం బనియు నిర్ణీతం బయ్యె. యుగంబులు కృతత్రేతా
ద్వాపరకలినామంబులతోడం బ్రసిద్ధంబు లయ్యె. 35

సీ. అందు దివ్యచతుస్సహస్రాబ్దములు చతు, ష్పాదధర్మ మధర్మపాద మొకఁడు
వర్ణాశ్రమాచారవర్తనంబును వేద, ధర్మసంపత్తునాతల్పివలెయు

సత్యశౌచదయాదిసద్గుణంబులు గల్గి, కీర్తితం బయ్యెను కృతయుగంబు
త్రిసహస్రదివ్యాబ్దదీపితంబు త్రిపాద, ధర్మపాదద్వయాధర్మయుతము

గీ. లోభలేశానుబంధవిలుప్తవర్ణ, ధర్మకర్మలవంబు త్రేతాయుగంబు
ద్వాపరయుగంబు ద్విసహస్రదైవవర్ష, ధర్మపదయుగపత్ర్యాధర్మయుతము. 36

గీ. ఏకదివ్యసహస్రాబ్ద మేకపాద, ధర్మయుతము చతుష్పదాధర్మయుతము
కలియుగం బది యొకతుణకాల మేని, చేకుఱంగనీదు ప్రజలకుం జిత్తశాంతి. 37

సీ. అనృతవాదులును సహంకారయుతులును, భ్రష్టసౌహార్దబంధనులును
బరదారపరధనహరణలోలురును దు, రాచారపరులును నాస్తికులును
దేవతాబ్రాహ్మణద్వేషపూరితులును, దుర్భాషులును వేదదూషకులును
క్రోధనులును దాంభికులును భూతదయావి, వర్జితులును శౌచవర్జితులును

గీ. వర్ణధర్మవిహీనులు వంచకులును, నీతిబాహ్యులు లోభులు పాతకులును
తామసగుణప్రధానులు గాముకులును, గఠినమతులును నందురు కలియుగమున.

గీ. స్వైరవృత్తియు నాశ్రమవ్యత్యయమును, సాహసంబును బ్రబలమై సంభవించు
వర్ణసందేహమును బ్రజావర్గమందుఁ, గలియుగాంతంబు గాఁబోవు కాలమందు.

వ. అట్టియేకసప్తతిదివ్యయుగంబు లొక్క మన్వంతరంబు. దివ్యయుగసహస్రంబు
మానవుల కొక్క కల్పంబు. అట్టికల్పద్వయంబు బ్రహ్మ కొక్క యహోరాత్రంబు.
అయ్యహోరాత్రంబులోఁ బగలు జగత్సృష్టియును రాత్రి జగత్ప్రళయంబును
జరుగుచుండు. బ్రహ్మదేవునియహస్సులోఁ జతుర్దశమన్వంతరంబులును దివ్య
యుగసహస్రంబునుం గడచు. 40

గీ. అమ్మహాత్ముఁడె వేదజాలమ్మునుండి, శబ్దములు గొని సురలకు శమధనులకు
నాధికారికమూర్తుల కందఱకును, నామకరణంబు లొనరించె నయ మెఱింగి.

క. జాతులును జాతులకుఁ దగ్గచందమునను
గుణములును గర్మములును జేకూర్చె నతఁడె
యాతనికిఁ గాక యితరుల కలవి యగునె
గహనములవంటి ధర్మసూక్ష్మముల నెఱుఁగ. 42

గీ. అతఁడె కల్పాంతములయందు నఖిలసృష్టి
ప్రళయమును జెందునప్పు డప్పగిది మరల
సర్గ మొనరించు చుండు లేశంబు గూడఁ
గలుగకుండ వ్యత్యాస మొకింత గాని. 43

గీ. ఇప్పటికి నెన్ని కల్పంబు లేఁగినవియొ
రాఁగ నున్నవో కల్పంబు లెన్ని యింక

వాస్తవము చెప్ప దక్షుఁ డెవ్వఁడును లేఁడు
సర్వమున కాతఁ డొక్కఁడె సాక్షి చూవె. 44

సీ. అఖిలలోకానుగ్రహాపేక్షచే యజ్ఞ, సంభార మొనగూర్చ స్రష్ట తలఁచి
సాత్త్వికధ్యాననిష్ఠను నున్నతఱిఁ బుట్టి, రతనియాస్యమునుండి యవనిసురులు
సలుపుచుండఁగ రాజసధ్యాన మొదవిరి, క్షత్త్రియు లతనివక్షంబునుండి
తామసధ్యానంబు తత్పరత్వముతోడఁ, గావించుచుండిన కాలమందు

గీ. నతనియూరుద్వయమునుండి యర్యులతని, పాదములనుండి శూద్రులు ప్రభవమైరి
దాన సత్త్వాదిగుణములుద్భవములయ్యెఁ, గ్రమముగను బ్రాహ్మణాదివర్ణములకెల్ల.

గీ. తెలిసికొనుచును మంచిచెడ్డలనుజనులు తత్త్వము నెఱుంగనతఁడె వేదములనొసఁగె
వానివలనసె యాత్మవిజ్ఞాన మొదవి, ధన్యతను జెందుచుందురు ధర్మరతులు. 46

గీ. కొందఱు ప్రమాణముగను గైకొనక యట్టి, వేదములఁ గామలోభాదివిహతులగుచుఁ
బట్టువడి ఘోరసంసారబంధమందుఁ, గొట్టుకొనుచుందు రంతు గన్నట్టు కునికి.

గీ. యజ్ఞములు చేసి దేవతాప్యాయనంబు, నొనరుచుటకుఁ జాతుర్వర్ణ్యమును సృజించె
నప్పితామహుఁ డమరులు హవ్యతృప్తు, లగుచు వర్షంబు నిచ్చువా రగుటఁ జేసి.

గీ. అదియునుం గాక దేవతాప్యాయనమున
స్వర్గమును మోక్షమును గూడ సంఘటిల్లు
దాని నెఱిఁగియె ధర్మజ్ఞులైనవారు
సలుపుచుందురు యాగముల్ సంతతమును. 49

గీ. అధ్వరార్హత లేకుండునట్టివారు, యజ్ఞములు చేయఁజాలకున్నట్టివారు
జన్నములు సల్పువారికి సాయపడుచు, నందుకొనుచుంద్రు వారు కొన్నంతఫలము.

వ. మఱియును వ్రీహియవగోధూమాణుతిలప్రియంగుకోవిదారకోరదూషమాషముద్గ
మసూరనిష్పావకుళుత్థాఢకశణచణకసతీనకశ్యామాకనీవారజర్తిలగవేధుకాది
వివిధసస్యంబులును ననేకగ్రామ్యారణ్యౌషధులును యజ్ఞోపకరణంబులుగా
సృజియింపంబడియె. ప్రాజాపత్యస్థానంబు బ్రాహ్మణులకును నైంద్రస్థానంబు
క్షత్త్రియులకును మారుతస్థానంబు వైశ్యులకును గాంధర్వస్థానంబు శూద్రులకును
బ్రహ్మస్థానంబు సన్న్యాసులకును నమృతస్థానంబు యోగులకును ఋషిస్థానంబు
సప్తర్షులకును దత్తద్గ్రహస్థానంబులు చంద్రాదిత్యాదిగ్రహంబులకును దామి
స్రాంధతామిస్రరౌరవమహారౌరవకాలసూత్రాసిపత్త్రాదిఘోరనరకస్థానంబులు
వేదధర్మదూషకులకును యజ్ఞవ్యాఘాతకారులకును స్వధర్మత్యాగులకును సృష్టం
బులయ్యె. మఱియును భృగుపులహక్రత్వంగిరోమరీచిదక్షాత్రివసిష్ఠులు బ్రాహ్మ
మానసపుత్త్రులుగా నుద్భవించిరి. 51

సీ. అజునకు సకలలోకాదనకు నైన, క్రోధంబు గలిగె నాక్రోధమునను
నతిభయంకరముగ నజునిలలాటంబు, నుండి మహాజ్యోతి యుద్భవించె
నుదయించె నాజ్యోతినుండి యుద్భట మైన, యర్ధనారీనరవ్యక్తి యొకఁడు
దాని నీక్షించి విధాత యంతర్ధాన, మయ్యెను విభజింపు మాత్మ ననుచు

గీ. నంత నామూర్తి పురుషుల నంగనలను, వివిధవర్ణాకృతులఁ గూడ వేఱుపఱిచె
నపుడు వారల కాధిపత్యంబు నడసి, తనరె స్వాయంభువుండను మనువు మొదట.

గీ. అట్లు తనరి స్వాయంభువుం డాత్మసతిగఁ బడసి శతరూప యను నొక్క పడఁతి నామె
యందు నుత్తానపాదప్రియవ్రతులను, నాది నాకూతిని బ్రసూతి నవలఁ గనియె.

గీ. కొనియె రుచి యాత్మసతిగ నాకూతిఁ గొనియె, దక్షుఁడు ప్రసూతి నిజకళత్రంబుగాఁగ
రుచికి నాకూతికిని గుమారుం డొకండు, గలిగె యజ్ఞాహ్వయంబుచే నలరువాఁడు.

వ. ఆయజ్ఞునకు దక్షిణ యనునిజాంగనయందు యాములను ద్వాదశాత్మజులను దక్షునకుఁ బ్రసూతియందు శ్రద్ధ లక్ష్మి ధృతి పుష్టి తుష్టి మేధ క్రియ బుద్ధి లజ్జ వపువు శాంతి సిద్ధి కీర్తి యనుత్రయోదశజ్యేష్ఠతనూజలును ఖ్యాతి శాంతి సంభూతి స్మృతి ప్రీతి క్షమ సన్నతి యనసూయ యూర్జ స్వాహా స్వధ యను నేకాదశకనిష్ఠతనూజలును నుదయించిరి. అందు దక్షుని జ్యేష్ఠకుమారికలను ధర్ముండును గనిష్ఠకుమారికలను క్రమంబుగా భృగువు భగుండును మరీచి యును నంగిరుండును నేనును బులహుండును క్రతువును నత్రియును వసిష్ఠుండును వహ్నియును బితరులును ధర్మపత్నులుగాఁ గ్రహించితిమి. భృగుండు ఖ్యాతియందు ధాతృవిధాతృ లను దేవయుగ్మంబును లక్ష్మి యనుకన్యకనుం గనియె. ధర్ముండు శ్రద్ధయందుఁ గాముని లక్ష్మియందు దర్పంబును ధృతియందు నియమంబును బుష్టియందు లోభంబును దుష్టియందు సంతోషంబును మేధయందు శ్రీయును గ్రియయందు దండంబును బుద్ధియందు బోధంబును లజ్జయందు వినయంబును వపువునం దాత్మజుని శాంతియందు క్షేమంబును సిద్ధియందు సుఖంబును గీర్తియందు యశంబును నపత్యంబులుగాఁ గనియె. ధర్మపుత్రుం డగు కాముండు నందియందు హర్షం బను నపత్యముం బడసె. ఇంక నధర్ముండు హింస యనుభార్యయం దనృతం బనుతనయుని నికృతి యనుకన్యకనుం గనియె. అనృతంబునకు భయంబును నికృతికి నరకంబును నుత్పన్నంబు లయ్యె. భయనికృతులకు మాయావేదనలు జన్మించె. మాయకు మృత్యువును వేదనకు దుఃఖంబును రౌరవాదులుం గలిగె. మృత్యువునకు వ్యాధిజరాశోకతృష్ణాక్రోధంబు లుదయించె. అధర్మసంభవంబు లన్నియును దుఃఖహేతువులుగను ధర్మసంభవంబు లన్నియును సుఖహేతువులుగను నేర్పడియె. 55

—: రుద్రజననము :—

సీ. ధ్యాన మొనరించుచుండంగ ధాత యాత్మ
సదృశుఁ డైనకుమారుంఁ జననమొంద
నుద్భవించి తదంకంబునుండి యొక్కఁ
డేడ్చుచును బెద్దగను బరువెత్తఁ దొడఁగె. 56

గీ. అంతటను ధ్యాన మొకక్షణ మాఁపి స్రష్ట
బాల యేడ్చెదు వల్స నా కెఱుఁగఁ జెప్పు
మనుడుఁ జే ర్వెట్టు మిపుడు నా కనుచు నాతఁ
డడుగుటయు బ్రహ్మ రుద్రుఁడ వైతి వనియె. 57

ఆ. అంతఁ గోపితుఁడై నాఁగి యారుద్రుండు, మరల మరల నేడుమాఱు లేడ్చి
నాతఁ డట్టు లేడ్వ నైనకారణమును, దెలిసికొని యజుండు తెలుపఁడఁగ. 58

వ. రుద్రునకు భవుం డనియు శర్వుం డనియు నీశానుం డనియు శివుం డనియుఁ
బశుపతి యనియు భీముం డనియు నుగ్రుం డనియు మహాదేవుం డనియు నామ
కరణంబు లొనర్చి దక్షప్రజాపతిప్రియసుత యగుసతిని భార్యగా నొసంగి
యథాక్రమంబుగ సూర్యజలమహీవహ్నివాయ్వాకాశదీక్షితబ్రాహ్మణసోము
లను శరీరములుగను వారలకు సువర్చలోషావికేశీస్వాహాశివాదిశదీక్షారోహి
ణులను భార్యలుగను శనైశ్చరశుక్రలోహితాంగమనోజవస్కందసంతాన
బుధులను బుత్రులుగను నేర్పఱచి యంతర్ధానంబు నొందె. 59

గీ. అంత రుద్రుఁడు దక్షునియందుఁ గలిగి, వట్టికోపంబునను దనయతివ యైన
సతి గతించుటయును హిమాచలకుమారి, యైనగౌరిని గోరి పెండ్లాడె మరల.

క. అని చెప్పుటయును భీష్ముఁడు, విని మోదము నొంది నాకు వినిపింపుము ద
క్షునిమీఁద నేల పుట్టెనొ, కినుక సతికి నెట్టు లామె కెడసెనొ దేవా. 61

వ. అని యడుగుటయుఁ బులస్త్యుం డి ట్లనియె. 62

—: దక్షాధ్వరవిధ్వంసకథనము :—

సీ. మున్ను గంగాద్వారమున యజ్ఞ మొనరింపఁ, దలఁచి దక్షుఁడు మహోత్సాహమునను
నాహ్వానములు పంప నరుదెంచి రెల్లవా, రలుఁ బరివారవర్గములతోడ
నపుడు దక్షుఁడు వారి కందఱకును దత్త, దర్హగౌరవముల నాచరించె
నంతట నధ్వరప్రారంభ మొనరించు, నట్టిమూర్తంబు సంప్రాప్త మయ్యె

గీ. వట్టితఱి నారదుఁడు బ్రహ్మ యయ్యె హోత
యయ్యెను వసిష్ఠుఁ డుద్గాత యయ్యె భృగుఁడు
దయ్యె నధ్వర్యు వంగిరుం డయ్యె నత్రి
యజ్ఞరక్షకుఁడు సహస్యుఁ డయ్యె బ్రహ్మ. 63

గీ. అం తెటను హూయమానంబు లగుచు నగ్ని
లాహుంతులు గొన జ్వాల లల్లార్చు చుండ
విధియుతంబుగ ఋత్విజుల్ వేల్చు చుండఁ
జూపఱులు గన్ను లార్పక చూచు చుండ. 64

క. ఆవైభవ మంతయుఁ గని, భావంబున నాఁపరానిబహుపరితాపం
బావహిలఁ దండ్రి యుండిన, తావలమునకు సతి వచ్చి తా ని ట్లనియెన్. 65

గీ. అప్ప నీ కొక్కమాట నేఁ జెప్పఁ దలఁచి, యరుగుదెంచినదాన నీదరికి నిపుడు
నిఖిలవిషయంబు లెఱిఁగిననీకు నేది, యేని వచియించుటకును నే నెంతదాన.

సీ. అరుదెంచె హంసవాహనము నారోహించి, సావిత్రితోఁ బద్మసంభవుండు
చనుదెంచెఁ దార్క్ష్యవాహనము నధిష్ఠించి, లక్ష్మితో శ్రీవత్సలాంఛనుండు
నైరావతారూఢుఁ డై శచీదేవితో, వచ్చెను దేవతావల్లభుండు
తోఁతెంచె ధూమోర్ణతోడ వాహద్విష, ద్వాహనం బెక్కి వైవస్వతుండు

గీ. వచ్చె వరుణుఁడు సూర్యుఁడు వచ్చె నిరృతి. వచ్చె ననిలుఁడు వచ్చె వైశ్వానరుండు
వచ్చెఁ దారాధినాథుఁడు వచ్చెఁ గిన్న, రేశ్వరుఁడు వచ్చె వచ్చె యక్షేశ్వరుండు.

క. వచ్చిరి మనువులు వసువులు, వచ్చిరి వచ్చిరి సుపర్వవైద్యులు నాగుల్
వచ్చిరి యక్షులు వచ్చిరి, వచ్చెను విద్యాధరాదివర్గం బెల్లన్. 68

క. వచ్చె బృహస్పతి శుక్రుఁడు, వచ్చెను వచ్చెను మహర్షివర్గం బెల్లన్
వచ్చిరి దేవత లెల్లరు, వచ్చిరి దైతేయు లెల్లవారును గంటే. 69

క. వచ్చిరి సకలపురంధ్రులు, వచ్చెను దత్పతిసుతాదివర్గం బెల్లన్
వచ్చెను దేవద్రుమములు, వచ్చెను సురధేను వాత్మవత్సంబులతోన్. 70

క. వచ్చెనొ వర్ణాశ్రమములె, యచ్చుగ రూపములు దాల్చి యనుచందమునన్
వచ్చెను చాతుర్వర్ణ్యము, వచ్చెను నక్షత్రగణము వచ్చె గ్రహంబుల్. 71

క. వచ్చిరి భగినీభర్తలు, వచ్చిరి భగినులును వారివారిబలఁగముల్
వచ్చెను సపరిజనంబుగ, వచ్చెను మన కున్నబంధువర్గం బెల్లన్. 72

క. వచ్చె వనస్పతు లెల్లను, వచ్చెను నదు లెల్ల వచ్చె వారిధు లెల్లన్
వచ్చెను శైలము లెల్లను, వచ్చెను త్రైలోక్యభూతవర్గం బెల్లన్. 73

క. అరుదెంచినవారల కె, ల్లరకును బహుగౌరవంబులను జేసితి వీ
వరసి తగినట్టు లందఱుఁ, బరితోషము నొంది నిన్నుఁ బ్రస్తుతి సేయన్. 74

గీ. అంతయును మంచిదియె కాని యఖిలలోక, నాయకుండగునాప్రాణనాథుఁ డొకఁడు
రానికతమున సర్వంబు లేనియట్లు, కానఁబడు చున్నయది నాకుఁ గనుఁగొనంగ.

క. తెలియక చేసితొ యీపని, తెలిసియె చేసితివొ నాకుఁ దేటపడంగాఁ
దెలుపుము నలువురిలోపలఁ, దలయెత్తికొనంగ లేనిదానవె మైతిన్. 76

గీ. తండ్రి యనసూయయును నరుంధతియు రమయు
శచియు సావిత్రియును నన్నుచాయ నిచట
మానసోత్సాహ మొకవంక నేను గూడ
ధవునితో నుండనలసినదానఁ గానె. 77

క. అని శిరము వంచికొనుటయుఁ, గనుఁగొని దక్షుండు పత్ని కారణము వచిం
తును హరునిఁ బిలువకుంటకు, వినుము వినినమీఁద నీకె వెగటు జనించున్. 78

క. ఇది యొకయవమతి యనుకొని, యడవద చెందకుము తల్లి యల్లునిస్పర్శన్
బదుగురును జూచి నవ్విన, నది నీకును నాకుఁ గూడ నవమతి గాదే. 79

క. కరిచర్మముఁ దాల్చి దిగం, బరుఁ డయి కొని హస్తమునఁ గపాలము నల్లుం
డరుదేర యజ్ఞవేదికి, శిరమెత్తుకొనంగ నాకుఁ జెల్లునె సభలోన్. 80

క. మేనను శ్మశానభస్మము, గానంబడుచుండ జడలు గట్టినతలతో
మానిని యమంగళముగను, రా నొప్పునె యల్లుఁడైనఁ గ్రతువేదికకున్. 81

క. ఫన్నగములు భూషణములు, జన్నిద మహిరాజు చిచ్చు చక్షువు కైతుం
బన్నము శ్మశానవాసము. కన్నియ యివి యెల్ల లోకగర్హ్యములు సుమీ. 82

క. వరలక్ష్మి నొకఁడు గొనియెను, గరితురగంబులను గొనె నొకం డంబుధిలో
గరళముఁ గొనె మాయల్లుఁడు. పరులు వినన్ జెప్ప సిగ్గు వాటిలు మదిలోన్

క. కావునఁ బదుగురుఁ జేరెడి, తావున నాయుగ్రుఁ డుండఁ దగ దనుబుద్ధిన్
రావింపనైతి నిచటికి, నీవిభునిఁ గుమారి కడవ నేరుతువె విధిన్. 84

క. పతులైనను సతులైనను, సుతులైనను బూర్వకర్మచోదనవలనన్
జతపడుచుందురు దానికి, వెత చెందఁగ నేల యనుభవింపఁగ వలయున్. 85

క. సౌభాగ్యంబును రూపును, శోభనగుణములును వంశశుద్ధియు విద్యా
ప్రాభవమును గీర్తియు ధన, లాభంబును బూర్వపుణ్యలభ్యములు సుమీ. 86

క. దారిద్ర్యంబును వికృతా, కారమును నిరర్థకాధికారమును దురా
చారంబును నీచవ్యా, పారంబును బూర్వపాపఫలముల చూవే. 87

క. శూరుఁడు లేఁ డొక్కండును, ధీరుఁడు లేఁ డొక్కరుఁడును త్రిజగంబులలో
శూరతయును ధీరతయును, బ్రారబ్ధాగతము లైనఫలముల చూవే. 88

క. ఈయజుఁడును నీశార్ఙ్గియు, నీయింద్రాదులును బూర్వ మెందో తపంబున్
జేయుటన నేఁడు త్రిభువన, గేయగుణాకృతుల నందగించుట జగతిన్. 89

క. అనవుడుఁ గ్రోధారుణలో, చన యయి సతి యిట్టు లనియె సత్యము పుణ్యం
బునఁ బాటిలు నాధిక్యం, బనుమాట య దైన నీశుఁ డధికుఁడు గాఁడే.

సీ. ఈసురజ్యేష్ఠుఁడు సృష్టి గావించుట, భూతేశ్వరునియాజ్ఞచేతఁ గాదె
యీశౌరి విశ్వంబు లెల్లఁ బాలించుట, గరళకంఠునికటాక్షమునఁ గాదె

యీశక్రుఁ డమరలోకేశత్వ మొందుట, దహననేత్రునిప్రసాదమునఁ గాదె
యీ యర్యముఁడు గ్రహాధీశ్వరుం డయి యుంట, కృత్తివాసునిదయాదృష్టిఁ గాదె
గీ. యీకుబేరుఁడు గుహ్యకాధీశుఁ డగుట, శైత్యభోజియనుగ్రహప్రాప్తిఁ గాదె
యీకుముదబాంధవుఁడు ద్విజాధీశుఁ డగుట, పితృవననివాసియనుకంపకతనఁ గాదె.

క. ఈలోకేశ్వరు లెల్లరు, నాలోకింపంగ హరునియాజ్ఞన కాదే
యేలిక లై తమప్రజలను, బాలించుచు నుంట ధర్మపద్ధతితో దక్షా. 92

గీ. అమ్మహాదేవునకు లేవె యాశ యున్న, నఖిలభోగంబులును షడ్రసాన్నభుక్తి
వివిధభూషాంబరంబులు భవనములును, వాంఛ గలప్రాకృతుల కవి వలయుఁ గాక.

గీ. అబ్ధిని మథించినపు డిమ్మహాత్ము లెల్లఁ, దమకుఁ గావలసినపదార్థములు గొనిరి
విషము గైకొని శివుఁ డామె విశ్వములను, నెవ్వరిగుణంబు లెట్టివో యెఱుఁగ దక్ష.

ఆ. హరునిదివ్యమంగళాకారమును శీల, వైభవమును జూడ వలను పడునె
యస్మదాదులకు మహాతపోఽనలదగ్ధ, కలుషులైన తాపసులకుఁ గాక. 95

ఆ. హరునియాజ్ఞ లేక యణుమాత్ర మేనియుఁ, గదలఁ గలఁడె యెట్టిఘనుఁడు గాని
శివునియాజ్ఞ లేక చీమ గూడను గుట్ట, దనెడిలోకోక్తి యాధునికమె. 96

క. రుద్రుండు లేనియాగము, భద్రంబును జెంద దనెడిపలు కెఱిఁగియు నీ
ముద్రాధికారు లెల్లరు, క్షుద్రక్రతువునకు నెట్లు చొచ్చిరో యెఱుఁగన్. 97

గీ. ఇట్టిచోటను నే నుండ నింక వినుము, వృషభుఁడు సర్వగతుం డయ్యె నేని హరుని
మొదలఁ గల దేని దేవత్వ మితనికుంబు, శివుఁడు నీయజ్ఞమును బాడు సేయుఁ గాక.

క. నే నొనరించినతప మే, దైనను గల దేని స్వామి కనురాగము నా
పైనిఁ గల దేని పూర్తిం, గానక చెడుఁ గాక నీమఖం బవి యంతన్. 99

గీ. యోగనిష్ఠను జెంది తద్యోగమునను, స్వతనుసంభూత మైన తేజంబుతోడ
దగ్ధ మొనరించుకొనె మేను దత్క్షణమున, వడఁకు చుండంగ నట నున్నవార లెల్ల.

వ. అట్టులా సతీదేవి గంగానదీపశ్చిమకూలంబున భస్మీభూత యగుటయు నచ్చోటు
మల్లికతీర్థం బను పేరం బ్రసిద్ధిం బడసె. 101

చ. అపు డది యెల్ల మానసమునం దెఱుఁగంబడ నుగ్రుఁ డుగ్రుఁ డై
స్వపరిజనంబులం బనిచెఁ జయ్యన దక్షునియధ్వరంబు ని
ష్కృపముగఁ బాడు సేసి యటఁ జేరినసభ్యుల కెల్లవారికిన్
ద్రప గలుగంగ శిక్షల నొనర్పఁగ నాజ్ఞ యొసంగి యంతటన్. 102

శా. భూతప్రేతపిశాచరుద్రగణముల్ భూరిప్రతాపంబుతోఁ
గాఠిన్యం బడరింపఁ జాపలతఁ ఖడ్గప్రాసకుంతాదులన్
చేతఃప్రీతిగఁ బట్టి వచ్చి మఖముం జేరంగ గావించి యము
ల్లాసోత్సాహమునఁ బ్రమథ్యులు గర్జ నొనర్చి ర్హ్యాసగన్. 103

ఉ. అంతటితోడఁ బోవక సురాసురయక్షపిశాచనాగనా
గాంతకముఖ్యులన్ విదళితాంగులఁ జేయుచు ముద్గరంబులన్
గుంతములన్ ద్రిశూలములఁ గ్రుమ్మరఁ జొచ్చిరి యజ్ఞభూమిలో
జంతువినాశముం జలుప సంభవమైన కృతాంతులో యనన్. 104

ఉ. అప్పుడు సభ్యులందఱును నార్చుచు నేడ్చుచు మోడ్చి చేతులన్
దప్పనగాదె రుద్రరహితం బగుయజ్ఞమునందు నింక మే
మెప్పుడుఁ గూడ నుండము మహేశుఁడు సాక్షిగ నంచు వేఁడి వా
రొప్పికొనంగ నెల్లకడ కూపిరితోడను జేరి రిండ్లకున్. 105

క. హరభృత్యగణగదాహతి, కెరగాఁగ శరీర మెల్ల మృగరూపంబున్
ధరియించి చనియె యజ్ఞే, శ్వరుఁడు వడంకుచును దొంగవలె దివమునకున్. 106

గీ. అంత దక్షుఁడు వీరభద్రాంఘ్రిఘాత, జనితవేదన యొకయింక సవిఘాత
జాతవేదన యొకయింక సంభవింపఁ, దాళఁ జాలక నెలకొల్పి శూలి నెదను. 107

క. ఏకాగ్రవృత్తితోడ వి, లోకించుచు లోన నీలలోహితమూర్తిన్
లోకైకనాథ నిన్నొక, ప్రాకృతునిఁగ నెంచి దండపాత్రుఁడ నైతిన్. 108

క. నాయవివేకమువలనను, నీయనుపమశక్తి నెల్ల నిందించి సతీ
నాయకమణి యగుసుతఁ గో, ల్పోయి యిహపరంబులకును లుప్తుఁడ నైతిన్.

క. నీవె సహస్రాక్షుండవు, నీవె యతీంద్రుఁడవు నీవె నిత్యుఁడవు మహా
దేవుఁడవు నీవె వే[illegible]క, దేవుఁడు నీకంటె లేఁడు త్రిజగంబులలోన్. 110

మ. రవికోటిద్యుతి నీవె నీవె సకలబ్రహ్మాండభాండోదరుం
డవు బ్రహ్మంబవు నీవె నీవె నిఖిలానందస్వరూపుండవు
ద్భవరక్షాలయకారి నీవె కరుణాపాథోధి నాతప్పు సై
పవె రక్షింపవె యాశ్రయించితి భవత్పాదంబులే దిక్కుగాన్. 111

క. అని బహువిధముల సంస్తవ, మొనరించి ప్రపన్నుఁ డగుటయును శర్వుఁడు లో
నమకంప యొదవఁ గ్రతుఫల, మొనయఁగ వర మతని కిచ్చి యదృశ్యుం డయ్యెన్.

వ. అంత సంప్రాప్తవరుండై దక్షప్రజాపతి రుద్రగణబాధావిముక్తిం జెందిసుఖంబుండె.

క. అది మొదలుగ నీశానుఁడు, వదలి జగద్వ్యాపృతిని సవైరాగ్యము గా
మది గంగాద్వారంబునఁ, గదలక కూర్చుండెఁ దపము గావింపంగన్. 113

గీ. అట్లు లుండంగ హరుఁ డది యఖిలలోక, నాశకం బగు నని యెంచి నాకు లెల్లఁ
గలఁత నొందుచు నుండ నక్కాల మెఱింగి, శీఘ్రముగ నారదుఁడు వచ్చి శివునికడకు.

గీ. నుతుల నొనరించి సుప్రసన్నునిఁగఁ జేసి, కొని గిరీశుని నిట్లనియెను మహాత్మ
సతి జనించెను మేనాంబుజాతముఖికి, నన్నిమిత్తంబ యుమా[illegible]

క. అనవుడు శర్వుడు ధ్యానం, బునఁ గనుఁగొని సర్వమును బ్రమోదంబున లోఁ
దనియుచు నుండఁ దదాజ్ఞం, గొని కృతకృత్యుఁడయి వరానికుంజరుఁ డరిగెన్.
ఉ. అంతట శంకరుండు తుహినాద్రిసుతన్ గ్రహియింప నాత్మలో
నెంతయుఁ గౌతుకంబు జనియింపఁ ద్యజించి తపఃప్రవృత్తి న
శ్రాంతముఁ దత్ప్రసంగమునె స్వాంతమునందుఁ దలంచికొంచు వి
భ్రాంతుఁడుబోలె నుండఁగ సురల్ మునులున్ గుమికూడి వేడుకన్. 118
క. వచ్చి తుహినాద్రికడ కాతఁ డిచ్చినట్టి, యర్ఘ్యపాద్యాదులను గొని యాదరమున
వినిచి వృత్తాంత మెల్లను దనియఁజేసి, యార్య నిప్పించిరి కపర్ది కతనిచేత. 119
వ. అని చెప్పుటయును భీష్ముండు సంతసించి మహాత్మా యావలివృత్తాంతంబు
నెఱింగింపు మనియడ్గింపఁ బులస్త్యుం డి ట్లనియె. 120
—: వివిధ ప్రజాపతి సృష్టి ప్రకారకథనము :—
సీ. సంకల్పదర్శనస్పర్శంబులను బూర్వ, సృష్టి యంతయుఁ గూడఁ జేయఁబడియెఁ
గాని ప్రజావృద్ధి గలుగమి నద్దాన, మైథునంబున సృజింపంగ నెంచి
క్రమముగా సుతసహస్రమును బ్రాచేతసుం, డైనదక్షుఁ డసిక్నియందుఁ గాంచె
వా రెల్లరును యూపనామహర్షు లై తమ, తండ్రిబోలె సృజింపఁ దలఁచు చుండ
గీ. నది యనర్థక మని యెంచి యమరమౌని
యడరి వారలకడకు హర్యశ్వులార
యెంత యున్నదో భూమి మీ రెఱిఁగి మొదట
నవల సృజియింపుఁ డది క్రమంగ వాని గలుగు. 121
క. అని చెప్పుటయును మంచిదె, యని వా రందఱును గూడి యవనిప్రమాణం
బును దెలిసికొనఁగఁ దిరుగుచుఁ, జని చని మడిసిరి యెఱుంగఁ జాలక తుదకున్.
గీ. అంత వా రెల్లరు నశించినట్టు లెఱిఁగి, దక్షుఁడు తపించి యొకకొంతతడవు మరల
శబలనామకసుతసహస్రమును గాంచెఁ, గాంక్ష దీరంగ నమ్మానసకాంతయందు.
గీ. అంతటఁ గ్రమంబుగను వృద్ధి నంది వార, లెల్లరును దండ్రికంటెను హెచ్చుగాఁగ
సృష్టి యొనరింపవలె నని యెంచు చుండ, నారదుఁడు వచ్చిమునుపోలె వారికడకు.
క. భ్రాతల కుపదేశించిన, రీతినె బోధింప వారు ఋషివాక్యమునన్
భ్రాతలరీతినె మడిసిరి, భూతలపరిమాణ మెఱుఁగఁ బూని తిరుగుచున్. 125
ఆ. అది యెఱింగి దక్షుఁ డాత్మజలాభంబు, తనకు లేమి నిశ్చితం బొనర్చి
వెతను జెంద మాని వీరిణీసతియందుఁ, గాంచె మరల షష్టికన్యకలను. 126
వ. అట్లు దక్షుం డఱువదిమందికన్యలం బడసి ధర్మునకు దశకన్యలను గశ్యపునకుఁ
ద్రయోదశకన్యలను సోమునకు సప్తవింశతికన్యలను నరిష్టనేమికిఁ గన్యాచతుష్ట
యంబును భృగుపుత్రునకుఁ గన్యాద్వయంబును కృశాశ్వునకుఁ గన్యాద్వ
యంబును నంగిరునకుఁ గన్యాద్వయంబును బత్నులుగా నొసంగె.

—: ధర్మపత్నీపుత్రవివరణము :—

అంత ధర్మపత్నులలో విశ్వకు విశ్వేదేవులును సాధ్యకు సాధ్యులును మరుత్వతికి మరుత్వంతులును వసువునకు వసువులును భానువునకు భానులును ముహూర్తకు ముహూర్తజులును లంబకు ఘోషలును జామికి నాగవీథియును నరుంధతికి పృథివీవాసులును సంకల్పకు సంకల్పుండును బుట్టిరి.

—: అష్టవసువివరణము :—

అందు వసువునకు నాపుండు ధ్రువుండు సోముండు ధరుండు ననిలుండు ననలుండు ప్రత్యూషుండు ప్రభాసుండు ననునష్టవసువులు జన్మించిరి. ఆపునకు శాంతవై తండశ్రమధ్వను లనునలుగురు పుత్రులును ధ్రువునకుఁ గాలుండును సోమునకు వర్చస్సును ధరునకు ద్రవిణుండును హవ్యవాహుండును ననిలునకుఁ బ్రాణరమణశిశిరమనోహరధవళిపులును నుదయించిరి. అనలునకు శరస్తంబం బునఁ గుమారుం డనుపుత్రుండు జన్మించి కృత్తికల కపత్యం బై కార్తికేయుం డనం బరగె. ప్రత్యూషునకు ఋభుదేవలు లనుపుత్రు లుదయించిరి. ప్రభాసునకు విశ్వకర్మ యనుశిల్పిప్రజాపతి జన్మించి యమరవర్ధకి యై ప్రాసాదభవనోద్యానప్రతిమాభూషణతటాకకూపాదిప్రతిష్ఠితుం డయ్యె.

—: ఏకాదశరుద్రవివరణము :—

మఱియును నజుండు నేకపాత్తు నహిర్బుధ్న్యుండు విరూపాక్షుండు రైవతుండు హరుండు త్ర్యంబకుండు సావిత్రుండు జయంతుండు పినాకి యపరాజితుండు ననునేకాదశరుద్రులు మానసపుత్రులు గా నుదయించి గణేశ్వరు లయిరి. వారలకుఁ జతురశీతికోటిపుత్రు లుదయించి సర్వదిగ్రక్షకగణేశ్వరస్థానంబు లలంకరించిరి, వారలకు నసంఖ్యాకు లగుపుత్రులును బౌత్రులును నుదయించి జగద్రక్షణజాగరూకు లై ప్రవర్తిల్లం జొచ్చిరి.

—: కశ్యపపత్నీపుత్రపౌత్రాదివివరణము :—

ఇంకఁ గశ్యపునిపత్ను లగునదితి దితి దనువు తామ్ర వినత సురస కద్రువ సురభి ముని యరిష్ట యిర ఖస యనువారలలో

—: ద్వాదశాదిత్యవివరణము :—

నదితికి నింద్రుండు ధాత భగుండు త్వష్ట మిత్రుండు వరుణుండు నర్యముండు వివస్వంతుండు సవిత పూష యంశుమంతుండు విష్ణువు ననుద్వాదశాదిత్యులు జన్మించిరి. దితికి మునిముందు పౌలోములు కాలఖంజులు ననుషష్టిసహస్రసంఖ్యాకదైత్యు లుదయించి చతుర్ముఖునివలన వరంబులం బడసి ప్రమత్తు లై హిరణ్య పురంబునం దుండ నవధ్యు లగువారలను విజయుండు వధియించె. [illegible]

నాయామతు హిరణ్యకశిపుఁడు హిరణ్యాక్షుఁడు అనునిరువురు రాక్షసు లుదయిం
చిరి. హిరణ్యకశిపునకుఁ బ్రహ్లాదుఁడు ననుహ్రాదుఁడు సంహ్రాదుఁడు హ్రాదుఁడు
ననుపుత్రచతుష్టయంబు గలిగె. ప్రహ్లాదునకు నాయుష్మంతుఁడు శిబి బాష్కలి
విరోచనుఁడు ననునలువురు పుత్రులు జన్మించిరి. విరోచనునకు బలి యుద
యించె. బలికి బాణుఁడు ధృతరాష్ట్రుఁడు సూర్యుఁడు వివస్వంతుఁడు సంశుతా
పనుఁడు నికుంభుఁడు గుర్వక్షుఁడు కుక్షిభీముఁడు భీషణుఁడు మున్నగునూఱుగురు
కొడుకులు పుట్టిరి. వారలలో బాణుఁడు జ్యేష్ఠుండును శ్రేష్ఠుండును గా నుండి
సహస్రబాహువులు సహస్రశక్తులు గాఁ బాలించు చూడ ఘోరతపంబుఁ
గావించి పినాకిని నిజపురద్వారపాలకునిఁగా నొనరించికొనియె. హిరణ్యాక్షునకు
నులూకుఁడు శకుని భూతసంతాపనుఁడు మహాభీముఁడు జనియించిరి. వారలకు
సప్తవింశతికోటిసంఖ్యాకు లగు పుత్రపౌత్రు లుదయించిరి. దనువునకు విప్రచిత్తి
ద్విరష్టమూర్ధుఁడు శకుని శంకుశిరోధరుఁడు నయోముఖుఁడు శంబరుఁడు కపిలుఁడు
వామనుఁడు మరీచి మాగధుఁడు హరగర్జశిరుఁడు నిద్రాధరుఁడు కేతువు కేతు
వీర్యుఁడు శతక్రతువు నింద్రమిత్రిగ్రహుఁడు వజ్రనాభుఁడు నేకవస్త్రుఁడు మహా
బాహువు వజ్రాక్షుఁడు తారకుఁడు నసిలోముఁడు పులోముఁడు బిందువు బాణుఁడు
స్వర్భానువు వృషపర్వుఁడు మయుఁడు వైశ్వానరుఁడు మున్నగుశతపుత్రకు లుద
యించిరి. వీరలలో విప్రచిత్తి జ్యేష్ఠుండై మహాబలశాలి యగుటచే శ్రేష్ఠత్వముం
బడసె. స్వర్భానువునకు సుప్రభయుఁ బులోమునకు శచియును మయునకు
నుపదానవియును మండోదరియును కుహువును వృషపర్వునకు శర్మిష్ఠయుఁ
జంద్రయును వైశ్వానరునకుఁ బులోమయుఁ గాలకయును బుత్రికలుగా జన్మించిరి.
విప్రచిత్తికి సైంహికేయుం డుదయించె. హిరణ్యకశిపునకుఁ గంసుఁడు శంఖుఁడు
నలుఁడు వాతాపి యిల్వలుఁడు నముచి ఖసృముఁడు నంజనుఁడు నవకుఁడు
కాలనాభుఁడు పరమాణువు కల్పవీర్యుఁడు దనువంశవర్ధనుఁడు ననుత్రయోదశ
భాగినేయు లేర్పడిరి. సంహ్రాదునకు నివాతకవచు లనురాక్షసు లుదయించి సర్వ
భూతంబులకును నవధ్యులై త్రిభువనంబులను బాధించుచుఁ దుదకు నర్జునునిచే
నిహతులైరి. తామ్రకు శుకి శ్యేని భాసి సుగృధ్రి గృధ్రిక శుచి యనుషట్కన్యక
లుదయించిరి. శుకికి శుకములును నులూకములును శ్యేనికి శ్యేనములును భాసికిఁ
గురరములును గృధ్రికకు గృధ్రములును సుగృధ్రికిఁ బారావతవిహంగమము
లును శుచికి హంససారసకారండవప్లవంబులునుం బుట్టె. వినతకు నరుణుండు
గరుడుఁడు ననునిరువురు కొడుకులును సౌదామిని యనుకన్యయునుం బుట్టిరి.
అరుణునకు సంపాతియు జటాయువును సంపాతికి బభ్రువును శీఘ్రగుండును
జటాయువునకుఁ గర్ణికారుండును శతగామియునుం బుట్టిరి. వారల కసంఖ్యాతంబుగాఁ

పుత్రపౌత్రాదిపక్షిసంతానం బాయెను. సురసకు సర్పసహస్రంబు గలిగె. కద్రువకు నాగసహస్రంబు జన్మించె. వానిలో శేషవాసుకికర్కోటక శంఖులును నైరావతకంబలధనంజయమహానీలపద్మాశ్వతరతక్షకులును నేలా పత్రమహాపద్మధృతరాష్ట్రబలాహకశంఖపాలమహాశంఖపుష్పదంతసుభావన శంఖరోమబహుళకమణవాసికపిలదుర్ముఖపతంజలిముఖులును ప్రధానులు. వారి క్రోధకును వివిధనామంబులు గలపుత్రపౌత్రాదివ్యాళసంతానం బుద్భ వించె. సురభికి రుద్రగణంబులును గోమహిషీసంతానంబును జన్మించిరి. మునికి మునిగణంబును నప్సరోగణంబును నుదయించె. అరిష్టకుఁ గిన్నరగంధర్వవిద్యా ధరగణంబు జనించె. ఇరకుఁ దృణవృక్షలతాగుల్మంబు లుదయించె. ఖసకు యక్షరక్షోగణకోటులు గలిగె. అనంతరంబ దితికి నమరవల్లభులును ధర్మజ్ఞులును నగు నలువదితొమ్మిదిమంది మరుత్తులు జన్మించిరి. కశ్యపుం డనువునికి దేవప్రహారులను పుత్రు లుదయించి దేవగణంబులైరి. వారు ప్రతిమన్వంతరం బును బ్రతికల్పంబును నుత్పత్తినాశంబులం జెందు చుందురు. 127

గీ. అని వచించుటయును భీష్ముఁ డంతరంగ,మందుఁ గౌతుక మొదవ నిట్లనియె స్వామి
యాదిసర్గంబు వింటి నాహ్లాద మయ్యె,నింకఁ బ్రతిసర్గవిషయంబు నెఱుఁగఁ జెపుమ.

—: చతుర్దశమనువృత్తాంతకథనము :—

వ. అని యడుగుటయుఁ బులస్త్యుండు పల్కె స్వాయంభువమన్వంతరంబున యామ్యు లను దేవతలును మరీచి యత్రి యంగిరుఁడు పులహుఁడు పులస్త్యుఁడు క్రతువు వసిష్ఠుఁడు ననుసప్తఋషులును నాగ్నీధ్రుఁడు నగ్నిబాహుఁడు విభువు సవనుఁడు జ్యోతిష్మంతుఁడు ద్యుతిమంతుఁడు హవ్యుఁడు మేధస్సు మేధాతిథి వసువు ననుస్వాయంభువమనుతనూజదశకంబును బ్రతిసర్గంబు గావించిరి. పిదప స్వారోచిషమన్వంతరంబున నభుఁడు నభస్యుఁడు ప్రసృతి భావనుఁడు ననుస్వా రోచిషమనుపుత్రులు నలువురును దత్తుఁడు నత్రి చ్యవన స్తంబుఁడు ప్రాణుఁడు కశ్యపుఁడు నర్వ బృహస్పతి యనుసప్తర్షులును దుషితు లను దేవతలును హవీంద్రుఁడు సుకృతుఁడు మూర్తి యాపుఁడు జ్యోతీరథుఁడు ననువసిష్ఠపంచ తనూభవప్రజాపతులునుం బ్రతిసర్గంబు గావించిరి. పిమ్మట నౌత్తమిమన్వంత రంబున నీషుఁడు నూర్జుఁడు తనూజుఁడు శుచి శుక్రుఁడు మధువు మాధవుఁడు నభస్యుఁడు నభుఁడు సహుఁడు ననునౌత్తమిమనుదశతనూభవులును భానువు లను దేవతలును నూర్జ లనుసప్తర్షులును గౌకిభిండికతుండదాల్భ్యశంఖ ప్రవాహినమితసమ్మితు లనుసప్తయోగవర్ధనులును బ్రతిసర్గంబు గావించిరి. అటుపైని దామసమన్వంతరంబున నకల్మషుఁడు తపోధన్వుఁడు తపోమూలుఁడు తపోఘనుఁడు తపోరాశి తపస్యుఁడు సుతపస్యుఁడు పరంతపుఁడు తపోభాగి

తపోయోగి యను తామసమనుదశతనూభవులును కవి పృథువు నగ్ని యకపి
కపి జన్యధాములు ననుస ప్తర్షులును సాధ్యు లను దేవగణంబులును ప్రతిసర్గంబు
గావించిరి. పిదప రైవతమన్వంతరంబున వరుణుఁడు తత్త్వదర్శి చితిమంతుఁడు
హవ్యపుఁడు కవి ముక్తుఁడు నిరుత్సుకుఁడు సత్త్వుఁడు విమోహుఁడు ప్రకాశ
కుఁడు ననురైవతమనుదశతనూభవులును భూతరజస్కు లను దేవతలును వద
వాదుఁడు సుబాహువు పర్జన్యుఁడు సోమపుఁడు ముని హిరణ్యరోముఁడు సప్తా
శ్వుఁడు ననుస ప్తర్షులును భృగువు సుధాముఁడు విరజుఁడు విష్ణువు నారదుఁడు
వివస్వంతుఁడు నభిమాని యనుపరస ప్తర్షులును ప్రతిసర్గంబు గావించిరి. చాక్షు
షమన్వంతరంబున రురుప్రభృతు లగుచాక్షుషమనుదశతనూభవులును లేఖు
లనుస ప్తర్షులును ఋభువు లను దేవతలును ప్రతిసర్గంబు గావించిరి. అటుపైని
సాంప్రతికస ప్తమవైవస్వతమన్వంతరంబు ప్రాప్తించె. ఇందత్రి వసిష్ఠుఁడు
గశ్యపుఁడు గౌతముఁడు భరద్వాజుఁడు విశ్వామిత్రుఁడు జమదగ్ని యనుస ప్త
ర్షులు ధర్మవ్యవస్థాపకులుగా నుండిరి. ముందు రాబోవునర్కసావర్ణమన్వంత
రంబున నశ్వత్థామ ఋశ్యశృంగుఁడు కౌశికుఁడు గాలవుఁడు శతానందుఁడు
కాశ్యపుఁడు రాముఁడు ననుస ప్తర్షులును ధృతి వరీయాంసుఁడు యవసువు
సువర్ణుఁడు ధృష్టి చరిష్ణువు నాద్యుఁడు సుమతి వసువు శుక్రుఁడు ననునర్క
సావర్ణమనుదశపుత్రులును ప్రతిసర్గముం గావింతురు. ఆవల రుచిప్రజాపతి
పుత్రుం డగురౌచ్యుండును భూతిప్రజాపతిసూనుం డగుభౌత్యుండును బ్రహ్మ
తనూభవుం డగుమేరుసావర్ణియును ఋభువును వీతధాముండును విష్వక్సే
నుండును మనువులు గా నుందురు. వీర లెల్లరును స్వస్వమన్వంతరంబులలోఁ
జరాచరసర్గంబు గావించుచుఁ గల్పాంతంబునందు బ్రహ్మతోడం బరమపదంబుం
జెంది మరలఁ గల్పాదియందు యథాపూర్వంబుగ బ్రహ్మచే సృజియింపంబడు
చుందురు. మఱియును గశ్యపునివలన మొదట నదితియందు జన్మించినవివస్వం
తునకు సంజ్ఞ రాజ్ఞి ప్రభ యనుముగ్గురు పత్నులు గలరు. రైవతునితనూజ
యగురాజ్ఞికి రైవతుం డనుపుత్రుం డుదయించె. ప్రభకుఁ బ్రభాతుండు గలిగె.
త్వష్టృప్రజాపతితనయ యగుసంజ్ఞకు వైవస్వతమనువును యముఁడు యమున
యనుయమళంబునుం బుట్టె. 129

—: యముఁడు లోకపాలాధిపత్యాదులం బడయుట :—

సీ. అంతట సంజ్ఞ యర్యముని తేజోమూర్తి, సందర్శనము చేయఁ జాల కునికిఁ
దత్సన్నిధికిఁ బోవ దడిసి యాత్మసమాన, యగుచాన నొక్క తె నాత్మనుండి
యుద్భవిల్లఁగఁ జేసి యువిద మచ్ఛాయ వీ, వగుటచేతను ఛాయ పైత్రి పేర
[illegible] మొదలుగ భజియించుచు నాపతిం, బాలించుచును నాయపత్యములను

గీ. నుండు మిచ్చోట నీవు నే నుండినట్లు, వేఱుగను నిన్ను భర్త భావింపకుండ
మత్పురాకృతపాపకర్మంబువలన, దొంగవలె నేను బాఱిపోవంగ వలసె. 130

సీ. అని చెప్పుటయు ఛాయ యట్లె చేయుదు నంచు, నంగీకరింపంగ నప్పుడు సంజ్ఞ
బడబాస్వరూపంబుఁ బడసి సత్వరముగఁ, దనతండ్రి యగుత్వష్టదరికిఁ జనియె
నంతట ఛాయ యర్యముని తేజమునకు, నడలిపోవక యోర్చి యతనివలనఁ
గనియెను సావర్ణమనువును మందునిఁ, దపతిని విష్టిని నిపుణముగను

గీ. నవల ఛాయకుఁ గ్రమముగా నధిక మయ్యెఁ
బ్రీతి సావర్ణమనువుపైఁ జేతమందుఁ
దనకు మునిముందు గలిగినతనయుఁ డగుట
నది సహింపక యముఁ డాగ్రహంబుఁ జెంది. 131

క. జననివె మా కీ వనుచుఁ, దనదక్షిణపాద మెత్తి తన్నం బోయెన్
గనుఁగొని యది ఛాయ శపిం, చెను దచ్చరణంబు వ్రణవిశీర్ణము గాఁగన్. 132

సీ. అంతట శమనుఁ డత్యావేగమున రవి, కడ కేఁగి జరిగినగాథ వినిచి
తండ్రి నా దామె మాతల్లి తల్లియె యైన, సమముగాఁ జూడదె సంతు నెల్ల
నదిగాక పుత్రుఁ డే దైనను దప్పు గా, వించిన నిట్లు శపించునొక్కొ
యొనరింపు మాయమ కుచితశిక్షను నట్టు, లొనరింపకున్న నే నుండ నిచట

గీ. ననుడు మార్తాండుఁ డది యెల్ల నాలకించి, వత్స యాగ్రహపడకుము వలనుపడునె
కర్మగతి దాఁటఁగను నెట్టిఘనున కేని, కాంచ బుద్ధికి ఫల మనాగ్రహము సూవె.

క. అనుడుఁ గృతాంతుఁ డసంతృ, ప్తిని గానం జతిచి యొక్కతీర్థంబునకుం
జని ఫలఫేనానిలభో, జనుఁ డై యొనరించె వర్షశతము తపంబున్. 134

గీ. అతనిఘోరతపంబున కజుఁడు మెచ్చి
వచ్చి వర మీయ నెదుట నిల్వంగ యముఁడు
లోకపాలత్వమును బితృలోకనాయ
కత్వము చరాచరపరీక్షకతయుఁ గోరె. 135

గీ. అంతట నజుండు తద్వాంఛితార్థ మెల్ల, సిద్ధి నొందంగ నెస దయచేసి వరము
లప్పుడె యదృశ్యభావంబు నందె నందెఁ, దత్తదధికారముల నెల్ల ధర్మరాజు.

—: అశ్వినేయ జన్మవృత్తాంత కథనము :—

ఉ. అప్పుడు యోగదృష్టిని సహస్కరుఁ డారసి సంజ్ఞ చేష్ట లో
నుప్పతిలంగఁ గ్రోధము సముద్ధతిచేఁ జని త్వష్టయొద్దకున్
జెప్పుము నీవె మామ యిటు చేయఁగవచ్చునె నీతనూజ నే
నిప్పు ఘొనర్పఁగాఁ దగిన దేమి యనంగను త్వష్ట యిట్లనెన్. 137

ఆ. కర్మసాక్షి నీకుఁ గానంగరాని దే, దియును లేదు నేను దెలుప నేల
ప్రజ్వరిల్లుచుండు భవదీయ తేజంబు, నోర్వ లేక భీతి నొంది సంజ్ఞ. 138

క. బడబాకారముతోడను, గడువడి నేతెంచి నాసకాశంబునకుఁ
నుడివెను దద్వృత్తాంతము, నడలుచు నాయొద్ద నేమి యందునో యనుచుఁ.

ఉ. ఆయమ చెప్పినట్టిది సమస్తము నే విని వత్స నాథునిఁ
బాయుట యెన్నికష్టములు ప్రాప్తము లైనను గూడ సాధ్వికిఁ
న్యాయము గాదు వల్లభునిఁ ద్యాగము సేసినయింతి నాత్మని
శ్రేయసకాంక్షి యెవ్వఁడును జేరుప రాదు గృహంబులోనికిఁ. 140

క. కావునఁ దగ దుండఁగ నా, యావసథమునందు నీకు నరుగుము నాఁగఁ
దేవర యేడ్చుచుఁ జని నీ, దేవేరి మరుస్థలమున దీనతఁ దిరుగుఁ. 141

చ. అనవుడు భాస్కరుండు మనమందు దయారస ముప్పతిల్లఁగా
వనరుచు మామ యెంతటియవస్థ ఘటిల్లెను సాధ్వి కింక నా
తనువునఁ బ్రజ్వరిల్లుద్యుతి తగ్గునుపాయము చెప్పు మేది యై
నను గలదేని నావుడు దినప్రభునిం గని త్వష్ట యిట్లనెఁ. 142

గీ. స్వామి యంత్రంబునం దుంచి సానఁబట్టఁ, దగ్గుఁ దేజంబు నాఁగను దరణి దాని
కొప్పికొనుటయు యంత్రమం దుంచి త్వష్ట, రవిని ద్రిప్పుచు రాలినరవలవలన.

క. ఒనరించి విష్ణుచక్రం, బును భూతేశునిత్రిశూలమును నిర్జరనా
థునివజ్రంబును బిమ్మట, మనోజ్ఞముగఁ జేసె నంశుమంతునితనువుఁ. 144

గీ. కాని రవిపాదరూపంబు గానరామి, నధికదీప్తివశంబున నతఁడు మానెఁ
బాదములు చేయ నద్దానఁ బాదములను, జేయరా దెవ్వఁడును గూడ శిల్పి రవికి.

సీ. అటుమీఁద నేత్రపేయాకృతి యై భానుఁ, డవనీస్థలంబున కరుగుదెంచి
బడబాస్వరూపంబు వడసి యుండినసంజ్ఞ, కడ కేఁగి తా నశ్వకాయమునను
గామంబుచేఁ దన్ముఖంబు మోమునఁ దాఁకఁ, బరశంకచేత నబ్బడబ యపుడు
త్రోసెఁ దద్వీర్యంబు నాసాపుటద్వార, ములను నాసత్యులు పుట్టి రందు

గీ. నవల నోడిగ తనభర్త యైనరవియె, యశ్వముగ వచ్చి కామించె నని యెఱింగి
ప్రమద మొదవంగ స్వస్వరూపంబు దాల్చి, చనియె భానునితోఁ గూడిస్వర్గమునకు

వ. సావర్ణమను విప్పటికిని మేరుపర్వతమునందుఁ దపంబు చేయుచున్నవాఁడు. శనైశ్చరుఁడు తపోబలంబున గ్రహసామ్యంబుం బడసి యున్నవాఁడు. యమున యును దపతియును మహానదులుగా విరాజిల్లు చుండిరి. విష్టి పుణ్యకాల రూపంబున విలసిల్లు చుండు. వైవస్వతమనువునకు నిలుఁడు నిక్ష్వాకువు కుశనాభుఁడు వరిష్టుఁడు ధృష్టుఁడు నరిష్యంతుఁడు కరూషుఁడు శర్యాతి పృషద్రుఁడు నాభాగుఁడు ననుదశతనూజులు దివ్యమానుషులుగా నుదయించిరి. వైవస్వత

మనువు వారలలో జ్యేష్ఠుం డగు నిలునకు రాజ్యపట్టాభిషేకంబు గావించి పుష్కర తపోవనంబునకుం జని ఘోరతపం బొనరింపం దొడంగె.

గీ. అంత నాతనితపమున కబ్జయోని, వచ్చి ప్రత్యక్ష మగుటయు వరము నొసఁగఁ దనతనూభవు లెల్లరు ధర్మమునను, వసుధ నేలంగ నో వైవస్వతుండు. 148

— ఇలమహీపాలవృత్తాంతసంక్షేపము —

ఆ. బ్రహ్మవలన వరముఁ బడసి సంతుష్టుండై, మరల వచ్చి యుండెఁ బురమునందు
యంత నిలుఁడు దేశయాత్ర గావింపఁగ, నెంచి శూరశిరోమణు లనుల జేర్చె. 149

ఆ. తిరిగి తిరిగి యెల్లదేశంబులను చేరి, నదులగిరుల వనములు దాటి
కడకు నొక్కచోట గనుఁగొనె శరవణం, బెచటనుపవనముల గనులు తెలియు.

క. అందుఁ బ్రవేశించి మహా, నందంబున నంతలోన నాతితనంబుం
బొందెను దత్సైంధవమును, బొందెను బడబాత్వమును విచిత్రము గాఁగన్. 151

ఆ. అప్పు డిలుఁడు విస్మృతాత్మీయరూపుఁడై, యేది గూడఁ దనకు నెఱుఁగ రామి
నంతరంగమందుఁ జింతిల్లుచును నుండె, తిరుగఁ బోవు దిక్కు తెలియకుండ.

గీ. అత్తఱిని వ్యోమమార్గమునందుఁ జనుచుఁ
గాంచి బుధుఁ డాలతాంగిని గన్నులారఁ
గదలిపోవంగ నటనుండి కాళ్లు రామి
డిగ్గి తద్వనసీమకు దగ్గఱగను. 154

క. కని యాకలికిజగన్మో, హనసౌందర్యమును దాని యంకురితము గా
మనమున దానిం గవయఁగ, నను వైనయుపాయమునకై నటమటపడుచున్.

గీ. తెలిసికొని దివ్యదృష్టి నత్తఱివ తెఱఁగు, నచ్చటనె నిల్చి పల్కె యాయమను దన్వి
మఱచితివె యగ్నిహోత్రంబుమాట గూడ, నేలసంభ్రాంతి నైతివి యెఱుఁగ రాదు

క. సాయంకాలం బైనను, జేయఁదగినపనులు నీవు చేసికొనక యీ
చాయను నిట విహరించుట, న్యాయమె యిటు లైన నగరె నల్వురు మనలన్.

క. భవనమును దలఁపవైతివి, ధవునిన్ గుఱుతింపవైతి దగ్గఱిసను నీ
కెవ రైన మందు వెట్టిరె, చివురాకుంబోఁడి నిజము చెప్పుము నాకున్.

క. మతి చెడెనో గాలి సోఁకెనో, స్మృతి లేదో మఱి యేమి యైనఁ బైకూరెనో యే
హితమునను బాగుపడదవో, గతి యేమియొ నాకు నింకఁ గలికి యెఱుంగన్.

క. భోగము చేసెదవె భర్తను, త్యాగము చేసితివె యతిథులభ్యాగతులన్
వేగుడు వచ్చుచు నుందురు, సాగునె సంసార మింక సతి యిటు లున్నన్. 159

మ. అని యావేగముతోడఁ బల్కుటయు నాయబ్జాక్షి లోఁ జంకుచున్
గని వానిన్ మహనీయ యేమియు నెఱుంగన్ నేను నెవ్వోఁడగా

నమఁ గావవె దయ నీకుఁ గల్గునేడ నానామంబు నాభర్త్రయా
ఖ్యను నీయాగమనప్రయోజనము వక్కాణింపవే ప్రొక్కెదన్. 160

చ. అనుటయు సామసూనుఁడు ప్రహర్షము నొందుచు నాత్మలోపలన్
వనజదళాక్షి యే మనఁగవచ్చును కర్మగతిన్ ద్వదాఖ్యయున్
గొనఁ కెఱిఁగింప నానుదుటఁ గ్రూరుఁడు ధాత లిఖించె నేమి చే
యను వచియించువాఁడ నని యక్షుల నశ్రువు లావరింపఁగన్. 161

క. కనుఁగొనుచు నావధూటిని, వనితా నీ విలవు నేనె త్వత్ప్రియుఁడ బుధుం
డను పేర్కలవాఁడను మ, జ్జనకుఁడు ద్విజరాజు రమ్ము సదనంబునకున్. 162

చ. అనవుడు నమ్మి తద్వచన మాలలనామణి వానివెంటఁ జ
య్యన నరుదేర నాతఁడు నిజావసథంబున కాలతాంగిఁ దో
డ్కొని చని యామెతోడఁ దనకోర్కులుదీర రమింపఁ జొచ్చె న
వ్వనితకు నాఁడునాఁటికిని వల్లభభావము పల్లవింపఁగన్. 163

ఆ. అట్లు కొంతకాల మరుగంగ నిలువక, దేశదేశములును దిరిగి తిరిగి
చేరి శరవణంబుఁ జివర కిలానుజు, లచటఁ దిరుగుబడబ నట్టె చూచి. 164

సీ. అది యిలధరణినాయకునిచంద్రప్రభ, ఘోటకం బె యటంచు గుర్తుపట్టి
బడబాత్వ మద్దాని కొడఁగూడుటకు హేతు, వేది యేనియుఁ దమ కెఱుఁగరామి
వనములోపలికిఁ బోవక చెప్పి రది యెల్లఁ, దమగురుం డైన మైత్రావరుణికి
నంత నత్తాపసుం డంతర్విలోచనం, బునఁ గనుంగొని సర్వమును నెఱింగి

గీ. వినుఁడు నృపులార వినుతిఁ దద్విషయ మెల్ల
శరవణం బనువన మది హరుఁడు శివయు
నందు విహరించు చుందు రానందమునను
గృష్ణుఁడును రాధయును బోలె నెపుడుఁ గూడ. 165

గీ. అందుఁ బూరుషజంతు వే దైన నడుగు
వెట్టునేడ స్త్రీత్వమును బెందునట్టు లగజ
యానవెట్టెను మున్నది గాన కిలుఁడు
వాజితో నందుఁ జొచ్చి స్త్రీత్వమును బెందె. 166

చ. అనుటయు వార లెల్లరును నాతనికిన్ బ్రణమిల్లి స్వామి యే
యనువున నస్మదగ్రజున కబ్బునొ పుంస్త్వము చెప్పు మంచుఁ బ్రా
ర్థన మొనరించినన్ మునివతంసము భూపతులార పార్వతీ
శుని భజియింపుఁ డయ్యది యొ చొప్పడఁ జేయు నభీప్సితార్థమున్. 167

క. అనవుడు నిలానుజులు నా, వనమునకుం బోయి దారుణం బగుతపముం
బొనరింప వారి కెల్లర, కును ప్రత్యక్షమయి త్ర్యంబకుం డిట్లనియెన్. 168

ఆ. అశ్వమేధయాగ మర్థిమై నిక్ష్వాకుఁ, డాచరించి నాకు నంటకడను
దత్ఫలంబు నెల్ల ధారవోయ నిలుఁడు. స్త్రీత్వ ముడిగి కిన్నరత్వ మొందు. 169

వ. అని చెప్పి యంతర్ధానంబు నొందుటయు నిక్ష్వాకువు విధివిధానంబున నశ్వ
మేధయాగంబు గావించి తత్ఫలంబు నుమామహేశ్వరులకు ధారవోసె. 170

అ. అంత నిలుఁడు కిన్నరాకారమును జెందె. యగుచు నొక్కమాస మాఁడుదగను
నగుచు నొక్కనెలను మగవాఁడుగను నుండి, బుధునియింట గర్భము ధరించె.

సీ. అంత నిలునకు జన్మించె నైలుఁ డనెడి, తనయుఁ డొక్కరుఁడు మంచిమూర్తి [illegible]
నవల నాతఁడు సోమవంశాభివృద్ధి, కారకుం డై నమేదినీకాంతుఁ డయ్యె. 172

క. ఉపర్గంబె యిలావృత, మై విలసిల్లెను నిలాహ్వయంబున నదిపైఁ
గావించిరి త్రైదశులు ధా, త్రీవర సుద్యుమ్ననామధేయ మిలునకున్. 173

వ. సుద్యుమ్నునకు నుత్కలుండు గయుండు హరితాస్యుండు ననుమువ్వురు పుత్రులు
మరల నుదయించిరి. ఉత్కలునకు నుత్కల యనుకన్యకయును గయునకు
గయ యనుకన్యకయును హరితాస్యునకుఁ బూరువును బూరువునకుఁ బురూర
వుండును బుట్టిరి. పూరువు పురూరవునిఁ బట్టాభిషిక్తునిం గావించి ప్రతిష్ఠాన
పురంబునఁ బ్రతిష్ఠితునిం జేసి యిలావృతంబున కరిగె. పురూరవుండు పూరు
వంశవర్ధనుం డయ్యె. ఇక్ష్వాకువు మధ్యదేశాధిపత్యముం జేసి సూర్యవంశ
వర్ధనుం డయ్యె. నరిష్యంతునకు శుకుండును నాభాగునకు నంబరీషుండును
ధృష్టునకు ధృష్టకేతువు క్షత్త్రనాథుండు రణధృష్టుండు ననుమువ్వురుపుత్రులునుం
గలిగిరి. శర్యాతి కానర్తుం డనుపుత్రుండును సుకన్య యనుకన్యకయును
బుట్టిరి. ఆనర్తుండు కుశస్థలీనగరంబు రాజధానిగాఁ జేసికొని యానర్తదేశముం
బరిపాలించుచు రోచమానుం డనుపుత్రునిం బడసె. రోచమానునకు రేవుం
డనుతనూజుం డుదయించె. రేవునకు నూర్వురు కుమారులు జనియించిరి. అందు
రేవతుం డనుజ్యేష్ఠపుత్రుండు కకుద్మి యనునామాంతరంబునం బ్రసిద్ధుం డై
బలరామునిపత్ని యగు రేవతిని గనియె. కరూషునకు బహుసంఖ్యాకు లగు
కారూషు లుదయించిరి. పృషధ్రుండు గోవధంబు గావించి గురుశాపంబువలన
శూద్రుం డయ్యె. ఇక్ష్వాకునకుఁ బుత్రశతంబు గలిగె. అందు గుణశ్రేష్ఠత్వం
బుచేఁ బ్రసిద్ధిం బడసినవికుక్షినిమిదండకు లనుమువ్వురుపుత్రులును దదన్యులగు
పంచాశత్తనూభవులును గలిగిరి. మొదటిమువ్వురు మేరూత్తరదేశంబులకును
మిగిలిననలువదియేడ్వురుకొడుకులు మేరుదక్షిణదేశంబులకును నేలిక లైరి. వార
లలో జ్యేష్ఠుం డగువికుక్షికిఁ గకుత్స్థుండును గకుత్స్థునకు సుయోధనుండును సుయో
ధనునకుఁ బృథువును బృథువునకు విశ్వావసువును విశ్వావసువునకు నార్ద్రుండును
నార్ద్రునకుయువనాశ్వుండును యువనాశ్వునకు శావస్తుండును నుదయించిరి. శావ

స్థాపించె గౌడదేశంబున శ్రావస్తి యనురాజధానీనగరంబు ప్రతిష్ఠితం బయ్యె. శ్రావస్తునకు బృహదశ్వుండును బృహదశ్వునకుఁ గువలాశ్వుండును జన్మించిరి. కువలాశ్వుండు ధుంధు వనుమహారాక్షసుని వధించి ధుంధుమారుం డనుసార్థ నామముం బడసె. ధుంధుమారునకు దృఢాశ్వుండు దండుండు కపిలాశ్వుం డనుముగ్గురు పుత్రు లుదయించిరి. దృఢాశ్వునకుఁ బ్రమోదుండును బ్రమోదునకు హర్యశ్వుండును హర్యశ్వునకు నికుంభుండును నికుంభునకు సంహతాశ్వుండును గలిగిరి. సంహతాశ్వునకు నకృతాశ్వుండు రణాశ్వుం డనునిరువురు కొడుకులును రణాశ్వునకు యువనాశ్వుండును యువనాశ్వునకు మాంధాతయును మాంధాతకుఁ బురుకుత్సుండును ముచుకుందుండును బురుకుత్సునకు నర్మదాపతి యగుసంభూతుండును సంభూతునకు సంభూతియును సంభూతికిఁ ద్రిధన్వుండును త్రిధన్వునకుఁ ద్రైయారుణుండును త్రైయారుణునకు సత్యవ్రతుండును సత్యవ్రతునకు సత్యరథుండును సత్యరథునకు హరిశ్చంద్రుండును హరిశ్చంద్రునకు రోహితుండును రోహితునకు వృకుండును వృకునకు బాహువును బాహువునకు సగరుండును జన్మించిరి. సగరునకుఁ బ్రభ భానుమతి యనునిరువురు భార్య లుండిరి. వా రిరువురును బుత్రకాంక్షచే నౌర్వాగ్ని నారాధింప నౌర్వాగ్ని సంతుష్టుండై వారు కోరినవరంబు లొసంగె. తద్వరప్రభావంబునఁ బ్రభ యఱువదివేల మందికొడుకులను భానుమతి వంశవర్ధనుం డగునొక్కకుమారునిం గనియె. ప్రభాపుత్రు లందఱును భూమిని ద్రవ్వుచు విష్ణుక్రోధానలదగ్ధు లైరి. భానుమతీపుత్రుఁ డగునసమంజసునకు నంశుమంతుండును నంశుమంతునకు దిలీపుండును దిలీపునకు భగీరథుండును జనియించిరి. భగీరథుండు మహాతపంబుఁ గావించి శివజటాజూటంబునుండి గంగ నవతరింపంజేయుటచే గంగకు భాగీరథి యను నామాంతరంబు గలిగె. భగీరథునకు నాభాగుండును నాభాగునకు నంబరీషుండును నంబరీషునకు సింధుద్వీపుండును సింధుద్వీపునకు నయుతాయువును నయుతాయువునకు ఋతుపర్ణుండును ఋతుపర్ణునకుఁ గల్మాషపాదుండును గల్మాషపాదునకు సర్వకర్ముండును సర్వకర్మునకు నారణ్యుండును నారణ్యునకు నిఘ్నుండును నిఘ్నునకు ననమిత్రుండును రఘువును జన్మించిరి. అనమిత్రుండు శత్రుసంహారార్థం బరణ్యగతుం డయ్యె. రఘువునకు దిలీపుండును దిలీపునకు నజుండును నజునకు దీర్ఘబాహుండును దీర్ఘబాహునకుఁ బ్రజాపాలుండును బ్రజాపాలునకు దశరథుండును నుదయించిరి. దశరథునకు నారాయణస్వరూపు లగునలువురుకుమారులు జన్మించిరి. వారలలో రావణాంతకరుం డగురాముఁడు వంశవర్ధనుం డయ్యె. రాముని చరిత్రంబు భార్గవసత్తముఁ డగువాల్మీకి మహాగ్రంథంబు గావించె. రామునకు నిక్ష్వాకుకులవర్ధను లగుకుశలవులు జన్మించిరి.

కుశునకు నతిథియును నతిథికి నిషధుండును నిషధునకు నలుండును నలునకు నభస్సును నభస్సునకుఁ బుండరీకుండును బుండరీకునకు క్షేమధన్వుండును క్షేమధన్వునకు దేవానీకుండును దేవానీకునకు నహీనగుండును నహీనగునకు సహస్రాశ్వుండును సహస్రాశ్వునకుఁ జంద్రావలోకుండును జంద్రావలోకునకుఁ దారాపీడుండును దారాపీడునకుఁ జంద్రగిరియును జంద్రగిరికిఁ జంద్రుండును జంద్రునకు శ్రుతాయువును నుద్భవించిరి. శ్రుతాయువు భారతరణంబున నిహతుం డయ్యె. వీరి సేనసుతుం డగు నలుండును నిషధరాజుం డగు నలుండును నిరువురును వంశవర్ధను లైరి.

— పితృగణవృత్తాంతకథనము :—

ఇంకఁ బితృగణవృత్తాంతముం జెప్పెద. వినుము. స్వర్గంబున సప్తసంఖ్యాకు లగుపితృగణంబులు గలరు. అందు నమూర్తగణంబులు మువ్వురు. మూర్త గణంబులు నలువురు. అమూర్తగణంబులు వైరాజప్రజాపతికిఁ బితృదేవత లై వైరాజనామంబునం బరగి సకలదేవతాపూజ్యమాను లగుచున్నవారు. వారు యోగభ్రంశంబు నొంది సనాతనలోకంబుం బొందియుండుటంజేసి కల్పాంతం బునఁ బునర్జన్మంబు వడసి యాజన్మంబునఁ బూర్వయోగస్మృతిం బొంది తత్సాంఖ్యయోగంబుచేతనే పునరావృత్తిరహితం బగుబ్రహ్మపదంబుం బొందుదురు. మోక్షకాంక్షు లగుశ్రాద్ధకర్త లట్టియోగులకు శ్రాద్ధంబు సమర్పించుచుందురు. తత్పితృగణమానసకన్య యగుమేన హిమవంతునకుఁ బత్ని యయ్యె. హిమవంతునకు మైనాకుండును మైనాకునకుఁ గ్రౌంచంబునుం గలిగె. ఆక్రౌంచంబుపేరన క్రౌంచద్వీపంబు వెలసె. హిమవంతునివలన మేనకు మువ్వురు కన్యకామణు లుదయించి యందు రుద్రునకు నుమయును భృగువునకు నేకపర్ణ యును జైగీషవ్యునకు నపర్ణయును బత్నులు గా నైరి. మఱియు నూర్ధ్వ లోకంబునందు సోమపథంబు లనుపితృలోకంబులు గలవు. అచ్చట మారీచ నందను లగ్నిష్వాత్తు లనుపేరఁ బితృగణంబు లై దేవతాసంభావితు లగుచున్నవారు. తత్పితృగణమానసకన్యక యచ్ఛోద యనునది నది యై యుండెఁ అచ్ఛోదం బనునొకహ్రదంబును వారిచే నిర్మింపంబడియె. 174

— అమావాస్యావైశిష్ట్యకథనము :—

సీ. అచ్ఛోద వర్షసహస్రంబు దీక్షతో, నచట నుండి తపంబు నాచరించెఁ
దత్తపంబునకు సంతస మొంది పితరులు, తమతమదివ్యరూపములతోడ
నామెకుఁ బ్రత్యక్ష మగుటయు నాకన్య, గాంచి వారల నెల్లఁ గన్నులార
వారిలోపల నమావసు వనుపితను దా, వాంఛించె నిజమనోవల్లభునిఁగఁ

గీ. దదపచారంబుచేతను దత్క్షణంబ, పడియె నాయమ యటనుండి పుడమిమీఁదఁ
జెదరసట్టియమావసుచిత్తవృత్తి, కన్య యయి పేరువడె నమావాస్య నాఁగ.

గీ. అయ్యమావాస్య పితృబంధు వగుటఁ జేసి. యంమఁ బితరుల కిచ్చుశ్రాద్ధాదు లెల్ల
నక్షయఫలంబు లై దాత కచట నిచటఁ, జెందఁగాఁ జేయు నఖిలనిశ్శ్రేయసముల.

—: వ్యాస జన్మ హేతు కథనము .—

గీ. అట్టు లచ్ఛోద పడి భూమియందుఁ దాను, జేసినయకార్యమునకు లో సిగ్గు పడుచు
నెంతతప మాచరించిన నేమి ఫలము, కడ కధోగతిపా లయి చెడితి నేను. 177

గీ. ఈవిపద్వారినిధినుండి యిపుడు నేను, బారమును జెందు టెట్టులో దారి యెఱుఁగ
నింక న న్నుద్ధరించువా రెవ్వ రిచట, ననుచు నేడ్చుచుఁ గాఱంగ నశ్రుధార.

క. స్మరియించుటయును బితరుల, దరిసెనము నొసంగి వారు తనయకు వత్సా
తర మగునె యనుభవింపక, కరమునఁ ద్రోయంగ స్వకృతకర్మఫలంబుల్.

గీ. దివ్యదేహంబుతోడను ద్రిదివమందుఁ, గర్మ మొనరించునెడలఁ దత్కర్మఫలము
ననుభవింతురు తత్కాయమున నె దివిని, గర్మములు ఫలియించుఁ దత్కాలమంద.

క. ఒనరించినయెడ మఱియొక, తనువునఁ గర్మమును దేహి తత్కర్మఫలం
బును జెందును జన్మాంతర, మున వేగిరపడిన నెట్లు ముక్తి ఘటిల్లున్. 181

వ. అష్టావింశద్వాపరయుగంబున నీవు మత్స్యయోనిం బుట్టి వసురాజునకుఁ గన్యకవై సత్యవతి యనుపేరం బరగి పరాశరవీర్యంబున బదరీప్రాయం బగుద్వీపంబునందు వేదవిభాగకర్తయును నారాయణస్వరూపుండును నగుబాదరాయణుం డనుసుపుత్రునిం బడసి కృతకృత్యవై మరలఁ బితృలోకంబునకుం జేరి ప్రోష్ఠపదాష్టకవై ప్రకాశించుచుఁ బూర్వనదీస్వరూపంబునుం జెందెద వని యను గ్రహించి యంతర్ధానంబు నొందిరి. అంత నది యంతయును నట్ల జరిగె. మఱియును నూర్ధ్వలోకంబులలో విభ్రాజంబు లనుపితృలోకంబులు గలవు. అందుఁ దపోయోగబలాన్వితు లగుపులస్త్యపుత్రులు బర్హిషదు లనుపితృదేవతలు గా నుండిరి. మఱియును నందు బర్హిణయుక్తంబు లగువిమానంబులును సకలవాంఛితఫలప్రదంబు లగుసంకల్పపాదపంబులును గలవు. శ్రాద్ధదాత లగుపుణ్యవంతు లచ్ఛోట సంతతప్రమోదంబుచే విహరించు చుందురు. 182

గీ. బ్రాహ్మణులు పెట్టుశ్రాద్ధ మాబర్హిషదుల, కందు నద్దాన సంతృప్తి నొంది వారు
సకలనిశ్శ్రేయసముల నొసంగు చుంద్రు, శ్రాద్ధదాయకు లై నట్టిబ్రాహ్మణులకు.

గీ. అచటఁ బితృమానసాత్మజ యగుచు నొక్క, కన్య పీవరి యను పేరఁ గ్రాలుచుండి
నా [illegible] శతవత్సరము లనాహార యగుచుఁ, బలిపె ఘోరతపంబు నాశ్చర్యమొగను,

గీ. [illegible] నా [illegible] కజ్జ [illegible] హర్ష మెనయంగఁ బ్రత్యక్షు మై వరంబుఁ
[illegible] నాకు [illegible] రాగి, యగుమహాత్ముఁడు పతి యగునట్లు [illegible].

సీ. అపుడు విరించి యిట్లనియె బాల ఫలించుఁ, ద్వాద్వాంచితార్థంబు త్వరితముగను
ప్రాదుర్భవించును వ్యాసమహర్షికి, శుకుఁ డనుపేరను సూనుఁ డొకఁడు
పత్ని వీ వగుదు వాపరమయోగీంద్రున, కతనిప్రసాదంబుకతన నీకుఁ
గలుగును గృత్వి నాఁగను నొక్కకూఁతురు. యోగిజనారాధ్య యోగమాత

గీ. యామె కగు భర్త పాంచాలభూమినాథుఁ, డైనసాత్వతుఁ డతనికి నాయమకును
బ్రహ్మదత్తుండు నాఁగను భద్రమూర్తి, యొక్కఁడు తనూభవుండుగా నుద్భవించు.

ఆ. ఇంతె కాక మఱియుఁ గృష్ణగౌరప్రభ, శంభు లనెడిసుతులు సంభవింతు
రతివ నీకు వారు పితృలోకసంభావ్యు, లగుదు రని యదృశ్యుఁ డయ్యె నంత.

వ. వారలకు గో వనుపేర నొక్కమానసకన్య యుదయించి సాధ్యులకుఁ బత్ని యయ్యె. మఱియును నంగిరస్సుతు లగుమరీచిగర్భులు హవిష్మంతు లనుపితరులుగా సూర్యలోకంబునం బ్రకాశించు చుండిరి. 188

గీ. క్షత్రియులు పెట్టునట్టియేశ్రాద్ధ మేని, యాహవిష్మంతులకుఁ జెందు నందువలన
నిచ్చు చుందురు భద్రంబు లెల్ల వారు, శ్రాద్ధదాయకు లైనట్టిక్షత్రియులకు.

వ. తత్పితృగణంబునకు యశోద యనుమానసకన్య యుదయించి యంశుమంతునకుఁ బత్నియును దిలీపునకు జననియును భగీరథునకుఁ బితామహియును నయ్యె. హవిష్మదాధిపత్యంబున రవి శ్రాద్ధదేవుండుగాఁ జెప్పంబడియె. మఱియును గామదుఘంబు లనుచూర్ధ్వలోకంబులందుఁ గర్దమప్రజాపతిపుత్రు లగునాజ్యపులు సుస్వధాహ్వాయు లగుపితరులుగా నుండిరి. 190

ఆ. అర్యు లాచరించునట్టిశ్రాద్ధంబులు, చెందు సుస్వధులకు నందువలన
వారు తృప్తిఁ జెంది వైశ్యుల కొసఁగుచు, నుందు రఖిలశుభము లెందు నేని.

వ. వారలకు విరజ యనుమానసకన్యక యుదయించి నహుషునకుఁ బత్నియును యయాతికి జననియును నయి పిదప బ్రహ్మలోకముం జెంది యష్టక యయ్యె. మఱియును బ్రహ్మలోకంబునకు మీఁద సుమనసంబు లనులోకంబులు గలవు. అందు సోమపు లనుపితృదేవత లుండిరి. ఆమహనీయులు స్వధతోడం బుట్టి బ్రహ్మత్వముం జెంది మనస్సునందు సృష్ట్యాదికంబు నొనరించి యిప్పు డున్నవారు. వారలకు నర్మద యనుమానసకన్యక పుణ్యనదీస్వరూపంబున జన్మించె. ఆనర్మదానది పశ్చిమసముద్రగామిని యై సకలభూతంబులఁ బవిత్రీకరించుచుండె.

క. కలిగెఁ బ్రజాసర్గము వా, రలవలననె మనువు లెల్లఁ బ్రభవించిరి వా
రలవలననె వారలకై, సలిపిన శ్రాద్ధముల యోగిసంతతి గలుగున్. 193

క. పితరులు సంతోషించిన, యతనికి లభ్యంబు గానియది లే దెందున్
భితరులు సంతోషింపని, యతనికి లే దొండ శక్య మైనది యెందున్, 194

క. పితరులు తిందురె విప్రులు, బ్రతుకఁగ శ్రాద్ధంబు లేరుపఱిచి రనెడిదు
ర్మతితో శ్రాద్ధము విడిచిన, పతితులరక్తంబు ద్రోలఁబడుఁ బితరులచేన్. 195

క. ధనమును విద్యయు సంతతి, యును నాయుష్యమును గీర్తియును నారోగ్యం
బును స్వర్గంబును మోక్షం, బును గూడఁ బితృప్రసాదమునఁ జేకూరున్. 196

క. చేయుదురు మొదటఁ బిత్రా, ప్యాయనమును బిదప దేవతాప్యాయనమున్
జేయుదురు గానఁ బితరులు, జ్యాయాంసులు సురలకంటె నని తెలియఁదగున్.

గీ. కావునను దేవకార్యముకంటె నధిక, మైనశ్రద్ధయు భక్తియు నామతిల్లఁ
జేయుదురు పితృకార్యంబు శిష్టు లెల్ల, నదియె సాక్ష్యంబు పితృదేవతాధికతకు.

క. స్థిరసంకల్పులు సత్వర, వరదాతలు భక్తవంశవర్ధనులు శివం
కరులు మహాత్ములు పితరులు, స్మరణీయులు చూవె సర్వసమయములందున్.

క. ఈపితృగణవృత్తాంతము, నేపగిదిని నైన వినిన నించుక చాలున్
బాపంబు లెల్లఁ దొలఁగి దు, రాపం బగునూర్ధ్వలోకమందు వసింపన్. 200

క. అని చెప్పుటయును భీష్ముఁడు, మనమున నాశ్చర్యపడుచు మహనీయ జనిం
చెను శ్రాద్ధవిషయ మెల్లను, వినఁ గోరికి నాకు దాని వినిపింపఁగదే. 201

వ. అని యడుగుటయుఁ దనకు బ్రహ్మ చెప్పినవిధంబునఁ బులస్త్యుం డాతని కిట్లని
చెప్పం దొడంగె. 202

ఆ. వినుము భీష్మ నీకు వినిచెద సర్వంబు, శ్రాద్ధ మనుదినంబు శ్రద్ధతోడఁ
జలుపవలయు నన్నసలిలంబులం గాని, ఫలకృపీటమూలములను గాని. 203

—: శ్రాద్ధవిషయకథనము :—

వ. శ్రాద్ధము నిత్యము నైమిత్తికము కామ్యము నని త్రివిధంబుగాఁ జెప్పంబడియె. అందు నిత్యం బర్ఘ్యావాహనవర్జితంబును నదైవంబును గా నుండు. నైమిత్తికంబును గామ్యంబును బార్వణంబుగాఁ జెప్పంబడియె. అయ్యాది పర్వంబులందుఁ గావింపంబడుటచేఁ బార్వణం బయ్యె. పార్వణం బన్వాహార్యపార్వణం బనియు సాధారణపార్వణం బనియు వృద్ధిపార్వణం బనియుఁ ద్రివిధంబుగాఁ జెప్పంబడియె. శ్రాద్ధంబునకు నావశ్యకం బగువిషయంబు ముందు వినుము.

—: శ్రాద్ధనిమంత్రణార్హబ్రాహ్మణకథనము :—

హరిహరవిరించిభక్తుండును బితృసేవాతత్పరుండును వేదవేదాంగపురాణవిద్వుండును త్రిణాచికేతుండును త్రిమధువును త్రిసుపర్ణపాఠియును శ్రోత్రియుండును శ్రోత్రియపుత్రుండును బంచాగ్నియును స్నాతకుండును బ్రహ్మజ్ఞుండును శీలవంతుండును సూర్యోపాసకుండును యోగియును శాంతుండును శుద్ధవంశ్యుండును స్వధర్మనిరతుండును నగ్నిహోత్రియును జప్తయును ఋతుకాలగామియును

సోమయాజియును సత్యవచనుండును శ్రాద్ధనిమంత్రణంబున కర్హు లగువారలు. వీర లెల్లరును సపత్నీకులుగను సాపిండ్యయోనిశిష్యత్వాదిసంబంధరహితులుగను యువలుగను బ్రాహ్మణులుగను నుండం దగు.

—: శ్రాద్ధనిమంత్రణానర్హబ్రాహ్మణకథనము :—

పతితుండును వతస్సుతుండును క్లీబుండును పిశునుండును మహారోగియును క్షత్రవృత్తిజీవియును సంధ్యారహితుండును రజస్వలాపతియును గర్భిణీపతియును బరివేత్తయును దిధిషూపతియును మున్నగువారు శ్రాద్ధనిమంత్రణానర్హబ్రాహ్మణులుగాఁ జెప్పంబడిరి.

—: బ్రాహ్మణనిమంత్రణవిధానకథనము :—

పూర్వదినంబునం గాని తద్దివసంబునం గాని బ్రాహ్మణులను బితృకార్యంబునందు నిమంత్రితులం జేసి. 204

గీ. బ్రహ్మవిదులార శ్రాద్ధకర్మంబునందు, శౌచమును శాంతియును గల్గి సంతతమును
వలయు నుండంగ నేను మీరలును ననుచు, వినయమున నగుఁ బైతృకవిధిని దెలుప.

—: శ్రాద్ధకాలకథనము :—

వ. అయనంబును విషువంబును నమావాస్యయును సూర్యసంక్రమణంబును నష్టకాన్వష్టకలును గృష్ణపక్షపంచదశదివసంబులును నార్ద్రామఘారోహిణీనక్షత్రంబులును ద్రవ్యబ్రాహ్మణసంపత్తికాలంబును గజచ్ఛాయావ్యతీపాతవిష్టివైధృతులును నుపరాగమహాలయాదులును యుగాదు లగు వైశాఖశుక్లతృతీయయును భాద్రపదకృష్ణత్రయోదశియును గార్తికశుక్లనవమియును మాఘపూర్ణిమయును మన్వాదు లగు చైత్రశుక్లతృతీయాపూర్ణిమలును జ్యేష్ఠపూర్ణిమయును నాషాఢశుక్లదశమీపూర్ణిమలును శ్రావణకృష్ణాష్టమియును భాద్రపదశుక్లతృతీయయును నాశ్వయుజశుక్లనవమియును గార్తికశుక్లద్వాదశీపూర్ణిమలును బౌషశుక్లైకాదశియును మాఘశుక్లసప్తమియును ఫాల్గునపూర్ణిమామావాస్యలును శ్రాద్ధార్హకాలంబులు. మన్వంతరాదిదివసం బగుమాఘశుక్లసప్తమినాఁడు దివాకరుండు రథము నారోహించుటం జేసి యాపుణ్యదినంబు రథసప్తమి యనుపేరం బరగె.

గీ. ఆదినంబునఁ దిలమిశ్రమైనపాన, జలముఁ బితరుల కిచ్చినఁ గలుగు వేయి
యబ్దములు శ్రాద్ధ మొనరించినట్టిఫలము, పితరు లిది గోప్య మనుచుఁ జెప్పిరి నరేంద్ర.

వ. ప్రాతఃకాలంబున శ్రాద్ధంబు నాచరింపం జనదు. కాని నైమిత్తికశ్రాద్ధంబులకుఁ గాలనియమంబు లేదు. నైమిత్తికానంతరంబ నిత్యంబు కార్యంబు. తిథి యపరాహ్ణవ్యాపిని గా నుండం దగు. అమావాస్య పూర్వాపరదినంబులందు నపరాహ్ణవ్యాపిని యయ్యె నేని క్షయమందుఁ బూర్వతిథియును వృద్ధియందుఁ

బరతిథియును గ్రాహ్యంబులు. అపరాహ్ణద్వయంబునందును సమంబుగా నుండె నేని పరతిథి గ్రాహ్యంబు. ఏకోద్దిష్టశ్రాద్ధంబున మధ్యాహ్నవ్యాపిని యగుతిథి గ్రాహ్యంబు. అపరాహ్ణవ్యాప్తి సమానంబుగా నున్నను సాయంకాలవ్యాప్తి యునుం గలతిథియందు మృతాహశ్శ్రాద్ధంబు నాచరింపం దగు. మృతాహశ్శ్రాద్ధంబు ప్రాప్తించినయమావాస్యాదినంబున ద్విజేతరుండు మధ్యాహ్నవ్యాపిని యగునమాతిథియం దమాశ్రాద్ధంబు చేయం దగు. ఆశౌచాదివిఘ్నంబులు ప్రాప్తించినప్పుడు విడువంబడినసాంవత్సరికమాసికోదకుంభాదిశ్రాద్ధంబు లన్నియును నాశౌచశుద్ధిదినంబునందును విఘ్నాంతరంబులు ప్రాప్తించినప్పుడు కృష్ణపక్షైకాదశీదినంబునందును నప్పుడును విఘ్నంబు గలిగె నేని యమావాస్యాదినంబునందును నాచరింపం దగు. మృతాహశ్శ్రాద్ధంబునకు మాసం బజ్ఞాతం బైనయెడల మార్గశీర్షమాసంబునం గాని మాఘమాసంబునం గాని మృతాహంబునందు శ్రాద్ధంబు నాచరింపం దగు. మాసజ్ఞానంబు గలిగి వాసరం బజ్ఞాతం బయ్యె నేని తన్మాసంబున నమావాస్యాదినంబునం దాచరింపం దగు. దినమాసంబు లజ్ఞాతంబు లయ్యె నేని యాశ్వయుజమార్గశీర్షమాఘమాసామావాస్యాదినంబులం దెం దేని యాచరింప నొప్పు. నిత్యశ్రాద్ధంబును నుదకుంభశ్రాద్ధంబును నధికమాసమందును నాచరింపం దగు. గ్రహణపుత్రజన్మశాంతికసంకల్పితశ్రాద్ధంబుల కధికమాసంబును వర్జ్యంబు. కర్త రోగగ్రస్తుం డయ్యె నేని భార్యను గాని భ్రాతను గాని శిష్యునిం గాని శ్రాద్ధకరణంబునందు నియోగింపం దగు. 208

గీ. రాజకార్యాద్యవార్యనిర్బంధములను, జలుపఁగ స్వయంబుగను వీలు గలుఁగ దేని
కర్త చేయింపనగు శ్రాద్ధకర్మములను, బ్రాహ్మణుని చేత రాకుండఁ బాతకంబు.

వ. మఱియును బ్రాతఃకాలంబున మూఁడుముహూర్తంబులవఱకును బూర్వాహ్ణంబు. పూర్వాహ్ణంబునం జేయుస్నానదానాదులు దేవతాప్రీతిదాయకంబులు. పిదపఁ ద్రిముహూర్తంబులవఱకును సంగవంబు. తరువాతఁ ద్రిముహూర్తకాలంబు మధ్యాహ్నంబు. అందుఁ జేయుస్నానదానాదులు దేవతాపితృప్రీతికరంబులు. తరువాతఁ ద్రిముహూర్తకాలం బపరాహ్ణంబు. అందుఁ జేయుశ్రాద్ధతర్పణాదులు పితృప్రీతిజనకంబులు. అందలియష్టమముహూర్తంబు కుతపంబు. కుతపకాలంబునందు శ్రాద్ధారంభ మనంతఫలప్రదంబు. పిమ్మటఁ ద్రిముహూర్తపరిమితకాలంబు సాయాహ్నంబు. అయ్యది రాక్షసవేళ యగుటం జేసి స్నానదానశ్రాద్ధాదిసర్వకర్మంబులకును నవర్జ్యంబు. 209

కం. ఖడ్గపాత్రంబు నేపాలకంబలంబు, గోవు తిలదర్భదౌహిత్రకుతపదూష్య
ములు నసుపవిత్రములుగఁ బ్రోక్తంబు లివి దలఁచు, కతనఁగుతపంబుల నాఁడిదియాఖ్యనువహించె,

—: క్షేత్రప్రశంసనము. —

వ. పుష్కరతీర్థంబును నందాతీర్థంబును లలితాతీర్థంబును మాయాపురంబును మిత్రపదంబును నయోధ్యాపురంబును మధురాపురంబును గాశీపురంబును గాంచీపురంబును నవంతీపురంబును. ద్వారకాపురంబును గేదారంబును గంగాసాగరతీర్థంబును సర్వతీర్థంబును బ్రహ్మసరస్తీర్థంబును శతద్రుతీర్థంబును నైమిశారణ్యంబును. 211

ఆ. ధర్మచక్రనేమి తత్ప్రదేశంబున, శీర్ణమయ్యె దానఁ జేసి నైమిశాఖ్య నొంది యది మహాతీర్థ మయ్యెను, దానిమహిమ మెన్నఁ దరము గాదు.

గీ. గంగ గోమతియందును గలసె నచట, సప్తభుజుఁ డగుహరుఁడును నాదిమూర్తియైననారాయణుండును నచట నుండుఁ, దారకం బగుఁ దదుభయదర్శనంబు.

వ. కోకాముఖతీర్థంబును బిత్రుతీర్థంబును నిత్యమతీతీర్థంబును గంగాయమునాసంగమతీర్థంబును గురుక్షేత్రంబును నీలకంఠతీర్థంబును భద్రసరస్తీర్థంబును మానససరస్తీర్థంబును మందాకినియు విపాశయు సరస్వతియు సర్వమిత్రపదంబును వైద్యనాథంబును మహాబలంబును శిప్రానదియును గాలంజరంబును వంశోద్భేదంబును హరోద్భేదంబును గర్భభేదంబును మహాలయంబును భద్రేశ్వరంబును విష్ణుపదంబును గంగాద్వారంబును నర్మదాద్వారంబును నోంకారంబును గావేరియును గపిలయును జండవేగాసంగమంబును నమరకంటకంబును శుక్లతీర్థంబును సోమేశ్వరంబును గాయావరోహణంబును జర్మణ్వతీతీర్థంబును గౌతమియును వరుణయును హుతాశనతీర్థంబును భైరవతీర్థంబును భృగుతీర్థంబును గౌరీతీర్థంబును వినాయకతీర్థంబును వస్త్రేశ్వరతీర్థంబును బాపహరతీర్థంబును వేగవతియును శూలతాపియును బయోష్ణియును బయోష్ణీసంగమంబును మహాబోధయును బారణయును మహావేణయును మహాకాలంబును మహారుద్రలింగతీర్థంబును దశార్ణామహానదియును శతరుద్రయును శతాహ్వయును బిత్రుపదంబును నంగారవాహికయును శోణనదంబును ఘర్ఘరనదంబును గాళికానదియును బితరానదియును సినీవాటనదియును ధారానదియును శరద్వీనదియును ద్వారకాతీర్థంబును గృష్ణతీర్థంబును నర్బుదసరస్వతీతీర్థంబును మణిమతీనదియును గిరికర్ణికానదియును ధూతపాపతీర్థంబును గోకర్ణతీర్థంబును గజకర్ణతీర్థంబును మేఘకరతీర్థంబును మందోదరీతీర్థంబును జంపానదియును శామలనాథతీర్థంబును మహాకాలోదరీతీర్థంబును జిత్రకూటతీర్థంబును జల్పేశ్వరతీర్థంబును నర్తనతీర్థంబును క్రీడపురుషతీర్థంబును సిద్ధేశ్వరతీర్థంబును మహేంద్రతీర్థంబును మహానదీతీర్థంబును తుంగభద్రానదియును జక్రరథానదియును భీమేశ్వరతీర్థంబును గృష్ణవర్ణానదియును నంజనానదియును గోదావరీతీర్థంబును త్రిసంధ్యాతీర్థంబును త్ర్యంబక

తీర్థంబును శ్రీపర్ణానదియును వ్యాసతీర్థంబును మత్స్యనదియును రాకానది
యును శివధారానదియును భవతీర్థంబును బుట్యాతీర్థంబును రామేశ్వరతీర్థంబును
నంగారకతీర్థంబును నానందకమలతీర్థంబును వత్సరావాతేశ్వరతీర్థంబును హరిశ్చంద్ర
తీర్థంబును బురశ్చంద్రతీర్థంబును సహస్రాక్షతీర్థంబును హిరణ్యాక్షతీర్థంబును
గదళీనదీతీర్థంబును నింద్రనీలతీర్థంబును మహానాదతీర్థంబును బాహుదానది
యును సింధువనంబును బంపాశుభతీర్థంబును బర్యటికానదియును జామదగ్న్య
తీర్థంబును రాఘవేశ్వరతీర్థంబును సాలగ్రామతీర్థంబును శోణపాతతీర్థంబును
సారస్వతతీర్థంబును స్వామితీర్థంబును మలందరానదియును గౌశికియును జంద్రికా
నదియును విదర్భానదియును వేగానదియును జాలంధరగిరియును లోహదండ
తీర్థంబును గుబ్జామ్రకతీర్థంబును నూర్వశీపులినతీర్థంబును సంసారమోచనతీర్థంబును
బుణమోచన తీర్థంబును నట్టహాసతీర్థంబును గౌతమేశ్వరతీర్థంబును వసిష్ఠతీర్థం
బును భారతతీర్థంబును బ్రహ్మావర్తతీర్థంబును గుశావర్తతీర్థంబును హంసతీర్థం
బును బిండారకతీర్థంబును శంఖోద్ధారతీర్థంబును ఖండేశ్వరతీర్థంబును బిల్వతీర్థం
బును నీలపర్వతంబును బదరీతీర్థంబును రామతీర్థంబును జయంతీతీర్థంబును
విజయతీర్థంబును శుక్లతీర్థంబును మాతృగృహతీర్థంబును గరవీరపురతీర్థంబును
సప్తగోదావరీతీర్థంబును గయాతీర్థంబును బ్రయాగతీర్థంబును గంగాతీర్థంబును
బ్రభాసతీర్థంబును గోవర్ధనతీర్థంబును మున్నగుమహాతీర్థంబులును గోమయోప
లిప్తశుద్ధగృహప్రదేశంబును శ్రాద్ధార్హప్రదేశంబులుగాఁ జెప్పంబడియె. తత్పుణ్య
స్థానంబులందుఁ బితరుల నుద్దేశించి శ్రాద్ధంబు గాని తర్పణంబు గాని దానంబు
గాని కావించిన నయ్యది యనంతకోటిపుణ్యఫలప్రదంబై యేకోత్తరశతకులం
బుల నుద్ధరించు. సకలతీర్థంబులకంటెను గయాతీర్థం బపవర్గదాయకంబుగాఁ
జెప్పంబడియె.

—: బ్రాహ్మణసంఖ్యాకథనము :—

విశ్వేదేవస్థానమందు నిరువురు బ్రాహ్మణులను విష్ణుస్థానమం దొక్కబ్రాహ్మ
ణునిఁ బితృస్థానమునందు మువ్వురుబ్రాహ్మణులను గాని యట్లు గాక విశ్వేదేవ
పితృస్థానంబులం దొక్కొక్కబ్రాహ్మణునిఁ గాని నిమంత్రింప వలయు. సమృద్ధార్థుఁ
డైనను శ్రాద్ధవిస్తారంబు చేయం జనదు.

—: శ్రాద్ధకాలనియమకథనము :—

పవిత్రహస్తుఁడై యాచమింప రాదు. దేవకార్యము గావించునపుడు దక్షిణ
జానువును బితృకార్యము గావించునపుడు వామజానువును భూమిపై నుంప
వలయు. దేవకార్యము ప్రదక్షిణముగను బితృకార్య మప్రదక్షిణముగను
జేయం దగు. కర్త దేవకార్యమునం దుదఙ్ముఖుండుగను బితృకార్యమునందు

దక్షిణాముఖుండుగను నుండం జను. దేవభోక్త పూర్వదిఙ్ముఖుండుగను పితృభోక్త యుత్తరదిఙ్ముఖుండుగను నుండం దగు. దైవకార్యంబు సవ్యంబుగను పితృకార్య మపసవ్యముగను జేయం దగు. దేవకార్యంబున యవలును దండులములును పితృకార్యంబునం దిలలును నుపయోగింపం దగు.

—. పవిత్రధారణకాలనిర్ణయకథనము :—

శ్రాద్ధారంభంబునందును పాద్యాంతంబునందును దేవార్చనాంతంబునందును పిత్రర్చనాంతంబునందును పిండశేషాఘ్రాణాంతంబునందును వికిరదానాంతంబునందును శ్రాద్ధాంతంబునందును బూర్వధృతపవిత్రంబులు వదలి నూతనపవిత్రంబులు ధరింపవలయు. 214

—. హిరణ్మయపవిత్రపరిమాణకథనము —

క. ఎనుబదిగురిజలయెత్తున, నొనరెడిబంగరునం జేయ నొప్పుం బవిత్రం
బును దత్స్వర్ణపవిత్రం, బును దాల్చి యొనర్చుకర్మములు సఫలంబుల్. 215

— :హిరణ్యపవిత్రవైశిష్ట్యకథనము :—

క. వినుతు యథార్థము నదియే, మన స్వర్ణపవిత్రషోడశాంశంబున కైనను నితరపవిత్రము లెవి, యును దాల్యము నొందంజాల వుపలక్షింపన్. 216

—: స్వాహాస్వధాకారనిర్ణయకథనము :—

వ. దేవస్థానంబున స్వాహాకారంబుతోడను పితృస్థానంబున నక్షయ్యాసనార్ఘ్యంబులు దప్ప స్వధాకారంబుతోడను సర్వదానంబులును గావింపవలయు.

—: తీర్థనిర్ణయకథనము :—

పితృతీర్థంబునం బైతృకంబును దేవతీర్థంబున దైవంబును నిర్వర్తింపం దగు.

—: నామాంతనిర్వచనము :—

విప్రనామంబు శర్మాంతంబుగను క్షత్రియనామంబు వర్మాంతంబుగను వైశ్యనామంబు గుప్తాంతంబుగను శూద్రనామంబు దాసాంతంబుగను స్త్రీనామంబు దాంతంబుగను నుండం జను.

—: పాదప్రక్షాళనవిధికథనము :—

మండలంబునకుం బశ్చిమభాగంబున స్వాగతంబును పాద్యంబును నొసంగి మండలోపరిభాగంబున బ్రాహ్మణపాదప్రక్షాళనంబు గావించి దేవపాదోదకమును శిరముపైం జల్లుకొనవలయు. పితృపాదోదకమును శిరంబుపైం జల్లుకొనక పితృమండలస్పర్శంబు మాత్రమ కావింపవలయు. 217

—: అతిథిస్థాననిర్ణయకథనము :—

క. ఒనరింపవలయు నర్చన, మును విధిచే శ్రాద్ధకాలమునయం దేతెంచినయతిథికిం దప్పక చ, య్యన విష్ణుస్థాన మొసంగి హరి యనుబుద్ధిన్. 218

—. బ్రాహ్మణప్రతినిధివస్తుకథనము :—

వ. బ్రాహ్మణులు ప్రాప్తింపనిసమయంబున దర్భవటువులను గాని యభ్యర్చితలింగ మును గాని సాలగ్రామమును గాని పీఠంబులందు దేవపితృప్రతినిధిగా స్థాపించి విధివిధానంబున శ్రాద్ధ మంతయుం గావింపవలయు. అట్లు శ్రాద్ధంబు గావింపఁ బడె నేని పితరులు కల్పకోటిశతంబువఱకును స్వర్గంబునందు విరాజిల్లు చుందురు. శ్రాద్ధదత్తాన్నంబు నగ్నిలో హుతంబుఁ గావింపవలయు. పిండంబులు గోవునకుఁ గాని జలంబులోఁ గాని వినియోగింపం దగు. తచ్ఛ్రాద్ధదక్షిణ కాలాంతరంబు నందు బ్రాహ్మణున కర్పింపవలయు.

—: ఆచమనకాలకథనము :—

ఆదియందును నంతమునందును బాద్యమునందును విష్టరమునందును వికిరము నందును బిండదానంబునందును నాలుచోట్లఁ గర్తయును బాదప్రక్షాళనాంతం బునందును భోజనాంతంబునందును రెండుచోట్ల భోక్తయును నాచమనము చేయవలయు.

—: ఉపవీతప్రాచీనావీతనిర్ణయము :—

ప్రాణాయామాఘారహోమాజ్యభాగాగ్నిముఖస్విష్టకృద్ధోమప్రాయశ్చిత్తాహు త్యభిశ్రవణాహ్వానప్రదక్షిణనమస్కారానువ్రజనసూక్తస్తోత్రజపపరివేషణవిస ర్జనసౌమనస్యస్వాగతప్రార్థనస్వస్తివాచనపిండాఘ్రాణప్రత్యుత్థానదక్షిణాతాం బూలదానంబులందుఁ దప్పఁ బితృకార్యంబునం దంతటను బ్రాచీనావీతంబు విహితంబు. దేవకార్యంబునం దంతటను నుపవీతంబ.

—: శ్రాద్ధభోజనార్థానర్హపాత్రకథనము :—

దేవస్థానంబున సువర్ణపాత్రంబును బితృస్థానంబున రజతపాత్రంబును ముఖ్యం బులు. తదభావమున నుభయస్థానంబులందును బలాశపద్మపత్త్రకదళీమధూక పత్త్రంబులు గ్రాహ్యంబులు. మధ్యమపత్త్రంబు నిషిద్ధంబు. 219

—: పితృప్రియపదార్థనిరూపణము :—

గీ. కృష్ణతిలలును గుశలును విష్ణుదేహ, సంభవము లౌట రజతంబు శంభునేత్ర
జనిత మగుటను లోకపావనతఁ గాంచె, దాన నవి యెల్లఁ బితృతృప్తిదంబు లయ్యె.

—: పితృభోజ్యాభోజ్యపదార్థనిర్ణయము :—

వ. మాషముద్గగోధూమయవతిలనీవారషష్టికాన్నగోక్షీరమధుఘృతంబులును నిక్షు వును నామిషశ్యామాకశాల్యన్నంబులును భోజ్యంబులు. మసూరశణనిష్పా వరాజమాషకులుత్థంబులును గోద్రవదారవరటాఢకీమధుకాతసీకపిత్థంబులును శిగ్రుకూశ్మాండాలాబువులును లశునాదిదశవిధపలాండువులును గృంజనంబును

వృంతాకంబును శ్లేష్మాతకంబును జటోలంబును బీజపూరకంబును విడంగమరిచంబులును నజావిక్షీరంబును నభోజ్యంబులు. ఆమిషంబు గలివర్జ్యంబు.

— పరివేషణవిధికథనము :—

పాత్రమధ్యంబున నన్నంబును దక్షిణభాగంబున ఘృతపాయసభక్ష్యంబులును బురోభాగంబున శాకాదులును నంతమున సూపంబును వడ్డింపం దగు. లవణ వ్యంజనాదులు పాత్రాంతరవ్యవధానంబుచే వడ్డింపవలయుం గాని కేవలహస్తంబుతో వడ్డింపరాదు. అట్లు వడ్డింపఁబడినపదార్థంబు గిల్బిషం బగు. 221

—: అత్యక్తాన్నస్పర్శనిషేధకథనము —

గీ. త్యాగమును గర్త సేయకున్నంతదాఁకఁ, దగదు ముట్టికొనంగ నోదనము భోక్త
శాస్త్రము నెఱింగి శ్రాద్ధంబు సలుపువాఁడు, శాద్ధభోక్తయుఁ గాంతురు స్వర్గసుఖము.

—: మధుదానవిధికథనము :—

వ. మధుమంత్రంబుచే మధువు వడ్డింప వలయు. తదభావంబునందు మంత్రపఠనంబు గావింప వలయు. అయ్యది పితరుల కమృతకల్పం బగు. అట్లు గాక మధు ప్రతినిధిగా గుడము వడ్డించినచో శ్రాద్ధము వ్యర్థం బగు. 223

—. కర్తృభోక్తృనియమకథనము —

గీ. భోక్తయును గర్తయును బునర్భోజనంబు, మార్గగమనంబు గలహంబు మైథునంబు
నధ్యయనము దివాస్వాప మనెడియాఱు, పనులు సేయంగఁ దగ దవి పాపదములు.

—. అర్చనాప్రకారకథనము :—

వ. దేవార్చనంబు దక్షిణభాగంబు మొదలుకొని పాదజాన్వంసమూర్ధంబులందుఁ గావింపం దగు. పిత్రర్చనంబు వామభాగంబు మొదలుకొని శీర్షాంసజానుపాదంబులందు యథాక్రమంబుగఁ గావింపం దగు.

—: సంబంధనామగోత్రోచ్చారణకాలప్రయోజనకథనము :—

సంకల్పక్షణదానపాద్యాసనావాహనార్ఘ్య గంధాదిపంచోపచారాన్నదానపిండదానాంజనాభ్యంజనాక్షయ్యతిలోదకస్వధోక్తికాలంబులందు సంబంధగోత్రనామంబు లుచ్చరించుచు నిచ్చెడిశ్రాద్ధాన్నంబు వాయురూపంబున నానావిధం బై పుణ్యాపాపకర్మవశంబున వివిధజన్మంబులం బడసినపితరుల కాహారంబుగాఁ జెందు. 225

సీ. అమరు లై యుండిన నమృతంబుగాఁ జేరు, గంధర్వు లైన భోగ్యముగఁ జేరుఁ
గ్రవ్యాదు లైనను గ్రవ్యంబుగాఁ జేరుఁ, బానంబుగను యక్షు లైనఁ జేరు
శిశువు లై యుండిన క్షీరంబుగాఁ జేరుఁ, జేరు సర్పము లైన మారుతముగ
రుధిరరూపమునఁ జేరును బ్రేత లైనచో, నరు లైనయెడల నన్నముగఁ జేరుఁ

గీ. బశువు లైనను ఘాసరూపముగఁ జేరు, భూరుహము లైనఁ బానీయముగను జేరుఁ

జచ్చిపోయినవారికి శ్రద్ధతోడ, నాత్మబంధువు లిచ్చుశ్రాద్ధాన్న మధిప. 226

వ. అగ్నిష్వాత్తాదులు వీరి కధిపతులుగా నుందురు.

—: తర్పణకాలనిర్ణయము :—

దర్శశ్రాద్ధమునందును యుగాదిమన్వాదిసంక్రాంతిపూర్ణిమావైధృతివ్యతీపాతతీర్థ శ్రాద్ధంబులందును శ్రాద్ధమునకుఁ బూర్వమందు విప్రనిమంత్రణోత్తరకాలమందుఁ గాని పాకారంభోత్తరకాలమందుఁ గాని శ్రాద్ధాంగతిలతర్పణంబు గావింపవలయు. వార్షికశ్రాద్ధంబునందును సకృన్మహాలయశ్రాద్ధంబులందును బరదినంబున సూర్యోదయమునకుఁ బూర్వమందు శ్రాద్ధాంగతిలతర్పణంబు గావింపం దగు. తీర్థంబులందుఁ దర్పణంబు గావించునెడలఁ దీర్థోదకంబుచే జలాంతంబునందుఁ దిలోదకాంజలులు విడువవలయు. గృహమందైన నొక్కహస్తంబుచేఁ దిలోదకంబు విడువవలయు. తర్జనియందు రౌప్యాంగుళీయకంబును ననామికయందు స్వర్ణపవిత్రంబును ధరించి కావించినపితృతర్పణంబు కోటిలక్షగుణఫలంబు. 227

గీ. స్నాన మొనరింపఁ బోయెడిమానవునకు, వెంట నరుగుచు నుందురు వేడ్కతోడఁ
బితృగణసమేతముగను దేవతలు వాయు, దేహములు దాల్చి దాహంబుఁ దీర్చికొనఁగ.

క. ఒనరింపక పితృతర్పణ, మును వస్త్రముఁ బిండె నేని ముందుగఁ బితరుల్
చనియెదరు నిరాశత్వం, బున శాపము నిచ్చి వంశమున కెగ్గొదవన్. 229

వ. దేవతలు శిరంబుచేతను బితరులు శ్మశ్రువులచేతను గంధర్వులు చక్షువులచేతను నితరజంతువు లెల్ల వక్త్రంబుచేతను సలిలాదిపానభక్షణంబులు గావింతురు. దేవతాపితృగణంబులకు స్నానమాత్రంబుచే సంతృప్తి గలుగు. స్నానంబు తర్పణపర్యంతం బని మహర్షులచేఁ జెప్పంబడియె. సర్వంబునుం దెలిసి నిత్యస్నానంబు గావించువాఁడు సర్వపాపవిముక్తిం బడసి దేవలోకంబున సుప్రతిష్ఠితుం డగు. స్నానంబు గావింపక భుజించువాఁడు మలభోక్త యనియును, సంధ్య వార్వనిద్విజుండు సూర్యహత్యామహాపాపకారి యనియును బితృతర్పణంబు చేయనివాఁడు పితృఘాతుకుం డనియును దేవతాపూజ గావింపనివాఁడు బ్రహ్మహత్యాకరుం డనియును మంత్రజపంబు గావింపనివాఁడు పూయశోణితభోజి యనియును బితామహునిచేఁ జెప్పంబడియె. మంత్రశూన్యం బగుస్నానంబు నిష్ఫలంబు. ప్రాతఃకాలంబున సలిలంబు దండచతుష్టయంబువఱకును నమృతతుల్యంబుగను ఘటికాయుగ్మంబునకుఁ బైని యామపర్యంతంబు మధుతుల్యంబుగను సార్ధయామపర్యంతంబు క్షీరతుల్యంబుగను బిదప దండచతుష్టయపర్యంతంబు క్షీరమిశ్రజలసదృశంబుగను బిదపఁ బ్రహరత్రయపర్యంతంబు పానీయంబుగను బిమ్మట సూర్యాస్తమయపర్యంతంబు శోణితంబుగను జెప్పంబడియె. చతుర్థప్రహరంబునం గాని రాత్రికాలంబునం గాని పితృతర్పణంబు గావింపం జనదు. అప్పుడు కావించినతర్పణంబు రాక్షసగృహీతం బగు. 230

సీ. జలమునకు శౌరి దేవత సలిలపూతుఁ, డైనవాఁ డచ్యుతక్రీడ కిర్వాఁ డగును
గాన జలపానమున జలస్నానమునను, దేవవలయుఁ బవిత్రత మొందు నరుఁడు. 231

క. అమృతసమం బగుసలిలం, బమృతంబునకంటె నధిక మగుఁ గుశసంస
ర్గమువలనఁ గానఁ గుశమహి, మము చెప్పఁ దరంబు గాదు మా కెవ్వరికిన్. 232

క. నిరతమును బవిత్రుఁడు కుశ, కరుఁ డాతఁడు చేయుసత్కర్మము లెల్లన్
ద్విగుణితముగ సిద్ధి నొందుటఁ, బరమేశ్వరకృపను వేగ పడయం గలుగున్. 233

క. కుశమూలంబున బ్రహ్మయుఁ, బశుపతియుఁ గుశాగ్రమందుఁ బద్మాక్షుండున్
కుశమధ్యమందు నుందురు, కుశధరుఁ డద్దాన సురలకును బూజ్యుఁ డగున్. 234

వ. కుశలనియును గాశ లనియును యవపత్త్రంబు లనియును వ్రీహు లనియును బల్బ
జంబు లనియును బుండరీకంబు లనియును గుముదంబు లనియును దర్భలు సప్తవిధం
బులు గా నుండు. అకృష్ణతిలలచేఁ గావింపంబడు పితృతర్పణంబు నిష్ఫలంబు. జల
స్థితుం డై భూమియందుఁ గాని భూస్థితుం డై జలంబునందుఁ గాని కావించినతర్ప
ణంబు వ్యర్థం బగు. ఆర్ద్రవస్త్రధరుం డై జలంబునం దుండి జలంబునందుఁ దర్ప
ణంబు గావించె నేని దేవతాపితృసంతృప్తి చేకూరు. శుష్కవస్త్రధరుం డై స్థలంబునం
దుండి స్థలంబునందుఁ దర్పణంబు గావించె నేని తచ్ఛతగుణాధిక దేవతాపితృసంతృప్తి
చేకూరు. ఉక్తనియమంబులతోడ మున్ను పితృదేవతలచే సకలజనోద్ధరణార్థంబు
శ్రాద్ధంబులు సమంత్రకంబులుగా నిర్మితంబు లయ్యె. శ్రాద్ధంబు పుణ్యంబు. ఫలంబు
బ్రహ్మసమాగమంబు. ఇంక శ్రాద్ధవిధానంబు వినుము.

—: అన్వాహార్యశ్రాద్ధవిధానకథనము —

యథానియమంబుగా బ్రాహ్మణులను దేవపితృస్థానంబులందు నిమంత్రించి శ్రాద్ధాంగ
తర్పణం బుక్తకాలంబునం గావించి యన్వాహార్యపార్వణశ్రాద్ధంబు గావింప సంకల్పించి
సక్తువుచేఁ గాని తండులంబులచేఁ గాని యేర్పఱింపంబడినపైత్ర్యచరువును " పితృభ్యో
నిర్వపామి " యని దక్షిణభాగమందుంచి యభిఘరించి చతురంగుళవిస్తృతంబును
వితస్త్యాయతంబును నగునిర్వాపత్రయంబు గావించి రత్నిపరిమితంబును ఖాదిరంబును
రజతయుక్తంబును హస్తాకారాగ్రంబును బరిశ్లిష్టంబును నగుదర్వీత్రయంబును నుదకపా
త్రంబులును గాంస్యంబును మేక్షణంబును సమిధలును గుశలును దిలపాత్రంబును
వస్త్రంబులును గంధధూపాదులును దక్షిణభాగమం దుంచికొని సవ్యాపసవ్యంబులుగా
భవనపురోభాగంబున గోమయగోమూత్రంబులచే మండలద్వయంబు గావించి మండ
లార్చనంబు చేసి యందు బ్రాహ్మణులపాదములం గడిగి తానును బాదప్రక్షాళనంబు
గావించుకొని యాచమించి విప్రుల నాచమింపంజేసి విష్టరంబులందుఁ గూర్చుండం
బెట్టి దేవపూర్వకంబుగ వేదవిహితమంత్రంబులతోడ బ్రాహ్మణుల కర్ఘ్యాదు లొసంగి
తదనుజ్ఞం బడసి స్వగృహ్యోక్తవిధానంబుచే నగ్నౌకరణంబున నగ్నిసోములకు హవ్య

జనంబు గావించి దక్షిణాభిముఖుం డై విప్రసాన్నిధ్యంబున భూమ్యుల్లేఖనంబు గావించి యచ్చట దర్భ లుంచి యవనేజనంబు చేసి దర్భలపైని నామగోత్రాది కీర్తనంబుతోడఁ బిండత్రయంబు యథాక్రమంబుగ నుంచి పిండంబులపై శేషాన్న కణంబుల నుంచి దర్భలను లేపభాక్కుల నుద్దేశించి దర్వీహస్తంబుతోఁ గాని కుశతోడం గాని తుడిచి జపించి ప్రత్యవనేజనంబు గావించి యర్చించి పిండంబులకు నమస్కరించి తదన్నకణంబులు పితృబ్రాహ్మణపాత్రంబులో నుంచి పిమ్మట "స్వధైషామ" స్తని పిండాగ్రభాగంబున సపవిత్ర మగుతిలోదకంబు విడిచి యథావిధిగఁ ద్యాగంబు గావింపవలయు. బ్రాహ్మణులు ముందుగాఁ దత్పిండకణంబులు భక్షింపవలయు. ఆహితపిండమాత్రాభక్షణంబునంజేసి శ్రాద్ధం బన్వాహార్యం బయ్యె. విప్రభోజనానంతరము తృప్తిప్రశ్నముం గావించి వికిరాన్నంబు సతిలోదకంబుగా భూమిపై నుంపవలయు. తరువాతఁ బిండంబులపై స్వధావాచనకాదులు నిర్వర్తించి యుద్వాసనంబు గావించి బ్రాహ్మణులకుఁ బ్రదక్షిణనమస్కారంబులు గావించి దక్షిణాతాంబూలము లొసంగి "దాతారో నోఽభివర్ధంతా" మనుమంత్రంబుచే వాంఛితార్థంబులం గోరి వారివలన వరంబులం బడసి "వాజే వాజే" యనుమంత్రంబు జపించి బ్రాహ్మణులను గుశాగ్రంబుచే విసర్జింపవలయు. పిమ్మటఁ బుత్రార్థిని యగుకర్తృపత్ని మధ్యమ పిండంబు భక్షింప వలయు. అద్దాన నాయమకు వంశవర్ధనుం డగుపుత్రుండు గలుగు. ఆవల మిగిలినపిండంబులను గోవునకుఁ గాని బ్రాహ్మణునకుఁ గాని యగ్నియందుఁ గాని జలమునందుఁ గాని వినియోగింపవలయు. పిదప వైశ్వదేవంబును దేవతార్చనాదులును గావించి పితృశేషంబును నిష్టులతోడం గూడి భుజింపవలయు. ఈశ్రాద్ధంబు నమావాస్యయందును గృష్ణపక్షంబులందును రవి కన్యాకుంభవృషభస్థుం డైనప్పుడును గావింపం దగు. త్రివర్గంబునకు సపిండీకరణాత్మకం బగుశ్రాద్ధంబు గావింపవలసి వచ్చినప్పు డీవిధంబున నాచరింపం దగు. అనుక్తం బంతయును దర్శశ్రాద్ధంబువోలె ననుష్ఠింపవలయు. ఇయ్యది సాగ్ను లగువారలు గావింపఁ దగినయన్వాహార్యపార్వణ శ్రాద్ధంబు.

—. సాధారణపార్వణశ్రాద్ధవిధానకథనము :—

ఇంక సాధారణపార్వణశ్రాద్ధవిధానముం జెప్పెద. వినుము. ఆచమనానంతరము "పవిత్రవంత" యనుమంత్రంబుచేఁ బవిత్రము ధరించి సంకల్పము చేసి శ్రాద్ధాధికారసిద్ధికిఁ బరిషదనుజ్ఞం బడసి శ్రాద్ధసంకల్పంబు చేసి గృహపురోభాగంబునం గాని గృహాంగణంబునం గాని గోమయగోమూత్రంబులచే మండలద్వయంబు గావించి మండలార్చనంబు చేసి విప్రపాదప్రక్షాళనంబు చేసి తాను పాదప్రక్షాళనంబు చేసికొని యాచమించి పిదప బ్రాహ్మణుల నాచమింపంజేసి బ్రాహ్మణులకు విష్టరంబు లుంచి కూర్చుండం బెట్టి శ్రాద్ధకర్మంబున కనుజ్ఞం బడసి పితృస్థానమం "దపహతా" యనుమంత్రంబుచేఁ దిలవికిరణాదులు గావించి మండలత్రయంబు చేసి దేవస్థానంబున యవోదకాభ్యోక్షణంబు

చేసి మండలంబు గావించి గాయత్త్రిచే శాకద్రవ్యంబులను బ్రోక్షించి గయాది ధ్యానంబు గావించి విశ్వేదేవస్థానంబున నాసనహస్తోదకంబు లొసంగి యర్ఘ్య పాత్రాసాదనాదులు గావించి "శన్నో దేవీ"యనుమంత్రంబుచే నుదకంబు పాత్రల యందుఁ బూరించి "యవోఽసి" యనుమంత్రంబుచే యవలు గాని తండులములు గాని యుంచి యర్ఘ్యపాత్రార్చన గావించి పాత్రములు సంపన్నంబులు చేసి "విశ్వే దేవాస" యనుమంత్రంబుచే విశ్వేదేవుల నావాహించి "యా దివ్యా" యనుమంత్రం బుచే నర్ఘ్యంబు నభిమంత్రించి విశ్వేదేవుల కర్ఘ్యద్వయంబు నొసంగి "గంధద్వారా" మనుమంత్రంబుచే గంధంబును "నాయనేతే" యనుమంత్రంబుచేఁ బుష్పంబులును "ధూరసి" యనుమంత్రంబుచే ధూపంబును "నుద్దీప్యస్వ" యనుమంత్రంబుచే దీపం బును "యువాసువాసా" యనుమంత్రంబుచే వస్త్రంబును నొసంగి దేవార్చనాపూర్తి యొనర్చి తదనుజ్ఞం బడసి పితృస్థానంబున యథాపూర్వంబుగ నాసనాదు లొసంగి మండలత్రయంబునందుఁ బాత్రత్రయాసాదనంబు గావించి "శన్నో దేవీ" యనుమంత్రం బుచే నుదకంబు పూరించి "తిలోఽసి" యనుమంత్రంబుచేఁ బితృప్రీణనపూర్వకంబుగాఁ దిల లుంచి పూర్వోక్తవిధంబునఁ బాత్రార్చనంబు గావించి "యుశంతస్త్వా" "ఆయం" తనుమంత్రంబులచేఁ బితృదేవతల నావాహించి యర్ఘ్యదానార్చనంబులు గావించి యర్చనాపరిపూర్తిం జేసి స్వగృహ్యోక్తవిధానంబున నగ్నౌకరణంబు గావించి పితృ పాత్రంబునం దభిఘరించి యగ్నౌకరణశిష్టవాయవ్యభాగాన్నంబు " స్వధేయ " మ్మని ముమ్మాఱు చెప్పుచు నుంచి తిరుగ నభిఘరించి హస్తోదకం బిచ్చి స్వధాకారంబుచేఁ దృప్తిం గలిగించి విశ్వేదేవస్థానంబున హస్తోదకం బొసంగి పాత్రాభిఘారంబు చేసి యన్నసూక్తమంత్రపఠనంబు గావించి పాత్రలయందుఁ బాకద్రవ్యంబులువడ్డించి యభిఘ రించి గాయత్త్రిచేఁ బ్రోక్షించి దేవస్థానంబున హస్తోదకం బొసంగి "పృథివీ తేపాత్ర" మ్మను మంత్రంబుచే శ్రాద్ధాన్నంబు దత్తమొనర్చి "యే దేవా" యనుమంత్రంబుచేఁ బ్రార్థించి యట్లే పితృస్థానంబునందును యథావిధి దత్త మొసరించి "యే చేహ పితరో" యనుమంత్రంబుచేఁ బ్రార్థించి మంత్రతంత్రాదిలోపప్రాయశ్చిత్తార్థంబు దశ గాయత్త్రీమంత్రజపంబు గావించి సప్తవ్యాహృతాదిమంత్రంబులు పఠించి "యాశానా"యను మంత్రంబుచే నీశానాదిపాదనమస్కారంబు గావించి ధారాదత్తంబు చేసి "యోం తద్బ్రహ్మ" యనుమంత్రంబుచే స్తోత్రంబు గావించి "మధువాతా"యను మంత్రంబుచే మధువు వడ్డించి మొదటఁ బితరులకును బిదప విశ్వేదేవులకును నాపోశనం బొసంగి "యియం భార్గయా" యనుమంత్రంబుచే బ్రహ్మార్పణంబు గావించి "శ్రద్ధాయా" మనుప్రాణాహుతిమంత్రంబు పఠించి "యమేక్షితం యాచితవ్య" మ్మనుమంత్రంబుచే భోక్తృవిధిని నివేదించి "మక్షికా" యనుమంత్రంబుచే మక్షికానివృత్తిం గావించి బ్రాహ్మణభోజనసమాప్తిపర్యంతంబును నభిశ్రవణపిత్ర్యస్వాధ్యాయపురాణభారతబృహ ద్రథంతరేంద్రేశ సోమసూక్తమధుబ్రాహ్మణమండలబ్రాహ్మణహరిహరబ్రహ్మర్షిస్తోత్ర

పరసంబులు యథావకాశంబుగాఁ గావించి బ్రాహ్మణభోజనానంతరం బగ్నౌకరణ
తృతీయభాగాన్నంబునం దుదక ముంచి గాయత్రీమంత్రంబుచేతను "మధువాతా"
యనుమంత్రంబుచేతను నభిమంత్రించి పితృస్థానంబునఁ దృప్తిప్రశ్నంబుం గావించి
"యసంస్కృత"యనుమంత్రంబుచే వికిరాన్నంబు భూమిపై నుంచి పరిషేచనంబు
గావించి దేవస్థానంబునందును దృప్తిప్రశ్నంబు గావించి "యసోమపాశ్చ"యనుమంత్రం
బుచే వికిరాన్నంబు భూమిపై నుంచి పరిషేచనంబు గావించి దేవపితృమధ్యంబునఁ
బ్రోక్షించి దక్షిణాగ్రంబులుగ దర్భ లుంచి వానిపై దిలోదకంబు విడిచి "యే అగ్ని
దగ్ధా" యనుమంత్రంబుచే వికిరపిండముం బెట్టి తిలోదకంబు మార్జింపవలయు. భోక్త
"యజమానకులే జాతా"యనుమంత్రంబుచే భుక్తశేషంబు భూమిపైకిం ద్రోయ
వలయు. పిదప నుత్తరాపోశనంబు నొసంగి సంకల్పముంజేసి పిండప్రదానానుజ్ఞం బడసి
యగ్నౌకరణచతుర్థభాగాన్నంబును విప్రభుక్తశిష్టాన్న భాగంబును గలిపి యథావిధిగాఁ
బిండత్రయంబు గావించి బ్రాహ్మణసాన్నిధ్యంబునంద దక్షిణభాగంబున గోమయ
లేపనంబు గావించి "యపాం మేధ్య"మ్మను మంత్రంబుచేతను "నపహతా"యను
మంత్రంబుచేతను భూసంస్కారంబు గావించి దానిపై "నాయంతు పితరో"యను
మంత్రంబుచే దర్భల నుంచి తిలోదకంబుచే మార్జించి "యేత త్తే పిత"యనుమంత్రంబులచేఁ
బిండంబు లుంచి "యమీా మదంత"మ్మన్నగుమంత్రంబులచేఁ బ్రార్థించి యన్నకణా
ఘ్రాణంబు గావించి "యేతాని వ"యనుమంత్రంబుచే వస్త్రంబు లర్పించి "యూర్జం
వహంతీ"యను మంత్రంబుచేఁ దిలోదకంబు నర్పించి "నమో వః పితర"యనుమంత్రం
బుచే నమస్కరించి "గృహాన్న"యనుమంత్రంబుచేఁ బ్రార్థించి "యుత్తిష్ఠత"యను
మంత్రంబుచేఁ బిత్రుత్థాపనంబు గావించి "పరేత పితర" యిత్యాదిమంత్రంబులచే
గమనమార్గముం జూపి పునరాగమనంబు నాకాంక్షించి సూర్యావలోకనంబు చేసి
పిదపఁ బిండపార్వణపూజయుఁ బిండోద్వాసనంబును గావించి పితరులకు స్వస్తివాచన
కంబును బూజాదులును జేసి యక్షయ్యోదకంబు నొసంగి "బుచేత్వా"యను మంత్రం
బుచేఁ గూర్చగ్రంథి విప్పి కూర్చ సజలంబుగా స్వధాకారంబుచే భూమిపై వైచి
"వాజే వాజే"యనుమంత్రంబుచే దక్షిణ నభిమంత్రించి యొసంగి "యామావాజస్య"
యనుమంత్రంబుచేఁ బ్రదక్షిణంబు గావించి "దాతారో నోఽభివర్ధంతా"మనుమంత్రం
బుచే వాంఛితార్థముం గోరి "దాతారో వోఽభివర్ధంతా"మను మంత్రంబుచే
బ్రాహ్మణవరంబులం బడసి యన్న శేషభోజనాభ్యనుజ్ఞం బడసి "యిహైవ స్త"మ్మను
మంత్రంబుచేఁ బ్రాఙ్ముఖుం డై బ్రాహ్మణాశీర్వాదముం బడసి "యద్య మే"యను
మంత్రంబుచేఁ బ్రార్థించి "కయానశ్చిత్ర"యనుమంత్రంబుచే సప్తపదంబు లనువ్రజనంబు
గావింపవలయు. పిదప గృహంబున బ్రతిగ్గుఁ బెట్టం దగు. తదనంతరము వైశ్వదేవ
కేశవార్చనాదులం గావించి బంధుయుక్తముగాఁ బితృశేషంబు భుజింపవలయు. ఈ
శ్రాద్ధంబు సాగ్నికుం డై నను బ్రవాసస్థుం డై నను ననుపనీతుం డై నను స్త్రీ యైనను

శూద్రుండైనను సర్వములును జేయం దగు. స్త్రీశూద్రానుపనీతులు మంత్రరహితంబుగా నేతద్విధానంబుతోడఁ గావింపవలయు.

—: వృద్ధిపార్వణశ్రాద్ధవిధానకథనము :—

ఇంక వృద్ధిపార్వణశ్రాద్ధవిధానముం జెప్పెద. వినుము. వృద్ధిశ్రాద్ధంబు యజ్ఞవివాహోత్సవాదులందుఁ గావింపం దగినది. మొదట మాతలును బిదపఁ బితరులును దరువాత మాతామహులును బిమ్మట విశ్వేదేవులును బూజార్హులు. ఇద్దఱిద్దఱు బ్రాహ్మణులకు యుగపన్నిమంత్రణము గావింపవలయు. దధ్యక్షతఫలోదకమిశ్రితంబు లగుపిండంబులను బూర్వాగ్రకుశలయందుఁ బ్రాఙ్ముఖుండై యర్చింపవలయు. శ్వేతపుష్పకుంకుమచందనాదులును దిలస్థానంబున యవలును దృప్తిప్రశ్నస్థానంబున సంపన్నమనియును నుపయోగింపం దగు. అపసవ్యంబును దిలలును బితృతీర్థదానంబును స్వధాకారంబును సంబంధనామగోత్రంబులును నిందు లేవు. వృద్ధిశ్రాద్ధంబు నమస్కారమంత్రంబుచేఁ గావించి శూద్రుండును సర్వదానంబులు నొసంగవలయు. శూద్రునకు దానంబువలన సకలాభీష్టసిద్ధియుం గలుగు.

—: ఏకోద్దిష్టశ్రాద్ధవిధానకథనము :—

ఇంక నేకోద్దిష్టశ్రాద్ధవిధానముం జెప్పెద. వినుము. మృతుండైనవానిం గూర్చి యేకాదశాహంబునఁ గావింపంబడుశ్రాద్ధం బేకోద్దిష్టంబు. ద్వాదశదినంబున జీవుండు స్వగృహంబునఁ బుత్రమిత్రకళత్రాదులం జూచుకొని లోకాంతరంబున కేఁగుం గాన ద్వాదశదినంబులును మృతునకుఁ బిండప్రదానంబు చేయవలయు. అది యతనికిఁ బాథేయం బగు. ద్వాదశదినంబున నేకాదశాహంబునం జేసినట్లు యేకోద్దిష్టశ్రాద్ధంబు గావింపవలయు. ఏకోద్దిష్టశ్రాద్ధం బావాహనాగ్నౌకరణదేవవర్జితంబును నేకపత్రంబును నేకార్ఘ్యంబును నేకపవిత్రకంబును స్వధానమఃపితృశబ్దవర్జితంబును నేకపిండంబునుం గా నుండవలయు. శ్రాద్ధ మంతయును బ్రాచీనావీతంబుతోడన కావింపం దగు. పితృస్థానంబునఁ బ్రేతశబ్దంబును నక్షయ్యస్థానంబున "నుపతిష్ఠతా"మనియును విసర్జనంబున "నభిరమ్యతా"మనియును జెప్పం దగు. ఈవిధంబున ననుమాసంబును సంవత్సరాంతంబున సాపిండ్యంబు చేయునంతవఱకును శ్రాద్ధంబు నాచరించుచుండం దగు. మఱియును ద్వాదశదినంబున ద్విజదంపతులను శయ్యపైఁ గూర్చుండంబెట్టి వారికి మధుపర్కంబు నొసంగి దధిదుగ్ధయుతం బగుపాత్రలో మృతపితృలలాటాస్థిగంధంబు గలిపి తదర్ఘ్యంబు వారిచేఁ ద్రావించి తచ్ఛయ్యాదానంబు నాబ్రాహ్మణున కొసంగి భూషణవస్త్రాదులచే సంతృప్తి గావింపవలయు. ఇది ప్రాచీనధర్మంబు. ఏతద్దానంబువలన మృతజీవుండు సుఖంబుగా నూర్ధ్వలోకంబునకుఁ జేరంగలండు. వేదపురాణాదులయందు శయ్యాప్రతిగ్రహంబు దూష్యంబుగాఁ జెప్పంబడియుండుటచే శయ్యాప్రతిగ్రహీత పునస్సంస్కారార్హుం డగు. వత్సరంబువఱకును వృషోత్సర్గంబును గపిలాదానంబును నుదకుంభదానంబును దిలోదకదానంబును గావించుచుండవలయు. సంవత్సరంబు పూర్ణంబైనపిదప సపిండీకరణ

శ్రాద్ధంబు గావింపవలయు. అటుపిమ్మట మృతుండు ప్రేతత్వవిముక్తిం జెంది పార్వణ భాక్కు కాఁగలండు.

—: సపిండీకరణశ్రాద్ధవిధానకథనము :—

ద్వాదశాహసపిండీకరణపక్షానుసారంబుగా ద్వాదశాహంబున సపిండీకరణశ్రాద్ధంబు గావింపం దగు. సపిండీకరణశ్రాద్ధంబున దేవస్థానంబును బితృస్థానంబును బ్రేతస్థానంబును నుండవలయు. పాత్రచతుష్టయంబునందు గంధోదకంబును దిలలును నుంచి పితృపాత్రంబులందుఁ బ్రేతపాత్రోదకంబు సంయోజనంబు గావించి యట్లే ప్రేతపిండంబును బితృపిండంబులందు సంయోజనంబు గావింపవలయు. సపిండీకరణానంతరంబు ప్రేత పితృత్వముం బడయు. చతుర్థపురుషుం డగ్నిష్వాత్తాదులందుఁ జేరి యమృతత్వముం జెందు. అది మొదలుకొని పితృశ్రాద్ధదినంబునందును సంక్రమణోపరాగాదిపర్వంబులందును ద్రిపిండపార్వణశ్రాద్ధంబు గావింపవలయు ఏకోద్దిష్టంబు గావింపక పితృమృతాహంబునందు సదైవం బగుపార్వణ శ్రాద్ధంబు గావించె నేని తా నధోగతిం బొందుటయె కాక పితరుల కధోగతిం గలిగించినవాఁ డగు. చతుర్థపురుషుండు ముక్తుం డైనను కుశమార్జనంబున లేపభాగిత్వముం బొందుచుండు. లేపభాక్కు లగుచతుర్థాదులు మువ్వురును. బిండభాక్కు లగుపిత్రాదులు మువ్వురును పిండదుం డగుకర్తయును సప్తపురుష సపిండు లగుచున్నవారు. పితృపితామహప్రపితామహులు వసురుద్రాదిత్య రూపు లగుచున్నవారు. 235

గీ. ఈపితృశ్రాద్ధవృత్తాంత మెవ్వఁడేని, వినినఁ బఠియించినను వచించినను జెందు
నఖిలనిశ్శ్రేయసంబుల నందు నిందుఁ, బితృగణానుగ్రహప్రాప్తికతనఁ జేసి. 236

క. అనవుడు భీష్ముం డి ట్లని, యెను దేవ ప్రమోద మయ్యె నిపు డీవు వచిం
చినవిషయ మెల్ల విన నిఁక, వినిపింపుము సోమవంశవృత్తాంతంబున్. 237

వ. అని యడుగుటయుఁ బులస్త్యుండు భీష్మున కి ట్లనియె. 238

—: సోమవంశవృత్తాంతకథనము :—

సీ. మున్ను బ్రహ్మాదేశమున సృష్టి యొనరింప, నత్రిమహాముని యాత్మ నెంచి
చని యొక్కఘోరకాననమున కచ్చోట, నధికనిష్ఠాగరిష్ఠాత్ముఁ డగుచు
నన్యసాధ్యము గానియట్టియనుత్తమ, తప మాచరించెడితరుణమందు
స్రవియించె నతనినేత్రములనుండి జలంబు, దెస లెల్ల వెలిగించుదీప్తితోడ

గీ. దాని సుతవాంఛచే దిశల్ తరుణు లగుచుఁ, బ్రాచి గర్భంబు దాల్చి తద్గర్భభరము
నోపఁజాలక విడుచుటయును నజుండు, గర్భపిండంబు లెల్ల నొక్కటిగఁ జేసె. 239

క. అంతటఁ దత్పిండము బ, త్యంతద్యుతి గల్గి మోహనాకారముతో
నింతింతనఁ జాలని దగు సుతుఁడై, స్వాంతకరణముల కలితమార్గము గొలుపన్. 240

సీ. ఆకుమారుని సహస్రాక్షరథంబునఁ, గూరుచుండఁగఁ బెట్టికొని యజుండు
తనలోకమునకుఁ గైకొని పోవ నట నున్న, వార లెల్లరుఁ దదాకారమునను
విస్మయం బొందుచు వివిధప్రకారంబు, లను నుతించిరి మహోల్లాస మెసఁగ
నపుడు బ్రహ్మర్షు లయ్యమృతరశ్మిని జేసి, కొనిరి కోరి యక్షీశ్వరునిఁగఁ దమకు

గీ. నంత ద్విజరాజనామంబు నందె నోష, ధులను దీపింపఁ జేయుటవలనఁ బరగి
యోషధీశ్వరుఁ డనుపేర నుల్లసిల్లె, ధాత్రినిర్మితసోమాభిధానుఁ డతఁడు. 241

గీ. అతఁడు రసరూపుఁ డగుటచే నందఱకును, జల్లఁదనమును సంప్రహర్షమును నొసఁగు
నట్టివాఁ డయ్యె నద్దాన నతనిఁ జూడఁ, దొడఁగి రెల్లరు సమధికోత్సుకతతోడ. 242

గీ. సతము వృద్ధియు శుక్లపక్షంబునందుఁ, గృష్ణపక్షంబునందుఁ బ్రక్షీణతయును
గలిగి చూపఱ కాశ్చర్యకరము గాఁగ, నుండఁ దొడఁగెను నాతనిమండలంబు. 243

ఆ. అంతఁ గొంతకాల మరుగంగ సోముఁడు, యౌవనాభిరాముఁ డగుచు మిగులఁ
జూడ నొప్పెఁ బద్మసూతి యొసంగిన, యాయుధములు కరములందుఁ దాల్చి. 244

వ. అప్పుడు ప్రాచేతసుం డైనదక్షప్రజాపతి రూపలావణ్యాభాసమాన లగునిజసప్తవింశతికన్యక
లను జంద్రునకు సతులు గా నొసంగె. 245

గీ. అంతటను శీతకరుఁ డొకయడవిలోన, నయుతపద్మాబ్దములు చేసె నచ్యుతాంఘ్రి
సరసిజధ్యానతత్పరస్వాంతుఁ డగుచు, దారుణం బైనతపము నత్యద్భుతముగ. 246

సీ. అంతట భగవానుఁ డగువిష్ణు వతనికిఁ, బ్రత్యక్షమై తత్తపంబు మెచ్చి
వత్స కోరు మొసంగువాఁడ నీవాంఛితా, ర్థము నని పలుకంగ నమృతరశ్మి
కంజాక్షు యింద్రలోకంబున రాజసూ, యము సేయ నాకిచ్చ యంకురించె
నది తీర్పు మనుటయు నచ్యుతుం డట్టులె, యగుఁగాక యని యదృశ్యత్వ మొందె

ఆ. నంత నింద్రలోకమందు సోముఁడు రాజ, సూయయాగమునకుఁ జొచ్చుటయును
నఖిలదేవతలును నఖిలతాపసులును, నరుగుదెంచి రమితహర్ష మొదవ. 247

గీ. అపుడు భృగు వయ్యె నధ్వర్యుఁ డత్రి హోత, యయ్యెఁ బరమేష్ఠి యుద్గాత యయ్యె బ్రహ్మ
యయ్యె విష్ణువు సనకాదు లైరి సభ్యు, లయ్యెఁ గ్రతురక్షకుఁడు త్రిపురాంతకుండు. 248

ఆ. అట్లు వార లెల్ల నర్హపదంబుల, నధివసించి శాస్త్రవిధిని జేయ
నుచిత మైనరీతి నొనరించి కార్యక, లాప మెల్ల నిస్తులంబు గాఁగ. 249

ఆ. క్రతుసమాప్తి సేయఁగను సోముఁ డానంద, పరవశీకృతస్వభావుఁ డగుచు
దక్షిణగ నొసంగెఁ ద్రైలోక్యమును ఋత్వి, గగ్రణులకుఁ దృప్తి యామతిల్ల. 250

క. అంతటను నవభృథం బ, త్యంతశ్లాఘ్యముగ జరిగె నటుమీఁద నిశా
కాంతునిప్రభాప్రభావము, లంతంతకు హెచ్చె జగము లచ్చెరువొందన్. 251

వ. అప్పుడు తన్మోహనాకారనిరీక్షణపరవశీకృతాంతఃకరణ లై లక్ష్మియును సినీవాలి
యును ద్యుతియును బుష్టియును బ్రభయును గుహూహ్వయు గీర్తియును వసుమాలియును

ధృతియును దమభర్తలగు నారాయణకర్దమవిభావసుధాతృప్రభాకరహవిష్మజ్జయంత
కశ్యపనందులను బరిత్యజించి సుధాంశుని నాశ్రయింప నాతండు కామబాణాభితప్తాంగు
లగునయ్యంగనామణులను గౌఁగిటం జేర్చికొని సౌఖ్యవార్ధిం దేల్చె. 252

గీ. అప్పు డది దోష మని చెప్ప నతనియెదుట, నలవి గామిని మును లెల్ల నడఁగియుండి
రతని శపియించుటకును శక్యంబు గామి, నత్తెఱవలమగలును నో రెత్త రైరి. 253

గీ. అట్లు సోముఁడు రాజసూయాధ్వరాప్త, దివ్యశక్తిసమేతుఁ డై తేజరిలుచు
సప్తలోకాధిపత్యంబు సంతరించె, యాగమాహాత్మ్య మెన్నంగ నలవి యగునె. 254

—: తారాచంద్రసమాగమకథనము .—

సీ. ఆవిధంబునఁ గొంత యరుగంగఁ గాలంబు, జైవాతృకుం డొకసమయమందు
నందనోద్యానంబునకు నేఁగి విహరింపఁ, గనుఁగొని యచట నాకస్మికముగ
స్తనభారనమ్రమధ్యయును నితంబభా, రాలసగమనయు నబ్జముఖియుఁ
జంచలేక్షణయును జగదేకమోహనా, కారయు నగుగురుదారఁ దార

గీ. మదనబాణప్రపీడితహృదయుఁ డగుచుఁ, దత్సమీపంబునకుఁ జేరి తరుణి నీకుఁ
గోసి యిచ్చెదఁ బూలు చేకొమ్మ టంచు, సుమములను గోసి చల్లె నాసుదతిపైని.

క. అంతట నాపూవులు రతి, కాంతునిబాణములువోలెఁ గాఁడఁగ మేనన్
స్వాంతము పరవశము గ నా, కాంతామణి యచట బొమ్మకైవడి నిలిచెన్. 256

ఉ. అప్పుడు శీతరశ్మి బిగియారఁ గవుంగిటఁ జేర్చి యాచెలిన్
ముప్పిరిగొన్నమోహమున ముద్దిడు చుండఁగ నాలతాంగియున్
గొప్పు విడంగ దేహము గగుర్పొడువంగను బైఁట జాఱ నే
ర్పొప్ప భుజామృణాళముల నొత్తి కవుంగిట గ్రుచ్చె నాతనిన్. 257

వ. అట్టు లాయిరువురును నన్యోన్యగాఢాలింగనప్రవర్ధమానప్రేమరసనిమగ్నమానసు లై కొంతకాలంబు మేనులు మఱచి సమాధినిష్ఠాగరిష్ఠులువోలె ననంగకేళీసుఖానందంబు ననుభవించిరి. 258

గీ. అవలఁ జంద్రుఁడు తారపైఁ దవులువడ్డ, మనసు దిరుగమిఁ దా నొంటి సనఁగ లేక
యాసుదతిఁ దోడుకొని పోయె నాత్మభవన, మునకుఁ గామసుఖాబ్ధిలో మునిఁగి తేల.

గీ. అట్లు తోడ్కొని పోయి యాయతివ నతఁడు, తనగృహంబున దానితో ననుదినంబు
మన్మథోపనిషద్గోప్యమంత్రములను, గడఁగె నామ్నాయ మొనరింపఁ గౌతుకమున.

వ. అప్పుడు సురాచార్యుండు తారావిరహానలదహ్యమానమానసుం డై సర్వంబును ధ్యానదృష్టిం గనుంగొని హిమాంశునియెడ శాపంబులును నాభిచారికకృత్యంబులును నిష్ప్రయోజనంబు లగుటంజేసి యామార్గంబు విడిచి. 261

ఉ. ఆతనియొద్ద కేఁగి వినయంబు నయంబును నొప్పఁ జంద్ర సం
జాతుండ వైతి షత్రికీ బ్రశంసకు నెక్కితి వెల్లనిజ్ఞ

వ్రాతములోన నెప్పటివి వందనపాత్రము లైన విద్యలన్
నీతులు నీకుఁ జెప్పవలెనే పరు లెంచ నుతించి యుంటలన్. 262

క. న్యాయమె గురుదారను నీ, చాయను గ్రహియింప నీకు సంసారంబుల్
చేయుదురె యింక దరుణులు, కాయజసమరూప నీవె గతి తప్పినవోన్. 263

క. కావున నిప్పటికైనను, నావెలఁదిని నిమ్ము నాకు నయ మేపారన్
దీవించి నిన్ను నే నా, యావసథంబునకుఁ బోదు నని యర్థింపన్. 264

గీ. చంద్రుఁ డిట్లనియెను సురాచార్య వినుము, నేను తారాప్రియుండను గాని నీవు
గావు తారాప్రియుండవు గాన నింకఁ, జనుము చాలించి పొమ్ము నీసదనమునకు. 265

క. అనవుడు గీష్పతి యేమియు, ననఁ జాలక మనములోన నటమటపడుచున్
జని యింద్రునిసన్నిధమునకు, వినిపించెను జరిగినట్టివృత్తాంతంబున్. 266

క. విని యావిషయం బంతయు, ననిమిషనాథుండు నిర్జరాన్వితుఁ డగుచున్
జనుదెంచి విధునికడ కి, ట్లనియెను ద్విజరాజ తెలియు నఖిలము నీకున్. 267

గీ. అనుచితము గాదె గురుదార నధిగమింపఁ, జెప్పవలయునె నీకును శీతకిరణ
విడువు మిప్పటికైన నా వెలఁది ననుచు, హిమమయూఖుఁడు నవ్వుచు నిట్టు లనియె.

గీ. అనిమిషాధీశ నేఁ జేసినట్టికార్య, మనుచితం బైన నీచేసినట్టికార్య
ముచిత మైనది గాఁబోలు నుగ్గడింప, వలెనె మఱచితె యింతలోపలనె నీవు. 269

క. పెద్ద వయి వచ్చినాఁడవె, బుద్ధులు గఱపంగ నాకుఁ బొ[illegible]మ్మిఁక నీ
పెద్దతికము గౌతమసతి, యొద్దను జూపింపు మదియె యుచితము నీకున్. 270

క. అనవుడుఁ బురుహూతుం డా, తనితోడను మాట లాడఁ దగ దని శీఘ్రం
బునఁ గైలాసంబునకున్, జని తెలిపె మహేశ్వరునకు జరిగినగాథన్. 271

సీ. అంతట నీశ్వరుం డది యెల్ల నాలించి, యాగ్రహంబు జనింప నాత్మలోన
నజగవంబును దాల్చి హస్తంబునను వెంటఁ, బ్రమథగణంబులు బయలుదేఱ
నతిభయంకరము గా నరుదెంచి సోముని, పట్టణంబును జుట్టు ముట్టడింప
నమృతాంశుఁడు శనైశ్చరాంగారకగ్రహ, భ్రాజమానాత్మప్రభావుఁ డగుచు

గీ. నసురనక్షత్రదైత్యసైన్యంబుతోడఁ, గూడుకొని సాహసమున మాఱ్కొనియె వారుని
నపుడు వారల కిరువుర కాహవంబు, జరిగె భువనంబు లన్నియు సంచలింప. 272

క. వా రన్యోన్యము విడిచెడి, నారాచంబులు బలప్రణాశనమును జే
కూరుచుటయె కాక మహా, దారుణముగఁ దొడఁగె లోకదహన మొనర్పన్. 273

గీ. అంతటను గ్రోధతామ్రాక్షుఁ డగుచు హరుఁడు, విడిచె బ్రహ్మశిరోఽస్త్రంబు విధునిమీఁద
మనములోపల నాగ్రహం బినుమడింప, విడిచె సోమాస్త్రము విధుండు మృడునిమీఁద.

క. అంతట నాయస్త్రంబులు, సంతాపము గలుగఁ జేయ జగముల కెల్లన్
స్వాంతము జగల్లయభయా, క్రాంతము గా నరుగుదెంచి బ్రహ్మ రయమునన్. 275

సీ. హరసుధాకరులమధ్యమునందు నిలఁబడి, తిలకించి యమృతదీధితిముఖంబు
హరిణాంక పరదారహరణం బకార్యంబు, దానికై యిట్లు యుద్ధంబు సేయఁ
గడఁగుట పరిహాసకారణం బని యైనఁ, గలుగక పోయెనే తలఁపు నీకు
నుచితజ్ఞుఁడవు నీవె యొనరింప నీరీతి, నినుఁ జూచి చెడిపోరె జనము లెల్ల
గీ. నీయపప్రథ నీ కేల యిమ్ము గురున, కతనిభార్యను నింతతో నంతరించు
సంగరము దానను బ్రపంచశాంతి గలుగు, నది హితము నీకు నాకును నందఱకును.
క. అని చెప్పుటయును సోముఁడు, వనజభవునియెడల గౌరవము తన కుంటన్
వినయమున నప్పగించెను, ననిమిషదేశికున కతనియంబుజనేత్రన్. 277
వ. అంతట సురాచార్యుండు తారం గైకొని మహేశ్వరునితోడం గలిసి చని నిజమంది
రంబున సుఖం బుండె. 278

—: బుధవృత్తాంతకథనము :—

సీ. తరువాత వత్సరాంతమునందు జనియించెఁ, దారకుఁ బుత్రరత్నం బొకండు
భానుసన్నిభుఁ డై నవానితేజంబుచే, దీప్తంబు లయ్యెను దిక్కులెల్ల
నప్పుడు బ్రహ్మాదు లరుదెంచి బ్రహ్మర్షి, దేవతాన్వితు లై దివమునుండి
జాతకర్మోత్సవసందర్భమునఁ దార, నడిగి రీతఁడు వేనికొడు కటంచు
గీ. సిగ్గుచే నామె తలవంచి చెప్ప కున్న, మరల నడిగిరి వార లమ్మాడ్కి నంతఁ
దార వచియించె సోమునితనయుఁ డనుచు, నెట్టకేలకు నాలింప నెల్లవారు. 279
గీ. అపుడు బ్రహ్మాదు లెల్లరు నాయపత్య, మునకుఁ గరుణించి గ్రహసామ్యమును బుధాహ్వ
యమును సోమున కాబిడ్డ నప్పగించి, చనిరి సంతోషమున నిజసదనములకు. 280

—: పురూరవశ్చరిత్రకథనము :—

సీ. అంతట నాబాలుఁ డమృతాంశునిసకాశ, మందుఁ జెందుచు వృద్ధి ననుదినంబు
వారణశాస్త్రప్రవర్తకత్వము నొంది, యస్త్రశస్త్రపరీక్ష నారితేఱి
నిఖిలవిద్యలు నేర్చి నిజతేజమునఁ బ్రపం, చముల నాకర్షించుశక్తి వడసి
యనుపమదీప్తితో నలరారు చుండంగ, నది గాంచి సోముఁ డాహ్లాద మొదవ
గీ. నతని కొసఁగెను భూమండలాధిపత్య, మమ్మహాత్ముఁడు రాజ్యభారమ్ము దాల్చి
యేలుచును భూమి నిల యనునింతియందుఁ, బడసెను బురూరవుం డనుకొడుకు నొకని.
గీ. అతఁ డిలాపుత్రుఁ డగుటను నైలుఁ డనెడి, విశ్రుతిని జెంది వినుతింప విశ్వ మెల్ల
నశ్వమేధశతంబును నాచరించి, దివ్యతపమున నజుని సంతృప్తిపఱచి. 282
క. చెందెను లోకైశ్వర్యముఁ, జెందెఁ బురందరునియర్ధసింహాసనమున్
జెందె జగన్మోహన మగు, సౌందర్యముఁ జెందె నతఁడు సర్వాధికతన్. 283
గీ. సర్వలోకహితైషి యై యుర్వి యెల్ల, నేలెను బురూరవఃక్ష్మాధీశ్వరుండు
చంద్రికాసాంద్రదీధితిచ్ఛటలతోడఁ, దేజరిల్లుచుఁ దనకీర్తి దెసల నిండ. 284

సీ. తనువులు ధరియించి ధర్మార్థకామంబు, లరుదేర నొక్కనాఁ డతనికడకు
నామహీశ్వరుఁ డర్థకామంబులకు ధర్మ, మునకంటెఁ దగ్గుగాఁ బూజ సేసె
నందుల కధిపుపై నర్థకామంబులు, కామతిల్లెను గోప మతిశయముగ
మొదట నర్థము శాపము నొసంగె లోభంబు, వలన నాశము సంభవిలెడునట్లు
గీ. కామ మిచ్చెను శాపంబు భూమిపతికి, గంధమాదనశైలసంగతకుమార
గహనమున నూర్వశీవియోగప్రభూత, మైనయున్మాదమునఁ దిర్గునట్లు పిదప. 285
సీ. అదియెల్ల విని ధర్మ మతనిపైని ననుగ్ర, హం బేర్పడఁగ నుత్తముఁడు రాజ
జీవించెదవుగాక చిరకాలమును నీవు, ద్విజరాజకులము వర్ధిల్లుఁ గాక
తావకహృదయంబు ధర్మమార్గమునుండి, యొక్కనేనియుఁ దప్పకుండుఁ గాక
యూర్వశీవిరహజాతోన్మాద మఱువది, యేండ్లు మాత్రము యుండి యేగుఁ గాక.
గీ. యవల నూర్వశియందు నీ కన్వయాభి, వృద్ధికరులై సుతు లుదయింత్రు గాక
యనుచు దీవించి యర్థకామాన్వితముగఁ, జనియె నంతఁ బురూరవఃక్ష్మావరుండు. 286
వ. బ్రహ్మప్రసాదావాప్తసకలశక్తియుక్తుం డగుటం జేసి మహేంద్రాహ్వానంబున ననుదినం
బును దేవలోకంబున కేఁగుచు వచ్చుచు నుండె. అంత నొక్కనాఁడు మహేంద్రసమే
తుండై సభోమార్గంబున నేఁగుచు. 287
గీ. ఎవఁడు మున్నింద్రు గోవిందు నెదిరి నిలిచి, గెలిచె నాయోధనమున నాకేశదైత్యుఁ
డూర్వశీచిత్రరేఖల నుదిలకొనఁగఁ, జెఱలుగొనిపోవునెడఁ గాంచి క్షితివిభుండు. 288
గీ. క్రోధతామ్రాక్షుఁడై వానిఁ గ్రూరశరప, రంపరకు గుఱి సేసిన రాక్షసుండు
కనలి గదఁ గొని వైచిన క్ష్మాతలేంద్రుఁ, డసురపతిమీఁద వాయవ్య మస్త్ర మేసె.
ఆ. అధిపునస్త్రహతికి నాఁగఁజాలక కేశి, మానినుల నొసంగి మైత్రి సేసె
నంత నూర్వశిని బుధాత్మజన్ముఁడు కొని, వచ్చి యిచ్చెఁ ద్రిదశవల్లభునకు. 290
సీ. శతమన్యుఁ డామహీపతి యొనర్చినకార్య, మునకు నత్యంతసమ్మోద మొంది
యాతనిసంప్రీతికై యొక్కరూపకం, బాడింప భరతున కానతిచ్చె
భరతుఁ డింద్రునియాజ్ఞ వడసి లక్ష్మీస్వయం, వరము ప్రదర్శింపవలయు ననుచు
నాదేశ మొసరింప నచ్చరలకు వార, లర్హవేషములతో నరుగుదెంచి
గీ. లాస్య మొనరింపఁదొడఁగిరి లక్ష్మివేష, మును ధరించినయూర్వశి తనమనంబు
తపులుకొనుటయు నప్పురూరవునిమీఁద, నాడఁ దొడఁగె లయాభినయంబు లెడల. 291
వ. అంతట భరతుం డది గ్రహించి క్రోధాయత్తమానసుం డై షష్టివర్షంబులు లత యై
యుండునట్లు లూర్వశికిని బిశాచం బగునట్లు పురూరవునకును శాపం బొసంగె. 292
గీ. అంత వా రిద్దరును శాప మంత మొందు, నంతవఱకును గ్లేశంబు లనుభవించి
యవలఁ బడసి స్వరూపంబు లాత్మతృప్తి, దీఱఁ గామసుఖంబులఁ దేలియాడి. 293
వ. ఆయువు దృఢాయువు వశ్యాయువు ధనాయువు వృత్తిమంతుఁడు వసువు దివి[illegible]

సుబాహువు ననునెనిమిదిమందిసుపుత్రులం బడసిరి. ఆయువునకు నహుషుఁడు వృద్ధశర్మ రజి దంభుఁడు విపాప్మ యనునేగురు మహారథు లుదయించిరి. రజికి నూర్వురు కుమారులు గలిగి రాజేయు లనువిశ్రుతిం బడసిరి. రజి తపంబు గావించి నారాయణుని వలన దేవాసురమనుష్యులను జయించునట్లు వరముం బడసె. 294

ఆ. అంతఁ గొంతకాల మరుగంగఁ బ్రహ్లాదు, నకును వృత్రశత్రునకును ఘోర యుద్ధ మయ్యె దైత్య లోకపక్షను సుర, లోకపక్ష నుండి యుదుటు చూప.

గీ. అట్లు త్రిశతాబ్దములు యుద్ధ మగుచు నందు,నొక్కరికిఁ గూడ నోనగూడ కునికి జయము బ్రహ్మకడ కేఁగి సురలును రాక్షసులును, నడిగి రెవ్వరిదో జయంబు నుడువు మనుచు.

— రజి మ హీ ప తి వృ త్తాం త క థ న ము —

ఆ. అంత స్రష్ట యిట్టు లనియెను రజి యెందు, నుండు నందు విజయ మొదవు ననుచు నమరు లమరవైరు లరుదెంచి రయమున, రజిని గోరి రాత్మరక్షకునిఁ గ. 297

సీ. అంతట రజివసుధాధినాథుఁడు ధర్మ, పక్షరక్షణస క్తభావుఁ డగుట
నమరాధిపతికి సహాయభూతుం డయి, యోడించి దైత్యుల యుద్ధమందు
స్వర్గసామ్రాజ్యంబు స్థాపించి సుర లెల్ల, సన్నుతింపఁగ వజ్రిసఖ్య మొంది
కావింపఁ దగినసత్కార్యముల్ గావించి, తపము సేయఁగ నేఁగె విపినమునకు

గీ. నంత రజిపుత్రు లింద్రునియజ్ఞభాగ, రాజ్యములను హరించి పరాక్రమమున నప్రతిమశక్తు లై యుండ హరిహయుండు,దైన్య మొంది బృహస్పతి దరికిఁ జేరి. 298

క. ఒనరించి నమస్కారము, తనదురవస్థను వచించి ధైర్యము లేమిన్ వనరుటయు సురాచార్యుఁడు, కనుఁగొని కారుణ్య మొదవఁగను శతమన్యున్. 299

సీ. అమరేంద్ర చింతింపకుము నీకు క్షేమంబు, గలిగించుపని నేను సలుపువాఁడ
నని ధైర్య మొదవంగ నాడి పౌష్టికకర్మ, విధియును గ్రహశాంతివిధియుఁ జేసి
కలిగించి వజ్రికి బలపరాక్రమములు, తత్క్రియాకాండవిధానమునను
బడసి తా జైనరూపమును రాజేయుల, దరి కేఁగి శ్రుతిబాహ్యధర్మములను

గీ. వారి కుపదేశ మొనరింప వారు ధర్మ, విచ్యుతిని జెంది స్వైరప్రవృత్తి నుండ నదియె తఱి యనియెటఁగి వృత్రాసురారి, కులిశధారకు వారిని బలి యొనర్చె. 300

గీ. ధర్మవిచ్యుతు లగువారు దైవహతులు, గావుటనుజేసి వారికిఁ గలిగినట్టి శక్తి యంతయు క్షీణింప సంహరింపఁ, గలిగె రజిపుత్రశతమును గులిశపాణి. 301

వ. నహుషునకు యతి యయాతి సంయాతి యుద్భవుఁడు పరుఁడు వియతి విద్యసాతి యనునేడుగురు వంశవర్ధనులు పుట్టిరి. యతి బాల్యంబునంద వైఖానసయోగి యయ్యె. యయాతి ధర్మనిష్ఠాగరిష్ఠుఁ డై భూమండలాధిపత్యంబు వడసె. అతనికి వృషపర్వుని దుహిత యగుశర్మిష్ఠయును భార్గవునియాత్మజ యగు దేవయానియును భార్య లై రి. యయాతి దేవయానియందు యదువు తుర్వసువు ననునిర్వురుపుత్రులను శర్మిష్ఠ

యందు ద్రుహ్యుండను నణువు పురుపు ననుమువ్వురు పుత్రులను బడసె. వారలలో యదువును దురువును వంశవర్ధను లైరి. యదువునకు యాదవులు జన్మించిరి. అందు భూభారావతరణార్థంబును పాండవహితార్థంబును బలరామకృష్ణు లుదయించిరి. మఱియును యదువునకు సహస్రజిత్తు క్రోష్టువు నీలుండు నంజకుండు రఘువు నను నేగురు పుత్రు లుదయించిరి. సహస్రజిత్తునకు శతజిత్తనుకుమారుండు జన్మించె. శతజిత్తునకు హైహయుండు హయుండు నుత్తాలహయుండు ననుమువ్వురుతనూజు లుదయించిరి. హైహయునకు ధర్మనేత్రుండును ధర్మనేత్రునకుఁ గుంభియును గుంభికి సంహాతుండును సంహాతునకు మహిష్మంతుండును మహిష్మంతునకు భద్రసేనుండును జన్మించిరి. భద్రసేనుండు కాశీపురాధిపతి యయ్యె. భద్రసేనునకు దుర్దముండును దుర్దమునకుఁ గనకుండును జన్మించిరి. కనకునకుఁ గృతాగ్ని కృతవీర్యుండు కృతధర్ముండు కృతౌజుండు ననునలువురు పుత్రు లుదయించిరి.

—: కార్తవీర్యార్జునచరిత్రకథనము :—

కృతవీర్యునకుఁ గార్తవీర్యార్జునుండు జన్మించె. కార్తవీర్యార్జునుండు వర్షాయుతంబు దుష్కరతపంబు గావించి భగవానుం డగుదత్తాత్రేయునివలన సహస్రబాహువులు గలుగునట్లును సర్వధాత్రీపతులను జయించునట్లును ధర్మాగతం బగుమహాబలంబు చేకూరునట్లును సంగ్రామంబున నధికునిచే వధింపంబడునట్లును నాలుగువరంబులం బడసి సముద్భూతబాహుసహస్రుండై సప్తద్వీపవతి యగు వసుంధర నెల్ల నేకకార్ముకంబుచే జయించి యేకచ్ఛత్రాధిపత్యముం బడసి భూరిదక్షిణంబు లగుసకలయజ్ఞంబులం గావించి కాంచనయూపంబులం బాదుకొల్పె. 302

గీ. అతనిమాహాత్మ్యమునుజూచి యమరముని, గాన మొనరింపఁ దొడఁగె భూకాంతులందుఁ
గ్రతుతపశ్శ్రుతదానపరాక్రమములఁ, గార్తవీర్యునిఁ బోలఁ డొక్కండు ననుచు. 303

గీ. సప్తసాగరపరివృతక్ష్మాతలంబు, నాతఁ డెనుబదియైదువేల్ హాయనంబు
లనుపమపరాక్రమోపేతుఁ డగుచు నేలె, నతనిశక్తి వచింపరా దజున కైన. 304

సీ. క్షేత్రపాలుం డయి క్షేత్రంబులను గాచెఁ, బశుపాలకుం డయి పశుల నోమె
వారివాహం బయి వర్షంబు గురియించెఁ, దపనుఁ డై తోయంబు నపహరించె
ధర్మోత్తరుం డయి ధర్మంబు బోధించె, నీతిమంతుం డయి నీతి గఱపె
దండనీతిజ్ఞుఁ డై దండనం బొనరించె, ననఘుఁ డై కలుషంబు నణఁచివైచె
గీ. నర్మదానది బంధించె నళినముఖుల, తోడఁ గ్రీడించుచును నిజదోర్బలమునఁ
ద్రాసమును జెందఁ బాతాళవాసు లెల్ల, నంబుధులను గలంచె నయ్యర్జునుండు. 305

గీ. కార్తవీర్యార్జునుండు ప్రకాశమానుఁ, డగుచు మాహిష్మతీపురమందు వెలసె
నిజసహస్రకరంబుల నింగియందు, రవి సహస్రాంశువులతోడఁ గ్రాలునట్లు. 306

సీ. గర్వాంధకారంబు కన్నుల కెగఁదట్ట, విగళితాంకుశ మైనద్వీపముపోలె
వర్తించుచుండ రావణుఁడు దద్గర్వంబు, నణఁచివైవఁగ నెంచి యర్జునుండు

చని లంక నఖిలరాక్షసులను నోడించి, స్వరథాంగమునకు రావణునిఁ గట్టి
తనపురంబునకుఁ గైకొనివచ్చి జగములు, ప్రియ మొందఁ జెఱలోనఁ బెట్టుటయును

గీ. నది మెఱిఁగి నేను బోయి రయంబు మీఱఁ, గార్తవీర్యునితోడ సఖ్యంబు నెరపి
పౌత్రవాత్సల్యమున దైత్యపతిని నెట్లొ, విడిచిపెట్టింపఁగను వాఁడు వెడలిపోయె.

గీ. అర్జునభుజాసహస్రశరాసనప్ర, భూతశింజినినాద మద్భుతము గాఁగ
నాక్రమించెను ధాత్రీనభోఽంతరమును, నవనినాథ యుగాంతాగ్నిరవమువోలె. 308

గీ. అధిప కీర్తింపఁ గార్తవీర్యార్జునాఖ్య, నుదయమున లేచి ధననాశ మొదవ కుండు
దొరకు నష్టధనంబు తచ్చరితకథన, మున లభించు శతాధ్వరజనితఫలము. 309

ఆ. అట్టియర్జునుండు హతశాత్రవుం డొక్క-, తఱి వసిష్ఠహోమతాళవనము
దగ్ధముగ నొనర్చి తచ్ఛాపమును జెంది, క్రమందె భార్గవునిపరశ్వధమున. 310

వ. అయ్యర్జునునకుఁ బుత్రశతంబు గలిగె. వారలలో శూరసేనుఁడు శూరుఁడు ధృష్టుఁడు కృష్ణుఁడు జయధ్వజుఁడు ననునేగురు పుత్రులు కృతాస్త్రులును మహాబలశాలులును మహారథులును ధర్మాత్ములును గా నుండిరి. జయధ్వజునకుఁ దాళజంఘుం డను తనూజుం డుదయించె. తాళజంఘునకు నూర్వురు పుత్రు లుదయించి తాళజంఘు లనుపేరం బరగిరి. హైహయులవంశ్యులు వీతిహోత్రు లనియు భోజు లనియు నవంతు లనియుఁ దుండికేరు లనియుఁ దాళజంఘు లనియుఁ బంచవిధంబులుగా వర్ధిల్లి జగంబున వ్యాపించిరి. వీతిహోత్రునకు ననంతుండును ననంతునకు దుర్జయుండును నుద్భవించిరి. లోకంబు తత్పుత్రపౌత్రపరంపరావృతం బయ్యె. జగద్వ్యాప్తం బగుపురువంశంబు భవజననకారణం బయ్యె. 311

గీ. వృష్ణివంశోద్భవాలుం డై నవిష్ణు వెందు, నవతరించెనో యాక్రోష్టునన్వయంబు
విధ మెఱింగింతు నింకను విశదముగను, నాలకింపుము రాజకులావతంస. 312

వ. క్రోష్టునకు వృజినీవంతుండును వృజినీవంతునకు శ్వాహియును శ్వాహికి రుశేకువును రుశేకువునకుఁ జిత్రరథుండును జిత్రరథునకు శశబిందువును జన్మించిరి. శశబిందువు చక్రవర్తి యయ్యె. శశబిందువునకు నూర్వురు పుత్రు లుదయించిరి. వారలలోఁ బృథుశ్రవుఁడు పృథుయశుఁడు పృథుతేజుఁడు పృథూద్భవుఁడు పృథుకీర్తి పృథుమతి యనువారలు ప్రధానులు. పృథుశ్రవున కుశనుండును నుశనునకు శినేయుండును శినేయునకు రుక్మకవచుండును జన్మించిరి. 313

గీ. దశదిశాపూర్ణ మై తనయశము వెలయ, నఖిలభూమీంద్రుల జయించి యశ్వమేధ
యాగ మొనరించి యందు ధరామరులకు, రుక్మకవచుండు సకలధారుణి నొసంగె.

వ. రుక్మకవచునకు రుక్మేషువు పృథురుక్ముఁడు జ్యామఘుఁడు పరిఘుఁడు హారి యను నేవురు పుత్రు లుదయించిరి. పరిఘుఁడును హారియును విదేహాదేశంబునం బ్రతిష్ఠాపితు లైరి. రుక్మేషువు పృథురుక్మసమేతుం డై భూమండలమున కెల్ల నేలిక యయ్యె.

—. జ్యామఘమహీపతివృత్తాంతకథనము :—

జ్యామఘుండు రాజ్యలోభంబునం బడక ప్రశాంతుండై నర్మదాతటంబున ఋక్షవంతం బనుపర్వతంబునందు భార్య యగుశైబ్యతోడం గూడి వన్యాహారంబు గైకొనుచు సుఖంబున నుండె. 315

సీ. అట్లుండ నొక్కబ్రాహ్మణుఁ డొక్కదినమున, నతనియంతికమున కరుగుదెంచి
జనవర దుర్నృపసంఘంబు మెండయ్యె, వారిని దండింపవలయు నీవ
యని ప్రబోధించుటయును జ్యామఘుండు జ, యించి దుర్నృపతుల నెల్ల నాజి
వచ్చు చుండఁగ నొక్కవసుమతీంద్రుఁడు తన, కన్య నాతనికిఁ గానుక గ నొసంగె
గీ. నతఁడు గైకొని యాకన్య నరుగుదెంచి, తనసతి కొసంగి యీకన్య తన్వి నీకుఁ
గోడ లనుటయు నాయమ కొడుకు లేరు, నాకు నీకన్నఁ గోడ లనంగఁ దగునె. 316

క. అనుటయు జ్యామఘుఁ డిట్లని, యెను సాధ్వి సుతుండు నీకు నేర్పడఁగలఁ డా
తని కీమె భార్య గాఁగల, దనుమానము లేదు చూడు మని పలుకుటయున్. 317

సీ. అది యెల్ల నాలించి యాకన్యకామణి, యొనరించె దీక్షతో నుగ్రతపము
తత్తపోబలముచేతను శైబ్య కుదయించె, నర్భకుం డొకఁడు విదర్భుఁ డనఁగ
నతని కాకన్యక సతి యయ్యె నామెకుఁ, గ్రథకైశికు లనుపుత్రకులు మొదటఁ
బ్రభవ మొందిరి లోమపాదుఁడు మున్నగు, పుత్రులు మూర్వురు పొడమి రవలఁ
గీ. దనయుఁడుగఁ బుట్టె లోమపాదునకు బభ్రు, వతనికి జనించె హేతి నా నాత్మజుండు
గలిగెఁ జిది యనుతనయుఁడు కైశికునకుఁ, జిదికిఁ జైద్యులు నాఁగను నుదయమైరి.

వ. క్రథునకుఁ గుంతియును గుంతికి ధృష్టుఁడును ధృష్టునకుఁ బృష్టుఁడును బృష్టునకు నిర్వృతియును నిర్వృతికి దాశార్హుండును దాశార్హునకు వ్యోముండును వ్యోమునకు జీమూతుండును జీమూతునకు వికలుండును వికలునకు భీమరథుండును భీమరథునకు నవరథుండును నవరథునకు దృఢరథుండును దృఢరథునకు శకునియును శకునికిఁ గరంభుండును గరంభునకు దేవరాతుండును దేవరాతునకు దేవక్షత్రుండును దేవక్షత్రునకు మధువును మధువునకుఁ గురువశుండును గురువశునకుఁ బురుషుండును జన్మించిరి. పురుషునకు వైదర్భియందు జంతువును భద్రవతియందుఁ బురుద్వసువును జనియించిరి. జంతువునకు వేత్రకియందు సాత్వతుం డుదయించె. సత్త్వసంపన్నుం డగుసాత్వతునకుఁ గౌశల్యయందు భజినుఁడు భజమానుఁడు దేవావృధుఁడు నంధకుఁడు మహాభోజుఁడు వృష్ణి యనుతనూజు లుదయించిరి. భజమానునకు సృంజయియందు భాజుఁడును భాజకులును బుట్టిరి. భాజుండు తనయిరువురుభార్యలయందు వినయుఁడు కరుణుఁడు వృష్ణి పరపురంజయుఁడు ననుకుమారులం గనియె. వారల వంశంబు జగద్వ్యాప్తం బయ్యె.

—. దేవావృధవృత్తాంతకథనము :—

దేవావృధుం డపుత్రుం డగుటంజేసి పుత్రకాంక్షచే బహుకాలంబు పర్ణభక్షి యై నిమ్నగాసలిలంబు స్పృశించుచు ఘోరతపంబు గావింపం దొడంగె. 319

సీ. అంతట నిమ్నగ సంతతంబును దన్ను, స్పృశియించుచుఁ దపంబు చేయుచుంటఁ
గారుణ్య మొదవఁ గాంతారూపమును దాల్చి, వచ్చి తా నామహీవరునికడకు
రాజ నీవాంఛితార్థము దీర్ప వచ్చితి, నను గ్రహించిన నీకుఁ దనయుఁ డొదవు
ననుటయు దేవావృధావనీంద్రుం డామె, నాత్మపత్నిఁగఁ గొని యామెయందు

గీ. బభ్రు వనియెడికొమరునిఁ బడసె నాతఁ, డనుపమగుణోత్తరుం డయి మనుజులందు
శ్రేష్ఠుఁ డనుప్రశుతిని గడించెను సుపర్వ, తుల్యుఁ డనుకీర్తి దేవావృధుండు వడసె.

వ. దేవావృధబభ్రువులవలన డెబ్బదివేలనూటయిరువదిమందిపురుషు లమృతత్వముం జెందిరి. భోజుఁడు శరకాంతునిదుహితయందుఁ గుకురుఁడు భజమానుఁడు సమీకుఁడు బలబర్హిషుఁడు నననలువురుతనూజులం బడసె. కుకురునకు ధృష్ణువును ధృష్ణువునకు ధృతియును ధృతికిఁ గపోతరోముఁడును గపోతరోమునకు నైమిత్తియును నైమిత్తికి సుసుతుండును సుసుతునకు నరియును జనియించిరి. నరికిఁ జందనోదకదుందుభి యనునామాంతరంబు గలిగె. నరికి నభిజిత్తు జనించె. అభిజిత్తు పుత్రకాంక్షచే నశ్వమేధంబు గావించి పునర్వసు వనుపుత్రునిం బడసె. పునర్వసువునకు నాహుకుం డనుసుతుండును నాహుకి యనుసుతయునుం గలిగిరి. పునర్వసువు తనపుత్రి యగు నాహుకి నవంతిరాజునకు సతి గా నొసంగె. ఆహుకున కొక్కదుహిత యుద్భవించి దేవకోగ్రసేను లనునిరువురుపుత్రులం బడసె. దేవకునకు దేవవంతుఁడు నుపదేవుఁడు సుదేవుఁడు దేవరక్షితుఁడు నననలువురుతనయులును దేవకి శ్రుతదేవ యశోద శ్రుతిశ్రవ శ్రీదేవ యుపదేవ సురూప యనునేడ్వురు తనూజలును నుద్భవించిరి. ఉగ్రసేనునకుఁ గంసుఁడు న్యగ్రోధుఁడు సునాముఁడు కంకుఁడు శంకువు సుభువు రాష్ట్రపాలుఁడు బద్ధముష్టి సుముష్టి యనుకొడుకులు తొమ్మండ్రుగురును గంస కంసవతి సురభి రాష్ట్రపాలి కంక యనుకూఁతు లేగురును జనియించిరి. భజమానునకు విదూరథుం డుదయించె. విదూరథునకు రాజాధిదేవుండు జనియించె. రాజాధిదేవునకు శోణాశ్వుఁడు శ్వేతవాహనుఁడు నమునిరువురుకొడుకులు పుట్టిరి. శోణాశ్వునకు శమి గద చర్మ్ముఁడు నిమూర్తుఁడు చక్రజిత్తు శుచి యనునేవురుతనూజు లుద్భవించిరి. శమికిఁ బ్రతిక్షత్త్రుండును బ్రతిక్షత్త్రునకు భోజుండును భోజునకు హృదికుండును హృదికునకుఁ గృతవర్మ శతధన్వుఁడు దేవార్హుఁడు సుభానువు భీషణుఁడు మహాబలుఁడు నజాతుఁడు విజాతుఁడు కారకుఁడు కరంభకుఁడు ననుపుత్రులు పదిమందియునుం గలిగిరి. దేవార్హునకుఁ గంబలబర్హిషుఁ డుదయించె. కంబలబర్హిషునకు నసమౌజుఁడు సమౌజుఁడు ననునిరువురుపుత్రు లుదయించిరి. సమౌజునకు సుదృశుఁడు సుధాంశుఁడు కృష్ణుఁడు

ననుముగ్గురుపుత్రు లుదయించిరి. మఱియును క్రోష్టువు గాంధారి మాద్రి యనునిరు
వురువనితలను బెండ్లియాడె. గాంధారికి సుమిత్రుం డనుపుత్రుండును మాద్రికి యుధా
జితుండు దేవమీఢుషుండు ననమిత్రుండు శిని యనుతనయులును గలిగిరి. అనమిత్రు
నకు నిఘ్నుండను నిఘ్నునకు సత్రాజిత్తును బ్రసేనుండును శక్తిసేనుండును నుద్భ
వించిరి. 321

— స్యమంతకవృత్తాంతకథనము —

సీ. అధిప స్యమంతకం బనునొక్కదివ్యర, త్నమును బ్రసేనుండు దాల్చి యొకను
యాదవసభకు రా నది చూచి కృష్ణుండు, దానిఁ దాల్పంగ వేడ్క తనకుఁ గలుగ
నమ్మహీంద్రునిఁ గోరె నది యిచ్చుటకు నిచ్ఛ, లేమిఁ బ్రసేనుండు లేచిపోయె
నంతట నామణి నాహరింపంగ శక్తుఁ, డయ్యుఁ గృష్ణుండు తదాశ విడిచె
ఆ. నవలఁ గొంతగాల మరుగంగ నొకనాఁడు, మృగయమీఁదఁ గోర్కి మిగులుచుండఁ
గాన కరిగి యాప్రసేనుఁ డొక్కబిలంబుఁ, జొచ్చె సత్త్వ మున్నచోట్ల తెలిసి. 322
ఆ. అట్లు బిలముఁ జొచ్చి యం దొక్కఋక్షంబుఁ, గాంచి దానిఁ జంపఁగాఁ గడంగ
రేఁగి భీకరముగ ఋక్షంబు గర్జించి, పైని దుమికి పోరి వానిఁ జంపె. 323
గీ. అట్లు వధియించి భల్లూక మతని నతని, యురమునందు వెలుగుచు నుండుదివ్య
రత్నమును గొని తనసుతారత్నమునకుఁ, జేసి భూషణముగ సంతసించు చుండె.
ఆ. అంతఁ గొన్ని దినము లరుగుటయుఁ బ్రసేనుఁ, డడవినుండి రామి నతనిఁ జంపి
యపహరించెఁ గృష్ణుఁ డతనిరత్నము నని, జనులు చెప్పుకొనఁగసాగి రిలను. 325
క. ఆయపవాదము తనకుఁ, బాయునుపాయంబు గానఁబడనికతమునఁ
జేయునది లేక శోషిలఁ, గాయము కృష్ణుండు కొంతకాలము గడపెన్. 326
సీ. అట్లు కాలము కొంత యరుగంగఁ గృష్ణుండు, దైవికంబుగ నొక్కతరుణమందు
వేటాడఁగఁ బ్రసేనవిభుఁడు పోయినవనం, బున కేఁగి యొకచోటఁ బొంచి యుండ
నపు డొక్కగుహామధ్యమందు సత్త్వధ్వని, యగుటయు విని కృష్ణుఁ డందుఁ జొచ్చి
కనుఁగొని యొక్కఋక్షమును దత్క్షణంబుఁ, బట్టి యొత్తుటయు నాభల్లుకంబు
గీ. తనపురాకృతఘనసుకృతంబువలన, విష్ణుతేజంబు చూచి తద్విగ్రహమున
భక్తి గడలుకొనంగఁ దత్పాదములకు, నెఱఁగి వినయంబుతోడఁ దా నిట్లు లనియె.
సీ. వైకుంఠ నేఁజాంబవంతుం డనెడిఋక్ష, రాజంబ నీదుస్పర్శంబువలన
ధన్యుండ నైతి మద్భాగ్యంబు ఫలియించె, నీతుచ్ఛతనువుపై నిచ్ఛ తొలఁగెఁ
ద్వచ్చక్రధారచేతను బ్రక్క లొసరించి, యీమేను నీధాము మిమ్ము నాకు
నేను బ్రసేనభూజానిని జంపి కై, కొనినరత్నమును నాకొమరితయును
గీ. నర్పితము లయ్యె నీకు నాయందుఁ గరుణ, యుంచి చేకొమ్మ టంచుఁ బ్రార్థించుటయును
జక్రమున ఋక్షమును ద్రుంచి జాంబవతిని, మణినిఁ గైకొని కృష్ణుఁడు మరలి వచ్చి.

గీ. జనసభామధ్యమునఁ దాను జరిగినట్టి, గాథ యంతయు వినిచి సక్రమము గాఁగ
రత్న మిచ్చి సత్రాజిద్ధరావరునకుఁ, బొందె నపవాదనిర్ముక్తి భూవరేణ్య. 329

క. ఈకథ వినినను జదివిన, నేకాలంబునను నరుల కేర్పడకుండన్
లోకంబున నపవాదము, వైకుంఠమునందు నిత్యవాసము గలుగున్. 330

వ. సత్రాజిత్తునకు నేకోత్తరశతసంఖ్యాకు లగుపుత్రులును సత్య యనుపుత్రికయును నుద్భవించిరి. అందు భంగకారుండు పుత్రులలో జ్యేష్ఠుండుగను సత్య యందఱకును జ్యేష్ఠురాలుగను నుండె. సత్యకు మహాబలపరాక్రమశాలు లగుతనూజు లుదయించిరి. శినికి యుయుధానుండును యుయుధానునకు యుగంధరుండును జనియించిరి. యుగంధరునకు నూర్వురు పుత్రు లుదయించిరి. అనమిత్త్రునకు యుధాజితుఁడు ఋషభుఁడు జయంతుఁడు ననుమువ్వురు కొడుకు లుదయించిరి. ఋషభునకుఁ గాశీరాజతనూజ భార్య యయ్యె. జయంతుఁడు జయంతిని బత్నిగాఁ బడసి యామెయం దక్రూరుఁ డనుపుత్రునిం గనియె. అక్రూరుఁడు రత్నకన్య యగుశైబ్యయం దుపలంభుఁడు సదాలంభుఁడు నుత్కలుఁడు నార్యశైశవుఁడు సధీరుఁడు సదాపక్షుఁడు శత్రుఘ్నుఁడు వారిమేజయుఁడు ధర్మవృష్టి ధర్ముఁడు సృష్టమాళి యనునేకాదశపుత్రరత్నములను శూరసేనయందు దేవవంతుఁడు నుపదేవుఁడు ననునిరువురు నందనులను నశ్వినియందుఁ బృథువు విపృథువు నశ్వత్థామ సుబాహువు సుపార్శ్వకుఁడు గవేషణుఁడు రిష్టనేమి సువర్చుఁడు సుధర్ముఁడు మృదువు నభూమి బహుభూమి స్థవిష్ఠుఁడు ననువితుఁడు ననుచతుర్దశతనూజులనుం బడసె. ఐక్ష్వాకికి శూరమీఢుషుఁడు గలిగె. శూరమీఢుషుండు భోజయందు వసుదేవుఁడు దేవభాగుఁడు దేవశ్రవుఁడు ననాధృష్టి కుని నంద సకృద్యశుఁడు శ్యాముఁడు సమీఢుఁడు శంసస్యుఁడు ననుదశపుత్రులను శ్రుతకీర్తి పృథ శ్రుతదేవి శ్రుతశ్రవ రాజాధిదేవి యనుపంచవీరమాతలనుం బడసె. వసుదేవుం డానకదుందుభి యనుపేరం బరగె. శ్రుతదేవికి వృద్ధునివలనఁ గారూషుండును శ్రుతకీర్తికిఁ గైకేయుని వలన సైంధవకుండును శ్రుతశ్రవకుఁ జైద్యునివలన సునీధుండును రాజాధిదేవికి జయత్సేనునివలన విందానువిందులును నుదయించిరి. శూరమీఢుషుండు మైత్రీబద్ధుండై కుంతిభోజునకుఁ దనకన్య యగుపృథను బుత్రికగా నొసంగె. దానంజేసి వసుదేవస్వస యగుపృథ కుంతి యనుపేరం బరగె. కుంతిభోజుండు కుంతిని బాండుభూపాలునకుఁ బత్నిగా నొసంగె. కుంతీదేవి పాండుభూపాలునియాజ్ఞచే ధర్మునివలన యుధిష్ఠిరునిఁ బవమానునివలన భీముని నింద్రునివలనఁ ద్రిపురుషజాతుం డగునర్జునునిం బడసె. నరనారాయణులు భూభారావతారణార్థంబు స్వప్రతికృతులను గుశస్థలియం దుంచి యర్జునవాసుదేవనామంబులతోఁ గుంతీదేవకీదేవులకు జన్మించిరి. మాద్రవతి యను పాండుద్వితీయపత్ని యాశ్వినులవలన నకులసహదేవులం గనియె. వసుదేవునకు రోహిణియందు బలరాముఁడు సారణుఁడు దుర్ధరుఁడు దమనుఁడు ననుసుతులును దేవకి

యందు మొదటఁ బ్రజాపతియును బిదపఁ గృష్ణుఁడును క్షేమకుండును సుభద్రయును నుపదేవియందు విజయుండును రోచమానుండును వర్ధమానుండును దేవలుండును వృకదేవియం దగావహుండును మందకుండును శ్రద్ధాదేవియందు గవేషణుండును వైశ్యయందుఁ గౌశికుండును శ్రుతంధరయందుఁ గపిలుండును జనియించెను. 331

—: కృష్ణవృత్తాంతకథనము :—

క. దేవకియందుం గృష్ణుఁడు, శ్రీవత్సముతోడ నాల్గుచేతులతోడన్
దేవాకృతితో నాపై, ప్రాభవము నొందుటయుఁ జూచి భయవిహ్వలుఁడై. 332

గీ. దేవదేవ భవద్దివ్యతేజ మేను, గాంచఁగ సమర్థుఁడను గాను గరుణతోడ
సౌమ్యరూపంబు దాల్చి దుర్జనుల నెల్ల, సంహరింపుము భూభారశాంతి గలుగ. 333

సీ. అని వేఁడికొనుటయు నచ్యుతుండు నరేంద్ర, భయము చెందకుము భూభార ముడుప
నవతరించితిని నారాయణుండను నేను, నాచేతఁ గంసుండు నాశ మొందుఁ
సవ్యసాచికి నేను సారథ్య మొనరించి, పాండవకౌరవభండనమునఁ
ధర యెల్ల క్షత్త్రియవిరహితంబు గఁ జేసి, చివరకు దివికి యాదవులఁ జేర్తు

గీ. నందగోపున కీయుము నను యశోద, పాలనముచేయు సద్దాన మేలు గలుగు
నని ప్రబోధించి యాతనిమంద విడిచి, ప్రాక్తనాకారమును గోపబాలుఁ డయ్యె. 334

సీ. అని చెప్పుటయును ని ట్లనియె భీష్ముఁడు దేవ, భగవంతు నోమెడిభాగ్య మన్న
సాధారణము గాదు సామాన్యులకు హరి, తోడ సంబంధంబు దొరకు నొక్కొ
యెవ్వఁడు వసుదేవుఁ డెవ తె దేవకి నందుఁ, డెవఁడు యశోద నా నెవతె చెప్పుమ
యనుడు బులస్త్యుఁ డి ట్లను వసుదేవుండు, కంజజాంశం బై నకశ్యపుండె

ఆ. యవనియంశ మైనయదితియె దేవకి, మేదినియె సుమీ యశోద నందుఁ
డనఁగ ద్రోణుఁడె సుమి యదితికి మును వర, మిచ్చుటను జనించెఁ గృష్ణుఁ డిలను.

ఆ. ధర్మనాశమును నధర్మోదయంబును, గలిగినట్టిముఖ్యకారణమున
వృష్ణికులమునందు విష్ణువు జనియించె, నుర్విభార మెల్ల నుద్ధరింప. 336

క. ఈకృష్ణజన్మచరితము, నాకర్ణించిన నపుత్రు లగువారలకున్
జేకూరుఁ బుత్రసంతతి, కైకొనఁగం గలుగు ముక్తికాంతాకరమున్. 337

వ. కృష్ణునకు రుక్మిణి సత్యభామ జాంబవతి నాగ్నజితి గండూష సుమిత్త్రి శైబ్య గాంధారి లక్ష్మణ సుభీమ మాద్రి కౌశల్య విరజ మున్నగుషోడశసహస్రకాంతామణులు దేవేరులుగా నైరి. రుక్మిణికిఁ జారుదేష్ణుఁడు ప్రద్యుమ్నుఁడు సుచారువు చారుభద్రుఁడు సదశ్వుఁడు హ్రస్వుఁడు చారుగుప్తుఁడు చారుకుఁడు చారుహాసుఁడు నను పుత్త్రులును జారుమతి యనుకన్యకయును జన్మించిరి. సత్యభామకు భానుఁడు భీమరథుఁడు క్షణుఁడు రోహితుఁడు దీప్తిమంతుఁడు తామ్రబంధుఁడు జలంధముఁడు నను నేడుగురుపుత్త్రులును నొక్కకన్యకయును జన్మించిరి. జాంబవతికి సాంబుఁ డమిత

నూజుఁడు గలిగె. అతఁడు సౌరశాస్త్రకర్త యయ్యె. నాగ్నజితికి సుమిత్రుఁడు చారుమిత్రుఁడు మిత్రవిందుఁడు వరాశనుఁడు మిత్రబాహువు సునీథుఁడు ననుకుమారు లుదయించిరి. ఇట్లు కృష్ణునకుఁ దత్తద్భార్యలయం దెనుబదివేలమందిపుత్రు లుదయించిరి. ప్రద్యుమ్నునివలన వైదర్భికి ననిరుద్ధుండును సుపార్శ్వతనయ యగు కామ్యకు సాంబుండును నుదయించిరి. మూఁడుకోట్లదేవతలు యాదవులుగా నవతరించిరి. దేవాసురయుద్ధమున నిహతు లయినయసురులు మనుష్యులలోఁ బుట్టి మానవుల బాధింపం దొడంగిరి. వారల నెల్ల వధియింప వాసుదేవుండు యాదవకులంబున నవతరించి యేకోత్తరశతయాదవకులంబునకుం బ్రభుం డయ్యె. తన్నిదేశంబునం దుండి సకలయాదవులును లోకవిశ్రుతియు మోక్షంబునుం బడసిరి. 338

క. అనవుడు భీష్ముం డిట్లని, యెను దేవాసురులయుద్ధ మెపు డెప్పు డగుఁ
వనజాక్షుం డేయేమా, పున నుద్భవ మొందు చుండుఁ బుడమిని జెపుమా. 339

గీ. అనుటయుఁ బులస్త్యుఁ డిట్లనియెను నరేంద్ర, జరుగుచుండును యుద్ధముల్ జయముకొఱకు
నప్పు డప్పుడు త్రిదశుల కసురులకును, విష్ణువు తదర్థ మావిర్భవించు చుండు. 340

—: దేవాసురద్వాదశసంగ్రామనిరూపణము :—

వ. హిరణ్యకశిపునకును నమరులకును జరుగుప్రథమసంగ్రామంబున నారసింహుండుగ నవతరించి దైత్యవల్లభుని వధించు. బలికిని నమరులకును జరుగుద్వితీయసంగ్రామంబున వామనుం డై బలి నడంగం ద్రొక్కె. హిరణ్యాక్షునకును నిర్జరులకును జరుగు తృతీయసంగ్రామంబున సముద్రస్థుం డగుహిరణ్యాక్షుని వరాహరూపుం డై దంష్ట్రిచేఁ జీల్చివైచు. అమృతమథనం బనుచతుర్థసంగ్రామంబున నింద్రునకు సహాయంబుగా నుండి ప్రహ్లాదుని సంహారింపంజేయు. తారకామయం బనుపంచమసంగ్రామంబునఁ బ్రహ్లాదతనూజుం డగువిరోచనుని మహేంద్రునిచేఁ జంపించు. ఆజీవకం బనుషష్ఠసంగ్రామంబున నిర్జీవప్రాయు లైనయమరుల నుద్ధరించి యసురుల సంహరించు. త్రైపురం బనుసప్తమసంగ్రామంబునఁ ద్ర్యంబకునకు సహాయుం డై త్రిపురాసురుల వధింపంజేయు. అంధకవధం బనునష్టమసంగ్రామంబున మహాదేవునిచే నంధకాసురునిఁ జంపించు. వృత్రఘాతకం బనునవమసంగ్రామంబున మహేంద్రునిచే వృత్రాసురుని సంహారింపంజేయు. పాతం బనుదశమసంగ్రామంబున మాయాచ్ఛన్నుం డై మహేంద్రునిచే సహాయుం డగువిప్రచిత్తిని సంహారింపంజేయు. హాలాహలం బనునేకాదశసంగ్రామంబున నపరిమితంబుగా నావిర్భవించుచుండు దైత్యదానవకోటులను నిర్మూలించు. కోలాహలం బనుద్వాదశసంగ్రామంబున వృషాకారముం దాల్చి రాక్షసధ్వంసనంబు గావించు. 341

క. ఈలీలను మన్వంతర, కాలంబులయందు లోకకల్యాణార్థం
బేలంగ దగువారల, నేలుచు శాసించు శౌరి హింస్యుల నెల్లన్. 342

వ. హిరణ్యకశిపుండు డెబ్బదిరెండుకోట్లయుతంబుల రెండర్బుదంబులయెనుబదివేలసంవత్సరంబులును బలిచక్రవర్తి యిరువదియయుతంబులయొకయర్బుదంబు నెనుబదివేలసంవత్సరంబులును త్రైలోక్యరాజ్యంబు నేలిరి. 343

క. దనుజాధికారకాలము, పనివృత్తం బగుడు నంత విడిచి దనుజులన్
జనుదెంచి యజ్ఞపురుషుం, డనిమిషులకు జేసె సమధికానందమునన్. 344

—: శుక్రుండు తపంబునకరుగుట :—

సీ. అంతట నిర్జరు లధిపతిశక్తు లై, యసురుల శోధింప నాజియందు
దైతేయులు విషాదలిప్తులై శుక్రుని, సన్నిధి కేతెంచి సద్వరమున
స్వామి యజ్ఞుండు మమ్ము వదలి పెట్టి దివౌకసులను జేరుట వారు పోరు లగుచు
వివిధబాధలు వెట్టి వెడలఁగొట్టిరి మమ్ము, నిలువంగ మాకింక నెలవు లేదు

గీ. దిక్కు నీవె యటంచుఁ బ్రార్థించుటయును, నసురగురు డిట్టు లనియె సురారులార
యేను గలుగంగ భయము మీకేల కలుగు, నిజమహత్త్వంబుచే మిమ్ము నిలుపువాఁడ.

ఆ. పోవుఁగాక యజ్ఞపురుషుండు యజ్ఞసా, ధనము లనఁగ నేల ధరణియందుఁ
గలసమస్తవస్తువులును నాయొద్దనె, కలవు మీకొసంగఁగలను వాని. 346

గీ. పాదమాత్రంబె సురలకుఁ బ్రాప్త మయ్యె, యజ్ఞసాధనములలోన నసురులార
యట్టిలఘుసాధనులఁ జూచి యడల నగునె, సకలసాధనుఁ డైన దేశికుఁడు గలుగ.

ఉ. మీకు జయంబుఁ గూర్చుటకె మేదినిలోఁ గలయట్టియోషధుల్
నాకడ నుంచుకొంటి నవి నాకును మీకును గూడ భద్రముల్
జేకుఱఁజేయుఁ గాని యని చేసిన లాభము లేదు దేవతా
నీకము శౌరిసాయమున నేటికినిన్ జయ మొందు చుండుటన్. 348

గీ. కావున నమూల్యమంత్రముల్ గై కొనంగఁ, బరమశివుఁ గూర్చి ఘోరతపంబుఁ జేసి
వానిబలమున మీకు శాశ్వతజయంబు, గలుగఁజేయుదు నుండుఁ డిక్కడనె మీరు.

క. అని చెప్పి తపము చేయం, జనుటయు దానవులు త్యక్తశస్త్రు లగుచు నా
ననములయందు వివర్ణత, యొనయఁగ నచ్చోట నుండి రేకాంతముగన్. 350

సీ. అట్లు శుక్రుఁడు తపం బాచరింపఁగ నేఁగి, కైలాసమునకు శంకరునిఁ గాంచి
సాష్టాంగముగ మ్రొక్కి త్ర్యంబక సురపరా, జయమునకును దైత్యజయమునకును
ననిమిషగురు వెఱుంగనిమంత్రములు నాకుఁ, గరుణింపు మని వేఁడఁగను శివుండు
భార్గవ కణధూమపానంబు సేయుచుఁ, జేయుము వ్రతము మహోగ్రముగను

గీ. వర్షములు వేయి నిండెడివఱకు నవలఁ, బ్రాప్తమగుఁ గోరినట్టిమంత్రములు నీకు
నని వచించి యంతర్ధాన మగుడు శుక్రుఁ, డాచరింపంగఁ దొడఁగెఁ దా నట్లె వ్రతము.

—: కృష్ణుఁడు భృగుపత్ని శిరంబు ఖండించుట :—

సీ. అంత నయ్యవకాశమందు నిర్జరు లెల్లఁ, గూడి రాక్షసులను గూల్ప నెంచి
యాయుధపాణు లై యరుదెంచి పైఁబడ, దైత్యులు విగళితధైర్యు లగుచుఁ
జొచ్చిరి శరణంబు శుక్రమాతను నామె, యసురుల కెల్లను నభయ మొసఁగె
నిజయోగబలముచే నిద్ర నింద్రునిపైకిఁ, బంప నాతఁడు మోహబద్ధుఁ డయ్యె
గీ. నమరు లప్పుడు భీతు లై యరిగి హరికి, జరిగినవిశేషమును జెప్ప సత్వరంబ
శౌరి యరుదెంచి నామెనఁ జేరు మింద్ర, యనుచు హరిదేహమును జొచ్చె నమరభర్త.
గీ. అంత నది యంతయు నెఱింగి యాత్మయోగ, మహిమచే శుక్రమాత యమర్ష మొదవఁ
గాంచుచును నిప్పుకలు రాలఁ గనులనుండి, యిట్టు లనియెను వజ్రి న న్నెఱుఁగ వేమొ.
క. అగణితమాహాత్మ్యం డగు, భృగుమౌనికి నేను బత్ని నెవ్వనిలో భ్రము
చ్చుగ నీవు చొచ్చితివో యా, భగవంతుని నిన్నుఁ గూడ భస్మ మొనర్తున్. 354
క. కనుఁగొనుము మత్తపోబల, ఘనతరమహిమంబు నిపుడె కనఁబఱతు ననన్
విని యామె తమ్ముఁ జంపక, మునుపె తునిమె శౌరి చక్రమునఁ దచ్ఛిరమున్. 355

—: భృగుమహర్షి కృష్ణుని శపించుట :—

సీ. అంతట భృగుమౌని యరుదెంచి తల తెగి, క్షితిమీఁద బడియున్నసతినిఁ జూచి
యెఱిఁగి సర్వము దివ్యదృష్టిచేతను గ్రోధ, మును నాపికొన లేక మనములోన
ధర్మ మెఱింగియుఁ దరుణిని వధియించి, నట్టిదోషంబున నవనిలోన
మానవుం డై యేడుమారులు జన్మించు, నట్లు శాప మొసంగి యచ్యుతునకు
గీ. సతిశిరంబును జేకొని సత్వరంబ, నేను ధర్మస్థిరుఁడ నైతి నేని బ్రదుకుఁ
గాక నాతన్వి యనుచుఁ దత్కంధరమందు, నునుచుటయు నామె లేచె మేల్కాంచినయట్లు.
గీ. ధర్మము నశించునపు డెల్ల ధరణిలోన, విశ్వకళ్యాణమునకయి విష్ణుమూర్తి
యవతరించుచు నుండ మర్త్యాకృతులను, భృగుమహామునిశాపంబ హేతు వయ్యె.
సీ. అదిమొదలుగ వజ్రహస్తుఁడు శంకించు, చును భయంబును భృగుసుతునివలనఁ
దనపుత్రి యగుజయంతిని బిల్చి యొకనాఁడు, పుత్రి నిర్జరనాశమునకు వ్రతము
కావించుచున్నాఁడు కావ్యుఁ డుగ్రంబుగా, వ్యాకులత్వము గల్గె నాకు దాన
నతని కిచ్చితి నిన్ను నరిగి శీఘ్రమ వాని, కుపచార మొనరించి యుచితరీతి
గీ. మాభయంబును దీర్పు మేమాడ్కి నైన, నని వచించుటయును నామె జనకునాజ్ఞ
దాల్చి శిరమున శుక్రునిదరికిఁ జేరి, సేవ చేయంగఁ దొడఁగెఁ దచ్చిత్త మలర. 358
సీ. పాణిపద్మములచేఁ బదము లొత్తెడివేళ, మడుపుచే స్వేదంబు తుడుచువేళఁ
బలుకుపలుకునఁ దేనె లొలుకఁ బల్కెడివేళఁ, గడగంటిచూపులఁ గాంచువేళ
నగ్నిహోత్రాదికార్యము లాచరించెడివేళఁ, గుసుమంబులను దెచ్చి యొసఁగువేళ
ప్రతిపదము ననుకూలతతో వర్తిలెడివేళ, నవకరంబు చెలువార నడచువేళ

గీ. వేసట తొలంగఁ జైఁటచే విసరువేళ, భక్తిగౌరవములు కానఁబడునవేళ
నానెలంతకు లోఁబడి కడెందు గడచె, హాయనసహస్రమును బ్రతిష్ఠాయి యగుచు. 359

—: శివుఁడు శుక్రునకు వరంబు లిచ్చుట :—

సీ. అంతటఁ బ్రత్యక్షమై శుక్రునకు శివుఁ, డపరిమితానంద మంకురింప
ధూతాఘ యీకణధూమవ్రతము ప్రాప్తి, గావించినట్టి శుక్రుఁడును నేఁడు
కావించితివి నీవు నొకండవె సంతుష్టి, గలిగె నామదికి నీకారణమున
నీవు కోరినకోర్కె నెఱవేఱుటయె కాక, యొకనికిఁ గూడ వధ్యుఁడవు గాక
గీ. ధనము బ్రజయును విజయంబుఁ బరఁగ నుండు, మందఱకు మేలుబంతి వై యని వరంబు
లొసఁగి యపుడ యంతర్ధానమొందె నంతఁ, గావ్యుఁ డుపలబ్ధసర్వాధికారుఁ డగుచు.
క. తనకడ నుపచారంబులు, నొనరించు జయంతి నవమోహనగాత్రిన్
గనుఁగొని చిత్తములోనన్, ఘనతర ముదయింప మెల్లగను నిట్లనియెన్. 361
గీ. కలికి మృదుగాత్రి వయ్యు నిక్కరణి శ్రమము, సైచి చేసితి నా కుపచారములను
గలిగె సంతుష్టి యేమి కావలెనొ నీకుఁ, గోరుకొ మ్మిచ్చెద వరంబు కోర్కెదీర.
చ. అనవుడు భర్త వీవె యని యాత్మను నమ్మి భవత్సపర్య నే
నొనరుచు చుంటి నన్నువర మొల్లన టంచు జయంతి పల్కఁ ద
న్మనసు నెఱింగి శుక్రుఁడు స్వమందిరమందును జొచ్చి యామెతోఁ
గనఁబడకుండఁగా నొరులకన్నులకున్ దొడఁగెన్ సుఖింపఁగన్. 363
క. అప్పుడు శుక్రుఁడు వచ్చిన, చొప్పెఱిఁగి సురారు లెల్లఁ జూడఁగ రాఁగన్
దుప్పటివోలెను మాయను, గప్పికొనుట వారి కతఁడు కనఁబడఁ డాయెన్. 364

—: బృహస్పతి శుక్రాచార్యరూపంబుఁ దాల్చుట .—

ఉ. అంతట దైత్యు లెల్లరును నాశను వీడి చనంగ దేవతల్
సంతస మొందుచున్ గురునిసన్నిధి కేఁగి మహాత్మ భార్గవుం
డింతటిదాఁక రాఁడు మన మేమి యొనర్చుట మేలొ సర్వమున్
గాంతువు గాక నీవ మముఁ గాచెడిభారము నీదె నావుడున్. 365
క. గ్రహియించి గురుఁడు సర్వము, బ్రహసించుచు నమరులార భయపడకుఁడు వై
వహతులు దైత్యులు శుభ మా, వహిలునె వారలకు నెంతవారై యున్నన్.
ఆ. వేదవిహితవిధుల విడువ కుండెడిదాఁక, దగ్గిపోదు బలము దానవులకు
దాన వేదవిహితధర్మవిభ్రష్టులఁ, జేయువాఁడ యుక్తిచేత నేన. 367
క. ఆమీఁద దుర్బలత్వం, బామతిలఁగ వారె నిహతు లగుదురు మీగ
క్షేమములు గలుగు నమర, స్తోమంబున కెల్ల దాన సులభముగాఁగన్. 368
మ. అనుడున్ ధైర్యముఁ జెంది నిర్జరులు సాష్టాంగప్రణామంబు లా
తనికిం జేసి స్వకీయధామములకున్ దా మేఁగ జీవుండు శు

క్రునివేషంబును దాల్చి వేగ దనుజేంద్రుం డైన ప్రహ్లాదుఁ డుం
డినగేహంబున కేఁగి స్వాగమనమున్ దెల్పెన్ నియోజ్యాళిచేన్. 369

గీ. అంతఁ బ్రహ్లాదుఁ డేతెంచి యాదరమున, మ్రొక్కి యతనికి సాష్టాంగముగను నిలువఁ
దనతపంబును దత్ఫలంబును వచించి, సంతసము గలిగించి తత్స్వాంతమునకు. 370

క. మును శుక్రుం డుండినచో, యను పౌరోహిత్యపదమునం దుండి గురుం
డనుకూలంబుగ దానవ, జనముల కెల్లరకుఁ గడపె శతహాయనముల్. 371

—: బృహస్పతి శుక్ర సంవాదము :—

గీ. అప్పటికిఁ గామపూర్తి జయంతి కొదవఁ, దదనుమతి గొని శుక్రుఁడు దనుజవిభుని
సభకుఁ జనుదెంచి శుక్రవేషమున నున్న, ధిషణు నీక్షించి క్రోధసందీప్తుఁ డగుచు.

గీ. ఓయి సురాచార్య భవ, న్మాయామోహితులఁ జేసి నాశిష్యుల నీ
చాయ నధిష్ఠించితివి మ, దీయస్థానంబు నొడలు తొలియదె నీకున్. 373

క. నీయొనరించినపని దై, తేయులు గుర్తింప రైరి తెలిసినయెడలన్
జేయక యుందురె నీకున్, బ్రాయశ్చిత్తంబు తప్పి బ్రతికితి విచటన్. 374

క. మును నీసుతుఁ డగుకచునకు, దనుజులు గావించినట్టిదండనమును నే
మని మఱచిపోయి మరలన్, జనుదెంచితి వీవు రిపులస్థానంబునకున్. 375

క. చను మిపు డైనను శీఘ్రం, బున స్వర్గంబునకు బ్రతికి పోదువు లేకు
న్నను నాయంతేవాసులు, పనివడి పోనీరు నిన్నుఁ బ్రాణంబులతోన్. 376

క. అని కన్నులెఱ్ఱవాఱన్, గినుఁగొను చుండంగ గురుఁడు నవ్వి జగమునన్
గనుచుందుము ధనతస్కరు, లను నిచ్చట రూపచోరులను గన నయ్యెన్. 377

క. అనవుడు నుదఱు నవ్వట, యును శుక్రుఁడు విస్మయంబు నొంది దనుజనా
థునిఁ జూచి దైత్యవల్లభ, వినుమేను వచింతు నొక్కవిషయము నీకున్. 378

గీ. ఏను శుక్రుఁడ సురగురుం డితఁడు నమ్ము, దానవద్రోహమును జేయఁ దలఁచి మిమ్ము
నాశ్రయించెను నే లేనియవసరమున, వంచితుల రైతి రితనిచే వాస్తవముగ. 379

క. ఈతనిబోధము విన్నన్, దైతేయుల కెల్ల నాశనము తప్పదు నే
దైతేయగురుఁడ నగుటను, జేతఃఖేదంబు గలిగి చెప్పితి నిజమున్. 380

ఉ. కాననభూమి కేఁగి బహుకష్టములం బడి యుష్మదర్థమై
యేను వరంబులం బడసి యీశునిచేతను వచ్చినాఁడ మీ
దానవవంశమున్ నిలుప దైవము సాక్షిగ దైత్యకోటికిన్
మానము ప్రాణమున్ జెడ సమాగతుఁ డయ్యె నితండు వింటిరే. 381

క. అరిపక్షపాతి యయిన యీ, శరులను వంచితులఁ జేయఁ జనుదెంచినయీ
సురగురునిఁ గట్టి శృంఖల, ల రహిన్ ద్రోయింపు మధిప లవణాంబుధిలోన్. 382

క. అనవుడు దేవగురుం డి, ట్లనియెను దైత్యేంద్ర మామకాత్మజిత్సేనన్
జనుడెంచినంతనూర్త్రిన, దనుజగురుం డనగ నెంతయు లిఖిత్రం డై రన్. 383

క. ఎప్పుడు కర్షక నాగుల, నెప్పుడు వరములను గొనుట యేచింపుట తా
నెప్పుడు శత్రుని గోడుట, యిప్పుడు గలుగవలసిన లాభ మేమో యెఱుగన్. 384

ఉ. ఎప్పటినుండియో దనుజు లెల్లరు బూజ యొనర్చు చుండగా
నిప్పటిదాక గార్యములు నెల్ల నొనర్చుచు మంచిచెడ్డలన్
జెప్పగ దక్షవేళలను చెప్పుచు సుందరశుక్రుడుండగా
నిప్పుడు వచ్చి క్రొత్తగను నే నొకశుక్రుడ నంచు జెల్లునే. 385

క. దనుజుండో యమరుండో సిద్ధుండో, కినుగొనగను వీడు మాయకాడని చిరోనన్
దనుజేంద్ర చేయు మేలిక, నొకదినంగోరి దనవరా యన్మి యుచితజ్ఞుండై. 386

క. నోటికి వచ్చినతెఱంగున, మాటాడిన నేను గూడ మతిమంతులలో
నేటికి గిట్టిత కెక్కుదు, నేటికి మన్నింతు రసురు లెల్లరు నన్నున్. 387

చ. అనవుడు దైత్యు లెల్లరు సహాసముగన్ దల లూచి మెచ్చగా
దనుజవరేణ్యు డిట్లనియె దానవులార సమీనుడై నమి
త్రునిగొన నేల ప్రాక్తనపురోహితు డుండగ శుక్రు డెవ్వడై
నను మన కేమి పూజ్యు డనగను శుక్రుని నెట్టి రందఱున్. 388

—: శుక్రుఁడు దైత్యుల శపించుట —

క. అంతట భార్గవుఁ డాత్మకు, సంతాపము గలుగ మిగుల శాంతిపడక కా
లాంతకుఁడుం బోలె మండుచు, నంతర్గతహార్ద మెల్ల నెఱిగించుటకున్. 389

ఉ. ఓరి దురాత్ములార చెడుయోగము మీకుఁ దటస్థమయ్యె నా
గౌరవ మేమి యెంచక యకార్యముఁ జేసితి రింతకంటెనున్
దారుణకృత్య మున్నదె వినాశము చెందక యుంటె నిల్చునే
ఘోరతపఃప్రభావపరలక్ష్మి గుఱి యై దితివంశ మంతయున్. 390

చ. అని శపియించి యొక్కక్షణ మైనను నచ్చట నాఁగకుండఁగాఁ
జనియెఁ దపోవనంబునకుఁ జయ్యన నంతట దైత్యు లెల్లరున్
గొనకొని పిల్లి శాపములకున్ డెగి కూలునె యట్లు భీతి గ
ల్గునె యొకధూర్తుఁ డల్ల మసురున్ జన నిం డని యార్చుచుండఁగన్. 391

క. అరవములఁ దా నెట్లో ని, వారింపఁగఁ జేసి సామవాక్యములను బృం
దారకగురుఁ డట నెలకొని, వారల కనుకూలముగను వర్తిలుచుండన్. 392

— బృహస్పతి దైత్యుల కార్హతమతంబు నుపదేశించుట :—

సీ. కడచుటయును గొంతకాలంబు దైత్యు లె, ల్లరుఁ గూడి యొక్కనాఁ డరుగుదెంచి
భక్తితోడను గురుపాదపద్మములకు, సాష్టాంగవందనం బాచరించి

దేశికోత్తమ యుపదేశంపు మే దేని, మార్గంబు తొలఁగ సంసారబాధ
యని వేఁడుటయు గురుం డాదరంబున నిట్టు, లనియె ద్విజోత్తములార వినుఁడు
గీ. నేను బహుకాలమునునుండి నేఁటివఱకు, శిష్యులకు మోక్షమార్గంబు చెప్పవలయు
ననెడితలఁపున నుంటి నాయాశయంబు, సఫల మగుయోగ మీనాఁడు సంభవించె.
గీ. భవవిషాదంబు రూపుమాపంగఁ జాలు, నట్టి దొకమోక్షమార్గంబ యదియె వినుతు
గోప్య మగుటను నెవరికిఁ గూడ దీనిఁ, దెలుపరాదు యథార్థంబుఁ దెలిపినాఁడ. 394
క. వేదములును శాస్త్రములును, వాదంబులకొఱకె వానివలన జనించున్
భేదములును ఖేదములును, గాఁ దనఁగఁ దరంబె బుద్ధిగలవారలకున్. 395
గీ. ఐహికస్వార్థతత్పరు లైనవారు, సలుపుటకు నధ్వరములను శ్రాద్ధములను
బ్రేరణ మొనర్చి ప్రాణులఁ బీల్చి పిప్పి, చేయు చుందురు ధనము నార్జించుకొనఁగ.
గీ. నిలిపి యూపంబులను బశువులను జంపి, భువిని శోణితపంకిలంబుగను జేయు
నట్టివారికె స్వర్గంబు ప్రాప్త మైన, నరకలోకంబు లింక నెవ్వరికొ చెప్పుఁడి. 397
ఆ. సోమపాన మన్న సుర ద్రావుటయె వపా, భక్షణంబు మాంసభక్షణంబ
వీనివలన స్వర్గ మేని మోక్షం బేని, కలదె యిట్టిసవనకర్మ మేల. 398
క. హింసాకళంకితం బగు, మాంసంబునఁ గై పుఁ దెచ్చుమద్యంబున నా
శంస తొలంగఁగవలయును, సంసారవిపత్ప్రశాంతి సమకూరంగన్. 399
గీ. చేయుదు రపానమునకును శిశ్నమునకు, మట్టిచే శుద్ధి కర్మరుల్ మతులు లేక
కనుఁగొనుఁడు మీరె దేనిని గడుగ కున్నఁ, గలుగదొ విశుద్ధి దానిచేఁ గలదె శుద్ధి.
గీ. సవనమునఁ జంపఁబడినపశువున కొదవు, నమరలోకం బని వచింతు రట్లె యైన
సప్తతంతువునం దేల చంప కుండు, నాత్మజనకుని యజమానుఁ డైనవాఁడు. 401
గీ. ఆప్తవాక్యంబు లనునవి యాకసంబు, నుండి యాకస్మికంబుగ నూడిపడెనె
గ్రాహ్య మగు యుక్తియుక్తవాక్యంబ యుక్త, హీనవాక్యంబు త్యాజ్యంబ యెవరి కేని.
గీ. ఒకఁడు భుజియింపఁ దృప్తి వేఱొకని కొదవు, ననుచు శ్రాద్ధంబు పెట్టుదు రట్లె యైన
సలుపఁ బరదేశవాసికి శ్రాద్ధ మిచట, వాఁడు భుజియింప కుండంగ వలదె యచట
గీ. ఆకసంబునఁ బోవు బ్రాహ్మణులు గూడఁ, బతనమును జెందుదురు మాంసభక్షణమున
స్వర్గలోకంబు గాని మోక్షంబు గాని, ప్రాప్త మగు నెట్టు లింక మాంసాశనులకు.
గీ. ఆత్మమాంసోపమం బైనయట్టిమాంస, మగునె భుజియింప మతిమంతుఁ డైనవాఁడు
తనకుఁ బోలెను జంతుసంతతుల కెల్లఁ, బ్రతుకుపైఁ గాంక్ష సహజధర్మంబ కాదె. 405
క. యోనిభవుఁ డైనవానికి, యోనిపయి రమింపఁ గాంక్ష యుదయించు నెడన్
వానికిఁ బశువునకును లవ, మేని విభేదంబు గలదె వీక్షింపంగన్. 406
క. తెలివి గలవారు నమ్మరు, కల నైనఁ ద్రివిష్టపంబు గాఢ స్వార్థమునన్
గలుగునె మైథునకాంక్షలు, పలికినవాక్యములె శాస్త్రబద్ధము లాయెన్. 407

గీ. ఒక్కఁడు శిరస్థదారుఁ డింకొకఁ డురస్థ, దారుఁ డింక నొక్కఁడు ముఖస్థదారుఁ డిట్టి
వార లంట మోక్షము నొసంగువారు మనకు, నమ్ముదురె వేదశాస్త్రముల్ న్యాయవిదులు.

సీ. కుముదబాంధవుఁడు గైకొనియెను గురుభార్య, యగుతార నామెకు నతనివలన
బుధుఁడు జన్మించె నాపొలంతినె మరలఁ గై, కొనియె బృహస్పతి కొడుకు లే
యమ్మహాత్ముని మహేంద్రాదిదేవత లెల్ల, వరియించి రాచార్యవర్యునిగను
గౌతమమహామునీంద్రుకలికి యం చనఁబోక, యధిగమించె నహల్య నమరభర్త

గీ. వారె యుత్తమకోటిలోఁ జేరి సకల, పూజ్యు లగుచున్నవారె పెపోల వదలి
వాఁ డొకండును లేఁడు విశ్వంబులందుఁ, గాంచితిరె ధర్మమార్గ మీయాచరణను.

క. పరమార్థ మనఁగ నెట్టిదొ, యరయక ధర్మంబు లనుచు నల్లాపహికా
పురుషులు ప్రబలుటవలనన్, జరె త్రోవయు లేనిగ్రంథతతు లేర్పడియెన్. 410

క. ఆలోకించినఁ గొలఁదిని, నీలోకము లెల్ల జ్ఞానహీనము లనుచున్
దేలెను దుది నాబుద్ధికి, నాలోచింపుఁడు ప్రశాంతు లగుచును మీరున్. 411

మ. అని బోధించుటయున్ నిశాచరులు తద్వ్యాహారముల్ నమ్మకం
బును గల్గింపఁగ దేశికోత్తము మమున్ బూర్ణప్రసాదంబునన్
గని మాకాపరమార్థమున్ దెలుపు మన్నన్ నిర్జరాచార్యుఁ డి
ట్లనియెన్ దానవులార చెప్పెద రహస్యంబైన తత్త్వార్థమున్. 412

గీ. ఆర్హతుఁ డొకండె పూజార్హుఁ డైనదేవుఁ, డతఁడు చెప్పినధర్మంబె యార్యధర్మ
మదియె మోక్షప్రదాయక మంతకంటె, ధర్మములు లేవు సంసారతారకములు. 413

గీ. గ్రాహ్యములు గానివేదధర్మంబులందుఁ, జెప్పఁబడియున్నజందెముల్ సిగయు వర్ణ
ములును నాచారములును సంపూర్ణముగను, విడువవలయును నార్హతవిధిని జేసి.

గీ. కేశలుంచన ముత్తమక్రియగఁ జెప్పఁ, బడుట నార్హతసిద్ధాంతపథమునందు
ధనదుఁ డొండెను కేశలుంచన మొనర్చి, కొని మహాయోగు లెవరును గననిసిద్ధి.

గీ. వలయు నుండ దిగంబరత్వమున వలయు, బర్హిపింఛధ్వజంబుఁ దాల్పంగ వలయు
గుంజికామాలిక ధరించుకొనఁగ నార్హ, తాగమంబును బట్టి మోక్షాభిలాషి. 416

గీ. జాతిమతభేదములు లేక జనము లెల్ల, నర్హు లార్హతధర్మంబు ననుసరింప
వైదికమతంబునం దిట్టిభేదరహిత, దృష్టి యొం దేని గలదె చర్చించిచూడ. 417

క. భ్రాంతిజ్ఞానంబున జగ, మంతయుఁ జెడిపోయె వైదికాగమగతసి
ద్ధాంతవిమోహిత మగుచున్, వింత యగున్ గనిన మూఢవిశ్వాసంబున్. 418

గీ. ఎట్టినిర్బంధమును లేక యెల్లరకును, సౌఖ్యసామ్రాజ్యము నొసంగఁ జాలినట్టి
యార్హతాగమధర్మంబు లాశ్రయించి, ధన్యతను జెందుఁ డిచటనె దైత్యులార. 419

క. ఎచ్చటఁ గూడను గనఁబడ, వుచ్చైస్థానములు సత్య మూహించినచో
నిచ్చటనె స్వర్గమోక్షము, లచ్చుపడం జెందుఁ డార్హతాగమరీతిన్. 420

ఆ. ఇతనిగ్రహమును నఖిలభూతంబుల, యందు దయయు నార్వాతాగమమునఁ
జెప్పఁబడుటఁజేసి గొప్పతపంబు గా, నాయె నవియె ముక్తిదాయకములు. 421

గీ. చేయ భోజనమును ద్రావఁ దోయములను, గరము లుండంగ సాధనాంతరము లేల
స్వర్ణదుర్వర్ణపర్ణభాజనములకును, జెందుచుందురు శ్రమలను మందమతులు. 422

క. ఇరువదినలువురు తీర్థం, కరులు కృతార్థతను జెందఁ గలిగిరి వారల్
కరుణించినట్టియార్వాత, పరమరహస్యములు స్తోత్రపాత్రము లయ్యెన్. 423

ఆ. ఆర్వాతునకుఁ దప్ప నన్యదేవతలకుఁ, జనదు వందనంబు సలుప సుఖము
ససుఖమును బ్రియంబు నప్రియంబును దుల్యములుగ మోక్షకాంక్షి నలయుఁ జూడ.

క. తిట్టినఁ దిట్టక కొట్టినఁ, గొట్టక సహనంబు గల్గి కోరక లక్ష్మిన్
జెట్టలకుఁ జేతు లొగ్గక, పట్టుకొనుం డెటులేగి ముక్తిపంకేజాక్షిన్. 425

గీ. స్వర్గమోక్షపథంబుల కర్గళంబు, లైనదారల విడనాడినట్టివారె
యార్వాతాగమరీతిచే నర్వా లొంద, మోక్షపదమును దన్మంత్రదీక్షవలన. 426

క. అనవుడు రాత్రించరు లి, ట్లనిరి గురూత్తమ భవత్కటాక్షముచేతన్
మనియెదము ముక్తిసౌఖ్యం, బొనరంగను మంత్రదీక్ష యొసఁగుము మాకున్. 427

సీ. అని వేడుకొనుటయు నమరదేశికుఁడు వే, డుకతోడ వెంటఁ బెట్టుకొని వారి
యమునానదికిఁ బోయి యచ్చోట వారిచేఁ, గావింపఁజేసి సంకల్పములను
నార్వాతవిధ్యుక్త మైనవేషంబులు, ధరియింపఁగాఁ జేసి తత్క్షణంబ
"యార్వాతాయ నమో"య టన్న మంత్రంబును, నుపదేశ మొనరించి నిపుణముగను

గీ. గలుగఁగాఁ జేసి తన్నిష్ఠ తొలఁగ కుండఁ, జనియెను ద్రివిష్టపమున కాసమయ మెఱిఁగి
సులభముగను జయించిరి సురలు వేద, ధర్మవిచ్యుతు లైనట్టిదానవులను. 428

వ. అని చెప్పుటయు నింద్రబృహస్పతులరాజనీతి కచ్చెరు వొంది మరల భీష్ముం డి ట్లనియె.

గీ. అనఘ త్రిపురుషజాతుఁ డె ట్లయ్యెఁ బార్థుఁ, డెట్లు కానీనుఁడు గ జనియించెఁ గర్ణుఁ
డేల సమకూరెఁ బ్రధన మాయిరువురకును, నెఱుఁగఁ జెప్పుము వినఁగ నా కిచ్ఛ గలిగె.

—: కర్ణార్జున పూర్వజన్మవృత్తాంతకథనము :—

సీ. అనుడుఁ బులస్త్యుఁ డి ట్లనియె భీష్మ విరించి, శీర్షంబు ఖండింప శివుఁడు మున్ను
బ్రహ్మ యాగ్రహ మొంది స్వలలాటజం బైన, స్వేదంబు గైకొని క్షితిని వైచెఁ
దత్స్వేదముననుండి తత్క్షణంబ జనించె, శరచాపకరుఁ డైనపురుషుఁ డొకఁడు
జనియించి వాఁ డజసామ్ముఖ్యమును జెంది, తండ్రి నే నొనరింపఁ దగిన దేమి

గీ. యనుటయును భీకరాకారుఁ డైనవానిఁ, గనుఁగొని విధాత యీకపర్దిని వధింపు
మని వచించుటయును వాఁడు హరునిఁ జూచి, పండ్లు పటపటఁ గొఱుకంగ భవుఁడు జడిసి.

క. పరువెత్త సాగ వాఁడును, బరువెత్తఁ దొడంగె వెంటఁబడి యుగ్రుం డై
స్మరహరుఁడు దిక్కు దోఁపక, పరువెత్తుచుఁ బోయి విష్ణుభవనముఁ జొచ్చెన్. 432

సీ. అంతట గోవిందు డసురుని హుంకార, మున నోహరి భ్రాంతచిత్తుని [illegible] జేసి
త్ర్యంబక యేమికార్యమున నే డిటవచ్చితి, దయచేసి నాతో జెప్పు డనుచు జెప్ప
యనుడు "భిక్షాం దేహి" యని మహాదేవుండు, స్వకీయకపాలంబు చాచి చూపి
నది చూచి మాధవు డిదె భిక్ష గొను మంచు, దక్షిణభుజంబు దాని నుంచె

గీ. నపుడు నిజశూలమున శూలి యాభుజంబు, ప్రవిద్ధంబుగా నేయిదివ్యవర్షములు కురిసె
క్షితిప దశయోజనములవిస్తృతియు నేఁబ, దామకపాలమై రక్తమును గలయ స్రవించె.

గీ. అంతివఱకును గనుచు నయ్యాది శివుండు, చిలిచె నటనె కపాలంబు చిందులయును
నందు గని యొక్కపురుషుని సచ్చ్యుతుండు, కెవ్వ వచియింపు మీదివ్యపురుషు డెవడొ.

సీ. అని యడుగుటయు నిట్లనియె నీశుడు దేవ, నరు డనెడు మహాపురుషు డితండు
బ్రహ్మపంచమశిరఃప్రభచేత మద్దృష్టి, శక్తిచే ద్విద్భుజాస్రంబుచేత
బ్రాదుర్భవించుట బరగి త్రిపురుషజుం, డన ప్రశస్తిని మహాహవములందు
నీకు దోడుగ నుండి మీ కెవ్వరికి గూడ, వధ్యులు గాని వైరిగణముల గూల్చు

గీ. నరుడను నారాయణుం డనునామములను, విశ్రుతిక నెక్క మైత్రిచే వెలయు గలరు
మీర లిర్వురు గూడను మీకు మీరె, నాట యగుచు జగంబులు సన్నుతింప. 435

గీ. అని వచింపంగ రక్తజుం డైననరుడు, సంతసించుచు హరిహరస్తవము చేసె
యానతిం డేమి చేయంగ నగునొ నాకు, నని ప్రణామము చేయ ని ట్లనియె హరుడు.

గీ. బ్రహ్మతేజంబుచేతను బ్రభవ మొందె, యస్మదాదులకును జంప నలవి గామి
నంకుశము లేనిద్విపము నా నడలుగొలుపు, నీమహాసురుని వధింపు మిదియె యాజ్ఞ.

క. అని పలికి యదృశ్యత్వం, బును జెందుటయును నరుండు మోహితు డై యుం
డినయసురుని వామపదం, బున దన్నెను వడకి దక్షమూహం బెల్లన్. 438

క. ఆపదఘాతంబున ను, ద్ధాపితు డై లేచి బ్రహ్మతనయుం డెదుటన్
దీపించుచున్ననరునిన్, గోపారుణలోచనములకెంపున గుఱి చేసెన్. 439

క. అత డట్లు చూచుచుండగ, శతమార్గణములను రక్తజన్ముం డేసెన్
క్షత మై తద్దేహము పు, ష్పితకింశుకశాఖివోలె జెన్నువహించెన్. 440

ఉ. అంతట స్వేదజుండు ప్రళయాగ్నితెఱంగున బ్రజ్వరిల్లుచున్
వింతగ నేకహస్తమున వేయి శరంబులు దాల్చి యేసె న
త్యంతవిభీషణంబుగను నస్రజుడైన నరుండు దాని కా
వంతయు జంకకుండగ సహస్రశరంబులు గుప్పె వానిపై. 441

గీ. ఆవిధంబున వార లన్యోన్యశక్తి, ప్రజ్వరిల్లంగ దివ్యవర్షద్వయంబు
సలిపి రాయోధనంబు దిక్కులు వడంక, సురలు బెగ డొంద లోకముల్ శోక మొంద.

గీ. కాంచి స్వేదభవునియేకకవచశక్తి, వీక్షణముచేసి రక్తజద్విభుజశక్తి
వాసుదేవుండు విభ్రాంతివశ్యు డగుచు, సత్వరంబుగ జని బ్రహ్మసవిధమునకు. 443

గీ. అజ భవత్స్వేదజుండు రక్తజునిచేత, వినిహతుం డయ్యె నని చెప్ప విని యజుండు
మాధవ మదీయుఁ డన్యజన్మమునఁ గాక, నరునిచేతను నేఁ డెట్లు మరణమొందు.

క. అని సంభ్రమమునఁ బల్కుట, యును మధుసూదనుఁడు తుష్టి నొంది రయమునన్
జనుదెంచి మరల యుద్ధా, వనిసీమకు నిట్టు లనియె వారలఁ గోడన్. 445

గీ. శౌర్యనిధులార మీకు నీజన్మమందు, సంభవింపదు జయపరాజయములందు
నొక్కటియుఁ గూడఁ గయ్యంబు నుడుగుఁ డింక,ననుటయును వారు చాలించి రాజి నంత.

సీ. వాసుదేవుఁడు గ్రహేశ్వరసురేశ్వరులను, రావించి స్వేదజరక్తజులను
జూపి వారలకు నీశూరాగ్రగణ్యులఁ, బాలించి మీరలు భద్రముగను
నవతరింపఁగఁ జేయుఁ డవనిలో ద్వాపర, కలియుగంబులసంధికాలమందు
నని చెప్పుటయు వార లతనియాజ్ఞకు బద్ధు, లై చిత్త మని మ్రొక్కి నంత శౌరి

గీ. రవిని వీక్షించి మార్తండ భువినిఁ గుంతి, భోజుఁ డనుతేఁడు యదుకులంబున జనించుఁ
గలుగు నతనికిఁ బృథ యనుకన్య మంత్ర, ములు గ్రహించు దుర్వాసునివలన నామె.

క. ఆమంత్రంబులలోఁ గల, సామర్థ్యము చూడ నెంచి శైశవమున నా
భూమీంద్రతనూభవ ని, న్నామంత్రణముం బొనర్చు నామంత్రములన్. 448

సీ. అపుడు నీ వితని నాయమకుఁ బ్రసాదింపు, మంతటఁ గానీనుఁ డగుచు నితఁడు
కర్ణ నామమున లోకమున విశ్రుతి నొంది, దాతలలో శ్రేష్ఠతను వహించు
నని స్వేదజుని నీయ నాదిత్యుఁ డాతనిఁ, గొని వేగ తనలోకమునకుఁ జనియె
నవల నింద్రునిఁ జూచి యంబుజాక్షుం డిట్టు, లనియెను బృందారకాధినాథ

గీ. పాండుభూపతి కై కొని భార్యలుగను, బృథను మాద్రిని వారితో నేఁగి కాన
కందు మృగశాపమును జెంది యటమటిలుచుఁ, జేరె వైరాగ్యమున శతశృంగమునకు.

క. తనకున్ బుత్రులు కావలె, ననుకోరికఁ గోడ భార్య యగుపృథ కతఁ డి
ట్లను శీలవతి కుమారులఁ, గను మెవ్వరివలన నైన ఘను లగువారిన్. 450

ఆ. అనుడుఁ గుంతి యిట్టు లను మనోవల్లభ, భర్తయాజ్ఞ మీఱు భార్య కగునె
దేవతలకుఁ దృప్తిఁ గావించి కాంచెదఁ, దత్ప్రసాదమునను దగినసుతుల. 451

మ. అనుడున్ బాండునృపాలుఁ డాత్మకు మహాహ్లాదంబు సంధిల్ల ని
ట్లను సాధ్వీమణి యంతకంటె ఘనకార్యం బున్నె శీఘ్రంబ నీ
వనినట్లుల్ పొనరింపుమీ యనుడు నయ్యబ్జాక్షి మంత్రంబులన్
నినుఁ బ్రార్థించును నప్పు డాయమకు వీరిన్ వే ప్రసాదింపుమా. 452

క. అని రక్తజుఁ డగునరునిం, గొను మని యీఁబోవ నతఁడు కొంకుచు దుఃఖం
బున ని ట్లను నచ్యుత యీ, తనయుం డేమిటికి సుతులు దక్కనినాకున్. 453

సీ. అనుటయు గోవిందుఁ డమరేంద్ర చెపుము నీ, సుతులు దక్కక యుండుకతము నాకు
నాఖుడు ని ట్లను దేవేంద్రుఁడు మురారి, వినిపింతు వినుము నావిన్నపంబు

వెనుకఁ బోయినసప్తవింశమన్వంతరంబున నీవు రఘుకులంబున జనించి
రాముఁడు నాఁగఁ బేర్వడి సీతకొఱకర, ణ్యమునఁ గ్రుమ్మరుచుండుసమయమందు
గీ. వాలి యనునాకుమారునిఁ గోల నేసి, కూల్చితివి సూర్యపుత్రునికోర్కె దీర్పఁ
దద్విపాదంబునను నాకుఁ దాప మొదవె, దానిచే నాకుఁ బుత్రులు దక్కరంటి.

సీ. అనుటయు హరి యిట్టు లనియె శునాసీర, యొకహేతువున నది యొదవె నప్పుడు
దాని కొందఱము సంతాపంబు ముందు నే, నవనీస్థలంబున నవతరించి
హితము గల్గంగ నీసుతునకు నారథ్య, మొనరించి యర్కనందనునిఁ గూల్తు
నని చెప్పుటయు నింద్రుఁ డాహ్లాదమును జెంది, కైకొని నరుని స్వర్గమున కరిగె
గీ. నంతటను బ్రహ్మసన్నిధి కరిగి శౌరి, ధాత హరుఁ డన నెవఁ డని తలఁచికొంటి
వతనిపై నల్గి లోకసంహారకరుని, సృష్టిచేయుడె నీ కిట్లు చేయఁ దగునె. 455

క. చేయంగఁ దగనికార్యము, చేయుటచే నీవు వలయుఁ జేసికొనంగన్
బ్రాయశ్చిత్తము నా నజుఁ, డాయెను సంసిద్ధుఁ డతనియాజ్ఞ కొనర్పన్. 456

వ. అంత నారాయణుండు పద్మయోని కిట్లనియె. 457

సీ. పరమేష్ఠి నీధర్మపత్నితోడను గూడి, సలిపి యజ్ఞము యథాశాస్త్రముగను
నగ్నిత్రయంబు దివ్యాబ్దసహస్రము, పాసింపు మగ్నిసపర్యకంటె
లేదు పావనకార్య మేదియు నద్దానఁ, బాపశుద్ధ్యంబును బరమపదముఁ
బ్రాప్తించు నగ్నిహోత్రము లేనియెడ సిద్ధి, నందఁ జాలదు గృహస్థాశ్రమంబు
గీ. నావుడు నజుండు చేసి జన్నంబు నగ్ని, హోత్రమును జల్పి పాపంబునుండి ముక్తుఁ
డయ్యె నని చెప్పుటయు నిట్టు లనియె భీష్ముఁ, డనఘ నాకొక్కసంశయం బంకురించె.

—: బ్రహ్మపంచమశిరఃకర్తనహేతుకథనము :—

గీ. అజున కెచ్చట నుండె నైదవశిరంబు, మృడుఁడు దానిని ఖండింప హేతు వేమి
శిష్యవాత్సల్యమున నాకుఁ జెప్పు మనుచు, నిచ్చగించుటయుఁ బులస్త్యుఁ డిట్టు లనియె.

వ. మున్ను పితామహుండు పంచముఖుండై ప్రథమముఖంబున ఋగ్వేదంబును ద్వితీయ ముఖంబున యజుర్వేదంబును దృతీయముఖంబున సామవేదంబును జతుర్థముఖంబున నథర్వవేదంబును నూర్ధ్వంబుగా నుండుపంచమముఖంబున సరహస్యంబు లగుసాం గోపాంగేతిహాసంబులును నూర్ధ్వచక్షువై ప్రవర్తిల్లంజేయుచుండె. 460

గీ. అపుడు పంచమవక్త్రప్రభాతిశయము, వలన దేవాసురులు వివస్వత్ప్రదీప్తి
వలన దీపంబులట్లు లుజ్జ్వలత లేక, వర్తిలఁ దొడంగిరి విషణ్ణవదను లగుచు. 461

సీ. అది యెల్లఁ దనకు నహంకారహేతువు, గాఁగ నిరంకుశగతిని బ్రహ్మ
వర్తిల్లు చుండ నెవ్వరిని గూడను లక్ష్య, పెట్టకుండఁగఁ దానె పెద్ద యగుచు
భీతులై యింద్రాదిబృందారకులు గూడి, చని వేగ కైలాసశైలమునకు
స్మరహర యూర్ధ్వమస్తకవిజృంభణముచే, బ్రహ్మవర్తనము వైషమ్య మొందె

గీ. సర్వము నెఱింగినట్టినీసన్నిధమందు, నధికముగఁ జెప్ప నేల యె ట్లగునొ చేయ
నర్హ కావించి తొలఁగింపు మాపదలను, మాకు నెల్లరకును నీవ మనుప దిక్కు.

క. అని ప్రార్థించుటయును న, య్యనిమిషులకు నొసఁగి రుద్రుఁ డభయంబును జ
య్యన వచ్చి బ్రహ్మకడకుఁ, గనఁబడుటయుఁ గనియు స్రష్ట కాంచక యుండెన్. 463

గీ. అంతట రజోవృతుం డై నయజునిఁ జూచి, యట్టహాసంబు చేయుచు నష్టమూర్తి
దేవ యమితప్రదీప్తిచేఁ దేజరిలెదు, తావకశిరంబు చూడ నత్యద్భుతంబు. 464

క. అని పలికి కదళిగర్భం, బునుబోలె విరించియూర్ధ్వముఖార్ధంబును నే
ర్పున నిజవామకరాంగు, ష్ఠనఖాగ్రంబునను దునిమె క్షణమాత్రములోన్. 465

ఆ. అపుడు ఛిన్న మైనయజమస్తకము తన, కరమునందు నిలువఁ గదలకుండ
శంకరుండు వెలిఁగెఁ జండాంశుమండిత, శిఖర మైనరజతశిఖరివోలె. 466

గీ. అంతట సుపర్వకోటు లత్యద్భుతముగ, శంకరుని సన్నుతించి హర్షంబుతోడఁ
జనిరి తదనుజ్ఞఁ గొని నిజసదనములకు, నని వచింపంగ భీష్ముఁ డి ట్లనియె మరల.

క. పరమగుణాకర ధూర్జటి, కరలగ్నకపాల మేప్రకారమున నెట్లన్
బరిగళిత మయ్యెఁ జెప్పుము, కరుణించి వినంగ నాకుఁ గౌతుక మయ్యెన్. 468

క. అని ప్రార్థించుటయును ని, ట్లనియెఁ బులస్త్యుండు బ్రహ్మహత్యాపాపం
బునఁ దప్తుఁ డగుచు రుద్రుఁడు, చని విధిసన్నిధికి నొక్కసమయమునందున్. 469

సీ. పరమేష్ఠి సకలప్రపంచకర్తవు నీవ, యజ్ఞేశ్వరుఁడ వీవ యజ్ఞ మీవ
యప్రమేయుఁడ వీవ యాదిదేవుఁడ వీవ, నిరుపమానప్రభానిధివి నీవ
సాత్త్వికుండవు నీవ సర్వేశ్వరుఁడ వీవ, స్వర్ణగర్భుఁడ వీవ స్వధవు నీవ
హవ్యదాతవు నీవ హవ్యభోక్తవు నీవ, మంత్రదేవత వీవ మంత్ర మీవ

గీ. ఋగ్యజుస్సామవేదవర్ణితుఁడ వీవ, గుణపయోధివి నీవ నిర్గుణుఁడ వీవ
తెలిసియును నీమహత్త్వంబు సలిపినాఁడ, నఘము నీయెడ దేవకార్యంబుకొఱకు.

ఆ. అంటుకొనియె బ్రహ్మహత్యామహాపాప, మంటుకొనుటఁ గరమునందుఁ బుఱ్ఱె
యఘవిముక్తి కర్హ మైనప్రాయశ్చిత్త, మేది యైన నున్న నెఱుఁగఁ జెపుమ. 471

వ. అని వేడుకొనుటయుఁ బితామహుండు సుప్రసన్నుం డై మృత్యుంజయా నీచేసిన కార్యంబు లోకహితకరం బగు. నీవు కపాలి వగుచు సోమసిద్ధాంతకర్త వై శతకోటి భూసురుల నుద్ధరించెదవు. బ్రహ్మహత్యాపాపంబునకుఁ బ్రాయశ్చిత్తంబు విష్ణుముఖంబునం దెలిసికొను మని చెప్పి యంతర్ధానంబు నొందె. 472

గీ. అంతట మహేశ్వరుండు దైత్యారికడకు, సత్వరంబుగఁ జని బహుసంస్తవముల
నాతనిఁ బ్రసన్నునిఁగఁ జేసి యాత్మవిషయ, మంతయును దెల్పుటయు నిట్టు లనియె శౌరి.

సీ. త్ర్యంబక బ్రహ్మహత్యానామమును గూడ, భావింపరాదు స్వప్నమున నేని
యంతటిదియుగ్రమహాపాతకము లేదు, పరికింప నఖిలపాపములలోన

స్ఫటికసన్నిభ మైనభవదీయదేహంబు, శవగంధమై ల్యసన్థా మయ్యెఁ
బ్రమథనాయకుఁడ వై ప్రజ్వరిల్లెడినీవు, కెన్నట్లు వచ్చె భిక్షాటనోత్కంఠ

గీ. గటకటా యెంత కష్టంబు గలిగె నీకు, ననుభవించెదు బ్రహ్మహత్యాఫలంబు
తప్ప దెంతటివిశ్వనేతకును నైన, గాన నొకమాట చెప్పెద వినుము నీకు. 474

—. బ్రహ్మహత్యాప్రాయశ్చిత్తకథనము :—

క. పరధర్మపరులతోడను, దురితాత్ములతోడ సత్యదూరులతోడన్
బరిభాషణ మొనరింపక, తిరుగుము వ్రత మూని నిఖిలతీర్థంబులకున్. 475

ఆ. తిరుగునపుడు పాపిదేహసంస్పర్శంబు, దైవికముగఁ గలుగుఁ దటివి నెల్ల
మునుఁగవలయు సలిలమున సచేలంబు గాఁ, జేసికొనుచు భైక్షభోజనంబు.

గీ. కర్ణములయందు శిఖయందుఁ గరములందు, నస్థులను దాల్చి ముప్పొద్దులందు స్నాన
మాచరించుచు భస్మంబు నలఁదికొనుచు, వలయుఁ దీర్థాటనము సేయ వ్రతవిధాత.

వ. ఇయ్యది కాపాలికవ్రతంబు. నియమంబున దీని ననుష్ఠించితివేని బ్రహ్మహత్యామహా
పాపవిముక్తిమార్గంబు లభించు. 478

క. అని చెప్పి యదృశ్యత్వం, బును బొందుటయును శివుండు బూదిని దేహం
బున నెల్లెడలను నస్థిక, లను గర్ణశిఖాకరంబులను దాల్చి వెసన్. 479

వ. కపాలభైక్షాశనుం డగుచు మేరుహిమవత్కైలాసవింధ్యనీలమహేంద్రాదిపుణ్యపర్వతంబులను గాంచీతామ్రలిప్తాదిపావనస్థలంబులను మగధమాలవాదిపుణ్యదేశంబులను వత్సగుల్మగోకర్ణకురుక్షేత్రాదిపుణ్యక్షేత్రంబులను భద్రాశ్వకేతుమాలహైరణ్యకాది పుణ్యవర్షంబులను గామరూపప్రభాసాదిపుణ్యతీర్థంబులను సేవించి తుదకు నానాలతా ద్రుమఫలపుష్పమృగఖగవ్యాకీర్ణం బగుపుష్కరారణ్యముం జొచ్చి బ్రహ్మప్రసాద సంప్రాప్తపౌష్కరజ్ఞానసమేతుం డై యొక్కచోటం గూర్చుండి యేకాగ్రచిత్తంబునఁ బరమేష్ఠిని ధ్యానించె. 480

—. కపాలవిమోచనతీర్థనిరూపణము :—

ఆ. అంతఁ బద్మయోని హరుఁ డాచరించిన, వ్రతమునకు జనింపఁ బ్రమద మెదను
దర్శనం బొసంగి తనదివ్యరూపంబు, తోడ నిట్టు లనియె ధూర్జటికిని. 481

సీ. భావజాంతక నీవు కావించితివి మహా, వ్రతము నిష్ఠాగరిష్ఠత ఘటిల్ల
సంతసం బయ్యె నాస్వాంతంబునకు దాన, నవిముక్త మనెడిమహాస్థలంబు
నొసఁగినాఁడను నీకు నుండంగ నది వర, ణాసీనదీమధ్యమందు నుండి
జానువిూఱుచును బంచక్రోశపరిమాణ, మునను దివ్యక్షేత్రముగను వెలసె

గీ. నందుఁ బ్రవహించు చుండు నుదఙ్ముఖముగ, గంగయు సరస్వతియుఁ బ్రాఙ్ముఖంబు గాఁగ
నదియె వారాణసీపుర మనెడిపేర, వెలయు నచటఁ గపాలంబు విడువ నొప్పు. 482

క. అది ముఖ్యస్థానంబుగ, నొదవును నీ కఖిలవిబుధు లుండెదరు భవ
త్పదదాసు లగుచు నచ్చటఁ, ద్వదవేక్షణధన్యు లయ్యెదరు జను లెల్లన్. 483

ఆ. అచట దేహపాత మగునంతవఱకును, బాయ కుండి రేని పాపు లేని
హంసయానములను నకుతోభయంబు గా, నరిగి స్వర్గసుఖము నందువార. 484

గీ. అమ్మహాక్షేత్రమున నుండు మచ్యుతుండు, నేను శక్రాదిసురలును నీదుచెంత
దాని దర్శించినంతమాత్రమునఁ దొలఁగు, సప్తజన్మార్జితాఘముల్ జనుల కెల్ల.

సీ. పితరుల కచ్చోటఁ బిండదానంబుచే, సంతృప్తిఁ గొలిపెడిసాధువులును
నంతకాలంబున నట నీకుఁ బ్రణమిల్లి, ప్రాణముల్ విడిచెడిపావనులును
నక్కడ గంగలో ననుదినంబును స్నాన, మొనరించుచుండెడియుత్తములును
జపహోమపూజ లచ్చట నిన్నుఁ గూరిచి, కావించు చుండెడికర్మఠులును

ఆ. గళితకాయు లైనకాలంబునను జన్మ, బంధముక్తి వడసి పరమపదము
నొందఁ గలుగుదురు బహూక్తు లేమిటి కింక, వారె నీవు నీవె వారు చూవె. 486

చ. అనవుడు హర్ష మొంది త్రిపురారి పితామహ నీకు నాపయిన్
గనికర ముండె నేని యిలఁ గల్గినతీర్థములందు నెల్ల నుం
డునటులు నేను శార్ఙ్గధరుఁడున్ నను నెల్లరుఁ బూజ సేయున
ట్లును వర మొసంగు మటులున్ వర మీయుము నాకు నావుడున్. 487

క. పరమేష్ఠి హరుఁడు కోరిన, వరములు దయచేసి భక్తవత్సల నీకున్
బరిచరుల మగుచు నేనును, హరియును నట నుండు మేల యధికోక్తు లికన్. 488

క. అని చెప్పి యదృశ్యత్వం, బును జెందెను బిదప శివుఁడు మోదముతోడన్
జనుటయు నాతీర్థమునకుఁ, దనహస్తకపాల మచటఁ దటుకునఁ బడియెన్. 489

వ. అదిమొదలా స్థానంబు కపాలమోచనం బనుమహాతీర్థం బయ్యె. 490

క. అని చెప్పుడు భీష్ముం డి, ట్లనియెను మహనీయ పంకజాసనుఁ డేతీ
రున నచటఁ జేసె యజ్ఞము, వినిపింపుము నాకు వినఁగ వేడుక యయ్యెన్. 491

వ. అని ప్రార్థించుటయుఁ బులస్త్యుం డాతని కి ట్లనియె. 492

—: పుష్కరతీర్థోత్పత్తికథనము :—

సీ. రాజేంద్ర మేరుపర్వతరాజమం దుండె, శ్రీనిధానం బనుశిఖర మొండు
దానిపై దేదీప్యమాన మై నై రాజ, మనుబ్రహ్మగృహ మొండు తనరుచుండె
నాబ్రహ్మభవనంబునం దుండె నొకదివ్య, సభ కాంతిమతి నాఁగ జానుమీఱి
యామహాసభలోన నధివసించి విరించి, ధ్యానించుచుండ నధ్వరము సేయఁ

గీ. బుట్టితిని నేను బుష్కరంబున జనించె, బుష్కరము విష్ణునాభి నాపుష్కరంబు
పేర నొకదివ్యతీర్థంబు నేరుపఱిచి, యచట యజియింతు ననుబుద్ధి యంకురించె. 493

వ. అంతటఁ జతుర్ముఖుండు పద్మహస్తుం డై బయలుదేఱి నానాద్రుమలతాకీర్ణంబును నానాపుష్పఫలోపశోభితంబును నానాసుగంధబంధురంబును నానాపక్షిమృగగణాకులంబును నానానినాదమేదురంబును మనోహరంబును నయనపేయంబును నగునొక్కయరణ్యముం జొచ్చి యం దత్యాశ్చర్యకరంబు లగుపుష్పితపాదపంబులఁ జూచుచుఁ దత్కుసుమపరిమళాతిథ్యంబు స్వీకరించుచుఁ దత్పవిత్రప్రసూనాఘ్రాణనంబుఁ గై కొనుచుఁ దద్భృంగసంగీతనాదంబు లాలించుచు సంతుష్టాంతరంగుం డై పాదపంబులను వరంబు వేఁడుకొను మనుటయు నావృక్షంబులు సప్రమంబు లై. 449

గీ. స్వామి మాయందు నీకు వాత్సల్య మొదవె, నేని నీ వెందు నివసింపు మిదియె మాకు
వాంఛితార్థంబు దీనిచే వసుధ యెల్ల, ధన్యతను జెందు నాఁగ విధాత మెచ్చి. 495

గీ. భూరుహములార మీరలు కోరినట్లు, యిచ్చితి వరంబు నేఁడె కాక యెప్పుడుఁ గూడఁ
బుష్పఫలగంధకాంతిసంపూర్ణతయును, గామరూపంబులును మీకుఁ గలుగుఁగాక.

చ. అని వర మిచ్చి వత్సరసహస్రము తా నట నుండి పిమ్మటన్
జనుచు విహారకాంక్ష నొకనాఁ డచటన్ గలయొక్కయద్రిమీఁ
దను దనచేతిపద్మమును ధాత్రిపయిన్ విడిచెన్ దదద్భుత
ధ్వనివలనన్ బ్రపంచములు తల్లడ మొందెను దిక్కు దోఁపమిన్. 497

గీ. అంతట విభీతచిత్తు లై యాదితేయు, లెల్లవారును హరికడ కేఁగుదెంచి
స్వామి త్రైలోక్యకంపంబు సంభవింప, నేమిహేతువొ దయతోడ నెఱుఁగఁ జెపుమ.

సీ. అని వేఁడుకొనుటయు నంబుజనాభుఁ డి, ట్లనియె నిర్జరులార యచల వలదు
భూలోకమున యజ్ఞమును జేయుటకు బ్రహ్మ, సంకల్ప మొనరించి స్వాంతమందు
చని యొక్కకాన కచ్చట నున్నయొకమహీ, ధ్రంబు నెక్కుచుఁ బుష్కరంబు విడిచె
భువనముల్ తచ్ఛబ్దమునఁ బ్రకంపము నొందె, నది పడ్డనెల వయ్యె యజ్ఞభూమి

గీ. తేజరిల్లెను బుష్కరతీర్థ మనెడి, నామధేయంబు దానికి నళినభవుఁడు
త్రిదశయుతుఁ డయి యుండె నత్తీర్థమంద, తీర్థములలోన నుత్తమతీర్థ మదియ. 499

క. మన మేఁగుద మచ్చోటికిఁ, జనుదెందు సరోజభవునిసందర్శనముం
బొనరింప ననుడు వారలు, వనజాక్షునితోడఁ గూడి వచ్చిరి భువికిన్. 500

ఆ. అట్లు వచ్చి భువికి ననిమిషు లెల్లరు, బ్రహ్మవనముఁ జొచ్చి పద్మభవుని
వెదకివెదకి యందు వివిధస్థలంబులఁ, గానఁబడమి నజుఁడు కడకు విసివి. 501

ఆ. ఏమి చేయువార మిపుడు లోకేశుఁడు, కానఁబడమి కేమి కారణంబొ
తెలియ కుండె ననుచు దిగులొందు చుండంగ, వారికడకు వచ్చె మారుతుండు. 502

క. అరుదెంచినమారుతునకు, సుర లెల్ల నమస్కరించి శుద్ధాత్మ యెటుల్
దొరకునొ మాకు వచింపుము, విరించిదర్శనము నీకు విదితం బైనన్. 503

వ. అని ప్రార్థించుటయుఁ బవమానుండు వారల కి ట్లనియె. 504

సీ. అమరులార వినుండు కమలాసనునిఁ జూడ, నూరక మీకుఁ జేకూరఁ గలదె
జ్ఞానతపోయోగసాధనత్రయమునఁ, దగు నొసర్పఁగ స్వామిదర్శనంబు
నిష్కళరూపంబు నేర్తురు తెలియంగ, జ్ఞానవంతులు జ్ఞానసాధనమున
సకలరూపంబు గాంచంగ నేర్తురు భక్తి, వలన యోగులు తాపసులు తపమునఁ
గీ. గాన మీ రెల్ల బ్రాహ్మదీక్షను వహించి, జ్ఞానమొ తపంబొ యోగమొ పూని నిష్ఠ
తోడ భజియింపుఁ డజుని సంతుష్టితోడ, నతఁడు దర్శన మిచ్చు మీ కందఱకును.
క. అని చెప్పి యరుగుటయు న, య్యనిమిషు లాచార్యుఁ డగుబృహస్పతివలనన్
గొని బ్రాహ్మదీక్ష తపముం, బొనరించి రనేకవర్షములు నియమమునన్. 506
సీ. వా రొనరించినఘోరతపంబున, కాత్మలో సంతోష మతిశయిల్లఁ
బ్రత్యక్ష మగుటయుఁ బద్మోద్భవుం డమ్మ, హాంధసుల్ మ్రొక్కి సాష్టాంగముగను
వివిధంబు లైనసంస్తవములు గావించి, దేవదేవునకు సంతృప్తిఁ గొలిపి
స్వామి లోకము లెల్ల సంచలింపఁగఁ బద్మ, మేటికి విడిచితి వెలుఁగఁ జెపుమ
గీ. యనుచుఁ బ్రార్థించుటయు వారి నజుఁడు చూచి,యమరులార వినుండు మి మ్మణఁచి వైవ
వజ్రనాభుం డనెడిదైత్యవరుఁడు వచ్చి, చుండ విడిచితిఁ బద్మంబు నుదుగ వాఁడు.

—: పుష్కరతీర్థమాహాత్మ్యకథనము :—

వ. తత్పుష్కరఘాతంబున నద్దానవుండు మరణంబు నొంది పుష్కరసందర్శనపుణ్యావిశేషంబున నూర్ధ్వలోకముం బడసె. తత్పుష్కరపతనశబ్దంబు సకలప్రపంచకంపనహేతువయ్యె. పుష్కరపతనస్థలంబు పుణ్యతీర్థం బయ్యె. తత్పుణ్యతీర్థంబు మన్నిత్యనివాసస్థానం బయ్యె. 508
గీ. దేవతలలోన నే నాదిదేవుఁ డనెడి, ప్రథితి వహియించినట్లు తీర్థములలోన
నాదితీర్థం బనెడిఖ్యాతి నంది సకల, జంతువుల నుద్ధరించుఁ బుష్కరవనంబు. 509
గీ. పుష్కరక్షేత్రమున నన్నుఁ బూజచేయు, నట్టివారికి లేదు జన్మాంతరంబు
గలుగునెడ నొక్కవేళ వారలు భజింప, రన్యదేవతలను దామె యధికు లగుట. 510
గీ. ఈమహాతీర్థమందు నాయెడల భక్తి, దనరఁగను జతురాశ్రమధర్మములను
నడపువారలు మరల జన్మంబు లేమి, నడప రాశ్రమధర్మముల్ పుడమియందు.
క. నాపుష్కరతీర్థమున మ, హాపాతకు లేని విగళితాసువు లైనన్
బ్రాపింతు రపునరావృ, త్త్యాపాదక మైనపదము నాత్రుటిలోనన్. 512
క. ఇచట స్నాన, పిండప్రదానము, సకలపిత్రాణంబు దీర్పఁ జలిపినయెడ మా
మకతీర్థంబున నుద్ధా, రకుఁ డగుఁ బిత్రుమాతృకులపరంపర కెల్లన్. 513
సీ. ఈ తీర్థముననుండి మానవుం డేవఁ డేని, సౌఖ్యాతిశతోడను జచ్చె నేని
దేవయానమున ద్వితీయచంద్రుఁడపోలె, వెలుఁగొందుచును నభోవీథియందుఁ

దన కీర్తి మగుదేవతాలోకములలోన, శతకోటిదివ్యవత్సరములు త్రిరిగి
సత్యలోకమునకుం జని యందు నివసించి, యర్చ్యదేవతాహోమసములు

గీ. వచ్చి యటనుండి విష్ణునివాసమునకు, నచట బహుకాలము వసించి యచటనుండి
వచ్చి కైలాసమున కందు వాంఛ దీర, నుండి స్వర్గంబునకు నటనుండి చేరి. 514

గీ. అచటం దులందూఁగి భూరిసౌఖ్యములలోన, గట్టకడకు మనుష్యలోకంబుం జేరి
యవతరించు మహారాజభవనమందు, ననవధికభోగభాగ్యంబు లనుభవించు. 515

గీ. ఖగము లైనను క్రిము లైన మృగము లైన, పశువు లైనను నేనైన బ్రహ్మపదము
నొందు నాతీర్థమున మృతి నొందె నేని, పరిహరించినను త్రిప్రపంచములను. 516

ఆ. అమరులార మీర లందఱు నాతీర్థ, మందు నుండుం డిందు నష్టమూర్తి
యుండు వాసుదేవుం డుండు గజాననుం, డుండు రవి కుమారుం డుండు నిచట. 517

గీ. పుష్కరమునకు సమ మైనపుణ్యతీర్థ, మంబుధికి సాటి యైనజలాశయంబు
గానఁగా రావు నాకు సమానుం డైన, దేవుఁడును లేఁడు నిక్కము తెలిపినాఁడ.

వ. అని చెప్పి కట్టెదుట బద్ధాంజలి యై నిలువంబడియున్న జనార్దనునిం జూచి యిట్లనియె.

గీ. పుండరీకాక్ష యీతీర్థభూమి యెల్ల, నుదధిసలిలనిమగ్న యై యుండె దీని
నుద్ధరింపుము యజ్ఞంబు నొనరుపంగ, సాధ్య మగునట్లు నాఁగ నాచక్రపాణి. 520

సీ. బ్రహ్మశీర్షంబు బహోరాత్రేక్షణము శ్రుతి, స్కంధపాదముఖంబు సామరవము
దక్షిణాహృదయ ముద్గాత్రతంత్రమును బ్రవ, గ్గ్రావ ర్తదర్భరోమాన్వితంబు
మంత్రాస్థియూపదంష్ట్రావహ్నిజిహ్వని, లాంతరాత్మంబు ఛాయాంగనంబు
స్రువతుండయుక్తంబు సోమశోణితము ప్రా, యశ్చిత్తనఖము కవ్యత్వరంబు

గీ. హోమలింగంబు పశుజానుయుతము కర్మ, విక్రమంబును బ్రాగ్వంశవిగ్రహంబు
హవ్యగంధంబు ఘృతనాసికాన్వితంబు, క్రతుకరంబును నైనవరాహ మగుచు. 521

గీ. దంష్ట్రిచే లేవ నెత్తి స్వస్థానమందు, నిలిపె మేదిని నది మున్ను నిలిచినట్ల
నిలిచి యుండెను బర్వతజలధివిపిన, సకలవిధజంతుసంతానశాలి యగుచు. 522

క. కోకాముఖ మనుతీర్థం, బై కీర్తింపంగఁబడుచు నది పావనతం
జేకూర్పఁ దొడగె నాశ్రిత, లోకంబున కెల్ల నూర్ధ్వలోకమువోలెన్. 523

గీ. అపుడు సంతోష మొంది పద్మాసనుండు, పుండరీకాక్ష నీవు నా కండ యగుచు
నుండి రాక్షసబాధ లేకుండఁ జేసి, యధ్వరము పూర్తి యొనరింపు మనుచు వేఁడె.

క. ఆవేఁడికోలు విని హరి, దేవోత్తమ యేల యింత దిగులుపడంగన్
నేవకుఁడ నగుచు నే నిటఁ, గావలియుండంగ నెవఁడు క్రతువుఁ జెఱుచున్. 525

క. ఒనరింపుము నిర్భయముగ, మునులు సుధాంధసులె కాక ముల్లోకములన్
గొనియాడునట్లు యజ్ఞము, మనుపఁగ నే నుందు నిచట మంత్రజ్ఞుఁడ నై. 526

—: బ్రహ్మ యజ్ఞంబు గావించుట :—

చ. అనవుడుఁ బద్మయోని ముదితాంతరుఁ డై తలఁచెన్ మనంబునన్
గొనకొని ముజ్జగంబులను గూడ మఖంబున కేఁగుదేరఁ గా
ననుకొనినంతలోనె కడునచ్చెరియం బొదవన్ జగంబు లె
ల్లను జనుదెంచెఁ బుష్కరతలం బఖిలంబును నిండునట్లుగన్. 527

గీ. అపుడు దెసలు ప్రసన్నము లయ్యె మంద, వాయువులు వీవఁ దొడఁగెను హాయి గలుగ
సాగెఁ బ్రవహింప నదులు స్వచ్ఛంబు లగుచు, సాగరంబులు శాంతఘోషంబు లయ్యె.

క. సుముహూర్తము ప్రాప్తించెడి, సమయంబు సమీప మగుడు సంతోషముతో
నమరులు గురిసిరి సుమవ, ర్షము మంగళవాద్యరవము సత్ప్రథ మంతెన్. 529

గీ. అంతటను గైకొనంగను యజ్ఞదీక్ష, ముందుఁ గావింపవలసినముండనంబు
విశ్వకర్మ యొనర్చెను విధిక దాన, యజ్ఞదీక్షార్హుఁ డై చతురాననుండు. 530

వ. యుగసహస్రపరిమితం బగుయజ్ఞంబు గావింప సంకల్పించి. 531

గీ. సముపగత మైనసుముహూర్తసమయమందుఁ, దనకు దక్షిణపార్శ్వంబునను నుపేంద్రుఁ
డుండఁగను వామపార్శ్వమం దుండ శివుఁడు, ఋత్విజులను వరించెఁ జారిపదు లెన్న.

వ. అట్లు ఋత్విగ్వరణంబు గావించి. 533

సీ. బ్రహ్మఘోషం బొనర్పంగ బ్రాహ్మణులను, జనులను బాలింప క్షత్త్రియులను
భక్ష్యభోజ్యము లొనర్పంగ నూరుజులను, శూద్రుల ద్విజులశుశ్రూష చేయ
ద్వారాధిపత్యంబు వహియింప శక్రుని, విత్తాధినాధుని విత్త మొసఁగఁ
బాశహస్తుని రసార్పణము గావింపంగ, గంధంబు నీయంగ గంధవహుని
గీ. ద్వాదశాత్ముని దీప్తిప్రదాయకునిఁగ, సౌమ్యసంధాయకునిఁగఁ దుషారకరుని
మాధవుని సప్తతంతుసంరక్షకునిఁ గ, హరుని బరిశీలకునిఁగను నాజ్ఞ చేసి. 534

వ. తనధర్మపత్ని యగుసావిత్రిని రావింప నధ్వర్యున కాజ్ఞ యిచ్చె నంత. 535

గీ. వేగ యధ్వర్యు వరిగి సావిత్రికడకుఁ, దల్లి రావమ్మ శీఘ్రంబ తరుణ మయ్యె
దీక్ష నొసఁగంగ నగ్ను లుద్ధృతము లయ్యె, నని నివేదింపఁగను నిట్టు లనియె నామె.

ఆ. ముగ్గు పెట్టలేదు ముంగిటఁ బాత్రలు, కడుగలేదు చిత్రకర్మములను
జేయలేదు కుడ్యసీమయం దెం దేని, యీక్షణంబులోన నెట్లు వత్తు. 537

సీ. రాలేదు లక్ష్మి యింద్రాణి రాలేదు రా, లేదు వాగ్దేవి రాలేదు గౌరి
రాలేదు రోహిణి రాలేదు శ్రద్ధ రా, లే దనసూయ రాలేదు మేధ
రాలేదు ధూమ్రోర్ణ రాలేదు గంగ రా, లేదు విభూతి రాలేదు స్వాహ
రాలే దరుంధతి రాలేదు బుద్ధి రా, లేదు సుకన్య రాలేదు శాంతి
గీ. నావయస్యలు నాస్నుషల్ నాతనూజ, లెవ్వరును గూడ రారైరి యింతవఱకు
నే నొకర్తుక నెట్లు రా నేర్తు నొక్క, గడియ యాగుఁడు వత్తుము కలిసి మేము.

క. అని చెప్పి గృహములోనికిఁ, జనుటయు సప్తర్షులు వచ్చి జనుదెంచి వెసన్
వనజాసనునకు వినిపిం, చెను సంగ్రహముగను నాకు చెప్పినమాటల్. 539

క. ఆమాటలు వినినంతనె, తామరసభవుండు క్రోధతామ్రాస్యుండై
యే మేమి యిట్లు పలికెనె, సీమంతిని కిట్లు లాడఁ జెల్లునె యనుచున్. 540

—: బ్రహ్మ గాయత్రిని వివాహ మాడుట :—

సీ. చూచి సుత్రాముని సురపతి శీఘ్రంబ, నీ వేఁగి యొక్క కన్నియను నిటకుఁ
గొనిరమ్ము పత్నిగాఁ గొని యాయమను నేను, జన్నంబు గావింతు శాస్త్రవిధినిఁ
గాలాతిపాతంబు గారాదు నావుడు, నజునియాజ్ఞకు బద్ధుఁడై బలారి
ప్రస్థితుండై యొక్క పట్టణంబున కేఁగి, వెదకి చుండఁగ నొక్క వీధిలోన

గీ. గన్నులకు విభ్రమము గొల్పుకన్య యొకతె, తానుఁ బసిఁడియు నాయమకడకుఁ జేరి
కలికి నీ వెవ్వరితవు నీస్కంధమందుఁ, గానఁబడుతట్టలో నేమి కలదు చెప్పుము. 541

సీ. అని యడుగుటయు నవ్వనజాయతేక్షణ, యార్య గోపికకన్యకను నేను
కలవు నాతట్టలోపల నవనీతంబు, క్షీరంబు దధియును గోరసమును
కై కొమ్ము నీ కేది కావలయునో యది, యొసఁగెద నని తేనె లొలుకఁ బలుకఁ
ద్రిదశనాథుఁడు కల్కి తీసికొందును నేను, దేని నేనియుఁ దట్ట దింపికొమ్ము

గీ. నాఁగ నాముగ్ధ యట్లె యొనర్చె నంత, జిష్ణువు దృఢంబుగను నామె చేయి పట్టి
లాగి కొనిపోవు చుండ నాలలన యేడ్చెఁ, గాలువలు గట్టఁ గాటుకకంటినీరు. 542

క. ఆయేడుపు నాలించియుఁ, జేయి వదలకుండఁ బట్టి శీఘ్రంబుగ న
త్తోయజగంధిని శక్రుఁడు, తోయజసంభవునికడకుఁ దోడ్కొని చనియెన్. 543

గీ. అట్లు చని యింద్రుఁ డాకన్య నబ్జభవుని, చెంత నుంచి తదీయవృత్తాంత మెల్ల
విన్నవింపంగ నది యెల్ల విని యజుండు, సంతసించుచుఁ జూచె నాయింతివంక. 544

సీ. అంతట నాకన్య యఖిలలోకవిమోహ, నాకారమున నలరారువాని
సకలప్రపంచప్రశంసితుం డగువాని, విశ్వాధినాథుఁ డై వెలయువాని
దేవతామునిబృందసేవితుం డగువాని, నఖిలవిద్యానిధి యైనవానిఁ
జతురాననునిఁ జూచి యతనిమీఁదను దన, కవ్యాజ మగురాగ మంకురింపఁ

గీ. దల్లిదండ్రుల మఱచి భ్రాతలను మఱచి, మఱచి బాంధవులను మేను మఱచి తుదకుఁ
దత్స్వరూపానుసంధానతత్పరాంత, రాత్మ యై బొమ్మవలె నిల్చె నజునియెదుట. 545

గీ. అంతట నజుండు కనుఁగొని హరిని శార్ఙ్గి, యిదిగో నాసతి గాయత్రి యేఁగుదెంచె
నేల యాలస్య మొనరింప నింక ననుడు, నాక్షణంబున లేచి యి ట్లనియె శౌరి. 546

గీ. దేవ నే నిచ్చువాఁడ నీదేవి నిపుడె, కొనుము గాంధర్వవిధిని నాఁగను విరించి
యట్లె గ్రహియించి శౌరి కన్యాప్రదాత, గాఁగ నాకన్యకను సభాంగణమునందు. 547

క. కనుఁగొని యధ్వర్యుని ని, ట్లనియె మహీసురవరేణ్యా యధ్వరకార్యం
బును నిఁక సాగింపుఁడు నాఁ, గను నధ్వర్యుండు కార్యకాలజ్ఞుం డై. 548

వ. ఋత్విగ్గణంబుతోడం గూడి యథావిధి యజమానునకును యజమానపత్నికిని యజ్ఞ
దీక్ష నొసంగి యజమానపత్నిని పత్నీశాలయందుఁ బ్రవేశింపంజేసె. 549

ఆ. అపుడు యజ్ఞవేదియందు నౌదుంబర, దండమును ధరించి తాల్చి హారిణ
చర్మమును సహస్రచండరశ్మిద్యుతి, తోడ రాజిలెను జతుర్ముఖుండు. 550

క. అంతట ఋత్విజు లెల్లరు, సంతోషముతోడ నడుపసాగిరి క్రతువుఁ
వింతగఁ జూచుచు నుండఁ బ్ర, శాంతిమెయిన్ దేవదైత్యసంఘము లెల్లన్. 551

క. హోత్రంబు నడుపు చుండఁగ, శ్రోత్రంబులు నిక్కఁ బెట్టి చూడఁ దొడంగెన్
జిత్రముగ మృగములును ద, త్సత్రమహత్త్వంబు నెన్న శక్యమె నాకున్. 552

క. అన్నోదకదాన మవి, చ్ఛిన్నమ్ము గ నెల్లరకును జేయఁబడియె నా
జన్నమున దానిపై భవ, మెన్నఁగఁ జాలండు కుండలీంద్రుం డేనిన్. 553

ఆ. అన్నపర్వతంబు లాజ్యతటాకముల్, పాయసహ్రదములు భక్ష్యభోజ్య
శాకసూపఘనులు సంఖ్యాతిగము లెంచ, నలవి గావు బ్రహ్మయాగమందు. 554

ఆ. భూప వేదఘోషములు హోమధూమముల్, హవ్యగంధములును నావరించె
దశదిగంగణముల ధాత్రధ్వరముఁ బోల్పఁ, దగినసవము లేదు జగములందు. 555

ఆ. అట్లు జరుగు చుండ నత్యద్భుతంబు గా, ధాత్రుసవన మట్టితరుణమందు
నేఁగుదెంచి గోపు లెల్లరుఁ దమపిల్ల, నచటఁ జూచి శోక మూవహిల్ల. 556

గీ. తల్లి నీపోక తెలియక తల్లడిల్లు, చున్నవారము మే మెల్ల నిన్ను నిటకుఁ
దోడుకొని వచ్చి యున్నట్టిదొంగ యెవఁడొ, చెప్పు మిప్పుడె వానికి జేటు మూడె.

సీ. ఎవఁడు నీకుఁ దగిల్చె నీలేడికొమ్ములు, నెవఁడు నీజడఁ గట్టె నెట్టి త్రాట
గట్టిత్రా డెవ్వఁడు కట్టెను నీమొల, కీపాకలోన ని న్నెవ్వఁ డుంచె
మిసిమి యొప్పారునీమేను గప్పడ కుండఁ, దవిలించె నీమునుఁ గెవఁడు నీకు
ముద్దులు గాఱునీమోమున కడ్డుగా, నేర్పడ నీవల యెవఁడు గట్టె

గీ. పలుక వే మమ్మ మాతోడఁ బలుక కుండ, నడ్డగించెనె ని న్నెవ్వఁ డైన నిచటఁ
గదలి రావమ్మయనుచుమహార్భటముననార్చుచుండుటయు వారి కడ కచ్యుతుండు వచ్చి.

సీ. గోపకులార మీశోపశోకంబులు, చల్లార్చికొని శాంతి సంఘటిల్ల
నాలకింపుండు నావ్యాహారములను మీ, క్షేమంబు వాంఛించి చెప్పు చుంటి
నను మీ రెఱుంగరు నారాయణుఁడ నేను, పోషించువాఁడను భువనములను
సకలప్రపంచసృష్టికరుం డగువిధాత, కొనియె మీపిల్లను దనకు సతిగ

గీ. నామె చేసినపూర్వపుణ్యంబువలన, నామెకు లభించె భర్తగా నబ్జసూతి
యామెకతమునఁ బావన మయ్యె గోప, వంశ మెల్లను మీ రేల వగవ నింకఁ. 559

—: విష్ణువు గోపకులమం దవతరించునట్లు గోపాలకులకు వర మొసంగుట :—

గీ. అనుడు నాగోపు లెల్ల నాహ్లాద మొంది, స్వామి నీ యస్మదీయవంశంబునందుఁ
బ్రభవ మొందెదవనట్లు వరం బొసఁగు, మనుటయును నట్లె యని విష్ణు వచ్యుతుండు.

సీ. అంతటఁ దనవార లైనగోపుల నెల్ల, గాయత్రి కని వామకరము సాఁచి
తలిదండ్రులార బాంధవులార సఖులార, కుండఁగాఁ బలుకు నాకొఱకు మీరు
నాభాగ్యవశమున నాకు సంప్రాప్తించె, సకలలోకాధీశుఁ డైన భర్త
కొలువంగ దేవతల్ కుశలంబుగా నుంటి, నెట్టిలోపమును లే దిచట నాకు

గీ. నేఁగు డిండ్లకు మనవారి కెల్లరకును, జెప్పుఁ డాహ్లాద మొదవ నాక్షేమవార్త
యని వచించుటయును విని యరిగి రిండ్ల, కెల్లగొల్లలుఁ దద్భాగ్య మెన్నుకొనుచు.

గీ. అంతటను యజ్ఞవేదిక నధివసించి, యజుఁడు గాయత్రితోడ నొప్పారుచుండఁ
దరుణము నెఱింగి పడసిరి ధరణిసురులు, వాంఛితార్థంబు లెల్లను వారివలన. 562

వ. అట్లు వాంఛితార్థంబులం బడసి వార లెవ్వరినిం జేరికొం గొనక నిరంకుశంబుగా నచ్చట వర్తింపం దొడంగిరి.

—: ఈశ్వరుండు విద్యాగర్వితబ్రాహ్మణగర్వము నణంచుట :—

సీ. ఆవిధి నచట నహంకారపూరితు, లై యున్నద్విజులయహంత యడఁప
నీశ్వరుం డాత్మలో నెంచి భిక్షుకవేష, మునఁ గేలను గపాలమును ధరించి
చనుదెంచి పరమేష్ఠిసభకు బ్రాహ్మణమధ్య, మునఁ గూరుచుండంగ భూమిసురులు
కనుఁగొని యాతనిఁ గను మావలకు వేవ, వెడలుము చో టిది వెఱ్ఱివాఁడ

గీ. యెవరు రానిచ్చి రిచ్చోటి కిట్టినిన్ను, బొమ్ము నెట్టించుకొనక శీఘ్రమ్మ యనుడు
మందహాసంబు చేయుచు నిందుమౌళి, వారి నెల్లను గని వెఱ్ఱివాఁడు బోలె. 564

గీ. అఖిలసంతృప్తిదాయక మైనబ్రహ్మ, యాగ మియ్యది నేను బ్రాహ్మణుఁడ నన్ను
నేఁగు మన నేల పొమ్మన నేల యొరుల, భుక్తి వెట్టింపుఁ డిపుడె నేఁ బోవువాఁడ.

క. అనవుడు భోజనశాలకుఁ, జను మట్టులె యైన నిందుఁ జన దుండఁగా
నని నెట్టుటయును విప్రులు, చనియెఁ గపాలంబు నుంచి శంకరుఁ డచటన్. 566

సీ. అపుడు కపాలంబు నాసదస్సునఁ జూచి, కలఁగుచు ఋత్విక్కు లాయ మెల్ల
హోమంబు చేయుట యుడిగి కపాలంబు, గలభూమి యాశౌచకలిత మనుచు
నూరక వీక్షించుచుండ నందొకవిప్రుఁ, డుత్థితుఁ డై హోమ ముడుగ నేల
యీకపాలంబు నే నిపు డెత్తి పాఱంగ, వైచి స్నానము చేసి వచ్చువాఁడ

గీ. ననుడు నట్టులె కావింపు మని సదస్యు, లెల్లరును బల్కుటయు నమ్మహీసురుండు
కదలిపోయి కపాలంబుకడకు దాని, నెత్తఁగనె పుట్టె యట నుండె నిం కొకండు. 567

గీ. అదియు నెత్తంగ మఱియొక్కఁ డచట నుండె, నదియు నెత్తంగ వేఱొక్కఁ డచట నుండె
నదియు నెత్తంగ నింకొక్కఁ డచట నుండె, నదియు నెత్తంగ నొండొక్కఁ డచట నుండె.

గీ. ఆపగిది వేయిపుత్త్రుల నాతఁ డెత్తి, యలయుటయుఁ బుట్టె యింకొక్కచోట నుండె
దాని కద్భుతమొంది సదస్యు లెల్ల, నది యుమావల్లభునిమాయ యని తలంచి. 569
క. మహనీయ యడఁచితివి మా, యహంత యంతయును నస్మదపచారములన్
సహియించి యాగము నను, గ్రహింపు మింకఁ బూర్తి నొందఁగా నని వేఁడన్. 570
క. శరణాగతసంరక్షణ, పరుఁ డైన కపాలపాణి ప్రత్యక్షుం డై
ధరణీసురులార యధ్వర, పరిపూర్తికి మీరు వలదు భయమును జెందన్. 571
గీ. తగ దె యుండఁ గపాల మధ్వరధరిత్రి, నట్టు లైనఁ బురోడాశ మగుట యెట్లు
స్విష్టకృద్భాగ మర్పణచేసి నాకుఁ, జేయుఁ డఖిలంబుగూడను సిద్ధి నొందు. 572
క. అని చెప్పుటయును దచ్చా, సనమును దలఁ దాల్చి యగ్రజన్ములు చేయం
గను దొడఁగి రెల్లు చేయం, గను యుక్తము యట్లె తన్మఖక్రియ లంతన్. 573

—: సావిత్రి బ్రహ్మాదుల మశపించుట :—

సీ. కావించుకొని గృహకార్యంబులను నెల్ల, సావిత్రి పరివారసహిత యగుచుఁ
జనుదెంచె నధ్వరశాల కుత్సాహంబు, దీపింపఁ దనతేజు దెసల నిండ
నామెరాకను గాంచి యమరాధిపుఁడు గుండె, దడ పుట్ట నొకచోట దాఁగికొనియె
కమలాసనుఁ డధోముఖంబుగఁ గూర్చుండె, సిగ్గు చెందిరి సదాశివుఁడు హరియు
గీ. నజునిపార్శ్వంబునందు గాయత్త్రి యొదిఁగి, యొదిఁగి కూర్చుండె నధ్వర్యుఁ డూర కుండె
మిగిలియుండినఋత్విజుల్ దిగులువడిరి, నిర్గళితచేష్ట యై యుండె నిఖిలసభయు. 574
గీ. అప్పు డచ్చట జరుగు చున్నట్టికార్య, మంతయును జూచి సావిత్రి యాఁపరాని
యాగ్రహం బుద్భవింపంగ నాత్మలోన, నీక్షణంబులు ముఖమును నెఱ్ఱవాఱ. 575
గీ. ఒక్కకార్తికపూర్ణిమఁ దక్క నితర, దినములం దెక్కడను గూడ ద్విజులు పూజ
సలుప కుండెదునట్లు స్రష్టకు నొసంగి, శాపమును ముందుఁ బిదప వాసవునిఁ జూచి.
క. పురుహూత నీవు రణమునఁ, బరిభవముల నొందుచును విపక్షులవలనన్
దురితఫలంబు గ స్వర్గముఁ, బరిపాలించెదవుగాక పరితాపముతోన్. 577
వ. అని శపించి జనార్దనునిం గనుంగొని. 578
సీ. వైకుంఠ భృగుశాపవశమున జన్మించు, నపుడు మానవుఁడ వై యవని నీవు
పరుఁ డెత్తుకొనిపోవఁ బత్నిని నడవిలోఁ, బరితపింపుము సతీవిరహమునను
యదుకులంబునఁ బుట్టునపుడు కృష్ణుండ వై, పసువులఁ గాచుచు బ్రదుకు మనుచు
శపియించి పిదప నీశ్వరునిఁ జూచి గిరీశ, దారుకాటవి నున్నతఱిని నిన్ను
గీ. మునులు శపియింప నాకతంబునఁ ద్వదీయ, లింగ మిలపై నిఁ బడి పుంస్త్వభంగ మొదవ
బ్రదికెదవుగాక యనుచు శాపం బొసంగి, యవల నీక్షించి వీతిహోత్రాననంబు. 579
గీ. వహ్ని జ్వలియించుఁగాక భవద్రసజ్ఞ, యధికముగను నమేధ్యంబులందు మఱియుఁ
ద్రావ్యభుగవుగాక రుద్రవీర్యంబు ననుచుఁ, దిట్టి పిమ్మట నటనున్నద్విజుల్గఁ గాంచి. 580

సీ. పాఱుఁగార పరాన్నభక్షకు లగుచును, స్వగృహంబులందు భోజనము మాని
తిరుగుచు క్షేత్రముల్ తీర్థంబులును సందుఁ, గొనుచు మహాదానముల్ కోటి కోటి
యొనరించుచును నగ్నిహోత్రంబును బ్రతిగ్ర, హార్థంబుగ సమాజ్యాదిజనముల
నొనరించుచును ధనార్జనము వ్యర్థముగఁ జేయుచును వ్యర్థముగఁ జేయుచును స్వాయువు
గీ. చిట్టచివరకు మరణంబుఁ జెంది ప్రేత, లయ్యెదరుగాక యని తిట్టి యనఁ జూచి
భార్గవిని లక్ష్మి నీచులపజ్జఁ జేరి, బ్రతికెదవుగాక యనుచు శాపం బొసంగె. 581
సీ. అటుమీఁద నింద్రాణియందు దృష్టిని బెట్టి, పౌలోమి నీభర్త బ్రహ్మహత్య
గావించి తత్పాపకర్మఫలంబును, ననుభవించుచు నుండునవసరమున
నాకాధిపత్యంబు నహుషుండు గైకొని, నిన్నుఁ బత్నిగా నుంచుకొనఁగఁ గోర
నప్పుడు గతి లేక యల్లాడుచు వసించె, దవుగాక గురుని సద్మంబునందు
గీ. నని శపించి కనుంగొని హైమవతిని, ద్రిదశపత్నుల నెల్లను సుమతులార
వంధ్యలై యుండెదరుగాక వనితలందు, మీకుఁ దలవంపు గలుగంగ మీర లెల్ల.
క. అని శాప మిచ్చి యాస్థల, మున నిలువక యొక్కత్రుటియుఁ బుష్కరతీర్థం
బున నున్నయజ్ఞగిరికిన్, జని యచ్చట నిలిచె శాంతి సమకూరంగన్. 583

—: సావిత్ర్యష్టోత్తరశతనామతీర్థకథనము :—

సీ. అంతట మాధవుం డా శైలమున కేఁగి, యాయమ్మకుఁ బ్రణామ మాచరించి
యామెముంగలను బద్ధాంజలి యై నిల్చి, చిత్తంబునను భక్తి చిప్పరలొత్త
దేవి నీ వుండనితావు కెంతయు లేదు, త్రైలోక్యమును నీవ తలఁచిచూడ
నైనను నీ వనేకాకారములతోడ, నున్నచోటులు కొన్ని విన్నవింతు
గీ. చిత్తగింపుము పుష్కరక్షేత్రమందు, నుంటి సావిత్రి యనుపేర నుంటి లలిత
యనెడుపేరఁ బ్రయాగమునందుఁ గాశి, యందు నుంటి విశాలాక్షి యనెడుపేర. 584
గీ. తల్లి యుంటివి గంధమాదనమునందుఁ, గామికాహ్వయమున విశ్వకాయ యనెడి
పేర నంబరమునఁ గామచారిణి యను, నామధేయముతోడ మందరమునందు. 585
సీ. హాస్తినాపురమునయందు జయంతి వై, రంభ వై మలయపర్వతమునందు
గోమంతమునయందు గోమతి వై మహో, త్కట వయి చైత్రరథంబునందుఁ
గాన్యకుబ్జంబున గౌరి వై నంద వై, హిమవచ్ఛిలోచ్చయపృష్ఠమందు
భద్రేశ్వరమునందు భద్ర వై మాధవీ, దేవి వై శ్రీశైలతీర్థమందు
గీ. బిల్వపత్త్రిక వగుచును బిల్వకమునఁ, గమల వగుచును గమలాలయమున విమల
వగుచుఁ బురుషోత్తమక్షేత్రమందుఁ గుముద, వగుచు మానసతీర్థమునందు నుంటి.
సీ. నైమిశారణ్యంబునను లింగధారిణి, వై జయ వై వరాహాద్రియందు
స్థానేశ్వరమున భవాని వై కాళి వై, కాలంజరం బను శైలమందు

గయలోన మంగళ వయి సుపార్శ్వమున నా, రాయణి వయి సహస్రాక్షమందు
నుత్పలాక్షి వయి మహోత్పల వై హిర, ణ్యాక్షంబునందు వింధ్యంబునందు

గీ. వింధ్యవాసిని వగుచును విపులమందు, విపుల వగుచుఁ బ్రచండ వై వేగలమున
నుమ వయి వినాయకంబున రమణ వగుచు, రామతీర్థంబునం దుంటి ప్రాభవమున.

సీ. కోటితీర్థమునందుఁ గోటవి వై నాగ, బంధనమందు సుగంధ వగుచుఁ
జిత్రకూటంబున సీత వై రుక్మిణీ, దేవి వై ద్వారవతీపురమున
చంద్రిక వై హరిశ్చంద్రంబునను బ్రిసం, ధ్యాదేవి వగుచుఁ గుబ్జామ్రకమునఁ
గార్తికేయమున శాంకరి వగుచును మార్గ, దాయిని వగుచుఁ గేదారమందు

గీ. సహ్యమున నేకవీర వై చంద్రభాగ, యందుఁ గల వయి యేకామ్రమమందుఁ గీర్తి
మతి వయి సరస్వతిని దేవమాత వగుచు, నభయ వై యుష్ణతీర్థమునందు నుంటి.

సీ. మాండవ్యమునయందు మాండవి వగుచు మ, హాపద్మ వగుచు మహాలయమునఁ
గృతశౌచమందు సింహిక వగుచును భద్ర, కాళిక వగుచు గోకర్ణమందు
నమరకంటకమునయందుఁ జండిక వయి, మాహేశ్వరంబున స్వాహ వగుచుఁ
బారతటంబునఁ బార వై మధురలో, దేవకి వగుచు బృందావనమున

గీ. రాధ వగుచును జాలంధరంబునందు, విశ్వముఖి వగుచును గరవీరతీర్థ
మున మహాలక్ష్మి వై సింధువనమునందు, లక్ష్మి వగుచును నుంటి సలక్షణముగ.

ఆ. రుద్రకోటియందు రుద్రాణి వయి శివ, చక్రతీర్థమందుఁ జండ వగుచు
భీమ వగుచుఁ దుహినభూమీధ్రమున వేణ, యందు నమృత వగుచు నలరు చుంటి.

సీ. ఉత్తరకురువులం దోషధి వగుచుఁ గా, శ్మీరమండలమున మేధ వగుచు
తార వై కిష్కింధధరమం దనంత వై, భరతాశ్రమమున సుభద్ర వగుచు
సింధుసంగమమున శివలింగమందు జ, నప్రియ వగుచుఁ బిండారకమున
ధృతి వయి సిద్ధిదాయిని వయి యచ్ఛోద, మందు వస్త్రేశ్వరమందుఁ దుష్టి

గీ. వగుచును గపాలమోచనమందు శుద్ధ, వగుచుఁ గాయావరోహణమందు మాత
వగుచును విపాశయం దమోఘాక్షి వగుచు,యమునయందు మృగావతి వగుచు నుంటి

క. ధ్వని వయి శంఖోద్ధారం, బున సన్నతి వగుచు లలితమునఁ గర్కోటం
బున ముకుటేశ్వరి వగుచున్, దనరితి వై శ్రవణగృహమునను నిధి వగుచున్. 592

ఆ. దేవి పుష్టి వగుచు దేవదారువనంబు, నందు వై ద్యనాథమం దరోగ
వగుచుఁ గపిల వై మహాలింగమునఁ బ్రభ, వగుచు సూర్యబింబమందు నుంటి.

ఆ. ఊర్వశి వయి బదరి నుంటివి మన్మథ, వగుచు హేమకూటమందు నుంటి
పుండ్రవర్ధనమునఁ బాలిఁచితి పాటలా, దేవి వగుచు నిను నుతింప వశమె. 594

సీ. పుష్కరావతి వయి పోలించితివి ప్రభా, స, మందు వరారోహ వగుచు నుంటి
సోమేశ్వరమునందు సామలలోఁ దిలో, త్తమ వయి యుంటివి యింద్రాణి వగుచు

దేవలోకంబునఁ దేజరిల్లితి వుంటి, బ్రహ్మాస్యమందు సరస్వతి వయి
వందనీయ వయి యశ్వత్థంబునం దుంటి, శివపార్శ్వమునఁ బార్వతి వయి యుంటి
గీ. యుత్పలావర్తకమునందు నుంటి లోల, వగుచు సతులం దరుంధతి వగుచు నుంటి
బ్రహ్మకళ వయి యుంటి చిత్రంబునందు, సర్వదేవాలయము దుంటి శక్తి వగుచు. 595

సీ. అమ్మ గంగాద్వారమందు హరిప్రియ, వై పొల్చితివి కుశద్వీపమందుఁ
తనరు చుంటివి కుశోదక వయి కిర్ణిక, మునఁ బురుహూతి వై యొనయు చుంటి
వమరు చుంటివి త్రికూటమునందు రుద్రసుం, దరి వయి దేవికాతటమునందు
నెగడు చుంటివి నందిని వయి సాలగ్రామ, మందు మహాదేవి వగుచు నుంటి
గీ. సత్యవాదిని వగుచు నెసంగు చుంటి, కమలమునందుఁ బద్మోష్ణీయం దమరు చుంటి
పింగళేశ్వరి వగుచు దీపించు చుంటి, వైష్ణవీదేవి వై మాతృవర్గమందు. 596

గీ. తల్లి పరమేశ్వరి వయి పాతాళమందు, వెలయు చుంటి గాయత్రి వై వేదవదన
మందు నుంటి మహేశ్వరి వగుచు నుంటి, తేజరిలుచు మహాకాలతీర్థమందు. 597

క. అని సంస్తవ మొనరించుట, యును విని సావిత్రి కరుణ యొదవెడిదృష్టిం
గనుఁగొని జనార్దనుని ని, ట్లనియెను మాధవ ప్రమోద మయ్యెను నాకున్. 598

సీ. ఈవు కావించినయేతదష్టోత్తర, శతనామతీర్థసంస్తవము వినిన
వినిపించినను బఠించిన జపించిన మహా, పాపాత్ము లేని నిష్పాపు లగుచు
నిహలోకసౌఖ్యంబు లెల్ల ననుభవించి, పరలోకమున బ్రహ్మపదము నొంది
కల్పంబు గడచుదాఁకను నక్కడనె యోల, లాడు చుందురుగాక హర్షజలధి
గీ. నీ కజేయత్వ మొనగూడుఁగాక యనుచు, నిచ్చి వరములు వత్స నీ వేగి యింక
విధిముఖంబును బూర్తి గావింపు మనియె' నంతటను వాసుదేవుఁ డాయమకు మ్రొక్కి.

క. చనుదెంచి యజ్ఞవాటికి, జనవర సావిత్రి సుప్రసన్నతను వహిం
చినవార్తఁ దెలిపి మించెను, వనరుహసంభవుని హర్షవారిధి లోనన్. 600

—: బ్రహ్మదులకు గాయత్రి వరంబు లిచ్చుట :—

సీ. అంతట గాయత్రి యందఱు వినుచుండ, వీక్షించుచును సభ నిట్టు లనియె
భర్తృసాన్నిధ్యప్రభావంబుచేతను, సమకూరె వరదానశక్తి నాకు
సావిత్రిచేతను శప్తులై నట్టివా, రల కెల్ల నేను వరంబు లిత్తు
సృష్టికర్తను ప్రతిష్ఠించువారలును పూ, జించువారలును గీర్తించువారు
గీ. దారసుతహితధనధాన్యదాసవర్గ, సహితు లగుచును నైహికసౌఖ్య మెల్ల
ననుభవించి యనంతరమందు బ్రహ్మ, సదనమం దుండెదరుగాక శాశ్వతముగ. 601

గీ. ఎవరు కార్తికపూర్ణిమాదివసమందు, బ్రహ్మరథమును బట్టి పురంబులందుఁ
ద్రిప్పుచును భక్తితోఁ జతుర్వేదపాఠ, ముల నొనర్తురో వారికిఁ గలుగు ముక్తి. 602

గీ. అపరవర్ణుఁడు తాఁకక యజునిరథము, రథము నీడ్చెడిశ్రోత్రియబ్రాహ్మణులకుఁ
జేసె నేని సపర్య తాఁ జెందుఁగాక, బ్రాహ్మణోత్తము లొందెడిపరమపదము. 603

క. అని పలికి పురందరునిం, గనుఁగొని దేవేంద్ర నీ వకంటకరాజ్యం
బును నేలుదుగాక జనా, ర్దనముఖదేవాధిపతులదాక్షిణ్యమునన్. 604

సీ. అని వరం బిచ్చి కన్గొని హృషీకేశుని, నచ్యుత నీవు రామాహ్వయమున
క్షితిలోన నవతరించినయప్పు డసురసం, హారంబు గావింప నడవి కేఁగ
నపుడు నీతన్వంగి నపహరించినరాక్ష, సుని సమూలముగ నాశన మొనర్చి
మరలఁ గైకొని యాయమను నయోధ్యకు వచ్చి, పదికొండువేలయబ్దంబు లిలను

గీ. బాలన మొనర్చి జగ మెల్లఁ బ్రస్తుతింపఁ, బిదప నీధామమున కరిగెదవుగాక
యవనిఁ గృష్ణుఁడ వై పుట్టినపుడు సకల, లోకపూజ్యుఁడ వై రాజిలుదువుగాక. 605

సీ. అని వరం బిచ్చి రుద్రునిఁ గనుంగొని శర్వ, త్వల్లింగ మర్చింపఁ దగిన దగుచుఁ
బూజించువారికిఁ బురుషార్థముల నెల్లఁ, గోర కుండఁగనె చేకూర్చుఁగాక
యని వరంబు నొసంగి యగ్నిహోత్రునిఁ జూచి, జ్వలన భవన్ముఖద్వారమునను
నారగింతురుగాక హవ్యంబు సురలెల్ల, నని వరం బిచ్చి బ్రాహ్మణులఁ గాంచి

గీ. ధరణిసురులార నను మీరు తలఁచికొన్న, మాత్రమునఁ బావను లయి సమస్తజనుల
నుద్ధరింతురుగాక మీ కొసఁగి రేని యన్నపానాదులను దృప్తి యామతిల్ల. 606

క. చేసినను స్వైరముగఁ బే, రాసంబడి దుష్ప్రతిగ్రహంబులు గాయ
త్రీసారమాత్రమున క్షో, ణీసురుఁడు దహించుఁగాక నిఖిలాఘములన్. 607

గీ. సకలలోకంబులకు నేను జనని నగుచు, నుండు నష్టాక్షరాకృతి నొంది సర్వ
వేదపాదవిభూషణాన్విత నైన, నన్ను భావించువార లెన్నటికిఁ జెడరు. 608

సీ. అని పల్కి లక్ష్మినిఁ గనుఁగొని భార్గవి, నీవు వీక్షించిన నీచుఁ డేని
గౌరవార్హుండగుఁగాక యెల్లరుఁగూడ, నాశ్రయింతురుగాక యతనిపంచ
నీవు చూడక యున్న నెంతవాఁ డేనియు, బహుదుఃఖములపాలఁ బడునుగాక
యని వరంబు నొసంగి యగజాముఖామర, కాంతావతంసవర్గమును గాంచి

గీ. సుందరీమణులార మీయందఱకును, నెన్నఁడును ననపత్యతాహేతు వైన
శోక ముదయింప కుండునుగాక యనుచు, వరము దయచేసి పౌలోమివంకఁ జూచి.

గీ. అమ్మ యింద్రాణి నినుఁ గోరినందువలన, నహుషుఁ డహియగు నాకారణమున మరల
నచిరకాలంబుననె స్వర్గమందు నీవు, భర్తతోఁ గూడుకొని సుఖపడెదుగాక. 610

వ. అని వరం బిచ్చి యూరకుండుటయు మహేశ్వరుం డాయమకు సాష్టాంగప్రణామంబు
గావించి చేతులు గట్టుకొని యెదుట నిలువంబడి. 611

సీ. తల్లి గాయత్రి వేదములు శాస్త్రములు పు, రాణము లఖిలాక్షరములు నీవ
సిద్ధివి నీవ లక్ష్మివి నీవ సంధ్యవు, నీవ పుష్టివి నీవ నీవ క్షమవు

ప్రీతివి నీవ కీర్తివి నీవ కాళరా, త్రివి నీవ బ్రహ్మచారిణివి నీవ
వేదమాతవు నీవ వివిధరూపవు నీవ, విద్యల కెల్లను విద్య నీవ
గీ. నీవ బ్రహ్మాణివి యఖిలవందితవు నీవ, నీవ దీక్షవు శోభవు నీవ యజ్ఞ
దక్షిణవు నీవ పంచభూతములు నీవ, నీవ పరమేశ్వరివి దయానిధివి నీవ. 612

క. నీవె సరస్వతి యనఁగను, సావిత్రి యనంగ నీవె జయయు విజయయున్
నీవె భవద్వ్యతిరిక్తము, హావస్తు వొకండుఁగూడ నగపడ దెందున్. 613

క. గాయత్రి భక్తజనులకు శ్రేయము నొనగూర్ప నవతరించితి నిన్నున్
బాయక భజించుమతి దయ, చేయుము భవబాధ లుడుగఁ జేయుము మాకున్.

సీ. అని నుతించుటయును నామె సంతస మొంది, వత్స నన్ను భజించువార లెల్లఁ
బొందక బంధనంబును శత్రుభయమును, వ్యాధియు నాధియు నాపదయును
సర్వకామసమృద్ధి సమకూర వర్ధిల్లు, దురుగాక నిత్యసంతోష మొదవ
మఱియును గార్తికమాసపూర్ణిమ నాడు, సత్యాంతమును బ్రియం బగుటఁజేసి
గీ. యాదినంబున నాపూజ యాచరించు, నట్టివారికి నేను బ్రత్యక్షముగను
సాయపడుచుందు సాయంబు చేయ వలసి, నట్టిసమయంబు లందెల్ల నని వచించె.

వ. అంతటఁ బితామహుండు యథాశాస్త్రంబుగా నియమితకాలంబునకు యజ్ఞపూర్తిం గావించె నని చెప్పుడు భీష్ముం డి ట్లనియె. 616

గీ. ఎవరొ ఋత్విజులు విరించిసవనమందు, నేమి దక్షిణ వారలకీయఁబడెనొ
స్రష్ట నివసించు చుండెడిస్థలము లేవొ, యెపుడు వచ్చెనొ సావిత్రి యెఱుఁగఁ జెపుమ.

వ. అని యడుగుటయుఁ బులస్త్యుండు స్మేరాననుం డై శాంతనవునిం జూచి రాజా పితామహునియజ్ఞంబునందు, బ్రహ్మ బ్రాహ్మణాచ్ఛంసి పోత ఆగ్నీధ్రుఁడు ననునలువురును బ్రహ్మశ్రేణిగను నుద్గాత ప్రత్యుద్గాత ప్రతిహర్త సుబ్రహ్మణ్యుఁడు ననునలువురును నుద్గాతృశ్రేణిగను హోత మైత్రావరుణి అచ్ఛావాకుఁడు గ్రావుఁడు ననునలువురును హోతృశ్రేణిగను నధ్వర్యుఁడు ప్రతిప్రస్థాత నేష్ట యున్నేత యను నలువురును నధ్వర్యుశ్రేణిగను నేర్పడిరి. అందు శ్రేణిప్రథము లగుబ్రహ్మ యుద్గాత హోత యధ్వర్యుఁడు ననునలువురును యజ్ఞవాహకులుగను దత్తద్ద్వితీయాదిశ్రేణిగతు లగువారలు వారలకు యథాక్రమముగఁ బరివారవర్గములుగను నేర్పడిరి. వారలలో నారదుండు బ్రహ్మ యయ్యె. అంగిరుండు నుద్గాత యయ్యె. భృగువు హోత యయ్యె. పులస్త్యుండు నధ్వర్యుఁ డయ్యె. గౌతముండు బ్రాహ్మణాచ్ఛంసి యయ్యె. దేవరాతుండు పోత యయ్యె. దేవలుం డాగ్నీధ్రుం డయ్యె. పులహుండు ప్రత్యుద్గాత యయ్యె. నారాయణుండు ప్రతిహర్త యయ్యె. అత్రి సుబ్రహ్మణ్యుం డయ్యె. వసిష్ఠుండు మైత్రావరుణి యయ్యె. క్రతువు నచ్ఛావాకుం డయ్యె. చ్యవనుండు గ్రావుం డయ్యె. శిబి ప్రతిప్రస్థాత యయ్యె. బృహస్పతి నేష్ట యయ్యె. సాంశపాయనుఁ

డున్నేత యయ్యె. సపుత్రపౌత్రుం డగుధర్ముండు సదస్యుం డయ్యె. భరద్వాజుఁడు శమీకుఁడు పురుకుత్సుఁడు యుగంధరుఁడు నేణకుఁడు తాండికుఁడు కోణుఁడు కుతపుఁడు గార్గ్యుఁడు వేదశిరుఁడు ననుపదుగురుమహర్షులు చమసాధ్వర్యు లైరి. అగస్తిమార్కండకణ్వాదితపోధనులు పుత్రపౌత్రబంధుశిష్యసమేతంబుగా రాత్రిందివంబును దత్తదధ్వరకర్మకలాపనిర్వర్తనజాగరూకు లై ప్రవర్తిల్లం దొడంగిరి. యజ్ఞావభృథావసానంబున బ్రహ్మకుఁ బూర్వదిక్కును హోతకు దక్షిణదిక్కును నధ్వర్యునకుఁ బశ్చిమదిక్కును నుద్గాతకు నుత్తరదిక్కును యజ్ఞవాహకులును బ్రథమశ్రేణీగతులును నగునలువురకును నలువదియెనిమిదిగోవులును ద్వితీయశ్రేణీగతు లగునలువురకును నిరువదినాలుగుగోవులును దృతీయశ్రేణీగతు లగునలువురకును బదునాఱుగోవులును జతుర్థశ్రేణీగతు లగునలువురకును బంద్రెండుగోవులును మొత్తము నూఱుగోవులను దక్షిణగా నొసంగి తత్సంఖ్యాక్రమంబున గ్రామంబులను బరిజనంబులను నొసంగి మిగిలినసర్వస్వంబును సదస్యులకును యజ్ఞకర్మకలాపనిర్వాహకులకును నిచ్చి ప్రజాపతులకు దక్షుండును దేవతలకు శక్రుండును గ్రహంబులకుఁ బ్రభాకరుండును నక్షత్రంబులకు సోముండును రసంబులకు వరుణుండును నదులకు సముద్రుండును ధనమునకుఁ గుబేరుండును భూతంబులకుఁ బినాకియును మానవులకు మనువును బక్షులకు గరుడుండును ఋషులకు వసిష్ఠుండును నధిపతులుగా నుండునట్లు వరంబు లొసంగి మాధవసదాశివులం గాంచి. 618

సీ. హరిహరులార మీ రన్యోన్యమును నెడ, బాటు లేకుండ నెప్పటికిఁగూడ
నుర్విలో నుండెడి సర్వతీర్థములందు, నివసించెదరు పూజనీయు లగుచు
లేకున్న యెడ మీరు కాక యుండును గాక, తీర్థనామార్హ మేదియును గూడ
తీర్థనామము గల్గి దీపించుఁగాక లిం, గంబును బ్రతిమయుఁ గలుగుచోట

గీ. మిమ్ముఁ బూజించుధన్యుఁడు మృత్యుభయము
రోగభయమును బంధువియోగభయము
శత్రుభయమును క్షుత్పిపాసాభయంబుఁ
జెందక సుఖించుచును ముక్తి నొందుఁగాక. 619

గీ. అని వరంబు లొసంగి సింహాసనంబు, నధివసింపంగ హరుఁ డిట్టు లనియె దేవ
యెట్టినామంబులను దాల్చి యెచట నెచట, నీవు వసియించుచుందువో యెఱుఁగఁ జెపుమ

క. అని వేఁడుటయును నజుఁడి, ట్లనియె నుమానాథ జనుల కందఱకును మే
లొనగూర్ప నెంచి ప్రశ్నిం, చిననీమతి కేను సంతసించితి వినుమీ. 621

—: అష్టోత్తరశతబ్రహ్మస్థాననామకథనము :—

వ. పుష్కరంబున సురశ్రేష్ఠుం డనుపేరను గయయందుఁ జతుర్ముఖుం డనుపేరను గాన్యకుబ్జంబున దేవగర్భుండను పేరను గావేరియందు సృష్టికర్త యనుపేరను నందీపురియందు

బృహస్పతి యనుపేరను బ్రభాసమునందుఁ బద్మజన్ముఁ డనుపేరను వాసరియందు
సురప్రియుం డనుపేరను ద్వారవతియందు ఋగ్వేదుం డనుపేరను సైంధవంబునందు
భువనాధిపుం డనుపేరను పౌండ్రకంబునందుఁ బుండరీకాక్షుం డనుపేరను హస్తినా
పురంబునందుఁ బింగాక్షుం డనుపేరను జయంతియందు విజయుం డనుపేరను బుష్క–
రావతంబునందు జయంతుఁ డనుపేరను నుగ్రంబునందుఁ బద్మహస్తుం డనుపేరను
శ్యామలయందు భవోరుద్రుం డనుపేరను వహిష్మత్క్షేత్రంబునందు జనానందుం
డనుపేరను గాంతిపురియందు జనప్రియుం డనుపేరను పాటలీపుత్రంబునందు బ్రహ్మ
యనుపేరను ఋషికుండంబునందు ముని యనుపేరను మహీశాసోప్యంబునందుఁ
గుముదుం డనుపేరను శ్రీనివాసితంబునందు శ్రీకంఠుం డనుపేరను గామరూపంబు
నందు శుభాకార్యుం డనుపేరను వారాణసియందు శివప్రియుం డనుపేరను మల్లికా
ఖ్యంబునందు విష్ణు వనుపేరను మహేంద్రమందు భార్గవుం డనుపేరను గోనర్దంబు
నందు స్థవిరాకారుం డనుపేరను నుజ్జయినియందుఁ బితామహుం డనుపేరను గౌశాంబి
యందు మహాబోధి యనుపేరను నయోధ్యయందు రాఘవుం డనుపేరను జిత్రకూ
టంబునందు మునీంద్రుం డనుపేరను వింధ్యపర్వతంబునందు వారాహుం డనుపేరను
గంగాద్వారంబునందుఁ బరమేష్ఠి యనుపేరను హిమవత్పర్వతంబునందు శంకరుం
డనుపేరను దేవికయందు స్రుచాహస్తుం డనుపేరను జతుష్పథంబునందు స్రువహస్తుం
డనుపేరను బృందావనంబునందుఁ బద్మపాణి యనుపేరను నైమిషంబునందుఁ గుశహస్తుం
డనుపేరను గోప్లక్షంబునందు గోపీంద్రుం డను పేరను యమునాతటంబునందు సుచం
ద్రుం డనుపేరను భాగీరథియందుఁ బద్మతను వనుపేరను జనస్థలంబునందు జనానందుఁ
డనుపేరను గోంకణంబునందు మద్రాక్షుం డనుపేరను గాంపిల్యంబునందుఁ గనకప్రియుం
డనుపేరను ఖేటకంబునందు నన్నదాత యనుపేరను గుశస్థలంబునందు శంభుం డను
పేరను లంకయందుఁ బులస్త్యుం డనుపేరను గాశ్మీరంబునందు హంసవాహనుం డను
పేరను నర్బుదంబునందు వసిష్ఠుం డనుపేరను నుత్పలావతంబునందు నారదుం డను
పేరను మేధకంబునందు శ్రుతిదాత యనుపేరను బ్రయాగంబునందు యజుషాంపతి
యనుపేరను యజ్ఞంబునందు సామవేదం బనుపేరను మధురంబునందు మధురప్రియుం
డనుపేరను నంకోలకంబునందు యజ్ఞగర్భుం డనుపేరను బ్రహ్మవాహంబునందు సుత
ప్రియుం డనుపేరను గోమంతంబునందు నారాయణుం డనుపేరను విదర్భయందు
ద్విజప్రియుం డనుపేరను ఋషివేదంబునందు దురాధర్షుం డనుపేరను బంపయందు ముర
మర్దనుం డనుపేరను విరజయందు మహారూపుం డనుపేరను రాష్ట్రవర్ధనంబునందు
సురూపుం డనుపేరను మాలవ్యయందుఁ బృథూదరుం డనుపేరను శాకంభరియందు
రసప్రియుం డనుపేరను బిండారకంబునందు గోపాలుం డనుపేరను భోగవర్ధనంబునందు
శుష్కంధుఁ డనుపేరను కాదంబకంబునందుఁ బ్రజాధ్యక్షుం డనుపేరను సమస్థలంబునందు

దేవాధ్యక్షుం డనుపేరను భద్రపీఠంబు నందు గంగాధరుం డనుపేరను సుపీఠంబునందు జలమాలికుం డనుపేరను త్ర్యంబకంబునందుఁ ద్రిపురాధీశుం డనుపేరను శ్రీపర్వతంబునందుఁ ద్రిలోచనుం డనుపేరను బద్మపురంబునందు మహాదేవుం డనుపేరను గలాపంబునందు వైధసుం డనుపేరను శృంగిబేరపురంబునందు శౌరి యనుపేరను గలాపురియందు విరూపాక్షుం డనుపేరను ధూతపాతకంబునందు గౌతముం డనుపేరను దండమాల్యవత్పర్వతంబునందు హంసనాథుం డనుపేరను వాలికంబునందు ద్విజేంద్రుం డనుపేరను నింద్రపురియందు దేవనాథుం డనుపేరను ధూతాపాఢియందు ధురంధరుం డనుపేరను లంబయందు హంసవాహుం డనుపేరను జండయందు గరుడప్రియుం డను పేరను మహోదయంబునందు మహాయజ్ఞుం డనుపేరను యూపకేతనంబునందు సుయజ్ఞుం డనుపేరను బద్మవనంబునందు సిద్ధేశ్వరుం డనుపేరను విభయందుఁ బద్మబోధనుం డనుపేరను దేవదారువనంబునందు లింగం బనుపేరను నుదక్పథంబునందు నుమాపతి యనుపేరను మాతృస్థానంబునందు వినాయకుం డనుపేరను నలకయందు ధనాధిపుం డనుపేరను త్రికూటంబునందు గోనర్దుం డనుపేరను బాతాళంబునందు వాసుకి యనుపేరను గేదారంబునందుఁ బద్మాధ్యక్షుం డనుపేరను గుష్మాండంబునందు సురతప్రియుం డనుపేరను భూతవాపియందు శుభాంగుం డనుపేరను సావలియందు భషకుం డనుపేరను నక్షరంబునందుఁ బాపహ యనుపేరను నంబికయందు సుదర్శనుం డనుపేరను వరదయందు మహావీరుం డనుపేరను గాంతారంబునందు దుర్గనాశను పేరను విరజయందుఁ బద్మనాభుం డనుపేరను వృకస్థలంబునందు సువృద్ధుం డను వటకంబునందు మార్కండుం డనుపేరను రోహిణియందు నాగకేతనుం డనుపేరను బద్మావలియందుఁ బద్మగృహుం డనుపేరను గగనంబునందుఁ బద్మకేతనుం డనుపేరను నష్టోత్తరశతస్థానంబులందును నష్టోత్తరశతనామంబులతోడ వెలసి యున్నవాఁడ. 622

క. ఈస్థానంబులలోపల, నేస్థానంబందు నైన నెవ డేనియు న
న్నాస్థమెయిం బూజించిన, సుస్థిరధామమున నతఁడు సుఖి యై యుండున్. 623

వ. అని చెప్పుటయు మహేశ్వరుఁ డమందానందముం జెందె నింక సావిత్రీవిషయముం జెప్పెద. వినుము. 624

క. మనజభవుం డధ్వరముం, బొనరించినపిదప విరహమును నైపఁగ లే
మిని సావిత్రిని దలఁచుచు, మనమున నిట్లనియెఁ గాంచి మధుసూదనునిన్. 625

సీ. అంబుజాక్ష భవన్ముఖారవిందముఁ జూడ, నెంతక్రోధం బేని శాంతి నొందుఁ
గనరారు మూఁడుజగంబులందును భవ, ద్భాషితంబును జవదాఁటువారు
మాధుర్య మొలుకనీమాటలం దమృతంబు, చిందుచు నుండు నీజిహ్వనుండి
వ్యర్థ మై పోదు నిన్నడిగి యెవ్వరును నీ, నోట లే దనియెడిమాట రాదు

గీ. సతిని విడనాడి నే నుండఁ జాల నింక, నీవు సావిత్రి కడ కేఁగి యోషిఁ దనుఁ
నైనఁ దోడ్కొని రమ్మాలతాంగి నిలుకు, నొక్కటిగా మొక్కె నుసుగము గా నుండెనాకు.

గీ. అనుటయును శౌరి బ్రహ్మ కి ట్లనియె దేవ, యతిరయంబున నేఁగి నే నామె నిటకుఁ
దోడ్కొని వత్తు ధైర్యంబుతోడ నుండు, మని రమాయుక్తుఁడై చని యంతఁ జెంతఁ డాసె.

క. తనరెండుహస్తములచే, తను సావిత్రీపదద్వితయ మంటి జగ
జ్జనని క్షమింపుము వనజా, సనునపచారంబు సనుచు సాగిలి మొక్కెన్. 629

గీ. మ్రొక్కుటయు శౌరి తత్కరంబునను బట్టి, లేపఁ బూసంగ సావిత్రి లేపఁ దమ్మ్యో
నచ్యుతుండవు దాన నామె దైత్యారి లెమ్ము, సర్వము క్షమించితిని నాఁగ శార్ఙ్గిలేచె.

సీ. కరములు జోడించి పరమేష్ఠిసతిముందు, నిలిచి తేనియసోఁక లొలుకుపల్కు
కొనియాడు చుండంగఁ దనప్రాభవము నెల్ల, సావిత్రి మిగుల నాశ్చర్య మొందె
వత్స యీలక్ష్మి నీవక్షంబునం దుండి, యనపాయినిగను నెల్లప్పుడుఁ గూడ
దేవత్వ మొందిన నీవు దేవత యయి, మనుజుండ వైనను మానుషి యయి

గీ. నీకు సాహాయ్య మొనరించుఁగాక సకల, కార్యసిద్ధులు గలుగునుగాక నీకు
నని వరం బిచ్చి మఱి యేమి యైన నింకఁ, గోర్కి కల దేని యిచ్చెదఁ గోరు మనియె.

ఉ. అంతట శార్ఙ్గి యి ట్లనియె నమ్మ భవద్విరహాగ్నితాప మం
తంతకు హెచ్చ్చ గాఁగఁ జతురాస్యుఁడు పొక్కుచు నన్నుఁ బంపె నీ
చెంతకు నిన్నుఁ దోడ్కొని శీఘ్రమ ర మ్మని యేఁగుదెమ్మ నా
కింతటికంటె లేదు వరియింపఁగ దగ్గవరంబు నావుడున్. 631

క. సావిత్రి యిట్టు లనియెను, గావలసినయట్టియజ్ఞకార్యమునందున్
దేవేరి నగుచు నుండక, యీవేళను నేఁగుదేర నెల్లరు నగరే. 632

చ. అనవుడు లక్ష్మి యి ట్లనియె నమ్మ జగజ్జనయిత్రి వీ పెటుం
గనివిషయంబు లే దెటులు కాఁ దగి యుండెనొ కార్య మట్లె య
య్యెను మాసియింప నేమి గల దిం దని పల్కుచు నుండ నంతలో
వనజభవాజ్ఞచే నటకు వచ్చి మహేశుఁ డుమాసమేతుఁ డై. 633

క. కావించి వందనంబును, సావిత్రికిఁ దల్లి నిన్ను శతధృతి చూడం
గా వేఁడు చున్నవాఁ డిక, రావలయును నీవు సత్వరంబుగ దయతోన్. 634

వ. అని సవినయంబు గాఁ బ్రార్థించి తన్మాహాత్మ్యసంస్తవంబు గావించె. 635

—: సావిత్రిబ్రహ్మకడకువచ్చుట :—

గీ. అంతట సావిత్రి సమధికాహ్లాద మొదవ, నిందువక్త్రికి దేహార్ధమంద గౌరి
యనిశమును నుండ నామె సాయమున సకల, వాంఛలును సిద్ధి నొందంగ వరము నొసఁగి

క. తనవామదక్షిణకరము, లను బట్టికొని యగజయును లక్ష్మియు నిరుపం
కను రాఁగ హరిహరాదులు, చనుదేరఁగ వెంట బ్రహ్మసతి ప్రస్థిత యై. 637

గీ. బ్రహ్మసన్నిధి కేతెంచి ప్రణతి సేయ, నా మెపదపద్మములకు గాయత్రి మ్రొక్క
నజుఁడు సావిత్రి నీకు గాయత్రి యనుజ, యీవు భగినిని చూవె యీయింతి కనియె.

సీ. అంతట గాయత్రి నాలింగనము చేసి, కొని బంధువాత్సల్య మొనయ నామె
వత్స గాయత్రి మద్వాక్యంబు వినుము నా, ప్రాణేశ్వరుఁడె నీకుఁ బ్రాణభర్త
జనియించినారము మన మిర్వురముగూడ, శతధృతిసృష్టికి సాయపడఁగ
భర్తకు దక్షిణపార్శ్వమం దే నుందు, వసియింప వామపార్శ్వమున నీవు

గీ. సృష్టి యున్నంతవఱకును నీవు నేను, పుండరీకాసనుండును నుండవలయుఁ
బుష్కరక్షేత్రమునకు విభూషణముగ, నని వచింపంగ గాయత్రి యనుమతించె. 639

క. అనవుడు భీష్ముఁడు విస్మయ, మును జెంది మహాత్మ నేను ము న్నెన్నండున్
వినని చరిత్రము వింటిని, జననము ధన్యతను జెందె సత్కథ వినుటన్. 640

గీ. అనఘ పుష్కరతీర్థమాహాత్మ్య మింక, నించుక వచింపు మది విన నిచ్ఛ పొడమె
నంతరంగంబునం దని యడుగుటయును, నేర్పడఁగ హర్షము పులస్త్యు డిట్టు లనియె.

—: పుష్కరతీర్థమాహాత్మ్యకథనము :—

వ. పితామహుండు సృష్ట్యాదిని దక్షవసిష్ఠపులహమరీచిభృగ్వంగిరోత్రిగౌతమనారదు లను నవప్రజాపతులను మున్నూటయిరువదియజ్ఞంబులను సృజించి సర్వయజ్ఞంబులకును బూరోహిక్తబ్రహ్మదుల ఋత్విగ్గణంబు గా నియమించి. 642

ఆ. కృతయుగాదియందు గ్రతువిధానముఁ దెల్ప, ముదముతోడఁ గ్రతువు మొదలుపెట్టి
కృతయుగాంతమందుఁ గ్రతుసమాప్తి యొనర్చెఁ, బుష్కరమున నుండుభూధరమున. 643

వ. దాన నాభూధరంబు యజ్ఞపర్వతం బనుపేరం బ్రసిద్ధం బై విష్ణుపాదన్యాసంబునకును క్షేమంకరీమహాదేవీనిత్యనివాసభాగ్యంబునకును నాస్పదం బయ్యె. 644

క. వనజభవుం డధ్వరముం, బొనరించెడికాలమందుఁ బుష్కరమునకున్
జనుదెంచెను త్రైలోక్యం, బును నే మని చెప్ప నింకఁ బుష్కరమహిమన్. 645

క. తన తేజంబున దిక్తతు, లను వెలిగించుచును సకలలక్షణములతో
డను రాజిల్లుచుఁ జతురా, ననుఁ డధ్వరవేదికాంగణంబున నుండన్. 646

వ. ఏకాదశరుద్రులును రుద్రగణంబులును ద్వాదశాదిత్యులును నవప్రజాపతులును సప్తర్షులును నష్టవసువులును జతుర్దశమనువులును మరుత్తులును విశ్వేదేవులును బితృదేవతలును సాధ్యులును విద్యాధరులును యక్షులును నాగులును రాక్షసులును వైనతేయులును నింద్రాదిసకలదేవతలును బద్ధాంజలు లై నిలువంబడి యుండిరి. గాయకాగ్రేసరుం డగుతుంబురుఁడు మహాశ్రుతి చిత్రసేనుఁడు నూర్ణాయువు నన ఘుఁడు గోమాయువు సూర్యవర్చుఁడు సోమవర్చుఁడు యుగపత్తు తృణాయువు

నంది చిత్రరథుఁడు శాలిశిరుఁడు పర్జన్యుఁడు కలి నారదుఁడు నను నుపగాయకుల
తోడం గూడి జగన్మోహనంబుగ గానంబుచేయం దొడంగె. అప్సరస లత్యద్భుతం
బుగ నృత్యంబు గావింపం దొడంగిరి. దేవదుందుభులు మ్రోఁగం దొడంగె. పుష్ప
వర్షంబు గురియ నాగె. పంచభూతంబులును భూతసంఘంబులును వేదంబులును వేదాం
గంబులును మీమాంసాధర్మశాస్త్రంబులును బురాణేతిహాసంబులును హస్త్యశ్వరత్న
శాస్త్రంబులును ధర్మార్థకామంబులును బ్రణవంబును నష్టదిక్పాలకులును నవగ్రహం
బులును నక్షత్రంబులును విశ్వకర్మయును బ్రహ్మర్షులును మహర్షులును గాయత్రి
యును సరస్వతియును యమనియమాదులును నరకంబులును లక్షణంబులును భాష్యం
బులును సూత్రంబులును క్షణలవముహూర్తదినరాత్రిపక్షమాసఋత్వయనసంవత్సరం
బులును యుగంబులును గల్పంబులును హ్రీశ్రీకీర్తిద్యుతిప్రభాధృతిక్షమాభూతినీతిమతి
కాంతిశాంతిపుష్టిక్రియలును జతుష్షష్టికళలును దేవమాతలును బ్రాహ్మణక్షత్రియ
వైశ్యశూద్రులును ఉగ్రపాదసద్రపాదానుగ్రపాదయోనిభక్షలింగభక్షమహాదవ క్త్రిక
వక్త్రద్వివక్త్రక్రథక్రపథక్రూపథమహాజిహ్వాశంకుకర్ణదీర్ఘజిహ్వార్ధ నయనవమచికాంబర
ప్రలంబనరకవాతాపివృత్రాదినానావిధరాక్షసగణంబులును సేవింపం దొడంగిరి. 647

—: సరస్వతీవృత్తాంతకథనము :—

సీ. అంతట వికలాంగు లై నతపోధనుల్, కొందఱు గుంపులు గుంపులుగను
ధాత్రృయజ్ఞముఁ జూచుతలఁపుతో విచ్చేసి, తత్తీర్థముఖమాత్రదర్శనమున
నవమన్మథాకారు లవుచు నత్యాశ్చర్య, మంది తత్తీర్థమాహాత్మ్యమునకు
దాని కప్పుడు ముఖదర్శనం బనునామ, కరణంబు చేసి రెల్లరును బొగడ

గీ. నట విశాలిక సుప్రభ ప్రాచి నంద, కాంచనాఖ్య యటన్నవిఖ్యాతి నొంది
నట్టిపంచప్రవాహాకాయములతోడఁ, దేజరిలుచుండెను సరస్వతీస్రవంతి. 648

సీ. ప్రాఙ్ముఖంబుగ నది ప్రవహించుటనుజేసి, ప్రాచి యటన్నప్రఖ్యాతి నొందె
సురుచిరప్రభ నది శోభిల్లుటనుజేసి, యలరారె సుప్రభ యనెడిపేరఁ
గాంచనాకృతి నది గ్రాలుచుండుటఁజేసి, కాంచనాఖ్య యటన్నఖ్యాతి చెందె
వైశాల్యమున నది వర్ధిల్లుటనుజేసి, యధిగమించె విశాలికాహ్వయంబు

ఆ. నంద యనెడిగోవునామంబు వడయుట, నది వహించె నంద యనునభిఖ్య
బ్రహ్మయజ్ఞమునకుఁ బ్రభవించుటను నెల్ల, జగములందు నది ప్రశస్తి కెక్కె. 649

గీ. తన్మహానది కుత్తరతటమునందుఁ, దనువు త్యజియించినను బూర్వతటమునందు
జపము గావించినను బునర్జన్మదుఃఖ, మొదవ దని చెప్పె మున్ను పద్మోద్భవుండుఁ

క. ఆనదిలో నెవఁ డేనియు, స్నానము గావించె నేని సంజాతాత్మ
జ్ఞానానలభస్మీకృత, నానావిధకర్ముఁ డై జనస్తుతి కెక్కున్. 651

— సరస్వతి వాడబాగ్నిని సముద్రములో విడుచుట !—

సీ. వినుము భూమీశ్వర మును బాడబానల, ముద్రేకమును జెంది యుర్వి నెల్ల
భస్మంబు గావించుపగిది మండుచు నుండ, నది గాంచి భయపడి యమరు లెల్ల
హరికిఁ దెల్పఁగ నాతఁ డరిగి సరస్వతి, దరికిఁ దత్పాదపద్మముల కెఱఁగి
యమ్మ బాడబవహ్ని యాక్రమింపఁ దొడంగె, నఖిలలోకంబుల నడ్డు లేక

గీ. దాని నిప్పుడు లవణాబ్ధిలోన విడువ, వలయు లేకుండినఁ బ్రపంచములు నశించు
నాపని యొనర్పఁగ సమర్థురాల వీవ, కన్నె వై దోషశూన్య వై యున్నకతన. 652

మ. అని ప్రార్థించుటయున్ సరస్వతి యుపేంద్రా నేను బిత్రాజ్ఞలో
ననువర్తించెడిదాన నన్నిటులు నీ వర్థింప న్యాయంబు గా
దనుడున్ మాధవుఁ డేఁగి బ్రహ్మకడకున్ వ్యాసక్తుఁ డై తాను వ
చ్చినకార్యంబును విన్నవింపఁగ సురజ్యేష్ఠుండు శీఘ్రంబుగన్. 653

వ. సరస్వతిని రావించి తనయంకంబునం జేర్చికొని మూర్ధంబు మూర్కొనుచు స్నేహ
పూర్వకంబుగా ని ట్లనియె. 654

సీ. అమ్మ యుపేంద్రునియభ్యర్థనంబును, నెఱవేర్చి నన్నును నిర్జరులను
సర్వలోకములను సంరక్షణము చేయు, మాకార్య మొనరింప నర్హ వీవ
యనుటయు జనకునియాదేశమును సర, స్వతి గౌరవించి తత్క్షణమునంద
ధరణికి డిగ్గి యుత్తంకమహర్షియా, శ్రమమునఁ బ్లక్షవృక్షంబుక్రింద

గీ. నిమ్నగాకృతితోడ జన్మించి బాడ, బానలంబును వహియించి యచటనుండి
పశ్చిమాభిముఖంబుగా బయలుదేఱి, పుష్కరముఁ జొచ్చి ప్రాఙ్ముఖంబుగను నయ్యె.

గీ. ప్రాచి యైనసరస్వతి పరమపావ, నం బయినతీర్థ మని చెప్పె నళినభవుఁడు
దాన నచ్చోట నేమాత్ర మేని పుణ్య, మాచరించినఁ బ్రాప్తించు నమితఫలము. 656

సీ. స్వర్ణదానంబుచే సంభవించుఫలంబు, గోదానమున సమకూడుఫలము
ప్రాణదానంబుచేఁ బ్రాప్తించుఫలమును, నన్నదానంబుచే నగుఫలంబు
ధాన్యదానంబుచేతను లభించుఫలంబు, సలిలదానంబుచేఁ గలుగుఫలము
ద్రవ్యదానంబుచేతను వచ్చుఫలము వి, ద్యాదానమునఁ జెందునట్టిఫలము

గీ. పొందుదురు పుష్కరక్షేత్రమునను బ్రాచి, యగుసరస్వతిలోఁ దీర్థమాడి రేని
బ్రాహ్మణుం డైన మేదినీభర్త యైన, వైశ్యుఁ డైన జఘన్యజశ్వపచు లైన. 657

గీ. బ్రహ్మ చెప్పె మదీయతీర్థంబునందుఁ, దేజరిలుచుండెడిసరస్వతీస్రవంతి
సలిలమందు మునింగిన సర్వతీర్థ, ములను సేవించినఫలంబుఁ గలుగు ననుచు. 658

గీ. అందు స్నానంబుచేసి బ్రాహ్మణున కొక్క, ధేనువు నొసంగె నేని దేదీప్యమానుఁ
డగుచు బృందారకులు గొల్వ నధివసించు, బ్రహ్మలోకంబునం దనపాయముగను. 659

గీ. అచటఁ బిండప్రదానంబు నాచరించె, నేని బితరుల రౌరవోద్ధృతులఁ జేసి.

నట్టివాఁ డయి స్వకృతపుణ్యంబె తనకుఁ, సాయపడ బ్రహ్మప్రతిఁ బొందు శ్రాద్ధకర్త. 660

గీ. పుష్కరమున సరస్వతీపుణ్యతీర్థ మును విసర్జించి, చిపరతీర్థమును భజించు
నట్టివాఁడు కరస్థ మైనట్టిసుధను, విడిచి హాలాహలమును సేవించువాఁడు. 661

క. అచ్చట నదృష్టవశమునఁ, జచ్చినయెడ మరల భువిని జననము లేమిన్
ముచ్చట దీరఁగ నెపుడును, నచ్చరలను గూడి దివిని హాయిగ నుండున్. 662

గీ. పుష్కరంబునఁ బ్రాచి యై పొలుచు చుండు, నప్పుడు సరస్వతికిఁ బ్రాప్తమయ్యెఁ బ్రజ్ఞ
యనియుగిరయనియునుబుద్ధియనియుమేధ,యనియుస్మృతియనియునుమతియనియుఁజెల్లు.

గీ. అమ్మహానది తీరమునందు నిలిచి, తజ్జలంబును జూచినఁ దత్క్షణంబ
యశ్వమేధంబు నొనరించినట్టిఫలము, సులభముగఁ జెందఁ గలుగు నేక్షుద్రుఁ డేని. 664

వ. అక్కడనుండి సరస్వతి పశ్చిమాభిముఖంబుగా బయలు దేఱి యావ్వోటి కినతిదూరంబున
నుండుఖర్జూరీకాననంబుం జొచ్చి యందు నంద యనునామధేయమ్ముం జెందె. 665

క. అని చెప్పుటయును శంతను, తనయుం డిట్లనియె దేవ దానికి నందా
ఖ్యను నేమికారణంబునఁ, గొనఁ గల్గెనొ చెప్పుము వినఁగఁ గుతుకం బయ్యెన్. 666

—: నందాసరస్వతీవృత్తాంతకథనము :—

క. అనవుడు బ్రహ్మసుతుం డి, ట్లనియె వినుము భీష్మ పూర్వమం దుండెఁ బ్రభం
జనుఁ డనియెడినామము గ, ల్గినజనవల్లభుఁ డొకండు క్షితితలమందున్. 667

సీ. అతఁ డొకనాఁడు వేటాడఁగా వచ్చి యా, యడవి కం దొక్కగుల్మాంతరమునఁ
గనుఁగొని యొక్కలేడిని దానికాయంబు, నాఁటఁగా నొకమార్గణంబు చేసె
నామార్గణము దాఁకి భూమిపైఁబడిలేడి, చూచి కానఁగ వచ్చుక్షోణివిభునిఁ
బాపాత్మ బిడ్డకుఁ బాలిచ్చుచున్ననా, పైని సాయక మేయఁ బాడి యగునె

ఆ. పాలు ద్రావుదానిఁ బాలిచ్చుదానిని, నిద్రవోవుదాని నిధువనప్ర
సక్త మైనదానిఁ జంప రా దనియెడి, ధర్మ మెఱుఁగ వలదె ధరణిపతికి. 668

గీ. ఆకు లలములు దినుచును నడవులందుఁ, బ్రతుకు చుండెడినే నపరాధ మేమి
చేసితి నటంచు శిక్ష చేసితివి నిరప, రాధులను జంపునీ వెట్లు రాజ వైతి. 669

క. క్రూరాత్మ నీవు చేసిన, క్రూరక్రియ కనుగుణముగఁ గ్రొవ్వులి వై యీ
ఘోరాటవిలోపల సం, చారము గావింపు మనుచు శాపం బిచ్చెన్. 670

గీ. అంత నాశాపవాక్యము నాలకించి, భయము మదిలోన నొదవఁ బ్రభంజనుండు
గజగజ వడంకుచును దానికడకు వచ్చి, నిలువఁబడి యిట్టు లనియెఁ గన్నీరు జాఱ.

క. తెలియనిహేతువుచేతన్, జలిపితి నీయెడ మహాపచారము మృగి నా
కలతప్పు సైఁచి పూనక, చలమును శాపాంతముం బ్రసాదింపఁగదే. 672

సీ. అని వేడుకొనుటయు నాత్మలోఁ గారుణ్య, మేపారఁగను మృగి యిట్టు లనియె
భూప వర్షశతాంతమున నంద యనుగోవు, నకు నీకు సంభాషణంబు జరుగు

దాన శాపమున కంతెం బగు నని పల్కి, యాఁగెఁ జాలమి బాధ కసువు లుడిగె
నంత భూపాలుఁడు వ్యాఘ్రమై చరియింపఁ, దొడఁగెఁ గ్రూరముగ నాయడవియందు

గీ. నట్లు లుండంగఁ జనె శతహాయనంబు, లపుడు యూథపరిభ్రష్ట యగుచు నంద
యనెడియొకయావు ఘాసాశనాశతోడ, నటకు రా దానిఁ గని యామృగాదనంబు.

సీ. పరువెత్తుకొని వచ్చి చరియించుచును దాని, చుట్టును మిగుల నుత్సుకతతోడఁ
బ్రాప్తించె మంచిభక్ష్యము నాకు నేఁడని, గొంద్రింపఁగను వడంకుచును నంద
తనపాలు ద్రావుబిడ్డను స్మరించుచు నేడ్వ, సాగెఁ గన్నీళులు జాలువాఱ
నప్పుడు వ్యాఘ్రము మయ్యావును జూచి నీ, వేడ్వంగఁ గారణం బేమొ చెపుమ

గీ. యని యడుగుటయు నంద యి ట్లనియె ద్వీపి, తప్ప దీనాఁడు చావని తథ్యముగను
నిశ్చయము చేసికొంటిని నీవు కంటఁ, బడినయప్పుడె దానికై పరితపింప. 674

క. ఈనాఁడు చావ కున్నను, నేనాఁటికైన ధ్రువమ మృత్యువు జననం
బైనపిదప నెన్నండును, దానికై కారు శోకతప్తులు ప్రాజ్ఞుల్. 675

గీ. ప్రథమగర్భంబునను నాకుఁ బ్రభవ మయ్యె, మొన్నమొన్న నె యొకదూడ కన్నకడుపు
గాన దానికిఁ బాలిచ్చుకాల మగుటఁ, దలఁపునకు వచ్చి దుఃఖంబు గలిగె నాకు.

గీ. నీకు దయ గల్గెనేని మన్నించి నన్నుఁ, బంపు మిప్పుడు బిడ్డను బాలు గుడిపి
కన్నులారంగఁ గడసారి కాంచి వత్తు, మరల నతిశీఘ్రముగను నామాట నమ్ము.

సీ. అనవుడు వ్యాఘ్రము మి ట్లనియెను మరణింపఁ, బోవుచుండిననీకుఁ బుత్రు లేల
పంచించి నన్నుఁ బోవఁగ నుపాయముఁ బన్ని, శ్రీరంగనీతులు చెప్పు చుంటి
కాకున్న భూస్వర్గలోకంబు నా నుండు, గోకులంబున కేఁగి గోపకులను
గోపీజనంబును గోరక్షకుం డైన, నందుని ధేనుసంతానములను

గీ. గన్నులారంగ నీవు గన్గొన్నపిదప, మరల రా బుద్ధి పుట్టునె మరణమునకుఁ
బ్రాణములపైని దీపి లేనట్టివారు, కలరె యెవ రేని మూఁడులోకములయందు.

సీ. అనవుడు నంద యి ట్లనియె మృగాధీశ, బహుభాషణంబులు పలుక నేల
మనవి చేసెద నొక్కమాట నీకడ కేను, భీతిచే మరల రానైతి నేని
జననిని జనకునిఁ జంపినవారికిఁ, గలుగుపాపము నాకుఁ గలుగుఁగాక
బ్రహ్మహత్యాసురాపానకారకులకుఁ, గలుగుపాపము నాకుఁ గలుగుఁగాక

గీ. యొకని కిచ్చినకన్య నన్యున కొసంగు, వారిదురితంబు నాకుఁ జేకూరుఁగాక
యతిథిని నిరాశునిఁగఁ జేసినట్టివారి, కొదవునట్టియఘంబు నా కొదవుఁగాక. 679

క. ఇరువురుభార్యలలో నొ, క్కరితను బ్రేమంబుతోడఁ గనుఁగొనియెడిము
ష్కరునకు సంప్రాప్తించెడి, దురితం బొనగూడుఁగాక తోడనె నాకున్. 680

గీ. విష్ణుకథ చెప్పుచుండెడివేళలందు, నంతరాయంబు గలిగించునట్టివారు
చెందుకలుషంబు లుబ్ధకు లొందుపాత, కమును సంప్రాప్త మయ్యెడుఁగాక నాకు. 681

గీ. అర్థ్వములు గానిపౌరభేయములవిూఁద, మోయుచా [illegible]
నట్టియవివేకులకుఁ గల్గునట్టిపాత, కంబు సంప్రాప్త మయ్యెడి [illegible]. 682

క. అని శపథంబులు చేయుట, యును వ్యాస్రము మదిని [illegible]
ట్లనియెను ధేనువ విడిచెద, నిను నే నిప్పుడికిఁ గాంచ నీపక్షంబున్. 683

క. నీ వేఁగి కాంచి బిడ్డను, నా వలయును జుమ్మి సత్వరంబుగ నీకై
నే వీక్షించుచు నుండెద, నీవనమునయందు [illegible]. 684

గీ. త్రిప్పుదురు బుద్ధులను జను తెలివితోడ, నెంతవారికి నేనియు హేతువాద
ములను నాస్తికు లవ్వారిపలుకులందుఁ, జిక్కునకు నీవు సత్యంబు చెడనివోకు. 685

గీ. సమతలంబున నిమ్నోన్నతములఁ జూపు, చిత్రకారుల తెఱఁగునఁ జేయఁ గలరు
తథ్యము నతథ్యముగ నతథ్యము తథ్య, ముగ బుధంమన్న లది నమ్మఁబోకుమీవు.

క. తనకార్యము తీరెనమిూఁ, దను నుపకారులను మఱచుఁ దఱచుగ లోకం
బున జన మట్టులె నీవును, నొనరించినయెడల నరక మొందెదు తుదకున్. 687

గీ. క్షీర మున్నంతవఱకును జేరి దరికి, విడచుఁ దల్లిని బిడ్డ పా లుడిగినంత
నిలను ప్రత్యుపకృతి యుపకృతికి లేదు, చివర కీవును నట్లు చేసెదవొ యెఱుఁగ.

క. విని యంటిని మును నరులును, ననిమిషులును తాపసులును స్వార్థంబులకై
యొనరించిరి శపథంబుల, ననియును నెఱవేర్చుకొనిరి యవియును వానిన్. 689

ఆ. ఎట్టులైన నేమి యింతకు నిను నేను, నమ్మి విడచు నంటి నమ్మియున్న
వారిఁ జెఱచునట్టివారికిఁ గావింపఁ, దగినశిక్ష దండధరుఁడె కలఁడు. 690

క. పొమ్మింకనని విడుచుటయును, సమ్మద మొదవంగ ద్రొక్కి నడిచెను శాద్వ
లమ్మునకు నంద తనగో, ష్ఠమ్మున కేతెంచి యశ్రుసలిలము గాఱన్. 691

క. తనదూడను గని హంభా, స్వనమున లోనున్నవిజవిషాదము నెల్లన్
గనఁబఱచి వెలుపలకుఁ ద, త్తనువును నాకుచును గుడిపి తనపా లెల్లన్. 692

సీ. ఋణము దీఱెను బిడ్డ యీనాఁటితో నీకు, నాకును బోవు చున్నాను నేను
తృణలోభమున నీవు తిరుగకు మొంటిగాఁ, జనరానిమార్గస్థలములందు
లోభకారణమున లోకంబు చెడిపోవుఁ, బ్రాణనాశమును లోభమునఁ గలుగు
నత్యుగ్ర మగునకార్యంబైనఁ గావించుఁ, బ్రాజ్ఞుఁ డేనియును లోభంబుకతన

గీ. శ్వాపదమ్లేచ్ఛశబరాదిసంకటములు, ప్రాప్త మగు చుండు మనజాతి కనుపదంబుఁ
జెందక ప్రమాదమును విశ్వసింప కొరుల, బ్రతుక వలయును జూవె తిర్యగ్గణంబు.

క. ఒకచోటనె వసియించిన, నొకచోటనె సంచరించుచున్నను దిర్య
క్ప్రకరములచిత్తవృత్తులు, ప్రకటితములు గావు పాపభరితము లగుటన్. 694

క. పోలఁతులను నదులఁ బ్రేమ్యజ, నులను నఖుల శస్త్రధారణుల శృంగులనున్
గల నైన విశ్వసింపఁగ, వలదు సుమీ యెట్లు నీవు వర్తించెదవో. 695

గీ. విశ్వసింపనివారిని విశ్వసింప, రాదు నమ్మినయట్టివారలను నైన
నంతగా నమ్మకుము స్వదేహమునఁ గూడ, నొక్కొకప్పుడు విశ్వాస మునుఁపరాదు.

గీ. ఎప్పుడును మూరుకొనుచుండు మెల్ల చోట్ల, నొక్కక్షణమేనియుఁ బ్రమాదమొందకుండఁ
దెలియుచుందురు చారులవలన రేండ్లు, కాంచుచుండును గోవులు గంధమునను. 697

గీ. అని ప్రబోధించుటయు విని యర్భకంబు, గజగజ వడంకుచును మేనఁ గంప మొదవ
నమ్మ నీ వేఁగుచోటికి నరుగుదెంతు, నేను గూడను నిను బాసి యిచట నుండ. 698

గీ. బ్రతికినను నీవు నేనును బ్రతుకుదానఁ, జచ్చినను నీవు నేనును జచ్చుదాన
బ్రతుకుకంటెను మాతృవిరహముతోడఁ, జచ్చుటయె మేలు తల్లితో శాబకంబు. 699

గీ. బాలులకు మాతృసముఁడైనబాంధవుండు, మాతృసముఁడైనప్రాణసంరక్షకుండు
కానరాఁడు ధరిత్రి నెందేని నన్ను, విడిచి పోయిన నీవు నే విడువ నిన్ను. 700

గీ. మాతృసమమైనతీర్థంబు మాతృతుల్య, మైనసౌఖ్యంబు మాతృసమానమైన
దైవమును లేమి వింటేఁ బెద్దలు వచింప, దానిచే సర్వమును నాకుఁ దల్లి నీవ. 701

క. నీకంటె నాకు నిహపర, లోకంబులలోన నెందులోఁ గూడను ర
క్షాకరుఁడు లేఁడు తల్లి ని, రాకరణము చేయకుము మదాశయమునకున్. 702

చ. అనవుడు నంద యి ట్లనియె నర్భక నే శపథంబు చేసి వ
చ్చినకతనన్ మృగాదనముచెంతకుఁ బోవుచు నుంటి నన్నుఁ జం
పును నది నిర్దయంబుగను బోలదు నీ వట కేఁగుదేరఁగా
జనని గతించె నంచు నొకసారి త్యజింపుము బాష్పధారలన్. 703

గీ. తల్లి మరణించు నని బిడ్డ తల్లడిలకు, మెల్లరును నెప్పుడో యొకప్పు డేఁగువార
కుజమునీడను గూర్చుండి కొంతసేపు, పదపడిక్రమంబుగను బోవుపాంథులట్ల. 704

వ. అని యూరడించి తనకొఱ కడవియందు శార్దూలంబు క్షుద్బాధాపీడితంబై నిరీక్షించు
చుండు నని తలంచి శీఘ్రంబుగా నేఁగ నెంచి మరల నొకసారి దూడను గన్నులారం
జూచి. 705

గీ. పుత్రవిరహాగ్నిపీడితగాత్రమునకుఁ, బుత్రగాత్రపరిష్వంగమునను గొంత
శైత్య ముత్పాదితము చేసి సత్యమునకు,భంగ మగు నేమొ యని లోన భయముపడుచు

గీ. భుజగివలె దీర్ఘముగ నుష్ణముగను బుసలు
విడుచుచును శూన్యముగఁ గానఁబడుచు నున్న
జగము నీక్షించుచును బంకిసక్తమైన
పగిది నడుగులు కదలమి బడలుపడుచు. 707

క. హృదయంబు నెట్టకేలకుఁ, గుదుటఁబఱచుకొని బుతంబుకొఱకై యసువుల్
వదలుకొనఁ బూని యేఁగెడు, నదనున వీక్షించి గోవు లన్నియు దానిన్. 708

గీ. నంద నిను జూడ భయము మా కందఱకును, గలుగుచున్నది కత మేమొ తెలుపు మమ్మ
యనుడు నంద స్వకీయవృత్తాంత మెల్ల, నావులకుఁ బూసగ్రుచ్చిన యట్లు చెప్పి. 709

సీ. నందంబునను మహానందంబునందును, జనకంబునఁ ఘుటప్రసవమునందు
దామంబునను వసుధారంబునను మఱి, యెందు చేసియును బిరా కెనఁ కేవ
యాచరించితి నేని యపచారమును నెన్నఁ, డైనను క్షమియింపు దమ్ముఁడా
సర్వలోకములకు జనను లిరా రెల్ల, సహజధర్మము బిరాకిది సహజగుణము
గీ. నాకు నిం దున్నవార లందఱునుగూడ, భగినులును జెలికత్తెలు బాంధవులును
నగతికుం డై సనాబిడ్డ నాదరముగ, నోములుపు మిమ్ము నే వేఁడుచున్నదాన. 710
వ. అని పలుకుటయు నాగోవు లన్నియు నత్యాశ్చర్యంబు చెంది నకరుణాయుగ దాని కి
ట్లనియె. 711
సీ. నంద నీ వెంతటిమందబుద్ధివె సత్య, మనఁగ నేదో యసత్య మనఁగ నేదో
గ్రహియింపఁ జాలక కడఁగితి విదుపంగ, నన్యాయముగ నింతప్రాణములను
సత్య మేనియును నసత్యంబ యగుఁ బ్రాణ, హాని కల్గించెడునట్టిదైన
ననృత మేనియును సత్యంబ యై తీరును, బ్రాణంబులను గాచునట్టి దైన
గీ. ప్రాణహాని తటస్థించునపుడు చేయ, వచ్చు ననియును శపథముల్ వచనలును
గల్మషము వానివలనను గలుగ దనియు, శ్రేష్ఠు లగువార లెందఱో చెప్ప వినవె.
గీ. క్రూరమృగమైన వ్యాఘ్రముంబు కోరుటయును, బాలుగుడిచెడిబిడ్డపై జాలి విడిచి
సత్యలోభంబునను నీవు చావుకొఱకుఁ, జనఁగ నుంటయుఁ జూడ నాశ్చర్య మయ్యె. 713
సీ. అనవుడు నంద యి ట్లనియెను సఖులార, వినుఁడు నే నొకమాట విన్నవింతుఁ
బరరక్షణార్థంబు పలుకవచ్చు నసత్య,ములు శపథములును జలుప వచ్చు
స్వార్థంబునం దట్టియపచారములు చేయఁ, బ్రభవించు నతిఘోరపాతకంబు
చిటికెలోఁ బోవునీజీవితంబునకు నై, యార్జింప నొల్ల నే నట్టియఘము
గీ. నేను చేసినపాపంబు నేనె చూడవె, యనుభవింపంగ వలసినయట్టిదాన
నొకఁడె పుట్టును మును తుది నొకఁడె చచ్చుఁ, గడకుఁ జెందును సుగతిదుర్గతుల నొకఁడె.
సీ. సర్వలోకములును సర్వధర్మములును, సంస్థాపితము లయ్యె సత్యమంద
సత్యంబువలననె సంచరించుచు నుండె, రవియుఁ జంద్రుండును బవలు రేయి
సత్యంబుననె యుండె జలధి దాటక వేల, సర్వంసహా వసించె సత్యముననె
పాతాళమున నుండె బలి సత్యబద్ధుఁడై, వసుధ యంతయు నిచ్చి వామనునకు
గీ. నడఁగి యుండెను శతశృంగ మైనవింధ్య, పర్వతము సత్యముననె యెబ్బంగి నైన
సత్యసంరక్షణము చేయఁ జను సమస్త, జంతువులకును నదె మోక్షసాధనంబు. 715
గీ. సకలమును సత్యమం దుంట సత్య మొండు, లుప్త మగునేని సర్వంబు లుప్త మగును
దానిచే సత్యలోపకర్తకు సమస్త, లోపకరణసముద్భూతపాప మొదవు. 716
క. అసత్యలోపపాపముఁ, జేసినవారలకు శిక్ష చేసెడియమునిఁ
డాసి తదీయకుఠార, ప్రాసగదాప్రహారణములఁ బడయక జాలక. 717

క. ఉనిచి తులలోన సత్యం, బును వేయితురంగమేధముల నిరుగెడలం
దును దూఁచిన సత్యంబుం, డినప్రక్కనె మ్రొల్లు వంగెడిని గురు వగుటన్. 718

గీ. తీర్థములలోన నుత్తమతీర్థ మైన, సత్యతీర్థంబులో నేను జలకమాడి
పరమపదమును జెందఁగా నరుగుచుంటి, సెలవు దయచేయుఁ డింక జాగుసేయఁ జాల

గీ. అనుటయును గోవు లెల్ల యాథార్థ్య మెఱిఁగి, నంద నీవు సురాసురు లందఱికును
వందనీయవు తృణములవలె త్యజింప, నసువులను సత్యనిష్ఠచే నరుగుచుంటి. 720

గీ. అమ్మ కళ్యాణచిత్తు లైనట్టివారి, కాపదలు గల్గ వెందును నందునలనఁ
జేకుఱును నిక్కముగ సత్యశీల నీకుఁ, బుత్రవిరహంబు శుభ మగుఁ బోయి రమ్మ.

క. అని చెప్ప నెల్లగోవుల, కును నంద నమస్కరించి కుతుకముతోడన్
జనుచుండ దానివెనుకనె, చనియెను దద్వత్స మధికసంతోషమునన్. 722

గీ. అట్లు లాయావు దూఁడయు నడవి కరిగి, రక్తదృష్టులు తీక్ష్ణదంష్ట్రలును గలిగి
భయము గొలిపెడిక్రోల్పులిపజ్జ నిలిచె, నంత వ్యాఘ్రంబు మదిలోన సంతసించి.

సీ. కళ్యాణి నీబుద్ధి కనుఁగొన నావిర్భ, వించె నా కత్యంతవిస్మయంబు
మృత్యుముఖంబున నెవరేని చొత్తురె, యెఱిఁగియు నొక్కత వీవ కాక
కనరాదు నీయెడలను బశుధర్మంబు, నతిచేయఁ దగినదేవతవ నీవు
కనుఁగొన సత్యంబు పనిచితి నిను నేను, సంతృప్తి యయ్యె నీసత్యమునకుఁ

గీ. గాంచె నీసత్యనిష్ఠయె కడకు నిన్ను, మాంతె నాబుద్ధి క్రూరకర్మంబునుండి
యేను జేసినపాపంబు లెట్లు తొలఁగు, నేమి గతి యింక నాకు నే నెందుఁ బోదు. 724

సీ. నీసత్యనిష్ఠ నన్వీక్షింప గోమాత, చీ యనిపించె నాజీవితంబు
కావించితిని మహాకలుషంబుల నెఱుంగ, నెట్టిదుర్గతులు నా కేరుపడునో
మదుపార్జితాఘంబు మాయంగఁ బడుదునో, యద్రిశృంగము నెక్కి యచటనుండి
పుణ్యతీర్థములకుఁ బోదునో యాహుతి, యగుదునో జ్వలియించుననలమునకు

గీ. నేమి కావింప నగునో నా కెఱుఁగఁ జెపుమ, సంగ్రహంబుగ శీఘ్రంబ సైఁపఁ జాలఁ
గాలవి స్మృతి యని దానికాళ్ళమీఁదఁ, బడుటయును గోవు వ్యాఘ్రసద్భావ మెఱిఁగి

సీ. వ్యాఘ్రమ కలియుగమందు దానముతోడ, సరియైనపుణ్య మెచ్చటను లేదు
దానంబులందు నుత్తమ మైనయట్టిదా, నంబు లే దభయదానంబుకంటె
నఖిలభూతములకు నభయంబు నిచ్చువాఁ, డభయుఁడై మోక్షంబు నధిగమించుఁ
దాపత్రయాభిసంతాపంబు లేకుండు, నభయవృక్షచ్ఛాయ నాశ్రయింప

గీ. హస్తిపదమందు లీనమై యఖిలపదము, లుండునట్లు లహింసయం దుండుసర్వ
ధర్మములు లీనమై దానిఁ దలఁచికొనినఁ, జాలు సకలాఘములు గూడ సమసిపోవు.

క. ఇది యెల్లను నీ వెఱిఁగిన, యదె యైనను దెలియనట్టు లడిగితి వనుడున్
మదిలోఁ బూర్వజ్ఞానం, బొదవఁగ వ్యాఘ్రంబు విస్మయోపేతం బై. 727

గీ. అమ్మ తాపేకసముపదేశమ్మొసలఁగ, బుట్టి బూర్వపుస్మృతి యుట్టి నాకు
జత్ర మయ్యెను నీపేరు చెప్పు మింకఁ, దలఁచికొనియెదను చెప్పు జేసి పదపదంబు. 728

క. అని యడుగుటయును గోష్ఠి, ల్లనియెను వ్యాఘ్రముంబ నడ యనుచు స్థలవా
నను నేను నాఁగ వ్యాఘ్రము, జనపతి నైమిశమునఁ గాంచి జాతిమునిత్రా. 729

సీ. అంతట సమవర్తి యరుదెంచి నతడిట్లు, ప్రత్యక్షమై పుష్కరాసంబునొసఁ
దంప పిసత్యంబునకు సంతసించితిఁ, గోర్కె తీర నడిగుము కోరుకొనుము
నావుడు నంద యానందంబునను వాని, పదసరోజములకుఁ బ్రణతి చేసి
స్వామి యాకాశసభూమి యత్యుత్తమ, పుణ్యతీర్థం బయి పొలుచుఁగాత

గీ. యీసరస్వతి నాపేర నెసఁగుఁగాక, సత్యలోకంబునకు సరసిజంబు గాఁగ
నరుగుచునుగాక నే నని యభిలషింప, నట్లె యగు నని పలికె నింపు యరిగె యముఁడు

వ. అది మొదలుగ క్షితిజాతేశవంబు పుణ్యతీర్థంబుగను సరస్వతియవ నందాసరస్వతియను
విరాజిల్లం దొడంగె. 731

ఆ. అచటనుండి దక్షిణాభిముఖంబుగా, నరిగి కొంతదూర మవలఁ జరిగి
ప్రకటముగను నుండి బ్రహ్మసుతానది, తనకు దీటు తానె యనఁగ వెలసె. 732

గీ. అచట స్నానంబు చేసిన నచల దాన, మాచరించిన ముట్టిన నాజలంబు
ద్రావినను జూచినను గృతార్థతను జెందుఁ, దన్మహాత్త్వము నన్న నాలరము గాదు.

ఆ. అతివ యైనఁ బురుషుఁ డైనను నవ్వోచట, మృతిని బొందెనేని యెట్టు లేని
పడయరాని బ్రహ్మపదము నధిష్ఠించు, విస్మయంబు నొంద విబుధు లెల్ల. 734

క. అచ్చోటనుండి కదలి వి, యచ్చరసంఘంబు లెల్ల నభినందింపన్
గ్రచ్చఱ సరస్వతీనది, చొచ్చెను బడబాగ్నితోడ సుఖముగ జలధిన్. 735

వ. మఱియును బుష్కరారణ్యంబున సప్తర్షులయాశ్రమంబులును మనువులయాశ్రమంబు
లును బ్రహ్మర్షులయాశ్రమంబులునుం గలవు. 736

—: అగస్త్యమాహాత్మ్యకథనము :—

గీ. అందగస్త్యమహర్షి మహాత్త్వ మించు, కంత వచియించెదను విను మవనినాథ
కృతయుగంబున మున్ను నిర్జితసుపర్వుఁ, డగుచు వృత్రుఁడు నా నొకయసురుఁ డుండె.

ఆ. అతఁడు కాలకేయు లనురాక్షసులతోడఁ, గూడుకొని మదాంధకుంజరంబు
పగిది లోకములను బాధింపఁ దొడఁగిన, నది సహింపలేక యమరు లెల్ల. 738

ఆ. బ్రహ్మకడకుఁ బోయి ప్రణమిల్లి నమ్రులై, నిలువఁబడఁగ వారి నలువ గాంచి
యమరులార విదిత మయ్యె మీవచ్చిన, కార్య మెల్ల వలదు ధైర్య ముడుగ. 739

సీ. కలఁడు దధీచి నాఁగను నొక్కతాపసో, త్తముఁడు సరస్వతీతటమునందు
నతనిసన్నిధికి మీ రరిగి శీఘ్రంబుగ, దేవకార్యంబును దెలియఁజేసి

యతనిశల్యముఁ గొని యద్దాన వజ్రాయు, ధంబును జేయించి త్వష్టచేత
నది శక్రున కొసంగుఁ డతఁడు వృత్రునిఁ గూల్చు, నాయాయుధంబుచే నని వచించె

గీ. నంత నిర్జరు లెల్ల నాహ్లాద మొదవ, వాసవునితోడఁ గూడి సత్వరమ యరిగి
త్రిదివమును బోలి యున్నదధీచిమౌని, యాశ్రమమునకు నయవినయంబు లొలయ.

క. అమ్మహనీయునిపదప, ద్మమ్ములకు నమస్కరించి తమవచ్చినకా
ర్యమ్మును దెలుపుడు నాతఁడు, సమ్మదమున వదలె యోగశక్తిని నసువుల్. 741

గీ. అమ్మునీశానుపృష్ఠాస్థి నమరవర్యు, లపుడు కైకొని త్వష్ట కయ్యది యొసంగ
దాన నాశిల్పి వజ్రాయుధంబుఁ జేసి, యమరపతి కిచ్చె దేవేంద్రుఁ డది ధరించి. 742

చ. అరిగి సుపర్వసైన్యయుతుఁడై సమరస్థలికిన్ దొడంగె సం
గర మొనరింప దానవనికాయముతోడను నంత వచ్చి భీ
కరముగఁ గాలకేయులు వికావికలై పఱవంగఁ గొట్టె ర
చ్చెరువుగ నాదితేయులను జిన్నతనంబు ఘటిల్ల వజ్రికిన్. 743

ఉ. అంతట వజ్రి చేయఁదగునయ్యది యేదియుఁ దోఁపమిన్ మదిన్
జింతిలు చుండ శౌరి గమనించి స్వతేజము నుంచె నామరు
త్వంతునిలోన నప్పుడు దివస్పతి ధైర్యబలంబు లేర్పడన్
వింతగ శంఖనాదమును నించెను దిక్కులు పిక్కటిల్లఁగన్.

ఆ. అపుడు పాఱిపోయినట్టిదివౌకసు, లెల్లఁ దిరిగి వచ్చి తల్లడిల్ల
నసురగణము లెల్ల నాహవం బొనరింపఁ, దొడఁగి రమితశక్తి గడలుకొనఁగ. 745

క. తిలకించి యపుడు నిర్జర, బలమును వృత్రాసురుండు బహురోషముతో
నిలయును నభమును దెసలును, జలియింపఁగ నార్చె నిర్విశంకుం డగుచున్. 746

క. ఆరావము నిజహృదయవి, దారణ మొనరింప వజ్రి తలఁకుచు నాదే
వారిపయి వైచె నెట్టులొ, ఘోరాకృతితోడ నున్నకులిశాయుధమున్. 747

గీ. అమ్మహాయుధతీవ్రఘాతమ్మువలనఁ, గ్రక్కుచును నోట నెత్తురు రక్కసుండు
పడియె నిర్గతచేష్టుఁడై పుడమిమీఁద, వారికరవిముక్తమైనమందరమువోలె. 748

క. అంతట సురలు మహర్షులు, సంతోషముతోడ వృత్రసంహారిపరా
క్రాంతిని నుతింపఁ దొడఁగిరి, చింతిల్లుచు దైత్యు లెల్లఁ జెదరిపఱవఁగన్. 749

సీ. అప్పుడు శేషించినట్టిదైత్యుల నెల్ల, బృందారకులు సంహరించుచుండఁ
గాలకేయులు తాళఁ జాలక తద్బాధ, కరిగి పాథోనిధియందుఁ జొచ్చి
కాపాడుకొని రాత్మకాయంబులను నంతఁ, బ్రధనవిశ్రాంతిని బడసి సురలు
సుఖముగా నుండిరి సురలోకమున న్వాప, కారంబునను గొంతకాల మరుగఁ

గీ. గాలకేయులు స్వవినాశకాల మేఁగు, దెంచుటయు మ్రింగఁగా నెంచి త్రిభువనముల
నర్ణవములోనఁ బవ లెల్ల నణఁగి యుండి, ప్రాణులను మ్రింగఁ దొడఁగిరి రాత్రులందు

వ. వసిష్ఠాశ్రమంబున నేమిమిసారాజులు మనుజవరులఁ దిరుగ వెడలిన వ్యాసునాశ్రమంబున నాలుగురు తాపసులును భరద్వాజాదిమహామున్యాశ్రమంబులందుఁ బెక్కండ్రు బ్రహ్మచారులును వారిచే భక్షింపఁబడిరి. 751

క. సప్తస్వాధ్యాయంబును, సప్తసముద్రములును విసప్తాధ్వరములన్
సప్తాశ్రమధర్మంబును, సప్తద్వీపములను కర్మ్యో నటి జగ మెల్లన్ 752

సీ. అపుడు నిర్జరులు మహాభయార్తస్వాన్తులై, పంకజాక్షునివిహారమున కరిగి
సాష్టాంగవందనం బాచరించి మునీంద్ర, వేదముల రక్షింప సమయ మెఱిఁగి
యుద్ధరించితివి మున్ను దక్షిణలో మునిఁగిన, తమము వరాహరూపమునఁ దాల్చి
నరసింహరూపంబు ధరియించి చీల్చితివైచి పిని హిరణ్యకశిపుని బలిమి

గీ. వామనాకారమును దాల్చి వచ్చి భువికి, సదసఁ క్రొత్త్రైతి పాత్రాఖ్య మంటి బలిని
భువనసంరక్షణము చేయఁ బూని నీవు, చెప్పినమహాకృతులు మాకుఁ జెప్పఁ దరమె.

గీ. హవ్యకవ్యంబు లెల్లను నాఁగిపోయె, లోక మంతయుఁ జెదరి చీకాకుఁ జెందె
నిస్ప్రనాదంబు లేకున్న నిలువ వింత, భువనములు రాక్షసులదొట్టములుగను జేసె. 754

క. అని విజ్ఞాపించుటయును, వనజాక్షుఁడు విని తదీయవాక్యంబుల ని
ట్లనియె సురలార మీరలు, వినిచినవిషయంబు నాకు విదితం బయ్యెన్. 755

ఆ. కాలకేయు లనెడిక్రవ్యాదు లంబుధి, నాశ్రయించి యెరుల కలవి గాక
సర్వనాశనంబు సలుపంగఁ దొడఁగిరి, వినుతు వారు చచ్చువిధము వినుఁడు. 756

సీ. చని శీఘ్రముగ నగస్త్యునిసన్నిధికి మీరు, ప్రణతి గావించి తత్పాదములకుఁ
బ్రార్థింపుఁ డబ్ధినిఁ ద్రావంగఁ నార్యభా, రము నెట్టంగి యతండు త్రావు నబ్ధి
నవల బయల్పడు నసురసంఘం బెల్ల, నప్పుడు మీరు వధింప నగును వారి
నింతకంటె నుపాయ మేదియు లే దని, యానతిఁగ సురలు తదాజ్ఞ వడసి

గీ. యరిగి వేగ యగస్త్యమహర్షి దరికి, నాచరించి ప్రణామ మత్యాదరమున
స్వామి బ్రహ్మాదులకును నీశక్తి నెఱుఁగఁ, దరము గా దనఁ దెలియ నెవ్వరము మేము

క. మదమత్తుఁ డైన నహుషునిఁ, బదవిభ్రంశితునిఁ జేసి బ్రతికించితి వా
పదలోన నున్నజగమును, ద్వదీయమహిమంబు నెన్న వశమే మాకున్. 758

క. తిమిరాక్రాంతము లగుచున్, సమస్తభువనములు క్రుంగుసమయంబున న
త్తమము నడంచితివి భవ, త్సమర్థతను నుగ్గడింపఁ దరమే మాకున్. 759

క. భువనప్రతిబంధకముగఁ, బ్రవర్ధిలెడివింధ్యభూధరము నాఁపి జగ
త్ప్రవిలయమును మానిపితివి, స్తవ మొనరింపంగ నిన్ను సాధ్యమె మాకున్. 760

గీ. దేవదైత్యహతంబులై పోవుచున్న, జగములను నుద్ధరింపంగ క్షముఁడ వీవ
వనధిపానంబుఁ గావించి మనుపు మనుచు, విశ్వములు నని చేసిరి విన్నపంబు. 761

క. అని చెప్పుటయును శంతను, తనయుం డిట్లనియె మునివతంసమ పెరుగన్
ఘని యేమి గలిగె వింధ్యం, బున కది తండ కెట్టు లాఁగిపోయెనో చెపుమా. 762

వ. అని యడుగుటయు నాతనికిఁ బులస్త్యుం డిట్లనియె. 763

సీ. కనకాచలమునకు నినుఁడు ప్రదక్షిణం, బొనరించు చుండంగ నొక్కనాఁడు
కనుఁగొని వింధ్య మి ట్లనియెను మార్తండ, నాకుఁ గూడఁ బ్రదక్షిణంబు నీవు
కావింపవలయును నావుడు సూర్యుఁ డి, ట్లనియెను విధి దాఁట నవునె నాకు
నాత్మేచ్ఛచేతఁ జేయంగ నేమి నైన, నస్వతంత్రుండ నన్నుడుగ నేల

గీ. యనుడు వింధ్యంబు క్రోధాంధ మగుచుఁ బెరుఁగఁ, దొడఁగె నాదిత్యుఁ డేఁగెడి త్రోవఁ గట్ట
నంత నింద్రాదిదేవత లరుగుదెంచి, వేఁడ వింధ్యంబు తనపట్టు విడువ దయ్యె. 764

గీ. అప్పుడు చరాచరములు లయంబు నొందు, దుర్దశ తటస్థ మగుటయు దుఃఖపడుచు
నమరు లెల్ల నగస్త్యమహర్షి కడకుఁ, జని నివేదించి రావార్త సత్వరముగ. 765

సీ. తద్వార్త నాలించి తత్క్షణంబ యగస్త్యుఁ, డరుదెంచి వింధ్యభూధరముకడకు
వింధ్యశైలంబ నే విచ్చేయునందాఁక, నాఁగి యుండు మటంచు నాజ్ఞ చేసి
పోయి దక్షిణదేశమున కందె నివసించె, నంత వింధ్యాచలం బాఁగిపోయెఁ
దిరిగి నేటికి నేఁగుదేరఁ డయ్యెను మునీ, శ్వరుఁడు వింధ్యంబును బెరుఁగ దయ్యె

గీ. నని వచించుటయును భీష్ముఁ డబ్బురంబుఁ, జెంది యావలిగాథను జెప్పు మనుచు
నడుగ నంతఁ బులస్త్యుఁ డి ట్లనియె భూప, మనవిచేయంగ సుర లట్లు విని మహర్షి.

గీ. అమరు లెల్లరుఁ దనవెంట నరుగుదేరఁ, బరిణయంబున కేఁగెడికరణి నేఁగి
యాచమించెఁ బయోధితోయంబు నెల్ల, నొక్కపరి నందఱును జూడ నక్కజముగ.

సీ. అంతట వాసవాద్యమరు లెల్లరుఁ దత్ప్ర, భావంబు వేనోళ్లఁ బ్రస్తుతించి
యుదధిలోపల డాఁగి యుండినకాలకే, యాసురులను సమరాంగణమున
విగతాసువులఁ జేయ మిగిలినరాక్షసుల్, త్రస్తులై చనిరి పాతాళమునకు
విశ్వ మెల్లను దైత్యవిరహితం బగుటను, ధర్మకార్యములకుఁ దావు దొరకె

గీ. నంత నమరు లగస్త్యునిచెంత కరిగి, తిరిగి పూరింప జలధి నర్థింప నతఁడు
త్రాగినపయోధిజలము సర్వంబు జీర్ణ, మయ్యె యత్నాంతరము చేయుఁడని వచించె.

సీ. అప్పుడు భీతులై యమరు లెల్లరు వేగ, కమలాసనునిసమీపమున కరిగి
జరిగినవిషయంబు సర్వంబు వినిపించి, గతి యేమి యిఁక నంచుఁ గళవళింప
నజుఁ డిట్టు లనియె మీ రరుగుఁడు సురలార, లోకంబులకు దీన లోటు లేదు
కాలక్రమంబునఁ గడలిలోన భగీర, థానీత యగుగంగ తాన చేరు

గీ. దానిచేఁ బూర్ణ మయి సముద్రంబు పూర్వ, మట్ల విలసిల్లు నని చెప్ప నజునియాజ్ఞ
గైకొని సుపర్వు లెల్లరు నాకమునకుఁ, జనిరి సంతోషమున మనస్తాప ముడిగి.

క. అనిమిషు లేఁగుటయు నగ, స్త్యునిసన్నిధి కేఁగుదెంచి తోయజభవుఁ డి
ట్లనియెను మహాత్మ నీచే, సినకార్యంబునకు సంతసించితి మిగులన్. 770

గీ. ఇచ్చెద వరంబు కోరుకొ మ్మేదియేని, యనుడుఁ గుంభోద్భవుం డిట్టు లనియె దేవ
మామకాశ్రమ మఖిలాశ్రమంబులందుఁ, బ్రవరమై యుండునట్లు వరంబు నిమ్ము.

క. అనవుడు నట్టులె యయ్యెడ, నని వరము నొసఁగి ధాత యంతర్ధానం
బును జెందె నేమి చెప్పను, గినుకకుఁ గాఁచుటయె ఫల మత్యాశ్చర్యమున్. 772

సీ. మఱియుఁ బుష్కరతీర్థమాహాత్మ్యమును జెప్పు, నాదిశేషుని కైక నలసి యందె
యుత్తరముఖముగా నుండుగంగానది, లోన స్నానముఁ జేసి నేఁటి యందు
నశ్వమేధము చేసినట్టిఫలంబు బొందు, చెందు సప్తర్షులు చెందుపదము
నచట విప్రున కిచ్చునట్టియన్నోదకం, బక్షయం బగు పాప మణఁగుఁ గాన

గీ. స్థానములలోన నుత్తమస్థాన మదియు, తీర్థములలోన నుత్తమతీర్థ మదియు
పదము పెట్టినమాత్రనె పాపులకును, నఖిలకామంబులను దీర్చునట్టి దగుట. 773

వ. అందు సప్తర్షులయాశ్రమంబులును విశ్వామిత్రవసిష్ఠగౌతమాత్రిభరద్వాజహస్తిజిహ్వాసుర
కశ్యపభృగుదుర్వాసోజమదగ్నిమార్కండేయగాలవభార్గవభరద్వాజయవక్రీతకణ్వమే
ధాతిథినారదపర్వతధౌమ్యశతానందజామదగ్న్యకృష్ణద్వైపాయనాదిమహామునులయా
శ్రమంబులునుం గలవు. 774

గీ. ధైర్యము తపంబు సత్యంబు దయయు క్షమయు, నియమనిష్ఠయు నింద్రియనిగ్రహమును
నార్జవంబును దాల్చి దేహముల నచట, సంచరించుచు నుందు రాశ్చర్యముగను. 775

క. లేరు నృశంసులు పిశునులు, లే రజితేంద్రియులు లేరు లేరు కృతఘ్నుల్
లేరు ఖలుల్ నాస్తికులును, లేరు దురాచారపరులు లే రచ్చోటన్. 776

గీ. లేదు రోగంబు మృత్యువు లేదు జరయు, లేదు క్షుత్తృష్ణలును లేవు లేదు గ్లాని
లే దహంకృతి మమతయు లేదు లేదు, కర్కశత్వంబు లేదు మూర్ఖతయు నచట. 777

సీ. పరకాంతలను దల్లిపగిదిఁ జూచెడివారు, పరధనంబున కాసపడనివారు
బాధితు లయ్యును బాధ పెట్టనివారు, నిత్యాగ్నిహోత్రముల్ నెరపువారు
మానావమానసమత్వంబు గలవారు, నిజధర్మములయందె నిలుచువారు
సత్యమార్గమునుండి సంచలింపనివారు, పరమార్థదృష్టితోఁ బరగువారు

గీ. ధ్యానయోగపరాయణు లైనవారు, జ్ఞానవైరాగ్యసంసిద్ధు లైనవారు
నిత్యనైమిత్తికక్రియానిరతు లగుచు, రాజిలుచు నుందు రాపుష్కరంబునందు. 778

గీ. అట్టు లుండంగ నొకసమయంబునందు, దైవికముగ ననావృష్టి దాపరించె
దాన నన్నంబు లేదయ్యె ధరణిలోన, నపుడు క్షుద్బాధ కవ్వార లాఁగలేక. 779

గీ. మరణ మొందినయట్టికుమారు నొకనిఁ, దీసికొని వచ్చి పచనంబు చేసి దాని
నారగింపంగ నుండినయవసరమున, దద్ధరాజాని యేతెంచి దైవికముగ. 780

—: ఋషిప్రభుసంవాదకథనము :—

క. కనుఁగొని వారలయుద్యమ, మును జింతాక్రాంతచిత్తమున ని ట్లనియెన్
మునులార భవాదృశు లీ, పని చేయఁగ నగునె భూమిపాలకుఁ డుండన్. 781

గీ. ఎంతకాలటక మైనను నేమి మీకు, నిచ్చువాఁడను నే నుండఁ బుచ్చుకొనుఁడు
వలసినపదార్థ మెల్ల విప్రుల కనింద్య, మైనజీవనము ప్రతిగ్రహంబు కాదె. 782

సీ. అనవుడు మాను లి ట్లని రీశ యాలకిం, పుము దశసూనాసముండు చక్రి
దశచక్రితుల్యంబు ధ్వజము దశధ్వజ, సమ వేశ్య తద్దశసముఁడు నృపుఁడు
కాన రాజప్రతిగ్రహము బ్రాహ్మణునకుఁ, బతనహేతువు దానఁ బనికిరాదు
సంతోష మయ్యె నీసద్బుద్ధి కితరుల, కెవరికైనను నీయు మేఁగు మింక

గీ. ననుడు బ్రీడావనతిముఖుఁ డగుచు ఱేఁడు, చని నియోజ్యులచేత నమ్మునులకొఱకు
భర్మగర్భంబు లగునుదుంబరఫలంబు, లచట నచటను జల్లించె నద్భుతముగ. 783

గీ. ఆఫలంబులు చూచి యాహ్లాద మొదవ, నమ్మునీంద్రులు భగవంతుఁ డన్న మొసఁగె
నేఁటి కని కైకొనంగ వానిని గ్రహింపఁ, గూడ దని యత్రి వచియించె గురువు లగుట.

క. కనకము ప్రతిగ్రహించిన, శునకంబై పుట్టు భువిని క్షోణీసురుఁ డం
చును నత్రి మరల నన ని, ట్లనియె వసిష్ఠుండు వికసితాననుఁ డగుచున్.

సీ. ద్రవ్యంబు నార్జింపఁ దగదు ధర్మమునకై, ధనసంచయముకంటెఁ దపమె మేలు
సంచయత్యాగికి సమకూర వాపదల్, సౌఖ్యంబు లేదు సంచయమువలన
ద్విజున కెంతెంత ప్రతిగ్రహం బుడుగునో, యంతంత కలుగుఁ దేజోభివృద్ధి
త్రాసులో రాజ్యనిర్ధనతలఁ దూఁచిన, రాజ్యంబుకంటె నిర్ధనత హెచ్చు

గీ. ననుడుఁ గశ్యపమౌని యి ట్లనియె నర్థ, సంచయము విప్రున కనర్థసంచయంబ
దాన మోహంబు సమకూరు దానివలన, బ్రహ్మతేజంబు చెడు దానఁ బతన మొదవు.

గీ. ధర్మ మొనరింప నర్థాశఁ దగులువడుట, కంటె నిచ్ఛ యొనర్పక యుంటె మేలు
కర్దమముఁ ద్రొక్కి కాళులు కడుగుకొనుట, కంటెఁ ద్రొక్కక యుండుటె ఘనత గాదె.

గీ. అర్థసంచయసాధితం బయ్యె నేని, ధర్మము క్షయిష్ణు వగుఁ బరార్థంబు చేయఁ
బడెడిత్యాగంబు మోక్షసంపాదకంబు, కానఁ గూడదు మన కర్థకాంక్షితంబు. 788

సీ. అనుడు భరద్వాజముని యిట్టు లనియె జీ, ర్ణించునాతనికి జీర్ణించుఁ బండ్లు
జీర్ణించుఁ గేశముల్ జీర్ణించినను నెన్ని, జీర్ణింప దొకయాశ చివర కేని
సంసారసూత్ర మాశాసూచిచే నుప, నీయమానం బయి నెగడు చుండు
రురుమృగశృంగంబుకరణి నాయాశ వ, ర్ధిల్లు విత్తంబు వర్ధిల్లుకొలఁది

గీ. నట్టియాశకు వశము గానట్టివాఁడె, యశము స్వర్గంబు మోక్షంబు నందువాఁడు
దానికి నధీనుఁ డగువాఁడు తగులువడిన, వాఁడ యురిలోన నపరాధవంతుఁ డట్లు.

గీ. అనుడు గౌతముఁ డి ట్లనియెను లభించు, నంతటను సంపదలు తుష్టిమంతునకును
బాదరక్షాసమావృతపాదుఁ డైన, యతనికి ధరిత్రి యెల్లఁ జర్మావృతంబ. 790

క. సంతోషామృతతృప్త, స్వాంతులకుం గలుగుసుఖము సమకూరునె య
శ్శాంతమును నిట్టు లట్టులు, గంతు లిడుచుఁ దిరుగుద్రవిణకాముర్తులకున్. 791

క. సంతోషమె బహుసౌఖ్య మ, సంతోషమె యధిక మగుతపఃఫలము గాఁకన్
సంతుష్టుఁడు గావలయును, సంతతము సుఖార్థి యైనజనుఁ డెం దేనన్. 792

సీ. అనుడు విశ్వామిత్రమునివల్లభుఁడు స్నేహ, మినుమడించినదృష్టి నిట్టు లనియెఁ
గామంబు ప్రాణంబు గాఁగ కొందఱు మజోత్కర్ష, కామంబు లోఁగలు మూర్ఖులగుచు నెలఁ
గామం బడంగదు కామోపభోగంబు, నను ఘృతంబున వహ్ని యనఁగ నింక
క్షితి నెల్ల ననుభవించెడిజేఁను తుల్యాత్మఁ, గాంచనుఁ డెందెయో కీర్తి సుఖము

గీ. మోహమునఁగామములఁగోరుమూఢుఁడెన్నఁ, డేనియును జెందఁడు సుఖంబు తేమిరముఁగన
చెట్టునీడను నాశ్రయించినకపింజ, లంబునకు నెప్పు డేని సౌఖ్యంబు గలదె. 793

సీ. అనుటయు జమదగ్నిమునివర్యుఁ డి ట్లను, నప్రతిగ్రహము సర్వాధికంబు
శమముఁ డయ్యును ప్రతిగ్రహము చేయఁగఁ బ్రతిగ్ర, హించనివాఁడె సర్వేశ్వరుండు
నావుడు వివి యరుంధతి యిట్టు లనియె లే, దాశాసమం బగునామయంబు
దానిచే నశియించు మానంబు ప్రాణంబు, తన్నాశనము సౌఖ్యదాయకంబు

గీ. నాఁగ నిట్లనియెను పంథ నాకు భయము, సంభవించెడి ద్రవ్యపిశాచి యనిన
బలము గలిగినజగదీశ్వరులును దాని, థాక కాఁగంగలేక చీకాకు వడుల. 794

గీ. అనుటయును బశుసఖుఁ డిట్టు లనియె నాత్మ, హితముఁ గోరెడివానికి నెప్పుడుఁ గూడ
ధర్మదృష్టి గలట్టివిద్వాంసు లాచ, రించుకార్యంబులనె యాచరింప నొప్పు. 795

గీ. అనుటయును హేమగర్భము లైనఫలము, లన్నియును బాఱవైచి మహర్షు లెల్ల
నచట నుండక మఱియొకయడవి కేఁగి, కూరుచుండిరి యొకచోట క్షుధితు లగుచు.

గీ. అపుడు మునివేషమును దాల్చి యమరభర్త, ధర్మజిజ్ఞాసచే వారికడకుఁ జేరి
పలుపుచున్నాఁడు నతి శునస్సఖుఁ డటంచు, వందనము చేసి తత్క్షేమవార్త నడిగె.

—: క్షుత్ప్రభావకథనము :—

సీ. అంతట వా రిట్టు లనిరి తపోధన, యేమి చెప్పుదుము మాక్షేమవార్త
శక్తిగదాఖడ్గచక్రతోమరశరా, హతుఁ డైనవాఁ డొందునట్టిబాధ
శ్వాసకాసక్షయజ్వరముఖవ్యాధిని, బీడితుం డగువాఁడు చెందుబాధ
యస్మత్క్షుధాబాధ కణుమాత్ర మేనియు, సర్వాముల్ గావు సామ్యమును జెంద

గీ. క్షుత్పరిగ్రస్తు లగువారు శోభ గనరు, కుండలాంగదముకుటాదిమండనముల
వినరు వీనులఁ గన్నులఁ గనరు మూఁరు, కొనరు ఘ్రాణంబున గ్రహించుకొనరు మదిని.

క. తనుగత మగునాడుల నె, ల్లను జఠరానలము శోషిలఁగఁ జేయు క్షుధా
ర్తునకు ధరిత్రీగతజల, మును శోషిలఁ జేయునట్లు పూషకరంబుల్. 799

గీ. ఏదొ పూర్వంబు దక్షిణ మేదొ యేవొ, పశ్చిమోత్తరదిశ లధోభాగ మేదొ
యూర్ధ్వ మేదియొ క్షుధ గొని యున్నవాఁడు, తెలియఁ జాలఁడు బుద్ధిక దీప్తి లేమి.

క. ఎనయును క్షుధయం దాంధ్యం, బును మూక త్వము జడత్వమును బాధిర్యం
బును మర్యాదాహైన్యం, బును లజ్జావిరహితత్వమును భీరుతయున్. 801

క. విడుచును దల్లిని దండ్రిని, విడుచు సతీసుతుల విడుచు విడుచు దుహితలన్
విడుచును భ్రాతల హితులను, విడుచు క్షుధాన్వితుఁడు నిర్వివేకుం డగుచున్. 802

క. పూజింపఁడు దేవతలను, బూజింపం డతిథివర్గమును గురుజనమున్
బూజింపఁడు పితరులనుం, బూజింపఁడు క్షుధితుఁ డెట్టిబుధుఁ డై యున్నన్. 803

—: అన్న దా న మా హా త్మ్య క థ న ము :—

సీ. కాన నన్నముకంటె ఘన మైనవస్తువు, లే దిప్పుడు లభింపఁబోదు పిదప
నన్నమూలము జగం బంతయును బ్రతిష్ఠి, తం బయ్యె లోక మన్నంబునంద
యఖిలజంతువులును నన్నంబునం బుట్టు, నభివృద్ధి నందెడి నన్నముననె
యన్నదానము చేయఁనట్టివానికి నష్, యం బైనసంతృప్తి యీమహిల్లు

గీ. తపము ధ్యానంబు యోగంబు జపము ఋతము
స్వర్గమును మోక్షమును నన్నసాధ్యములు గఁ
గానఁబడుచుంట నేపుణ్యకార్య మేని
యన్నదానంబునకు సాటి యనఁగ రాదు. 804

ఆ. సప్తసంతతులును సర్వదానములును, సకలయజ్ఞములును సకలవిధులు
నన్నదానషోడశాంశంబునకు నైన, సామ్య మొందు ననుచుఁ జనదు చెప్ప. 805

క. జలగోభూమ్యన్నములను, దులలోపల నుంచి సురలు దూఁపఁగ గురువై
యలరారె నన్న మెంతయుఁ, బలుకఁగ సాధ్యంబె తత్ప్రభావము మాకున్. 806

క. అన్నమునఁ బుట్టుఁ దేజం, బన్నంబున వృద్ధి నొందు నదె కాక బలం
బన్నమునఁ గలుగుఁ బ్రాణం, బన్నంబున నిలుచు సర్వ మన్నమున నగున్. 807

వ. పౌండరీకాశ్వమేధషోడశికాగ్నిష్టోమత్రిరాత్రరాజసూయసౌత్రామణివాజపేయాది
యాగంబు లన్నియును నన్నంబునం బ్రవర్తితంబు లయ్యె. 808

గీ. అన్నదానంబు గావించునట్టివాఁడు, సకలపర్వతవననదీసహిత మైన
యవనిచక్రంబు నెల్ల దానార్హుఁ డైన, బ్రాహ్మణునకు నొసంగినఫలముఁ జెందు. 809

గీ. బ్రహ్మహత్యాదిసర్వపాపములు గూడ, నన్నదానంబు గావించునట్టివాని
దరికి రాలేక వడఁకుచుఁ బరువు లెత్తు, మాంత్రికుని గన్న భూతసంహతులు వోలె.

గీ. ఆఁకలి గలట్టిప్రాణుల కన్న మొసఁగు, నట్టివారలు పుణ్యాత్ము లందుఁగూడ
బ్రాహ్మణులకు నొసంగువారల మహత్త్వ, మింతయంత యటంచు మే మెన్న లేము.

గీ. సర్వతీర్థఫలంబును సర్వయజ్ఞ, ఫలము సర్వసురార్చనాఫలము సర్వ
పుణ్యకర్మఫలంబును బొందు నన్న, దాన మొకట్టి కావించె నేని జనుఁడు. 812

ఆ. అనుదినంబు క్షుధితు లైనవారి కన్న, దానమును [illegible]
బ్రహ్మభూతుఁ డగుచు బ్రహ్మలోకంబున, బ్రహ్మతోడ నుండుఁ బ్రమద మొదవ.

గీ. అన్నదానమహత్త్వ మేకాగ్రచిత్తుఁ, డగుచు శ్రాద్ధమునందు బ్రాహ్మణులయెదుట
వినుచునెడఁ బిత్రుతృప్తి గావించినట్టి, వాఁడు యుగ బ్రహ్మకల్పాంతపర్యంత [illegible]

క. అనఘుఁడ [illegible], [illegible]
వినఁగను బ్రాహ్మణభక్ష్యము, [illegible]. 815

—. దమమాహాత్మ్యకథనము :—

ఆ. అనఘ నిట్టు లనిరి యక్షపతి కెల్ల, [illegible]
దమము ముఖ్య మైనధర్మంబు దాఁజేసె, బ్రహ్మపదము నొందు బ్రాహ్మణుండు.

క. దమమునఁ బాపము లెల్లను, శమియించును బ్రహ్మపదముఁ జేరఁగఁ గాఁగా
దమమున బ్రాహ్మణునకు ధ, ర్మము లేవియుఁ గావు సమానములు జగతిన్. 817

క. నిజకర్మధర్మపరులును, నిజభార్యారతులు నియమనిష్ఠాన్వితులున్
విజితేంద్రియవర్గులు నగు, సుజనుల కెం దున్న ముక్తి సులభము చెందన్. 818

క. ఎచ్చట దాంతుం డుండునొ, యచ్చో టగుఁ గాననమె గృహం బైనను దా
నెచ్చట నదాంతుఁ డుండునొ, యచ్చో టగు గృహమె విపిన మైనను ననఘా. 819

క. శీలసమన్వితుఁ డార్జవ, శాలి జితేంద్రియుఁడు నిత్యసంతోషియు నై
క్రాలెడివానికి వన మన, నేల గృహం బనఁగ నేల యెల్లయు సమమే. 820

క. అనసూయయు గురుపూజన, ము నకార్పణ్యమును హర్షము నపారుష్యం
బును భూతదయాపిశునత, లును శ్రద్ధయుఁ గూడి భాసిలును దమ మనఁగన్. 821

గీ. పొందలేఁడు మహాపథంబును రథంబు, తోడఁ దురగంబుతోడ సింధురముతోడ
వ్యోమయానంబుతో దమయుక్త మైన, యాత్మతోడ సుఖంబు గా నందినట్లు. 822

క. దమవిరహితునకు మోక్షము, సమకూరదు వేదశాస్త్రచతురుఁ డై నన్
సముచితలోకవిజ్ఞా, నము గలవాఁ డైన లోకనాయకుఁ డైనన్. 823

క. దాంతుఁడు సుఖముగ నిద్రా, క్రాంతుం డగు మేలుకొను సుఖంబుగ వైరం
బింతయును లేక యుండుట, సంతతమును సర్వభూతసంతతులందున్. 824

క. అవమతుఁ డైనను దాంతుం, డవమతిని దలంప డాత్మయందు సుఖము గా
నివసించి యుండు నతనికి, నవమతి చేసినదురాత్ముఁ డటమటఁ జెందున్. 825

క. సమసుఖదుఃఖుం డగుచున్, దమయుతుఁ డవమానమందుఁ దపియింపక మా
నమునందు సంతసింపక, శమమును వహియించు సర్వసమయములందున్. 826

క. దమ మొకఁడు లేక యుండిన, సమస్తవేదములు సకలశాస్త్రములును స్నా
నము సంధ్యయుఁ గులమును జ, న్మమును నిరర్థములు చూవె త్మాదేవ్వనకున్. 827

క. యోగంబును సాంఖ్యంబును, ద్యాగమును షడంగయుతము లగువేదములున్
యాగములును దమరహితుని, బాగుపఱుపఁ జాల వెన్నిభంగుల నైనన్. 828

సీ. అమృతంబువలె బుధుం డవమానము గ్రహించు, విడుచు సమ్మానంబు విషముపోలె
సమ్మానమునఁ దపఃక్షయ మవమానంబు, వలనఁ దపోవృద్ధి గలుగుకతనఁ
బూజితుం డైనవిప్రుండు క్షీణావస్థ, గొని దుగ్ధ మైనట్టిగోవుపోలె
మరలఁ బ్రవృద్ధి హోమజపాదులను జెందుఁ, దృణజలాదులచేత ధేను వట్లు

గీ. దూషకసమానుఁ డైనమిత్త్రుండు లేఁడు, తనసుకృత మిచ్చి పరునిపాతకముఁ గొనుట
దాని నెఱిఁగియె దమయుక్తుఁ డైనవాఁడు, నింద సేయఁడు మరల నిందించువాని. 829

క. అనపేక్షయుఁ గౌపీనం, బును దరుమూలమును భైక్ష్యమును నేకత్వం
బును బ్రహ్మచర్యనిష్ఠయు, నొనగూరుచు బ్రాహ్మణునకు నూర్ధ్వపదంబున్. 830

గీ. అన్వయము శీలమున దేహ మన్నమునను, సత్యమున నాగ్రహంబును సఖునిచేతఁ
బ్రాణములును ధరింపఁగాఁబడును గానఁ, దెలిసికొని బ్రాహ్మణుండు వర్తింపవలయు.

క. వనములయం దుండురు ముని, జను లనియెడిగొప్పతనము సమకుఱఁ గామం
బును గ్రోధంబును నిర్జిం, చినవారల కేల విపినసీమల నుండన్. 832

క. క్షమ గలిగినవారల న, క్షము లని యెన్నుదురుగాక జడమతు లజ్ఞా
నమునను బ్రజ్ఞాధనులకు, క్షమవంటిబలంబు లేదు చర్చింపంగన్. 833

క. క్రోధమునఁ జేయుహోమము, క్రోధంబునఁ జేయుజపము క్రోధవిరచితా
రాధనము నిష్ఫలంబులు, సాధకునకు భిన్నభాండసలిలముపోలెన్. 834

క. ఏతద్దమమాహాత్మ్యముఁ, బ్రాతఃకాలమున లేచి బ్రాహ్మణులకు సం
ప్రీతిని వినిచెడివిప్రుఁడు, పైతామహ మైనదివ్యపదముం జెందున్. 835

క. అనవుడు శునస్సఖుం డి, ట్లనియెను మహనీయులార యరుదెండు క్షుధా
ర్తిని బాపెడిశుద్ధాన్నం, బును జూపెద నొకతటాకమున మీ కెల్లన్. 836

గీ. అనుటయును వార లెల్ల క్షుధార్తి కాఁగఁ, జాలనికతంబునను శునస్సఖునివెంటఁ
జని యొకవనంబుఁ జేరి యచ్చటను నొక్క-, హ్రదముఁ గని సంతసించుచు నందుఁ జొచ్చి.

గీ. ఆరగింపంగ శుద్ధాన్న మగుటఁ జేసి, దానిలోనిమృణాళసంతతిని గోసి
తత్తటంబున నుంచి సత్వరము గ్రుంకి, తజ్జలంబునఁ దోడనె దరికి వచ్చి. 838

—: ఋషులు శపథంబులు చేయుట :—

క. కని యచట మృణాళంబులు, కనఁబడమిఁ గలంగి యెవఁడు గైకొనియెనో యుం
చును నన్యోన్యము శంకా, జనితామర్షు లగుచున్న సమయమునందున్. 839

సీ. కాత్యాయనుఁడు లేచి కని వారి నెల్లని, ట్లనియెను దక్షిణహస్త మెత్తి
బిసహార్త మైనవాసిష్ఠుండు మేదినీ, శ్వరునిరొద్దను సేవ సలుపుఁగాక

కూటసాక్షిత్వంబు నొందుఁగాక దంభంబు, చేసి ధర్మంబును జేయుఁగాక
కన్య నొసఁగునుగాక శుల్కముఁ గొని, ప్రమదనుఁగాక వాక్షకము రోఁడ
ఆ. సస్మృతి మాడుఁగాక యశుఁగాక న్యాసము, నంపు లోభి చోరుఁ డైనఁగాక
యారగించుఁగాక యాంసమాసవములు, నపుడు నాలకించి యాలసమాఁడ. 840

సీ. అవల వసిష్ఠుఁ డిట్లనియె వినుఁడు, యుపహార మొసఁగినట్టివాఁడు
వృషలిని బొందెడి విప్రసంభవుఁడు, చెందెడిలోకముల్ చెందుఁగాక
యొకబావిగలయూరి నుండెడుఁగాక యు, గ్రవ్రత్యాహితస్నానంబు నడుపుఁగాక
పడయునుగాక స్వర్ణంబునకు జిలువ ను, త్తమైఘనము నొందించుఁగాక
ఆ. యనుచు నవల నిట్టు లనియె భరద్వాజ, మౌని వ్రతమ్మునాల్ దైనవాఁడు
కొట్టుఁగాక మరలఁ గొట్టినవానిని, దిట్టుఁగాక తిరుగ దిట్టువాని. 841
గీ. గర్వము సమృద్ధిచేతను గాంచుఁగాక, రసము లమ్మునుగాక క్రౌర్యము వహించుఁ
గాక పై శున్యమును దాల్చుఁగాక యనుచు, నావలను గౌతముం డిట్టు లనియె భూప.
సీ. పాకభేదము చేయుఁగాక యాతిథ్యంబు, నకు వచ్చినట్టివానికిని దనకు
శూద్రాన్నమును భుజించునుగాక విప్రుఁడై, మిష్టాన్న మొక్కఁడె మ్రింగుఁగాక
పేర్కొనుఁగాక యర్పించి దానంబును, నన్యకాంతారక్తుఁ డగునుగాక
యనుడు విశ్వామిత్రముని యిట్టు లనియె బి, సాపహారము చేసినట్టివాఁడు
గీ. తెలువలకుఁ బాదదాసుఁ డై తిరుగుఁగాక, పాలుపఁడుఁగాక చేయంగఁ బాలకముల
సాధువుల కవమానంబు సలుపుఁగాక, పరులపై నపవాదముల్ పలుకుఁగాక. 843
సీ. అనవుడు జమదగ్ని మునివల్లభుం డిట్టు, లనియెను బిసహర్త యైనవాఁడు
బ్రతుకుఁగాక సతంబుఁ బరపాకమునఁ దన, మీఁద ద్వేషివశుఁ డగునుగాక
మాతను బిత నవమానించుఁగాక గో, విక్రయంబునను జీవించుఁగాక
యనుడుఁ బరాశరముని యిట్టు లనియె బి, సాపహారము చేసినట్టివాఁడు
గీ. పుట్టునపు డెల్లఁ గ్రోధి యై పుట్టుఁగాక, యన్యునకుఁ బరిచారకుం డగునుగాక
యఖిలధర్మక్రియాహీనుఁ డగునుగాక, యనవుడు శునస్సఖుం డిట్టు లనియెఁ దుదను.
గీ. అపహృతమృణాళకాండుఁ డై నట్టివాఁడు, సత్యమును బల్కుఁగాక యజ్ఞములు చేయుఁ
గాక వేదంబులు పఠించుఁగాక యతిథి, బంధు వగుఁగాక సద్గతిఁ బడయుఁగాక. 845
సీ. అనవుడు మౌను లి ట్లనిరి శునస్సఖు, త్వత్కృతం బగుశపథమునఁ జేసి
స్పష్ట మయ్యెను నీవ సలిపి నట్టులు బిస, చౌర్యంబు నట్లైల సలుపవలసె
నావుడు నవ్వి శునస్సఖుం డింద్రుఁ డై, నిలువంగఁబడి మహనీయులార
శక్రుండ నేను యుష్మన్ముఖంబున ధర్మ, ములను నాలింపంగ బుద్ధి వొడమి
గీ. దాఁచితి మృణాళములను గ్రోధంబు వలదు, మీయలోభవ్రతంబున మీకుఁ గలిగె
నక్షయము లైన లోకంబు లరుగు డెందు, నాశమున కేఁగుదమ్ము విమానంబు నెక్కి. 846

గీ. అనవుడు మహర్షు లెల్ల నాహ్లాద మొంది, యచోటు మధ్యమపుష్కరం బనియు సందుఁ
జేసె నేని త్రిరాత్రోపవాస మెన్నఁ, డైన బ్రహ్మపదం బొందు ననియుఁ బలికి. 847

గీ. అధివసించి విమానమునందుఁ బాక, శాసనునితోడఁ బుష్పవర్షంబు గురియు
చుండ దివినుండి దుందుభు లుప్పరమున, మ్రోఁగు చుండంగ సురపురంబునకుఁ జనిరి.

గీ, ఈమహామునిచరితంబు నెవ్వఁ డేని, వినిచినను బఠియించిన వినిన సర్వ
పాపనిర్ముక్తుఁ డై బ్రహ్మపదము నొందు, ననుడు శాంతనవుం డిట్టు లనియె మరల.

క. అనఘాత్మ జ్యేష్ఠపుష్కర, మునఁ గలమహిమంబు మధ్యపుష్కరమహిమం
బును వింటిని వచియింపుము, కనిష్ఠపుష్కరకథాప్రకారం బింకన్. 850

సీ. అనుడుఁ బులస్త్యుఁ డి ట్లనియె మహీపాల, మును రథంతరకల్పమునను నుండెఁ
బుష్పవాహనుఁ డనుభూమీశ్వరుఁ డొకండు, తేజరిల్లుచు రవితేజమునను
నతనిపూర్వసపర్య కజుఁడు సంతోషించి, కామగస్వర్ణపుష్కరము నిచ్చె
దాని నధిష్ఠించి మానవాధీశుండు, తిరిగి నానాద్వీపదేశములను

గీ. దుదకు నొకచోట నిలువ నయ్యాదియె యయ్యెఁ, బుష్కరద్వీపము కనిష్ఠపుష్కరంబు
నాఁగ నదియె యసామాన్యనామ మొంది, తీర్థములలోనఁ బ్రఖ్యాతతీర్థ మయ్యె. 851

క. పరమేష్ఠిదత్త మగుపు, ష్కర మగుటను నది బహుప్రకాశముతోడన్
బరగుచు ద్వీపంబులలో, వరిష్ఠతను గాంచె నెల్లవారును బొగడన్. 852

ఆ. వచ్చెఁ గీర్తి పుష్పవాహనునకు దాని, వలన సుప్రశస్తి గలిగె నతని
లలన యైనయట్టిలావణ్యవతికిని, వారిపుణ్య మెన్న వశము గాదు. 853

గీ. అట్టు లుండంగ నొక్కనాఁ డతనికడకు, నరుగుదేరఁ బ్రచేతసుఁ డనుమహర్షి
యతని గొనరింపఁ దగినపాద్యాదివిధుల, నెల్లఁ గావించి యాప్రభుం డిట్టు లనియె. 854

—: పుష్పవాహనపూర్వజన్మవృత్తాంతకథనము :—

గీ. స్వామి యీజన్మమున నేను సలిపినట్టి, పుణ్య మేమియుఁ గనరాదు పూర్వ మేమి
చేసితినొ యిట్టివిభవంబు చేకుఱంగ, నెఱుఁగఁ జెప్పుము నా ముని యిట్టు లనియె.

సీ. భూవర కంటె నీపూర్వజన్మస్థితి, వినుము చెప్పెద నీకు విశదముగను
మును లుబ్ధకుండ వై జనియించి యిల నీవు, పడఁతితోఁ దిరుగుచు నడవులందుఁ
జేయుచు భూరిదుష్కృతములు కాలంబు, గడపి వృద్ధుండ వయి కట్టకడను
నొకదినంబున నాఁకలికి నోర్వఁ జాలక, పశుపక్షులను జంపుబలము లేమి

గీ. సతివసాహాయ్యమున నొకహ్రదమునందుఁ, గలసరోజములను గోసి కట్ట గట్టి
విక్రయింపంగ వాని నీవెలఁదితోడఁ, దిరిగితివి వైదిశం బనుపురము నెల్ల. 856

క. కొనఁ డయ్యె నెవ్వఁడును నా, వనజంబుల నంతలో దివాకరుఁడు మునిం
గెను బశ్చిమాంబునిధి నపు, డొనరింపఁగఁ దగ్గ దేమియును లే కునికిన్. 857

సీ. ఒకయింతియరు [illegible] నూర్చుచు నా[illegible], [illegible]
నాకేయిఁ గొం[illegible] [illegible] మఱి, [illegible]
ఒడి [illegible] నివు [illegible] లేచి [illegible], దే[illegible] [illegible]
[illegible] [illegible]
గీ. నర్చనము చేసితివి భక్తి [illegible], నమ్ము[illegible]
నపుడు సంతుష్ట యై [illegible], [illegible]. 858

సీ. గురువున కర్పించి [illegible], [illegible]
నర్చితం బై [illegible], [illegible]
నేతెంచి నీ వృష్ణయొసకు [illegible], [illegible]
చనవుడు నీ [illegible] లంటిపి [illegible] నా, కేమియుఁ [illegible]
గీ. నీ వెవ్వర [illegible] యిష్టమ [illegible], [illegible]
కలుగునో వచింపు మర్వ్త గలిగె నేని, [illegible] నా కవి [illegible] నామె. 859

వ. నే ననంగవతి యనుపేరం బరగు వారకాంతను. ఇయ్యది విభూతిద్వాదశీవ్రతంబు. దీనిని మాఘమాసంబున ద్వాదశీదినంబున నాచరింపం దగు. దీనికి ఫలం బైశ్వర్య ప్రాప్తియును ముక్తియును. 860

క. అని చెప్పుటయును నీ వా, డిన మంతయు నుపవసించితివి బై త్యారీ
మనమున ధ్యానము సేయుచు, నొక గూడెను దాన నిట్టియున్నతి నీకుఁ. 861

గీ. ఇయ్యది కనిష్ఠపుష్కరం బిందు స్నాన, దానజపహోమతర్పణధ్యానములను
సాధకుఁడు చెందవచ్చు ననాధ్య మైన, బ్రహ్మపదమును బ్రమటిలోనఁ బార్థివేంద్ర. 862

వ. ఇచ్చోట ద్వాదశవిభూతిద్వాదశీవ్రతంబులు గావించినవారలు జన్మరాహిత్యముం బడయుదురు. 863

గీ. కాంచనంబు కనిష్ఠపుష్కరమునందు, భూప్రదేశంబు మధ్యమపుష్కరమున
జ్యేష్ఠపుష్కరమున గోవు నీయవలయు, దక్షిణగ బ్రాహ్మణున కది యుక్తయంబు. 864

ఆ. ప్రథమపుష్కరంబు బ్రహ్మదైవతము ద్వి, తీయపుష్కరంబు దితిజవైరి
దైవతంబు రుద్రదైవతంబు తృతీయ, పుష్కరంబు మూఁడుఁ బుణ్యదములు. 865

వ. అని చెప్పి యంతర్ధానంబు నొందుటయుఁ బుష్పవాహనుండు ద్వాదశవిభూతిద్వాదశీవ్రతంబులు సాంగంబు గా నెఱవేర్చి యనంతఫలంబుం బడసె. 866

క. ఈకథ చదివిన వినినను, నాకల్పము బ్రహ్మలోకమందు వసింపం
జేకూరు ననుచుఁ బూర్వము, నాకు దృఢంబుగ వచించె నాతండ్రి కృపా. 867

వ. మఱియును మహేశ్వరుండు లోకానుగ్రహాకాంక్షచే నాకుం జెప్పినసృష్టివ్రతమాహాత్మ్యంబు నీకు వచించెదను. వినుము.

—: షష్ఠివ్రతమాహాత్మ్యకథనము :—

నక్తభోక్తయై హేమచక్రంబును హేమత్రిశూలంబును గోవును నూతనవసనంబులును బ్రాహ్మణున కొసంగె నేని సకలపాతకంబులును భస్మీభూతంబు లగు నీయది దేవవ్రతంబు. ఏకభక్తంబు గావించి వృషభయుక్తం బగుధేనువును యథేచ్ఛంబుగా విడిచి తిలమయం బగుధేనువును బ్రాహ్మణున కర్పించె నేని సకలపాపశోకనివారణం బగు నీయది రుద్రవ్రతంబు. సంవత్సరపూర్తి యగువఱకును నక్తభోజియై పిదప శర్కరాపాత్రస్థితం బగుహేమనీలోత్పలంబు వృషభంబుతోడ బ్రాహ్మణున కిచ్చె నేని వైకుంఠంబు చేకూరు నియ్యది నీలవ్రతంబు. ఆషాఢాదిమాసచతుష్టయంబును నభ్యంగవర్జితంబుగా నుండి పిదప బ్రాహ్మణులకు భోజనంబు పెట్టె నేని సర్వలోకప్రీతియును విష్ణుపదప్రాప్తియునుం గలుగు నియ్యది ప్రీతివ్రతంబు. వసంతర్తువునందు దధిక్షీరఘృతేక్షువర్జితంబుగా భుజించుచుఁ బిమ్మట విప్రమిథునంబుం బూజించి గౌరీదేవీప్రీతికరంబుగా రసపాత్రంబులును నూతనవస్త్రంబులును సమర్పించె నేని గౌరీలోకవాసంబు ప్రాప్తించు నియ్యది గౌరీవ్రతంబు. పుష్యాదిత్రయోదశియందు నక్తంబుఁ గావించి యిక్షువసనయుతంబు లగుదశాంగుళాశోకకాంచనంబులు ప్రద్యుమ్నప్రీతికరంబుగా బ్రాహ్మణున కొసంగె నేని కల్పపర్యంతంబు వైకుంఠధామంబునం దుండి పునర్జన్మంబు వడసినప్పుడు శోకరహితుం డగు నియ్యది కామవ్రతంబు. ఆషాఢాదిమాసచతుష్టయంబును మాంసాశనంబు వర్జించి కార్తికపూర్ణిమయందు ఘృతగుడయుతం బగుహేమఘటంబును బ్రాహ్మణున కొసంగె నేని కైలాసప్రాప్తికలుగు నియ్యది శివవ్రతంబు. హేమంతర్తువునందుఁ బుష్పంబులు వర్జించి ఫాల్గునపూర్ణిమనాఁడు స్వర్ణపుష్పత్రయంబు శివకేశవప్రీతికరంబుగ సంధ్యాకాలంబునందు బ్రాహ్మణున కొసంగె నేని పరమపదంబు ప్రాప్తించు నియ్యది సౌమ్యవ్రతంబు. ఫాల్గునమాసాదితృతీయయందు లవణమును వర్జించి వ్రతసమాప్తియందు శయనమును సర్వోపస్కారసహితం బగుగృహంబును భవానీప్రీతికరంబుగ విప్రదంపతుల కిచ్చె నేని కల్పపర్యంతంబు గౌరీలోకవాసంబు చెందం గలుగు నియ్యది సౌభాగ్యవ్రతంబు. సంధ్యాకాలంబున మౌనంబు వహించుచు సమాంతంబునందు వస్త్రయుగ్మంబును దిలఘంటాఘృతకుంభంబులును బ్రాహ్మణున కర్పించె నేని సారస్వతలోకవాసంబును విద్యాసౌందర్యప్రాప్తియునుం గలుగు నియ్యది సారస్వతవ్రతంబు. పంచమీదినంబున నుపవసించి లక్ష్మీపూజ గావించుచు వత్సరాంతంబున గోవును స్వర్ణకమలంబును బ్రాహ్మణున కొసంగె నేని ప్రతిజన్మంబునందును సర్వసంపదలుం గలిగి యంతంబున వైకుంఠవాసంబు నొందం గలుగు నియ్యది లక్ష్మీవ్రతంబు. హరిహరులముందు గోమయోపలేపనంబు గావించి యచ్చట నబ్దాంతంబువఱకును బ్రతిదినంబును ధేనువును జలకలశంబును బ్రాహ్మణున కొసంగుచుండె నేని యయుతజన్మంబులు

రాజై మహీమండలంబు నేలి పిదప శివపురంబు నొందు నియ్యది [illegible]వ్రతంబు. అశ్వత్థభాస్కరగంగాప్రణామంబు గావించుచు నేకభక్తవ్రతంబున సంవత్సరంబు గడపి వ్రతాంతంబున హిరణ్మయాశ్వత్థవృక్షంబును ధేనుత్రయంబును విప్రదంపతుల కొసంగె నేని యశ్వమేధఫలంబును మహాకీర్తియును జేకూరు నియ్యది కీర్తివ్రతంబు. హరికిఁగాని హరునకుఁగాని ఘృతాభిషేకము గావించి పద్మాకారం బగు మండలంబు గంధ పుష్పాక్షతలచేఁ బూజించి పిమ్మట సప్తాంగుళప్రమాణం బగు సువర్ణపద్మంబును ధేనువును సామవేది యగు బ్రాహ్మణున కొసంగె నేని శివలోకప్రాప్తి గలుగు నియ్యది సామ వ్రతంబు. నవమియందు నేకభక్తంబు గావించి కన్యకలకు భోజనసంతృప్తి గల్గఁ జేసి వారలకు సువర్ణకంచుకవస్త్రంబులను గోవులను బ్రాహ్మణునకు సువర్ణసింహాసనంబును నొసంగె నేని జన్మార్బుదంబులవఱకును సురూపంబు గలిగి శత్రుపరాజయంబు లేక పిమ్మటఁ గైలాస వాసంబు నొందఁ గలుగు నియ్యది నాకసుఖప్రదం బగువీరవ్రతంబు. పంచదశియందుఁ బయోవ్రతంబు గావించి పిమ్మట శ్రాద్ధంబు చేసి పయస్విను లగు పంచగోవులను వస్త్రములను జలకుంభంబులను నేగురు బ్రాహ్మణుల కొసంగె నేని పితృశతతారకుం డై వైకుంఠముం బడసి కల్పాంతంబున రాజరాజేంద్రుం డయి జన్మించు నియ్యది పితృవ్రతంబు. చైత్రాదిమాసచతుష్టయంబును నయాచితంబుగా జలదానంబుఁ గావించి యంతంబున హిరణ్యంబును దిలపాత్రంబును బ్రాహ్మణున కొసంగె నేని బ్రహ్మలోకముం బడసి కల్పాంతంబున సామ్రాజ్యాధిపతి యై జన్మించు నియ్యది నానందవ్రతంబు. విష్ణువునకుఁగాని యీశ్వరునకుఁగాని వత్సరంబువఱకును బంచామృతాభిషేకంబు గావించి వత్సరాంతంబునఁ బంచామృతయుక్తంబుగా ధేనువును శంఖంబును బ్రాహ్మణున కొసంగె నేని కైలాసవాసముం జెంది కల్పాంతంబున మహీపాలుం డై జన్మించు నియ్యది ధృతివ్రతంబు. మాంసంబు వర్జించి భుజించుచు వత్సరాంతంబున గోవును సువర్ణమృగంబును బ్రాహ్మణున కొసంగె నేని యశ్వమేధఫలంబుఁ జెంది దానఁ గల్పాంతంబువఱకును స్వర్గంబునం దుండి పిదప భూపతి యై పుట్టు నియ్యది యహింసావ్రతంబు. మాఘమాసంబున నుషఃకాలంబునందు స్నానంబు గావించి విప్రదంపతులకు భోజన వస్త్రభూషణాదులచే సంతృప్తి గలిగించె నేని కల్పంబు వఱకును సూర్యలోకవాసముం జెందు నియ్యది సూర్యవ్రతంబు. అయనంబు మొదలుకొని యయనంబువఱకును బుష్పంబులును నాజ్యంబును వర్జించి తదంతంబున విప్రునకు ఘృతంబును బుష్పదామంబులును సర్పించె నేని శివపదంబు నొందంగలుగు నియ్యది శీలవ్రతంబు. భగవంతునకు సంధ్యా కాలంబున దీపంబు వెలిఁగించుచు ఘృతతైలంబులు వర్జించి యంతంబున దీపపాత్రంబును సువర్ణచక్రశూలంబులను వస్త్రంబులను బ్రాహ్మణున కిచ్చె నేని తేజస్వి యై రుద్ర లోకముం జెందంగలుగు నియ్యది దీప్తివ్రతంబు. ఆషాఢాదిమాసచతుష్టయంబును గంధానులేపనంబు వర్జించి యంతంబున బ్రాహ్మణునకు శుక్తిగంధాక్షతశ్వేతవస్త్రంబు

లొసంగె నేని వారుణపదంబు నొందంగలుగు నియ్యది వృషవ్రతంబు. వైశాఖమాసం
బునఁ బుష్పలవణంబులు వర్జించి పిదప విప్రునకు గోదానంబు చేసెనేని కల్పంబువఱకును
విష్ణుపదంబునం దుండి పిమ్మట భూమీశ్వరుం డై జన్మించు నియ్యది శాంతివ్రతంబు.
పలత్రయంబునకు న్యూనముగానిసువర్ణంబుచే నిర్మితం బైన బ్రహ్మాండంబు తిలలతోడ
విశ్వాత్మప్రీతికరంబుగా విప్రదంతులకుఁ బుణ్యదినంబున నొసంగె నేని యపునర్భవం
బగు బ్రహ్మత్వంబుఁ జెందంగలుగు నియ్యది నిర్వాణఫలప్రదం బగు బ్రహ్మవ్రతంబు.
ఉభయముఖి యగుగోవును బ్రాహ్మణున కొసంగి యాదినంబునఁ బయోవ్రతంబు
నాచరించె నేని పరమపదంబు నొందంగలుగు నియ్యది సువ్రతంబు. దినత్రయంబు పయో
వ్రతంబుచే నుండి పలంబునకు న్యూనముగానిసువర్ణంబుచే నిర్మింపంబడినకల్పవృక్షం
బును దండమలప్రస్థసహితంబుగా బ్రాహ్మణున కొసంగె నేని బ్రహ్మధామంబు ప్రాప్తించు
నియ్యది కల్పవృక్షవ్రతంబు. మాసోపవాసి యై సలక్షణం బగుధేనువును బ్రాహ్మణున
కొసంగె నేని వైష్ణవపదంబు నొందంగలుగు నియ్యది భీమవ్రతంబు. వింశతి
పలంబులకు న్యూనంబుగానిసువర్ణంబుచే నిర్మితం బైనమహీవలయంబును బ్రాహ్మ
ణున కొసంగి యాదిన మంతయుఁ బయోవ్రతంబు నాచరించె నేని రుద్రలోకంబుఁ
జెందంగలుగు నియ్యది సప్తకల్పశతానుగం బగుధనవ్రతంబు. మాఘమాసంబునం
గాని చైత్రమాసంబునంగాని తృతీయాదినంబున బ్రాహ్మణునకు గుడధేనువు నొసంగి
గుడవ్రతస్థుం డయ్యె నేని గౌరీలోకంబుం జెందంగలుగు నియ్యది పరమానందకారకం
బగుమహావ్రతంబు. పక్షోపవాసి యై బ్రాహ్మణునకుఁ గపిలాద్వయంబు నొసంగె
నేని బ్రహ్మలోకంబు నొంది కల్పాంతంబున మహాప్రభు వై జన్మించు నియ్యది ప్రభా
వ్రతంబు. ఒకయబ్దంబువఱకును నేకభక్తాశి యై పిదప బ్రాహ్మణునకు సభక్ష్యజలకుంభంబు
లొసంగె నేనిశివలోకవాసంబు చేకూరు నియ్యది ప్రాప్తివ్రతంబు. అష్టమీదినంబులందు
నక్తాశి యగుచు వత్సరంబు గడపి వత్సరాంతంబున బ్రాహ్మణునకు గోదానంబు చేసె
నేని పురందరపదంబు నొందంగలుగు నియ్యది సుగతివ్రతంబు. వత్సరాదినుండి
నాలుగుఋతువులును బ్రాహ్మణున కింధనంబు లొసంగి యంతంబున ఘృతధేను
దానంబుఁ గావించె నేని పరబ్రహ్మప్రాప్తి చేకూరు నియ్యది సర్వపాపప్రణాశకం బగు
వైశ్వానరవ్రతంబు. ఏకాదశియందు నక్తంబున ఫలాశి యై ద్వాదశినాఁడు సువర్ణ
చక్రంబు బ్రాహ్మణున కొసంగె నేని విష్ణుధామంబు నొంది కల్పాంతంబున రాజ్యాధి
పతి యై జన్మించు నియ్యది స్వర్ణవ్రతంబు. నక్తంబునఁ బాయసాశి యై మఱు
నాఁడు బ్రాహ్మణునకు గోయుగంబు నొసంగె నేని లక్ష్మీలోకవాసంబు వడయు నియ్యది
దేవీవ్రతంబు. సప్తమినాఁడు నక్తభోక్త యై మఱునాఁడు బ్రాహ్మణునకుఁ బయస్విని
యగుగోవు నొసంగె నేని సూర్యలోకవాసంబు లభించు నియ్యది భానువ్రతంబు.
చతుర్థినాఁడు నక్తభోక్త యగుచు నబ్దాంతంబున బ్రాహ్మణునకు సువర్ణవారణంబు

నొసంగె నేని శివలోకనివాసభాగ్యంబు నొందంగలుగు నియ్యది శై[illegible]వ్రతంబు.
మాసోపవాసంబునందు ఫలంబు లొల్లక విడిచి కార్తికమాసంబున బ్రాహ్మణునకు
స్వర్ణఫలంబులును ధేనువును నొసంగె నేని సూర్యలోకవాసంబు నొందంగలుగు
నియ్యది ఫలవ్రతంబు. ద్వాదశద్వాదశుల నుపవసించి పిదప బ్రాహ్మణునకు గోస్వర్ణ
వస్త్రాదుల నర్పించె నేని విష్ణులోకంబు నొందంగలుగు నియ్యది విష్ణువ్రతంబు. కార్తిక
యందు వృషోత్సర్గంబు గావించి నక్తవ్రతంబు గావించి మఱునాఁడు
బ్రాహ్మణునకు భోజనంబు నొసంగె నేని కైలాసంబు నొందంగలుగు నియ్యది వృష
వ్రతంబు. కృచ్ఛ్రంబు నాచరించి బ్రాహ్మణునకు గోదానంబు చేసి భోజనంబు పెట్టె
నేని యీశ్వరధామంబున నుండంగలుగు నియ్యది ప్రాజాపత్యవ్రతంబు. చతుర్దశియందు
నక్తాశి యై మఱునాఁడు బ్రాహ్మణునకు గోయుగంబు నొసంగె నేని శివపదంబుఁ
బొందంగలుగు నియ్యది త్ర్యంబకవ్రతంబు. సప్తరాత్రోపవాసంబుఁ గావించి పిదప
బ్రాహ్మణునకు ఘృతకుంభంబు నొసంగె నేని బ్రహ్మలోకవాసంబు ప్రాప్తించు నియ్యది
వరవ్రతంబు. కాశీక్షేత్రంబునందుఁ బయస్విని యగు ధేనువును బ్రాహ్మణున కొసంగె
నేని శక్రలోకప్రాప్తి యగు నియ్యది మిత్రవ్రతంబు. తృతీయయందు దిగ్ధపక్వంబుగాని
యాహారంబుఁ గొని మఱునాఁడు బ్రాహ్మణునకు గోదానంబు గావించె నేని శైవ
స్థానంబు నొందంగలుగు నియ్యది మహాసంపత్ప్రదం బగు శివవ్రతంబు. ఉపవాసంబు
గావించి మఱునాఁడు పలద్వయంబునకు న్యూనముగాని స్వర్ణంబుచే నిర్మితం బైన
యశ్వయుగాన్వితరథంబును బ్రాహ్మణున కర్పించె నేని దివంబునఁ గల్పశతంబు నివసించి
పిదప రాజరా జై జన్మించు నియ్యది యశ్వవ్రతంబు. ఉపవాసంబుఁ గావించి మఱు
నాఁడు పలద్వయంబునకు న్యూనముగానిసువర్ణంబుచే నిర్మితం బైన కరియుగసంయుత
రథంబు బ్రాహ్మణున కొసంగె నేని కల్పసహస్రంబు సత్యలోకంబున నివసింపంగలుగు
నియ్యది కరివ్రతంబు. ముఖవాసంబును వర్జించి యంతంబున బ్రాహ్మణునకు గోదా
నంబుఁ గావించె నేని యక్షాధిపత్యంబు నొందంగలుగు నియ్యది సుముఖవ్రతంబు.
రాత్రి యెల్ల జలవాసంబు గావించి ప్రభాతంబున బ్రాహ్మణునకు గోదానంబు సలిపె
నేని వరుణలోకవాసంబు చేకూరు నియ్యది వారుణవ్రతంబు. చాంద్రాయణంబు
గావించి బ్రాహ్మణునకు సువర్ణచంద్రుని నొసంగె నేని చంద్రలోకనివాసంబు లభించు
నియ్యది చంద్రవ్రతంబు. తృతీయాదినంబున శివాలయంబునందు బద్ధాంజలి యై నిలిచి
మఱునాఁడు బ్రాహ్మణునకు ధేనువు నొసంగె నేని శివలోకంబు ప్రాప్తించు నియ్యది
భవానీవ్రతంబు. మాఘమాసంబున నార్ద్రవసనుం డై యుండి సప్తమినాఁడు విప్రు
నకు గోదానంబుఁ గావించె నేని స్వర్గంబునందుఁ గల్పపర్యంత ముండి కల్పాంతంబున
మహాప్రభుం డై జన్మించు నియ్యది తాపకవ్రతంబు. త్రిరాత్రోపవాసంబుఁ గావించి
ఫాల్గునియందు బ్రాహ్మణునకు గృహంబు నొసంగె నేని యాదిత్యలోకంబు నొందం

గలుగు నియ్యది ధామవ్రతంబు. ఉపవాసంబు గావించి త్రిసంధ్యంబును విప్రదంపతు
లకుఁ బూజ చేసి గోదానంబు నొసర్చె నేని మోక్షసామ్రాజ్యంబు వశయం గలుగు
నియ్యది మోక్షవ్రతంబు. సితద్వితీయాదివసంబున సస్త్రలవణకాంస్యపాత్రంబును
దక్షిణాసహితంబుగ బ్రాహ్మణున కర్పించి పిదప గోదానంబు గావించె నేని శివ
మందిరంబున వసించి కల్పాంతంబున భూమిపతి యై జన్మించు నియ్యది సోమవ్రతంబు.
ప్రతిపత్తులయం దేకభక్తాశి యై సమాంతంబున బ్రాహ్మణునకు సువర్ణపద్మంబు
లొసంగె నేని వైశ్వానరపదంబు చేకూరు నియ్యది యగ్నివ్రతంబు. దశమియం దేక
భక్తాశి యై మఱునాఁడు బ్రాహ్మణునకు దశధేనువులను దీపంబును సువర్ణంబును
నొసంగె నేని బ్రహ్మాండాధిపతి యగు నియ్యది విశ్వవ్రతంబు. బ్రాహ్మణునకుఁ గన్యా
దానంబుఁ గావించువాఁడును విప్రకన్యాపరిణయంబు చేయించువాఁడును నేకవింశతి
కులోపేతు లై బ్రహ్మలోకంబున నివసింతురు. కావునఁ బుష్కరతీర్థంబునందును గార్తిక
మాసంబునందును గన్యాదానపరిణయంబులు గావింపఁబడె నేని యక్షయలోకప్రాప్తి
ఘటిల్లు నియ్యది కన్యాదానవ్రతంబు. తిలపిష్టమయం బగుగజంబును రత్నహారంబులచే
నలంకరించి జలమధ్యస్థితుం డై బ్రాహ్మణున కొసంగె నేని పౌరందరలోకనివాసంబు
చేకూరు నియ్యది గజదానవ్రతంబు. 868

క. ఈషష్టివ్రతచరిత మ, శేషంబును వినిన భక్తిచేతను బ్రభు వై
ప్రేమకతను వహియించుఁ దు, రాషాణ్ముఖదేవతాపరంపర కెల్లన్. 869

వ. అని చెప్పుటయు భీష్ముండు మఱికొన్ని మహితంబు లగువ్రతంబులం జెప్పు మని
ప్రార్థింప నాతనికిఁ బులస్త్యుం డి ట్లనియె. 870

—: శ్రవణద్వాదశీవ్రతమాహాత్మ్యము :—

సీ. దాశేరకం బనుదేశంబునకు బశ్చి, మంబుగా నొకయరణ్యంబు గలదు
తన్మధ్యమున మరుస్థానంబు గల దొండు, దైవికంబుగ నొకతరుణమందు
సార్థవిభ్రష్టుఁ డై యర్యుఁ డొక్కఁడు తప్పి, దేశంబునం జొచ్చి దిమ్ముఁ దిరిగి
కానంగరామి మార్గము క్షుత్పిపాసలు, బాధించు చుండంగ బాధపడుచు
గీ. విడిచి ప్రాణాశ యె ట్లెట్లొ నడచు చుండ, నప్పు డొకప్రేత యందలమందుఁ గూరు
చుండి ప్రేతలు మోయుచు నుండఁ జనుచు, నతనిఁ గని డిగ్గి దిగ్గున నందలంబు. 871

సీ. శీఘ్రంబుగను వానిచెంతకుఁ జని మ్రొక్కి, తత్పదంబులకుఁ దద్వారమునను
యతనిదుఃఖం బెల్ల నాలించి స్వామి నీ, కాతిథ్య మిత్తు నే నంతవఱకుఁ
గూర్చుండు మీశమీక్షోణీరుహముక్రింద, నని చెప్పఁగను వైశ్యుఁ డట్ల చేసె
నంతట నాప్రేత యాచెట్టుపై నెక్కి, కూర్చుండి యచ్చటఁ గొంతసేపు
గీ. సరిగ మధ్యాహ్న మగుడు నాసమయమునకు, సలిలదధ్యోదనశరావములను బట్టి
కొని దిగి ద్రుమంబునుండి గ్రక్కునను వచ్చి, యర్యునకొసంగె నాతిథ్య మాదరమున.

క. కనఁబడఁగిన [illegible] యప్పుం, [illegible] పలుమఱు నాహారం [illegible] పోయి [illegible]
జనుదేర మరల లోపలఁ, గని యప్పుడు ప్రాణి పలుమ [illegible] ప్రేతలు [illegible]. 873

గీ. అప్పు డంపలముచు మోసిన ప్రేత, లన్నియును జనుదేరఁ [illegible]
కన్నిటికిఁ దృప్తి గలుగంగ నన్న మొసఁగి, మంచిమనసఁ బ్రేత [illegible] కేపార్ల నెల్ల.

సీ. అది యంటియును [illegible] మర్త్య [illegible], [illegible] బ్రేతను జూచి [illegible]
యీమహాటవిలోన [illegible], [illegible]
వచియింపు మనఁ బ్రేత వానికిట్లను మున్ను, జనియించి వైశ్యవంశమునఁ [illegible]
వాణిజ్య మొనరించి వసువు సంపాదించి, యధికంబుగా [illegible] ధనము

గీ. వ్యయ మొనర్పక యెట్టికార్యమున కేని, భూమిలోఁ బాతి పెట్టి యెప్పుడును దానిఁ
జూచికొనుచును మంచుపు [illegible]బోలె. లోకనిర్వాహంబు [illegible] వర్తించుచును నుండ.

వ. అప్పు డొకబ్రాహ్మణుండు నాకు మిత్త్రుండగుచుండెను. ఒకానొకభాద్రపదమాసంబున
శ్రవణద్వాదశీయోగంబు వాటిల్లినతోడం గూడి నేను [illegible] యమునాచంద్రభాగా
నదికిని దపనపుత్త్రి యగు తాపీనదికిని సంగమంబుగలచోట శీతతోయసలిలంబున స్నానంబు
గావించి విత్తసంరక్షణార్థంబు మిత్త్రోపదేశంబుచేఁ బవిత్రంబగు శ్రవణద్వాదశీవ్రతంబు
గావించి యుపవాసంబుతోడ నాబ్రాహ్మణునకుఁ బక్వాన్నసంగమ[illegible]తోయయుతంబు
లగుభాజనంబులును వస్త్రచ్ఛత్త్రోపానహంబులును విష్ణుసువర్ణప్రతిమయును దానం
బొసంగి గృహంబున కేతెంచి కొంతకాలంబునకుఁ గాలధర్మమునొంది [illegible] మల్లోభ
ఫలంబుగాఁ బ్రేతనై [illegible] మద్దానపుణ్యంబు నాకిమహారణ్యమందుఁ బ్రతిదినం
బును మధ్యాహ్నసమయంబునకుఁ [illegible] పక్వాన్నపానీయ[illegible]ంబుల
నొసంగుచుండె. దానంజేసి బ్రహ్మస్వాపహారిపరదారికులు స్వామిద్రోహాదిమహా
పాతకంబులచేఁ బ్రేతదేహంబులతోడ నుదయించినవి యెల్లరును నన్నాశ్రయించి
మద్దత్తాన్నపానీయసంతృప్తులై విహరించుచుండిరి. 876

సీ. ఏను నీకొసఁగినయీయాతిథేయంబు, వలన నాకు విముక్తి గలిగె నేఁ డు
పోవుచుంటిని స్వర్గమునకు నే నేఁగిన, పిదప నన్నము లేక ప్రేత లెల్ల
నల్లాడుదురు దాన నుల్లంబునను నాకుఁ, బరితాప ముదయించె బహువిధముల
నీవు కృతజ్ఞుఁడ వేని యీప్రేతయూ, థులనామములను నీహృత్తమందుఁ

గీ. గ్రమముగను వ్రాసికొని హిమగ్రావమునకు, నరుగు మట నొక్కనిధి నీకు దొరకు దానిఁ
గొని గయాక్షేత్రమునకు గ్రక్కునను నేఁగి, సలుపు మటఁ బ్రేతలకు నెల్లశ్రాద్ధములను.

ఆ. అని వచించి ప్రేత తనువును విడనాడి, దివ్యదేహమునను దేజరిలుచు
నధివసించి దివ్యయానంబునను నేఁగె, నమరపురికి విస్మయంబు గలుగ. 878

సీ. అంతట నూరవ్యుఁ డరిగి హిమాద్రికి, నచ్చట లభియించినట్టినిధినిఁ
గైకొని శీఘ్రంబుగను గయాక్షేత్రంబు, నకు నేఁగి ప్రేతలనామములను

శ్రాద్ధంబు లొనరింప సక్రమంబుగ వార, లందఱు దివ్యదేహములతోడ
స్వప్నంబునందు దర్శన మిచ్చి యారుజో, త్తమునకు స్వస్వవార్తలను దెలిపి
గీ. దీవన లొసర్చి యేఁగిరి త్రిదివమునకు, వైశ్యుఁ డంతట నేతెంచి స్వగృహమునకుఁ
జేయుచును శ్రవణద్వాదశీవ్రతంబుఁ, దుదకు శాశ్వతవైకుంఠపదముఁ జెందె. 879

—: భీమద్వాదశీ వ్రత మాహాత్మ్యము :—

గీ. ఒకదినంబునఁ గృష్ణునియొద్ద కేఁగి, భీముఁ డచ్యుత నాకుఁ బ్రాప్తింప ముక్తి
యాన తిమ్ము వ్రతం బేది యైన ననుడుఁ, గృష్ణుఁ డాతనిఁ గనుఁగొని యిట్టు లనియె.
వ. నీవు వృకోదరుండ వగుటంజేసి యుక్తదినంబులం దన్నిటను నుపవసింపం జాలవు. కాన మాఘశుక్లద్వాదశీదినంబున నుషఃకాలంబున స్నానంబుఁ గావించి గృహపురోభాగంబున మండపం బేర్పఱిచి యందు వేదీద్వయంబు నిర్మించి యొక్కవేదికయం దగ్నికుండంబులును నొక్కవేదికయందు మాధవప్రతిమను నేర్పఱిచి విష్ణుపురోభాగంబునఁ ద్రయోదశజలకుంభంబులు స్థాపించి తజ్జలంబు విష్ణుసూక్తంబులచే నభిమంత్రించి విష్ణుపూజయును విష్ణుమంత్రంబులచే హోమంబునుం గావించి తత్కలశజలంబు స్వశిరంబున విష్ణుసూక్తంబులచేఁ బ్రోక్షించికొని గురువును ద్వాదశబ్రాహ్మణులను యథావిధి నర్చించి యాదినం బెల్ల నుపవసించి మఱునాఁడు త్రయోదశజలకుంభంబులను ద్రయోదశగోవులను ద్రయోదశకాంస్యపాత్రంబులను ద్రయోదశసోపస్కరశయ్యలను గురువునకును ద్వాదశ బ్రాహ్మణులకును నొసంగి బ్రాహ్మణసంతర్పణంబును బారణయును గావించి వ్రతసమాప్తి నొందింపవలయు. ఈ వరాహకల్పంబున నీవ్రతంబు నీ వాచరించిన నాతిథి భీమద్వాదశి యని త్వన్నామాంకితంబు కాఁగలదు. ఏతద్వ్రతంబున సకలవిహితోపవాసఫలంబును సర్వపాపక్షయంబును నక్షయపదావాప్తియునుం జేకూరు. పూర్వకల్పంబులం దీతిథి కళ్యాణిని యనుపేరం బరగె.
సీ. ఆభీరకన్య యైనట్టియూర్వశి యీవ్రత, ంబుచే నప్సరస్తరుణి యయ్యె
నర్యకులోద్భవ యైనపౌలోమి యిం, ద్రవధూటి యయ్యె నీవ్రతముచేత
సతి యయ్యె నాకు నీవ్రతముచేఁ దత్పురి, చారిక యైనట్టి సత్యభామ
యమరాధిపతి కహల్యాసంగజనితదు, ష్కృత మెల్లఁ దొలఁగె నీవ్రతముచేత
గీ. మఱియు నమరులు దానవుల్ మానవులును, నెంద ఱెందఱో ధన్యులైరి వ్రతంబు
సలుపుటనుజేసి మును దీనిఫలము నెన్న, నాదిశేషున కైనను నలవి గాదు. 882
వ. అని చెప్పుటయు భీమసేనుండు యథావిధి నావ్రతంబు నాచరించి కృతకృత్యుం డయ్యె. అది మొదలుకొని యాదినంబు భీమద్వాదశి యనుపేరం బరగె.

—: విశోకద్వాదశీ వ్రత మాహాత్మ్యము :—

ఆశ్వయుజమాసంబున దశమినాఁ డేకభక్తంబు గావించి యేకాదశినాఁడు నిరాహారుండై మఱునాఁడు ప్రాతస్స్నానాదులు గావించి శ్రీపతి నర్చించి తత్పురోభాగంబు

[illegible]పూర్త్రిం బగుచతుర్దశియందు [illegible]
ల[illegible]ప్రతిష్ఠా[illegible]. 333

గీ. శోకము లడంచు[illegible] [illegible], [illegible]
నిచ్చుఁగాక [illegible] సమ్మృద్ధు లెల్లఁ, బ్రస్తుతింగఁ జేయుఁగాక [illegible]. 334

వ. ప్రార్థించి రాత్రి [illegible]
గూర్చుండం బెట్టి పూజ గావించి మఱునాఁడు [illegible] జేసి [illegible]
దాను బంధుమిత్త్రాదులతోడం గూడి భుజింపవలయు. 335

క. ఈవిధమునఁ బ్రతిమాసముఁ, గావించుచు [illegible]
పై విప్రదంపతుల కడఁ, గావలె [illegible]. 336

వ. ఆపైని సువర్ణలక్ష్మీసూర్యప్రతిమలను వారల [illegible]
వస్త్రాదులచే సంతృప్తి గలిగింపవలయు [illegible]. [illegible]
రాహిత్యంబును సకలార్థసిద్ధియును [illegible] [illegible]. [illegible]

—: వైతరణీద్వాదశీవ్రతమాహాత్మ్యము :—

దుండు మహేశ్వరునికడ కరిగి వైతరణీద్వాదశీవ్రతవిధానంబు నెఱింగింపు మని
ప్రార్థింప నీశ్వరుం డమ్మహర్షి కిట్లనియె. 337

గీ. ద్వారవతిలోన మున్ను నేఁ దాపసేంద్ర, వార్ధిలో స్నాన మొనరించి వచ్చుచుండ
ముద్గలమహర్షి నాకు సమ్ముఖము గాఁగ, నేఁగుదెంచి ప్రణామించి యిట్టు లనియె.

వ. దేవా నే నాకస్మికంబుగా మూర్ఛితుండనై నేలపైఁ బడి ప్రాణములు విడిచి
యమలోకమున కేఁగి నానాసర్పవ్యాఘ్రాదిక్రూరసత్త్వపరివృతుండై యేటవిక
జంతుపూరితం బగునంజనాద్రివోలె భయంకరంబుగాఁ గానంబడుచున్నయంతుని జూచు
చుండ యముండు భటులం గాంచి కౌండిన్యగ్రామంబున భీమకాత్మజుం డగుముద్గలుని
గొనిరమ్మని పంప నామసామ్యంబుచే ముద్గలమహర్షిని మీరు గొని వచ్చితిరి.
తప్పు జరిగె. శీఘ్రముగా నిమ్మునీంద్రునిం బంపుఁడని యాజ్ఞాపింప భటులు యమునిం
జూచి స్వామీ మీరు చెప్పినముద్గలుండు మాకుఁ గనంబడఁ డాయెఁ గారణం
బేమి యని యడుగ శమనుండు భటులారా వైతరణీద్వాదశీవ్రతంబు చేసినవారు
మీకుఁ గానంబడెడివారు కారు. కాన నాతండు తద్వ్రతకరుం డై యుండవచ్చు నని
చెప్పుటయు వారలు దేవా యావ్రతం బెట్టిదో చెప్పు మని ప్రార్థింప యముం డి
ట్లనియె. మార్గశీర్షాదిసకలమాసంబులందును కృష్ణపక్షద్వాదశీదినంబులందు సంవత్సర
పూర్తివఱకును వైతరణీద్వాదశీవ్రతంబుఁ గావింపవలయు. ద్వాదశినాఁ డుదయంబున
మృత్తికాతిలసర్వౌషధిస్నానంబు గావించి దేవర్షిపితృతర్పణంబు చేసి గృహంబునకు
వచ్చి పంచపల్లవపంచరత్నయుతంబును జలపూర్ణంబును నగుతామ్రపాత్రంబును మండ
పంబున స్థాపించి దానిపై సువర్ణమాధవప్రతిమను బ్రతిష్ఠాపించి తదగ్రభాగంబున

గోమయంబుచే మండలంబు రచించి దానియందు శుక్లతండులంబులచేతను జలపిష్టములచేతను సావయవంబుగా రచింపంబడినధర్మరాజప్రతిమను స్థాపించి యమునిముందు తామ్రమవైతరణీనది నుంచి మొదట మాధవునిం బూజించి యమధర్మరాజాంతక మృత్యువైవస్వతకాలసర్వభూతక్షయవృకోదరచిత్రచిత్రగుప్తనీలదధ్నము లనుద్వాదశ నామంబులచే యముని నర్చించి వైతరణీనదీపూజ గావించి కపిలధేనువు నర్చించి యాదినం బెల్ల నుపవసించి మఱునాఁడు పారణ గావించుచు సంవత్సరాంతమున మండలసహితంబుగాఁ గపిలగోదానంబు గావింపవలయు. వైతరణీద్వాదశీవ్రతంబువలన సులభంబుగా వైతరణీనద్యుత్తరణంబును గావించి పుణ్యలోకములం జెందఁగలుగు నని చెప్పుటయు నే నది యంతయును విని మరల నీలోకంబునకుఁ గదాజ్ఞచే రాఁ గలిగితి నని చెప్పె ననుటయు నారదుండు తద్వ్రతమహిమంబున కచ్చెరు వొందుచుం జనియె. 889

—: సంవత్సరదీపవ్రతమాహాత్మ్యము :—

గీ. పూర్వము సరస్వతీతీరమున నెసంగె, నొక్క—సిద్ధాశ్రమం బట నుండెఁ గపిలుఁ
డనెడిబ్రాహ్మణుఁ డొక్క—రుం డతఁడు నిస్వుఁ, డగుట భైక్షంబుచే జీవయాత్ర గడపు.

సీ. అట్లు జీవించుచు నతఁడు హేమంతాది, మాసప్రథమహరివాసరమున
స్వర్ణపాత్రమున రాజతవర్తి యుంచి త, త్పాత్రంబు నిండ ఘృతంబుఁ బోసి
సంకల్ప మొనరించి సంవత్సరముదాఁక, దీక్షతోడ నఖండదీప మునుప
వెలిఁగించి దీపంబు సలుపఁ దొడంగె మ, హావిష్ణుపూజ నత్యద్భుతముగ

గీ. నదిమొదలు గాఁగ రాత్రులయం దఖండ, దీపవర్తిని గొనఁగ నేతెంచుమూషి
కములఁ దద్ఘృహప్రపదఁశకం బొకండు, జాగరూకంబుగా నుండి చంపఁ దొడఁగె.

గీ. ఆవిధంబున దివసంబు లరుగు చుండ, నరుగుదెంచెఁ బ్రబోధినియందు నేయి
దీపవర్తినిఁ గొనఁగ నేతెంచి యొక్క—, యెలుక కదలుపఁ బ్రమిద ముంగలకు వంగె.

గీ. దానివలనను వర్తి ముందఱకు జాఱి, ప్రజ్వలింపఁ దొడంగె మార్జాల మపుడు
కాంచి యామూషికము నొకగంతు వైవ, దానిపై కది పఱచెఁ దవ్వశము గాక.

వ. అంతటఁ గొంతకాలంబునకుఁ గపిలుండు విధివిధానంబున వ్రతపరిపూర్తి నొందించి తా నర్చించినసువర్ణజనార్దనప్రతిమను దీపపాత్రవర్తిసహితంబుగాఁ దామ్రపాత్రంబుపై నుంచి ఘృతకుంభంబుతోడ బ్రాహ్మణున కర్పించి దేహావసానంబునఁ దద్వ్రతఫలంబుగా శాశ్వతవైకుంఠధామముం జెందె. 894

సీ. ఆవలఁ గొన్నినా ళ్లరుగంగ నాఖుమా, ర్జాలముల్ కాలధర్మమును జెంది
దివ్యవిమానం బధిష్ఠించి స్వర్గలో, కముఁ జేరి యచ్చటఁ గల్పకోటి
యుగుదాఁక నివసించి యనుభవించి సమస్త, భోగంబు లావల భువినిఁ బుట్టి
పిల్లి సుధర్మభూవల్లభుండుగ రూప, సుందరి యనుపేర నుందురువును

గీ. దంపతిత్వంబుఁ బొంది యుత్తమము లైన, భాగ్యము లొందుచును బహువత్సరంబు
లనుభవించి యశేషసౌఖ్యంబు లొక్కి, కార్తికమాసమునందు నుపచారముఁ జేసె.

వ. అప్పుడు పూర్ణిమతిథియందు స్నానంబు గావించి తత్తటస్థితం బైన విష్ణుదేవాలయంబున
కరుగఁ దద్దేవాలయభిత్తియందుఁ జిత్రితం బైన విష్ణుపూర్వాపరవృత్తాంతాలేఖనంబు
గాంచినయంతనె సుధర్ముండు దానిఁ గాంచి పూర్వజన్మస్మృతి యుదయింప నవ్వ
నవ్వుకొనం దొడంగె. 896

సీ. అది చూచి తదాశ్చర్య యగు రూపసుందరి, హాసకారణమును నడుగ నగచు
నతఁ డాయమను జూచి యతివ యిట్లనియె, గాంచు బూర్వస్మృతి గలిగె నాకు
నదె హాసకారణం బయ్యెడి వినుము, నది యేమొ వచియింపు మనియె నామె
యంత సుధర్ముఁ డి ట్లనియె సుందరి నేను, ప్రాగ్జన్మమందు మూర్ఖుల నైన

గీ. నప్పు డొకబ్రాహ్మణునిగృహమందుఁ జేరి, చేయు చుండుచు మూషికవధంబు
పాలితం బయ్యె విష్ణుదీపంబు దాన, సమకొనె దినంబు క్షిప్రభుక్తమును నాకు. 897

సీ. అని వచించుటయును విని రూపసుందరి, ప్రాణేశ వినుము నీభాషణములఁ
జేకూరెఁ బ్రాగ్జనిస్మృతి నాకు నావును, నది యేమొ వచియింపు మనియె నతఁడు
దానికి రూపసుందరి యి ట్లనియె నాథ, మును నేను మూషికంబుగను నుండి
కార్తికాదిమైకాదశీదినమునఁ, దీప మెంచికొని హరిదీపవర్తి

గీ. దీపపాత్రంబు కదలింప దీపవర్తి, ప్రజ్వలిత మయ్యె నంతలో నలనె నీవు
పైకి దుముకుటఁ జక్కఁగ పాఱిపోయి, బిలములో దూఱితిని భీతివలన నేను. 898

వ. తద్విష్ణుదీపప్రబోధలబ్ధపుణ్యంబువలన నీతోడ నానావిధస్వర్గభోగంబులఁ బడసి నేఁడు
జగన్మోహనాకారంబుతోడ ధాత్రీతలంబున జన్మించి నీకుఁ బట్టమహిషి నైతి. 899

గీ. అని వచించుటయు సుధర్ముఁ డమితహర్ష, మొదవఁ జనుదెంచి యింటికి నుదితతోడ
నబ్దదీపవ్రతంబును నాచరించి, చనియె హరిసన్నిధికి సతీసహితముగను. 900

క. క్షితి నీవత్సరదీప, వ్రతకథఁ జెప్పినను వినిన వారికి నేత్ర
ద్యుతియు మహైశ్వర్యంబును, జ్యోతిర్వర్జిత మైనసుగతియును బ్రాప్తించుఁ. 901

—: రోహిణీచంద్రశయనవ్రతమాహాత్మ్యము :—

వ. బ్రాహ్మనక్షత్రయుక్తపూర్ణిమాసోమవారంబునాఁ డుపవసించి హరివిధుల కభేదంబు
నెంచి చంద్రనామంబులచే లక్ష్మీనారాయణపూజ సంవత్సరదీక్షతోఁ గావింపం దగు.
శ్రావణమాసంబు మొదలుకొని ద్వాదశమాసంబులు యథాక్రమంబుగఁ గదంబ
నీలోత్పలకేతకిజాతిసరోజశతపత్రామ్లానపుష్పసింధువారమల్లికాశుక్లపుష్పకరవీరచంపక
పుష్పంబులు పూజావిహితంబులు. సంవత్సరపూర్తి యైనపిమ్మట వ్రతాంతమందుఁ
జతురంగుళపరిమితసువర్ణరోహిణీప్రతిమయును షడంగుళపరిమితసువర్ణచంద్రప్రతిమ
యును క్షీరకుంభంబునం దుంచి యాకుంభంబు సోపస్కారం బగుశయ్యపై నుంచి

యాశయ్యాయును సాలంకారం బగుశుక్ల గోవును లక్ష్మీనారాయణప్రీతికరంబుగా విప్ర దంపతుల కర్పింపవలయు నియ్యది రోహిణీచంద్రశయనవ్రతంబు. దీని నాచరించిన నిహమున నఖిలభోగంబుల ననుభవించి తుదకుఁ జంద్రలోకంబున శాశ్వతంబుగా సుఖింపంగలుగు. 902

క. ఏతద్వ్రతవృత్తాంతముఁ, జేతోమోదంబు గదురఁ జెప్పిన వినినన్
శ్రోతలకును వక్తలకును, బాతకశాంతియును విష్ణుపదమును గలుగున్. 903

— రసకల్యాణినీవ్రతమాహాత్మ్యము :—

వ. మాఘశుక్లతృతీయాదినంబునఁ బ్రాతఃకాలంబున సుగంధోదకముతోడను దిలోదకము తోడను స్నానంబు గావించి యిక్షురసగంధోదకంబులచే గౌరి నభిషేకించి కుంకు మంబుచేఁ బూజించి నైవేద్య మొసంగి పిదప విప్రదంపతులకు సభక్ష్యవారికలశంబు లును శుక్లవస్త్రంబులును సువర్ణకమలంబులును నర్పించి మృష్టాన్నంబుచే సంతృప్తిం గొలుపవలయు. ఈవిధంబునఁ బ్రతిమాసంబును శుక్లతృతీయాదివసంబున దేవీపూజ గావింపవలయు. మాఘమాసంబున లవణంబును ఫాల్గునమాసంబున గుడంబును జైత్రమాసంబున నిక్షువును వైశాఖమాసంబున మధువును జ్యేష్ఠమాసంబునఁ బానీయంబును, నాషాఢమాసంబున జీరకమును శ్రావణమాసంబున క్షీరంబును భాద్ర పదమాసంబున దధియును నాశ్వయుజమాసంబున ఘృతంబును, గార్తికమాసంబున మాటీకంబును మార్గశీర్షమాసంబున ధాన్యకంబును బౌషమాసంబున శర్కరయును భోజ్యంబులు గావు. మాఘాదిక్రమంబునఁ గుముద మాధవి గౌరి రంభ భద్ర జయ శివ లలిత కమలయనంగ మంగళ రతిలాలస యనుదేవతలకుఁ బ్రీతికరంబుగాఁదత్తన్మాసవర్జిత పదార్థంబులను లడ్డుకాదిభక్ష్యపూరితకలశంబునం దుంచి సంధ్యాకాలంబునందుఁ బ్రతి మాసాంతంబునను బ్రాహ్మణున కర్పింపవలయు. ప్రతిమాసంబును బంచగవ్యప్రాశ నంబుఁ గావింపం దగు. శక్తి యున్నచో నుపవాసంబును లేనిచో నక్తమును గావింప వలయు. సంవత్సరాంతమున మాఘమాసంబునందు శర్కరాకరకంబుపై స్వకీయాం గుష్ఠమాత్రంబును సాక్షసూత్రకమండలువును బంచరత్నసమన్వితమును జతుర్భు జంబును నగుకాంచనగౌరీప్రతిమ నుంచి దానితోడ గోమిధునంబును భవానీప్రీతి కరంబుగా బ్రాహ్మణున కర్పింపవలయు నియ్యది రసకల్యాణినీవ్రతంబు. దీనిం గావించు స్త్రీపురుషులు సర్వపాపవిముక్తులై గౌరీలోకంబున శాశ్వతంబుగా నివసింతురు.

—: నదీత్రిరాత్రవ్రతమాహాత్మ్యము :—

ఆషాఢమాసంబున నది తోయప్రవాహపూర్ణమై నప్పుడు నదీత్రిరాత్రవ్రత మాచ రింపం దగు. త్రిరాత్రంబు లుపవసించి యశక్తులైనచో నేకభక్తంబు గావించి నదీ కూలంబున నఖండదీపంబును వరుణుని జనార్దనుని స్థాపించి త్రిరాత్రమును నియ

మంబుతోడ నదీవరుణజనార్దనపూజ గావించి నక్షత్రాన్నపూరితంబు లగువంశ పాత్రంబులం బూజింపవలయు. త్రిరాత్రంబును పన్నీటిజలము స్నానపానాదుల యందు వినియోగింపం దగదు. కూష్మాండమనుపత్రంబులుగా మాషాన్నంబు భుజి యింప దగు. మాషాన్నంబును తిలపిష్టంబును సర్వోత్కృష్టంబులు. త్రిరాత్రాంతరంబు బ్రాహ్మణసంతర్పణంబు గావింపవలయు. కృష్ణ వర్ణ త్రియామంబు త్రిదినంబు గావించి యనంతర ముద్యాపనము చేయవలయు. హేమంబుతోడ నదీనామకంబగు వరుణ ప్రతిమను గావించి సర్వతోభద్రవారుణమండలంబునఁ గలశప్రతిష్ఠ చేసి దానిపైఁ దత్ప్రతిమను బూజించి యాప్రతిమను కృష్ణవస్త్రాలంకృత యగుకృష్ణగోవుతోడను సువర్ణదక్షిణతోడను బ్రాహ్మణున కర్పించి బ్రాహ్మణసంతర్పణంబుఁ గావింపవలయు.

క. కలుగు సతీసుతలాభము, తొలఁగును దారిద్ర్య మఖిలదోషంబులు శాం
తిలు నీమహావ్రతంబును, జలిపెడివారలకు సర్వసౌఖ్యము లొసఁగున్ 905

గీ. అమరసతులును సిద్ధనాగాంగనలును, దానవవధూటులును నీవ్రతంబువలనఁ
బొంది రఖిలార్థసిద్ధులు పూర్వమందు, దీనిమహిమం బశక్యము తెలుప నాకు. 906

—: తులసీ త్రిరాత్రవ్రత మాహాత్మ్యము :—

వ. కార్తికశుక్లపక్షనవమీదినంబునఁ దులసీత్రిరాత్రవ్రతారంభముఁ జేసి మూఁడుదినం బులు నియమస్థులై సువర్ణలక్ష్మీనారాయణప్రతిమను దులసీమూలమందు స్థాపించి పూజించుచు నవగ్రహశాంతిహోమంబు చేసి ద్వాదశీనాఁడు వస్త్రాభరణ కలశంబులతోడ లక్ష్మీనారాయణప్రతిమను గురువునకు సమర్పించి శక్తికొలందిని గోదానాదులు గావింపవలయు. శక్తి కల దేని త్రిదినంబులును నుపవాసజాగరంబులు చేయందగు. దీనిచే సర్వార్థసిద్ధి చేకూరు నిది సర్వజనాచరణీయం బగుమహావ్రతంబు.

గీ. మును రథంతరకల్పంబునను గలండు, క్షితివరుం డొక్కరుఁడు ప్రజాపతి యనంగ
సతి గలదు చంద్రరూప నా నతని కామె సలిపి యీవ్రతము సుపుత్రులను బడసె.

—: సారస్వతవ్రత మాహాత్మ్యము :—

వ. భానువారంబునఁ బ్రాతఃకాలంబునందు స్నానాద్యనుష్ఠానంబులు నిర్వర్తించుకొని కల్పోక్తప్రకారంబున సరస్వతీపూజఁ గావించి, 909

గీ. అమ్మ భారతి వేదశాస్త్రాద్యశేష, విద్యలును ధాతయును నిను వీడకుండు
నట్లు వాత్సల్య మిగురొత్త నాత్మలోన, నన్ను విడనాడవలదు నీ వెన్నటికిని. 910

ఆ. తుష్టి లక్ష్మి మేధ పుష్టి గౌరియు మతి, ప్రభయు వరయు ననెడిపావనాష్ట
దేహములను దాల్చి దీపించుగాయత్రి, కరుణ చిగురులొత్తఁ గావు మమ్ము. 911

గీ. అంధునకు దివ్యదృష్టియు నప్రగల్భు, నకును బ్రాగల్భ్యమును మూకునకును వాగ్మి
తయును నొసఁగూడు నీదృష్టి తాఁకె నేని, తల్లి సావిత్రి నీశక్తి తరమె పొగడ. 912

వ. అని ప్రార్థించి బ్రాహ్మణునకు సరస్వతీప్రీతికరంబుగ ఘృతపాత్రంబుతోడఁ దండుల ప్రస్థంబును హిరణ్యంబును శుక్లవస్త్రంబులును నొసంగి పాయసాన్నంబుచే సంతృప్తిం గొలిపి తాను మౌనవ్రతంబున నేకభక్తంబు గావింపం దగు. ఈవిధంబునఁ ద్రయోదశ మాసంబులు వ్రతంబు గావించి వ్రతాంతంబున బ్రాహ్మణులకు శుక్లతండులభోజనంబును శుక్లవస్త్రంబులును శుక్లగోవులును శక్తికొలఁది నొసంగవలయు. 913

ఆ. ఈవ్రతంబు చేయ నెవ రేని భారతీ, కృపకుఁ బాత్రు లగుచు నెల్లవిద్య
లందు నారితేఱి యమితకీర్తి గడించి, పడయఁగలరు తుదకు బ్రహ్మపదము. 914

— బ్రహ్మాండదానవ్రతమాహాత్మ్యకథనము :—

బ్రహ్మాండంబును సువర్ణంబుచే నిర్మింపం జేసి నిష్కశతసువర్ణనిర్మితం బగుపద్మంబు దానిపై నుంచి తన్మధ్యంబున సావిత్రీగాయత్రీసహితుం డగుబ్రహ్మను నింద్రాదిదేవతలను నారదాదిమునులను స్థాపించి వరాహరూపి యగువిష్ణువును లక్ష్మితోడఁ బ్రతిష్ఠాపించి నీలమరకతగోమేదమాణిక్యంబులచే నలంకరించి గ్రహంబులఁ బ్రతిష్ఠాపించి సోమునకు మౌక్తికంబులును సూర్యునకు వజ్రంబులును సర్వగ్రహంబులకు సువర్ణంబును నలంకరించి స్వర్ణంబుకంటె రౌప్యంబును దానికంటెఁ దామ్రంబును దానికంటెఁ గాంస్యంబును దానికంటెఁ ద్రపువును దానికంటె సీసమును దానికంటె లోహమును గ్రమంబుగా సప్తగుణాధికంబులుగాఁ గైకొని వానిచే సప్తద్వీపంబులను సప్తసముద్రంబులను సప్తకులపర్వతంబులను నిర్మించి రజతవృక్షగుల్మలతాదుల నేర్పఱిచి యాబ్రహ్మాండమును గయాప్రయాగకురుక్షేత్రకాశీప్రభాసగంగాద్వారపుష్కరాది పుణ్యక్షేత్రంబులలోఁ బర్వంబులందు బ్రాహ్మణునకు దానంబుఁ జేసిన జన్మరాహిత్యంబు చేకూరు. ఈదానంబు కార్తికమాసంబున ముఖ్యంబు. 915

—: అంగారకాష్టకవ్రతమాహాత్మ్యము :—

సీ. మున్ను షోడశవర్షములవానిఁ బ్రహ్లాద, తనుసంభవుని విరోచనునిఁ గాంచి
భార్గవుం డొకనాఁడు పక్కున నవ్వంగఁ, దద్ధాసహేతువు దైత్యుఁ డడిగె
నంతట శుక్రుఁ డిట్లనియె మహారాజ, మును దక్షమఖనాశమునకు శూలి
తలపెట్టి తాల్పఁ గ్రోధము తల్లలాటభా, గమునుండి పడి స్వేదకణము ధరను

గీ. బ్రజ్వలించుచు నుండంగఁ బ్రభవ మొంది, దానిలో వీరభద్రుఁ డుద్భటము గాఁగఁ
బదకరాయుతములతోడఁ బొడముచేసి, దక్షమఖ మూనఁగను లోకదాహమునకు. 916

గీ. అపుడు శాంతింపఁగాఁ జేసి యతని శివుఁడు, వీరభద్ర వహించి యంగారకాఖ్య
ధరణిపైఁ బుట్టుటను ధరాత్మజుఁ డనంగ, నొప్పి గ్రహరూపమునను బూజ్యుండ వగుము.

గీ. దేవలోకంబునందు ద్వితీయరూప, మెచ్చుదురు నీకు ని న్నెవరు గొల్చు
చుందురో చతుర్థినాఁడు వా రొందు చుండ్రు, రాయువు నైశ్వర్యరూపంబు లని పలికె.

వ. అంతట వీరభద్రుండు గ్రహత్వముం జెంది లోకపూజ్యత్వం గాంచు చుండెఁ బూర్వ జన్మంబున నొకచతుర్థీదినంబున శూద్రక్రియమాణాంగారకపూజను దైవికంబుగా నీవు దర్శించుటచే నీకుం దత్పూజపై విశేషరుచి జనించినందున నీజన్మంబున విరోచననామం బును నిట్టిదివ్యరూపైశ్వర్యంబులును శూద్రపూజాదర్శనంబునం జేసి దైత్యత్వంబును జేకూరె. తత్పూజాదర్శనమాత్రఫలంబునకు నే నాశ్చర్యముం జెంది హసించితి నని చెప్పుటయు విరోచనుండు విస్మయముం జెంది తద్వ్రతవిధానంబు నడుగ శుక్రుం డాతనిం గాంచి రాజా చతుర్థ్యంగారకదినంబున సూర్యాస్తమయం బైనపిదప గోమయానులిప్తం బగుగృహాంగణంబునం గుంకుమంబుచేఁగాని రక్తచందనంబుచేఁగాని యష్ట దళపద్మంబు లిఖించి చతుష్కోణంబులందును భక్ష్యసమన్వితంబు లగునాలుగుకరకంబు లుంచి గంధమాల్యాదులచే నలంకరించి యంగుష్ఠమాత్రంబును జతుర్భుజంబును నగు సువర్ణాంగారకప్రతిమను దామ్రపాత్రంబున గుడంబుపై నుంచి పూజించి విప్రునకుం గపిలగోవును బ్రతిమాకరకంబులును వస్త్రదక్షిణాసహితంబుగా నొసంగందగు. ఈవిధంబున నెనిమిదిచతుర్థ్యంగారకదినంబులందు వ్రతంబు గావించె నేని సప్తద్వీపాధి పత్యంబును రూపసంపదయునుం గలిగి తుదకు సప్తకల్పసహస్రంబులు శివలోకంబున నధివసింపం గలుగు నని నుడువ విరోచనుండు తద్వ్రతంబు నాచరించి సర్వాభీష్టసిద్ధిం బడసె. అని చెప్పుటయు భీష్ముం డమందానందముం జెంది పులస్త్యున కిట్లనియె.

—: ఆదిత్యశయనవ్రతమాహాత్మ్యము :—

గీ. మునివరేణ్య యనభ్యాసమునను గాని, జాడ్యమునఁ గాని యుపవాసశక్తి లేని
జనుల కుపవాసఫలము నొసంగునట్టి, దేవ్రతం బేని యుండిన నెఱుఁగఁ జెప్పుమ. 920

వ. అని యడుగుటయుఁ బులస్త్యుండు భీష్మునిం గనుంగొని నరేంద్రా యుపవాసాశక్తు లకు నక్తంబు విహితంబు గావున నాదిత్యశయనవ్రతంబు గావించి నక్తభోజనం బొనర్చె నేని యుపవాసఫలంబు చేకూరు. 921

క. అని చెప్పుటయును భీష్ముఁడు, మనమున హర్షంబు నొంది మహనీయ వినం
గను వేడ్కఁ గ్రాలెఁ దద్వ్రత, మును జేయువిధాన మనుడు ముని యిట్లనియెన్. 922

వ. హస్తనక్షత్రయుక్తసప్తమీదినంబునంగాని సూర్యసంక్రాంతిదినంబునంగాని హరదివా కరుల కభేదంబు నెంచి యుమామహేశ్వరులను సూర్యనామంబులచే నర్చించి పిదప నక్షారలవణంబును నభుక్తశేషంబును నమాంసతైలంబును నగునన్నంబు నక్తంబులందు భుజించుచుఁ బునర్వసునక్షత్రదినంబున శాలితండులప్రస్థఘృతంబుల బ్రాహ్మణున కొసంగుచుఁ ద్రయోదశపారణంబులు గావించి చతుర్దశపారణంబునకుఁ బూర్వము పద్మరాగాంకితాష్టాంగుళపరిమితకాంచనాష్టదళపద్మయుతసువర్ణాదిత్యప్రతిమను సోప

స్కరం బగుశయ్యపై నుంచి యాశయ్యయును గపిలగోవును బూర్వాహ్ణవేళయం దుమామహేశ్వరప్రీతికరంబుగా బ్రాహ్మణున కర్పించి చతుర్దశపారణంబుఁ గానింప వలయు. 923

క. ఏతద్వ్రతము నొనర్చినఁ, బాతకనాశమును దేహబలమును విశ్వ
 ఖ్యాతియు నన్వయవృద్ధియు, భూతియునుం గలిగి మోక్షమును గనుఁ దుదకున్. 924

క. మును చేసి యీవ్రతము న, ర్జునుఁడు వసిష్ఠుఁడు పురందరుండు కుబేరుం
 డును స్వస్వాభీప్సితసి, ద్ధిని గాంచిరి చెంది సుప్రతిష్ఠను జగతిన్. 925

క. అని వచియించుటయును ని, ట్లనియెను భీష్ముండు దేవ యభిలాషము గ
 ల్గెను గుడధేనువిధానము, విన నా కది యాన తిమ్ము విశదము గాఁగన్. 926

—: గుడధేన్వాదిస్వరూపకథనము :—

వ. అని యడుగుటయుఁ బులస్త్యుండు నరేంద్రా గోమయానులిప్తం బగుభూమియందు దర్భాస్తరణంబు గావించి దానిపైనిఁ జతుర్హస్తంబును బ్రాగ్గ్రీవంబును నగుకృష్ణాజినంబును మఱియొకలఘ్వేణకాజినంబును బఱచి యెనుబదితులములబంగారముచే నిర్మింపంబడినధేనువును నిరువదితులములబంగారముచే నిర్మింపంబడినగోవత్సమును వానియందుఁ బ్రాఙ్ముఖం బగున ట్లుంపవలయు. ధేనువు భారచతుష్టయపరిమితం బయ్యె నేని యుత్తమంబు. తద్వత్సంబు భారపరిమితం బయ్యె నేని యుత్తమంబు. తదర్ధంబు మధ్యమంబు. తదర్ధంబు కనిష్ఠంబు. విత్తానుసారంబుగ నిర్మాణంబు గావింప నొప్పు. అట్లు కృష్ణాజిననివేశితంబు లైనధేనువత్సంబులను శుక్తికర్ణంబులుగను నిక్షుపాదంబులుగను శుచిముక్తాఫలేక్షణంబులుగను సితసూత్రశిరానాళంబులుగను సితకంబలకంబలంబులుగను దామ్రగండకపృష్ఠంబులుగను సితచామరరోమకంబులుగను విద్రుమభ్రూయుగంబులుగను నవనీతస్తనంబులుగను క్షౌమపుచ్ఛంబులుగను గాంస్యదేహంబులుగను నింద్రనీలతారకంబులుగను ఘ్రాణగంధకరండకంబులుగను నానాఫలయుతంబులుగను సితసూక్ష్మాంబరావృతంబులుగను గావించి ధూపదీపాదులచే నర్చించి.

సీ. గోమాత దేవతాకోటులందును విష్ణు, వక్షంబునను భూతవర్గమునను
 ధననాయకునినిశాంతమునను లోకపాలకులయొద్దను నుండులక్ష్మి వీవ
 బ్రహ్మాస్యమున నుండుపలుకుఁజేడియ వీవ, హరదేహమున నుండుగిరిజ వీవ
 పితృదేవతల కెల్ల హిత మైనస్వధ వీవ, జ్వలనునికడ నుండుస్వాహ వీవ

గీ. చంద్రభానుపురందరశక్తి వీవ, గర్భమునఁ దాల్చి సర్వలోకముల గూడ
 మనుచు చుండెడిజగదేకమాత వీవ, నేరతునె యల్పుఁడను [illegible] నిను నుతింప. 928

క. నాపాతకముల నెల్లను, రూపఱఁగాఁ జేసి కింకరుఁడ నగునన్నుం
 గాపాడు మిహపరంబుల, లోపల లే కుండ నెట్టిలోపము గూడన్. 929

వ. అని ప్రార్థించి సవత్సం బగునాధేనువును గుడకుంభంబులతోఁ బ్రాహ్మణున కిచ్చిన వలయు నియ్యది గుడధేనువ్రతవిధానంబు. ఈవిధంబునఁ ఘృతధేనువును దధిధేనువును జలధేనువును క్షీరధేనువును మధుధేనువును శర్కరాధేనువును లవణధేనువును రసధేనువును సువర్ణధేనువును నవనీతధేనువును తైలధేనువును ఘృతాదికుంభంబుల తోడ మంత్రపూర్వకంబుగా విషువదయనవ్యతీపాతోపరాగాద్యనేకపర్వంబులందు నీయం దగు. 930

క. గుడధేన్వాదుల నిచ్చిన, నొడఁగూడును భుక్తి క్రతువు లొనరిచినఫలం
బొడఁగూడును సంతానం, బొడఁగూడును దుదకు ముక్తియును నొడఁగూడున్. 931

క. గుడధేన్వాదిమహత్త్వము, నుడివిన వినినను మహాజనులు సచ్ఛ్లోకిం
చెడికీర్తి వడసి దివమునఁ, గడుసంతస మొదవ నొక్కకల్పం బుండున్. 932

క. అనవుడు భీష్ముం డిట్లని, యెను లవణాచల మనఁగ నెట్టిదొ దానిన్
వినిపింపుము నావుడు ని, ట్లనియెం బులస్త్యుండు వికసితాననుఁ డగుచున్. 933

—: లవణాచలాదిస్వరూపకథనము :—

వ. ధాన్యాచలంబును లవణాచలంబును గుడాచలంబును హేమాచలంబును తిలాచలంబును గార్పాసాచలంబును ఘృతాచలంబును రత్నాచలంబును రజతాచలంబును శర్కరాచలంబును నను నచలంబులు దశవిధంబులం గలవు. ఏద్దానంబువలన నక్షయపుణ్యలోకంబులు ప్రాప్తించు. 934

గీ. చదువుఁగాక శ్రుతిస్మృతుల్ సలుపుఁగాక, క్రతువు లెల్లను దేవతాగారములను
నిలుపుఁగాక మహాపుణ్యముల నొసర్పుఁ, గాక యచలప్రదానికిఁ గారు సములు.

వ. జ్యేష్ఠపుష్కరంబునను గార్తికియందును వివాహోత్సవయజ్ఞంబులందును దీర్థంబులందును నాయతనంబులందును గోష్ఠంబునందును గృహాంగణమందును విషువదయన వ్యతీపాతదినక్షయశశిక్షయోపరాగాదిపుణ్యకాలంబులందును శుక్లద్వాదశీతృతీయలయందును బూర్ణిమయందును బుణ్యనక్షత్రమునందును నచలదానంబు గావింపం దగు. పూర్వోక్తస్థానంబులం దెందేని గోమయలిప్తం బగుభూమియందుఁ బ్రాఙ్ముఖంబు గనుఁగాని యుదఙ్ముఖంబుగనుఁగాని చతురశ్రమంటపంబు గావించి యందుఁ గుశాస్తరణంబు వైచి తన్మధ్యంబున విష్కంభాచలయుతం బగునచలంబు నునుపం దగు. మునుము ధాన్యాచలవిధానముం జెప్పెద వినుము. ద్రోణసహస్రపరిమితవ్రీహిమయం బగు ధాన్యాచలం బుత్తమంబు. పంచశతద్రోణపరిమితంబు మధ్యమంబు. త్రిశతద్రోణపరిమితంబు కనిష్ఠంబు. తత్తచ్చతుర్థాంశంబు విష్కంభాచలంబు. ధాన్యాచలంబునకు నుపరిభాగంబున సువర్ణవృక్షత్రయంబును నాలుగురాజతశృంగంబులును నితంబభాగంబునందు రాజతమేఖలయునుఁ బూర్వభాగంబున ముక్తాఫలవజ్రంబులును యామ్య భాగంబున గోమేదకపుష్యరాగంబులును బశ్చిమభాగంబున గారుత్మతనీలరత్నంబు

లును నుత్తరభాగంబున వైడూర్యపద్మరాగంబులును గందరంబులందు నిక్షువంశంబు లును దిక్కులందు ఘృతోదకప్రస్రవణంబును సువర్ణవృక్షంబులనడుమ హిరణ్మయంబు లగు బ్రహ్మవిష్ణురుద్రదివాకరప్రతిమలును దత్పూర్వదిక్కునందు శుక్లాంబరంబులును దక్షిణదిక్కునందుఁ బీతాంబరంబులును బశ్చిమదిక్కునందుఁ గర్బురాంబరంబులును నుత్తరదిక్కునందు రత్నాంబరంబులును నష్టదిక్కులందును రూప్యమయంబు లగునష్టదిక్పాలప్రతిమలును స్థాపించి యంతటను నానావిధఫలంబులును మాల్యంబులును నుపరిభాగంబునఁ బంచవర్ణభాసురం బగువితానంబును బూర్వభాగంబునఁ గాంచనకామవిరాజమానం బగుక్షీరారుణోదసరోవరంబును గనకభద్రకదంబయుక్తంబును వ్రీహిమయంబును నగుమందరాచలంబును దక్షిణదిక్కునందు రజతమయవనవిరాజమానంబును గోధూమమయంబును హేమయక్షాధిపతిశోభితంబును సవస్త్రంబును ఘృతమానససరోవరంబును నగు గంధమాదనాచలంబును బశ్చిమదిక్కునందు సౌవర్ణపిప్పలంబును హిరణ్మయహంసంబును రజతవనశోభితంబును దధిసితోదసరోవరంబును సవస్త్రంబును నగువిపులాచలంబును నుత్తరదిక్కునందుఁ గనకకేతువిరాజమానంబును మధుసరోవరంబును రౌప్యభాసురంబును హేమవటపాదపశేఖరంబును సవస్త్రంబును మాషమయంబును నగుసుపార్శ్వాచలంబును విష్కంభాచలంబులుగా స్థాపించి పూర్వభాగంబున హస్తమితం బగుకుండంబు నేర్పఱచి వేదపురాణవిదు లగునలువురు బ్రాహ్మణులచేఁ దిలయవఘృతసమిత్కుశపరికరంబులచే హోమంబు చేయించి యాదినం బెల్ల నుపవసించి రాత్రి జాగరంబు చేసి. 936

సీ. ధాన్యాచలంబ యాధార మైతివి నీవు, నెలకొని యుండంగ నిర్జరులకుఁ
బరమేష్ఠి వీవు తామరసనేత్రుఁడ వీవు, శర్వుఁడ వీవు భాస్కరుఁడ వీవు
విశ్వమూర్తి వి నీవు వివిధశక్తులు నీకుఁ, గల వేది యైన నీఁ గలవు నీవు
నీప్రసాదం బున్న నిఖిలలోకంబులు, గౌరవంబును జెంది గణన కెక్క

గీ. నంతు లేనిభవాంభోధియందు మునిఁగి, కొట్టుకొనునాకుఁ జే యిచ్చి గట్టుఁజేర్పు
మనుచుఁ బ్రార్థించి యావాహనాదివిధులఁ,జలిపి పిమ్మట మందరాచలముఁ జేరి. 937

సీ. మందరాచలమ నీమహిమం బగణ్యంబు, రాజిల్లుచును జైత్రరథముతోడ
గణన కెక్కితివి లోకములందు దుఃఖంబు, లేకుండఁ జేయుము నాకు సతము
నని వేఁడి గంధమాదనశైలమును జేరి, గంధమాదనమ లోకములలోనఁ
బొంది జంబూద్వీపమునకుఁ జూడామణి, యనుకీర్తి గంధర్వవనము గలిగి

గీ. తేజరిల్లితి విమ్మ సత్కీర్తి నాకు, ననుచుఁ బ్రార్థించి విపులాచలాంతికమున
కరిగి విపులాద్రి హేమమయస్వరూప, మున వెలుంగుచు వెలిగించుచును జగంబు.

గీ. చెంది వైభ్రాజవనమును బొంది కేతు, మాలమును నొప్పితివి నిన్నుఁ జాలఁ బొగడ
నీకటాక్షంబు నామీఁద నిలుపు మనుచుఁ, జలిపి సంప్రార్థనము సుపార్శ్వమును జేరి.

క. నాపుత్రవనోత్తరకురు, వాపన మై తెలిసితివి సుపార్శ్వమ కేకిన్
గావింతు నతులు నిత్య, శ్రీవిభవసమేతునిగ ను జేయుము నన్నున్. 940

వ. అని ప్రార్థించి ప్రభాతకాలంబున స్నానంబు గావించి గురుప్రసాద మహామాంసలంబులను ఋత్విజులకు విష్కంభాచలంబులను నొసంగి యథాశక్తి గోవుల నొసంగవలయు. కీడి కిరువదినాలుగుగోవు లుత్తమదక్షిణ. శక్తి లేనియున్న నొక్కొక్క గోవు నొకరికి ఋత్విజులకును గపిలగోవును గురువునకును నీయవలయు. 941

క. ఏతద్దానమహాత్మ్యము, చేతను దివమున వసించు సేవింప సుర
వ్రాతం బెల్లను నిర్గత, పాతకుఁ డై దాత కల్పపర్యంతంబున్. 942

వ. ఇంక లవణాచలవిధానంబు వినుము. షోడశద్రోణపరిమితలవణమయం బగులవణాచలం బుత్తమంబు. తదర్ధంబు మధ్యమంబు. తదర్ధంబు కనిష్ఠంబు. చతుర్థాంశంబు విష్కంభాచలంబు. ఏతదన్యం బంతయును ధాన్యాచలప్రకారంబున నిర్వర్తించి. 943

గీ. విష్ణుదేహంబునను బ్రభవించి సర్వ, రసములందును నుత్కృష్టరసము నాఁగ
నొసఁగి శివునకు శివకును నిష్ట మగుచుఁ, బొలిచితివి లవణాద్రి నీవుత్కృష్ట మేము. 944

గీ. అనువుగ రసంబు లెన్ని యుండినను నొక్క, నీవు లేకున్న సర్వంబు నీరసంబ
నిన్నుఁ గొలిచెద ననిశంబు నీవె దిక్కు, మత్కృతాఘంబులను మాపుమా పుటకొను.

వ. అని ప్రార్థించి లవణాచలం బొసంగె నేని యుమాలోకంబునఁ గల్పపర్యంతంబు వసియింపం గలుగు. ఇంక గుడాచలవిధానంబు వినుము. దశభారపరిమితగుడమయం బగుగుడాచలం బుత్తమంబు. తదర్ధంబు మధ్యమంబు. భారత్రయంబు కనిష్ఠంబు. మిగిలిన సర్వంబును ధాన్యాచలవిధానమున నిర్వర్తించి. 946

సీ. అతివలలోనఁ బార్వతివోలె దేవతా, తతులలోపల జనార్దనుఁడువోలెఁ
బ్రణవంబువోలె మంత్రములలో సామవే, దమువోలె నాల్గువేదములలోన
యోగులలోపల వ్యోమకేశుఁడువోలె, రసములలో నిక్షురసము ఘనము
కాన గుడాద్రి నీగౌరవం బేరసం, బున లేని కనరాదు భువనమందు

గీ. పార్వతీనిర్మితం బయి భాగ్యలక్ష్మి, కాలయంబుగ నుండుని న్నాశ్రయించి
యున్నవాఁడ నపాయంబు నొంద కుండు, నట్టిలక్ష్మిని నిమ్ము నా కనుచు వేఁడి. 947

వ. పూర్వోక్తవిధానంబున గుడాచలంబు నర్పించె నేని గౌరీలోకంబునఁ గల్పశతాంతంబు వఱకును నివసించి పిదప సప్తద్వీపాధిపతి యై జన్మించు. ఇంక హేమాచలవిధానంబు వినుము. పలసహస్రపరిమితసువర్ణమయం బగుహేమాచలం బుత్తమంబు. తదర్ధంబు మధ్యమంబు. తదర్ధంబు కనిష్ఠంబు. అల్పద్రవ్యుం డైనచో నేకపలంబునకు న్యూనంబు గా కుండ నచలంబు నొసర్పవలయు. ధాన్యాచలప్రకారంబున సర్వంబును నిర్వర్తించి.

గీ. వీతిహోత్రునివలనను ధాతవలనఁ, బడసితివి జన్మమును సర్వపాపహరణ
శక్తి నార్జించితివి నీకు సాటి యెవరు, హేమశైలంబ సద్గతి నిమ్ము నాకు. 949

వ. అని ప్రార్థించి హేమాచలంబు నొసంగె నేని కల్పశతంబువఱకును బ్రహ్మలోకంబునం దుండి పిదప ముక్తిం బడయు ఇంకఁ దిలాచలవిధానంబు వినుము. దశద్రోణపరిమిత తిలమయం బగుతిలాచలం బుత్తమంబు. తదర్ధంబు మధ్యమంబు. ద్రోణత్రయ పరిమితంబు కనిష్ఠంబు. సర్వంబును ధాన్యాచలవిధానంబున నిర్వర్తించి. 950

గీ. పుట్టితిరి నీవుఁ గుశమాషములును విష్ణు, దేహజస్వేదమున దాన దివ్యమహిమ
ప్రాప్తమై హవ్యకవ్యములందు ముఖ్య, పదము దిలపర్వతమ మీకుఁ బడయఁ గల్గె.

క. నిను నుతియింపఁగ శేషుం, డను గాను హిరణ్యగర్భుఁడను గాను శ్రీతుం
డను నేను మామకాఘము, లను నెల్లను నీవె గతి తొలంగింపంగన్. 952

వ. అని ప్రార్థించి తిలాచలం బొసంగె నేని పితృప్రసాదపాత్రుం డై విష్ణులోకముం జెందం గలుగు. ఇంకఁ గార్పాసాచలవిధానంబు వినుము. వింశతిభారపరిమితకార్పాసమయం బగుకార్పాసాచలం బుత్తమంబు. తదర్ధంబు మధ్యమంబు. తదర్ధంబు కనిష్ఠంబు. అల్ప ధనుం డయ్యె నేని యేకభారపరిమితికి న్యూనము గాకుండ నచలంబు నొసర్పం జను సర్వంబును ధాన్యాచలవిధానంబున నిర్వర్తించి. 953

క. తూలనగోత్తమ నాయఘు, జాలం బంతయు నడంచి సద్గతి నొందం
జాలెడిశక్తి నొసంగుము, చాలుదువు శ్రితార్థసిద్ధి సమకూర్పంగన్. 954

వ. అని ప్రార్థించి కార్పాసాచలంబు నొసంగె నేని యక్షయసౌఖ్యప్రదం బగురుద్రపదంబు నొందంగలుగు ఇంక ఘృతాచలవిధానంబు వినుము. వింశతిఘృతకుంభమయం బగు ఘృతాచలం బుత్తమంబు. తదర్ధంబు మధ్యమంబు. తదర్ధంబు కనిష్ఠంబు. అల్పధనుం డయ్యెనేని కుంభద్వయపరిమితికి న్యూనంబు గా కుండ నచలంబు నొనర్పంజను. కుంభంబులమీఁద శాలితండులపాత్రంబు లుంచి శుక్లవస్త్రవేష్టనంబు గావించి యిక్షుదండ ఫలమాల్యంబులు వానికడ నుంచి శేషం బంతయును ధాన్యాచలవిధానంబున నిర్వర్తించి.

క. నీయందుఁ గలదు తేజః, కాయం బగుబ్రహ్మ మట్టికతమున నఖిల
శ్రేయముల నీయఁ జాలుదు, వీయుము నాకూర్ధ్వపదము ఘృతపర్వతమా. 956

వ. అని ప్రార్థించి ఘృతాచలంబు నొసంగె నేని కైలాసవాసభాగ్యంబు చేకూరు. ఇంక రత్నాచలవిధానంబు వినుము. సహస్రపరిమితమౌక్తికమయం బగురత్నాచలం బుత్తమంబు. పంచశతపరిమితంబు మధ్యమంబు. త్రిశతపరిమితంబు కనిష్ఠంబు. పూర్వభాగంబున వజ్రగోమేదికంబులును దక్షిణభాగంబున నింద్రనీలంబులును బశ్చిమభాగంబున వైడూర్యవిద్రుమంబులును నుత్తరభాగంబున సువర్ణయుక్తపద్మరాగంబులును నుంచి సర్వంబును ధాన్యాచలవిధానంబున నిర్వర్తించి.

గీ. రత్నదానంబునను జనార్దనుఁడు తుష్టి, నొందు నుందురు రత్నమునందు సురలు
నీవు రత్నాచలంబవు నిన్ను శరణు, పొందితిని నీవె గతి నాకు నిందు నందు.

వ. అని ప్రార్థించి రత్నాచలంబు నొసంగి నేని కల్పశతంబులు విష్ణులోకంబున నుండి పిదప రాజేంద్రుం డై జన్మించు. ఇంక రజతాచలవిధానంబు వినుము. పది సహస్రపలపరిమితరజతమయం బగు రజతాచలం బుత్తమంబు. తదర్ధంబు మధ్యమంబు. తదర్ధంబు కనిష్ఠంబు. అశక్తుం డగువాఁడు వింశతిపలంబులకుఁ దక్కువ గాకుండ నచలంబు నేర్పఱుచుకొనవలయు. రాజతవిష్కంభాచలంబులను సువర్ణప్రతిమాదేవతలను హిరణ్మయనితంబంబును గావించి శేషం బంతయును ధాన్యాచలవిధానంబున నిర్వర్తించి. 959

క. పితరులకును శివునకు న, చ్యుతునకుఁ బ్రియ మయి ప్రశస్తి నొందితివి జగ, త్త్రితయంబున దయతో రా, జతాచలవరంబ నాకొసంగుము సుఖమున్. 960

వ. అని ప్రార్థించి రజతాచలంబు నొసంగి నేని యయుతసహస్రగోదానఫలంబు వడసి యాభూతసంప్లవంబుగా సోమలోకంబున వసియించుఁ గలుగు. ఇంక శర్కరాచలవిధానంబు వినుము. అష్టభారపరిమితశర్కరామయం బగు శర్కరాచలం బుత్తమంబు. తదర్ధంబు మధ్యమంబు. తదర్ధంబు కనిష్ఠంబు. శేషం బంతయును ధాన్యాచలవిధానంబున నిర్వర్తించి. 961

క. మనసిజకార్ముకమధ్యం, బునఁ బుట్టి సుపర్వు లమృతమును ద్రావెడివే, లను దచ్చీకరరూపం, బునఁ బడితివి శర్కరాద్రి పృథివిం బొగడన్. 962

క. నీకుం గలమాహాత్మ్యము, వాకొన శక్యంబె యెంతవారికి నైనన్, జేకొని నాప్రార్థనమును, నాకుఁ బ్రసాదింపు మహితసంపదమున్. 963

వ. అని ప్రార్థించి శర్కరాచలంబు నొసంగి నేని సర్వపాపవినిర్ముక్తుం డై బ్రహ్మమందిరంబునఁ గల్పశతంబు నివసించి పిదప సప్తద్వీపాధిపతి యై జన్మించు. సర్వశైలంబులకును మధ్యమాచలోపరిభాగంబున సువర్ణమయంబు లగు మందారపారిజాతకల్పవృక్షంబులును బూర్వపశ్చిమభాగంబులందు హరిచందనసంతానవృక్షంబులును నునుపం దగు. మందరంబునఁ గామదేవుండు ప్రత్యఙ్ముఖంబుగను గంధమాదనంబునఁ గుబేరుం డుదఙ్ముఖంబుగను విపులాచలంబున హంసుండు ప్రాఙ్ముఖంబుగను సుపార్శ్వమున సురభి దక్షిణాముఖంబుగను హేమమయంబు లై యుండం దగు. విధివిధానంబునఁ బూజించుటయు నచలంబుల విష్కంభాచలసహితంబుగా బ్రాహ్మణునకు దానంబు సేయుటయు బ్రాహ్మణసమారాధనంబు గావించుటయు నక్షారలవణంబుగా భుజించుటయు వ్రతాంగంబులు గా నెఱుంగవలయు. 964

క. ఇది యచలదానచరితము, ముద మొదవఁగ నచలదానమును జేసినచో, నది యిది యని లేకుండఁగ, నెది గోరిన నదియె కలుగు నిహపరములలోన్. 965

క. అని చెప్పుటయును భీష్ముఁడు, మనమున సంతోష మొంది మహనీయ విక, ర్తనలోకవాసభాగ్యము, నొసఁగూర్చెడివ్రతము చెప్పు మొక్కఁడు నాకున్. 966

క. అని యడుగుటయుఁ బులస్త్యుం, డెనయఁగ సంతోష మెదను నిట్లనియెను శం
తనుతనయ సప్తమీవ్రతి, మొనగూర్చును సూర్యలోక మొందెడిమహిమన్. 967

—: సప్తమీ వ్రత విధాన కథనము :—

వ. అయ్యది కళ్యాణసప్తమీవ్రతం బనియు విశోకసప్తమీవ్రతం బనియు ఫలసప్తమీవ్రతం బనియు శర్కరాసప్తమీవ్రతం బనియుఁ గమలసప్తమీవ్రతం బనియు మందారసప్తమీవ్రతం బనియు శుభసప్తమీవ్రతం బనియు సప్తప్రకారంబులు గా నయ్యె. తద్విధానంబు వినుము. భానువారయుక్త మగుశుక్ల సప్తమి కళ్యాణసప్తమి యనంబడు. దానికి విజయసప్తమి యనునామాంతరంబునుం గలదు. ఆదినంబునఁ బ్రాతస్స్నానాదులు గావించి ప్రాఙ్ముఖంబుగాఁ గూర్చుండి స్థండిలమండపంబున నక్షతలచే నష్టదళపద్మంబును దన్మధ్యంబున వర్తులాకార మైనకర్ణికయును నేర్పఱిచి ప్రాగ్దళంబున "తపనాయ" యనియును నాగ్నేయదళంబున "మార్తండాయ" యనియును యామ్యదళంబున "దివాకరాయ" యనియును నైరృతదళంబున "విధాత్రే" యనియును బశ్చిమదళంబున "వరుణాయ" యనియును వాయవ్యదళంబున "భాస్కరాయ" యనియును నుత్తరదళంబున "వికర్తనాయ" యనియును నైశాన్యదళంబున "దేవాయ" యనియును నాదిమధ్యాంతము లందు "నమోస్తు పరమాత్మనే" యనియును లిఖంచి నమోంతంబు లగుపూర్వోక్త నామమంత్రంబులచే నర్చించి శుక్లవస్త్రధూపదీపఫలభక్ష్యగుడలవణంబు లర్పించి పిదప వ్యాహృతిమంత్రంబుచే విసర్జించి బ్రాహ్మణునకు గుడక్షీరఘృతాదులచేఁ దృప్తిం గలిగించి సహిరణ్యతిలపాత్రప్రదానంబు గావించి యాదినం బెల్ల నుపవసించి మఱునాఁడు కృతాహ్నికక్రియాకలాపుండై "ప్రీయతాం భగవాన్ పరమాత్మా దివాకర" యని వచించి సహిరణ్యం బగుఘృతపాత్రంబును జలకుంభంబును బ్రాహ్మణున కర్పించి ప్రాఙ్ముఖుం డై తాను ఘృతపాయసంబుల భుజింపవలయు. ఈవిధంబునఁ బ్రతిమాసంబును వ్రతంబుఁ గావించుచుఁ ద్రయోదశమాసంబునందు భూషణవస్త్రసహితంబుగాఁ బయస్వినులగుత్రయోదశగోవులను ద్రయోదశబ్రాహ్మణుల కొసంగి బ్రాహ్మణ సంతర్పణంబు గావింపవలయు. అల్పధనుం డయ్యె నేని యొక్కగోవు నైనను నొసంగి యొక్కవిప్రున కైనను భోజనంబు పెట్టవలయు నియ్యది యనంతఫలప్రదం బగు కళ్యాణసప్తమీవ్రతంబు. మాఘశుక్లపంచమీదినంబునఁ గృష్ణతిలస్నానంబు గావించి బ్రహ్మచారి యై యుపవాసంబు చేసి మఱునాఁడు కృతాహ్నికుం డై కాంచన పద్మంబును "నర్కాయ నమ" యనుమంత్రంబు నుచ్చరించుచు రక్తకరవీరరక్తవస్త్రంబులచే నర్చించి పంచగవ్యప్రాశనంబు చేసి సప్తమీదినంబునఁ దనకు శోకరాహిత్యంబును నాదిత్యలోకప్రాప్తియును గలుగునట్లు సంకల్పించి విప్రునకుఁ బూజాపూర్వకంబుగాఁ దత్పద్మంబు నర్పించి తాను తైలలవణవర్జితంబు గా భుజించి పురాణశ్రవణంబు గావింప వలయు. ఈవిధంబున వ్రతంబు గావించుచు వత్సరాంతంబున మాఘశుక్లసప్తమీదివ

సంబునందు బ్రాహ్మణునకు స్వర్ణపద్మయుతం బగుకలశంబును బొసంగి [illegible]శయ్యా
యును గపిలగోవును నొసంగి బ్రాహ్మణసంతర్పణంబు గావింపవలయు. ఇయ్యది
విశోకసప్తమీవ్రతంబు. మార్గశీర్షశుక్లపంచమీదినంబున నియమవ్రతుం డై షష్ఠీ
దినంబున నుపవసించి కాంచనపద్మంబు నర్చించి సప్తమీదినంబున "భాను ర్మే ప్రీయతా"
మని యుచ్చరించి యాపద్మంబును హేమఫలంబును శర్కరాయుక్తంబుగ బ్రాహ్మణు
నకు నొసంగి తాను ఫలవర్జితంబుగా క్షీరభోజనంబు గావింపవలయు. ద్వాదశ
మాసంబులును గ్రమంబుగా భానువు నర్కుండు రవి బ్రహ్మ సూర్యుండు శుక్రుండు
హరి శివుండు శ్రీమంతుండు విభావసుండు త్వష్ట వరుణుండు నను ద్వాదశనామంబులను
బూర్వోక్తవిధానంబున దానకాలంబునం దుచ్చరించుచు సప్తమీవ్రతంబు గావించి సంవ
త్సరాంతంబున విప్రదంపతులకు హేమపద్మహేమఫలసహితంబుగా శర్కరాకలశంబు
నొసంగి బ్రాహ్మణ సంతర్పణంబు గావింపవలయు. ఇయ్యది యనంతఫలప్రదంబును
సకలపాపచ్ఛేదకంబును నేకవింశతిపురుషోద్ధారకంబును నగుఫలసప్తమీవ్రతంబు.
వైశాఖశుక్లసప్తమీదినంబున శుక్లతిలస్నానంబు గావించి స్థండిలంబునందు గుంకుమ
ముచే సకర్ణికం బగుపద్మంబు లిఖించి దానిపై "నమ స్సవిత్రే" యని వ్రాసి యచ్చట
సలిలకుంభంబును శర్కరాపాత్రంబును స్థాపించి శుక్లవస్త్రశుక్లమాల్యస్వర్ణపుష్పంబు
లచే బూజించి సౌరసూక్తజపపురాణశ్రవణంబులు గావించి పంచగవ్యప్రాశనంబు
నొనరించి యారాత్రి యంతయును దత్పార్శ్వస్థండిలప్రదేశంబునందు శయనించి యష్ట
మీదినంబునఁ గృతాహ్నికుం డై యది యంతయును బ్రాహ్మణున కర్పించి శర్కరా
ఘృతపాయసంబులచే బ్రాహ్మణులకుఁ దృప్తి గావించి తాను తైలలవణవర్జితంబుగా
భుజియింపందగు. ఈవిధంబునఁ బ్రతిమాసంబును వ్రతంబు నాచరించుచు వత్సరాంతం
బున శర్కరాకలశంబును శయ్యాగృహంబులును గోవును నిష్కంబునకు న్యూనము
గానిసువర్ణపద్మంబును బ్రాహ్మణున కొసంగి విప్రసంతర్పణంబు గావింపవలయు.
ఇయ్యది వాజిమేధఫలప్రదంబును వంశవృద్ధికరంబును సూర్యలోకప్రాపకంబును నగు
శర్కరాసప్తమీవ్రతంబు. చైత్రశుక్లసప్తమీదినంబున గౌరసర్షపస్నానంబు గావించి
యుపవసించి మండపంబునఁ దిలపాత్రంబు నుంచి దానిపై సువర్ణకమలంబు నుంచి
వస్త్రయుగ్మాచ్ఛాదనంబు గావించి గంధపుష్పాదులచే నర్చించి శ్లో. నమ స్తే పద్మ
హస్తాయ నమ స్తే విశ్వధారిణే, దివాకర నమ స్తుభ్యం ప్రభాకర నమోస్తు తే. యని
నమస్కరించి జలకుంభగోసహితంబుగా బ్రాహ్మణున కర్పించి మఱునాఁడు బ్రాహ్మణ
సంతర్పణంబు గావించి తైలలవణవర్జితంబు గా భుజింపవలయు. ఈవిధంబునఁ బ్రతి
మాసంబును సప్తమీవ్రతంబు గావించుచు వత్సరాంతంబున గోశయ్యాతిలపాత్రసహి
తంబుగా స్వర్ణకమలంబును బ్రాహ్మణున కొసంగవలయు. ఇయ్యది యక్షయలక్ష్మీ
దాయకంబును సూర్యలోకనివాససంధాయకంబును నగుకమలసప్తమీవ్రతంబు. ఆషాఢ

శుక్లపంచమీదినంబున నేకభక్తంబు గావించి షష్ఠీదినంబున నుపవాసంబు చేసి యారాత్రి మందారంబును బ్రార్థించి సప్తమీదినంబునఁ గృతానుష్ఠానుం డై తామ్రపాత్రంబునందుఁ గృష్ణతిలలచే నష్టదళపద్మంబు నేర్పఱచి తత్కర్ణికయందుఁ బద్మహస్తుం డగుసువర్ణభాస్కరుని స్థాపించి సువర్ణమందారకుసుమాష్టకంబుచే "భాస్కరాయ నమః"యని పూర్వదళంబునందును "సూర్యాయ నమః"యని యాగ్నేయ దళంబునందును "నర్కాయ నమః" యని దక్షిణదళంబునందును "నర్యమ్ణే నమః" యని నైరృతదళంబునందును "వేదధామ్నే నమః" యని పశ్చిమదళంబునందును "జండ భానవే నమః"యని వాయవ్యదళంబునందును "బూష్ణే నమః"యని యుత్తరదళంబు నందును "నానందాయ నమః" యని యైశాన్యదళంబునందును "సర్వాత్మనే నమః" యని కర్ణికయందును బూజించి గంధశుక్లవస్త్రధూపదీపాదు లొసంగి

శ్లో. నమో మందారనాథాయ మందారభవనాయ చ త్వం రవే తారయ స్వాస్మా నస్మాత్సంసారసాగరాత్.

అని ప్రార్థించి యది యంతయును బ్రాహ్మణున కర్పించి తైల లవణవర్జితంబుగాఁ దాను భుజింపవలయు. ఈవిధంబునఁ బ్రతిమాసంబును సప్తమీ వ్రతంబు గావించుచు సంవత్సరాంతంబున సువర్ణమందారకుసుమభాస్కరపద్మసహితం బగుతామ్రపాత్రంబును గలశంబుపై నుంచి గోవస్త్రదక్షిణాసహితంబు గా బ్రాహ్మణున కర్పించి విభవానుసారంబున బ్రాహ్మణసంతర్పణంబు గావింపవలయు. ఇయ్యది సకలపాపాపహంబును సూర్యలోకవాసప్రదంబును నగుమందారసప్తమీవ్రతంబు. ఆశ్వయుజశుక్లసప్తమీదినంబునఁ గృతానుష్ఠానుం డై కపిలధేనువును బూజించి శ్లో. నమామి సూర్యసంభూతా మశేషభువనాలయామ్, త్వా మహం శుభకల్యాణి స్వశరీరవిశుద్ధయే. యని ప్రార్థించి తామ్రపాత్రంబునందుఁ దిలప్రస్థంబు నుంచి దానిపైఁ గాంచన వృషభంబు నుంచి పూజించి వస్త్రమాల్యఫలభక్ష్యఘృతపాయసాదు లర్పించి "యర్యమా ప్రీయతా"మని యుచ్చరించి యది యంతయును బ్రాహ్మణున కొసంగి పంచగవ్యప్రాశనంబు గావించి స్థండిలంబున శయనించి మఱునాఁడు విభవానుసారం బుగ బ్రాహ్మణసంతర్పణంబు గావింపవలయు. ఈవిధంబునఁ బ్రతిమాసంబును సప్తమీ వ్రతంబు గావించుచు వత్సరాంతంబునఁ దిలప్రస్థసువర్ణవృషభయుక్తతామ్రపాత్రంబును గోవును వస్త్రంబులును శయ్యయును "విశ్వాత్మా ప్రీయతా"మని యుచ్చరించి బ్రాహ్మణున కొసంగవలయు. ఇయ్యది బ్రహ్మహత్యాభ్రూణహత్యాదిమహాపాతకనాశనంబును లక్ష్మీకీర్తిదాయకంబును సూర్యలోకప్రతిష్ఠాపకంబును నగుశుభసప్తమీవ్రతంబు.

క. ఈసప్తమీవ్రతంబులు, చేసిన నేడేండ్లు సకలసిద్ధులు గలవాఁ
డై సప్తలోకములు నిజ, దాసత్వంబును వహించుధామముఁ జెందున్. 969

క. అనఘుఁడు దేవవ్రతుఁ డి, ట్లనియె మహాభాగ యేల యావిర్భావం
బును జెందెనొ కుంభజమునం, దు నగస్త్యుఁ డనఁ జెప్పుము విన గుతూహల మయ్యెన్.

—. అగస్త్యసంభోత్పత్తిహేతుకథనము :—

వ. అని యడుగుటయుఁ బులస్త్యుం డాతని కిట్లనియె. 971

సీ. మును మహేంద్రుఁడు దైత్యులను వధించుట కొన, తేయుఁగ వహ్నికి వాయువునకు
వాయుసాహాయ్యంబువలన నిర్దగ్ధంబు, గావింపఁ దొడఁగె రాక్షసుల నగ్ని
యంతట దారకాద్యసురాధిపతు లెల్ల, నరిగి భీతిని జొచ్చి రంబునిధిని
నప్పు డుపేక్షించి రా దైత్యులను వారు, దాఁగికొంటను సముద్రంబునందు

ఆ. నంతఁ గొంతకాల మరిగినపిమ్మట, సర్పములు నిశీథమందు వచ్చి
మునుల దేవతలను మనుజుల హింసింపఁ, దొడఁగి రుండి పగటఁ గడలిలోన. 972

గీ. అట్లు దానవపీడచే నార్తి నొంది, జంతుకోటులు క్రమముగా సమయుచుండ
ద్వాదశసహస్రయుగములు దాఁటి పోయె, నంతట మహేంద్రుఁ డాగ్రహం బంకురింప.

క. పిలిపించి యగ్నిమారుత, ముల వహ్నిశ్వసనులార మూఁడులోకం
బుల కెల్ల హాని దైత్యుల, వలనను మును మీరు వారి వదలినకతనన్. 974

గీ. ఐనదానికిఁ జింతించు టనుచితంబు, గతజలంబున కేటికి గట్టఁ గట్ట
నుదధి నెండించి యిప్పుడం దొదిఁగి యున్న, యసురుల దహింపుఁ డని వారి కాజ్ఞ నొసఁగె.

సీ. ఆయాజ్ఞ నవ్వార లాలకించి సురేంద్ర, యబ్ధి నెండింప న్యాయంబు గాదు
సింధుశోషణమునఁ జేకూరు బహుజీవ, సంఘంబులకు వృథా సంక్షయంబు
కావున దైత్యోపఘాతంబునకు నుపా, యాంతరం బే దేని యరయ నొప్పు
నని పల్కుటయు నింద్రుఁ డాత్మలోఁ గ్రోధాగ్ని, ప్రజ్వరిల్లంగ వారలను జూచి

గీ. యేల యధికప్రసంగము లే నొసంగి, నట్టియాజ్ఞను మీఱితి మా టాష నగునె
యవనిలో మీ రచేతనం బగుపదార్థ, మందు మునిరూపమునఁ బుట్టుఁ డని శపించి.

గీ. అగ్ని నీ వంబుధిని గ్రోలునపుడు నీకు, శాపముక్తి ఘటిల్లును శ్వసన శాప
ముక్తి కలుగుఁ గాలక్రమంబునను నీకు, నని ప్రసాదించి వెస నదృశ్యత్వ మొందె. 977

క. ఆవల వారలు పడి యిల, నావిర్భావంబుఁ గుంభమం దొందిరి మి
త్రావరుణులవీర్యంబున, నావుడు భీష్ముఁడు పులస్త్యునకు నిట్లనియెన్. 978

గీ. స్వామి తద్వీర్యమున వారు సంభవింప, నేమి హేతువో వారిపేళ్ళేమొ చెప్పుమ
యనుటయుఁ బులస్త్యుఁ డిట్లనియెను నరేంద్ర, వినుము తద్గాథ చెప్పెద విశదముగను.

సీ. మును ధర్మసుతుఁ డయి వనరుహాత్ముఁడు పుట్టి, గంధమాదన మనుగ్రావమందు
నుగ్ర మైనతపంబు నొనరించుచుండంగఁ, జిత్తంబునను భీతిఁ జెంది వజ్రి
కావింపఁగను దత్తపోవిఘ్నమును వేగ, రావించి మాధవభావజులను
వారి కర్హం బైనగౌరవం బొనరించి, సలుపఁగాఁ దగినకర్జమును దెలిపె

గీ. నంతటను వారు తోడ్కొని యచ్చరలను, గంధమాదనగిరికి శీఘ్రముగ నరిగి
స్వీయనైపుణ్యమున శౌరి చేయుతపము, భగ్న మొనరించి రాచక్రపాణి యంత.

—. ఊర్వశీవృత్తాంతకథనము : —

క. తనతపము భంగ మొనరిచి, రనుక్రోధముతోడ నమరు లందఱు మోహం
బును జెందఁగఁ బుట్టించెను, దనయూరువునుండి యొక్కతపనీయాంగిన్. 981

వ. అజగన్మోహిని యూరుసంజాత యగుటంజేసి యూర్వశి యనుపేరం బరగి లోకంబుల
నెల్లఁ గలంగింపం దొడంగె. 982

సీ. అపుడు మిత్త్రుఁడు చూచి యామనోహరగాత్రి, నభిలషింపఁగ నామె యనుమతించి
యర్కలోకంబున కరుగు చుండఁగ గాంచి, నడుమను వరుణుఁ డానళినముఖిని
భామిని నీమీఁద నామానసము లగ్న, మయ్యె నుండుము మదభ్యాశమంద
యని పలుకుటయు నిట్టు లనియె నూర్వశి మిత్త్ర, వృత నైననే నిట్టు లిచట నుందు

గీ. ననుడు వరుణుఁడు తద్భావమును గ్రహించి, కలికి నీమది నామీఁద నిలిపి పొమ్ము
నాఁగ నాకాంత యట్లె యొనర్చి చనియె, సవితృసన్నిధి కది కర్మసాక్షి యెఱిఁగి. 983

గీ. ఓసిదుర్మార్గురాల నీ వుర్విలోన, బుధతనూజునిఁ బొందుము పొమ్మటంచుఁ
దిట్టుటయు నామె పడియె ధాత్రీతలమున, నంత మిత్త్రావరుణులు కామార్తు లగుచు.

క. తమవీర్యంబును నొకకుం, భములోపల విడువ నందుఁ బ్రభవించి రగ
స్త్యమునియు వసిష్ఠమునియును, సమధిక మగుబ్రహ్మవర్చసం బుట్టిపడన్. 985

క. అనవుడు భీష్ముఁడు సంతస, మును జెంది మహాత్మ కాంతు పుట్టెను వినఁగన్
ధనకాంతాధర్మంబుల. నని వేఁడఁ బులస్త్యుఁ డిట్టు లతనికి వినిచెన్ 986

సీ. జననాథ మును మహేశ్వరునిసన్నిధి కేఁగి, పరమేష్ఠి మ్రొక్కి తచ్చరణములకు
నీవు న న్నిపుడు ప్రశ్నించినవిధమున, నడుగ నాతని కిట్టు లనియె హరుఁడు
పద్మజ వచ్చుద్వాపరయుగంబునఁ బుట్టి, యదుకులంబునఁ గృష్ణుఁ డవనియందుఁ
గుశలత్వమునను షోడశసహస్రాంగనా, యుతుఁ డయి క్రీడించు చుండుతఱిని

గీ. పోవు చుండంగ సత్పథంబున మనోజ, రూపుఁ డగుసాంబుఁ డాతనిరూపు చూచి
కామసంతప్త లై యుండఁ గాంత లెల్ల, శార్ఙ్గి గ్రహియించి యది దివ్యచక్షువునను.

—: కృష్ణుఁడు నిజాంగనల నశపించుట : —

ఆ. కాంతలార మీకుఁ గలిగినకామంబు, తేటపడియె దివ్యదృష్టియందు
దస్యు లపహరించెదరుగాక మి మ్మని, శాప మొసఁగె నంతఁ జాన లడలి.

క. క్షమియింపుము మాయపచా, రము నని వేఁడికొన విష్టరశ్రవుఁడు నిజ
ప్రమదలను జూచి యి ట్లనుఁ, గమలేక్షణలార యేల కలవరపడఁగన్. 989

క. ఉపదేశించును మీకున్, దపోధనోత్తంస మైనదాల్భ్యుఁడు వ్రతమున్
గృపతోడఁ జెందఁగల రా, యుపకారమువలన మీర లుద్ధారంబున్. 990

సీ. అని చెప్పి విడిచి వారిని దివంబున కేఁగెఁ, దాను వచ్చినపని యైనకతన
నప్పుడు యదుకులం బంతయు శమియించెఁ, జౌరజితుం డయ్యె సవ్యసాచి

కృష్ణాంగనలు చోరహృత లయి వ్రతపరై, భ్రంశంబునకు దుఃఖపడుచు నంత
గమలాసనుని ప్రేరణమున దాల్భ్యుం డను, తాపసుం డప్పాటికిని వచ్చె

గీ. నరుగు దెంచినతపసి క ర్తరుణు లెల్ల, వందనము చేసి తమపూర్వవైభవముల
నెల్లను దలంచికొని యేడ్చియేడ్చి తుదకు, నిట్టు లడిగిరి మౌనికి ట్టెదుట నిలిచి. 991

గీ. మౌనివర దస్యు లపహరింపంగఁ జెడితి, మన్నివిధముల వేశ్యాత్వ మచ్చె మాకుఁ
బరమపురుషునిసంసర్గభాగ్య మొంది, నట్టిమే మిట్లు గా నేమి యగునొ కరము. 992

క. అనదల మగుమావిన్నదను, గనికర మొక్కింత యునిచి కలసత్యంబున్
వినిపింపుము నావుడు న, మ్మునివరుఁ డి ట్లనియెఁ జిత్తమునఁ గృప పొలయన్. 993

సీ. సతులార మున్ను వైశ్వానరునకు మీర, లచ్చర లై పుట్టి యట్టిదౌని
చని మానసహ్రదంబున గొక్కనాఁ డందు, జలవిహారక్రీడ సలుపు చుండ
దైవికంబుగ నారదమహర్షి యచ్చోటి, కరుదేర మ్రొక్కక యవగణించి
నారద మా కెట్లు నారాయణుఁడు భర్త, యగునో చెప్పుము నాఁగ నమ్మహర్షి

గీ. చైత్రవైశాఖశుక్లపక్షములలోని, ద్వాదశీదినమందు సువర్ణపటిక
రములతోడను శయ్యాద్వయమును ద్విజున, కిచ్చు నెడ నగు యుష్మదభీష్టసిద్ధి. 994

క. అని పలికి పూజ్యు లగువా, రిని వీక్షించియు నమస్కరింపనిదోషం
బునఁ జేసి మీరు వేశ్యా, జనవృత్తిని బ్రతుకుఁ డనుచు శాప మిచ్చెన్. 995

క. ఆకతమున హరివలనన్, జేకూరిన శాపమునను జేట్పా టొదవెన్
మీ కిట్టు లింకఁ బుణ్యా, స్త్రీకిం గలధర్మ మూని చెందుఁడు ముక్తిన్. 996

వ. మున్ను దేవాసురయుద్ధంబున నసంఖ్యాకు లగురాక్షసు లమరులచే నిహతులు గా శతసహస్రసంఖ్యాకంబు లగుతత్కళత్రసందోహంబులు పరపరిభుక్తంబు లై పరితపించుచుండ వారలం గాంచి దేవేంద్రుండు కరుణార్ద్రహృదయుం డై నృపమందిరంబులందును దేవాలయంబులందును బ్రాహ్మణగృహంబులందును బరిచర్యఁ గావించుచు వేశ్యాధర్మంబుచే వర్తిల్లి తరింపుఁ డని ప్రబోధించె. 997

క. అనవుడు వారలు సంతస, మును జెంది మనంబులోన మునివర వేశ్యా
జనధర్మంబులు మాకున్, వినిపింపుము నాఁగ నతఁడు విని యి ట్లనియెన్. 998

—: వేశ్యాధర్మకథనము :—

సీ. ద్రవ్యవిహీనుని దరికిఁ జేర్పఁగరాదు, చన దొక్కరునియందె మనసు నిలుప
రూపవంతుం డైన రూపహీనుం డైన, ద్రవ్యదుం డే భజింపఁ దగినవాఁడు
పరిమళవస్తుసంభారంబు ననిశంబుఁ, దగు నలందికొనంగఁ దనువునందుఁ
జెలిచల్వలను దాల్చి వెలివాకిటను నిల్చి, కను చుండవలయుఁ గ్రేఁగంటితోడ

గీ. మఱియుఁ బుణ్యదినంబు సంప్రాప్త మైన, తఱిని శక్తికొలందిని దగు నొనర్ప
ధరణిగోహేమధాన్యాదిదానములను, బాత్రుఁ డై నట్టిశ్రోత్రియబ్రాహ్మణునకు. 999

వ. అదియుంగాక భానువారంబునాఁడు హస్తపుష్యపునర్వసునక్షత్రంబులలో నే దేని ప్రాప్తించినప్పుడు సర్వౌషధిస్నానంబు గావించి మండపంబు నిర్మించి యందు రతిమన్మథుల లక్ష్మీనారాయణభావంబుతో నావాహించి కామునిపాదంబులును మోహకారి జంఘలును గంధర్వనిధిమేహనంబును బ్రీతిమంతునికటియును సౌఖ్యసముద్రుని నాభియును శాముని యుదరంబును హృదయేశునిహృదయంబును నాహ్లాదకారి స్తనంబులును నుత్కంఠునికంఠంబును నానందకారియాస్యంబును బుష్పచాపునివామాంగంబును బుష్పబాణునిదక్షిణాంగంబును ననంగునిమౌళియును సులోముని దేహంబును సర్వాత్మునిశిరంబును రతిసర్వాంగంబులును యథావిధి పూజించి శ్రీపతికిఁ బ్రణామంబు తార్క్ష్యధ్వజాంకుశధరునకు నమస్కారంబు శంఖచక్రగదాధరునకు వందనంబు పీతాంబరధరునకుఁ బ్రణతి నారాయణునకుఁ గేల్మోడ్పు కామదేవాత్మునకు జోహారు శాంతికి నమస్కారంబు ప్రీతికిఁ బ్రణామంబు రతికి నతి శ్రీకి వందనంబు పుష్టికిఁ బ్రణతి తుష్టికిఁ గై మోడ్పు సర్వాంగసుందరికి సాష్టాంగంబు. అని నమస్కరించి ధూపదీపనైవేద్య తాంబూలాదు లర్పించి పిదప బ్రాహ్మణుని మాధవునిగా భావించి పూజించి మాధవుండు ప్రీతుం డగుఁగాక యని ఘృతపాత్రయుక్తం బగుతండులప్రస్థంబు నాతని కొసంగి యాత్మార్పణంబు గావించి తదిచ్ఛానుకూలంబుగా దాను వర్తింపవలయు. అట్లు ద్వాదశమాసంబులు గడపి త్రయోదశమాసంబునఁ బత్నీయుతుం డగుబ్రాహ్మణుని నర్చించి హేమసూత్రాంగుళీయాదిసర్వాభరణంబులచే నలంకరించి నూతనవస్త్రంబులు ధరింపం జేసి గుడకుంభోపరిప్రపూజితంబును స్వర్ణరతిప్రతిమాసహితంబును నగుకామదేవస్వర్ణప్రతిమను దామ్రపాత్రంబునం దుంచి యిక్షుదండకాంస్యభాజనంబులతోడ. 1000

గీ. మదనమాధవులందు నామదికి భిన్న, దృష్టి జనియింప కుండెడిరీతి సంత
తంబును ననుగ్రహింపుము ధరణిదేవ, యనుచుఁ బ్రార్థించి యిచ్చి యాతనికి నంత.

వ. దీపికోపానహచ్ఛత్రపాదుకాసనంబులును సోపస్కరం బగుశయ్యయును బయస్విని యగుగోవును నర్పింపవలయు. 1002

క. అది మొదలుగ రత్యర్థము, సదనంబున కేఁగుదెంచుజారుని హరిగా
మదిలోన నెంచి కూడిన, నొదవదు పాపము స్వధర్మయుక్తం బగుటన్. 1003

క. అదె మోక్షము నొసగూర్చును, దుదకున్ బణ్యాంగనలకు దుఃఖంబుల కా
స్పద మగునట్టిశరీరం, బుదయింపదు మరలఁ దుచ్ఛయోనులయందున్. 1004

క. అనవుడు వారలు సంతస, మునను జెంది తదుక్తధర్మమున వర్తిలుచున్
దనువుల్ వోవుడిదాఁకను, ననంతరము చెంది రవ్యయం బగుపదమున్. 1005

గీ. అని వచించుటయును భీష్ముఁ డాలకించి, స్వామి పత్నీవియోగము సంభవింప
కుండఁ బురుషుఁడు భర్తృవియోగ మొదవ, కుండ నతివయు నేదాన నుండఁ జెపుమ.

వ. అని యడుగుటయును బులస్త్యుం డాతని కిట్లనియె. 1007

— అశూన్యశయనవ్రతకథనము :—

సీ. అనఘ శ్రావణమాసమందుఁ గృష్ణద్వితీ, యాదినమందు క్షీరార్ణవమున
లక్ష్మితో శ్రీవత్సలాంఛనుండు వసించి, యుండుట నెడఁబాయ కుండ సతము
జగములందు నశూన్యశయనద్వితీయ నా, గణ్యత కెక్కె నాపుణ్యదినము
తత్పుణ్యదినమున దైత్యారి నర్చించి, శ్రీవత్సలాంఛన శ్రీనివాస

ఆ. క్షయము నొందకుండుఁగాక నాగార్హస్థ్య, మగ్ను లుండుఁగాక యవిరతము న
దుఃఖపడక యుండుదురుగాక పితరులు, తృప్తి గలుగుఁగాక దేవతలకు. 1008

చ. ఎపుడును లక్ష్మితోడ వసియించుచు నున్నటు లీవు పత్నితో
నెపుడును నేనుగూడ వసియింతునుగాక త్వదీయశయ్య యె
ల్లపుడును శూన్యతం గననియట్టులె మామకశయ్యగూడ నె
ల్లపుడును శూన్యతం గనని దై విలసిల్లునుగాక తేజుతోన్. 1009

వ. అని ప్రార్థించి యది మొదలు గ మాసచతుష్టయంబు తైలలవణక్షారవర్జితంబు గా నక్తభోజనంబు గావించి లక్ష్మీపతిని బూజించుచుఁ దదంతంబునందు విప్రదంపతుల నర్చించి విప్రునకు సువర్ణశ్రీపతిప్రతిమయును సోపస్కరం బగుశయ్యయును జలకుంభంబును పాదుకాచ్ఛత్రచామరాసనాదులును వసనాలంకారంబులును దత్పత్నికి వస్త్రభూషణంబులును భక్ష్యభోజ్యభాజనంబులును సమర్పింపవలయు నియ్యది యశూన్యశయనవ్రతంబు. 1010

క. ఒనరించు నెడల నీవ్రత, మును వెలఁదులు పతివియోగము సతీవిరహం
బును బురుషులు చెందక యిహ, మునఁ బరమున సఖిలసౌఖ్యములు గాంతు రొగిన్.

గీ. అని వచించుటయును భీష్ముఁ డాత్మలోన, హర్షమును జెంది మహనీయ యాన తిమ్ము
వినఁగను దటాకవిధి నుద్భవించె నాకు, నిచ్ఛ యనఁగను విధిసూనుఁ డిట్టు లనియె.

—: తటాకవిధికథనము :—

వ. ఉత్తరాయణంబున శుక్లపక్షంబునం దొక్కపుణ్యదినంబునందుఁ దటాకసమీపప్రదేశంబునఁ జతుర్హస్తపరిమితంబును జతురస్రంబును జతుర్ముఖంబును నగువేదికయును షోడశహస్తపరిమితంబును జతుర్ముఖంబును నగుమండపంబును నిర్మించి వేది కంతటను సరత్నిమాత్రంబులును ద్రిమేఖలంబులును యోనివక్త్రంబులును నగుగర్తంబులు తొమ్మిది గాని యేడుగాని యైదుగాని యేర్పఱిచి షట్సప్తాంగుళమాత్రవిస్తృతంబును వితస్తిమాత్రంబును నగుయోని నేర్పఱిచి వాని నన్నింటిని బతాకాధ్వజశోభితంబులుగను సర్వవర్ణంబులుగను గావించి మండపంబున కష్టదిశలయందును నశ్వత్థోదుంబరప్లక్షవట శాఖాకృతంబు లగు నష్టద్వారంబులు గావించి యందు నెనిమిదిమంది హోతలను నని

మిదిమందిద్వారపాలకులను నెనిమిదిమందిజాపకులను నేర్పఱిచి ప్రతిగర్తంబునందును గలశంబును యజ్ఞోపకరణంబులును నాసనంబును దామ్రపాత్రంబును నుంపవలయు. ప్రతిదేవతకును ననేకవర్ణంబు లగుబలుల నాచార్యుండు భూమిపై వైవవలయు. క్షీరవృక్షకృతంబును నరత్నిమాత్రంబుగాని యజమానప్రమాణంబుగాని యగుయూపంబును స్థాపింపవలయు. పంచవింశతిసంఖ్యాకు లగుబుత్విజులను హేమకుండల పవిత్ర కటకవసనభూషితులం జేసి యాచార్యుని నందఱకంటెను ద్విగుణంబుగ సమ్మానించి సువర్ణమయంబు లగుకూర్మమకరంబులను రజతమయంబు లగుమత్స్యదుందుభంబులను దామ్రమయంబు లగుకుళీరమండూకంబులను నయోమయంబు లగుశిశుమారకంబులను స్వర్ణపాత్రంబునం బెట్టికొని సర్వౌషధిజలస్నాతుం డై యజమానుండు పత్నీపుత్త్రపౌత్త్రసమేతంబుగాఁ బశ్చిమద్వారంబునుండి యాగమండపమునందు మంగళవాద్యనాదంబులతోఁ బ్రవేశించి వేదికపైఁ బంచవర్ణరజశ్శోభితం బగుమండలంబు గావించి దానిపైఁ బద్మగర్భం బగుషోడశారచక్రంబు నేర్పఱిచి దాని కష్టదిక్కులందును విధివిధానంబున నష్టదిక్పాలకులను స్థాపించి తన్మధ్యంబున వారుణకలశంబు స్థాపించి యచ్చటన బ్రహ్మవిష్ణుమహేశ్వరులను వాణీలక్ష్మీపార్వతులను వినాయకుని గ్రహంబులను స్థాపించి సర్వలోకశాంత్యర్థంబు భూతగ్రామంబును స్థాపించి రత్నగర్భంబు లగుకుంభంబులను వస్త్రవేష్టితంబులం జేసి పుష్పగంధాదులచే నలంకరించి యం దుంచి యాచార్యపూజ గావించి పూర్వద్వారంబున బహ్వృచులను దక్షిణద్వారంబున యాజుషులను పశ్చిమద్వారంబున సామగులను నుత్తరద్వారంబున నాథర్వణులను నియమించి యుదఙ్ముఖంబుగ దక్షిణభాగంబున నుపవిష్టుం డై వేదవిదులను బఠించుటకును యాజకులను యజించుటకును జాపకులను జపించుటకును నాదేశించి యగ్నిని జ్వలింపంజేసి బుత్విజులతోడం గూడి మంత్రపురస్సరంబుగ నాజ్యసమిద్ధోమంబుఁ గావింపవలయు. శాంతిరౌద్రపావమానసుమంగళపురుషసూక్తంబులను బహ్వృచులును శాక్రరౌద్రసౌమ్యకౌశ్మాండజాతవేదస్సౌరసూక్తంబుల యాజుషులును జపింపవలయు. వైరాజపౌరుషసూక్తరుద్రసౌపర్ణశైశవపంచనిధనగాయత్రజ్యేష్ఠసామవామదేవ్యబృహత్సామరౌరవగోవ్రత వికీర్ణ రక్షోఘ్న యమరథంతరంబులను సామగులును గానము చేయవలయు. శాంతికపౌష్టికంబులను నాథర్వణులు జపింపవలయు. ఈవిధంబున మంత్రంబులచే నధివాసనంబు గావించి గజాశ్వరథ్యావల్మీకసంగమహ్రదగోకులంబులనుండి మృత్తికను గ్రహించి యదియును నోషధులును రోచనాసిద్ధార్థగుగ్గులుగంధంబులును గుంభంబులం దుంచి పంచగవ్యసహితంబుగాఁ దజ్జలంబుచేఁ బాత్రస్థమత్స్యాద్యులకును గర్తకును స్నపనంబు గావింపవలయు. మఱునాఁడు ప్రాతఃకాలంబునఁ గృత కృత్యస్నానాదిక్రియాకలాపుం డై బ్రాహ్మణులకు శక్తిలోపంబు లేకుండ నూఱుగోవులనుగాని యేఁబదిగోవులనుగాని ముప్పదియాఱుగోవులనుగాని యిరువది

మొదుగోవులనుగాని యొసంగి తర్వాత సంకల్పితం బగుశుభలగ్నంబునఁ గిరికాలం
కృతం బగుగోవును వేదఘోషంబులతోడను మంగళవాద్యనాదంబులతోడను దటాక
జలంబునందు దింపి సామగుం డగుబ్రాహ్మణునకు దాని నొసంగి పిదపఁ బంచరత్న
సమన్వితంబును మకరమత్స్యాదిశోభితంబును వేదవేదాంగపారగవిప్రచతుష్టయధృతం
బును మహానదీజలోపేతంబును దధ్యక్షతయుక్తంబును నగుసువర్ణపాత్రంబును "నాపో
హిష్ఠా" యనుమంత్రంబుతో నుత్తరాభిముఖంబు గాఁ దటాకజలమధ్యంబున విడువ
వలయు. అట్లు కావించి వచ్చి మండపంబును బూజించి యూపెలను బలి వైచి మరల
నాలుగుదినంబులు హోమంబు గావించి యజ్ఞపాత్రంబులును యజ్ఞోపకరణంబులును
మండపంబును ఋత్విజులకు సమంబుగా నొసంగి హేమపాత్రంబును శయ్యయును
గురువున కొసంగి విప్రసహస్రంబునకుఁగాని విప్రాష్టశతంబునకుఁగాని పంచాశత్సంఖ్యాక
విప్రులకుఁగాని వింశతిసంఖ్యాకవిప్రులకుఁగాని శక్తిలోపంబు లేకుండ భోజనంబుఁ బెట్ట
వలయు. ఇది పురాణప్రోక్తం బగుతటాకవిధి. ఈవిధివిధానంబునఁ గూపవాపీపుష్కరిణీ
ప్రతిష్ఠలును గావింపంజను. ఇట్లే మంత్రవిశేషంబులతోడఁ బ్రాసాదోద్యానప్రతిష్ఠలును
గావింపఁదగు. ప్రావృట్కాలస్థితం బగుతోయంబును శరత్కాలస్థితం బగుసలిలంబును
నగ్నిష్టోమశతసమంబులు. హేమంతస్థితం బగుజలంబు వాజపేయాతిరాత్రసమంబు.
శిశిరస్థితం బగుతోయం బశ్వమేధసమంబు. వసంతగ్రీష్మస్థితం బగుతోయంబు రాజసూ
యాధికంబు. 1013

క. అల్పద్రవిణుం డైనను, నల్పవ్యయముననె చేయ నగును బ్రతిష్ఠల్
కల్పసహస్రము దాన న, నల్పం బగుబ్రహ్మపదమునందు వసించున్. 1014

క. అనవుడు భీష్ముండు హర్షం, బును జెంది మహాత్మ చెప్పుము భూరుహవిధి నాఁ
గను బ్రహ్మసుతుండు కౌతుక, మెనయంగను లోన నతని కిట్లు వచించెన్. 1015

—: పాదపవిధికథనము :—

క. జనవర తటాకవిధిచా, యను పాదపవిధి నొనర్ప నగును విశేషం
బును మాత్రము వచియించెద, వినుము మహాఫలము గలుగు వినుటనె నీకున్.

వ. సర్వౌషధీర్థసిక్తంబు లగువృక్షంబులకు మాల్యంబు లలంకరించి వస్త్రపరివేష్టనంబు
గావించి సువర్ణసూచిచేఁ గర్ణవేధంబు చేసి హేమశలాకచే నంజనంబు పెట్టి యేడుగాని
యెనిమిదిగాని సువర్ణఫలంబు లతికించి వానిని వేదికయందుఁ దామ్రపాత్రంబులోఁ
బెట్టి సర్వధాన్యావృతంబులు గాఁ జేసి వానిపైఁ గుంభంబుల నుంచి పూజించి గుగ్గులు
ధూపంబు వైచి మఱునాఁడు బలినివేదనము గావించి వృక్షస్థాపనంబు చేయవలయు.
హోమంబు ఘృతయవకృష్ణతిలలచేతఁ గావింపంజను. పాలాశసమిధలు శ్రేష్ఠంబులు.

క. ఆరామస్థాపకు లగు, వారికి ఫలియించు సర్వవాంఛ లటంచున్
బేర్కొన నేల ద్రుమకతరు, వారోపించిన సమస్త మబ్బుచు నుండన్. 1018

గీ. తరువులను నాటుసెడలఁ దీర్ఘములలోన, నవి యొనర్చుచు నుండు నిత్యమును నాటి
నట్టివారికిఁ స్వర్గసౌఖ్యంబు గలుగఁ, దర్పణముఁ బిండదానంబుఁ దనయు లట్లు. 1019

గీ. సుతులు లే నట్టివారికి సుతుల నొసఁగు, సతులు లే నట్టివారికి సతుల నొసఁగు
ధనము లే నట్టివారికి ధనము నొసఁగుఁ, బాదుకొల్పినచోఁ దమ్ముఁ బాదపములు. 1020

క. తనవంశము తరియించును, దనపితరుల కొదవు స్వర్గధామము తానుఁ
జను బ్రహ్మలోకమునకుఁ, మనుజుం డెవఁ డేని నాటినను వృక్షములన్. 1021

సీ. బ్రహ్మదంబు పలాశపాదపం బశ్వత్థ, మాయురారోగ్యప్రదాయకంబు
దాడిమి పత్నిప్రదంబు కన్యాధంబు, జంబువు ఖదిరంబు జాడ్యహరము
శోకనాశకరం బశోక మంకోలంబు, వకుళంబు వంశప్రవర్ధకములు
ప్లక్ష మధ్వరఫలప్రద మాయురైశ్వర్య, పరిపోషకము నింబపాదపంబు

గీ. ద్రాక్ష సర్వాంగసౌందర్యదంబు పనస, పాదపము శ్రీప్రదంబు సౌభాగ్యదంబు
చంపకము పుణ్యసంధాయి చందనంబు, కేళిరతిదాయి కేతకి క్లేశనాశి. 1022

గీ. ప్రేతదేహప్రదంబు విభీతకంబు, నారికేళంబుబహుసతీకారకంబు
తాళవృక్ష మపత్యవిధ్వంసకంబు, పరవధూకుట్టిని కరీరపాదపంబు. 1023

క. చెప్పితిని సంగ్రహంబుగ, నిప్పుడు నీ కేను కొన్ని వృక్షములను నీ
చొప్పున ననేకములు గల, విప్పృథివి శుభాశుభంబు లిచ్చెడితరువుల్. 1024

గీ. రోపణము చేయఁ దగినభూరుహము లేవొ, రోపణము చేయఁ దగనిభూరుహము లేవొ
తెలిసికొని శాస్త్రమున నాటవలయు నాటఁ, దగినవృక్షంబులను ధర్మతత్పరుండు.

క. అని చెప్పుటయును భీష్ముఁడు, విని సంతస మొంది స్వామి వేడుక గలిగెన్
వినఁగ సతీజననకథన్, వినిపింపుము నాఁగ నిట్లు విధిసుతుఁ డనియెన్. 1026

—: స తీ జ న న వృ త్తాం త క థ న ము :—

సీ. ప్రళయకాలంబు సంప్రాప్తంబు గా మున్ను, విశ్వంబు లెల్లను విలయ మొందె
దానిచే సర్వభూతగతసౌభాగ్యంబు, చని జనార్దనునివక్షమునఁ జేరె
నంతట జరుగంగఁ గొంతకాలం బొక, తఱిఁ బునస్సృష్టికిఁ దలఁచి ధాత
హరికడ కేఁగి యి మ్మనియె సౌభాగ్యంబు, నొప్పఁడయ్యె నుపేంద్రుఁ డొసఁగ దాని

గీ. నప్పు డజునకు శౌరికి నధిక మైన, కలహము జనించె దానిచేఁ గలిగె వార్కి
హృదయమునఁ గ్రోధ మది తాపహేతు వైన, కతన సౌభాగ్య మంతయుఁ గరఁగి జాఱె.

సీ. రసరూపమును జెంది స్రవియించు సౌభాగ్య, మును దక్షుఁ డాకసంబుననె నిలిపి
కడుప్రారఁగను ద్రావి విడువఁ దచ్ఛేషంబు, పడి భూమిపైని నిష్పావములుగఁ
గుసుమంబు గఁ గుసుంభగోక్షీరలవణేక్షు, రాజధాన్యకవృక్షరాజములు గ
నష్టవిధం బలు యవలరారె నవియె సౌ, భాగ్యాష్టకంబు నాఁ బరగె భువిని

గీ. బ్రహ్మపుత్రునిచేతను బ్రాపఁబడిన, యదియె కన్యకగాఁ బుట్టి యతని గొందె
సతి యనెడినామ మామెను శంకరుండు, గోరి గ్రహియించెఁ బత్నిగాఁ గోర్కి దీఱ.

క. ఆమెయె త్రిలోకసుందరి, యామెయె పరదేవి లలిత యామెయె సకల
క్షేమప్రదాత్రి యామెయె, యామెనె తగు మోక్షకాంక్షి యారాధింపన్. 1029

క. అని చెప్పుటయుఁ దదారా, ధనముం గావించువిధము దయతో నాకున్
వినిపింపు మనుచు శంతను, తనయుఁ డడుగ నిట్లు బ్రహ్మతనయుం డనియెన్. 1030

—: సౌభాగ్యశయనవ్రతకథనము :—

వ. చైత్రశుక్లతృతీయాదినంబునఁ బూర్వాహ్ణంబునందు సతీదేవిని బరమేశ్వరుండు పెండ్లాడుటంజేసి యాదినంబు పరమపవిత్రదినం బయ్యె. ఆపుణ్యదినంబున స్వర్ణమయంబు లగు సతీమహేశ్వరప్రతిమలకుఁ బంచగవ్యగంధోదకాదులచే నభిషేకంబు గావించి దేవీశివుల పాదంబులును జయాభవులగుల్భంబులును భవానీత్ర్యంబకులజంఘంబులును విజయాభద్రేశ్వరులజానువులును వరదాహరికేశులయూరువులును రతిశంకరులకటులును గాటినీశూలులకుక్షులును మంగళాశూలపాణులయుదరంబులును నీశానీసర్వాత్ముల కుచంబులును రుద్రాణీచిదాత్ములకంఠంబులును ననంతాత్రిపురఘ్నులకరంబులును గాలానలప్రియాత్రిలోచనులబాహువులును నశోకవనవాసులయోష్ఠంబులును జంద్రముఖప్రియాస్థాణువులయాస్యంబులును నసితాంగ్యర్ధనారీశులనాసికలును లలితోగ్రులభ్రూయుగంబులును వాసుదేవీశ్వరులయలకములును శివాశ్రీకంఠనాథులకేశంబులును నుగ్రరూపిణీభీములశిరంబులును బూజించి తత్పురోదేశంబున సౌభాగ్యాష్టకంబు నుంచి ధూపదీపనైవేద్యాదుల నొసంగి గోశృంగాంబుప్రాశనంబుఁ గావించి స్థండిలంబున శయనించి మఱునాఁడు ప్రభాతకాలంబునఁ గృతస్నానానుష్ఠానుం డై విప్రదంపతులను బూజించి లలితాప్రీతి యగునట్లు భావించి సౌభాగ్యాష్టకయుక్తంబుగా సువర్ణప్రతిమాద్వయంబును బ్రాహ్మణున కొసంగి బ్రాహ్మణసమేతంబుగా భుజియింపవలయు. ఇట్లుసంవత్సరపర్యంతమును తృతీయాపూజ గావించుచు ద్వాదశమాసంబున ద్వాదశినాఁడు లక్ష్మీవిష్ణుపూజయును బూర్ణిమనాఁడు సరస్వతీబ్రహ్మపూజయునుగావించి సౌభాగ్యాష్టకంబు బ్రాహ్మణున కొసంగవలయు. వ్రతాంతంబున సౌభాగ్యాష్టకయుక్తం బగుశయనంబును సతీమహేశ్వరస్వర్ణప్రతిమలును వృషభంబును ధేనువును బ్రాహ్మణున కొసంగి విప్రసంతర్పణంబు గావింపవలయు. చైత్రమాసంబున గోశృంగాంబువును వైశాఖమాసంబున గోమయంబును జ్యేష్ఠమాసంబున మందారకుసుమంబును నాషాఢమాసంబున బిల్వపత్రంబును శ్రావణమాసంబున దధియును భాద్రపదమాసంబునఁ గుశోదకంబును నాశ్వయుజమాసంబున గోక్షీరంబును గార్తికమాసంబునఁ బృషదాజ్యంబును మార్గశీర్షమాసంబున గోమూత్రంబును బౌషమాసంబున గోఘృతంబును మాఘమాసంబునఁ గృష్ణతిలలును ఫాల్గునమాసంబునఁ బంచగవ్యంబులును బరిశుద్ధి కై ప్రాశనార్హం

బులు. ద్వాదశమాసంబులందును క్రమంబు గా లలితావిజయాభద్రాభవానీ కుముదాశివావాసుదేవాగౌరీమంగళాకమలాసత్యామాప్రీతి యగునట్లు దానకాలంబునఁ గీర్తింపవలయు. ద్వాదశమాసంబులందును క్రమంబు గ మల్లికాశోకకమలకదంబోత్పలచంపకకుబ్జకకరవీరబాణామ్లానపంకజసింధువారంబులు పూజాకుసుమంబులు.

గీ. ధరను సౌభాగ్యశయనవ్రతంబు చేయు, నట్టివారలు సర్వవాంఛార్థసిద్ధి
నొందుటయె కాక యిహమున నూర్ధ్వలోక,మందు నుందురు శాశ్వతానందమునను.

వ. ఈవ్రతంబులు ద్వాదశవర్షంబులుగాని యష్టవర్షంబులుగాని సప్తవర్షంబులుగాని యుక్తనియమంబులతోఁ గావించి రేని కల్పాయుతంబు బ్రహ్మవిష్ణుశివలోకంబులందు వసించి యనంతసౌభాగ్యంబు ననుభవింతురు. 1033

క. ఒనరించి యీవ్రతంబును, ధననాథుఁడు స్మరుఁడు చండధాముఁడు వరుణుం
డును శతధన్వుండును మును, గొని రితరాసాధ్య మైనగొప్పతనంబుల్. 1034

గీ. అని వచించుటయును భీష్ముఁ డంతరంగ, మందు నెనలేనిసంతోష మొంది దేవ
పుష్కరక్షేత్రమున యజ్ఞభూధరమునఁ, గృష్ణునిపదంబు లుండంగ హేతు వేమి. 1035

వ. అని యడుగుటయుఁ బులస్త్యుం డాతని కిట్లనియె. 1036

—: బాష్కలివృత్తాంతకథనము :—

క. జననాథ వినుము బాష్కలి, యనుదానవనాథుఁ డొక్కఁ డపరిమితతపం
బును జేసి కృతయుగంబున, మును సంపాదించి బ్రహ్మముఖమున వరముల్. 1037

క. బలదర్పంబున దానవ, బలసహితుం డై నరప్రపంచము నెల్లన్
గలఁగించి స్వర్గలోకము, తలక్రిందుగఁ జేయ నేఁగి తా నచ్చటికిన్. 1038

చ. అమరుల నెల్లఁ గొట్టి యమరాధిపతిన్ బడఁ ద్రోసి క్రింది కా
క్రమణ మొనర్చి యింద్రునిపురాలనరత్నమృగేంద్రపీఠమున్
గ్రమమును మీఱి యెల్లరను గాఱియ వెట్టుచు నుండ వానిదా
ష్ట్యమును సహింపలేక కమలాసనునొద్దకుఁ బోయి దేవతల్. 1039

చ. వనజభవాంఘ్రిపద్మముల వ్రాలి నిశాచరనాథవర్తనం
బును దమ కెల్ల నేర్పడినముప్పును జెప్పి యథాక్రమంబు గాఁ
గనులను బాష్పబిందువులు గ్రమ్మఁగ దైన్యము బూరటిల్ల నా
ననములయందు నుండుటయు నల్వ కనుంగొని వారి నెల్లరన్. 1040

ఆ. చింత నొంది తాను జేసినయవిచార, కార్యమునకు దానఁ గలిగినట్టి
ముప్పునకును జిత్తమున ధ్యాన మొనరించె, సంశ్రితార్తిహారుని శార్ఙ్గధరుని. 1041

క. ధ్యానము చేసినవెంటనె, దానవరిపుఁ డేగుదెంచి దర్శన మొసఁగెన్
నానాసన్నమునకుఁ బంకేరుహ, యోనికి మితిలేనిహర్ష ముదయింపంగన్. 1042

ఉ. అంతటఁ జేతు లొగ్గి కమలాసనుఁ డచ్యుతు నొద్ద నిల్చి దై
త్యాంతక యేమి చెప్పుదు దురాత్ముఁడు బాష్కలి నావరంబుచే
నంతము లేనివాఁ డయి నిరంకుశవృత్తిఁ జరించు చుండె నా
త్యంతర మేదియుం గనమి నాతనిఁ గూల్ప నిటుం దలంచితిన్. 1043

చ. తలఁచినయంతలోపలనె దర్శన మిచ్చితి వీవు భక్తవ
త్సలుఁడవు గాన నామదికి ధైర్యము గల్గెను నిన్నుఁ జూడఁగా
జలరుహనాభ స్వర్గము నిశాచరమందిర మయ్యె దేవతల్
నిలువఁగ నీడ లేక మరణింపఁగఁ జాలమి నుండి రార్తులై. 1044

చ. అనవుడు విష్ణు విట్లనియె నంబుజసంభవ నీవరంబునన్
దనుజుఁ డవధ్యుఁ డైనకతనన్ మరణింపఁడు వాఁడు గాన నే
నొనరుచువాఁడ బద్ధుఁ డయి యొక్కెడ నుండఁగ దానిఁ గోర లూ
డ్చినఫణివోలె డిందకయు డిందినవాఁడ యతం డగుం జుమీ. 1045

క. అని చెప్పి యదృశ్యత్వం, బును జెంది తదర్వాకాలమున నదితికి నం
దనుఁ డై వామనరూపం, బున నావిర్భావ మొందె భువనార్థం బై. 1046

ఉ. అప్పుడు మందవాయువులు హాయిగ వీచెను దుందుభిస్వనం
బుప్పతిలెన్ దివంబునను నూర్ధ్వమునుండి ప్రసూనజాలముల్
గుప్పున రాలె దిక్తటులకున్ సమకూరె వికాస మెల్లెడన్
జెప్పఁగలేనిసంతసము చేకుఱె సర్వసుపర్వకోటికిన్. 1047

క. అశుభనిమిత్తములచే, నాశరరిపుఁ డవతరించె నని యెఱిఁగి విరిం
చీశానముఖులు వచ్చి ప్ర, కాశించెడివిష్ణుకళను గని కనులారన్ 1048

క. అనవధికానందరసాం, బునిధినిమగ్నులయి తద్వామనమూర్తిన్
గొనియాడి చనిరి తమతమ, వినివేశనములకు దైత్యవిలయాకాంక్షన్. 1049

సీ. అంతట వామనుం డర్భకాకృతితోడ, నదితికశ్యపుల కాహ్లాద మొదవఁ
జిఱునవ్వు నవ్వుచుఁ జిలుకంగ దేనియల్, పలుకుచు నవ్యక్తభాషణములు
దానవాధిపునిఁ బాతాళ మంటఁగఁ ద్రొక్క, ననుభావ ముదయింప నంఘ్రు లిడుచు
మనుపంగ సాధువులను వెదకుచు నున్న, తీరు దోఁపఁగ నలుదెసలు గనుచుఁ

గీ. క్రమముగను బెద్ద యయి త్రిలోకములఁగూడ, నాక్రమించునో పెఱిఁగి యన్నట్టిభావ
మంకురింపంగ లోకుల కద్భుతముగఁ, దినదినంబును బెరుఁగుచు దీప్తితోడ. 1050

క. వటు వగుకాలము రాఁగనె, వటువేషముఁ దాల్చి బ్రహ్మవర్చసమున ది
క్తటములు వెలిఁగించుచుఁ బ్ర, స్ఫుటగతి వేదమును జెప్పుచును శ్రావ్యముగన్.

క. వినియెడివారలహృదయము, లను దవసాన్నిధ్యమునకు లాగికొనుచు నే
ర్పున వటుజనపరివృతుఁ డై, చని బాష్కలికొలువుచేయుసదనంబునకున్. 1052

గీ. కర్ణపేయంబుగను సభాగారమందు, సామగానంబు గావించె సభ్యులెల్ల
నబ్బురముఁ జెంద నంతలో నసురవిభుఁడు, కాంచి తద్బ్రహ్మవర్చసకళను లేచి. 1053

గీ. వందనము చేసి స్వామి యేవంశ మయ్యెఁ, బరమపావనము భవదుద్భవమువలన
నక్షరత్వంబు నొందె నేయక్షరములు, తావకాహ్వాయగుంభితత్వమునఁ జెపుమ. 1954

క. అని యడుగుటయును వటువి, ట్లనియెను దైత్యేంద్ర కశ్యపాన్వయమందుఁ
జనియించి నేను వామనుఁ, డనియెడిపే రొందినాఁడ నవనిసురుండన్. 1055

సీ. తేజంబునందు నాదిత్యతుల్యుఁడ వంచు, క్షమలోన మేదినీసముఁడ వనుచు
హ్లాదకత్వమున సుధాంశుకల్పుఁడ వంచు, సంహారమున హరాంశంబ వనుచు
గాంభీర్యమందు సాగరసమానుఁడ వంచు, ధీరత మేరుసదృశుఁడ వనుచు
వితరణంబునఁ గల్పవృక్షోపముఁడ వంచు, విభవంబున నుపేంద్రనిభుఁడ వనుచు

గీ. సర్వలోకంబులును నీప్రశస్తి వివిధ, విధముల నుతించు చుండంగ విని త్రిపాద
పరిమితం బగుక్షితి నగ్నిశరణమునకుఁ, దలఁచి నినుఁ గోర వచ్చితి దానవేంద్ర.

క. అని తెలుపుటయును బాష్కలి, విని నవ్వుచు వెట్టివాఁడ విడిచి భయంబున్
ఘనముగఁ గోరుము నీకో, రినయర్థం బెల్ల నిత్తు రిక్తత వాయన్. 1057

క. అనవాప్య మైననాద, ర్శనమును గావించి యింత స్వల్పముగ నెవం
డును గోరఁ డింతవఱకును, గనుఁగొన ఛాందసుఁడ వీ వొకండవు దక్కన్. 1058

క. ననుఁ గోరిననోటను న, న్యుని నెవ్వనిఁగూడ భూసురోత్తమ కోరం
జన దెవ్వండును నిచ్చెద, ననుమానం బుడిగి కోరు మఖిలధరిత్రిన్. 1059

క. చిన్నతనం బగుటను నీ, వెన్నండును యాచ్ఞ చేసి యెఱుఁగ వటంచున్
నిన్నుఁ గనుంగొనఁ దోఁచుచు, నున్నది లేకున్న నిట్టు లుందురె యర్థుల్. 1060

క. అని పలుకుడు వామనుఁ డి, ట్లనియె నసురనాథ తావకాశయము మహో
జనసంస్తవపాత్రము లే, దనుమానం బెవ్వరికిని నావిషయమునన్. 1061

గీ. దానవీరున కుండంగఁ దగినధర్మ, మదియె దానన యుద్ధృతుం డగును దాత
కాని బ్రాహ్మణుఁ డైనట్టివానిధర్మ, మల్పసంతోష మదె ముక్తి నతని కిచ్చు. 1062

క. దొరకె నని దాత కాంక్షలు, విరివిగఁ బెంచుకొనె నేని విప్రుండు చెడున్
దొర చెడు నలోలుపుం డగు, ధరణీసురుం డిచ్ఛగించుద్రవ్య మొసఁగమిన్. 1063

క. కావునఁ గోరితి నే నిపు, డావశ్యక మైనయంత యది చాలు భవ
ద్భావమునఁ దలఁచికొని యా, భూవసతిని నిపుడె ధార వోయుము నాకున్. 1064

క. క్షణికము చిత్తము విత్తము, క్షణికము శ్వాసానిలంబు క్షణికము కాలం
డణుమాత్ర మేని యాఁగఁడు, క్షణమును ధర్మమునఁ దగదు సలుప నుపేక్షన్. 1065

క. అనవుడు బాష్కలి మానస, మున సంతస మొంది విప్రపుంగవ నీకో
రినభూమి ధార వోసెదఁ, జనుదె మ్మని పలికె నట్టిసమయమునందున్. 1066

క. అతనిపురోహితుఁ డగుభృగు, సుతుండు విని దైత్యపతివచోక్తిని ను
ద్ధతుఁడై లేచి చివుక్కున, దితిజాధిప యొక్కమాట తెలిపెద నీకున్. 1067

గీ. సకలమంత్రజ్ఞు లైనట్టిసచివు లుండ, సర్వవిజ్ఞానశాలి యాచార్యుఁ డుండ
నెవరికినిగూడఁ దెలుపక యెట్టిపనియు, క్షేమమును గోరునధిపతి చేయరాదు. 1068

క. బాలుఁడవె నీవు త్రిపదము, లేల యడిగె నర్థి జగము లెల్ల నొసఁగం
జాలినన న్నని యించుక, యాలోచన చేయవలదె యాంతర్యమునన్. 1069

క. విభవము గలిగినకతమున, నభిమానము హెచ్చు దాన నవివేకమతుల్
ప్రభవము లగు నద్దానను, బ్రభువులు నశియింతు రేల బహుభాషణముల్. 1070

సీ. ఈతఁడు సురపక్షపాతి యై నినుఁ గూల్ప, నరుదెంచినట్టినారాయణుండ
యర్థార్థి యై వచ్చినట్టివిప్రుఁడు కాఁడు, నీతండ్రి వీనిచే నిహతుఁ డయ్యె
మాయావి యై పలుమాఱు లిట్టులె వీఁడు, నశియింపఁ జేసె దానవుల నెల్ల
నీయంగరాదు నీ వితనికి మట్టికా, చరణమాత్రం బైన నధరణిఁగూడ
గీ. దితిజవంశంబునకు నెల్ల దేశికుండ, నగుట దానవనాశంబు నంతరాత్మ
నొప్పికొనమిని నింతగా జెప్పవలసి, వచ్చె నీ కేను నామాట వాస్తవంబు. 1071

క. అని బోధించుటయును ని, ట్లనియెను బాష్కలి గురూత్తమా నీవు వచిం
చిన దంతయు సత్యమ యై, నను నాడినమాట దప్ప నాకుం దగునే. 1072

ఆ. ప్రతిన చేసి మొదటఁ బదపడి తప్పిన, ననృతవాది కాఁడె యతఁడు దాన
నూర్ధ్వగతులు వాని కుండవు సత్యంబు, తెలుపు మీవె మాకు దేశికేంద్ర. 1073

సీ. అదియును గాక నీ వనినట్టు లీవిప్రుఁ, డమ్మహావిష్ణువె యయ్యె నేని
ప్రాప్తించు జన్మసార్థక్యంబు యోగిసం, తతికిఁ జేకుఱనితద్దర్శనమున
ధన్యుండ నగుదుఁ దత్కరము క్రిం దయి నాక, రంబు మీఁ దగుసుయోగంబుకతనఁ
బరమేశ్వరుని దృప్తిపఱిచిన నఖిలవి, శ్వములను దనిపినవాఁడ నగుదు
గీ. నదియునుం గాక శత్రువె యనుచు నితని, దలఁచికొన్నను శత్రువె దరికి వచ్చి
యడుగు నెడ నోరు తెఱచి లే దనుటకంటె, నిరయ మున్నదె యెందేని నీవె చెపుమ.

క. అనుటయు శుక్రుం డేమియు, ననుటకు నోరాడకునికి నాంతర్యమునన్
జనియించినవగ యుమ్మలుచు, కొనఁజాలనికారణమునఁ గొన కిట్లనియెన్. 1075

గీ. ప్రాప్త మయ్యెను త్రైలోక్యరాజ్య మమర, నాయకుని గెల్చి సింహాసనంబుఁ గొంటి
వంతయునుగూడఁ బ్రదటిలోన నంతరించు, నట్టిదుష్కాల మేతెంచె నక్కటకట. 1076

క. అని పలికి వంచికొని తల, తనఠావునఁ గూరుచుండెఁ దదితరు లెల్లన్
గను చుండిరి విస్మయమున, దనుజేంద్రుఁడు దాననిశ్చితస్వాంతుం డై. 1077

సీ. కూరుచుండఁగఁ బెట్టి కుశనిర్మితం బైన, యాసనమందు నయ్యవనిసురునిఁ
దనపత్ని కలశంబు గొని జలంబును బోయు, చుండంగఁ దత్పాదయుగముఁ గడిగి

తత్పాదజలమును దనశిరంబునఁ జల్లు, కొని నిజసతిమూర్ధమునను జల్లి
పరమేశ్వరప్రీతికరముగాఁ దత్పద, త్రయభూమి నతనికి ధార వోసె

గీ. నంత వామనుఁ డంత యై యంతకంతె, నంత యై యజ్ఞపర్వతమందు నిలిచి
యాక్రమించె ధరిత్రియు నాకసమును, నంఘ్రియుగమున విస్మయం బానహిల్ల. 1078

గీ. అట్లు విష్ణువు సర్వంబు నాక్రమించి, స్థలము లేమిని మూఁడవచరణ మునుప
దానవేంద్ర తృతీయపాదంబు నిలుపఁ, జోటు శీఘ్రంబుగను నాకుఁ జూపు మనియె. 1079

క. అంతట బాష్కలి లజ్జా, క్రాంతుం డై దేవ నాకుఁ గలబ్రహ్మాండం
బంతయు నావృత మయ్యెను, జింతించుచు నుంటి నేమి చేయుదు ననుచున్. 1080

క. నే నాడినవాక్యము మ, న్నైనాఁడును దిరుగ దయ్యె నిపు డది భగ్నం
బై నన్ను భూరిఖేదద, వానలమునఁ ద్రోసి లోఁడఁగె నలయింపంగన్. 1081

క. నీవె గతి యెట్టు లైనను, నావాక్యము సత్యముగ నొనర్పఁగ నాకున్
జావు తటస్థము గాఁగన్, దావకహస్తమున వరము దయచేయఁ గదే. 1082

మ. అని ప్రార్థించుటయున్ జనార్దనుఁడు దైత్యాధీశ నీ వుండు మిం
కను పాతాళమునన్ యుగాంతరముదాఁకన్ నే వరాహాకృతిన్
గొని ని న్నప్పుడు గూల్తు దాన నగు నీకున్ ముక్తి యం చాడి వెం
టనె పాదం బిడి నెత్తిమీఁద నఘు గంటన్ ద్రొక్కె నాబాష్కలిన్. 1083

ఉ. అంతట దైత్యబాధ యడఁగారె మహేంద్రుఁడు స్వర్గరాజ్యమున్
జింత లొలంగి కై కొనియెఁ జేయఁ దొడంగిరి యధ్వరంబులన్
సంతస మొప్ప బ్రాహ్మణులు శాంతి ఘటిల్లెను జంతుజాలమం
దంతట నేమి చెప్పుదు భయంబు సమస్తము దీఱె ధాత్రికిన్. 1084

గీ. యజ్ఞపర్వతమందు దైత్యారిపదము, లుండుటకు హేతు విదియె వే ఱొండు లేదు
దాన భూలోకవైకుంఠధామ మయ్యెఁ, బుష్కరంబునఁ గలయజ్ఞభూధరంబు. 1085

క. ఈయాఖ్యానము విను నెడ, నాయుర్వృద్ధియును సంపదాప్తియు సకలా
పాయనివృత్తియుఁ గలిగి యు, పేయపదం బందఁ జాలు నెవ్వాం డేనిన్. 1086

వ. అని చెప్పుటయు భీష్ముం డాతని కి ట్లనియె. 1087

గీ. అనఘ నీవు వచించినయట్టిగాథ
పండితులు పల్కు చుందురు బలినిగూర్చి
యదియె సత్యంబొ లేక యియ్యదియె నిజమొ
తెలుపుము యథార్థమును నాకుఁ దేటపడఁగ. 1088

వ. అని యడుగుటయుఁ బులస్త్యుం డాతని కి ట్లనియె. 1089

గీ. ఇదియు సత్యంబె, యదియు సత్యంబె, భూప, జరిగె నిది పుష్కరక్షేత్రపవనగిరిని
మెట్టపట నధ్వర్యాది యధ్వరంబునను బిదప, జరిగె వైవస్వతాంతరసమయమందు. 1090

క. అని చెప్పుటయును భీష్ముఁడు, మనమున సంతోష మొంది మహాత్ముఁ డెట్టుల్
జనియించె నాగతీర్థం, బనియెడునది పుష్కరంబునందుం జెప్పుమా. 1091

—: నాగతీర్థ హేతు కథనము :—

సీ. అని యడుగుటయు ని ట్లనియెఁ బులస్త్యుండు, రాజేంద్ర వినుము పూర్వంబునందుఁ
బద్మవాసుకిమహాపద్మకర్కోటక, తక్షకాద్యహిసంతతులచేత
నఖిలధరిత్రియు నావృతం బగుటయు, ఫణిబాధ ప్రజలకుఁ బ్రబల మయ్యె
దానిచే సృష్టి యంతయును క్షీణింపఁగఁ, దొడఁగె నానాఁటికిఁ బుడమిలోన
గీ. నజుఁడు పుష్కరతీర్థమునందు యజ్ఞ, మాచరించెడితఱి నది మాలకించి
సర్పముల నెల్ల శపియించెఁ జచ్చునట్లు, గరుడజనమేజయతీమావరులవలన. 1092

వ. అప్పుడు సర్పంబులు వచ్చి భీతభీతంబు లై చతుర్ముఖునిపాదంబులపైఁ బడి పలుకుచుండ యఁ బితామహుండు గరుడార్థ్రీవ్యాదయుం డై భుజంగంబులం గనుంగొని మాల్తృష్వసృవచనంబున గరుత్మంతుండును వైవస్వతమన్వాదియందు సర్పయాగంబున జనమేజయుండును సర్పనాశంబు గావింపక తప్ప దని చెప్పి క్రూరంబులును దుర్విషితంబులునుం గాక కాలప్రాప్తంబు లగునత్త్వంబుల భక్షించుచు నపకారంబు గావించిన ప్రాణులను హింసించుచు మంత్రతంత్రౌషధిబద్ధంబు లగుచుఁ దద్విష లగువారలకు భీతిల్లుచు వర్తించుసర్పంబులు జీవించి యుండు ననియును నట్టిసర్పంబులచేరఁ బుష్కరక్షేత్రంబున నాగతీర్థంబు వెలయు ననియును దాన నన్నాగంబులకు ముక్తి చేకూరు ననియును నాగతీర్థంబునందు శ్రావణపంచమీదివసంబున స్నానదానతర్పణశ్రాద్ధాదులు గావించువారలకును నాగంబులం గూర్చి క్షీరతర్పణంబు గావించువారలకును దద్వంశంబులకును నెన్నండును సర్పంబులవలన నపాయంబు గలుగక బ్రహ్మపదంబు ప్రాప్తించు ననియును ననుగ్రహించె. 1093

క. ఈనాగతీర్థమహిమము, మానవుఁ డెవఁ డేని వినినమహిలోపల నెం
దేనియు సర్పమువలనన్, గానక మరణంబు ముక్తి గడపన్ జెందున్. 1094

క. అనవుడు భీష్ముం డి ట్లని, యెను బ్రహ్మతనూజ చెప్పు మెద్దాన ఘటి
ల్లునొ ప్రేతత్వం బెద్దా, నను గలుగునొ తద్విముక్తి నరజన్ములకున్. 1095

—: పంచప్రేతోపాఖ్యానకథనము :—

క. అని యడుగుటయుఁ బులస్త్యుఁడు, మనమున సంతసము నొంది క్ష్మానాథ వచింతును వినుము పూర్వకాలం, బునఁ బృథు వనుపేర నొక్కభూసురుఁ డుండెన్. 1096

గీ. అతనిసత్యాభిరతియును నతనిపుణ్య, కర్మనిష్ఠయు నతనియోగమును నతని
న్యాయరీతియు నతనియామ్నాయరతియు, నతనియాస్తిక్యమును నెన్న నలవి గావు.

సీ. ఆబ్రాహ్మణుఁడు తీర్థయాత్ర గావింపంగ, మనసు గల్గుట నొక్కదినమునందు
ప్రస్థితుం డై పుష్కరక్షేత్రమున కేఁగి, యందుఁ గావించి స్నానాది విధులఁ

దత్తీర్థపతి యైనధాతకుఁ బ్రణమిల్లి, యటనుండి యడవిలో నరుగుచుండ
నొకచోట నేఁగురు వికృతరూపములతోఁ, గనఁబడి రాతనికనులయెదుట
గీ. వారలను గాంచి మీర లెవ్వార లిచట, నేమికారణమున నుంటి రెఱుఁగఁ జెప్పుఁ
డని సధైర్యంబుగను నాతఁ డడుగుటయును, వారిలో నొక్కరుఁడు లేచి వానిఁ జూచి.
గీ. స్వామి ప్రేతల మేము మానామములను, జెప్ప సి గ్గయ్యెడిని వీఁడు శీఘ్రగుండు
వీరు రోహకలేఖకుల్ వీఁడు సూచి, ముఖుఁడు నేఁ బర్యుషితుఁడ మమ్ములను గంటె.
క. అనుటయు నా బ్రాహ్మణుఁ డి, ట్లనియెను మీ కట్టియాహ్వయంబులు గలుగం
గను హేతు వేమొ చెప్పుం, డని యడుగఁగ వార లిట్టు లని రాతనికిన్. 1100
సీ. మృష్టాన్నమును భుజియించి పెట్టితి నేను, పర్యుషితంబును బ్రాహ్మణునకు
దానఁ బర్యుషితాభిధానంబు గొని యిట్లు, వృద్ధోదరుండ నై యేడ్చు చుంటి
యాచకుం డై వచ్చినట్టివిప్రునకుఁ బొ, మ్మని నేను సూచించినట్టికతనఁ
బ్రాప్తసూచీముఖాహ్వయుఁడ నై సూచీము, ఖంబుచే నీగతిఁ గ్రాఁగు చుంటి
గీ. యాచనయొనర్చుచుండ బ్రాహ్మణుఁడు నేను, మానమువహించి యేదియొమహి నివ్రాయు
చుండుటను లేఖకాహ్వయయుతుఁడ నగుచు, నడువ లే కుండియును నిట్లు నడచు చుంటి.
సీ. బ్రాహ్మణభయముచేఁ బ్రాసాదమున నెక్కి, యారగించుచు నున్నకారణమున
రోహకుం డనెడిపేరు వహించి నే నవా, క్శిరుఁడ నై యిట్లు శోకించు చుంటి
నాఁకలిగొని విప్రు లరుదేర నింటికి, నెటకొ శీఘ్రము గ నే నేఁగు చుంట
శీఘ్రగుం డనుపేరు చెంది పంగుత్వంబు, తోడ నీరీతి నల్లాడు చుంటి
గీ. నని క్రమంబుగ నేఁగురు వినుచుటయును, దమయవస్థల నా ద్విజోత్తముఁడు కర్మ
రీతి కచ్చెరు వొందుచుఁ బ్రేతలార, ప్రేతభుక్త్యాదులను వినిపింపుఁ డనియె. 1102
వ. అంతట వా రందఱును లజ్జావనతవదను లై యాభూసురోత్తమునకు నమస్కరించి.
సీ. మలమూత్రరక్తమాంసములు శల్యములును, నతిహేయ మైనపదార్థములును
బలిమంత్రవర్జితంబు లగువస్తువులును, భువి నేర్పడియెఁ బ్రేతభోజ్యములుగ
మలజుగుప్సిత మైనస్థలములు త్యక్తశౌ, చము లైనచోట్లు శ్మశానములును
గురుదేవతామహీసురపూజ లేనిగే, హములును స్త్రీజిత మైనయిండ్లు
గీ. నిత్యకలహంబు లొనరించు నిలయములును, జపతపోవ్రతములు లేనిసద్మములును
బాడుపడ్డగృహంబులు పాపు లుండు, నాలయములును బ్రేతభుక్త్యాస్పదములు. 1104
గీ. అని నివేదించి మరల నిట్లనిరి దేవ, క్షుత్పిపాసాప్రశాంతి చేకూర కునికి
నరకబాధలు చెందు చున్నార మేము, నీపదంబులు సాక్షిగా నిలువ లేము. 1105
గీ. ఎవరు ప్రేతత్వ మొందరొ యెవరు ప్రేత, లగుదురొ వచింపు మది విన నాస యొదవె
వినినయెడ మంచిమాట సజ్జనులనోటఁ, బండితులు పోవు నందురు పాతకములు. 1106
వ. అని ప్రార్థించుటయు వారలకుఁ బృథు వి ట్లనియె. 1107

సీ. దేవతాతిథిగురుసేవాపరులు కృచ్ఛ్ర, చాంద్రాయణాదులు సలుపువారు
మానావమానసమానదృష్టులు పితృ, మాతృపూజాసక్తిమానసులును
శ్రాద్ధకర్తలును దృష్ణాక్రోధలోభమా, త్సర్యాదిరహితులు సత్యయుతులు
నగ్న్యుపాసకులును నఖిలభూతములందు, దయగలవారును దానపరులు
గీ. గోవులకుఁ దీర్థములకును దేవతలకు, బ్రాహ్మణులకును నదులకుఁ బ్రణతిసేయు
నట్టివారును గుమతి లేనట్టివారుఁ, గారు ప్రేతలు లోకోపకారు లగుట. 1108
సీ. భుజియించి శూద్రాన్నమును దానితోడనె, మరణించువిప్రులు మద్యపులును
వర్ణాశ్రమాచారవర్జితులును భూమి, హర్తలు న్యాసాపహారకులును
గురుతల్పగతులును గోబ్రాహ్మణఘ్నులు, స్తేనులు నమ్మించి చెఱచువారు
కూటసాక్షులు కృతఘ్నులు నాస్తికులు కన్య, కాపహారు లయాజ్యయాజకులును
గీ. బరసతీపరవిత్తతత్పరులు పుణ్య, కార్యవిముఖులు దుష్కృతకార్యరతులు
పారమార్థికచింతావిదూరమతులు, ప్రేత లగుదురు విగళితనీతు లగుట. 1109
క. అని చెప్పుటయును నాకస, మునుండి ప్రసూనవర్షములు గురిసెను స
జ్జనముఖమున ధర్మములను, వినుటను వారలకుఁ దొలఁగె వెంటనె యఘముల్.
ఉ. అంతట దివ్యరూపముల నంది విమానములందు నెక్కి య
త్యంతముదంబునన్ జనిరి యైదుగురున్ దివి కాకతంబునన్
శంతనుపుత్ర కోరుదురు సాధుసమాగమభాగధేయమున్
సంతతమున్ మనీషులు సనాతనధర్మసమార్జనార్థులై. 1111
గీ. అని వచించుటయును భీష్ముఁ డనఘ నాకు, విస్మయం బయ్యె నీగాథ వినుటవలన
నింక వచియింపు మాలింప నిచ్ఛ గలిగె, సంగ్రహముగ మార్కండేయచరిత మనియె.

—: మార్కండేయ చిరాయుష్య హేతు కథనము :—

వ. అని యడుగుటయుఁ బులస్త్యుం డిట్లనియె. 1113
సీ. పూర్వకల్పమునందు భువి నుండెను మృకండుఁ, డనువిశ్రుతిని గన్నముని యొకండు
కలిగె నాతనికి మార్కండేయుఁ డనెడున, న్వర్థాఖ్య గలయొకయాత్మజుండు
పంచవర్షంబులబాలుఁడై యతఁ డాడు, కొను చుండఁగను నొక్కదినమునందు
దైవికంబుగను దత్తాపసాశ్రమమున, కరుదెంచి యొకసిద్ధుఁ డచట నిలిచె
గీ. నతనిఁ గాంచి మృకండుఁ డీయర్భకునకు, నాయు వెం తని ప్రశ్నించి యతఁడు వీని
కెన్ని యేం డ్లని యడుగ నే నేఁడు లనియె, నంత నతఁ డాఱుమాసంబు లాయు వనియె.
సీ. ఆమాట విని యంతరంగంబునను భీతి, యావహిల్లగ దాని నడఁగఁద్రొక్కి
యొనరించి వెంటనె యుపనయనమును మా, ర్కండేయునకు నమ్మృకండుమౌని
వత్స నీ కగపడ్డవారి కెల్లను దప్ప, కుండఁగఁ బ్రణమిల్లు చుండు మనియె
నంతట జనకాజ్ఞ నాతఁ డాఁదలఁ దాల్చి, యెల్లరకును బ్రణమిల్లఁ దొడఁగె

గీ. నట్లు ప్రణమిల్లు చుండంగ నాతఁ డైదు, నెలలయిరువదియైదునాళులు గతించె
నపుడు సప్తర్షు లెచటికో యరుగు చుండఁ, గాంచి వారికి మ్రొక్కె మృకండుసూతి.

ఉ. అప్పుడు వార లందఱుఁ దదాననముం గని సంతసంబు లో
నుప్పతిలన్ జిరాయువుగ నుండునటుల్ బొనరించి దీవనల్
చప్పున దివ్యలోచనములన్ దిలకించి తదాయురల్పతన్
ము ప్పొనగూడె నంచు భయమోహితమానసులై రయంబునన్. 1116

గీ. ఆకుమారునిఁ గొనిపోయి యజునియెదుట, నిలిపి తమసంకటము చెప్పఁ దలఁచు చుండ
నంతలో మ్రొక్కె నాబాలుఁ డబ్జజునకు, నజుఁడు దీవించె నతని దీర్ఘాయువు గను.

క. అంతట సప్తర్షులు గను, సంతోషము నొంది తాము చనుదెంచినవృ
త్తాంతముఁ దెలుపుటయును విధి, యంతర్దృష్టిని నెఱింగి యాతనిగాథన్. 1118

క. మునులార యితఁడు వందన, మొనరించుట నెల్లజనుల కుత్పన్నాయు
ర్ధనుఁ డయ్యె దానఁ గల్గెను, మనదీవనలును నిమిత్తమాత్రము గాఁగన్. 1119

క. ఆయువున మన్నిభుం డయి, సాయం బొనరించు నాకు సర్గమునందున్
ధ్యేయుం డగు యోగులకును, నీయర్భకునిమహిమంబు నే మని చెప్పన్. 1120

క. అని పలుకుటయును మౌనులు, వనజోద్భవునకు నొనర్చి వందనముఁ దదా
జ్ఞను గొని మార్కండేయుని, ననిపి ధరాస్థలికి నరిగి రాకసమునకున్. 1121

క. అంతట మార్కండేయుఁడు, సంతోషముతోడ భువికిఁ జనుదెంచి స్వవృ
త్తాంతంబుఁ దెలిపి తండ్రికి, సంతస్తోషంబు గొలిపి యటు తరువాతన్. 1122

క. జనకునియాజ్ఞను గైకొని, చని పుష్కరమునకు బ్రహ్మసాన్నిధ్యమునం
దొనరింపఁ దొడఁగెఁ దపమును, దనపేరను నాశ్రమంబు స్థాపించి యటన్. 1123

—. అ వి యో గ వా పీ వృ త్తాం త క థ న ము :—

సీ. మఱియొకవిషయంబు నెఱిఁగించెదను నీకు, నాలకింపుము భూతలాధినాథ
మును రాఘవుఁ డరణ్యమున కేఁగునప్పుడు, చిత్రకూటాద్రికిఁ జేరి మొదట
నటనుండి యత్రిమహర్షి యాశ్రమమున, కేఁగి యత్రికి నమస్కృతి యొనర్చి
యనఘు నాజనకుని నంతకాలంబునఁ, గాంచుభాగ్యము నాకుఁ గలుగ కునికిఁ

గీ. దద్వియోగంబు సహియింపఁ దరము గామి, నమ్మహాత్ముని దర్శింప నాశ గలిగె
నది ఘటిల్లఁగఁ జేయునుపాయ మేది, యైనఁ జెప్పుము నాఁగ ని ట్లనియె నత్రి. 1124

గీ. రామ నాతండ్రి బ్రహ్మ యేర్పఱిచినట్టి, పుష్కరక్షేత్ర మొక్కటి భువిని గలదు
తీర్థములలోన నుత్తమతీర్థ మదియె, క్షేత్రములలోన నుత్తమక్షేత్ర మదియె. 1125

సీ. అచ్చోట్ల గలవు మర్యాదాద్రి యజ్ఞాద్రి, యనుపర్వతములు రెం డద్భుతముగఁ
గల్గ [illegible]ఘౌఘవిలయంబు గావించు, గంగాసరస్వతీసంగ మచట

నందుఁ దాపత్రయం బార్చెడిజ్యేష్ఠమ, ధ్యకనిష్ఠకుండత్రయంబు గలదు
సౌభాగ్యసంపత్తి సమకూర్పఁగాఁ జాలు, సౌభాగ్యకూప మచ్చటను గలదు
గీ. కలదు తత్తీర్థమున వియోగజవిషాద, ముడుపఁగ సమర్థ మగునవియోగవాపి
దానిసందర్శనము చేసి తలఁచికొన్న, దర్శనీయుల నబ్బుఁ దద్దర్శనంబు. 1126

క. అని చెప్పుటయును రాముఁడు, చని పుష్కరతీర్థమునకు సౌమిత్రిని సీ
తను వెంటఁబెట్టుకొని యటఁ, గనుగొని యవియోగవాపికను జేసె నతిన్. 1127

సీ. అపుడు సంధ్యాకాల మగుటచే నచ్చోట, వార్చి సాయంసంధ్య స్వాంతమందు
స్మరియించుకొని యొక్కపరిఁ దనతండ్రిని, బవళించి తత్సమీపంబునంద
యారాతిరి చతుర్థయామంబున నిమీలి, తాక్షుఁ డై యుండినయట్టితఱిని
దశరథక్ష్మాపతి తనయొద్ద దివ్యదే, హంబుతో నుండంగ నతనిఁ జూచి
గీ. కన్నులను హర్ష బాష్పముల్ గ్రమ్మ మేనఁ, బులక లుదయింప శోకంబు పొంగి పొరలఁ
దన్మయత్వము నొంది తద్దర్శనమునఁ, దృప్తుఁ డగుటయు నాతఁ డదృశ్యుఁ డయ్యె.

క. అంతటఁ బ్రభాత మగుటయు, సంతోషముతోడ రేయి జరిగినవిషయం
బంతయును దెలిపె నచ్చట, సంతతము వసించుతాపసశ్రేష్ఠులకున్. 1129

గీ. మృతులు దర్శన మిచ్చిర యేని యపుడె, శ్రాద్ధ మొనరింపవలయును రామచంద్ర
యనుచు వారలు దెలిపిన నాతఁ డచట, శ్రాద్ధ మొనరించె దశరథక్ష్మావరునకు.

—: అజగంధేశ్వరదర్శనము :—

వ. అట్లు రాఘవుండు శ్రాద్ధంబు గావించి యాక్షేత్రంబునఁ గావింప దగినపుణ్య
కార్యంబు లెల్ల యథాక్రమంబుగ నిర్వర్తించి క్షేత్రసీమ యగు మర్యాదాపర్వతం
బునకుం జేరి యచ్చట నజగంధేశ్వరుని దర్శించి తద్దర్శనానందపరవశీకృతమానసుం
డై స్తోత్రం బొనరించుచు నిలువంబడుటయు నీశ్వరుండు ప్రసన్నుం డై రామునకు
దర్శనం బొసంగి. 1131

సీ. రాఘవ దేవకార్యమున కై ధరలోన, నవతరించినరమాధవుఁడ వీవు
రావణాద్యసురవర్గంబును వధియించి, కలిగించి శుభము లోకముల కెల్ల
మరల సుఖంబు గా నరుగుదెంచి యయోధ్య, యం దుండి చిరకాల మవని నెల్లఁ
బాలించి ప్రజ లెల్లఁ బరమహర్షము నొందఁ, బిదప నీపదముఁ జేరెదవు గాక
గీ. యని వచించి యంతర్ధానమయ్యె నంతఁ, బ్రస్థితుం డయి యటనుండి రాఘవుండు
చేరి యింద్రమార్గానదీతీరమునకుఁ, గట్టుకొని జట యచట లక్ష్మణునిఁ జూచి. 1132

గీ. తమ్ముఁడా కార్ముకంబు నై కొమ్ము నాఁగఁ, లక్ష్మణుఁడు విని యెల్లకాలమును నేనె
సేవ చేయంగవలయునె సీత లేదె, యేపనియు నాకె చెప్పెద వేల నీవు. 1133

గీ. దాస్య మొనరింపఁ జాల నీదరిని నేను, పొందు మీ రిర్వు రిందె నే నుండువాఁడ
నబ్దములు పదునాల్గును నవల బ్రదికి, యున్నచో మిముఁ గాంతు నయోధ్యలోన.

క. ఆనాఁడు జరుగువిషయము, నీనాఁడె వచింప నెవఁడ నేను దపసి నై
కాననమునందె యుందునొ, మానసభావంబు లెట్లు మాఱునొ తుదకున్. 1135

క. ఏ మైనను మీ వెంటను, రామా యిటనుండి వెడలి రా నిప్పు డనన్
రాముఁడు సర్వము నెఱిఁగిన, స్వామి యగుట బోధ చేసి సమయార్వ్వము గన్. 1136

గీ. అతనిఁ గదలించి శీఘ్రమ యచటనుండి, మంచిమాటలు సెప్పుచు మార్గమందుఁ
జేరుటయు నర్మదానదీతీరమునకు, రాఘవునిఁ గాంచి సౌమిత్రి ప్రణతి సేసి. 1137

గీ. ఎప్పుడును వహియించునా కీయకుండఁ, నిట్లు చాపంబు వహియింప నేల నీవు
కరుణ తప్పెనె యన్న సోదరునిమీఁద, ననుచు నేడిచె నేఱు లై యశ్రు లురల. 1138

ఉ. అంతట రామచంద్రుఁడు శరాసన మాతనిచేతి కిచ్చె న
త్యంతముదంబు గల్గఁగను నయ్యాది కన్గొని సీత నాధ యే
మింతటిలోన లక్ష్మణున కీవిధిఁ జిత్తము మాఱెఁ గారణం
బంతయు నాకుఁ జెప్పు మన నాసతి రాముఁడు చూచి నవ్వుచున్. 1139

— ఇంద్రమార్గానదీక్షేత్రకుచేష్టాకథనము —

సీ. మానిని విను మింద్రమార్గానదీక్షేత్ర, సీమలో నున్నకుచేష్టితంబు
వచ్చోట సోదరు లన్యోన్యమును జంపు, కొను చుందు రర్థంబుకొఱకు సతము
వినఁడు శిష్యునివాక్యమును గురుండు వినండు, శిష్యుండు గురువు వచించుమాట
తండ్రి చెప్పినమాట తనయుఁ డాలింపఁడు, తనయునివాక్యంబు తండ్రి వినఁడు

గీ. స్వార్థపరు లయి జను లెల్ల ననుపదంబుఁ, దిరుగు చుందురు శునకముల్ తిరిగినట్టు
లొకనియెడలను బ్రీతి లే దొక్కనికిని, నున్న నర్థానుబంధు లై యుండు నదియు. 1140

గీ. కాన నచ్చట నున్నంతకాల మెల్ల, మాఱిపోయెను సీతనిమనసు సైత
మదియె హేతువు లక్ష్మణుం డప్పు డట్లు, లాడఁగను గానిచోఁ దమ్ముఁ డట్టివాఁడె.

గీ. అని వచించుడు విని సుమిత్రాత్మజుండు, రామునిపదంబులను ముట్టి స్వామి యేమి
యాడితినొ నే నెఱుఁగ నీయంఘ్రులాన, తప్పు గల్గిన సైఁపుము తండ్రి వీవె. 1142

క. అని పలుకుటయును రాముఁడు, మనసునకును దెలియకుండ మాట లితనినో
టను వచ్చె ననుచు దీనం, గనఁబడియెడి నని తలంచి కనుఁగొని యతనిన్. 1143

గీ. తండ్రి నీయెడ నేమియుఁ దప్పు లేదు, దేశకృతదోష మది నాకుఁ దెలియనిదియె
చనదు చింతిల్లఁగా నని యనునయించి, స్నాన మొనరించి నర్మదలోనఁ జనియె. 1144

క. అనవుడు దేవవ్రతుఁ డి, ట్లనియెను మహనీయ వినఁగ నభిలాషము గ
ల్గెను జెప్పుము క్షేమంకరి, యనెడిమహాదేవిగాధ యంతయు నాకున్. 1145

వ. అని యడుగుటయుఁ బులస్త్యుం డి ట్లనియె. 1146

— క్షేమంకరీవృత్తాంతకథనము :—

సీ. బ్రహ్మసావిత్రీకశక్తి ప్రభవించి పుష్కరం, బున క్షేమంకరి యనెడి పేర
యజ్ఞభూధరమున నధివసించి తపంబు, గావించు చుండ నక్కాలమందుఁ
దన్మానసంబున దైవికంబుగఁ బుట్టెఁ, గ్రోధంబు మొదలఁ దత్క్రోధమునను
శతములు వేలు లక్షలు కోటు లుదయించి, రసమానలావణ్య లగుకొమరెలు

గీ. పదపడి పాడమె సకలసౌభాగ్యనిలయ, మైనపుర మొక్కఁ డావల ననుపమాన
మైనసౌధం బొకఁడు గల్గె నందులోన, రత్నసింహాసనం బొండు ప్రభవమయ్యె. 1147

గీ. అంత క్షేమంకరీదేవి యఖిలదిశల, నాత్మదేహప్రభాపుంజ మావరింపఁ
గొలుచు చుండంగ ననుచరీకోటు లెల్ల, హాయి గాఁ గూరుచుండె సింహాసనమున.

ఆ. అట్టిసమయమందు నరుదెంచి సురముని, భక్తితోడ నామెపాదములకు
మ్రొక్కుటయును నామె మునివల్లభుని గౌర, వించి యిట్టు లనియె వేడ్కతోడ.

క. నారద నీ విపు డిట కే, తేరంగను హేతు వేమొ తెలుపుము నాఁగన్
నారదుఁడు తల్లి నినుఁ గను, కోరికతో వచ్చి కంటిఁ గోరికె తీరన్. 1150

ఆ. ఈవు బ్రహ్మశక్తి వీవు జగన్మాత, వెల్లయెడల నుందు వీవు నీకుఁ
దెలియరాని దెయ్యదియు లేదు తెలుపంగ, నాజ్ఞ యైన వినుతు సమరబాధ. 1151

క. అనుటయు క్షేమంకరి యి, ట్లనియెను నారద వచింపు మమరుల కెవ్వాం
డొనరించె బాధ యింద్రుం, డొనరింపఁడె విబుధరక్ష యొకయం డగుటన్. 1152

సీ. అనవుడు వాని యి ట్లనియె మహాదేవి, వినుము సర్వంబును విన్నవింతు
మును మహిషుం డనుదనుజుఁ డొక్కఁడు ఘోర, మగుతపం బొనరించి యజునివలన
వరమును బడసి యవధ్యుండు గాఁగ న, ద్దాన గర్వము గల్గి మానసమున
నఖిలలోకములకు నాధిపత్యము నొంద, దైత్యసైన్యంబుతో దాడివెడలి

గీ. ద్వాదశాదిత్యుల జయించి వసుగణంబుఁ, దరిమి రుద్రుల గెల్చి బృందారకులను
బట్టి కొట్టి మహేంద్రునిఁ బాఱఁదోలి, యాక్రమించెను స్వర్గసింహాసనమును. 1153

క. అంతట దేవత లెల్లరుఁ, జింతాకులహృదయు లై త్యజించి దివంబున్
గాంతారంబులపా లయి, రంతమునకు నేమి చెప్ప నమరావస్థన్. 1154

గీ. ఈవు దప్ప మ ఱొక్కరుం డెవఁడు గూడ, నాదురాత్ముని బరిమార్చునంతవాఁడు
కానరాఁ డయ్యె మూఁడులోకంబులందు, ననుడు నాదేవి తద్వాక్య మాలకించి.

క. శమథన వానిం గూల్పఁగ, సమయము ప్రాప్తించినపుడు సమయింతు ననన్
బ్రముదితచేతస్కుం డయి, యమరముని తదాజ్ఞ వడసి యతిశీఘ్రముగన్. 1156

వ. సముద్రంబులోపల నప్రధృష్యంబు గా నిర్మింపంబడినయొక్కమహానగరంబునందు విరాజమానం బగునొకసువర్ణభవనంబున స్థాపితం బగునవరత్నఖచితసింహాసనంబున నుపవిష్టుం డై ప్రఘనవిఘనసశంకుకర్ణవిభావసువిద్యున్మాలిసుమాలిపర్జన్యాక్రూరు లను

మంత్రివరు లుభయపార్శ్వంబులం దుండ నంజననీలకుక్షిమేఘవర్ణవలాహకోదరాక్ష లలాటాక్షమహాక్షభీమవిక్రమస్వర్భానువస్త్వష్టాఘాదిదైత్యవీరులు సేవించు చుండ గంధర్వులు గానంబు సేయు చుండ నచ్చర లాడు చుండ విద్యాధరాంగనలు వీచో పుల వీచు చుండ విరూపాక్షసేనాపతిసంరక్షితశతకోట్యధికదైత్యసైన్యంబుచేఁ బరి వేష్టితుండై విరాజిల్లుచుండుమహిషాసురునికడ కేఁగి యతనివలనఁ బూజితుండై కుశలప్రశ్నంబు గావించునవసరంబున మహిషాసురుం డమ్మునిం గాంచి. 1157

క. మునినాథ తిరుగు చుండెద, వనిశంబును జగములందు నం దెం దేనిం
గనుఁగొనిననవవిశేషం, బును దెలుపుము నాఁగ నమరముని యి ట్లనియెన్. 1158

సీ. దానవేశ్వర నేను దర్శించితిని సర్వ, లోకంబులును దేనిలోనఁ గూడఁ
జూడనిపురమును జూచితి భూలోక, మందుఁ బుష్కరశైలమందు నిన్న
నాపురంబునఁ గంటి ననుపమానప్రభా, భాసమానం బైనభవన మొకటి
దానిలోపల నసమానలావణ్యాసీ, మ లగుకన్యారత్నములను గంటి

గీ. వారిలోపలఁ గన్నాకువలె వెలుంగు, చున్నయొకకన్యకామణిఁ గన్నులారఁ
గాంచెడియదృష్టము లభింపఁగలిగె నాకు, నామె నెట్లు సృజించెనో యబ్జభవుఁడు.

గీ. అమృతభానునిఁ ద్రోసిరా జను ముఖంబు, కనులు నీలోత్పలంబులఁ గాకుసేయు
బొమలు మదనునికార్ముకంబును హసించు, నాసయిదు నాసిక తిలప్రసూనమునకు.

సీ. చెవులు శ్రీకారంబుచెలువంబును హరించుఁ, బెదవి బింబంబును గుదిలపఱచు
వచనంబు లమృతప్రవాహంబు నదలించు, గళము శంఖమునకుఁ గళలుదిద్దు
నూఁగారు వంకలునొక్కు వ్యాళములకు, బాహువుల్ బిసములపస నడంచు
హస్తముల్ వెలివెట్టు నరుణాంబుజంబులఁ, బదములు శిక్షించుఁ బల్లవముల

గీ. నామనోజ్ఞాంగిరామణీయకము నెల్ల, వర్ణనముసేయఁగ సహస్రవదనుఁ డేని
నేరఁ డన్యులమాట గణింప నేల, నిక్కము వచించితిని రజనీచరేంద్ర. 1161

గీ. తిరిగితిని గాని యెన్నెన్నొ దేశములను, నెందఱనొ చూచితిని గాని సుందరులను
నధికముగఁ జెప్ప నేటికి నామెవంటి, సుందరాంగిని నెందును జూడ నైతి. 1162

గీ. ఆశుభాంగినిఁ జూచినయవసరమున, విజితసర్వామరుఁడ వైనవిభుఁడ వీవు
తలఁపులోనికి వచ్చితి దానఁజేసి, యరుగుదెంచితి నినుఁ జూడ నసురనాథ. 1163

క. అని చెప్పి తదనుమతిఁ గొని, చనియె ననంతరము రాత్రిచరనాథునకున్
మనమున నాకన్యామణి, నెనయ నభీప్సితము గలిగి యెంతయు వేడ్కన్. 1164

క. తనమంత్రులతోడను ని, ట్లనియెను నారదుఁడు చెప్పి నట్టివిశేషం
బును వింటిరి కద యాక, న్యను నే నెనయంగఁ దగునుపాయముఁ జెప్పుఁడీ. 1165

సీ. అని కోరుటయును ని ట్లనియెను బ్రఘసుండు, వినుము దైత్యేంద్ర నావిన్నపంబు
దేవకార్యంబు సాధింపంగ మది నెంచి, యరుదెంచి నీకడ కమరమౌని

పురివెట్టి పోయె నీబుద్ధి పాడై పోయి, దైత్యకులక్షతి దాపురింప
నంతె కాని తలంప నైన సాధ్యము గాని, యాకన్యకామణి వస్తుపరీక్షణములోన
గీ. నామె పరదేవత దహించు నగ్నికీల, తృణమునుం బోలినాఁడ నీ కాస వలదు. 1166
దానవకులంబు నిలుపంగఁ దలఁచి తేని, యానగమ్యను స్మరించుకొనినఁ జాలుఁ
గీ. భృత్యవర్గాల సామంతనృప [illegible]
గ్రామమున మాణంబుపైఁ గాంక్ష గలిగి, నట్టివాఁ డని వచియింతు రార్యులెల్ల. 1168
వ. అని చెప్పి యూరకుండుటయు విఘసుం డిట్లనియె.
సీ. దనుజేంద్ర వినుము నే మనవిచేయుదుఁ గన్య, యనునది యొకనిపా ల్మగఁగ రాదు
గ్రహియింపవచ్చు దక్షత గలపురుషుండు, పరదేవి నైన నిందిరను నైనఁ
గైకొనలేదె శాంకరిని హరుండు భా, ర్గవి నచ్యుతుండు భారతిని ధాత
కావున ముందుగాఁ గార్యసాధనదక్షుఁ, డైనదూతను బంపి యామెకడకు
గీ. మొదట సామంబునను దానమునను బిదప, నవల భేదంబునను జూచి యప్పటికిని
వశము గాకున్న దండంబువలనఁ దుదకుఁ, గైకొనుము నీవు తలఁచినఁ గాక యున్న.
క. అనుటయు మహిషాసురుఁ డౌ, నని మెచ్చుచు శిరము నూఁప నందఱును దదు 1170
క్తిని గొనియాడిరి యాశ్రిత, జనులకు రాజానుమతము శ్లాఘ్యము గాదే.
క. అవల మహామాయావిదుఁ, డగువిద్యుత్ప్రభునిఁ బంపె నసురాధిపుఁ డా 1171
భువనేశ్వరికడకు మనో, భవతాపనిపీడ్యమానభావుం డగుచున్.
క. ఆతనియాజ్ఞం గైకొని, చేతోమోదంబు గదుర శీఘ్రంబుగ నా 1172
దైతేయదూత చని య, మ్మాత యధిష్ఠించినట్టిక్ష్మాధరమునకున్.

—: మహిషాసురోత్పత్తి కథనము :—

సీ. కనుఁగొని కన్యకాజనకోటినడుమను, రాజిల్లు చుండునారాజముఖిని
నామెపాదములకు నభివాదన మొనర్చి, భయభక్తివినయముల్ ప్రకటములుగ
దేవి నీపదసన్నిధిని నొక్కకార్యంబు, విన్నవింపఁగ వచ్చి యున్నవాఁడ
వినుము నావిన్నపంబును సుపార్శ్వుం డను, శమధనుం డొకఁ డాదిసర్గమందు
గీ. విప్రశ్రుతిని గాంచి యుండె నావిమలమతికి, జననమయ్యె సింధుద్వీపుఁ డనుతపస్వి
యతఁడు రేవాతటారణ్యమందు నొక్క, సమయమున ఘోరతపమును సలుపు చుండ.
సీ. అపుడు మాహిష్మతి యనువిప్రచిత్తిర, క్షస్స్వామిపుత్రి యచ్చటికి వచ్చి
కనుఁగొని యత్తపోధనుని నక్కడనుండి, వెడలఁగొట్టఁగఁ దనయెడఁద నెంచి
మహిషి యై యటుచె నమ్మహి యెల్ల వడఁకంగ, నది తపోభంగంబు నాచరింప
గ్రహియించి దివ్యనేత్రమున దాని శపించె, మునివరేణ్యుఁడు మహిషి గాఁగ
గీ. దాన భీతిల్లి యది తత్పదమ్ములందుఁ, బడి ప్రసన్నుఁడ వగు మని నుడివి యేడ్చె
నంత నవమాసని యీరూపమంద కలుగు, నాత్మజుఁడు నీకు నదియె శాపాంత మనియె.

ఆ. అంతఁ గొంతకాల మరుగ విద్యుస్మతి, యనెడిదైత్యకన్య ధృతిమనోజ్ఞ
సేవ కొనరింపఁ దొడఁగె స్నా, నంబుఁ దజ్జలమున నగ్ని యగుచు.

క. ఆపడెవచ్చి
నోపక యాఁపఁగ విడిచె న్స్వర్గి ధృద్రిక్తమైనవీర్యంబును లో
కొకశిలాద్రోణికలోన్. 1176

సీ. అంత మాహిష్మతి యడవిలో మహిషియై, తిరుగుచుఁ దృష్ణ
గాంచి శిలాద్రోణికను దానిలో నున్న, వీర్యంబుఁ ద్రావి తద్వీర్యమునను
గర్భంబు దాల్చి తద్గర్భంబు భరియించి, యొక్కయేఁడావల నొక్కనాఁడు
ఘనతరబలపరాక్రమశాలి యగుసూనుఁ, గని శాపమోక్షంబుఁ గాంచి చనియె

గీ. నతఁడు మహిషాసురుం డనునాఖ్య నొంది, సలిపి ఘోరతపంబును స్రష్టవలనఁ
బురుషవధ్యుఁడు గా కుండ వరము వడసి, బ్రహ్మబీజంబు గావునఁ బ్రబలుఁ డయ్యె.

ఆ. ప్రబలి ప్రబలి యతఁడు త్రైలోక్యమును గూడ, నాక్రమించి నిజపరాక్రమమునఁ
బడసి యున్నవాఁడు పరమప్రశస్తిని, నిన్ను నేఁడు కోరుచున్నవాఁడు. 1178

గీ. దేవి త్రైలోక్యసుందరి నీవు త్రిభువ, నాధినాధుండు మహిషాసురాధిపుండు
వానిఁ గైకొని త్రైలోక్యవైభవంబు, ననుభవింపుము నీరూపు సార్థకముగ. 1179

గీ. నీయదృష్టవశంబున నిన్నుఁ గోరె, నతఁడె స్వయముగఁ గృతకృత్యవైతి దాన
నీవె కోరిన వానిని నీ కతండు, జన్మశతముల కైనను సంఘటిలునె. 1180

చ. కలిగినజవ్వనం బడవిఁ గాచినవెన్నెల చేయకుండ ని
ష్ఫల మొనరింపకుండఁగ నపాంగవిలోకనముల్ వితాకు గాఁ
జలుపక రూపసంపదను జాన సుఖింపుము దైత్యనేతతోఁ
గలిసి రవీందుకాంతమణికల్పితమోహనచంద్రశాలలోన్. 1181

క. అని పలుకుడు నాచంద్రా, నన పలుకక యొక్కనవ్వు నవ్వెను దానన్
గనఁబడియె నామెయుదరం, బున విశ్వము లెల్ల నతఁడు మూర్ఛ వహింపన్. 1182

క. అది కనుఁగొని విద్యుత్ప్రభుఁ, డుదితభయుం డగుచుఁ బలుక కుండఁగఁ జని యా
సుదతీమణి లభియింపమి, విదితం బొనరించె దనుజవృషభున కంతన్. 1183

—: మ హి షా సు ర వ ధ వృ త్తాం త క థ న ము :—

సీ. మహిషాసురుం డతిమానంబును వహించి, సేనాసమేతుఁడై శీఘ్రముగను
జనుదెంచి పుష్కరంబునకు నాదేవి యుం, డెడిశైలమును ముట్టడించె నంత
దేవి యాజ్ఞాపింప దివ్యాయుధములను, గొని యామె యనుచరీకోటు లెల్ల
క్షణములోపల దైత్యసైన్యంబు నెల్లను, సమయించి హాసంబు సలుపు చుండ

గీ. నదే కనుంగొని మహిషాసురాధిపుండు, గదయు ముసలంబు ధరియించి కరములందుఁ
గన్యకల నెల్లఁ గొట్టుచుఁ గడకుఁ జేరె, నామహాశక్తి యుండినధామమునకు. 1184

సీ. [illegible] దానవునిఁ జూచి, యధికకోపోద్దీపితాస్య యగుచుఁ
బరశువు డమరువుఁ బాశంబు దండంబు, ఖడ్గంబు ధ్వజముఁ జక్రంబు గదయు
ధనువుఁ గుంతమును శతఘ్నియు భిండిపా, లంబు భుశుండియు నంబుజమును
శక్తియు ఘంటయు సాయకంబును శూల, మును ముసలంబును ముద్గరమును
గీ. దాల్చి వింశతికరములఁ దత్క్షణంబ, సింహవాహనమును నధిష్ఠించి నిలిచె
భీకరాకారమున మూఁడు లోకములను, నాహుతిం గొన నున్న కాలాగ్ని వోలె. 1185
గీ. అప్పు డామెను గని మహిషాసురుండు, ప్రధనకౌతూహలంబునఁ బాజి పోక
నిలిచి పోరాడఁ దొడఁగెను నిర్భయముగ, వాని ధైర్యంబు వర్ణింప వశము గాదు.
క. ఒకతఱి నక్కడఁ గనఁబడు, నొకతఱిఁ గనఁబడక యటనె యుండు నభమునఁ
దొకతఱిఁ గనఁబడుఁ గనఁబడు, నొకతఱి నల్గడల నతఁడు యోధాగ్రణి యై. 1187
క. తనమాయాబలమున నా, దనుజాధీశ్వరుఁడు బహువిధంబుల యుద్ధం
బొనరించె నామెతోడను, బనుపడఁగను విస్మయంబు పదవేలేమల్. 1188
ఉ. అంతట నాజగజ్జనని యాతని నంఘ్రులచేతఁ బట్టి వి
భ్రాంతి ఘటిల్ల శూలమునఁ గ్రక్కునఁ గ్రుమ్మెను దానితోడ ది
గ్గంతులు బెగ్గడిల్లఁగను ధాత్రిపయిం బడి వాఁడు చచ్చె న
త్యంతముదంబునన్ త్రిదశు లచ్చటి కప్పుడు వచ్చి యుండఁగన్. 1189
వ. అమ్మహాదేవికి సాష్టాంగవందనంబులు గావించి కృతాంజలులై నిలువంబడి. 1190

—: క్షేమంకరీ స్తవ కథనము :—

సీ. విశ్వతోముఖి సర్వవిద్యేశ్వరి పయోజ, పత్రాయతేక్షణ భద్రమూర్తి
బుద్ధిసిద్ధిప్రదాయిని విశ్వరూపిణి, శుద్ధసత్త్వవ్రతశోభితాంగి
సత్త్వస్వరూపిణి సాత్త్వికాహ్లాదిని, మహిషమర్దిని జగన్మాత దేవి
బహురూపజాస్య విభావరి త్ర్యంబక, సర్వగ వైష్ణవి సత్త్వశక్తి
గీ. భీమదర్శన గంభీర భీతిశమని, భూతధారిణి పరమేశి వీతశోక
సర్వదేవరహస్యసంస్థానభూమి, నిత్య క్షేమంకరి నయస్థ నీకు శరణు. 1191
క. అని సంస్తవ మొనరించుట, యును క్షేమంకరి ప్రహర్ష ముదయింపఁగ లో
ననిమిషులార వరంబుం, గొనుఁ డిచ్చెద ననుడు సురలు కుతుకం బొదవన్. 1192
గీ. జనని మే మొనరించిన సంస్తవంబు, చదువుకొనువారలకు వ్యాఘ్రచోరరాజ
నిగళబంధభయంబులు మొగియకుండ, వరము దయచేయు మిదె మాకు వాంఛితంబు
క. అని వేఁడుటయును నాయమ, యనిమిషులకు వరము నిచ్చి యట్టులె నివసిం
చెను బుష్కరతీర్థమునన్, జనులకు నెల్లరకు ముక్తి సమకూర్పంగన్. 1194
క. ఈమెయె సాత్త్వికి రాజసి, యీమెయె తామసియుఁ గూడ నీమెయె యంత
ర్యామి యగుసాత్మ తెలిగిన, నీమెయె త్రివిధాకృతులను నెనయుచు నుండున్.

వ. తామసశక్తి చాముండాస్వరూపంబు. అయ్యది నవకోటిభేదంబులు గలిగ కృష్ణరూపంబు వడసి రౌద్రి యై సంహారకారకం బై యుండె. రాజసశక్తి వైష్ణవీస్వరూపంబు. అయ్యది యష్టాదశకోటిభేదంబులు గలిగి రక్తరూపంబు వడసి పాలనకారకం బై యుండె. సాత్త్వికశక్తి బ్రాహ్మీస్వరూపంబు. అయ్యది శ్వేతరూపంబు వడసి యసంఖ్యాకభేదంబులు గలిగి సృష్టికారకం బై యుండె. ఆత్రివిధశక్తులును నపరా పరాపరావరానామంబులు యథాక్రమంబుగా వహియించె. 1196

క. ఆశక్తుల కన్నిటికి మ, హేశుఁడె నానాకృతులు వహించి సతముఁ బ్రా
జ్ఞేశుఁ డయి యుండు దాననె, యాశక్తులఁ గొలువఁ దృప్తి యగు నీశునకున్. 1197

సీ. ఈపరదేవతావృత్తాంతమును విన్నఁ, బఠియించినను మోక్షపదము గలుగు
భ్రష్టరాజ్యం డైనపార్థివుం డోకహాయ, నము దాఁక నవమీదినంబులందు
నుపవసించి పఠించు చున్న దీనిని హాయ, నాంతంబునందు రాజ్యమును బడయు
నాయు రైశ్వర్యపుత్రారోగ్యభాగ్యంబు, లొదవు దీని జపించు చుండె నేని

గీ. మనసులోపల స్మరియించుకొనినయెడల, నీయుపాఖ్యానమును బాధ లెల్లఁ దొలఁగు
నీకథ గలట్టిపుస్తక మెచట నుండు, నచట సర్వార్థసంసిద్ధు లలరు చుండు. 1198

వ. అని చెప్పుటయును భీష్ముండు సంతసించి మహాత్మా విష్ణుశక్తి యగువైష్ణవిచేతను రుద్రశక్తి యగుచాముండచేతను నెవ్వరు నిహతులై రి చెప్పు మని యర్థింపం బులస్త్యుం డాతనిం గాంచి రాజేంద్రా స్వాయంభువమన్వంతరంబున వైష్ణవిచేతను వైవస్వత మన్వంతరంబునఁ జాముండచేతను జన్మాంతరంబు వహించినమహిషాసురుండె నిహతుం డయ్యె. 1199

క. అని చెప్పుటయును భీష్ముఁడు, విని సంతస మొదవ దేవ విన వేడుక య
య్యెను బ్రహ్మదత్తచరితం, బును జెప్పుము నాకు నాఁగ ముని యి ట్లనియెన్.

క. శంతనుసుత ము న్నొకనాఁ, డంతేవాసులను గూడి యరిగి యగస్త్యుం
డెంతయు ముదమున సీతా, కాంతునికడ కతనిఁ బొగడి కౌతుక మెనయన్.

క. తనయాశ్రమపదమునకున్, జనుదె మ్మని కోర రామచంద్రుఁడు మౌనీం
ద్రునివెంటఁ జనియెఁ దాపస, జనవాక్యోల్లంఘనంబు సలుపఁగ రామిన్. 1202

సీ. అంతట రామున కతిథిసత్కారంబు, సలిపి చక్కఁగఁ గుంభసంభవుండు
తనయొద్దఁ దాఁచి యుంచినదివ్యభూషణం, బొకటి కైకొని వచ్చి యొసఁగఁ బోవ
నది గ్రహింపక రాముఁ డాచార్య ధర్మ మె, క్షత్త్రియునకుఁ బ్రతిగ్రహము సేయ
ననవుడు మౌని యి ట్లనియె రాఘవ ప్రతి, గ్రహము దోషము గాదు ప్రభువులకును

గీ. ప్రజలు మును రాజు లేమిని బ్రహ్మకడకు, నరిగి మొఱవెట్ట లోకపాలాంశములను
రాజుసుష్టిజేసె స్రష్ట [illegible]రకుఁడు గాఁగఁ, బ్రజల కెల్లరకును బ్రతిగ్రహమువలన.

గీ. దానఁజేసియె కరము భూజాని ప్రజల, నలసను బ్రతిగ్రహించుట కలిగె నరుఁడు
దాశరథి మానిమాట నౌఁదలను దాల్చి, యావిభూషణముసు గొని యరిగెనపుఁడు.

వ. పద్మరాగగోమేదవైదూర్యపుష్యరాగహరిన్మణిమాణిక్యవిరాజితం బగునాదివ్యభూషణ
ముం గనుంగొని యాశ్చర్యమొంది.

క. మునినాథ యెచటఁ బ్రాప్తిం, చెనొ యీభూషణము నీకుఁ జెప్పుము నాకున్
మన సయ్యెడి విన నియ్యెడి, యనవాప్యం బైనవస్తు వయి యుండుటచేన్.

— శ్వేతోపాఖ్యాన కథనము :—

సీ. అని యడుగుటయు ని ట్లనియె నగస్త్యుండు, వినుము రాఘవ నీకు విన్నవింతుఁ
గడచిన త్రేతాయుగంబునఁ దప మేను, గావింపఁ జని యొక్క కాననమునకు
నచ్చటఁ గని యొక్క హ్రదమును స్నానంబు, గావింప నచటికిఁ జనినపిదపఁ
దత్తటంబందుఁ గ్రొత్తగ నుండుమానవ, శవ మొండు నేత్రగోచరము గాఁగ

గీ. జనులు లేనట్టియీఘోరవనమునందు, నీశవం బుండఁ గారణం బేమొ యనుచు
నాత్మలో నెంచుచుండంగ నంతలోన, నచ్చటికి వ్యోమయానంబు వచ్చె నొకటి.

గీ. దివ్యతేజంబుతోడను దేజరిలుచు, హంసయుక్తంబుగను నొప్పునావిమాన
మంతరంగంబునకు విస్మయంబుఁ గొలిపెఁ, గాంచఁగనె యట్టి చెప్పఁగను గానఁబడమి.

గీ. దానిలోనుండి దేవగంధర్వసిద్ధ, సాధ్యవిద్యాధరాప్సరస్సహితుఁడగుచు
దివ్యపూరుషుఁ డొక్కఁడు దిగి శవంబు, చెంత కేతెంచి దాని భక్షింపఁ దొడఁగె.

సీ. అది చూడఁగను నాకు నత్యంతవిస్మయం, బావహిల్లఁగ నంతరంగమందు
సత్వరంబుగ వానిసవిధంబునకు నేను, చని యిట్టు లడిగితి వినయమునను
నధిప ని న్నీక్షింప నమరాధిపతివోలెఁ, గనుపట్టుచుంటివి కన్నులకును
నిది చూడ నత్యంతహేయ మైనపదార్థ, మె ట్లయ్యె భుజియింప హితము నీకు

గీ. నెవ్వఁడవొ నీవు తిన హేతు వేమొ దీని, నెచట నుండెడివాఁడవొ యెఱుఁగఁ జెపుమ
యనుడు నాదివ్యపురుషుఁ డి ట్లనియె స్వామి, కర్మ మవిలంఘ్య మే మనఁ గలుగువాఁడ.

సీ. ము న్నిలావృతవర్షమున నుండె దర్భాంగ, దేశాధిపతి వాసుదేవనృపతి
యతని కిద్దఱము పుట్టితిమి పుత్త్రులము పి, త్రాజ్ఞావశప్రసక్తాశయులము
నాపేరు శ్వేతుండు నాయనుజన్ముఁడు, సురథుండు మాతండ్రి ధరణి నేలి
చాలకాలము యశశ్చంద్రికల్ వ్యాపింప, దిఙ్మండలంబున దివికిఁ జనియె

గీ. నంతటను పౌరులు వరింప నధిపతిగను, నేను వహియించి రాజ్యంబు నేలుకొనుచు
సకలదానంబు లొనరించి సలుప నైతి, నన్నదానంబు నత్యల్ప మని తలంచి. 1211

గీ. అన్నదానంబు చేయమి యట్టు లుండ, దానికథయును విన నైతి వీను లొగ్గి
నేను బట్టినపట్టునె నిలుపవలయు, ననెడిమూర్ఖత ధనగర్వమున జనింప. 1212

ఆ. అట్లు చాలకాల మరుగంగ వైరాగ్య, మొదవె నాకు మదిని నొక్కతఱిని
నప్పుడు రాజ్యభార మంతయు సురథున, కప్పగించి యుచటి కరుగుదెంచి. 1213

క. ఒనరించి యీసరస్తట, మున నేఁ బదివేలవర్షములు తీవ్రతపం
బును దుట్టతుదకు నిచటనె, తనువు విడిచి పోతి బ్రహ్మధామంబునకున్. 1214

క. అరిగినతోడనె నాకున్, బరిచర్య లొనర్ప వెంటఁబడి సుర లెల్లన్
గురిసిరి సుమవర్షంబును, బరమాహ్లాదమున భక్తి బయలుపడంగన్. 1215

క. పట్టిరి శ్వేతచ్ఛత్త్రముఁ, గట్టిరి కనకాంబరమును ఘనభూషణముల్
వెట్టిరి కలపము లెల్లన్, బట్టించిరి బ్రహ్మరథముఁ బట్టిరి నాకున్. 1216

సీ. అట్లు వా రుపచర్య లాచరించుచు నుండ, నధిక మైక్షుద్బాధ యలముకొనుట
నప్పు డాఁకలికి నే నాఁగఁ జాలక వారి, నర్థించితిని నన్న మన్న మనుచు
వినియు నామొఱ వారు విననియట్టుల పల్క, కుండ సేవలు చేయు చుండ నాకు
నవి యన్నియును విషప్రాయంబుగను గానఁ, బడుట నట్టులె బాధపడుచు నేను

గీ. కట్టకడ కెట్టులో విరించికడకుఁ జేరి, యేడిచితి నాయవస్థను నెఱుఁగఁ జేసి
యపుడు పద్మోద్భవుండు న న్నాదరించి, యేడ్వవల దని యూరార్చి యిట్టు లనియె.

సీ. వత్స యేదానంబు వసుధలోఁ గావింపఁ, బడునొ యాదానంబె పరమునందుఁ
దదనుగుణంబు గా దాతకు ఫల మిచ్చు, నంతకు మించి యీయంగ లేదు
సకలదానములును జలిపియు నీ వొక్క, యన్నదానము చేయ వైతి దాన
సకలభోగములును సంప్రాప్త మయ్యెను, నాహారము లభింప దయ్యె నీకు

గీ. నన్నిదానంబులును వ్యర్థ మయ్యె నొక్క, యన్నదానంబు చేయక యున్నకతనఁ
గావుననె యన్నదానంబు ఖ్యాతి నొందె, దానములలోన నుత్తమదాన మనఁగ.

గీ. అతిథికిని యాచకునకు క్షుధార్తునకును, నెవనికినిఁగూడఁ బెట్టమి నెల్ల మెక్క
బలిసి పడియున్ననీమేనుభక్షణంబు, సలుపు చుండుము క్షుచ్ఛాంతి గలుగు నీకు.

సీ. అని చెప్పుటయును నే నాత్మలోపల దుఃఖ, పడుచు నాగతి యిట్లు పట్టె ననుచు
నడిగితి మరల నయ్యజునిఁ బితామహా, దేహంబు సర్వంబు తినినపిదపఁ
గలిగెడిక్షుధ కేమి గతి చూపెదవు నాఁగఁ, గనికరం బొదవ ని ట్లనియె ధాత
భూధవ శతవర్షములదాఁకఁ దినినను, దఱుగక నీమేను తనివిగొలుపు

గీ. నావల నగస్త్యుఁ డనెడిమహర్షి నీవు, శవము తినుచుండుతఱిని నచ్చటికి వచ్చు
నతని కిది యిమ్ము దాన నీ కగు విముక్తి, యని విభూషణ మొకటి నా కపు డొసంగె.

క. దానిం గైకొని హృదయ, స్థానంబునఁ దాల్చి ప్రాణసమముగ నిటకున్
దైనందినకృత్యంబుగ, నే నరుదెంచుచును దినుచు నేఁగుచు నుంటిన్. 1221

గీ ఇప్పటికి నిండె నూతేఁడు లెప్పు డింక, నమ్మునీంద్రునిదర్శనం బగునొ యనుచు
నెదురు చూచుచు నున్నాఁడ నీశ్వరాజ్ఞ, యెట్టు లున్నదొ మీఁద నా కెఱుఁగరాదు.

క. అని దీనంబుగఁ బల్కుట, యును నే నుల్లమునఁ గరుణ యొదవఁగ వింగులన్
జనవర నేనె యగస్త్యుఁడ, నని యనఁగ నతండు పడి మదంఘ్రులమీఁదన్.

గీ. స్వామి నన్నుఁ గృతార్థుఁని జలుప నేఁగు, దెంచినమహాత్ముఁడవు నీవ దీన లేదు
సంశయం బించుకయుఁ బద్మజన్ముఁ డాడి, నట్టిమాటకు వైయర్థ్య మూఁదతెలుపె.

క. అని పలికి లేచి తనకడ, నునిచికొనినభూషణంబు నొసఁగఁగఁ గైకొం
టిని నే నతనికి నుపకృతి, నొనరింపఁగ నెంచి యదియె యొసఁగితి నీకున్. 1225

ఉ. అంత నతండు పూర్వమనుజాకృతిఁ దాలిచి యన్నదానమున్
వింతగఁ జేసి విష్ణుపదవీధికి నెక్కి స్వకీర్తికాంతతోఁ
బంతముఁ బూని యేఁగె ననుభాతి దివంబున కేఁగి యచ్చటన్
సంతస మేర్పడన్ నిలిచె నాపుడు రాముఁడు చెంది హర్షమున్. 1226

వ. ఆనాఁ డగస్త్యాశ్రమంబున వసించి తత్సాయంకాలంబున సంధ్య నుపాసించి తత్సమీపంబున నుండునొక్కహ్రదంబునకుం జనియె. 1227

—: బ్రహ్మదత్తోపాఖ్యానము :—

సీ. అప్పు డచ్చట నొక్కయవనీరుహంబుపైఁ, గలహించుకొను చుండఁ గేటసమునను
నొక్కగృధ్రంబును నొకయులూకంబును, నారావమును రాముఁ డాలకించి
పిలువంగ వాని నాపులుఁగులు చనుదెంచి, పడుటయు రామునిపదములందుఁ
గనుఁగొని వాని రాఘవుఁ డండజములార, కారణం బేమి మీకలహమునను

గీ. నని యడుగ ముందు గృధ్ర మి ట్లనియె రాజ, యెంతకాలంబునుండియో యీద్రుమంబు
నందు నిర్మించుకొని కులాయంబు నందు, నేను వసియించు చుండంగ నిర్భయమునఁ.

ఆ. ఈయులూక మిప్పు డేతెంచి ననుఁ ద్రోసి, గూటినుండి వెలికి గూటఁ జొచ్చి
కన్ను లుఱిమి యుఱిమి కలహించు చున్నది, శిక్ష దీని కేవొ చేయు మధిప.

సీ. అని పల్కుటయు నిట్టు లనియె నులూకంబు, స్వామి యీగృధ్ర మసత్యవాది
యపహరింపఁగ నాగృహంబును దలపెట్టి, కలహంబు నాతోడఁ జలుపు చుండె
న్యాయమూర్తివి నీవు న్యాయంబు గమనించి, యొనరింపఁ దగు దీని కుచితశిక్ష
యని పల్కుటయు రాముఁ డాలించి యంతయు, న్యాయంబు గ్రహియింప నాత్మ నెంచి

గీ. గృధ్రమును జూచి గృధ్రంబ యెపుడు నీవు, కట్టుకొంటివో నీగూడు కలవె తెలుప
ననుడు రాజేంద్ర నరసృష్టి యగుచు నుండఁ, గట్టుకొంటిని గూ డని గ్రద్ద పలికె.

సీ. అంతట గృధ్రంబు నడిగినట్టులె రాముఁ, డడుగ నులూకంబు నాపత్రి
భూమీంద్ర తరువులు భూమిపైఁ బుట్టిన, మీఁద నే గూడు నిర్మించుకొంటి
ననవుడు రాఘవుం డామాటలను బట్టి, సత్యంబు నెఱిఁగి విస్పష్టముగను
గనుఁగొని గ్రద్ద ని ట్లనియె గృధ్రమ వినుము, మున్ను త్రైలోక్యంబు మునుఁగ నీట

గీ. నొక్క-విష్ణువై సుప్తుఁడై యుదకమందుఁ, బండుకొని యుండ నప్పుడు పద్మ మొకటి
పుట్టెఁ దన్నాభి నందులోఁ బుట్టె బ్రహ్మ, మొదటను జరాయుజాండజంబుల సృజించె.

వ. అపుడు చతుర్ముఖుండు మధుకైటభులమేదస్సుచే మేదిని నుత్పాదించె. 1232

గీ. కాన నరసృష్టి చేసినకాలమందు, మేదినియె లేమి లే వయ్యెఁ బాదపములు
దాన నీచెప్పినది యథార్థంబు గాదు, పాత్ర మైతివి శిక్షకుఁ బాపి నీవు. 1233

సీ. అని దాని వధియింపఁగను ఖడ్గ మెత్తంగ, నపు డిట్లు వచియించె నభ్రవాణి
వలదు రాఘవ దీని వధియింప నీగ్రద్ధ, బ్రహ్మదత్తుం డనుపార్థివుండు
దైవికంబుగ నొక్క-తటిని గౌతముఁ డను, మునివర్యు నాశ్రమంబునకు నేతఁ
డరిగి యతిథి గాఁ గామాంధ్యంబునను బట్టు, కొనియె నమ్మునిభార్యకుచయుగంబు

గీ. నంతటను గౌతముఁడు క్రోధ మావహిల్ల, గ్రద్ద వగు మని శపియింపఁగను నితండు
తత్పదంబులపైఁ బడి తప్పు సైఁచి, దేవ శాపాంతమును బ్రసాదింపు మనియె.

వ. అట్టియెడ గౌతముండు కృపార్ద్రహృదయుం డై రామచంద్రకరస్పర్శంబున నీకు శాప
విముక్తి యగు నని యనుగ్రహించె. 1235

క. అని చెప్పుటయును దశరథ, తనయుఁడు ఖడ్గంబు డించి తన కేలను దా
నిని నిమురఁగ గృధ్రము నిజ, తనువును విడనాడి బ్రహ్మదత్తుం డయ్యెన్.

వ. అంతట రామచంద్రుం డగస్త్యాశ్రమంబున కరుదెంచి యారేయి నంద నివసించి మఱు
నాఁడు తదనుజ్ఞం బడసి స్వనగరంబునకుం జేరె. 1237

క. అని చెప్పఁగ భీష్ముం డి, ట్లనియెను మహనీయ దండకారణ్య మనం
గను నేదొ దానివిషయము, వినిపింపుము నాకు వినఁగ వేడుక యయ్యెన్. 1238

వ. అని యభ్యర్థించుటయుఁ బులస్త్యుం డాతని కి ట్లనియె. 1239

—: దండకారణ్య వృత్తాంత కథనము :—

సీ. రాజేంద్ర విను మట్లు రాముఁడు విని శ్వేత, వృత్తాంతమును మఱి యిట్టు లనియె
కుంభసంభవ శ్వేతకుంభినీనాథుండు, తపము గావించినవిపిన మేదొ
వినిపింపు మద్దానివృత్తాంతమును నాకు, ననుడు ని ట్లనియె నమ్మునివరుఁడు
రాఘవ మను వనురా జొక్క-ఁడు గలండు, క్షితిలోన బూర్వము కృతయుగమున

గీ. నాతఁ డిక్ష్వాకు వనెడినిజాత్మజునకు, రాజ్యము నొసంగి రాజధర్మములు తెలిపి
స్వర్గమున కేఁగె నంత నిక్ష్వాకు యిలను, నేలఁ దొడఁగెను దనపూర్వు లేలినట్లు. 1240

సీ. అటు లేలుచు ధరిత్రి నతఁడు పుత్త్రులు లేమిఁ, గావించి బహుపుణ్యకర్మములను
గాంచెను సుతులఁ బెక్క-ండ్ర వారలలోన, శ్రేష్ఠత్వమును జెంది చిన్న కొడుకు
ఖ్యాతి కెక్కె-ను దండుఁ డనుపేర నిక్ష్వాకు, వతనికి వింధ్యమధ్యంబునందు
మధుమత్త మనెడినామమున గల్గుపురమును గట్టించి యొసంగె నిక్ష్వాకుపతిగను

గీ. నంత దండమహీకాంతుఁ డాధరిత్రి, నేలుచును ధర్మమతిని బెక్కేండ్లు గడచె
దైవికంబుగ నొకనాఁడు తాను భార్గ, వాశ్రమంబున కరిగి యందు న్యాశ్రమమునను.

చ. కనుఁగొని నూత్నయౌవనవికాసముచే విలసిల్లుదాని వా
సన గొనఁబట్టిపుష్పమనుచాయను గ్రాలెడుదాని విశ్వమో
హనతనుకాంతితోడ నలరారెడిదానిని భార్గవాత్మజన్
మనసిజమార్గణప్రహతమానసుఁ డై దరి కేఁగి మెల్లగన్. 1242

గీ. చెలువ భార్గవుఁ డెందేఁగె శిష్యు లెల్ల, నెచట నుండినవారో నా కెఱుఁగఁ జెప్పుమ
యనుడు శుక్రుఁడు శిష్యసమన్వితముగఁ, జనియె సమిధల కని శుక్రతనయ చెప్పె.

క. అంతట నాతఁడు మన్మథ, సంతాపంబునకు నోర్వఁ జాలక చెలి భూ
కాంతుఁడను నేను నినుఁ గని, నంతనె నీపయి మదంతరంగము చిక్కెన్. 1244

క. సమయము ననుకూలముగను, సమకూర్చెను ధాత పంచశరవేదాధ్యా
సము గావింపఁగ మన కిదె, సుముహూర్తము జాగు చేయఁ జూడకు మింకన్. 1245

సీ. అనవుడు వాని కిట్లనియె భార్గవపుత్త్రి, క్షితిప శుక్రునిజ్యేష్ఠసుతను నేను
గన్యక నరజాఖ్యఁ గన్నదానను నీవు, ఛాత్త్రుండవు మదీయజనకునకును
ధర్మంబుచేత సోదరిని నీ కగుదు నే, ననరానిమాట న న్నాడఁ దగదు
దుర్మార్గు లెవ రేని తొడఁకినయెడ నన్ను, రక్షింపవలసినభ్రాత వీవు

గీ. మఱియు నాతండ్రి శుక్రుఁ డీమాట విన్న, మండిపడి నిన్నుఁ గాల్చి భస్మంబు చేయు
నన్నుఁ గొన నీకుఁ గోరికి యున్నయెడల, నడిగి మాతండ్రిని దదాజ్ఞ నైనఁ గొనుము.

క. అనవుడు దండప్రభు వి, ట్లనియె స్మరోన్మాదపీడితాత్మునకు రుచిం
చునె నీతివాక్యములు భా, మిని లెక్కింపకుము మీనమేషము లింకన్. 1247

క. అని పలికి బలాత్కారం, బునఁ బట్టి చెఱంగు లాగి పోనీక ముఖం
బున ముఖము భుజమునను భుజ, మును జేర్చి కవుంగిలించి ముద్దుగొని వెసన్. 1248

మ. వ్రతభంగం బొనరించి యేఁగె నరజారాజీవపత్త్రాక్షి హ
ద్గతరోషానల ముద్గమించె నన వక్త్రం బెఱ్ఱవాఱంగ దీ
ర్ఘతమశ్వాసపరంపరల్ వెగడ నాక్రాంతంబు గా నశ్రుసం
తతిచే లోచనయుగ్మ మెంతయును జింతాపూరితస్వాంత యై. 1249

క. జనకుఁడు చనుదెంచెడిత్రో, వను వీక్షించుచును దీనవదనముతోడన్
గనుపట్టుచుండ న త్తఱిఁ, జనుదెంచెను భార్గవుండు ఛాత్త్రయుతుం డై. 1250

గీ. అట్లు చనుదెంచి భార్గవుఁ డమ్మనస్వి, యగుచు ఘనయుక్త మగుజ్యోత్స్న వసిఁ గాంతి
శూన్య యై యున్నయరజను జూచి వత్స, యేల నీమోము చిన్న వోయినదొ చెపుమ.

క. అని యడుగుటయును సేమియు, ననుటకు నోరాడకునికి నావు రనుచు నే
డ్చె నరజ యంతట శుక్రుఁడు, కని ధ్యానమువలన దుఃఖకారణ మెల్లన్. 1252

సీ. ఆగ్రహం బాత్మలో నావిర్భవింపంగఁ, గంపింపఁగను మేను గటము లదర
నోరి మదాంధ దండోర్వీధవాధమ, యంతకాలము ప్రాప్తమయ్యె నీకుఁ
బ్రజ్వలించెడిపావకజ్వాల నంటితి, భస్మంబు గా కుండఁ బ్రతుకఁగలవె
దినసప్తకంబు రాత్రిందివంబును బాంసు, వర్షంబు గురిసి నీవసుధ యెల్లఁ
గీ. బాడువడుఁగాక నీవు సబాంధవముగ, సదళభటవాహముగ నశించెదవుగాక
యని శపించి నిజాశ్రమజనుల నెల్ల, నాక్షణమునంద తోలఁగించి యచటనుండి. 1253
క. కనుఁగొని యరజను బాపిని, యనుభావ్యము గాకపోవ దఘఫల మద్దా
నను నుండుము నీ విచటనె, యని యాన యొనర్చి విడిచి యామెను జనియెన్.
వ. అంతట శతయోజనపరిమితం బగుదండభూపతిపాల్యమానభూప్రదేశంబు శుక్రశాపంబు నంజేసి పాంసువర్షంబుచే విధ్వస్తం బై సకలజనసమేతంబు గా దండభూపాలుండు వినాశంబు నొందె. అది మొదలుకొని యాప్రదేశంబు చెట్లును గుట్టలును మొలిచి దండకారణ్యం బనుపేరం బరగె. 1255
క. అని చెప్పుటయును రాముఁడు, మనమున సంతాప మొంది మౌనీంద్రునియాజ్ఞను గొని వచ్చి యయోధ్యకు, జనులను బాలింపఁ దొడఁగె సహజప్రీతిన్. 1256
క. అనవుడు దేవవ్రతుఁ డి, ట్లనియెను మహనీయ దశరథాత్మజుఁ డిల వామనుని బ్రతిష్ఠించినగా, థను వినిపింపుము మనోరథంబయ్యె వినన్. 1257

—: వామనప్రతిష్ఠావృత్తాంతకథనము :—

వ. అని యడుగుటయుఁ బులస్త్యుం డాతని కి ట్లనియె. 1258
ఆ. ఏలుకొనుచు రాముఁ డిల నెల్ల నొకనాఁడు, పిలిచి భరతలక్ష్మణులను ననుజు
లార రాజసూయ మాచరింపఁగఁ గోర్కె, గలదు మీతలంపు తెలుపుఁ డనియె.
సీ. అనుటయు వార లి ట్లనిరి రఘూద్వహ, ధర యెల్ల నేలితి ధర్మమునను
దశదిక్కులందు సంస్థాపించితివి లోక, మంతయుఁ గొనియాడునట్టికీర్తి
కావించితివి బహుక్రతువులు నినుఁ బ్రజల్, సేవించు చుండిరి దైవముగను
నేవిషయంబునం దేనియు లేదు నీ, కణుమాత్రమును లోప మనెడిమాట
గీ. రాజసూయంబు చేసినప్రభువు లెల్లఁ, గలుగఁ జేసినవారై రి విలయములను
దైత్యులును దేవతలును యుద్ధంబు చేసి, క్షయము నొందిరి సోమునిక్రతువునందు.
గీ. వరుణుని మఖంబునను జలచరము లెల్ల, మత్స్యకచ్ఛపరణముచే మడిసిపోయె
సమసి రాడీబకప్రధనము ఘటిల్లి, సర్వజనులు హరిశ్చంద్రసవనమందు. 1261
ఉ. కావున రాజసూయము సుఖప్రద మైనది కాదు నాఁగ నీ
తావరుఁ డొప్పి వారలహితంబును వామనసుప్రతిష్ఠచే
భూవలయంబు సర్వమును బూతము చేసెద నాఁగ వారు త
దాభవము సన్నుతించిరి పదంపడి రాఘవుఁ డుత్సుకాత్ముఁడై. 1262

క. సౌమిత్రి నయోధ్యాపురి, సోమునిగ నియమించి భరతయుతముగ లంకా
సీమకుఁ జన నుద్యతుఁడై, కామగమన మైనపుష్పకమును దలంచెన్. 1263

సీ. అంతటఁ బుష్పకం బరుదేర దానిపై, ననుజయుక్తంబుగా నధివసించి
మును చన్నమార్గంబుననె యేఁగుచును నక్కి, ష్కింధ డాయఁ జేరఁబోవునపుడు
తనకుఁ గష్టములు గల్గినతావులును సని, క్రమముగఁ దెలుపుచు భరతునకును
జేరి కిష్కింధకుఁ జేరఁదీకొని తన, యొద్ద సుగ్రీవుని నునిచి యంత

గీ. లంకలోఁ జొచ్చి దానవులున లెల్ల
నీయ నీరాజనంబు లూరేఁగి సచివ
యుతముగ విభీషణుఁడు వచ్చి నతు లొనర్చి
ప్రమదమున నిచ్చినయుపాయనములు వడసి. 1264

వ. విభీషణప్రార్థనంబునంజేసి లంకాపురంబున మూఁడుదినంబులు వసించి. 1265

గీ. ఇచట నున్ననిశాచరు లెవరుఁగూడఁ, జలుపరాదెన్నఁడును దుస్సాహసములను
నమరులకు మానవులకును నని యొనర్చి, శాసనము దైత్యు లెల్ల శీర్షములఁ దాల్ప.

వ. చతుర్థదివసంబున వాయుప్రబోధంబుచే విభీషణుండు సమర్పించినవాహనమూర్తిం గైకొని భరతసుగ్రీవులతోడ విమానంబు నధిష్ఠించి విభీషణుని నాఁగు మనుటయు విభీషణుండు చేతులు జోడించుకొని నిలువంబడి. 1267

గీ. అనఘ నీయాజ్ఞలో నిల్తు మందఱమును, గాని మనుజలు సేతుమార్గంబునుండి
యిచ్చటికి వచ్చి దైత్యుల కెల్ల బాధ, కలుగఁ జేయక యుండఁగఁ జలుపవలయు.

క. అని ప్రార్థింపఁగ నట్టులె, యొనరించెద ననుచు రాముఁ డుచ్ఛేదించెన్
ధనువుం గొని సేతువు ము, త్తునుకలు గ సుపర్వకోటి స్తుతు లొనరింపన్. 1269

గీ. అట్లు ఖండించి సేతువు నాప్రభుండు, గర్జనంబు ప్రవేగంబుఁ గెలువకుండ
దక్షిణోదధి శాసించి తత్తటమున, నిలిపి రామేశ్వరుం డనునీలగళుని. 1270

సీ. విశ్వేశ్వర నమోస్తు విశ్వాత్మక నమోస్తు, భక్తలోకాభయప్రద నమోస్తు
దేవదేవ నమోస్తు త్రిపురాంతక నమోస్తు, గిరిజామనఃప్రీతికర నమోస్తు
నీలకంఠ నమోస్తు కాలాంతక నమోస్తు, శంబరరిపువినాశక నమోస్తు
మృత్యుంజయ నమోస్తు వృషభధ్వజ నమోస్తు, శతమన్యుముఖసురస్తుత నమోస్తు

గీ. శంకర నమోస్తు వహ్నిలోచన నమోస్తు, హర నమోస్తు సుధాంశుశేఖర నమోస్తు
ప్రమథగణవల్లభ నమోస్తు భవ నమోస్తు, శాశ్వత నమోస్తు సర్వరక్షక నమోస్తు.

ఆ. అని నుతించుటయును నచటఁ బ్రత్యక్షమై, శివుఁడు రామ నే వసింతు నిచట
సేతు వుండుదాఁక క్షితి యుండుదాఁకను, విశ్వ ముండుదాఁక విడువ కుండ. 1272

గీ. నీవు నారాయణుండవు నిక్కముగను, నవతరించి సుపర్వకార్యంబుకొఱకు
దాని నెఱవేర్చితివి కృతార్థత ఘటిల్లెఁ, గాని యింక నొక్కవాక్యంబు గలదు చెప్ప.

సీ. ఈసాగరంబును నీసేతువును నిండు, క్షేమంబు గలుగంగ క్షితికి నెల్ల
నీచేత స్వయముగా నెలకొల్పఁబడినట్టి, నన్నును నెవ రేనిఁ గన్నయెడల
వారు చేసినమహాఘోరపాపము లేని, దగ్ధంబులై పోవుఁ దక్షణంబ
యిది భూమిలోఁ గలయెల్లతీర్థములలో, నుత్తమతీర్థమై యొప్పుచుండు
గీ. నీవు శీఘ్రంబ జాహ్నవి కేఁగి దాని, దక్షిణతటంబునను భవత్ప్రాప్తమైన
వామనుని నెలకొల్పి నీధామమునకుఁ, జేరు మది లోకముల కెల్ల శ్రేయ మొసఁగు.
వ. అని చెప్పి రామేశ్వరలింగంబునందు లీనుం డగుటయు రామచంద్రుండు విమానంబు
నెక్కి యంబరమధ్యంబునం దరుగుచుండ మార్గమధ్యంబున విమానంబు ప్రతిబద్ధం బయ్యె.
గీ. అప్పుడు విమానమాఁగంగ నట్లు హేతు, వేమియొ యటంచు రాముఁడు హెచ్చరింప
నవనికిం డిగ్గి సుగ్రీవుఁ డచట నున్న, పుష్కరక్షేత్రమును స్వయంభువును జూచి.
క. చని పైకి మరల రామునిఁ, గని తద్విషయంబుఁ దెలుపఁగనె తీర్థోల్లం
ఘనదోషం బిది యనుకొని, మనమున నట రాఘవుఁడు విమానము దింపెన్. 1277
గీ. అట్లు దింపి విమానంబు నర్కవంశ, వర్ధనుఁడు పుష్కరక్షేత్రవాసియైన
బ్రహ్మకు నమస్కరించి యర్చనము సలిపి, బహువిధస్తోత్రము లొనర్చె భక్తితోడ.
గీ. అంతటఁ జతుర్ముఖుండు ప్రత్యక్షముగను, నిలిచి రామునియెదుట క్షోణీకళత్ర
శివుఁడు చెప్పినవిధమునఁ జేయు మరిగి, నీవు నారాయణుఁడవు సందియము లేదు.
సీ. అనవుడు బ్రహ్మకు నభివాదనము చేసి, జానకీపతి తదాజ్ఞను గ్రహించి
యధివసించి విమానమం దేఁగి కాన్యకు, బ్జమునకు నట గాంగసలిలమందు
స్నానంబు చేసి తజ్జాహ్నవీదక్షిణ, తటమందు శాస్త్రవిధానమునను
స్థాపించి వామనస్వామివిగ్రహమును, దరియింప జనులు తద్దర్శనమునఁ
గీ. దక్షణంబ యయోధ్యకుఁ దరలి వచ్చి, పనిచి సుగ్రీవునిఁ దదీయభవనమునకుఁ
బనిచి పుష్పకమును ధనపతికి నరిగె, విష్ణుధామంబునకుఁ దాను విష్ణు వగుట 1280
క. అనవుడు దేవవ్రతుఁ డి, ట్లనియెను గురువర సురాసురాయోధనగా
థను జెప్పు మింక నయ్యది, వినఁగను నభిలాష ముద్భవించెను నాకున్. 1281

—: దేవాసురసంగ్రామవృత్తాంతకథనము .—

సీ. అని చెప్పుటయును ని ట్లనియెఁ బులస్త్యుండు, వినుము భీష్మవచింతు విశదముగను
బూర్వము కృతయుగంబున సునాశీరుండు, వృత్రవధంబు గావించినంతఁ
దారకామయ మనుఘోరయుద్ధం బయ్యె, దేవతలకును దైతేయులకును
నమ్మహాయుద్ధ మత్యంతదారుణరూప, మయి త్రిలోకములకు భయము గొలిపె
గీ. నపుడు నీలపయోదము లావరించి, యాకసంబును దిమిరమయం బొనర్చెఁ
ఝంఝానిలవిద్యుల్లతాప్రదీప్తులు మెరయుచుండ, నెడమ జే కొండక పిడుగులు పడఁ దొడంగె.

గీ. పిదపఁ దొడఁగెఁ బరస్పరవేగసంప్ర, హారము లై సప్తవాయువు లఖిలదిశలు
శూన్యతను జెందె నంబుధుల్ క్షోభ మొందె, రోదసులు నిండె ఘోరనినాదములను.

క. అత్తఱిని మహామాయా, విత్తము లగురాత్రిచరులు వివిధాస్త్రములన్
నెత్తురు మాంసము నస్థుల, నొత్తుగఁ గురియించి సురల నుజ్జ్వలాఁపన్. 1284

సీ. అమరులు తద్బాధ కాఁగఁ జాలక యేఁగి, దామోదరునిసన్నిధానమునకుఁ
దత్పదాంభోరుహద్వంద్వంబునకు మ్రొక్కి, వినయంబుగను సంస్తవ మొనర్చి
తమకుఁ గల్గినదీనదశ నెల్ల నెఱిఁగించి, సాహాయ్య మర్థింపఁ జక్రపాణి
కరుణాతరంగితాంతరుఁ డయి సురలార, యభయం బొసంగితి నడలవలదు

గీ. పూర్వ మిచ్చినవరమునఁ బుట్టి యదితి, గర్భమున నేను సర్వారాతిసులఁ గూల్తు
నరిగి మీ రెల్ల నుత్సాహ మతిశయిల్ల, నసురవర్గంబుతోఁ జేయుఁ డాహవంబు. 1285

క. అని చెప్పి యదృశ్యత్వం, బును జెందఁగ నప్పు డమృతమును బ్రాశనకీ
తిని నానందముఁ జెందుచుఁ, జనుదెంచిరి మరల సురలు సమరక్షితికిన్. 1286

ఆ. అపుడు తిమిర మెల్ల నడఁగెఁ బ్రసన్నము, లయ్యె దెసలు వీచె సల్ల సల్ల
మందమారుతములు మఖహావిర్ధూమగఁ, ధంబు సేసె ఘ్రాణతర్పణంబు. 1287

గీ. అంబుధులు శాంతఘోషంబు లయ్యె నదులు,
నిర్మలము లయ్యె నామ్నాయనిచయనాద
మెల్లెడల నిండి శ్రవణసంతృప్తి చేసెఁ
గురిసె నుప్పరముననుండి కుసుమవృష్టి. 1288

సీ. అంతట వజ్రంబు నమరాధిపతి కేలఁ, దాలిచి యైరావతంబు నెక్కి
దేవసేనకుఁ బూర్వదిగ్భాగమున నిల్చె, శమనుండు కాలదండమును దాల్చి
సైరిభవాహనాధ్యారూఢుఁ డై ధైర్య, మునను దక్షిణపక్షమునను నిల్చె
వరుణుండు పాశంబు ధరియించి ధవళవా, హారోహణుం డయి పార్శ్వమునను

గీ. నిలిచెఁ బశ్చిమదిక్కున నిధివిభుండు, గదను దాలిచి కేల భీకరము గాఁగ
నెక్కి నరవాహనంబును జొక్కముగను, నిలిచె నుత్తరపక్షదిక్తలమునందు. 1289

గీ. సప్తసప్తియుతం బేకచక్రభాస, మానమును నై నరథమును భానుఁ డెక్కి
తేజరిలుచు సహస్రాంశుదీప్తితోడ, నమరసేనాసమూహమధ్యమున నిలిచె. 1290

గీ. శ్వేతహయ మైనరథ మెక్కి శీతరశ్మి, ప్రజ్వరిలుచు హిమప్రహరణములతోడ
సమ్మదము గొల్ప నిజతనుచ్ఛాయ సురల, కందఱకుఁగూడఁ దన్మధ్యమందు నిలిచె.

సీ. అఖిలభూతములకు నాయు వై పొలుచుచుఁ, బంచప్రకారరూపములు వడసి
సర్వజగంబుల సంచరించుచును స, ప్తస్కంధగత మయి బహువిధముల
సప్తస్వరములకు జనకస్థలం బయి, వీతిహోత్రోత్పత్తిహేతు వగుచు
నాకాశజన్య మై యాశుగం బయి మహా, భూత మై యతిబలోపేత మగుచుఁ

గీ. దనరు చుండెడివాయు వుద్భటము గాఁగ, హరిణవాహన మెక్కి శస్త్రాస్త్రపాణి
యగుచు జ్వలనునితోఁ గూడి యరిబలంబు, తల్లడిల దేవసైన్యమధ్యమున నిలిచె.

క. తరుశృంగప్రహరణసం, భరితము లై పర్వతములు బహువిధకాకో
దరములు వ్యాత్తాస్యము లై, శరభూతము లగుచు నాకసంబున నిలిచెన్. 1293

సీ. కాంచనమయము చక్రచతుష్టయయుతంబు, కింకిణీజాలకాలంకృతంబు
నాగచర్మవిభూషణము ధ్వజోపేతంబు, కుముదాప్తమండలకూబరంబు
మాణిక్యఖచితంబు మధ్యాహ్నమార్తాండ, దీప్యమానం బైనదివ్యరథము
మయుఁ డధిష్ఠించి ద్యుమణి మేరువునుబోలెఁ, బరిఘగదాజ్వాలత్పాణి యగుచుఁ

గీ. గనులనుండి యమర్షాగ్నికణము లురల, నాస్య ముదయార్కబింబతౌల్యము వహింపఁ
బ్రళయకాలాంతకుఁడువోలెఁ బ్రజ్వరిలుచు, నసురసేనకుఁ బ్రాగ్దిశయందు నిలిచె.

సీ. ఘనరోషభీకరాకారుఁ డై తారుఁడు, గ్రాలుచు నీలపర్వతమువోలెఁ
బ్రాసపరశ్వధపట్టిసతోమరా, ద్యాయుధంబులఁ బట్టి హస్తములను
లోహరథంబు నారోహించి ప్రళయాగ్ని, దీప్తితో దక్షిణదిశను నిల్చె
ఖరసహస్రంబుచేఁ గ్రాలెడిరథ మెక్కి, గదను ద్రిప్పుచుఁ గేలఁ గదల ధరణి

గీ. ప్రజ్వలచ్ఛృంగ మైనపర్వతమువోలె, దెసలు వెలుఁగంగఁ దనమేనితేజుతోడఁ
దేజరిల్లుచుఁ బశ్చిమదిశను నిల్చె, రుద్రుఁ డనఁ గానఁబడుచు విరోచనుండు. 1295

గీ. హయసహస్రసముజ్జ్వల మైనరథము, నెక్కి యిరుగేల శస్త్రము లెల్లఁ దాల్చి
తేజరిలుచు హయగ్రీవదితిజనేత, నిలిచె నుత్తరదిశ నీలజలద మనఁగ. 1296

సీ. అష్టాదశాశ్వరథారూఢుఁ డై త్వష్ట, గజవాహనస్థుఁ డై కంపనుండు
వి ల్లెక్కువెట్టుచు శ్వేతుం డరిష్టుండు, పర్వతశృంగాస్త్రపాణి యగుచుఁ
బట పటఁ గొఱుకుచుఁ బండ్లు వరాహుండు, క్రోధాశ్రుజలము గార్చుచు ఖరుండు
చాటుచు నిజబాహుశౌర్యంబు లంబుఁడు, నగుచుఁ గిశోరుఁడానందమునను

గీ. ద్రిప్పుచును ముద్గరంబును దీర్ఘదంష్ట్రుఁ, డఱచుచును బిగ్గరగను రోమాయుధుండు
నిలిచి రాయోధనోత్సాహకలితు లగుచు, దైత్యసేనాసమూహమధ్యంబునందు 1297

ఉ. కొందఱు వ్యాఘ్రవాహనులు గొందఱు ఖడ్గతిరక్షువాహనుల్
గొందఱు ఋక్షవాహనులు గొందఱు రాసభపోత్రివాహనుల్
గొందఱు సింహవాహనులు గొందఱు మేషమహాంగవాహనుల్
గొందఱు మేఘవాహనులు గొల్లగ నిల్చిరి దైత్యసేనలోన్.

గీ. నృత్యములు సేయఁ దొడఁగిరి యేకపాదు, లర్ధపాదులు రణకాంక్ష యతిశయిల్ల
వికృతనాదంబు చేసిరి విష్ణుపదము, నంట వికృతాంగు లసురసైన్యంబులోన. 1299

ఆ. అట్టు లుభయసేనలందు సంగ్రామసం, రంభ మధిక మై క్రమక్రమముగ
వీరనాదములును భేరీస్వనంబులు, మిళిత మగుచు మీఱి మిన్నుముట్టె. 1300

గీ. అంతటను భద్ర మగుచుఁ గాక యనిమిషులకుఁ, గవి సురాచార్యుఁడును భద్ర మగుచు గాక
దానవానీకమున కని దైత్యగురుఁడు, దీవన లొసఁగి రుత్సాహదీప్తిమెయి. 1301

శా. అంతన్ నిర్జరులున్ బలాఢ్యులును సర్వోన్నిద్రప్రహారోద్ధృత
స్వాంతంబుల్ గలవార లై సురులు దేవల్ జీకొనన్ ప్రస్ఫుర
జ్జెం తేనిన్ గొలిపెన్ భయంబును జగం బెల్లన్ గనుంగొన్ దిశా
ద్గంతుల్ తల్లడిలెన్ ధరిత్రి యదరెన్ గంపించె భూమీధ్రముల్. 1302

క. పరిఘములను గదలను ము, ద్గరముల ముసలములఁ బట్టిసములఁ బిరువ్రులన్
శరములను ఖడ్గములఁ గొని, సురలును నసురులును జేయఁ జొచ్చిరి రణమున్. 1303

క. బాహాబాహి కచాకచి, యాహవములు చేసి రమరు లసురులు వీర
వ్యాహారంబులు పలుకుచు, నాహోపురుషికలు ప్రకటమగుచుండ మునన్. 1304

క. ప్రజవితతురగము చోదిత, గజమును విస్ఫూర్జమాణకార్ముకము శర
వ్రజపూరితనభమును నయి, యజరాసురరణము విస్మయంబున్ గొలిపెన్. 1305

గీ. అపుడు దైత్యులు చెలరేగి యనిమిషులను, నాత్మమాయాబలంబున నడఁచివైచఁ
బ్రాణములు లేనియట్టులు పడిరి సురలు, సమరభూమిని గదలంగ శక్తి లేక. 1306

సీ. అంతట శక్రుఁ డయ్యసురమాయను ద్రుంచి, తపతామసాస్త్రబృందంబుచేత
వజ్రంబుచే దానవబలంబు నెల్లను, నూఁచముట్టుగఁ గొట్ట నుడిగి శక్తి
పడిరి దైత్యులు ఛిన్నపక్షంబు లగు శైల, ములపోలె నమ్మెయి యుద్ధభూమియందు
నిర్జరు లెల్లరు గర్జింపఁ దొడఁగిరి, యసురమాయావిముక్తాత్ము లగుచు
గీ. నంతట మయుండు శక్రమాయాస్త్రబలము, నౌర్వమాయాబలంబుచే హత మొనర్చి
దైత్యులను గాచి తొడఁగె దగ్ధం బొనర్ప, నమరులను దాన నరిమిషు లాఁగలేక.

క. దహియింపఁబడుచు నుంటిమి, సహియింపఁగ లేము దేవ సంరక్షింపన్
వహియింపుము భారము నని, తహతహఁ జెందంగ దేవతావిభుఁ డంతన్. 1308

క. ఆయనలము నార్పంగ ను, పాయము దోఁపమిని జింత నందుచు నుండన్
డాయంగ వచ్చి వరుణుఁడు, దోయిలి యిడి జంభభేదితో ని ట్లనియెన్. 1309

—: ఔర్వాగ్ని వృత్తాంత కథనము :—

సీ. స్వామి యూర్వుం డనునామంబు గలయొక్క, బ్రహ్మర్షి కడకుఁ బూర్వంబునందుఁ
గూడి దేవర్షులతోడఁ దాపసు లెల్లఁ, జని ప్రమొక్కి యతనికి సవినయముగ
దేవ గోత్రాభివృద్ధిని ద్వాదృశులు మాని, బ్రహ్మచర్యైకతత్పరత నుండ
నామశేషము లయి నశియించు ఋషికుల, మూలంబు లెల్ల నిర్మూలముగను
గీ. నని వచింపంగ నాయూర్వుఁ డాగ్రహించి, మాను లయ్యును ధీర లీమాడ్కి నార్ష
ధర్మము నెఱుంగ కుండంగఁ దగునె పలుక, బ్రహ్మచర్యవిహీనుండు బ్రాహ్మణుండె.

గీ. బ్రహ్మచర్యంబుకంటె ధర్మంబు లేదు, బ్రహ్మచర్యంబుకంటెఁ దపంబు లేదు
బ్రహ్మచర్యంబునం దుండు బ్రాహ్మణుండు, శాశ్వతంబుగ నుండును స్వర్గమందు. 1311

గీ. త్యక్తసంకల్ప మైనవ్రతంబు యోగ, ధారణాశూన్య మగు కేశధారణంబు
బ్రహ్మచర్యము లేనికర్మంబు మూఁడు, దంభసంజ్ఞితములు మీకు దాఁప నేల. 1312

గీ. బ్రహ్మచర్యంబుచేతనె పరమగతికి, నరుగు చుందురు వాయుభక్షాంబుభక్షు
లశ్మకుట్టదంతోలూఖలాదు లెల్ల, బ్రహ్మచర్యప్రభావంబు పలుకఁ దరమె. 1313

క. సతి యెచ్చట సంయోగ, స్థితి యెచ్చటఁ గాదు మెచట సృష్టి యఖిలమున్
గృత మయ్యె మానసముననె, శతధృతిచేఁ దబిసు లట్లె సలుపఁగ నొప్పున్. 1314

క. లేకుండ దారయోగము, లేకుండఁగ బీజ మాత్మలిప్సనె తనయున్
భీకరు సృజియించెద నా, లోకింపుఁడు మద్వ్రతంబులోఁ గలమహిమన్. 1315

సీ. అని పల్కి యుర్వమహర్షి ప్రాజాపత్య, విధిచేత సృష్టి గావింప నెంచి
యాత్మోరువును వహ్నియం దుంచి యొకదర్భ, చేత మథించె విచిత్రముగను
నప్పు డయ్యూరుమధ్యమునుండి మండుచు, నావిర్భవించి యౌర్వానలంబు
తండ్రి యాఁకలికి నేఁ దాళఁజాల జగంబు, నెల్ల భక్షింపంగ నీయు మాజ్ఞ

గీ. యని విజృంభించి జ్వాలల నఖిలజగము, లాక్రమింపంగఁ గడఁగు చున్నంతలోన
భువననాశనభీతి నంభోజభవుఁడు, సత్వరంబుగ వచ్చి తత్సవిధమునకు. 1316

సీ. ఔర్వాగ్ని కబ్ధిమధ్యంబున బడబాము, ఖంబున వాసంబు గలుగునట్లు
వారిధిసలిలహవ్యము భోజ్య మగునట్లు, క్షుచ్ఛాంతి దానఁ జేకూరునట్లు
నానతిచ్చి యదృశ్యుఁ డయ్యె నంతట నౌర్వ, పావకం బబ్ధిలోపలను జొచ్చె
నంతట మును లెల్ల నౌర్వాగ్నిశక్తిని, బొగడుచు స్వాశ్రమంబులకుఁ జనిరి

గీ. యప్పు డది యంతయును విని యద్భుతంబు, గలుగ నెదలోపల హిరణ్యకశిపుఁ డుర్వ
తాపసాగ్రణికడ కేఁగి తత్సపర్య, భక్తితోఁ జేయుచును శతాబ్దములు గడపె. 1317

ఉ. అంతట నుర్వుఁ డొక్కదినమందుఁ దదీయసపర్య కాత్మలో
సంతస మొంది యాత్మతనుజన్మవినిర్మిత మైనదాని నా
క్రాంతి యొనర్చి లోకములు గ్రాసము గాఁ గొనఁ గల్గుదాని న
త్యంతవిభీషణాకృతిని దాల్చినమాయ నొసంగి వానికిన్. 1318

క. దనుజాధినాథ యియ్యది, యనలమయ మనింధనోద్ధితాకారము మీ
దనుజకులమునకు విజయం, బొనరించుచు దైత్యరిపుల నుచ్ఛేదించున్. 1319

క. అని చెప్పుటయును దానిం, గొని యా దైత్యాధిపతియుఁ గుతుకం బొదవన్
జని నిల్పెను దనవంశం, బున నిదియె తదౌర్వమాయ భువనాధీశా. 1320

క. [illegible] వసించెద నీస్సెల, వైనయెడ సుధాకరుఁడు సహాయుఁడు గాఁగన్
నే నిపుడె నాఁగ నింద్రుఁడు, వానికి నీ ట్లనియె ధైర్యవంతుం డగుచున్. 1321

సీ. యాదసాంపతి భవద్వ్యాహారమునఁజేసి, ధైర్యంబు గలిగెఁ జిత్తమున కిప్డు
కుముదబాంధవునితోఁ గూడి శీఘ్రంబుగా, నరిగి దానవమాయ నడఁచి వైచి
పాలింపు మఖిలసుపర్వుల నీదయ, వలన భద్రము మాకుఁ గలుగు నేమొ
యనవుడుఁ బాశి తదాజ్ఞఁ గైకొని సుధాం, శుఁడు దోడుగాఁ గొని సురలు గొలువ
గీ. దైత్యమాయను ఛేదింపఁ దాను బూని, సలిలముల ముంచె దానవబలము నెల్లఁ
గురిసె హిమవర్షముఁ దుషారకరుఁడుఁ దాని, పైని ప్రశాంతి జేసె యవారితముగను.
చ. వరుణుఁడు శీతరశ్మియును వారిహిమంబులచేత నార్పఁగా
నరగున నౌర్వపావకము శాంతి వహించి యడంగె దాన ని
ర్జరులు సచేష్టులై నిలిచి శక్తిముఖాయుధపాణులై నిశా
చరుల వధింపసాగిరి నిశాకరపాశిబలంబు తోడు గాన్. 1328

శా. హాహాకారములం బొనర్చుచు నధైర్యం బేర్పడన్ దానవ
వ్యూహం బెల్ల నశించుచుండఁగ మయుం డొండొక్క మాయన్ మహో
త్సాహం బొప్ప సృజించి నిర్జరులపై సంధించె దానన్ మహా
మోహం బుద్భవిలన్ దివౌకసులు సమ్మూఢాత్ములై యుండఁగన్. 1324
గీ. తత్ప్రతీకార మొనరింపఁ దగినమార్గ, మేదియును దోఁపమిని ద్రిదశేశ్వరుండు
చింత నొందుచు నుండంగఁ జేరి దరికి, వృత్రసంహారకున కిట్టు లనియె. 1326
క. అనిమిషవల్లభ పార్వతి, యనెడిమహామాయ యిది క్రమమాన్వితగిరులన్
ఘనము జలంబును వర్షిం, చినపగిదిని గురియు శత్రుసేనలమీఁదన్. 1326
క. దీనిని వారించెద నీ, వాన యిడినయెడ మరుత్సహాయుఁడ నగుచున్
నే నిపుడె యని వచింపఁగ, నానందముఁ జెంది యింద్రుఁ డాజ్ఞ యొసంగెన్. 1327
సీ. అంతట వహ్ని మాయాప్రయుక్తము లైన, తరుయుతశైలసంతతుల నెల్ల
దహియించుటకుఁ బూనఁ దనకుఁ దోడుగ నుండి, వాయుదేవుండు వీవంగఁ దొడఁగె
నట్లు విజృంభించి యగ్నిమారుతములు, మయుమాయ నెల్ల భస్మంబు చేసి
దైత్యబలంబును ధ్వంసంబు గావించు, చుండంగ హర్షించు చుండ సురలు
గీ. శతభుజశతాస్యశతశిరశ్శాలి యైన, కాలనేమి మహాక్రోధకలుషితాత్ముఁ
డగుచు నరుదెంచి విబుధసైన్యంబు నెల్ల, మ్రింగుచును బాఱఁగొట్టుచు మిన్నుముట్టె.
క. వానిప్రతాపమునకు వై, శ్వానరమారుతులు తాళఁజాలక ప్రీలన్
దానవులు పెచ్చు పెరిగి సు, రానీకముపైని బడిరి హత మొనరింపన్. 1329
సీ. అంతట దేవేంద్రుఁ డసురసైన్యమును వ, జ్రాయుధంబున నఱుమాడఁ దొడఁగె
నది చూచి సింధుతోయప్రపూరిత మైన, కాలమేఘముపోలెఁ గాలనేమి
లోకభీకర మైనయాకారమునఁ గాన, బడుచు దేవేంద్రునిపైకి దుమికె
శక్రుఁ డాతనితోడ సంగ్రామ మొనరించి, యొనరించి తచ్ఛక్తి కోటువడియె

గీ. నంతటను దైత్యులెల్ల నహంత మీఱ, వేలుపుల నుక్కు- మీరంబుఁ దూల నడిచి
రంత నమరులు హతవీర్యు లగుచు నిలువఁ, జాలకనిశిఁ బ్రార్థించిరి చక్రధరుని. 1330

సీ. అంతట నదితిగర్భాబ్ధిమాణిక్య మై, యీ నిర్ణనించి నారాయణుండు
గరుడాధిరూఢుఁడై యరుదెంచి సమరరం, గమునకు దైత్యసంఘమును జూచి
సత్యంబు వేదంబు క్షమయు ధర్మము శ్రీయు, నేను వారలయందు లేనికతనఁ
గ్రూరాత్ము లైనట్టివారి నుపేక్షింపఁ, జన దని మదిని నిశ్చయ మొనర్చి

గీ. చక్రమును ద్రిప్పి విడువ నాచక్రి మేఁగి, కాలనేమిప్రముఖదైత్యగణము నెల్లఁ
గూల్చి శాంతించె నప్పుడు కుసుమవృష్టి, కురిసెఁ బై నుండి విస్మయకరము గాఁగ.

సీ. అంతట విష్ణు వి ట్లనియె దేవతలార, సంహారించితిని రాక్షసుల నెల్లఁ
గాని వీడితిని స్వార్థానువిరోచను, లను దైత్యులనుమాత్ర మక్కటికను
దొలఁగె మీయాతిబాధలు సుఖంబుగ నుండుఁ, డారగించుచు యాగహవ్యములను
బూర్వాదిదిక్కు-లఁ బురుహూతముఖలోక, పాలు రుందురుగాక పాలకులుగ

గీ. నయనములతోడ ఋతుముఖం బందుఁగాక,యినుఁడు నక్షత్రములతోడ హిమకరుండు
యోగమును జెందుఁగాక వేదోక్త మైన, కర్మముల నాచరింతురుగాక ద్విజులు. 1332

గీ. దుష్టులను సంహరింప సాధువుల మనుపఁ, జలుపఁగను వర్ణధర్మసంస్థాపనంబు
నవతరించుచు నుందు నే నవసరంబు, గలిగినపు డెల్ల మీ కింక వలదు భయము. 1333

క. అని చెప్పి బ్రహ్మదేవుఁడు, కొనివచ్చినరథమునందుఁ గూర్చుండి జనా
ర్దనుఁ డేఁగెను వై కుంఠం, బున కమరులు చేయు చుండ భూరిస్తుతులన్. 1334

వ. అని చెప్పుటయు భీష్ముం డత్యంతానందముం జెంది పులస్త్యున కి ట్లనియె. 1335

గీ. అనఘ గుహుఁ డెట్లు జన్మించె నాతఁ డెట్లు, తారకుని వధియించెఁ దద్గాథ యెల్లఁ
దెలుపుము సవిస్తరంబుగాఁ దెలియ నాకు, ననుడు ని ట్లనియెఁ బులస్త్యుఁ డతనిఁ గాంచి.

—: వ జ్రాం గ వృ త్తాం త క థ న ము :—

సీ. వినుము భీష్మ వచింతు మును కశ్యపునివరం, బున దితి వజ్రాంగుఁ డనెడిసుతునిఁ
గనియె నాతండు పుట్టినతోడనె సమస్త, శాస్త్రార్థకుశలుఁ డై సవినయముగ
జననిని గాంచి యి ట్లనియెను దల్లి నా, వలన నీ కేమి కావలెనో చెపుమ
యనవుడుఁ దల్లి యి ట్లనియెఁ బుత్రక వజ్రి, నాతనూభవుల నెందఱినో చంపె

గీ. దాన మామకగర్భసంతాప మాఱ, నింద్రుని వధింపు మదియె నాయీప్సితంబు
నాఁగ వజ్రాంగుఁ డామెయానతిని దాల్చి, యాఁదలను స్వర్గమున కేఁగి యాక్షణంబు.

గీ. అమరుల జయించి తనపరాక్రమముచేత, నమరనాథునిఁ గట్టి పాశమున క్షుద్ర
మృగము వ్యాధుఁడు దెచ్చినపగిదిఁ దెచ్చి, పడవయిచి దితిపదములపై ని నంత. 1338

ఆ. చంపఁ జూచు చున్నసమయంబునను నేఁగు, దెంచి పద్మభవుఁడు తేజి చూచి
వత్స విడువు మితని వధియింపవల దప, మతియె వధము లోకమానితులకు. 1339

క. పరవచనగౌరవంబున, బరిముక్తిం బొయ్యె నేని ప్రధనక్షితిలో
నరిచేత వైరి బ్రదికియు, మరణించినవాఁడ వాఁడు మహిపతిశ్రేష్ఠా. 1340

సీ. అని చెప్పుటయును వజ్రాంగుండు బ్రహ్మకు, సాష్టాంగ వందనం బాచరించి
తాత యీచేత మాతల్లి యాదేశంబు, వలనఁ గావించినవాఁడ నేను
నీవు సురాసురనేతవు నీయాజ్ఞ, పాలింప కుండెదె బ్రహ్మకైన
యని పల్కి విడిచె నింద్రుని నంత స్రష్ట వ, జ్రాంగునియెడ్డెన కాళ్ళ నెంచి

గీ. యప్పుడె వరాంగి యనెడికన్యను సృజించి, వానికి నొసఁగి పత్నిగా నిచ్చె నీమె
చేయు మీయమ పరిచర్య చేయు నీకు, నని వచించి యంతర్ధానమునొందె నంత. 1341

వ. వజ్రాంగుండు వరాంగితోడం గూడి తపోవనంబున కరిగి సహస్రవర్షంబు లూర్ధ్వ బాహుండుగను సహస్రవర్షంబు లధోముఖుండగను సహస్రవర్షంబులు పంచాగ్ని మధ్యస్థితుండుగను నుండి ఘోరతపంబు గావించి సహస్రవర్షంబులు తోయ జలంబు లోనం బ్రవేశించి తపంబు చేయం దొడంగె. 1342

సీ. అపుడు వరాంగి తదద్రితీరమునయందు, నిరాహారవ్రతయై యశుచు నుండి
తాల్చి మౌనము ఘోరతపము గావింపంగ, నింద్రుఁడు యది కాంచి వజ్ర
మొనరింపఁ దత్తపంబునకు విఘ్నంబును, వానరాకృతితోడ వచ్చి యటుకు
బ్రుసి లాగి సింహమై భీకరంబుగ నార్చి, కాద్రవేయుండయి కాళ్ళు చుట్టి

గీ. వివిధరూపంబులను దాల్చి వేచు చుండ, నావరాంగి తపస్విని కంతయాయ
మగుటయు శపింపఁ గడఁగు చున్నంత వజ్రి, కానఁబడకుండఁ బోయె నాకమునకుఁ.

క. అది యంతయు నాకోమలి, మదిలో గ్రహియించి తపము మానితెపాటం
బొదవంగ నేడ్వఁ దొడఁగెను, స్వదయితుఁ డరుదెంచునట్టిసమయం బగులన్. 1344

గీ. అంత వజ్రాంగుఁ డబ్దసహస్ర మగుడు, బ్రహ్మవలనను నానుభావ ముడిగి
పరమపదమును జెందంగ వరము వడసి, సరగునను వచ్చి తన్నారి స్థలమునకును. 1345

ఉ. అచ్చట నేడ్చు చుండినవరాంగిని జూచి లతాంగి కారణం
బచ్చుపడంగఁ జెప్పుము రయంబున నేడువ నేల నావుడున్
దచ్చరితంబు సర్వమును దాఁపక చెప్పె వరాంగి దానిచే
హెచ్చఁగ నాగ్రహంబు దనుజేంద్రుఁడు నాశ మొనర్ప నింద్రునిన్. 1346

—: తారకాసురవృత్తాంతకథనము :—

గీ. తలఁచు చుండంగ మదిలోన ధాత వచ్చి, వత్స నీవాగ్రహింపంగవలదు నీకుఁ
బుట్టుఁ దారకుఁ డనియెడిపుత్త్రుఁ డొకఁడు, నాకనాథునిఁ జంపు మణంచు వాఁడు. 1347

క. అతం డార్చు వరాంగీ, చేతోదుఃఖానలంబు శీఘ్రము నీ వా
దైతేయకృత్యమునకున్, జేతుల నొగ్గకుము నీకు క్షేమం బొదవున్. 1348

క. అని చెప్పి యదృశ్యత్వం, బును జెందుటయును నిశాటపుంగవుఁడు వరాం
గిని ననునయించి స్వాశ్రమ, మునకుఁ జని యిం మెతోడ ముదమున నుండెన్. 1349

గీ. అపుడు గర్భంబు దాల్చి వరాంగి వేయి, యేండ్లు తద్గర్భమును వహియించి పిదపఁ
గనియె దేవాంతకుం డగుతనయు నొకని, నమరులకు నెల్ల సాధ్వస మావహిల్ల. 1350

క. చలియించె నపుడు మేదిని, చలియించెను బర్వతములు సాగరములు ఘూ
ర్ణిలె వేఁడిగాలి విసరెను, గలఁగె నదీఝరులు దెసలు కలఁతం జెందెన్. 1351

ఆ. కాంతిహీను లైరి గ్రహపతిచంద్రులు, రోదసులు తమోవరుద్ధ మయ్యె
బుస్సు మనఁ దొడంగె భుజగముల్ నక్కలు, కూయఁ దొడఁగెఁ గడఁగెఁ గుక్క లేడ్వ.

క. ఆనందంబును జెందిరి, దానవు లెల్లరు వరాంగి తనదుఃఖంబున్
మానుపఁ గలవాఁ డని స, మ్మానింపఁ దొడంగె నాకుమారుని మిగులన్. 1353

ఆ. అతఁడు పుట్టినపుడె యతిశౌర్యశాలి యై, తేజరిలుటఁ జేసి దితిజు లెల్ల
నసురరాజ్య మేల నభిషేక మొనరించి, రంత నతఁడు ప్రాభవాఢ్యుఁ డగుచు. 1354

క. తనతల్లికిఁ గలదుఃఖం, బును మాన్పఁ దలంచి మిగులఁ బూనికతోడన్
జని పారియాత్ర మనుపే, రను బరగుచు నుండుగిరివరంబున కచటన్. 1355

గీ. కొంతకాలంబు పర్ణభక్షుండు గాఁగఁ, గొంతకాలంబు సలిలభక్షుండు గాఁగఁ
గొంతకాలంబు వాయుభక్షుండు గాఁగ, నుండి బహుకాల మొనరించె నుగ్రతపము.

గీ. అంత నాతనితపమున కాత్మలోన, నెంతయును విస్మయము గల్గ నేఁగుదెంచి
స్వస్వరూపంబుతోడను స్రష్ట వత్స, కోరినవరంబు నిచ్చెదఁ గోరు మనియె. 1357

ఆ. అపుడు తారకాసురాధీశ్వరుఁడు బ్రహ్మ, పాదములకు మ్రొక్కి భక్తితోడ
దేవ నాకు మృత్యు వేవిధంబునను లే, కుండునట్లు వరము నొసఁగు మనియె. 1358

సీ. అంతట బ్రహ్మ యి ట్లనియెఁ దారక కోరఁ, దగనికోరిక కోర ధర్మ మగునె
మృత్యువు ధ్రువము శరీరధారుల కెల్లఁ, దప్ప దయ్యది దేవతలకు నైన
నెవనిచే మరణ మూహింపవో వానిని, విడిచి కోరుము వరం బిడుదు నీకు
నని చెప్పుటయు నేడుదినముల బాలుఁడు, తక్క న న్యాట్టిభూతములుగూడ

గీ. మరణ మొందింప లేకుండ వర మొసంగు, మని నిశాచరుఁ డర్థింప నట్ల యగును
గాక యని బ్రహ్మ పల్కి తత్క్షణమునంద, యరిగె నిజధామమున కంత నసురవరుఁడు.

వ. చతుర్యోజనవిస్తృతంబును గరుడసహస్రభ్రాజితంబును జక్రాష్టకవిభూషితంబును నగు స్యందనంబు నధిష్ఠించి సింహాఖరమహిషాశ్వద్వీపికూష్మాండమహాగజతురంగోష్ట్రమేష రథారూఢులును దశకోటిదైత్యసేనానాయకులును నగుజంభకుజంభమహిషకుంజర మేఘకాలనేమినిమిశుంభనిశుంభశుకగంభ [illegible] దైత్యాధిపతులతోడను సర్వదైత్యబల

సేనానియును వ్యాఘ్రముఖరథారూఢుండును సహస్రనయనదైత్యుడును గూడి చతురంగబల
సమేతుండై యుద్ధభేరిని మ్రోయించి దేవతలపై దాడి వెడలి స్వర్గంబు ముట్టడించె.

సీ. అంతట దేవేంద్రుఁ డమరసైన్యసహాయుఁ, డగుచు వజ్రము దాల్చి హస్తమందు
నయుతసైంధవయుక్తమై హేమఘంటావి, రాజమానం బగురథము నెక్కి
సకలదేవాధ్యక్షసంఘంబు వెంట రా, నాయోధనోత్సాహ మతిశయిల్ల
డీకొని దానవానీకంబుతోడను, దొడఁగెను గావింపఁ దుములరణము

గీ. నపుడు దేవాసురులకు నత్యద్భుతముగ, సమ్యగ్యుద్ధంబు దానిలో సమరబలము
చెలఁగి యసురబలంబును జెదరఁ గొట్టెఁ, దారకుం డంత డిగ్గి రథంబునుండి. 1361

గీ. పండ్లు పటపటఁ గొఱుకుచు బాహువులను, జఱచికొనుచును గరుడాగ్రచరణఘాత
ములను ముప్పదిమూఁడుకోటులవిబుధుల, సులువు బడఁగొట్టి కట్టి రజ్జువులచేత. 1362

సీ. కొనివచ్చి తనగేహమునకుఁ గారాగృహం, బున నుంచి పరిభవంబుల నొసఁగి
పురుహూతుని స్వమాతృచరణపద్మములపైఁ, బడవైచి కావించి పరిభవంబు
విడిచి పెట్టుటయును వెడఁదలోఁ గ్రోధాగ్ని, మండుచు నుండ నాఖండలుండు
మంత్రరుద్ధభుజంగమంబుచందమున నే, మియును దోఁపమిఁ బ్రతిక్రియ నొనర్ప

గీ. దైన్యమునఁ జతురాస్యునిదరికి నేఁగి, విబుధులకుఁ గల్గినయవస్థ విన్నవించి
బ్రతుకఁ జాలము మే మింక బ్రతికియున్నఁ, దారకాసురుఁ డని తెల్పి యూరకుండె.

సీ. అంతట బ్రహ్మ యి ట్లనియెఁ బురందర, తారకుం డన నసాధారణుండు
హరిహరాదులకును నతఁడు వధ్యుఁడు కాఁడు, కాని వాఁడు నశింపఁ గలఁడు త్రోవ
మృతి గల్గు వానికి శితికంఠునకు జనిం, చెడిసప్తవాసరశిశువువలన
నిపుడు చేయుచు నుండెఁ దపము శూలి హిమాద్రి, యందు సతీవిరహంబుచేతఁ

గీ. బుట్టఁబోయెడిహిమశైలపుత్రికకును, హరునకును జనియింప నన్యోన్యరాగ
మొనరుపుము యత్నమును బహుయుక్తితోడ,నని వచించి మహేంద్రునిఁ బనిచి యంత.

—: పార్వతీదేహనైల్యహేతుకథనము :—

సీ. మనములోన విభావరినిఁ దలంపఁగ రాత్రి, చనుదెంచె వేగ తత్సవిధమునకు
నరుగుదెంచిననిశ నజుఁడు వీక్షించి స్వాం, తమునందు మిగుల సంతసము నొంది
దేవి నీ కొనఁగూడె దేవతాకార్యంబు, సాధింపవలసినసమయ మిపుడు
ద్రుతముగ నీ వేగి తుహినాద్రిసతి యైన, మేనాబ్జముఖికుక్షిలోనఁ జొచ్చి

గీ. తదుదరంబునఁ బెరిఁగెడిదక్షసుతను, నావరింపుము దాన నాయమకు నలుపు
గలుగు నది యగుఁ దత్తపఃకారణంబు, తపమున మహాబలుం డగుతనయుఁ డొదవు.

గీ. ఆకుమారుండు తారకుం డనెడిమేటి, రక్కసునిఁ గూల్చి కాచు నిర్జరుల నెల్లఁ
గలుగు నద్దాన దేవరక్షణమువలనఁ, గలుగుసుకృతంబులోన భాగంబు నీకు. 1366

గీ. అదియుఁ గాక యుమాదేహమందు నుండు, కతమునను దచ్ఛరీరాంశకలిత వగుచు
హిమశిలోచ్చయపుత్రిచందమున లోక, పూజ్యతను జెందెదవు నిన్నుఁ బొగడఁ దరమె.

సీ. బ్రహ్మవేత్తలు నిన్నుఁ బ్రస్తుతింతురు ప్రజ్ఞ, వానన వైఁసగాయత్రి యనుచుఁ
గొనియాడుదురు నిన్ను మునులు శాంతి యటంచు, నీతి యందురు నిన్ను నీతివిదులు
శక్తి యందురు నిన్ను క్షత్రియుల్ వైశ్యులు, భూషించెదరు నిన్ను భూమి యనుచు
నర్గించెదరు శైవ యని చతుర్థులు నిన్ను, రక్తు లెంతురు నిన్ను రతి యటంచు

గీ. నీవె కీర్తివి భూతివి నీవె నీవె, దిక్కు సకలంబునకును బ్రతిష్ఠ వీవె
నావుడు విభావరి ప్రమోద మావహిల్ల, జలరుహాసనునాజ్ఞ యాఁదలను దాల్చి.

చ. హిమగిరి కేఁగి యచ్చట మహేంద్రగృహంబును బోలియున్న స
ద్మమునఁ బులోమపుత్రి యనుమాడ్కి విరాజిలుచుఁ సఖీసమూ
హము గొలువంగ నొప్పెడిహిమాద్రిసతిం గని మెల్లగాఁ దదా
స్యమునను జేరి వెంటనె తదక్షియుగంబు నిమీలితంబు గాఁ. 1369

గీ. అనిమీలితనేత్రద్వయంబునుండి, యామెజఠరంబుఁ జొచ్చి తదంతరస్థ
మైనగర్భంబు నంతట నావరించె, దాన నైల్యంబు నొందెఁ దద్గర్భశిశువు. 1370

వ. దానంజేసి పార్వతికిఁ గాళి యనునామం బేర్పడియె. 1371

—: పార్వత్యుత్పత్తి కథనము :—

గీ. అంతటఁ గ్రమంబుగను గర్భ మధిక మగుచు, నెలలు నిండుటయును మేన యలంత లేక
యొక్కదినమున బ్రాహ్మముహూర్తమందుఁ గనియెఁ గన్యను సకలలోకములు పొగడ.

సీ. అపుడు ప్రసన్నము లయ్యె దిక్కులు క్రూర, జంతుచిత్తములును శాంతి నొందెఁ
దేజంబు హెచ్చె జ్యోతిర్గణంబుల కెల్ల, సస్యపూర్ణం బయ్యె క్ష్మాతలంబు
శ్వసన మయ్యెను సుఖస్పర్శంబు ఫలియించెఁ, దాపసులసుదీర్ఘతపము లెల్లఁ
బాదపంబులు స్వాదుఫలసమేతము లయ్యె, విమలత్వమును జెందె విష్ణుపదము

గీ. కురిసె నాకసముననుండి కుసుమవృష్టి, దేవతాదుందుభులు మ్రోఁగెఁ దేజరిల్లె
నోషధులు విస్మృతంబులై యున్నశాస్త్ర, జాలము సమస్తమును మానసముల కెక్కె.

గీ. అమరు లెల్ల విమానంబులందు నుండి, ప్రమదమునఁ జూడఁ దొడఁగిరి పాడఁ దొడఁగి
రద్భుతంబుగ గంధర్వు లాడఁ దొడఁగి, రప్సరోంగన లాశ్చర్య మావహిల్ల. 1374

క. కానంగ వచ్చి యగజను, జానలతోఁ గూడి హరియు సరసిజభవుఁడుం
మేనాహిమగిరులను స, మ్మానించిరి తరమె వారిమహిమము పొగడన్. 1375

గీ. పార్వతిని జూడ నేతెంచి పర్వతములు, సాగరములును నదులును సకలతీర్థ
దేవతాబృందమును వినుతింపఁ దొడఁగె, హిమగిరిని మేనఁ దత్పుణ్య మేమి చెప్ప. 1376

గీ. ఆ జగన్మాత యుదయించినందువలనఁ, దమకు మేనాహిమాద్రులు స్తవ్యులైరి
త్రిభువనంబులలోన వరిష్ఠులైన, కన్యలను గన్నవారలు ఘనతఁ గొనరె. 1377

గీ. అట్లు నావిర్భవించి హిమాద్రితనయ, యనుదినంబును శుక్లపక్షాబ్జరేఖ
కైవడిని వృద్ధి నొందుచుఁ గళలతోడఁ, బ్రమదమును గొల్పెనాఁ జూపఱుల కెల్ల.

గీ. ఇందుగుణములు పద్మమునందు లేమి, నబ్జగుణములు చంద్రునియందు లేమి
విడిచి యారెంటి లక్ష్మి తద్ద్వయగుణధారిణి, మైనశైలసుతాననమందుఁ జేరె. 1379

గీ. ఆహిమాచలతనయ మాటాడుచుండ, నమృతము లొలుకంగ మధురకంఠమును చెప్ప
వెగటుగను దోఁచు గండుకోవెలలకునైన, విషమతంత్రీస్వరము వోలె వీనియలకు.

గీ. అట్టులా శైలకన్యక యంత కంత, కధిక మగుచు మెఱసి చెలువారుచుండె
నమరకార్యత్వరావిష్టుఁ డగుచు వజ్రి, నారదుని సంస్మరించె మానసములోన. 1381

క. స్మరియించినమాత్రముననె, యరుదెంచి సురర్షి మఘవవక్త్రముఁ జూచుచున్
సురనాథ యేమి కార్యము, స్మరియింపఁగ నన్నుఁ జెప్పుము సలుపుదు దానిన్. 1382

—: నారదుఁడు హిమవంతునికడకు వచ్చుట :—

సీ. అనవుడు శక్రుఁ డిట్లనియె నారద దేవ, కార్యంబు సిద్ధింపఁగలుగు వేళ
యాసన్న మయ్యె నీ వఖిలజ్ఞుఁడవు నీకు, నెఱుఁగఁ జేయఁగ దగ్గ దేమి కలదు
శర్వునకును శైలజకును సంబంధంబు, గలిగింప యత్నంబు సలుపవలయు
నది భవదాయత్త మైనది లోకవి, జ్ఞానంబు గల్గినమౌని వగుట

గీ. నావుడు సుపర్వమౌని తద్భావ మెఱిఁగి, దేవ భయ మొందవలదు సిద్ధింపఁగలదు
స్వామిసంకల్ప మని పల్కి సత్వరంబ, వచ్చె నటనుండి హిమధరావసథమునకు. 1383

సీ. అంతట హిమవంతుఁ డత్తపోధనునకు, సద్భావరీతిని బూజ సమాచరించి
కట్టెదుటను నిల్చి కరములు జోడించి, కొని యుండుటయుఁ గాంచి మునివరుండు
క్ష్మాధరాధిప భవత్కందరంబులకు నీ, స్వాంతప్రవృత్త్వ మద్భుతముగ నుండెఁ
దావరస్థావరతనువు కంటె గురుత్వ, గుంభితం బయ్యె నీగుణగణంబు

గీ. త్వజ్జలంబు తపస్విచిత్తంబుకంటె, నెక్కుడైన ప్రసన్నత నెసఁగి యుండె
ధన్యతను జెందితివి భవత్కందరమున, నుండుటను జేసి తపము చేయుచు శివుండు.

గీ. అమరగంధర్వవిద్యాధరాదు లెల్లఁ, ద్వద్గుహాసానువులయందుఁ దనరియుంట
నున్నకైవడి నుండి రత్యుత్సుకతను, దరమె నీభాగ్య మెన్నంగ గిరివరేణ్య. 1385

క. అని బహువిధముల సంస్తుతి, యొనరించుచు నుండఁ బ్రీతియుతముగ మేనా
వనజాక్షి వచ్చి వందన, మొనరించెను మునికిఁ గన్యకోపేతముగన్. 1386

గీ. అపుడు నారదమౌని యాహ్లాద మొదవ, వారలకు దీవన లొసర్చి వాంఛితార్థ
సిద్ధి యగునట్లు గిరిజ నీక్షించి లోన, నవ్వుకొను చుండఁ జూచి మేనాలతాంగి. 1387

క. మునివర యస్మత్కన్యక, కొనగూడెడిభాగ్య మెట్టు లుండునొ నాకున్
విన వేడ్క యయ్యెఁ గనికర, మొనయఁగ వచియింపు మనుచు ఋషి యి ట్లనియెన్.

గీ. అమ్మ యీకన్యక కజాతుఁ డగుధవుండు, కానఁబడ వీమెమేన లక్షణము లెవియు
నీమె యుత్తానకర యగు నెపుడుఁ గూడ, నేతదంఘ్రులు వ్యభిచారు లేమిచెప్ప. 1389

సీ. అనవుడు హిమవంతుఁ డాలించి ముని చెప్పి, నట్టిమాటలు చింత యామతిల్ల
మానీంద్ర సంసారమార్గంబునను సుఖ, మేమియుఁ గానరా దెంచి చూడ
నందులోపలను గన్యాపితృత్వముకంటె, ఘన మైనదుఃఖంబు గానరాదు
దానిలోనను భాగ్యహీన యైనకుమారి, కంటె వే ఱొకనరకంబు లేదు

గీ. ప్రకృతము వచింపబడినత్వద్భాషణమున, గ్రావ మైనను నాగుండె కరఁగిపోయె
నేమియును దోఁప దాయె నా కిపుడు నేను, ప్రాగ్భవంబునఁ జేసినపాప మేమొ. 1390

సీ. నాతనూభవకు నజాతుఁ డంటివి భర్త, దానిచే భర్తృవిహీన యనుచు
నాకన్యకకు లక్షణములు లే వంటివి, దానిచే లక్షణ హీన యనుచు
నగు నంటి వుత్తానహస్త నాపుత్రిక, దానిచే యాచ్ఞాప్రధాన యనుచు
వ్యభిచారు లంటి నాయాత్మజపదములు, దానిచే సౌశీల్యహీన యనుచుఁ

గీ. దోఁచు చున్నది యిమ్మహాదోషములను, మాపికొనుటకు నే దేని మార్గ మున్నఁ
గనికరించి వచింపుము మునివరేణ్యా, దీనవత్సలుఁడవు నీవె దిక్కు మాకు. 1391

క. అని పదముల పైఁబడుటయు, ననిమిషముని యిట్లు లనియె నద్రీశ్వర నే
ననినది యొక్కటి నీవను, కొనినది వే ఱొకటి యగుటఁ గొందల మొదవెన్. 1392

వ. అజాతుం డన జన్మంబు లేనిపరమేశ్వరుండు. జంగమస్థావరాత్మకంబు లగుసమస్త ప్రపంచంబులును బరమేశ్వరునియిచ్ఛచేఁ బుట్టి గిట్టునవియ. పరమేశ్వరుండుమాత్రము జన్మమరణవివర్జితుండు. అట్టిమహాదేవుం డీకన్యకు భర్త యగు. లక్షణంబు లన శరీరావయవాశ్రయంబు లగుసాముద్రికచిహ్నంబులు. అయ్యవి యాయుర్ధనసౌభాగ్యపరిణామప్రకాశకంబులు. అనంతంబును నప్రమేయంబును నగుసౌభాగ్యంబునకు శరీరంబున లక్షణంబు లుండనేరవు. కావున ననంతసౌభాగ్యనిధి యగునీకన్య లక్షణహీన యయ్యె. ఉత్తానకరం బన వరదహస్తంబు. బ్రహ్మాదిసకలదేవతలకుం గూడ నీకన్య వరంబు లిచ్చునది యగుటంజేసి యుత్తానకర యయ్యె. చరణంబులు వ్యభిచారు లన నీకన్యాపదంబులు సమస్తసురాసురకోటికిరీటమణికిరణప్రతిబింబసమాశ్రితసముజ్జ్వలనఖముకురభాసురంబు లగు నని మద్వచనభావంబు. 1393

క. ఉర్వీధరనాథ భవ, త్పూర్వజనుఃపుణ్యమునను బుట్టెను నీకీ
పార్వతి యిఁక మృడసతి యై, సర్వజగన్మాత యగు నసందేహముగన్. 1394

క. ఈయమ్మజన్మమువలనన్, నీయుభయాన్వయములకును మే లొడఁగూడున్
శ్రేయమ్ము లెత్తఱి మ్ము త్రిభువన, నాయకులకు నీ త్రిలోకనాయిక వాసిగన్. 1395

క. ఈకార్యమువలన సురా, నీకమహాకార్య మొకఁడు నెఱవేఱును ధ
ర్మాకల్యంబున నీకును, మాకును లోకముల కెల్ల మంగళ మొదవున్. 1396

క. అని చెప్పినయ హిమాచలు, ఘనుని మేనయు ప్రమోదమున నిట్లు బట్టిపడంగం
బున సపరిమితానందం, బున నెంతయు లోన మేన బులకలు దేర్పన్. 1397

గీ. కన్నులను మూసికొని క్షణకాల మట్లె, నిలిచి యుండంగ చూచియు బలుక దొడఁగె
నంతలను గన్నులను విచ్చి యానతమున, నేర్పుతో నారదుండు హిమాద్రి కిట్లు పలికె.

సీ. అమరమునీంద్ర హిమాచలుం బలికెను, బ్రాతి యనాదియుం బలికె నాకు
సకల మెంచఁగఁ బోవ్రప సిద్ధింపఁజేసితి, పాతాళమునుండి పైకి లాగి
శతగుణోన్నతి నాకు సమకూర్చె నేటికి, నావరం బగుహిమాచలముకంటె
నమృతవారిధి నోలలాడించితివి నన్ను, విషకూపమునుండి వెలికిఁ దీసి

గీ. మత్పురార్జితపుణ్యసంపదకు ఫలము, ప్రాప్త మయ్యెను నాజన్మమునకు నేఁడు
ధన్యతను నే నొనర్చితి సమము పంచె, శ్రోత్రమధురంబు లగుభవత్సువచనములు. 1399

క. ఋషివర యిష్ట మగుటన్, దేవతలకుఁగూడ నైతి నే నిష్టుండన్
నీ వేదిని బ్రబోధము, గాంచితినో యట్లు చేయఁగిను నే నుండిన్. 1400

చ. అనవుడు నారదుం డెదను హర్షము నొంది గిరీంద్ర భద్రమున్
గనియెదుగాక నేను జనగావలె శీఘ్రము యంచు లేచి వెం
టనె చని యింద్రునొద్దకు నొనర్చినకార్యముఁ జెప్పి పాకశా
సన యిఁకఁ బంచబాణునివశంబున నున్నది కార్య మంతయున్. 1401

—: మదనదహనవృత్తాంతకథనము :—

క. అని తెలుపుటయు మహేంద్రుఁడు, మనసిజుని స్మరించె నంత మన్మథుఁడు రయం
బున వచ్చి యెదుట నిలుచుట, యును గనుఁగొని వాని నింద్రుఁ డుత్సాహమునన్.

ఆ. మదన నీకుఁ దెలియనిది లేదు సకలభూ, తాంతరంగభవుఁడ వగుటఁ జేసి
యమరులకుఁ బ్రియంబు నాచరింపఁగఁ దగు, సమయ మిదియె జాగు సలుపవలదు.

క. అనవుడు శక్రునిభావము, గనుఁగొని యి ట్లనియె నిక్షుకార్ముకుఁడు భయం
బున నింద్ర చేయఁ జాలని, పని కై ధర్మంబె నన్నుఁ బనుపఁగ నీకున్. 1404

సీ. త్రిపురదుండె రుద్రుండు సులభుండు గా నెంచి, యతని పై కేఁగిన బ్రతుకు గలదె
భస్మ మై పోవరె బ్రహ్మాదు లేనియు, మృత్యుంజయుం డాగ్రహించె నేని
యమరకార్యమున కై యాహుతి చేయుంగఁ, దలఁచితె నిటలనేత్రమున నన్ను
నా సఖ రతి నను బాసి జీవింపఁగఁ, గలుగునె యొకక్షణకాల మేని

గీ. యొక్కనాఁ డేని మాధవుఁ డుండఁ గలఁడె, నన్ను విడనాడి నేను లే కున్న మొదల
సృష్టి ప్రతిబద్ధ మై పోదె యింత యేల, యేమి చేయుట యుక్తమొ యానతి చెపుము.

క. అనవుడుఁ బురందరుం డి, ట్లనియెను గంధర్వ తంత్రములట్టు లధైర్యం
బును జెందఁ దగునె ధీరులు; కనఁగల్గునె కీడు దేవకార్యమునందున్. 1406

గీ. ఇట్టిబేలతనంబు నీయట్టివాని, కెన్నటికిఁగూడఁ దగదు మే నిచ్చినట్టి
వారలును నెమ్ము లిచ్చినవారుఁ దుదకుఁ, బ్రాణముల నిచ్చినట్టివారలును గలరు.

సీ. నీవు తలంచిన నీకు సాధ్యము కాని, కార్యంబు గలదె లోకంబులందు
దక్షప్రజాపతితనయావశుఁడు మున్ను, కాలేదె హరుఁడు నీకాండహతిని
నారాయణుండు నీనారాచఘాతంబు, చే లక్ష్మి నురమునఁ జేర్చుకొనఁడె
చతురాననుఁడు సరస్వతిని దాల్పఁడె ముఖం, బున నీశరాఘాతమునకు నోడి

గీ. యెన్నఁడును లేనిభీరుత్వ మెట్లు కలిగె, నేఁడు నీకు మనోభవ నీ రసాల
బాణ మొక్కటి సోకినఁ బడయ కున్నె, పారవశ్యంబు నెంతటివిధీరుఁ డేని. 1408

గీ. లేనిపోనియపోహలు మానసమునఁ, గలుగఁగాఁ జేసికొని వట్టికలఁతఁ జెంది
దశదిగంగణసంస్థాపితప్రసన్న, కీర్తిచంద్రిక కేల కల్గింతు మచ్చ. 1409

క. అనవుడు ధైర్యము సాహస, మును దాల్చి సుపర్వవల్లభునియాజ్ఞను గై
కొని కందర్పుఁడు శీఘ్రము, గనువచ్చి హిమాచలేంద్రకందరమునకున్. 1410

సీ. అచట నచంచలధ్యాననిష్ఠను దపం, బాచరించుచు నున్నహరునిఁ జూచి
ముందు శోధింపక డెందంబు మహనీయు, లను గొట్టుట ప్రమాద మని తలంచి
సూక్ష్మరూపంబునఁ జొచ్చెఁ దచ్ఛ్రుతిరంధ్ర, మార్గంబునుండి తన్మానసమును
నంతట ధూర్జటి యాత్మవికారంబు, గలుగ నిష్క్రోధకలితుఁ డయ్యె

గీ. నప్పు డుదయించి యోగమాయానలంబు, చిత్తమునఁ గాల్పఁ దొడఁగెను జిత్తభవుని
నంతటను బంచబాణుఁ డం దాఁగలేక, వెలుపలికి వచ్చి యాగ్రహావిష్టుఁ డగుచు. 1411

క. అనలాక్షునివక్షస్స్థల, మునఁ జూత స్తబక మనెడిమోహనబాణం
బును గాఁడ నేసె భ్రమర, స్వన మనుజ్యారవము క్షోభజనకము గాఁగన్. 1412

క. అంతట బహుళవికారా, క్రాంతము గా మనము చెదరఁగను ధ్యానం బ
త్యంతక్రోధము రేఁగఁగ, శాంతి తొలంగఁగ హరుండు సంక్షుబ్ధుం డై. 1413

క. కనుఁగొని ముంగల నైక్షవ, ధనువును సుమబాణములను దాల్చి కరయుగం
బున నాలీఢపదుం డై, కనఁబడియెడుమరుని నౌడు గఱచి రయమునన్. 1414

క. జ్వాలామాలాకుల మగు, ఫాలానలలోచనప్రభాపుంజము నా
భీలగతిఁ బరపె నాతని, పై లేఖులు దివిని నిలిచి భయమున నఱవన్. 1415

క. ఆయనలప్రభ రివ్వున, సాయక మ ట్లేఁగుదెంచి క్షణకాలములోఁ
గాయజుని భస్మసాత్కృత, కాయునిఁ గావించి రేఁగెఁ గాల్ప జగములన్. 1416

సీ. అప్పుడు ధూర్జటి యావహ్ని విభజించి, స్మరదేహదాహవిస్ఫురిత మగుట
సహకారమధుపుష్పచంద్రభృంగపికాస్య, ములలోన నుంచి తత్ఫలము గాఁగఁ
దాను దపించుచు ధ్యానయోగము మాని, దక్షసుతారాగతాపమునను
ముగ్ధుఁడై యుండంగ మూర్ఛిల్లి రతిదేవి, గతచేష్ట యై క్షణకాల ముండి

గీ. యవల మాధవనాంత్యాత యాంచు నిల్లొ, తెలియ రాగ నా కేమి తిరిగినట్లు చూచి
యేడ్చుచు నలందికొని యొంక తెల్ల భర్తృ భస్మమును చేకొని పలా పించెను.

—: శివుఁడు రతికి వరం బిచ్చుట :—

గీ. పట్టికొని కేలఁ బుష్పసంపన్న మైన, చూతవల్లిని మారుని చాపమునకు
బిగించంబును షట్పదనికరములును, కొటులుగ నా మదిం గుర్తులొల్కెను. 1418

గీ. కన్నుఁగవనుండి బాష్పముల్ గారుచుండ, మ్రొక్కి నాయట్టి గతిని జేసి చెక్కు లేపి
నాకుఁ బతిభిక్షఁ బెట్టుము నాతి బ్రతుకుఁ, ధన్యముగ నీ కన్నతండ్రుల వస్త్రకండ్లు గాని.

క. సకలచరాచరలోకము, లకుఁ బ్రభుఁడవు నీవు నే వలంతిని నా కొం
డొకదిక్కు లేదు చూడుము, సకరుణముగ నన్ను నీవె సరణం బనియెన్. 1420

క. అనదను నీకుఁ దనూజను, నను మనుపఁ దలంచి తేని నావల్లభునిన్
మనుపుము జీవించెద నీ, యనుగ్రహముచేతఁ బతిసమన్విత యగుచున్. 1421

క. అని ప్రార్థించుటయును మన, మునఁ గరుణారసంబు పొంగి పొరలఁ బ్రాణమున్
గని చల్లనిచూపుల ని, ట్లనియెను శశిమౌళి నోట నమృతం బొలుకన్. 1422

క. సతి దుఃఖింపకుము భవ, త్పతి శీఘ్రంబుగనె మరలఁ బ్రభవించి మహా
ద్యుతితో ననంగుఁ డనువి, శ్రుతి కెక్కును నీమనంబు శోభిల్లంగన్. 1423

క. అని కరుణించుటయును రతి, పినాకిపదములకుఁ బ్రొక్కి ప్రీతి యెలర్పన్
జని హిమశైలోపవనం, బున కచ్చటఁ గొంతకాలమును గడపి తుదిన్. 1424

క. స్మరుఁ డెంతకాలమునకును, సరుదేరమి నావనంబునఁ దేఁపుచుండన్
దిరుగం జొచ్చె శివాజ్ఞను, మరణవ్యవసాయ ముడిగి మతి చెనిగతిన్. 1425

—. పార్వతీతపోవృత్తాంతకథనము :—

వ. అది యట్లుండ నారదప్రచోదనంబున హిమవంతుండు పార్వతిని సకలాభరణభూషితం గావించి శంకరునిసన్నిధికిం దోడ్కొని యరుగుచు మార్గమధ్యంబున నిజకందరోపవనంబుం జొచ్చి యచ్చట విలపించుచుం దిరుగు చున్నరతిం గాంచి యామె వృత్తాంత మంతయుం దన్ముఖంబునం దెలిసికొని భయప్రకంపితమానసుం డై మరలం దిరిగి పుత్రితోడ నిజావాసంబునకుం బోవ నమకట్టి యుండ నాతనియుద్యమంబు నెఱింగి పార్వతి యి ట్లనియె. 1426

సీ. తండ్రి భయంబు నొందఁగ నేల నీ విట్లు, కావించి తపమును గార్యసిద్ధి
వడసెద నదె జన్మఫలము నిరర్థక, తనువుతో నే నుండఁ దగునె యింటఁ
జనుము ధైర్యముతోడ నను వీడి మత్తపో, దీక్షయె చేయు మద్రక్షణంబు
సాధింపఁగను దపస్సాధనం బుండంగఁ, బతిహీన నై నేను బ్రతుక నేల

గీ. యనుడు హిమవంతుఁడు తదుక్తి లాలకించి
భయముఁ జెంది యుమా యట్టిపనికిఁ దగదు

తాఁకినను గందిపోవునీతనువు తల్లి
రమ్మ పోదము విధి యున్న రాఁడె యతఁడె. 1427

గీ. కాఁ దగినకార్య మెపుడును గాకపోదు, కాఁదగనికార్య మెపుడును గాదు దీని
కేల దుష్కర మగుకార్య మీవు చేయఁ, గడగెదవు విని నామాట కదలి రమ్ము.

సీ. అనవుడు నాకాశముననుండి యొకవాణి, వినవచ్చెఁ గలుగంగ విస్మయంబు
హిమవదద్రీశ్వర యీ వుమా యనుటచే, తను నుమాహ్వయము నీతనయ చెందు
జగదేకమాత కాఁదగుభాగ్య మీమెకుఁ, గలదు త్యజింపంగవలదు తపము
నని యూరకుంటయు నాలించి యామాట, హిమవంతుఁ డనలేక యేదియేని

గీ. యమ్మ నీ వొనరించుతపమ్ము సిద్ధి, శీఘ్రముగ నొందు ననుచు నాశీర్వదించి
యచట నామెను విడిచి తా నరిగె నాత్మ, భవనమున కత్తిసంరుద్ధబాష్పుఁ డగుచు.

సీ. అంతటఁ బార్వతి యటనుండి చని దివ్య, మును గల్పవృక్షవిభూషితమును
బహువిధధాతువిభ్రాజితంబును లోక, పావనంబును బ్రమోదావహమును
ననవాప్యమును దేవతానీకమునకును, సురనదీనిర్ఝరశోభితమును
నఖిలమితార్థదాయకమును నగుహిమ, భూధరోన్నతశృంగమునకుఁ జేరి

గీ. యచట నానాప్రసూనఫలావనమ్ర, మైనయొకదివ్యపాదపమందు నునిచి
నిజవసనభూషణముల నన్నిటిని దర్భ, మేఖలయు వల్కలములును మేనఁ దాల్చి. 1430

గీ. పాటలాహారమునను నబ్దములు నూఱు, హాయనంబులు నూఱు పర్ణాశనమునఁ
ద్యక్తభోజన యగుచు వత్సరశతంబు, గడపె ఘోరతపోవహ్ని కడలు ముట్ట. 1431

ఉ. ఆమెతపోగ్ని వేఁడిమికి నల్లలనాడె మహీధ్రసంతతుల్
భూమితలంబు తల్లడిలిపోయె దివంబు వడంకె దిగ్గజ
స్తోమము బెగ్గడిల్లె రవిసోములత్రోవలు తప్పె నింక నే
నే మని చెప్పువాఁడ జగ మెల్ల వికావిక లాయె నామెడకా. 1432

—: పార్వతీ సప్తర్షి సంవాద కథనము .—

సీ. కావించునెడ నుపేక్షను నెల్లలోకముల్, దగ్ధంబు లై పోవుదశకు రాఁగ
స్మరియించె నింద్రుఁడు సప్తర్షులను లోన, నంతలో నమ్మును లరుగుదేరఁ
బూజించి వారలఁ బురుహూతుఁడు మహాత్ము, లార లోకములకు ననల మొదవె
వారింపఁ జెల్లని మీ రెఱుంగనివిష, యంబు లేదు జగంబులందు నెందు

గీ. నని నివేదించుటయుఁ దపోధనులు చూచి, దివ్యదృష్టిని సకలంబు తేటపడఁగఁ
గై కొని తదాజ్ఞ సత్వరగమనమునను, జేరి హిమవన్మహీధరశృంగమునకు. 1433

గీ. ఘనతపోనిష్ఠ లగుపారికాంక్షులకును, జూడ శక్యముగానితేజాను వహించి
భాస్కరప్రభశోభ విభాసమాన, యగుచుఁ బొలిచెడిశైలకన్యకను గాంచి. 1434

గీ. సర్వమును నెఱింగియును నా ప్రసన్నగాత్రి, చిత్తశుద్ధిని శోధన చేయఁ దలఁచి
మహామెుదరి కేఁగి నిలిచి యిట్లనిరి వత్స, లేమ హేతువు చెపుము నీ కిట్లుచేయ.

క. అని యడుగుటయు హిమాచల, తనయ మునీంద్రులకుఁ జేయఁ దగినసపర్యం
బొనరించి యిట్లనియెను, వినయంబును గౌరవమును వెలయఁగ మునులన్. 1436

సీ. అనఘాత్ములార మీ రఖిలజ్ఞులరు మీకుఁ, దెలియంగరాని దేదియును లేదు
కాని నామీఁదను గలయనుగ్రహముచే, నడిగితి రది నాకు నమరశుభంబు
దుస్తరం బైనపాథోనిధి నుడుపంబు, చే దాఁట యత్నంబు చేయు చుంటి
నాకాశ మంబువింధ్యాచలశృంగంబు, కరముచే స్పృశియింపఁ గడఁగు చుంటి

గీ. నిందుమౌళిని భర్తగా నొందఁ గోరి, చేయు చుండినదాన నీచాయఁ దపము
లక్ష్యము వచింతు వాంఛితార్థంబు నాకు, నింతకంటెను వేఱు వే ఱేది యేమి. 1437

క. అని పలుకుటయును మును లి, ట్లనిరి విమలగాత్రి వినుము యథార్థము నీకున్
వినిచెదము సుఖము ద్వివిధము, తనుసంయోగాత్మసమ్మదముల నిలుకన్. 1438

గీ. అట్టిసౌఖ్యంబు నొంద నీకాశ యున్న, హరునిఁ జేపట్టఁ బూనుట యనుచితంబు
చిన్నదానవు తెలియక చిక్కువడితి, పెద్ద లెవరును లేరె నీకై బుద్ధి చెప్ప. 1439

ఆ. ఇందుమౌళి యనఁగ నెంతవాఁడో యటంచుఁ, దలఁచి నీవు మొదటఁ దెలిసి లేమి
నతనిఁ జేకొనంగ నాశించితివి కాని, నీ ప్రయాస మెల్ల నిష్ఫలంబు. 1440

చ. అతఁడు శ్మశానవాసి విషమాక్షుఁడు కామనిహంత భస్మభూ
షితుఁడు దిగంబరుండు విషసేవి నటుం డహిభూషణుండు కు
త్సితుఁడు కపాలి భిక్షుకుఁడు జీర్ణవయస్కుఁడు భూతభర్త వ
ర్జితశుభలక్షణుండు విపరీతగుణుండు బహూక్తు లేటికిన్. 1441

గీ. అంతె కాకుండ నతఁ డుగ్రుఁ డస్థిధారి, సవనవిధ్వంసి పశుపతి భువనహర్త
నీలకంఠుఁడు స్థాణువు శూలి కృత్తి, వాసుఁడు కపర్ది వృద్ధోక్షవాహనుండు. 1442

క. తలిదండ్రులు లే రతనికిఁ, గులగోత్రవిహీనుఁ డతఁడు కోమలి వానిం
దలఁచికొనరాదు శ్రేయః, ఫలకాంక్షాసహితు లైన పావనచిత్తుల్. 1443

క. శశిముఖి యెప్పుడు నీ కా, పశుపతిసంబంధ మేల పలుకులు వేలున్
గృశియింపఁ జేసికొనియెద, వశనము లేకుండ సురుచిరావయవములన్. 1444

ఉ. భాసురగాత్రి స్వర్ణమయభాజనభోజనముం బొనర్చు న
భ్యాసము గల్గుదానవు కపాలములోఁ దిన నెట్లు నేర్తువు
ల్లాసమునన్ శిరోగృహముల న్విహరించెడినీవు కాటిలో
వాసము నెట్లు చేయుదువు వానికరగ్రహణం బొనర్చినన్. 1445

ఉ. సొమ్ములు నీవు కోరుదువేడ సుందరి నీమెడఁబోన సర్పహా
రమ్ములు వైచు నాతఁడు పరాకున నీ వెపు డైనమంచిగం

దమ్ముగను మేనఁ బూసిన నతండు భవత్తను వెల్ల నిండ భ
స్మమ్మును బూయు నీవు గన సామ్యత నాతఁడు చూచు నుగ్రతన్. 1446

గీ. రాజముఖి యాతఁ డాకమతిభ్రష్టుఁ డతని, పొందు నీ వేల కోరెదు పూర్వ మబ్ధిఁ
ద్రచ్చి సుర లెల్ల నమృతంబుఁ ద్రావు చుండ, నందులోఁ బుట్టినవిషంబు నతఁడు త్రావె.

క. వనజదళాయతలోచన, కనకాంబరములు ధరించుకటితటి నజినం
బును దాల్ప నెట్లు నేర్చెద, వనభిజ్ఞతచేతఁ బతిగ నతనిం గోనినన్. 1448

ఉ. ఎన్నఁడుఁగూడ లోప మొకయించుక యేనియు లేక నీవు మృ
ష్టాన్నము లారగించినమహాప్రభుపుత్రి వతండు పెట్టుభి
క్షాన్నము నెట్లు తిందువో లతాంగి విషాదము గల్గె మాకు మా
కన్నె లోకండు నీ వొకటిగాఁ దలపోయనికారణంబునన్. 1449

సీ. బూది పూసికొనంగఁ బుట్టెనో యభిలాష, బుద్ధి కల్గెనో తాల్పఁ బునుకపేరు
కాటిలో వసియింపఁ గాంక్ష జన్మించెనో, ప్రీతిగల్గెనో చేయఁ బ్రేతమైత్రి
కావింప నాట్యంబు కౌతుకం బొదవెనో, మనసు గల్గెనో చర్మమును ధరింపఁ
బొడమెనో స్పృహ సర్పభూషణంబులపైని, సంభవించెనో వాంఛ జడలు దాల్ప

ఆ. ముసలియెద్దు నెక్క మురిపంబు గల్గెనో, విషము మ్రింగ నుద్భవిలెనో కోర్కి
తిరిపమునకుఁ దిరుగఁ దృష్ణ జనించెనో, యింతి హరునిఁ గోర హేతు వేమి. 1450

గీ. కుటిలగామిని యొక్కతె కోమలాంగి, యతని తల నెక్కి యున్నది యాపె నీకు
సవతి యగు రేపు తద్బాధ సైఁపలేక, గాసి చెందెద వాతనిఁ గట్టుకొన్న. 1451

ఆ. అమృతభానుఁ డతని నాశ్రయించి కళావ, శిష్టుఁ డయ్యె నేమి చెప్ప నింక
నతనిఁ గట్టుకొనిన నబ్జాక్షి నీమాట, నిన్నుఁ గనినఁ గంట నీరు వచ్చు. 1452

సీ. ఆభిజాత్యము చూచి యాశింతు వనుకొన్న, జాతిహైన్యమె దానిఁ జాటి చెప్పఁ
గై కొందు వన్న లక్షణములు వీక్షించి, దెసమొలయే వానిఁ దేటపఱుచుఁ
బ్రాపింతు వన్న రూపంబు నాలోకించి, ప్రకటించు విషమనేత్రములె దాని
నైశ్వర్యమును గాంచి యభిలషించెద వన్న, భైక్షవృత్తియె దాని బయటఁబెట్టు

గీ. నేవియును లేకపోయినఁ బోవుఁగాక, యొక్కయుత్తవయ స్సున్న నొప్పవచ్చు
ననినఁ బ్రాచీనుఁ డగుట లే దయ్యె నదియు, నతని నే మని కోరితి వంబుజాక్షి. 1453

క. కామహరుఁ డైనవానిం, గామించెడికాంత వీ వొకర్తవ జగతిన్
భామలు విన్నను నవ్వరె, కోమలి సుమమాలఁ దగునె క్రోతికిఁ జుట్టన్. 1454

క. నీసరణిం బొడగాంచిన, హాసము చేయుదురు పంకజానన లోకుల్
చేసెద వేటికి యత్నము, మాసినపుట్టమున రత్నమాలను ముడువన్. 1455

గీ. మున్ను దక్షప్రజాపతి కన్నె నిచ్చి, యాతనికిఁ బడ్డపాట్లు మా కలవి గావు
చెప్పఁగను దనయజ్ఞంబు చెడుటె కాక, కన్యయును జచ్చెఁ దుదకు నాథునికతన.

క. కల వనేకగుణంబు [illegible] [illegible], [illegible] [illegible] యవినయమున
వాడనను [illegible], [illegible] [illegible]. 1457

సీ. అజన్మ[illegible] యై యఖిలలోకములందే, [illegible] [illegible]
యజ్ఞభోక్తల కెల్ల [illegible] [illegible], [illegible] [illegible]
[illegible] [illegible] [illegible], [illegible] [illegible]
యఖిలదేవతలకు [illegible] [illegible], [illegible] [illegible] [illegible]

గీ. యతఁ[illegible] [illegible], [illegible] [illegible]
వారిలోపల [illegible] [illegible], [illegible] సుఖంబువ్రము [illegible]. 1458

గీ. [illegible] ఫలకర్త [illegible] [illegible], [illegible] [illegible] ఫలము [illegible]
[illegible] యడిమాసలను [illegible] [illegible], [illegible] [illegible] [illegible].

క. అని పలికి యూరకుంటయుఁ, [illegible] వారలను [illegible] [illegible]
బున నిట్టు లనియె శివశివ, వినవలసెను నేఁడు చెవుల వినరానిపలుకుల్. 1460

క. మునులార మీరు సర్వము, గనుఁగొనినమహాత్ము లైనఁ గావచ్చు మహా
శివతత్త్వముమాత్ర మెఱుఁగ, గనివార లటంచు నాకుఁ గాఁబడియెఁ. 1461

గీ. అవిదితం బైన నసఁగాక యాతని విధికి, నమరులకుఁ గూడఁ దెలియనియలవిగాపు
సర్వభూతాకృతిని జెంది స్పష్టముగను, గానఁబడువానిఁ గాంచఁగఁ గనులు లేవె. 1462

సీ. గగనంబు మేనియాకారంబొ వాయువు, మేనిదేహంబొ వహ్ని మేనిహావా
సలిల మెవ్వనిమేనొ యిల మేనికాయంబొ, యెవనినేత్రంబులో రవియు శశియు
సకలసురాసురసంఘంబు ప్రజ గా, వించులింగము మేనివిగ్రహంబొ
హరివిరించీంద్రాదిసుర లెల్ల నెవ్వని, వలనఁ జెందిరొ ప్రభావంబు భవము

గీ. సర్గరక్షణలయములు సంభవింప, నెవనియిచ్చ నిదానంబొ యెవఁడు పరుఁడొ
వాఁడె కామహరుం డన వాఁడె భూత, నాథుఁ డనఁగఁ బ్రాచీనుఁడు నాఁగ వాఁడె.

గీ. హరివిరించిమహేంద్రాదిసురవరేణ్యు, లడఁటును బుట్టి నశియించునట్టివార
జన్మమరణాదిరహితుఁ డాశర్వుఁ డొకఁడె, మహ స్తిమశకాంతరము వారి కాతనికిని. 1464

ఆ. అది యెఱుంగలేక యజ్ఞాను లగువారు, పరిహసింతు రాప్రభావనిధిని
నకులగోత్రుఁ డనుచు నపితృమాతృకుఁ డంచు, జాతిహీనుఁ డనుచు స్థాణు వనుచు.

సీ. ఉగ్రుం డనెడినామ మొంది యున్నను గూడ, శివుఁ డనియెడిసుప్రసిద్ధిఁ గాంచె
హరుఁ డనునామధేయము వహించియుఁ గూడ, శంకరుం డనెడిప్రశస్తి వహిసె
భూతనాథాహ్వయోపేతుఁ డయ్యునుగూడ, సర్వేశ్వరుం డనుశ్లాఘఁ జెందె
స్థాణు వన్నయభిఖ్యఁ దాల్చియుఁగూడ మ, హాదేవుఁ డనెడివిఖ్యాతి నూనెఁ

గీ. బితృవననివాసి యనియెడిపేరువడియు, రజతగిరివాసి యనియెడిరాణ కెక్కెఁ
గాన నప్రాప్యనిశ్చితాకారుఁడైన, వానితత్త్వంబు తెలియఁ గేవలుల కగునె. 1466

సీ. జడలుఁ గట్టినమూర్ధజములు దాల్చిన నేమి, యమృతాంశుమౌళి యై యలరు చుండు
నాకలించిన నేమి హాలాహలంబును, మృత్యుంజయుం డయి యెలయు చుండుఁ
గట్టుకొన్న నేమి కరిచర్మవసనంబు, పరమేశ్వరుం డయి పరగు చుండు
నాట్యంబు గావించిన నేమి బ్రహ్మాది, పూజితచరణుఁ డై పొలుచు చుండు

గీ. భిక్షుకుం డైన నేమి యధోక్షజాది, సకలబృందారకశ్రేణిశాసకుండు
విషమనేత్రుం డయిన నేమి విశిచారి, మునివధూజనచిత్తసమ్మోహనుండు. 1467

గీ. వృషభవాహనుఁ డైన నేమి కొఱంత, కలదు వానికిఁ దత్పాదకమలసేవ
సలుప నిత్యంబు వచ్చుచుఁ జనుచు నుండు, నభ్రనాగంబు నెక్కెడియమరపతియె.

చ. పశుపతి యంచు నాతని నభాగ్యులు నవ్విన నేమి లోటు త
ద్వశమున ముజ్జగంబులును వర్తిలు చుండుఁ దదాజ్ఞ లేని చో
శశియును సూర్యుఁడున్ గదలఁ జాలునె నిల్చునె పంచభూతముల్
ప్రశమము నొంద కుండునె ప్రపంచము లన్నియు నొక్కవ్రేల్మిడిన్. 1469

ఉ. బూది ధరించు నంచు జడబుద్ధులు దూఱిన నేమి వాని బ్ర
హ్మాదిసుపర్వు లెల్లరును నాతనితాండవవేళ రాలు నా
బూదిని దాల్ప వచ్చుచును బోవుచు నుందురు నిత్యమున్ మహా
హ్లాదముతోడ భూరికుశలంబులు దాన లభించు చుండుటన్. 1470

గీ. బహుళసంసారపాశనిబద్ధు లైన, యప్రబుద్ధులరీతి నాయష్టమూర్తి
భంగురము లైన మంగళామంగళముల, కాసఁ జెంది ప్రవర్తిల్లునట్టివాఁడె. 1471

గీ. అఖిలభూతాంతరాత్ముఁ డై నట్టిశివుని, నింద చేసినఁ దన్ను నిందించుకొనిన
వాఁడ యగు నెవ్వఁ డేని యీవాస్తవంబు, నజ్ఞుఁ డెఱుఁగక యీశుని నపచరించు.

క. అని పలికి మాన్మగం బై, కనులను మూసికొని శంభుకళ్యాణవపు
ర్ధ్యాననివేశితమానస యై, యనవధికసుఖాబ్ధి నోలలాడుచు నుండన్. 1473

వ. సప్తర్షులు తదీయస్థిరసంకల్పంబునకుఁ గడుంగడు సంతసించి యామెం గనుంగొని.

సీ. అమ్మ తావకవివేకమ్మును గనుఁగొన, నత్యంతసంతోష మయ్యె మాకు
మౌనులకుం గూడ జ్ఞానంబు గలిగించు, జననివి నీవు నిస్సంశయముగ
నినుఁ గన్నకారణంబున హిమవంతుఁడు, ధన్యుఁ డయ్యె ఫలించెఁ దత్తపంబు
వహియించుటను గర్భవాసంబునను నిన్ను, ఘనత గాంచెను త్రిలోకముల మేన

గీ. నీవు జగదేకమాతవు నిక్కముగను, దన్మనోనిశ్చయ మెఱుంగఁ దలఁచి మేము
హరుని నిందించితిమె కాని యస్మదంత, రంగములు లగ్న మై యుండు నతనియంద.

సీ. అమలాంగి నీకోర్కి యచిరకాలములోనె, సాఫల్య మొందు సంశయము లేదు
విడిచి సూర్యునిఁ బ్రభ వేఱుగా నుండునె, యక్షరంబును వీడి యర్థ మున్నె
సతి యనుపేర దక్షప్రజాపతి కీవు, ప్రభవించి మును శూలిపత్ని వైతి
విపుడును నట్లె మహేశునిసతి వయి, దేవకార్యంబు సాధింపఁగలవు

గీ. నిన్ను సాధనముగ నెంచి యున్నవారు, దైత్యసంహారకమునకు నాదితేయు లెల్ల
నీవు భద్రంబు గలిగెడుఁగాక తల్లి, సెల వొసంగుము పోయి వచ్చెదము మేము.

క. అని పలుకుటయును బార్వతి, మనమున సంతోష మొంది మహేంద్రులకుఁ గా
బొనరింప గౌరవంబును, జని శీఘ్రము మునులు శివునిసన్నిధానమునకున్. 1477

క. ప్రమథాధినాథ జగములు, సమూలముగ నాశ మొందుననుచుం గాపాడన్
హిమశైలరాజసుత త్వ, త్సమాగమము గోరి ఘోరతపమున నుండెన్. 1478

క. ఆమె హృదయంబు గనుఁగొని, మే మరుదెంచితిమి నీసమీపంబునకున్
హైమవతికోర్కి దీర్చి, క్షేమము జగములకుఁ గలుగఁ జేయుము శ్రీకంఠా. 1479

— పార్వతీవివాహవృత్తాంతకథనము. —

మ. అని ప్రార్థించుటయున్ మహేశ్వరుఁడు స్మేరాస్యంబుతోఁ జూచి వా
రిని వాగీశ్వరులార మీరు భువనశ్రేయోభిలాషన్ దలం
చినకార్యం బగుఁగాక నావుడు మునుల్ శీఘ్రంబ సర్వజ్ఞు నా
జ్ఞ గొని విచ్చేసి హిమాద్రిసన్నిధికి నక్షుల్ గ్రమ్మ హర్షాశ్రువుల్. 1480

సీ. నగరాజ భగవంతుఁ డగు నీశ్వరుఁడు నీకు, జామాత యగుభాగ్య మాయెఁ జెల్లె
ననలంబునం దుంపు మాహుతి శీఘ్రంబ, నీవంశ మంతయుఁ బావనముగ
దేవతాకార్యంబు దీర్చి దిక్తరువుల, కల్లు వెట్టుము కీర్తివల్లి నిలను
నీకతంబున మేదినీధరంబుల కెల్ల, గౌరవౌన్నత్యముల్ గలుగుఁగాక

గీ. యని వచించుటయును దుహినాద్రిహర్ష, వశమునను మాఱుపలుకంగ వశము గామి
నొక్కక్షణకాల మూరక యుండి పిదప, నెఱఁగి సాష్టాంగముగ వారి కెల్ల మ్రొక్కెను.

క. మునివర్యులార పెద్దల, యనుగ్రహంబున నలభ్య మైనదియు లభిం
చును నెట్టియల్పునకు నై, నను దానన యతఁడు జగమునను ఖ్యాతి కెక్కున్. 1482

సీ. చలుపు చుందురొ శాస్త్రచర్చ లెవ్వనితత్త్వ, మరయంగ విద్వాంసు లైనవారు
కావించు చుందురో కర్మముల్ యదనుగ్ర, హమునకై కర్మఠు లైనవారు
తపియించు చుందురో విపినంబులం దుండి, వేనికై తాపసు లైనవారు
ధ్యానించు చుందురో మానసంబున వేని, యాకారమును యోగు లైనవారు

గీ. నామహేశ్వరుఁ డాయమృతాంశుమౌళి, యాయశేషజగన్నేత యల్లుఁ డైన
నంతకంటెను నాకు భాగ్యంబు కలదె, యంతయును మీప్రసాదంబ యని వచించె. 1483

సీ. అంతట సప్తరు లచలాధిపతితోడఁ, గలిసి పార్వతి యున్నకడకు నేఁగి
తల్లి సిద్ధించె నీతపము రేపె శివుండు, చనుదేర నున్నాఁడు నిను గ్రహింపఁ
జనుము నీతండ్రితోడను మందిరమునకు, వచ్చెద మే మెల్ల వరునివెంట
ననవుడు నానంద మొనయంగఁ బార్వతి, తనతండ్రితోడ సద్మమున కరిగె

గీ. సరిగి యారాత్రి యామె వర్షాయుతముగఁ, గడపె నీశ్వరదర్శనోత్కంఠ యగుచు
నంత మఱునాటివేకువ హైమవతిని, బెండ్లికూతు నొనర్చిరి పేరటాండ్రు. 1484

సీ. దృష్టిదోషము వోవఁ దెలిముత్తియములను, బడఁతి యొక్కతె దిగఁదుడిచి వైచె
సౌరభం బెగఁజల్లుసంపెంగనూనెతోఁ, దలయంటె నొక్కకాంతాలలామ
జవ్వాది కలిపినచందనతైలంబు, నలఁదె మేనను నొక్కహంసయాన
పసపుచే మేదింపఁబడినకస్పూరముతోఁ, జలజాక్షి యొక్కతె నలుఁగువెట్టె

గీ. చంద్రకాంతశిలామయాసనమునందుఁ, గూరుచుండఁగఁ బెట్టి బంగారుకాఁగు
లోనఁ గాఁచినపన్నీటఁ జాన యొర్తు, జలక మార్చెను నీహారశైలసుతకు. 1485

గీ. జలక మాడినజలము కాల్వలుగ వెడలి, పోవు చుండంగ నప్పు డాపూవుఁబోఁడి
యాననేందుద్యుతులకుఁ జంద్రాశ్మవేది, కరఁగి ప్రవహించు చుండినకరణిఁ దోఁచె. 1486

గీ. చెలులు తడియార్చు చుండ నాకలికికురుల, వలన జాఱెడిజలబిందువులు వెలింగెఁ
బ్రచలితం బైననీలనీరదమునుండి, రాలుచుండినమంచిముత్యా లనంగ. 1487

వ. అట్లు మంగళస్నానంబు గావింపం జేసి కనకాంబరంబుం గట్టి భద్రపీఠంబునం గూర్చుండం బెట్టి యావధూమణు లాయమ నలంకరింపం దొడంగి రాసమయంబున. 1488

గీ. ముద్దుముద్దుగఁ జెక్కిళ్లు ముద్దులాడి, చిబుక మొకకొంచె మెత్తి సస్నేహముగను
మురిసికొని ముద్దుకన్నియముఖసరోజ, మందుఁ దీరిచె మేన కళ్యాణరేఖ. 1489

గీ. చెల్లె వృషవాహనుండె నీచెలువుఁ డింకఁ, బాటలను బాడవచ్చు మాబావమీఁద
నని వచించుచు మెల్లగా నావధూటి, కన్నులకుఁ బెట్టెను సుపర్ణకజ్జలంబు. 1490

ఉ. కోరి వరించికొంటి వనుకూలుని నాతనిపేరు చెప్పు టా
చారము సుమ్ము కోమలి ప్రసాధనమం దని పల్కి యామెసిం
గారపుసిగ్గునిగ్గులను గాంచి హసించుచు స్వాహ మంజుమం
జీరములన్ దదంఘ్రిసరసీజములం దొనగూర్చి నేర్పునన్. 1491

సీ. ఛాయ యావకమును జరణాంబులకుఁ బెట్టెఁ, గనకకాంచి నమర్చె గార్గి మొలకుఁ
జెవులకు రోహిణి చెవులపువ్వులఁ గూర్చెఁ, గమల నత్తు తగిల్చె ఘ్రాణమునకుఁ
గరముల శచి రత్నకటకముల్ ఘటియించెఁ, దారహారము నుంచెఁ దార మెడను
గురులపైఁ జిన్నిపూగుస్తరించెను వాణి, చౌనిపెఁ బాపటను జేర్చె నొక్క నీల

గీ. యంత గిరిజ తపఃకృశం బైనమేను, మాఱె నసఁగఁ గపర్దిని మరులుకొలుప
దివ్యమంగళతనువుతోఁ దేజరిల్లెఁ, జూచువారల కెల్లను జోద్య మొదవ. 1492

గీ. అంతటను హిమవంతుఁ డత్యద్భుతముగ, విశ్వకర్మను రావించి విశ్వ మెల్ల
విడిదిచేయంగఁ జాలుదివ్యవేశ్మములను, దలఁచినంతనె కట్టించె దక్షుఁ డగుట. 1493

గీ. అట్లు నిర్మింపఁజేసి హిమాద్రినేత, భవనముల నెల్ల వస్తుసంభారములను
దత[illegible] దలఁచి తలఁచెఁ, గామధేనువు నంతరంగంబునందు. 1494

క. స్తుతియించి [illegible] యరుదెంచెను [illegible] పఖిలాస్థమునన్
గుతియించి యమ్మహేశ్వరుఁ, [illegible] పరిహారించెన్. 1495

గీ. రసములు మహౌషధులు ధాతురత్నములును, [illegible] మణులును
దివ్యదేహంబులను దాల్చి తేజరిల్లుచు, నిలిచె [illegible] హిమశైలరాజు. సేవ. 1496

క. ఇవి యిట్లు లుండ నచ్చట, ముని [illegible] మునులును [illegible]
భ్యుదయంబు గోరి చేసిరి, [illegible] హిమశైలకన్యకు [illegible]. 1497

సీ. చతురాననుఁ డందెఁ జంద్రఖండంబును, [illegible]
గంధరంబున భుజంగమభూషణంబును, [illegible]
[illegible] సింగారి మొల్లకట్టె, [illegible]
[illegible] యశేషభక్త

గీ. తారకుని సంహరించి [illegible] మునకు, [illegible]
మని వచించుచు మస్తకమందు రుండ, మాలికను [illegible] కోహాలి నప్పుడు.

సీ. వహ్ని తెచ్చినస్వర్ణవలయంబులఁ ద్యజించి, [illegible] భుజంగభూషణములఁ [illegible].
వరుణుఁ డిచ్చినవజ్రహారము వీడి, సరసకల్యమాలఁ [illegible] దాల్చి
రవి యొసంగినపైఁడిచెవులపువ్వుల మాని, క్రొత్తకుండలములు [illegible] దాల్చి
యతిబలుం డిడినరత్నాంగదంబులఁ ద్రోసి, [illegible] బూని

గీ. పట్టుకొని శూలమును వృషభంబు నెక్కి, యమరు లెల్లరు జయనినాదములు చేయఁ
బ్రస్థితుం డయ్యెఁ దుహినాద్రిరాజసుతను, బెండ్లియాడంగ ముక్కంటిపెండ్లికొడుకు.

క. తమతమవాహనములపైఁ, గ్రమముగ నెక్కి విష్ణు లయి సుజ్యేష్ఠహరి
ప్రముఖులు పరివారసమే, తముగ బయలుదేఱి రెందుఘరుని కెలంకులన్. 1500

క. అమరేంద్రుఁడు శ్వేతచ్ఛ, త్త్రమును గిరంబున వహించి తద్దక్షిణపా
ర్శ్వమునను నడువం దొడఁగెను, సుమపర్షము దినముచుండి జోరునఁ గురిసెన్. 1501

క. శమధనులు మహర్షిర్వా, దము లొనరించుచును ముందుఁ దరలుచు నుండన్
బ్రమధగణానీకములును, సుమనఃకోటులును నడువఁ జొచ్చిరి వెనుకన్. 1502

క. మంగళదుందుభినాదము, పొంగి పొరలి ముట్టె గగనమును గంధర్వుల్
సంగీతంబులఁ బాడఁ దొ, డంగిరి యప్సరసలును గడంగిరి యాడన్. 1503

వ. అట్లు సకలవైభవోపేతుం డై మహేశ్వరుండు హిమవత్పురసీమకుం జేరి విజయ
శంఖంబు పూరించె.

క. ఆ శంఖస్వానము నక, లాశలఁ గ్రమ్మంగ నెఱిఁగి యద్రీంద్రుండు స
ర్వేశునిరాకను బ్రమదా, వేశంబున సకలబంధువితతియుతుం డై. 1505

ఆ. వచ్చి సత్వరముగ వరపూజ గావించి, విధివిధానమునను విబుధు లెన్న
విశ్వనాయకునిఁ బ్రవేశింపఁ జేసెను, దనపురంబులోన ధన్యుఁ డగుట. 1506

ఆ. అంత విశ్వనాథుఁ డఖిలశక్తిసమేతుఁ, డగుట నగరవీధులందు వచ్చు
సప్రసూనకోటిమన్మథాకృతితోడను, గానఁబడియె నిఖిలకాంతలకును. 1507

సీ. కనులుం గల్గినదాని కొడఁగూడె నేఁటికి, ఫల మంచు నొకకాంత పాఱఁజూచెఁ
దనమోమును దర్పణంబునఁ జూచుకొని నేను, దగ వీని కని యొక్కతరుణి వగచె
దొరకునె యిట్టిసుందరుఁడు మాబోటుల, కని యొక్కసుందరి యంగలార్చెఁ
దనచేయుసంసారమును రోసి యతనిమెం, బడిఁ బోవ నొకకాంత పాలుపడియె

గీ. నేమి మోహనరూపమొ యేమి కళయొ, యేమి మాయాప్రభావమొ యేమొ కాని
నగరవీథుల వచ్చు చుండఁగఁ గపర్ది, యతనిపైఁ గన్నువైవనియతివ లేదు. 1508

గీ. అంతట శివుండు నగరమధ్యంబు గడచి, సలుపు చుండఁగఁ గైవారములను వంది
మాగధులు మంగళధ్వనుల్ మాఱుమ్రోఁగ, వచ్చి కళ్యాణభవనమువఱకు నిలిచె.

గీ. అపుడు శీఘ్రంబుగను వచ్చి యజుఁడు హరియు, నొసఁగి కైదండ వృషభంబునుండి దించి
హరు మునుఁ దోడుకొని పోయి హరుని భద్ర, పీఠమునయందుఁ గూర్చుండఁ బెట్టి రంత.

క. హరినీలరత్నకాంతుల, కరణిని మెఱయంగ దేహకాంతులు వచ్చెన్
గిరిసుత తోడ్కొని రాఁగన్, మరుదంబుజముఖులు పెండ్లిమండపమునకున్. 1511

గీ. అపుడు లక్ష్మియు వాణియు నామెహస్త, వనజములు పట్టి తోడ్కొని వచ్చి యొయ్యఁ
బ్రమథనాథుని వామపార్శ్వమునఁ గూరు, చుండఁ బెట్టిరి జగదార్తి యుపశమింప.

సీ. అప్పుడు ధాత బ్రహ్మత్వంబు గైకొని, యర్ఘ్యాసనంబున నధివసించి
యాదిని ధర్మప్రజార్థంబు సంకల్ప, మాచరింపఁగఁజేసి హరునిచేత
నౌద్వాహికక్రియ యారంభ మొనరించి, వేదోక్తమంత్రముల్ వినుచు చుండఁ
గడిగి గిరీంద్రుఁడు మృడునియంఘ్రులు స్వర్ణ, కలశంబునను మేన జలము వోయఁ

గీ. బొంగి వచ్చెడికన్నీరు పొంగ కుండ, నడఁచికొనుటను నోట మా టాడరామి
సంస్మరించుచు మంత్రముల్ స్వాంతమంద, చేసెఁ గన్యాప్రదానము శితిగళునకు.1513

క. కురిసెను సుమవర్షంబులు, మొరసెను దుందుభులు సురలు మునులును హృష్టాం
తరు లగుచుఁ బొగడఁ దొడఁగిరి, హరగిరిజాపరిణయంబు నాసమయమునన్. 1514

గీ. అంత నజుఁడు వివాహకార్యంబు నెల్లఁ, బూర్తి గావింపఁ గ్రమముగ భూధరేంద్రుఁ
డరుగుదెంచినవారల కందఱకును, దగినమర్యాద లొనరించెఁ దక్షిణంబ. 1515

వ. అట్లు హరిబ్రహ్మాదిదేవత లందఱును హిమవత్కృతసత్కారములం బడసి పరమేశ్వ
రునియాజ్ఞం దీసికొని ప్రహర్షంబున స్వస్వలోకంబులకుం జనిరి. 1516

ఆ. తాను బర్వతంబు తనపుత్రి పార్వతి, యట్టితనకుఁ గోరి యల్లుఁడయ్యె
నఖిలలోకనాథుఁ డాశ్చర్యకరముగ, భూప యదియె పూర్వపుణ్యఫలము. 1517

—: వి నా య క జ న్మ వృ త్తా ం త క థ న ము :—

సీ. అంతట నారేయి నచలాధినాథుని, మందిరంబుననుండి యిందుమౌళి
మఱునాఁడు ప్రాతస్సమయమునఁ దనవారి, కందఱకును నేఁగ నాజ్ఞ యిచ్చి

కొని హిమవంతునియనుమతి గైకొని, పను డాఁడు వృషభవాహనుఁడు నెక్కి-
చని వాయువేగంబునను మందరాచలం, బున కేఁడుమహాదేవుఁడు చేరె.

గీ. సప్తమ స్నానార్థ మొక్కనాఁ డగజ గంగ, కరిగి లీలమెయి నలుఁగునిర్మించి
యొనరించి గజాస్యుఁ డనుమానవుఁడగు నందు, ననుప నాయమ్మ ప్రాణులుండ మదెన్న.

ఆ. అంత నాగజాస్యుఁ డచలాత్మజకుఁ గంగ, కును గుమారుఁడై పెరుగఁ దరుజనులె
దాలకికి వినాయకాధిపత్యము నిచ్చె, గణముఖుండు వాని కిచ్చ నెమ్మె. 1519

—: అ శో క త రూ త్ప త్తి క థ న ము :—

గీ. మరల నొకనాఁడు పార్వతి మజ్జనంబు, చేయుఁ బోవ్రమఁ బూర్ణమను చేసెల్ల
లనలుఁగుపిండిచే నొకతరువ్రుఁ జేసి, గంగతో నుంచ నది యశోకమునఁ దెలె. 1520

వ. ఇట్లునుఁ బృహస్పతిప్రముఖులగు నా దేవత లెల్ల నామె సాన్నిధ్యమునకుఁ బిచ్చేసి
సాష్టాంగ ప్రణామంబులు గావించి. 1521

గీ. తల్లి నీ పిల్లఁ జేయుట దరువు నేమి, కారణమొ చెప్పి సందియవారణంబు
సలుపవలయును మా కెల్ల సదయ యనుటు, నచుఁ బ్రార్థింప వారి కిట్లనియె నగజ.

సీ. క్రతుభుజులార మీ ప్రశ్నంబుచే గడు, సంతోష మయ్యె నాకన్వాదమునకుఁ
వినుఁడు చెప్పెద మీకు విశదంబుగను నుడ, కంబు లేకుండెడి గ్రామమందుఁ
ద్రవ్వించి కూపంబు ధర్మార్థముగ నిచ్చు, నతఁ డుండుఁ బ్రతిజలాయంబులందుఁ
దత్కూపజలబిందుతతు లెన్ని యుండునో, యన్నియబ్దము లనపాయముగను

గీ. కూపదశకసమ్యకంబు వాపి వాపి, కాదశకతుల్యము ప్రహదంబు కేన్హ ప్రహదద
శకసమాన తత్కన్యాదశకసమంబు, తరువు తత్తుల్య మగుపదార్థంబు లేదు. 1523

క. అని చెప్పుటయును నామెకు, ననిమిషు లెల్లరును జేసి యభివాదనముల్
గొని తదనుమతిని వార్ధం, బెనయఁగ మానసములందు నేఁగిరి దివికిన్ 1524

వ. అంతట సదాశివుండు కాంతాసమేతంబుగఁ గైలాసంబునకుం జేరి యచ్చోట నానాలం
కారశోభితం బగుక్రీడాప్రాసాదంబునం బ్రవేశించి తదింద్రనీలప్రదేశంబునం గూరుచుండి
యుమతోడ నక్షక్రీడ గావింపం దొడంగె. 1525

క. అప్పు డశోకయదద్భుతధ్వని, యుప్పతిలఁగ నాలకించి యుమ వల్లభ యీ
చప్పుడు గలుగఁగ హేతువు, చెప్పుము నా కేదొ వినఁగ స్పృహ జనియించెన్. 1526

వ. అని యడుగుటయు సదాశివుండు భవానికి ట్లనియె. 1527

సీ. అబ్జాక్షి మత్ప్రియు లైననగణేశు లీ, యచలంబునం దుండు రాచుకొనుచు
వారలు తీర్థసేవానామకీర్తన, బ్రహ్మచర్యతపఃప్రభావములను
మును నాకు సంతోషమును గొల్పుటను మది, భ్యాశంబునకు వచ్చిపెట్టినరుల
సృష్టిలయంబులు చేయ దక్షులు వారు, తత్కర్మగుణము లత్యద్భుతములు

గీ. విడువ బ్రహ్మాదులను గూడ వెఱవఁ గాని, వారలను నేను క్షణ మేని వదలఁ జాల
వినుము మన మీక్షణంబున విన్నరవము, వార లొనరించినట్టి క్రీడారవంబ. 1528

క. అని చెప్పుటయును పార్వతి, జనియింప ముదంబు లోన సౌధగవాక్షం
బుననుండి చూచి బహువిధ, తనువులతో నుండుశంభుదాసగణంబున్. 1529

గీ. నాథ చూచితె వారిలో నాగచర్మ, ధారియును ముంజమేఖలాధరుఁడు ధవళ
గాత్రుఁడును నుత్పలస్రక్ప్రకాశమాన, కంఠుఁడును నై నవటునిఁ దద్గాథ చెపుమ 1530

సీ. అనవుడు శర్వుఁ డిట్లనియె సుందరి వీర, కుం డనంబడుగణేశుండు వాఁడు
వానియోగ్యత బ్రహ్మ కైన శక్యము గాదు, వచియింపఁగను లోకవంద్యుఁ డతఁడు
నాకు ముఖ్యుఁడు నాఁగ నగరాజసుత నవ్వి, యతఁడు నాకుఁ గుమారుఁ డగునె నాథ
యనుటయు రావించె నతని నీశుఁడు వాఁడు, చనుదెంచి వారికి సాగి మ్రొక్కె

గీ. నంతట భవాని పుత్రమోహమునఁ గొంత, సేపు తనయొద్ద నతని నుంచికొని తినెడి
వస్తువులు పెట్టి ముద్దాడి వత్స పోయి, యాడుకొని వేగ మరల రమ్మనుచుఁ బనిచె.

గీ. అంతటను బంధు వగుదిన మరుగు చుండ, దానివెంబడిఁబడిపోయె భానుఁ డదియె
సమయ మని మెల్లగా వచ్చి తమము క్రమ్మె, నదియె సందని యామిని యరుగుదెంచె.

వ. అంతట నిందుమౌళి రత్నకింకిణీజాలముక్తాకలాపకమనీయవితానశోభితంబును నానా రత్నద్యుతిప్రకాశమానంబును మనోజ్ఞంబును మృదుళంబును నగుపర్యంకంబునందు శయనించి గిరిసుతాబాహులతావేల్లితకంధరుం డై సరససల్లాపంబులం గావించుచు.

గీ. ముగుద చందనపాదపంబునకుఁ గాల, భుజగిచే శోభ గలుగునో భుజగసతికిఁ
జందనద్రుమమున శోభ సంభవిలునో, వినఁగ వేడుక జనియించె వినుపు మీవు.

చ. అని యడుగంగఁ దద్హృదయమందలిభావ మెఱింగి శైలనం
దన బహుళోపరక్తనయనంబులతోఁ దనబాహువల్లులా
తనిమెడనుండి లాగికొని తచ్ఛయనంబుననుండి డిగ్గి చ
య్యనఁ జను చుండ శర్వుఁడు రయంబున నడ్డము వచ్చి యాపెకున్.

క. వనజాక్షి యెచటి కేఁగెద, వనఁ గూడనిమాట లేమి యంటిని నిన్నున్
గనుఁగొన విషయముఁ బ్రశ్నం, బొనరించినమాత్రమునకె యెప్పనె యలుగన్. 1536

క. అని పలుకుటయును నుమ యి, ట్లనియెను ఫణిభూష యేటి కాయీమాటల్
చవనిమ్ము నన్నుఁ దపముం, బొనరింపఁగఁ గోర్కి పుట్టి పోవుచు నుంటిన్. 1537

గీ. అనుడు మృత్యుంజయుం డిట్టు లనియెఁ దన్వి
యిపుడు తప మీవు చేయంగ హేతు వేమి
యనుడు సర్వజ్ఞుఁడవు నీవె యరయవలయు
నని నగాత్మజ నిలువక యరుగు చుండ. 1538

గీ. [illegible] నాయమ కష్టమూర్తి, యడ్డముగ నేఁగి సుందరి యరుగవలదు
వినుము [illegible] కోపంబు విడువు మింకఁ, బ్రణయవాక్యంబులకు నింత పట్టు దగునె.

చ. అనవుడు నామె యి ట్లనియె నక్కట నాకును నాకు భర్త ని
న్ననిన ఫలంబు లేదు పతితాస్యుఁడు నామొగమును నంటఁ
బును దపముం బొనర్చుచును బుచ్చును కాలము నంచు బ్రాసె నేఁ
జనియెదఁ గానకున్ దపము సల్పెదఁ దప్పదు వేయి నేటికిన్. 1540

గీ. అనుటయును నామెవాక్యము నాలకించి, శంకరుం డిట్లు లనియెను శైలపుత్త్రి
గాత్రమున లేకయున్నను గానఁబడితె, మనమునను నీకుఁ దానసంగతిగుణము. 1541

గీ. అనుటయును శైలపుత్త్రి యి ట్లనియె దేవ, సంక్రమించునె లేవాకొ సర్వమునను
కుటిలగామిని నొకతెను జలములోన, నుంచికొనియున్న నీకును నుచితగుణము. 1542

గీ. అర్థు లగువారు చులకన యగుదు రన్న, జనులవాక్యంబు నిజమౌట సత్య మయ్యె
నిన్నుఁ బ్రార్థించి పతిగాఁ గైకొన్నదన్న, నవమానించుట న్యాయంబు గాదె నీకు. 1543

క. అని పలికి శంభువాక్యము, వినక హిమాద్రిప్రసుతయు వినయంబునకే
జను చుండ రుద్రగణములు, కినుకొని కిలకిలరవంబు గావించుటయున్. 1544

సీ. అప్పుడు వీరకుఁ డరుదెంచి శీఘ్రంబు, గను బట్టుకొని యమ్మ మొగాళ్ళు తల్లి
నీవెంట వచ్చెద నేను గూడను బిడ్డ, నుడిగి పోవుట మాకు నుచిత మగునె
కా దందు వేని యీగ్రామంబునుండి యి, ప్పుడె క్రిందబడి చచ్చిపోవువాఁడ
నని దృఢంబుగఁ బల్కఁగను నామె దక్షిణ, హస్తంబుచే నెత్తి యతని మోము
గీ. వత్స శోకింపకుము నేను వత్తు మరల, శీఘ్రముగ ద్వారరక్షణ సేయు చుండు
మిందె నివసించి యేకాంతయైన హరుని, చెంత కరుదెంచునెడ నాకుఁ జెప్పవలయు.

క. అని యాదేశించుటయును, విని వీరకు డమ్మమాట వినయాననుఁడై
జనని చనుదెమ్ము శీఘ్రమ, యొనరించుచు ద్వారరక్ష నుండెద ననుటన్. 1546

క. అని పలుకుటయును హర్షం, బును జెంది మనంబులోన భూధరరాణ్ణం
దన నిజజనకోద్యానం, బునకుం జని యచటఁ జేయఁ బూని తపంబున్. 1547

క. తనవస్త్రభూషణంబుల, నునిచి యొకమహీజశాఖ నుత్సాహముతో
డను వల్కలములు దాల్చి, యనశన యై చేయుచుండ నచ్చటఁ దపమున్. 1548

—: ఆడివధకథనము :—

ఆ. అది యెఱింగి యంధకాసురసుతుఁ డైన, యాడి స్వపితృఘాతి యైనహరునిఁ
జంప నెంచి శైలజావేషమును దాల్చి, వలువలోన నొక్కవా లిముడ్చి. 1549

సీ. అతిశీఘ్రముగ రజతాద్రికిఁ జని ద్వార, రక్షకుం డైనవీరకునిఁ గాంచి
వత్స నేఁ జెప్పినవిధమున నుంటివె, రక్షసేయుచును ద్వారంబునందు
ననవుడు వీరకుం డతనికిఁ బ్రణమిల్లి, కదలకుండఁగఁ దల్లి కాచు చుంటి
ననుటయు బిడ్డ నే నరిగి లోనికి వత్తు, శీఘ్రంబుగనె యని చెప్పి వాఁడు

గీ. గిరిశుఁడు వసించి యున్న మందిరములోని, కరిగి నవ్వుచు నాతనిదరికిఁ జేర
నంతటఁ బినాకపాణి యాహ్లాద మొదవఁ, గౌఁగిటను జేర్చికొని వాని గాఢముగను.

సీ. అబ్జాక్షి నీచిత్త మరమర లేనిదె, కాను వచ్చితి నాకడకు మరల
సంతోష మయ్యె నీ జగము లన్నియు లేని. యట్లుండె నీవు లేనట్టికతన
నే మయ్యె నీవు పోయినపని కారణ, మేమి యింతటిలోనె యిటకు రాఁగ
నని యడుగుటయు నవహ్వాడి లో జంకుచు, నెట్టకేలకును దా నిట్టు లనియెఁ

గీ. ప్రాణవల్లభ తపము చేయంగఁ దలఁచి, యరిగితిని గాని నాయంతరంగ మెల్ల
నుంట నీయందె యచ్చోట నుండలేక, వచ్చితి క్షమింపు మిదె నీకు వందనంబు. 1551

క. అని పలుకుటయును శర్వుఁ డు, తనమనమునఁ బొసఁగె నిట్లు తర్కింపంగన్
జని తపము సేయ కూరక, చనుదెంచునె యెన్నఁ డేని శైలజ యైనన్. 1552

ఆ. ఆమెనోట నిట్టియసమర్థవాక్యముల్, వని యెఱుంగ మెన్నడును నిదేమొ
వినఁగి నయ్యె నిపుడు విస్మయం బొదవంగ, నామె యగునొ కాదొ యీమె యనుచు.

ఆ. సంశయించు చుండె స్వాంతంబునను నాడె, నత్తిఁ దీయ వదను గాంచు చుండె
నంతలోనె యీశుఁ డాతనితనువామ, పార్శ్వమందుఁ జూపు పఱపి చూచి. 1554

గీ. కాసరామిని పద్మలక్షణము గలిగి, నట్టినూవ రత్నం బందు వది నిశాట
మాయ యని నిశ్చయించి యమ్మాయదారి, కంపెనును దున్మెఁ దనమొలకత్తి దూసి.

సీ. ఇది యిట్టు లుండఁగ నీశ్వరి యచ్చోట, నాతకంపకు ఘోర మగుతపంబు
గావించు చుండ శక్రప్రేరణంబున, గంధవాహుం డామెకడకు నేఁగి
తల్లి నీ వింకను దపియింప నేటికి, నొకయింతి నీపతియొద్దఁ జేర
నని చెప్పుటయు నామె యాననంబుననుండి, రోషంబు హార్యత్వవేషమునను

గీ. బయలు దేఱి నిజాగ్రభూభాగమందు, నిలుచుటయు నోట జ్వాలలు వెలుఁగు చుండఁ
దన్ముఖానలమున నద్రితనయ యాత్మ, దేహమును నాహుతి యొనర్పఁ దివురు చుండె.

—: బ్రహ్మ పార్వతికి వరం బిచ్చుట :—

గీ. అపుడు పరమేష్ఠి రయమున నరుగుదెంచి, యగతనూజకుఁ బ్రత్యక్షమై కుమారి
వలదు సాహస మొనరింప వరము గోరు, మెట్టి దైనను నీకు నే నిచ్చువాఁడ. 1557

గీ. అనుటయును బద్మభవునకు నామె మ్రొక్కి, దేవ నామేను గౌరకాంతిని వహించు
నట్లు మత్పతి కర్ధాంగ మగుచు నేను, బరగునట్లును నాకొక్క వరము నిమ్ము. 1558

—: వింధ్యవాసినీ వృత్తాంత కథనము. —

సీ. అని కోరుటయు నజుం డట్టులె యగుఁగాక, యని పల్కె నంతట నామె మేను
గలకృష్ణచర్మ మై గౌరవర్ణము నొందె, గౌరి యై దాన నాకాళి వెలసెఁ
దత్కృష్ణ మై నట్టిత్వచంబు త్రిలోచన, ములు గల్గి ఘంటను బూని కేల
[illegible] దాల్చి సొమ్ములు, నిలిచె యామిని యను నలువ యెదుట

గీ. సంతతంబు ధాత నీలోత్పలాక్షి యనుచు, [illegible] దేవి
నీవు నాయాజ్ఞ దాటక నిలిచి యుండు, [illegible] మహత్త్వ మొదవె.

గీ. పార్వతి యొనర్చినట్టి తపంబునందు, [illegible]
దాన బార్వతియంచు [illegible] 1560

క. నీ [illegible] దేవకార్యము, [illegible]
దేవీక్రోధజసింహము, [illegible] 1561

గీ. అరుగు మింక [illegible]
నీకుఁ గింకరుండు [illegible]

క. అని సెల విచ్చుటయుఁ [illegible]
య్యున [illegible] 1563

గీ. అంత బ్రహ్మ [illegible] శాఖ
పైనిఁ బెట్టినభూషణాంబరములు [illegible] 1564

క. ద్వారంబును బాలించెడి, వీరకుఁ జూచి వత్స విశ్వసనీ యా
వ్వాసైనవనిత లిచటికిఁ. బోరు గడా వారు చంద్రభూషణునికడకున్. 1565

క. అని పలుకుటయును గోపం, బున [illegible] వీరకుండు బోపో మాయా
వనితవు నీ వెవతవు నిను, [illegible] లోని [illegible] 1566

సీ. అని పల్కి యడ్డంబుగను నిల్చుటయు వాని, నేవక [illegible] గౌరి
పుత్రక నిను ద్వారమున నిల్పి పోయిన, భవనంబునను నేను భవ్యవిసతిని
హిమశైలపుత్రిని నెఱుఁగు మిప్పటికైన, వారింపఁగను వారు నీరు గారు
నావుడుఁ జాలు నీనయగారములు చెప్పఁ, నీవు మాతల్లివై నిక్కముగను

గీ. నని వచింపంగ వీరకుం డగతనూజ, వత్స నీజననినె నేను వాస్తవముగ
ననుడు మాతల్లి లోపలి కరిగి యుండ, జనని వై తెలి నీవు నా జననియె నతఁడు.

సీ. అనుటయు నావెఁ యిట్లనియెఁ దామ్రాక్షి యై, వీరక లోని కెవ్వారు చనిరో
చెప్పుము సత్యంబు చెప్ప కుండిన నిన్ను, భస్మంబొనర్తు శాపమున నిపుడె
యనవుడుఁ బోయె మాజననియె లోనికి, నింతిగా నమగ నీ కేమి వచ్చె
ననుటయు వీరకుం డామె వీరక లోని, కరిగిన దేవతో మీయమ్మ కాదు

గీ. నాఁగ నతఁ డాగ్రహంబున నంగనాచి, యామె కా కున్న మాతల్లి వవుదె గౌర
వర్ణము గలట్టినీవు నీవాస్తవంబు, చెప్పుము లేకున్న నిపుడె శిక్షింతు ననియె. 1568

సీ. అనుటయు శర్వాణి యనుతాపమును జెంది, వంచన చేసె నెవ్వాతయొ వీని
ననుకొని మదిలోన నాగ్రహంబును మాని, తనగాథ యెల్ల నాతనికిఁ జెప్పి
జనియింపఁ జేసి విశ్వాసంబు తడ కెట్లొ, భవ్యుఁడున్న గృహములోపలికిఁ బోయె
నప్పుడు శర్వుఁ డాహ్లాదంబుతోడను, లేది యామెను గౌఁగిలించికొనియె

గీ. సత్తతీ భవాని మార్గగం బై కపర్ది, నీకడకు నేఁగుదెంచిననెలఁత యెవతె
సత్యముగఁ జెప్పు మనుడు నాచంద్రమౌళి, యెలనగవు దోఁప మోమున నిట్టు లనియె.

సీ. అంబుజానన యాఁడి యనురాక్షసుఁ డొకండు, దారుణంబుగ మున్ను దపము చేసి
పరితోష మొనగూర్చె బ్రహ్మ కంతట బ్రహ్మ, ప్రత్యక్షమై వానిపజ్జ నిలిచి
వత్స కోరుము నీకు వర మిచ్చెద ననంగ, వాంఛించె నమరణత్వంబు వాఁడు
చతురాననుం డప్పు డతనిఁ గన్గొని బిడ్డ, జన్మంబుతోడనె చావు పుట్టెఁ

గీ. గాన నది తప్ప దెంతటివాని కేని, యన్యవరమును గోరుకొ మ్మనుడు నాడి
తనకు దేహంబు మాఱినతఱినిదప్ప, మరణము మఱొంట లేకుండ వరము గోరె.

గీ. అంతట విధాత యావరం బతని కిచ్చి, చనియె నది మొదలుగఁ దనుజనకుఁ డైన
యంధకుని నేను జంపితి ననెడిపగను, బూని ననుఁ గూల్ప బహుయత్నముల నొనర్చె.

గీ. అట్లు కావింపఁబడినప్రయత్నములను, గార్యము ఫలింప కుండుటఁ గట్టకడకు
వాఁడు నీరూపమును దాల్చి వచ్చి నన్నుఁ, జంపుతలఁపున నాచేతఁ జచ్చిపోయె.

గీ. అదిగో పడియున్నవానికాయంబుఁ గనుము, నిలిపితిని నింతవఱకును నీకుఁ జూప
ననుచు నతిభీకరం బై నయసురమేను, గాంచి యుమ భీతి నీశునిఁ గౌఁగిలించె. 1573

గీ. అంతట ననంగుఁ డీశునియంతరంగ, మందుఁ బ్రభవించి యిక్షుశరాసనంబుఁ
బట్టికొని కేలను బ్రసూనబాణములను, నందు సంధించి గుఱి చూచి హరుని నేసె.

క. శివుఁ డాశరఘాతములకు, వివశీకృతచిత్తుఁ డగుచు విపులాధరసం
భవను గవుంగిటఁ జేరిచె, నవరసభావముల మొలకనవ్వులు గులుకన్. 1575

క. అంతట వారన్యోన్యము, సంతోషముతోడ మదనసామ్రాజ్యసుఖం
బెంతేని యనుభవించుచు, నింతగ నుండఁగఁ గడచె వేయేండ్లంతన్. 1576

క. తారకుఁడు పెట్టుబాధల, కోరువఁగాలేక చింత నొందుచు నమరుల్
గౌరీనాథుని వేఁడెడి, కోరికతో వచ్చి రజతకుధరంబునకున్. 1577

గీ. ద్వారమున నిల్చి హరుని సందర్శనంబు, కోరి వచ్చితి మని చెప్ప వీరకుండు
వేళ గా దిది పొండు దేవేరితోడ, స్వామి యేకాంతమున నున్నవాఁడు నాఁగ. 1578

—: అగ్ని శివవీర్యము నగ్రహించుట :—

గీ. ఏమి చేయుటకును వీలుగామి లోన, నటమటించుచు నిర్జరు లరిగి దివికి
హరునిచేష్టిత మెటు లైన నరసి రాఁగ, నాశ్రయాశునిఁ బ్రేరేచి రంత నగ్ని. 1579

గీ. దేవతానుజ్ఞ వడసి సందేహపడక, యరిగి కైలాసమునకు సత్వరము గాఁగ
శుకశరీరంబుఁ దాలిచి చొచ్చి శివుని, మందిరముఁ దద్గవాక్షమునందు నిలిచె. 1580

క. [illegible]యు నగ్ని పార్వతి, తెలిసికొని తదీయకపటదేహముఁ ద్రపచేఁ
[illegible]లంగను, వెలదాలుపువేలు పపుడు నివ్వెఱపడుచున్. 1581

క. కలయంగ నాల్గుదెసలును, దిలకించి గవాక్షమును వీక్షించెనుమ
చ్చిలుకం గని వైశ్వానర, తెలిసెను కిటుకు రమణ్మ నిట్లనె నపుడున్. 1582

క. అని క్రోధంబునఁ బలుకుచు, మును గజాననుని చూచు భయాన్వితుఁడై
జనుదెంచి వహ్ని వెంటనె, తనరూపు దాల్చెను హరుని యెదుట నిలిచెన్. 1583

గీ. అంత మృత్యుంజయుఁడు త్రావు మనుచు నగ్ని, పిల్చె, వహ్ని వేడుక వీర్యము గ్రోలి
కడుపునను నగ్నివీర్యంబు పడిన తోన, సంకటము దుస్సహమ్మయి క్రాఁగె. 1584

క. త్రావినవెంటనె శర్వుఁడు, పావక యనిచె నీవు నమ్మి పీకము నిడుమా
దేవతలవాంఛితార్థము, నావుడు నలుఁడు ప్రణామ ప్రణయుఁడై. 1585

క. మ్రొక్కి మహాదేవుకడన్, గ్రక్కున నటనుండి వచ్చి గంగ లోనన్
మిక్కిలి గ మునుగ వమనముఁ, జక్కఁగఁ జేసెను రుద్ర వీర్యము నపుడున్. 1586

ఆ. అచటి కనకమాలమందు సువర్ణపు, కమలమై యుండెను గంగ యందుకొని
యొకహ్రదంబులోన నునికించె దర్పము, మిగిలి రుద్రవీర్య మందుఁ బడియె. 1587

ఉ. అంతట నగ్ని యేఁగి దివి కాకథ యంతయుఁ జెప్ప నప్పుడున్
జింతిలి వాసవుం డొకటి చేయఁగ నొక్కటి యయ్యె నంచు న
త్యంతభయంబుతో గురునివాసంబున కేఁగి సర్వవృ
త్తాంతము విన్నవింపఁగ బృహస్పతి విస్మయ మొంది యిట్లనెన్. 1588

ఆ. కనులు మూఁత వడఁగ క్షణకాల మట్టులె, యుండి దివ్యదృష్టి నొంది పలికె
నింద్ర రుద్రవీర్య మెల్లని గౌరికిఁ, జెందునట్లు నీవు చేయవలయు. 1589

—: కుమారస్వామి జననము :—

క. అని చెప్పుటయు మహేంద్రుం, డెనయఁగ నొక్కింత ధైర్య మెదలోపల నా
టనె తత్కార్యసమర్థలఁ, బనిచెను షట్కృత్తికలను పార్వతికడకున్. 1590

వ. అంతట షట్కృత్తికలు పార్వతీదేవికడకుం జని యామెతోడ స్నేహంబు గావించి యొక్కనాఁడు జలకమాడఁ బ్రేరేఁచి యామె నాహ్రదంబునకుం దోడ్కొని పోయి జలకమార్చి తత్తీరశరవణంబునం గూర్చుండంబెట్టి తద్రుద్రవీర్యంబు నార్గురును నాలుగు కనకతామరసపత్రంబులలోనం బట్టికొని వచ్చి పకపకలాడుచు నామె కెదుట నిలువంబడి సఖీమణి యీమధురపానీయంబుం ద్రావితి వేని నీకు జగదేకవీరుఁడగు కుమారుండు పుట్టు నని చేతి కీయ నగరాజపుత్రి చెలులతోడ నొకసక్కెంబు లాడుచు నది యంతయుం ద్రావె. 1591

సీ. త్రావి హిమాచలతనయ తదుత్తర, క్షణమందె యాశరవణమునందె
చైత్రికకృష్ణపంచదశినాఁడు శుభన, లంబుల నుండ గ్రహంబు లెల్లఁ
గనియెఁ గుమారుని గాంగేయవర్ణుని, శక్తిశూలాంకుశయుక్తకరుని
నపుడు ప్రసన్నము లయ్యె దిక్తటు లెల్లఁ, గురిసెను దివినుండి కుసుమవృష్టి.

గీ. వాడఁ బోడఁగెను దనుజులవదనకుముద, షండములు నిర్జరులముఖసారసములు
విరియసాగెఁ గుమారభాస్కరుఁడు పొడమి, నంతనె గిరిజాగర్భపూర్వాద్రినుండి. 1592

వ. అట్లు కుమారోదయం బగుటయుఁ దత్క్షణంబ సకలామరబృందంబుతోడం గూడి పితామహుండు విచ్చేసి యాశిశువునకు జాతకర్మంబు చేయించి కుత్సితుల వధియించువాఁ డగుటం జేసి కుమారుం డనియును వహ్నిజఠరచ్యుతుం డగుటం జేసి స్కందుం డనియును గృత్తికాదత్తరుద్రవీర్యోత్పన్నుఁ డగుటం జేసి కార్తికేయుం డనియును నాఱుమొగంబులు గలవాఁ డగుటం జేసి షణ్ముఖుం డనియును షడ్వక్త్రంబులందును మంగళప్రదంబు లగుశాఖారేఖలు గలవాఁ డగుటం జేసి విశాఖుం డనియును శరవణంబున నుద్భవించుటం జేసి శరజన్ముం డనియును నామధేయంబులం బెట్టె.

—: తారకాసురసంహారము :—

సీ. అంతట సుర లెల్ల నానందమును జెంది, ప్రాంజలు లై వానిపజ్జ నిలిచి
స్వామి కుమార భాస్కరకోటిసమతేజ, శక్తిశూలాంకుశయుక్తహస్త
ఘనవిగ్రహ విశాఖ కార్తికేయ యనాథ, నాథ కృపామూర్తి నవమనోజ
స్కంద షణ్ముఖ దైత్యసంహారి శరజన్మ, పార్వతీనందన శర్వరూప

గీ. కన్నులారంగ నినుఁ గాంచ నున్నవార, మెంతకాలంబునుండియో యింతవఱకుఁ
దారకునిబాధ సైపంగఁ దరము గాదు, సాధురక్షకుఁడవు నీవె శరణు మాకు. 1594

క. అని ప్రార్థింపఁ గుమారుఁడు, కనియెను వారలను స్మితవికస్వర ముఖుఁ డై
నన మెత్తి యభయ మొసఁగిన, యనువున ననిమిషుల కెల్ల నానందము గాఁగ. 1595

వ. అంతట షష్ఠదివసంబున హరిహరబ్రహ్మాదిదేవత లెల్లరును గుమారున కభిషేకంబు గావించి తారకాసురసంహారంబు గావింపు మని దీవింప నమరులజయనినాదంబులు మిన్నుముట్టె. 1596

సీ. అర్పించెఁ దనపుత్రి యగుదేవసేనను, ధర్మపత్నిగను వృద్ధశ్రవుండు
శత్రుశిక్షణమందు సానదీరినయట్టి, చక్రాయుధం బిచ్చెఁ జక్రపాణి
యతులవిక్రమసమన్విత మైనదశలక్ష, యక్షసైన్యము నిచ్చె యక్షరాజు
కామరూపంబుతో గమనించుకుక్కుటము, క్రీడనకము సమర్పించెఁ ద్వష్ట

గీ. యతిబలుండు మయూరవాహనము నిచ్చె, జాతవేదుండు దివ్యతేజంబు నిచ్చె
మిగిలినసుపర్వు లెల్లరు మేర లేని, బలఁగము నొసంగి రద్రిజాభవున కపుడు. 1597

సీ. అంతట షణ్ముఖుం డాహవోత్సాహంబు, తనరంగ నానాయుధములు దాల్చి
శిఖివాహనము నధిష్ఠించి బృందారక, సైన్యసమేతుఁ డై సత్వరముగ
[illegible] యమరజయనాదములచేతఁ, బిక్కటిల్లుచు నుండ దిక్కు లెల్లఁ
[illegible] నభ్యర్థించి కోటను ముట్టడింపఁ

గీ. జూచి సౌధంబునం దుండి చోద్య మొందఁ, దారకుం డట్లు [illegible]
దారకాసురుఁ డాత్మలో ధైర్య ముడిగి, పలికె నాకుమారు [illegible]. 1598

ఆ. ఏడునాళ్ల బాలుఁ డెవ్వఁడు యుద్ధంబు, సలుప వచ్చె [illegible]
గర్వ మొంది నేను గణియింప నైతిని, బాలకుని వధంబు [illegible]. 1599

చ. స్మృతి యను [illegible]
గతిజలసేతుబంధన మిఁకన్ రణమును [illegible]
క్షితితలమందుఁ బ్రాణములు వేయుచు [illegible]
ద్గతి ఘటియిల్లు నంచు మది ధైర్యము మాని యునాత్రస్తుఁడై. 1600

ఉ. సాహసము [illegible] యుద్భటనిశాచరసైన్యసమేతుఁడై [illegible]
రోహణులు నాల్గుప్రక్కలను [illegible] యుద్ధమునకై [illegible]
[illegible] జూచి [illegible]
[illegible] గెలువంగ వచ్చితే. 1601

గీ. క్షీరకంఠుని నిన్ను వీక్షించినంతఁ, గలుగు చున్నది [illegible]
గంధుకక్రీడ గాదు చక్కఁగఁ బొమ్ము, ప్రాణములు బలి సేయక [illegible]. 1602

చ. విడిచెద నిన్ను నిక్కముగ వేగ తొలంగఁ దలంచి తేని నా
కడ కరుదెంచి శాత్రవుఁడు గా మరలన్ జనినట్టివాఁడు క
న్పడఁ డొకఁ డేనియుం ద్రిభువనంబులలోపలఁ గుమార నీమొగం
గడుదయ గల్గె నాకు నినుఁ గాంచినవారియదృష్టరేఖచేన్. 1603

సీ. అనవుడు స్కందుఁ డిట్లనియె దైత్యాధమ, లఘువు గాఁ గనకు బాలకుఁడ నంచు
మహిమాన్వితము గాదె మంత్ర మల్పాక్షరం, బగుచుఁ గానంబడునంతమాత్రఁ
జిన్న దై వర్తించు చున్నమాత్రమునన్నె, సర్పంబు దుర్నిరీక్ష్యంబు గాదె
బాలుఁ డై నంతనె భానుండు సకలది, గ్వ్యాప్తాంధకారాపహారి గాఁడె

గీ. చాలు గర్వప్రలాపముల్ సమరమునకు, దిగుము నీ వింతవఱకును దేవతలకుఁ
జేసినదురాత్మకృతములకు శిక్ష సేయఁ, బాల్పడిన(?) సద్వాసరార్భకుఁడ నేను. 1604

క. అని పలుకుటయును ముద్గర, మును దారకుఁ డెత్తి గాఢముగ వైనఁ గుమా
రునిపైని గుహుండు చక్రం, బున నడుమనె దాని ముక్కముక్కలు చేసెన్. 1605

క. అంతటఁ దారకుఁ డొందుచు, సంతాపము ముద్గరంబు శకలంబులు గా
నెంతయును నాగ్రహంబునఁ, బంతంబును బట్టి భిందిపాలము వైచెన్. 1606

సీ. ఆభిందిపాల మత్యంతవేగంబునఁ, జనుదెంచు చుండ నాశ్చర్యముగను
గార్తికేయుఁడు కందుకముఁబోలె నద్దానిఁ, బట్టి కేలను బుల్లపగిది విఱిచి
రాక్షసాధీశునివక్షంబు గుఱిపెట్టి, కాలదండమువంటిగదను వైచె
దద్దానిహతుఁ డై తారకుండు కలంగి, నిలువఁ జాలక వ్రాలె నేలమీఁద

గీ. నది కనుంగొని కాలనేమ్యాదిదైత్య, నాయకులు రేఁగి గుహునిపైఁ సాయకముల
నేయుచును సింహనాదముల్ చేయఁ దొడఁగి, రమరయోధులగుండియ లగిలిపోవ.

ఉ. అప్పుడు కార్తికేయుఁడు తదాశుగముల్ తను సోఁక కుండఁగా
గొప్పపృషత్కశాల నొనగూరిచి వారలపైని గుప్పఁగన్
నిప్పులురాలుబాణముల నిల్వఁగఁ జాలక దైత్యు లెల్లరున్
ముప్పొసగూడె నంచు నలుమూలలకున్ బరువెత్తి రంతటన్. 1608

ఉ. తారకుఁ డాప్తసంజ్ఞుఁ డయి తత్ప్రధనక్షితినుండి లేచి ఘో
రారవముం బొనర్చి సమరాంగణ మెల్ల వడంక భీకరా
కారముతోడ నొక్కగదఁ గైకొని స్కందునిమీఁద వైచె బృం
దారకు లెల్ల బిట్టదర దానిఁ గనుంగొని భీతచిత్తులై. 1609

ఉ. అంతట నాగదాయుధ ముదోంతరసీమను దాఁకి యూఁపఁగా
వింతగ నట్టిటుల్ గుహుఁడు విస్మయ మొందుచు నుండ నంతలో
నంతకభీతిదాయకము లై నశరంబులు గ్రుమ్మరించె ది
గ్భ్రాంతి జనింపఁ దారకుఁడు స్కందునిబర్హిణవాహనంబుపై

మ. అపు డతీక్ష్ణశిలీముఖాహతికి నిట్టట్లై మయూరం బప
త్రప గల్గన్ మది మేననుండి తొరఁగన్ రక్తంబు బిట్టార్వఁ గా
నుపలక్షించి షడాననుండు బహుకోపోదగ్రుఁ డై శక్తి న
స్రపమూర్ధన్యునిమీఁద నేసె దనుజుల్ సంత్రస్తు లై పాఱఁగన్. 1611

క. ఆశక్తిఘాతమున న, య్యాశరనాథుండు హృదయ మగలంగను జే
ష్టాశూన్యుఁ డగుచు నిలను మ, హాశైలముపోలెఁ బడి గతాసుండయ్యెన్. 1612

గీ. అప్పు డాకసముననుండి యద్భుతముగఁ, గురిసె సుమవృష్టి దుందుభుల్ మొరసె దివిని
జేయఁ దొడఁగిరి సంస్తుతి వేయినోళ్ల, విబుధు లెల్లరు స్కందునివిక్రమంబు. 1613

గీ. యజ్వ లొనరింపఁ దొడఁగిరి యాగములను, దాపసులు చేయఁ దొడఁగిరి తపము లమరు
లారగింపఁ దొడంగిరి హవ్యములను, దారకాసురపీడానివారణమున. 1614

గీ. ఈకుమారచరిత్రంబు నెవఁడు వినునొ
యెవఁడు చదువునొ వినుచునొ యెవఁడు వాఁడు
ఖ్యాతియుఁ జిరాయువును నభయమును సుఖముఁ
గాంతి తార్థసమృద్ధియుఁ గలిగి యుండు. 1615

క. అని చెప్పుటయును భీష్ముఁడు, మనమున సంతోష మొదవ మహనీయ వినం
గను వేడ్క పుట్టె నాకున్, వినిపింపు హిరణ్యకశిపువృత్తాంతంబున్. 1616

వ. అని ప్రార్థించుటయును నాతనికిఁ బులస్త్యుం డి ట్లనియె. 1617

— హిరణ్యకశిపువృత్తాంతకథనము —

సీ. రాజేంద్ర వినుము పూర్వము కృతయుగమునఁ, దైత్యలోకేశుఁడు హిరణ్యకశిపుఁ డనఁగ
ఖ్యాతి కెక్కినదానవాధీశ్వరుఁడు దాఁప, సాహసమున నాద్యుఁ డైనవాఁడు
పదికొండువేలయబ్దములు వాఁ డొనరించె, నీరంబులోనుండి ఘోరతపము
వానితపఃప్రాభవమునకు సంతుష్టి, నెలయఁ బ్రత్యక్ష మై జలజయోని

గీ. దనుజవల్లభ నీతపంబునకు మెచ్చి, వరము నీయంగ వచ్చితి వాంఛ దీయు
మనుటయు హిరణ్యకశిపుఁ డాహ్లాద మొదవ, నెలమిఁ బద్మసంభవుఁ బ్రస్తుతించి పలికె.

సీ. దేవ దేవాసురదేవయోనిమనుష్య, ఖగపశువ్యాళాదికములచేత
ఋషిశాపములచేత విషముచేఁ బంచభూతములచేఁ గ్రిమికీటకములచేత
శస్త్రంబుచేత శస్త్రంబుచేతను నాకైన, శుష్కంబు లైన వస్తువులచేత
మృతి నాకు లేకుండ నేనె నై యుండుటకు, నిద్దుర లేనె నై దిక్పాలురను

గీ. కామమోహాదిశత్రుషట్కమును బాప, ఘాతుకములు నేనె నై సర్వభవములును
నేనె నై వర్తిలంగను నిమ్ము వరము, తలఁచి గల్గించె నేని సత్తపము కీర్తి. 1619

క. అని కోరుటయును జతురా, ననుఁ డట్టులె వరము నిచ్చినాఁడను వీకన్
దనుజేంద్ర మాని తపముఁ, జను మింక నని పలికి చనియె స్వసదనంబునకున్. 1620

సీ. అంతట నావార్త యంతయు నాలించి, చని దేవతలు బ్రహ్మసదనమునకు
దేవ దానవునకు నీ విచ్చినవరంబు, సర్వలోకప్రణాశనకరంబు
గతి యేమి యింక లోకములకు నని మొఱ, వెట్టంగఁ బరమేష్ఠి యిట్టు లనియె
ననిమిషులార వాఁ డొనరించినమహాతప, మున కీకుండఁ దప్పదు ఫలంబు

గీ. కాన నే నట్టివరమును వాని కీయ, వలసివచ్చెను భయ మొందవలదు మీరు
తత్ఫలానుభవం బైనతత్క్షణంబ, యంత మొందించు నతని జనార్దనుండు. 1621

క. అనవుడుఁ దదాజ్ఞఁ గైకొని, యనిమిషు లెల్లరును దివికి నరిగిరి యంతన్
దనుజేంద్రుఁ డఖిలలోకము, లను బాధింపంగ వరబలంబునఁ దొడఁగెన్. 1622

సీ. ఓడించి యాదితేయుల నెల్లరను నింద్ర, సింహాసనమున నాసీనుఁ డయ్యె
హవ్యంబు నమరుల కందనీయక తానె, గ్రసియింపఁ దొడఁగె రక్కసులతోడ
నడవులందుఁ దపంబు నాచరింపఁగనీక, జడదారులను నెల్లఁ జంపసాగెఁ
దనగృహకృత్యంబులను నెల్ల దిక్పాల, కులచేతఁ జేయించుకొనఁ గడంగె

గీ. నంకుశము లేనిమదనాగ మనఁగ జంకు, లేక చరియించుచు సమస్తలోకములను
దన కధీనంబుగాఁ జేసికొనియె నేమి, చెప్పుదు హిరణ్యకశిపునిచేత లింక. 1623

సీ. భానుఁ డై యొకసారి ప్రజ్వరిల్లుచు రేఁగి, పృథ్వీజలం బెల్లఁ బీల్చివైచు
నగ్ని యై యొకసారి భగ్గున మండుచుఁ, గమలజాండము నెల్లఁ గాల్చివైచుఁ

పవనుఁ డై యొకసారి బిట్టుగా వీచుచుఁ, గులశైలముల నెల్లఁ గూల్చివైచుఁ
గాలుఁ డై యొకసారి ఖడ్గంబు ధరియించి, జీవకోటుల నెల్లఁ జీల్చివైచు

గీ. జలధు లై యొక్కపరి ముంచు జగము నెల్ల, నుర్వి యై యొక్కపరి క్రుంగు నుడుగఁ బ్రజలు
గగన మై యొక్కపరి యెల్లకడల నిండు, నిందు వై యొక్కపరి గుప్పు నిసము వాఁడు.

క. సరవర కామక్రోధా, ద్యరిషడ్వర్గాకృతుల నొకప్పుడు గొని యా
సురవైరి ప్రజలయంతః, కరణంబులలోనఁ దూఱి కారియవెట్టున్. 1625

క. ఒకపరి సంతమసం బై, యొకపరి సశనిస్వరూప మొంది రజం బై
యొకపరిఁ రోగ నై యొకపరి, సకలజనంబులను వాఁడు సంకటపఱుచున్. 1626

క. బేతాళుం డై యొకపరి, భూతము లై యొక్కసారి భూరిభుజంగ
వ్రాతం బై యొకపరి ని, శ్చేతస్కులఁ జేయువాఁడు జీవుల నెల్లన్. 1627

క. పూని బహుదైత్యతనువుల, సూనులఁ బెక్కండ్రఁ గాంచి శూరుల నతితే
జోనిధుల వాఁడు చేయును, దానవకులవృద్ధి నొక్కతరుణమునందున్. 1628

క. ఒకపరి ధనదుం డై గు, హ్యకులను శిక్షించు వరుణుఁ డై శాసించున్
సకలపయోధినదీనద, నికరంబుల నొక్కవేళ నిశ్శంకముగన్. 1629

గీ. ఆవిధంబున బహుకాల మరుగు చుండ, దేవతలును మహర్షులు దీను లగుచు
బ్రతుకలే మనుభీతిచే బయలుదేఱి, పోయి శీఘ్రంబ వైకుంఠపురమునకును. 1630

క. శరణాగతరక్షకుఁ డగు, పురుషోత్తమునకుఁ బ్రణామములు చేసి జగ
త్పరిపాలక రక్షింపవె, హిరణ్యకశిపుని వధించి యెల్లజగములన్. 1631

—: నారసింహుండు హిరణ్యకశిపుని వధించుట :—

క. అని వేఁడుకొనుటయును విని, జనార్దనుం డభయ మొసఁగి సకలామరమా
నినికాయమునకు గ్రక్కునఁ, జనుదెంచి హిరణ్యకశిపుసమితిక్షితికిన్. 1632

క. సగము నరాకారంబును, సగము మృగేంద్రాకృతియును సమకూడఁ జిత్రం
బుగ నారసింహతనువున, నగపడుచును నిలిచెఁ దత్సభాంగణసీమన్. 1633

క. ఆనరసింహాకారము, దానవు లెల్లరును జూచి తహతహపడుచున్
మానసములం దపాయము, దానను జనియించు ననెడితాత్పర్యముతోన్. 1634

క. చనుటకు లేచిరి కొందఱు, కనుఁగొను చుండిరి నిశాటకాంతునివదనం
బును గొందఱు పట్టూనం, గను గొందఱు దాని లేవఁ గడఁగిరి సభలోన్. 1635

సీ. ఆవిధంబున సభ యల్లకల్లోల మై, కనుపట్టుచుండంగఁ గాంచి యెదుట
నొకసగ నాజ్ఞను దైత్యయోధుల కద్దాని, సంహరింపఁగ నిశాచరవిభుండు
[illegible] విని తత్పుత్రుఁ డై వైష్ణవ, ప్రహ్లాదుండు లేచి యి ట్లనియె నప్పుడు
తండ్రి [illegible] కాదు దండనార్హము సర్వ, భువనంబులకు [illegible] చూడఁ [illegible]

ఆ. తిరుగు చున్నవారు దీనిలలాటంబు, నందు బ్రహ్మయును బురాంతకుండు
బాకశాసనుఁడును బ్రహ్మర్షులును బిత్రు, దేవతలును సంచరింతురు. 1636

క. శమమును దమమును మతియును, బ్రశమమును దయయు ధృతియు కీర్తియును బ్రజ్ఞా
నము సత్యము కామము ద, ర్పము క్రోధము దీనిలోన భాగులు చుండెన్. 1637

క. మనువులును బ్రజాపతులును, గిరికాననములు నదీప్రకాండములు సుధాబ్ధుల్
మనుజులును బంచభూతము, లును నాదగుదేహమందు లోకంబులు నాన్. 1638

గీ. దానవాధీశ దీనిపాదంబులందు, నుండి యనుపమ సుఖముల నొప్పుచుండు
నిత్యరాజ్యరమాసమన్వితుండ వైన, సేవ్య దేవుని మనమున సేవింపుము. 1639

గీ. ఇంక వీ రని వా రని యెన్న నేల, చెప్పెదను సకలము దీనిలో నిపుడు
జంగమస్థావరము లైన జగము లెల్ల, నాదు దేహంబునందున్న యవి నిజముగ నాకు. 1640

క. అనుటయు దైత్యాధిపుఁ డా, దనుజులకు నుగ్రుఁడై దనుజేంద్రుఁడు నిట్లను
మనుగూడను సభయందు లేఁ, డితఁడు యుష్మత్స్వామి దానిఁ బట్టుఁడనె. 1641

క. అంతటను దైత్యయోధులు, కుంతములు కృపాణములును గొని యార్చుచు గా
లాంతకులువోలె దూఁకిరి, యొంతయు భయ మొదవ నరసింహునిపై కిన్. 1642

ఆ. అపుడు నారసింహుం డాగ్రహంబునఁ జేసి, సింహనాద మడర క్షితితలంబు
కవిసి దైత్యభటనికాయంబు నెల్లను, జీల్చివైచి సభను జెదరఁ గొట్టె. 1643

గీ. అంతట హిరణ్యకశిపుఁ డత్యాగ్రహమున, గన్నుఁగవనుండి విస్ఫులింగములు రాలఁ
బండ్లు పటపటఁ గొఱుకుచు భయదముగను, డిగ్గి సింహాసనమునుండి దిగ్గు రనఁగ.

వ. దండాయుధంబును గాలచక్రంబును విష్ణుచక్రంబును బ్రహ్మాస్త్రంబును శుష్కార్ద్రాశని ద్వయంబును రౌద్రాస్త్రంబును బ్రహ్మశిరోస్త్రంబును హుంకారాస్త్రంబును నారాయణాస్త్రంబును ద్రిశూలాయుధంబును నైంద్రాస్త్రంబును నాగ్నేయాస్త్రంబును శైశిరాస్త్రంబును వాయవ్యాస్త్రంబును మంథనాస్త్రంబును గపాలాస్త్రంబును గింకరాస్త్రంబును గ్రౌంచాస్త్రంబును శక్తియును మోహనాస్త్రంబును శోషణాస్త్రంబును సంతాపనాస్త్రంబును విలాపనాస్త్రంబును గంపనాస్త్రంబును శాతనాస్త్రంబును మహాస్త్రంబును రోధనాస్త్రంబును గాలముద్గరంబును మహాబలాస్త్రంబును సంవర్తనాస్త్రంబును మాయాధరాస్త్రంబును గాంధర్వాస్త్రంబును దయితాస్త్రంబును నసిరత్నంబును నందకంబును బ్రస్వాపనాస్త్రంబును బ్రమథనాస్త్రంబును వారుణాస్త్రంబును బాశుపతాస్త్రంబును నరసింహామూర్తిపైఁ బ్రయోగింప నయ్యస్త్రంబు లన్నియును బ్రదీప్తాగ్నియందు దావాహుతివోలె హుతంబు లయ్యె. 1645

సీ. అంతట దైత్యసైన్యం బంతయును రేఁగి, ముసలంబులును బ్రాసములును గదలు
పాశంబులును గూటపాశంబులును వజ్ర, ములును మహీరుహంబులును గిరులు
ఖడ్గంబులును నులూఖలములు ముద్గర, ములు శతఘ్నులు దండములును శిలలు
నై కొని నరసింహునాకారమ్మునపై బ్రేల్చు, నవి యెల్లఁ దునుకలై భువిని బడియె

గీ. నపుడు దానవభటులెల్ల మంత్రానరుద్ధ, సర్పములు బోలె నేమియుఁ జలువలేక
శిరము లూఁచుచు లోనార్తి జెందు చుండఁ, దత్పరాజయమును జూచి దైత్యవిభుఁడు.

గీ. అనిలచోదిత మైనమారణానలమును, సృష్టి యొనరించి యానారసింహమూర్తి
పైని విడువంగ నార్చ్యుదత్పావకమును, వజ్రి ప్రేరేచి నిజమేఘవాహనముల. 1647

క. అంతటఁ దనదైత్యుల క, త్యంతబలం బొదవ దానవాధిపుఁడు జగం
బంతయును నావరించెడి, సంతమసము గలుగఁ జేసె స్వమహామాయన్. 1648

సీ. ఆయంధకారంబునందు నిశాచర, యోధు లెల్లరు శక్తియుక్తు లగుచు
నాయోధనోత్సాహ మావిర్భవింపంగ, మృగము నిప్పుడె సంహరింతు మనుచు
గజగర్జనంబులు గావించుచును బూని, సకలాయుధములను శక్తులట్లు
చెలరేఁగి యానారసింహునిపైఁ బడి, మడిసి రగ్నిని బడ్డమిడుత లనఁగ

గీ. నంతటను గ్రోధవహ్ని యంతంత కధిక, మగుచు మండుచు నుండ దైత్యాధినేత
ప్రళయమార్తాండుఁ డో యనఁ బ్రజ్వరిలుచుఁ, గనుల నిప్పులు రాల నల్గడలఁ జూచె.

వ. అట్లు హిరణ్యకశిపుండు క్రుద్ధుం డయి విలోకించుటయు నావహప్రవహవివహపరావహసంవహోద్వహపరివహంబు లనుసప్తమారుతంబులు వీవం దొడంగె. దివాకరుండు వైవర్ణ్యముం జెంది యసితధూమంబు విడువం దొడంగె. ఆకసంబునఁ గృష్ణకబంధంబు కానంబడియె. ధూమసన్నిభం బగుసూర్యసప్తకం బుదయించె. శుక్రబృహస్పతులు సోమునకు వామదక్షిణపార్శ్వంబులందు వర్తింపం దొడంగిరి. చంద్రుండు రాహుగ్రస్తుం డై రోహిణీవియోగంబు నొందె. ప్రజ్వలితోల్కాసమూహంబు హిమాంశుని నావరించె. శక్రుండు శోణితంబు వర్షించె. గగనంబునుండి విద్యుద్రూపంబు లగు నుల్కానికరంబులు ధ్వనించుచుఁ బతితంబు లయ్యె. అకాలంబున ద్రుమంబు లన్నియును ఫలపుష్పయుతంబు లయ్యె. లతలు ఫలయుతంబు లయ్యె. పుష్పంబునందుఁ బుష్పంబును ఫలంబునందు ఫలంబునుం బుట్టె. పుష్పంబులు నిమీలనోన్మీలనహాసరోదనజ్వాలాసహితంబు లై ధూమాకారముం బడసె. దేవతాప్రతిమలు భయంకరంబుగాఁ గానంబడియె. గ్రామ్యపక్షిమృగంబు లారణ్యకపక్షిమృగసమేతంబు లై యేడ్వం దొడంగె. నదులు కలుషోదకంబు లయ్యె. దిక్కులు రక్తరేణువ్యాప్తిం జెంది యప్రకాశంబు లయ్యె. పూజార్హంబు లగువానస్పత్యంబులు పూజితంబులు కావయ్యె. మహీరుహంబులు వాయువేగంబున నిహతంబు లై పడి ప్రణామంబులు గావించుచుండె. సర్వభూతంబులకును ఛాయ లేదయ్యె. హిరణ్యకశిపునిభవనభాండాగారాయుధాగారంబులపైని మధువు నివిష్టం బయ్యె. ధాత్రి కంపించె. సర్పంబులు వక్త్రంబులనుండి విషంబు గ్రక్కుచు నగ్నిలోన దూకం దొడంగె. వాసుకితక్షకకర్కోటకధనంజయైలాముఖకాళియమహాపద్మంబు లనుసప్తనాగంబులును శుద్ధాంగుండును [illegible]శ్వజాండును సహస్రశీర్షుండును నగుశేషుండును గంగాకౌశికీసరయూయమునా[illegible]కృష్ణాగోదావరీవేణాతుంగభద్రాచర్మణ్వతీసింధునర్మదావేత్రవతీగోమతీ

పరిస్ఫీతపనాప్రముఖనదులును శోణలౌహిత్యప్రముఖనదంబులును జంబూద్వీపా ద్వీపంబులును మగధవంగకళింగసుహ్మమల్లవిదేహ [illegible] కోసలసౌరాష్ట్ర బాహ్లీకసౌరాష్ట్రాభీరభోజపాండ్యవంగకేరళకేరళప్రముఖదేశంబులును [illegible] బును గైలాసశిఖరాకారంబును నగరవైనతేయభవనంబును [illegible] నుజయశైలంబును సువర్ణమయప్రమమోపేతం బగుమలయపర్వతంబును [illegible] మయశృంగశోభితంబును నప్సరోగణసేవితంబును [illegible] పర్వతంబును గుంజరపర్వతంబును మహానేమియను [illegible] వత్పర్వతంబును వారాహపర్వతంబును షష్టిసహస్రపర్వతనివాసం [illegible] బును యక్షరాక్షసగంధర్వాదినిషేవితకందరంబును హేమమయంబగు [illegible] తంబును గైలాసపర్వతంబును త్రిశృంగపర్వతంబును మందరపర్వతంబును [illegible] పర్వతంబును భద్రప్రస్థపర్వతంబును [illegible] ప్రజాపతియను దేవాభ పర్వతంబును వాలుకాగిరియను [illegible] లంబును మొదలగు పర్వతంబులును వైఖానసహ్రదంబు మానసహ్రదంబు మొదలగు సరస్సులును సప్తసాగరంబులును నరకాసురనివాసస్థానం బగుప్రాగ్జ్యోతిషపురంబు మొదలగు పురంబులును గంపితంబు లయ్యె. కపిలాదిమహర్షులును ఖేచరులును [illegible]వాసులును రుద్రగణంబులును క్షోభితు లైరి. 1650

ఆ. అట్లు లుగ్రుఁ డై నిశాటాధిపతి యొక, కేలఁ బాల్చి తీక్ష్ణశూల మొక్క-
కేల గదను బట్టి గిరగిరఁ ద్రిప్పుచు, నానృసింహమూర్తి పైని నడిచె. 1651

ఆ. అప్పు డొడిసి పట్టి యాదైత్యనాథునిఁ, జెదర కంత నానృసింహమూర్తి
దారుణంబు లైనతనగోళ్లచేతను, జీల్చివైచె రెండు చీలికలుగ. 1652

సీ. అంతట నేతెంచి యంబుజోద్భవుఁడును, హరుఁడును ఋషులును నసిమిషులును
నరసింహమూర్తి కొనర్చి సాష్టాంగవం, దనములు నిలిచి తత్పార్శ్వములను
దండ్రి భవత్ప్రసాదమున లోకము లెల్ల, నిలిచె దైత్యులబాధ తొలఁగిపోయె
శిష్టరక్షణదుష్టశిక్షణములు చేయ, నావిర్భవించినహరివి నీవు

గీ. నీప్రభావంబు తెలియంగ నేర రెంత, వారలును దేవ మే మెంతవార మింక
నిన్ను నుతియింప మా కెల్ల నీవ కాదె, యాపదుద్ధారకుఁడవు దేవాదిదేవ. 1653

ఆ. అని నుతించు చుండ నాకసముననుండి, కురిసెఁ బుష్పవృష్టి విరిసె వనులు
నిర్మలంబు లయ్యె నీరధుల్ నదులును, దెసలు వెలిఁగె నభము తేజరిల్లె. 1654

క. అంతటఁ బ్రసన్నుఁ డై దై, త్యాంతకుఁడు వరంబు లొసఁగి యజముఖదివిష
త్సంతతుల కెల్ల వెంటనె, యంతర్ధానంబు నొందె నాశ్చర్యముగన్. 1655

గీ. అని వచించుటయును భీష్ముఁ డాత్మలోన, విస్మయము నొంది మహనీయ విష్ణుమహిమ
నాలకించుట ధన్యుఁడ నైతిఁ జెప్పు, మంధకాసురదమనవృత్తాంత మింక. 1656

వ. అని ప్రార్థించుటయుఁ బులస్త్యుం డాతని కిట్లనియె. 1657

—: అంధకాసురదమనవృత్తాంతకథనము :—

సీ. అధిప యంధకుఁ డనునసురుఁ డొక్కఁడు మున్ను, బహువత్సరములు తపంబు చేసి
పడసి వరంబులు పరమేష్ఠివలనను, సంచరించుచును స్వచ్ఛందముగను
జని రజతాచలంబున నొక్కదినమునఁ, బతియుక్తయైనపార్వతినిఁ జూచి
యాశ్చర్య మొంది యయ్యమరూపమునకు లోఁ, గదురంగ మోహ మాగౌరిపైని
గీ. నప్పు డేమియుఁ జేయంగ నలవిగామిఁ, దనపురంబున కేతెంచి తత్క్షణంబ
సచివులను గూడి మంత్రంబు సలిపి యామె, నెనయుటయె యుక్త మని నిర్ణయించితుదకు.
గీ. ఆమహాకార్యమునకు నభ్యంతరంబు, గలుగకుండంగ నాదితేయులను హరిని
హరుని సమయింప నెంచి సైన్యంబుతోడ, మొట్టమొదటను స్వర్గంబు ముట్టడించె.
ఆ. అట్లు ముట్టడించి యమరాలయంబును, దేవతలను బాఱిపోవఁ గొట్టి
వశము చేసికొనియె స్వర్గసామ్రాజ్యంబు, నంధకాసురుఁడు మదాంధుఁ డగుచు. 1660
క. అంతట దేవత లెల్లరు, సంతాపముఁ జెందుచును వెసన్ హైమవతీ
కాంతునికడకుం జని నిజ, చింతాకారణము మనవి చేసిరి యంతన్. 1661
క. స్మరహరుఁ డంధకరాత్రిం, చరునిదురాశయము నెఱిఁగి సత్వర మతనిన్
బరిమార్ప నెంచి నిజగణ, పరివారం బెల్లఁ దన్నుఁ బరివేష్టింపన్. 1662
క. కరములు ముఖములు వెలయఁగఁ, బరిగణనాతీతముగను బ్రళయాగ్నివలెన్
బురణించుచును గుశస్థలి, కరుదెంచెఁ బ్రచండభైరవాకారముతోన్. 1663
క. చనుదెంచి యట్లు భైరవ, తనువును దాల్చి పినాకధరుఁ డంధకశా
సనమును గావించుట కై, కనుఁగొను చుండంగఁ దగినకాలము నంతన్. 1664
సీ. శంభుఁ డేతెంచినజాడ నెఱింగి వీ, రావేశమున వచ్చి యంధకుండు
తద్రుద్రగణమును దల్లడిల్లఁగఁ గొట్టి, శరపరంపర నేసె హరునిమీఁద
హరుఁడు తచ్ఛరముల నన్నింటిఁ దెగటార్చి, బాణవర్షము వానిపైనిఁ గురిసె
నంతట నంధకు డపగతచాపుఁ డై, భగ్నంబు గాఁ దనబలము లెల్ల
గీ. నుఱికి భూతలమునకు నత్యుగ్రుఁ డగుచుఁ, బరువునను వచ్చి శర్వునిపాణి నున్న
చాపమును లాగికొని దానఁ జంద్రధరునిఁ, గొట్టె నాదెబ్బచే నేలఁ గూలె శూలి.
ఆ. అట్లు శూలి పతితుఁ డగుటయు ధరపైని, వడఁకె భుజగములు వారినిధులు
దాఁటె వేల యొఱగె ధరణీధరంబులు, బెదరి నిలువఁబడిరి త్రిదశు లెల్ల. 1666
ఆ. అంతలోనె రుద్రుఁ డవబోధమును జెంది, లేచి యెఱ్ఱపడఁగ లోచనములు
క్రోధవహ్నివలనఁ గొనికేలఁ బరశువు, పాఱఁజూచె వ్రాల్గుప్రక్కలందు. 1667
సీ. అప్పు డంధకుఁ డాత్మమాయాకృతాంధ, తమసమగ్నంబు గావించి ధరణి నెల్లఁ
[illegible] నొరులకుఁ దాను గుప్తియఁ, దోఁచఁగ నస్త్రౌఘవర్షంబు మృడునిమీఁద,
గీ. [illegible] నరుఁ డై, భాసిల్లుచు నేఁగుదెంచి భాస్కరుఁ [illegible]
[illegible] గ్రాసము [illegible] 1668

క. అంతట మాయాతిమిరం, బంతంబును బొంద నంధకాసురుఁ డెదుటన్
గుంతమును బట్టి నిలిచి ల, యాంతకుఁ డెదుఁ గాంచి జేసె సంహారము ఘనిన్. 1670

సీ. ఆదైత్యుఁ డగపడినంతనె పరశువు, చేతఁ గొట్టెను వాని శిరము త్రుంచు
పడినవెంటనె తనపైఁ గుఠారము దాన్, బట్టి వాఁ డిరుఁగేల నిట్టె విఱిచెఁ
గని యది విస్మయంబున శూలి వానిదే, హము తూట్లు పడఁ ద్రిశూలమునఁ బొడిచె
నాపోటునను గాఱు నస్రంబు పుట్టి రం, ధకు లసంఖ్యములుఁ బ్రత్యక్షముగను

గీ. నొకటి యొనరింప బోవంగ నొకటి యయ్యె, నేమి యిది యని శివుఁ డెద నెంచు చుండ
నంతలో యుద్ధ మొనరించునవని యెల్ల, నంధకాసురమయ మయ్యె నద్భుతముగ.

వ. అది యంతయు లోకోపద్రవకరంబు గాఁ గనుపట్టుటయు మహేశ్వరుండు తద్రుధిర
పానంబు గావింప మాహేశ్వరి బ్రాహ్మి శౌరి ఐంద్రి ఆగ్నేయి వాయవ్య శంఖిని
తైత్తిరి సౌరి సౌమ్య శివదూతి చాముండ వారుణి వారాహి నారసింహి వైష్ణవి
విభావరి శతానంద భగానంద పిచ్ఛిల భగమాలిని బల యతిబల రక్త సురభి ముఖ
మండిత మాతృనంద సునంద బిడాలి శకుని రేవతి మహాపూర్ణా శ్రీషట్టిక యను
మాతృకలను సృజించి వార లెల్లరును దద్రక్తపానంబు గావించు చుండఁ బాశుప
తంబుచేఁ దదుదితాంధకాసురుల నెల్ల సంహరించి త్రిశూలంబుచే మాయావి యగు
నయ్యంధకాసురునిమేను విదళింపం దొడంగె. 1672

గీ. అంత మాతృక లెల్లఁ దదంగగళిత, రక్త మంతయుఁ గడువారఁ ద్రావు చుండ
నంధకుండు రక్తశూన్యుఁడై యవని వ్రాలి, యీశ రక్షింపు మని వేఁడ్కి యేడ్వఁ దొడఁగె

క. శరణాగతరక్షకుఁ డగు, పరమేశ్వరుఁ డాతనిం గృపామతిని గణే
శ్వరపదమునఁ జేరిచి భృం, గిరిటి యనెడుపేరు వెట్టెఁ గీర్తింప సురల్. 1674

వ. అని చెప్పుటయు భీష్ముండు సంతసించి స్వామీ పుణ్యావహంబును నక్షయ స్వర్గఫల
ప్రదంబును బూర్వాచరితంబును సర్వవర్ణసాధ్యంబును లోకోద్ధారకంబును నగునుత్తమ
ధర్మంబు నెఱింగించి నన్ననుగ్రహింపు మని ప్రార్థించుటయు నాతనికిఁ బులస్త్యుం
డి ట్లనియె. 1675

—: పంచాఖ్యానకథనము :—

క. అడిగితివి మంచివిషయము, నడుగంగా నిట్లె మున్ను వ్యాసుని శిష్యుల్
నుడివె నతండు ప్రహర్షం, బెడఁదను గదురంగ వారి కీచందమునన్. 1676

క. పితృసంసేవనవిధియుం, బతిసేవయు సర్వజనసమత్వము నద్రో
హతయును హరిభక్తియు నను, క్రతువుల కైదిటికి సాటి గానము జగతిన్. 1677

వ. యథాక్రమంబుగ నొక్కొక్కదానిమాహాత్మ్యంబుఁ జెప్పెద నాకర్ణింపుఁడు. 1678

క. తలిదండ్రుల శుశ్రూషను, బలుపుటచేఁ గలుగుమహిమ సవనంబులచేఁ
గలుగదు తీర్థాటనమునఁ, గలుగదు కలుగదు మఱి తపఃకర్మములనన్. 1679

క. తలిదండ్రులె స్వర్గంబును, దలిదండ్రులె పరమతపము ధర్మము లెల్లన్
దలిదండ్రులె వేదోక్తులు, దలిదండ్రులె ముఖ్యదేవతలు తనయులకున్. 1680

క. తలిదండ్రు లెవనిసేవల, వలన సుఖింతురో యతండు వారాణసిలో
పల ననుదినమును గంగా, జలమున మునిఁగినఫలంబు సంప్రాపించున్. 1681

ఆ. తెలిసికొనిన సర్వతీర్థరూపిణి తల్లి, తండ్రి సర్వదేవతామయుండు
వారిసేవ చేయువాఁడు కృతార్థుండు, గాక మఱియొకండు కాఁగలండె. 1682

క. తలిదండ్రులకు నమస్కృతి, సలిపెడునపు డెవనిశిరము జానువులు కరం
బులు నేల కంటు చుండునొ, బలుసులువుగ వాఁడు బ్రహ్మపదమున కంటున్. 1683

క. జననీజనకుల కెవ్వం, డొనరుచునొ ప్రదక్షిణంబు నుర్వీచక్రం
బున కెల్లఁ బ్రదక్షిణముం, బొనరించినయుత్తమోత్తముఁడు వాఁడె యగున్. 1684

క. తలిదండ్రులపాదాబ్జం, బులధూళి క్షణంబు మేనఁ బూసికొనినవా
రలు పూసికొందు రప్పుర, సలకుచకుంకుమరజంబు సతతము మేనన్. 1685

క. తలిదండ్రులచరణాబ్జం, బులు గడిగి తదంఘ్రితీర్థమును ద్రావెడివా
రలు కోటిజన్మసంభృత, కలుషంబులు రూపుమాపఁగలపుణ్యాత్ముల్. 1686

గీ. చలుపునొ యెవండు తల్లిదండ్రులకుఁ దృప్తి, బోషకత్వమువలన శుశ్రూషవలన
వాఁడె ధన్యుఁడు పరమపావనుఁడు వాఁడె, యొక్కజన్మంబులో ముక్తి నొందు వాఁడె.

క. జననీజనకుల నెవ్వం, డనఁగూడనిమాట లనునొ యతఁ డాప్రళయం
బును ఘోరనరకకూపం, బున నేడ్చుచు నుండుఁ బ్రాణములు పోవమికిన్. 1688

క. జననీజనకులు భోజన, మొనరింపకమున్నె మెక్కు చుండునొ యెవఁడా
తనయాధముఁ డాకల్పాం, బును గుంభీపాకనరకమునఁ బడి యుండున్. 1689

క. బలహీను లకించను లం, ధులు రోగులు వృద్ధు లగుచు దురపిలుతలిదం
డ్రుల పీడనాడినదుష్టునిఁ, గలకాలము నరకవహ్ని కాల్చుచు నుండున్. 1690

క. పితృపోషణముం జేయని, సుతుఁ డుద్భవ మొందు నంత్యజాలకులమందున్
వితత యగుఁ బూదిం బోసిన, ఘృతముగతిన్ వానిపూర్వకృతసుకృతంబుల్. 1691

చ. అమరఁగ భూప్రదక్షిణసహస్ర మొనర్చునుగాక సర్వతీ
ర్థములను గ్రుంకఁగా కఖిలదైవములన్ భజియించుఁగాక యే
క్రమమున నైనఁ దత్ఫలము గల్గనేరదు తల్లిదండ్రులన్
సముచితసేవనంబునఁ బ్రసన్నులఁ జేయనియట్టివానికిన్. 1692

వ. మున్ను ధాత్రీతలంబున నరోత్తముం డనుతపస్సంపన్నుం డగునొకబ్రాహ్మణుండు వృద్ధు లగుమాతాపితలం బరిత్యజించి తీర్థయాత్ర గావింప దేశాంతరంబునకుం జని తత్పుణ్యతీర్థంబులం గ్రుంకుచుఁ బ్రతిదినంబును దనయార్ద్రచేలంబు లాకసంబున నిలిచి యెండుచుండుటకుఁ దా నాశ్చర్యముం జెంది తపఃప్రభావంబున నన్నుఁ బోలంగలవాఁ డీలోకంబున నెవ్వండును లేఁ డని విఱ్ఱవీఁగుసమయంబున నుప్పరంబునం బోవుచు

[illegible] ముఖంబున [illegible] క్రోధానలజ్వాల
మానలోచనుండై [illegible] దృష్టి [illegible]
భస్మీభూతంబై భూమిపయిం [illegible] అది [illegible]
[illegible] నిలుచుటయు [illegible] 1693

క. ఆక్షేపమతితి [illegible] భావముక [illegible]
క్రోధవయుం [illegible] 1694

ఆ. అగ్రవంశజన్మ యతికోపము [illegible]
సరెగి నీవు వలకిన [illegible] తెల్లం [illegible] 1695

క. అనుచుం [illegible]
బునకుం జని [illegible] 1696

ఆ. [illegible]
రమ్మ నాకు [illegible] తెలుపవలయు నీవు [illegible] 1697

క. అనుటయు నాతండు [illegible] నను [illegible] వలసినకే యి
ట్లనియెను భూసుర యుంపము, చను [illegible] యుండినవో [illegible]

క. నావుడు నరోత్తముండు కో, [illegible] బిట్టు లనియెను ధాత్రీ
దేవుండు పిలిచినవెంటనె, రావై తివి శ్వపచ [illegible] 1699

వ. అనుటయు నమ్మూర్ఖుండు సవినయంబు గా నరుడెంచి. 1700

క. కోపింపం బోవకుము నీ, కోపము [illegible]
రేపులు మాపులు పితృసే, వాపరవశవృత్తులైన [illegible] 1701

క. అంబరమున నీస్నానప, టంబులు నిలుచుటయు నొందుటయు [illegible]
లంబున నాకడ కీవు జ, వంబున వచ్చితివి గగనవాణి తెలుపంగన్. 1702

గీ. కాని యిది యుక్తకాలంబు గాదు నాకు, మాటలాడుచు నీతోడ మసలుటకును
దల్లిదండ్రులు భుజియించుతరుణ మయ్యెం, గాన నీవు పతివ్రతకడకుం బొమ్ము. 1703

క. అనవుడు నాతనిమాటలు, విని విప్రుం డాత్మగాథ వినుచుటచేతన్
మనమున విస్మయ మొందుచుం, గను చుండంగ వాని వాండు గ్రక్కునం జనియెన్.

చ. చనుటయు వాండు వెంటనె ద్విజన్ముం డోకం డరుదెంచి తన్నికే
తనముననుండి భూసురవతంసము చూపెద సాధ్వీమందిరం
బును జనుదెమ్ము శీఘ్రముగం బోదము నాంగ నరోత్తముండు వా
నిని గని సంశయం బెద జనింపంగ ని ట్లడిగెన్ మృదూక్తులన్. 1705

ఆ. స్వామి నీముఖాంబుజంబున శోభిల్లు, బ్రహ్మవర్చసమున బ్రాహ్మణుండ
వనుచుం దోంచె నంత్యజునియింట నీ వేల, యుంటి వయ్య చెప్పు మున్న తెఱంగు.

చ. అనవుడు నాతండి ట్లనియె నగ్రకులోద్భవ రమ్ము ముందు నీ
మనము కలంత చెందినక్రమంబునం గన్పడు చుండె సాధ్వీద

ర్చన మొనరించెదఁ గలుగు శాంతి సదంపదీ నావిశేషముల్
గనుఁగొనవచ్చు నిచ్చటనె కాలముఁ బుచ్చఁగరాదు రిత్తగన్.

క. అనవుడు నాతవి వెంటనె, చనుచు నరోత్తముఁడు దేవ సాధ్వీచరిత్రం
బును వినిపింపుము నాకున్, విన వేడుక గల్గె నాఁగ ద్విజుఁ డిట్లనియెన్. 1708

క. వనితలలోనఁ బతివ్రత, యు నదులలో జహ్నుపుత్రియును మనుజులలో
జనపతియును ద్రిదశులలో, వనజాక్షుండును వరిష్ఠవస్తువులు సుమీ. 1709

గీ. భక్తిచే శ్రీపతినిఁబోలె భయముచేత, క్షితిపతినిఁబోలెఁ బ్రేమచే సుతునిఁబోలె
భర్త ననిశంబుఁ గొలిచెడిభాగ్యవతియె, సాధ్వి యని గుర్తెఱుంగుము స్వాంతమందు.

గీ. సేవ చేసెడివేళ దాసియును సురత, సౌఖ్యమునఁ దేల్చునపుడు వేశ్యయు విపత్తు
పుట్టుతఱి మంత్రియును భుక్తి పెట్టునపుడు, జననియును నయి వర్తించు సాధ్వి పతికి.

క. మనమున వాక్కునఁ గాయం, బున భర్తకు మాఱు చేయఁబోవదు పతిభో
జన మొనరించినపిమ్మటఁ, దిను నాతనిపాత్రమునఁ బతివ్రత యెపుడున్. 1712

క. మానము నవమానమును స, మానంబుగఁ జూచుకొనుచు మాత్సర్యము లో
నూనక యెవ్వరియెడలను, దాను బ్రవర్తించు సతి ముదంబున సతమున్. 1713

గీ. అన్యపురుషునిఁ దండ్రిగా ననుజునిగను, దనయునిగఁ జూచు చుండు సంతతము సాధ్వి
పతిపితృకులద్వయంబును భద్రముగను, నుభయలోకంబులందును నోము నామె.

గీ. మరణ మొందినఁ బట్టదు మరల సాధ్వి, పుట్టునెడలను నేకతంబునను నైన
నామహాభాగ కగు సార్వభౌముఁ డేని, యోగవిభ్రష్టుఁ డేని యీయుర్వి భర్త.

గీ. భర్తతోడను గూడియె పడయఁగలుగు, స్వర్గమునుగాని లేక మోక్షమునుగాని
మగనిపాదాంబుజములందుఁ దగులుకొనిన, చిత్తభృంగంబుగలిగినచిగురుఁబోఁడి.

క. అని చెప్పుచు శీఘ్రంబుగఁ, జనుదెంచి నరోత్తమునకు సాధ్వీగేహం
బును జూపి యదృశ్యత్వం, బును జెందె క్షణంబులోన భూసురుఁ డంతన్. 1717

వ. తనకడం గనంబడు చుండు బ్రాహ్మణుండు మాయ మగుటకు విస్మయంబు చెంది యతండు చెప్పినచొప్పున నప్పతివ్రతయింటికిం జనుటయు నాశుభాదేవి పతియాజ్ఞం గైకొని యతిథిసత్కారంబు చేయ ద్వారదేశంబున కరుదేర నంత నానరోత్తముఁ డాయమం జూచి. 1718

క. నీవలన ధర్మ మెఱుఁగం, గా వచ్చితి నేను సాధ్వి తెల్మదేవుండన్
నావలసినపని ముందుగ, నీ వొనరించిన సపర్య నేఁ గైకొందున్. 1719

చ. అనుటయు నాపతివ్రత ద్విజాగ్రణి నాపతిమాన లేక యే
పనియునుగాని నే నొనరుపంగ స్వతంత్రను గాను భర్తయా
జ్ఞను గొని వచ్చి నీకుఁ గలసంశయముం బెడబాపుదాన నా
[illegible] మీవు దూరక వ్యర్థము చేయఁ బోకుమా. 1720

క. అనుటయు నీయాతిథ్యముఁ, గొనుటకు రాలేదు నేను కోమలి విప్రా
జ్ఞను నెఱవేర్పఁగఁ బతియా, జ్ఞను గోరెడివిన్ను వలదె శపియింపఁగన్. 1721

క. అని రోషభీషణంబుగఁ, గనుటయు నాసాధ్వి నేను గాను బకంబన్
జనుము తులాధారునికడ, కని లోనికిఁ జనియె విప్రుఁ డబ్బురపడఁగన్. 1722

క. అంతటను దన్నికాయ్యా, భ్యంతరమునుండి యొక్కయవనిసురుఁ డ
త్యంతరయంబున రాఁ దన, యంతికమున కతనిఁ జూచి యతఁ డిట్లనియెన్. 1723

గీ. బ్రాహ్మణోత్తమ దేశాంతరంబునందుఁ, గలిగినట్టివిశేష మేకరణిఁ దెలిపి
కొనియె నీయమ చిత్రంబుగొలిపె నాకుఁ, దెలుపు మాకారణము నీకుఁ దెలిసె నేని.

క. అనవుడుఁ బుణ్యవిశేషా, జ్జనమున నుదయించు నిట్టిశక్తులు నీ కే
మని చెప్పుదు నని బ్రాహ్మణుఁ, డనుడు నరోత్తముఁడు మరల నాతని కనియెన్.

క. నారీమణి నన్నుఁ దులా, ధారునికడ కరుగు మనియెఁ దద్వృత్తాంతం
బారసితి వేని భూబ్రం, దారక వచియింపు మన నతం డిట్లనియెన్. 1726

క. వినుము తులాధారుఁడు నాఁ, దనరు వణిగ్జనుఁ డొకండు దా నమ్ముటయున్
గొనుటయు ననువ్యాపారము, నొనరించుచు ధాత్రి నుండె నుత్తమరీతిన్. 1727

క. తా నెంతనష్ట మగునపు, డేనియు ననృతంబు లేశ మేనియు నోటన్
రానీయఁడు మోసము సుం, తైన నొనర్పండు తూఁచునప్పుడు తులలోన్. 1728

క. అని యాతనిచరితంబును, వినుచుచు నాబ్రాహ్మణుండు విస్మయ మొదవన్
దనవెంట నతనిఁ దోడ్కొని, చనియెఁ దులాధారుఁ డుండుసదనంబునకున్. 1729

వ. అట్లు తోడ్కొని చని యాబ్రాహ్మణుం డచ్చటన యంతర్ధానంబు నొందె.

గీ. అంతట నరోత్తముఁడు క్రియావ్యగ్రుఁ డైన, యావణిగ్వల్లభునిఁ జూచి యర్యవర్య
తెలిసికొనఁగను గోరి నీవలన నేను, ధర్మమును వచ్చినాఁడను ధరణిసురుఁడ. 1731

వ. అని వచియించుటయుఁ దులాధారుం డాతని కిట్లనియె. 1732

గీ. బ్రాహ్మణోత్తమ నీతోడఁ బలుక నిపుడు, లేశ మేనియు విశ్రాంతి లేదు నాకు
నరుగు మద్రోహకునికడ కతఁడు నీకు, బకవధాదికథాకలాపములు దెలుపు. 1733

క. అని పలికి తులాధారుఁడు, తనపను లొనరించుకొనఁగఁ దా నున్ముఖుఁ డ
య్యె నరోత్తముండు దావ, చ్చినపని నెఱవేఱునికిఁ జింత వహించెన్. 1734

గీ. ద్విజుఁ డొకఁడు వచ్చి యపుడు తద్గృహమునుండి
బ్రాహ్మణోత్తమ నావెంట రమ్ము మనము
పోద మద్రోహకునిగృహంబునకు ననుచు
నతనిఁ దోడ్కొని చను చుండె నాద్విజుండు. 1735

ఉ. స్నానము లేదు సంధ్య యొనరింపదు కాఁగఁ గాదు దేవతా
ధ్యానము లేదు కూరపితృతర్పణ మంతకుమున్నె సున్న నె

ష్మోళికి శుద్ధి సేమ పయి మే లగుపుట్టమునూడఁ గాన మె
ద్దానను నీకె కల్లు మదుదంత మెఱుంగుమహాత్త్వ మేర్పడెన్. 1736

ఆ. తెలిసె నేని నీకుఁ దెలుపుము నిన నాకుఁ, బోడమె నెడఁదఁ గోర్కి భూసురేంద్ర
యనుచుఁ జెప్పఁ బోకఁగ నన్నరోత్తముని కి, ప్పుడి వెంట నున్న బ్రాహ్మణుండు.

క. సమభావమువలనను సత్యమువలనను నతఁడు గెలిచె నఖిలజగంబుల్
సమకూడె నతని కాత్మ, ర్మమునఁ ద్రికాలంబుతు లెఱుఁగుమహిమము వింటే. 1738

క. అమృతముకంటెను బాపం, బును సత్యముకంటెఁ బుణ్యమును సమభావం
బునకంటె నూర్ధ్వలోకం, బును వేఱ యొకండు లేదు భూసురవర్యా. 1739

క. అరిమిత్త్రోదాసీనులు, సరిగను నుండుదుకొ మెవనిన్వాంతమునకు నా
పురుషునికంటెను నన్యుఁడు, తెరియింపంజేయలేఁడు తనవంశములన్. 1740

క. సమభావునియెడ ధైర్యము, శమము నలోభమును దమము స్థైర్య మనాల
స్యము సత్యమును ననాశ్చ, ర్యము మున్నగుగుణము లెల్ల నధివసియించున్.

క. ఆకతమున నాతఁడు పర, లోకంబునయందు నాగలోకమునందున్
నాకంబునందుఁ గలుగు న, నేకవిశేషములు సతము నెఱుఁగుచు నుండున్. 1742

క. ఆపురుషునిదేహంబున, శ్రీపతి సతతంబు నధివసించుచు నుండున్
లోపల వెలుపల వెలిఁగెడి, దీపంబులుబోలె నాత్మదీప్తులు మెఱయన్. 1743

క. వానికి సమానుఁ డితరుఁడు, గానంగారాఁడు వాఁడె కనుల కెదురు గాఁ
గానఁబడు ధర్మదేవత, వానివలన ముజ్జగములు వహింపఁబడున్. 1744

గీ. అనుడు నాబ్రాహ్మణున కిట్టులనియె నతఁడు, సంశయము తీఱె నీదుభాషణమువలన
నింక నద్రోహకునివృత్త మెఱుఁగఁ జేయు, మనుటయును నాతనికి నిట్టు లనియె నతఁడు.

క. కలఁ డొక్కరాజపుత్త్రుం, డిలలోపల మున్ను వాని కింద్రునకు శచీ
లలనయును గామునకు రతి, కలకంఠియుఁబోలె నొక్కకామిని యుండెన్. 1746

క. సుందరు లై నవిశంబిను, లందఱిలో సుందరాంగి యయి శోభిలుటన్
సుందరి యనుపే రిడి రా, యిందుముఖికి నామెయంద మేమని చెప్పన్. 1747

క. తన ప్రాణముకంటెను నా, వనజానన నాతఁ డెక్కువగఁ జూచుకొనం
గను దొడఁగె నట్టిజనమ్మా, హీని దొరకిన నట్లు కాదె యెవ్వని కైనన్. 1748

గీ. అట్టు లుండఁగ నొక్కనాఁ డతఁడు దైవ, వశముచే వీడి సతి నర్ధవత్సరంబు
వఱకుఁ బరదేశమున నుండవలసినట్టి, విధి తటస్థించుటనుజేసి వెతను జెంది. 1749

ఉ. ఎక్కడ నుంతు నాకలికి నెవ్వని నే మని విశ్వసింతు నా
చక్కెరబొమ్మసోయగము సంయమి కైన విరాళిగొల్పు నా
చక్కట దిక్కు గానఁబడ దాయెను బోవక తప్పదాయె వం
చొక్కతెనిన్ వసింప వచ్చు నొక్కయుపాయము దోఁచె వానికిన్. 1750

క. ఇంతట నతఁ డద్రోహుని, చెంతకుఁ దనయింటిలోని చేటి సుకేను
గ్గ్రంత యెఱిఁగించి నాసతి, నుంతును నీకడను బ్రాహ్మణోత్తమ యనుచున్. 1751

గీ. అతఁ డత్యంతవిస్మయోపేతుఁ డగుచు, నృపతనయ నీకు నేను నీకెట్లు కేశ
మెట్టిబాంధవుఁడను గానియట్టివాఁడ, నాకడను నీసతిని నుంచ న్యాయ మగునె. 1752

క. అనుటయు నారాజసుతుం, డనఘా నీవంటియోగ్యుఁ డిపుడిట నెవ్వా
డును లేఁడని విని వచ్చిన, నను విముఖునిఁ జేసి పనుప న్యాయమె చెపుమా. 1753

వ. అని వచియించుటయు నద్రోహుం డిట్లనియె. 1754

క. ఈయూరు బహుళపిద్ద, ప్రాయము నీయతివ దివ్యభామిని ధాత్రీ
నాయకనందన యెవ్వఁడు, నీయువిదను గావఁ గలఁడో నీవే చెప్పుమా. 1755

క. అని యద్రోహుం డాడుట, యును రాజసుతుండు నీకె యుచితజ్ఞుఁడ వే
మొనరించిన నోనరింపుము, వనితామణి నీకె యొప్పగించితి మహాత్మా. 1756

క. అని సాష్టాంగంబుగ నా, తనిపాదంబులకు నెఱఁగి తరుణీమణి నా
తనివచనంబును దాఁటకు, మని యాజ్ఞాపించి యేఁగె నతనిపురమునకున్. 1757

క. అంత నదిమొదలుకొని త, త్కాంతాసంరక్షణైకకార్యధురీణ
స్వాంతుం డై యద్రోహుం, డెంతయు మెలఁకువను దినము వెడలుపఁ బోషించెన్.

గీ. పగలు తన మేని యామెను బాయకుండ, వేచికొనియుండు మఱి రాత్రివేళఁ దనదు
నువిద నొకప్రక్క నాయింతి నొక్కప్రక్క, నుంచుకొని మధ్యమున శయనించు నతఁడు.

సీ. ఆనితంబినిదేహ మంటినప్పు డతండు, తనయక్కతను వంటె నని తలంచు
నాభామినికుచంబు లంటినప్పు డతండు, తనతల్లిచను లంటె నని తలంచు
నాచామపాదంబు లంటినప్పు డతండు, తనపుత్రికా క్ష్మంటె నని తలంచు
నాకొమ్మహస్తంబు లంటినప్పు డతండు, తనస్వసకే లంటె నని తలంచు

గీ. దాన నతనికి స్వప్నమం దేని కలుగ, దాయె మోహంబు తత్సుందరాంగిపైని
బుట్టుసంకల్పములజాడఁ బట్టి కాదె, యింద్రియములప్రవర్తనం బెంచి చూడ. 1760

గీ. అట్లు నిష్కల్మషాత్ముఁ డై యాతఁ డుండ, నెవరెవరో సుందరిని వీఁడు తవులుకొనియె
ననుచు నూ రెల్ల నట్టుడికినట్టు లుడికె, కలదె లోకంబునకు బుఱ్ఱకాకలచింత. 1761

ఆ. అజనాపవాద మద్రోహకుఁడు సైఁచి, జాల తుండియును నృపాలపుత్రుఁ
డరుగుదెంతు ననినయవధి వచ్చెడిదాఁక, నెదురు చూచు చుండె నింతలోన. 1762

ఆ. ఆఱునెలలు గడచినంతనె వెంటనె, వచ్చి రాజసుతుండు వానికడకు
నూరిలోనివార్త లొక్కటియుగా నుండ, నేమి చేయుటకును నెఱుక లేక. 1763

క. కనుఁగొని యద్రోహుని నిష్, వినయమ్ముంబున నిట్లు ననియె విప్రోత్తమ నా
వనితామణి నీచెప్పిన, యట్టనుష్ఠానమ స్థితెనె లోకు లందఱు మెచ్చన్. 1764

క. అనవుడు నద్రోహుఁ డా, త్రనయ నృపసుత రాజపుత్ర తావకసతి నో
క్షినవాఁడఁ బ్రాణ మెత్తగ, ... నీయువిదను గొని ప్రశాంతుండ వగుమా

క. అని యీసుంబడెని నృపా, లుని పుత్త్రున కప్పగించి లోకులు చూడం
గను నొకచితి పేర్చి యం, దనలంబును రగులుకొలిపి యాశ్చర్యము గన్. 1766

క. భుగభుగ మనుమంటలతో, భగభగ మని మండు చుండుపావకునకుఁ గేల్
మొగిచి హుతాశన యిప్పుడె, ముగియింపుము నన్ను ద్రోహమును జేసినచోన్.

క. అని చిచ్చులోన నిర్భయు, మున దేవునినమ్మి దూఁకి మునుపటికంటెన్
ఘన మైనకాంతితోడన్, గనఁబడియెన్ జూచుజనులకన్నులు చెదరన్. 1768

ఉ. అప్పుడు పుష్పవృష్టి మల సంబరభాగమునుండి దేవతల్
గుప్పిరి మౌను లెల్ల గుమిగూడి నుతించిరి వహ్ని చల్లనై
ముప్పిరిగొన్నభక్తి మెయి స్తోత్రములను నిల్చె భటుండువోలె నేఁ
జెప్పఁగఁ జాల నాతనివిచిత్రచరిత్రము బ్రాహ్మణోత్తమా. 1769

ఉ. అట్టులు నిల్చి వహ్ని యపు డాతనిస్తోత్రములను గామజేత వై
పుట్టినవాఁడ వొక్కఁడవె భూమిపయిన్ విజితాత్మ నీవు గ
న్పట్టినఁ జాలు పాపములు భస్మము లై చెడఁబాయు ధాత్రి నీ
పుట్టుకచేఁ గృతార్థతను బొందె నిటం గొనియాడ నేర్తునే. 1770

క. కామజితు లదితిదితిజులు, కామజితులు నరులు క్రిములు కామజితంబుల్
కామజితంబులు మృగములు, కామజితులు గానివారు కలరే జగతిన్. 1771

గీ. కామమునఁ గ్రోధలోభముల్ గలుగు వాని,వలన మోహం బెనయు దానివలన మదము
దవ్వులువడు దానిచేత మాత్సర్య మొదవుఁ, గామ మన్నిటికిని మూలకారణంబు.

క. భవబంధమునకుఁ గారణ, మవ్వనది కామంబుకంటె నన్యము గలదే
యెవ రట్టికామమునకున్, దవ్వులువడనివారు నీవుదక్క మహాత్మా. 1773

క. నీకడ మాధవుఁ డుండుం, గాక సతంబును నఘౌఘకలితులు నిన్నా
లోకించి పూతు లగుదురు, గాక యని యదృశ్యుఁ డయ్యెఁ గను చుండంగన్. 1774

క. అంతట విస్మయభరిత, స్వాంతు లగుచు దేవతలును జనుదెంచి మహా
సంతోషంబున నాతని, నెంతయు నుతియించి తిరిగి యేఁగిరి దివికిన్. 1775

గీ. దేవతానుగ్రహంబున దివ్యచక్షు, వతని కుపలబ్ధ మయ్యె నయ్యవసరమున
దాన నతఁడొందెభువనవార్తలను దెలియు,భాగ్యమును దేవతలఁజూచుయోగ్యతయును.

గీ. అంత నద్రోహకునిమీఁద నఘము మోపి, నట్టిదుష్టులదేహంబులందుఁ గుష్ఠ
మావహిల్లెను గావించినట్టికర్మ, మనుభవింపక తీఱునె యజున కైన. 1777

ఉ. అంతట రాజపుత్త్రుఁ డది యంతయుఁ జూచి మనంబులోన న
త్యంతము విస్మయం బొదవ నాతనికిం బ్రణమిల్లి నాకు నా
యంతికతంబునం గలిగె నిట్టినినుం గనుభాగ్య మేను ని
[illegible] నై కృతార్థతను జెందితిఁ దావకదర్శనంబునన్. 1778

క. అనవుడు నద్రోహకుఁ డా, ఘనాయు[illegible] ప్రదక్షిణ[illegible]
బొనరించి పిలిచెఁ దత్పురి, [illegible] హస్తముగ [illegible]. 1779

క. అని యద్రోహకుఁ డనిపెన్, [illegible]
బున దైనికముగ నాతఁడు, [illegible] శరోత్తముండు [illegible]. 1780

క. దేవా నీకడ కొక్క[illegible], స్తావము గావింప [illegible]
భావము నెఱింగి యుత్తర, మీవలయు నటంచు [illegible]. 1781

క. అనుటయు నద్రోహకుం డా, తని తో [illegible] ద్విజవరుఁడ [illegible]
కనుఁగొంటి బకము చచ్చుట, కును [illegible] కారణము గాంచ [illegible]. 1782

గీ. కాని నీకోరినట్టిసంగతులు తెలుప, నాకు స్వవధాన [illegible] సేవ
చనుము పురుషోత్తమునికడ [illegible], [illegible] వినుచు [illegible]. 1783

క. అని యద్రోహకుఁ డేఁగుట, యును వెంట యుక్త బ్రాహ్మణోత్తముఁ [illegible]
వెనువెంటఁ బెట్టుకొని చనె, యనఘునికడ కేగి చూపె [illegible]. 1784

వ. అన్నరోత్తముండు సర్వలక్షణసంపూర్ణుండును బ్రహ్మవర్చసశోభమానుండును నారాయణధ్యానసిద్ధాంగీకృతమానసుండును శుద్ధసత్త్వప్రకాశుండును నగు పురుషోత్తముని నాలోకించి దండప్రణామంబు గావించి దేవా నాకు [illegible] నెఱింగింపు మని ప్రార్థించుటయు నమ్మహానుభావుండు కరుణాతరంగితాంతరంగుండై ద్విజోత్తమా పుండరీకాక్షుండు నీయెడం బ్రసన్నుం డయ్యె. నీపశ్చాత్తాపంబునకు మామనంబు సంతసించె. నీకుఁ గల్యాణంబు చేకూరుఁగాక యుప్పరంబున నీచేలంబు యథాపూర్వంబుగా నిలిచి యుండుఁగాక హృదయపద్మంబునం బలె నాగృహంబున నిత్యనివాసంబు గావించెడిపరమేశ్వరుని సందర్శించి కృతార్థుండ వగు మని బ్రాహ్మణసహితుం డగునాతని వెంటఁబెట్టుకొని సదనంబులోని కరుగుటయు నాతనివెంట నుండు బ్రాహ్మణుండు విష్ణురూపంబునఁ బ్రత్యక్షం బయ్యె. 1785

ఉ. అంతట నన్నరోత్తముఁడు హర్షపయోధిని మున్గి యుండి రా
కాంతునిపాదపంకజయుగంబునకుం బ్రణమిల్లి తండ్రి నా
చెంతన యుండినన్నిను భజింప నెఱుంగకపోతి నన్ను మ
న్నింతువుగాక నాకు గతి నీవె జనార్దన భక్తపాలనా. 1786

చ. అనవుడు వాని కిట్లనియె నంబుజనేత్రుఁడు వత్స నీ వొన
ర్చినదురితంబు సర్వము నశించెను సాధువులైనవారి ద
ర్శనమునఁ జేసి దానని పొసంగెను మామకదివ్యదర్శనం
బును గృతకృత్యభావమును బొందితి వింక బహూత్తు లేటికిన్. 1787

సీ. పుణ్యతీర్థస్నానములు చేయునాతండు, పుణ్యగాథలువినఁ బూనునతఁడు
పుణ్యకథాబోధములు చేయునాతండు, పుణ్యదేశములకుఁ బోవునతఁడు

పుణ్యాత్ములగువారిఁ బొడగాంచునాతండు, పుణ్యకార్యములకుఁ బూనునతఁడు
పుణ్యపాపవిచారమును జేయునాతండు, పుణ్యస్వభావులఁ బ్రోచునతఁడు
గీ. నన్ను స్మరియించునాతండు నాసపర్య, సలుపు నాతండు నానామములు జపించు
నతఁడు నాకంటె వేఱుగా రరసి చూడ, నేనె వారలు వారలె నేను జూవె. 1788
క. మార్కండుఁడు మొదలగువారి వి, లోకించుటఁ జేసి నీకు లోఁబడితిని నే
లే కన్న నన్నుఁ జూచుట, చేకూరును జన్మశతముచేతను నీకున్. 1789
క. నాదర్శనంబు విఫలము, గాదుసుమీ కోరుకొనుము కావలసినచో
నే దైవ నిచ్చువాఁడను, గా దనకుండఁగ నీకుఁ గడుముద మొదవన్. 1790
వ. అని కరుణించుటయు నరోత్తముండు ముకుళితహస్తుం డై. 1791
క. దేవా నీపయి నామన, మేవేళను నుండవలయు నిది యొక్కటె నా
భావమునఁ గలుగుకోరిక, నావుడు హరి హర్షవికచనయనుం డగుచున్ 1792
గీ. ఈవు కోరినవరమున కేను మిగుల, సంతసించినవాఁడ నీయంతరంగ
ముండుటయకాక నామీఁద నుండఁగలవు, నేను వసియించు-చోటనె నీవు గూడ. 1793
గీ. కాని పితృసేవకుండవు కానిలోటు, నీవు చేయుచు నున్నది నీతపంబు
నంతకంతకుఁ బితృమన్యుహతుని నుద్ధ, రింపఁ జాలము విధి కపర్దియును నేను. 1794
క. కావున మాతాపితలను, సేవాధిక్యమునఁ దృప్తిఁ జెందించి పయిన్
నీవు తదనుగ్రహమునం, బావనతం గాంచి రమ్ము మత్పదమునకున్. 1795
క. అనవుడు దేవా నీయా, జ్ఞను బరిపాలించి నీదుసాన్నిధ్యముఁ గై
కొనియెదను నింతకంటెను, ఘన మగుకార్యంబు నాకుఁ గలదే యెందున్. 1796
గీ. దేవ నామానసమును సందేహ మొకటి, కలఁచు చున్నది యది తీర్పవలయు నీవ
కొంగవృత్తాంత మెట్టిదో నింగినుండి, హితము నా కెఱిఁగించిన దెవరో చెప్పుమ.
వ. అని యడుగుటయు నారాయణుం డి ట్లనియె. 1798
గీ. ఒకకతంబున నాభక్తుఁ డొకఁడు కొంగ, యయ్యె మును నాఁడు నీదృష్టిహతిని వాఁడె
స్వస్వరూపంబు వడసి హర్షమున నీకు, దివమునుండి హితంబు బోధించి చనియె. 1799
క. అనుటయు నాతఁడు మోహం, బునఁ జేసినపాపకార్యమును బుణ్యము గా
నొనగూడె దైవవిలసిత, మున కేది యసాధ్య మనుచు నుతులయుచు మదిలోన్.
క. స్వామి మఱియొక్క విన్నప, మే మది మార్కండు లెవ్వ రేమిటి వారల్
మామకకథ నెఱిఁగిరి త, ద్ధామములం దున్న భూత్రిదశు లెవ్వారల్. 1801
గీ. అన తీయుము దాసుఁడ నై సనాకు, చూలరొన నేని నాపై ననుగ్రహంబు
నావుడు విలోచనంబుల నవ్వు దోఁప, [illegible] జూచి.
సీ. మాతాపితల సేవచేతఁ దృప్తులఁ జేసి, [illegible]
[illegible] గా [illegible] పతివ్రత [illegible] యయ్యె

సమభావమంది సర్వమునయందున నెల్ల, కోరికలు భూరుహాంగములు ఘనత జెందెం
గల నేని ద్రోహంబు లిలప ద్రోహులుచు. భోగద్రియములు బాహ్యా హయ్యో

గీ. సర్వకాలంబులందు నాస్మరణమునను, నటకి పురుషోత్తమునకు మన్నయత్వ మొందె
దాన ధర్మైకవశ్యుండ నైననేను, వ్రాజుండ నై యుండె వారివంశములందు. 1803

క. వా రెల్లరు నాభక్తులు, వారల కెఱుఁగఁ గావా ల్లెడ దే నా
కారణమున నీవృత్తము, వారలకుం జెప్పె బ్రహ్మనందనభవా. 1804

చ. అనవుడు నాతఁ డిట్లనియె నంబుజనేత్రుని జూచి కేశవా
మనమున నన్నయట్టియనుమానముఁ దెల్పుచు నన్న జేయుచున్
దనతెలివిచంద్రుఁడున్ మొగటఁ దా నపమోకుమేట కేవలున్
దనుపక పైని గుర్తెఱిఁగినన్ బొనరించెనె దేమి చెప్పుమా. 1805

— పుత్రకర్తవ్యవిధికథనము —

ఆ. అనుడు వాని కిట్లు లను హరి తలిదండ్రు, లుండి కేని బ్రతికి దెలిసి కొండాడు
గాని మాన మేని కడ కొక్కదిన మేని, వారిఁ దలిచి పనియు వాఁడు ముక్తి. 1806

గీ. అట్లు గాకుండఁ గన్నవా రంతరించి, నని నదుమును వారికి హితవు గోరి
యాచరించి వృషోత్సర్గ మాత్మజుండు, చెందుఁ దలిదండ్రులను భజించినఫలంబు.

వ. మఱియుం గొన్నివిశేషంబులు చెప్పెద నాకర్ణింపుము. పితృతృప్తికొఱకు శ్రాద్ధంబు చేయుట మహావిశేషంబు. గయయును బ్రయాగయును వారాణసియును గంగాసాగరసంగమంబును సిద్ధకుండంబును మున్నగుపుణ్యస్థలంబులందుఁ బితరుల నుద్దేశించి పిండప్రదానంబుఁ గావించువానికి ముక్తి కరతలామలకంబు. పితరుల కక్షయస్వర్గంబు గలుగు. మఱియు భాగీరథియందుఁ బితరుల నుద్దేశించి తిలోదకంబు విడిచినవానికి ముక్తిద్వారంబు తెఱవంబడియుండు. పిండప్రదానంబునం గలుగుఫలంబు వచింప శక్యంబు గాదు. అమావాస్యయందును సూర్యచంద్రగ్రహణంబులందును బార్వణశ్రాద్ధంబుచేయువాఁడు సుగతిం జెందు. పర్వశ్రాద్ధంబు చేయువాఁడు సర్వబంధవిముక్తుం డగు. నిత్యశ్రాద్ధం బక్షయలోకప్రదంబు. కామ్యశ్రాద్ధంబు సర్వకామప్రదంబు. సూర్యుండు కన్యారాశిగతుం డైనను గావింపంబడుమహాలయపక్షశ్రాద్ధంబు సద్గతిదాయకంబు. సూర్యుండు కన్యాగతుం డగునప్పటిపదియాఱు దినంబులు మహాయాగసదృశంబులు. అట్టిసుదినంబులు పితృశ్రాద్ధార్హంబులు. సవిత వృశ్చికరాశిం బ్రవేశించువఱకును బితరులు శ్రాద్ధంబు నపేక్షించి యుండి కర్త శ్రాద్ధంబు చేయనియెడల నిరాశు లై ఘోరశాపం బొసంగి పోవుదురు. పితృశాపంబు వంశోచ్ఛేదకరంబు. పితృవరంబునం జేసి యాయురైశ్వర్యపుత్రమిత్రకళత్రాదిసర్వసంపదలును దామరతంపర గా సంఘటిల్లు. వివాహవ్రతయజ్ఞాదికర్మములందు ముందుగ వృద్ధిశ్రాద్ధంబు గావించుట యుత్తరోత్తరశుభపరంపరావాప్తికి గారణంబు. తత్క్రమంబు

యంబు విపరీతఫలప్రదంబు. సూర్యచంద్రులు రాహుగ్రస్తు లగునప్పుడు కావించెడి దానంబు లన్నియును భూదానతుల్యంబులు. బ్రాహ్మణు లెల్లరును వ్యాససమానులు. సలిలం బంతయును భాగీరథీతోయకల్పంబు. సూర్యచంద్రగ్రహణకాలంబునం జేయు స్నానంబువలన లక్షధేనుదానఫలంబును సర్వతీర్థస్నానఫలంబును సిద్ధించు. భానువాసరంబునం గలుగుసూర్యగ్రహణంబును సోమవాసరంబునం గలుగు చంద్రగ్రహణంబును జూడామణి యనుపేరం బరగు. చూడామణి ప్రాప్తించుకాలంబునం బితరుల నుద్దేశించి చేయుస్నానదానపిండప్రదానతిలతర్పణంబులు కర్తకును బితరులకును ననంతఫలప్రదంబులై సత్యలోకనివాసము జేకూర్చు. 1808

క. అనుటయును నతఁడు ముద మొం, దినవాఁ డయి దేవ చరమదినములలోనం
దనయుఁడు తలిదండ్రులకుం, బొనరింపం దగినకృత్యమును దెలుపఁగదే. 1809

వ. అని వేఁడుటయు జనార్దనుండు వత్సా పూర్వవయస్సునం బాలనంబునంజేసి తండ్రి పుత్రుం డనం బరగు. ఉత్తరవయస్సునం దండ్రి పాలనీయుండును బూజనీయుండును నగుం గావున సుతుండును జనకుండును నగు. దానంజేసి తనయుం డుత్తరవయస్సున జనకునిఁ బుత్రస్నేహంబునం జూచుచు దేవునివలెఁ బూజింపవలయు. ఆర్తు లగుజననీజనకుల కార్తినివారణంబు గావించుతనయుండు దేవతాపూజ్యుం డై యక్షయస్వర్గంబు ననుభవించు. ఆసన్నమరణు లగుతలిదండ్రులకు యథావిధిని జేయం దగినకృత్యంబులు గావించినతనూజుండు దేవతాత్వంబు వడయు. అనశనంబుగాఁ దలితండ్రులకు దహనసంస్కారంబు గావించినసుతుం డశ్వమేధసహస్రంబును రాజసూయశతంబునుం గావించినఫలంబు నొందు. భాగీరథీతీరంబున మృతుం డగువాఁడు మరల మాతృస్తన్యపానంబు గావింపఁడు. వారాణసియందు మేను త్యజించినవాఁడు నాయందు లయంబు నొందు. బ్రహ్మపుత్రసప్తకంబునందుఁ బ్రాణోత్క్రమణంబు గలిగినవాఁ డూర్ధ్వరేతస్కు లగుమహాయోగులు చెందెడిసద్గతిం జెందు. లోహితోత్తరతీరంబున మరణించినవాఁడు మత్స్యమానుం డగు. 1810

క. అగపడెడిబాంధవులపయిఁ, దగులువడి మనంబు ముక్తిఁ దలఁపదు గానన్
స్వగృహంబున మరణించుట, తగదు భవాంభోధి దాఁటఁ దలఁచినవారల్. 1811

గీ. కాననంబున నేని దుర్గమున నేని, నిర్జనస్థలి నేని మ్రందిననరుండు
దుర్గతిని జెంది దుర్మృతిదోషమునను, నుద్భవించును గీటాదియోనులందు. 1812

క. మరణము నొందినదినమున, జరుగక యెవ్వానికి దహనసంస్కారము త
త్పరదినమున జరుగునో యా, నరుఁ డొందును నరకయాతనాదుఃఖంబుల్. 1813

గీ. తాఁకుదురో వేనిశవమును దాఁకఁ దగని, వారు మ్లేచ్ఛులలోఁ బుట్టు వాఁడు కాన
మృతులదేహంబులను దహియింపవలయు, నించు కేనియును బ్రమాద మొనయ కుండ.

గీ. విష్ణునామంబు లెవఁడు భావించుకొనుచు, నాత్మదేహంబు విడుచునో యతఁ డశేష
పాతకోన్ముక్తుఁ డయి బహుప్రీతితోడ, నుండు నాకల్పమును వేల్పు లుండుచోట.

గీ. పితృశవంబును మోయుచు నేతెంచి నెవ్వఁ, డయనకు నెవ్వఁడు మృతుని దహనము సేసి
యశ్వమేధంబు లొనరించి నట్టిఫలము, చెందు నిది సత్యము తెల్పి లంబు చెప్ప నేల.
క. చితియందుఁ జేర్చి యెవ్వఁడు, పితృశవమును గాల్చు ముఖాగ్ని నిడి పుత్రుండౌ
నతఁడు పితౄణవిముక్తుం, డగుని కర్మములు విడిచి యరిగెను కోపక్.
సీ. దహనకర్మంబుయథావిధిగాఁ జేసి, యుదకంబు నొసఁగి నగ్నిసంచయనము
పదియవదినము సంప్రాప్తించినంతట, పదునొకవల పాద్రిపవిత్రములను
జించి లోహిత మైనచేలంబు నైవంగ, వలయు పీటను జేసి వస్త్రమ్ము జేసి
యొనరింపవలయు నేకోద్దిష్టనామకం, బగుశ్రాద్ధ మేకాదశాహమందు
గీ. పాదుకలు పీఠములు వస్త్రపాత్రములును, ద్రవ్యమును శక్తికొలఁది దానముచేయ
వలయు భోక్తకు దానిచేఁ గలుగుఁ బ్రేతి, కాయమునకు కూర్ధ్వముపాయ చేయుశక్తి.
వ. మఱియు నూనమాసికత్రైపక్షికోనషాణ్మాసికోనాబ్దికవ్యావాసమాసికంబు లనుబోడశ
శ్రాద్ధంబులు యథాశాస్త్రంబుగా నాచరింపవలయు. 1819
గీ. శక్తికొలఁదిని షోడశశ్రాద్ధములును, జరుప కుండినయెడలను జచ్చినట్టి
వారికిఁ బిశాచరూపంబు వచ్చితీరుఁ, గర్మచండాలభావంబు కర్త కొదవు. 1820
వ. మఱియును వత్సరంబు పూర్తియగునంతవఱకును బ్రేతకుఁ దిలమిశ్రపానీయవృత్తికొఱకుఁ
బ్రతిదినంబును సోదకుంభశ్రాద్ధంబు చేయవలయు. 1821
గీ. వత్సరము పూర్ణ మగుడుఁ బార్వణవిధాన, మున సపిండీకరణమును నొనరుపంగ
వలయుఁ బ్రేతత్వమద్దానఁ దొలఁగిపోయి,మృతు లయినవారలకు నూర్ధ్వగతులుగలుగు.
గీ. తండ్రికొకవత్సరంబును దల్లి కాఱు, మాసములు భార్యకును మూఁడుమాసములును
భ్రాతకును బుత్రునకుఁ దదర్ధంబుఁ బట్టు, వలయు నాశౌచమును విప్రకులవరేణ్య. 1823
గీ. తనువు దొలఁగినవారిపాతకము లెల్లఁ, బాయుటకుఁ జేయవలయును బ్రాహ్మణులకు
భూమిదానంబు గోదానమును సువర్ణ, దానమును మున్నుఁగా గలదానములను.
గీ. మృతిని జెందినవారల కెంతవఱకు, నుండుఁ బ్రేతత్వ మాశౌచ ముండు నంత
వఱకును సపిండు లైనట్టివారి కెల్ల, దానప్రేతలు గా నుండఁ దగదు మృతులు. 1825
వ. మఱియును బితృప్రేతత్వవిముక్తివఱకును బుత్రుండు బ్రహ్మచర్యంబు నవలంబించి
నియమంబునం బ్రవర్తింపవలయు. 1826
గీ. శ్లాఘనీయంబు లగునవి శ్రాద్ధమందు, మూఁడు త్వరలేమియును మద్దమును ఋతంబు
శ్రాద్ధమునఁ బూత మగుపదార్థములు మూఁడు, తిలలు దౌహిత్రకుతపవేళలును జూవె.
గీ. దానము ప్రతిగ్రహాంత్యసంధ్యలును మరల, భోజనంబును మైథునంబును నొనర్పఁ
దగదు శ్రాద్ధాహమందుఁ గర్తకును భోక్త, లైనవారలకును గూడ నగజన్మ. 1828
క. వదలినను నగ్నిహోత్రము, వదలినను సురార్చనంబు వదలిన సంధ్యన్
వదలినను ధర్మ మెల్లను, వదలఁ దగదు శ్రాద్ధ మెట్టివారికి నైనన్. 1829

—: వసిష్ఠసప్తబ్రాహ్మణపుత్రవృత్తాంతకథనము :—

వ. దీనికి దృష్టాంతంబుగా నొక్కవృత్తాంతముం జెప్పెద నాకర్ణింపుము. మున్ను కౌశికుం డను బ్రాహ్మణుని పుత్రులు బ్రహ్మచారు లేడుగురు వసిష్ఠమహర్షికి శిష్యులుగా నుండి యొక్కనాఁడు పితృశ్రాద్ధదినంబు ప్రాప్తింప గురువున కత్యంతప్రియ మగు హోమధేనువును విశసనము గావించి తన్మాంసంబున యథాశాస్త్రంబుగా బ్రాహ్మణులం దృప్తిపఱిచి పితృయజ్ఞము సమాప్తి నొందించి గురుభయంబున దానిదూడను గొని వచ్చి వసిష్ఠునిసాన్నిధ్యమున నుంచి. 1830

గీ. దేశికోత్తమ విపినప్రదేశమందు, మేపు చుండంగ గోవును మేము దైవి
కము గ నచ్చటి కొక్క వ్యాఘ్రంబు వచ్చి, చంపి కొనిపోయె దాని వత్సమును విడిచి.

వ. అని సవినయంబుగా విన్నవించిరి. 1832

ఉ. అంతట నావసిష్ఠుఁడు నిజాంతరదృష్టిని జూచి సర్వవృ
త్తాంతము గుర్తెఱింగి యపు డాద్విజనందనులన్ శపించె న
త్యంతనికృష్టయోనిగతు లయ్యెడు నట్లని విన్నతోడనే
స్వాంతములందు భీతి యెనయంగ వడంకుచు వార లందఱున్. 1833

వ. స్వామీ యకార్యసహస్రంబు లొనరించియేనియుఁ బితృకార్యంబు గావించి రేని తత్పితృయజ్ఞఫలంబున సర్వపాపంబులుం దొలంగి స్వర్గంబు నొందుదు రని మీవలన వినియుండుటం జేసి మేము విఫలప్రయత్నాంతరుల మై కట్టకడకు హోమధేనువును వధియించి తన్మాంసకవ్యంబున యథావిధిగ శ్రాద్ధంబు గావించి నీకుఁ గ్రోధంబు వచ్చు ననుభయంబుచే నసత్యముం జెప్పితిమి. క్షమించి మాకు శాపాంతంబు ననుగ్రహింపు మని ప్రార్థించుటయు వసిష్ఠుండు వారలం జూచి. 1834

గీ. ఒనరుతురుగాక పితృకార్యమును నసత్య, మాడఁ జెల్లునె దానికి నర్హ మైన
శాప మొసఁగితిఁ గాని మీ సలిపినట్టి, ధర్మమున రాక తప్ప దుత్తమఫలంబు. 1835

ఆ. కాన మీరు మొదట హీనయోనులయందుఁ, బుట్టి పూర్వజన్మబోధమునను
గడచి వాని నెల్లఁ గడకు నుత్తమజన్మ, మొంది దాన ముక్తి నొందఁ గలరు 1836

వ. అని యనుగ్రహించుటయు వారు గురుశాపంబు గడవరాని దగుటం జేసి మొదట దశార్ణదేశంబున వ్యాధయోనులందు జన్మించి పూర్వజ్ఞానభరితు లగుటం జేసి స్తన్యంబు త్రావక మరణించి మరలఁ గాలంజరగిరియందు మృగంబు లై పుట్టి పూర్వరీతిన దేహంబులు విడిచి తిరిగి శరద్వీపంబునఁ జక్రవాకంబు లై జన్మించి యథాపూర్వంబుగా మేనులు వాసి మరల మానససరస్సునందు రాజహంస లై ప్రభవించి పూర్వరీతిన ప్రాణంబు లుజ్జగింపం జూచునవసరంబున. 1837

ఆ. ధర్మకేతం వనాదిధరణీంద్రుఁ డొక్కఁడు, జలక మాడుటకును దలఁపు గలిగి
రాణులు మొదలయిన కాంతలతోఁ గూడి, యామానసరమున కరుగుదెంచె. 1838

క. ఇంతట నాలసిపిభవం, బంటియుఁ దిలకించి పుణ్యమహానల మోహా
క్రాంతము లై లవద్వాగము, చింతించుచు విడిచిపెట్టి క్షీణసుప్రలన్. 1839

క. మిగిలిననాలుగుహంసలు, నిగమాగమముల నెఱింగి నిష్కళనాదం
బగుధామము నొందెద మని, వగచుచు నిజదేహములను వర్జించె నటన్. 1840

ఆ. మొదటిమానసహంస లుదయించె నాత్మజుం, డల్పతపము చేసి యాత్మవిదుఁడు
ముగురుపుత్రు లగుచు ముచ్చట దీరంగ, విధివశమున రాజు కేలిరి. 1841

క. మిగిలిననాలుగుహంసలు, నిగమమునం దైన నకలదేశ్వర కొ
ప్పుగఁ బుట్టెను నల్వురుసుతు, లుగను కురుక్షేత్రమున సంభవించిరన్. 1842

ఆ. వేదశాస్త్రతత్త్వవిదు లయి వారలు, ముక్తి నొందుమార్గమును గ్రహించి
పూర్వజన్మబోధమునఁ జేసి సోదరు, లై సముద్రతీరముల కరిగి. 1843

సీ. విధివశంబున నుద్భవించి చేడుగురు ద, శార్ణదేశంబులో వ్యాధులుగను
నటుమీఁద మృగము లై ప్రాదుర్భవించిరి, కాలంజరం బను శైలమునను
బిమ్మటఁ జక్రవాకమ్ములు గాఁ బ్రభ, వించి యుండిరి శరద్వీపమునను
దరువాత మానససరసీవరంబులో, నావిర్భవించిరి హంస లగుచు

గీ. బిదప బ్రాహ్మణులు గ నల్వు రుదయ మొంది, యధివసించి కురుక్షేత్రమును నేఁడు
పోవు చున్నారు పైపదంబునకు మీఁద, లధిగపదమున వసియించి చక్కటికిట.

చ. అని యొకకమ్మ వ్రాసి తమయాప్తున కొక్కని కిచ్చి రాజసం
దనులకు దీని నిమ్మనుచుఁ దా మతనిం బనుపంగ వాఁడు చ
య్యనఁ జని రాజపుత్రులకు నయ్యది యీయఁగ వారు బోధసం
జనితవివేకు లై సకలసంపదలన్ విడనాడి వ్రేల్మిడిన్. 1845

గీ. వచ్చి ద్విజు లున్నచోటికి వారితోడఁ, గలిసి తత్త్వవిచారంబు సలిపి యోగు
లగుచు వారలతోఁ గూడ నచిరకాల, మంద ముక్తిపదం బొంది రగ్రజన్మ. 1846

గీ. శ్రాద్ధ మొనరించు చుండినసమయమందుఁ, గర్త యగుచును నెవ్వఁ డీకథను వినునొ
యాతఁ డిడియెడునన్నపానాదు లెల్లఁ, బితరులకు నక్షయం బై సప్రీతి నొసఁగు.

క. అనుటయుఁ బితృతిథిని నకిం, చనుఁ డేమి యొనర్చి ధర్మసంరక్షణముం
బొనరింపఁగలుగు నయ్యది, వినిపింపుము నాకు టంచు విప్రుం డడుగన్. 1848

క. వనజాక్షుఁ డతని కిట్లని, యెను ద్రుణకాష్ఠముల నమ్మి యేనియుఁ గడ కే
పని చేసి యేనియును బితృ, దినమున శ్రాద్ధంబు చేసితీరఁగ వలయున్. 1849

ఆ. అట్లు చేయుటకును నవకాశ మేమియు, సంభవింప దేని శక్తి కొలఁది
ఘాస మావునకును గ్రాసంబు గా నీయ, వలయు దాన శ్రాద్ధఫలము గలుగు. 1850

—: శ్రాద్ధావశ్యకర్తవ్యతాకథనము :—

వ. మున్ను వైరాటదేశంబున దీనుం డనుదరిద్రుం డొకండు పితృశ్రాద్ధదినంబున శ్రాద్ధంబు

చేయ శక్తిలేక యేడ్చి యేడ్చి కడ కొక్కబ్రాహ్మణోత్తమునికడ కరిగి స్వామీ యీనాఁడు పితృశ్రాద్ధదినంబు. నేను పరమదరిద్రుండను నాచేత గవ్వయేనియును లేదు. నే నిప్పు డేమి చేయవలయు. ధర్మచ్యుతి లేనిమార్గంబు నా కుపదేశింపు మని ప్రార్థించుటయు ధర్మవేత్త యగు యావిప్రోత్తముండు వాని కిట్లనియె. 1851

ఆ. ఇప్పుడె కుతపకాల మిది దాఁటిపోకుండ, నెచట నేని ఘాస మింత తెచ్చి
యావునకు నొసఁగు మాత్మలోఁ బితృతృప్తి, గలుగవలయు ననుచుఁ దలఁచికొనుచు.

క. అనుటయును దదుపదేశం, బున నొకగోవునకు ఘాసమును నొసఁగినదా
నను వాఁడు సర్వపాపము, లును దొలఁగఁగ నేఁగె దేవలోకంబునకున్. 1853

ఆ. అట్టులు త్రిదివమునకు నరిగి యాతం డందు, నఖిలభోగములను ననుభవించి
కడకు నిలను బుట్టెఁ గలవారియింటను, దాను జేసినట్టిధర్మమునను. 1854

వ. అట్లు జన్మించి బాల్యంబు కడచన. 1855

ఉ. ఆతఁడు పూర్వజన్మమునయందలివాసన గల్గుటన్ బితృ
ప్రీతి నొసర్చుకార్యములు పెక్కులు చేసి యశేషపుణ్యవ
ద్వ్రాతములోపలన్ మొదటివాఁ డని లోకమునందు గొప్పవి
ఖ్యాతిని జెంది పొందెఁ బునరాగమనచ్యుత మైనమార్గమున్.

క. పితృయజ్ఞంబును బోలఁగ, నితరం బగుధర్మ మేదియేనియు లే దా
కతమున సుతుఁ డొనరుపఁదగుఁ, బితరులకున్ శ్రాద్ధవిధులు ప్రియ మలరారన్.

క. ఈధర్మము నాలించిన, బోధించిన నఖిలపాపములు సమయు మహా
వ్యాధులును దొలఁగు మోక్షము, సాధించుకొనంగఁ దగినశక్తియుఁ గలుగున్. 1858

వ. అనుటయు నన్నరోత్తముండు దేవా పతివ్రతామాహాత్మ్యంబు నాకు సవిస్తరంబు గా వినిపింపు మని ప్రార్థింప వనజాక్షుం డాతని కిట్లనియె. 1859

—: శైవ్యాపాతివ్రత్యమాహాత్మ్యకథనము :—

ఆ. మున్ను మధ్యదేశమున నొకనగరంబు, కలదు దానిలోనఁ గలదు శైవ్య
యనెడునొక్కవనిత యగ్రవర్ణోద్భవ, యామెచరిత మద్భుతావహంబు. 1860

ఆ. అమలశీల యైనయామె కొండికుఁ, డనఁగఁ గుష్ఠరోగి యైనభర్త
ప్రాప్త మయ్యెఁ గర్మపరిపాక మెంతటి, వారి కేనిఁ గడవ వశము గాదు. 1861

క. ఆకుష్ఠరోగి యగుపతి, నేకాలంబునను ప్రాణమెత్తుగఁ దా నా
లోకించుకొనుచుఁ దత్సే, వాకార్యమునందె యామె వర్తిలు చుండున్. 1862

క. కడుగును మేనివ్రణంబులు, తుడుచును దనపైఁటచెఱఁగుతోడను గట్టున్
మడుఁగులు మృష్టాన్నంబును, గుడిపి తదుచ్ఛిష్ట మామె కుడుచున్ బిదపన్. 1863

క. ఏవపడ కెన్నఁడును ద, త్సేవావిధియందు నాసతీమణి తనకున్
దావలసినసర్వస్వము, భావంబున బతియె యనుచు భావించుటచేన్. 1864

ఆ. అట్లు కొంతకాల మరుగంగ నొకనాడు, త్రోవ [illegible]
నతఁడు చూచి మన్మథాక్రాంతచిత్తుఁడై, [illegible] 1865

గీ. అంత నాసాధ్వి [illegible], నాథ [illegible]
గలిగి భవదీయముఖలక్ష్మి [illegible] 1866

క. కర్తవ్య మేని మఱియు న, కర్తవ్యం బేని చేయఁ [illegible]
భర్తయభిమతము తీర్చుటె, కర్తవ్యము నాథ్వి [illegible] 1867

వ. అనుటయు నాయమ కాతం డి ట్లనియె. 1868

గీ. అబల నాకోర్కి దీర్ప సాధ్యంబు గాదు, [illegible]
తరమె కోయంగ నున్నతతరుఫలంబు, [illegible] 1869

గీ. అనుటయును నామె యి ట్లను నతివిలోల, నాథ నీ యాజ్ఞ [illegible] నాకుఁ జేయఁ
గానికార్యంబు లేదు జగంబునందు, సంశయము వీడి చెప్పుము [illegible] 1870

చ. అనుటయు నాతఁ డి ట్లనియె నంబుజలోచన నాకు నిష్టమై
కనులకు గోచరించె ఘనకామిని యొక్కతె త్రోవ నేగుచున్
గనుఁగొనలేదు మున్నెపుడుఁగాని [illegible] నా
కనులకుఁ గట్టినట్టు లది కన్పడు చున్నది మాట లేటికిన్. 1871

క. కనుఁగొనినది మొదలుగఁ గ్రొ, న్ననవింటివజీరునమ్ము నా నాఁటెను నా
కనకాంగి నాయెడందను, వనజాయతనేత్ర మదనగ వచ్చునె నాకున్. 1872

క. వానిదె జన్మము భామిని, వేనియురం బట్టినీలవేణికి శయన
స్థాన మగు నతఁడె ధన్యుఁడు, మానిని విను నెవఁడు దానిమణితస్వనమున్. 1873

క. దాని నొడఁగూర్చు మేవిధి, నైనను నా కవిత తదధరామృతధారన్
బానము చేసెడిభాగ్యము, కానఁగ నగు నేమొ నీదుకారుణ్యమునన్. 1874

క. నే నెంతవెఱ్ఱివాఁడనొ, మానిని మతి పోయినట్లు మాటాడితి నీ
మే నేడ వలపు లోలి కెడి, యానీరజగంధి యేడ నవలోకింపన్. 1875

క. నిను నే నీకార్యమునకు, వినియోగించు టన వెఱ్ఱివేయివిధము లం
చనియెడుసామెతకు నిద, ర్శనముగఁ గానంగఁబడియె జలజాతముఖీ. 1876

క. అనుటయు నాయమ యాతనిఁ, గనుఁగొని యి ట్లనియె దైవకార్యం బిది దీ
నిని గావించుటకయి నను, బనిగొను టన నాదుపుణ్యఫలమె మహాత్మా. 1877

క. ఏవిధి నైనను నే నిది, కావించెద వలదు చింత కాసం తైనన్
దేవ పతిహితముకంటెన్, గావింపం దగినపనులు కలవే సతికిన్. 1878

చ. అని వచియించి ధైర్యమును నాతనికిం గలిగించి పిమ్మటన్
మనమునఁ గార్యముం జలువుమార్గము నారసి వేగుజామునన్
జని యలవేశ్యయింటికి వెసన్ దలవాకిలి చిమ్మి ముగ్గు లిం
పొనరఁగఁ బెట్టి వచ్చె మఱియొక్కరు తన్ను నెఱుంగ కుండఁగన్. 1879

గీ. ఆవిధంబున మూఁడునాళ్ళరుగుటయును, నాథనాంగన యిది యేమియద్భుతంబొ
కాంచవలె నంచు రేయి వీక్షించి యుండ, నామె మునుపోలె వేఁబోక నరుగుదెంచె.

చ. కనుఁగొని యప్పు డాయమముఖంబును నాథనకాంత తల్లి నీ
వసఘువు సాధ్వి వ్రగకులమందు జనించినదాన వేటి కీ
పని యొనరించు చుంటి విది భావ్యమె నీకు ధనంబు లేక వ
చ్చినయెడ నిచ్చి పుచ్చెదను జెప్పుము చేయకు మమ్మ యీపనుల్. 1881

క. ఆయువును దేహసుఖమును, శ్రీయును గీర్తియును మాఁకుఁ జెడిపోవవొకో
నీయట్టిపతివ్రత యీ, చాయను మాయింటిపనులు సలుపుచు నున్నన్. 1882

గీ. సంశయింపక యిచ్చెద సాధ్వి నీకు, నర్థమొ విభూషణంబులొ యంబరములొ
కాక మఱి యేది యైనను గైకొనంగఁ, దలఁపు గల దేని చెప్పు మేతత్క్షణంబ.

గీ. అనుటయును సైవ్య యాయింతి కనియె నిట్లు, కలికి నీ వన్నమాట యొక్కటియె చాలు
నదియె పదివేలు సంతసం బయ్యెఁ గాని, ధనముపై నాస లేదు సుంతయును నాకు.

క. నీవలన నంబుజేక్షణ, కావలయును నాకు నొక్కకార్యము దానిన్
నే వచియించెద నీ వది, కావించెద నంచు బాస గావించినచోన్ 1885

గీ. అనుటయును వేశ్య యామెతో ననియె నిట్లు, తల్లి నామాట యెన్నఁడుఁ బొల్లు గాదు
సంశయింపక చెప్పుము సలుపుదాన, బలిత మగుకార్య మేది నీపాదమాన. 1886

గీ. అనుటయును నాథనాంగన కాపసంతి, కలవిషం బెల్ల నెఱిఁగించెఁ గాంక్షతోడ
నంత నావేశ్య కుష్ఠరోగార్తుఁ డైన, వానిఁ గలయుట కొకకొంత లోన వగచి. 1887

గీ. ఐనదానికి వగచి కార్యంబు లేమి, వంత తొలఁగించుకొని యాపసంతి కిట్టు
లనియె గుణవతి రావింపు మతని నిటకు, నర్ధరాత్రముహూర్తమునందు నేఁడె. 1888

చ. అనుటయు సైవ్య యెంతయును హర్షము నొందుచు నొక్కవ్రేల్మిడిన్
జని తనయింటికిన్ మదనసాయకపీడితుఁ డైననాథునిన్
గని శుభవార్త తెల్పుటయుఁ గొండికుఁ డత్తఱిఁ గొండ నెక్కెఁ గా
దనుకొనినట్టికార్య మయినంతనె యట్టుల కాదె యేరికిన్. 1889

క. ఇది యిటు లుండఁగ నప్పురి, నొదవెను జౌర్యంబు ధనికుఁడొకనిగృహమునం
దది విని తత్పురపాలుఁడు, వెదకఁగఁ జోరులను భృత్యవితతిం బనిచెన్. 1890

గీ. పనుచుటయు వార లొక్కకాననముఁ జొచ్చి, యచట నొకవృక్షమూలంబునందుఁ జలన
మనునదియె లేక తీవ్రసమాధి నున్న, వాని మాండవ్యుఁ డనునొక్కమౌనిఁ గాంచి.

శా. వీఁడే చోరుఁడు గ్రుక్కుమిక్కు రన కీవేషంబుతో నిప్పు డు
న్నాఁ డీకానను జిక్కినాఁడు బడిగంటన్ బడ్డకో క్కేఁగునే
నేఁడే వీనికిఁ జావు మూఁడినది వీనిం బట్టి కొంపోయినన్
రేఁ డిచ్చున్ బహుమానముల్ మనకు నన్వేషింప నిం కేటికిన్. 1892

మ. అని యుత్సాహము మీఱఁగాఁ బలికి [illegible] నా [illegible]
లని బ్రాహ్మం బిడఁ గట్టి స్కంధములపైఁ [illegible]
ప్రకరం [illegible] వాంఛయౌ [illegible]
గనుచుట్టుల్ నడిరేయిలో చనఁగ [illegible] జేయుచున్. 1893

గీ. ఆమహాత్ముఁడు క్రవ్యమాండవ్యుఁ, డెంచి యుంగాలు [illegible]
కృత్యమునఁ గిల్లుబాధ మొక్కుచును [illegible], తెలియఁ [illegible]

క. అనఁబోవఁడు వినఁబోవఁడు, కనఁబోవఁడు [illegible]
యనుసంతతదీక్షసమా, ధిని దేహము మఱచి [illegible]. 1895

ఉ. అంతటఁ బ్రాహ్మణ [illegible] నాపతిదేవత భర్తయాజ్ఞయున్
[illegible]గఁ జేసి నాథునకు [illegible]
త్యాగకుతూహలంబున నిజాంసమునందు వహించి వాని [illegible]
యింటికి కేతనంబునకు నేఁగుచు నుండఁగ రాజవీథిలోన్. 1896

గీ. శూలమున నున్నయూతాపసునకు సోఁకె, నామెపతికాలు [illegible]
కష్టసంపర్కమునఁ దనసిష్ఠ చెడుట, నతఁడు కను విచ్చి చూచి క్రోధాంధుఁ డగుచు.

గీ. భస్మ మగుఁగాక మామకబ్రహ్మనిష్ఠ, కంతరాయంబుఁ గలిగించినట్టిపాపి
ఖరకరుం డుదయించెడికాలమందె, యనుచు శపియించి యటుమీఁది చనియె నెటకొ.

గీ. అప్పు డాకొండికందు స్వప్రాణభయము, చేతఁ గూలెను నేలపైఁ జేష్టదక్కి
యంత నాసైన్య యూతని చెంత నుండి, సేవ మెఱిఁగించి యిట్టులో నేదఁ దెచ్చె.

ఆ. నేను సాధ్వి నగుదు నేని దివాకరుఁ, డుదయ మొందకుండు నుండుఁ గాక
యని వచించి మూఁపునను బెట్టికొని భర్త, నరిగి వేశ్యయింటి కచట డించి. 1900

ఆ. అతఁడు తృప్తిదీర నావేశ్యతోఁ గూడి, శ్రాంతి నొందుటయును సమయ మెఱిఁగి
తదనుమతిని మరలఁ దా నెత్తుకొని వాని, నాత్మసదనమునకు నరుగుదెంచె. 1901

క. అది మొదలుగ మార్తాండుఁ, డుదయించుట మాని చెప్రు లుడిగిరి క్రతువుల్
త్రిదశులకు హవ్యకవ్యము, లొదవమి ముజ్జగము లూఁగె నుబ్బాఁతలు గాఁకన్. 1902

క. అప్పుడు దేవత లెల్లరు, ముప్పునఁ గూడెను బ్రపంచముల కని విధికిన్
జెప్పికొన నతఁడు వారును, దప్పనిపని యగుట దిగిరి ధరణీస్థలికిన్. 1903

ఆ. ఇలకు డిగ్గి వార లెల్లరు స్వస్వరూ, పములతోడ సైన్యభవనమునకు
నరుగ వారి కామె యర్ఘ్యపూజ యొసఁగ్చె, నంత నామె కిట్టు లనిరి నజుఁడు.

గీ. అంబుజానన నేను బద్మాసనుండ, నీతఁ డింద్రుండు స్వారాజ్య మేలువాఁడు
వీర లమృతాంధసులు నిన్ను వేఁడికొనఁగ, ధరణి కేతెంచినార మందఱముఁ గూడి.

క. పుట్టినవారలలోపల, గిట్టనివాఁ డెవఁడు గలఁడు క్షితిలోపల నీ
వట్టివిషయమున నింతటి, పట్టుం బట్టంగఁ దగునె పావనశీలా. 1905

గీ. జంతువులు చచ్చు చున్న వసంఖ్యముగను, బోవు చున్నారు మనుజులు దేవతలును
వారినిధనంబు నీ కభివాంఛితంబె, వీనికొఱ కింతప్రతినను బూన నేల. 1907

క. నారీమణి నామాటల, సారము పరికించి సకలజగములకును జే
కూరినసంక్షోభంబును, నారసి సూర్యోదయమున కనుమతియిమ్మా. 1908

గీ. అనుటయును నామె వందన మాచరించి, యందఱకు నిట్టు లనియె నయ్యజునితోడ
దేవ యందఱతోడను దీటు సేయ, రాదు భర్తను సతి కైనరాజముఖికి. 1909

గీ. వినుము వే యొక్కమాట నే విన్నవింతు, సతికి నధికుండు భర్త దేవతలకంటె
శ్రీధరునికంటెఁ బార్వతీప్రియునికంటెఁ, గడకు నీకంటె నిది యెఱుంగనిదె మీరు.

క. కావున భర్తను మిత్తికిఁ, గా విడుతునె దేవ శక్తి గలిగినవఱకున్
బోవిడువక తీఱనియెడఁ, బోవుదు నేఁ గూడ భర్త పోయెడికడకున్. 1911

గీ. మత్సరంబునఁ గాని కామమునఁ గాని, మోహమునఁ గాని మఱి క్రోధమునను గాని
పాలుపడ లేదు దేవ యీపనికి నేను, గాన దీనను దోషంబు గలదె నాకు. 1912

చ. అనుటయు ధాత యి ట్లనియె నంబుజలోచన యట్టులైన నో
ననుమతి యిమ్ము భాస్వదుదయంబున కిప్పుడె నీవు భస్మమై
చనెడిభవత్పతిన్ గుసుమసాయకరూపముతోడ నందులో
ననె యుదయింపఁ జేసెదను నావచన మ్మిది విశ్వసింపుమీ. 1913

క. రతికైవడి నీవును బతి, యుత వగుచు నశేషసుఖము లొంది యిహమునన్
బతితోన పిదప స్వర్గ, స్థితి గైకొని పూజ్య వగుదు త్రిదశులలోనన్. 1914

క. అని చెప్పుటయును బతియా, జ్ఞను గొని యాసైవ్య త్రిదశసముదాయం బె
ల్లను దహతహపడు చుండం, గను సూర్యోదయము గలుగఁగా కని పలికెన్.

క. అంతటఁ దెలతెలవాఱెను, సంతోషము గలిగె సకలజగములకును భా
స్వంతుఁ డుదయించె సైవ్యా, కాంతుఁడు భస్మంబుప్రోవు గా నటఁ గూలెన్. 1916

క. భస్మ మయి కూలి యతఁ డా, భస్మంబుననుండి యపుడె ప్రభవించె మహా
విస్మయము గదుర శంబర, ఘస్మరరూపమున సైవ్య కనుఁగొను చుండన్.

క. అప్పుడు సుమనోవర్షం, బుప్పరముననుండి కురిసె నుత్సాహముతోఁ
జప్పటలు చఱచికొనుచును, నెప్పటిచోటులకు మరల నేఁగిరి యమరుల్. 1918

క. అంతట సైవ్యాంగన తన, కాంతునితో నిలను గొంతకాలము సుఖ మ
త్యంతముగ ననుభవించి య, నంతరము గమించె దివికి నాతనితోడన్. 1919

క. ఈకథ నోరులకు వినిచిన, నాకర్ణించినను నఘము లన్నియు సూర్యా
లోకమునఁ జీకటులువలెఁ, జీకాకయి పోయి దివము చేతికి దొరకున్. 1920

గీ. అనుటయును దేవ యేకతంబున ఘటిల్లె, శూలశిఖ మహాతపశ్శాలి నైన
[illegible], సంభవించెను గుప్త మాసాద్వపతికి. 1921

వ. అని నరోత్తముండు సవినయంబుగా నడుగుటయు వాసుదేవుం డిట్లని పల్కెను.

గీ. వినుము మాండవ్యముని చిన్నతనమునందుఁ, బూర్వి తృణాగ్రమునఁ గీటపుఁ బొట్ట
లోన నొకకంటకము గ్రుచ్చి దాని విడిచె, నందుచే శూలమందున మరలఁ గొఱఁత.

గీ. కాని దీర్ఘసమాధియోగమునఁ జేసి, తెలియ కుండిరి నాఁటి పాతకంబు
ననుభవించెను గావించినట్టియఘము, కట్టికుడుపక మానదు ఘనుల కేని. 1924

గీ. ఇంక నానాధ్వపతిగాథ యేమనంగ, నరయ ముని కష్టదైవప్రాప్తంబు లొసఁగె
దానఁ గుష్ఠంబు పుట్టె నాతనికి మేనఁ, గాని కిటుకఁ దెలియదు చెప్పెద వినుము.

గీ. తనకుఁ గలిగినయేవ్వొ రాత్మజులలోన, గారవమున నల్వురకును నొసఁగె మువ్వు
రను సతం డిచ్చె నుత్తమబ్రాహ్మణులకుఁ, దాన నాఁగాదె మల్లి నా ప్రసాదసాధ్వి.

గీ. ఆసతీమణికతమున నతని కొఱఁతె, వహ్నిమార్గమ్ము ఖండనెఱ్ఱమాట చేల
పూర్వకర్మంబు లూరక పోవు చూడ, దెవ్వరిని విడ్డి మంచి మానిసిని గలుగ.

గీ. అనుటయును నానరోత్తముఁ డాత్మలోన, సంశయం బొంది మాధవ జలజముఖుల
చిత్తవృత్తులవిధమును జెప్ప మెఱుఁగ, నిచ్చ జనియించె నన విష్ణుఁ డిట్టు లనియె.

వ. నీ వడిగినప్రశ్నంబునకు సమాధానంబుగా నుమానారదసంవాద మనునొకయుపాఖ్యా
నముం జెప్పెద నాకర్ణింపుము. 1929

క. మును నారదుఁ డొకసమయం, బునఁ గైలాసమునఁ గిరిసుతఁ బార్వతినిఁ జూచి కం
ట్లనియెఁ బ్రణమిల్లి తనమన, మునఁ గలకౌతుకము డిన్నఁ గలిగె లెస్సయగున్.

గీ. తల్లి కాంతలచిత్తవృత్తంబు లెఱుఁగ, నాత్మలో నాకుఁ గోర్కె నా కంకురించె
నది సమస్తంబు నెఱిఁగినయట్టినీవ, తీర్పఁ దగుదు వటంచు నే తెంచినాఁడ. 1931

—: కాంతాజనచిత్తవృత్తివిధకథనము :—

ఆ. అనుడు నామె యిట్టు లనియెఁ జెప్పెద విను, తల్లి సుతులకడను దాఁప నేల
పురుషులంద యుండుఁ బొలఁతులచిత్తంబు, లనవరతము సంశయంబు లేదు. 1932

గీ. ప్రియుఁడ టంచునుగానియప్రియుఁడ టంచుఁ, గానియొకఁడుండఁ బోఁడు కామినులకు
గోవు లడవిని దృణములఁ గోరినట్లు, కోరుదురు పూరుషులఁ గ్రొత్తక్రొత్తవారి.

ఆ. విత్తహీనుఁ డైన విగుణుఁ డైనను కురూప, హీనుఁ డైనఁ గులవిహీనుఁ డైన
గామ మనెడియంధకారంబునం జిక్కి యభిలషింతు రొరుని నబ్జముఖులు. 1934

గీ. సర్వగుణయుక్తుఁ డైనను సత్కళత్ర, సూతుఁ డైనను రూపసమేతుఁ డైన
దక్షత గలట్టివాఁ డైన ధనికుఁ డైన, నభిలషింపరు కామిను లాత్మధవుని. 1935

ఆ. కంటి కింపు గాఁగ గానంగఁబడునెడ, భ్రాత యేని యాత్మజాతుఁ డేని
మనసు చిటుకు మనక మానదు కాంతల, కెంతవారి కైన నిది నిజంబు. 1936

క. అనుకూల మైనకాలం, బును వీ లగునట్టిదేశమును మఱి యభ్య
ర్థన నేయుపురుషుఁడును లే, కునికిఁ బతివ్రతలు గాఁగ నుందురు పడఁతుల్. 1937

క. లోనలసమానుఁడౌ పురుషుఁడు, వనిత యసంగను ఘృతంబు వంటిది గానన్
వనితను బురుషుని నొకచో, నునుపంగా రాదు చూవె యుచితజ్ఞులకున్. 1938

క. జనకుఁడు బాల్యంబున యౌ, వనమున భర్తయును మఱియు వార్ధకమునఁ దన్
దనయులు రక్షింతురు కా, న నుస్వాతంత్ర్యంబు తగదు ననఁబోఁడులకున్. 1939

గీ. పాలనము చేయునాతండు భామినులను, స్వవశమం దుంచుకొనఁ దగు శాసనమున
మావటీఁ డంకుశంబున మదపుటేన్గు, గున్నల నధీనముగఁ జేసికొనెడుపగిది. 1940

క. ఏకరణి నరక్షిత మగు, పాకంబు శ్వవాయసములపా లయి చెడునో
యాకరణిని స్వాతంత్ర్యము, గైకొనినపడంతి భ్రష్టగతికిం బోవున్. 1941

ఆ. కాని సాధ్వులైనకాంతామణులు జ్ఞాన, మనెడియంకుశమున నంతరంగ
మనెడిమదగజంబు నదుపులో నుంతురు, తెలివితోడ నట్టితెఱఁగెఱింగి. 1942

గీ. అన్యబీజంబునను బుట్టినట్టివారు, వర్ణసంకరు లగుదురు వారివలనఁ
గులమునకు నంతటికి నొడఁగూడు హాని, కాన విడనాడ నగును దుష్కామినులను.

క. దోషంబు నెఱిఁగి యుండియు, యోషలయెడ నెవఁ డుపేక్ష యొనరించునొ యా
దోషి చెడి తాను మును దన, దోషంబునఁ బితరులకు నధోగతిఁ గూర్చున్. 1944

క. ఒకదుష్టురాలు కులమును, బెకలించును నొక్కసాధ్వి పెం పొందించున్
సకలము నెఱింగికొని క, న్యకను గ్రహింపఁ దగు నుత్తమాన్వయజాతున్. 1945

గీ. కీర్తి యేనియు మఱి యపకీర్తి యేని, దుర్గతియు నేని మఱియును స్వర్గ మేని
యన్నిటికి మంచిచెడ్డల కెన్ని చూడ, భార్య యొక్కరితయ చూవె పట్టుఁగొమ్మ.

క. పురుషులు తరుణులయెడలన్, జరియించెడివిధము మఱియు జలజాతముఖుల్
పురుషులయెడఁ జరియించెడి, తెరువును నొకకొంత నీకుఁ దెలిపెద వినుమా. 1947

క. ఎవఁడు సతీమణి యగుతన, పువుఁబోఁడిని దూఱి విడిచి పుచ్చునొ వాఁ డా
యువిదను జంపినపాపము, దవిలి యుభయలోకములకుఁ దప్పి నశించున్. 1948

క. పరకాంత నపహరించిన, నరుఁ డొందెడినరకయాతనలు వచియింపన్
హరిహరవిరించిముఖసుర, వరులును జాల రన నెంతవా రిఁక నన్యుల్. 1949

ఆ. అట్లు చెప్పరానియమయాతనల నాతఁ, డబ్దములకొలంది ననుభవించి
కడకుఁ గీట మగుచుఁ బుడమిపై జనియించి, మానవత్వ మొందు మరల నెట్టులో.

క. పరపురుషునితోఁ గూడిన, తరుణియు నాతండువోలె దరి లేనిమహా
నరకములఁ గూలి చిట్టచి, వరకున్ జనియించు నిలను వాయసి యగుచున్. 1951

క. వాయసి యయి యాకామిని, పూయములం దినుచు నుదరపోషణమున కై
చేయంగ రానిచేఁతలు, చేయుచుఁ దుద కెట్టులో మానుషీత్వము నొందున్. 1952

క. చండాలురు మ్లేచ్ఛులు నగు, నండజయానలను గూడినట్టివిమలవం
శుండు షడశీతియమబాధల, కుండఁగ బోవద్దు ఖిర్గాము నొకత్రుటి యైనన్. 1953

ఆ. ధనముచేతి నైన దర్పంబుచే నైన, బలముచేతి నైనఁ బరసతులను
బరిభవించువాఁడు పరజన్మమునయందుఁ, దిరుగు శునక మగుచుఁ దెరువులందు.

సీ. రాజభార్యను నేని బ్రాహ్మణసతి నేని, తల్లి నేనియు గురుతరుణి నేని
పెదతల్లి నేనియుఁ బినతల్లి నేనియు, నత్త నేనియును మేనత్త నేని
మేనమామపడంతి నేని కోడలి నేని, యక్క నేనియుఁ జెలియలిని నేని
భగినీతనూజునిపత్ని నేనియు నాత్మ, జాత నేనియు భ్రాతృజాయ నేని

గీ. కన్నుగాననిమోహాంధకారమునను, గవయునట్టిమహాపాపకర్ములకును
వారితోడను గూడునవ్వనితలకును, నరకములనుండి ముక్తి గావంగరాదు. 1955

క. అని పార్వతి పలుకుటయును, విని నారదుఁ డరిగె గగనవీధికి ననుడున్
వనజాక్షునితోడను ని, ట్లనియె నరోత్తముఁడు విరచితాంజలి యగుచున్. 1956

క. ఆవలికథ వచియింపుము, నీ వైనను నట్టిపాపనిచయంబునకున్
గావింపఁ దగిననిష్కృతు, లే వేనియుఁ గలిగి యుండె నేని మహాత్మా. 1957

—: అగమ్యాగమనప్రాయశ్చిత్తకథనము :—

క. అనుటయును నాతనికి న, వ్వనజాక్షుం డి ట్లనియె వత్సా యాచే
సినపాతకముల కున్నవి, వినుమీ నిష్కృతులు రెండు విశదపఱిచెదన్. 1958

గీ. అగ్నితప్తంబుగావించినట్టియినుప, బొమ్మను గవుంగిటను జేర్చి పోలియు టొకటి
యన్నియును వీడి జన్మ మున్నంతవఱకు, నెపుడుఁ గూడను ననుస్మరియించు టొకటి.

క. ఈనిష్కృతులందును నే, దేని యొకటి చేసి శుద్ధి నెనయుట దక్కన్
గానఁబడ దన్యమార్గము, పో నడుచుట కట్టిపాపముల మొద లంటన్. 1960

వ. మఱియు నొక్కవిశేషంబు చెప్పెద నాకర్ణింపుము. బ్రహ్మహత్యయును గురుభార్యా గమనంబును సురాపానంబును సువర్ణాపహరణంబును నయ్యవి కావించువారితోడి సంసర్గంబును ననుపంచమహాపాతకంబులును ననంఖ్యాకంబు లగునుపపాతకంబులును నగ్నిస్పర్శంబునఁ దూలంబువోలె మన్నామస్మరణంబున భస్మీభూతంబు లగు. గృహస్థాశ్రమంబునంద యుండి నన్నుఁ బూజించుచు మన్నామస్మరణంబు గావించునాతండు సర్వపాపవిముక్తుం డగు. భాగీరథీతీరంబున సూర్యగ్రహణకాలంబున బ్రాహ్మణోత్తమునకుఁ గోటిధేనువులను దానంబు చేసినఫలంబు గోవిందనామకీర్తనంబునం గలుగు.

క. నాకథలను బోధించిన, నాకర్ణించినను గలుగు నక్షయ మగునా
లోకము దారుణపాపా, నీకానలశిఖల దరికొనెడివారలకున్. 1962

క. అనవుడు నరోత్తముఁడు నె, మ్మనమున సంతోష మొంది మాధవ విధవా
జనకర్తవ్యవిధానం, బును దెలుపుము వినఁగ వేడ్క పొడమెను నాకున్. 1963

వ. అని వేఁడుటయు జనార్దనుం డాతని కి ట్లనియె. 1964

—: విధవాకర్తవ్యవిధికథనము :—

గీ. బ్రహ్మహత్యాదిఘోరపాపములు చేసి, నట్టిపతి నుద్ధరించు నాయతివ గుణ తె
యెవతె మేను దొఱంగినధవునితోడ, సహగమన మొనరించునో సంతసమున. 1965

క. పతితోడను సహగమనము, ధృతిమెయి నొనరించినట్టి తెఱవ దివమునం
దతనునితో రతివోలెను, నతులితసౌఖ్యముల నొందు నాతనితోడన్. 1966

క. పతి దూరదేశమందున్, మృతి నొందిన నతనిచిహ్న మే దేని పతి
వ్రత యగునాయమ గైకొని, చితిలోపలఁ జొచ్చి దివిఁ జేరును వత్సా. 1967

గీ. వినుము మఱియొక్కవిషయము విశదపఱుతు, సతికి సహగమనమునఁగాక బ్రతుకునకె మేలు
బ్రహ్మచర్యంబు నూని నాపైని మనము, నిలుపఁ జాలుసమర్థత గలిగె నేని. 1968

క. వనితలలోనన్ గా దొక, వనితలలో ననఁగ నేల వారిజగర్భుం
డొనరిచినసృష్టిలో లే, డెన సేయం దగిన దేది యేనియు సతికిన్. 1969

క. పతి గతియించినపిమ్మట, నితరునితోఁ గూడుపోలఁతి యిహపరలోక
చ్యుతి గలిగి ఘోరనరక, స్థితినొందుచు నెత్తు చుండుఁ జెడుజన్మములన్. 1970

క. అనుటయు నాతఁడు శౌరినిఁ, గనుఁగొని యిట్లనియె స్వామి కన్యాదానం
బునఁ గన్యావిక్రయమున, నొనగూడెడిఫలము లెట్టివో తెలుపఁగదే. 1971

వ. అని ప్రార్థించుటయు నచ్యుతుం డాతని కిట్లనియె. 1972

—: కన్యాదానకన్యావిక్రయఫలకథనము :—

క. అనఘా కన్యాదానం, బును లక్షణయుక్తుఁ డైనపురుషునకుం జే
సినవాఁడు చెందు భూతల, మును సంపూర్ణముగ ధార వోసినఫలమున్. 1973

క. కులమును రూపును విద్యయు, బలమును శుభలక్షణమును బ్రాయము గుణమున్
గలిమియు బాంధవ్యంబును, గలవరులకు నీయవలయుఁ గన్యామణులన్. 1974

క. కనకము గోవును భూమియు, ధనమును బరిధానములును ధాన్యంబును న
ల్లున కరణ మొసఁగు టన ని, చ్చెన సుమి దాతలకు స్వర్గసీమను నెక్కన్. 1975

గీ. ఇచ్చినదె పదివే లని యెంచి పుచ్చు, కొనెడివాఁడును నిచ్చి దానిని స్మరింప
నట్టేఁడును నూర్ధ్వగతి కేఁగునట్టివార, సముదితము లైనపావకజ్వాల లట్లు. 1976

గీ. ఇచ్చి స్మరియించు వాఁడును నీయవలయు, ననుచు నిర్బంధమునఁ బుచ్చుకొనెడివాఁడు
నిరువురును దా మధోగతి కేఁగువార, త్రాళ్లు తెగిపోయినట్టిపాత్రములపగిది. 1977

క. కావునఁ గన్యాదానము, గావించెడివాఁడు యౌతకము వరునకుఁ దా
నీవలయుఁగాని కైకొనఁ, గావల దింతయును వరునికడ శుల్కంబున్. 1978

గీ. శుల్కము గ్రహించువాఁడును శుల్క మిచ్చు, నట్టివాఁడును నిరువురు నధమగతికిఁ
బోవుటయె కాక ఘటిమటిఁ బుడమిలోనఁ, బుట్టుచును గిట్టు చుందురు పురుగు లగుచు.

క. వృద్ధునకు నసంతోషికిఁ, గ్రుద్ధునకును దుష్టునకును గులహీనునకున్
బుద్ధిరహితునకు రుగ్ణున, కుద్ధతునకుఁ గన్య నీయ నొప్పదు వత్సా. 1980

గీ. ఒడమి కాసించికన్య నయోగ్యుఁ డైన, యాతనికి విక్రయించెడునతఁడు ఘోర
నరకయాతనలను జెంది మరల నిలను, జనన మొందును జండాలజాతియందు. 1981

ఆ. ధనము నిచ్చి చేసికొనినట్టికన్యక, ధర్మపత్ని గాదు దాసి గాని
కన్నె నమ్మి పుచ్చుకొన్నద్రవ్యంబు ద్ర, వ్యంబు గాదు దుర్మలంబు గాని. 1982

వ. అని చెప్పుటయు నరోత్తముం డమందానందముం జెంది దేవా తులాధారునిమహా
త్మ్యంబు దయతోడ నెఱింగింపుము. 1983

క. అని ప్రార్థించుటయును న, జ్జనార్దనుం డి ట్లు లనియె షణ్మాసుర సత్యం
బునకు సమం బగువస్తువు, కనరా దొకఁ డేని ముజ్జగంబులలోనన్. 1984

గీ. ధర్మజుండు జయించి శాత్రవుల నెల్ల, నవనిఁ బాలించి రాజసూయంబు చేసి
భువనమునఁ గీర్తి నెలకొల్పి బొందితోడ, స్వర్గమం దుంట సత్యంబువలనఁ గాదె.

క. బలి యనియెడుదైత్యుఁడు తన, నెలవున నను నిలుపుటయును నిర్జరభావం
బొలయంగ నింద్రుఁ డగుచున్, వెలయంబోవుటయు సత్యనిష్ఠన చూవే. 1986

గీ. సపరివారంబు గా హరిశ్చంద్రనృపతి, బొందితో సత్యలోకంబునందు వెలసి
యుండుటకుఁ గారణము వే ఱొకండు గలదె, సత్యమునకంటె బ్రహ్మవంశప్రదీప.

క. సిద్ధులు మహర్షులును గుణ, వృద్ధులు జ్ఞానులును మేటిపృథివీపతులున్
శుద్ధాత్ము లగుచు సంసృతి, బద్ధులు గా కుంట సత్యబద్ధతఁ గాదే. 1988

సీ. సత్యంబుచే రవిచంద్రులు బద్ధులై, గమియించు చుండి రాకాశమందు
సత్యంబుచేఁ బ్రభంజనుఁడు వీచుచు నుండె, సత్యంబుచే నిల్చె సాగరములు
సత్యంబుచే నగ్ని జ్వలియించు చుండెను, క్షమ చలింపక యుండె సత్యమునను
సత్యంబుచే మునుల్ చావు జయించిరి, యాదికూర్మంబు సత్యమున లొంగె

గీ. నట్టిసత్యంబుఁ దాను జేపట్టుకతన, నుంచుకొనియెఁ దులాధారుఁ డొకఁడె జగము
లన్నియును గూడఁ దనవశమందు వాని, మహిమ చెప్పఁ దరము గాదు మాకుఁ గూడ.

క. తులఁ దూఁచునపుడు సాక్షి గ, నిలువంబడి తాను సత్యనిష్ఠకు లోపం
బొలయంగనీఁడు సుంతయు, నిలలో నాతనికి నాతఁడే సాటి సుమీ. 1990

ఆ. సాక్షి యైనయపుడు సభలోన మాటాడు, నపుడు సత్యబద్ధుఁ డైనవాఁడు
పడయుఁ జూవె యెట్టిపాపదూరుల కేని, పడయరానియట్టిబ్రహ్మపదము. 1991

గీ. అతఁడు క్రయవిక్రయంబు లహర్నిశమును, జలుపు చుండియు నొకనిమేషమున నేని
స్ఖలన మొదవంగనీయఁడు సత్యమునకుఁ, దాను లోభంబునకు లొంగిపోనికతన. 1992

— అలోభమాహాత్మ్యకథనము. —

క. దీనికి దృష్టాంతంబు గ, నే నొకకథ సెప్పెవాఁడ నీకథలోనన్
దాన నలోభమహాత్త్వము, గానంగావచ్చుఁ గాంచఁగలవారలకున్. 1993

క. కలఁ డొకశూద్రుఁడు ధాత్రీ, తలమున నొకయూరఁ బరమదారిద్ర్యముచే
నొలసియును లౌభ్యమునకుం, దలయొగ్గనివాఁడు ద్విజవరిసమ వింటీ. 1994

గీ. అర్థహీనుండు గావున నాయలోభి, చినిఁగిపోయినవసనంబులను ధరించి
యాయవారంబునకు నేఁగి ప్రాప్త మైన, దానఁ గడపికొనుచు నుండుఁ దనగృహంబు.

క. పరధన మన్నను నాతం, డరకంటను నైనఁ జూడఁ డాత్మస్థితికిన్
దురపిల్లఁడు రానీయఁడు, పరితోషంబునకు భంగిపా టొకయపుడున్. 1996

వ. అటు లుండ నొక్కనాఁడు నే నాతనిఁ బరీక్షింపం బూని ప్రతిదినంబును నాతండు స్నానంబు చేసి విశ్రమించునదియును విజనంబును నగునొక్కనదీతీరంబునందు రెండు మేలిపుట్టంబు లుంచి యొక్కచోటఁ బొంచి యుంటి నంత. 1997

ఆ. అతఁడు స్నానమునకు నరుదెంచి యచ్చోట, నున్నవస్త్రములను గన్నులారఁ
గాంచియును గ్రహింపఁ గడఁగక స్నానంబు, సలిపి చనియె నాత్మసదనమునకు. 1998

వ. అంతట నల్పద్రవ్యం బని తలంచి యాతండు వస్త్రయుగ్మంబున కాసపడ కుండె నని యేను భావించి మఱునాఁడు హేమమయం బగునొక్కమేడిపండు తన్నదీతీరంబునం బడవైచి యచ్చోటన యదృశ్యుండ నై యుంటి. 1999

గీ. మరల మునుపోలె స్నానార్థ మరుగుదెంచి, యాతఁ డచ్చోట నున్నయాహైమఫలముఁ
జూచి చిఱునవ్వు నవ్వుచుఁ జోద్యముగను, మనసులో నిట్లు మాటాడుకొనఁ దొడంగె.

క. ఈపండు మిగుల విస్మయ, మాపాదించుచు మనోహరాకారముతోఁ
జూపట్టుచున్నయది యిది, చేపట్టుటవలన హాని చేకుఱు కున్నె. 2001

క. పోని మ్మిది చేపట్టితి, నేనియు రక్షించుకొనఁగ నే దక్షుండన్
గా నెట్టులొ రక్షించితి, నేనియు ఫల మించు కేని యొనయదు దీనన్. 2002

గీ. దీనిలోఁ గలదోషంబు తెలియకుండ, లాభ మని గ్రహియింపఁ బాల్పడితి నేని
లాభమున లోభ ముదయించు లోభు లైన, వారలకుఁ దప్ప దెందును రౌరవంబు.

సీ. లభియించె నని యీఫలంబు నింటికిఁ గొని, పోయినక్షణమంద పుట్టితీఱు
దారపుత్రాదు లందఱకు నున్మాదంబు, దాన వికారముల్ దగులు నాకు
వానిచే మతికి వైవశ్యంబు ఘటియిల్లుఁ, దల కెక్కు మోహంబు దానివలన
నావహిల్లును నహంభావంబు దానిచే, దానిచేఁ గ్రోధ ముద్భవము నొందు

గీ. వీనిప్రాబల్యమునను గావించినట్టి, తపము సర్వంబు నశియించు దానివలనఁ
గిల్బిషము పుట్టు దానిని గెలువ లేక, కడ కధోగతిపా లయి చెడుదు నేను. 2004

క. కాన్పున నసర్థమునకుం, దావల మగునీధనంబు దగి దని దానిం
బోనిడిచి పోయె నాతఁడు, దా వచ్చినత్రోనఁ బట్టి తనగృహమునకున్. 2005

ఉ. ఇప్పుడు నే నొగిన్ శుభకాకృతిఁ దాలిచి భూతవార్తలన్
జెప్పుచు వానియింటికడఁ జేరితిఁ జేరిననన్నుఁ జూడఁగా
నప్పుర మెల్ల వచ్చుటయు నాతనిభార్యయుఁ జూడ వచ్చె నే
నప్పువుఁబోఁడికిన్ జరిగినట్టివిశేషము నెల్లఁ జెప్పితిన్. 2006

క. అంతట నాయమ యాతని, చెంతకుఁ జని విషయ మెల్లఁ జెప్పిన నతఁ డ
త్యంతము విస్మయపడి నా, యంతికమున కేఁగుదెంచె నతిశీఘ్రముగన్. 2007

ఉ. వచ్చిన వానిఁ జూచి విడువం దగునే విధిదత్త మైనయీ
లచ్చిని బూర్వసంచితఫలంబుగ నీ కొనగూర్చె ధాత నీ
వచ్చెడివార లెవ్వ రిక నెట్లు కుటుంబము సాఁక నేర్తు వా
విచ్చితలంపులన్ విడిచి పెట్టి గ్రహింపుము భాగ్యదేవతన్. 2008

క. కనుఁగొందు యోగబలమునఁ, గనుఁగొనఁగా రానియట్టికథ లెల్లను నా
కని చెప్పినమాటలు గై, కొనుమా యాధనముఁ దెచ్చికొనుమా చనుమా. 2009

క. నీకొఱకు వేచి యున్నది, పోకుండఁగ నచట నట్టిపుణ్యఫలంబున్
జేకొనుము సర్వసుఖముల, కాకర మగుదానియెడల నవమతి తగునే. 2010

క. అని నేను వచించుటయును, గనుఁగొని యాత్యాగి పలుకఁగాఁ దొడఁగె నిటుల్
ధనముపయి నాకుఁ గోరికి, జనియింపదు లేశ మేని సంయమివర్యా. 2011

క. ఇలలో సంసృతి యనియెడి, వలలోనం జిక్కి ద్రవ్యవంతు లనెడుప
క్షులు గొట్టుకొనుచు నుండఁగఁ, దెలియదె ధనగౌరవంబు తేటపడంగన్. 2012

క. పక్షులు మృగములు శవముల, భక్షించెడిరీతి నెల్లప్రజలును ధనమున్
రక్షించుకొనెడివారిని, భక్షింపఁగఁ జూతు రీప్రపంచములోనన్. 2013

క. చోరాగ్నిరాజభయమును, దారసుతజ్ఞాతిబంధుతతిభయమును జే
కూరును బ్రతిక్షణంబును, ధారుణి నభయంబు గలదె ధనవంతులకున్. 2014

క. ధనమే ప్రాణాపాయము, నొనరించును ధనమె గతుల నుచ్ఛేదించున్
ధనమె యఘంబులఁ గూరుచు, ధనమున మే లెవరి కేని ధరణిం గలదే. 2015

క. అనవుడు నే నాతృప్తునిఁ, గనుఁగొని యిట్లంటి నెల్లగౌరవములకున్
ధనమె ప్రధానం బగుటను, ధనహీనుఁడు తృణముకంటెఁ దక్కువ సుమ్మా. 2016

క. కలిమి గలవాఁడె రూపము, గలవాఁడు కులప్రశస్తి గలవాఁడును గౌ
శలము గలవాఁడు వైదుషి, గలవాఁడు గుణంబు లెల్లఁ గలవాఁడు సుమీ. 2017

క. మిత్త్రులు బంధువు లంబుజ, నేత్త్రులు పరిజనులు గలిగి నిత్యవిభూతిన్
ధాత్త్రీమహేంద్రు లనుటకుఁ, బాత్త్రు లయినవారలు స్తోత్రపాత్త్రులు గారే. 2018

క. పరిజనులు విడిచిపుత్తురు, పరగఁ సదా భార్య సుతులు భ్రాసి పరు చూ
డరు పరు లెవరును వేతో, సరిసము గెలఁగో రయసంచితనయ్యమునిఁ ల్కెన్. 2019
సీ. క్రతువులు గావించి గతులు సంపాదించి, కొనుటకు ముఖ్యంబు ధనము చూవె
దానంబు లొనరించి ధర్మంబు నార్జించు, కొనుటకు ముఖ్యంబు ధనము చూవె
పితృయజ్ఞములు చేసి పితృఋణంబులు దీర్చి, కొనుటకు ముఖ్యంబు ధనము చూవె
కూపాదులను నెలకొల్పి పుణ్యము గట్టు, కొనుటకు ముఖ్యంబు ధనము చూవె
గీ. శత్రుజయమునకును రోగశమనమునకు, దీనులను బ్రోచుటకుఁ బుణ్యతీర్థసేవ
చేయుటకు నాత్మసౌఖ్యంబు చెందుటకును, నన్నిటికిని ధనంబె ముఖ్యంబు చూవె.
వ. అనుటయు నాత్మృష్ణారహితుం డి ట్లనియె. 2021
సీ. అక్రోధమే సుతీర్థావగాహము నాకు, వాంఛ లేమియె దృఢవ్రతము నాకు
సంతోషమే మహైశ్వర్యలాభము నాకుఁ, గృపయె నిశ్చల మైనజపము నాకు
నాయవారమె శుద్ధ మగుజీవనము నాకు, ననహంకృతియె గొప్పయశము నాకు
శాకభుక్తియె సుధాస్వాదభాగ్యము నాకు, నుపవాసమే ఘోరతపము నాకు
గీ. పరులద్రవ్యంబు లోష్టకల్పంబు నాకు, నితర కాంతలు మాతృదేవతలు నాకు
మత్సరము లేమి యెన లేనిమహిమ నాకుఁ, దుద కహింసయె సర్వసిద్ధులును నాకు.
గీ. ఇదియె నాకు మహాయజ్ఞ మిట్టియజ్ఞ, మాచరించుట కతితుచ్ఛ మైనదియును
నఖిలదోషంబులకు మూల మైనదియును, నగుధనంబున నేమికార్యంబొ చెపుమ.
గీ. అనుటయును నాకసమునుండి యతనిమీఁదఁ, బుష్పవర్షంబు గురిసె నద్భుతము గాఁగఁ
బాట పాడిరి గంధర్వపతులు నాట్య, మాడి రచ్చర లమరవాద్యములు మ్రోసె.
ఆ. అంత నొక్క దేవయానంబు గొని వాని, యంతికమున కమరు లరుగుదెంచి
యావిమాన మెక్కి యేతెమ్ము దివమున, కమరనేతయాజ్ఞ యయ్యె ననఘ. 2025
చ. అనవుడు నాతఁ డచ్చెరువు నందుచు వారికి నన్నుఁ జూపి యీ
ఘనునివివేక మద్భుతము గల్గఁగఁ జేసెడు నీతఁ డీశుఁడో
వనజభవుండొ విష్ణువొ దివస్పతియో నను నుద్ధరింప వ
చ్చినయొకధర్మదేవతయొ చెప్పుఁడు నిర్జరులార నా కనన్. 2026
గీ. అపుడు చిఱునవ్వు నవ్వి నే ననఘశీల, యెంచి నీధర్మమును బరీక్షించుటకును
నరుగుదెంచినవాఁడ నారాయణుండఁ, గాని క్షపణకుఁడను గాను గనుము నన్ను.
క. అని స్వస్వరూపదర్శన, మును వానికి నిడి విమానమును నెక్కు మింకన్
జనుము కుటుంబముతోడను, గనుము దివి నఖండసుఖము గలకాలంబున్. 2028
క. అని నేను జెప్ప నాతఁడు, చనియె విమానంబు నెక్కి సకుటుంబుం డై
యనిమిషనాథునికి వడిఁ, దనధర్మమె తనకుఁ గాపుదల గా నుండన్. 2029
క. ఆవిధమున నాతఁడు చని, దేవతలం దొకఁడు గాఁ బ్రతిష్ఠితుఁ డయ్యెన్
గావున సంతోషమహిమను, భావింపఁగ నలవి గాదు బ్రహ్మాదులకున్. 2030

గీ. ఆయలోభ్యంబ సుగుణంబు లన్నిటికిని, మూల మైనది యామూలమును నెఱిఁగి
సట్టివాఁడు తులాధారుఁ డంతికంబె, వానిమహిమంబు చెప్పఁగావలెనె వేఱ. 2031

గీ. ఇంక నద్రోహకునికథ యే మ టంచుఁ, బ్రశ్న మొనరింపవల దేను బలికి యుంటి
మున్నె యాతనిచరితంబు ముజ్జగములఁ, గానఁబడఁ డెవ్వఁడును నట్టికామజేత. 2023

ఆ. చెప్ప రాదు సిగ్గుచేటు మహేంద్రుని, యంతవాఁడె కామ మాఁప లేక
నలువురును గినంగ నవ్వులపా లాయె, నింక నొరులమాట యెన్న నేల. 2033

క. అనుటయు జనార్దనుని క, ట్లనియె నరోత్తముఁడు విస్మయం బొందుచు నే
వినిచే నవ్వులపా లా, యెను శతమన్యుఁడు తద్రీ యెఱిఁగింపఁగదే. 2034

—: అహల్యావృత్తాంతకథనము —

గీ. అనుటయును నాతనికి నిట్టు లనియె శౌరి, వినుము మును బ్రహ్మమానసమున జనించెఁ
జిలుకజక్కవహంసమాయిక్రొమ్ముకలికి యనఁగఁ, దళుకుబెళుకులు గులికెడికలికి యోర్తు.

క. ఆమెకు నహల్య యనియెడు, నామంబు పితామహుం డొసర్చెను నారా
మామణియందముచందము, భామినులం దెందు లేదు పరికింపంగన్. 2036

గీ. ఆజగన్మోహనాంగియొయ్యారమునకుఁ, గ్రతుభుజులు సొక్కి వ్రేళులు గఱచికొనుచు
నణఁగి యుండిరి బ్రహ్మభయంబుచేతఁ, గానిచోఁ దన్నుకొనిపోరె గ్రద్దలట్లు. 2037

ఆ. అటులు కొంతకాల మరుగంగ గౌతముఁ, డనెడితపసి కొసఁగె నామె సజుఁడు
గౌతముం డహల్యఁ గైకొని పత్నిగా, నేలుకొనుచు నుండె నిట్టు లుండ. 2038

చ. మదనశరాహతిన్ దళితమానసుఁడై త్రిదశాధినాథుఁ డా
మదగజయానతోఁ గలిసి మన్మథకేళిని దేలుకోర్కెలోఁ
గదురఁగ శిష్యభావమున గౌతమునొద్దకు రాకపోకలన్
మొదలిడియెన్ విటుల్ సలుపుమోసము లిట్టివ కా తలంపఁగన్. 2039

గీ. అట్టు లొకకొన్నిదివసంబు లరుగుటయును, గౌతముం డొకనాఁ డుషఃకాలమందు
స్నాన మొనరింప నడికిఁ జనంగ నదియె, సమయ మని యెంచి మదిలోన శతమఖుండు.

గీ. కన్ను గాననికామాంధకారమునను, గౌతమునివేషమును దాల్చి భీతి లేక
యుటజమును జొచ్చి యేకతం బున్నయాయ, హల్య నీక్షించి చెఱునగ వభినయించి.

క. మానిని నేఁ డిది యేమియొ, కానంబడు చుంటి వీవె కన్నులయెదుటన్
స్నానము చేసినవాఁడనొ, కానొ యెఱుంగను మనంబు కలఁతం బడుటన్. 2042

క. మది మదిలో లేదు సుమీ, సుదతీ నీ కేమి చెప్ప సూనాస్త్రుఁడు నా
హృదయంబు ఛిన్నభిన్నము, లొదవించుచు నుండె నింక నోరువఁ జాలన్. 2043

చ. అనుటయు నాలతాంగి హృదయంబున విస్మయ మొంది నాథ యే
మనియెదిదాన నిన్ను సకలార్థవిదుండవు నీవు సాంధ్యవే

ళను నీటువట్టినిస్మృత్యముఁ దలంచుట ధర్మమె కా దటంచు నే
ననఁగలదానఁ గా నయిన నాడిటి లోకముపాడిచొప్పునన్. 2044

క. నావుడు నిందునిభానన, గేహాదులును జెప్పఁ బోకు మిపు డని యెల్లన్
భావజతాపపరీవృత, భావుఁడ నగునాకుఁ దరమె పాలింపంగన్. 2045

క. కర్తవ్య మనుచుఁ గాని య, కర్తవ్యం బనుచుఁ గాని గణియింపక యె
వ్వర్తికె యీడేర్చునొ తన, భర్తమనోరథము సతియె పడయు దివంబున్. 2046

క. పతిమాటను బాలింపని, యతివకు స్వర్గంబు దూర మగు టట్లుండెన్
క్షితిలో నపకీర్తియు దు, ర్గతియును బరలోకమందుఁ గలుగు లతాంగీ. 2047

క. ఆలింగనం బొసంగుము, కాలాతిక్రమణ మయ్యెఁ గామిని యనుచున్
దాలిమి చెడి పైకొని యతఁ, డాలేమను సౌఖ్యపరవశాంగి నొనర్చెన్. 2048

ఆ. ఇట్లు తనమనోరథార్థంబు నీడేర్చి, కొని యతండు తిరిగి తననివాస
మునకుఁ బోవ నుండఁగను దనపాపంబు, పండె ననఁగ గౌతముండు వచ్చె. 2049

ఆ. అతనిఁ జూచి భీతి నాక్షణమంద మా, ర్జాలరూపమునఁ బురందరుండు
దాఁగె నొక్కమూల దాని నెఱింగి మ, హర్షి క్రోధఘూర్ణితాక్షుఁ డగుచు. 2050

క. ఓరీ యెవఁడవురా మా, ర్జారమవే నీ వటంచు జంకింప సునా
సీరుఁడు నిలఁబడియె నిజా, కారంబును దాల్చి మేను గజగజ వడఁకన్. 2051

ఉ. అంతట యోగదృష్టిని మహర్షి సమస్తము గుర్తెఱింగి కా
లాంతకుఁ డట్టు లుగ్రుఁ డయి యాతనిమేను సహస్రయోనిసం
క్రాంతము గాఁగ నండములు ఖండము లై పడఁగా శపించి యా
చెంతన నిల్చి యున్న సరసీరుహనేత్రను గాంచి యిట్లనెన్. 2052

క. కలికీ నీమది దోషము, గలుగక యుండినను బరునికలయికవలనన్
గలిగినపాపమునకుఁ దగు, ఫలము ననుభవించి శుద్ధి పడయఁగ వలయున్. 2053

ఉ. కావున నీవు మాంసము నఖంబును లేనికళేబరంబుతో
వేవురు నవ్వునట్టు లటవీస్థలి నుందువు గాక రాఘవ
క్ష్మావిభుఁ డేఁగుదెంచి నినుఁ గన్గొని యెన్నఁడు నీపవిత్రతన్
దా వచియించునో యపుడు తావకరూపము నీకుఁ గల్గెడిన్. 2054

చ. అని వచియించి దిగ్గన మహర్షి తపంబున కేఁగెఁ గాన క
వ్వనితయు నేఁగెఁ గానకు దివస్పతియున్ దల యెత్తకుండఁగాఁ
జని జలమధ్యమం దొదిఁగి చావనిచావు గ నుండె నెవ్వరిం
గనుఁగొన లేక చేసినయఘం బనుభావ్యము గాక తప్పునే. 2055

గీ. అట్లు లొకకొన్ని యేండ్లు తోయంబులోన, నుండె నింద్రాక్షి యనుదేవి నొక్కమొగిని
ధ్యాన మొనరించుకొనుచు నాతండు వాని, కామె యొకదివసమునఁ బ్రత్యక్ష మయ్యె.

గీ. అట్లు ప్రత్యక్షమైనయింద్రాక్షి కెరఁగి, యింద్రుఁ డిట్లని పల్కె నీ రెలుఁగుతోడఁ
దల్లి నాయొనరించినతప్పు సైఁచి, కావుమీ దిక్కు లేదు నీకంటె నాకు. 2057

గీ. అనుటయు ననుగ్రహమున నింద్రాక్షి యిట్టు,లనియె మునిదత్త మగుశాపమునకు మాఱు
లేదు గావునఁ దొలఁగింప లేరు దాని, బ్రహ్మరుద్రాదులైనను బట్టుపట్టి 2058

ఉ. ఐనను మానిశాపజము లైనభవత్తనుయోను లక్షుల
న్నెలు వైనచూపు గలవై విలసిల్లఁగ మేషముష్కముల్
జానుగ నండయుగ్మ మయి సంఘటిలంగ వరం బొసంగితి
గానఁ బ్రదపాభరం బుడిగి కైకొని యేలుము స్వర్గరాజ్యముల్. 2059

గీ. అని వరం బిచ్చి యింద్రాక్షి యరుగుటయును, గలిగె వెంటనె వేయి కన్నులును మేష
ముష్కములు నాతనికి దాన ముదితుఁ డగుచు,మరలఁ గైకొనె స్వర్గసామ్రాజ్య మతఁడు

సీ. అంతట బహుకాల మరుగుటయును రాముఁ, డొక్కనాఁ డడవిలో నుండునపుడు
శల్యపంజర మనుచాయను నొకచోటఁ, గనఁబడుగౌతమాంగనను జూచి
యడిగి వసిష్ఠుని నామెగాథను గూర్చి, విని తచ్చరిత్రంబు విశదముగను
నవ్వి నిర్దోష యీనారీశిరోమణి, యని పల్కినంతనె యాలతాంగి

గీ. స్వస్వరూపంబుతో లేచి సంతసమునఁ, జేసి సాష్టాంగనతులు వసిష్ఠునకును
దాశరథికిని గైకొని తదనుమతిని, గౌతమతపోధనాగ్రణికడకుఁ జేరె. 2061

—: అప్సరఃకాంతా చండాలత్వ హేతుకథనము :—

గీ. వినుము వేఱొకకథ నీకు విశదపఱుతు, శర్వునంతటివాఁ డొకసమయమందు
స్మరుఁడు తనపైఁ బ్రయోగించుసాయకముల, దండడికి నించు కేనియుఁ దాళ లేక.

గీ. ఒక్కసంకేతభూమియం దుండి మేటి, యచ్చరలతోడఁ గ్రీడించునవసరమున
నంతయును యోగదృష్టిచే నరసి గౌరి, కనలి క్షేమంకరీరూపమును వహించి. 2063

క. ఉట్టిపడినట్లు వారల, కట్టెదుటను నిలిచి తాను గచపాశముల
బట్టికొని పాదములచేఁ, గొట్టుచు నాకామినులను గొందలపఱిచె. 2064

గీ. అట్లు కొందలపా టొందునట్లు చేసి, క్ష్మాతలంబునఁ జండాలకాంత లగుచుఁ
బ్రభవ మొందుఁ డ టంచు శాపం బొసంగె, నామహాశక్తి యయ్యప్సరోంగనలకు.

క. అది యెల్లఁ జూచు చుండియు, మదిలోఁ గలసిగ్గువలన మాటాడక తా
నొదిఁగి యొదిఁగి యొకమూలను, గదలక కూర్చుండె నీలకంఠుఁడు వత్సా. 2066

—: లోహితతీర్థ రాజోత్పత్తి కథనము :—

సీ. మఱియొకగాథ నీ కెఱిగించెదను విను, పూర్వకాలమునందు భూతలమున
శాంతను వనియెడిక్ష్మాసురుం డొకఁ డుండె, నతని కుండె నమోఘ యనెడిభార్య
శాంతను వొకదివసంబునఁ బుష్పముల్, కొనితెచ్చుటకు వనంబునకుఁ జనియె
నట్టివేళను నజుం డతనిశాంతిని బరీ, క్షింపంగ వచ్చెఁ దద్గేహమునకు

గీ. నరుగుదెంచినవిధి కమలోఘాంబుజాక్షి, యర్ఘ్యపాద్యంబు లొసఁగి పద్మాసనమునఁ
గూరుచుండంగఁ బ్రార్థించి గౌరవమున, నరిగె లోనికిఁ బతి లేనిచోట్టి తెలసి. 2067

ఆ. స్రష్ట యప్పు డామెసౌందర్యమును జూచి, కామువశుఁ డయ్యెఁ గిసలనిండ
నట్టి కూరుచుండ నాఁగింగ రాముని, నంత నతని తేజ మచటఁ బడియె. 2068

గీ. ఆత్మవీర్యంబు విచ్యుతం బగుట నజుఁడు, సిగ్గుచే నా వధూటికిఁ జెప్పకుండఁ
జనియె శీఘ్రంబుగను దనసదనమునకు, నంత వసనుండి శ్వేతము నరుగుదెంచి. 2069

క. కనుఁగొని యాసనమున నుం, డిన తేజోరాశి నతివ నేఁ డప్పతికిన్
జనుదెంచిరె యెవ రైనను, నని యడుగ సమోఘు నాథ యనుచుఁ జెప్పెన్. 2070

క. అని చెప్పుటయును నాతఁడు, కనుఁగొని తద్వీర్యమును సారించి మెల్లన్
దనదివ్యదృష్టిచేతను, ననుపమసంతోషభరితుఁ డై మదిలోనన్. 2071

సీ. వెలఁది యియ్యది ధాతృవీర్య మస్మత్తపః, పరిపాకమున నేఁడు ప్రాప్తి మయ్యెఁ
ద్రావు మిద్దాని సద్భావంబుతో నీవు, భువనపావనుఁ డైన పుత్రుఁ డొదవు
నని యానతిచ్చుటయును నామె పతియాజ్ఞ, దాఁటని దగుటచే దానిఁ ద్రావెఁ
ద్రావినవెంటనె తద్వీర్య ముదరంబు, నందు మండఁ దొడంగె నగ్నివోలె

గీ. నంత నయ్యది భరియింప నలవి గామి, నామె పతి కెఱిఁగించి తదాజ్ఞ వలన
విడిచె జలమున దానిఁ దద్వీర్యమునను, నొక్క పురుషుండు పుట్టె యయుదకమందు.

గీ. శుద్ధుఁడు కిరీటి నీలవస్త్రిండు రత్న, దాముఁడును నయి దీప్తిచేఁ దరణివోలెఁ
దేజరిల్లుచు లౌహిత్యతీర్థరాజ, నామము వహించి వెలసెఁ దన్మధ్యమంద. 2073

క. అది మొదలుగ నాతీర్థము, విదళించి సమస్తపాపనితతుల దివిష
త్పదమున నిలుపం దొడఁగెను, వదలక తనలోన మునుఁగువారల నెల్లన్. 2074

క. మును నేను రాముఁ డనుపే, రను భృగుకులమునను బుట్టి రాజుల నెల్లన్
దునిమితిఁ బరశువుచే నా, జనకుని నొకభూధవుండు చంపినకతనన్. 2075

గీ. ఆయకృత్యముచే నాకు నంటుకొనియె, బ్రహ్మహత్యాసమం బైన పాతకంబు
దానిచే నేను సర్వతీర్థములు దిరిగి, కడిగితిఁ గుఠార మందందుఁ గలుష ముడుగ.

ఆ. కాని యెన్నిచోట్లఁ గడిగినను గుఠార, మునను గలమలంబు పోవదయ్యె
నంత నేను మదిని జింతించు చుండంగ, నాకసంబునుండి యద్భుతముగ. 2077

గీ. రామ ప్రాగ్దిక్కునను దీర్థరాజ మొండు, వెలసెను బ్రదక్షిణావర్తజలముతోడ
నది సమస్తాఘముల మాపు నందులోన, మునిఁగి కడుగుము పరశువు నొనయు శుద్ధి.

గీ. అనెడిమాటలు కర్ణములందుఁ బడఁగ, నేఁగి వెంటనె నేను లౌహిత్యతీర్థ
రాజమునఁ గంచు మున్గి పరశువుఁ గడుగ, నది వినిర్మల మై రవియట్లు వెలిఁగె. 2079

సీ. మఱియును నేఁ గృష్ణజన్మమునఁ బూర్వము కాదు, నారాచభిన్నమానసుఁడ నగుచుఁ
బఱిపూతాచరణతత్పర తై నగోపవ, ధూటులఁ గవసినదోషమునను

బుత్రనాశనశోకమును వధూశాపంబుఁ, బ్రాధనంబునందుఁ బరాజయమును
సారథిత్వంబును జండాలజాతిచేఁ, జావును దుది నాకు సంభవించెఁ
గీ. గానఁ గామమును జయింపఁగలిగినట్టి, వాఁ డొకండును లేఁడు విశ్వంబులందు
దాన నద్రోహుఁ డొకఁడె బృందారకులును, గాంచ శక్యము గానిలోకము జయించె.
గీ. ఉత్తమోత్తముఁ డీపురుషోత్తముండు, నాపయిని మానసము నిల్పి నన్ను నమ్మి
యున్నవాఁ డందుచే నీతఁ డుండుచోట, నొక్కక్షణ మేని యెడఁబాయ కుందు నేను.
క. నాకర్పణంబు సేయక, కైకొనఁ డేదియు నితండు కలలో నైనన్
వాకొనుచు నుండు నాకథ, లేకాగ్రమనంబుతోడ నెప్పుడుఁ గూడన్. 2082
క. కావున మూకాదులు నా, సేవకులును నేను వారిసేవకుఁడను మ
ద్భావమును వారలును ద, ద్భావంబును నేను జెందెద మనస్యుల మై. 2083
క. అని నుడివి సస్మితానన, మున నంతర్ధాన మయ్యె భూసురుఁ డంతన్
జని నిజగేహమునకుఁ దన, జననీజనకులకు సేవ సలుపఁ దొడంగెన్. 2084
గీ. అట్లు తలిదండ్రులకు సేవ యాచరించి, బ్రదికి యున్నంతవఱకు నాబ్రాహ్మణుండు
వారు స్వర్గస్థు లగుడు నవ్వారలకును, జేయఁదగుకర్మముల నెల్లఁ జేసి పిదప. 2085
క. పరిచర్యావిధిచేతం, బరలోకక్రియలచేత మాతాపితలన్
బరితృప్తాత్ముల నొనరిచి, మురువుగ వైకుంఠలోకమునకున్ జనియెన్. 2086
ఆ. అంతఁ గొంతకాల మరుగంగ మూకాదు, లాత్మబంధుపరిజనాన్వితముగఁ
జనిరి విష్ణులోకమునకు లోకులు మెచ్చ, నఖిలదేవతలును నభినుతింప. 2087
సీ. కోటిగోదానముల్ కోటికన్యాదాన, ములును గావించినఫలము వచ్చు
దుస్స్వప్నదోషంబు తొలఁగు సమస్తకా, ర్యమ్ములందును విజయమ్ము గలుగుఁ
బ్రతిదినంబును విష్ణుపదిలోనఁ గ్రుంకిన, సుకృతంబు చేకూరు శోక ముడుగు
నారోగ్య మొనగూడు దారిద్ర్యము నశించు, బ్రహ్మహత్యాదిపాపములు మాయు
గీ. నీయుపాఖ్యానమును బఠియించునట్టి, వారికిని వినిపించెడివారలకును
నాలకించెడివారికి నట్టిపనులు, సలుపఁగను బ్రోత్సహించెడిజనములకును. 2088
వ. అని చెప్పుటయును శిష్యు లెల్లరును మిగుల సంతసముం జెంది రుద్రాక్షవృత్తాంతముం
గూర్చి యడుగ ద్వైపాయనుండు వారల కిట్లనియె. 2089

—: రుద్రాక్షవృత్తాంతకథనము :—

సీ. మూర్ధంబునను భుజంబులను వక్షంబునఁ, దాల్చి రుద్రాక్షలు ధరణిసురుఁడు
సంచరించునొ యెందు సర్వోత్తమం బైన, తీర్థ మై యుండు నాదేశ మెల్ల
వాని దర్శించినవారిపాపము లెల్ల, దగ్ధంబు లై పోవుఁ దత్క్షణంబ
తాలిచి రుద్రాక్షమాలను జేసిన, స్నానంబు జపమును దానములును

గీ. స్తవమును సురార్చనమును బ్రదక్షిణమును, బుణ్యకార్యంబు లన్నియుఁ బొందు శీఘ్ర
సిద్ధి సద్ధానఁ దాల్తురు సిద్ధికాము, లైనపుణ్యాత్ము లెల్ల రుద్రాక్షమాల. 2090

గీ. దర్శనంబున నఖిలపాతకము లడఁచు, స్పర్శమున స్వర్గలోకంబు సంఘటించు
ధారణంబున ముక్తి చేకూరఁజేయు, నలవి యగునె రుద్రాక్షమహత్త్వ మన్న. 2091

వ. నిర్ఛిద్రయును గీటవిద్ధంబును భగ్నలింగంబును ననోన్యలగ్నబీజంబును శూద్రగ్రథితంబును మేరురహితంబును నగురుద్రాక్షమాల యపవిత్రం బై యుండు. చూచి వర్జింపం దగు. 2092

గీ. మంత్రజపమును రుద్రాక్షమాలచేతఁ, జేయునెడ లెక్కపెట్టుచు సిద్ధి గలుగు
నిష్ఫలం బగు జపము గణింపకుండఁ, జలుపఁబడె నేని యని బ్రహ్మ సెలవిచ్చె మున్ను.

గీ. తాల్చి రుద్రాక్షమాలఁ దీర్థంబులందుఁ, జేయఁబడుమంత్రజపము సంసిద్ధి నొందుఁ
గోటిగుణముగ దానిని గుర్తెఱుంగి, జప్తులు జపింతు రుత్తమస్థలములందు. 2094

వ. మేధ్యవృక్షమూలంబులందును బరిశుద్ధభూమియందును గోష్ఠంబునందును జతుష్పథాగారంబునందును శివవిష్ణురవిగణపతిమంత్రంబులు సిద్ధించు. లింగసామీప్యంబున ననంతఫలంబు బ్రాప్తించు. శవసమీపంబునందును శూన్యాగారంబునందును శ్మశానంబునందును జతుష్పథంబునందును దేవీమంత్రంబులు శీఘ్రసిద్ధిదాయకంబులు. రుద్రాక్షమాలాజప్తంబు లగువైదికాగమపౌరాణమంత్రంబు లన్నియును మోక్షదాయకంబు లగు. 2095

గీ. చల్లుకొనె నేని రుద్రాక్షజల మొకింత, మూర్ధమున సర్వపాపనిర్ముక్తుఁ డగుచుఁ
బడసి యక్షయపుణ్యంబుఁ బడయ రాని, యూర్ధ్వలోకనివాసంబు నొందు వాఁడు.

వ. దేహంబునందు రుద్రాక్షబీజదేవతాన్యాసంబు గావించుకొనువాఁడు దేవతాశ్రేష్ఠుండగు.

సీ. పూర్వము కృతయుగంబునఁద్రిపురుం డను, రాక్షసుం డొక్కఁడు బ్రహ్మవలన
వరములు వడసి తద్వరబలంబునఁజేసి, బృందారకుల నెల్లఁ బీఁచమడఁచి
యంతరిక్షపురంబునం దుండి జగముల, బాధించు చుండంగ భర్గుఁ డెఱిఁగి
యంతకసన్నిభం బైనబాణమును సం, ధానించి యజగవధనువునందు

గీ. వానిపై నేయఁ గూలెను వాఁడు ధరణి, నుప్పరంబుననుండి మహోల్క వోలె
నపుడు పడి రుద్రదేవాశ్రమాంబుకణము, లిలను రుద్రాక్షపాదపంబులుగ వెలసె.

క. వానిఫలంబులె రుద్రా, క్షానీకం బయ్యె నీరహస్యము నెవరుఁ
గానరు భూతలమున మీ, పై నిం గలకృపను దెలియఁబఱచితి మీకుఁ. 2099

వ. మఱియును రుద్రాక్షమాహాత్మ్యముం గూర్చి మున్నొకప్పుడు విశాఖుండు మహేశ్వరుని నడుగ సదాశివుం డాతని కిట్లనియె. 2100

గీ. వత్స రుద్రాక్షము లనేకవక్త్రములు గ, భాసిలుచు నుండుఁ దత్త్రప్రభావగరిమ
యుంచుక వచింతు నాలింపు మేకవక్త్ర, మఖిలపాపహరంబు శివాత్మకంబు. 2101

సీ. అది పూర్వజన్మపుణ్యంబున లభియించుఁ, దద్ధారణమున మత్పదము దొరకు
ద్విముఖంబు దేవతాధీశుఁడు తద్ధార, ణమునఁ బాపము లెల్ల నాశ మొందుఁ
గలుగును దాన స్వర్గము త్రివక్త్రంబు సా, క్షాద్వహ్నిరూపంబు స్వర్గదంబు
ధరియించినను దాని దగ్ధంబు లగు నఘౌ, ఘము లగ్నిచే నింధనములు వోలె
గీ. దానిచేతను బ్రహ్మసమానుఁ డగుచు, భువిని దివిని బ్రతిష్ఠను బొందు నతఁడు
కలుగ వతనికి నుదరరోగమును నగ్ని, భయమును బరాజయమును నపాటవమును.
సీ. బ్రహ్మరూపము చతుర్వక్త్రంబు దానిని, ధరియింపఁ దొలఁగి పాతకము లెల్ల
విప్రుఁ డై జనియించి వేదశాస్త్రపురాణ, వేత్తృత్వమున బ్రహ్మవేత్త యగుచు
బ్రహ్మలోకంబును బడయుఁ గాలాగ్నిరు, ద్రుండు పంచముఖం బెవండు దానిఁ
దాల్చునో వాఁడు పాతకము లెల్ల నశింపఁ, గల్పకోటి పినాకికడ వసించు
గీ. షణ్ముఖము కార్తికేయుఁ డాషణ్ముఖమును, దక్షిణభుజంబునందును దాల్చునెడల
బ్రహ్మహత్యాదిసకలపాపములు పోయి, వరములను జెందుఁ బార్వతివలన వాఁడు.
గీ. అవనిసురుఁ డైన రాజపూజ్యతను జెందు
క్షత్త్రియుం డైనఁ బడయును జయము వైశ్య
శూద్రు లైన మహైశ్వర్యభద్రములను
గాంచెదరు షణ్ముఖమును ధరించి రేని. 2104
సీ. క్షితిధారకుం డైన శేషుఁడు సప్తవ, క్త్రము దానిసప్తవక్త్రంబులందుఁ
బుండరీకుం డనంతుండు విషోల్బణ, కారోషతక్షకకర్కటులును
శంఖచూడుండును సప్తవిశ్రుతఫణా, ధరు లుందు రద్దానిఁ దాల్చె నేని
యఖిలపాపవిముక్తుఁ డై నాగభూషుని, సన్నిధిలో నుండు శాశ్వతముగ
గీ. నతనినామంబు వినినంత నహిగణంబు, గడగడ వడంకు చుండు నెప్పుడును గూడ
నతఁడు దిగు మని వచియించునంతలోన, నెట్టివిష మేని దిగిపోవు నెక్కకుండ. 2105
సీ. అష్టవక్త్రము వినాయకుఁడు తద్ధారణ, మున నశేషాఘంబులును నశించి
యుత్తమలోకంబు నొందు నెవ్వం డేని, వాని కేజన్మమం దైనఁ గూడఁ
గలుగదు విఘ్నంబు గలుగదు మౌర్ఖ్యంబు, గలుగదు జాడ్యంబు గలుగ దఘము
కలుగదు బుద్ధివైకల్యంబు కలుగదు, లేఖనలోపంబు లేశ మేని
గీ. భైరవుఁడు నవవక్త్రము పాయు దాని, ధారణంబున నఘములు దానివలనఁ
బొంది మత్తుల్యబలమును బొలుచు వాఁడు, రజతగిరిపైఁ బునర్జన్మరహితుఁ డగుచు.
గీ. దశముఖంబు గణేశుఁడు దానిఁ దాల్చి, సకలసంసేవ్యుఁ డగుచు మత్సవిధమందు
నావలె గణాధినాథుఁ డై నలువు మెఱయు, వానిఁ జూచినఁ బాపముల్ వణఁకు చుండు.
సీ. ఏకాదశాననం బెసఁగు నేకాదశ, రుద్రాత్మకముగఁ దద్భద్రమూర్తి
ధరియించు నెడల నిత్యంబును శిఖయందు, సకలపాపములును సమసిపోయి

శతకోటిగోదానజఫలంబు హయమేధ, కోటిఫలంబుఁ బడయు వాని
నపునరావృత్తి నైయెపుడును నాయొద్ద, నసియించు దేవతానంద్యుఁ డగుచు
గీ. ద్వాదశాదిత్యమయము ద్వాదశముఖంబు, కంఠమున దానిఁ దాల్చినఁ గలుష మెల్ల
నడఁగి రవిలోకమును జెందు నతని కగ్ని, భయము దారిద్ర్యమును వ్యాధిభయము లేదు
సీ. శంతముండు త్రయోదశముఖంబు దానిని, దాల్చిన సర్వపాతకము లడఁగు
ధాతువాదమును సుధారసాయనమును, బాదుకలును సిద్ధిఁ బడయు దానఁ
బ్రాపించు నక్షయం బగుస్వర్గమును వాఁడు, దేవతాధిక మైనతేజుఁడోడ
శివశక్తిసిండ మై చెలఁగుఁ జతుర్దశ, ముఖము దానిని మూర్ధమునను గాని
గీ. భుజమునను గాని తాల్చినఁ బోయి సకల, పాతకములును బుద్ధిప్రభావమునను
శక్తి నాలోన నిమిడినవాయ నాతఁ, డైక్యమును జెందు నాలోన నంతమందు.
గీ. మంత్ర మేదియు లేకుండ మానవుండు, ధారణము చేయునెడల రుద్రాక్షమాలఁ
బైనిఁ జెప్పినశక్తులు వడయు నింక, మంత్రయుక్తంబుగాఁ దాల్ప మహిమ యెంతొ.
వ. మంత్రధారణవిధానముం జెప్పెద వినుము. "ఓంరుద్ర" యని యేకముఖంబును "నోం ఖ"మ్మని ద్విముఖంబును "నోం వు"మ్మని త్రిముఖంబును "నోం హ్రీ"మ్మని చతుర్ముఖంబును "నోం హ్రా"మ్మని పంచముఖంబును "నోం హ్రూ"మ్మని షణ్ముఖంబును "నోం హ్ర" యని సప్తముఖంబును "నోం క"మ్మని యష్టముఖంబును "నోం జూ"మ్మని నవముఖంబును "నోం క్షు"మ్మని దశముఖంబును "నోం శ్రీ"మ్మని యేకాదశముఖంబును "నోం హ్రా" మ్మని ద్వాదశముఖంబును "నోం క్షా"మ్మని త్రయోదశముఖంబును "నోం త్రా" మ్మని చతుర్దశముఖంబును ధరింయింపం దగు. చతుర్దశవిధరుద్రాక్షములను ధరించినవాఁడు మత్సమానుండు. 2111

క. ధరియించి శిరమునందును, నురంబునను నక్షమాల నుర్విని నడువన్
జరణమునకుఁ జరణమునకుఁ, దురంగమేధఫల మొందుదురు పుణ్యాత్ముల్. 2112

గీ. భ్రష్టుఁ డైనను గర్హ్యకర్మస్థుఁ డైన, నైన నుచ్ఛిష్టుఁడును నెట్టిఁ డైనఁ గాని
తనువుఁ దోఁకిగిన రుద్రాక్షధారి యగుచు, ననఘుఁ డై మత్పదంబున కరుగుచెంచు.

గీ. ఏటికి బహూక్తులు వచింతు నింక వినుము, కడకు శ్వాపద మేనియుఁ గంఠబద్ధ
మైనరుద్రాక్షతోడను మేను విడిచె, నేని నారూపమును జెందు నిది నిజంబు. 2114

క. కావున రుద్రాక్షంబుల, నేవిధమునఁ దాలిచినను నెల్లయఘంబుల్
పోవుటయె కాక శుభములు, కావలసినయట్లు గలుగుఁ గలకాలంబున్. 2115

వ. [illegible] నిదర్శనంబుగా నే నొక్కయితిహాసముం జెప్పెద వినుము. 2116

సీ. పూర్వమునఁ [illegible] దేశమునయందు నరుగుచు, వాణిజ్యమున కొకవైశ్యుఁ [illegible]
[illegible]స్థితం బై నచెట్టుపై, నాఁడెడియొకక్రేత నట్టె చూచి
యెవతవు నీ వాడ నేల యీచెట్టుపై, నని యడుగఁగఁ గ్రేత యతనిఁ గాంచి
యశోని[illegible]నంతంబు నొంది నీ, వగుదువు నాభర్త వని యెఱింగి

గీ. యాడు చుంటి మహానంద మంకురింప, నని పలుకు చుండ నొకపిడు గలనిమీఁదఁ
బడుటయును వాఁడు ప్రాణముల్ వాసి యచటఁ, బడియె రుద్రాక్షఖండంబుపైని నంత.

గీ. అరిగి నాభటు లచ్చోటి కతిరయమున, మహితరుద్రాక్షఖండసంస్పర్శపూతుఁ
డైనయావైశ్యసుతుని సత్వాదరమునఁ, దోడుకొని వచ్చి రేను సంతోష మొంద.

గీ. ఏమియు నెఱుంగనట్టివాఁ డేఁగుదెంచె, మత్పదంబున కతిసంస్పర్శమునను
యింక రుద్రాక్షమహిమంబు నెఱిఁగి దానిఁ, దాల్చునరుఁ డొందుఫలమును దరమె చెప్ప

క. ఈరుద్రాక్షమహత్త్వము, నోహూర వచించుపావనుండును శ్రద్ధా
గౌరవము లెసఁగి వినియెడి, వారును మత్పదముఁ జేరువారె కుమారా. 2120

వ. అని చెప్పుటయుఁ గార్తికేయుండు పరమానందమును జెందె. 2121

క. అనవుడు శిష్యులు హర్షిం, బును జెంది మహానుభావ ముద మయ్యెను నీ
వినిచినదానను మా కం, కను ధాత్రీమహిమ వినఁగఁ గాంక్ష జనించెన్. 2122

గీ. అని యడుగుటయు వ్యాసుఁ డిట్లనియె శిష్యు, లార యిప్పుడు మీరు నన్నడిగినట్లు
యడుగ శిఖివాహనుండు ము న్నష్టమూర్తి, నీశ్వరుండు కుమారున కిట్టు లనియె.

—: ఆమలకీమాహాత్మ్యకథనము —

సీ. స్కంద ధాత్రీమహీజమువంటివృక్షంబు, కానరాదు ధరిత్రిపైని నొండు
ధాత్రీమహీరుహస్థాపకుం డగువాఁడు, గర్భవాసవ్యథఁ గనఁడు మరల
భక్షించునెడలఁ దత్ఫలము పూర్వార్జిత, కలుషంబు లెల్లను విలయ మొందు
దానిచే నాయువు ధర్మసంచయమును, బడయు ధాత్రీఫలభక్షకుండు

గీ. ప్రీతికర మచ్యుతునకు ధాత్రీఫలంబు, దాని నైవేద్య మొనరించె నేని దానఁ
జెందుసంతృప్తిఁ జెందఁడు శ్రీధవుండు, షడ్రసోపేత మైనభోజనమువలన. 2124

గీ. మాధవప్రియ మైనయామలకవృక్ష, మెచట నుండునో లక్ష్మియు నచట నుండుఁ
బోలఁ జాలవు దానిని బుష్కరమును, గాశియును గంగయును బ్రయాగమును గయయు

క. ధాత్రీనామోచ్చారణ, మాత్రంబున నుండు నెదుట మాధవుఁ డింకన్
ధాత్రీదర్శనఫలమును, ధాత్రీసంస్పర్శఫలముఁ దరమె వచింపన్. 2126

గీ. స్తన్యమును వారు త్రావరు తల్లికడను, మరల ధాత్రీద్రవమున నెవ్వరిశిరోరు
హములు రంజితమగునో నిత్యమును నెవరి, యింట నుండునో ధాత్రీమహీరుహంబు.

క. ఆమలక ముండుచోటను, దామోదరుఁ డుండు నేను ధాతయు నమర
స్వామియు సమస్తసురలును, నేమరక వసింతు మతనియిరు గెడలందున్. 2128

గీ. దేవతల నెల్ల దనయింట స్థిరము గాఁగ, నిలిపికొన నెంచునెడల నామలకతరువు
నొక్కదానిని నింటిలో నుంచికొనినఁ, జాలు సద్ధాన సకలవాంఛలును దీరు. 2129

క. ఆమలకతరువుక్రిందను, దామోదరునకుఁ బ్రతుష్టి తనరారంగన్
నేమంబున నర్చించిన, యామరులను విష్ణుభవనమం దతఁ డుండున్. 2130

క. దానులకును యోగులకును, జ్ఞానులకును గలుగునట్టిసద్గతి గలుగున్
మానవునకు సేవించిన, ధ్యానించిన మూరుకొనిన ధాత్రీతరువున్. 2131

క. క్రతువులచే నుపవాస, వ్రతములచే బుణ్యతీర్థవాసంబులచే
జతపడెడిసుగతి గలుగును, సతతంబును ధాత్రీపూజ సలిపినయెడలన్. 2132

ఆ. రదనశూన్యుఁ డైన నగవి యొక్కరుఁడు చెక్క, సమరు లెవరుఁ గూడ నామలకము
నుజ్జగింప నొల్ల రూర్ధ్వోర్ధ్వగతులకు, నది నిదాన మైన దగుటఁ జేసి. 2133

సీ. సంభవించును వ్యాధి సంక్రాంతియం దగు, నవమియం దాయుష్యనాశనంబు
షష్ఠియందు నపత్యసంతతియంబు ఘటిల్లు, శమియించు భృగువాసరమున లక్ష్మి
భానువారమున భార్యానాశనాయుర్వి, నాశనధననాశనములు గలుగుఁ
బ్రతిపద్దినంబున మతి చెడు నొదవు స, ర్వవినాశనం బమావాస్యయందుఁ

ఆ. గానఁ గూడ వెట్టివానికి నేనియు, వెనుకఁ జెప్పఁబడినదినములందు
నాచరించుటయును నామలకస్నాన, మారగించుటయును నామలకము. 2134

సీ. దేహంబునందు ధాత్రీద్రవంబును రాచి, కొని స్నాన మాచరించిన నరుఁడు
సర్వపాపములను నమసి స్వర్గము నొందు, వానిఁ గాంచిన నెట్టిహీనుఁ డేని
పావనత్వంబును బడయుదు రాతండు, పదపదంబున యజ్ఞఫలముఁ జెందు
మృతుఁ డైన మర్త్యునిశ్రుతినాసికాతుండ, మునను ధాత్రీఫలం బునిచె నేని

గీ. తత్ఫలస్పర్శమునను నాతండు సకల, కలుషనిర్ముక్తుఁ డై విష్ణునిలయమునకు
నరుగు నప్పుడె విష్ణురథాధిరూఢుఁ, డగుచు ధాత్రీమహాత్మ్య మే మనఁగ వచ్చు.

సీ. ఒక్కనాఁడు నిషాదుఁ డొకఁడు పూర్వము మృగ, యార్థంబు వనమున కరిగి యచట
మృగపక్షిగణములఁ జెగటార్చి శ్రమ చెంది, దాహ మై సలిల మత్తఱిని లేమి
నటఁ గనంబడు నొక్కయామలకము నెక్కి, తత్ఫలంబును గోసి తత్క్షణంబ
తద్రసంబును గ్రోలి దైవికంబుగను నా, పాదపంబుననుండి పడి గతించె

గీ. నతనిఁ గొనిపోవ యమదూత లరుగుదెంచి, వానిదరి కేఁగ లేక యవ్వాని వసించు
మునులకడ కేఁగి యానిషాదునిమహత్త్వ, మేమి యని వేఁడుటయు వార లిట్టు లనిరి.

సీ. అంతకభటులార యతఁడు పావనుఁ డయ్యె, ధాత్రీఫలస్థితద్రవముఁ గ్రోలి
వానిని ముట్ట మీవశము గా దేఁగుఁడు, సురలోకమున కేఁగుసుకృతి యతఁడు
నావుడు వార లందఱును నేఁగిరి యంత, నచటికి విచ్చేసి యమరభటులు
వానిని దివ్యవిమానంబునం దుంచు, కొని విష్ణుమందిరంబునకుఁ జనిరి

గీ. యని వచింపంగ సంతసంబున గుహుండు, చనియె నావుడు శిష్యులు సంతసించి
దేవ యశ్వత్థమహిమంబు దెలుపు మింక, నని యడుగ నిట్లు వాక్రుచ్చె నమ్మహర్షి

— అశ్వత్థమాహాత్మ్యము —

గీ. అవని నశ్వత్థమును నాటినట్టివారి, కొదవుపుణ్యంబు క్రతుశత మొనరిచినను
బుత్రశతమును గనినను బొంద లేఁడు, దానిమహిమంబు వానిలో లేనికతన. 2138

గీ. ఉష్ణకాలంబునను ఛాయ నొసఁగి దేవ, తలకు గోవులకును బ్రాహ్మణులకు సకల
జంతువులకును సంతృప్తి సలుపునట్టి, తరువు లేదొండు పిప్పలతరువుకంటె. 2139

సీ. అశ్వత్థమును సలిలాశయతటమున, నాఁటి తద్వృద్ధి యొనర్చె నేని
పర్వపర్వమున నాపాదపంబుననుండి, సలిలంబునం బడుఫలము లెల్లఁ
బిండంబులుగఁ గొని పితృదేవతలు మహా, ప్రమద మొందుదురు తద్భక్షణమున
దానిచే నిహపరస్థానంబులందును, సమకూరు భద్రముల్ స్థాపకునకు

గీ. దానిఫలములు పక్షిసంతతులు తినుట, వలన శతకోటిభూసురపర్వులకుఁ దృప్తిఁ
గలుగఁజేసినఫల మొందఁ గలుగు దానఁ, బ్రాప్త మగు నక్షయం బైనబ్రహ్మపదము.

గీ. ఒక్కయశ్వత్థవృక్షంబు నుర్వియందు, స్థాపనముచేయునెడల సంతానహైన్య
లోపమును దానధర్మాదిలోపజనిత, పాపములును ఘటిల్లవు స్థాపకునకు. 2141

సీ. అశ్వత్థమును జూచినంతమాత్రంబున, దూరీకృతం బగు దురిత మెల్లఁ
జేయక స్నానంబు స్పృశియించునెడఁ జల, దళమును స్నానజఫలము గలుగు
దేవతాత్వంబు ప్రాప్తించు బోధిద్రుమం, బును స్నాన మొనరించి ముట్టికొనినఁ
జేసినయెడఁ బ్రదక్షిణము పిప్పలమున, కాయురారోగ్యభాగ్యంబు లొదవుఁ

గీ. దత్తము హుతంబు నుతము దత్తమును గుంజ, రాశనాభ్యాశమున నగు నమితఫలము
మూలమున విష్ణువును మధ్యమున శివుండు, ధాత యగ్రంబునందును దాని కుంట.

గీ. అయుతగోదానము లొనర్చినట్టిఫలము, గలుగు సప్తప్రదక్షిణంబులను గుంజ
రాశనమున కొనర్చిన ననుదినంబు, నధికముగఁ జేయునెడఁ గల్గు నధికఫలము. 2143

క. చలదళమునకుం బోసిన, సలిలంబు ప్రదక్షిణములు సలిపినను సప
ర్యలు చేసిన నఖిలసుఖం, బుల నిహమునఁ బొంది తుదకు ముక్తిం జెందున్. 2144

క. ఒకపిప్పలమె త్రిమూర్త్యా, త్మక మగువృక్షంబు నిఖిలతరువులలోనన్
సుకముల నొందఁగ మదిఁ గో, రిక గలిగినవారు పరిహరింపరు దానిన్. 2145

క. చలదళమూలచ్ఛేదము, సలిపినవారలకుఁ గల్పశతమున కైనన్
గలుగదు దారుణనరకం, బులనుండి విముక్తి పాపమూర్తులు వారల్. 2146

క. చలదళశాఖలు విఱిచిన, ఖలుఁ డొకకల్పంబువఱకుఁ గనఁజాలనిబా
ధలు వడి దుర్భరనరకం, బులలోపలఁ దుదకుఁ బుట్టుఁ బుల్కసజాతిన్. 2147

క. అనపుడు నంతేవాసులు, మనమున సంతోష మొంది మహనీయ సురా
ర్చన చేయఁ దలఁచినపుడె, వ్వని ముందుగఁ బూజచేయవలయునొ చెపుమా. 2148

వ. అని యడుగుటయు ద్వైపాయనుండు వారల కిట్లనియె.

—: ప్రథమపూజ్యదేవతానిరూపణము —

సీ. ఒకనాఁడు దేవత లుమకడ కేతెంచి, ప్రణమిల్లి తత్పాదపద్మములకు
నమృతవినిర్మితం బైనమోదక మొక్కఁ, డర్పించి యామె కత్యాదరమునఁ

గొని తదాజ్ఞను దివంబున కేఁగి రంతటఁ, బార్వతి శర్వునిసజ్జ కరిగి
పిలిపించి తనతనయులను వినాయక, స్కందుల నామోదకమును జూపి
గీ. తనయులార మహాబుద్ధి యనెడిపేరు, గొనిన దీమోదకము దీనిఁ దినినయెడలఁ
గలుగు నమరత్వ మఖిలవిద్యలు లభించు, సమధికం బగులేఖనశక్తి యొదవు. 2150
క. అని చెప్పుటయును నా కి, మ్మని గణపతి యడిగె స్కందుఁ డడిగెను నా కి
మ్మని యంతటఁ బార్వతి యి, ట్లనియెను వారలను జూచి యనునయముననన్. 2151
సీ. ఆత్మజులార ధర్మాధికుం డగువాని, కిచ్చెద మీలోన నెవని కేని
యని పల్కుటయును వెంటనె బర్హిణము నెక్కి, యేఁగి తీర్థంబులం దెల్లఁ గ్రుంకి
చేసి ధరాప్రదక్షిణము షాణ్మాతురుం, డేతెంచి పార్వతియెదుట నిలిచెఁ
దల్లిదండ్రులకుఁ బ్రదక్షిణం బొనరించి, యుమముందు నిలిచె లంబోదరుండు
గీ. నపుడు శర్వాణి శర్వునియాజ్ఞ వడసి, మోదకంబు నొసంగి లంబోదరునకు
నఖిలకార్యంబులందును నగ్రపూజ, బొందునట్లు వరం బిచ్చెఁ బూజ్య దగుట.
గీ. అంతట మహేశ్వరుండు ధర్మాధికత్వ, మును వహించినకారణంబునను వార
ణాననునకు గణాధిపత్యము నొసంగె, వేల్పులు తాపసులును మేలు మే లనంగ.
క. ఆరాధించిన నక్తా, హారుం డగుచును జతుర్థియం దెవఁ డేనిన్
హేరంబుని విఘ్నము చే, కూరక సిద్ధించు నతఁడు కోరినకోర్కుల్. 2154
వ. "ఓన్నమోగణపతయే" యనుమంత్రంబు నుచ్చరించి యేకదంతగణపతివిఘ్నరాజలంబ
తుండ గజానన ద్వైమాతుర హేరంబగణాధిపవినాయక చారుకర్ణ పశుపాల భవాత్మజు
లనుద్వాదశనామంబులను బ్రతిదినంబును బ్రాతఃకాలంబునఁ బఠించె నేని. 2155
గీ. వశ్య మగు సర్వలోకంబు వ్యాధు లెల్లఁ, దొలఁగు విఘ్నంబు లేవియుఁ గలుగకుండుఁ
బాపము లడంగుఁ బైశాచబాధ లుడుగు, నక్షయస్వర్గ మొనగూడు నంతమందు.
వ. మఱియును. 2157
సీ. ఏకదంతునకు మహాకాయునకుఁ దప్త, కాంచనసన్నిభాకారునకును
బాలేందుమౌళికి భక్తిగమ్యున కంబి, కాహృదయానందకారకునకుఁ
జిత్రరత్నవిచిత్రగాత్రున కప్సర, స్సిద్ధగంధర్వాదిసేవితునకు
నఖిలాంతరాయాపహారికి నాగయ, జ్ఞోపవీతునకు లంబోదరునకు
గీ. వరదునకు మూషికోత్తమవాహనునకు, విబుధనుతునకు మాతృకావేష్టితునకు
నరకతారకునకు గణనాయకునకు, వారణాస్యున కొనరింతు వందనములు. 2158
క. పాశాంకుశధరునకు ఖల, నాశకునకు శూర్పకర్ణునకు నిజపదభ
క్తాశాపూరకునకు వి, ఘ్నేశునకు వినాయకునకు నెరఁగెద నెపుడున్. 2159
క. అని యీవిధమున గణనా, థున కనుదినమును నమస్కృతులు చేసెడివా
రును [illegible], వగుచు [illegible] బుణ్యపరమార్థులు [illegible] 2160

వ. మృత్తికయందుఁ గాని చిత్రంబునందుఁ గాని ద్వారదారువునందుఁ గాని ప్రస్తరంబునందుఁ గాని పాత్రంబునందుఁ గాని ప్రతిమయందుఁ గాని గణపతిస్వరూపంబు నేర్పఱిచి విధివిధానంబునం బూజించె నేని సర్వవిఘ్నప్రశాంతియును సకలబాధానివృత్తియును సర్వకార్యసిద్ధియునుం గలుగు. 2161

క. ఒనరింపనియెడ హేరం, బునిపూజను మొదటఁ గార్యములయందు నెవం
డును గూడఁ బూర్ణసిద్ధిని, గనలేమియె కాక చెందుఁ గడుఁ గష్టములన్. 2162

ఆ. చలిపె నేని పూజ సామజాననునకు, మరల మరల సిద్ధి మరల మరల
విద్య మరల మరల విశ్వవిఖ్యాతియు, సంభవించు జన్మజన్మమునను. 2163

గీ. భరతవర్షంబునం దుండుఁ గరిముఖుండు, ధరను లౌహిత్యదక్షిణతటమునందు
లింగరూపంబునను భజింపంగ నతని, బ్రహ్మహత్యాదిసకలపాపములు తొలఁగు.

క. గరితకు వైధవ్యంబును, బురుషునకు సతీవియోగమును గల్గదు కుం
జరముఖునిపూజ చేసినఁ, బరమరహస్యంబు తెలియఁబఱిచితి మీకున్. 2165

—: హిరణ్యాక్షవధవృత్తాంతకథనము :—

సీ. మును హిరణ్యాక్షుఁడు తనదైత్యసైన్యంబుఁ, దోడను సురలపై దాడివెడలి
యమరుల నెల్లఁ జెండాడి దేవేంద్రుని, సింహాసనము నధిష్ఠింప నపుడు
వర్షశతంబు దేవత లెల్ల నిర్వీర్యు, లగుచుఁ గష్టంబుల ననుభవించి
కడకు భూతేశునికడ కేఁగి విన్నపం, బొనరింపఁ దమకుఁ గల్గినయవస్థ

గీ. నీశ్వరుఁడు వారి నీక్షించి యిట్టు లనియె, నదితినందనులార మీ రాహవంబు
చేయుటకు ముందుఁ బూజను జేయరైతి, రేకదంతున కదియె మీ కింత దెచ్చె.

గీ. కార్యముఖమునఁ దెలియక కాని తెలిసి, కాని మఱి యేకతంబునఁ గాని విఘ్న
నాయకునిపూజ నెవ రేని చేయ రేని, యన్నిటను వారికిఁ బరాజయంబు గలుగు.

క. కావున నిప్పుడు పూజన్, గావింపుఁడు విఘ్ననాథునకు దాన జయం
బావహిలు మీకు రణమున, నావుడు హర్షమును జెంది నాకనివాసుల్. 2168

సీ. విధివిధానంబున విఘ్నేశ్వరునిపూజ, గావించి బహుభక్తిభావ మొదవఁ
దద్బలంబునఁ జక్రధరునిసాహాయ్యంబుఁ, బడసి యుద్ధోత్సాహభరితు లగుచు
బయలుదేఱి నిశాటబలముపైఁ బడుటయు, సన్నద్ధమై దైత్యసైన్య మెల్ల
ననిమిషులను నుఱుమాడ నారంభింపఁ, దొడఁగిరి సురలు దైత్యులఁ వధింప

గీ. నపుడు ఘోరరణం బయ్యె నసురులకును, దేవతలకును దద్ఘోరరావములను
గగనము ప్రతిధ్వనింప లోకంబు లెల్ల, డిల్లపాటొంద దిక్కులల్ దల్లడిల్ల. 2169

వ. ఆరణాంగణంబునందు మృతులైన దేవయోధుల నెల్ల మహౌషధప్రయోగంబులచే సురాచార్యుం డగుబృహస్పతియును దేవవైద్యులును బ్రదికింపుచుండ దేవతలు మరణంబు లేనివార లై నిర్వక్రపరాక్రమంబున దైత్యయోధుల నుఱుమాడం దొడంగిరి.

క. అంతట దానవు లెల్ల ది, గంతములకుఁ బఱవఁ దొడఁగి రత్యంతభయా
క్రాంతాంతరు లగుచుఁ గడుఁ, సంతసమున సురలు జయనినాదము సలుపన్. 2171

ఆ. అపుడు కాలకేయుఁ డసురదైత్యసేనాని, స్యందనంబు నెక్కి చాపహస్తుఁ
డగుచు బయలుదేఱి యమరసైన్యము నెల్ల, హతమొనర్పఁ దొడఁగె సమితముగను.

ఉ. అప్పుడు కాలకేయునిశరాహతి కోరువ లేక యెట్టులున్
దప్పికొనంగఁ జాలకయుఁ దల్లడ మొందుచు నుండ దేవతల్
గప్పునఁ జాపబాణములు గైకొని చిత్రరథుండు వచ్చి లో
నుప్పతిలంగఁ గ్రోధము లయోగ్రునితీరునఁ బ్రజ్వరిల్లుచున్. 2173

సీ. కాలానలముఁబోలెఁ గ్రాలెడునొకకోలఁ, గాలకేయునిఱొమ్ము గాఁడ నేసె
నామార్గణ మున నిట్టట్టయి కాలకే, యుండు ధైర్యముఁ బాయకుండ నిలిచి
గంధర్వపతిమీఁదఁ గాండవర్షంబును, గురియించె జడివాన కురిసినట్లు
చిత్రరథుం డొకచిత్రమార్గణమున, ఖండించి యవి ఖండఖండములుగ

గీ. విశిఖదశకంబునను వానివిల్లు దునిమి, మూఁడుబాణంబుల లలాటమునను నైదు
శరముల నురంబునను సప్తసాయకముల, నాభిదేశంబునందును నాఁట నేసె. 2174

గీ. అంతఁ జేష్టలు దక్కి సైన్యాధినేత, పుడమిపైఁ బడి క్షణకాలమునను తెలిసి
కేలఁ గీలించి కాలాగ్నికీలఁబోని, యొకమహాశక్తి నతనిపై నూఁచి వైచె. 2175

క. దానను విభిన్నగాత్రుం, డైనను గంధర్వనాథుఁ డలయక తత్సే
నానిరథసైంధవంబుల, నే నమ్ముల నలిగ నేసి యిలపైఁ గూల్చెన్. 2176

ఆ. అంతఁ గాలకేయుఁ డపగతచాపర, థాశ్వుఁ డయ్యుఁ బాయ కాత్మధృతిని
ముద్గరంబు హస్తమునఁ బట్టికొని దూఁకె, నంతకుండుఁబోలె నతనిపైకి. 2177

ఆ. అప్పు డంతకాంతకాకారమును దాల్చి, చిత్రరథుఁడు వానిశిరము నర్ధ
చంద్రసాయకమునఁ జక్కడంపఁగ వాఁడు, పర్వతంబుఁబోలెఁ బడియె నిలను. 2178

సీ. అపుడు జయధ్వను లాహ్లాదమునఁ జేయ, నమరు లెల్లరుఁ బ్రధనాంగణమున
నది విని తద్భ్రాత యైనకాలేయుండు, కావించుచును సింహగర్జనంబు
ధృతముద్గరుం డయి యేతెంచు చుండఁగఁ, బ్రజవంబునను జిత్రరథుని గూల్ప
నడుమ నడ్డుగ వచ్చి నాకాధిపతిపుత్రుఁ, డగుజయంతుఁడు వాని నాఁపి యచట

గీ. దానవాధమ నాచేతఁ దగులుపడితి, వెందుఁ బోయెదు బడిశమునందుఁ బడిన
చేప తప్పించుకొనునె నీచేవ యడఁతు, నని వచింపంగఁ గాలేయుఁ డాగ్రహించి. 2179

గీ. పాకశాసనివక్షంబు పగిలిపోవ, వ్రేసె ముద్గరమున నొక్కవ్రేటు దాన
బడియక జయంతుఁ డొకతీవ్రసాయకమున, వ్రయ్యలుగఁ జేసె నాదైత్యవరునిమేను;

గీ. అంతటను వార లిరువుర కాఁపరాని, యాహవం బయ్యె లోకభయంకరముగఁ
గడకుఁ గాలేయునిశిరంబుఁ గత్తిరించెఁ, జంద్రహాసంబుతోడ మహేంద్రసుతుఁడు. 2181

క. అంతట దేవత లెల్లరు, సంతోషముతోడఁ జేయ సాగిరె దనుజ
స్వాంతములు బెగ్గడిల్ల న, నంతపదం బగలఁగను జయధ్వానములన్. 2182

సీ. అపుడు మహాబలుం డైనబలాసురుం, డమితకోపంబుచే నరుగుదెంచి
శరవర్షమున ముంచి సురబలంబుల నెల్ల, ఛిన్నభిన్నంబుగాఁ జెదరఁగొట్టె
నది చూచి క్రోధతామ్రాక్షుఁ డై శక్రుండు, ప్రఘనంబు గావించి బలునితోడఁ
గడఁక నాతనికార్ముకము నొక్కకోలను, ఖండించి యొక్కమార్గణముచేతఁ

గీ. దునియలుగఁ జేసి తద్రథంబును దదీయ, రథహయంబుల నాల్గునారాచములను
జక్కడఁచి వానితల నొక్కసాయకమున, నఱక బలుఁ డిలఁ గూలి ప్రాణములు విడిచె.

సీ. అంతట నముచి మహాగ్రహంబున నొక్క, కేల బాణము లొక్కకేల గదను
దాలిచి కాలాగ్నిపోలె జ్వలించుచు, నరుదెంచి గదతోడ నభ్రగజము
వ్రేసి యయ్యది యుద్ధవిముఖంబు గా నేసె, నారాచములఁ బురందరునిమేన
నాయమ్ములు నిశాటమాయచే జలగ లై, త్రావంగఁ దొడఁగెఁ దద్రక్త మెల్ల

గీ. నప్పు డేమియుఁ దోఁపమి నమరనేత, ఖిన్నుఁ డై యుండ హరి వచ్చి కేలఁ గ్రాలు
చక్రమునఁ దత్తనూలగ్నజంతుచయము, నెల్ల ఛేదించి తద్బాధ లెల్ల నుడిపె. 2184

క. అంతటఁ బురందరుం డ, త్యంతోత్సాహప్రపూరితాంతరుఁ డగుచున్
వింతగ వజ్రాయుధమున, దంతివలెం గెరలునముచితల ఖండించెన్. 2185

ఆ. అపుడు పుష్పవృష్టి యాకసముననుండి, కురిసె నమరు లెల్ల గుంపు గూడి
త్రిదివనాయకుని నుతింపంగఁ దొడఁగిరి, పఱవసాగె నసురబలము లెల్ల. 2186

సీ. అప్పుడు భ్రాతృవధాకర్ణనవ్యథా, పరితప్తుఁ డై ముచి యరుగుదెంచి
కాలానలోపమజ్వాలాప్రదీప్తంబు, లై నకోలలు చాపమందుఁ గూర్చి
నముచిసూదనునిమేనను నేసె నాఁటంగ, నవి తాఁకి వజ్రి బిట్టార్చి రేఁగి
ముచిమీఁద శరశతంబును గ్రుమ్మరింపంగ, నవి యెల్ల నసుమనె యతఁడు త్రుంచి

గీ. దశశరంబుల నైరావతమును నేసు, కోలలను మాతలిని దుప్పదూలఁ గొట్టి
కరమునం బట్టి త్రిప్పుచు గదను వజ్రి, నడఁప వచ్చుచు నుండ నిరంకుశముగ. 2187

క. అది గ్రహియించి మహేంద్రుఁడు, భిదురంబున వానిశిరము భేదింపఁగ వాఁ
డదరంగ భూమి యెల్లను, గదనస్థలమందుఁ బడియె గతజీవుం డై. 2188

సీ. అంతటఁ దారేయుఁ డపరిమితక్రోధ, తామ్రాక్షుఁ డై పురందరునిఁ గెడప
వాయువేగంబున వచ్చుచుండఁగ గ్రౌంచ, దారణుం డాతని దారి నాఁగి
దానవాధమ నన్నుఁ దప్పించుకొని పోవఁ, గలిగిన నింద్రునికడకుఁ బొమ్ము
నావుడు గుహ చిక్కినాఁడవు నాతండ్రి, యగు తారకునిఁ జంపినట్లు కాదు

గీ. నిలువు మిప్పుడె నాచేత నీవు మ్రందు, కాల మేతెంచె నని పల్కి గదను ద్రిప్పి
యతనిఁ గొట్టెను దారేయుఁ డదర దెసలు, తత్ప్రహారంబునను రేఁగి తారకారి. 2189

గీ. కాలమృత్యుసమానులై సమరమూని, యసురులురయముసఁ [illegible] సరువిభాని
లురలి యేర్లయి ప్రవహించె నొక్కమొగిని, నపుడు తారకాసురుఁడు [illegible] గుహుని

క. మును దాను ఘోరతపముం, బొనరించి మహేశ్వరు [illegible]
గొనినట్టిశక్తి చేకొని, యనలభవునిమీఁద వైచె నమరులు [illegible]. 2191

సీ. ఆశక్తి తనమీఁది కరుదెంచుటంతలో, నతిభీకరాకారుఁ [illegible]
విశ్వాలయంబు గావించెడితనశక్తిఁ, గైకొని [illegible] లోకములు [illegible]
నాశక్తి ఱివ్వున నరిగి మండుచు వచ్చు, దానవశక్తినిఁ [illegible]
తారకాత్మజునిమస్తకమును ఛేదించి, క్రమ్మఱ స్కందుని [illegible]

గీ. నంత దేవాంతకుండు మహాస్త్రపాణి, యగుచు [illegible] సంగరమునకు
యుద్ధ మొనరించి వానితో నొక్కదినము, [illegible] వాని నడిచె [illegible].

సీ. అంతట దుర్ధర్షుఁ డతిభీకరాకారుఁ, డగుచు నేతెంచి కాలాగ్నివోలె
గావించి ఘోరసంగ్రామ మంతకునితోఁ, దచ్ఛక్తినిహతి [illegible] నొంద
నపుడు దుర్ముఖుఁడు మహామర్షమున వచ్చి, యతనితో ఘోరయుద్ధము నొనర్చి
తత్ఖడ్గధారచేతను ఛిన్నకంఠుఁడై, వసుధపైఁ గూలెఁ బర్వతము వోలె

గీ. నంత మధు వనురాక్షసుఁ డంతకునకు, భయము పుట్టఁగ నార్చుచు బాణపాణి
యగుచు నేతేర నడుమనె యసురవైరి, యడ్డగించి దురాత్మ నీ వాఁగు మిచట. 2193

క. అని పలుకుటయును రోషం, బున మధురాత్రించరుఁడు మూఁడుస్కుల న
వ్వనజాక్షునివక్షస్థ, లమున నాటఁగ నేసి యార్చె మొగ్గర మదరన్. 2194

క. అంతట మాధవమధుల క, నంతపథంబునను [illegible]
భ్రాంతికరం బగుయుద్ధం, బెంతయు వింతగను జరిగె నెల్లరు [illegible]. 2195

గీ. అఖిలమాయావిదుం డగునానిశాటుఁ, డొక్కపరి శంకరు[illegible] యొక్కరూపు
కాళి యై భీషణముగ సంగరము చేసి, యోడి పరువెత్తుటయును గుహుండు చూచి.

క. ధరియించి కేల శక్తిని, బరువెత్తుచు వచ్చి హరినిఁ బరిమార్పంగన్
దొరకొనుటయు నవ్వుచు వి, ష్టరశ్రవుం డనియె నిట్లు స్కందునితోడన్. 2197

గీ. స్కంద మధుమాయ నెఱుఁగనికతన నిట్లు, లుద్యమించితి నాతోడ యుద్ధమునకుఁ
జూడు ముప్పురమున నుండి చూచుచున్న, వారు నీతల్లిదండ్రు లీఘోరరణము.

క. అని చెప్పుటయుఁ గుమారుఁడు, కని తనజననీజనకుల గగనమునందున్
దనుజునిమాయకు నచ్చెరు, వును జెందుచు మ్రొక్కె మాధవునకున్ జనియెన్.

క. [illegible] మధురాత్రించరుఁ, డుప్పురముననుండి బహుశిలోచ్చయవితతిన్
[illegible] గురిసెను హరిపై, నుప్పతిలఁగ భయము విబుధయోధుల కెల్లన్. 2200

గీ. [illegible] జనార్దనుండు మహాగ్రహమున, విడిచెను సుదర్శనము నది విలయవహ్ని
మాడ్కి మండుచు వడి నేగి మధునిశిరము, ద్రుంచి దైత్యారికడకు నేతెంచె మరల.

వ. అంతట ఖడ్గహస్తుం డై ధుంధువును గదాహస్తుం డై సింధు వనుతదనుజుండును శౌరితోడ ఘోరసంగ్రామంబు గావించి తుదకు విష్ణునందకంబుచే ధుంధువును శార్ఙ్గిగదాఘాతంబుచే సింధువును నిహతు లైరి. 2202

సీ. అంతట రాత్రించరాగ్రణి యైనవృ, త్రుఁడు గజవాహనారూఢుఁ డగుచుఁ
గాలాంతకుండు నాఁగిను వచ్చు చుండంగ, నైరావతారూఢుఁ డై బలారి
యడ్డగించుటయు వృత్రాసురాధీశుండు, గద ద్రిప్పి కొట్టె నాత్రిదశవిభుని
నపుడు శతక్రతుం డతనిపైఁ గురియించె, నాశుగవర్ష మత్యద్భుతముగ

గీ. నంతటను వారి కిరువుర కఖిలలోక, భయద మైనరణం బయ్యెఁ బ్రదరములను
శక్తులను శూలముల నస్త్రశస్త్రములను, బరిఘగదలను ముష్టుల బాహువులను.

క. గోత్రంబు లెల్ల వడఁకెను, ధాత్రీతల మంతయును యథాయథ లయ్యెన్
వృత్రేంద్రరణంబునకున్, వృత్రేంద్రరణంబె సాటి వే యేమిటికిన్. 2204

ఆ. అటు లభూతపూర్వ మైనసంగ్రామంబు, జరుగు చుండ వారి కిరువురకును
విగతచేష్టు లగుచు వీక్షించు చుండిరి, హరిహరాదిదానవారు లెల్ల. 2205

ఆ. అట్లు కొంతకాల మాయోధనము గాఁగ, విసివి తుట్టతుదకు విబుధనేత
లయయముండు వోలె లంఘించి వృత్రుని, కంధరమును దునిమె ఖడ్గమునను.

ఆ. అపుడు దనుజు లెల్ల హాహానినాదముల్, చేయుచును భయంబుచేతఁ బఱవ
సాగి రమరు లెల్ల జయనినాదములను, జలుప సాగి రధికసమ్మదమున. 2207

సీ. అప్పుడు త్రైపురి యత్యాగ్రహంబుతో, నేతెంచు చుండ గణేశ్వరుండు
వాని కడ్డుగ నిల్చి దానవాధమ నిల్వు, మిచట నెక్కడ కింక నేఁగఁగలవు
నీతండ్రి త్రిపురుండు నాతండ్రిచే మున్ను, వధియింపఁబడియెను వధ్యుఁ డగుటఁ
బ్రాప్తించు నీకును నాపాటె నాచేతఁ, దప్పక లోకబాధకుఁడ వగుట

గీ. నని వచింపంగఁ ద్రైపురి యతనితోడ, నతిభయంకర మైనయాహవము చేసి
కడకు విఘ్నేశకౌక్షేయకప్రభిన్న, గాత్రుఁ డై కూలె గిరివోలె ధాత్రిమీఁద. 2208

వ. అంతట భద్రుండును సౌభద్రుండును భీషణుండును నిర్జరాంతకుండును గదాహస్తు లై యొక్కమాఱుగ వినాయకునిపై నిం గవియ విఘ్నేశ్వరుండు రౌద్రాకారముం దాల్చి భద్రుని పర్శువుతోడను సౌభద్రుని జంద్రహాసంబుతోడను భీషణునిఁ గుఠారంబుతోడను నిర్జరాంతకుని ఖడ్గంబుతోడను భిన్నగాత్రులం గావించి నేలం గూల్చె.

సీ. అంతటఁ గుంభమహాసురుం డరుదెంచి, నైరృతితోడ జన్యం బొనర్చి
తద్గదానిహతిచేతను భిన్నగాత్రుఁ డై, నేలపై వృక్షంబువోలెఁ గూలె
నది చూచి జంభమహాసురుం డేతెంచి, వజ్రితో ఘోరాహవం బొనర్చి
తద్వజ్రభిన్నమస్తకుఁ డయి నేలపై, వ్రాలి వెంటనె గతప్రాణుఁ డయ్యె

గీ. నంతటను [illegible] ననుసురాసురసమూహ, సృష్టికాస శక్తి [illegible] స్వర్గ [illegible]
హానిఁ జేసెను ఘోరాహవం బొనర్చి, తుదను [illegible] జయుఁ డగుచు [illegible].

వ. అంతట సంప్రహారవయమదంబున దానవులు [illegible] లాలినిపయిం [illegible] బడుటయు [illegible] తుండము [illegible] నేలం గూలఁ జేసె. భద్రబాహుమహాబాహు [illegible] గంధగంధ భారికవల్లికశీము లను నేడ్వురు మహాయోధులు వైశ్వానరుని చేత [illegible] బడిరి. ఆరణ్యకసుఘోరాఘోరఘోరు లను నలువురు మహాయోధుల [illegible] శక్తిచే సంహరించె. తురుతుంబగుసాధకాసాధకదుర్మేధు లను [illegible] మహాయోధులు మార్తండునిచే వధింపంబడిరి. క్రూరక్రౌంచరణేశానమోహనసమ్మోహనదుర్ముఖు లను మహాయోధుల గంధవాహుండు సంహరించె. ఏకాదశరుద్రుల [illegible] బులచేతను సప్తవసువుల శరఘాతంబులచేతను మేఘంబుల [illegible] ఘాతంబులచేతను కుబేరుని గదాఘాతంబులచేతను శక్రుని భిదురఘాతంబులచేతను స్కందుని శక్తిఘాతంబులచేతను గణేశుని పర్శుఘాతంబులచేతను మాధవుని చక్రఘాతంబులచేతను యముని దండఘాతంబులచేతను మృత్యువు శక్తిప్రహారంబులచేతను వరుణుని పాశబంధంబులచేతను చంద్రుని హిమానిచేతను సూర్యుని రశ్మిజాలంబుచేతను యక్షగంధర్వకిన్నరసిద్ధసాధ్యాదిదేవయోనుల మహాయుధంబులచేతను నానేకకోటిదైత్యదానవబృందంబులు నిహతంబు లయ్యె.

గీ. అట్టు లుండంగఁ గని హిరణ్యాక్షుఁ డపుడు, క్రోధసందీప్తనేత్రుఁ డై కుతల మెల్ల
వడఁక సింహాసనమునుండి నడిగ డిగ్గి, రత్నగుంభిత మగుస్వర్ణరథము నెక్కి. 2212

సీ. శరమును ధనువున సంధించి జగములు, తలఁకంగ సింహనాదంబు చేసి
ప్రస్థితుం డై కుంజరము పుష్కరిణిఁ జొచ్చు, పగిదిని నిర్జరబలముఁ జొచ్చి
చీల్చి సైంధవములఁ గూల్చి సింధురముల, రథముల నఱచి సారథులఁ గెడపి
బృందారకబలంబు నెల్లను జీకాకు, పఱచి యెల్లరకును భయముఁ గొలిపి

గీ. షణ్ముఖునిఁ బంచవింశతిసాయకములఁ, బంచదశబాణముల సురపతినిఁ జిత్ర
రథుని వింశతిశరముల రాజరాజు, దశశిలీముఖముల నేసి తఱిమి వైచి. 2213

వ. యముని నిర్వదినాలుగమ్ములచేతను హేమంతునిఁ బంచబాణంబులచేతను మృత్యువును దశపృషత్కంబులచేతను గంధవాహుని దశఖడ్గంబులచేతను రుద్రులను షష్టిభల్లంబులచేతను వసువులను సప్తాశుగంబులచేతను వెరల నేయుటయు నిర్జరు లెల్లరును దైత్యప్రతాపంబునకు నిలువంజాలక పఱచు చుండ. 2214

గీ. అచ్యుతుండు చేతఁ బట్టి చక్రాయుధంబు, వైనతేయుని నెక్కి సత్వరము గాఁగ
నభయ మభయ మం చనుచు సుపర్వు లందఱకును, నేగుదెంచి హిరణ్యాక్షుని యెదుట నిలిచె.

అంత హిరణ్యాక్షుఁ డంబుజాక్షునిఁ జూచి, గోపాల, [illegible] చేకొనెద నీకు
సృష్టికిఁ బ్రతిసృష్టి చేయుడి నావలనదు, నిల్చితి [illegible] గలవా [illegible]

ననవుడు విష్ణు వి ట్లనియె దానవ చూపు, మొకసారి నీశక్తి యున్న దెల్ల
నావుడు దానవనాథుఁ డామాటకుఁ, గనులనుండి కృశానుకణము లురల

గీ. నాగ్రహముఁ జెంది తీక్ష్ణసాయకశతంబు, కురిసె మేఘంబు వర్షంబు కురిసినట్లు
శౌరిపై నంత శార్ఙ్గి తచ్ఛరము లెల్లఁ, దునిమె నొకసాయకమున నద్భుతము గాఁగ.

క. తనకోలలు వైఫల్యం, బును జెందుట దానవాధిపుం డుగ్రుం డై
వనజాక్షునిపై నొకయ, ద్రిని బెకలిచి వైచె నెల్లదెస లదరంగన్. 2217

గీ. అప్పు డాయద్రి యశనితుల్యప్రవేగ, మునను జనుదెంచు చుండంగ మురరిపుండు
చూచు చున్నట్టు లుండియె చోద్యముగను, దాని గదచేతఁ జూర్ణము గా నొనర్చె.

సీ. అది కనుంగొని హిరణ్యాక్షుఁడు మఱియొక, పర్వతంబును శౌరిపైని వైచె
మరల గోవిందుఁ డాగిరిని జూర్ణము చేసె, నది చూచి రేఁగి దైత్యాధినేత
వరుసగా వేయిపర్వతములు హరిపైని, వైవంగ విష్ణువు వాని నెల్లఁ
బొడి సేయ దానవపుంగవుండు సహస్ర, బాహువులను దాల్చి భయదముగను

గీ. బట్టిసములను శక్తుల బాశములను, సాలముల ముద్గరంబుల శూలములను
బరిఘములఁ దోమరంబులఁ బ్రాసములను, నొక్కమాఱుగ వైచె నచ్యుతునిమీఁద.

క. ఆయాయుధముల నెల్లని, రాయాసంబుగను నొక్కయాశుగమున నా
రాయణుఁడు ముక్కముక్కలు, చేయ హిరణ్యాక్షుఁ డపుడు సిబ్బితిపడుచున్.

గీ. వ్యాఘ్రభల్లూకసింహసర్పాదివివిధ, జంతుమాయాస్త్రతతులను శార్ఙ్గిమీఁద
నేసె మాయావి యగుట నాకృష్ణుఁ డొక్క, యమ్ముచే వాని నెల్ల దగ్ధ మొనర్చె.

శా. అంతన్ గ్రోధవిమోహితుం డయి హిరణ్యాక్షాసురాధీశుఁ డా
క్కంతైనన్ గ్రహియింపఁ జాలక హృషీకేశప్రభావంబు ద్వి
ట్కాంతారజ్వలనాయమానకిరణోగ్రం బైనశక్తిన్ రమా
కాంతోరస్స్థలమందుఁ ద్రిప్పి వయిచెన్ గ్రవ్యాదు లగ్గింపఁగన్. 2222

మ. అపు డాశక్తిని నందకంబునను వ్రయ్యల్ చేసి గోపాలుఁ డ
ద్రపనేతన్ బ్రహరించి శూలమునఁ దచ్చాపంబు ఖండించి యొ
క్కపృషత్కంబునఁ దచ్ఛతాంగమును ముక్కల్ చేసి యొక్కమ్మునన్
విపులాచక్రము దద్దఱిల్లఁగను నవ్వాన్ నిర్జరుల్ మెచ్చఁగన్. 2223

ఉ. అంతటఁ గ్రోధమున్ ద్రపయు నాత్మఁ గలంపఁగ దైత్యనేత యొ
క్కంతయు నాఁగలేక సివ మెత్తినక్రోతివలెన్ రణస్థలిన్
గంతులు వైచుచున్ నిశితకాండసహస్రము నొక్కసారి దై
త్యాంతకశీర్షమందు సురలార్వఁగ భీతిని నేసె నత్తఱిన్. 2224

ఆ. వారి కిర్వురకును ఘోరసంగర మయ్యె, దివ్యవర్షశతము దేవతలకు
నసురలకును బోవ నసువులపై నాశ, యసురనేత కడకు నాఁగలేక, 2225

క. తనువును వామనునివలెఁ, బునఁ బెంచి పెనల్చి గొల్లభూమిని నట్టిం
బునఁ బెట్టికొని రసాతల, మును జొచ్చెను మిగిలియున్న పూర్వజనులెల్లన్. 2226

సీ. అంతట మాధవుం డసురనాథునిబలం, బునకు విస్మయమును బొందు మనసునఁ
దాలిచి వారాహతనువును వెంటనే, తానుగూడను రసాతలమునఁ జొచ్చి
యం దున్న వసుమతి నాత్మదంష్ట్రల నెత్తి, నిలిపి యగ్రములయందు జలములందు
దానిని నాత్మసత్వంబు చే సనలను, గావించి లోకరక్షణము గాంచె.

గీ. యసురనాథునితో ఘోరాహవంబు, చేసి చివరకుఁ జక్రంబుచేత వాని
మస్తకముఁ ద్రుంచెను సమస్తదేవతలు, మాఱుమ్రోగంగ విజయ గానములను.

గీ. అపుడు బ్రహ్మాదిదేవత లరుదెంచి, కని హరివరాహరూపంబుఁ గన్నులారఁ
జలిపి సాష్టాంగవందనంబులను హర్ష, పారవశ్యంబునను గావించి రపుడు. 2228

—: వి జ య స్తో త్ర క థ న ము :—

సీ. నారాయణ దశావతారంబులను దాల్చి, ప్రోచు చుంటివి జగంబులను నీవ
యవ్యక్త మూర్తివి త్రిగుణాకారంబులఁ దాల్చి, సృష్ట్యాదులను నీవె చేయుచుంటి
వంబుజేక్షణ నీవె యఖిలవిశ్వంబులు, విశ్వంబులం దుండు విభుఁడ నీవె
పురుషోత్తము సమస్తభువనసాక్షివి నీవె, వేదము గూడను నీవు లేదు సాక్షి

గీ. యాపదుద్ధారకుండ వీవె యఖిలధర్మ, ములకును బరాయణము నీవె తెలియ మాకుఁ
దరము గాదు భవన్మహత్త్వంబు దేవ, దీనులము మమ్ముఁ గావంగ దిక్కు నీవె. 2229

క. అని సన్నుతి మటయు స, న్వనజాక్షుం డిట్టు లనియె వారల నెల్లన్
గనుఁగొని మీరలు గావిం, చినవిజయస్తోత్రమునకుఁ జెందితి ముదమున్. 2230

గీ. మీకు భద్రంబు గల్గెడుఁగాక మీరు, సలిపిన స్తవంబు వినినను జదువుకొనిన
వినిచినను వారి కెన్నఁట విజయ మొదవు, సనుపదంబును నని యదృశ్యతను జెందె.

వ. అని చెప్పుటయు సంజయుండు సవినయంబుగా ద్వైపాయనునిం దిలకించి. 2232

గీ. దేవోత్తమ రణమున నాశ మొంది, నట్టిరాక్షసులకు గతు లెట్టి వొదవు
నెట్టిజన్మంబు లొనగూడు నెట్టిగుర్తు, లేరుపడఁ జెప్పు మన వ్యాసుఁ డిట్టు లనియె.

—: ర ణ మృ త రా క్ష స జ న్మ వృ త్తాం త క థ న ము :—

సీ. సంగ్రామమున శత్రుసమ్ముఖంబుగ నిల్చి, యని చేసి మృతి నొందినట్టివారు
దేవత్వమును జెంది త్రిదివంబునం దుండి, యఖిలసౌఖ్యంబుల ననుభవించి
పదపడిధరణిలోఁ బ్రభవించి యేలుచు, మహి నెల్ల నష్టజన్మములు గడపి
యటుమీఁద సకలదేవారాధ్యు లగుచును, స్వర్గమఁ దుందురు శాశ్వతముగ

గీ. సంగరంబున విముఖులై చనెడివారు, ప్రథమభూమిని మూర్ఛచేఁ బడినవారి
సంహరించెడివారును సకపటముగ, జన్మ మొనరించి వైరుల్ఁ జంపువారు. 2234

సీ. నానావిధములై నరకయాతనలను, నలయుచు బహుకాల మనుభవించి
తుదకు భూతలమునం దుదయించెదరు మ్లేచ్ఛు, లుగను గర్మజ్ఞానలుప్తులుగను
గోబ్రాహ్మణధ్వంసకులుగను నిజధర్మ, హీనులుగను శౌచహీనులుగను
సాహసికులు గఁ దస్కరులు గఁ బితృమాతృ, బాధకులు గ సాధుబాధకులు గఁ
గీ. గలహపరులు గ స్త్రీశిశుఘాతుకులు గఁ, బాపనిరతులు గ నభక్ష్యభక్షకులుగ
నపగతాచారులుగను గవాశనులు గ, వేదశాస్త్రపురాణవిద్వేషణులుగ. 2235

సీ. పరలోకవిశ్వాసవిరహితులును స్వైర, సంచారపరులును వంచకులును
దానవర్జితులును దాంభికులును స్వామి, గురుదేవతాభక్తివిరహితులును
సంతతలోభమాత్సర్యకామక్రోధ, మదమోహములును నీచమార్గగులును
మలపంకధరులును మలినవస్త్రశరీర, దంతకుంతలులు నై తండికులును
గీ. నంధకారాన్నపానశయనరతిప్ర, సక్తులును గ్రోడకుక్కుటసారమేయ
పోషకులును నసత్యసంభాషణులును, నరవపుర్ధరులై నదానవుల చూవె. 2236

వ. మఱియును. 2237

సీ. మత్స్యప్రభృతిజంతుమాంసభక్షకులును, మద్యపానవిషక్తమానసులును
వననివాసులును బర్వతవాసులును బూతి, గంధదేహులును దుష్కార్యకరులు
వికృతస్వరూపులు విపరీతబుద్ధులు, హింసాప్రధానులు హేయగుణులు
కరుణావిహీనులు కఠినస్వభావులు, దుర్జనసహవాసదూషితులును
గీ. మూర్ఖులును నప్రమాణులు మూఢమతులు, నాస్తికులు కుత్సితులు దగ్ధహస్తముఖులు
కులవిహీనులు ధనమదాంధులును ఖలులు, నరవపుర్ధరులై నదానవుల చూవె. 2238

గీ. స్వకలుషానుగుణంబుగ సంభవించి, యాయసురులెల్లజాతులయందుఁ బూర్వ
జన్మసంస్కారమును బట్టి స్వగుణములను, బయలుపఱుచుచు నుందురు ప్రతిపదంబు.

సీ. అట్టివారలు రాజులై భూమి నేలెడి, కాలంబునను గ్రహగతులు తప్పు
నన్నవస్త్రములు లే కల్లాడుదురు ప్రజ, లఖిలరోగములును నావరించు
ననృతంబు ప్రబలు నన్యాయంబు మెండగు, సచివవర్గంబు లంచముల మరగుఁ
దల్లిదండ్రులమాట తనయు లాలింపరు, సలుపరు సతులు భర్తలకు సేవ
గీ. రోయఁ డేపని కేని పురోహితుండు, స్వామిని భటుండు వంచించు శాస్త్ర మన్న
దైవ మన్నను గురు వన్న ధర్మ మన్న, నవ్వుబాటగు నగు సర్వనాశనంబు. 2240

గీ. అట్టికలికాలమునను నెందైన నొక్క, చోటఁ బతిదైవ యగునొకసుదతి యేని
పరమధార్మికుఁ డగునొక్కపురుషుఁ డేని, యుండు దీనికి దృష్టాంత మొండు వినుము.

సీ. మున్ను ధాత్రీతలంబున నుండె భూదేవ, తావాస మగునగ్రహార మొండు
దానిలోపల నొక్కధాత్రీసురుం డుండె, సకలధర్మజ్ఞుఁడు సాత్త్వికుండు
నిత్యాగ్నిహోత్రముల్ నెఱపెడివాఁడును, నతఁ డొక్కదినమున నగ్నికడను
ఘృతపాత్ర ముంచి రక్షింప దానిని నొక్క, చేటిని నియమించి శీఘ్రముగను

గీ. సరిగె మఱియొకముఖ్యకార్యంబు గల్గ, సతిటను వాస్తుశునక మాయెనాజ్య మెల్లఁ
ద్రావి పోవుచు నుండె నాదాసి చూచి, తనయజమానుఁ డగ్నిసన్యాసునికి వగచి. 2242

క. తన కేమి మాట వచ్చునొ, యనుభీతి జనింప నెదను నాపాత్రంబున్
బొనరించి మూత్రపూర్ణము, గను గన్నిడి దాని నిప్పనిఁ గాచుచు నుండెన్. 2243

ఉ. అంతట నగ్నిహోత్రిసమయం బగుటన్ ద్విజుఁ డేగుదెంచి య
త్యంతరయంబునన్ విధియుతంబుగ హోమము చేయ నగ్నిలో
నెంతయు భీషణంబుగను హేమమయం బగుకూట మొండు కా
లాంతకదీప్తితో నతనియక్షులకున్ గనుపట్టె నత్తఱిన్. 2244

ఆ. దానిఁ జూచి యేదొ తప్పయ్యె నని యెంచి, క్షితిసురుండు కినిసి చేటి యిచట
నేమి యొనరిచితివొ యెఱిఁగింపు మన నాప్పె, యడలి చెప్పె జరిగినట్టి దెల్ల. 2245

గీ. అంతటను బ్రాహ్మణుండు తనయంతరంగి, మందుఁ జింతిల్లుచుండంగ నతనిపత్ని
దగ్గఱకు వచ్చి చింతానిదాన మడిగె, నప్పు డాభూసురుం డిట్టు లామె కనియె. 2246

సీ. సతి యే మని వచింతు సర్వనాశనమును, సమకూరుకాలంబు సంభవించె
నీగ్రామమున నున్న యెల్లవారును మహా, పాతకంబులు చేసి భ్రష్టులైరి
నే నుండుటను జేసి నిలిచియుండిరి నేఁటి, వఱకును నీగ్రామవాసు లెల్ల
నేను తొలంగిననిమిషంబునను భస్మ, మై పోవు నీయగ్రహార మెల్ల

గీ. నేను గూడను దొలఁగుదు నేఁడొ రేపొ, యీదురాత్ములఁ గాంచుచు నిచట నుండ
ననుటయును విని యామె యి ట్లనియె స్వామి, నల్వురును విన్న నీమాట నవ్వి పోరె.

చ అనవుడు బ్రాహ్మణుండు పరిహాసము గా దిది నిశ్చయంబు క
న్గొనుము లతాంగి యిప్పుడె కనుంగొన నెంచిన నంచుఁ బల్కి చ
య్యన నిజవస్తువాహనము లన్నియుఁ గైకొని వీడి గ్రామమున్
దనసతితోడ రా వెలికిఁ దత్క్షణ టిఁ గాలెను గ్రామ మంతయున్. 2248

గీ. అందులో నున్నవా రెల్ల నగ్నిదగ్ధు, లగుటఁ దత్కర్మఫలముల ననుభవింప
నరకలోకంబునకుఁ బోయి విరతి లేని, యాతనలఁ జెందఁ దొడఁగిరి యవశు లగుచు.

గీ. ప్రాప్త మగుచుండుఁ బుణ్యకర్మములవలన, ననురులకుఁ గూడఁ దత్ఫలం బంధకుండు
హరుని సేవించి గణముఖ్యుఁ డయ్యెఁ గొలిచి, హరినిఁ బ్రహ్లాదుఁ డమరపూజార్హుఁ డయ్యె

గీ. దానవీరత్వమున బలిదైత్యనేత, యెనయ నున్నాఁడు ముందు మహేంద్రపదము
నేక నెందఱొ రాక్షసు లిట్టివారు, కలరు దివ్యపదంబులు గనినవారు 2251

క. అని చెప్పుటయును సంజయుఁ, డెనయంగ మోదంబు మదిని ని ట్లనియె మహా
మునివంద్య యెట్టిరూపము, లను సుర లుందురొ మహీతలంబునఁ జెపుమా. 2252

వ. అని ప్రార్థించుటయును వ్యాసమహాముని యాతని కి ట్లనియె. 2253

—: మహీగతనిర్జరస్వరూపకథనము :—

సీ. దేవతాబ్రాహ్మణాతిథిగురుయతిసప, ర్యాతత్పరులు సంస్కృతాన్నభుజులు
శాంతులు దాంతులు సత్యవాదులు పర, ద్రవ్యకళత్రపరాఙ్ముఖులును
విద్వాంసులును ధర్మవిదులు సదాచార, పరులు వేదపురాణపాఠకులును
మధురకంఠులును నాత్మవిచారరతులును, యజ్వలు స్నానదానాదిపరులు
గీ. లోభవర్జితులును దయాళువులు ధర్మ, కార్యకరులు సురూపులు గంధమాల్య
భూషణాంబరధరు లార్తపోషకులును, నరవపుర్ధరు లైననిర్జరుల చూవె. 2254
గీ. లేశ మేనియు భేదంబు లేదు దాన, వారులకు మర్త్యులకును నాచారమందుఁ
గాని సాధ్వస మధికంబు మానవులకు, దానవద్వేషణులకు సత్వంబు హెచ్చు. 2255
గీ. మనుజులకు దేవతలకు సమంబ ప్రీతి, కాని మార్దవము గుణంబు మానవులకు
నిర్జరులకు గాంభీర్యంబు నియతగుణము, నిర్జరారాతులకు నిట్టి నియతి లేదు. 2256
గీ. లేశ మేనియు సౌఖ్యంబు లేదు భిన్న, జాతు లగుదంపతులకు స్వజాతియంద
కలుగు సంప్రీతి పశుపక్షికులములకును, ప్రేతరాక్షసులకును స్వజాతియంద. 2257
గీ. అధికపుణ్యంబువలన దీర్ఘాయు వొదవుఁ, జలుపు సత్కార్యములు సురజాతి దానఁ
బాపమున నాయువు నశించుఁ బాడుపనులు, చేయ దొరఁకొను దాన దైతేయజాతి.
గీ. కృతయుగంబున నమరులె క్షితిని బుట్టి, రన్యజాతులు లే వయ్యె నట్టితతిని
దొలఁగి పుణ్యంబు పాపంబు వెలయుకొలఁది, సంభవించె నసంఖ్యాకజాతు లిలను.
వ. దుర్యోధనునిమిత్రు లగుకర్ణాదులును దుర్యోధనులును దైత్యజాతివారల. గాంగేయుండు వసుముఖ్యుండు. ద్రోణుండు దేవముని. అశ్వత్థామ హరుండు. నందనందనుండు నారాయణుండు. పంచపాండవులు పంచేంద్రియంబులు. విదురుండు ధర్ముండు. గాంధారీకుంతీ ద్రౌపదులు పరదేవతలు. కలిమధ్యంబున నుండువారు దేవదైత్యులు. కలియుగశేషంబున నుండువారు రాత్రించరులు. దాన వారలకుఁ బాపప్రవర్తనంబును దాన నిరయప్రాప్తియునుం గలుగు నని చెప్పుటయు నామాటలు విని వైశంపాయనుం డి ట్లనియె.
క. స్వామి యెవ రుద్ధరింతురు, భూమిని గలిగింతు రెవరు భూక్షోభంబుల్
నామీఁద నీ కనుగ్రహ, మామతిలీనఁ జెపుము వినఁగ నంతయు నాకున్. 2261

—: భూమ్యుద్ధారకభూక్షోభకారకజననిరూపణము :—

సీ. అనవుడు వ్యాసుఁ డి ట్లనియె వినుము శిష్య, వేదపురాణోక్తవిధుల నెల్ల
విశ్వాసమునను గావించువారును ధర్మ, విషయకాఖ్యానముల్ వినెడివారు
శాక్తగాణపసౌరశైవవైష్ణవులను, భక్తితో సంతృప్తిపఱుచువారు
పుణ్యకార్యములను బొనరించువారును, బాపంబులకుఁ బాలుపడనివారు
గీ. స్వస్వధర్మాభిరక్షణజాగరూకు, లైనవారును సుచరిత్రు లైనవారు
భూతదయ గలవారును భూతలంబు, నుద్ధరింతురు వా రున్న నుర్వి నిలుచు. 2262

సీ. తలిదండ్రులను శిశువులను గృహిణినిఁ బో, షింపనివారును మిథ్యావచనులు
దేవతాబ్రాహ్మణద్వేషులు నీచవృ, త్త్యాగ్రయుక్తులు లనాచారపరులు
గోఘ్నులు గురుదూషకులు గృతఘ్నులును వి, శ్వాసఘాతకులు సిద్ధులు కపటులు
నాస్తికవాదులు ధ్వస్తవివేకులు, స్వైరసంచారులు సాహసికులు

గీ. పాపభీతివిహీనులు బాలిశులును, జారులును జోరులును దుష్టచారులును
సత్యశౌచదయాచారశాస్త్రధర్మ, విరహితులును ఘనపాతకు లగుదురు. 2263

గీ. మఱియుఁ బాతకములు చేయుమానవులకు, సాయమును జేయువారలు సలుపువారి
కడ్డు చెప్పి నిరోధించునట్టివారు, సూచకులును ఘనపాతకు లగుదురు. 2264

క. ఈపరమగోప్యమును వినఁ, బాపము లన్నియును దొలఁగి పరిశుద్ధుఁ డగున్
బ్రాపింపఁగలుగు మహా, పాపియు నీకనేమి చెప్పఁ బరమపదంబున్. 2265

క. అని చెప్పఁగ వైశంపా, యనుఁడు గుణోత్తమ నయమార్గమునను
మనమున గ్రహవృత్తాంతం, బును జెప్పుము నాఁగ వ్యాసముని యిట్లనియెన్.

—: న వ గ్ర హ వృ త్తాం త క థ న ము :—

సీ. భాస్కరుం డాదిమబ్రహ్మదేహభవుండు, తేజోమయాకారదీపితుండు
సకలవంద్యుండు విశ్వసంరక్షకుండు లేరు, వానికి సాటి దినపాలలోన
నతనికి వందనం బాచరించిన నుషః, కాలంబునను గిల్గుఁ గార్యసిద్ధి
తన్మండలాంతర్గతుం డైనశక్తిని, భావించు చుందురు బ్రహ్మవిదులు

గీ. వానికిరణప్రసారంబువలన నెల్ల, వారును బవిత్రు లగుదురు వానిఁ గాంచఁ
గుష్ఠిపాతకిచండాలగోఘ్నపతిత, దర్శనోద్భూతపాపసంతతులు మాయు. 2267

గీ. తొలఁగు నాంధ్యంబు దుఃఖంబు తొలఁగుఁ దొలఁగు,నిర్ధనత్వంబు తేజంబు నివ్వటిల్లు
భయము మాయు నశించు నామయము లెల్లఁ, బ్రజల కెల్లను భాస్కరారాధనమున.

క. కనఁబడనిదేవతలు త్రిణ, యనపంకజనాభవిధిముఖామరు లెల్లన్
గనులకుఁ బ్రత్యక్షంబుగఁ, గనఁబడియెడిదేవుఁ డొకరవికర్తనుఁడే సుమీ. 2269

వ. భాస్కరుండు భూమికి లక్షయోజనదూరంబుగా నూర్ధ్వదేశంబునందు మార్గశిరాది ద్వాదశమాసంబులందును గ్రమంబుగా మిత్త్రవిష్ణువరుణసూర్యభానుతాపనేంద్రరవి గభస్తియమహిరణ్యరేతోదివాకరనామంబులం బడసి ద్వాదశాత్ముం డై సంచరించుచు లోకసంరక్షణంబు గావించు చుండు. ఆదిత్యుండు భాస్కరుండు సూర్యుండు నర్యముండు భానుండు దివాకరుండు సువర్ణరేతుండు మిత్త్రుండు పూషుండు త్వష్ట స్వయంభువు తిమిరాశుండు ననుద్వాదశనామంబులు శుచి యై యనుదినంబును బఠించువాండు సర్వపాపరోగవిముక్తుం డై సద్గతిం జెందు. తపనుండు తాపనుండు కర్త హర్త మహేశ్వరుండు లోకసాక్షి త్రిలోకేశుండు వ్యోమాధిపుండు దివాకరుండు నగ్నిగర్భుండు మహావిప్రుండు ఖగుండు సప్తాశ్వవాహనుండు పద్మహస్తుండు తమోభేది ఋగ్యజుస్సా మగుండు నన్షోడశనామంబులను నిత్యంబును బఠించె నేని వానికి రోగభయంబు

లేదు. "ఓమింద్రాయ నమః" "ఓంవిష్ణవేనమ" యనుమంత్రంబులు జపించి హోమంబు గావించె నేని లూతాదివిస్ఫోటకకామలకుష్ఠక్షయజ్వరాశ్మరీమూత్రకృచ్ఛ్రరోగంబులును వాతపిత్తశ్లేష్మప్రభూతంబు లగునానారోగంబులును సర్వవిఘ్నంబులును శమించు. ప్రభాకరనామసంకీర్తనంబున సర్వగ్రహబాధావిముక్తియుం జేకూరు. మఱియును గుహ్యాతిగుహ్యం బగుమూలమంత్రమునుం జెప్పెద వినుము. "ఓంహ్రాంహ్రీంసః సూర్యాయ నమ' యనుమంత్రంబును సంధ్యాకాలంబునందు జపించె నేని క్రూరగ్రహంబులును ఘోరవ్యాధులును నశించును. మూలమంత్రాభిమంత్రితోదకప్రాశనంబు గావించె నేని గర్భవ్యాధు లన్నియుం దొలంగి యపత్యలాభంబు చేకూరు. 2270

గీ. సర్వశాంతియు సర్వార్థసాధనంబుఁ, గలుగు నొకసూర్యమంత్రంబువలన దీనిఁ
జెప్పకుము దేవవిప్రద్వేషకులయందు, భక్తివిశ్వాసములు లేనిబాలిశులకు. 2271

ఆ. మున్ను మధ్యదేశమునను భద్రేశ్వరుఁ, డనెడినృపతియొక్కఁ డవని నుండె
నలనిసవ్యకరమునందు దైవికముగ, శ్వేతకుష్ఠ ముద్భవించుటయును. 2272

సీ. భద్రేశ్వరుం డది ప్రాగ్జన్మకృతపాప, ఫల మని మిగులఁ జింతిలుచు లోన
నేపుణ్యతీర్థమం చేని దేహము వీడ, నుద్యుక్తుఁ డై పోవ నున్నతఱిని
నరుదెంచి బ్రాహ్మణు లందఱుఁ గూడి త, త్సన్నిధానమునకు ధర్మాత్మకేంద్ర
ధర్మాత్ముఁడవు నీవు తనువు వీడిన రాష్ట్ర, మంతయు నాశంబు నందితీఱుఁ

గీ. గాన నీవు తనుత్యాగకాంక్ష విడిచి, రవి నుపాసింపు ముండి నీరాష్ట్రమందె
దాన నీకుష్ఠరోగ మంతయును బోయి, కడకుఁ బ్రాప్తించు స్వర్గమోక్షములు నీకు.

క. అనవుడు భద్రేశ్వరుఁ డా, యనఘులకు నమస్కరించి యాదిత్యారా
ధనవిధము నెఱిఁగి తదుపా, సన మొనరిచె నొక్కయేఁడు శాస్త్రీయముగన్. 2274

గీ. అంతటను వర్షపూర్తి కా నాక్షణంబ, కానఁబడ దాయెఁ గుష్ఠంబు కరమునందు
విస్మయం బొంది దానఁ బృథ్వీధవుండు, విడువకుండంగ రవిని సేవింపఁ దొడఁగె.

సీ. అతనిసేవకు సూర్యుఁ డాత్మలో సంతోష, మొదవఁ బ్రత్యక్ష మై యొక్కనాఁడు
ధరణీంద్ర కోరుము వరము నిచ్చెద నాఁగ, భద్రేశ్వరుఁడు మ్రొక్కి భాస్కరునకు
స్వామి నీకడ నేను సపరివారంబుగ, వసియించున ట్లిమ్ము వరము నాకు
ననవుడు రవి యట్లె యగుఁగాక యని పల్కి, యరిగె నదృశ్యుఁ డై యాక్షణంబ

గీ. యంత భద్రేశ్వరుఁడు మహాహ్లాద మొదవఁ, జలిపి రాజ్యంబు దేహావసానమందు
సకలజనయుక్తముగ నేఁగి సవితృలోక, మునకు వసియించె శాశ్వతంబుగను నచట.

గీ. అట్లె మొదలు బ్రాహ్మణు లవనిపతులు, మునులును దివాకరునియుపాసన నొనర్చి
ధనము విద్యయు నారోగ్యమును సుఖంబు, స్వర్గమును మోక్షమును జెంద శక్తు లైరి.

వ. మఱియును "నాకృష్ణేన" యనుమంత్రంబుచేతనుమూలమంత్రంబుచేతనునుదుంబరపలాశ పల్లవద్వయంబుతో నాజ్యహోమంబు గావించె నేని సర్వరోగశమనంబును వధబంధవిమోచనంబును సర్వారిష్టశాంతియుం గలుగు. ఒక్కొక్కమంత్రంబుచే నూఱు నూ

ఆజ్యహోమంబులు గావించి భానువాసరంబున సూర్యప్రీతి కై నిత్యాగ్నిహోత్రంబు నొసంగి బ్రాహ్మణసంతర్పణంబు గావింపవలయు. పుత్త్రార్థ్యసంసిద్ధంబున సితపక్షసప్తమీ పూర్ణిమలయందుఁ గావింపంబడుహోమంబును సర్వరోగనివారకంబు. ఆదిత్యుండు సర్వదేవతాగతుం డై విశ్వసంరక్షణంబు గావించుచుఁ బ్రళయకాలంబునఁ బ్రాణవాయువులతోడం గూడి దేహంబులు విడిచి వెడలుచుండు. చంద్రుండు కోటితేజోయుక్తుం డై శీర్షాంతస్థితిం బడసి యధోముఖంబు గా సహస్రకిరణంబుల దేహంబులందు సుధావృష్టిం గురియుచుండు. దానఁ జరాచరప్రపంచం బంతయును జీవించుచుండు.

సీ. ప్రమథాధిపతిశిరోరత్నంబ నతి నీకుఁ, దారకానాథ జోహారు నీకు
నమృతదీధితి ప్రణామము నీకుఁ ద్రిభువన, మోహనాకార కై మోడ్పు నీకు
నత్రినేత్రోద్భవ యభివాదనము నీకుఁ, బ్రాణిజీవనదాత ప్రణతి నీకు
సకలజనాహ్లాదజనక యంజలి నీకు, దైవస్వరూప వందనము నీకు

గీ. యని నమస్కారమును ద్విజరాజాధిపతికి, ననుదినంబును గావించునట్టివారు
పడసి సర్వార్థసిద్ధులు పుడమిలోన, గడకు నివసింతు రిందులోకంబునందు. 2279

వ. "ఓం హ్రాం హ్రీం సోమాయ నమః" యనుజప్యమంత్రంబును బ్రభాతకాలంబున జపియించి చంద్రపూజ గావించి కాంస్యపాత్రంబునందు యథాశక్తి సువర్ణరజతంబులును దధియును నుంచి. 2280

గీ. రూపసౌభాగ్యకాంక్షి నై రూప్యహేమ, దధియుతం బగుకాంస్యపాత్రంబు చంద్ర
యిచ్చుచున్నాఁడ నని చెప్పి యీయ వలయుఁ, బూర్ణిమాపర్వమునయందు భూసురునకు.

వ. దానంజేసి రూపసౌభాగ్యప్రాప్తియును జంద్రలోకప్రాప్తియునుం గలుగు. 2282

సీ. అంధకాసురుం డమ్ము న్ననసురసైన్యంబుల, తోడ స్వర్గంబుపై దాడివెడలి
బృందారకుల నెల్లఁ బీడించుచుండంగ, నతనితోఁ డీకొని యమరవిభుఁడు
కావించి ఘోరసంగ్రామంబు దైత్యసై, న్యము నెల్లఁ జీల్చి చెండాడుచుండ
నపుడు శుక్రాచార్యుఁ డాహవంబునఁ జచ్చి, నట్టి దైత్యుల నెల్ల నద్భుతముగ

గీ. మృతసంజీవినీవిద్యబలనఁ జెచ్చ, చెదరకుండంగ జీవింపఁ జేయఁ దొడఁగె
నంతట నిశాటబలము హెచ్చైనకతన, బలభిదుఁ డోడఁగిరి చెదరి సుపర్వులెల్ల, 2283

సీ. అప్పుడు పురందరుం డపగతధైర్యుం డై, త్యజియించి స్వర్గసింహాసనమును
నై [illegible] కేఁగి కాలకంఠునిపాద, సరసీరుహంబులకు సాఁగి మ్రొక్కి
[illegible] గల్గినబాధల నెల్ల మనవి చే, యంగ నీశ్వరుఁ డది యాలకించి
[illegible] భయంకరాకారమును దాల్చి, యనిమిషరుద్రగణాన్వితముగఁ

గీ. [illegible] వచ్చి దానవేశ్వరునికడకు, భార్గవుని నొక్కకేలను బట్టి మ్రుద్ద
[illegible] గుటుక్కున మ్రింగె నంత, నంధకుండు సైన్యయుక్తుం డై యుగ్రగతిని

సీ. [illegible] ఘోరసంగ్రామంబు సల్పఁగ, బాణంబులతో దేవబృందంబులతోడ
నమరతనుజ [illegible] [illegible] [illegible], ప్రాపుట [illegible] [illegible] [illegible]

జింతిల్లుచును లోనఁ జివరకు రుద్రుని, శరణంబు చొచ్చి తత్కరుణవలన
గణముఖ్యుఁ డయ్యె జగం బెల్ల శాంతించె, నంతరించుటఁ జేసి యసురబాధ

గీ. యంతట మహేశ్వరుండు దయాళు వగుచుఁ, గ్రక్క శుక్రుని వెలికి గర్భంబునుండి.
భూమిపైఁ బడి శుక్రుఁడు భౌముఁ డయ్యె, నతని కద్దాన లోకపూజ్యత ఘటిల్లె.

సీ. భౌముఁ డీశాంశసంభవుఁడు భూమిసుతుండు, సత్త్వసంపూర్ణుఁడు శక్తిధరుఁడు
రూపసంపన్నుఁడు క్రూరగ్రహము లోహి, తాంగుఁడు శౌర్యాది గ్యాన్వితుండు
నిలిపి త్రికోణమండలమున భౌమువా, రమునఁ జతుర్థీ దినమున వాని
రక్తపుష్పంబుల రక్తగంధంబున, శ్రద్ధతోడను దదర్చన మొనర్ప

గీ. సతులు సుతులును యశము రాజ్యమును సకల, శత్రులు విపత్ప్రశాంతియు సంఘటిల్ల
జన్మజన్మంబునందును సౌఖ్య మొంది, యిలను శివసన్నిధిని నుండు రేఁగి కడకు.

వ. తారాగర్భసంభవుండును జంద్రసూనుండును నగుబుధుండు సౌమ్యక్రూరగ్రహంబు. శుభాశుభఫలప్రదంబు. హిరణ్మయవర్ణం బగుచూర్ణంబుచే శరాకారం బగుమండలంబు నిర్మించి యందు బుధుని స్థాపించి గంధపుష్పాదులచేఁ బూజించి. 2287

క. విధుసుత తారాగర్భజ, బుధ నిగమాగమరసజ్ఞ భూరిగుణాంభో
నిధి కైకొని మద్దానము, సుధారసం బొలుకుచూడ్కిఁ జూనుపుము నాపైఁ. 2288

వ. అని ప్రార్థించి ముద్గకర్పూరహరిద్వస్త్రసువర్ణంబులు యథాశక్తి భూసురునకు దానంబు గావించె నేని సర్వారిష్టశాంతియును సర్వసౌఖ్యప్రాప్తియుం గలుగు. పీతవర్ణచూర్ణంబుచేఁ బటిసాకారమండలంబు నేర్పఱిచి యందు బృహస్పతిని స్థాపించి పీతవస్త్ర పీతగంధపీతపుష్పంబులచే నర్చించి. 2289

క. జీవ శ్రుతిస్మృతిపారగ, దేవకులాచార్య గీఃపతీ చేకొని నా
కావించెడిసన్మానము, దీవింపుము శుభము లామతిల్లఁగ నాకుఁ. 2290

వ. అని ప్రార్థించి చణకద్విదళపీతవస్త్రసువర్ణపుష్పరాగంబులు బ్రాహ్మణునకు దానంబు చేసె నేని సర్వారిష్టశాంతియును శుభావాప్తియుం గలుగు. శ్వేతవర్ణచూర్ణంబుచేఁ బంచకోణమండలంబు నేర్పఱిచి యందు శుక్రుని స్థాపించి శ్వేతవస్త్ర శ్వేతగంధ శ్వేత పుష్పంబులచేఁ బూజించి. 2291

క. అసురాచార్య మహామతి, యసుదానసమర్థ ఘనకలాలంకృత నా
యొసఁగెడిదానముఁ గైకొని, ప్రసన్నుఁడవు గమ్ము నీకుఁ బ్రణతు లొనర్తుఁ.

వ. అని ప్రార్థించి శ్వేతతండుల శ్వేతవస్త్రరౌప్యచందనకర్పూరంబులు భూసురులకు దానంబు గావించె నేని సర్వారిష్టశాంతియును సర్వశుభావాప్తియుం గలుగు. దశాద్యరిష్టకాలంబున శ్వేతాశ్వదానంబుచే సర్వారిష్టశాంతి యగు. కృష్ణవర్ణచూర్ణంబుచే నరాకారమండలంబు గావించి యందు శనైశ్చరుని స్థాపించి కృష్ణవస్త్రకృష్ణగంధ కృష్ణపుష్పంబులచేఁ బూజించి. 2293

క. మంద యథోదృష్టి జగ, ద్వందిత రవిపుత్ర భక్తవత్సల ఛాయా
నందన మద్దానము నా, నందమున గ్రహించి కనుము నను గ్రహపతీ. 2294

వ. అని ప్రార్థించి లోహతిలపిణ్యాకసువర్ణనీలమణికృష్ణవస్త్రకృష్ణగోవులను భూసురునకు దానంబు గావించె నేని శనిప్రసాదంబున సర్వాపచ్ఛాంతియును సర్వకార్యానుకూల్యం బునుం గలుగు. మఱియును. 2295

క. ఒకదినమునఁ గైలాసము, నకు నారదుఁ డేఁగి వందనం బొసరిచి త్ర్యం
బకునకు శనిపీడావా, రకమార్గము నడుగఁ బ్రమథరా జిట్లనియెన్. 2296

సీ. వినుము నారద మున్ను విశ్వవిశ్వంభరా, తలము నేలుచు నుండె దశరథుండు
తత్సన్నిధికి వచ్చి దైవజ్ఞ లోకనాథుఁడు, తత్కాలం బైనయుఁ దరిసింపఁ బలికి
ధరణీంద్ర కృత్తికాంతంబున శని యున్న, వాఁ డిప్పు డింక సత్వరము గాఁగఁ
గావించు రోహిణీనక్షత్రభేదము దాని, వలనను ద్వాదశవత్సరములు

గీ. కలుగు దుర్భిక్ష మది మహాకష్టదశకు, హేతు వగు జను లెల్లరు [illegible]
యేమి చేయంగవలయునో యెఱుఁగరాదు, క్షితిపతివి గాన మనవి చేసితిమి నీకు.

క. అని చెప్పి సెలవు గైకొని, చనుటయు దశరథుఁడు మిగుల సంతాపముతో
డను బోయి వసిష్ఠమహా, మునికడ కాత్మీయదుఃఖము నివేదించెన్. 2298

గీ. అంతట వసిష్ఠుఁ డతనివాక్యంబు లెల్ల, విని మహారాజ యది మహావిషమయోగ
మందు జననాశనము తప్ప దలవి గాదు, బ్రహ్మ కైనను దన్నివారణము సేయ.

సీ. అని యూరకుంటయు నమ్మహాప్రభువు త, దాజ్ఞఁ గైకొని యింటి కరుగుదెంచి
పట్టి కేలను ధనుర్బాణముల్ వాయువే, గం బైనదివ్యయానంబు నెక్కి
చని సూర్యమండలంబునకుఁ బైనిసపాద, లక్షయోజనము లలక్ష్యముగను
రోహిణీపృష్ఠ మారోహించి రెండవ, భానుబింబము నాఁగఁ బ్రజ్వరిలుచు

గీ. ధనువునందు సంహారాస్త్రమును ఘటించి, యర్కజునిమీఁద నేయ నుద్యతుఁడు గాఁగ
దశరథునిఁ జూచి శని నవ్వి ధరణినాథ, సంతసించితి నీసాహసమున కేను. 2300

సీ. వరము గోరు మొసంగువాఁడ నావుడు దశ, రథుఁ డర్కసుతునకుఁ బ్రణతి సేసి
ఛాయాతనూజ యీయాత్మమండలమును సూ, ర్యాచంద్రములును నున్నంతవఱకుఁ
గావింపకుండంగ నీవు ప్రాజాపత్య, నక్షత్రభేద మెన్నఁడును గూడ
నీయుము వరము నా కిపుడు నాఁగను సౌరి, యట్టులె యగుఁగాక యదియుఁ గాక

గీ. శాశ్వతంబుగ నీకీర్తి జగములందు, వెలయు నని పల్కుటయును బృథ్వీధవుండు
చాపఘటితాస్త్రమును నుపసంహరించి, కరములను మోడ్చి నిల్చి భాస్కరికి నెదుట.

—: శనిస్తోత్రము :—

సీ. కాలాగ్నిరూప దీర్ఘశ్మశ్రుజట కృష్ణ, శుష్క శుష్కోదర స్థూలరోమ
బ్రహ్మాదిసకలసుపర్వభయప్రద, చండాంశుపుత్ర విశాలనేత్ర

ఘోర భీషణ రౌద్ర కోటరాక్ష్య కరాళ, మంద యత్నృష్ట నిర్మాంసదేహ
కాలదంష్ట్రి వలీముఖ శనైశ్చర క్షుధార్త, ఛాయాతనూజ పుష్కలశరీర
గీ. సర్వభక్ష యధోదృష్టి శమన దీర్ఘ, దివ్యయోగతపోదగ్ధదేహ దేవ
త్వత్ప్రసాదంబు రాజ్యప్రదంబు సర్వ, లోకవిధ్వంసకము త్వదాలోకనంబు. 2302
ఆ. సౌరి నీవు సంతసము నొందునెడ సర్వ, మీయఁగలవు మఱియుఁ జేయఁగలవు
విశ్వనాశనంబు విద్వేష మూనిన, నిన్ను మాదృశులకు నెన్నఁ దరమె. 2303

వ. అని నుతించుటయు శనైశ్చరుండు సంతుష్టాంతరంగుం డై మఱియొక వరంబుఁ గోరు మనుటయు దశరథుండు స్వామీ నీవలన నేప్రాణికిని నెన్నండును బీడ గలుగకుండ ననుగ్రహింపు మని కోర శని రాజా బ్రహ్మానిర్మిత మగుమాప్రవర్తనము మార్చు కొన శక్యంబు గాదు. కాని లోహానిర్మితం బగుమత్ప్రతిమను శమీపత్త్రంబులచేఁ బూజించి తిలమిశ్రమాషాన్ననైవేద్యంబు కావించి దానిని గృష్ణగోవునుగాని వృష భంబునుగాని లోహదక్షిణతో శనివారంబున బ్రాహ్మణునకు సమర్పించి కృతాం జలి యై త్వత్కృతస్తోత్రంబు పఠించువానికి నావలన నెన్నండును బీడ గలుగనేర దని వరంబు నొసంగి యంతర్ధానంబయ్యె. 2304

గీ. అంత దశరథుఁడు వరత్రయంబు వడసి, స్వపురమున కేఁగుదెంచి విశ్వమ్మున కెల్ల
సంతసము గిల్గఁ బాలన సలుపఁ దొడఁగె, సౌరిపీడ తొలంగు నీచరిత విన్న. 2305

వ. అని చెప్పుటయు నారదుండు సంతసించి తదాజ్ఞం గొని చనియె. కృష్ణవర్ణచూర్ణ నిర్మితం బగుసూర్పాకారమండలంబున రాహువును స్థాపించి శనిగ్రహంబునుంబోలెఁ బూజించి. 2306

క. దనుజేంద్ర సింహికానం, దన భూరిబలప్రతాప తపనేందువిమ
ర్దన నాదానముఁ గై కొని, కనుఁగొను మెప్పుడును నన్నుఁ గరుణాదృష్టిన్. 2307

వ. అని ప్రార్థించి సర్షపగోమేదతిలమాషకృష్ణమహిషీఛాగదానంబు భూసురునకుఁ గావించె నేని సర్వారిష్టశాంతియును సర్వకార్యార్థసిద్ధియుం గలుగు. కృష్ణవర్ణచూర్ణంబుచే ధ్వజాకారమండలంబు నిర్మించి యందుఁ గేతువును స్థాపించి శనైశ్చరునింబోలెఁ బూజించి. 2308

క. ఛాయాగ్రహంబ కేతువ, మాయావిప్రవర చంద్రమర్దన భక్తిన్
నాయొసఁగుదానముం గొని, శ్రేయంబులు నాకుఁ గలుగఁజేయుము దయతోన్.

వ. అని ప్రార్థించి సప్తధాన్యసువర్ణంబుల భూసురునకు దానంబు గావించె నేని సర్వారిష్ట శాంతియును సర్వసౌభాగ్యసిద్ధియుం గలుగు. గ్రహపూజాజపహోమంబులందు "నాకృష్ణేన" యను మంత్రంబు రవికిని "నిమం దేవా" యనుమంత్రంబు సోమునకును "నగ్నిర్మూర్ధా" యనుమంత్రంబు భౌమునకును "నుద్బుధ్యస్వ" యనుమంత్రంబు బుధునకును "బృహస్పతే" యనుమంత్రంబు గురునకును "నన్నాత్పరి" యనుమంత్రంబు శుక్రునకును "శన్నోదేవీ" యనుమంత్రంబు శనైశ్చరునకును "గయాన" యనుమం

త్రటంబు రాహువునకును "గేతు" మనుమంత్రంబు కేతువునకును నుపయోగింపం దగు. మఱియును హస్తనక్షత్రయుక్తం బగుభానువారంబు మొదలుకొని సప్తభానువారంబులు నక్తభోజనంబునం గడపి యనంతరంబు సువర్ణాదిత్యప్రతిమను ఘృతంబుచే నభిషేకించి రక్తవస్త్రయుగాచ్ఛాదితంబు గావించి తామ్రపాత్రంబునం దుంచి యయ్యాది యంగహీనుండు కాని బ్రాహ్మణునకు నొసంగి ఛత్రపాదుకల నర్పింపవలయు. అట్లే చిత్రానక్షత్రయుక్తసోమవారంబు మొదలుకొని సప్తసోమవారంబులు నక్తభోజనంబుచే గడపి పిదప సువర్ణసోమప్రతిమను క్షీరపూరితం బగుకాంస్యపాత్రంబునం దుంచి వస్త్రయుగ్మాచ్ఛాదితంబు గావించి యంగహీనుండు గాని బ్రాహ్మణున కొసంగి ఛత్రపాదుకల నర్పింపవలయు. అట్లే స్వాతీయుక్తభౌమవారంబు మొదలుకొని సప్తభౌమవారంబులు నక్తభోజనంబుచే గడపి పిదప సువర్ణాంగారకప్రతిమను వస్త్రయుగ్మాచ్ఛాదితంబు గావించి తామ్రపాత్రంబునం దుంచి యంగహీనుండు కాని బ్రాహ్మణున కొసంగి ఛత్రపాదుకల నర్పింపవలయు. ఈవిధంబున నక్షత్రక్రమంబున వచ్చువారంబు లేడును దత్తద్గ్రహోద్దేశంబున వ్రతంబు నాచరింపవలయు. అన్నిటికిని వ్రతాంతంబున నుపవాసంబు గావించి పూర్వోక్తవిధంబున దానంబులు చేసి నవగ్రహప్రీతికరంబుగా బ్రాహ్మణసంతర్పణంబు చేయవలయు. రాహుకేతువులకును శనివారంబ వ్రతదినంబు. వ్రతాంతంబున లోహమయంబులును సువర్ణమయంబులును నగుశనైశ్చరరాహుకేతుప్రతిమలను గృష్ణవస్త్రాచ్ఛాదితం బొనర్చి లోహపాత్రంబులం దుంచి యొసంగవలయు.

క. ఈనియమముతోడను గ్రహదానము గావించె నేని తత్తద్గ్రహముల్
మాని తమక్రౌర్య మెల్లను, వానికి ననుకూలముగను వర్తిలు చుండున్. 2311

వ. గ్రహంబుల కన్నింటికిని నాదిత్యుండు ప్రధానుండు. 2312

గీ. భానుఁ డారోగ్యము నొసంగు జ్ఞాన మిచ్చు, శంకరుఁడు స్వర్గ మిచ్చు వైశ్వానరుండు
సద్గతిని విష్ణు వొసఁగు మోక్షము నొసంగు, ధాత యని చెప్పు చుందురు ధర్మవిదులు.

గీ. ఈనవగ్రహచరితంబు నెవ్వ రేని, చదివినను విన్న వినిచిన సకలకష్ట
దశలనుండి విముక్తులై ధరణి నెల్ల, సుఖములను జెంది తుదినిఁ గాంచుదురు దివము.

వ. అని వచించుటయు వ్యాసశిష్యు లెల్లరును విగతసంశయు లైరి. 2315

క. అని చెప్పుటయును భీష్ముఁడు, మనమున సంతోష మొంది మహనీయు నిట్లన్
వినిపింపుము దుర్గార్చన, మునఁ గలమహిమంబు సర్వమును దేటపడన్. 2316

వ. అని యడుగుటయు భీష్మునకుఁ బులస్త్యుం డిట్లనియె. 2317

—: దుర్గాపూజామాహాత్మ్యము :—

సీ. నరనాథ వచియింప దరమె దుర్గాదేవి, పూజామాహాత్మ్యంబు పూర్ణముగను
గాని చెప్పెద చెప్పఁగలిగినంత వచింతు, మని నీవు కోరుట నాశతోడ

ననుదినంబును దుర్గ నర్చించువారికి, సములు గా రెవరును జగమునందు
నంబికాపచితి లక్షాంశంబునకు నైన, సవతపోదానముల్ సమము గావు

గీ. తాపసుం డన్నఁ దీర్థయాత్రాకృతార్థుఁ, డన్నను బ్రదాత యన్నను యజ్వ యన్న
యోగి యన్నను బుధుఁ డన్న భోగి యన్న, సాధు వన్నను జండికార్చకుఁ డొకండె.

క. కరబదరసమానము లా, పురుషున కొక్కనికె ముక్తిభుక్తులు వాఁడే
పరదేవత లోకసము, ద్ధరణసమర్థుండు వాఁడె తర్కింపంగన్. 2319

వ. ఒక్కయబ్దంబునఁ దాను జితేంద్రియత్వంబు వహించి యేకాహారుఁ డై దుర్గార్చనంబు గావించె నేని యగ్నిష్టోమఫలంబును నవమీపూర్ణిమాదినంబులందుఁ జండికకు క్షీరాభిషేకంబు గావించె నేని వాజపేయఫలంబును బ్రాప్తించు. శుక్లపక్షాష్టమీనవమీచతుర్దశీదివసంబులందుఁ జండికాత్రికాలపూజ గావించె నేని పరదేవతాధామమునుం జెంది సకలసౌఖ్యంబుల ననుభవించి కల్పాంతంబున భూమండలాధిపతి యై జన్మించు. నవమియం దుపవసించి చండికాపూజ గావించె నేని దశాశ్వమేధఫలంబు లభించు. పర్వకాలంబులందు బ్రహ్మచర్యంబు వహించి యుపవాసజాగరంబులతోడ నంబికాపూజ గావించె నేని శాశ్వతబ్రహ్మలోకనివాసభాగ్యంబు చేకూరు. కార్తికశుక్లనవమియందు దుర్గాపూజ గావించె నేని యయనవిషువషడశీతిముఖపర్వంబులందు నాలుగు మాసంబులు దేవీపూజ గావించినఫలంబు ప్రాప్తించు. ఆశ్వినశుక్లనవమియందుఁ బరదేవత నర్చించె నేని యశ్వమేధసహస్రరాజసూయశతఫలంబు గలిగి స్వర్గంబునందు దేవబృందసేవ్యమానుం డై యుండు. ప్రతిమాసంబునందును నవమినాఁడు దుర్గాపూజ గావించె నేని షణ్మాసంబులు శక్తిపూజ గావించినఫలంబు చేకూరు. 2320

గీ. చండికాపూజచే మేరుశైలతుల్య, మైనపాతకరాశియు నంత మొందు
నామయము లన్నియును రోగహారివలన, సంక్షయంబును జెందెడిచందమునను. 2321

గీ. పద్మపత్త్రంబు సలిలలిప్తంబు గాని, కైవడిని దోషలిప్తుఁడు గాఁడు విశ్వ
హానన మొనరించియును జండికాంఘ్రిపంక, జాశ్రితస్వాంతబంభరుం డైనవాఁడు. 2322

క. దుర్గాసందర్శనమును, దుర్గాస్తవవందనములు దుర్గార్చనముల్
దుర్గామంత్రజపంబును, స్వర్గమునకు మెట్లు చూవె శంతనుతనయా. 2323

ఆ. ఆరగించునప్పు డూర కున్నపుడును, మాటలాడునపుడు మసలునపుడు
స్వాప మొందునపుడుఁ జండికాస్మరణంబు, చేయువాఁడు ముక్తిఁ జెందువాఁడు.

గీ. చండికాపూజ చేయుదేశంబునందు, వ్యాధిదుర్భిక్షదుర్మరణాదిపీడ
లెన్నఁడునుగూడ నుదయింప వెప్పటికిని, దవుల నేరవు రోదనధ్వనులు చెవికి. 2325

క. అనుదినమును దుర్గాపూ, జను జలుపుచు నున్నయెడల శ్వపచుం డైనన్
గనుఁ బరమపదముఁ బ్రాక్తన, జననార్జితసకలపాపశాంతి ఘటిల్లన్. 2326

వ. అహోరాత్రంబును నాశ్వయుజమాసంబునందు దుర్గాదేవికి ఘృతాభిషేకంబు గావించె నేని సర్వపాపవిముక్తుం డగు. కార్తికపూర్ణిమాసోమవారంబునందుఁ బరదేవతార్చ

నంబు గావించె నేని యగ్నిష్టోమఫలంబును సూర్యలోకవాసముం జెందు. ఆషాఢ పూర్ణిమాదినంబున నుపవాసంబుతోడ దుర్గార్చనంబు గావించె నేని యూర్ధ్వపదంబు నొందం గలుగు. మాఘపూర్ణిమాదినంబున సంబాపూజ గావించె నేని యశ్వమేధ ఫలంబును విష్ణులోకప్రాప్తియుం గలుగు. దక్షిణాయనకాలంబున దేవీపూజ గావించె నేని గంధర్వలోకవాసంబు చేకూరు. జలక్షీరమధుశర్కరాగంధపుష్పాక్షతసహితసార్ఘ్య దూర్వాకుంకుమరోచనామనుద్వాదశాంగార్ఘ్యంబుచే దుర్గార్చనంబు గావించె నేని సద్గతి చేకూరు. దారుమయార్ఘ్యపాత్రంబుచే దేవి కర్ఘ్యంబు నొసంగగ నేని దివ్యశతాబ్దంబులు స్వర్గలోకంబున నివసించు. పరదేవతకు జలస్నానాభిషేకంబు గావించె నేని యగ్నిష్టోమఫలంబును గృష్ణాగురుపిలేపనంబు గావించె నేని వాజపేయఫలంబునుం బ్రాప్తించు. దుర్గకుం గుంకుమార్చనంబు గావించె నేని గోసహస్రదానఫలంబు చేకూరు. చందనాగురుకర్పూరకుంకుమపుష్పవిలేపనంబు చండికకుం గావించె నేని కోటికల్పంబులు త్రిదివంబునందు నివసించు. నవమియందు బిల్వపత్రమాలిక పరదేవత కర్పించె నేని వేదవేదాంగపారగుం డగువిప్రునకు సువర్ణభారశతదానంబు గావించినఫలంబు చేకూరు. బిల్వపత్రంబులచే దేవిని బూజించె నేని రాజసూయఫలంబు ప్రాప్తించు. కరవిరమాలికలచే దుర్గ నలంకరించె నేని వాజపేయఫలంబు లభించు. ద్రోణపుష్పంబులచే దేవిని బూజించె నేని రాజసూయఫలంబును స్వర్గలోకనివాసమునుం జేకూరు. వన్యపుష్పంబులచే దుర్గ నర్చించె నేని పితృలోకప్రాప్తి గలుగు. శమీపుష్పంబులచే నార్యను బూజించె నేని గోసహస్రదానఫలంబును వైకుంఠప్రాప్తియుం గలుగు.

గీ. భూతలంబునఁ గలయెల్లపూలలోన, నుత్తమం బైనపూవు నీలోత్పలంబు
తత్సహస్రార్చనంబునఁ దనిసినట్లు, దేవి పరపుష్పపూజను దృప్తిపడదు. 2328

వ. నీలోత్పలపూజచే సకలపుష్పజాతిపూజాఫలంబుకంటె శతగుణాధికం బగుఫలముం జెంది వర్షకోటిశతసహస్రంబులు రుద్రలోకంబునందును దుర్గాలోకంబునందును వసియించు.

గీ. సుమములు లభింపనపుడు పత్రములచేత, సమకుఱకయున్న నవియు నోషధులచేత
నవియు లేకున్నఁ బూజింప నగును భక్తి, చేతనె మహేశ్వరిని దాన సిద్ధి గలుగు.

వ. మల్లికాపున్నాగచంపకకర్ణికారాశోకద్రోణపుష్పచందనజాతిపుష్పనాగకేసరపద్మపకుళ మందారకుందకురంటకకింశుకనింబాపరాజితార్కధుత్తూరాతిముక్తబ్రహ్మకాగస్తిదమన సిందువారబ్రహ్మవృక్షులతాదూర్వాంకురకుశమంజరీబిల్వపత్రంబులును సకలవన్యపత్ర పుష్పంబులును ఋతుకాలోద్భవనానావర్ణకుసుమంబులును దేవీపూజార్హంబులు. చండికను బద్మాకారమండలంబునం బూజించె నేని బ్రహ్మలోకంబును శంఖచూర్ణ నిర్మితశంఖాకారమండలంబునం బూజించె నేని చంద్రలోకంబును నానావర్ణచూర్ణ నిర్మితమండలంబునం బూజించె నేని మాహేశ్వరీలోకంబును వజ్రచూర్ణనిర్మిత వజ్రాకారమండలంబునం బూజించె నేని యింద్రాణీలోకంబును శ్వేతకృష్ణరక్తపీతవర్ణ చూర్ణనిర్మితశ్రీవత్సాంకితమండలంబునం బూజించె నేని లక్ష్మీలోకంబునుం బ్రాప్తించు.

గీ. నృత్తసంగీతవాద్యసమేతముగను, నీశ్వరీపూజ చేయునొ యెన్నిదినము
లన్నికల్పసహస్రము లధివసించు, నమరపురమున సుర లెల్ల నభినుతింప. 2332

వ. ఘృతమిశ్రితపల్లవంబులచేతను ఘృతపిష్టదీపంబులచేతను గర్పూరంబుచేతను నోషధుల చేతను యవాదిధాన్యంబులచేతను దేవీనీరాజనంబు గావించె నేని శివలోకంబును సువర్ణ రౌప్యంబులచే దేవీనీరాజనంబు గావించె నేని బ్రహ్మలోకంబును లవణంబుచేతను నక్షతల చేతను దేవీనీరాజనంబు గావించె నేని విష్ణులోకంబును బ్రాప్తించు. పరదేవతకుం గపిల పంచగవ్యస్నానంబు చేయించె నేని యన్నిటికంటెను శతగుణాధికఫలంబు చేకూరు. తుద కొక్కనాఁడైనను బంచగవ్యస్నానంబు దుర్గకుం జేయించిన సురభిలోకప్రాప్తి చేకూరు. దేవికి ఘృతంబుచే నభ్యంగ స్నానంబు చేయించె నేని సర్వపాపవిముక్తుం డగు. శుక్లపక్షనవమినాఁడు చండికకు ఘృతస్నానంబు చేయించె నేని దశపూర్వదశా పరపితృవర్గంబుల నరకార్ణవంబునుండి యుద్ధరించి తాను దుర్గాలోకంబున శాశ్వతం బుగా నివసించు. చండికకు గోక్షీరంబుచే స్నానంబు చేయించె నేని గోలోకంబును నిక్షురసంబుచే స్నానంబు చేయించె నేని శైకరలోకంబును హేమజలాభిషేకంబున స్వర్గలోకంబును రత్నోదకాభిషేకంబున విష్ణులోకంబును గర్పూరోదకాభిషేకంబునఁ జండికాధామంబును నగురూదకాభిషేకంబున నింద్రలోకంబును బ్రాప్తించు. పిత్రుద్దే శంబున దేవికి మధుపాయసాభిషేకంబు గావించె నేని వర్షశతద్వయంబువఱకును బితృ సంతృప్తి గావించినవాఁ డగు. పూర్వోక్తస్నానద్రవ్యంబు లన్నింటిచేతను నొక్కసారి దుర్గాభిషేకంబు గావించె నేని యశ్వమేధసహస్రరాజసూయశతాగ్నిష్టోమయాగఫలం బులు చేకూరు. తామ్రకలశంబుచే నభిషేకంబు చేసె నేని వాజపేయఫలంబును సువర్ణ కలశంబుచే నభిషేకించె నేని యశ్వమేధఫలంబునుం జేకూరు. ఘృతస్నానంబు చేయించి యవగోధూమచూర్ణశర్కరలచే నుద్వర్తనంబు గావించి పిదప ఘృతప యోదధిస్నానంబు చేయించి బిల్వపత్త్రంబులచేఁ దుడిచె నేని పుష్కరక్షేత్రంబున గోసహస్రశతదానంబు గావించినఫలంబు చేకూరు. ఉపవాసంబు గావించి పద్మోద కంబుచే దుర్గ కర్ఘ్యంబు నొసంగె నేని పుత్రవత్త్వంబును గంధర్వలోకప్రాప్తియుం గలుగు. ఉత్తరాయణకాలంబున నుపవాసంబుతోడ దేవీపూజ గావించె నేని బహు పుత్రబహుధనబహుయశస్స్వర్గప్రాప్తి యును విషువకాలంబున నుపవసించి యుమార్చ నంబు చేసె నేని బహుపుత్రమహాబలదుర్గాలోకప్రాప్తియును సూర్యచంద్రగ్రహణ కాలంబులందు నుపవసించి లలితార్చనంబు గావించె నేని పుత్రప్రాప్తియు ముక్తియుం గలుగు. రాహుగ్రస్తసూర్యగ్రహణకాలంబున నుపవసించి చండికార్చనంబు గావించె నేని పుణ్యలోకావాప్తియును బరమపదప్రాప్తియుం జేకూరు. దుర్గా మహాదేవీ దర్శనంబు మహాపుణ్యాదంబు. దర్శనంబుకంటె వందనంబును వందనంబుకంటె స్పర్శంబును స్పర్శంబుకంటె నర్చనంబును నర్చనంబుకంటె లేపనంబును లేపనంబుకంటెఁ దర్పణంబును దర్పణంబుకంటె రుధిరపలలనైవేద్యంబును నుత్తరోత్తరశతగుణపుణ్యా

ధిక్యప్రదంబులు. క్షీరవృక్షోద్భవచక్రంబులచేఁగాని జలక్షీరఘృతాస్వాలంబు లగు హేమజకలశంబులచేఁగాని యనేకవర్ణంబు లగునకుతలచేఁగాని చండికాపురోభాగంబునఁ జక్రాకారమండలంబు గావించె నేని వైకుంఠంబు చేకూరు. భక్తితోడ నేపుష్పం బేనియు నేపత్త్రం బేనియు నంబికకు నర్పించె నేని దేవత్వంబు గలుగు. దుర్గకుఁ బుష్పదామమండపంబు నిర్మించె నేని విష్ణులోకంబును బుష్పగృహంబు నిర్మించె నేని చండికాసన్నిధాననివాసంబును జేకూరు. సర్వాపరాధంబులందును గుగ్గులుధూపంబు దేవీప్రియంబు. ఘృతయుక్తం బగుగుగ్గులుధూపంబు దుర్గ కర్పించె నేని గోసహస్రదానఫలంబును సర్వయజ్ఞఫలంబును బ్రాప్తించు. కర్పూరధూపంబు సర్వయాగఫలదాయకంబు. మహిషాక్షధూపంబు వాజపేయఫలప్రదంబు. చండికకు వస్త్రంబు లర్పించె నేని వస్త్రతంతుసంఖ్యాకవర్షసహస్రంబులు దేవీలోకంబున నివసించు. పరమేశ్వరికి స్వర్ణతిలకంబు నర్పించె నేని పరదేవతాధామంబు చేకూరు. నవమీదినంబున దేవీసంప్రీతికై చండికాలయంబున సంధ్యాకాలంబునందు మహిషాజబలి నొసంగె నేని చండికాసన్నిధినివాసభాగ్యంబు చేకూరు. దుర్గకు గుడాజ్యమిశ్రితశాల్యన్న నైవేద్యంబు గావించె నేని సూర్యలోకప్రాప్తి గలుగు. పరదేవతకుఁ గేతకీగంధవాసితం బగుపానీయంబు నర్పించె నేని గణాధిపత్యంబు సిద్ధించు. ఆమ్రనారికేళఖర్జూరబీజపూరరంభాఫలంబులు దేవి కర్పించె నేని పరమపదంబు లభించు. ఘృతదీపప్రదానంబున నశ్వమేధఫలంబును తైలదీపప్రదానంబునఁ గిన్నరలోకావాసంబును నాత్మదేహావసాదీపప్రదానంబునఁ జండికాలయనివాసభాగ్యంబునుం జేకూరు. కార్తికమాసంబున దుర్గాలయంబున దీపమాలికలు సమర్పించె నేని సూర్యలోకప్రాప్తి గలుగు. దుర్గకు మణిభూషితశ్వేతచ్ఛత్త్రంబు నర్పించె నేని యూర్ధ్వగతి చేకూరు. దేవికిఁ జామరంబు లర్పించె నేని రాజసూయఫలంబును సూర్యలోకనివాసంబునుం బ్రాప్తించు. దేవికి దండప్రణామంబు గావించె నేని సంధ్యాజపోపవాససర్వతీర్థసేవాఫలంబు చేకూరు. దుర్గాపూజోపకరణంబులు విత్తానుసారంబుగా నొసఁగె నేని రుద్రలోకనివాసభాగ్యంబు చెందఁగలుగు. నిత్యంబును జండికాలయసమ్మార్జనంబు గావించె నేని సకలైశ్వర్యంబులును సిద్ధించు. అంబికాలయంబున గోమయవిలేపనంబును రంగవల్లీరచనంబును గావించె నేని సర్వార్థసిద్ధిం బడసి దేవీలోకంబున నుండఁగలుగు. 2333

క. ఒనరింపకుండ దుర్గా, ర్చనమును భుజియించుకంటెఁ బ్రాణత్యాగం
బును శీర్షకర్తనంబును, నొనరుచుకొను టెంత యేని యుత్తమము సుధీరా. 2334

వ. ఈవిషయంబున మున్ను దేవతలు పితామహుని నడుగఁ బరమేష్ఠి వారల కిట్లనియె.

సీ. ఎవ్వఁడు మంత్రస్వరూపిణి యైనదు, ర్గను గొల్చుచుంట సర్వజ్ఞుఁ డయ్యె
[illegible]రూప యగుదేవి నర్చించు, చుండుట విష్ణుత్వ మొందెఁ జక్రి
[illegible]జగన్మాతను బూజించు, చుండుట బ్రహ్మత్వ మొందె నాకు
స్వర్ణరూ[illegible]క్తి నర్చించుచుం, టను [illegible] భువనాధుఁ డయ్యె

గీ. వసువులకుఁ జేకుఱెను వసుత్వము భజించు,చుండుటను గాంస్యమయ మైనయుమనుబి త్త
లాకృతిని నుండుచండిక కర్చనంబు, నొనరుచుచు నుంట వాయుత్వ మొందె గాలి.
క. విశ్వేదేవులు రౌప్యమ, యాశ్వాసూధార్చనాపరాయణు లగుటన్
విశ్వేదేవత్వంబును, శాశ్వతముగ నొంది రమరసంఘములోనన్. 2337
సీ. స్ఫటికమయం బైనపరదేవతను గొల్చు, చుండుట వరుణత్వ మొందెఁ బాశి
హారిదశ్వుఁ డొందె సూర్యత్వంబుఁ దామ్రమ, యాంబికాపాదార్చనంబువలనఁ
బొందెను సోమత్వమును శశి ముక్తాఫ, లాకారచండికాభ్యర్చనమున
విద్రుమాకారదేవీపూజచే గ్రహ, త్వంబును జెందె గ్రహంబు లెల్ల
గీ. వారిజార్యార్చనమున నపారశక్ర, మాన్వితం బయ్యె రాత్రించరాన్వయంబు
సమధికబలంబు నొందెఁ బిశాచగణము, లన్నియును లోహమయచండికార్చనమున.
సీ. ఆశ్వినేయులు మృణ్మయాంబార్చనంబున, స్వర్వైద్యు లైరి వైశ్వానరుండు
రత్నమయాంబికారాధనంబునఁ జెందె, నగ్నిత్వమును గుహ్యకాదు లెల్ల
నందఁగల్గిరి త్రిలోహాకారశక్తిని, భజియించు చుండుటఁ బ్రాభవంబు
వజ్రమయాంబికావరివస్య నొందిరి, మాతృకాత్వము సప్తమాతృకలును
గీ. జెందిరి పితృత్వమును ద్రపుసీసరూప, శక్తిపూజను బితరులు సలుపు చుంట
మీరును సమీహితార్థసమృద్ధు లెల్లఁ, గొనుఁడు మణిమయశక్తిపూజన మొనర్చి.
క. అని నుడువుటయును జతురా, ననునకుఁ బ్రణమిల్లి యదితినందను లెల్లన్
జని మణిమయశక్త్యారా, ధనంబునను లోకపూజ్యతను గాంచి రొగిన్. 2340
వ. కావున దేవీపూజ విధివిధానంబునం గావించి విరచితాంజలిపుటులు డై. 2341
సీ. ప్రణతి చండికకు దుర్గకు సర్వలోకప్ర, ణేత్రికి దేవికి నిమ్నశకును
నభివాదనంబు బ్రహ్మణికి బ్రహ్మేశ, వాసుదేవేంద్రాదివందితకును
నై మొడ్పు సర్వమంగళకు శుద్ధకు శాంతి, కరికి వింధ్యనగకుఁ బరమకళకు
వందనంబు త్రిలోకవంద్యకు విశ్వేశ్వ, రికి సర్వదేవతాత్మికకు శివకు
గీ. యోగినికి యోగవిద్యకు యోగిచిత్త, మందిరవిహారిణికి జగన్మాత కుమకు
నాదిశక్తికి నప్రమేయప్రభావ, నిధికిఁ గారుణ్యవిమలనిధికి జేజ. 2342
క. అని దేవీసంస్తవముం, బొనరించిన నఖిలకార్యములలో విజయం
బును గాంచి మర్త్యలోకం, బున దుర్గాలోకవాసమును నొందుఁ డుదిన్. 2343
క. అని పలుకుటయును భీష్ముఁడు, విని సంశయరహితుఁ డగుచు విరమించుటయున్
గనుఁగొని యాతనిసంతృ, ప్తిని జెందెఁ బులస్త్యుఁ డపు డదృశ్యత్వంబున్.

—. సృష్టిఖండశ్రవణశ్రావణఫలకథనము :—

గీ. సృష్టిఖండంబు సంపూర్తిఁ జెందె దీని, వినుచువారును వినెడివారును సమస్త
సౌఖ్యముల నొంది యిహమున శాశ్వతముగఁ,దుదకు వసియింతురు విరించిపదమునందు.

వ. అని వచియించుటయు శౌనకాదిమహర్షులత్యానందమును బొందిరి. 2346

క. తరుణామృతాంశుశేఖర, కరిచర్మాంబర త్రిశూలకర కరుణాసా
గర కాశీవిశ్వేశ్వర, పరమాద్భుతచరిత భక్తపాలననిరతా. 2347


—: చంద్రరేఖావృత్తము :—

ధాతృశ్రీశాదిసంస్తుత్యభ్రాజమానప్రభావా
భూతాఘా స్వప్రకాశోద్భూతాఖిలాశాప్రకాశా
భూతాధీశా విషాదాంభోదానిలాకార యోగి
వ్రాతాంతర్భావిహారీ వారాణసీపట్టనాథా. 2348

గద్యము

శ్రీ చిదంబరకవీంద్రప్రణీతంబగు
శ్రీమదాంధ్రపద్మపురాణంబునందు
సృష్టిఖండము
సమాప్తము

శ్రీకాశీవిశ్వేశ్వరార్పణమస్తు



శతావధాని శ్రీ పిసుపాటి చిదంబరశాస్త్రికృతగ్రంథములు



1.	శ్రీ మదాంధ్రపద్మపురాణము (ప్రథమసంపుటము)	క్యాలికోబైండు	8—0—0
	,, ,, ,,	అట్టబైండు	7—0—0
	,, ,, (ద్వితీయసంపుటము)	క్యాలికోబైండు	4—0—0
	,, ,, (తృతీయసంపుటము)	క్యాలికోబైండు	5—0—0
	,, ,, ముందుగా ద్రవ్యమిచ్చినవారికి నాలుగు సంపుటములు		25—0—0
2	హైమవతీవిలాసము (ప్రబంధము)		0—8—0
3.	కపోతకిరాతము (ప్రబంధము)		0—6—0
4	శ్రీ రామాంజనేయము (నాటకము)		1—0—0
5.	శ్రీకృష్ణసందేశము (నాటకము)		0—12—0
6.	భారతీయప్రబోధము (నేటిపరిస్థితుల విమర్శించుకావ్యము)		0—6—0
7.	పీఠికాపురశతావధానము		0—4—0
8.	నబాబుపేటశతావధానము		0—4—0
9	బెజవాడ శతావధానము		0—4—0
10.	రాజసభావిహారము (అచ్చు కానున్నది)		
11.	పంచాయతనపంచశతి (సంస్కృతము)		1—0—0
12.	అవధానాదర్శము (సంస్కృతము) పి సుబ్రహ్మణ్యశాస్త్రికృతభావబోధినీవ్యాఖ్యానమలంకృతము		0—2—0
13	రాజధర్మకావ్యము (సంస్కృతము - అచ్చు కానున్నది) విద్వాన్ పి విశ్వేశ్వరశాస్త్రికృతజయవ్యాఖ్యానమలంకృతము		

పిసుపాటి సుబ్రహ్మణ్యశాస్త్రికృతులు

14.	శంకరవిజయము (గద్యము)	1—8—0
15.	త్యాగరాజనాటకము (అముద్రితము)	
16.	మాయావిలాసము (ప్రబంధము - అముద్రితము)	

విద్వాన్ పిసుపాటి విశ్వేశ్వరశాస్త్రికృతులు

17.	శ్రీరత్నపాంచాలిక (శ్రీసర్వజ్ఞసింగభూపాలునిసంస్కృతకృతి కాంధ్రీకృతి)	1—8—0
18.	దూతవాక్యము (అచ్చుకానున్నది - భాసకృతి కాంధ్రీకృతి)	
19.	ప్రద్యుమ్నాభ్యుదయము ,, (శ్రీరవివర్మభూపాలునిసంస్కృతకృతి కాంధ్రీకృతి)	

వ్యాకరణవిద్యాప్రవీణ, ఉభయభాషాప్రవీణ, సాహిత్యాలంకార

పోతుకుచ్చి సుబ్రహ్మణ్యశాస్త్రికృతులు

20	పాణినీయము—కావ్యవాఙ్మయము	1—8—0
21.	ఆంధ్రవాఙ్మయవిమర్శము	0—6—0

ప్రాప్తిస్థానము
శ్రీ చిదంబరగ్రంథమాల
రామారావుపేట
కాకినాడ

ప్రాప్తిస్థానము
విద్వాన్ పి. విశ్వేశ్వరశాస్త్రి
ఆంధ్రాధ్యాపకుఁడు వి. ఆర్. కాలేజి
నెల్లూరు

శ్రీమదాంధ్ర

పద్మపురాణము

చతుర్థసంపుటము

(ఉత్తరఖండము)

శ్రీమహీశూరమహారాజాస్థానమహావిద్వాన్

కావ్యకళానిధి ఆశుకవికేసరి విద్యాభూషణ శతావధాని

పిసుపాటి చిదంబరశాస్త్రి ప్రణీతము

శ్రీమదన్నవరరత్నాద్రీశ్వర

శ్రీ వీరవేంకటసత్యనారాయణస్వామివారి

ద్రవ్యసాహాయ్యమున ముద్రింపఁబడినది

ప్రకాశకుఁడు

పిసుపాటి సుబ్రహ్మణ్యశాస్త్రి

చిదంబరగ్రంథమాల

రామారావుపేఁట - కాకినాడ

1956

శ్రీమదాంధ్రపద్మపురాణము

ప్రథమసంపుటము	క్యాలికోబైండు.	8-0-0
ద్వితీయసంపుటము	,,	4-0-0
తృతీయసంపుటము	,,	5-0-0
చతుర్థసంపుటము	,,	6-0-0

పుస్తకములు దొరకుచోట్లు

శ్రీచిదంబరగ్రంథమాల
రామారావుపేట - కాకినాడ

విద్వాన్ పెనుపాటి విశ్వేశ్వరశాస్త్రి
ఆంధ్రాధ్యాపకుఁడు
వెంకటగిరిరాజకళాశాల - నెల్లూరు

ముద్రాపకులు
ప్రభాత ప్రెస్సు - నెల్లూరు

భూమిక

శ్రీపరమేశ్వరకరుణాకటాక్షవీక్షణమున నేటికి శ్రీమదాంధ్రపద్మపురాణము నందుఁ గడపటి దగుచతుర్థసంపుటమును సైతము ముద్రించి ప్రకటింపఁగలభాగ్యము చేకూరినది. కృతికర్త యేతత్పురాణముద్రణకార్యభారమును సోదరుల మైనమామీఁద మోపుటయు నేనును నాసోదరుఁడు చిరంజీవి విశ్వేశ్వరశాస్త్రియు నాంధ్రమహాశయుల తోడ్పాటుతోఁ గ్రమముగా నాదిభూమిబ్రహ్మఖండములను బ్రథమసంపుటముగను పాతాళఖండమును ద్వితీయసంపుటముగను సృష్టిఖండమును దృతీయసంపుటముగను ముద్రించి ప్రకటించుట పాఠకులకు విదితచరము.

ప్రకృతము చతుర్థసంపుటముగా వెలువడినయీయుత్తరఖండమున సకలవిధమానవు లిహపరసౌఖ్యములు చూఱఁగొనుట కనువగుమార్గము లనేకములు గలవు.

౧. నానాభక్తస్వరూపకథనమున నెనుబదిమూఁడుపద్యము లున్నవి. కవి దాదాపు ప్రతిపద్యము ననేకోపమాదృష్టాంతములతో నలంకరించి భక్తిసౌందర్యమును బుట్టించి పాఠకహృదయములు పరవశము లగునట్లు చేసియున్నాఁడు. ఒకచిన్నిపద్యము.

గీ. నడుచుచున్నను గనుచున్న నుడువుచున్న, సలిలమును గొనిపోవెడిజనునిమనము
ఘటముననె నిల్చుగతి నెందుఁ గదలకుండ, శ్రీధరునియందు భక్తునిచిత్తవృత్తి.

౨. మార్కండేయయమసంవాదమునందు యమునిధృష్టవచనములలో సకల మానవులు ననుసరింపఁదగినముఖ్యధర్మము లెన్నియో యున్నవి. భక్తిపరవశుఁ డైన మార్కండేయునిధీరసమాధానములు చదువునపుడు శరీరమున గగుర్పాటు గలుగకమానదు. మత్తకోకిలవృత్తములతోఁ బ్రవర్తిల్లినమార్కండేయునిమృత్యుంజయస్తోత్రము వక్తృశ్రోతల నుత్సాహడోలికలలో నూఁగించి శివభక్తిపరాకాష్ఠ నందుకొనునట్లు చేయుచున్నది.

మత్తకోకిలము. బాలచంద్రకళావిభూషణభాసమానకపర్దునిన్
వ్యాళరాజగుణోపపన్నసువర్ణశైలశరాసనున్
నాళికేక్షణబాణునిన్ గణనాథునిన్ ద్రిపురఘ్నునిన్
గాలకాలునిఁ జొచ్చితిన్ ననుఁ గాలుఁ డేమి యొనర్చెడిన్.

౩. జాలంధరోపాఖ్యానములోఁ జిత్రవిచిత్రము లైనరాక్షసులమాయోపాయములు యుద్ధనైపుణ్యము లోకాతీతజాలంధరపరాక్రమాదులు వర్ణితము లైనవి. బలాసురదేహఖండములనుండి నానావిధమణు లావిర్భవించుటయు గతప్రాణుఁ డైనబలునిచే శుక్రాచార్యుఁడు మాటలాడించుటయు మొదలగుచోద్యములు గలవు.

౪. భగవద్గీతయందలి యష్టాదశాధ్యాయములకుఁ గూడ మాహాత్మ్యములు మనోహరములైన కథలతో నిరూపింపఁబడియున్నవి. వీనిని జదివినను వినినను నట్టివాని కైనను నిత్యము భగవద్గీతాపారాయణము చేసినజనులకును ననంతపుణ్యము కలుగును.

౫. భాగవతమహిమ సప్తాహమహిమ మాఘమాసమాహాత్మ్యము వీనియం దద్భుతములగు కథలు చక్కని వర్ణనములు ననంతములైన సత్కర్మములు మానసోద్బోధములు భావత్రిగములు వానిలక్షణములు తారతమ్యములు వానికి గమ్యములు వివరింపఁబడియున్నవి.

౬. శ్రీప్రకృతమారి గంధర్వకన్యావర్ణనములు వారి ధర్మప్రమాణాదులు గంధర్వకన్యలరూపవర్ణనము మనోరంజకములైన సభావర్ణనలతో ముచ్చటగు కథాసన్నివేశములతో సహృదయహృదయంగమములై యలరారుచున్నవి. నమూనాకొకపద్యము.

సీ. నీమానసమునకు నిలుకడయే లేదొ, మాయింద నీకు నమ్మకము లేదొ
చిత్తంబులోనికిఁ జేర నేర్చితి వేమొ, చేరి యీవలకు రానేర వేమొ
యపరాధములు లేనియబలాజనుల నేచ, నటకించి యుసురుఁ బడసెదవేమొ
క్రూరాత్ముఁడవొ సుందరులమానసాపహారుఁడవొ, [illegible]

గీ. మాయ లెఱిఁగినవాఁడవొ మాంత్రికుఁడవొ, మమ్ము లేవట్టివాఁడవొ మముఁ బరీక్ష
సలుపఁ దలపెట్టితివొ కార్యసాధకుఁడవొ, పలుకుము మోమాట మేల నాథ స్ఫుటముగ నోట.

౭. ఆదర్శదాంపత్యజగుచు సుబ్రహ్మణ్యశివలీలాసము సుదర్శనవిచారము నెన్నిమార్లు చదివినను దనివితీరని పైపై చదువఁగోరు సాహిత్యహృదయమునైనను ధర్మప్రసన్నముగా నొనర్చితీరును.

౮. శ్రీకుండలవికుండలుల వృత్తాంతమునందలి సుగతిదుర్గతిహేతుకర్మకథనమున వచియించిన యమలోకవిశేషము లెల్లరును తెలిసికొనదగినవి. దేవహూతి చేసిన యోగసారస్తవములో సాంఖ్యచార్వాకాదిమతములు [illegible] వాని నన్నిటికిని శ్రీమహావిష్ణువునందే వినియోగ మనుసమన్వయము సాకారనిరాకారసమన్వయవర్ణనములు సత్యాద్భుతశైలిలో నడచి పాఠకుల విజ్ఞానామృతప్రవాహములో నోలలాడించుచున్నవి. ఒక పద్యము.

సీ. కొలుచుచుండెదరు సాంఖ్యులు ప్రధానమునకుఁ, బరుఁడై ప్రకాశించుపురుషునిఁగను
శ్లాఘించుచుందురు సౌగతుల్ బుద్ధిఁగాఁ, దర్కోపతర్కవితర్కములను
ధ్యానించుచుందురు జైనశాస్త్రజ్ఞులు, దేహప్రమాణప్రదీపితునిఁగ
వచియించుచుందురు చార్వాకులు యోగవి, ద్యాప్రౌఢభూతచైతన్యముగను

గీ. సచ్చిదానందరూపుని జన్మమృత్యు, వర్జితుని భేదశూన్యుని వాస్తవికుని
నౌపనిషదవచోలక్ష్యమైనవాని, నద్వితీయునిఁ బరుని నవ్యయుని నిన్ను.

౯. త్రిపాద్విభూతి వైకుంఠవ్యూహము క్షీరసాగరవ్యూహము న్యాసమంత్రమంత్రార్థము మొదలైన యెన్నియో ఘట్టము లపూర్వాద్భుతవిషయబోధకములు, జన్మతారకములు శాంతిదాయకములు చిత్తమలాపహారకములునై యలరారుచున్నవి.

ఈచతుర్థసంపుట మాంధ్రదేశమున కలంకారభూత మైనగోదావరీమండలములో జగదుద్ధరణార్థ మై యవతరించి రత్నాద్రియం దధివసించిన శ్రీవీరవేంకటసత్యనారాయణ స్వామివారి ద్రవ్యసాహాయ్యముచే ముద్రింపఁబడినది. ఈ యుత్తరఖండము శ్రీమహావిష్ణువును బరదైవముగా నిర్ణయించుటయు దీనిని శ్రీమదన్నవరరత్నాద్రీశ్వర శ్రీవీరవేంకటసత్యనారాయణస్వామి యుద్ధరించుటయుం జూడ శ్రీమన్నారాయణమూర్తి తనమహిమను దానే లోకోద్ధరణార్థ మై యీపురాణముఖమున వెల్లడించికొనినట్లు తోఁచుచున్నది. ఈయన్నవరదేవస్థానము గలపర్వతము రత్నాద్రి యనియు దేవాలయమునఁ గలయంత్రము త్రిపాద్విభూతిమహానారాయణయంత్ర మనియుఁ బండితులు పలుకుచుందురు. ఈయంత్రము త్రిపాద్విభూతిమహానారాయణోపనిషత్తులో విశదముగా వివరింపఁబడియున్నది. ఈయుపనిష త్తష్టోత్తరశతోపనిషత్తులలో నొకటి. ఇది యుపాస్యపరబ్రహ్మమును బోధించుమహోపనిషత్తు. అథర్వవేదమున దేవదర్శి యనుశాఖయం దియ్యది గలదు. ఈయుపనిషత్తునం దెనిమిదియధ్యాయములు గలవు. ఈయంత్రము సప్తమాధ్యాయమునందు వివరింపఁబడియున్నది. దీనికిఁ బందొమ్మిదియావరణము లున్నవి. ఆయా యావరణములలో సకలదేవతలుం గలరు. ఇట్లు సకలదేవతాసాన్నిధ్యము గలయీయంత్రరాజమునకు శిరోభాగ మగుబిందుస్థానమునం దావరణదేవతాసమష్టిరూపుఁ డగుత్రిపాద్విభూతిమహానారాయణమూర్తి నివసించియుండు నని పై యుపనిషత్తు నుడువుచున్నది. ఏతదుపనిషన్నిరూపితయంత్రమే యన్నవరదేవస్థానములోఁ గలయంత్రము. ఆయంత్రమందుఁ బ్రతిష్ఠితుఁ డైన శ్రీవీరవేంకటసత్యనారాయణస్వామియే త్రిపాద్విభూతిమహానారాయణమూర్తి.

ఇట్టి శ్రీవీరవేంకటసత్యనారాయణస్వామి వారిప్రసాదమున నీయాంధ్రపద్మపురాణ చతుర్థసంపుటము ముద్రింపఁబడుట కృతికర్తతపఃఫలము. ఈపవిత్రకార్యమున మేము నిమిత్తమాత్రులముగా నుండుటచే మాజన్మములు ధన్యములు.

మా కీచతుర్థసంపుటముద్రణకార్యమునందు సమగ్రముగా సహాయపడి ద్రవ్యమిప్పించినదయార్ద్రహృదయులు దైవభక్తిసమన్వితులు దేవస్థానములడిప్యూటీకమీషనరు నగు కీ. శే. శ్రీ సి. వి.యల్. వరప్రసాదరావు. B. A. B. L. గారియెడ మేము సర్వదా కృతజ్ఞులము. వారికి భగవంతుఁడు శాశ్వతవైకుంఠనివాసభాగ్యము ననుగ్రహించుఁగాక.

ఈగ్రంథగుణమును బవిత్రతను గ్రహించి మావినతిపత్రము సంగీకరించి ద్రవ్యసాహాయ్యము చేసి స్వీయవంశక్రమాగత మైనయుదారభావమును గనఁబఱచిన దేవస్థానధర్మకర్తలగు శ్రీరాజా యినుగంటిరాజగోపాలరాయణింగారికి మాకృతజ్ఞతాపూర్వకాభినందనము లర్పించుచున్నారము.

ఇట్లు
ప్రకాశకుఁడు
పిసుపాటి సుబ్రహ్మణ్యశాస్త్రి

నెల్లూరు
4—5—1956

విషయసూచి



విషయము	ఉత్తరఖండము	పుట.
బదరికాశ్రమవృత్తాంతకథనము	,,	1
జాలంధరాఖ్యానకథనము	,,	2
బలాసురవధవృత్తాంతకథనము	,,	6
శ్రీశైలవృత్తాంతకథనము	,,	28
హరిద్వారమాహాత్మ్యకథనము	,,	,,
నానాధర్మకథనము	,,	30
గల్లికామహానదీమాహాత్మ్యము	,,	31
ఋషిపంచమీవ్రతమాహాత్మ్యము	,,	32
కృష్ణుడు కల్పవృక్షంబుం దెచ్చుట	,,	34
సత్యభామ తులాపురుషదానమొసగుట	,,	,,
సత్యభామాపూర్వజన్మవృత్తాంతకథనము	,,	35
కార్తికమాసమాహాత్మ్యకథనము	,,	36
చోళభూపాలవిష్ణుదాసవృత్తాంతకథనము	,,	45
ముద్గలవంశ్యవిశిఖత్వహేతుకథనము	,,	47
జయవిజయవృత్తాంతకథనము	,,	48
కృష్ణావేణ్యాదినదీజన్మచరిత్రకథనము	,,	49
స్వరదేవతల నెల్ల నదులుగా శపించుట	,,	,,
దత్తపుణ్యపాపప్రాప్తికథనము	,,	50
చతురశీతినరకకథనము	,,	53
పార్వతి దేవతలను వృక్షములుగా శపించుట	,,	54
అశ్వత్థస్పర్శయోగ్యావారకథనము	,,	,,
మాసోపవాసవ్రతవిధానకథనము	,,	58
జాగరలక్షణకథనము	,,	60
నానాభక్తిస్వరూపకథనము	,,	63
విష్ణుతీర్థనామకథనము	,,	69
వేత్రవతీమాహాత్మ్యకథనము	,,	70
సాభ్రమతీమాహాత్మ్యకథనము	,,	71
బ్రహ్మచారితీర్థమాహాత్మ్యము	,,	72
వికీర్ణతీర్థమాహాత్మ్యము	,,	73

విషయము	ఉత్తరఖండము	పుట
శ్వేతతీర్థమాహాత్మ్యము	,,	73
గణతీర్థమాహాత్మ్యము	,,	74
అగ్నితీర్థమాహాత్మ్యము	,,	,,
హిరణ్యాసంగమతీర్థమాహాత్మ్యము	,,	75
అప్సరస్తీర్థమాహాత్మ్యము	,,	,,
శర్మతీర్థమగు గార్గీతీర్థమాహాత్మ్యము	,,	,,
కంబుతీర్థమాహాత్మ్యము	,,	76
కపితీర్థమాహాత్మ్యము	,,	77
సరిద్ధారతీర్థమాహాత్మ్యము	,,	,,
సప్తధారతీర్థమాహాత్మ్యము	,,	,,
సుంకతీర్థమాహాత్మ్యము	,,	,,
బ్రహ్మవల్లీతీర్థమాహాత్మ్యము	,,	78
వృషతీర్థమాహాత్మ్యము	,,	,,
సంగమేశ్వరతీర్థమాహాత్మ్యము	,,	,,
రుద్రమహాలయతీర్థమాహాత్మ్యము	,,	79
ఖడ్గతీర్థమాహాత్మ్యము	,,	,,
చిత్రాంగవదనతీర్థమాహాత్మ్యము	,,	,,
నందనతీర్థమాహాత్మ్యము	,,	80
జంబుతీర్థమాహాత్మ్యము	,,	,,
ఇంద్రగ్రామతీర్థమాహాత్మ్యము	,,	,,
బాలాపతీర్థమాహాత్మ్యము	,,	83
కావ్యతీర్థమాహాత్మ్యము	,,	84
ఖడ్గధారతీర్థమాహాత్మ్యము	,,	,,
దుగ్ధేశ్వరతీర్థమాహాత్మ్యము	,,	86
చంద్రతీర్థమాహాత్మ్యము	,,	87
పిప్పలాదతీర్థమాహాత్మ్యము	,,	,,
నింబార్కతీర్థమాహాత్మ్యము	,,	88
సిద్ధతీర్థమాహాత్మ్యము	,,	,,
తీర్థరాజమాహాత్మ్యము	,,	89
సోమతీర్థమాహాత్మ్యము	,,	,,
కాపోతతీర్థమాహాత్మ్యము	,,	,,
గోతీర్థమాహాత్మ్యము	,,	90

1926 సంవత్సరమున శ్రీమదన్నవరరత్నాద్రీశ్వర
శ్రీ వీరవేంకటసత్యనారాయణస్వామి
దేవాలయకవితాపరీక్షలోఁ బ్రథమబహూకృతిపాత్రము లైన

కృతికర్తపద్యములు

శా. నీకల్యాణగుణంబు లెన్నుకొనుచున్ నీపేరు పేర్కొంచు నీ
శ్లోకంబుల్ పఠియించికొంచు లవమున్ శోకంబు లేకుండ నే
నేకాలంబును నుండునట్లు దయతో నీక్షింపు మన్యంబు ని
న్నాకాంక్షింపను దండ్రి! రత్నగిరిధామా! సత్యనారాయణా!

శా. నీపాదంబులు గొల్చుసేవకులసాన్నిధ్యంబు నీయద్భుత
వ్యాపారంబుల నెన్నుభక్తులసహావాసంబు నీసద్గుణా
లాపంబుం బొనరించునుత్తములసల్లాపంబు నా కబ్బున
ట్లేపట్లన్ గరుణింపఁగాఁగదవె తండ్రీ! సత్యనారాయణా!.

మ. మరణంబుల్ జననంబు లెన్నియును సంప్రాప్తింపఁగాఁజేసినన్
సరియే యేభువనంబునన్ నిలిపినన్ సంతోషమే కాని త్వ
చ్చరణధ్యానము మాత్ర మెల్లపుడు నాస్వాంతంబునం దెంతయున్
స్థిర మై యుండ ననుగ్రహింపుము కృపాబ్ధీ! సత్యనారాయణా!

శా. కాయంబున్ వచనంబు మానసము నింకన్ జెప్పఁగా నేటికిన్
నాయాత్మన్ సయితంబు నీ కొసఁగితిన్ నాచేత నీ వేవిధిన్
జేయింపం దలపెట్టికొంటి వటులే చేయింపు మే దేనియున్
నీయాజ్ఞాచరులందు నే నొకఁడఁ దండ్రీ! సత్యనారాయణా!.

మ. మతిలో స్థైర్యము లేక సారె కిటు సంప్రార్థించుటే కాని సం
తత మీవిశ్వము లెల్ల నీకడుపులోనన్ బెట్టికొంచున్ మహా
దృతితోఁ బ్రోచుచునుండుమనీ వొకని న న్నేతాదృశున్ బ్రోవవే?
గతభేదా! కరుణాసమన్వితకటాక్షా! సత్యనారాయణా!.

విషయము	ఉత్తరఖండము	పుట
కాశ్యపతీర్థమాహాత్మ్యము	,,	,,
భూతాలయతీర్థమాహాత్మ్యము	,,	,,
ఘటేశ్వరతీర్థమాహాత్మ్యము	,,	91
వైద్యనాథేశ్వరతీర్థమాహాత్మ్యము	,,	,,
దేవతీర్థమాహాత్మ్యము	,,	,,
చండేశతీర్థమాహాత్మ్యము	,,	,,
గాణపత్యతీర్థమాహాత్మ్యము	,,	,,
వార్త్రఘ్నిసంగమతీర్థమాహాత్మ్యము	,,	,,
భద్రాసంగమతీర్థమాహాత్మ్యము	,,	93
వారాహతీర్థమాహాత్మ్యము	,,	,,
సాగరసంగమతీర్థమాహాత్మ్యము	,,	,,
ఆదిత్యతీర్థమాహాత్మ్యము	,,	,,
నీలకంఠతీర్థమాహాత్మ్యము	,,	,,
దుర్గాసంగమతీర్థమాహాత్మ్యము	,,	,,
నృసింహతీర్థమాహాత్మ్యము	,,	94
గీతామాహాత్మ్యకథనము	,,	95
గీతాప్రథమాధ్యాయమాహాత్మ్యము	,,	96
గీతాద్వితీయాధ్యాయమాహాత్మ్యము	,,	97
గీతాతృతీయాధ్యాయమాహాత్మ్యము	,,	99
గీతాచతుర్థాధ్యాయమాహాత్మ్యము	,,	100
గీతాపంచమాధ్యాయమాహాత్మ్యము	,,	101
గీతాషష్ఠాధ్యాయమాహాత్మ్యము	,,	102
గీతాసప్తమాధ్యాయమాహాత్మ్యము	,,	103
గీతాష్టమాధ్యాయమాహాత్మ్యము	,,	104
గీతానవమాధ్యాయమాహాత్మ్యము	,,	105
గీతాదశమాధ్యాయమాహాత్మ్యము	,,	107
గీతైకాదశాధ్యాయమాహాత్మ్యము	,,	109
గీతాద్వాదశాధ్యాయమాహాత్మ్యము	,,	113
గీతాత్రయోదశాధ్యాయమాహాత్మ్యము	,,	114
గీతాచతుర్దశాధ్యాయమాహాత్మ్యము	,,	115
గీతాపంచదశాధ్యాయమాహాత్మ్యము	,,	117
గీతాషోడశాధ్యాయమాహాత్మ్యము	,,	118

విషయము	ఉత్తరఖండము	పొరట
గీతాసప్తదశాధ్యాయమాహాత్మ్యము	,,	119
గీతాష్టాదశాధ్యాయమాహాత్మ్యము	,,	120
భాగవతమాహాత్మ్యము	,,	121
కాళిందీమాహాత్మ్యము	,,	136
ఇంద్రప్రస్థమాహాత్మ్యము	,,	137
దిలీపచరిత్రకథనము	,,	141
ఇంద్రప్రస్థద్వారకామాహాత్మ్యము	,,	149
ఇంద్రప్రస్థకోసలాతీర్థమాహాత్మ్యము	,,	152
ఇంద్రప్రస్థమధువనమాహాత్మ్యము	,,	157
ఇంద్రప్రస్థబదరికాశ్రమమాహాత్మ్యము	,,	163
ఇంద్రప్రస్థహరిద్వారమాహాత్మ్యము	,,	165
ఇంద్రప్రస్థపుష్కరతీర్థమాహాత్మ్యము	,,	166
ఇంద్రప్రస్థప్రయాగమాహాత్మ్యము	,,	168
ఇంద్రప్రస్థకాశీమాహాత్మ్యము	,,	169
ఇంద్రప్రస్థగోకర్ణతీర్థమాహాత్మ్యము	,,	170
ఇంద్రప్రస్థశివకాంచీమాహాత్మ్యము	,,	,,
ఇంద్రప్రస్థసప్తర్షితీర్థమాహాత్మ్యము	,,	171
మాఘమాసమాహాత్మ్యము	,,	172
విద్యాధరవృత్తాంతకథనము	,,	174
పురూరవోవృత్తాంతకథనము	,,	175
మృగశృంగమహర్షివృత్తాంతకథనము	,,	176
ధర్మగుప్తవృత్తాంతకథనము	,,	178
యమలోకవృత్తాంతకథనము	,,	180
అష్టావింశతికోటినరకకథనము	,,	183
పుష్కరబ్రాహ్మణవృత్తాంతకథనము	,,	186
శంబూకవధవృత్తాంతకథనము	,,	188
సాందీపనివృత్తాంతకథనము	,,	190
మృగశృంగవివాహకథాకథనము	,,	191
సౌభరివృత్తాంతకథనము	,,	192
మృకండువృత్తాంతకథనము	,,	194
మార్కండేయవృత్తాంతకథనము	,,	195
మార్కండేయయమసంవాదము	,,	197

విషయము	ఉత్తరఖండము	పుట
మృత్యుంజయస్తోత్రము	,,	198
మాఘస్నానార్హతీర్థకథనము	,,	200
మానసతీర్థకథనము	,,	,,
సువ్రతబ్రాహ్మణవృత్తాంతకథనము	,,	201
సువ్రతునివిచారము	,,	203
భీమసేనవృత్తాంతకథనము	,,	206
శివరాత్రిమాహాత్మ్యము	,,	207
ఋషీకావృత్తాంతకథనము	,,	211
శ్రీకుండలవికుండలవృత్తాంతకథనము	,,	212
సుగతిదుర్గతిహేతుకర్మకథనము	,,	216
ఆతిథ్యమహిమము	,,	228
కాంచనమాలినీచరిత్రకథనము	,,	231
ఇంద్రశాపమోక్షవృత్తాంతకథనము	,,	232
కాశీబ్రాహ్మణవృత్తాంతకథనము	,,	234
గంధర్వకన్యావిప్రశాపకథాకథనము	,,	237
వీరసేనభద్రకవృత్తాంతకథనము	,,	246
దేవద్యుతివృత్తాంతకథనము	,,	,,
యోగసారస్తవము	,,	247
మహావిష్ణువు దేవద్యుతికి ప్రత్యక్షమగుట	,,	249
యోగసారస్తవమాహాత్మ్యకథనము	,,	250
చిత్రమహారాజవృత్తాంతకథనము	,,	251
వసుబ్రాహ్మణవృత్తాంతకథనము	,,	253
వింధ్యాధిపతితత్పురోహితవృత్తాంతకథనము	,,	256
గంధర్వకన్యావిప్రశాపమోక్షకథనము	,,	260
మాఘమాహాత్మ్యపఠనశ్రవణఫలకథనము	,,	262
లక్ష్మీనారాయణమంత్రకథనము	,,	,,
ప్రపన్నస్వరూపకథనము	,,	263
వైష్ణవమంత్రదీక్షావిధానకథనము	,,	264
వైష్ణవధర్మకథనము	,,	266
వైష్ణవభక్తిస్వరూపనిరూపణము	,,	,,
ద్వాదశశుద్ధిస్వరూపనిరూపణము	,,	267
పంచవిధవిష్ణుపూజాస్వరూపనిరూపణము	,,	,,

విషయము	ఉత్తరఖండము	పొరట
విష్ణుపూజాఫలకథనము	,,	267
విష్ణుచక్రనామనిరూపణము	,,	,,
వైష్ణవచక్రాంకనప్రాశస్త్యకథనము	,,	,,
ఊర్ధ్వపుండ్రమాహాత్మ్యకథనము	,,	269
ఊర్ధ్వపుండ్రధారణవిధానకథనము	,,	269
గోపీచందనమాహాత్మ్యధారణవిధికథనము	,,	271
ద్వాత్రింశదపరాధస్వరూపకథనము	,,	272
న్యాసమంత్రమంత్రార్థకథనము	,,	273
ఏకపాద్విభూతిస్వరూపకథనము	,,	276
త్రిపాద్విభూతిస్వరూపకథనము	,,	,,
వైకుంఠవ్యూహకథనము	,,	,,
నారాయణాంతర్యామ్యవస్థాకథనము	,,	279
నారాయణవిభవావస్థాకథనము	,,	,,
నారాయణపరావస్థాకథనము	,,	,,
విష్ణులోకవ్యూహకథనము	,,	280
శ్వేతద్వీపవ్యూహకథనము	,,	281
క్షీరసాగరవ్యూహకథనము	,,	,,
దశావతారచరిత్రకథనము	,,	282
వైష్ణవసపర్యామార్గకథనము	,,	338
వైష్ణవభక్తదాస్యైకాంతిపరమైకాంతిస్వరూపనిరూపణము	,,	340
ఈశ్వరపాషండవేషహేతుకథనము	,,	343
తామసశాస్త్రస్మృతిపురాణనిరూపణము	,,	344
పరదైవనిర్ణయకథనము	,,	345
పద్మపురాణపఠనశ్రవణాదిఫలకథనము	,,	347

శ్రీమదాంధ్రపద్మపురాణము

ఉత్తరఖండము



కాళహస్తివరదా
కాకోదరభూష నిత్యకళ్యాణగుణా
నీకు చిదంబరరచిత
శ్లోకప్రియ విశ్వనాథ సురుచిరగాథా. 1

వ. నైమిషారణ్యంబున శౌనకుండు మహర్షిబృందసమేతుండై పద్మపురాణశేషముం
దెల్పు మని యడుగుటయు నత్తపోధనునకు సూతుం డిట్లనియె. 2

ఆ. మునివరేణ్య వినుము మును నారదుండు రజ, తాచలమున కేగి హరున కెఱఁగి
బదరికాశ్రమప్రభావంబు నడుగంగ, నమ్మహర్షి కిట్టు లనియె శివుఁడు. 3

—: బదరికాశ్రమవృత్తాంతకథనము —

ఆ. ఉర్విలోన నప్రమ లోకలక్షయును నిర్వ, దేనువేలు గలవు వానిలోన
నధికపుణ్య మైనయది యొకబదరికా, శ్రమమహీధరంబు సంయమీంద్ర. 4

క. నరనారాయణు లనియెడి, పరమపురుషు లుండి రచటఁ బాండురవర్ణో
త్తరుఁ డొకఁడు కృష్ణవర్ణో, త్తరుఁ డొక్కఁడు వారు లోకధారణదక్షుల్. 5

సీ. అచ్చటఁ గలవు ఋష్యాశ్రమంబులు పెక్కు, వసియింతు రచట దేవతలు సతము
వినఁబడు నిరతంబు వేదఘోషము లందు, నగ్నిహోత్రము లుండు నచట నెపుడు
నుత్తరాయణమున నొనరింపఁబడు మర్త్య, పూజ యాదేవతాపుంగవులకు
నలవిగా దొరులకు నరుగ నచ్చోటు దక్షి, ణాయనంబున హిమవ్యాప్త మగుట

గీ. నమ్మహాదేవతలదర్శనమ్మువలన, జన్మశతకోటిపాతకసంఘ మెల్ల
భస్మ మైపోవు క్షణములోపలనె తరమె, బదరికాశ్రమతీర్థప్రభావ మెన్న. 6

ఆ. అచట నలకనంద యనుగంగలోపల, స్నాన మాచరించినను నశేష
విశ్వసేవ్యుఁ డైన విశ్వేశ్వరుని నటఁ, జూచినను సమస్తశుభము లొదవు. 7

క. చలిపితి నే నొకపరి నా, స్థలమున నొకవత్సరంబు తపమును దానన్
సులభంబుగ నాయెదుటను, నిలిచెను నారాయణుండు నిజరూపముతోన్. 8

సీ. [illegible]
[illegible]
[illegible]
[illegible]

ఆ. నా [illegible]
[illegible] ప్రమోదముచుండెది.

వ. [illegible]
[illegible] 10

సీ. అపుడు [illegible]
వారిధ [illegible]
ధర్మజు [illegible] మహా [illegible] మూ [illegible]
గానవాసము [illegible] సంధి [illegible]

గీ. ధర్మజ యెవ్వడు సుఖి భవోదధిని గూర్చి, [illegible]
గానరా [illegible] సుఖి [illegible] 11

సీ. ప్రత్యక్షదైవమై [illegible] సుఖి, [illegible] సుఖి యన్న, [illegible]
రవిబింబము గ్రసించు రాహు [illegible] సుఖి యన్న, [illegible]
చక్రధరుండై [illegible] సుఖి యన్న, [illegible] జాలంధరుండు [illegible]
జక్రి నోడించి [illegible] సుఖి, యన్న నీశ్వరపదమున [illegible]

గీ. నాపుడు యుధిష్ఠిరుండు మానసమున [illegible], విస్మయము [illegible] మునివర్య నేక గలిగె
వినగ జాలంధరుని చరిత్రను [illegible], మనుజయున [illegible] 12

—: జాలంధరాఖ్యానము :—

సీ. వినుము ధర్మజ తెల్పెదను ము న్నొకప్పుడు, సపరివారముగను శతముఖుండు
కైలాసమున కేగి శిలకంఠుని కెదురుగా, నద్భుతంబుగను నాట్యంబు సేసి
దానికి శంకరుండానందభరితుడై, నాపవ కోరుము వరము ననియె
నంతట వాసవుండతిగర్వమును బొంది, సురపన్నగుని [illegible] నాజి గోరె

గీ. గాలకంధరు డాతనిగర్వమునను, నాత్మలో గ్రోధ ముదయింప నణచి దాని
నప్పటికి బైకి నవ్వుచు నమరనాథ, వరము నిచ్చితి నట్లె నీ వరుగు మనియె. 13

వ. అంతట మహేంద్రుండు సంతోషించుచు సపరివారంబుగా త్రిదివంబునకుం జనియె.

క. ఆతడు పోయిన వెంటనె, చేతంబున గ్రోధ మెచ్చి శితికంఠునకున్
భూతములు బెగడ మూర్తి, భూతం బయి నిలిచె హరుడు పొడగని దానిన్. 15

సీ. క్రోధంబ సింధువార్ధులకు నేగ [illegible] త్మ, జాతుండవై నీవు జనన మంది
[illegible] మరనాథుని గర్వ మణంగింపు మని యాజ్ఞ, యీయంగ నా క్రోధ మేగి యపుడ

యబ్ధిసింధుసంగసమాగమమేనను, బాడబమను నాకెం [illegible] గిను
నాకుమారుఁడు పుట్టినప్పు డేక్కొనయేప్పు, వలనఁ గలిపించె భూపలును మెల్ల

గీ. నిండె జగముల నెల్లఁ దన్నినడ మపుడు, చెంపటన పయోధసుద్ర [illegible] చేఁ
గొంటనే ప్రొడి [illegible] గుతులు [illegible], [illegible] బ్రహ్మ యరుదెంచె.

గీ. ఇది పయోనిధి [illegible] మని [illegible], [illegible] యటనే [illegible]
జలధి నీ నేల [illegible], నెల్లలో [illegible] 17

సీ. అనవుడు వార్ధి యిట్లనెను [illegible] నీ, [illegible] పుత్రుడు [illegible]
గింపఁప లోకముల్ [illegible] మాహాత్మ్య, భవుఁ [illegible] నిపుడు యుద్భవము నొందె
యేమి యేడుపు యిని యేలాగంగ రాదాయె, రతుపట్టయము లోఁ [illegible]
నా [illegible] నందనుని [illegible], వచ్చి సింధువు ప్రమోదిఁ వనజజునకు

గీ. గూరుచుండఁగఁ బట్టె నాకొడుకుఁగుఱ్ఱ, నఘనితొడమీఁద [illegible] నాయర్భకుఁడు
బ్రహ్మగడ్డము గట్టిగాఁ బట్టుకొనఁగ, నజుఁడు విడిపించుకొన లేక యఱవ సాగె. 18

గీ. అంత నుద్వేగమున లేచి యబ్ధి యాత్మ, బలము నెల్లను వినియోగపఱిచి యెట్లొ
కడకు విడువంగఁజేసె నక్కొడుకు కేలు, స్రష్ట యప్పుడు మిగుల విస్మయము నొందె.

వ. ఆయర్భకునకు జాలంధరుం డనునామకరణంబు గావించి సంతోషంబున ననేకవరంబు
లొసంగి హంసవాహనారూఢుం డై నిజనివాసంబునకుం జనియె. 20

సీ. అంతటఁ గ్రమముగా నాయర్భకుఁడు వృద్ధి, నొందుచు బలవృద్ధిఁ బొందు చుండ
నాటలాడుచును హార్యక్షవారణపరా, హాదులతోడ నత్యద్భుతముగఁ
బడఁగొట్టుచును వ్యోమపథమున కెగిరి ఖే, చరవిమానములను ధరణిమీఁదఁ
గంధి యెల్లను నల్లకల్లోలముగ నీఁదు, లాగించు సత్త్వంబు లంత యొందఁ

గీ. గడపి బాల్యంబు యౌవనాక్రాంతకాయుఁ, డై విరాజిల్లుచుండఁగ నపుడు శుక్రుఁ
డరుగుదెంచి పయోధియభ్యాశమునకుఁ, దత్సపర్యాప్రతుష్టచేతస్కుఁ డగుచు. 21

సీ. అనఘ జంబుద్వీపమున నుండె కొకమహా, పీఠంబు యోగిప్రీతిదంబు
మును నీవు దానిని ముంచితి వది నేఁడు, జాలంధరునకు రాష్ట్రముగ నిమ్ము
దానిలో నుండి యిాతం డభేద్యుఁడు గా, నెల్లజగంబుల నేలఁగలఁడు
నావుడు వారిధి నందనప్రేమంబు, వలన నా దేశంబు వదలిపెట్టె

గీ. నంతటఁ ద్రిశతయోజనాయతియును శత, యోజనవిశాలతయుఁ గల్గియుండినట్టి
యాస్థలంబున వసియించి యచట నేరు, పఱచుకొనియెను నొకదివ్యపత్తనంబు. 22

వ. ఆస్థలంబు జాలంధరదేశం బనియును నాపురంబు జాలంధరపురం బనియును నమ్మహా
పీఠంబు జాలంధరపీఠం బనియును దన్నామంబున విశ్రుతంబు లయ్యె. సాగరుం
డాత్మోదరోద్భవం బగుమహాపద్మసహస్రసైన్యంబును శుక్రుండు సమస్తశస్త్రాస్త్ర
విద్యలును జాలంధరునకుఁ బ్రీతిపూర్వకంబుగా నొసంగిరి. 23

గీ. అప్పుడు శుక్రోపదేశంబు ననుసరించి, యత్తెఱంగున [illegible]
దానవుల నెల్ల రావించి తనసహాయులు, సురలపై [illegible]. 24

గీ. అట్లు సైన్యంబు సమకూర్చినంత [illegible], [illegible]
జేసి జాలంధరుండు తనసీమ నెల్ల, [illegible]. 25

ఆ. అట్లు [illegible] మరుగంగ [illegible], పాదములు [illegible]
యప్పుడసురుం బుట్టించి [illegible]. 26

ఆ. అట్లు [illegible] యఖిలజగన్నాథ, [illegible]
[illegible] యఖిలసౌఖ్యములను, [illegible]. 27

సీ. దైత్యగురుండు తత్సభకును వచ్చి, [illegible]
నది విని [illegible]
[illegible] యమరుల [illegible], నేను [illegible] నా [illegible]
యని యడుగుటయు శుక్రాచార్యుడసురునకు, [illegible]

గీ. వినిచి క్షీరాబ్ధిమథనగాథను సుపర్వు, లసురులను బుట్టించి [illegible] రత్నములను
నపహరించినకతమున సగుణ వైరి, [illegible]. 28

సీ. దుర్వారణుం [illegible], [illegible] నిట్లు లనియె
దూత దుర్వారణ తూర్ణగతిగ నీవు, [illegible]
తెలుపుము నావాక్యములుగ వానికి నిట్లు, జాలంధరుండ నేను [illegible]
నాపితృవ్యుండు పయోధి [illegible] నానిని [illegible], దెచ్చి [illegible] ల నెల్ల

గీ. నపహరించితి రనుమాట [illegible], [illegible]
స్వర్గమును వీడి [illegible] నిర్జరులతోడ, [illegible]. 29

క. అనవుడు దుర్వారణుం డా, తని [illegible] శిరమునను దాల్చి రయమున [illegible]
జని దివమున కింద్రుని గనుం, గొని వాక్యములను [illegible]. 30

సీ. అపుడు నవ్వ మహేంద్రుం డతని కిట్లనియె దు, ర్వారణ మామకవాక్యములను
వినిపింపు మబ్ధిసూనున కిట్లు సాగర, నందన క్రోధంబు నొంద నేల
నాశత్రువు వైనమైనాకుండు దాగంగ, దనకుక్షిలోపలం దా వొసంగె
జగముల దగ్ధంబు సలిపినబడబాగ్ని, దాగంగం దనలోన దావు నిచ్చె

గీ. ధర్మవిద్వేషులై నట్టిదానవులను, నాశ్రయం బయి క్షీరదధ్యాజ్యములను
గోరకయె యీయం దొడంగె నాకారణముల, క్షీరపాథోనిధిని మథించితిమి మేము.

గీ. హీనగుణములు గలిగినహేతువుననె, సింధునాథుని మున్ను శోషిల్లం జేసె
గుంభజన్ముండు గూడ దుర్గుణుల సైప, క్షణములో భస్మమైపోవె జగములెల్ల.

క. కావున వ్యర్థంబుగ మా, తో వైరము బూని నీవు దుర మొనరింపం
గా తచ్ఛపథమున సప్త రీవారంబుగను నంతరించెదవు సుమీ. 31

క. అని చాలించుటయును గ్ర, క్కున దుర్వారణుఁడు వచ్చి క్షోణీశలికిన్
వినిపించెఁ బూస గ్రుచ్చిన, యనువున జాలంధరునకు హరిభాషణముల్. 34

గీ. ఆమహేంద్రునివచనంబు లాలకించి, మండిపడి లయకాలరుద్రుండుఁబోలె
నబ్జశతకోటిదైత్యసైన్యంబుతోడ, హంసకోటియుతవ్యోమయాన మెక్కి. 35

సీ. ప్రస్థితుండై మందరంబునకుం జేరి, ప్రథమదివమున నాపర్వతమును
ఖండించి ముక్కముక్కలుగ రెండవనాఁడు, మేరుభూధరమును జేరి హాసిఁ
జెండాడి కూల్చి తచ్ఛిఖరంబులను దాని, పైనున్నవనములు పాడుచేసి
యచ్చట నుండుసిద్ధాంగనాజనముల, వ్రతభంగములు గాఁగఁ గలిబిలపఱిచి

గీ. పిమ్మట సుమేరుమేదినీధ్రమ్మునాల్గు, దెసలు చెల్లాచెదరు చేసి దిక్పతులను
దుప్పదూలంగఁ గొట్టి ఖద్యోతవిధుల, త్రోవ లరికట్టి చెఱవట్టె దేవతలను. 36

క. అంతట దేవత లెల్లరుఁ, జంతాకులహృదయు లగుచుఁ జత్తంబుల దై
త్యాంతకుని శరణు వేఁడఁగ, నంతరమున నెఱిఁగి శార్ఙ్గి యమరావస్థన్. 37

ఉ. తాలిచి చేతఁ జక్రమును దార్క్ష్యుని నెక్కి సుపర్వకోటికిన్
మే లొనగూర్ప నెంచి గమనింపఁ గడంగుచు నుండ నంతలో
శ్రీలలితాంగి శార్ఙ్గిదరిఁ జేరి మనోహర నాసహోదరుం
డాలమునన్ భవన్నిహతుఁడౌ నని భీతి జనించె నెమ్మదిన్. 38

క. అనవుడు మాధవుఁడు వనా, నన భీతిల వలదు పొమ్ము నావుఁడు హర్షం
బునఁ జనియె లక్ష్మి యంతటఁ, జనుదెంచె మురాంతకుండు స్వర్గంబునకున్. 39

ఆ. అపుడు వజ్రపాణి యుపగతధైర్యుఁడై, యబ్ధిసుతునితోడ నాహవంబు
సలుప నిశ్చయించి స్వబలంబుతోఁ గూడి, నిలిచెఁ జక్రధరునినికటమందు. 40

వ. అంతట గోవిందుండు సకలామరసైన్యంబుతోడం గూడి జాలంధరునిపై దాడివెడలు టయు జాలంధరుండు సకలదైత్యసైన్యసమేతుండై మాధవునితోడ యుద్ధంబునకు సిద్ధంబయ్యె.

ఆ. అపుడు మేరుమందరావనిధరమధ్య, భూమి యయ్యె యుద్ధభూమి యుభయ
పక్షసైన్యములకుఁ బ్రారంభ మొనరించి, రని నొనర్ప దితిజు లదితిజులును. 42

క. వారలవీరధ్వనులను, వారలశరవర్షములను వ్యాప్తం బగుటన్
బోరుకొనఁదొడఁగె ధర ది, గ్వారణములు గీకవెట్టఁ గడఁగెన్ భీతిన్. 43

క. ప్రదరాసిముఖాయుధముల, విదళితులై యుభయపక్షవీరులు కూలన్
నదు లయి రక్తము పాఱెన్, గదనక్షితి యరుణజలధిగాఁ గనఁబడియెన్. 44

గీ. అధిపుఁ డగుటను రాజయక్ష్మమయంబు, సకలరోగంబులకును దానికి యముండు..
ప్రభు వగుట సర్వరోగముల్ ప్రబలి ఘోర, యుద్ధ మసురులతోఁ జేసి యోడిపాఱె,

— బలాసురవధవృత్తాంతకథనము —

క. అంతట బలాసురుండను దితి, గంతిము బడరంగ నార్చి యనిమిషులను [illegible]
విరతగను జయించి శచీ, కాంతుని పై నతికిఁ బ్రహరణకాలంబున పోరెన్. 46

సీ. అపు డింద్రుఁ డతనిపై నఖిలాస్త్రముల నేయ, నవి నిర్గతము లయ్యె [illegible]
యంతట నతిబలుఁ డగుబలుఁ డమరేంద్రుని, [illegible]
దానికి సురపతి [illegible]
[illegible] దధాస్త్రమునం[illegible], శిరము గాఁగిన [illegible]

గీ. వది విలోకించి వాసవుఁ డడలి వాని, [illegible]
నుతి యొనర్పంగ దోషిఁగ నెప్పుటియము గాఁగ, దానికి బలాసురుండను సంతసము నొంది.

గీ. ఇంద్ర నీవాంఛితార్థంబు నిచ్చువాఁడ, గోరుకొను మన జంభాసురారి [illegible]
నాథ నీమే నొసంగుము నాకు ననుడు, నాఁతఁ డిచ్చితిఁ బుచ్చుకొమ్మని యొసంగె.

వ. పురందరుండు వజ్రంబుచే నయ్యసురుని దేహంబు ప్రహరించి [illegible] లొనరింపఁ బ్రథమఖండంబు కనకాచలంబునందును ద్వితీయఖండంబు హిమాచలంబునందును తృతీయఖండంబు గోనగంబునందును జతుర్థఖండంబు దేవనదియందును బంచమఖండంబు మందరపర్వతంబునందునుం బడియె. తచ్ఛరీరావయవంబు లన్నియు రత్నబీజత్వముఁ జెందె. తదస్థికణంబులు షట్కోణాకారమణు లయ్యె. లోచనంబులవలన నింద్రనీలంబులును శ్రోత్రంబులవలన మాణిక్యంబులును రక్తంబువలనఁ బద్మరాగంబులును మేదస్సువలన మరకతంబులును స్ఫటికంబులును జిహ్వావలనను మాంసంబువలనను బ్రవాళంబులును దంతంబులవలన ముక్తికంబులును నాదంబువలన వైడూర్యంబులును జనియించె. ద్వీపేంద్రజీమూతవరాహభేకమత్స్యాహిశుక్త్యంబుధివేణుజాతంబు లగురత్నంబుల కన్నింటికిని నివియె జన్మస్థానంబులు. సితవృత్తగురుస్నిగ్ధకోమలనిర్మలస్వభావసద్గుణయుక్తం బగునది ముక్తికంబు. దానిని హాటకఖచితంబు గావించి ధరించె నేని సర్పగ్రహదారిద్ర్యాదిభయంబు కలుగ నేరదు. పురీషంబువలనఁ గాంస్యంబును వీర్యంబువలన రజతంబును మూత్రంబువలనఁ దామ్రంబును సంగోద్వర్తనంబువలనఁ బిత్తలంబును నఖంబులవలనఁ గనకంబును నుత్పన్నంబు లయ్యె. 49

క. బలదైత్యునిసాహసమును, వలదె ప్రశంసింప సమాజవైరుల కైనన్
గలదె యదేయం బనునది, తిలకింపఁగ నెందు నేని ధీరాత్ములకున్. 50

గీ. అంధునకుఁ బద్మపత్త్రాయతాక్షిపగిది, మధురసంభాషణమువోలె బధిరునకును
శవమునకుఁ బుష్పమాలికచందమునను, వ్యర్థము కదర్యునకుఁ గలయర్థ మెల్ల. 51

గీ. నటుతు చున్నను గత్తి కంఠమునఁ బెట్టి, దుర్గ్రహాదులను ననుగ్రహింతురు మహాత్ము
[illegible] సపత్నులైనఁ గూడ, శైలతటినులు గఢ్గాఢ్య శైవలినులు. 52

క. పరహితరతిప్పురు లగునస, త్పురుషులు స్వవినాశకాలమునను వికృతి నొం
దరు నిష్ఠుర మగు మన్నుగ్, బరశువునకు నీడ నిచ్చు దనద్రుమవు తావిన్. 53

గీ. అనుపకారుల కుపకార మాచరింతు, రట్టివారలె సాధువు లాత్మకార్య
వశమునను జేయుదురు దుష్టవర్తనులును, బరుల కుపకారముల నది పాటి యగునె.

సీ. అంతట వజ్రిచే హతుఁ డయ్యె బలుఁడన, వాగ్రణి యనుపల్కు లాలకించి
విలపించుచును వానివెలఁది ప్రభావతి, శీఘ్రంబుగను రణక్షితికి వచ్చి
యటఁ బడియున్న బలాసురకాయంబు, వీక్షించి యేడ్చుచు వెక్కివెక్కి
నాథ నీనోటను నా కొకమాట చె, ప్పక యున్న విడుతు నాప్రాణములను

గీ. నని కృతాత్మతనూపరిత్యాగబుద్ధి, యగుచు నుండంగ నీక్షించి యబ్ధిసుతుఁడు
దానవాచార్యుని మహాత్మ వీని నెట్లు, లేని బ్రతికింపు మన శుక్రుఁ డిట్లు లనియె. 55

క. కోరి మరణంబు నొందిన, వారిని బ్రతికింప నాకు వలనుపడదు నీ
కోరికనిజేసి యబ్ధిజ, మారక యొకసారి వీని మాటాడింతున్. 56

క. అనవుడు జాలంధరుఁ డి, ట్లనియెను గురువర్య చేయు మట్టులె నాఁగన్
దనుజాచార్యుండు విలో, చనములు మూసికొని ధ్యానసంస్థితుఁ డయ్యెన్. 57

గీ. అట్లు ధ్యానించు చుండ నిశాటగురుఁడు, బలముఖోద్గత మై యొక్కపలుకు సాధ్వి
లీన మొనరింపు మింక నీమేను మాను, కావయవములలోపల నని శమించె. 58

వ. అంతట నామాట యాదేశంబుగం గైకొని ప్రభావతి తత్క్షణంబ నదీరూపముం బడసి బలాంగవిలీన యగుచు సుమేరువునకుఁ బూర్వవాహిని యై ప్రవహింపందొడంగె. దానంజేసి తత్తోయంబున రత్నంబుల కెల్ల నుత్తమకాంతి యేర్పడియె. 59

క. అంతట జాలంధరుఁ డ, త్యంతక్రోధమున రేఁగి యనిమిషులను వి
క్రాంతిమెయిం గూల్చి శచీ, కాంతునిపై నిశితసాయకంబుల నించెన్. 60

క. అపు డాశరముల నెల్లను, నిపుణంబుగఁ ద్రుంచి యమరనేత స్వనారా
చపరంపర నంబుధిసుతు, నిపయిన్ గురియించె భూరినిశితాశుగముల్. 61

సీ. ఆబాణముల నెల్ల నబ్ధిసూనుఁడు హస్త, ములఁ బట్టి ముక్కముక్కలుగఁ జేసి
యింద్రునిపైఁ గురియించె నత్యద్భుత, శక్తియుక్తము లైనసాయకముల
నవి తాఁకి వాసవుం డట్టిట్టు లయి చేష్ట, లుడిగి రథంబుపై నొఱగి వ్రాలె
నది చూచి యాకసం బంట నార్చెఁ బయోధి, నందనుం డాసింహనాదమునకు

గీ. వాసవుఁడు లేచి దిగ్గన వాని నపుడె, యంతమొందింపఁ దలఁచి వజ్రాయుధమును
వైచుటయుఁ బట్టుకొని దాని వార్ధిసుతుఁడు, వజ్రిని వధింప బిరబిర వచ్చుచుండ.

గీ. అపుడు గడగడలాడుచు నమరనేత, స్యందనమునుండి దిగ్గనఁ గ్రిందికుఱికి
యొక్కపరువున దైత్యారియొద్ద కరిగి, పట్టుకొనియెను దత్పాదపద్మములను. 63

వ. అంతట జాలంధరుండు పురందరునిరథంబు [illegible] [illegible] సారథిం గాఁ జేసికొని నిరంకుశంబుగాఁ జెరుగుచు నసురసైన్యంబు నెల్లఁ [illegible]. 64

సీ. అప్పుడు జనార్దను [illegible] గ్రహంబును [illegible], గరుడ [illegible] సురలు [illegible]
[illegible] యసురవాహిని నెల్లఁ, బరిమార్పఁ [illegible] [illegible] గాఁగ
నచ్యుతహత [illegible] సురసైన్యంబు నె, ల్లను [illegible] జాలంధరుండు
[illegible] మండిపడి [illegible] [illegible], [illegible] నాజ్ఞ [illegible]

గీ. నంతటను [illegible] [illegible] గ్రగణ్య, [illegible] [illegible] శుగములఁ
గ్రుమ్మరించిరి హరిపై [illegible] [illegible], [illegible] [illegible]. 65

గీ. ఆశరంబులు [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible], [illegible] [illegible]. 66

గీ. [illegible] [illegible] ముండపై [illegible], [illegible] [illegible] దద్భాణతతిని
[illegible] [illegible] [illegible] శుష్క, పర్ణముల [illegible] [illegible] బాఱఁగొట్టె.

ఉ. అప్పుడు శైలరోముఁ డనునాశరవీరుఁడు పైకి దూఁకి తా
నిప్పులు [illegible] నీరజనాభుఁడు [illegible] [illegible]
[illegible] గాని తద్విశిఖకోటులు తాఁకి తదీయదేహముల్
గుప్పునఁ గూలె ముక్కలయి [illegible] దనుజుల్ హసింపఁగన్. 68

చ. అది గని మాధవుండు హృదయంబున నాగ్రహ మగ్గలింపఁగాఁ
గదసధరాతలంబునను గ్రక్కున దూఁకి నిశాటసైన్యమున్
జిదురుపలై పడంగ గదచేతను మోఁదుచు శైలరోమునిన్
గదిసి తదీయశీర్షమును ఖడ్గమునన్ నఱకెన్ గఱుక్కునన్. 69

క. ఖండితశిరుఁ డయ్యును నా, తం డవుభుజాదండములను దార్క్ష్యునిఁ బట్టన్
ఖండించెఁ జక్రి తద్భుజ, దండంబుల నంత వాఁడు ధరణిం గూలెన్. 70

వ. అప్పుడు జాలంధరుండు ఖడ్గరోమానీతం బగురథంబు నెక్కి నిర్జరసైన్యంబు భిన్న భిన్నంబుగాఁ గొట్టుచు వాసుదేవునిసమీపంబునకుం జేరి. 71

క. గోవింద నిన్నుఁ గూల్చెడి, భావంబున వచ్చినాఁడఁ బ్రథమమున ననున్
నీవు ప్రహరింపు మావలఁ, గావించెద నేను జేయఁగలకార్యంబున్. 72

చ. అనవుడు వాసుదేవుఁడు క్రుధారుణలోచనుఁడై శరాసనం
బున విశిఖంబులం దొడిగి ముందుగ నేసె బయోధిసూతిమే
నను దరువాత నంబునిధినందనుఁ డయ్యవి యొక్కకోలచేఁ
[illegible] తొక్కబాణమునఁ దుప్పలుదూలఁగ నేసె దార్క్ష్యునిన్. 73

క. [illegible] మాత్రంబున నా, గాశనుఁడు విచేష్టుఁ డగుచు నవనిం గూలన్
[illegible] [illegible], క్లేశునిఁ గావించి [illegible] కేలను లేపెన్. 74

వ. అంతట గరుడుండు ప్రబుద్ధుం డై లేవ నాతని నధిష్ఠించి వాసుదేవుండు తనపయిం బడుదానవసైన్యంబుతోడ యుద్ధంబు గావింపం దొడంగె. 75

ఆ. అపుడు వీతిహోత్రుఁ డనిలసహాయుఁ డై, తగులఁబెట్టు చుండ దానవులను బ్రతుకఁజేయు చుండె భార్గవుఁ డాత్మవి, ద్యాప్రభావమున గతాసువులను. 76

సీ. అంత జాలంధరుం డపగతమరణ మై, చెలరేఁగుదానవసేనఁ గూడి భిన్నభిన్నంబుగాఁ జేయ నిర్జరులను, క్షతగాత్రమై దేవసైన్య మెల్ల నమరత్వమునఁజేసి ప్రాణావశేష మై, తద్రణస్థలిఁ బతితంబు గాఁగ గురుఁడు ద్రోణాద్రికి నరిగి శీఘ్రముగ నా, శైలంబునుండి యోషధులఁ దెచ్చి

గీ. తన్మహత్త్వంబుచే దేవతలను స్వస్థ, దేహులను జేయ వారలు తేజరిలుచు లేచి రణభూమినుండి నిశాచరులను, జక్కుగావింపఁ దొడఁగిరి మిక్కుటముగ.

ఆ. అపుడు దైత్యసైన్య మంత కంతకుఁ దగ్గి, పోవు చుండ నబ్ధిపుత్రుఁ డడలి యసురగురుని నడిగె నాశరబల మెల్ల, బ్రతుక మొదటకును గారణంబు. 78

గీ. అంత భార్గవుఁ డతనికి నమరగురుని, చేష్టితం బెల్లఁ దెలుపంగ సింధుసుతుఁడు సరభసంబుగఁ జని క్షీరజలధికడకుఁ, దండ్రి ముంపుము ద్రోణభూధరము నిపుడె. 79

చ. అనవుడు క్షీరవార్ధి వినయంబున నిట్లనియెన్ గుమార నే నొనరుపఁజాల నట్టిపని యొక్కపుడున్ శరణార్థులన్ వధిం చిన నిహముం బరంబును నశింపవె నావుడు ద్రోణశైలమున్ వనధిసుతుండు క్రోధమున వామపదంబునఁ దన్ని నుగ్గు గాన్. 80

గీ. ఆపదాఘాతమునకు ద్రోణాచలంబు, మేను చూర్ణంబు గా నాఁగలేనికతన వేఁడికొని వార్ధితనయుని విడిచి క్షీర, జలధిని రసాతలమునకుఁ జనియె నంత. 81

సీ. జాలంధరుఁడు వాయుజవమున మరల నే, తెంచి యాయోధనదేశమునకు దైతేయయోధసమేతుఁ డై దేవసై, న్యము నెల్లఁ జీల్చిచెండాడఁ దొడఁగె నంతట నమరసైన్యం బంతయును బడి, పోవ నాయోధనభూమియందు ధిషణుండు మునుపటితీరున క్షీరాబ్ధి, కరిగి ద్రోణాచలం బందు లేమిఁ

గీ. జింత నొందుచుఁ దిరిగి విచ్చేసి యమరు, లార ద్రోణాద్రి క్షీణించె నాశ లుడిగి పాఱిపోండిక నన నపాంపతిసుతుండు, గురునిజందెంబు సిగయును గోసి విడిచె.

క. అంతట బ్రతికితి ననుకొని, సంతసమున నమరగురుఁడు చనియెను సురలున్ వింతగఁ దారిరి యపు డసు, రాంతకజాలంధరులకు నాహవ మయ్యెన్. 83

సీ. అపుడు జాలంధరుం డతితీవ్రసాయక, వ్యూహంబులోన నచ్యుతునిఁ ద్రోసె నాసాయకవ్యూహ మడఁగార్చి గోవిందుఁ, డాశుగాగ్నినిఁ గూల్చె నబ్ధిసుతుని నాయాశుగాగ్నిఁ జల్లార్చి వార్ధిసుతుండు, బంధించె హరి నిషుపంజరమున నాయిషుపంజరం బబ్జాక్షుఁ డగలించి, శరవర్షమున ముంచె జలధిసుతుని

గీ. నంతట రథంబు డిగి సాగరాత్మజుండు, వచ్చి [illegible] పదముల [illegible]
బక్షిరాజును నొకకేలఁ బట్టి [illegible], మనమునఁ [illegible] గ్ర [illegible] వ. 84

క. విరథుం డై మాధవుఁ డప్పు, [illegible]
ధరమీఁద నిలిచి జాలం, ధరుని [illegible]. 85

ఉ. అంతట వారి కర్వురసు [illegible]
గ్గంతులు బెగ్గడిల్ల వసుధా [illegible]
భ్యంతరసీమ [illegible] దేవ [illegible]
భ్రాంతిని జెంది [illegible] ట్టి [illegible]. 86

క. పురుషోత్తముఁ డప్పు [illegible], గిరమును [illegible]
భరమునఁ జేకొని [illegible], మరి [illegible] నై [illegible]. 87

క. ఆశక్తిఘాతమునఁ జే, [illegible]
నాశరథిజుఁ [illegible], [illegible]. 88

ఆ. అట్లు లేచి సాగరాత్మజుఁ డాగ్రహ, మగ్గలింప శౌరి [illegible]
నేయ శార్ఙ్గి లక్ష్మి [illegible] దీర్ఘ [illegible], నదరి సేయు మాని [illegible] బడిరి. 89

సీ. అప్పు డేడ్చుచు లక్ష్మి యచ్యుతుని [illegible], యనుజ బావను [illegible] సర్వ మగున
జితుఁ డయ్యె నీచేత శ్రీసతి మానుము, [illegible]
యని వేఁడ వార్థిసూనుని వాఁడు భక్తితో, భగినికి బావకుఁ [illegible] జేసి
నిలువంగఁబడుటయు నీరజాక్షుఁడు లేచి, [illegible] తనిశౌర్యంబు సభినుతించి

గీ. వత్స నీవాంఛ దీరంగ వరము నిత్తుఁ, గోరుకొను మన దేవ [illegible] తీర్ప
నిచ్చు గలదేని లక్ష్మితో నీవు క్షీర, వార్ధిని వసింపు మని వేఁడ వార్ధిసుతుఁడు. 90

గీ. అప్పు డాతనికోర్కెకి నచ్యుతుండు, సంతసము నొంది గరుడుని సంస్మరించి
యాతఁ డరుదేర వానిపై నధివసించి, కమలతో నేఁగి పాలసంద్రమున నుండె. 91

క. అది మొదలుగ నేర్పడియెం, బదముగ వసియింప శ్వశురమందిరము రమా
సుదతీమనోహరునకున్, గదనంబు సమాప్త మయ్యె నాయకుఁ డేఁగన్. 92

సీ. జాలంధరుం డంత శాత్రవశూన్యుఁ డై, స్వర్గంబునకు నేఁగి స్వైరముగను
స్థాపించి స్వర్గరాజ్యమున శుంభుని నిశుం, భుని యువరాట్పదంబునను నిల్పి
ధరణికి వచ్చి తామరల వసించి జా, లంధరపీఠస్థలంబునందు
యబ్దార్బుదద్వయం బఖిలరాజ్యము నేలె, నప్రతిభటముగా నమితశక్తి

గీ. వనధిసంభవురాజ్యపాలనము నందు, వంధ్యలు దరిద్రులును విధవలును నరక
గాములు కురూపులును బ్రహ్మగహాణపరులు, రోగులును దస్కరులును జారులును లేరు.

గీ. సస్యసంపూర్ణ మై ధాత్రి [illegible]మును, గనులపండువు గావించుఁ గలను గూడ
[illegible] లు వినఁబడ వర్థు లైన, ప్రజలె కనరారు వార్ధిజురాజ్యమందు. 94

వ. అంతట నింద్రాదిదేవతలెల్లరును స్వర్గభ్రష్టులై యమృతప్రాప్తియును యజ్ఞహవిః
ప్రాప్తియును లేక కొంతకాలం దిరుగుచు నెంతకాలంబునకును దమదురవస్థలు దీఱమికి
వగచుచు నొక్కనాఁడు బ్రహ్మలోకంబున కరిగి ప్రాణాయామంబుచేఁ బరమాత్మ
యందు మనోలయంబు గావించి సమాధినిష్ఠాగరిష్ఠుం డై యుండుచతుర్ముఖుని దర్శించి
మొఱవెట్టుటయుఁ బితామహుండు సమాధివిరతుం డై వారల నవలోకించి తదీన
దశకు దురపిల్లుచు వారలతోడం గూడి కైలాసంబున కేఁగి పార్వతీపతిని స్తుతింప
నీశ్వరుండు ప్రసన్నుం డై మహేంద్రునిం దిలకించి నవ్వుటయు నింద్రుండు లజ్జావనత
వదనుం డై యూరకుండె. 95

సీ. అంతట నీశ్వరుం డబ్జోద్భవునిఁ జూచి, జాలంధరుఁడు మహాశక్తియుతుఁడు
విష్ణుశస్త్రము గాని జిష్ణుశస్త్రము గాని, వధియింపఁజాలవు వార్ధిసుతుని
నింత యేటికిఁ బూర్వసృష్టాయుధంబు లే, వైనను వ్యర్థముల్ వానియెడల
నాసత్త్వమున గాఁగనవ్వాయుధమును మీ, రెవ రైన సృష్టించి యిచ్చునెడల
గీ. వాని నిప్పుడె వధియించువాఁడ నేను, నావుడుఁ బితామహుండు పినాకపాణి
యెఱుఁగఁజాలము నీశక్తి నెవ్వరమును, నీవె దక్షుఁడ వాపని నిర్వహింప. 96

వ. అని ప్రార్థించుటయు శంకరుండు ధ్యానశక్తిచే నచ్యుతుని నాహ్వానింపఁ దత్క్షణంబ
వాసుదేవుం డరుదెంచి యెదుట నిలిచె. 97

సీ. అంతట శంభుఁ డిట్లనియె గోవింద జా, లంధరనాశకాలంబు వచ్చె
వదలు మిఁచ్చోట భవత్క్రోధతేజంబు, ననవుడు మాధవుం డట్లె విడిచె
నవల ధాతకు శంభుఁ డట్లె చెప్పఁగ ధాత, యగిజాధవుఁడు కోరినట్ల చేసె
నటుమీఁదఁ ద్ర్యంబకుం డనిమిషులకు నట్లె, చెప్పంగ సురలును జేసి రట్లె
గీ. యంతటను దన్మహాతేజ మఖిలలోక, ములను గ్రసియించుశక్తితో వెలుఁగుచుండఁ
దాండవం బాడె వామపాదంబుతోడ, దానిమీఁద మహేశుఁ డందఱును బొగడ. 98

వ. అంత నమ్మహాతేజఃకూటంబు మహేశ్వరతాండవమర్దనంబున నరలక్షత్రయోపేతం
బును నస్థికోటివ్యాకీర్ణంబును నగుచక్రంబుగా నేర్పడియె. దాని నుంచుటకు లోహ
తేజఃపృథ్వీకాఠిన్యంబుం గైకొని విశ్వకర్మ నిర్మించిన కోశంబు తత్స్పర్శమాత్రంబున
నిర్దగ్ధం బయ్యె. 99

సీ. తద్దర్శనమున సంత్రస్తులై సుర లెల్లఁ, బరువు లెత్తుచు నుండ స్మరహరుండు
వలదు భయం బని వారిని రావించి, తచ్చక్రమును గొని తాను గేల
దానికిఁ బెట్టి సుదర్శనం బనుపేరు, ధాతచేతికి నిచ్చెఁ బ్రీతితోడ
బ్రహ్మ చేకొని దానిఁ బరికించుచుండఁ ద, జ్జ్వాలల నజునికూర్చంబు గాలె
గీ. నంతటను సత్వరంబుగ హరుఁడు దానిఁ, గైకొని విధాతృహస్తపంకజమునుండి
కానఁబడకుండ నొరులకు గర్భమందు, దాఁచికొనియెఁ గదర్యుఁడు ధనమువోలె. 100

గీ. [illegible] గొల్లఁ [illegible] నీ [illegible], [illegible] నెంచి
యత్న మొనరించు చున్నవాఁ [illegible], [illegible] నాఁ డాలకించి.

క. మునివర నిరామిషం బగు, నని [illegible] నుం
డిన శ్రేష్ఠవస్తు వే దై, నను [illegible]. 102

వ. అని యడుగుటయు నే నాలోచించి [illegible].

క. కరమున భిక్షాపాత్రము, గిరి[illegible] మొలనా [illegible]
గరళము గళమునఁ [illegible]లిచి, హరుఁ [illegible]ై.

గీ. వాహనము [illegible] వృషభ[illegible], [illegible] ధనము
తెలిసికొని [illegible] నేల, [illegible] వినుము.

క. కామహరుఁ డగువానికి, [illegible]
సోమాసన సౌందర్యము, నేమానినియు [illegible]. 106

క. కాంచితి రంభను దారను, గాంచితిఁ [illegible]
గాంచితి నింకను జెలువలఁ, గాంచితి నందఱనొ [illegible]. 107

క. ఆరామామణు లందఱు, గౌరీపదనఖమునకును గారు సమానల్
కోరితివి గాన [illegible], వా[illegible] పోయిన వ్వద నింక౯. 108

క. అని [illegible]నియనుమతిఁ గొని, చనుదెంచితి నేను సింధుజన్ముల [illegible]
ఖనిచెను దౌత్యము నడుపఁ, గను స్వార్థానువును నీలకంఠునికడకు౯. 109

సీ. సైంహికేయుం డంత శంభుసన్నిధి కేఁగి, హరునకు వందనం బాచరించి
రుద్ర నే జాలంధరునిపంత సతఁడు పం, పఁగ వచ్చితిని నిచెంగటికిని
నీవు విరాగివి నిర్గుణుండవు పిత్రు, వనవివాసివి శౌర్యవర్జితుఁడవు
జాలంధరుఁడు మహాశౌర్యగాఢి త్రిలోక, సామ్రాజ్యభోక్త ప్రశస్తిశాలి

గీ. భువనమోహిని యైనసీపూవుఁబోఁడి, సతిఁ డుపేక్షించు చున్నవాఁ డతని కిచ్చి
బ్రతుకుము సుఖంబుగను భైక్ష్యపరుఁడ వగుచు, నట్లు గాకున్నఁ దప్పదు హాని నీకు.

సీ. అని పల్కుటయు వినాయకబాహులేయులు, తలలు వంచిరి భూతతతి వడంకెఁ
వాసుకి నేలపైఁ ద్రాలి హేరంబవా, హనపుచ్ఛమును బట్టుకొనియె నంతఁ
గేక వైచెను గేకి కేకికేకారవం, బున వాసుకి త్యజించి మూషికమును
గట్టిగా ధూర్జటికంధరంబును బట్టి, విడువక యూర్పులు విడువఁ దొడఁగ

గీ. హారలలాటాగ్ని తత్పవనారభటిని, బ్రజ్వలింపంగఁ దచ్ఛిఖాస్పర్శమునను
గరఁగి మృడశీర్ష శశికళ కాఱె యమృత, మీశగళకకపాలము లెల్లఁ దడిసె.

క. అమృతాప్లావిత మగుటను, గమలజరుండములు జీవకళ గల వై వే
[illegible] దొడఁగెను, భ్రమ మొదవఁగ నెల్లరకును బహుచిత్రముగ౯. 112

వ. అంత భూతనాథునిజటాజూటంబునుండి త్రిపదనుండును త్రిచరణుండును త్రిపుచ్ఛుం
డును సప్తహస్తుండును బింగళాకారుండును జటిలుండును నగుకీర్తిముఖుం డనురుద్ర
గణాధీశ్వరుం డుదయించి మహేశ్వరునకు సాష్టాంగప్రణామంబు గావించి. 113

సీ. తండ్రి యాఁకలికి నేఁ దాళఁజాలక యుంటి, నాజ్ఞ యిచ్చితి వేని యారగింతు
నొక్కగ్రాసముగ జేసికొని లోకమ్ముల, నెల్ల నిప్పుడె నాఁగ నీశ్వరుండు
గణనాథ సంగరాంగణహతు లగువారి, భక్షించి క్షుద్బాధఁ బాపికొనుము
నావుడు నపుడు రణం బేదియును లేమి, నారగించెను స్వదేహము నె యతఁడు

గీ. వానిభక్తికి మెచ్చి యీశ్వరుఁడు వీర, నీవు నాయాలయమునను నిలువు మెవరు
నన్నుఁ గనవచ్చి తలఁపరొ నిన్ను వారు, చెడుదు రనఁ గీర్తిముఖుఁ డుండె శివునికడనె.

గీ. అప్పు డేమియు ననకుండ నష్టమూర్తి, సలుప భ్రూసంజ్ఞ నంది తత్సంజ్ఞ నెఱిఁగి
రాహువును గౌరవించి శీఘ్రముగఁ బనిచె, నతరాహువు విస్మితుఁ డగుచు నేఁగి.

క. హరునిసమక్షమునందున్, జరిగినవిషయమును దెలుప సర్వము జాలం
ధరుఁడు విని శివుఁడు తనకున్, బరిభవ మొనరించె ననుచు భావించి మదిన్. 116

వ. సముచితోక్తులచే జాలంధరపీఠంబునందుఁ దనసతీమణి యగుబృందను నెలకొల్పి
స్వర్గమర్త్యపాతాళరసాతలసప్తసాగరగర్భసమాయాతదైత్య దానవకోటిచతురంగ బల
సమేతుం డై ఖడ్గరోమానీతం బగుమహారథంబు నధిష్ఠించి యుద్ధయాత్రాదుందుభి
ధ్వానంబు గావించె. 117

ఆ. ఆనినాదమునకు నవనిచక్రం బెల్లఁ, గంప మొందెఁ బడియె క్ష్మాధరములు
గతులు దప్పిపోయె గ్రహముల కష్టది, క్మండలములు బెరసి మాఱుమ్రోఁగె. 118

వ. అట్లు యుద్ధయాత్రాభేరీనాదంబు గావించి జాలంధరుండు కైలాసంబునకుం బ్రస్థితుం
డయ్యె. 119

గీ. అపుడు దానవసైన్యంబు లరుగు చుండ, నయ్యె గజహయరథమయ మవని యెల్లఁ
జామరాత్మక మయ్యె దిక్చక్ర మెల్ల, గగన మెల్ల ఛత్త్రిధ్వజాకార మయ్యె. 120

వ. అట్లు చనిచని జాలంధరుం డొక్కదినంబులోఁ గైలాసంబునకుం జేరి యచ్చటఁ గృత్తి
వాసుండు లేమింజేసి తనభయంబున నాతండు పాఱిపోయె నని తలంచి యోగదృష్టిచే
భార్గవుండు చెప్పినమార్గముంబట్టి షష్టిసహస్రయోజనసముచ్ఛ్రితం బగుమానసోత్తర
మహాశైలంబున కరిగి తదారోహణంబు గావించి ధూర్జటిమందిరంబు ముట్టడించె.

గీ. అపుడు మృత్యుంజయుండు తదద్రిశృంగ, మందు నునిచి సఖీయుత యైనయుమను
ప్రమథపతి యైననందినిఁ బ్రథనమునకుఁ, బనుప నంది హరాజ్ఞానిబద్ధుఁ డగుచు. 122

వ. ద్వాత్రింశదశ్వయుక్తంబును షోడశచక్రమండితంబును షష్టిధ్వజసంయుతంబును ద్వాత్రిం
శద్యోజనాయతంబును సర్వశస్త్రసమేతంబును గాకతుండసారథిసమానీతంబును నగు
సాంగ్రామికరథంబు నధిష్ఠించి వినాయకస్కందులు చక్రరక్షకులుగా నుండ గణాగ్రే
సరులతోడం బ్రస్థితుం డై దైత్యవీరులతో ఘోరయుద్ధంబు గావింప దైత్యసైన్యం

బంతియు ఛిన్నభిన్నం బై రుద్రగణశరప్రహారంబుల [illegible] నిడిచి
భూతలంబునం బడి పలాయనం బొందంగుటయు రుద్రగణంబు దాని [illegible] జయము
జొచ్చె. 123

గీ. శంభుగణపాతితనిశాటసైన్యరవము, ప్రళయకాలంబునందు సర్గ్వవను [illegible]
జలధిఘోషంబు కై వడి సకలలోక, భీకరం బయి ప్రజల [illegible]. 124

వ. అట్టిసమయంబున వీరున్నతై పాతాళ[illegible] నిలువబడి [illegible] [illegible]
భుండను మహాకాళునితోడను [illegible] లోకేశ్వరునితోడను [illegible] పుష్ప
దంతునితోడను మహాబలుండను మాల్యవంతునితోడను [illegible]
బలునితోడను [illegible] [illegible] [illegible] సప్త
రోముండను కూష్మాండునితోడను ఘంటాకర్ణుండను [illegible] [illegible]
శుభ్రునితోడను జంభుండను వినాయకునితోడను [illegible] [illegible]
రోమకంటకుండను భృంగీశునితోడను మఱియును [illegible] ప్రత్యస్త్రమహావీరులు మిగి
లినరుద్రగణంబులతోడను ఘోరంబుగాఁ బోరాడి రుద్రగణంబుల దేహంబులు [illegible]
యలుగాఁ గొట్టి రుద్రగణంబులు ప్రత్యస్త్రప్రహారంబులను గాత్రంబులనుండి రుధిర
ప్రవాహంబులు ప్రవహింప నిలువలేక కైలాసంబుమీఁదికిఁ బాఱి మహేశ్వరుని
పాదంబులపయిం బడిరి. 125

సీ. అంతట ధూర్జటి [illegible] వీర, భద్రుండు సంసిద్ధుఁ డై చూచి వృషము
నగజకుఁ జెప్ప నాయమ శీఘ్రముగ వచ్చి, తిలకించుఁ బట్టె తద్వృషభము [illegible]
వృషభేంద్ర యోగ్యసులం బేనియు విడువక, స్వామిని రణమందు జయము వలసి
సత్వరంబుగ రమ్ము స్వామితో నని పల్కఁ, దలయూఁచె వృషభంబు త్రొక్కనంబ

గీ. యప్పుడు గౌరిని దిలకించి యష్టమూర్తి, దేవి మాయవు లసురులు సీవె నిన్ను
రక్షణము చేసికొనుము జాగ్రత్తతోడ, నేను గణసావృతుండ నై యేగుచుంటి.

వ. అని చెప్పి వృషభంబు నారోహించి త్రింశన్మహాపద్మసహస్రప్రమథగణపరివేష్టితుం డై
వీరభద్రుండు పార్శ్వయుక్తస్యందనంబు నధిష్ఠించి వామపార్శ్వంబునను మణి
భద్రుండు తురంగసమేతరథంబు నారోహించి దక్షిణపార్శ్వంబునను నంగరక్షకులుగా
నుండ శైలంబునుండి క్రిందికిం దిగియె. 127

గీ. అంత దానవబలము దిగ్దంతు లడల, సింహగర్జనములు చేసి శివగణంబు
పైనిఁ బడుటయు దానవబలమునకును, బ్రమథగణములకును మహాప్రధన మయ్యె.

క. అరణమున రాత్రించర, వీరులు చాల రేఁగి ప్రమథవీరుల నెల్లన్
ఘోరాస్త్రశస్త్రదళితశ, రీరుల నొనరించి యావరించిరి శూలిన్. 129

[illegible] [illegible] శూలి రేఁగి ప్రళయాగ్ని తెఱంగునఁ బ్రజ్వరిల్లుచున్
[illegible] [illegible] రణధూర్వహు లై ననిశాటవీరులన్

చెప్పి యొనర్చెఁ గ్రవ్యభుగనీకము నెల్లను నంతఁ గన్నులన్
నిప్పులురాల మండుచును నీరధిసూనుఁడు శస్త్రపాణి యై. 130

వ. సదాశివునిపై కేతెంచుచుండ వీరభద్రమణిభద్రులు శరవర్షంబుచే వాని నిరోధించి బాధింప జాలంధరుండు వారితోడ దారుణప్రవిదారణంబు గావించి వారల జయించి శంకరునితోడ ఘోరయుద్ధంబు గావించి విజయంబు నొందం జాలక ఖిన్నుం డై పార్వతీపాతివ్రత్యభంగంబు గావించినం గాని హరుండు సమయఁ డని తెలిసికొని మాయావి యగుటంజేసి తనరూపంబు దాల్చి తానుబోలె రుద్రగణంబుతోడ సంగ్రామంబు గావింప శుంభుని నియోగించి దుర్వారణసహితుం డై సంగ్రామరంగంబు విడిచి యెవ్వరికినిం దెలియకుండ మానసోత్తరశైలంబు నారోహించి తాను హర రూపంబు ధరించి నందిరూపధరుం డగుదుర్వారణునిస్కంధమునుం బట్టికొని బడలు వడుచు రక్తసిక్తగాత్రాంబరంబులతోడఁ బార్వతీమందిరసామీప్యంబునకుం జనియె.

సీ. అపుడు ససంభ్రమ లై మృడానీసఖు, లరుదెంచి తమవెంట నగజ రాఁగ
స్వామి యే మయ్యెను సంగ్రామ మిట్లు నీ, వేతెంచుటకుఁ గలహేతు వేమి
సామాన్యసంసారిచందంబునను సదా, శివుఁడును దపియింపఁ జిత్ర మయ్యె
నని పల్కుటయు నంది యటఁ బడ్డ వై చెఁ దాఁ, గట్టినయంబరగ్రంధి విప్పి

గీ. మృతఫణిశరీరములను ఖండితగణేశ, శక్తిధరమస్తకముల నాశ్చర్యముగను
నవి గనుంగొని పార్వతి హాగణేశ, హాకుమార యటంచు బిట్టార్చి యేడ్చె. 132

గీ. అంతటను గొల్లు మని యేడ్చి రామెచెలులు, కాలువలుగను గన్నీరు జాలువాఱ
నపుడు మాయాశివుం డిట్టు లనియె దేవి, యేడ్వకుము నేను బ్రతికితి నింతె చాలు.

సీ. అనుటయు గౌరి యి ట్లనియెను దేవ యె, క్కడ కేఁగె వృషభంబు కాన నైతి
ననవుడు నాతఁ డి ట్లనియె జాలంధరుం, డొక్కదెబ్బనె దానిఁ జక్కడంచె
నావుడు స్వామి నానయనంబులకు నీవు, గోచరించితి విదె కోటి నాకు
శరజాలఘాతజర్జరవిగ్రహుండ వైన, నీకుఁ బ్రియం బేమి నే నొనర్తు

గీ. నని విషాదంబునను బల్క నతఁడు దేవి, యొక్కపరి కౌఁగిలించి న న్నూరడింపు
మదియె నీ విట్టిసమయమునందు నాకుఁ, జేయవలసినప్రియ మేల చెప్ప నీకు. 134

వ. అని పల్కుటయు నించుక సంశయంబు గలిగి యా తనికిఁ బార్వతి యి ట్లనియె.

సీ. దేవ సర్వంబును దెలిసిననీ విట్టి, యసమయంబున నిట్టు లాడఁ దగునె
పుత్రశోకంబునఁ బొగిలెడినే నెడ, లీలార్థ మైనయా శ్లేష మేడ
ననవుడు నాతఁ డి ట్లనియె భామిని యేల, ప్రతివచనంబును బలికె దీవు
పతివాంఛ దీర్పనిసతికి దుర్గతి గల్గు, నని పల్కుబుధులవాక్యంబు వినవె

గీ. లేరు ప్రమథులు పుత్రులు లేరు మఱియు, లేదు సతి యుండియును గూడ లేని దాయె
సర్వశూన్యుండ నైతి నేఁ జావకుండ, బ్రతుకుటయె తప్పు నేఁటి కీపాట్లు వచ్చె

క. పోవుదము సంప్రతి సమ్ముఖము, [illegible] ప్రాణసఖులను నే
గావించితి సంకల్పము, నావుడు సంక్షోభ మొదవ నంగన [illegible]. 137

క. ఏయమచే క్షోభింపఁ, జేయఁబడెనో జగము లెల్ల సంక్షోభముగా
నాయంబుజముఖి క్షోభిలఁ, జేయఁబడియె నేమి చెప్ప స్వప్నమహిమమున్. 138

సీ. ఆపార్వతీక్షోభ మానిర్వహింపంగఁ, జేయ సంక్షోభంబు శ్రీ[illegible]
వన[illegible] [illegible] లేచి, [illegible]
గమనించి సంక్షోభకారణంబును [illegible], [illegible]
దద్వినాశనము బృందావ్రతభంగము, [illegible]
గీ. తాపసాకృతి ధరియించి తాను దనకుఁ, జేసికొని [illegible] శిష్యులుగను
నరిగి యొక కాననంబున నిచట నుండి, [illegible] మరులుగొలిపె. 139

ఉ. ఇంతట బృంద భర్తృపరిహాసలతాస్త్రము సన్నగిల్ల నై
కాంతుని సుస్మరించుచును గానక నోరువలేక దేవతా
కాంతలు దైత్యభామలును గాంచి తదార్తిని జేయుసేవ లా
క్రాంతియుఁ దాప మార్పమిని నేటియుఁ దోఁపక నంత నొందుచున్

ఉ. కంటికి నిద్ర పట్టమిని గాములుగాఁ గనుపట్టుటన్ జనుల్
వంటక మింపు గామి నొకవత్సర మై యొకకాల మంటచే
నింట వసింపలేక వసియించుచు నెట్టులొ శయ్యపై నిఁ దా
నొంటిగఁ బండి మూయఁగను నొక్కచతుర్దశినాఁటివేకువన్. 141

సీ. భిన్నకర్ణంబును భిన్ననాసికమును, గూతుపాండురభస్మరూషితమును
రక్తసిక్తమును గృధ్రనికృష్టలోచనం, బును నైన జాలంధరుని శిరంబు
కృష్ణవర్ణయు ముక్తకేశియు నరుణావ, స్త్రయు నగు కాళి హస్తమునఁ బట్టి
మురియుచుఁ దద్రక్తమును ద్రావు చున్నట్లు, స్వప్నంబు రాఁ గుండె జల్లు మనఁగ
గీ. శయనమునినుండి లేచి దుస్స్వప్నఫలము, నడిగి బ్రాహ్మణులను వార లశుభ మనుచుఁ
జెప్పి తచ్ఛాంతిదానముల్ చేయు మనుడు, నట్లు కావించియును దుఃఖ మాఁగ కునికి.

గీ. ఇంత నుండంగఁ జాలక యెదకు శాంతి, యొదవు ననియెడిభ్రాంతిచే నొక్కనాఁడు
ప్రాణసఖి స్మరదూతితో రథము నెక్కి, యరిగి సౌభాగ్యవనమున కచటఁ దిరిగి. 143

క. అప్పటికిఁ గూడ దుఃఖం, బెప్పటివలె నుంట నేఁగె నిం కొకవనికిన్
దప్పించుకొనఁగ శక్యమె, యొప్పగిదిని విష్ణుమాయ యెవ్వరి కేనిన్. 144

సీ. అతిభీకరం బైన యాకాననంబును, బృంద విలోకించి భీత యగుచు
సఖి త్రిప్పుము రథంబు చయ్యన నింటికి, ననవుడు సఖి భ్రాంతి యావహిల్ల
[illegible] త్రోవ యేదియు నిందు, నెటు పోవవలయునో యెఱుఁగ నైతి
[illegible] విధి యెట్టు లుండెనో, యట్టులె యగుఁగాక యనుచు విడిచె

గీ. నంతటను నశ్వతరులు స్వేచ్ఛానుగతిని, నరుగుచు నొక్క కాననమందుఁ జొచ్చి
నిలిచెఁ గదలక యచట మేనులు వడంక, నది కనుఁగొని స్మరదూతి యడలి లోన.

గీ. ఏది యేనియు భయహేతు విచట నుండ, వచ్చు నని బృందతోడ వాక్రుచ్చు చుండఁ
బిడుగుపడినట్లు చెవులలోఁ బడియె నొక్క, దారుణధ్వని గుండెలు తల్లడిల్ల. 146

సీ. ఆధ్వనివెంటనె యతిభయంకరుఁడు త్రి, పాదసమేతుండు పంచకరుఁడు
సప్తనేత్రుఁడు హరిస్కంధానుఁడు వ్యాఘ్రము, కర్ణుఁడు పింగళకాంతియుతుఁడు
ప్రస్తదీర్ఘారుణజటిలకేశుండును, నైన రాక్షసుఁ డొక్కఁ డరుగుదెంచె
వాని నాలోకించి వా రిర్వురును రథ, మందు వ్రాలిరి వివశాంగు లగుచు

గీ. నంతటను వాఁడు రథ మెత్తి హస్తమునను, ద్రిప్పి గిఱ్ఱునఁ గొట్టి ధరిత్రిమీఁద
నశ్వతరులను రథమును నాహరించి, బృంద నొకకేలఁ గొని యెత్తి మ్రింగ నుండ.

సీ. ఆసమయంబున నరుదెంచి మునివేష, ధరుఁ డైన దైత్యారి త్వరితముగను
గనియె నారాత్రించరునిఁ దీక్ష్ణదృష్టిచే, భస్మమై కూలె నాపాపి దాన
నప్పుడు బృంద వ్యాఘ్రాస్యమధ్యచ్యుతి, నొందినమృగివోలె నూర్పు విడిచి
యత్తపోధనునిపాదాంబుజంబులమీఁద, వ్రాలి యి ట్లనియెను బ్రాణదాత

గీ. కాచితివి నన్ను రక్షోర్వా కాలమందు, నార్తరక్షకుఁ డైన నారాయణుఁడవు
కాని కేవలమానివి గావు నీవు, నావుడుఁ దపస్వి సంత్రస్తభావుఁ డగుచు. 148

క. సతి నేను దేవశర్మను, సుతుఁడ భరద్వాజమునికి సుఖముల నెల్లన్
వితయని రోసి యరణ్య స్థితి నొంది తపించు చుంటి శిష్యునితోడన్. 149

గీ. తెలిసికొందుఁ ద్రికాలవార్తలను నేను, సిద్ధు లన్నియు నుండు నాచేతిలోన
నిట్టిదురవస్థలో నీకు నేమి చెప్పు, వే శోకవిషాదవార్త సాధ్వీలలామ. 150

క. అని యూరకుండుటయు న, వ్వనధితనూభవునిరాణి వగచుచుఁ జిత్తం
బున దుస్స్వప్నఫలంబును, వినఁగల్గునొ యేమొ యనెడివెఱ బాధింపన్. 151

గీ. తాపసోత్తమ చెప్పుము దాఁపకుండ, విధివిధానంబు తప్పునె వెఱచి పలవ
ననుచు వేఁడికొనంగ ని ట్లనియె మౌని, యుస్సు రని నోట వెడినిట్టూర్పు విడిచి.

సీ. అమలాంగి నీనాథుఁ డైన జాలంధరుం, డాజి గావించుచు హరునితోడ
హరచక్రవిచ్ఛిన్నశిరుఁ డయి పడిపోయె, ననుడు బృంద విచేష్ట యగుచుఁ బడియె
నంతట నూరార్చి యమి యాయమను దేర్చి, వెలఁది పై జరిగినవిధము వినుము
త్వత్సతీత్వప్రభావమున నత్తల వచ్చి, పడియె మాయాశ్రమభవనమందు

గీ. దాని నే దాఁచి యుంచితిఁ దద్విశేష, మంతయును యోగదృష్టిచే నరసికొనుట
నింతలో నీవె వచ్చితి విటకు శుభము, గలుగవలసినవిధి యున్న కారణమున. 153

గీ. అని వచింపంగ బృంద యి ట్లనియె స్వామి, తాపసులనోటిమాటలు తప్ప వనెడి
ధైర్యమునఁ గోరు చుంటిని దానివలనఁ, గలుగుశుభ మేదొ తెలుపుము కరుణతోడ.

క. అని ప్రార్థింపఁగ ముని యి, ట్లనియెను [illegible] గీర్వాణ
వినఁ గూడ దొరలు చెప్పఁగ, జన చేసును [illegible] సుముఖా. 155

క. విను మామ స్తకము భవ, త్తను [illegible]
తన మగు సద్ధాసను నీ, మనమునఁ [illegible] 156

వ. అని సుడువుటయు బృంద సాభిలాషముగా ని ట్లనియెను. 157

ఆ. అనఘ ప్రాణదానము [illegible] భర్తృ [illegible] నిన్ను
నీఋణంబుఁ దీర్ప నేర్చిన [illegible] సు స్వస్తి. 158

ఆ. చాన యిట్లు మమ్ము శ్లాఘింపవల దేను, [illegible]
సతతమును బరోపకృతిని గావించుట, [illegible] 159

గీ. అనుటయును బృంద సఖితోడ సతిని [illegible] స్వామి మచట
నుండె నావల్లభుని శిరం బొక్క-సారి, చూచి కనులార [illegible] జలము. 160

చ. అనవుడు న త్తపస్వి విమలాంగి తపస్సమయుం బతి [illegible]
చనియెడు మాకు నీవు చని [illegible] లోపలన్
గనుఁగొను మొక్క-శయ్యపయిఁ గన్పడు నీ [illegible] నా
ననుచరితోడ బృంద చని యక్క-డనున్ గని శయ్య నచ్చటన్. 161

ఆ. దానిమీఁద నున్నతనపతిశీర్షంబు, గాంచి దేహ మెల్లఁ గంప మొంద
నెడఁదలోన మిగుల దడ పుట్ట నేడ్చుచుఁ, గన్నునీరు పాఱఁ గాల్వఁగాను. 162

సీ. హా స్తంబునను గొని [illegible] శిరంబును నాథ, కనుఁగొను మొకసారి కన్ను లెత్తి
నేను నీబృందను నీప్రాణకాంతను, దైవంబుగను నిన్ను దలఁచుదాన
ననుఁ బాసి యొక్క-క్షణంబును నెచటను, నిద్రింప వెం డెట్లు నిద్రపట్టె
నాకర్మ మి ట్లుండ నీ కెట్లు హరునితో, యుద్ధంబు తగ దనుబుద్ధి పుట్టె

గీ. నని పలికి కన్నులకు నద్దుకొని యురంబు, నందుఁ జేరిచికొని [illegible] మందుఁ బెట్టి
కొని యిముడ కుక్కి దుఃఖంబు కొట్టకొనకు, గట్టిగను గాఁగిలించి బిగ్గఱగ నేడ్చె.

గీ. అప్పు డామ స్తకం బఖిలాంగపూర్ణ, మగుచు జాలంధరాకృతి నంది నిలిచె
నది కనుంగొని మునివాక్యము యథార్థ, మని తలఁచి బృంద యాహ్లాద మంకురింప.

క. పరవశ యగుచును నాతని, చరణంబులపైని వ్రాలె సఖియుఁ బ్రమోద
స్ఫురితాంతరంగ యగుచున్, గరములు జోడించి మ్రొక్కి- కడగా నిలిచెన్. 165

సీ. అపుడు జాలంధరుం డవలి కేఁగఁగఁ గంట, పైఁగ గావింపంగ సఖి గ్రహించి
చనియె నవ్వలకుఁ దత్క్షణమంద యతఁ డంత, బృందాంగనను లేవన త్తి కేల
ననునయించుచును బర్యంకంబునందుఁ గూ, ర్చుండఁగఁ బెట్టి కూర్చుండి తాను
[illegible] ధమున వ్రాల్చి స్వహాస్త, కరమున నామెను గాఁగిలించి

గీ. యింతి నీమాట వినకుండ నేను నాఁడు, సాహసంబున నేఁగి యీశ్వరునితోడ
దురము ఘోరంబుగ నొనర్చి తుదిఁ దదీయ, చక్రధారానికృత్తమస్తకుఁడ నైతి.

వ. అంతట నామస్తకంబు త్వదీయపాతివ్రత్యప్రభావంబునంజేసి యిచ్చోటం బడి భవత్తనుసంసర్గంబువలన నేఁటికి సాంగత్వంబు నొందె. 167

గీ. చచ్చి బ్రతికితి మరల నీసరణి నింకఁ, బ్రాప్తనవిషాద మంతయుఁ బాసి నన్ను
హర్షవారిధిలో నోలలార్పు మీవు, గననిధర్మంబు లెం దేని కలవె సాధ్వి. 168

క. అని పలుకుటయును నాయమ, తనభర్తయె యతఁ డటంచుఁ దాపసవచనం
బునను దదీయోక్తులవల, నను నాకృతిసామ్యమునను నమ్మి యెడందన్. 169

క. ఆతనిపాదము లొత్తుచుఁ, బ్రీతిన్ గనఁబఱుప నతఁడు ప్రియ మెసలారన్
జేతోజాతశిలీముఖ, ఘాతవివశుఁ డగుచుఁ జేర్చి కౌఁగిట నామెన్.

ఆ. చిబుక మెత్తి కేలఁ జిఱునవ్వు నవ్వుచుఁ, జలిపె నధరపాన మలవు మెఱయ
నంత బృంద పులకితాంగి యై యెదురొత్తు, లీయఁదొడఁగె నతఁడు హాయి నొంద.

ఉ. అంతట వార లిద్దరును నంగజసంగరముం బొనర్చి రే
కాంతమనస్కులై చిలువ లట్టు లనంగి పెనంగుచున్ గడున్
సంతస మొప్పఁ గొన్నిదివసంబు లటుల్ సన నొక్కనాఁడు ర
త్యంతమునన్ గనంబడియె నంసగతుం డయి మాని బృందకున్.

సీ. అప్పుడు బృంద క్రోధారుణనేత్ర యై, స్వభుజబంధమునుండి వాని విడిచి
యుత్థిత యై శయ్యనుండి చివుక్కునఁ, దాపస నీ విట్లు తగునె చేయ
నెవఁడవో నీవు నా కెఱిఁగింపుము నిజంబు, ననుడు మురారి యై యతఁడు నిల్చి
తన్వంగి నేను మాధవుఁడను నీమీఁదఁ, గలరక్తిచే నిన్నుఁ గలిసినాఁడ

గీ. నీమనోనాథుఁ డగుజలనిధిసుతుండు, హరునితో యుద్ధ మొనరించి యతనిచేత
నిహతుఁ డయ్యెను దాన నిందీవరాక్షి, నన్నుఁ జేపట్టి లోకమాన్యతను గొనుము.

క. నినుఁ గనుఁగొనినది మొదలుగ, వనజేక్షణ నామనంబు వారిధితనయన్
గన నొల్లదు కల్గెను నీ, తనుసంసర్గమునఁజేసి ధన్యత నాకున్. 174

సీ. అనవుడు బృంద యిట్లనుఁ జక్రి నామనో, హరుఁడు నీ కొనరించినట్టిమేలు
భస్మంబులోఁ బోయఁబడినయాజ్యాహవిస్సు, చాయను నిష్ప్రయోజనత నొందెఁ
బరసతీదేహసంపర్కంబు నొనరింప, నగునె ధర్మత్రాత వై ననీకుఁ
గావించితివి మహాఘంబుఁ జేసినకర్మ, మనుభవింపక తీఱ దజున కైన

ఆ. మాయచేసి నన్ను మాయాతపస్వి వై, కొనినచందమునను కొని త్వదీయ
మహిళ నేఁగుఁగాక మాయాతపోధనుఁ, డొకఁ డటంచు శాప మొసఁగె నంత. 175

క. కమలానాథుఁ డదృశ్యత్వము నొందె నతండు చనినతత్క్షణమ కుటీ
రము శయనమ్మును దదుపకర, ణములును నాశ్చర్యముగఁ గనంబడ వాయెన్.

సీ. [illegible] సర్వతీర్థాస్నానం బై [illegible], దిలకించి [illegible] లో [illegible]
స్మరణమాత్రమున గని సఖి విలోకించి [illegible], [illegible] మల్ల
[illegible] బురకుము [illegible], [illegible] లోనఁ
గాంచుచున్న [illegible] స్తుతించుచుఁ [illegible], [illegible] వేసిన [illegible]
గీ. నిచ్చటనె మరణించెద నింకఁ గంటి, [illegible] లేని [illegible] మనిమ
నంత ని ట్లనియెను [illegible], [illegible] భాయఁజాల.
చ. అనవుడు బృంద [illegible] యు
చనుదను [illegible] నొసఁ [illegible] గ
న్గొని [illegible] కేలు [illegible] దిన
య్యన సటఁ గూరుచుండి [illegible] మురిపి బి త్తముకా.
గీ. అన్యసంపర్క-దూషితం బై [illegible], దగ్ధ మొనరింప నాచి చి త్తమున ఘోర
తపము గావింపఁ దొడఁగెఁ ద [illegible] మునను, [illegible] లోకములు తల్లడిల్ల. 179
సీ. అప్పు డచ్చర లెల్ల నరుదెంచి కళ్యాణి, యుగ్రఘోరతపము నీ కేల చేయ
స్వర్గంబునందు శాశ్వతముగా నుండెదు, గలిసి సనింపుము గాంక్షిదీర
ననవుడు బృంద యి ట్లనియె నచ్చరలార, నా కేల మీస్వర్గలోకవసతి
మత్పతిచెంత నే నెనసుఖభోగములు, నొందిన మీ రెల్ల నెనయుసుఖము
గీ. తనవు పావన మొనరించుకొనఁ దలంచి, తపము గావించు చుండినదానఁ గాని
క్షుద్రనాకసుఖంబుపైఁ గోర్కి లేదు, పొందు మీ మీ నికేతనంబులకు మీరు. 180
చ. అనవుడు వార లందఱును నా మునమనోదృఢభవ్య త్తికిఁ ముదం
బెనయఁగ సన్నుతించుచును నేఁగిరి వచ్చినత్రోవ నంతటన్
వనధిజకాంత జ్ఞానదహనంబునఁ గాల్చి గుణత్రయంబు సముత్
దనువు నొనర్చి యోగశిఖదగ్ధము గాఁగను బొందె మోక్షమున్.
ఆ. అప్పు డా మె దేహమం దుండువహ్నిని, రవులుకొల్పి సఖి విర క్తితోడ
నందు నిజశరీర మాహుతి గాఁ జేసి, పడయ రానిపరమపదము నొందె. 182
గీ. ఎచట దేహంబు విడిచెనో బృంద యచటె, యొనసె బృందావనంబు నాఁగను బ్రసిద్ధి
శౌరి బృందావియోగా ర్తి సైఁప లేక, మరల నరుదెంచి యటనె భ్రమ్మరఁ దొడంగె.
సీ. అపుడు గోవిందునివ్యామోహమును మాన్ప, నుతియింప మూలప్రకృతిని సురలు
వ్యోమాంతరస్థ యై యామహామాయ యి, ట్లనియె బృందారకులార నేనె
గౌరీతనువున ధాత్రీరూపమునను ల, క్ష్మీరూపమున నుల్లసిల్లు చుందు
సృష్టిస్థితిలయముల్ చేయుదానను నేనె, యుండెదఁ ద్రిగుణంబు లొంది నేనె
గీ. యని పలికి యూర కుంటయు నమరు లెల్ల, ధాత్రి లక్ష్మిని గౌరిని దలఁచి కొనఁగ
[illegible] భ్యుం దారకులకుఁ, దనరఁగను సంతసంబు దర్శన మొసంగి.

సీ. అనిమిషులార మాయాకాంక్షితార్థంబు, శీఘ్రకాలంబున సిద్ధి నొందు
విరహార్తుఁ డై శౌరి తిరుగు-చోటను జల్లుఁ, డని చెప్పి మూఁడువిత్తనము లిచ్చి
యంతర్హితలు గాఁగ నమరు లాబీజంబు, లను గొని మిగుల నాహ్లాద మొదవ
బృందావితాభూమి కేతెంచి యచ్చోట, నవి చల్లి యేఁగిరి యమరపురికి
గీ. నంత గౌరీప్రదత్త మైనట్టిబీజ, మయ్యెఁ దులసి రమాదత్త మైనబీజ
మాయె మాలతి ధాత్రిచే నీయఁబడిన, బీజ మాయెను ధాత్రీమహీజ మధిప. 185
క. ఆవృక్షములను గని హరి, భావంబునఁ జెప్పలేనిప్రమదంబును బృం
దావిరహార్తిక్షతియును, నావహిలఁగఁ దత్ప్రసక్తుఁ డై వర్తించెన్. 186
వ. అది మొదలుగా నమ్మహీజంబులు విష్ణుసంప్రీతిదాయకంబు లయ్యె. ఇది యిట్లుండ నచ్చటఁ బార్వతి సంక్షుబ్ధమానస యై యేమియుం బలుకక తపంబుచే హరమనఃప్రీతి గావింప నెంచి యచ్చటనుండి బయలుదేఱి బ్రహ్మవదనగళితం బగుశ్రుతిపూరధార వోలె మనోజ్ఞాకారంబునం బొలుచుగంగానదిని విలోకించి తత్తీరంబునం గూరుచుండి తనప్రియసఖి యగుజయతోడ ని ట్లనియె. 187
సీ. జయ సత్వరంబుగఁ జని నీవు మద్వేష, ధారిణి వై యిందుధరునికడకు
నతఁడు మాయాశివుం డగునో మత్స్వామియె, యగునో పరీక్షించి యరుగుదెమ్మ
నావుడు జయ తదాజ్ఞావశబద్ధ యై, పార్వతీదేవిరూపమును దాల్చి
శీఘ్రంబుగను వానిచెంతకుఁ జని నిల్వ, నతఁడు గౌరియె వచ్చె నని తలంచి
గీ. మదనబాణనిపీడితహృదయుఁ డగుట, శంక లేకుండ నామెహస్తములు పట్టి
గాఢముగఁ గౌఁగిటను జేర్చి గళితవీర్యుఁ, డయ్యె నది కాంచి జయ యిట్టు లనియె నవ్వి.
క. శివుఁడవె నీ వల్పేంద్రియుఁ, డవు వంచిత యగునె మామృడాని భవాదృ
గ్భవపాదరేణువులచే, భవదపచారంబె నిన్నుఁ బ్రహత మొనర్చున్. 189
క. నేను భవానీభృత్యను, గాని యుమను గాను నన్నుఁ గను మని యెదుటన్
గానంబఱిచి స్వరూపముఁ, దా నుమకడ కేఁగి చెప్పెఁ దదుదంతంబున్. 190
గీ. అంతట భవాని గడగడలాడి వార్ధి, తనయుఁ డేమి యొనర్చునో యనెడిభీతి
భ్రమరి యై చొచ్చెఁ బద్మమధ్యమున నందె, తిరుగఁజొచ్చిరి తత్సఖుల్ తేఁటు లగుచు.
వ. తత్కారణంబునంజేసి పార్వతి భ్రమరాంబిక యనం బరగె. 192
సీ. అంతలోపల శుంభుఁ డాలించి బృందను, హరియించెను మురారి యనెడివార్త
చండముండులఁ బంచె సత్వరంబుగ సింధు, తనయునికడకుఁ దద్వార్తఁ దెలుప
నంతట వా రేఁగి యబ్ధిసూనునిఁ గాంచి, విన్నవించిరి విన్నవిషయ మెల్ల
నపుడు జాలంధరుం డాగ్రహావిష్టు డై, భవరూపమును వీడి బయలుదేఱి
గీ. యరుగుదెంచుచు మార్గమధ్యంబునందుఁ, గాంచి దుర్వారణునిఁ దాత కంసవైరి
యెంతపని చేసె జామాత నింట నుంచు, కొనుటకంటెను వెంగలితనము లేదు. 193

సీ. అని వచించుటయు ని ట్లనియె దుర్వారుండు, సిద్ధిసె నీసురసర్వ మహత్త్వ మెసగ
హరునిభార్యను నీవు హరియింప నెంచిన, హరియించె నీభార్య నచ్యుతుండు
దీనికై నీవు చింతించిన ఫల మేమి, కడుఁగుము కద్దివ్య కార్యమునకు
నావుడుఁ బాథోధినందనుండు తలంచు, మాని గ్గెు పరికించి సూనసమున

గీ. ననఘు వచియింపు మెదటను హరిని గెలిచి, సగుగు మనిమి మొ లేసిన హరునిఁ గూల్ప
నేఁగు టుచితింబొ నాఁగ వాఁ డిట్టు లనియె, స్వామి యేసుధుర్యుండు నిలుప.

క. అరి గైు నిలుపుంబడి సం, గరము సలుపు చుండుమా వానిఁ గనిఁ గెల్చి నే
బోరునిఁ గొని తెచ్చుకొను నెడ, నిరువురును గలిసి నిన్ను పిమ్మటను. 195

క. అని పలుకుటయును వారిధి, తనయుండును దుర్వారుండు నిపుణులును కలిసి
భువిలోఁ డనె సంగ్రామమును, నొనరింపఁగ నాచి మునుపట సుసాన్నిహితము. 196

క. చనుదెంచి యుద్ధభూమికిఁ, గనుఁగొని వృషభస్థుఁ డై నసింగదర్పరిక
గనులను నిప్పులు రాలఁగఁ, గినియుచుఁ జేఁ బూని కాల కేశాంబుల. 197

శా. దానన్ దీక్ష్ణశిలీముఖంబులను సంధానించి నెమ్మనన్ బొంగు
జ్యానాదంబున మారుమ్రోఁగఁగను దిక్చక్రంబు కామారిపై
నానానారాచసమూహమున్ మునిమి భూతాధీశుఁ డ చ్చెన్నన్
గ్లానిం జెందఁగ నేసె వేటు గయికన్ లన్ సింధుసంజాతుపై. 198

సీ. ఆబాణహతిచేత న టిట్టు లై వార్ధి, తనయుండు మరల స్వాస్థ్యంబు నొంది
సంధించి శతసహస్రశరంబులను వింట, నుగ్రునిపై నేసె నొక్కపెట్టఁ
దద్బాణపూరితతను వయి భాసిల్లెఁ, బార్వతీహృదయాబ్జబంభరంబు
ఖగగణవ్యాకీర్ణ గగనదేశముపోలెఁ, దరుచయచ్ఛన్న భూధరముపోలె

గీ. నట్లు భాసిల్లుచుఁ బినాకి యంతకాల, వహ్నిపోలె విజృంభించి వార్ధిసుతుని
కవచమును నొక్కకోలను బవ్వులఁ గొట్టె, నతఁడు వెలుగొందె మేఘముక్తాద్రిపోలె

సీ. అట్లు వెలుంగుచు నబ్ధిసూనుఁడు బాణ, వర్షంబుఁ గురిసె నీశ్వరునిమీఁద
నాబాణవర్షంబునందు మునింగియు, హరుఁ డేసె నతనిపై శరశతంబు
తద్బాణహతి నబ్ధితనయునిదేహంబు, బ్రద్దలై ప్రవహించె రక్తతటిని
యారక్తనదిఁ జూచి యాజిరంగము వీడి, బలము లన్నియు భీతిఁ బఱవఁ దొడఁగె

గీ. నంతజాలంధరుండు రక్తావృతాంగుఁ, డగుచు సాహసమున నేయ నర్ధచంద్ర
మార్గణసహస్రమును జంద్రమౌళిమీఁద, నవి చని విభూషణము లయ్యెఁ ద్ర్యంబకునకు.

వ. అంతట వీరభద్రమణిభద్రులు జాలంధరునితోడ నెదుర్కొని ముష్టాముష్టి బాహాబాహి కచాకచి యుద్ధంబులం గావించి తత్ప్రతాపంబునకు నిలువం జాలక మోడి [illegible] బడిరి.

చ. అది గని నందికేశ్వరుఁ డుదగ్రగతిన్ గణసైన్యయుక్తుఁడై
గద గొని కేల వచ్చి రణకౌశలముం బ్రకటింప నుండఁగా
నెదురుగ నేఁగుదెంచి చలియింపక శుంభనిశుంభు లిద్దఱున్
గదనముఁ జేయఁ జొచ్చిరి యఖండపరాక్రమ మొప్ప నందితోన్.

గీ. అపుడు రుద్రగణంబుల కసురులకును, ఘోర మగునాహవం బయ్యెఁ గోణపులకు
జయము చేకూరుటను నందు శంకరుండు, క్రుద్ధుఁడై దానవుల నెల్లఁ గూల్పఁ దొడఁగె.

సీ. అపుడు దానవసైన్య మల్పశేషము గాఁగ, గనుఁగొని శుక్రుని వనధిసుతుఁడు
స్వామి క్షీణం బయ్యె సైన్య మంతయు నీవు, సమయంబున నుపేక్ష సలుపఁ దగునె
యనవుడు భార్గవుం డభిమంత్రణ మొనర్చి, బ్రతికించెఁ జచ్చినబలము నెల్ల
హత మైనదైత్యసైన్యం బెల్ల మరల వ, చ్చుచు నుండ గ్రహియించి శూలపాణి

గీ. శీఘ్రముగ వచ్చి శుక్రునిసిగను బట్టి, శూల మెత్తంగఁ బొడువగా శుక్రుఁ డడలి
భర్గ వధియింపకుము నేను బ్రాహ్మణుఁడను, బ్రాహ్మణవధంబునను గల్గు బ్రహ్మహత్య.

వ. అని పలుకుటయు మృత్యుంజయుండు తాను మున్ను బ్రహ్మహత్యవలనఁ బడిన పాటుమ స్మరించుకొని ప్రాణహారుం డైనను బ్రాహ్మణుం డగువానిని వధింపం దగదని నిశ్చయించి శూలంబును విసర్జించి యుద్ధసమాప్తి యగునంతవఱకును శుక్రుని స్త్రీయోనిగతునిం జేయ సంకల్పింప నంతలోన హరునితృతీయలోచనంబునుండి యత్యుగ్రాకారయును వివస్త్రయును మహోదరయును ముక్తకేశియును స్థూలలంబస్తనియును నగుకృత్య ప్రాదుర్భవించి భార్గవునిం బట్టికొని స్వయోనిస్థాపితునిం జేసి జాలంధరుండు తనపై కరుదెంచునంతలోన నదృశ్యత్వముం జెందె. 205

ఉ. అంతట సాగరాత్మజుఁ డనంతనిశాచరసైన్యయుక్తుఁడై
పంతముపట్టి ధూర్జటిని భండనమందు వధింతు నంచుఁ గా
లాంతకుఁడా యితం డనఁగ నార్చి యుమాపతిపైకి దూఁకె ది
గ్దంతులు గీఁకవెట్టఁగను దన్నినదంబునకున్ వడంకుచున్. 206

ఉ. అప్పుడు చంద్రమౌళి కరమందుఁ బినాకముఁ బట్టి యాగ్రహం
బుప్పతిలన్ శిలీముఖము లొక్కమొగిన్ జడివానకై వడిన్
గుప్పఁ బయోధిసూతిపయి గ్రుక్కను ద్రిప్పికొనంగ లేక వాఁ
డప్పటుబాణఘాతమున కవ్వలకుం జని యార్చి క్రమ్మఱన్. 207

క. అతినిష్ఠురసాయకసం, తతులను సంధించి ధనువునను రుద్రగణ
ప్రతతిపయిఁ గురిసె నవ్వాల, శితికంఠుఁడు దైత్యబలముఁ జెండఁదొడంగెన్. 208

క. అంతట దానవసైన్యం, బంతయు క్షీణించు చుండ హరశరనిహతిన్
స్వాంతమున సింధుసూనుఁడు, చింతించుచు మాయచేత శివుని జయింపన్. 209

సీ. ఒనరించి మాయాజయను జయ నీ వేగి, మోహింపఁజేయుము [illegible] ప్రని
ననవుడు జయ వానియాజ్ఞ నౌదలఁ దాల్చి, [illegible] వనికడకు
స్వామి పాపాత్ముఁడు జాలంధరుఁడు వచ్చి, [illegible]
నని పల్కుటయు శర్వుఁ డపలు వుట్టఁగ [illegible], జయ [illegible] నిన్ను
గీ. సత్వరంబుగ రమ్మక నాసవి [illegible], ననుడు [illegible] సుడిగి
నేను జీవింపఁజాలను నిమిష [illegible]. 210

క. అని చెప్పి సత్వరంబుగఁ, [illegible]
త్మను నగుచుచు మతి పోయిన, [illegible]. 211

సీ. అపుడు సింధుజుఁడు మా [illegible] గౌరిని స్పృశించి, [illegible]
గూరుచుండఁగఁ బట్టుకొని తన చెంతను, [illegible]
నది చూచి విభ్రాంతుఁ డై సదాశివుఁ [illegible], సశ్రుపుల [illegible] వాని
హా మహాదేవ హా ప్రాణనాథ యటంచు, [illegible] గోల్లున [illegible]
గీ. నంత నీశుఁడు దైత్యమాయావిమోహి, తాత్ముఁ డై చింతించుచు [illegible]
నబ్ధిసూనుఁడు కనుఁగొని యతని రుద్ర, యేల [illegible] నీసతి [illegible].

క. అని పలికి విసరివై వఁగఁ, గొనఁ జేతులు చాఁప హరుఁడు గొనకొని సుడుమక
గొనిపోయి శుంభుఁ డామెను, బొనరింపఁ దొడంగె గగనమున స్పృష్టాంబుల్. 213

క. అది గనుఁగొని మృత్యుంజయుఁ, డెద నాగ్రహ మొదవ శూల మెత్తి యతనిపైఁ
గదియంగ వేయ నామెను, వదలి యతఁ డదృశ్యుఁ డయ్యె నై శమ యంతన్.

క. ఆశూలముపైఁ బడి యా, కాశంబుననుండి ఛిన్నగాత్ర యగుచు మా
యాశాంభవి విలపించుచు, నీశానునిమోలఁ గూలి యెడసె నసువుల్. 215

సీ. అంత గతప్రాణ యైనశర్వాణిని, గనులారఁ జంద్రశేఖరుఁడు చూచి
హా ప్రియ హాదేవి హా చంద్రముఖి యని, కన్నీరు కాల్వలు గట్ట నేడ్చి
నిశ్చేష్టుఁ డై పడి నేలపైఁ గొంతసే, పటికి నెట్టులో సంజ్ఞ బడసి లేచి
సపరివారముగ నాశంబును గోరిచేఁ, బడయు శుంభునకు శాపము నొసంగె
గీ. నాశతంబునఁ బూర్వమన్వంతరమున, నార్యచే హతు లైరి శుంభాదు లెల్ల
నట్లు శపియించి హరుఁడు ప్రియావియోగ, శోకమును నాఁపికోన లేక స్రుక్కుచుండ.

సీ. అమరబృందముతోడ నరుదెంచి పరమేష్ఠి, ప్రమథాధిపతికి దర్శన మొసంగి
శంకర నీవు సంసారవర్జితుఁడవు, సర్వేశ్వరుండవు శాశ్వతుఁడవు
బంధశూన్యుండవు బ్రహ్మణ్యుఁడవు సము, ద్రతరంగగతుఁ డై నతరణివోలెఁ
గన్పట్టు [illegible] వొక్కండ వయ్యును నసే, కాకారములతోడ లోకమందు
గీ. [illegible] ధ్యానించుచుండరు; [illegible] నట్టివారు
[illegible]. 217

ఆ. నీకుఁ గూడ నిట్లు శోకమోహంబులు, చేకుఱుటను జూడఁ జిత్రమయ్యె
నని నుతించి చెప్పి యాథార్థ్య మంతయు, నరిగె నంత నుగ్రుఁ డాగ్రహమున. 218

క. ధరియించి పినాకంబును, గరమున సంధించి నిశితకాండము లంపుల్
శరధికుమారునిమీఁదన్, గురిసెఁ బయోదంబు వాన కురిసినభంగిన్. 219

సీ. అంత జాలంధరుం డాకాశభూమధ్య, మున మాయచే ధరిత్రిని సృజించి
యచట జగన్మోహనాకార లగుదివ్య, వేశ్యామణుల నుద్భవింపఁజేసి
తాను గంధర్వుఁ డై తాండవించుచు వారి, చేతను బాడించె శీలలు గరఁగ
నాపాట విని మోహితాత్ముఁ డై శర్వుఁడు, విస్మరించె రణంబు విడిచి ధనువు

గీ. నెక్క వృషభంబు నచ్చటి కేఁగి వివశుఁ, డగుచుఁ దత్సంప్రయోగంబు నరయు చుండఁ
బ్రమథగణములపైఁ బడి రాత్రిచరులు, కొట్టి కూల్పఁ దొడంగిరి గుట్టలుగను. 220

వ. అంత మాధవుండు మహేశ్వరునికడకుం జని జాలంధరమాయామోహితుం డై కదల కుండుస్థాణుని నుపలక్షించి. 221

సీ. సర్వజ్ఞ యిది యెల్ల జాలంధరునిమాయ, తెలియంగరానిది కలదె నీకు
నిట్లు మోహితుఁడ వై యీ వుండ దైత్యులు, చెలరేఁగి నీబలంబులను నెల్ల
బలియిచ్చు చుండిరి ప్రధనధరిత్రికిఁ, గై కొమ్ము శీఘ్రమ కార్ముకమ్ము
నని పలుకుటయు రుద్రుఁ డపగతమోహుఁ డై, చూచెఁ గ్రోధారుణలోచనముల

గీ. నప్పు డది యెల్ల శూన్య మై యాకసముగఁ, గానఁబడుటయు ధూర్జటి మానసమున
విస్మయము నొంది వెంటనె వృషము మీఁదఁ, బ్రధనరంగంబునకు వచ్చి పట్టె ధనువు.

చ. అసురబలంబు నెల్లఁ గదనావనికిన్ బలియిచ్చు చుండ సా
ధ్వసమునఁ బాఱిపోయి బలిధామముఁ జొచ్చిరి శుంభముఖ్యరా
క్షసభటవీరు లెల్ల నది గాంచియు ధైర్యముతోడ నొక్కవా
రిధిసుతుఁడు నిల్చె సంగరధరిత్రిని యుద్ధ మొనర్ప శూలితోన్. 223

సీ. అపుడు భర్గుఁడు త్రిశూలాయుధంబును ద్రిప్పి, కంధిసూనునిఱొమ్ము గాఁడ వ్రేసె
నావ్రేటునకుఁ బుట్టె యతనివక్త్రమునుండి, నరరూపసింహాననములతోడ
జంభజ్వరంబు ధూర్జటిపై కి దూఁకంగ, హుంకరించెఁ బినాకి యుగ్రుఁ డగుచు
జనియించి యాహుంకృతిని శరభంబు జం, భజ్వరంబును జీల్చి పాఱవై చె

గీ. నంత జాలంధరుండు సహస్రబాహుఁ, డగుచు బిరబిర నేతెంచి యష్టమూర్తి
వృషభమును బట్టి గిరగిరఁ ద్రిప్పి కేలఁ, బాఱవైచెను నీహారపర్వతమున. 224

గీ. అంత నపగతవాహనుఁ డై శివుండు, ధరణిపై నిల్చి సాగరాత్మజునిరథము
సారథినిఁ గార్ముకంబును శస్త్రములను, భస్మ మొనరించెఁ గాలాగ్ని బాణమునను.

క. వారిధిసుతుఁ డప్పుడు గత, సారథిరథకార్ముకాస్త్రశస్త్రుం డయ్యున్
ధీరత్వంబును విడువక, ఘోరాకారముగఁ దాల్చి కోటికరములన్. 226

క. పరువిడుచుఁ బోయి శూలిని, గిరిసుతుల [illegible]
స్మరహ[illegible] నడుక [illegible], [illegible] గా నిక [illegible]. 227

వ. జాలంధరభుజాబంధనంబునం జేసి రుద్రుం డును నీలలో [illegible]. 228

క. వనధిసుతుఁ డంత శిరమున, నని చేయఁ [illegible]
దన మెచ్చితి నీధృతికిఁ, గొను మిచ్చెద [illegible]. 229

గీ. లనుటయును సింధుసుతుండు [illegible] నిని యు [illegible], [illegible]
నశ్వరము గానిపదమును నా [illegible], [illegible] నిను [illegible].

క. అని పలికి కోటిభుజముల, మునుమున [illegible] నిలిచి [illegible]
న్గొని విస్మయముం జెందుచుఁ, బినాకి శూలముని [illegible] బిన్నగి [illegible]. 231

క. ఆశూలఘాతమునఁ [illegible], లేనఁబును [illegible] సీరధనుగను [illegible]
వేశమున గ్రుద్దెఁ బిడికిట, నీశానుని [illegible] ప్రమధు [illegible]. 232

క. ఆపిడికిటిపోటునకు ను, మాపతి యుస్సు రని [illegible] నవిగ [illegible]
జేపట్టఁగను బినాకము, [illegible] నిరియును [illegible]. 233

ఆ. అపుడు ధూర్జటి [illegible] నబ్ధిసూనుసకును, ద్వంద్వయుద్ధ మయ్యె [illegible]
నంత మొంద [illegible] నబ్ధిజుం [illegible], [illegible] నొందఁ [illegible]. 234

ఉ. అప్పుడు మాధవుండు సరయంబుగ వచ్చి మహేశ నీకు నేఁ
జెప్పఁగ నేల చక్రమును జేకొను మింక నుపేక్ష సేయఁగా
నొప్పదు నాఁగ ధూర్జటి నిజోదరమధ్యగ మైనచక్రముఁ
జప్పున లాగి పై కుదధిజన్ముని శీర్షముఁ ద్రుంచ బూనిచేఁ. 235

సీ. ఆమ స్తకము స్రవదస్రధారంబుగాఁ, జలుపుచు ఘోరనిస్వనము నెగిరి
గమియింప బ్రహ్మలోకమునకు బూనిన, బడిఁ బడి ధూర్జటి పరువు లిడుచు
నటనుండి పడుచుండ నది వాయుజవమునఁ, దత్పృష్ఠమున వచ్చి తాను గూడఁ
జక్రంబుచే రెండుశకలంబులు గ దాని, నడక నా రెండుఖండములనుండి

గీ. ప్రబల మగుతేజ మొకటి బయలువెడలి, హరునిలోపలఁ జొచ్చె నత్యద్భుతముగ
నంత నాశీర్షఖండద్వయంబు గమన, శక్తివిరహిత మగుచు నచ్చటనె పడియె. 236

సీ. అంత నాఖండద్వయమునుండి రక్తంబు, కాలుఁగఁ దొడఁగెను గాల్వలు గను
నారక్తముననుండి యావిర్భవింపంగ, సాగిరి దైత్యు లసంఖ్యముగను
శర్వుఁ డప్పుడు చతుష్షష్టియోగినుల ని, యోగించి తద్రక్త మువిడ్చి త్రావఁ
[illegible] దైత్యకోటుల నెల్ల, సంహరింపఁ దొడఁగెఁ జక్రమునను

గీ. త్రావి నిశ్శేషముగను దద్రక్తనదుల, యోగినులు మిప్పి రయిన [illegible]
[illegible] ఖండముల నెల్ల [illegible], [illegible] నెల్ల సం[illegible]. 237

క. కని యోగినీగణంబును, జనియింపఁగ సంతసంబు స్వాంతంబున యో
గినులార మెచ్చితిని మీ, పనికిం గోరుండు కోరుఫలము నొసఁగెదన్. 238

సీ. అనవుడు మ్రొక్కి యోగినులు మహేశ్వర, మముఁ గొల్చుచుండెడిమానవులకుఁ
గలుగంగ భోగమోక్షములు ప్రసాదింపు, మని వేఁడుటయును ని ట్లనియె శూలి
యోగినులార మీయుత్తమప్రార్థన, నెఱవేర్చుటయె కాక నేను మఱియు
నెవరు ద్వేషింతురో యిల మిమ్ము వారెపు, ణ్యమ్ము భైరవుఁడ నై యపహరింతు

గీ. ననుటయును సంతసించి యోగినులు చనఁగ, శితిగళుండు స్మరించెఁ బార్వతిని వృషము
నంత గౌరియు వృషమును నరుగుదేర, హర్షపరవశుఁ డయ్యె నయ్యష్టమూర్తి. 239

ఆ. అపుడు పుష్పవర్ష మాకసముననుండి, కురిసె దుందుభులును మొరసె దివిని
హరివిరించిమఘవదాదిబృందారకు, లేఁగుదెంచి పొగడి రీశమహిమ. 240

క. అంత నుమాప్రాణేశుఁడు, సంతోషించుచును త్రిదశసన్నిధిలో దై
త్యాంతకున కిచ్చెఁ జక్రము, నంతర్హితుఁడగుట శార్ఙ్గి యది గైకొనియెన్. 241

ఆ. అపుడు విగతవైరు లగుట హర్షించుచు, నమరపురికి నేఁగి రమరు లెల్లఁ
జనియె బ్రహ్మలోకమునకు స్వాయంభువు, క్షీరవారినిధికిఁ జేరె శౌరి. 242

ఆ. అధిప యిప్పటికిని నబ్ధివాసము తప్ప, దాయె మాధవునకు నందువలన
స్వకృతకర్మఫలము సర్వేశ్వరుం డైన, ననుభవింపవలయు ననుట ధ్రువము. 243

గీ. దేహ మున్నంతవఱకును దేహి కర్మ, మొనరుపక తప్ప దాకర్మమునను జేసి
కలుగకుండఁగఁ బోదు దుఃఖంబొ సుఖమొ, యనుభవింపక యది తప్ప దవశుఁ డగుచు.

గీ. ప్రాప్తమయ్యెను దేహసంబంధమునను, సుఖము దుఃఖంబు కృష్ణాదులకును నింక
నితరులకు నేమి చెప్ప నీ వెఱిఁగి కర్మ, గతిబలీయస్త్వమును దొలంగకుము ధృతిని.

క. జ్ఞానము వైరాగ్యంబును, లేనినరుల్ తప్పిరొనఁగలే రతిచిత్రం
బై నట్టికర్మగతికిం, గాన క్షమను దాల్చి కొంతకాలం బున్నన్. 246

క. అరుల జయింతువు రాజ్యము, భరియింతువు దీనజనులఁ బాలింతువు భూ
సురులను దాపసులను ని, ర్జరులను బూజింతు కాంతు సౌఖ్యము లెల్లన్. 247

సీ. ఇపుడు నేఁ జెప్పినయితిహాసమును విన్న, జ్ఞానంబుఁ బడయును జ్ఞానసురుండు
క్షత్రియుం డొందు రాజ్యమును రాజ్యభ్రష్టుఁ, డగువాఁడు మరల రాజ్యంబుఁ బడయు
నూరుజుం డొందు నపారధనంబును, నవరవర్ణుఁడు చెందు నధికసుఖము
కలుగవు మోహశోకము లాపదలు రావు, పాపంబు లెల్లను రూపుమాయు

గీ. సర్వకార్యంబులందును జయము గలుగు, సంఘటిల్లును స్వర్గమోక్షములు తుదకు
వాచకున కాలకించినవారికంటె, నధికఫల ముండుటను బూజ్యుఁ డగు నతండు. 248

వ. అని నుడువుటయు యుధిష్ఠిరుండు చిత్తభేదం బుడిగి మహాత్మా యింక శ్రీశైలవృ
త్తాంతముం దెల్పు మని యర్థింప నారదుం డాతని కి ట్లనియె. 249

—: శ్రీశైలవృత్తాంతకథనము :—

సీ. వినుము మహారాజ వినిచెద శ్రీశైల, వృత్తాంతమును [illegible] వినదగినది
శ్రీశైల మనెడిభూభృద్వరం [illegible], [illegible] దనరు చుండు
దానిపై సకలపాదపశోభితం [illegible], [illegible] [illegible] గ్రాలు చుండు
మఱియును నచ్చోట మల్లికార్జును [illegible], [illegible] శ్రీ[illegible] [illegible] చుండు
గీ. నచటఁ బాతాళగంగయు నాశ్రమములు, [illegible] [illegible] [illegible]
కల [illegible] [illegible] [illegible] కలరు [illegible], [illegible] [illegible] [illegible] లచట.
గీ. కనిన శ్రీశైలశిఖరముఁ గాంచిలోన, [illegible] [illegible] [illegible] జలము
గ్రావినను దేహి మాతృగర్భమును [illegible], [illegible] [illegible] [illegible] [illegible] చెప్పనాకు.
క. పాతాళగంగలోపల, స్నానము [illegible] [illegible] [illegible]
పాతకవిరహితుఁ డగు నా, [illegible] [illegible] [illegible] [illegible]. 252
క. శ్రీశైలమె కైలాసము, శ్రీశైలమె విష్ణుపురము శ్రీశైలమె లో
కేశభవనంబు సర్వము, శ్రీశైలమె ముక్తి గలుగఁజేయు [illegible]. 253
గీ. అనఘ శ్రీశైలమల్లికార్జును [illegible], [illegible] విజ్ఞానదీపవిఖ్యాతి దాన
నాశ్రయింతురు మోక్షార్థులైనవారు, సంతతంబును మూఢ్యనాశకుని నతని. 254
వ. అని చెప్పుటయు యుధిష్ఠిరుం డత్యానందమును జెంది హరిద్వారమాహాత్మ్యంబు విన
వేడుటయు నాతనికి నారదుం డిట్లనియె. 255
క. మనుజాధిప నీ విప్పుడు, నను గోరినయట్లు యొకదినంబున గౌరీ
శుని నేను గోర శర్వుఁడు, గనుఁగొని ననుఁ గరుణ యొదవఁగా నిట్లనియెన్. 256

—: హరిద్వారమాహాత్మ్యకథనము :—

సీ. మును భువి రవివంశమున నుండె నొకఁడు, సత్యసంధుఁడు హరిశ్చంద్రుఁ డనఁగ
నతనికిఁ గల్గె రోహితుఁడు నా నొకపుత్త్రుఁ, డచ్యుతభక్తిపరాయణుండు
వానికి వృకుఁ డనుసూనుఁ డొక్కఁడు పుట్టె, ధర్మసంరక్షణతత్పరుండు
జనియించె నతనికిఁ దనయుఁ డొక్కండు వం, శోద్ధారకుఁడు సుబాహుండు నాఁగ
గీ. నతని కుదయించె గరుఁ డనుసుతుఁ డొకండు, పరమనిర్భాగ్యుఁ డన్వయపాంసనుండు
వాఁడు దుష్టప్రవర్తనవలన రాజ, దండితుం డయి స్వపురమం దుండ లేక. 257
సీ. చని భార్గవాశ్రమంబునకుఁ గుటుంబస, మేతంబుగను దనహీనదశను
మనవి చేయఁగ భార్గవునకుఁ గృపాళువై, యతఁ డుంచె గరుని నిజాశ్రమమున
నటు లుండఁగను భార్గవాశ్రమంబున గరుం, డతనికి సగరుఁ డనుసుతుఁడు పుట్టె
[illegible] [illegible] మైనసంస్కారముల నెల్ల, గరతనూజునకు భార్గవుఁడు చేసి
[illegible] శాస్త్రంబులను [illegible] విధియుతముగఁ, బావకాస్త్రంబు నొసఁగె నప్పావకాస్త్ర
[illegible]

వ. స్వరాజ్యాపహారు లగుహైహయులకుం దోడ్పడినశకయవనకాంభోజపారదపహ్లవులను వధియింపఁ బ్రతినవట్టి వారిపై నాగ్నేయాస్త్రంబు ప్రయోగించుటయు వారలు తత్తాపదాహంబునకుఁ దాళం జాలక వసిష్ఠమహామునిపాదంబులపైఁ బడ వసిష్ఠుండు కరుణార్ద్రహృదయుం డై వారల కభయంబు నొసంగి పరాభవంబు మరణతుల్యంబ యగుం గాన వీరిని బరాభవం బొనరించి విడువు మని యాదేశింప సగరుండు వసిష్ఠాదేశంబు నొదలం దాల్చి యాగ్నేయాస్త్రంబు నుపసంహరించి శకుల కర్ధశిరోముండనంబును యవనులకును గాంభోజులకును సర్వశిరోముండనంబును గావించి పారదులను ముండకేశులుగను బహ్లవులను శ్మశ్రుమాత్రావశేషులుగనుం జేసి యెల్లరను విడిచిపుచ్చె.

గీ. అట్లు సగరుఁడు రిపులను హతులఁ జేసి, ప్రభు వయి సమస్తవసుమతీరాజ్యమునకు
నశ్వమేధాధ్వరంబుఁ జేయం దలంచి, విడిచె నశ్వంబు జగదేకవీరుఁ డగుట. 260

ఆ. అశ్వరక్షకులుగ నరిగిరి షష్టిస, హస్రసంఖ్య గలనిజాత్మభవులు
హయము సంచరించి యవని నెల్లను బూర్వ, దక్షిణాబ్ధివేల దరిసి నిలిచె. 261

ఆ. అట్లు నిలిచి తురగ మంతర్హితం బయ్యె, నందఱకును విస్మయంబు గలుగ
నంత సగరపుత్రు లద్దానిఁ గొనిపోయె, నెవఁడొ యని ధరిత్రి నెల్ల వెదకి. 262

క. కనఁబడమిని నది ధరపయి, వననిధివేలానుబద్ధవసుమతి యెల్లన్
ఖనన మొనర్చి యపారము, గను లోపలఁ జొచ్చి యచటఁ గని యొకతపసిన్. 263

అ అతనిచెంత నున్నయశ్వంబు నీక్షించి, యశ్వచోరుఁ డతఁడె యని తలంచి
కొట్టవానిఁ దప్పి కోపాగ్నికీలల, భస్మరాసు లగుచుఁ బడిరి యచట. 264

వ. అంతట సగరుండు తనద్వితీయపత్నియందు జనించినపంచజనవ్యాప్తికేతునుకేతుధర్మరథు లనునలువురు పుత్రులం బనుచుటయు వార లాప్రదేశంబునకుం జని యచ్చటఁ దపోనిష్ఠాగరిష్ఠుండును నాదిపురుషుండును నగుకపిలునిం జూచి సవినయంబుగా నమస్కరించి నిజాగమనప్రయోజనంబు నెఱింగింప నమ్మహాముని సుప్రసన్నుం డై జరిగిన విషయముం జెప్పి యశ్వంబుం గొనిపొం డని యనుగ్రహించుటయు వార లశ్వముం గొనివచ్చి తండ్రి కొప్పగించిరి. 265

సీ. అంతట సగరభూకాంతుండు హయమేధ, శతమును గావించె సక్రమముగ
నతనిధర్మోత్తరమతికి జనార్దనుం, డంతరంగంబున హర్ష మొంది
వంశకీర్తితనూజవార్ధిమోక్షములను, వరపంచకంబుగా వాని కిచ్చె
నతనినల్వురుపుత్రు లన్వయకరు లైరి, ప్రభు వయ్యె వారిలోఁ బంచజనుఁడు

గీ. పంచజనునకు జన్మించె బహుళశౌర్య, శాలి యగునంశుమంతుఁడు జనన మయ్యె
నంశుమంతునకు దిలీపుఁ డనుసుతుండు, వానికి భగీరథుం డనుసూనుఁ డొదవె. 266

వ. భగీరథుండు తనపూర్వికుల నుద్ధరించుటకు గంగను ధరిత్రికిఁ దావింపం దలంచి హిమ

వత్సరవ్రతింబునఁ బదివేలయేండ్లు ఘోరతపంబు గావింప మహావిష్ణువు తత్తపంబునకుం మెచ్చి గంగను విడిచె. 267

సీ. అప్పు డాగంగ మహావేగమున వచ్చు, చుండంగ నద్దానియుదుటు చూచి
తద్వేగమున కుర్వి తాళలే దని యెంచి, దానిని నాకపర్దంబునందు
నిలిపితి నయుతాబ్దములవఱకును భగీ, రథు డది ధ్యానమార్గమున నెఱిఁగి
చనుదెంచి కైలాసమునకు నన్నుగుఱించి, దారుణంబుగఁ జేసెఁ దపము నంత

గీ. నాకజటాజూటకోశమునుండి నేను, వదలఁగను గంగ దిగి మొట్టమొదట బదరి
కాశ్రమంబున కలకసందాఖ్య నచటఁ, బొంది పిదప హరిద్వారమునకుఁ జేరి. 268

ఆ. పడసె యచట విష్ణుపాదోదక య టన్న, యాఖ్య సురలకును దురాప మైన
తీర్థరాజ మయ్యెఁ దెలుపంగ నాకును, దరము గాదు చూవె దానిమహిమ. 269

ఆ. దానిలోన నెవఁడు స్నానంబు గావింపఁ, దలఁచి తత్తటమున నిలువఁబడునొ
యతనియఘము లెల్ల నపుడె దగ్ధము లగు, నింక స్నానఫలము నేమి చెప్ప. 270

గీ. దైవికంబుగ నే నొకతిరుణమందుఁ, జని హరిద్వారమునకు నచ్చటను గాంగ
జలములో స్నాన మొనరింపఁ దలఁచు చుండ, నంతలో మాధవుఁడ నైతి నద్భుతముగ.

క. అరిగి హరిద్వారమునకు, సురనిమ్నగలోన మునిఁగి శుద్ధాత్ముం డై
హరిదర్శన మొనరించిన, నరుడె చతుర్వర్గసిద్ధ యతనికిఁ గలుగన్.

గీ. నదులలో నెల్ల నుత్తమనది యనంగ, గంగ యొక్కఁడె దేవతాగణములందు
నుత్తమం బగుదైవత మొక్క-హరియె, వేడుకకుఁ జెప్పుమాటలు వేయి యేల.

గీ. సకలతీర్థంబులందును స్నాన మాడి, నట్టిఫల మొక్క-గంగలో నాచరించు
స్నానమునఁ బ్రాప్తమగు దాన సంతతమును, నధివసింతురు తత్తీరమందె బుధులు. 274

క. కాన హరిద్వారనివా, సానందము నాకు రాజతాచలమందున్
గానఁబడ దాకతంబున, నేను హరిద్వారమందు నెలకొని యుందున్. 275

క. అని వచియించుటయును నే, ననవధికం బైహర్ష మామతిలంగన్
జనుదెంచితి నని చెప్పి త, దనుమతిఁ గొని దేవహాని యరిగెను దివికిన్. 276

— నా నా ధ ర్మ క థ న ము :—

సీ. ఒకనాఁడు పార్వతి యుత్సుకత్వము గల్గ, ధర్మంబులను వినఁ దలఁపునందు
భర్గునిఁ గనుఁగొని ప్రాణేశ ధర్మంబు, లే వేని నీవు నా కెఱుంగఁ జెపుమ
యని వేఁడుటయును ని ట్లనియె నీశుఁడు దేవి, లోకకళ్యాణంబు చేకుఱంగ
వినుము ధర్మము ధర్మమునన యర్థంబును, గామంబు మోక్షంబు గల్గుచుండు

గీ. దానఁ బ్రాజ్ఞులు నిరతంబు ధర్మమందె, సక్తులై యుందు రది తపశ్చర్యవలన
దానమున నియమంబున వ్రతంబువలనఁ, బ్రాప్తమగు వేఱొకంటఁ బ్రాప్తంబు గాదు.

తపంబు సాత్త్వికరాజసతామసభూపంబులఁ ద్రివిధప్రకారంబుగా నుండు. 278

గీ. సాత్త్వికతపంబుచేతను స్వర్గ మొదవు, నది యనుభవించి తుది నిల కరుగుదెంచి
యేలి రాజ్యంబు సద్గుణోపేతుఁ డగుచు, మోక్షపదము జన్మాంతరమునను చెందు.

వ. రాజసతపంబుచే రాజసగుణయుక్తుం డై జన్మాంతరంబున రాజ్యముం బడయు. తామసతపంబుచేఁ గ్రూరకర్ముం డై భుక్తిలాభముం బొందు. తామసతపంబున రాక్షసులు మహాబలశాలు లై రి. రాజసతామసతపంబులకంటెు సాత్త్వికతపం బత్యుత్తమంబు.

సీ. గృహమునం దుండి నివృత్తదురాశుఁ డై, కావింపవలందఁ గుకర్మములను
నెఱవేర్చికొనుచును నిజధర్మములను వ, ర్తిలుగృహస్థుండు సాత్త్వికతపస్వి
దేవతాబ్రాహ్మణాతిథులఁ బూజించుట, నన్నంబు నిడుట క్షుధార్తులకును
శరణం బగుటఁ బాంధజనులకు సంతృప్తి, గలిగించుటను జంతువులకు నెల్ల

గీ. మహిత మైనది సర్వాశ్రమములకంటెు, నొకగృహస్థాశ్రమంబ దానికి సమాన
మైనయాశ్రమ మొండు లే దందువలన, నది సమస్తాశ్రమముల జ్యేష్ఠ్యంబు వడసె.

వ. గృహస్థాశ్రమంబునం జేయంబడుసాత్త్వికతపోదానవ్రతనియమంబులచే ధర్మంబు సాధితం బగు. తద్ధర్మంబున నర్థకామమోక్షంబులు సిద్ధించు. 282

గీ. దేవతలకును మేదినీదేవతలకు, నతిథులకును నశేషపుణ్యంబులకును
నాశ్రయీభూత మగుగృహస్థాశ్రమంబు, తీర్థములలోన నుత్తమతీర్థ మబల.

వ. దేశకాలపాత్రంబుల నెఱింగి చేయుదానంబు సర్వోత్తమంబు. శతానీకుండు దానంబు వలన స్వపుత్రులచే నరకంబునుండి యుద్ధరింపంబడియె. 284

క. కావించుఁ గాయశుద్ధిని, గావించు నఘక్షయంబుఁ గావించును బు
ణ్యావిర్భావము దానము, దేవి తదీయోపకృతులు తెలుపంజాలక. 285

వ. మాతృహత్యారాజహత్యామహాపాపదూషితుండగుపరశురాముండు పితామహాబోధిత తులావృషభదానంబు గావించి పాపనిర్ముక్తుం డయ్యె. అభక్ష్యభక్షణభ్రూణహత్యా గురుతల్పగమనానృతభాషణాయాజ్యయాజనవిందితధనప్రతిగ్రహసాధుపీడనధర్మ నిందా కృతఘ్నతావిశ్వాసఘాతుకత్వాదినానాపాపదూషితులును దానంబునఁ బావనత్వముం జెందుదురు. 286

ఆ. అన్యధనముచేత నైనను సురలను, బ్రాహ్మణులను దృప్తిపఱచువాఁడు
నరకలోకదర్శనముమాత్ర మొనరించి, తిరిగివచ్చి పొందుఁ బరమపదము. 287

గీ. దానమున నెందఱెందఱో దగ్ధపాపు, లగుచు వైకుంఠమునను నాయంతికమున
బ్రహ్మలోకంబునందు స్వర్గంబునందు, నున్నతస్థానములు గొని యున్నవారు. 288

—: గ ణ్డ కా మ హా న దీ మా హా త్మ్య ము :—

సీ. కలదు ప్రాగ్భాతి గణ్డకామహానది యొండు, సిద్ధనది యుత్తరదిక్ప్రభూత
తద్దర్శనమున స్వేదజములు లుద్భిజ్జము, లండజంబులును జరాయుజములు

పుణ్యరూపంబులఁ బొందు దాని స్మరించి, నంతనె యచటఁగారు నఘము లెల్లఁ
గలవు సాలగ్రామశిల లందు విష్ణుద, శావతారస్వరూపాంకితములు
గీ. మఱియు నిరువదినాల్గునామముల నొప్పు, విష్ణుశిలలును శ్రీమహావిష్ణుశిలయు
నందు సంభూతి నొందె నారాయణుండు, నిత్యమును దత్తటంబున నిలిచియుండు.
వ. మఱియును నందు ననేకసాలగ్రామదివ్యమూర్తు లావిర్భావంబు నొందెఁ. 290
క. అది గంగావేణీసమ, నది దానిమహత్త్వ మజుండు నా కెఱిఁగించెన్
సుదతీమణి యే మని చె, ప్పుదు నొసఁగును స్పర్శమాత్రమున నది ముక్తిన్.
సీ. నే నచ్చటికిఁ బోయి నియతంబుగను బ్రతి, సంవత్సరమును నాషాఢమందు
గల్లికానదిలోనఁ గావించి స్నానంబు, దామోదరునిసన్నిధానమందుఁ
దారకంబును నిరంతరమును జపియించు, చుండుటచే వైష్ణవుండ నైతి
నచ్చోట మరణించినట్టివారికిఁ గల్గు, శంఖచక్రములు భుజంబులందు
గీ. గల్లికాసమతీర్థంబు గానరాదు, ద్వాదశీవ్రతతుల్యవ్రతంబు లేదు
కానఁగా రాఁడు విష్ణుసమానుఁ డైన, దేవుఁ డెందును నిందు సందియము లేదు.
క. ఏతన్నదీమహత్త్వము, చేతోమోదంబు గదురఁ జెప్పెడివారున్
శ్రోతలును విగళితాఖిల, పాతకు లయి విష్ణుపదముఁ బడయుదురు తుదిన్. 293
వ. మఱియును నిం కొక్కముఖ్యవిషయంబు చెప్పెద వినుము. 294

—: ఋషిపంచమీవ్రతమాహాత్మ్యము :—

గీ. ఒక్కనాఁ డే నుపేంద్రునియొద్ద కరిగి, యచ్యుత వచింపు మొక్కపుణ్యవ్రతంబు
ఘోరపాతకవిధ్వంసకారకంబు, నావుడు జనార్దనుం డిట్లు నాకుఁ దెల్పె. 295
సీ. శర్వ పూర్వము దేవశర్మ నా నొక్కబ్రా, హ్మణుఁ డుండె మేదినీమండలమున
నారత్నగర్భాసుధాశనుం డొకదివ, సంబున నిజపితృశ్రాద్ధ మగుట
సాంగవేదాధ్యేత లగువిప్రవర్యులఁ, బూర్వదినంబున భోక్తలు గను
నియమించి మఱునాఁడు నిజపత్ని పాకంబు, చేయ శ్రాద్ధక్రియ చేసి పిదప
గీ. జ్ఞాతులకు బాంధవులకు భోజనము పెట్టి, తాను భుజియించి కూర్చున్నతఱిని వచ్చి
యొక్కశుని తద్గృహంబున నున్నవృషభ, మును గనుంగొని దానితో ననియె నిట్లు.
గీ. నాథ నీతండ్రిశ్రాద్ధదినమున మున్ను, నేను ఋతుమతి నై జ్ఞానహీన నగుటఁ
బాక మొనరించుటనుజేసి ప్రాప్తమయ్యె, నీశునీరూప మిది నాకు నెట్లు తొలఁగు.
క. నే నేనాఁటికి నింకన్, మానవజాతిని జనింతు మత్కర్మంబున్
బో నడఁచువాఁ డెవండును, గానంబడఁ డంచు నేడ్చెఁ గన్నీ రొలుకన్. 298
సీ. అంతట దానియేడ్పాలించి వృషభంబు, ప్రేయసి నే నేమి చేయువాఁడ
నజ్ఞానదశను నీ వాచరించినపని, కవివేకమునను నే ననుమతింప

సమకూరె నా కీవృషభజన్మ నిరానాఁడు, కఱచినపండ్లుండెఁ గఱచినట్లు
బంధింపఁబడి నేను బడియుంటిఁ జండాత, పంబులోఁ జొంగలువాఱి నోట

గీ. నాతనూజుఁడు బంధుసంతతుల నెల్లఁ, దృప్తిపఱచియు నా కింత తృణము నైన
జలము నైనను నిడఁడాయెఁ జలిపినట్టి, పాపము సహింపలే నన్నుఁ బాసి చనునె.

క. అని దీనంబుగఁ బల్కుట, యును విని యాదేవశర్మ యుభయవచనముల్
తనజననీజనకులె యవి, యనుకొని తదవస్థ కాత్మయందు వగచుచున్. 300

సీ. చని వసిష్ఠాశ్రమమునకు శీఘ్రంబుగాఁ, బ్రణమిల్లి యమ్మునిపాదములకుఁ
దనకుఁ గల్గినదుఃఖమును జెప్పి పితృతార, ణోపాయమును వేఁడ నొక్కమొగిని
గని యోగదృష్టి నమ్ముని యంతయును మహీ,సుర నిక్కము వచించె శునియు వృషము
తలిదండ్రులను నీవు తరియింపఁజేయంగఁ, దలఁపు గల్గిన నొక్కపలుకు వినుము

గీ. భాద్రపదశుక్లపంచమీపర్వకాల, మందు ఋషిపంచమీవ్రతం బాచరించి
ధారవోయుము వారికిఁ దత్ఫలంబు, నుడిగి దాన రజోదోష మొదవు ముక్తి. 301

వ. అని చెప్పుటయు దేవశర్మ సంతుష్టమానసుం డై తనగృహంబునకుం జనుదెంచి సతీయుతుం డై నిజమందిరంబున గోమయంబుచే మండలంబు గావించి యందుఁ గుంభంబు స్థాపించి దానిపైఁ బాత్రంబు నుంచి యందు ఋషిధాన్యంబు సుపూర్ణంబుగాఁ బోసి యందు యజ్ఞోపవీతంబును హిరణ్యఫలంబులను నునిచి కల్పోక్తవిధానంబున నచ్చట సప్తర్షులను స్థాపించి యావాహనాదివిధులచేఁ బూజించి ఋషిధాన్యంబు నైవేద్యం బొనరించి కథాశ్రవణంబు గావించి. 302

క. సప్తర్షులార మీరలు, తృప్తులయి మదర్చనమున నే నిచ్చెడియీ
సప్తార్ఘ్యంబులఁ గైకొని, ప్రాప్తరజోదోష ముడుపుఁ డవ్యాజకృపన్. 303

వ. అని ప్రార్థించి సప్తర్షులకును సప్తార్ఘ్యంబు లొసంగి తత్పూజాద్రవ్యం బంతయును సప్తర్షిప్రీతి గలుగ భావించి ఘృతపాత్రదక్షిణాసహితంబుగా బ్రాహ్మణులకు సమర్పించి యాదినంబు ఋషిధాన్యంబుచే నేకభక్తంబు గావించి స్వకృతఋషిపంచమీవ్రతఫలంబుఁ దనజననీజనకులకు ధారవోసె. 304

క. అంతట వృషభము శునియును, నంతర్ధానంబు నొంది యతిమానుషదే
హాంతరములతోఁ జనియె న, నంతపథంబునను దివికి నందఱుఁ జూడన్. 305

ఆ. చాన లీవ్రతంబు సలిపినయెడ రజో, దోష మెడలి గళితదురిత లగుచు
ననుభవించి యిహామునందు సౌఖ్యము లెల్లఁ, జనుదు రంతమందు స్వర్గమునకు. 306

క. అని తెల్పుటయును బార్వతి, విని సంతోషమును బొంది విశ్వేశ్వరునా
జ్ఞను గొని చనియెను మఱియును, వినిపించెదఁ గొన్నిధర్మవిషయము లింకన్. 307

సీ. నారదుఁ డొకనాఁడు ద్వారకాపురమున, కరుదెంచి కృష్ణుని నాదరమున
దర్శించి పారిజాతప్రసూనంబును, నర్పించి యతనికి నరిగె దివికి

నంతట మఱచి సత్యను గృష్ణుఁ డాపుష్ప, ములు తెక్కనిజపత్నీలకొసంగె
నది విని సత్రాజిదాత్మజ యనవత, వదన యై లోలోన వగచు చుండ
గీ. నపుడు కృష్ణుఁడు చనుదెంచి యామెకడకుఁ, దన్ముఖంబును వీక్షించి తలిరుఁబోఁడి
నిన్నుఁ గన నేదొ చింతించు చున్నపగిదిఁ, గానఁబడు చుంటి వేమి తత్కారణంబు.

చ. అనవుడు సత్యభామ కనకాంబరధారి భవన్మనఃప్రియాం
గన ననుకొంచు నింతదనుకిన్ ముద మొందుచు నుంటి నేను నా
మనమునఁ బారిజాతకుసుమంబుల నిచ్చెడివేళ నీవు నీ
వనితల కంతయున్ దెలిసె వాస్తవ మంచు వచించి యేడ్చెడిన్. 309

ఉ. అంతటఁ గృష్ణుఁ డామెహృదయంబు గ్రహించి వరాంగి దీనికై
చింతిల నేల స్థాపనముచేసెదఁ జూడుము నీనికేతనా
భ్యంతరమందు నీసవతు లందఱకున్ దలవంపు లేర్పడన్
వింతగఁ గల్పవృక్షమునె వేడుకమాటలు గావు నావుడున్. 310

ఆ. ప్రమద మొదవ సత్యభామ వికస్వర, వదనపద్మ యగుచు వంచికొనిన
శిరము నెత్తి చూచెఁ బురుషోత్తమునివంక, హరి ప్రసన్నహృదయుఁ డగుచు నంత.

క. స్మరియించె నెదను దార్క్ష్యుని, స్మరియించినమాత్రముననె చనుదెంచి ఖగే
శ్వరుఁ డెదుట నిలిచె శౌరికిఁ, బరమానందమున భక్తిపరవశుఁ డగుచున్. 312

— కృష్ణుఁడు కల్పవృక్షంబుం దెచ్చుట —

సీ. అంతటఁ బుండరీకాక్షుఁ డధిష్ఠించి, పతగనాథుని సత్యభామతోడ
సత్వరంబుగ నేఁగి స్వర్గంబునకుఁ గల్ప, వృక్షంబుఁ బెకలించి వేళ్లతోడ
దానిని దార్క్ష్యునిపై నుంచికొని యరుదెంచుచుండఁగ నాదితేయు లెల్ల
శౌరితో యుద్ధంబు సలుపఁ జాలక భయం, పడు చుండఁగను వజ్రపాణి కనిసి
గీ. వైనతేయునిపై వైచె వజ్ర మెత్తి, గరుడుఁ డద్దానిద్రేటును సరకుగొనక
ఛిదురమునకు నగౌరవం బొదవు ననెడి, తలఁపుచే వీడి యొకయీఁక తరలిపోయె.

వ. తద్వజ్రప్రహారంబువలన మయూరకుక్కుటచాషను లనుమూఁడుపక్షులు జనియించె.

గీ. అల్లు కృష్ణుఁడు ద్వారక కరుగుదెంచి, సత్యభామ వసించెడిసదనమందు
ఘనముగను బాదుకొల్పె నాకల్పతరువు, సమధికానందమును జెంద సత్యభామ. 315

—: సత్యభామ తులాపురుషదాన మొసంగుట :—

సీ. అంతట నొక్కనాఁ డరుదెంచి సురమౌని, సత్యభామ వసించుసదనమునకు
నామెపై భవమును నభినుతింపఁ దొడంగ, నెద నమితామోద మొదవ సత్య
సంయమీశ్వర జన్మజన్మంబునకు నాకు, నిట్టికల్పద్రుమం బిట్టిపతియుఁ
బ్రాప్తింపఁగలుగునుపాయ మే దేనియు, నానతి మ్మనుడు ని ట్లనియె మౌని

గీ. బుద్ధిమతి యిచ్చునెడఁ దులాపురుషదాన, మామతిల్లు భవద్వాంఛితార్థసిద్ధి
యనుడు నాయమ నారదముని కొసంగెఁ, గల్పతరుకృష్ణులకుఁ దూఁగుకాంచనంబు.

క. అది గైకొని నిర్జరముని, త్రిదివంబున కరిగె నంత రేకొన హర్షం
బెదలోన సత్య యాత్మా, భ్యుదయమునకు మురిసికొనుచు నుత్సాహమునన్. 317

క. హరిని గనుంగొని ప్రాణే, శ్వర నిన్నొకమాట యడుగ వాంఛ జనించెన్
గరుణించి చెప్పెదవె నా, కరమర యిసుమంత లేక యడిగినదానిన్. 318

చ. అనవుడుఁ గృష్ణుఁ డిట్లనియె నంబుజలోచన నాకితంబినీ
జనములలోన నీవు గడుఁ జక్కనిదానవు ప్రాణమెత్తుగాఁ
గనుఁగొను చుందు ని న్నెపుడుఁ గాంక్ష జనించిన నీకు దేని నై
నను నుడువంగ నీయఁగ నొనర్పఁగ నేను నిరాకరింతునే. 319

గీ. అడుగుము లతాంగి సంశయం బుడిగి నీవు, చెప్పఁదగనిది యనుచును జేయరాని
దనుచు నీయంగఁ గూడని దనుచు నొకటి, నీయెడల లేదు సుమి నాకు నిక్కువముగ.

—: సత్యభామాపూర్వజన్మ వృత్తాంతకథనము :—

సీ. అనుటయు సత్య యి ట్లనియె జనార్దన, మానవజాతిజ నైన నాకు
దేవతలకును బ్రాప్తింపనిభాగ్యంబు, ప్రాప్తింప నేమి కారణమొ చెపుమ
సకలలోకారాధ్య చరణారవిందుఁడ, వీ వెఱుంగనిది యే దేనిఁ గలదె
నావుడుఁ జిఱునవ్వు నవ్వి గోవిందుఁడు, ప్రేయసి యట్లె చెప్పెదను వినుము

ఆ. మున్ను కృతయుగాంతమున నుండె మాయాపు, రంబునందు నొక్కబ్రాహ్మణుండు
దేవశర్మనామధేయుఁ డాత్రేయగో, త్రాన్వితుండు రవ్యుపాసకుండు. 321

క. అతనికి గుణవతి నాఁగను, సుత యొక్కతె యుండె సకలసుగుణగణాలం
కృత యగునాకన్యక నా, క్షితిదేవుఁడు చంద్రుఁ డనెడిశిష్యున కొసఁగెన్. 322

ఆ. అట్లు కన్య నొసఁగి యాబ్రాహ్మణుఁడు పుత్ర, రహితుఁ డగుట నాత్మగృహమునందె
కుతుకమునను నుంచికొనియె నల్లుని నాతఁ, డుండె మామయింట యోగ్యముగను.

సీ. అంతట నొక్కనాఁ డాయిర్వురును నిధ్మ, ములకు నై యొకవనంబునకు నేఁగి
చరియించు చుండ నచ్చట నొక్కరాక్షసుం, డరుదెంచి వారల నాహరించె
నపుడు వారికిఁ బ్రాప్తమయ్యె వైకుంఠంబు, భాస్కరోపాసనాఫలము గాఁగ
నన్ను బొందుదురు వైష్ణవశైవగాణప, శాక్తేయసౌరులు శాశ్వతముగ

గీ. శక్తిశివవిష్ణుగణపభాస్కరులు నాఁగ, నేనుపేళ్లను బరగుదు నే నొకండ
వారు నాకంటె భిన్నులు గారు దేవ, దత్తుఁ డొకఁడె పుత్రాదిశబ్దములఁ గొనఁడె.

సీ. తరువాత గుణవతి తనతండ్రియును దన, భర్తయుఁ జచ్చినవార్త యెఱిఁగి
కన్నీరు గార్చుచు గట్టి నేడ్చుచు నేల, వ్రాలి వాతాహతరంభవోలె

దుఃఖించి దుఃఖించి తుదకు దుఃఖముచేతఁ, గిలిగెడిలాభంబు గానఁబడమిఁ
దెలిసి దెచ్చికొని వారలకుఁ గావింపంగఁ, దగినట్టికర్మ మంతయును జరిపి

గీ. నాపదంబులపై నెమ్మనంబు నిల్పి, కాయ ముడిగెడిదాఁకను గార్తికవ్ర
తంబు సేయుచు వృద్ధ నై తానమాసి, వేళ నొకనాఁడు గంగలో విడిచె మేను.

ఆ. అట్లు మేను విడిచి యామె దనాకుఁ ఆమంద, కార్తికవ్రతాధికత్వమునను
దేవయాన మెక్కి దివ్యవైభవముతో, నేఁగుదెంచె మత్సవిగాపమునకు. 326

క. చనుదెంచినయా కాంతను, గనుఁగొనినక్షణంబునంద కలిగెను నాకున్
మనమున నమితప్రేమము, గని మాయింది రయు నొందఁగను విస్మయమున్.

సీ, అంతట బ్రహ్మాదు లరుదెంచి నను భూమి, నవతరింపఁగఁగోర నట్టితఱిని
నే నేఁగుదెంచితి నిలకు నాపరివార, వర్గంబు నాతోడ వచ్చె నిటకె
త్వత్పిత యైనసత్రాజిన్నసుంధరా, ధీశ్వరమాళి యె దేవశర్మ
యాదవగణమె నాయతిముఖ్యసహచర, సంఘ మక్రూరుండె చంద్రశర్మ

గీ. గుణవతివి నీవె త్వద్గృహాంగణమునందు, నిప్పు డుండినకల్పమహీరుహంబె
మున్ను నాయాలయద్వారమునను నీవు, మొలక లెత్తంగ నాఁటినతులసి చూవె.

సీ. మఱియును గార్తికమాసంబునను నీవొ, నర్చినదీపదానంబువలనఁ
జేకుఱె నీ కిట్టిసిరలక్ష్మి పతిరూప, మున నన్ను భావించి మనములోన
నర్పించుటను గార్తికాచరితవ్రత, ఫలము నాకైతివి భార్య వీవు
కార్తికవ్రతమును గావించుటను మేను, విడుచుదాఁకను దీక్ష విడువకుండఁ

గీ. కలుగ దీక నెప్పటికిని నిక్కముగ నీకు, మద్వియోగంబు కార్తికమాసమందు
నాచరించెడివ్రతమున కధ్వరములు, స్నానదానంబు లేవియు సాటి గావు. 329

క. అని తెల్పుటయును సత్యా, వనజేక్షణ యిట్టు లనియె వల్లభ నాకున్
వినిపింపుము విశదంబుగ, వినఁ గార్తికమాసమహిమ వేడ్క జనించెన్. 330

— కార్తికమాసమాహాత్మ్యకథనము. —

వ. అని యడుగుటయు వికసితవదనుం డై కృష్ణుండు సత్యభామ కి ట్లనియె. 331

సీ. శంఖాసురుం డనుజలధిసూనుఁ డొకండు, కలఁడు ము న్నిలలోన ఘనబలుండు
వాఁడు జయించి దేవతల నెల్లను దత్త, దధికారపదముల నాక్రమింపఁ
దద్భయంబున దేవతలు స్వర్గమును వీడి, సరగునఁ జని మేరుశైలమునకుఁ
దద్గుహాభ్యంతరస్థలములందు వసించి, యారగించుచు నుండ హవ్యములను

గీ. శంఖుఁ డపుడు సుపర్వులశక్తి యుడుగ, ధ్వంస మొనరింపవలయు వేదముల ననుచు
నెంచి మదిలోనఁ జక్రి నిద్రించుతఱిని, నజుని దండించి వేదంబు లపహరించె. 332

క. అప్పుడు వేదము లన్నియు, నప్పలలాశనునిఁ జూచి యడలుచు జలధిన్
గుప్పునను దూఁకి ప్రాణము, లప్పటికిం గాచుకొనుచు నచ్చట నుండెన్. 333

గీ. అంత శంఖుఁడు వేదంబు లబ్ధిలోనఁ, బఱుట గమనించి వానిని బట్టికొనఁగ
నాత్మలో నెంచి వారిధియందుఁ జొచ్చి, తోడఁగె వెదకంగఁ గడలినల్గడలయందు.

సీ. అప్పుడు వానియుద్యమము ధర్మమునకు, హాని గల్గించెడునట్టి దగుట
భయపడి బ్రహ్మ సుపర్వులతోఁ గూడి, కై కొని పూజోపకరణములను
గార్తికశుక్లపక్షమున నేకాదశి, నాఁ డేఁగి దానవాంతకునికడకు
నర్చించి తచ్చరణాంబుజంబుల యథా, విధిగ స్తోత్రంబు గావించు చుండ

ఆ. జలధిలోన శేషశయ్యాతలంబునఁ, బండి నిద్ర నొంది యుండుశౌరి
కనులు విచ్చి చూచి వనజాసనాదుల, నిట్టు లనియె హర్ష మెసక మెసఁగ. 335

సీ. అజముఖ్యులార మీ రాచరించినపూజ, కపరిమితానంద మయ్యె నాకుఁ
గార్తికశుక్లపక్షసమాగతై కాద, శీనిశాతుర్యాంశశేషమందు
మీరు మేల్కొల్పినతీరున నెవ రేని, నను మేలుకొల్పిన నాకు వారె
పరమాప్తులై నట్టిభక్తులు సతతంబు, నుందురు వారు నే నుండుచోట

గీ. శ్రుతిహారుండై నశంఖుని హతము చేసి, యిచ్చెదను మీకు వేదము లిదియుఁగాక
కార్తికమాసమున నుదకంబునందు, విశ్రమింతుము నేనును వేదములును. 336

క. కావునఁ బ్రాతస్స్నానము, గావించినయెడలఁ గార్తికమున నఖిలయ
జ్ఞావభృథస్నానంబును, గావించినఫలముఁ జెందఁగలుగును వారల్. 337

సీ. కార్తికవ్రతమును గావించువారిని, నాకడఁ జేర్పు మంతమున శక్ర
కార్తికవ్రతమును గావించువారికిఁ, గలుగనీయకుము విఘ్నములు శమన
కార్తికవ్రతమును గావించువారికి, నర్ధిల్లఁజేయు మన్వయము వరుణ
కార్తికవ్రతమును గావించువారికి, నెన లేనియైశ్వర్య మిమ్ము ధనద

గీ. కార్తికస్నానదానాదికరులు మత్స, మాను లగుట జీవన్ముక్తులై నవార
ప్రతిదినంబును వారిదర్శనము చేయు, నట్టివారును ననుఁ జేరునట్టివార. 338

క. అని చెప్పి మత్స్యరూపం, బును దాల్చి యంతరిక్షముననుండి రయం
బునఁబడియె వింధ్యకానన, మున నర్ఘ్యము నొసఁగుకశ్యపునియంజలిలోన్. 339

సీ. అంతటఁ గశ్యపుం డామత్స్యమును గొని, తనకమండలుజలంబునను విడిచి
యాజలంబును మించి యది యుండుటను జూచి, యొక్కహ్రదంబున నుంచి దాని
హ్రదజలంబును గూడ నది మీఱుటను జూచి, కడలిలోపల దాని విడిచిపెట్ట
నంత వృద్ధిని జెంది యామీనము పయోధి, యంతయుం గూడను నాక్రమించి

గీ. జలధిలో నున్నశంఖుని సంహరించి, తిరిగి నిజరూపమును దాల్చి సురలు వెంట
నరుగుదేరఁ బ్రయాగమునందుఁ జేరి, దర్శనం బిచ్చి బ్రహ్మర్షితల్లజులకు. 340

సీ. మునులార మీ రెల్లఁ జని శీఘ్రముగ సము, ద్రములోనఁ బడినవేదముల నెల్ల
వెదకి కై కొని రండు కొద్దువ లేకుండ మీ, రరుగుదెంచెడిదాఁక సురలతోడ

నుండు నే నీస్థలమం దని యానతీ, య్యఁగి మౌను లెల్లఁ దదాజ్ఞ నడచి
చని నిజబ్రహ్మవర్చసబలంబునఁ జొచ్చి, యుదధిలో వేదముల్ వెదకి తెచ్చి

గీ. యచ్యుతున కప్పనముచేసి రది మొదలుగ, నెవ్వ రెవ్వరు తెచ్చిరో యెంత యెంత
యంత కంతకు వారు వా రైరి ఋషులు, దాన సంతుష్టహృదయుఁడై దానవారి.

గీ. వేదముల నిచ్చె బ్రహ్మకు విధి గ్రహించి, హర్షమున వాని నెల్లను సర్వమేధ
యాగసంకల్ప మొనరించి యాక్షణంబ, సలిపె హయమేధమును జగచ్ఛ్లాఘ్యముగను.

సీ. హయమేధసవనాంతమందు దేవతలును, బ్రహ్మర్షులును మురారాతి కెరఁగి
స్వామి నిల్పె భవత్ప్రసాదంబుచేత వే, దములును దత్ప్రోక్తధర్మములును
గాపించె బ్రహ్మ యాగంబు నిచ్చట వేద, విహితంబుగను లోకవిశ్రుతముగఁ
గావున నీప్రయాగము భుక్తిముక్తిప్ర, దం బగుతీర్థరాజంబు గాఁగ

గీ. వరము దయచేయు మని వేఁడ వాసుదేవుఁ, డమితసంతోషమున నట్ల యగుటకాక
ప్రాప్త మగును బ్రహ్మక్షేత్ర మనెడిప్రథయు, నీప్రయాగంబునకు నని యిచ్చె వరము.

సీ. రవివంశజుఁడు భగీరథుఁ డిచ్చటికిఁ దెచ్చె, గంగను దానితోఁ గలియు యమున
నివసింతు బ్రహ్మతో నే నిచ్చటనె సుర, లందఱు మాతోడ నుండు రిటనె
యిచటఁ జేసెడిధర్మ మే దేనియును గోటి, గుణిత మై చేర్చు వైకుంఠమునకు
నిట శరీరత్యాగ మెవరు గావింతురో, వారు నాతనువులోఁ జేరువార

గీ. మాఘమున సూర్యుఁ డుండంగ మకరమందుఁ, గార్తికంబున రవి తులాగతుఁడు గాఁగ
నిచటఁ జేయఁ బ్రాతస్స్నాన మెవ్వ రేని, గర్భనరకనివాసంబు గనరు వారు.

గీ. అన్యతీర్థంబులందు దశాబ్దములకు, సిద్ధి నొందెడితప మిందు సిద్ధి నొందు
నొక్కదివసంబుననె దీనియుత్తమత్వ, మింతకంటెను మీకు నే నేమిచెప్ప. 345

క. ఈతీర్థము గనినంతనె, పాతక మంతయు రవిప్రభాస్పృష్టతమో
వ్రాతముకైవడి భస్మీ, భూతం బగు నింక నేల భూరివచనముల్. 346

క. అని చెప్పి యదృశ్యత్వం, బును బొందె లతాంగి వినుము పూర్ణంబుగ నే
వినిపించువాఁడఁ గార్తిక, మున నున్నమహత్త్వ మెల్లఁ బూజ్యం బగుటన్. 347

గీ. మాధవునిఁగూర్చి కార్తికమాసమందు, నాజ్యదీపంబు వెలిఁగించునట్టివారు
పడయుచుందురు సులువు గాఁ బ్రతిదినంబు, నశ్వమేధంబు గావించినట్టిఫలము. 348

సీ. మున్ను త్రేతాయుగంబున నుండె వైకుంఠుఁ, డనెడిబ్రాహ్మణుఁ డొక్కఁ డవనియందు
నతఁడు కార్తికమాసమందు గోవిందుని, యెదుట దీపము వెట్టి యింటి కరిగె
నటమీఁద నొకయాఖు వరుదెంచి తద్దీప, వర్తిని ద్రోసి యావలకు మొదటఁ
ద్రావఁదొడంగఁ దత్పాత్రస్థితఘృతంబు, వెలుఁగఁజొచ్చెను వర్తి వెగ్గలముగ

గీ. నప్పు డాజ్వాల కాయాఖు వాఁగలేక, పఱవ నొక్కబిలంబులోపలికి దానిఁ
గఱచె నచ్చో నున్నయొకభుజంగంబు విడిచె, నంతఁ బ్రాణంబులను నాఖు వాక్షణంబ.

సీ. అంతట యమదూత లరుదెంచి దానిని, బంధించి గట్టిగాఁ బాశములను
గొనిపోవఁగను నంతకునిసన్నిధికిఁ బ్రయు, త్నము సేయుచుండ నత్తరుణమందుఁ
జనుదెంచి శీఘ్రంబుగను విష్ణుభటులు త, త్పాశంబులను ద్రెంచి పాఱవైచి
దాని నుంచికొని విమానంబునను బోవఁ, గడఁగుచు నుండ నక్కాలభటులు
గీ. దూరముగ నిల్చి భయమున దోసిలొగ్గి, శౌరిభటులార యీపాపి సలిపినట్టి
పుణ్య మేమియొ విన మాకు బుద్ధి గలిగెఁ, జెప్పుఁ డని వేడ వారలు చిత్తగించి.
ఆ. కాలభృత్యులార యాలకింపుఁడు కార్తి, కమున విష్ణుమందిరమునఁ బెట్టి
నట్టిదీపవర్తి నాజ్యాశ నెగఁద్రోయ, దాన విష్ణుపదము దీని కొదవె. 351
గీ. ఇచ్ఛ లేకుండినను విష్ణుగృహమునందు, దీపము జ్వలింపఁజేసినఁ బాపరాశి
యంతయును నశించి వైకుంఠ మబ్బు నింకఁ, దెలుపఁదరమె యిచ్ఛాకృతదీపఫలము.
క. ఘృతదీపముఁ బెట్టిన న, చ్యుతాలయంబునను జాలు నూర్జంబున స
ద్గతి గలుగ నేల వ్రతములు, క్రతువులు తీర్థాటనములు శ్రమదాయకముల్. 353
గీ. మాధవునిఁగూర్చి కార్తికమాసమందుఁ, బెట్టునెడ దీపమును వారు కట్టకడకు
నరుగుదురు విష్ణుపురమున కధ్వరములు, సలుపువారలు పోదురు స్వర్గమునకు. 354
క. అని చెప్పినూఖువుం గొని, చని రచ్యుతధామమునకుఁ జయ్యన నంతన్
మనుశతము గడుచుదాఁకను, ననువుగ నాయూఖు వుండి యచటనె పిదపన్. 355
క. జనియించి మేదినీతల, మున రాజేంద్రునినిశాంతమునఁ గన్యక యై
కని నానాసౌఖ్యంబులు, గొన కొందెను విష్ణుకృపను గోలోకంబున్. 356
క. ధరణిని రాధాదామో, దరులను బూజించుచును వ్రతం బూర్జమునన్
దురితాత్ము లేని చేసినఁ, బరిశుద్ధిని జెంది ముక్తిఁ బడయుదురు తుదిన్. 357
క. భూమిసురున కూర్జంబున, నేమాత్రం బేని దాన మిచ్చిన రాధా
దామోదరసంప్రీతిగ, నామతిలెడిపుణ్య మక్షయము దాతలకున్. 358
గీ. ధాత్రిలోపల మున్ను త్రేతాయుగంబు, నందు సౌరాష్ట్రదేశమునందు శంక
రుం డనుజఘన్యజుం డొకఁ డుండె నుండె, నతని కొక గేహిని కలిప్రియాభిధాన. 359
సీ. ఆయింతి కాముకి యై యొక్కజారునిఁ, జేపట్టి వానితోఁ జేరి సతము
సరససల్లాపముల్ సలుపుచు సెవ రైనఁ, జూతు రేమొ యటన్నభీతి విడిచి
చరియించు చుండ స్వేచ్ఛావిహారంబు గా, నది చూచి తద్భర్త యాగ్రహింపఁ
గలహించు చును బ్రతిక్షణమును వానితో, నతనిపోరు మఱింత యధిక మగుట
గీ. మగని నెట్లేని వధియింప మనసులోన, నాపె చింతించి యొకరేయి నతనిరొద్దఁ
బండుకొని వాఁడునిద్రించు చుండుతఱిని, గత్తిచే దచ్ఛిరంబును గత్తరించె. 360
క. అంతట నది యంతయును విని, సంతోషముతోడ వచ్చి జారుఁడు చెలి య
భ్యంతరము తొలఁగె నిపుడు మిత్రక్రీ గలితవిలాసములఁ దేలుకాలము వచ్చెన్. 361

క. అని పలికి జారవాక్యము, లను ధైర్యముగొల్పి గావిలాసినిత్రోసెన్
జననింద సరకుసేయక, యనుదినము సుఖాబ్ధి నోలలాడెం దొడఁగెన్. 362

ఆ. అట్లు కొంతకాల మరుగంగ నొకనాఁడు, చనుచు జారుఁ డొక్కవనమునందుఁ
దనయఘంబు పండె నన నొక్కపులినోటఁ, బడి తపించి విడిచెఁ బ్రాణములను. 363

క. ఆవార్త విని కలిప్రియ, భావమున విషాదవహ్ని భగ్గున మండన్
గావించి రోదనంబును, జీవితమున రోఁత పుట్టఁ జిట్టచివరకున్. 364

ఉ. పావనుఁ డైనభర్తకు సపర్య యొనర్పమి యట్టు లుండ నా
జీవిత మెల్లఁ గీడ్పడఁగఁ జేసితి హింసను జేతులార నా
కేవిధిఁ గల్గు నింక గతు లెక్కడ కేఁగుదు నేమిదిక్కు చీ
తావు లభించునే నిలువ దారిని దప్పినభ్రష్టురాలికిన్. 365

క. దైవము నా కేమని తాఁ, గావించును మేలు వేయికన్నులవాఁ డా
దేవుఁ డెఱుంగఁడె నే నీ, జీవితమునఁ జేసినట్టిచేఁతల నెల్లన్. 366

క. నలువురిలోఁ దలవంపులు, గలుగఁగ నే నిలను బ్రదుకుకంటెను బ్రాణం
బులు విడనాడుట మే లని, తలఁచి సమీపస్థనర్మదానది కరిగెన్. 367

గీ. అరిగి యట్లు కలిప్రియ యందు స్నాన, దానహరిపూజలను జేయుమానినులను
గాంచి వినయంబునను వారికడకుఁ జేరి, యడిగె మీరుచేయునది యేమొ నుడువుఁ డనుచు.

క. అంతట వారలు గని యా, కాంతను ని ట్లనిరి కార్తికవ్రత మిది జ
న్మాంతరకోటికృతాఘం, బంతయు నశియించు నేతదాచరణమునన్. 369

క. సోదరి యిట రాధాదా, మోదరులకుఁ బూజ సేయు చుంటిమి దీనన్
ఖేదవివర్జిత మగుదా, మోదరధామము లభించు నొప్పుగఁ దుదకున్. 370

క. అని పల్కుటయుఁ గలిప్రియ, విని మరణోద్యమము నుడిగి విహితవిధానం
బునఁ గార్తికమాసవ్రత, మును జేయుచు బ్రమండె నొక్కపున్నమనాఁటన్. 371

గీ. అపుడు యమదూత లరుదెంచి యామెకడకు, వేచికొని యుండఁ గొనిపోవ విష్ణుభటులు
శీఘ్రముగ వచ్చి వారలఁ జెదరఁగొట్టి, యాయమను నుంచికొని వ్యోమయానమందు.

క. గోలోకమునకుఁ జని గో, పాలునిసన్నిధిని నిలుపఁ బద్మాక్షుం డా
శీలవతిని గరుణాద్మ, జ్మాలికల నలంకరించి మన్ననచేసెన్. 373

సీ. ఆశ్వినపూర్ణిమ నారంభ మొనరించి, కార్తికపూర్ణిమ గడచువఱకుఁ
గావింపఁగాఁదగుఁ గార్తికవ్రతమును, విను తద్విధానంబు విశదముగను
వ్రతపూర్తిదాఁకను బ్రతిదినంబును శాస్త్ర, విహితంబు లగుకాల్యవిధు లొనర్చి
దామోదరప్రీతిదాయకంబుగను సం, కల్పించి ప్రాప్తోదకంబునందు

గీ. స్నాన మొనరించి ధౌతవస్త్రములు దాల్చి, తిలకము ధరించి శార్ఙ్గినిఁ దులసిఁ గొలిచి
కార్తికపురాణకథ విని కట్టకడకు, నాచరింపంగఁదగు వ్రతోద్యాపనంబు. 374

క. చను వర్జింపఁ బరాన్నము, సుతుఁ బరిగ్రహియుఁ బాహ్నమును బరిత్యజించెన్
మనుజుం డెప్పుడును నందు, వినఁ బరిపూర్ణముగ నీమన వ్రతి యూర్జమునన్.

వ. కార్తికవ్రతస్థునకు క్షుద్రధాన్యప్రేతలక్షణమాషధాత్రీఫలబదరీఫలనారికేళజంబీర పర్యుషితాన్నభూమిజలవార్గ్యజాతిరిక్తరసద్రవ్యకల్యాణసలిలతామ్రపాత్రస్థగవ్యక్షీరనాలికహింగుపలాండుతిలతైలలశునగృంజనగ్రంథిశ్లేష్మాతకాలాబుకపిత్థపతితరజస్వలామ్లేచ్ఛకాకాదిస్పృష్టాన్నదూషితాన్నదగ్ధాన్నశ్వాచితాన్నసూతకాన్నద్వికాలాన్నంబులును శయనంబును స్త్రీసంగకాంస్యభోజనమధ్యమసత్రభోజనంబులును గ్రహగృహంబును వర్జనీయంబులు. బ్రహ్మచర్యంబును సూర్యకాలభోజనంబును పత్రభోజనంబును స్థండిలశయనంబును గ్రహితవ్యంబులు. కూశ్మాండంబున ధనహానియును బటోలంబున స్తైన్యంబును మూలకంబున బలహానియును బిల్వంబున గిలాసంబును నింబకంబునఁ దిర్యగ్యోనిజన్మంబును దాళింబున శరీరనాశంబును బృహతీఫలంబున హరిస్మరణాభావంబును నారికేళంబున మౌర్ఖ్యంబును వృంతాకంబున సుతనాశనంబును మాషంబున దీర్ఘరోగంబును మాంసంబున బహుపాపంబును సంభవించుఁగాన నయ్యవి వర్జనీయంబులు. గోమాంసతుల్యం బగుటచే నుంబియును గోవధతుల్యం బగుటచే గళిందకంబును పాపకరం బగుటచే శింబియును బ్రహ్మఘాతిక యగుటచే బరాతికయును నిషిద్ధంబు లయ్యె.

గీ. విష్ణుసంప్రీతికొఱకు నై విడువఁబడిన, యట్టిద్రవ్యంబును వ్రతాంతమున దొసంగి
యవనిసురునకు భుజియింపనగును విదపఁ గార్తికవ్రతి కద్దానఁ గలుగు మేలు. 377

క. కనుఁగొనినఁ గార్తికవ్రత, మును విధ్యుక్తముగఁ జేయుపుణ్యాత్ములఁ గా
లునిభటులు పాఱిపోదురు, కనుసెడఁ బంచాననమును గజములుఁ బోలెన్. 378

క. త్రికరణకృతంబు లగుపా, తకములు విలయంబు నొందుఁ దక్షిణమునఁ గా
ర్తికమాసమహావ్రతకా, రకులను దర్శించునెడఁ బరాకున నైనన్. 379

వ. కార్తికమాసంబున నేకాదశి మొదలుకొని పూర్ణిమవఱకుం గలదినపంచకంబు విష్ణుపంచకంబు నాఁబడు. 380

క. ఆవిష్ణుపంచకంబునఁ, గావించినపుణ్యమునకుఁ గావు సమంబుల్
భూవలయదాన మిచ్చినఁ, గావించినఁ గ్రతుశతంబుఁ గలుగుఫలంబుల్. 381

క. రాధామాధవసేవా, రాధనము లొనర్చి జాగరము చేసినచో
మాధవపంచకమున ని, ర్బాధకముగ వాఁడు విష్ణుపదమున నుండున్. 382

ఆ. విష్ణుపంచకంబు వివిధపాపంబుల, నడఁచు తీర్థరాజ మగుట నందుఁ
జేయుస్నానమునను జేకుఱు సర్వతీ, ర్థావగాహజనిత మైనఫలము. 383

వ. విష్ణుపంచకంబులో విధివిధానంబున నేకాదశినాఁడు గోమయంబును ద్వాదశినాఁడు గోమూత్రంబును త్రయోదశినాఁడు గోక్షీరంబును జతుర్దశినాఁడు గోదధియును ప్రాశనంబు గావించి పూర్ణిమనాఁడు బ్రాహ్మణసమారాధనంబు చేసి నక్తంబునఁ బంచగవ్యప్రాశనంబు గావింపవలయు. 384

క. చలుపంగ నీషధంబున, గలుగనియెడ నొక్క పాపపరిహారముల్
ఫలమూలహవిష్యాన్నం, బులలో నే దేని గొనుట భుజియింప నగున్. 385

క. తులసీదళములచేతను, జలుపుచు హరిపూజ ప్రతిదినము సలిపెనయేనిన్
జలజాక్షుపంచకంబునఁ, గలుగును హరిరూప మాతనికలుషాత్ములకున్. 386

సీ. మున్ను త్రేతాయుగంబున దండకరుఁ డను, శూద్రుఁ డొకఁడు మహాక్షోణియందు
వాఁడు దుష్టాత్ముఁ డై వచియింపఁగారాని, కలుషంబు లన్నియుఁ జలుపు చుండ
నది సహింపఁగలేక యాతనిబంధువుల్, వెడలఁగొట్టిరి వాని వినయముసని
నంతట వాఁ డుండి యడవిలోఁ బాంథులఁ, గొట్టి తెచ్చిన్న యం గొనుచు నుండె

గీ. నపుడు పాంథులు భయపడి యా పథంబు, విడిచి వేఱొకత్రోవను నడువఁదొడఁగి
రంత దండకరుండు క్షుధార్తుఁ డగుచుఁ, దిరుగుచును విష్ణు నాలయతీరమునను. 387

ఆ. అట్లు చేరి వాఁడు హరిపూజ నచ్చటఁ, జేయు చున్నజనులచెంత కరిగి
మ్రొక్కి వారి కెల్ల నొక్కముద్దయొసంగుఁ, డయ్యలార నాకు ననుచు వేఁడె. 388

సీ. అంతట వా రెల్ల నాతని వీక్షించి, పాపి యియ్యది విష్ణుపంచకంబు
తినఁగూడ దీయేనుదినములలోపల, నన్నంబు నది నరకానహంబు
నినుఁ జూడఁ బాతకి వని తోఁచెడిని మాకు, నిట నుండఁదగదు నీ వేఁగు మింక
ననవుడు నాత్మలో ననుతాప ముదయింపఁ, దనగాథ వారికి వినిచి వాఁడు

గీ. శరణుచొచ్చినవాఁడ మీచరణములనె, యుద్ధరింపుఁడు నన్ను లేకున్న నిటనె
సలిపి యుపవాసములు ప్రాణములను విడుతు, నేను జేసినకీడులకు నిష్కృతిగను.

క. అని పలుకుటయును వా రా, తనియనుతాపమును జూచి తత్పాతకముల్
సన విష్ణుపంచకవ్రత, మును జేయించిరి యథోక్తముగ నాతనిచేన్. 390

ఉ. అంతట వాని కాక్షణమునందె విచిత్రము గాఁగ వచ్చె దై
త్యాంతకరూపధేయ మపు డాతఁడు వ్యోమవిమాన మెక్కి య
త్యంతముదంబునన్ జనియె నభ్రపథంబున నెల్ల వారలున్
వింతగఁ జూచుచుండ దివి నిండ దృగుత్పలమాలికావళుల్. 391

క. గురుదేవవిప్రగోవ్రతి, తరుణీనృపసాధునింద తగ దొనరింపన్
హరిపంచకవ్రతంబును, బరితోషంబున నొనర్చుభక్తాగ్రణికిన్. 392

వ. నరకచతుర్దశీదినంబునం దప్ప నితరదినంబులందుఁ దైలాభ్యంగస్నానంబు గావింపందగదు.

గీ. తగదు భాషింప విప్రనిందకునితోడ, వేదబాహ్యునితోడఁ గువాదితోడ
ఋతుమతీమ్లేచ్ఛపతితదుర్మతులతోడఁ, గార్తికవ్రతదీక్షాధికారయుతులు. 394

గీ. భుక్తిముక్తిప్రదంబు లై భూతలమున, నున్నక్షేత్రంబు లన్నియు నుండు నొక్క
కార్తికవ్రతకారునికాయమందుఁ, గానఁ దద్దర్శనము సర్వకలుషహరము. 395

గీ. ప్రభువునకుఁ గింకరులువోలెఁ బాకశాస, నాదినిర్జరు లెల్లరు ననుపదంబుఁ
గార్తికవ్రతి కంగరక్షకులు గాఁగ, నుందు రాతఁడు విష్ణ్వంశయుక్తుఁ డగుట. 396

క. కనుఁగొన నూర్జవ్రతముం, బొనరించెడివాఁడు ప్రేతభూతాదులు భ
గ్గున మంట మండ మేనుల, వసరుచు శతయోజనములవలకుఁ బఱచుఁ. 397

క. కలుగవు దుస్స్వప్నంబులు, నిలువవు రోగములు మేన నిఖిలాఘములుఁ
దొలఁగి చను నూర్జవిధులను, జలిపెడిపరమార్థవిదుల సందర్శింపన్. 398

వ. కార్తికమాసంబున ధాత్రీపత్త్రిచ్ఛేదంబు గావించె నేని నానానిరయవాసంబు చెందం
గలుగు. కార్తికంబున ధాత్రీచ్ఛాయయందు భుజించె నేని యావత్సరంబును గావించిన
యన్నసంసర్గపాపంబు నశియించు. కార్తికంబున ధాత్రీమూలంబున శౌరి నర్చించె
నేని సకలక్షేత్రంబులందును మాధవుని నర్చించినఫలంబు చేకూరు. 399

గీ. అర్ఘ్యమిడుచు తులాగతుఁడైన తరణిని, సర్వతీర్థంబులును సర్వసవనములును
నిఖిలతాపసులును సర్వనిర్జరులును, ననిశమును నుండెదరు ధాత్రి నాశ్రయించి. 400

గీ. తులసియును నామలకతరుఫలము ద్వార, కోద్భవం బైన మృత్తికయును నెవఁడు
తాల్చుచుండునో మేన సంతతము వాఁడె, యవనియందు జీవన్ముక్తుఁ డనఁగఁ బరగు.

క. తులసీధాత్రీపాదప, మూలమునను బిండదానమును నొనరిచినన్
జలిపినను దర్పణంబును, గలుగుఁ బితరులకు నూర్ధ్వగతులు సతంబున్. 402

వ. ఇంకఁ గార్తికవ్రతోద్యాపనవిధానముం జెప్పెద వినుము. కార్తికశుక్లచతుర్దశినాఁడు
తులస్యుపరిభాగంబునఁ జతుర్ద్వారంబును బుష్పచామరశోభితంబును సుతోరణంబును
నగుమండపంబు నేర్పఱిచి ద్వారంబులందుఁ బుణ్యశీలసుశీలజయవిజయు లనుమృణ్మయ
ద్వారపాలకులం బూజించి తులసీమూలదేశంబున సర్వతోభద్రమండలంబు చతుర్వర్ణ
చూర్ణంబులచేఁ గావించి దానిమీఁదఁ బంచరత్నఫలసహితం బగుకలశంబు నుంచి
దానిమీఁద సువర్ణలక్ష్మీనారాయణులను లోకపాలురను స్థాపించి పూజించి యాదినం
బెల్ల నుపవసించి రాత్రి జాగరంబు గావింపవలయు. 403

గీ. జాగరంబు నొనర్చెడిసమయమందు, నొనరిచిన నృత్యమును గాన మొనరిచినను
జలిపినను వాద్యఘోషంబు శార్ఙ్గికథలు, చదివిన ననంతపుణ్యంబు సంఘటిల్లు. 404

వ. అట్లు జాగరంబు గావించి పూర్ణిమయందు దామోదరప్రీతికరంబుగా వ్రతోపదేష్ట
యగుగురువును దత్కళత్రంబును సపత్నీకు లగుత్రింశద్బ్రాహ్మణులను గాని శక్తి లేని
యెడ సపత్నీకుం డగునొక్కబ్రాహ్మణునిఁ గాని వస్త్రాలంకారాదులచే నర్చించి "యతో
దేవా" యనుమంత్రద్వయంబుచేఁ దిలపాయసహోమంబు గావించి కపిలగోవును బూజా
పురస్సరంబుగా గురువున కొసంగి యెల్లరకును సంతృప్తికరంబుగా భోజనంబు వెట్టి
యావాహితసకలదేవతలకును దులసికిని బునఃపూజ గావించి గురువున కర్చాప్రతిమా
దుల నెల్ల నొసంగి.

సీ. బ్రాహ్మణవంశవర్ధనులార నేను గా, వించినవ్రతము ఫలించునట్లు
శౌరి నాయెడ సుప్రసన్నుండు గాఁగను, నాపాప మెల్లను నాశ మొంద

సంఘటిల్లఁగను సత్సంతతియును వాంఛిత ధనసిద్ధియును నిత్యసుఖమును నాకు
సతతంబు దేహావసానంబునను నేఁ, నిరుపమ ప్రసన్నసాన్నిధ్యము
గీ. నన్నుఁ బ్రాసాదమున్ డెందమునఁ బ్రస్ఫుటముగ నొనర్చి, పరవారల స్నానము భక్తితోడఁ
దాను భుజియించవలయు బానిని జలము, నిత్యము నా జాహ్నవినిను సేవింపవలెనని.
ఆ. సన్మతిగ్రహిలము సన్మిత్రవంశలంబు, సత్కర్మానుబంధము సత్కర్మోడల్లుఁ
గార్తికవ్రతంబు గాంచువారికి, సకలగాత్తులుట నాత్రయమున. 407
క. ఈకార్తికమాహాత్మ్యము, వాకొనను నిను సల్వివారిక నైనఁ
జేకుఱు నూర్ధ్వగతిల, మాకులిమునఁ బాతకంబు లిన్నియుఁ దొలఁగున్. 408
సీ. వనుని సహ్యాద్రిశైలసీమను నదుల్ గిరనెరి, వనములు నెసఁగు పత్తిను మొదలని
లేత్సువంబులు నంది ధర్మదత్తుఁడు నానా, స్నానభక్తిం దైనసంప్రాప్తుఁ దాన్నారా
కై కొని పూజోపచారంబు లొనరించి, హరిగృహమునఁ జనుఁ డిరుచుండగ
నడివ్రాఁవలో నిల్చి నన్ను వైపు సాష్ట్యము, భోదివజేసెడిమేప నొకపిశాచి
గీ. ధర్మదత్తుఁడు వీక్షించి దాని నప్పుడు, గ్రాసముసు దిది హరి నెదఁ దలఁచికొనుచుఁ
జల్లెఁ దులసీవిమిశ్రితజలము దాని, పైని నది దాన విగళితపాప యయ్యె. 409
గీ. అట్లు విగళితపాప యై యా పిశాచి, పూటి పూర్వజననస్మృతి భూమిసురుని
పాదములమీఁదఁ బడి మ్రొక్కి భక్తితోడ, స్వీయవృత్తాంత మిట్లు వచింపఁదొడఁగె.
సీ. ద్విజవర్య సౌరాష్ట్రదేశంబునను భిక్షు, వనుప్రఖ్యుఁ డొకఁడు ముని వని నుండె
నతనికి నే భార్య నై యుంటి నాపేరు, కలహా నాదుర్బుద్ధికారణమున
నొకనాఁడు గూడ నే నొసరింపనై తిని, భాషణంబున నైనఁ బతికి మేలు
కలహించు చుండినతిన నే ననిశంబు, నాబాధ పడలేక నాథవుండు
గీ. వేఱొకర్తను బెండ్లి గావించుకొనఁగ, యత్న మొనరించుచుండ నే నది గని భక్షింగి
గ్రావి విషమును విడిచితిఁ బ్రాణములను, నంతటను గాలకింకరు లరుగుదెంచి.
క. నన్నుఁ గట్టి పాశములచేఁ, గొనిపోవ యమాంతికమునకుం గాలుఁడు నే
నొనరించినపాపములకు, ననువుగ శిక్షింప భటుల కాజ్ఞాపించెన్. 412
వ. అంతట యమభటులు నన్ను నానాదుర్భరనరకయాతనలం గుడిపి విడిచిపెట్టుటయు
నేను మత్కర్మశేషంబునంజేసి నల్గులీయోనియందు జన్మించి స్వవిష్ఠాద నగుచుఁ
గొంతకాలంబును సూకరీయోనియందు జన్మించి విష్ఠాద నగుచుఁ గొంతకాలంబును
బిడాలీయోనియందు జన్మించి స్వజాతాపత్యభక్షిణి నగుచుఁ గొంతకాలంబును గడపి
పంచశతాబ్దంబులనుండి పిశాచదేహాంబుతోడ క్షుత్పిపాసాపీడిత నై తిరుగుచు
నొక్కనాఁ డొక వైశ్యునిదేహంబునం బ్రవేశించి దక్షిణదేశంబున కేతెంచి కృష్ణా
వేణీసంగమతీరంబునందు శివవిష్ణుభృత్యగణంబులచేఁ దచ్ఛరీరంబునుండి నిష్కాసిత నై
దురపిల్లుచు నిచ్చోట దైవవశంబున నిన్నుం గాంచి త్వత్కరక్షిప్తతులసీజలసేకంబున
విగళితపాప నై పూర్వజన్మస్మృతిం బడసి నావృత్తాంతంబంతయు విన్నవించితి.

నన్నీపిశాచదేహంబునుండి యుద్ధరింపు మని ప్రార్థింప ధర్మదత్తుండు కరుణార్ద్రహృదయుండై. 413

గీ. స్నానతీర్థవ్రతాదిసత్కృత్యములచేత, నఘములు నశించు నట్టికార్యములు చేయ
నీపిశాచశరీరమం దెంచి చూడ, లేదు నీ కధికారంబు లేశ మేని. 414

గీ. కాన నీదురవస్థను నేను గాంచఁజాల, కనికి నూర్జవ్రతఫలంబు నొసఁగువాఁడ
నాచరించి నీదోసచయంబు తొల్లి దీనఁ, గలుగుఁ బ్రేతత్వముక్తి నిక్కముగ నీకు. 415

సీ. అని చెప్పి స్నానము జేసి కార్తికవ్రత, మునను బ్రాప్తించినపుణ్యమందు
నర్ధంబు తదుపకారార్థంబు దానికి, శౌరి సాక్షికముగ ధారవోసె
నంతట నది పిశాచాకారముక్తయై, దివ్యరూపంబుతోఁ దేజరిలుచు
ధర్మదత్తునిపదద్వంద్వంబుపై వ్రాలి, ధర్మాత్మ నీదయ ధన్యనైతి

గీ. పాపపాథోధిమగ్ననై పార మొంద, లేక యల్లాడునాకీవు నావ వైతి
యని నుతించుచు నుండంగ నంతలోన, వచ్చె విష్ణువిమానంబు వారికడకు. 416

వ. అంతట నావిమానంబునుండి దిగి వైకుంఠద్వారపాలకు లిరువురు నాపుణ్యవతిని విమానంబుపై నధిష్ఠింపం జేసి యరుగ నుద్యమించుచుండ ధర్మదత్తుండు వారలకు సాష్టాంగప్రణామంబు గావించుటయు వారలు సంతసించి బ్రాహ్మణోత్తమా నీవు కావించిన కార్తికవ్రతపుణ్యార్ధభాగదానంబుచే నీకు ద్విగుణపుణ్యంబు ప్రాప్తించుటయే కాక యీనాతికిఁ బూర్వజన్మాంతరకృతోద్భూతపాతకప్రణాశంబును విష్ణువిమానప్రాప్తియుఁ దేజోరూపప్రాప్తియునుం గలిగె. దానంజేసి యీయమ వైకుంఠమందిరనివాసభాగ్యంబునకుం బాత్రం బయ్యె. నీవును దేహావసానంబున నీయిరువురుభార్యలతోడం గూడి విష్ణుసాన్నిధ్యంబునకుఁ జేరంగలవు. 417

క. ఆరాధింతురొ యెవరు ము, రారిని నిర్వ్యాజభక్తి యామతిలంగన్
వారు కృతార్థులు తత్పద, సారసములఁ గొల్చువారు సన్నుతిపాత్రుల్. 418

వ. విష్ణుభక్తిచే ధ్రువుండు ధ్రువపదంబు నొందంగలిగె. విష్ణునామస్మరణంబుచే జయవిజయులకు విష్ణుమందిరద్వారపాలకత్వముం బడయంగలిగె. 419

సీ. హరిభక్తినిరతుండ వగునీవు బహువత్స, రంబులు హరిమందిరమున నుండి
త్వద్వ్రతపుణ్యంబు తఱుగంగ నిలలోన, జనియించి సూర్యవంశంబునందు
దశరథుం డనియెడిధరణీధవుండవై, భార్యాద్వయంబును బడసి మరలఁ
ద్వత్పుణ్యభాగపాత్రంబైనయీపద్మ, పత్రాక్షి మూఁడవభార్య గాఁగఁ

గీ. దనరుచును విష్ణునిఁ దనూభవునిగఁ బడయఁ, గలిగెదవు దేవకార్యసంఘటనమునకుఁ
బ్రాప్త మగుటకు నట్టిభాగ్యంబు నీకుఁ, గార్తికవ్రతపుణ్యంబె కారణంబు. 420

—: చోళభూపాలవిష్ణుదాసవృత్తాంతకథనము :—

421

వ. ఇంక మహావృత్తాంతములు వినుము.

సీ. మున్ను కాంచీపురంబునఁ జోళుఁ డనియెడి, నెమ్మిపాలుఁ డొక్కఁడు గలఁడు వాని
దత్పరిపాలితత్వమున నాదేశంబు, చోళదేశం బనుస్తుతికి నెక్కె
నాతఁడు కావించి యధికదానంబులు, సలిపి సంఖ్యాతిగసవనములను
తామ్రపర్ణీనదీతటయుగ్మమునఁ బ్రతి, ష్ఠాపించెను సువర్ణయూపములను
గీ. నొక్కదినమున నాభూవరోత్తముండు, చని యనంతశయనమున కేసియ భక్తి
యోగనిద్రాప్రసక్తుఁ డై యున్నపద్మ, నాభునకు దివ్యరత్నార్చనం బొనర్చె. 423
సీ. ఆదివ్యశోభ నాహ్లాదంబుతోడను, గనులారఁ గనుచున్నకాలమందు
విష్ణుదాసుం డనువిప్రుఁ డొక్కఁడు వచ్చి, సాస్తవం బొనరించి శార్ఙ్గధరునిఁ
దులసీదళంబులతోడఁ బూజింపఁగ, నారత్నములదీప్తి యడఁగిపోయె
నంతట భూపాలుఁ డాగ్రహంబును బొంది, భూసురాధమ నీకు బుద్ధి లేదె
గీ. రాజమానంబు లగుదివ్యరత్నములను, దులసిచేఁ గప్పివైచితి తొలఁగె శోభ
యనుచుఁ గ్రోధంబు నొంది బ్రాహ్మణుఁడు రాజ, భక్తి నెఱుఁగనిమాటలు పలుకరాదు.
చ. అనవుడుఁ జోళుఁ డిట్లనియె నగ్రికలస్థుఁడ నన్నగర్వ మొం
దిపఫల మేమి నిస్వుఁడవు నీవు ప్రతుష్టి జనింప శౌరికే
మొనరుపఁగన్ సమర్థుఁడవు యోగ్యత దేనికిఁ గూడ లేనినీ
వనఁదగనట్టిభాషణము లాడిన నైతుకె భక్తపుంగవుల్. 424
క. కనఁబఱచెద నాభక్తిని, గనుఁగొను మని పల్కి నిజనికాయ్యంబునకున్
జనుచెంచి ముద్గలాజ్ఞను, బొనరింపఁగ దీర్ఘసత్రమును దలఁచి మదిన్. 425
సీ. నియమించి యాచార్యునిగ ముద్గలుని వరి, యించి ఋత్విజులుగ ఋషిగణంబు
నారంభ మొనరించె నధ్వరంబును గయా, క్షేత్రంబునను శ్రోత్రపాత్రముగను
విష్ణ్వాలయమునందె విష్ణుదాసుం డుండి, సలుపుచు ద్వాదశాక్షరజపంబు
చేయుచు నేకాదశీమాఘకార్తిక, వ్రతతులసీవనరక్షణములు
గీ. సలుపుచును విష్ణుపూజను సర్వవేళ, లందును స్మరించుచును హరి నాత్మలోనఁ
గడపఁదొడఁగెను గాల మాకరణి వార, లిరువురును విష్ణుకైంకర్యపరత నుండ. 426
వ. ఒకనాఁడు విష్ణుదాసుండు విష్ణునైవేద్యంబు గావింపఁ బాకంబు గావించి తత్పాకపాత్రంబు నొకచోట నుంప నది యదృశ్యంబయ్యె. దాన నతఁ డాదినం బెల్ల నుపవసించి మఱు నాఁడుపాకంబు గావింప నయ్యదియు గతదినంబునంబోలెఁ గానంబడ దాయె. 427
ఆ. అట్లు సప్తదినము లంతరించుటయును, బాకభాండ మతఁడు పద్మనాభు
నకు నివేదనం బొనర్పక భుజియింప, నట్టివాఁడు గాన నట్లె యుండి. 428
ఆ. ఎనిమిదవదినంబునను దానిమర్మంబుఁ, దెలిసికొనఁ దలంచి తేటపడఁగ
మున్నుపోలెఁ బాకమును జేసి తత్పాత్ర, మునిచి పాకవహ్ని యున్నకడనె. 429

తే. దానిం గొనిపోవఁగ నెవఁ, డైనను నీక్షించు నేమొ యని కనిపట్టం
గా నెంచి పొంచియుండెను, గానంబడకుండ నొక్కకడ గోప్యముగన్. 430

సీ. అట్లు గోప్యంబుగా నతఁ డుండఁ బాకశా, లకు నేగుదెంచి పుల్కసుఁ డొకండు
తత్పాకభాండంబుఁ దా నెత్తుకొని శీఘ్ర, ముగఁ బోవుచుండంగ మున్నుపోలెఁ
జూచి శల్యావశిష్టుం డైనవాని నా, విష్ణుదాసుఁడు కృప వెలయ మదిని
నుండు ముందు మటంచు నొకకేక వైచి యా, జ్యము గొనివచ్చుచున్నంతలోన

గీ. నంత్యజుఁడు పరువెత్తి వృద్ధగుట నొక్క చోటఁ బడుటయు విష్ణుదాసుండు వచ్చి
వానిశ్రమ దీర విసరుచు వసనమునను, నొత్తుచును దత్పదంబుల నున్నతఱిని. 431

ఆ. అంత్యజుండు లేచి యట్టిట్టు తిలకించి, వణఁకుచుండ విప్రవరుఁడు తాత
వలదు భీతి తినుము వడ్డింతు నాజ్యము, నని ఘృతంబు వోసె నన్నమందు. 432

సీ. అంతట నంత్యజుం డతనిముందుఁ జతుర్భు, జంబులతో నిల్చి శార్ఙ్గి యగుచు
వత్స సంతసమయ్యెఁ ద్వద్భక్తి కెంతేని, యిచ్చితి నారూప మిపుడె నీకు
రమ్మ వైకుంఠలోకమ్మున కనుచు నా, విష్ణుదాసుఁడు చెంది విష్ణుకళను
నధివసించి విమానమం దెల్లరును జూడ, నద్భుతంబుగ దివి కరుగుచుండ

గీ. నతనిఁ గనుఁగొని దీక్షితుం డైనచోళ, భూవరుం డాత్మలోపలఁ బొడమఁ జింత
స్వగురు వగుముద్గలునిఁ జూచి తొమ్మనుపర్వ, సీవు చేసినపని యెల్ల నిష్ఫలంబ. 433

సీ. నీయాజ్ఞ చొప్పున నేనుఁ జేయుచునుంటి, నవధిశూన్యం బైనయధ్వరంబు
కావించుచుంటి నఖండాన్నదానంబు, హెచ్చుగా దక్షిణ లిచ్చుచుంటిఁ
గోరినవారికిఁ గోరినద్రవ్యంబు, వెదచల్లుచుంటిని గొదువ లేక
సలుపుచు నుంటిని సంఖ్యాతిగంబు గా, గౌరవార్హులకు సత్కారములను

గీ. శౌరి కాఁడాయె నాకుఁ బ్రసన్నుఁ డింత, వఱకును గనుంగొనుము భక్తివలన విష్ణు
దాసుఁ డేఁగెడి వైకుంఠధామమునకు, సవము లెన్నేని భక్తికి సాటి గావు. 434

క. అని వచియించి స్వభగినీ, తనయుని నిజరాజ్యమందు స్థాపించి ప్రజా
వన మొనరింపఁగ మరలన్, జనుదెంచి మఖాగ్నిహోత్రసవిధంబునకున్. 435

—: ముద్గలవంశ్యవిశిఖత్వహేతుకథనము :—

సీ. అగ్నిప్రదక్షిణం బాచరించి తదగ్ర, భాగంబునను నిల్చి భక్తితోడ
దేవ జనార్దన స్థిరముగా నామదిఁ, బాదుకొల్పుము భవత్పాదభక్తి
యని పల్కి మూఁడుమా ర్లాశుశుక్షణిమధ్య, మున దూఁకె నది చూచి ముద్గలుండు
క్రుద్ధుఁ డై తనసిగ కోసి, పాఱఁగవైచె, శిఖలోనఁ దనమాట చెల్లకునికి

గీ. నప్పు డాయగ్నికుండంబునందు శౌరి, షోడమి చోలుని స్వవిమానమునను నుంచి
కొని ముదంబున నేఁగి వైకుంఠమునకు, నాత్మసారూప్యమును వాని కపుడె యొసఁగె.

గీ. అదియె మొదలుగఁ జోలదేశాధిపతులు, రాజభగినీసుతులుగ నేర్పడిరి ..... లాన్వయులు ..... విష్ణు, దాసవోలనసు..... 437

ఆ. విష్ణుభక్తినలన ..... , జెంది తాల్చిరి సుశీలపు..... శీలనామములను శ్రీపతిమందిర, ద్వారపాలకప్రవరుల మేము. 438

ఆ. అని వచించుటయును విని ధర్మదత్తుఁడి, ట్లనియెఁ ..... జయవిజయులగాథ సర్వంబు జనియించె, వేడ్క నాకుఁ జెప్పు 439

వ. అని యడుగుటయు ధర్మదత్తునకు సుశీలపుణ్యశీలు లి ట్లనిరి. 440

— జయవిజయ వృత్తాంత కథనము. —

సీ. తృణబిందుసుతి యైనదేవహూతిక గర్ద, మునిదృష్టిని సర్కముపను ..... గలిగిరి జయుఁడు నాఁగను విజయుండు నాఁ, గను గసిలుండు నాఁ దనయు ..... నందులో జయవిజయాహ్వయు లిరువురు, హరిని గొల్వఁ దొడంగి ..... నటు లుండ నొక్కనాఁ డధ్వరం బొనరింపఁ, దలఁచి మరుత్తభూపు .....

గీ. వార లిరువురుఁ జని తత్సవమున కందు, జయుఁడు బ్రహ్మపద ..... విజయుఁడును బొంది మఖమును విధియుతముగఁ, బూర్తి గావించి .....

ఆ. తత్తదర్హమైనదక్షిణ లర్పించి, గౌరవమునఁ బనుప వారు మరల వచ్చి స్వాశ్రమమున కచ్చోట వేర్వేఱ, సలుప నెంచి విష్ణుసవనములను. 442

వ. అమ్మరుత్తుం డర్పించినద్రవ్యంబును బంచికొనఁ దలంచుటయు నందు జ్యేష్ఠుం డగు జయుండు తద్ద్రవిణంబు రెండు సమానభాగంబులు చేసి యొక్కభాగంబు దానును మఱియొక్కభాగంబు విజయుండును గ్రహింయించునట్లు నిర్ణయింప విజయుం డవల కియ్యకొనక తన కుపలబ్ధం బయినధనంబు దానును జయున కుపలబ్ధం బయినధనంబు జయుండును గ్రహించునట్లు నిర్ణయించె. 443

ఆ. అంత జయుఁడు వాని కడ్డుమాటాడంగ, నాడె విజయుఁ డతని కడ్డుమాట యొకనిమాట వేఱొకరకుండుట నొకనికి, వారి కిరువురకు వివాద మయ్యె. 444

ఆ. అవివాద మంతకంతకు హెచ్చుగా, నపుడు జయుఁడు క్రుద్ధుఁడై శపించె గ్రాహరూప మొందఁగా విజయుని నంత, జయునిఁ దిట్టె వాఁడు సామజముగ. 445

సీ. పిమ్మట వారు ఖేదమ్ము నొంది యమర్ష, సముపలబ్ధము లైనశాపములకుఁ బ్రార్థింపఁ దమస్వామి యగుహృషీకేశుని, నపుడు ప్రత్యక్షమై యచ్యుతుండు మీరు నాభక్తులు మీమాటలు ఋతంబు, లవి త్రిప్ప నాకును నలవి గాదు ప్రహ్లాదవాక్యంబుఁ బట్టి స్తంభంబున, నావిర్భవింపంగ నయ్యె నాకు [illegible]వాక్యంబు ననుసరించి, గర్భవాసశ్రమంబు నేఁ గాంచవలసెఁ [illegible]ఫలముల ననుభవించి, రండు నాసన్నిధానమం దుండ మరల. 446

[illegible] బున నొందె నదృశ్యభావమును వా రంతట [illegible] గను సామజముగను బుట్టి [illegible]. 447

వ. గండకీనదీతీరంబునకుం జొచ్చి వారిస్మృతి గలుగుటంజేసి శీఘ్రంబుగా విష్ణుసన్నిధికిం జేరం
బరితపించుచు నారాయణపాదపద్మనిష్ఠాగరిష్ఠభావంబుతోడం జరుగుచుండ. 448

క. ఒకనాఁడు సామజము కా, ర్తికంబునను దీర్ఘమాఘస్నాహత్తోడను గం
డకిలోనం జొరంగ నచటనె, మకరంబును జొచ్చి పట్టె మాతంగాంఘ్రుల్. 449

క. జలజాక్షుని స్మరియించుచు, సలిలములోపలికి లాగిసాగఁగ నక్రశ్
వెలుపలికి లాగసాగెను, దలఁచుచు వారణము హరిపదంబుల నెదలోన్. 450

ఆ. అట్లు లాగికొనుచు నన్యోన్యమును గ్రాహ, వారణములు రెండు దారుణముగఁ
బోరు సలుపఁ గడచిపోయెఁ గొన్నిదినంబు, లంత నేన్గు డస్సి యాఁగలేక. 451

ఉ. పోయె శరీరమందుఁ గలభూరిబలం బఖిలంబు చిత్తమం
దేయెడ నేని ధైర్య మొకయింతయుఁ గన్పడదాయెఁ బ్రాణముల్
పోయెడివేళ వచ్చె స్మృతి పోవుచునుండె దయాసముద్ర నా
రాయణ నీవె తప్ప నితరంబు శరణ్యము లేదు నా కికన్. 452

క. అని మొఱపెట్టుటయును విని, వనజాక్షుం డేగుదెంచి వైళమ మకరం
బును దునిమి చక్రధారను, గనికర మొదవంగఁ గేలఁ గరిని స్పృశించెన్. 453

క. అంతట గజనక్రంబులు, వింతగ జయవిజయు లగుచు విష్ణుపురికి న
త్యంతానందం బొదవఁగ, నంతరములయందుఁ జనియె నమరులు పొగడన్. 454

వ. అది మొదలుగా గజనక్రంబులు విముక్తిం గాంచినస్థలంబు హరిక్షేత్రం బనువిశ్రుతింజెందె

గీ. చక్రసంఘర్షమునఁజేసి చక్రచిహ్ని, తంబులుగ నుండె నచటిప్రస్తరము లెల్లఁ
దన్మహాక్షేత్రమహిమంబు తరము గాదు, ప్రస్ఫుటంబుగ వాక్రువ్వ బ్రహ్మకైన.

క. అని నుడివి కలహాతోడను, జనిరి విమానంబు నెక్కి సత్వరరీతిన్
వనజాక్షునిసన్నిధికిన్, మనమున నాశ్చర్య మొదవ తుమ్మెదేవునకున్. 457

గీ. అంతటను గొంతకాల మయ్యవనిసురుఁడు, మాధవధ్యాననిష్ఠానిమగ్నుఁ డగుచు
నుండి ధరలోన నిజసతీయుగముతోడఁ, జనియె నంతంబునను విష్ణుసదనమునకు. 458

—: కృష్ణా వేణ్యాదిన దీజన్మ చరిత్రకథనము :—

సీ. మానిని చాక్షుషమన్వంతరమునఁ బూ, ర్వము సహ్యగిరిశిఖరమున బ్రహ్మ
సంకల్ప మొనరించి జన్నంబు సేయ నూ, ర్జమున రావించి నిర్జరుల నెల్ల
స్వజ్యేష్ఠసతి యైనస్వర రామి సుముహూర్త, సమయంబునకు సర్వసమ్మతముగ
నారంభ మొనరించె నాత్మకనిష్ఠభా, ర్య యగుగాయత్రితో నధ్వరంబు

గీ. నంతటను స్వర యేతెంచి యజ్ఞదీక్ష, గొన్నగాయత్రి నచ్చోట నున్నసకల
దేవతలఁ జూచి క్రోధసందీప్త యగుచు, నెఱ్ఱవాఱంగ నేత్రము లిట్టు లనియె. 459

—: స్వర దేవతల నెల్ల నదులగ శపించుట :—

గీ. పూజ్యపూజావ్యతిక్రమంబును నపూజ్య, పూజయును గలచోటను బుట్టు భీతి
మరణదుర్భిక్షములు మూఁడు మత్పదమున, నిలుపఁగను మీర లెల్లఁ గనిష్ఠ

క. అనుభావ్యము గాకుండఁగ, జన దేనాఁగొకని నూర్ఛిఁ బఱిపినదర్భల
బని పల్కి నిమ్నగలు గాఁ, గను శాపం బిచ్చె నఁటఁ గలనారిలసేన్. 461

గీ. అపుడు గాయత్రి రోషతామ్రాక్షి యగుచు, నోసి దుర్బుద్ధి శపియింప నుచిత మగునె
నీకె భర్తయె పరమేష్ఠి నాకుఁ గాఁడె, యగుము నీవును నిమ్నగ వని శపించె 462

సీ. అంతట హరిహరాద్యఖిలదేవతలును, హాహానినాదంబు లామతిల్ల
దేవి మే మెల్ల నదీరూపములు దాల్ప, లుప్త మైపోవె ముల్లోకములును
శాపం బుడుపు మని స్వరను బ్రార్థింపంగ, నెదను బశ్చాత్తాప మొదవ నామె
యనిమిషులార యజ్ఞారంభమున వినా, యకునిఁ బూజ పని సయ్యె నిట్లు

గీ. కాని నావాక్కు తిరుగదు గాన మీరు, స్వాంశములచేత నిమ్నగ లగుఁడు పొందు
స్వాంశముల నేను గాయత్రి యుపగాత్వ, మొ ది సా తి యనుభూతి నొందఁగలము.

వ. అని పచియించి యూరకుండుటయు నంత స్వస్వాంశంబులచే విష్ణుండు కృష్ణానదీత్వంబును మహేశ్వరుండు వేణ్యానదీత్వంబును బ్రహ్మ కకుద్మతీనదీత్వంబును నిర్జరు లెల్లరును బహువిధనదీరూపంబులనుం బడసి సహ్యాద్రిశిఖరంబునుండి పూర్వవాహినులుగను దత్పత్నులు స్వాంశంబులచేఁ బశ్చిమవాహినులుగను బ్రవహింపం దొడంగిరి. 464

గీ. అందుఁ జేసెడిస్నానదానాదు లెల్లఁ, గార్తికంబున సంతృప్తి గలుగఁ జేసి
త్రిదశసంతతులకు నుద్ధరించు నరుల, నమితపుణ్యఫలప్రదాయకము లగుట. 465

గీ. భూరుహములందుఁ దులసియు ద్వారకాపు, రంబు క్షేత్రంబులందు మాసంబులందుఁ
గార్తికము తిథులందు నేకాదశియును, మత్ప్రియంబులు తత్సేవ మత్ప్రియుండు.

గీ. మత్ప్రసాదంబు గలుగుట మత్ప్రియుండు, బ్రహ్మహత్యాదిఘోరపాపముల కేని
యంతకున కేని భీతిల్లనట్టివాఁడు, వాస్తవముఁ జెప్పితిని నీకు వారిజాక్షి. 467

చ. అనవుడు సత్యభామ మనమందు జనింపఁగ సంప్రమోద మి
ట్లనియెను బ్రాణనాథ కలహంగనకున్ బరదత్తపుణ్యమున్
గొనుటను విష్ణుధామ మొడఁగూడెను దత్తము గానిపుణ్య మే
యనువున నైన రాఁగలదె యావిషయంబు వచింపు మంతయున్. 468

— అదత్తపుణ్యపాపప్రాప్తికథనము :—

క. అని యడుగుటయును గృష్ణుం, డెనయఁగఁ బ్రమదంబు మదిని నిట్లనియెను భా
మిని దత్తంబులు గాకు, న్నను బుణ్యము పాతకమును నరులకు వచ్చున్.

వ. కృతత్రేతాద్వాపరయుగంబులందుఁ బుణ్యపాపభాగంబులను దేశగ్రామకులంబు లొందు కలియుగంబున సంసర్గంబు లేనియెడలఁ గర్తమాత్రంబ పుణ్యపాపఫలంబులం జెందు. సంసర్గాగతంబు లగుపుణ్యపాపంబులవిధంబు వినుము. మైథునంబువలనను నేకపాత్ర భోజనంబువలనను బుణ్యపాపఫలార్ధంబును నధ్యాపనయాజనైకపంక్త్యశనంబులవలనఁ బుణ్యపాపతుర్యాంశంబును నేకాసనైకయానవిశ్వాసాంగస్పర్శంబులవలనఁ బుణ్యపాప

షష్ఠాంశంబును భాషణాస్తవంబులవలనఁ బుణ్యపాపదశమాంశంబును దర్శనశ్రవణధ్యానంబులవలనఁ బుణ్యపాపశతాంశంబునుం బ్రాప్తించు. పరనిందాధికార్యపై శూన్యంబులవలనఁ బరకృతపాతకంబు దనకుఁ బ్రాప్తించుటయేకాక స్వపుణ్యంబు పరున కర్పితం బగు. పుణ్యకర్మకారిచేఁ బత్నీభృతకశిష్యులు గాక పరుం డెవఁ డేని యప్రతిఫలంబుగా సేవ గావించినఁ దత్సేవానురూపంబుగాఁ దత్పుణ్యంబు నాతం డొందు. ఏకపంక్తియందుఁ బలువురు భుజించుచుండఁ బరివేషణలంఘనంబు గావించినవానిపుణ్యషష్ఠాంశంబు లంఘితునకుఁ బ్రాప్తించు. 470

గీ. స్నానసంధ్యాదు లొనరించుసమయమందుఁ, బరుని స్పృశియించు నెడలను ఒరునితోడ భాషణము చేయునెడలను బడయు వాని, నాత్మకృతపుణ్యషష్ఠాంశ మంబుజాక్షి.

గీ. ధర్మ మార్జించుకొనియెడితలపుతోడఁ, బరుల యాచించి ధనమును బడసి దానఁ జేయునెడఁ బుణ్యకార్యంబుల నెందు ద్రవ్య, దాత తత్పుణ్యకర్మనిధానఫలము. 472

గీ. అపహరించి పరద్రవ్య మాచరించె, నేని పుణ్యక్రియలు దాన నించు కేని కర్మఫలమును బొందఁడు కర్త గాన, నపహృతద్రవ్యునకె కల్గు నాఫలంబు 473

గీ. పరునిఋణమును దీర్పకె మరణ మొందె, నేని ఋణమును గైకొన్నమానవుండు పడయు నాత్మధనాన రూపంబు గాఁగ, వానిపుణ్యఫలంబు ద్రవ్యప్రదాత. 474

వ. బుద్ధిమండును ననుమంతయును నుపకరణప్రదుండును బలకరుండును బుణ్యపాపంబులందు షష్ఠాంశంబు నొందఁగలరు. 475

గీ. ప్రజలవలనను బ్రభువును భార్యవలనఁ, బతియుఁ బుత్రునివలనను బితయు శిష్యజనమువలనను దేశికుండును గ్రహించుఁ, బాపపుణ్యక్రియాషష్ఠభాగములను.

క. పతి చిత్తానుగుణంబుగ, సతతము వర్తించుచును బ్రశాంతిమెయి నను వ్రతయయి యుండుకళత్రము, పతిపుణ్యమునందు నర్ధభాగము నొందున్. 477

గీ. ఎవఁడు చేయించుచుండునో యితరహస్త,మునను బుణ్యంబులను వాఁడుపొందుసుకృతఫలములోపల నాలవభాగ మొందుఁ, గర్త శిష్యుఁడు భృతకుఁడు గానియెడల. 478

గీ. వృత్తిభోక్త యొనర్చుసుకృతమునందు, వృత్తిదుఁడు షష్ఠభాగంబు నొనయుఁ దాను వానిచేతను బరునకు నేని తనకు, నేని చేయింపకుండినయెడల సేవ. 479

వ. ఈయర్థంబున నొక్కయితిహాసముం జెప్పెద వినుము. 480

సీ. మును ధరిత్రీతలంబున నుండె నొక్కబ్రా, హ్మణుఁ డవంతీపురమం దతండు బ్రాహ్మణధర్మవిభ్రష్టుఁ డై ధనము సం, పాదించి నీచకర్మములవలనఁ గ్రయవిక్రయమ్ములు గావించుచును నొక్క, నాఁడు మాహిష్మతీనగరి కరిగి నర్మదాతీరంబునను గార్తికవ్రత, మాచరించుచు నుండునట్టిజనులఁ

గీ. గాంచి యచ్చోట వారికిఁ గావలసిన, వస్తువుల నెల్ల నమ్ముచు వారివలనఁ బొందుచును లబ్ధి తత్కార్యములను గనుచుఁ,గడపి యొకకొంతకాలంబు కార్తికమున.

గీ. పూర్ణిమాదినమందు గోభూసురార్చ, నమును సుద్యాపనంబును నెమ్మితోడ దాన
ములును సూర్యాస్తమయకాలమున నొనర్చి, యుక్తదీపోత్సవంబుఁ గన్గొనఁగాంచె.

గీ. త్రిపురదహనంబు హరుఁ డొనరించినట్టి, తిథి యగుట నది యనఘుఁ ప్రశస్తతిథికోటి
నొనరు సురభర్త లెల్ల దీపోత్సవంబు, వానికిని నాకు శోకంబు లేకపోవు. 483

క. హరునకు నాకును భేదముఁ, బరికల్పనముం బొనర్చు పాపులకు నా
చరితము లగు పుణ్యములకు, నరయంగ ఫలంబు లేమి యగు వ్యర్థంబుల్. 484

క. ఆవిధమున నచ్చోటను, గావించెడిపనుల నెల్లఁ గాంచుచు నా సు
దేవుఁడు తిరుగుచు నుండఁగ, గా విషధర మొకటి వానిఁ గఱచి యడంచెన్.

గీ. అంతటను నేలపైఁ బడి యతఁడు విడిచెఁ, బ్రాణముల నప్డు డేగించి యమునిభటులు
కట్టి పాశంబులను వానిఁ గదలకుండ, నీడ్చి కొనిపోయి కాలునియెదుట నిలుప. 486

ఆ. శమనుఁ డెట్టివాఁడు సల్పినపాపము, లెల్లఁ జిత్రగుప్తుఁ డెఱిఁగి చేయు
నానతిచ్చె భటుల కతనిఁ దారుణనర, కాగ్నిలోనఁ గూల్ప నరిగి వారు. 487

క. ఆకలుషాత్మునిఁ గొని చని, యాగాకారం బంట నట లో రౌరవాంబుధి
పాకమునఁ ద్రోయ నయ్యది, జేకొట్టు సుపర్వు లెల్ల శీతలమయ్యెన్. 488

చ. అది కని ప్రేతనేత హృదయంబున భీతియు విస్మయంబునుఁ
గదురఁగ నేగుదెంచి క్షణకాలములో సమవర్తియొద్దకున్
విదితము సేయ సర్వమును విస్మయ మొంది కృతాంతుఁ డేఁటియున్
మదికి స్ఫురింపకుంటయు నొనర్పఁగ ఖేదము నొందు చుండఁగన్. 489

సీ. ఆకాశముననుండి యరుదేర నారదుం, డర్చించి యమ్మౌని నంతకుండు
తనకుఁ గలిగినఖేదమును నివేదింపంగ, నవ్వి యి ట్లనియెను నారదుండు
సమవర్తి యేల విషాదంబు నొందెదు, కార్తికవ్రతపుణ్యగరిమ వినవె
కార్తికవ్రతమును గావించువారిదర్శనభాషణముల నాబ్రాహ్మణుండు

గీ. గతసకలకల్మషుండును నకామలబ్ధ, పుణ్యుఁడును నై నకారణంబునను జేసి
గాసివెట్టంగ నతని దక్షములు గావు, నరకములు వాస్తవముఁ జెప్పినాఁడ నీకు.

గీ. ఆర్ద్రశుష్కాఘముల నిరయమ్మునందు, యాతనలు పొందుకై వడి నార్ద్రశుష్క
పుణ్యములచేత సురలోకమున సుఖంబు, లనుభవించు నరుం డెవఁ డైన గాని. 491

వ. కామకృతపుణ్యపాపంబు లార్ద్రంబు లనియును నకామలబ్ధపుణ్యపాపంబులు శుష్కంబు లనియుం జెప్పంబడియె. అకామలబ్ధపుణ్యు లగువారలకు నిరయదర్శనమాత్రంబు పాపభోగం బగు. 492

క. అని చెప్పి తదనుమతి గొని, చనుటయు దివమునకు నంత శమనుం డావి
ప్రునియొద్ద కరిగి తనతప్పును సైఁపుఁగ వేడి త్రిదివమున కరుగు మనన్. 493

ఆ. అతఁ డిట్టు లనియె నంతక నరకధా, మముఁ జూడ నాకు మది జనించెఁ
జూపు మవలఁ బోదు సురలోకమున కన, యముఁడు నప్డు వాని కాస్థలములఁ జూపె. 494

—: చతురశీతి నరక కథనము :—

వ. ఇది తప్తవాలుకానరకము. దీనిభేదంబు లాఱు. గురుదేవతాగోబ్రాహ్మణాగ్నులను బాదములచే దన్నువారలపాదము లిందు దహియింపంబడు. మఱియు నతిథుల కన్న మొసంగనివారును నిందు నిరగ్దగ్ధు లగుదురు. ఇది యంధతామిస్రనరకము. దీనిభేదంబు లాఱు. ఇందుఁ గామమోహితు లగువారు బాధింపంబడుదురు. ఇది క్రకచనరకము. దీనిభేదంబు లాఱు. ఇందుఁ బత్నీపుత్రాదులకు వియోగము గలిగించువారు ఛేదింపంబడు దురు. ఇది యర్గళనరకము. దీనిభేదంబు లాఱు. ఇందు మహాపాపులు ముద్గరగదాద్యాయుధనిహతు లగుదురు. ఇది కూటశాల్మలినరకము. దీనిభేదంబు లాఱు. ఇందుఁ బరధనదారాపహారులును బరవంచకులును మథియింపంబడుదురు. ఇది రక్తపూయ నరకము. దీనిభేదంబు లాఱు. ఇందు నభక్ష్యభక్షకులును బరనిందకులును బిశునులును బాధింపంబడుదురు. ఇది కుంభీపాకనరకము. దీనిభేదంబు లాఱు. ఇందుఁ బాపాత్ము లెల్లరును దప్తతైలాదులచే నుడికింపంబడుదురు. ఈనలువదిరెండునరకంబులును నకామకృతం బగుశుష్కపాపంబుచేతను గామకృతం బగునార్ద్రపాపంబుచేతను ద్విగుణంబులై చతురశీతిసంఖ్యాకంబు లయ్యె. ద్వివిధ మగుపాపంబు ప్రకీర్ణం బనియు నపాంక్తేయం బనియు మలినీకరణం బనియు జాతిభ్రంశకరం బనియు నుపపాతకం బనియు నతిపాతకం బనియు మహాపాతకం బనియు సప్తవిధం బయ్యె. 495

గీ. కార్తికవ్రతిసంసర్గకారణమున, విగతపాపుఁడ వైతివి విప్ర నీకుఁ
గాంక్షితం బగునూర్ధ్వలోకమున కింక, నేఁగు మన యావ్యయానంబు నెక్కి యతఁడు.

క. చని యక్షలోకమునకుఁ, గని యక్షత్వమును విబుధగణ్యుం డగుచుఁ
ధనయక్షుం డనునామం, బును బొంది కుబేరభృత్యముఖ్యుం డయ్యెన్. 497

వ. గాధిజుం డాతనిపేర నయోధ్యయందు మహాతీర్థంబు నెలకొల్పె. హరిజాగరంబును బ్రాతస్స్నానంబును దులసీసేవనంబును నుద్యాపనంబును దీపదానంబును ననుపంచాంగంబులచేఁ గార్తికవ్రతంబు పూర్తింజెందు. 498

సీ. అని పల్కుటయు సప్రహర్షంబుగను సత్య, భామ యి ట్లనియెను బ్రాణనాథ
కార్తికవ్రతి యేమి కావింపవలయునో, సంకటంబున నున్నసమయమందు
వచియింపు మది విన వాంఛ గల్గెను నాకు, ననవుడుఁ గృష్ణుఁ డి ట్లనియెఁ దన్వి
కార్తికవ్రతమును గావింపవలయును, బ్రతివత్సరము మహాఫలద మగుట

గీ. సక్రమంబుగఁ జేయంగ శక్తి లేని, పక్షమున వీలు గాకుండుపక్షమునను
మదభిధానంబుచే నపమార్జనమును, జేసికొని విప్రసంతృప్తి చేయవలయు. 499

గీ. బ్రాహ్మణులు మత్స్వరూపులు బ్రాహ్మణులకుఁ, దుష్టి గలిగిన నాకు సంతుష్టి గలుగు
నేను సంతుష్టి నొందితి నేని వ్రతము, సఫల మగు నంగవైకల్యసంశయము లేక.

వ. పరదీపప్రబోధనపరిరక్షణంబులవలనను దీపదానఫలంబు చేకూరు. 501

గీ. ఎండులను వీలు లేకున్నయెడల విప్ర, గోపికాశ్వత్థవృక్షసంసేవనంబు
చేయవలయును దానను జెందు వ్రతము, సాంగతను లేనిచో వ్రతభంగ మొందదు.

గీ. అనుటయును సత్యభామ యి ట్లనియె నాథ, బోధివటవృక్షములను గోభూసురులకు
సమము సేసితి వంతటిశక్తి వాని, లోన నెంటనేని పుణ్యము నిచ్చు నేమొ. 503

— పార్వతి దేవతలను వృక్షములుగా శపించుట —

సీ. అనవుడుఁ గృష్ణుఁ డి ట్లనియె వనిత కన్నులు, క్రీడించుచుండగ గౌరితోడ హరుఁడు
సహియింపఁ జాలక సమయమ్ములంబునకు, నమరు లెల్లరుఁ గూడి యగ్ని ననుప
నతఁడు దేగువెంచి క్రీడాంతరాయము సేయ, నద్దాని కీశ్వరుం డనుమతింప
నాగ్రహం బొంది కాత్యాయని శపియించె, నమరుల నెల్ల వృక్షములు గాఁగ

గీ. నంత బ్రహ్మాదు లేతెంచి యమ్మ వేడుకొనఁగ, బ్రహ్మ మొదలుగ వారెల్ల స్థావరములు
దరువు లగునట్లు కరుణించె గిరిజ యపుడె, మొదలుగాను భూరుహములుగా నైరి త్రిదశు లెల్ల.

గీ. ఏను బోధిద్రుమంబుగ నీశ్వరుండు, వటముగాఁ బలాశముగఁ జతుర్వదనుఁ డితర
విబుధు లెల్లరు బహువిధవృక్షములుగ, భామినీ యాదను నెలసిరి యేమి చెప్ప. 505

క. కావునసె వృక్షములకున్, సేవింపం దగినమహిమ చేకూరెను మ
ద్భావమునఁ జలదళంబును, సేవించిన సకలకార్యసిద్ధులు గలుగున్. 506

క. శనివాసరమున మాత్రమె, చను నశ్వత్థమును ముట్ట సతి యీవిషయం
బును విస్మరింపకుము నాఁ, గను సత్రాజిత్తనూజ కౌతుక మొదవన్. 507

గీ. దేవ యేకారణమున బోధిద్రుమంబు, ముట్టఁ గూడదొ ప్రతిదినంబును వచింపు
మాలకింపంగ నభిలాష మయ్యె ననుడు, నెలఁత యనుటయు నవ్వి మాధవుం డిట్టు లనియె.

— అశ్వత్థస్పర్శయోగ్యవారకథనము —

సీ. మానిని క్షీరాబ్ధి మథియించుచుండంగ, దేవాసురులు గూడి దీక్షతోడ
జనియించె మొదట జ్యేష్ఠాదేవి వికృతరూ, పముతోడ నానలఁ గమల వుట్టెఁ
గైకొనంగను నేను గమలను యత్నింప, వీక్షించి నన్నామె యిట్టు లనియె
నొనరించి పరిణయంబును ముందు నాయక్క, కవల నన్ను గ్రహింపు మంబుజాక్ష

గీ. యనుడు నుద్దాలకుం డను నవనిసురున, కిచ్చి జ్యేష్ఠను నేను గ్రహించినాఁడ
నవల లక్ష్మిని నంతట నాద్విజుండు, జ్యేష్ఠతోఁ గూడి స్వాశ్రమక్షితికిఁ బోయె. 509

సీ. అప్పు డచ్చట శిష్యులందఱు వేదాధ్య, యనము చేయుచు నుండ నాస్వనంబు
కర్ణకఠోరంబుగా నుండుటను జ్యేష్ఠ, యచ్చట క్షణ మేని యుండఁగలేక
వల్లభ నే నిందు వసియింప నిది నాకు, సమ్మతం బైనస్థలమ్ము గాదు
నావుడు నాబ్రాహ్మణప్రవరుం డామె, వీక్షించి యింతి నీ వెచట నుందు

గీ. వని యడుగ జ్యేష్ఠ యతని కి ట్లనియె నాథ, వేదఘోషంబు యజ్ఞదానాదివిధులు
దేవతాతిథిగురుపితృసేవనమ్ము, జరుగుచోటులు నాకు నసమ్మతములు. 510

సీ. పరిచారిపరిపేనపరు లుగాదుభూములుం, గిలహాలు జరిగెడినిలయములును
బ్రహ్మహత్యాదిపాపములు చేసెడివారెల్ల, మద్యశాలలు ద్యూతమందిరములు
విప్రుల సుజనుల వృద్ధుల నవమాన, పఱచుచుతావులు పాపపఙ్క్తియిండ్లు
నీతివిహీనులు నివసించునెలవులుం, బారిశుద్ధ్యము లేనిభవనములును

గీ. గోవధము చేయువారలు కుజను లుండు, నాలయములును దుర్భాష లాడునట్లు
ధర్మ మనుమాట వైనను దలఁప కుండు,జనులు గిలధామములు నాకు సమ్మతములు.

క. అనవుడు నుద్దాలకుఁ డా, త్మను మిగుల విషాద మొంది తనకును నా వి
దను నెనసినగౌరవమున, ననఁజాలక నోరు విప్పి దాయము నెదియుఁన్. 512

ఆ. ఆక్షణంబునంద యామెను దోడ్కొని, చనివనప్రదేశమునకు నొక్క
బోధివృక్షమూలమున నుండ నియమించి, మరల వత్తు నసుచు నరిగె నెటకొ. 513

ఉ. అంతటఁ గొంతకాల మట నామె వసించి భవుండు రామిచే
నెంతటిదాఁకనుఁన్ జడిసి యేడిచె గొల్లున మిన్నుముట్ట న
త్యంతకఠోరకంఠమున నయ్యది భార్గవి యాలకించి నా
చెంతకు వచ్చి చెప్పఁగినె చెచ్చెర నేను రమాయుతంబ నై . 514

సీ. అరుదెంచి యాయమదరికి జ్యేష్ఠాదేవి, శోకింపవల దీవు సుంత యేని
యశ్వత్థతరువు మదంశసంభూతంబు, గౌరవార్హం బెల్లవారలకును
దీనిక్రిందను నీవు స్థిరముగా నుండుము, శనివారమున భవత్సమీపమునకు
నియతంబుగను వచ్చు నీచెల్లె లగులక్ష్మి, స్పర్శార్హ మగు నాఁడు చలదళంబు

గీ. దాన నీకును నధికసమ్మాన మొదవు, నని ప్రసాదించి యేఁగితి నాక్షణంబ
కాన శనివారముననె తాకంగఁ జెల్లుఁ, జలదళము లక్ష్మి నాసించుజనుల కెల్ల.

క. ఈకథ నోరులకుఁ జెప్పిన, నాకర్ణించినను నిహమునందు విపాద
వ్యాకులులు గాక కడకుఁన్, వై కుంఠము నొందఁగిలుగువారల వారల్. 516

వ. అనుటయును సత్యభామ యమందానందముం జెంది కృష్ణానుమతినిఁ గా ర్తికవ్రతదీక్షం గై కొనియె. 517

సీ. మునివర యింకను విను మూర్జమాహాత్మ్య, మునుగూర్చియడుగంగిమును గుహాండు
హరుఁడు షణ్ముఖున కి ట్లనియెఁ గుమార యూ, ర్జవ్రతంబున కీల సాటి లేదు
సర్వతీర్థంబులు సర్వదానములు స, ర్వమఖంబులును నొక్కప్రక్క నుంచి
యొక్కవై పున నుంచి యూర్జమాసంబును, దులఁ దూఁచితిని నేను బలముఁ దెలియ

గీ. నపుడు కా ర్తికమాస మున్నట్టికడకు, వంగె ములు దాన నేను దద్వ్రతసమంబు
లేవియును గా వనుచు నిశ్చయించుకొంటి, స్కంద తెలిపితి నీరహస్యంబు నీకు.

వ. కృతయుగంబు బ్రాహ్మయుగంబు త్రేతాయుగంబు క్షత్రియయుగంబు ద్వాపరయుగంబు వై శ్యయుగంబు కలియుగంబు శూద్రయుగంబు. 519

ఆ. కానఁ గలియుగమున స్నానంబు గావింప, జలధి మొదలుగల జలములు దా
గు రైతిఁగిసట్టికోపమఁ బొసఁగెడి, స్నాన మాచరింపు మసియునంతె. 520

వ. కార్తికమాసంబునఁ బ్రాతస్స్నానము మహాపుణ్యకారిణంబు. గాన ముక్తిసులోకప్రాప్తి చేకూరు. స్నానంబు వాయవ్యం బనియు వారుణం బనియు బ్రాహ్మం బనియు దివ్యం బనియుఁ జతుర్విధంబుగాఁ జెప్పంబడియె. గోరజస్స్నానంబు వాయవ్యంబు. సాగరాదిస్నానంబు వారుణంబు. మంత్రస్నానంబు బ్రాహ్మంబు. సూర్యభాస్కర స్నానంబు దివ్యంబు. 521

గీ. స్నానములలోన నుత్తమస్నాన మొకటి, వారుణము చూడ నెవ్వరైనఁ జేయువారు మంత్ర విహితముగ స్త్రీజఘన్యజవృద్ధబాల, షండులు విమ క్రమముగఁ జేయు స్నాన మొప్పు.

గీ. ప్రథితియుఁ దపంబు విద్యయుఁ బాణిపాద, వాఙ్మనసమాయుమము గలవారె తీర్థ ఫలము నొందుదు రన్యులు పడయలేరు, సలిపినను బుణ్యకర్మసంచయము నెల్ల.

ఆ. పడయలేరు తీర్థఫలము నీయేఁగురు, హేతునిష్ఠితుఁడును బాతకియును సంశయాత్మకుఁడును శ్రద్ధావిహీనుఁడు, నాస్తికుఁడును బుత్ర వాస్తవముగ. 524

గీ. ఊర్జమాసంబు సర్వమాసోత్తమంబు, వైష్ణవము గాన సకలదేవతలు గూడ నందు నివసింతు రత్తఱి నాచరించు, దానము లనంతసత్ఫలదాయకములు. 425

సీ. రోమకాలంబున సోముం డనుభవించుఁ బొందును గుచకాలమందు వహ్ని ఋతుకాలమున గ్రహియించుఁ గంధర్వు, లద్దాన ఋతుమతి యైనకన్య నిచ్చిన నది కీడుదెచ్చు గ్రహీతకు, దాతకుఁ దత్పితృవ్రాతమునకు నష్టవర్షయ కన్యను శ్రోత్రియున కిచ్చి, నందునఁ గలఫలం బెందు లేదు

గీ. కాన శాస్త్రంబు గమనించి కార్తికమునఁ, గన్యకాదాన మొనరింపఁగలిగి రేని యుభయవంశంబులను వార లుద్ధరించి, పడయుదురు తాము శాశ్వత బ్రహ్మపదము.

గీ. ధేనువు సరస్వతియును ధాత్రియును మూఁడు, సమఫలంబు గలట్టిదానములు గానఁ గార్తికంబున వాని సక్రమము గాఁగ, నిచ్చువారలపుణ్యంబు నెన్నఁ జాల. 527

వ. శతవృషభదానంబు గోసహస్రదానసమంబు. ఏకయానదానంబు దశవృషభదానసమంబు. ఏకహయదానంబు దశయానదానసమంబు. ఏకగజదానంబు సహస్రహయదానసమంబు. ఏకస్వర్ణదానంబు సహస్రగజదానసమంబు. ఏకవిద్యాదానంబు స్వర్ణసహస్రదానసమంబు. ఏకభూదానంబు కోటివిద్యాదానసమంబు. ఏకాన్నదానంబు సహస్రభూదానాధికంబు. 528

క. అన్నమె యాధారం బై, యున్నది విశ్వముల కెల్ల నూర్జదినములం దన్నప్రదానమున నగు, పున్నెమునకు సాటి గావు పుణ్యము లెవియున్. 529

వ. కార్తికమాసంబునఁ దిలధేనురజతవస్త్రరత్నకంబళతూలికాపాదరక్షాఛత్రప్రచ్ఛాదనపటఫలాదిదానంబులును సద్గతిదాయకంబు లగు. కార్తికంబునఁ బరాన్నంబు వర్జించె నేని ప్రతిదినకృచ్ఛ్రఫలంబును జాంద్రాయణఫలంబునుం బ్రాప్తించు. కార్తికంబునఁ

తైలమధుసేవనకాంస్యభోజనమైథునమాంసభక్షణసురాపానంబులు గావించె నేని రాక్షసయోనిం బొంది షష్టిసహస్రవర్షంబులు విష్ఠానరకంబు ననుభవించి పిదప గ్రామసూకరంబుగా జన్మించు. 530

గీ. ఇందుసూర్యగ్రహణవేళలందు బ్రాహ్మ, ణులకు భూదాన మిచ్చినఫలము నొందు
నూర్జమాసంబునను స్థండిలోర్వియందు, నియమసహితంబుగను శయనించునరుఁడు.

గీ. వేదసమ మైనశాస్త్రంబు లేదు లేఁడు, ధర్మసన్నిభుఁ డైనబాంధవుఁడు లేదు
దైత్యరిపుతుల్య మగు దైవతంబు కార్తి, కమున కీ డైనమాసంబు గానరాదు. 532

గీ. మాధవప్రియ మగు నూర్జమాస మెల్ల, వ్రతవివర్జితముగ నెవ్వండు గడపుఁ
గర్మవిభ్రష్టుఁ డై వాఁడు గట్టకడకు, నుద్భవము నొందు గర్హితయోనులందు. 533

సీ. అబ్ధిని జేరుపుణ్యనది దుర్లభ దుర్ల, భుండు ధార్మికుఁ డైనపుత్రకుండు
తల్లి దుర్లభురాలు తండ్రి దుర్లభుఁడు సా, ధుజనసాంగత్యంబు దుర్లభంబు
కులము సౌశీల్యంబుఁ గలకన్య దుర్లభ, దురితవైముఖ్యంబు దుర్లభంబు
గోమతీనది నొనగూడుస్నానము దుర్ల, భంబు దుర్లభము పాపక్షయంబు

గీ. దుర్లభము దంపతిత్వంబు దుర్లభంబు, పరమపురుషార్థసాధననిరతబుద్ధి
ద్వారకావాసకృష్ణసందర్శనములు, దుర్లభము లూర్జసంసేవ దుర్లభంబు. 534

గీ. రాజసూయాశ్వమేధాధ్వరము లొనర్చి, నట్టిఫల మబ్బుఁ గార్తికమందు విష్ణు
భక్తసేవను నన్యదీపప్రబోధ, మునను బద్మపురాణంబు వినుటవలన. 535

వ. పితృపక్షంబున నన్నదానంబువలనను జ్యేష్ఠాషాఢంబులందు జలదానంబువలనను గలుగు పుణ్యంబు కార్తికంబునఁ బరదీపప్రబోధంబునం జేకూరు. కార్తికంబున నరుణోదయ కాలంబునం జేయుజాగరంబును దిలదానంబును నదీస్నానంబును సాధుసంసేవనంబును దులసీరోపణపాలనపూజనంబులును బ్రహ్మపత్త్రిభోజనంబును మౌనంబును క్షమయును క్షితిశయనంబును యుగార్జితపాపక్షయకరంబులు. మాఘమాసంబునఁ బ్రయాగస్మరణంబును వైశాఖమాసంబున నవంతీస్మరణంబును గార్తికమాసంబునఁ బుష్కరస్మరణంబును మోక్షదాయకంబులు.

గీ. కమలములచేత నెవ్వఁడు కార్తికమున, హరిని బూజింప కుండునో యతనియింటఁ
గమల యుండదు కోటిజన్మముల కైన, వాఁడు కలివంచితుం డైనవాఁడ చూవె.

క. కమలామనోహరుని నొక, కమలంబున నైనఁ బూజ గావించినచోఁ
శమియించుఁ గోటిజన్మా, ఘములును నొకక్షణములోనఁ గార్తికమందున్. 538

క. తరియింపఁజేయుఁ బితరులఁ, గరుణను దలపెట్టి కార్తికంబున దామో
దరుని భజించినవాఁ డు, ద్ధరించి పితరులను దాను ధన్యత నొందున్. 539

క. పితృకారణమునఁ బంచా, మృతాభిషేకంబుఁ జేయునెడ నూర్జమునన్
దితిజారికి శతకల్పము, లతఁ డుండును దివిని బితృసమన్వితుఁ డగుచున్. 540

క. తులసీలతుదళంబులఁ, జలిపినయెడఁ గా[illegible]
దళదళమునందు నొసఁగును, [illegible] సమయుల్.   541

క. తనువున శ్రుతులను శీర్షం, బున హరినిర్మాల్యతులసి [illegible]
చునో కార్తికమాసంబునఁ, [illegible].   542

క. తులసీగంధము శార్ఙ్గికి, నలఁదినయెడఁ గార్తికమున [illegible]
బులవఱకుఁ బొందుఁ దృప్తిని, నలవియె పచియి [illegible].   543

క. తనుపరిమార్జన మొనరిం, చిన హరినిర్మాల్యతులసి [illegible]
గను సంక్షయమును దక్షిణ, మున నిశ్శేషముగ [illegible]ములుల్.   544

గీ. విష్ణునిర్మాల్యతులసియు విష్ణుశంఖ, జలము హరిచందనంబును శార్ఙ్గిపాద
సలిలమును హరిధూపశేషమును జేయు, భస్మముగ బ్రహ్మహత్యాదిపాపములను.

—: మాసోపవాసవ్రతవిధానకథనము :—

గీ. చలుపు నెడలను నూర్జమాసంబునందుఁ, దనయ మాసోపవాసవ్రతంబు సర్వ
దానతీర్థక్రతువ్రతధర్మములను, జలిపినఫలంబు ప్రాప్తించు సులభముగను.   546

వ. అతికృచ్ఛ్రపరాకచాంద్రాయణంబులం గావించి గుర్వాజ్ఞం బడసి గృహంబు విడిచి విష్ణుదేవాలయంబునకుం జని యాశ్వీనశుక్లపక్షైకాదశినాఁ డుపవసించి యది మొదలు కొని త్రింశద్దినపరిమితమాసోపవాసవ్రతదీక్షం గైకొని ప్రతిదినంబును నుపవాసంబు గావించుచు మిథ్యాలాపంబులం బరిత్యజించి యహర్నిశంబును విష్ణునామసంకీర్తనంబును విష్ణుకథాస్తవంబును విష్ణుగుణవర్ణనంబునుం గావించుచు శౌరికిఁ ద్రికాలార్చనంబు సేయుచు శాంతిని వహించి సర్వభూతంబులందును దయ గలిగి కూర్చున్నను నిలిచి యున్నను మేలుకొన్నను నిద్రించినను వాసుదేవుని స్మరించుచు గాత్రాభ్యంగశిరోభ్యంగతాంబూలవిలేపనాదుల వర్జించి వ్రతనియమంబులం బాటించుచు వ్రతసంపూర్తి చేసి యంతంబునఁ ద్రయోదశసంఖ్యాకు లగుబ్రాహ్మణులను బూజించి భోజనతాంబూలదక్షిణావస్త్రయుగ్మయోగపట్టసూత్రబ్రహ్మసూత్రంబుల నొసంగి నమస్కరించి పిదప సోపధానాచ్ఛాదనంబును సాలంకారంబును నగునూతనశయ్యయందు స్వర్ణరచితం బగు నాత్మప్రతికృతిని స్థాపించి యర్చించి తత్సన్నిధిం బాదుకాసనఛత్రవస్త్రయుగ్మంబు లర్పించి.   547

క. ధరణీసురులార యీయుఁడు, హరిపదమున కేను జేర ననుమతి యుష్మ
త్కరుణాకటాక్షములచే, నరిగెద నని వేఁడి వార లనుమోదింపన్.   548

వ. ప్రతికృతియు శ్రీతంబును సోపస్కరంబును నగుశయ్యను వారల కర్పించి సేని స్వాభీష్ట ఫలసిద్ధి యగు.   549

క. [illegible]క, మును సాలగ్రామమునకు ముంగల నూర్జం
బున [illegible]లోకమున నుండు [illegible]పుణ్యాత్ముల్.   550

క. వనమాలవలనఁ బ్రీతిం, గనిసట్టులు కౌస్తుభమునఁ గనిళ్లు ముదం
బును వాసుదేవుఁ డూర్జం, బునఁ దులసీదళముచేఁ బ్రమోదము నొందున్. 551

గీ. చలుపునెడఁ బూజ నూర్జమాసమున హరికి, మాలతీమాలికలచేత మాధవుండు
పూజకులలాటమున స్వయంభువు లిఖించి, నట్టిదుర్వర్ణమాలల నిట్టె తుడుచు. 552

గీ. మాలతీమాలికల నూర్జమాసమందుఁ, బుండరీకాక్షునకుఁ బుష్పమండపంబు
నేర్పి తీర్చెడివా రుందు రెల్లసురలు, సలుపుచుండంగఁ బరిచర్య స్వర్గమందు. 553

క. మునిపుష్పంబున మాలతి, యును బంకేజమును దులసియును గేతకియున్
వనజాక్షునకు సమర్పిం, చినయెడ నూర్జమున నఖిలసిద్ధులు గలుగున్. 554

క. ఒనరించిన మునిపుష్పము, లను నర్చన నితరసుమములను విడిచి జనా
ర్దనునకుఁ గార్తికమాసం, బున శతహయమేధఫలముఁ బూజకుఁ డొందున్. 555

క. మునిపుష్పమాల నూర్జం, బున హరికంఠమున వైచు పుణ్యాత్మునకున్
బొనరించు స్వార్థసింహా, సనము మహేంద్రుం డొసంగి సమ్మానంబున్. 556

గీ. ఒక్కమునిపుష్పమునఁ గల్గు నూర్జమందు, నయుతగోదానమునఁ గల్గునట్టిఫలము
దానిమహిమంబుఁ దెలుప నాతరము గాదు, మురనిషూదనునకు నది ముఖ్య మగుట.

గీ. ఊర్జమున దీపదానంబు నొసఁగి హరికిఁ, దృప్తి గలిగించుసుతుఁ డొక్కఁ డేని తుదకు
వలయు జన్మింప నస్మదన్వయములందు, ననుచుఁ బితరులు వాంఛింతు రనుపదంబు.

గీ. మాధవునిముందుఁ గార్తికమాసమందుఁ, దైలమున నేనియును గోఘృతమున నేని
దీపమును వెలిఁగించినఁ బాపి యేని, చెందు హయమేధశత మొనర్చినఫలంబు. 559

సీ. ప్రజ్వలింపఁగఁ జేసి పరదత్తదీపంబు, మోక్షంబుఁ బ్రాపించె మూషికంబు
పరదత్తమైనదీపమును విలోకించి, పడసెను స్వర్గంబుఁ బణ్యకాంత
హరిముందుఁ గావించినట్టిపూజను జూచి, గోపుఁడు చేరె వైకుంఠమునకుఁ
బరులప్రేరణమున హరిపూజ యొనరించి, పరమపదంబు లుబ్ధకుఁడు పొందె

గీ. గానఁ గార్తికమందు నేకతన నైన, నెవ్వ రేనియు విష్ణుసంతృప్తిహేతు
వైనకార్యంబు లొనరించి రేని గళిత, పాపులై చేరుదురు విష్ణుభవనమునకు. 560

ఆ. కార్తికేయ కార్తికమునఁ బ్రబోధిని, యెంతవఱకు రాదొ యంతవఱకె
గర్వ మొందు గంగ గర్జించుఁ దీర్థముల్, విఱ్ఱవీగు క్షేత్రవితతు లెల్ల. 561

గీ. వాజిమేధసహస్రంబు రాజసూయ, శతము గావించినఫలంబు సంఘటిల్లు
నవని నూర్జప్రబోధినియందుఁ జేయు, నొక్కయుపవాసమునఁ జేసి యక్కజముగ.

గీ. జ్ఞానమును సంతతియును రాజ్యమును సకల, సౌఖ్యములును ఘటిల్లు నూర్జమున హేల
వలన నైనఁ బ్రబోధినీవాసరమునఁ, జేయునెడ నుపవాస మొకటి యేని. 563

క. ఒనరించినయెడలఁ బ్రబో, ధినియం దుపవాస మొకటి త్రిజగంబులలో
గొనగూడని దే దేనియు, నొనగూడఁ దలంచికొన్న నూర్జవ్రతికిన్.

గీ. మేరుమందరసమ మైనఘోరపాత, కముల నేనియు క్షణములోఁ గాల్చివైచు
నేధములు వహ్నిపోలెఁ బ్రబోధినీది, నోపవాసం బొకటి. బహుశాస్త్ర లేల. 565

—. జాగరలక్షణ విధనము :—

గీ. పూర్వజన్మసహస్రసంభూతపాప, సముదయంబును నగ్ని తూలమును బోలెఁ
బూది యొనరించు నూర్జప్రబోధినీది, నంబున నొనర్పఁబడు జాగరంబు వత్స. 566

వ. గీతవాద్యనృత్యపురాణపరనపుష్పగంధానులేపనఫలార్ఘ్యధూపదీపనైవేద్యశ్రద్ధాదానేంద్రియసంయమసత్యప్రమోదక్రియాశ్చర్యోత్సాహప్రదక్షిణనమస్కారభక్తియుతమయిమనీరాజనసహితంబును వినిద్రంబును నాలస్యాదివర్జితంబును నగునది జాగరంబుగాఁ జెప్పంబడియె. 567

గీ. అట్టిజాగర మూర్జమునం దెవండు, సలుపునో ప్రబోధినీదివసమున వాఁడు
మరల జన్మంబు నెత్తక ధరణిలోన, నైక్యమును జెందు విష్ణుదేహంబునందు. 568

గీ. కార్తికంబునఁ బురుషసూక్తమున నెవఁడు, హరికి నిత్యంబుఁ జేయునో యర్చనంబు
నబ్దకోటిసహస్రంబు లచ్యుతునకు, నర్చనము చేసినఫలంబు నాతఁ డొందు. 569

వ. కార్తికమాసంబున "నమోనారాయణాయ" యనుమంత్రంబుచే విష్ణుపూజయును విష్ణుసహస్రనామపారాయణంబునుం గావించువాఁడు పునరావృత్తిరహితం బగుపదంబు నొందు. 570

గీ. ద్వాదశీదినమందు నెవ్వండు జాగ, రంబు సలుపునో యూర్జమాసంబునందు
నుండు మన్వంతరశతంబు యుగసహస్ర, కోటియును స్వర్గమున వాఁడు కొలువ సురలు.

క. చలిపినసంస్తవగానం, బులు పశ్చిమరాత్రిభాగమమున నూర్జమునన్
గలుగఁగ హరికిఁ బ్రమోదము, కలకాలము వార లుండఁగలరు దివమునన్. 572

ఆ. బాహులేయ భీష్మపంచకవ్రత మొప్పు, నూర్జమాసమందు నొనరుపంగఁ
దన్మహత్త్వ మెన్న దైత్యారి యొక్కండు, దప్ప నన్యు లెవరుఁ దగరు చూవె. 573

వ. కృతయుగాదులందు వసిష్ఠభృగుగర్గాదిమహర్షులచేతను త్రేతాయుగాదులందు నంబరీషభోగాదిక్షత్రియులచేతను సత్యశౌచపరాయణు లగువైశ్యులచేతను భీష్మపంచకవ్రతం బాచరింపంబడియె. భీష్మాగతం బగుటంజేసి యీవ్రతంబు భీష్మపంచకవ్రతనామమునం బడసె. 574

గీ. కార్తికంబున భీష్మపంచకవ్రతంబు, చేయునెడలను సర్వంబు చేసినట్లు
కాన నొనరింపవలయు శుక్లైన దీని, నఖిలపాపక్షయాకాంక్షు లైనవారు. 575

వ. ప్రథమదినంబున గోమయంబును ద్వితీయదినంబున గోమూత్రంబును తృతీయదినంబున గోక్షీరంబును చతుర్థదినంబున గోదధియును గాయశుద్ధికొఱకుఁ బ్రాశనంబు గావించి, పంచమదినంబున [illegible] పంతర్పణం బొనర్చి నక్తంబున బంచగవ్యంబు గ్రహియించి [illegible] 576

గీ. వహ్నిభవ భీష్మపంచకవ్రతము పుత్ర, కాంక్షులకుఁ బుత్రులను ధనకాంక్షులకును
ధనము మోక్షార్థులకు మోక్షమును నొసంగు, నఖిలకామప్రదానసమర్థ మగుట. 577

గీ. జాగరము చేయునప్పు డూర్జమునఁ నొందు, వాజిమేధఫలంబును వాద్యకర్త
సర్వతీర్థావగాహసంజనిత మైన, పుణ్యమును నర్తకుండును బొందుఁ జూవె.

ఆ. కార్తికవ్రతంబు గావించువారికి, ద్రవ్య మిచ్చువాఁడు తద్వ్రతంబు
వలనఁ గలుగునట్టిఫల మంతయును బొందుఁ, బడయు ద్రష్ట షష్ఠభాగఫలము. 579

క. చలుపునెడ శ్రాద్ధతర్పణ, ములు పితరుల కూర్జమాసమున నెవఁ డైనన్
దులసీచ్ఛాయను వానికిఁ, గలుగు దివము పితరు లొందుకతమునఁ దృప్తిన్.

గీ. ఆమలకవృక్షమూలమునందు హరికిఁ, గొలిపి సంతృప్తి చిత్రాన్నములను నూర్జ
మునను భుజియింపఁజేసి విప్రులను దాను, బంధుయుక్తంబుగను భుజియింపఁగవలయు. 581

క. ఒనరించిన ధాత్రీచ్ఛా, యను బితరుల కూర్జమాసమందున్ శ్రాద్ధం
బును దర్పణమును బొందుదు, రనవధికం బై నతృప్తి నాతనిపితరుల్. 582

క. ఆమలకపత్త్రఫలముల, దామోదరపూజ సేయఁదగు నూర్జమునన్
క్షేమముల నొంద నిహపర, ధామములందును మనోరథము గలవారల్. 583

క. ఒనరించినయెడ శ్రాద్ధం, బునను బురాణప్రవక్త భోజన మూర్జం
బున శ్రాద్ధపితృగణంబున, కొనగూడును దృప్తి నాల్గుయుగములవఱకున్. 584

క. ఒనరించిన ధాత్రీపూ, జను గార్తికమాసమందు సంప్రాప్తించున్
మనుజులకు సర్వయాగము, లను గావించినమహాఫలము సులభముగన్. 585

గీ. చలుపునెడలను బార్వణశ్రాద్ధ మూర్జ, మాసమున దర్శమందు సంవత్సరంబు
వఱకుఁ బితరులు తర్పితస్వాంతు లగుచు, వరము లిడుచుండెదరు నిజవంశజులకు. 586

గీ. కార్తికేయ ప్రబుద్ధుఁడు గాకమున్నె, యచ్యుతుఁడు మేలుకొల్పి క్షీరాబ్ధిసుతను
గార్తికంబునఁ బూజించుఘనునియింట, నుండు నావత్సరముఁ బాయకుండ లక్ష్మి.

క. గోవర్ధనార్చనంబును, గావించినయెడలఁ గార్తికంబున నిచ్చున్
గోవిందుఁడు రాజ్యంబును, గోవులఁ బుత్రులను బంధుకోటుల నెల్లన్. 588

సీ. కార్తికశుక్లపక్షంబునఁ బ్రతిపద్ది, నంబున రాత్రికాలంబునందు
జూదమాడవలయు జూదంబున జయంబు, గలవారి కాయేఁడు గెలుగు జయము
సలుపుచుండఁగ నేను శర్వాణియును ద్యూత, కార్యంబు నొకకార్తికంబునందుఁ
గొలిచి గోరూపంబుఁ గొన్నలక్ష్మిని నాకుఁ, దెలియకుండఁగ నాఁడు గెలిచె గౌరి

గీ. యదిమొదలుకొని నాకు భయంబు గలుగ, దాయె నెందును గూడ నాయబ్ద మెల్ల
నప్పుడె కపాలమును దాల్చి యవని నెల్లఁ, దిరుగ నే నేఁగ సుఖముండె గిరిజ యింట.

క. బలిపూజాదీపోత్సవ, ములు నీరాజనవిధానమును నూర్జమునన్
జలిపెడివారలయిండ్లను, నెలకొని యొకయేఁడు పద్మనిలయ వసించున్. 590

గీ. కార్తికంబునయందు నక్తవ్రతంబు, నాచరించెడు పుణ్యాత్ముఁ డనుభవించుఁ
గల్పకోటిసహస్రంబు గడచువఱకు, సంపదలఁ గైలాసమునఁ బరమునను. 591

క. బలిచక్రవర్తికొఱకై, సలిపెడిదానములు హరిని సంతోషముగాఁ
గొలుపునవి గాన నతఁడయ, ఫలమును గర్తల కొసఁగుఁ బరలోకమునన్. 592

క. హరి బలివలనను గైకొని, ధర నెల్లను మరల సకలనిర్జరగణము క
చ్చెరు వొందఁ యిచ్చె నవ్వ, త్సరమున కొకదినము మేలు ఘన మాతనికిన్. 593

క. అదివసము కౌముది యని, సుజనులలో ఖ్యాతి నొందె జనులకు గుశలా
హ్లాదకర మగుట నలఘు, నాదిరసాత్రమున నామ నానామమునన్. 594

క. జను లెల్లరు నాఁడు సుఖమున, నొసరి పరిసరములు బలిమునఁ బూజింతురు స
ట్లానరింపకున్న భ్రమించి, బాను బొందుఁ దదీయార్తిక్రమములు సకలములన్. 595

గీ. కౌముదీదినమందు దుఃఖమున నున్న, వర్ష మంతయు దుఃఖంబు వారి దొందుఁ
గౌముదీదినమునఁ దుష్టి గలిగి యున్న, వర్ష మంతయు సంతుష్టి వారు పొందు. 596

వ. కౌముదీతిథి విష్ణుప్రీతికరం బగుటచే వైష్ణవి యనియును దానవపతిపాలితం బగుటచే దానవి యనియును బ్రసిద్ధిం గాంచెను.

గీ. కాశకుశమయముగఁ జేసి కార్తికమున, మార్గపాలిని గట్టి స్తంభమునఁగాని
తరువునంగాని పూజించి దాఁటునెడలఁ, బ్రజలకును బశువులకును గావు రుజలు. 598

గీ. వృత్రుని వధించుటను జనియించినట్టి, బ్రహ్మహత్యను వజ్రి వజ్రమున నఱకె
నాలుఖండంబులుగను మహోగ్రమునఁ, బూర్వ మాఖండషట్క మద్భుతము గాఁగ.

వ. శ్రావణభాద్రపదాశ్వయుజకార్తికశుక్లద్వితీయా దినంబులందు నదీవృక్షనారీభూవహ్ని భ్రూణహులందుం జొచ్చె. దానంజేసి నదులకుఁ బ్రావృణ్మలంబును వృక్షంబులకు నిర్యాసమలంబును స్త్రీలకు రజోమలంబును భూమి కష్టాంగుళపర్యంతాపవిత్రతామలంబును వహ్నికి మషీమలంబును భ్రూణహులకు సంగిమలంబును నేర్పడియె. శ్రావణశుక్లద్వితీయకుఁ గలుష యనియును భాద్రపదశుక్లద్వితీయకు నిర్మల యనియును నాశ్వయుజశుక్లద్వితీయకుఁ బ్రేతసంచార యనియును గార్తికశుక్లద్వితీయకు యామ్య యనియును నామంబులు గలిగె. కార్తికద్వితీయ యమప్రియ యగుటచే యామ్య యయ్యె. దానంజేసి దీనికి యమద్వితీయ యనువిఖ్యాతియుం గలిగె. యమద్వితీయయందుఁ బూర్వాహ్ణంబున నర్మదాస్నానంబు గావించి యమునిఁ బూజించువారలు యమలోకంబును దర్శింపకుందురు. యమప్రసాదంబున నరకగతం బగుస్వపితృగణంబునకు విముక్తియుం జేకూరు. 600

గీ. యమునచే నాత్మగృహమున యామ్యనాఁడు, యముఁడు భోజితుఁడై మహాహ్లాద మొదవ
నాయమునకు వస్త్రఫలభూషణాదు లొసఁగి, సకలసుఖముల నొందె వత్సరమువఱకు.

గీ. ఆకతన నిజసోదరీహస్తదత్త, మైనయన్నంబు భుజియించి యామ్యనాఁడు
సత్కరించిన నామెను సకలజనులు, పొందుదురు సౌఖ్యముల నబ్దపూర్తివఱకు. 602

క. సిలుగిపు గ్రహకలహంబులు, గెలుగగు రిపుభయము సకలకార్యములున్
గెలుగును వి మ్యాపింపఁగ, జలిపిన భక్తిప్రశస్తయోజనమున్. 603

ఆ. కార్తికేయ కార్తికము వత్సరవ్రత, ములు సమాప్తి నొందుముఖ్యపదము
గాన క్షేమకాంక్షిగలవారి లెవరును, గడనజనకు కార్తికవ్రతంబు. 604

క. ఇది మోక్షద మగుశాస్త్రము, విదితం బొనరించినాఁడ విశదంబుగ నీ
మది నుంచుకొనుము నాస్తిక, నదనములకు నెక్కనీయవల దెపు డేనిన్. 605

క. విని కార్తికమాహాత్మ్యం, బును విప్రునివలన నూర్జమున వాచకునిన్
దనిపినయెడ సత్కారం, బున నఖిలామరులుఁ దృప్తి పొందుదు రెదలన్. 606

ఆ. వాచకార్చనంబె వాసుదేవార్చన, మతఁడు తృప్తి నొంద నచ్యుతుండు
తృప్తి నొందు వాసుదేవునకును వాచ, కునకు భేదలవము గూడ లేదు. 607

వ. కృష్ణవస్త్రపరివేష్టితంబును ఖడ్గహస్తంబును రక్తపుష్పకృతాపీడంబును స్వర్ణకుండల మండితంబును లోహదంష్ట్రంబును భీషణంబును నగుసువర్ణపాత్రప్రతిమను దిలప్రస్థంబునం దుంచి ధర్మరాజనామంబులచేఁ బూజించి గృహీతకుసుమాంజలి యై ధర్మప్రీతికరంబుగా బ్రాహ్మణున కొసంగి వ్రతపూర్తి గావింపవలయు. 608

క. అని నుడువుటయును షణ్ముఖుఁ, డనవధికానంద మొదవ నాంతరమందున్
బొనరించి నమస్కారం, బును హరునకుఁ జనియె సురసమూహముతోడన్. 609

ఆ. ఒక్క నాఁడు గౌరి ముక్కంటి దరిఁ జేరి, ప్రాణనాథ శ్రేష్ఠభక్తి యేదో
చెపుము నాకు నాఁగ శివుఁ డాత్మలోపల, నెనయ సంప్రహర్ష మిట్టు లనియె.

—: నానాభక్తిస్వరూపకథనము :—

సీ. కలికి చెప్పెద విను ఫలమూలజలహవి, రశనుఁ డై కాలత్రయంబునందుఁ
గావించుటయు వాసుదేవునిపూజను, హరికిఁ జేయుటయు నాత్మార్పణంబు
తల్లీనచిత్తుఁ డై యుల్లసిల్లుటయును, బరగును సాత్త్వికభక్తి నాఁగ
సేవింప నిష్టార్థసిద్ధి కై హరి నది, పరగును రాజసభక్తి యనఁగ

గీ. పరులహింసింపఁ గాని దంభమునఁ గాని, జలరుహాక్షునిపూజను జలిపె నేని
పరగు నయ్యది తామసభక్తి నాఁగ, భక్తిసాధ్యంబు గాని దేవనియు లేదు. 611

వ. సాత్త్వికభక్తి యుత్తమంబు. రాజసభక్తి మధ్యమంబు. తామసభక్తి కనిష్ఠంబు. 612

ఆ. భక్తి లేనివాఁడు పఠితాఖిలామ్నాయుఁ, డయ్యుఁ గర్మనిష్ఠుఁ డయ్యు వేద
బాహ్యుఁడుగను గర్మబాహ్యుండుగను జెప్పఁ, బడియె సూక్ష్మధర్మపరులచేత. 613

క. అమరులు క్షేమము నిత్తురు, శమధను లొసఁగుదురు శుభము శాంతిని బితరుల్
సమకూర్తురు సంతతమును, గమలాక్షునియందు భక్తిగలవారలకున్. 614

క. నళినాక్షపాదభక్తుల, నిలయంబులయందు లక్ష్మి నిలుచు స్థిరముగన్
నిలుచును గ్రహంబులును శుభ, ఫలప్రదాయకము లగుచుఁ బ్రతిపదమందున్. 615

క. కురుజాంగలకాశీపు, ష్కరనైమిశములు ప్రయాగ గంగ గోమతి గయా
సరిదాదిపుణ్యసమములును, హరిపదసేవకులమనుల కంటె సరి గావు. 616

గీ. అవనిసురుఁ డైన క్షత్రియుం డైన వైశ్యుఁ, డైనను శూద్రుఁ డైన నన్యుఁ డైన
నతివ యైనను నెవ్వ డైన సమ్యక్త్వాంఘ్రి, జలజములు సేవించిన పొందు ముక్తి.

సీ. పతినిఁ బోలెను బతివ్రత తనూజు వాంఛి, తనయుని బోలె లోభి ధనము బోలె
ఘనమును బోలెఁ జాతకము పర్జన్యముఁ బోలె, ధీరుఁడు మృగనాభిని సిరిఁ బోలె
దూరదేశస్థుఁ డాగారంబును బోలె, బ్రహ్మవిద్యను బోలె బ్రహ్మనిష్ఠుఁ
చండరశ్మినిఁ బోలెఁ జక్రవాకంబులు, హంసలు మానసప్రాంతము బోలె

గీ. భ్రమరములు పుష్పమును బోలెఁ దనివిఁ దీఱ
దీపమును బోలె సింహంబు ద్వీపముఁ బోలె
శ్రమసనిష్పీడితుండు విశ్రాంతిఁ బోలె
సంతతంబును హరిని భావింతు నేను. 618

గీ. కలుగు హరిభక్తి సాధుసంగమునఁ జంద్ర, కాంతహిమకరరశ్మిసంయోగమున జలము
భానుకరసూర్యకాంతసంపర్కమునను, జ్వలనమును నుద్భవించెడి చందమునను. 619

క హిమకరమయూఖసంప, ర్కమునను నీలోత్పలము ప్రకాశించెడిచం
దమున హరిభక్తిచేతను, సముదితదీప్తిని వహించు శ్వపచుం డేనిన్. 620

ఆ. ఎట్టిభావమునను నేని స్మరించిన, హరిని బరమపదము నందఁగలుగు
జారబుద్ధిచేత శార్ఙ్గిని స్మరియించి, కొనిరి విష్ణుపదము గోపసతులు. 621

ఆ. ధనముచేత నైన దానంబుచే నైన, బుద్ధిచేత నైన వృద్ధిచేత
నైనఁ బడయలేరు హరిసన్నిధానంబు, నొక్కభక్తిచేత నొందినట్లు. 622

ఆ. కలిసియున్న క్షీరజలములలో హంస, మాని జలము క్షీర మానినట్లు
సర్వధర్మములను సంపూర్ణముగ వీడి, భక్తిసుధను గ్రోలు ముక్తికాంక్షి. 623

క. అమృతము గ్రోలియు దుఃఖము, నమరులు పొందుచునెయుండి రమ్యతపదభ
క్త్యమృతమును గ్రోలియుండిన, సమకూరునె దుఃఖలవము శక్రాదులకున్. 624

గీ. విష్ణుభక్తిని విడనాడి వేఱుమార్గ, మునను ముక్తిని సాధింపఁ బూనువారు
వదలి పాత్రంబు తోయంబు వస్త్రమునను, నిలుపఁగ శ్రమంబు నొందెడినిపుణమతులు.

క. జలనిధి నీదఁగ హస్తం, బులతో యత్నంబు సేయుమూర్ఖుల భవముక్
జలజాక్షభక్తిభిన్నం, బు లగుపథంబులను గడవఁ బూనెడివారల్. 626

క. అనలము స్వల్పం బైనను, వన మంతయుఁ గాల్చివైచువడువున దగ్ధం
బొనరించు నించు కైనను, వనజాక్షునిభక్తి పాపవర్గము నెల్లన్. 627

ఆ. కలిగె నాకు వాంఛ గాఢంబుగను విష్ణు, పాదభక్తిపై నిఁ బంకజాక్షి
మేరుభూధరంబు మీఁద నిరంతరము, నిచ్ఛ గలిగినట్లు లేమిచెప్ప. 628

ఆ. శతసహస్రకోటిసంఖ్యాకు లగువారు, విష్ణుభక్తిఁ గూర్చి వినిన నందు
భక్తుఁ డొకఁడె తేలుఁ బద్మాక్షి శతజన్మ, పక్వభక్తిపూర్ణభావుఁ డగుట. 629

క. పరులకు బుద్ధిం జెప్పెడి, నరులుందు రనేకు లట్టినరకోటులలోఁ
బరులకుఁ జెప్పినయట్లా, చరించువాఁ డొకఁడ యుండు జన్మచక్రమునన్.

గీ. నడుచుచున్నను గనుచున్న నుడువుచున్న, సలిలమును గొనిపోయెడిజనునిమనము
ఘటముననె నిల్చుగతి నుండుఁ గదలకుండ, శ్రీధరునియంద భక్తునిచిత్తవృత్తి. 631

గీ. ఇంచుకించుక హరిభక్తి నెక్కఁజేయు, చున్న బోధకుఁ డాశించుచుండు శ్రోత
బెల్లమును గొంచెముగఁ దల్లి పెట్టుచున్న, మరగి కాంక్షించు బాలుఁడు మరల మరల.

గీ. కర్మబద్ధుఁడు గాఁడు భాస్కరుఁడువోలె, సర్వగతుఁ డయ్యు హరినామసాధనుండు
నుడివి నారాయణపదంబు కొడుకుపేరఁ, బడయఁడె యజామిళుఁడు ముక్తిఁ బాపి యైన.

గీ. తోయమున నివసించు దర్దురము కాన, నమునఁ దిరిగెడిచంచరీకము ఘ్రాణ
శక్తిచే గంధము గ్రహించుచందమునను, భక్తుఁడు గ్రహించు శార్ఙ్గిని భక్తిచేత.

గీ. మోయుచున్నను నిజపృష్ఠముననె యుష్ట్ర, మగురుకర్పూరభారంబు నందులోని
గంధమును మూరుకొనలేనికరణి నాత్మ, గతుని శౌరి నభక్తుఁడు గానలేఁడు. 635

గీ. తెలియక యభక్తు లాత్మసంస్థితుని హరిని, గొలుచుచుందురు తాలుఅప్పలును వితగ
నెఱుఁగక స్వనాభిగత మైనమృగమదంబుఁ, దరువులను మూరుకొనుమృగతతులువోలె.

గీ. చలుపునెడ మూర్ఖజనులకు సదుపదేశ, మెట్లు వైయర్థ్య మొందునో యట్లె వ్యర్థ
మగుఁ బ్రబోధంబు చేసిన నన్యభక్త, జనములకు విష్ణుభక్తిప్రశస్తమహిమ. 637

గీ. పాలు వోసినయెడలను వ్యాళములకుఁ, బరిణమించునో యేరీతి గరళముగను
నట్లె నాస్తికులకుఁ జేయునట్టివిష్ణు, భక్తిబోధంబు విమతిగాఁ బరిణమించు. 638

గీ. కానలేరు బహిర్ముఖు లైనవార, లాత్మదేహస్థితుం డైనహరిని నేత్ర
హీను లగువారు దీపము నేవిధమున, నేరరో కనుంగొనంగ నుండినను నెదుట. 639

గీ. మలముచే దర్పణంబు ధూమంబుచేత, నగ్ని యుల్బంబుచే గర్భ మావృతంబు
లైనవడువున నుండె దేహంబునందు, మాయచే నావృతుం డయి మాధవుండు. 640

క. ఆమాయ నుడిపి హరిఁ గను, సామర్థ్యము విష్ణుపాదసరసిజభక్త
గ్రామణికిఁ దప్ప నన్యున, కేమాత్రము గూడఁ గలుగ దెట్టిం డైనన్. 641

గీ. జంగమస్థావరాత్మకజగములందు, నంతటను నిండి యుండె నారాయణుండు
పాలలో నుండునాజ్యంబుపగిదిఁ దిలల, యందు నుండెడితైలంబుచందమునను. 642

క. వరజజముఖసురగణ మె, ల్లను బ్రోతం బగుచు నుండు లక్ష్మీపతిమే
నను సతతంబును సూత్రము, నను గ్రువ్వంబడినమణిగణంబులువోలెన్. 643

క. వనజదళేక్షణ కాష్ఠం, బున నుండినవహ్ని మధనమునఁ గనఁబడుచా
యను ధ్యానంబునఁ గనఁబడుఁ, దనుమధ్యగుఁ డైనశౌరి తనుధారులకున్. 644

గీ. ఒక్క విష్ణువె యాదిలో నుండ వాని, వలనఁ బ్రాదుర్భవించె విశ్వంబు లెల్ల
నొక్క దీపంబె యాదిలో నుండి దాని, వలన దీపసహస్రముల్ గలిగినట్లు. 645

క. నానారూపంబులచేఁ, గానంబడు హరియె ముజ్జగంబులయందున్
భానుఁ డనేకాకృతులను, గానంబడునట్లు సలిలఘటములలోనన్. 646

క. జలసంయోగవశంబునఁ, గలిగించెడునట్లు మృద్గణమును ధాత్రీ
తలము జనింపంజేయున్, జలజాక్షుండు ప్రకృతిగుణవశమున జగములన్. 647

ఆ. మశకగర్భమందు మాతంగగర్భము, నందు మనుజగర్భమందు దేవ
గర్భమందు నుండుఁ గమలాక్షుఁ డాధిక్య, మల్పతయును లేనివాఁ డాత్మ యగుట. 648

ఆ. అతఁడె యాత్మ యనిన నాతఁడె పరమాత్మ, యనిన బ్రహ్మ మనిన నతఁడె జీవుఁ
డనిన నతఁడె సచ్చిదానందములు నాఁగ, నతఁడె నేను గూడ నతఁడె చూవె. 649

క. హరి తప్ప నితర మేమియుఁ, జరాచరములందు లేదు చర్చింపఁగ నా
పరమాత్మయె చిత్రంబుగ, హరియించు సృజించుఁ బెంచు నఖిలజగములన్. 650

గీ. నామరూపవిభేదసందర్శనమున, బహువిధంబుల నజ్ఞులు పలుకుచుందు
రంతె కాని విమర్శించి యరసికొనిన, దృశ్యమానప్రపంచంబు లెల్ల హరియె. 651

ఆ. బుట్టబొమ్మలోనఁ బురుషుండు లేకున్న, నెట్లు పడునొ యట్ల యీశరీర
మాత్మ లేనియెడల నప్పుడె పడిపోవు, దాన నడుపువాఁడు తాన చూనె. 652

గీ. ఘటములందు నభం బుండుకరణి నుండు, సకలదేహంబులందును శార్ఙ్గి భగ్న
మైనను ఘటంబులు నభంబు పోనిపగిదిఁ, బోయినను విగ్రహంబులు పోఁడు శార్ఙ్గి.

క. కనకవికారం బెల్లను, ననలంబునఁ బూర్వరూప మందినచందం
బున భక్తిచేత జీవుఁడు, తనప్రాక్తనరూప మొంది తాను వెలుంగున్. 654

క. హరిభిన్నుని గను జీవుని, నరసెడిమూఢులు వలాహకావృత మగుభా
స్కరబింబంబును దేజో, విరహితముగ నెంచుదుర్వివేకుల చూవే. 655

ఆ. ఆత్మ నిర్వికల్పుఁ డాకారవర్జితుఁ, డతనివలనఁ బుట్టె నాకసంబు
దానఁ గల్గె మారుతము దాన వీతిహో, త్రంబు పుట్టెఁ గలిగె దాన జలము. 656

ఆ. ఆజలంబునందు నావిర్భవించె హి, రణ్యగర్భుఁ డగువిరాట్టొకండు
పొడమె వానినాభిపుష్కరంబునను బ్ర, హ్మాండకోటు లద్భుతావహముగ. 657

క. కావున సర్వంబునకున్, గోవిందుఁడె మూల మని కనుంగొనుశె యగున్.
గోవిందభక్తి దాననె, జీవునకు స్వరూపసిద్ధిఁ జెందంగలుగున్. 658

ఆ. అట్టిభక్తి గలుగ నగు సాధనంబు సా, కారుఁ డై సదానవారిసేవ
పట్టు లేకయున్నఁ బై కేఁగ సాధ్యంబు, గాదు చూవె యెట్టిఘనున కేని. 659

గీ. కర్మబీజానుగుణముగఁ గలిగె నిట్టి, బ్రహ్మసర్గంబు దానవె బయలువెడలె
సర్వలోకంబులును గర్మశక్తి నుడుప, సాధనము భక్తియె సమస్తజంతువులకు. 660

గీ. కర్మపాశంబుచేతను గట్టువడిన, జంతువు లవిద్యచేతను స్వస్వరూప
మెఱుఁగఁజాలక పడియుండు రేపుమ గూడ, జన్మమృత్యుపరంపరాసంకటమున. 661

క. వర్ణోచితకర్మములు భ, వార్ణవతారకము లగుట నవియు నవిద్యో
త్తీర్ణతకు సాధనములుగ, నిర్ణీతము లయ్యె సర్వనిగమములందున్. 662

ఆ. మనసె కారణంబు మంచికిఁ జెడ్డకు, మోక్షమునకు బంధమునకుఁ గూడ
దాన దేహి యైనవాని కెల్ల మనంబె, శత్రు వైన మఱియు మిత్రుఁ డైన. 663

క. మనముననె చెడిరి కొందఱు, మనముననే బాగుపడిరి మఱికొందఱు గా
వున మనము నెట్టిమార్గం, బున నడిపిన నట్టిమార్గమున నది నడచున్. 664

ఆ. మనము భక్తినిష్ఠ మొనరించి యాకల్ప, మొనరిచినను గర్మమును నరుండు
కర్మలేపభాగి గాఁ డంబులిప్తంబు, గాక యుండునట్లు కమలదళము. 665

గీ. అగ్నియం దుంపఁబడినట్టి యగ్నివోలె, జలమునం దుంపఁబడినట్టిజలమువోలె
నాత్మవిజ్ఞానమున జీవుఁ డాత్మలోన, నైక్యమును జెందు నెడ శూన్య మగు జగంబు.

క. కనఁగలుగునొ జన్మాంతర, మునయం దష్టాంగయోగములచే నెవనిం
గనఁజాలు నొక్కజన్మము, నను భక్తుఁడు భక్తినైపుణంబున నతనిన్. 667

క. తన కేల నున్నకంకణ, మును జూచికొనంగి ముకురమును వెదకెడి మూ
ర్ఖునిచాయ జడుఁడు దిరుగున్, దనలోఁ గలహరిని గాంచ ధాత్రిని నెల్లన్. 668

క. ఆకృతిశూన్యుం డెవ్వఁడొ, సాకారుండతఁడె కాన సాకారుని నా
లోకించినపక్షమున ని, రాకారుఁడు గోచరించు నప్పుడె స్వయముగన్. 669

గీ. హరిని స్మరియించు చుండెడితఱుణమందుఁ, గనుల హర్షాంబుకణమును దనువునందుఁ
బులకలును గ్రమ్మ భక్తుఁడు పొందు ముక్తి, విష్ణుకరుణోదితాత్మవివేకుఁ డగుచు.

గీ. హరిని స్మరియించుటను మానసాఘములును, హరిని గీర్తించుటను వాచికాఘములును
హరిని బూజించుటను గాయికాఘములును, క్షీణ మగుటను భక్తుఁడు చెందు ముక్తి.

క. వర్ణములును నాశ్రమములు, వర్ణాశ్రమధర్మములును వనజభవునిచే
నిర్ణీతము లగుటను నా, నిర్ణయమును దగదు భక్తినిష్ఠుఁడు దాఁటన్. 672

క. నిజధర్మము విడనాడక, భజియింపక యన్యధర్మపథమును భక్తుల్
భజియింప నొప్పు శార్ఙ్గిని, నిజధర్మమునందె మేలు నిధనం బైనన్. 673

వ. స్వధర్మాగతం బగుద్రవ్యంబు శుక్లద్రవ్యం బని చెప్పంబడియె. శుక్లద్రవ్యంబుచేఁ జేయంబడుదానంబు స్వల్పం బైనను మహాపుణ్యంబు నొసంగు. అధర్మాగతం బగు ద్రవ్యంబు మలినద్రవ్యంబు. దానం జేయంబడుదానంబు నరకప్రదంబు. 674

క. ఒనరించిన నిహలోకం, బున గర్మములు పరలోకమునఁ గర్మఫలం
బును ననుభవింపవలయును, దనుధారులు దానిఁ గడవఁ దప్పనికతనన్. 675

గీ. పుణ్యకర్మముచేతను బొందెడుసుఖము, దురితకర్మంబుచేతను దుఃఖ మొదవు
లేదు పాపాత్ములకు సుఖలేశ మేని, దుఃఖలవ మేని పుణ్యవంతులకు లేదు. 676

సీ. బంధించి త్రాళ్లచేఁ బ్లవగంబులను ద్రిప్పు, చుండెడిసూత్రధారుండుపోలెఁ
గర్మపాశంబులఁ గట్టి ప్రాణుల నెల్ల, సర్వేశ్వరుండు త్రిప్పు సంతతమును
బ్రహ్మాదులును గర్మబద్ధు లై తా మొన, రించుచుండిరి స్వస్వకృత్యములను
వీ రని వా రని వివరింపఁగా నేల, కర్మబద్ధములు లోకంబు లెల్లఁ
గీ. గడకు నీ కొక్కమాట నే నుడువువాఁడ, నిది రహస్యంబు చెప్పను మెవ్వరికిని
నట్టికర్మంబు మాపు చేయంగఁగలది, విష్ణునామంబుకంటెను వేఱు లేదు. 677

సీ. కొందఱు దేవతాబృందంబుఁ గొందఱు, మణులను గొందఱు మంత్రములను
గొందఱు గ్రహములఁ గొంద ఱోషధులఁ గొం, దఱు సాహసమును గొందఱు బలంబుఁ
గొంద ఱుద్యమమును గొందఱు ధృతిని గొం, దఱు పరాక్రమముఁ గొందఱు నయంబుఁ
గొందఱు బుద్ధిని గొందఱు సిద్ధిని, నుతిచేయు చుందు రద్భుతము గాఁగ
గీ. నేనుమాత్రము కర్మమునే నుతింతు, నన్నిటికిఁ గూడ మూల మై యున్నకతన
మశక మగుఁ గర్మముననె సామజము గూడఁ, గరి యగును మశకంబును గర్మముననె.

గీ. బాహ్యమందు సమస్తంబుఁ బరిహరించి, మనసులోపల వాంఛలు మానకున్న
వాఁడు పాపంబు చేసినవాఁడె కాన, వ్యర్థములు వాఁడు చేయుకార్యంబు లెల్ల. 679

గీ. చలుపుచును బాహ్యమందుఁ గర్మముల నెల్ల, మనసులోపల వాంఛలు మాని నేని
యతనిత్యాగంబు మధ్యమత్యాగ మగుటఁ, బడయఁజాలఁడు తత్పూర్ణఫలము వాఁడు.

గీ. బాహ్యమునఁ గర్మములును నాభ్యంతరమున, వాంఛలును ద్యజియించినవానిత్యాగ
ముత్తమము దుర్లభం బది యోగులకును, వాఁడె భక్తుఁడు ముక్తుఁడు వాఁడె చూవె.

గీ. కష్టములచేతఁగాని యాగ్రహముచేతఁ, గాని కావింపఁబడినత్యాగంబు మధ్య
మంబు దానను ద్యాగిఫలంబు లేదు, రాగి యగుఁగాని యాతఁడు త్యాగి గాఁడు.

గీ. అభ్యసించుచు యోగంబు నంతరాయ, నిహతుఁ డగునేని మరల జన్మించి యోగి
కులమునం గాని సిరిగలనిలయమందుఁ, గాని యాతఁడు తత్సిద్ధిఁ గాంచఁగలుగు. 683

గీ. కర్మమయ మగుయజ్ఞంబు కర్మనాశ, కరము గానేర దెపుడును గడుగఁగల దె
కర్దమము కర్దమమును రక్తమును రక్త, మెంత తలక్రిందు లైనను నెన్నఁ డేని.

గీ. సార్వభౌమసుఖంబుతో స్వర్గసుఖము, సాటి చేయంగవచ్చు నశాశ్వతంబు
గాన నాసౌఖ్యమును గోర నేను నిత్య, మైనమాధవభక్తిసౌఖ్యమును దప్ప. 685

గీ. గర్భ మనియెడినరకలోకమున నుండ, గడగడవడంకు చుందు నెప్పుడును నేను
మద్భయంబును దీర్ప సమర్థ మైన, దొక్కహరిభక్తి దప్ప వే ఱొండు లేదు. 686

గీ. భూరికామయుతం బై నబుద్ధి విష్ణు, భక్తిని జయింపలే దెంతశక్తి యున్న
రాలు లోహంబుచేతను బ్రద్ద లగును, గాని రత్నంబు భిన్నంబు గాదు చూవె. 687

ఆ. విష్ణుసేవకులను విడనాడి శమనుండు, సకలజంతువులను సంహరించు
బకము దర్దురాదిపాథశ్చరంబుల, పిడిచి మ్రింగునట్లు వివిధకృములఁ. 688

సీ. వ్యాధునకు ముక్తి నొసఁగినవాఁడు కుబ్జ, నుద్ధరించినవాఁడు నన్నుఁ దయఁ దెంచు
బద్ధకంకణుఁ డగుచును భక్తజనుల, నోముటకు దీక్షితోఁడఁ దా నున్నకతన. 689

క. అని పలుకుచు రోమాంచము, లెనయంగను మేన లోన నేకాగ్రత్వం
బొనరఁగ నిశ్చేష్టత్వం, బున నుంటయుఁ జూచి గౌరి ముద మొదవంగన్. 690

వ. మహేశ్వరుండు బహిర్ముఖుం డగునంతవఱకును నిరీక్షించి యుండి యనంతరం బాలని
కి ట్లనియె. 691

గీ. అచ్యుతుండు జంబూద్వీపమందు నెన్ని, తీర్థములుగ వసించె నేతీర్థ మందు
నుత్తమమొ తెల్పుము వినంగ నుద్భవించె, నిచ్చ యన నీశ్వరుం డామె కిట్టు లనియె,

క. జలజాక్షి సప్తలోకం, బులు గూడ హరిస్వరూపముల యైనను నేఁ
దెలిపెదను గొన్నితీర్థం, బుల నడుగుట నీవు లోకమును గరుణింపన్. 693

—: విష్ణుతీర్థనామకథనము :—

వ. పుష్కరతీర్థంబును వారాణసీక్షేత్రంబును నైమిశక్షేత్రంబును బ్రయాగతీర్థంబును మానసతీర్థంబును విశ్వకాయతీర్థంబును సోమేశ్వరతీర్థంబును మదోత్కటతీర్థంబును రథచైత్రకతీర్థంబును గాన్యకుబ్జతీర్థంబును గపాలమోచనతీర్థంబును మలయజతీర్థంబును గుబ్జామ్రకతీర్థంబును గేదారతీర్థంబును హిమవత్పృష్ఠంబున బాహ్యతీర్థంబును గోకర్ణం బున గోపకతీర్థంబును హిమాద్రియందు స్థానేశ్వరతీర్థంబును బిల్వకంబున బిల్వపత్రక తీర్థంబును శ్రీశైలంబున మాధవతీర్థంబును భద్రేశ్వరంబున భద్రతీర్థంబును వారాహం బున విజయతీర్థంబును వైష్ణవగిరియందు వైష్ణవతీర్థంబును రుద్రకోటగిరియందు రౌద్ర తీర్థంబును గాలంజరగిరియందుఁ బైత్ర్యతీర్థంబును గంపిలంబునఁ గాంపిలతీర్థంబును ముకు టంబునఁ గోటకతీర్థంబును గల్లికయందు సాలగ్రామతీర్థంబును నర్మదయందు శివతీర్థం బును మాయయందు విశ్వరూపతీర్థంబును నుత్పలాక్షంబున సహస్రాక్షతీర్థంబును రైవ తకగిరియందు జాతతీర్థంబును గయయందుఁ బితృతీర్థవిష్ణుపాదతీర్థంబులును విపాశయందు విపాపతీర్థంబును బుండ్రవర్ధనమందుఁ బాటలతీర్థంబును సుపార్శ్వంబునందు నారాయణ తీర్థంబును త్రికూటంబునందు విష్ణుమందిరతీర్థంబును విపులంబున విపులతీర్థంబును మల యాచలంబునఁ గళ్యాణతీర్థంబును గోటితీర్థంబునఁ గౌరవతీర్థంబును గుబ్జాంకకంబునఁ ద్రిసంధ్యతీర్థంబును గంగాద్వారంబున హరిప్రియతీర్థంబును వింధ్యప్రదేశంబున శైలతీర్థం బును బదరియందు సారస్వతతీర్థంబును గాళిందియందుఁ గాలరూపతీర్థంబును సహ్యాద్రి యందు సాహ్యకతీర్థంబును జంద్రక్షేత్రంబునఁ జాంద్రతీర్థంబును యమునయందు మృగ తీర్థంబును గరవీరంబునందుఁ గురుతీర్థంబును వినాయకపర్వతంబున నుమాతీర్థంబును భాస్కరక్షేత్రంబున నారోగ్యతీర్థంబును మహాకాలంబున మహేశ్వరతీర్థంబును వింధ్యకంద

రంబున నమృతతీర్థంబును మండపంబున విశ్వరూపతీర్థంబును సీన్వారిపురంబున స్వాహా
తీర్థంబును బ్రచండయందు నైగిలేయతీర్థంబును నమువికంటకంబునఁ జాండతీర్థంబును
బ్రభాసతీర్థంబునఁ బుష్కరతీర్థంబును సరస్వతియందు దేవమాతృతీర్థంబును మహాపద్మం
బున మహాలయతీర్థంబును బయోష్ణియందుఁ బింగేశ్వరతీర్థంబును సింహికయందు
సింహికాతీర్థంబును సౌరవంబున రవితీర్థంబును గృత్తికాక్షేత్రంబునఁ గార్తికతీర్థంబును
శంకరగిరియందు శాంకరతీర్థంబును సుభద్రాసింధుసంగమంబున నాస్పలతీర్థంబును విష్ణు
పర్వతంబునఁ గాణపత్యతీర్థంబును జాలంధరంబున విశ్వముఖతీర్థంబును ద్వారంబునఁ దారక
తీర్థంబును దేవదారువనంబునఁ బౌండ్రతీర్థంబును గాశ్మీరమండలంబునఁ బుష్కతీర్థంబును
హిమాద్రియందు భౌమహిమతుష్టికపుష్టికతీర్థంబులును శంఖోద్ధారంబున శంఖధారక
తీర్థంబును బిండంబునందుఁ బిండసతీర్థంబును సిద్ధవనంబున వైఖానసతీర్థంబును నవోచ్ఛ
దంబునందు విష్ణుకామతీర్థంబును నుత్తరకూలంబున నైషధ్యతీర్థంబును గుశద్వీపంబునఁ
గుశోదకతీర్థంబును హేమకూటంబున మన్మథతీర్థంబును గుముదంబున సత్యవాద్య
తీర్థంబును వందతియందు నాస్త్వికతీర్థంబును వింధ్యంబునందు వైమాతృకతీర్థంబును
మాయాపురంబున జాతితీర్థంబును మందరంబున గౌతమతీర్థంబును గంధమాదనంబున
సుగంధకార్ముకతీర్థంబులును గిరికర్ణంబున విశ్వేశ్వరతీర్థంబును బత్తంబున బ్రహ్మమయ
తీర్థంబును జంబూద్వీపంబునందు సుప్రశస్తతీర్థంబులుగాఁ జెప్పంబడియె. 694

క. ఈతీర్థంబులలోపల, స్నాతుం డై నరుఁడు విష్ణుసందర్శనముఁ
బ్రీతి మెయిం జేసినఁ దత్, పాతకవర్గంబు లెల్ల దగ్ధంబు లగుఁ. 695

క. అనుదినమును నేతత్తీ, ర్థనామములఁ దలఁచు చున్నఁ బ్రాతస్సాయం
తనవేళలందు నరునకుఁ, గనఁగలుగును విష్ణుపదము కాయాంతమునఁ. 696

గీ. కాని యీతీర్థములు సాటిగావు విష్ణు, నామసంకీర్తనమునకు నళినగంధి
మాపు హరినామ ముత్పత్తిమరణములను, బాపముల నెల్లఁ దీర్థముల్ పాఱఁద్రోలు.

—: వేత్రవతీమాహాత్మ్యకథనము :—

సీ. వినుము వచించెద వేత్రవతీనదీ, మాహాత్మ్యమును నీకు మంజువాణి
వృత్రునిచేతఁ గావింపఁగాఁబడినకూ, పమునుండి యానది బయలుదేఱెఁ
దద్దర్శనమునఁ బాతకము లెల్ల నశించు, దానఁ జేసినస్నానపానములను
సర్వరోగములును శమియించు నం దొన, ర్చినదానమునఁ జేసి త్రిదివ మొదవు

గీ. ధరణిలో నుండుసర్వతీర్థములు దివము, నందు నివసించునట్టిసర్వామరులును
హరియు బ్రహ్మయు నేను మాయనుచరులును, వేత్రవతియందు నుందుము విడువకుండ.

గీ. అందులో మునుగునపుడు రాజ్యమును గోర, రాజ్యము లభించుఁ గోర స్వర్గమును గలుగు
స్వర్గమును ముక్తి గోర మోక్షమును దొరకు, వేత్రవతివంటినది లేదు ధాత్రియందు.

సీ. మహి నుండె మున్ను చంపకపురంబునను వి, దారుణుం డనెడిభూధవుఁ డొకండు
వాఁడు కష్టవ్యాధివలనఁ బీడింపంగఁ, బడుచు దుస్సాంగత్యబలముచేతఁ
గావించుచును దుష్టకార్యంబు లెల్ల భం, గము సేయుచును ధర్మకార్యములకుఁ
బెద్దలతోడను బుద్ధి లేకుండంగ, వాదించుచు వితండవాదములను
గీ. వేఁట యాడంగ నొకనాఁడు విపినమునకు, నరిగి యొకలేడిపై నేనె నాశుగమును
దాని దప్పించుకొని యది దైవికముగఁ, బఱచుచుండంగ నమ్మహీపాలకుండు.
వ. దానివెంటంబడి బహుదూరంబు పరువెత్తుచుం జని చని తృషార్తుం డగుట వేత్రవతీ
నదీజలపానంబు గావించి యామృగంబు కానంబడమి నిరాశుం డై తిరిగి స్వగృహంబున
కరుదెంచె. 701

సీ. అంతట నాత్మకుష్ఠామయంబు నశింప, నతఁడు పొందుచు విస్మయంబు మదినిఁ
దన్నదీజలమును ద్రావుటయే తన, వ్యాధి పోవఁగ హేతు వని గ్రహించి
యదిమొదలుగ భక్తి యామతిల్లఁగ నందె, యాచరించుచు స్నాన మనుదినంబుఁ
దత్స్నానమునఁ జేసి తనదుష్టభావ మం, తయు నంతరించి సద్భావ మొదవ
గీ. ధర్మమార్గంబునం జొచ్చి దానములను, జలుపుచును విష్ణునామసంస్మరణమునను
గడపి జీవిత మెల్లను గిట్టకడకు, ముదముతోడను వైకుంఠమునకుఁ జేరె. 702
గీ. సుగ మెచ్చోటఁ గలుగునొ సాభ్రమతికి, వేత్రవతికిని నచ్చోట వెలయ భక్తి
స్నానదానాదివిధులను జలిపె నేని, జన్మరాహిత్యమును జెందు జనుఁడు దాన. 703
క. అని నుడువుటయును బార్వతి, విని సంతస మొదవ నాథ వేడుక గలిగెన్
విన సాభ్రమతీమహిమం, బును డెల్పుము నాఁగఁ బురరిపుం డి ట్లనియెన్. 704

—: సాభ్రమతీమాహాత్మ్యకథనము :—

సీ. మునుపు కశ్యపుఁడు తపోధనులను దర్శింప, నైమిషాటవి కొకనాఁడు చనఁగ
నట నున్నఋషు లెల్ల నతనికిఁ దగినస, త్కారంబు గావించి తాపసేంద్ర
నీవు దక్షుండవు రావింపు మిలకు గం, గను నది నీనామమున వెలుంగు
నని పల్కుటయును గశ్యపుఁ డర్బుదాద్రియం, దయుతాబ్దములు తపం బాచరించె
గీ. నపుడు ప్రత్యక్ష మై యమ్మహర్షి కేను, వరము నిచ్చెద ననఁగ నప్పరమమౌని
గంగ నిమ్మని కోర నేఁ గనికరించి, విడిచితిని నొక్కజటనుండి విబుధనదిని. 705
క. అంతట దానిం గై కొని, సంతసమునఁ గశ్యపుఁడును జనుదేరఁగ నా
శాంతిధను లెల్ల నమ్మునిఁ, గాంతునిమహిమంబుఁ బొగడి కడుకొని యంతన్.
వ. ఆగంగకుఁ గాశ్యపి యని నామకరణంబు గావించిరి. 707
ఆ. మును భగీరథుండు ననుఁ గోర గంగను, నతని కిచ్చినాఁడ నాదియందుఁ
గశ్యపుఁడును బిదపఁ గాంక్షింప నతనికి, నిచ్చినాఁడ వాని కిచ్చినట్లు. 708
వ. కాశ్యపి కృతయుగంబునఁ గృతవతి యనియును త్రేతాయుగంబున గిరికర్ణిక యనియును

ద్వాపరయుగంబునఁ జందన యనియును గలియుగంబున సాభ్రమతి యనియును నామంబులం బడసి జగద్విశ్రుతిం గాంచె. 709

గీ. సాభ్రమతియందు స్నానంబు సలిపె నేని, సకలపాపంబులును వినాశంబు నొందు
దానఁ గలుఁగు హరిప్రసాదంబు దాన, విష్ణుధామంబు ప్రాప్తించు నేని నేని. 710

వ. మాఘమాసంబునఁ బ్రయాగతీర్థంబునఁ బ్రాతఃకాలంబున నేయుస్నానంబువలనను గృత్తికాయోగంబుగలకార్తికపూర్ణిమాదినంబునం గావించుగంగాస్నానంబువలనను జేకూరుఫలంబు సాభ్రమత్యవగాహంబునం బ్రాప్తించు. 711

ఆ. సకలరోగములను సకలాశుభములను, సాభ్రమతిజలంబు సమయఁజేయు
జగతిలోన నుండుసకలతీర్థములును, దానిలోన మిశ్రితంబు లగుట. 712

వ. సాభ్రమతికిఁ బూర్వతటంబునందు యవక్రీతుండును వైభాండకుండును గశ్యపుండును సుశీజుండును భృగువును నంగిరుండును గణ్వుండును మునాథియును బునర్వసువును వందియును నుత్తరతటంబునందు సుమధువును దత్తాత్రేయుండును దీర్ఘతముండును గౌతముండును గశ్యపుఁడును శ్వేతకేతువును గహోషుండును బలసాయనుండును దేవలుండును విశ్వామిత్రుండును భరద్వాజుండును జమదగ్నియును గర్గుండును నుద్దాలకుండును దేవశర్మయును ధౌమ్యుండును నాస్తికుండును లోమశుండును నాభికేతువును లోమహర్షణుండును నుగ్రశ్రవుండును భార్గవుండును జ్యవనుండును వాలఖిల్యాదులును దపోనిష్ఠాగరిష్ఠులై నిత్యనివాసంబు గావింతురు. నీలకంఠతీర్థంబును నందహ్రదతీర్థంబును రుద్రహ్రదతీర్థంబును రుద్రమహాలయతీర్థంబును మందాకినియును నచ్ఛోదయును సాభ్రమతియందు గూఢంబుగాఁ బ్రవహించుచుండు. 713

ఆ. అచటఁ దర్పణంబు నాచరించిన విధి, యుతము గాఁగ శ్రాద్ధ మొనరిచినను
నుద్ధరింపఁబడుదు రొకకల్పముననుండి, గతులు లేకయుండు పితరు లెల్ల. 714

—: బ్రహ్మచారితీర్థమాహాత్మ్యము :—

వ. సాభ్రమతియందు బ్రహ్మచర్యంబున బ్రహ్మచారులు ముక్తి నొందుటంజేసి తన్నామంబున బ్రహ్మచారితీర్థం బేర్పడియె. అది నాకుఁ బ్రియం బగుట నే నందు బ్రహ్మచారికనామంబుతోడ లోకహితార్థం బుండి నన్ను సేవించువారలకు రాత్రివేళ యోగిరూపంబున దర్శనం బిచ్చి సర్వాభీష్టంబుల నెఱవేర్చుచుంటి. మద్దర్శనమాత్రంబున సకలవ్యాధులును సర్వపాతకంబులును నశియించు. బ్రహ్మచారితీర్థస్నానంబు నాకత్యంతప్రీతిదాయకంబు. తీర్థరూపంబునం దప్ప నే నచ్చట లింగరూపంబున నుండెడివాఁడం గాను. 715

సీ. మును సూర్యవంశసంభూతుండు బ్రహ్మదత్తుం డనుమేదినీశుం డొకండు
తత్తటంబున ఘోరతపము గావింపంగ, నతనికిఁ బ్రత్యక్షమైతి నేను

సమ్మఁ గోరె నప్పు డానరనాథుఁ డాగింగ, తపసిరాఁ డీర్తిమై తనరునట్లుఁ
వర మిచ్చితిని నేను వాఁడు కోరినయట్ల, యాది దాన బ్రహ్మదత్తాఖ్య వఱలె
గీ. నంత నాతఁడు సంతోష మావహిల్లు, నటఁ బ్రతిష్ఠించి గంగాధరాఖ్య నన్నుఁ
జనియెఁ దనరాష్ట్రమునకు నాస్థాన మయ్యె, నదియును దదాదిగను మంట నందు నేను.
వ. బ్రహ్మచారీశగంగాధరులను ధ్యానించువాఁడు శివలోకముఁ బడయు. మఱియును.
సీ. పూర్వము రవికులోద్భూతుండు రాజఖడ్గుండను నా నొకనృపాలుండు గలఁడు
వాఁడు సురాత్ముఁడై వర్తించుచుండఁ, గారణంబునఁ గొంతకాలమునకు
జనియించెఁ దద్దేహమునఁ గుష్ఠరోగంబు, దానిచే నతఁడు సంతప్తుఁ డగుచు
నొకదినంబున దేహ ముజ్జగింపఁగ నెంచి, చనుదెంచి శీఘ్రమ సాభ్రమతికి
గీ. నందులో మున్గి యుత్థితుండై కనంగఁ, గానఁబడదాయెఁ గుష్ఠంబు మేనిమీఁద
నంత నాతఁడు విస్మయం బంది యచటఁ, దపము గావించి మోక్షపదంబు నొందె.
వ. అది మొదలుగ దానికి రాజఖడ్గతీర్థం బను ప్రఖ్యాతియుం గలిగె. 719
సీ. మును భగీరథవంశమున సుదాసుం డను, భూధవుం డొకఁ డుండె భూరిబలుఁడు
జనియించె నతనికి సౌదాసుఁ డనియెడి, తనయుఁ డొక్కఁడు వాఁడు దైవికముగ
నొకనాఁడు శాపంబు నొంది వసిష్ఠమ, హర్షిచే దైత్యదేహంబు వడసి
స్నానంబు గావించి సాభ్రమతీతోయ, మున దాన శాపవిముక్తి నొందె
గీ. సాభ్రమతివంటితీర్థంబు జగమునందుఁ, గనఁబడదు దక్షిణోదధిగామినిగను
నది వికీర్ణవనంబునయందుఁ జొచ్చి, దాని నొనరించి పుణ్యతీర్థముగ నంత. 720

—: వికీర్ణతీర్థమాహాత్మ్యము :—

వ. అచ్చట శ్వేత వకుళ హిరణ్మయి హస్తిమయి వేత్రవతి సుభద్ర సాభ్రమతి యను
సప్తనదులు గా నయ్యె. 721
ఆ. ఆవికీర్ణతీర్థమందు శ్రాద్ధంబును, జలిపె నేని కల్పశతమువఱకుఁ
గలుగుఁ బితరులకు నఖండంబుగాఁ దృప్తి, గాణాపత్యపదము కర్త కొదవు. 722
ఆ. సర్వరోగములును శమియించు నొదవును,సర్వసంపదలును సంఘటిల్లు
సర్వసౌఖ్యములును జలిపినయెడ స్నాన, మును వికీర్ణతీర్థమున నరుండు. 723

—: శ్వేతతీర్థమాహాత్మ్యము :—

వ. మఱియును శ్వేతానదివలన శ్వేతతీర్థం బేర్పడియె.
క. ఒనరించి శ్వేతతీర్థం, బున స్నానం బచటనుండి మూఁడుదినంబుల్
కనిన మహాకాశేశ్వరు, ననఘుం డయి క్షుద్రలోక మాతం డొందున్. 725
క. శ్వేతాసంగమమందున్, స్నాతుం డయి పూజ చేసినను బిల్వముచే
భూతేశ్వరునకు నిర్గత, పాతకుఁ డై వాఁడు పొందుఁ బరమపదంబున్- 726

— : గణతీర్థ మాహాత్మ్యము —

వ. మఱియును వకుళానదివలనఁ జగన్నాథునకు గణతీర్థం బేర్పడియె. ఆయ్యాది గణాధిపతిస్థానంబు. 727

క. వకుళాసంగమమున ను, త్సుకితను స్నానంబు చేసి చూచినయెడలన్
వకుళేశ్వరు నతని కోసం, గక తప్పదు నేను మామకస్థానంబున్ 728

ఆ. విశ్వదత్తుఁ డనెడివిభుఁ డిందువంశజుం, డొక్కఁ డచటఁ జేసి యుగ్రతపము
గాణపత్య మొందె గణపతికృపచేత, దానిమహిమ నెన్నఁ దరము గాదు. 729

వ. గణతీర్థంబునందు వసిష్ఠుండును వామదేవుండును గహోడుండును గౌశికుండును భరద్వాజుండును నంగిరుండును విశ్వామిత్రుండును వామనుండును గణపతిని సేవించి తపస్సిద్ధిం బడసిరి. 730

గీ. చలిపి వకుళాజలంబున స్నాన మచట, గణపతిని బూజ చేసినఁ గలుగు నాయు
వర్ధమునుసంతతియు నువిద్యయును దేహ,సౌఖ్యమును శ్రుతియును మోక్షమును దుదకు.

— : అగ్నితీర్థ మాహాత్మ్యము —

వ. మఱియును సాభ్రమత్యుత్తరకూలంబున నగ్నితీర్థంబును దత్సమీపంబున బాలేశ్వర తీర్థంబును నేర్పడియె. అందు మాతృగణపరివేష్టితం బగుచండీపీఠంబును జండికేశ్వరుండును బాలేశ్వరుండును నుండె. 732

గీ. అగ్నితీర్థంబునను స్నాన మాచరించి, కాంచు నెడలను జాముండికను బిశాచ
రూపములు తత్ప్రియుక్తసంతాపములును, దొలఁగి పరమపదంబు నొందుదురు తుదకు.

క. అక్కడఁ దిలచూర్ణంబునఁ, జక్కఁగఁ బిండములఁ జేసి శ్రాద్ధము వెట్టన్
మిక్కుటముగఁ దృప్తిం గని, చొక్కుచు సోలుచును దివముఁ జొత్తురు పితరుల్.

సీ. మును కుకర్దముఁ డనుజననాథుఁ డొక్కఁడు, పిండారపురమున నుండి జనుల
బాధ వెట్టుచు నిజపరిపాలనంబునఁ, గావించు మను పాతకముల నెల్ల
నొకనాఁడు మరణంబు నొంది స్వకృతదుష్కృ, తంబునఁ బ్రేతరూపంబు వడసి
- క్షుత్పిపాసలచేత క్షోభంబు నొందుచుఁ, దిరుగుచు నిల నెల్ల దిక్కు లేక

గీ. యొక్కదినమునఁ బ్రాక్పుణ్యయోగమునను, నగ్నితీర్థంబునకు వచ్చి యటఁ గహోడ
మౌని నీక్షించి మ్రొక్కి యాత్మప్రవృత్తి, యంతయును జెప్పి యేడ్వంగ నమ్మహర్షి.

గీ. ఏడ్వకుము రాజ నీపాప మెల్లఁ దొలఁగె, నభయముగ నిల్వు మని పల్కి యగ్నితీర్థ
జలము గైకొని వానిపైఁ జల్లె నంత, నాతనికి వచ్చె నిజరూప మద్భుతముగ. 736

గీ. అప్పుడు కహోడుఁ డతనిచే నగ్నితీర్థ, మందు శ్రాద్ధంబు చేయింప నతఁడు చేసి
శ్రాద్ధమును ధన్యతను జెంది చనియె దివ్య, యానమందు నధిష్ఠించి యమరపురికి.

క. అది కల్కిట యనును నుమ యి, ట్లనియెఁ గుకర్దముఁ డు చేసె నంటివి పుణ్యాం
బును దానిస్వరూపంబును, వినిపింపుము నాకు నాథ విశదము గాఁగన్. 738

చ. అనవుడు శంభుఁ డి ట్లని యె నంబుజనేత్ర కకర్దముండు ప్రా
గ్జననమునందు భూసురుఁడు గా నుదయించి స్వధర్మనిష్ఠుఁ డై
నను భజియించుచుక్ బ్రతిదినంబును బ్రాహ్మణులక్ సపర్యలక్
దనుపుచు భోగవాంఛ నిధనంబును బొందుటఁ బుట్టె భూపుఁ డై. 739

గీ. అట్లు భూపాలుఁడుగఁ బుట్టి యతఁడు పూర్వ, పుణ్యఫలముగను నశేషభోగములను
ననుభవించుచు దుష్టుఁ డై యప్పు డాచ, రించుటను శాపముల నెల్లఁ బ్రేత యయ్యె.

—: హిరణ్యాసంగమతీర్థమాహాత్మ్యము :—

క. పిదప హిరణ్యాసంగిమ, మొదవెను సాభ్రమతి కందు నొనరించినచో
నుదయమున స్నానమును సం, పద లిహమున బ్రహ్మపదము పరమున నొదవుక్.

—: అప్సరస్తీర్థమాహాత్మ్యము :—

వ. హిరణ్యాసంగమతీర్థంబున ము న్నూర్వశి జనియించుటంజేసి యప్సరస్తీర్థం బేర్పడియె.
నరనారాయణు లచ్చటఁ దపంబు గావించుటంజేసి యయ్యది పరమపవిత్రస్థలం బయ్యె.

గీ. అచటఁ దపమును గావించునట్టివారి, కేర్పడు హిరణ్మయాకార మేమిచెప్ప
నందు మున్ను హిరణ్యాక్షుఁ డాచరించి, తపమును హిరణ్మయం బై నతనువుఁ బడసె.

గీ. అచట జనమేజయుఁడు స్నాన మాచరించి, బ్రహ్మహత్యావిముక్తిని బడసె మున్ను
సలిపి గాధేయుఁ డచ్చోట స్నాన మొకఁ, దినమునను మున్ను కైలాసమునకుఁ జేరె.

—: ధర్మతీర్థమధురాతీర్థమాహాత్మ్యము :—

గీ. పిదప ధర్మావతీసంగ మొదవె సాభ్ర, మతికి నచ్చోట ధర్ముఁ డద్భుతము గాఁగఁ
దపము సేయుట ధర్మతీర్థంబు గలిగె, దానిమహిమంబు వర్ణింపఁ దరముగాదు. 745

వ. మఱియును గృష్ణుండు కంసాసురవధంబు గావింపఁ గుశస్థలికి నేఁగ నుద్యమించి ధర్మా
వతీసంగమంబున సప్తరాత్రంబులు నివసించి మధురార్కుని నచటఁ బ్రతిష్ఠాపించి
యం దష్టాదశసహస్రసంఖ్యాకు లగుయజ్వలను నిలిపి యేఁగుటంజేసి యచ్చోట మధురా
తీర్థం బనుపుణ్యతీర్థం బేర్పడియె. అచ్చట మాఘశుక్లసప్తమీదినంబున స్నానంబు
గావించి మధురార్కునిఁ బూజించి కపిలాదానంబు గావించె నేని యాదిత్యలోకంబు
నొందంగలుగు. 746

క. మును మాండవ్యుం డనియెడి, మునివరుఁ డొక్కండు తీవ్రముగను దపంబుక్
బొనరుచుచు హరిద్వారం, బున నుండె దినంబు నక్తమును బహునిష్ఠక్. 747

సీ. ఆదేశమున కెల్ల నధిపుఁ డై యపు డుండె, విశ్వమోహనుఁ డనువిభుఁ డొకండు
సోమచంద్రుం డనుసూనుఁ డొక్కం డుండె, వానికి బహుజనమానితుండు
వాఁ డొక్కనాఁ డొకవనములోపల వేట, లాడుచు నారేయి యందె యుండె
నపు డొక్కతస్కరుం డపహరించెను వాని, ఘోటక మబ్బురపాటు దోప

గీ. నంతఁ గానరామిని హయమప్పు డిచటఁ, దహనతపనుల బొంది భూపాలసుయుఁ డశ్వ
హరుని వెదకుట కనుపంగ నాత్మభటుల, దేశ మెల్లను వారలు తిరిగి తిరిగి. 748

గీ. కానరామిని గుఱ్ఱ మెక్కడను గూడఁ, గొనము విసివి హరిద్వారమునకు వచ్చి
యచట నొకవృక్షమూలమునందుఁ దపము, సేయు చున్నమాండవ్యునిచెంత కరిగి.

క. ముని యేమియు మాటాడమిఁ, గని మనిఁ గనులెత్తి వీఁడె గంధర్వహరుం
డని యెంచి వానిఁ గైకొని, చనుదెంచి నిజక్షితీంద్రసవిధంబునకున్. 750

క. జననాథ వీఁడె హయమున్, గొనిపోయినవాఁగ పట్టుకొని వచ్చితి మీ
తని నావుడు నృపుఁ డీచోరుని శీఘ్రము శూలమందుఁ ద్రోయుం డనియెన్. 751

క. ఆతనియాజ్ఞను శూల, ప్రోతునిఁ గావించి మునివరుని వారంతన్
బ్రీతిం గైకొని ధాత్రీ, నేతృబహూకృతులఁ జనిరి నిజగృహములకున్. 752

గీ. అంతట సమాధినిష్ఠుఁ డై నట్టికతన, కొంత తెలియంగ కి మాండవ్యుఁ డుండి యందె
కొంతకాలంబు పిదపఁ జేకూర సంజ్ఞ, సర్వము నెఱింగి నిజయోగశక్తివలన. 753

సీ. శమనునిసన్నిధానమునకుఁ జని వేగ, కాల యేటికి నాకు శూలశిక్ష
కావించితివొ విన గాంక్ష గల్గె వచింపు, మనవుడుఁ గాలుఁ డిట్లనియె విప్ర
ముని నీవు బాల్యంబునను గ్రుచ్చుటను శల, భమును శూలమున నీపగిది నేఁడు
చెందినాఁడవు శూలశిక్ష చేసినకర్మ, మనుభవింపక తప్ప దజునకైన

గీ. ననుడు మాండవ్యుఁ డాగ్రహం బావహిల్లఁ, గాల శిశుకృత్యమున కిట్టికఠినశిక్ష
యొనరిచినహేతువున శూద్రయోనియందు, జనన మొందుము క్షితిమీఁద ననిశపించె.

సీ. అంతట భయముచే నంతకుం డాతని, పదపంకజములను బట్టి వేఁడ
నమ్ముని కరుణ లో నంకురింపఁగ నిట్టు, లనియె వైవస్వత యవనియందు
వృషలుండ వై జనియించి యచ్యుతభక్తి, తనరార విదురాభిధాన మొంది
కొంతకాలం బుండి క్షోణిపైఁ దీర్థయా, త్రావ్యాజమున నొక్కతఱిని నేఁగి

గీ. సాభ్రమతికి ధర్మావతీసంగమందు, స్నాన మొనరింపఁ గల్గుపుణ్యమునఁ దొలఁగు
నవరవర్ణత్వ మద్దాన నామతిల్లుఁ, దత్క్షణంబున నీదివ్యతనువు నీకు. 755

క. అని పలికె యథేచ్ఛంబుగఁ, జనుటయు విదురుఁడుగఁ బుట్టి సమవర్తి ధరి
త్రిని ధర్మావతిసంగం, బున స్నానము చేసి శాపముక్తిం బడసెన్. 756

క. కావునఁ దత్తీర్థంబునఁ, గావించిన స్నాన మెట్టికలుషం బైనన్
బోవుటను దత్క్షణంబునఁ, బావనతం గాంచి ముక్తిఁ బడయుదురు జనుల్. 757

—: కంబుతీర్థమాహాత్మ్యము :—

వ. పిదప సాభ్రమతివలనఁ గంబుతీర్థం బేర్పడియె. అందుఁ జేయుస్నానదానాదు లనంత ఫలంబులు. 758

గీ. అచట మున్ను విశ్వామిత్రుఁ డాచరించి, తపమును బ్రజార్థి యై కాంచెఁ దత్క్షణంబ
కార్యసిద్ధిని సంతానకాంక్ష యున్న, వారలకుఁ గంబుతీర్థంబు వాంఛ దీర్చు. 759

—: కపితీర్థమాహాత్మ్యము :—

వ. పిదప సాభ్రమతీవలనఁ గపితీర్థం బేర్పడియె. అందు స్నానంబు గావించి కపీశ్వరాదిత్య దర్శనంబు సేసె నేని బ్రహ్మహత్యామహాపాపంబు భస్మీభూతం బగు. దానం జేయు పుణ్యకర్మంబు లాయుర్ధనరూపభోగబలపుత్రధర్మప్రదంబు లగు. 760

గీ. చైత్రశుక్లాష్టమిని నందు స్నానదాన, తర్పణాదులు సేసినఁ దత్ఫలంబు
తరము గాదు వచింప విధాత కేని, కట్టె నచ్చోట సేతువుఁ గపిగణంబు. 761

—: ఏకధారతీర్థమాహాత్మ్యము :—

వ. పిమ్మట సాభ్రమతివలన నేకధారం బనుతీర్థం బేర్పడియె. 762

గీ. ఏకధారంబున మునింగి యేకరాత్ర, ముపవసించి యెవం డేని యుర్విలోన
స్వామిదేవేశపూజను జలిపె నేని, కులశతము నుద్ధరించినఫలము నొందు. 763

—: సప్తధారతీర్థమాహాత్మ్యము :—

వ. పిమ్మట సాభ్రమతివలన సప్తధారతీర్థం బేర్పడియె. అందుఁ గావించుస్నానదాన శ్రాద్ధాదు లపరిమితఫలప్రదంబులు. 764

గీ. సప్తలోకంబులందును సప్తరూప, ములను బ్రవహించుగంగానదులును సప్త
ధారమున నుండుటను శ్రేష్ఠతను వహించె, సప్తధారంబు తీర్థసంచయములోన. 765

—: మంకితీర్థమాహాత్మ్యము :—

సీ. కాష్ఠీతకుండు నాఁగను గలం డిలలోనఁ, దాపసుం డొకఁడు త్రేతాయుగమున
వానికి మంకి నా సూనుఁ డొక్కరుం డుండె, ధర్మసంరక్షణతత్పరుండు
మంకి వృద్ధుఁడు సతీమణు లేరుపడిరి సు, రూప నాఁగను విశ్వరూప నాఁగ
నాయిర్వురకును లేదయ్యె సంతానంబు, దానిచే మంకి సంతప్తుఁ డగుచు

గీ. గురునికడ కేఁగి మ్రొక్కి తచ్చరణములకు, స్వామి పుత్రులు లేనట్టివారి కూర్ధ్వ
గతులు లే వందు రార్యు లాకతనఁ జింత, యంకురించె నపుత్రుఁడ నైన నాకు. 766

క. నాదుఃఖంబు దొలంగఁగ, నేదైన నుపాయ మున్న నెఱిఁగింపుము నీ
పాదములఁ బట్టినాఁడను, గా దనకు మటంచు నేడ్చెఁ గన్నీ రొలుకన్.

గీ. అతనిదుఃఖంబునకు మది నామతిల్లఁ, గనికరము దేశికుం డిట్టు లనియె వాని
కలుగుదురు నీకు సుతులు శీఘ్రముగ సప్త, ధారమున కేఁగి సలుపుము తపము నచట.

చ. అనవుడు మంకి యాత్మహృదయంబున హర్షము పొంగి పొర్లఁగాఁ
గొనకొని సప్తధారమునకుం జని వర్షచతుష్టయం బటన్
బొనరిచి ఘోర మైనతపమున్ గని పుత్రులఁ బౌత్రులం గనుం
గొని యవసానమందుఁ దనకోరికి దీరఁగఁ జేరె నాకమున్. 769

వ. మంకిమహర్షి తపస్సిద్ధిం గాంచుటం జేసి యమ్మహర్షి నామంబున తీర్థం బేర్పడియె. ఇందు స్నానంబు గావించిన వంధ్యలకును బుత్రప్రాప్తి యగు. పిదప సాభ్రమతి బ్రహ్మవల్లీ నదితోడం గూడుటవలన బ్రహ్మవల్లితీర్థం బేర్పడియెను. 770

—· బ్రహ్మవల్లీ తీర్థ మాహాత్మ్యము ---

ఆ. అది ప్రయాగతుల్య మచట శ్రాద్ధంబును, దర్పణమును జేయ ద్వాదశాబ్ద
తృప్తి పితరు లొంది దీవింతు రన్వయ, వృద్ధి మనుజసంబు వృద్ధి నొంద. 771

ఆ. బ్రహ్మవల్లిలోనఁ బర్వకాలములందు, స్నానదానవిధులఁ జరుప నేని
సకలతీర్థసేవ సలిపినఫల మొందు, నేఁగు విష్ణుపురికి నవ్వఁ డేని. 772

—. వృషతీర్థ మాహాత్మ్యము —

వ. పిదప సాభ్రమతివలన వృషతీర్థం బేర్పడియె.

సీ. పూర్వము గోలోకమునను గ్రీడించుచు, వృషము గోవులం గోష్ఠ శ్రేష్ఠ నిజ
మూత్రంబు విసువ నమూత్రంబు నామీఁదఁ, బశుపతియు నేఁ గోష్ఠంబు నొంది
శాపం బొసంగితి సంజ్ఞాచ్యుతంబులై, క్షోణి నొందఁగ వృషగోవులకును
నంతట నవి యెల్ల నరుదెంచి నా సమ్ము, ఖమునకు శాపమోచనము వేఁడ

గీ. సాభ్రమతిలోన మునిఁగిన శాపముక్తి, గలుగు నని నేను జెప్పంగఁ జలిపి యట్లె
చనియె నవి యెల్ల గోలోకమునకు శాప, ముక్త మయి దాన నట వృషతీర్థ మొదవె.

గీ. స్నాన మొనరించి వృషతీర్థజలమునందుఁ, జలుప గోదానమును వృషోత్సర్జనమును
గలుగును జతుర్దశేంద్రులు గడచువఱకు, వారలకు స్వర్గలోకనివాససుఖము. 775

గీ. వృషభగోపూజలను జేసి రేని యచటఁ, గలుగు గోలోకవాసభాగ్యంబు గోధి
వృక్షరోపణ మచటఁ గావించి రేని, కలుగుఁ బితృలోకవాసభాగ్యంబు వింటు. 776

క. ఆమలకపంచకము నా, ధామంబున నాఁటునట్టి ధన్యాత్ములకున్
దామోదరుం డొసంగు ని, హాముత్రసుఖంబు లెల్ల ననవరతంబున్. 777

—· సంగమేశ్వరతీర్థ మాహాత్మ్యము :—

వ. పిదప సాభ్రమతీతటంబున సంగమేశ్వరతీర్థం బేర్పడియె. 778

సీ. హస్తిమతీతటమందుఁ గౌండిన్యుండు, నారాయణునిఁగూర్చి ఘోరతపము
గావించు చుండంగఁ గడచెను బహుకాల, ముచితంబుగను నంత నొక్కనాఁడు
ప్రవహింపఁ దొడఁగె వర్షాకాల మగుటను, హస్తిమతీనది యతఁడు మునుఁగ
నప్పుడు కౌండిన్యుఁ డంతరాయము గల్గఁ, దనతపంబునకుఁ గ్రోధమును బొంది

గీ. కలియుగంబున నపగతసలిల గాఁగ, హస్తిమతిని శపించి యనంతరంబ
తాను జనియెను వైకుంఠధామమునకు, హస్తిమతి నిర్జలాకార మవల నొందె. 779

గీ. సాభ్రమతి హస్తమతులందు సక్తి మునిఁగి, సంగమేశ్వరుఁ ద్రైలోక్యనాథుఁ గొల్చి
నాస్థలంబునఁ జేయు స్నానాదికములు, బ్రహ్మహత్యాదికలుషపాపముల నడఁచు. 780

—: రుద్రమహాలయతీర్థమాహాత్మ్యము :—

వ. పిదప సాభ్రమతీతటంబున రుద్రమహాలయతీర్థం బేర్పడియె.

గీ. ముక్తి చేకూరుఁ గేదారమున జలంబుఁ, ద్రావ రుద్రమహాలయస్నానమందు
స్నానమాత్రంబునను ముక్తి సంఘటిల్లు, దానికిని దీనికిని దారతమ్య మిదియె. 782

వ. కార్తికపూర్ణిమయందుఁగాని వైశాఖపూర్ణిమయందుఁగాని రుద్రమహాలయతీర్థంబున
నృషోత్సర్గంబు గావించె నేని కైలాసవాస భాగ్యంబు చేకూరు. 783

గీ. ఒక్కపరి నేన కైలాస ముజ్జగించి, యచ్చటికిఁ బోయి మునుఁగుచు ననుదినంబుఁ
గ్రోలుచు జలంబు నటఁ గొంతకాల ముంట, నయ్యె నయ్యది రుద్రమహాలయంబు.

క. అచ్చటఁ బెట్టెడిశ్రాద్ధము, గ్రచ్చుఅ నరికాబ్ధినుండి గట్టెక్కఁ పఠ
వచ్చి మదావసథమునను, నుచ్చైస్థానంబులందు నుందురు పితరుల్. 785

—. ఖడ్గతీర్థమాహాత్మ్యము :—

వ. పిదప సాభ్రమతివలన ఖడ్గతీర్థం బేర్పడియె.

గీ. అచటఁ గార్తికపూర్ణిమయందు మునిఁగి, ఖడ్గతీర్థేశ్వరునిఁ గాంచఁగలిగె నేని
ధనముధాన్యంబుబలముసంతతియుసుఖముఁ, జెందియిహమునఁద్రిదివంబునొందుదుదకు.

క. వైశాఖంబునఁ దత్తీ, ర్థేశుని రాజ్యాశతోడ నీక్షించినచో
నీశప్రసాదమున ధా, త్రీశుం డై వాఁడు సుఖము లెల్లం బడయున్. 788

—: చిత్రాంగవదనతీర్థమాహాత్మ్యము :—

వ. పిదప సాభ్రమతివలన మాలార్కక్షేత్రంబునఁ జిత్రాంగవదనతీర్థం బేర్పడియె.

గీ. అచట స్నానంబు చేసి మాలార్కదేవ, పూజ గావించునెడలను బోవు నఖిల
కుష్ఠరోగంబు లొనగూడుఁ గోరుకొనిన, యర్థసంతతు లెల్ల మాలార్కకృపను. 790

గీ. విధివిధానంబునను నర్కవిగ్రహమున, కచట నభిషేక మొనరించినట్టు లైన
నాయురారోగ్యవిద్యాధనాఢ్యు లైన, వరకుమారులఁ గను నెట్టివంధ్య యేని. 791

వ. మాలార్కక్షేత్రంబున స్నానసంధ్యాజపహోమస్వాధ్యాయదేవతార్చనంబులు భాను
వారంబునం గావించినఁ దత్పుణ్యం బక్షయంబు.

క. భానువ్రతముం జేసిన, మానవుఁ డచ్చోట భువనమాన్యుం డగుచున్
నానాసుఖములు గని ధర, లోనన్ దుది నేఁగు భానులోకంబునకున్. 793

క. మృతవత్సుం డగునొకభూ, పతి మును గావించి యటఁ దపంబును నియతిన్
శతవర్షాయుర్భాగ్యా, న్వితు లగుపుత్రులను బడసె విస్మయ మొదవన్. 794

— చందనతీర్థమాహాత్మ్యము —

వ. పిదప సాభ్రమతివలన సామోదక్షేత్రంబునఁ జందనతీర్థం బేర్పడియె.
సీ. మును ద్వాపరమునఁ భీముఁడు దుశ్శాసనుని, గాత్రంబు చీల్చి రక్తంబు గ్రోలి
తద్రక్తసిక్తహస్తయుగంబుచేతను, ద్రౌపదీకేశబంధన మొనర్చి
తనప్రతిజ్ఞను బూర్తి యొనరించుకొని తీర్థ, యాత్ర గావింపంగ నరిగి యంచి
స్వర్గలోకమునుండి చందనద్రుమముఁ గొ, నివచ్చి జను లెల్ల వినుతి సేయ
గీ. భ్రాతృయుతుఁడుగ నిచట సాభ్రమతి కేగి, ప్రతిష్ఠించి చందనాగమ్ము నాటె
దానఁ జందనతీర్థాఖ్య దాని కొదవెఁ, దన్మహాత్త్వంబు నెన్న నాతరము గాదు. 796
వ. తత్పుణ్యతీర్థప్రభావంబునఁ జందనపాదపంబు లింగరూపము నొంది చందనేశ్వరుం డను ప్రఖ్యాతిఁ బడసె. 797
క. కైవర్తకుఁ డనువాఁ డొకఁ డా, శ్రీవరుఁ డొనరుచు మింటఁ దన్నదీస్నానంబుల్
గావించి చందనేశ్వర, సేవను గైలాసమునకుఁ జేరంగలిగెన్. 798
గీ. స్నాన మొనరించి తత్తీర్థజలమునందుఁ, జేసి పితృతర్పణంబును జేసె నేని
చందనేశ్వరపూజను సకలపాప, ముక్తుఁడై నాకడకు వచ్చి ముక్తి నొందు. 799

— జంబుతీర్థమాహాత్మ్యము —

వ. పిదప సాభ్రమతివలన జంబుతీర్థం బేర్పడియె. 800
సీ. మును వధియింప రాముఁడు రావణుని జాంబ, వంతుఁ డాహ్లాదవైవశ్యమునను
జగమునం దెల్లను జాటించుచును రావ, ణునినాశనమును రామునిజయంబు
నొకహ్రదంబున స్నాన మొనరించి లింగంబు, స్థాపించి తత్తటసలిలని జనియె
సాభ్రమతీనదీసంగంబుచే నాహ్ర, దం బొందె జంబుతీర్థప్రశస్తి
గీ. తత్తటస్థితలింగంబు ధరణియందుఁ, గొనియె జాంబవదీశ్వరుం డనెడిపేరు
జంబుతీర్థంబులో మున్గి సంస్మరించె, నేని రాముని వాఁడు నాహితుఁడు మహంవె.
గీ. నేనె రాముఁడ రాముఁడె నేను నాకు, రామునకు లేదు భేదంబు రామనామ
మెవరు స్మరియించు చుందురో యెపుడు గూడ,ఘోరభవవారిధిని దాఁటువారు వారె.
గీ. జంబుతీర్థంబునం జేయుస్నానదాన, తర్పణాదులు నాకు సంతసము గొలుపు
దానఁ దత్పుణ్యకార్యవిధాత లెల్ల, నాపదంబున నుందు రానంద మొదవ. 803

— ఇంద్రగ్రామతీర్థమాహాత్మ్యము —

వ. పిదప సాభ్రమత్యుత్తరతటంబున నింద్రగ్రామతీర్థం బేర్పడియె. 804
గీ. మును సురాధీశుఁ డైనయింద్రునకు రాక్ష, సాధిపతి యైననముచికి నాజి యయ్యె
నందు వారు పరస్పర మస్త్రములను, బట్టకుండఁగ నని సేయఁ బ్రతిన వట్టి. 805
క. సంగరమును గావింపఁ దొ, డంగిరి ఘోరముగ నుత్కటం బగుశక్తిన్
సింగములుబోలె నార్చుచు, నింగియు భూమియును నిండ నినదంబులచేన్. 806

సీ. అపుడు నభోవాణియాదేశమునఁ జంపె, నముచి నింద్రుండు ఫేనంబుచేతి
దానిచే బ్రహ్మహత్యాపాతకము చుట్టఁ, గొనఁగ నింద్రుని దుఃఖమునను వజ్రి
ధిషణునికడ కేఁగి దేశికోత్తమ బ్రహ్మ, హత్యాఘశమన మెట్లగునొ చెప్పుమ
యని వేఁడుటయును బృహస్పతి దేవేంద్ర, సాభ్రమతీనదీజలమునందు
గీ. స్నాన మొనరింపు మీ వేఁగి సత్వరంబ, సర్వపాపంబులును గూడ సమసిపోవు
నని వచించుటయు మహేంద్రుఁ డట్లు చేసి, బ్రహ్మహత్యాఘమునమండి వడసి ముక్తి.
గీ. ధవళతను వయి తిన్నదీతటమునందు, స్నానమును చేసి లింగంబుఁ జనియె నంతఁ
గామగిని వచ్చి యింద్రలింగమున కచట, స్వస్థముగ నభిషేకంబు సలిపి చనియె. 808
వ. దాన నాలింగంబు ధవళాకారముం బడసి ధవళేశ్వరుం డనుప్రశుతి కెక్కె. అస్థలం బింద్రగ్రామం బనుపుణ్యతీర్థం బయ్యె. అపుణ్యతీర్థంబునందుఁ బూర్ణిమాదర్శసంక్రాంతి గ్రహణాదిపర్వకాలంబులాదు శ్రాద్ధంబు గావించి నేని తత్పితృవర్గంబు ద్వాదశవార్షిక సంతృప్తిం జెందు. 809
గీ. అచట నన్నంబు నొక్కబ్రాహ్మణున కిడిన, శ్రోత్రియున కిచ్చిన నవప్రసూతగోవు
సలిపినను రుద్రజపమును స్వల్పముగను, గోటిగుణితఫలంబు చేకూరుఁ జూవె. 810
వ. అర్కపుష్ప శ్వేతార్కపుష్పకహ్లారదూర్వాబిల్వపత్త్రంబులచే భానువారంబున నేనియు సోమవారంబున నేనియు ధవళేశ్వరార్చనంబు గావించిన సర్వరోగనివారణంబును సకల దోషక్షయంబును గైలాసవాసంబునుం గలుగు. 811
క. ఒనరించిన నుపవాసం, బును నింద్రగ్రామతీర్థమున నెవ్వం డై
నను నాచంద్రార్కంబును, ననిమిషలోకంబునందు నతఁడు వసించున్. 812
ఆ. నేను కృతయుగమున నీలకంఠుఁడను ద్రే, తాయుగమున హరుఁడ ద్వాపరంబు
లోన శర్వుఁడఁ గలిలోపల ధవళేశ్వ, రుండ వింటె నాస్వరూప మబల. 813
సీ. పూర్వ మింద్రగ్రామమున నంది యనువైశ్యుఁ, డొకఁ డుండె మద్భక్తుఁ డుత్తముండు
ప్రతిదివసమును బ్రభాతకాలమున వాఁ, డొనరించి ధవళేశ్వరునకుఁ బూజ
నరుదెంచుచుండు గృహంబున కటు లుండ, నొకదివసమున దైవికము గాఁగ
నరిగి మహాకాలుఁ డనుకిరాతుఁడు చూచి, యచటిలింగమును మధ్యాహ్నవేళఁ
గీ. గలుగ నెదలోన నాకస్మికముగ భక్తి, లింగమున నున్నపూలు తొలంగ వైచి
సాభ్రమతి కేఁగి కొని నోట జలము నొక్క, చేత బిల్వముఁ బల మొకచేత వచ్చి.
సీ. గండూషజలముచేఁ గడిగి యాలింగంబు, దానిపై బిల్వపత్త్రంబు వెట్టి
యర్పించి మాంసంబు నాహారముగ మ్రొక్కి, స్వామి నీపూజ నేఁ జలుపు చుందు
నన్వహంబును నిది యాదిగా నని చేసి, శపథంబు నింటికిఁ జనియెఁ దాను
మఱునాఁడు నంది సమాగతుం డయి ప్రభా, తమ్మున నటకుఁ బూర్వమ్మువోలెఁ
గీ. జూచి యుచ్ఛిష్ట మైనయచ్చోటు దుష్టుఁ, డెవ్వఁడో కావించె నిది యని యెంచి మదినిఁ
దత్స్థలం బంతయును క్షాళితం బొనర్చి, పూజ యొనరించి శివలింగమునకుఁ జనియె.

గీ. అంత నాఁడును మరల మధ్యాహ్నవేళ, యాదుఁ జనుదెంచి లుబ్ధకుం డటకుఁ బూర్వ
మట్లె యొనరించి శివపూజ యరిగె నంది, యంత మఱునాఁడు మునుపోలె నరుగుదెంచి.

సీ. పూర్వదినంబునఁబోలె నుచ్ఛిష్టమై, కనుపించునవ్వోటు గాంచి వగచి
బ్రాహ్మణోత్తములను రావించి జరిగిన, విషయంబు నెల్లను విశదపఱుప
వార లెల్లరును దత్కారణంబు నెఱుంగ, నెంచి యవ్వోటన పొంచి యుండ
నరుగుదెంచి కిరాతుఁ డతిభీకరాకార, మున నాస్థలమునకు మున్నుపోలెఁ

గీ. గడిఁగి లింగంబు వక్త్రోదకమున బిల్వ, పత్రముల నుంచి లింగంబుపైనిఁ బెట్టి
మాంసనైవేద్యమును బ్రణామంబు సేసి, చనియె నది చూచి వా రెల్ల స్పష్టముగను.

సీ. క్రూరాత్ముఁ డగులుబ్ధకునితోడ వైరంబు, తగ దని యెంచి చిత్తంబులందు
నంది యీలింగంబు నిం దుండనీయక, కొనిపొమ్ము నీగృహంబునకు నిపుడె
యనవుడు నావైశ్యుఁ డాలింగమును బీకి, కొనిపోయి తనయింటఁ గుదురుపఱిచి
పూజింపఁ దొడఁగెను బూర్వమట్టులె యంతఁ, బరదినంబున బోయ యరుగుదెంచి

గీ. లింగము శివాలయంబున లేమిఁ జూచి, పరితపించుచు మదిలోనఁ బ్రమథనాథ
యెచటి కేఁగితి వింతలో నిల్లు విడిచి, తెలుపు మీ విచ్చటికె వచ్చి తెలుప వేని. 818

క. నాతనువును విడనాడెద, నేతత్క్షణమంద యేల యీమేను భవ
ప్రీతికర మైనసేవను, జేతస్స్థైర్యంబుతోడఁ జేయక యున్నన్. 819

చ. అని వచియించి తత్క్షణమునంద కరాచురిచే స్వదేహ మె
ల్లను దెగఁగోసి తద్గతపలం బఖిలంబును లింగగర్తమం
దనువుపడంగ నుంచి శివ యాత్మసమర్పణముం బొనర్చితిన్
గొను మని పల్కి కంఠమును గోసికొనన్ గమకించుచుండఁగన్. 820

సీ. ప్రత్యక్షమై నేను బరివారయుతముగ, నతనికి లుబ్ధక యాఁగు మింకఁ
గోరినవర మిత్తుఁ గోరుకొమ్మనవుడుఁ, బ్రణమిల్లి వాఁడు మత్పాదములకుఁ
దండ్రి నీదాస్యంబు దప్ప నా కన్యంబు, వల దేదియును నని పలుకుటయును
దోడనె నేను సంతోషించి వానికిఁ, బార్షదాగ్రేసరపదము నొసఁగి

గీ. డమరునాదంబు గావించుటయును నంది, దాని విని వచ్చి వేగ యాస్థానమునకు
నాకడ వెలుంగులుబ్ధకనాథుఁ జూచి, కలుగి విస్మయ మాతనికడకుఁ జేరి. 821

సీ. లుబ్ధక నీమదిలోఁ గలభక్తిని, గమనింపఁజాలనికారణమున
నీ వొనర్చెడిపూజ నేను హేయంబుగాఁ, దలపెట్టి లబ్ధపాతకుఁడ నైతి
క్షమియించి నాయపచారంబుఁ దావక, భక్తునిగా నన్నుఁ బరిగణించి
శివకృపాపాత్రునిఁ జేయుము నాఁగ మ, త్సువిధంబుఁ జెప్పి లుబ్ధకుఁడు వాని

గీ. నంత నేను మహానంద మంది నంది, భక్తిభావంబునకు వానిఁ బార్షదునిఁగఁ
జేసికొని వాలితోడఁ గైలాసమునకు, వచ్చినాఁడను నిర్జరవరులు పొగడ. 822

వ. అంతట నామహాకాలనందు లిరువురును మద్ద్వారపాలకు లై మధ్యాహ్నకాలంబున
నాదర్శనంబు గావించువార లైరి.

క. కావున ధవళేశ్వరునకుఁ, గావించినయెడల భక్తిగలిగినవారై
యేవార లేని సేవను, నావారలె వారు వింటె నళినదళాక్షీ. 824

క. ధవళేశ్వరసన్నిధిలో, నెవ రేనియుఁ గాంచి రేని మృతి నవ్వారల్
రవిచంద్రు లుండువఱకును, నివసింతురు మామకీననిలయమునందున్.

—: బాలావతీర్థమాహాత్మ్యము :—

వ. పిదప సాభ్రమతీతీరంబున బాలాప మనుతీర్థరాజం బేర్పడియె. 826

సీ. కణ్వమహామునికన్య బాలావతి, సాభ్రమతీతటస్థలిని మున్ను
గావించు చుండ నుత్కటమైనతపమును, భానుని భర్తగాఁ బడయఁగోరి
యామెమనస్స్థైర్య మరయంగ నొకనాఁడు, సవిత బ్రహ్మర్షి వేషంబుఁ దాల్చి
తత్సమక్షమునకు దయచేయుటయు నామె, పూజించె విధ్యుక్తముగను వాని

గీ. నంతటను భాస్కరుం డిట్టు లనియెఁ దన్వి, బ్రహ్మచర్యంబునం దున్నబ్రాహ్మణుండ
నగుటచే నాకుఁ గన్యక వైననిన్ను, గైకొనఁగ ధర్మపత్నిగాఁ గాంక్ష యొదవె. 827

క. అనవుడు బాలావతి యి, ట్లనియెను భూసురవరేణ్య యర్కున కర్పిం
చినమేను దప్ప నేనై, నను గోరు టెుసంగుదాన నాకడ నున్నన్. 828

సీ. అనవుడు భాస్కరుం డామెమాటలు విని, పావనశీల యీబదరములను
వండి పెట్టుము నేను వచ్చెద స్నానంబు, నొనరించి భక్షింప నని వచించి
బదరపంచకము నాపంకజాక్షి కొసంగి, చనియె నింద్రగ్రామమునకు నంత
నామె యగ్ని రవిల్చి యాపండ్లు వండుచు, నుండంగ నయ్యావి యుడుక వయ్యె

గీ. నంతటను నున్నకాష్ఠచయంబు నెల్ల, నామె వినియోగ మొనరించి యప్పటికిని
బదరములు పక్వములు గామిఁ బాదములను, బ్రొయ్యిలోఁ బెట్టి జ్వాలలు పుట్ట నూఁదె.

గీ. అంటుకొని పాదముల కంత నగ్ని మండు, చుండుటయు నామె హర్షంబు నొందుచుండె
నప్పు డది చూచి మార్తండుఁ డామెయెదుట, స్వస్వరూపంబుతో నిల్చి సత్వరముగ.

సీ. బాల నీభక్తికిఁ బరమహర్షం బయ్యె, నీడేరఁగాక నీయీప్సితంబు
దీపించుఁగాక యీతీరంబు నీనామ, మున విశ్రుతికి నెక్కు ముజ్జగముల
స్నాతుఁ డై యెవఁ డేని నీతీర్థమునయందు, మూన్నాళ్లు సనియమంబుగ వసించి
యనుదివసమును రక్తాదిత్యముఖమును, గనిన మల్లోకంబు గాంచఁగలుగు

గీ. భానువారంబునందును బర్వదినము, లందు బాలాపతీర్థమునందు మునిఁగి
దేవఋషిపితృవర్గసంతృప్తి గలుగఁ, దర్పణము సేయువాఁడు మద్ధామ మొందు. 831

గీ. అబల బాలాపతీర్థమునందు రక్త, ధేనుదానంబు చేసినమానవుండు
పొందు యజ్ఞఫలంబును జటికలోన, వాని కద్దాన స్వర్గనివాస మొదవు. 832

క. అని పల్కి నిజనికేతన, మునకుం గొనిపోయి కణ్వమునినాథకుమా
రినిఁ దనకుఁ గళత్రంబుగ, నొనరించికొని సౌఖ్యజలధి నోలాడించెన్. 833

సీ. మఱియును దత్తీర్థమహిమ మింకొక్కటి, వినిపించెదను నీవు వినుము గౌరి
మును వృద్ధమహిషంబు చనుదెంచి యట కొంత, దప్పి దీర జలమ్ముఁ ద్రావ నెంచి
దిగి దానిలో లేవఁ దగుశక్తి లేమిని, మునిఁగి నీటను బ్రాణములను విడిచి
తత్తీర్థమహిమచేతను గాన్యకుబ్జేశ, తనయుఁడై లేచి తద్వనమునుండి

గీ. యాత్మపూర్వజనస్స్మృతి నంది విస్మ, యంబు గలుగంగఁ దీర్థమాహాత్మ్యమునకు
నచట నొనరించి దానంబు లమితముగను, జలిపి లింగప్రతిష్ఠను జనియె నాకు. 834

వ. ఆలింగంబు మహిషేశ్వరుం డనువిశ్రుతిం బడసె

గీ. స్నాన మొనరించి తత్తీర్థజలమునందు, నొనరించినయెడ మహిషేశ్వరునకుఁ బూజ
భస్మమై పోవు సర్వపాపములు దానఁ, జేకుఱు నభీప్సితార్థసంసిద్ధు లెల్ల. 836

గీ. పూర్వముననుండి పశ్చిమంబునకుఁ బోవు, సాభ్రమత్యుదకంబు ప్రశస్తతమము
కానరా దెట్టితీర్థోదకంబు గూడ, దానితో సాటి చేయంగఁదగిన దిలను. 837

— కావ్యతీర్థమాహాత్మ్యము. —

వ. మఱియును సాభ్రమతీతీరంబునఁ గావ్యతీర్థం బేర్పడియె. 838

సీ. సాభ్రమతీనదీజలమందు శుక్రుఁడు, స్నాతుఁడై పూర్వము శ్రద్ధతోడఁ
దత్తీర్థగతుని దుర్ధర్షేశ్వరుని గొల్చి, తదనుగ్రహంబుచేతను గ్రహించె
సంభావ్య మగుమృతసంజీవినీవిద్య, నాకారణంబున నాస్థలంబు
కావ్యతీర్థం బనుఖ్యాతిఁ గైకొనె నందుఁ, జేసెడిస్నానంబు సిద్ధిదంబు

గీ. తత్క్షణంబున నభిమతార్థంబు లెల్లఁ, బ్రాప్త మగును దుర్ధర్షేశ్వరార్చనమున
వినుము దీనికి నొకనిదర్శనము నీకు, వినుతు నిప్పుడె శర్వాణి విశదముగను. 839

సీ. మును సురాసురయుద్ధమున వృత్రజితుఁ డయి, యరిగి మహేంద్రుఁడు గురునికడకు
నాచార్య విజితుఁడ నైతి వృత్రునిచేత, దిక్కు నాకిఁక నేదియును లేదు
తల్లియుఁ దండ్రియు దైవతంబును నీవె, శరణుచొచ్చితిని త్వచ్చరణములనె
సంగ్రామమున నాకు జయము సంప్రాప్తించు, విధముఁ దెల్పుము కృపాన్వితుఁడ వగుచు

గీ. నని నయంబున వేడంగ నమరగురుఁడు, కరుణ వెలయంగ నాతనిఁ గాంచి యింద్ర
సాభ్రమతిలోన స్నానంబు సలిపి చేయు, మాశువుగను దుర్ధర్షేశ్వరార్చనంబు. 840

క. అని నుడువుటయు మహేంద్రుం, డొనరించి గురూక్తరీతి నొగి దుర్ధర్షే
శునిచేఁ బాశుపతాస్త్రము, గొని దాన వధించె వృత్రకౌణపనేతన్. 841

—ఖడ్గధారతీర్థమాహాత్మ్యము :—

వ. మఱియును సాభ్రమతీతటంబున ఖడ్గధారం బనుగుప్తతీర్థం బేర్పడియె. 842

గీ. కలదు శ్రీవృక్ష మచ్చటఁ గలఁడు తన్మ, హీరుహముక్రింద ఖడ్గధారేశ్వరుండు
వాని కేవిధి నైన నెవ్వార లేని, సలుపునెడఁ బూజ వారికిఁ గలుగు ముక్తి. 843

సీ. చండుం డనెడిలుబ్ధకుం డొక్కరుఁడు మున్ను, సలుపుచు ననిశంబు జంతుహింస
శివరాత్రినాఁడు జంతువొకండు గూడను, దొరకమిఁ దనకు క్షుద్భరముఁ బొడఁ
దిరుగుచు సాభ్రమతీతీరమున దైవి, కంబుగ నొక్కకోలంబుఁ జూచి
దానిని వధియించుతలఁపుతో శ్రీవృక్ష, మెక్కి యింటను బాణ మెక్కుపెట్టి
గీ. యంతలోఁ బోత్రి కనరామి నందె యుండి, కాంచుచును వృక్షపర్ణముల్ కాలఁద్రోయ
తన్మజమూలస్థ మైనలింగంబుమీఁదఁ, బడియె నవి దాన వాఁడు నిష్పాపుఁ డయ్యె.
గీ. అంత వేకువ యగుటయు నతఁడు డిగ్గి, భూజమువనుండి సాభ్రమతీజలమున
స్నాన మొనరించి యుపవాసజాగరేశ్వ, రార్చనాపుణ్యమును బొందినట్టితఱి. 845

వ. శుద్ధాంతఃకరణుం డై నిందృవర్తనంబునం బెరిగినసిజకళేబరంబు విడువ నెంచి ఖడ్గ
ధారచేఁ దనకంఠంబు ఖండించుకొన నుద్యమించు చుండ. 846

గీ. నేను నాపార్షదులఁ బంప వానికడకు, వారు చని తత్ప్రయత్ననివారణంబు
చేయుటయు వారి నెల్ల వీక్షించి వాఁడు, పుట్ట విస్మయ మెదలోన నిట్టు లనియె.
సీ. ఎవ్వారు మీ రిట్టు లేతేరఁ గత లేమి, మిముఁ జూడఁ గల్గె విభ్రమము నాకు
నాఖోటిపాపాత్మునకుఁ గానవచ్చునె, వెలుఁగొందుమీదివ్యవిగ్రహములు
నావుడు వాఁగ లాపావనాత్మునిఁ జూచి, చండ యీశ్వరుని పార్షదుల మేము
తనసన్నిధికి శూలి నినుఁ దోడుకొని రాఁగఁ, జేయంగ నాజ్ఞ వచ్చితిమి నేడు
గీ. రమ్ము మాతోడ నీవిమానమ్ము నెక్కి, శీఘ్రముగ నిన్నుఁ జూడంగ శితిగళుండు
వేడ్కపడుచున్నవాఁడు నా విని యతండు, వారలకుఁ జేసి సాష్టాంగవందనంబు. 848

క. కలుషాత్ముఁడ నగునాపైఁ, గలిగెనొ యేకతనఁ గరుణ గౌరీశునకుఁ
దెలుపుఁడు నా కని ప్రార్థన, సలుపుటయును వారు సుప్రసన్నహృదయు లై. 849

సీ. పుల్కస యుపవాసమును జాగరంబును, దైవికంబుగను బ్రాప్తంబు లగుటఁ
బాదంబుచేఁ ద్రోయఁబడినట్టిశ్రీవృక్ష, పత్త్రముల్ లింగంబుపైనిఁ బడుట
నీకు సంకల్పంబు లేకుండినను శివ, రాత్రివ్రతఫలంబు ప్రాప్తమయ్యె
దానిచే గళితపాతకుఁడ వై శివకృపా, దృష్టిపాత్రతను జెందితివి నీవు
గీ. నావుఁడు నతండు సమధికానంద మొదవ, నెక్కి దివ్యవిమానంబు నేఁగుదెంచి
శాశ్వతంబుగ నుండె మత్సవిధమందు, నింక జ్ఞానకృతవ్రతం బేమిచెప్ప. 850

అ. అది మొదలుగ నాతీర్థంబు ఖడ్గధారతీర్థం బనియును నాలింగంబు ఖడ్గధారేశ్వరుం డని
యును బ్రఖ్యాతిం బడసె.

ఆ. అచట మాఘమాసమందును వైశాఖ, మాసమందు నూర్జమాసమందు
స్నానమును బొనర్చె నేని ముక్తుం డగు, నెట్టి హీనజాతి యోని గారి. 852

గీ. నేమమునను భరద్వాజవామదేవ, గౌతమవసిష్ఠముఖపారికాంక్షు లెల్ల
నచటి కరుదెంచుచుండుదు రనుదినంబు, స్నాన మొనరించి నాదుదర్శన మొనర్ప. 853

సీ. అచ్చటి కొకసమయమున విశ్వామిత్రుఁ, డరుదెంచి తత్తీర్థమందు మునిఁగి
పొనరించుచుండ మత్పూజ నిత్యంబును, నొకనాఁడు మాని లేకున్నతఱిని
నరుదెంచి యొకభిల్లుఁ డటకు నామూర్ధము, నందు మాంసము రుద్ధి యరిగె నంతఁ
గౌశికుం డరుదెంచి కాంచి యామాంసంబు, నెవఁడొ దుష్టుఁడు చేయ నిట్లొచేత

గీ. వాని దండింప కుంటివి గాన శర్వ, కలియుగంబున గుప్తంబు గాఁగ నుండు
మని శపించి చనంగఁ దదాది లింగ, తనువు విడనాడి నేను గుప్తముగ నుంటి. 854

గీ. మృత్స్నచేఁ జేసి మనుష్యమూర్తి నెవరు పూజ, సలుపుచుందురొ నిత్యంబుఁ గలియుగమున
వారలును ఖడ్గధారనివా సులైన, వారలును నాకుఁ బ్రియు లైనవారు చూవె.

వ. కృతయుగంబున మందిరేశ్వరుం డనియుఁ ద్రేతాయుగంబున గౌరవేశ్వరుం డనియు ద్వాపరయుగంబున విశ్వవిఖ్యాతేశ్వరుం డనియును గలియుగంబున ఖడ్గధారేశ్వరుం డనియును విఖ్యాతిం జెంది తత్తీరంబునం దే నున్నవాఁడ. మనుష్యమూర్తిపూజ గావించువారల కఖిలవాంఛితార్థసిద్ధు లొందంగలుగు. 856

— దుగ్ధేశ్వరతీర్థమాహాత్మ్యము —

వ. మఱియును సాభ్రమతీతటంబున ఖడ్గధారంబునకు దక్షిణభాగంబున దుగ్ధేశ్వరతీర్థంబు గలదు 857

గీ. సాభ్రమతితోడ నచ్చటఁ జంద్రభాగ, సంగతం బయి యుంట నాస్థలమునందుఁ
జలుపుస్నానంబు దానంబు జపము దపము, సకలమును గూడ నక్షయసుకృత మొసఁగు.

వ. పూర్వము దధీచిమహర్షి యచ్చట ఘోరతపంబు గావించె. 859

సీ. మును సురాసురయుద్ధమునఁ బరాజయ మొంది, యమరు లెల్లరు దధీచ్యాశ్రమమునఁ
దమయాయుధములను ద్యజియించి దెసలకుఁ, బాఱిపోవ దధీచిపారికాంక్షి
యాప్లావితము సేసి యాయస్త్రముల మంత్ర, జలముచేఁ ద్రావెఁ దత్క్షణమునంద
యంతటఁ గొన్నియేం డ్లరుగంగ మరల ని, ర్జరు లేఁగుదెంచి తత్సవిధమునకు

గీ. నస్మదాయుధముల నీయు మని దధీచి, మునివరేణ్యుని సవినయంబుగను వేఁడ
నమ్మహర్షి కనుంగొని యనిమిషులను, నెనయఁ గారుణ్య మెదలోన నిట్టు లనియె.

ఆ. త్రిదశులార మంత్రతీర్థోదకాప్లావి, తం బొనర్చి యాయుధముల నెల్లఁ
గ్రవ్యభుజులపాలు గాకుండఁ ద్రావితి, నాఁడె యెట్టు లిచ్చువాఁడ నేఁడు. 861

చ. అనవుడు ఖేద మొంది సుర లందఱు మౌనివరేణ్య మాపయిన్
గనికర మున్న నీతనువునం గలయస్థుల నిమ్ము వానిఁ గై
కొని సుదృఢాయుధంబులుగఁ గూర్తుము దైత్యుల నెల్ల నాఁగ న
మ్ముని విడిచెన్ స్వదేహముఁ బ్రమోదముతోడను యోగశక్తిచేన్. 862

గీ. అంత దేవత లెల్లరు నతనిమేను, చీల్చి యస్థులఁ గైకొనఁ జేతు లాడ
కునికి సురభిని నాహ్వాన మొనరుపంగఁ, గామధేనువు వచ్చి శీఘ్రముగ నటకు. 863

క. మునిదేహము నాకుచుఁ ద, త్తనువును నిర్మాంసముగను దా నొనరింపన్
గొని వానియస్థు లెల్లనుఁ, ననిమిషు లరిగిరి జయింప నసురబలంబున్. 864

గీ. అంతట దధీచిమునిపత్ని యగుసువర్చ, దేవతాకృత్యము నెఱింగి దివ్యదృష్టి
నపరిమితకోప మెనలోన నావహిల్లఁ, దిట్టె యనపత్యు లగుదురు దేవతలను. 865

సీ. సాభ్రమతీతటస్థం బైనపిప్పల, క్షోణీరుహముక్రిందఁ గూరుచుండి
ఛేదించుకొనుచుఁ గుక్షిని గర్భముననుండి, దివ్యతేజముతోడఁ దేజరిలుచుఁ
బుత్త్రుఁడై పుట్టఁ బడుటయుఁ బిప్పలాదుం డను, దారకుండు శివావతారమూర్తి
యపుడు సువర్చ యయ్యనఘుని వీక్షించి, తనయ యీపిప్పలతరువుక్రింద

గీ. నీవు వసియించి శుభముల నెల్లరకును, నిచ్చుచుండు మటంచు వాక్రుచ్చి యోగ
శక్తిచే మేను విడనాడి స్వపతి యున్న, సత్యలోకంబునకు నేఁగె సాధ్వి యగుట. 866

ఆ. అంతఁ గామధేను వచ్చటి కేతెంచి, హ్రదమునను లోన నాఁగియుండ
వచ్చుదుగ్ధధార వర్షింప నాదుగ్ధ, మయ్యె లింగరూప మందువలన. 867

వ. ఆలింగంబు దుగ్ధేశ్వరుం డనియును నాస్థానంబు దుగ్ధేశ్వరతీర్థం బనియును లోక
విఖ్యాతిం బడసె. 868

— చంద్రతీర్థమాహాత్మ్యము —

వ. మఱియును దుగ్ధేశ్వరతీర్థంబునకుఁ బూర్వభాగంబునందుఁ జంద్రతీర్థం బేర్పడియె.

గీ. సాభ్రమతితోడ నచ్చటఁ జంద్రభాగ, సంగతం బయి యుండె నాస్థలమునందుఁ
జేసి తపమును జంద్రుఁడు శీఘ్రసిద్ధి, నందుటను జంద్రతీర్థమై యది యెసంగె. 870

వ. తత్తీరంబునం జంద్రునిచే స్థాపింపంబడినలింగంబు చంద్రేశ్వరుం డనువిశ్రుతిం బడసె.

గీ. చంద్రభాగాసమీపదేశమున శుక్రుఁ, డాచరించుటఁ దప మది యధికమహిమ
కలది యై పొల్చె నచ్చటఁ జలుపుపుణ్య, కర్మము లనంతఫలములు కంబుకంఠి. 872

గీ. కావ్యుఁ డక్కడ హేమలింగము ప్రతిష్ఠ, సలిపె నది గుప్తముగ నుండెఁ గలియుగమున
నచటఁ జేసినస్నానదానాదివిధుల, వలనఁ గలుగుఫలం బెన్న వశము గాదు. 873

క. తిలపిండంబున శ్రాద్ధము, సలిపినయెడ నచట విష్ణుసాన్నిధ్యమునన్
గలకాలము వసియింపం, గలుగుం గర్తలకుఁ బితృనికాయముతోడన్.

ఆ. అచట రుద్రజపము నాచరించినయెడ, భస్మ మగుట సర్వపాపములును
మామకీనరూపమాహాత్మ్యసహితు లై, యుందు రేను బాయ కుండుచోట. 875

—: పిప్పలాదతీర్థమాహాత్మ్యము :—

వ. మఱియును సాభ్రమతీతటంబున దుగ్ధేశ్వరసమీపమందుఁ బిప్పలాదతీర్థం బేర్పడియె.

సీ. అచ్చట మున్ను మాతాజ్ఞచేఁ దనతండ్రి, కాసృణ్య మొదవించునాసతోడఁ
గావించు చుండంగ ఘనతపంబును బిప్ప, లాదుండు తద్విఘ్న మాచరింప

గోలాసురుఁడు వచ్చి కోలాహలము సేయఁ, గృత్యను బుట్టించి యాసురు
దానిచేఁ జంపించె దైత్యుని నద్దాని, నదోచ్చేఁ బిప్పలాదాఖ్యఁ దీర

గీ. వెలసెఁ దీర్థంబుగా నందుఁ జలిపి చేరి, స్నానమును బ్రహ్మహత్యా సకలపాప
ముక్తులై కర్మబంధవిముక్తి నొందఁ, గలుగు నది గుహ్యతీర్థంబు దెలియు. 877

ఆ. అచటఁ జేయుపిప్పలాదోపసనంబునఁ, గొలఁగిపోయి సకలకలుషములును
గలుగు జన్మమృత్యువులు లేనిధామంబు, నందు సుకృతాగ్ర్య మగు బుధాళి. 878

—: నింబార్కతీర్థమాహాత్మ్యము :—

వ. మఱియును సాభ్రమతీతీరంబున నింబార్కతీర్థం బేర్పడియె. 879

గీ. అచట స్నానం బొనర్చిన నామయంబు, లన్నియును నాశమును నొందు నాతఁడంబ
యచటఁ గలనింబవృక్షంబు నర్కబుద్ధి, చేతఁ బూజింప సర్వార్థసిద్ధి గలుగు. 880

క. మును కోలాహలసంగర, మున జతులై యసురు లస్త్రములచే [illegible]
శను జొచ్చి వృక్షములలోఁ, దనువుల రక్షించుకొనిరి తత్సమయ [illegible].

గీ. పాదపంబులు దేవతాభావ మొంది, నట్టికతమున ఛేదనార్హములు గావు
పాదపచ్ఛేది దేవతాచ్ఛేదకుండు, వాని కిహపరసౌఖ్యంబు కానరాదు. 882

వ. కోలాహలుండను కాలధర్మంబు నొందువఱకును మాధవునకశ్వత్థంబును నాకు బిల్వంబును మహేంద్రునకు శిరీషంబును సూర్యునకు నింబంబును నితరదేవతలకు దత్తద్ద్రుమంబులును నాశ్రయంబు లయ్యె. నింబార్కతీర్థంబున నింబార్కపూజ గావించి యాదిత్యభాస్కరభాను రవివిశ్వప్రకాశకతీక్ష్ణాంశుమార్తండ సూర్యప్రభాకరవిభావసు సహస్రాక్షపూషద్వాదశనామంబులు పఠించిన ధనధాన్యపుత్రపౌత్రాదిసకలభాగ్యములం బడయంగలుగు. 883

క. ద్వాదశనామంబులచే, నాదిత్యునిఁ బూజ సేయు నఖిలక్షేమా
పాదకుఁ డగు నాదిత్యుఁడు, భూదేవాద్యఖిలవర్ణములవారలకున్. 884

—: సిద్ధతీర్థమాహాత్మ్యము :—

వ. మఱియును సాభ్రమతీతటంబున సిద్ధతీర్థం బేర్పడియె. 885

గీ. అచటఁ గృష్ణుఁడు మును కోటరాక్షి యనెడు, శక్తి నొకదాని నిల్పె వైష్ణవిని నొక్క-
యబ్ద మాతీర్థమున స్నానమాడి యామె, యాస్య మీక్షింప వరియించు నాదిలక్ష్మి.

సీ. మును చిత్రలేఖ చేసినయుపాయంబున, ననిరుద్ధుఁ డుషకు సంప్రాప్త మగుడు
నతని బాణాసురుం డాత్మమందిరమునఁ, గట్టివైవంగ నక్కాలమందు
ననిరుద్ధుఁ డేమియు నొనరింపఁ జాలక, కోటరాక్షిని బాదుకొల్పి మదిని
స్మరియించుటయుఁ దత్ప్రసాదంబునను గృష్ణుఁ, డరుదెంచి యుద్ధధరాంగణమున

గీ. బాణుని జయించి ద్వారకాపత్తనమున, కరిగెను నుషానిరుద్ధసమన్వితముగ
నంత ననిరుద్ధుఁ డా కోటరాక్షి నంత, రంగమున నిల్పి విశ్వాస మావహిల్ల. 887

వ. కోటరాక్షి విశ్వరూప మహామాయ బలాధిక త్రిపుర త్రిపురఘ్ని శివ శివహాసిని కన్య సారస్వతి దుర్గ దుర్గతిహారిణి భైరవి భైరవాక్షి లక్ష్మీదేవి జనప్రియ యను షోడశనామంబులం బఠించుచు సిద్ధతీర్థసేవనం బొందె. 888

సీ. ఎవరు తన్నామములఁ బఠియించువారో, ప్రతిదినంబును వారి కాపదలు వోలఁగు సిద్ధతీర్థంబు నెవరు వీక్షించువారో, చేకుఱు వారలకు నెట్టిచింత యేని. 889

— తీర్థరాజమాహాత్మ్యము .—

వ. మఱియును సాభ్రమతీతటంబునఁ దీర్థరాజు చేర్పడియె. 890

గీ. అచటఁ బ్రవహించు చుండు సహస్రశఃబు, చందనోదకయుతము లై సప్తనదులు దానిలో నొనరించెడిస్నానమునకుఁ, గలుగు ఫలము వచింప నా కలవి గాదు. 891

క. వామనుఁ డచ్చట నుండెన్, గామితముల నెల్లఁ దీర్పఁగలదేవుం డా స్వామిని గొలిచిన వైష్ణవ, ధామంబున నుండఁగలుగుఁ దనుధారులకున్. 892

వ. అచ్చట మాఘశుక్లద్వాదశీదినంబునఁ దిలధేనుదానంబు గావించె నేని సర్వపాప విముక్తి నొంది కులశతోద్ధారకుం డగు. 893

ఆ. చలిపె నేని యచటఁ దిలతర్పణము పిత, లెనయఁ దృప్తి వేయియేండ్లవఱకుఁ శ్రాద్ధ మొనరుపంగ సమకూరుఫల మబ్బు, నిది రహస్య మెఱుఁగ రెవరుఁ గూడ.

క. గుడపాయసములచే నే, ర్పడఁగను సంతృప్తి యొక్కబ్రాహ్మణునకు న య్యెడ భోజనంబు వెట్టినఁ, బడయును ద్విజకోటిఁ దృప్తిపఱిచినఫలమున్. 895

— సోమతీర్థమాహాత్మ్యము :—

వ. మఱియును సాభ్రమతీతీరంబున సోమతీర్థం బేర్పడియె. 896

సీ. కాషీతకుం డనుఖ్యాతి కెక్కినతపో, ధనుఁ డొక్కఁ డాస్థానమునను మున్ను కావించు చుండె నుత్కటతపం బొకనాఁడు, ప్రత్యక్ష మై యాతపస్వి కేను వరము గోరు మనంగ వాంఛించె నతఁడు సో, మేశ్వరలింగ మం దేర్పడఁగ నట్టులె యగుఁగాక యనుచు నే నట లింగ, మావిర్భవించె నత్యద్భుతముగ

గీ. నచట స్నానాదిపుణ్యకార్యములు నేసి, కనినయెడలను సోమేశ్వరుని సమస్త వాంఛితార్థంబు లీడేరి వచ్చు సోమ, పానజన్యమహాపుణ్యఫలము వింటె. 897

క. ఉదయించె నాస్థలంబున, కది మొదలుగ సోమతీర్థ మనునామము త త్పదమున స్నానము చే సెడి, యదనునఁ గలకోర్కు లెల్ల నపుడె ఫలించున్. 898

ఆ. సోమతీర్థమందు సోమవారంబున, స్నానముం బొనర్చి శ్రద్ధతోడ నవ్వఁ డేని చేసె నేని సోమేశ్వర, దర్శనంబు వాఁడె తత్త్వదర్శి. 899

—: కాపోతతీర్థమాహాత్మ్యము :—

వ. మఱియును సాభ్రమతీతీరంబునం గాపోతతీర్థం బేర్పడియె. 900

సీ. అట విస్తృతం బైన వటవృక్ష మొకఁ డొప్పెఁ, బహుశాఖోపశాఖాన్వితము గాఁగ
దానిపై నొకకపోతము గట్టుకొని గూఁడు, నివసించుచుండంగ నెలఁతతోడ
నొకద్వాదశీతిథి నొకఁడేగ యేతెంచి, యా కపోతం బుండునట్టికడకుఁ
బారావతంబ ఝంఝాబాధచే వచ్చితి, నతిథి నై పావకాభ్యాసమునకు

గీ. త్వత్కళేబరమాంస మిత్తఱినమందు, నా కొసంగితి వేని ప్రాణములు నిలుచు
నావుడుఁ గపోత మప్పుడ శ్యేనమున కిచ్చి, యాత్మతనువును వై సంగమందుఁ జేరె.

వ. అది మొదలుగా నాస్థానంబు కాపోతతీర్థం బనెడి ప్రసిద్ధిం జెందె. 902

గీ. పర్వవేళల నచటఁ దర్పణము సేసి, సుమఫలంబులఁ గూడఁ బిండము నొసఁగు
వారు కాకాదిబలి నిచ్చువారు దాఁటఁ, గలరు యమలోకమార్గంబు సులభముగను.

గీ. అచట వైశాఖపూర్ణిమయందు గౌర, సర్షపములను స్నానంబు సలిపి పిదపఁ
గనినయెడలఁ బ్రాచినేశ్వరునిఁ దరించుఁ, దాను దరియింపఁజేసి పితరుల నెల్ల. 904

— గోతీర్థమాహాత్మ్యము —

వ. మఱియును సాభ్రమతీతీరంబునందు గోతీర్థం బేర్పడియె. 905

గీ. పూర్వకృతఘోరపాతకంబునను గృష్ణ, కాయములఁ గొన్నగోవు లక్కడను మునిఁగి
యఘములు నశింప శుక్లదేహముల నొందె, దాన గోతీర్థ మయ్యె నాతావు గౌరి.

గీ. చలిపి స్నానంబు నచట గోవులకు గ్రాస, మొసఁగినను నిచ్చినను శ్రోత్రియునకు గోవు
బ్రహ్మహత్యాదిసకలపాపములు గూడ, భస్మ మై పొందఁగలుగును బ్రహ్మపదము.

— కాశ్యపతీర్థమాహాత్మ్యము —

వ. మఱియును సాభ్రమతీతీరంబునఁ గాశ్యపతీర్థం బేర్పడియె. 908

గీ. అచటఁ గావించి తపముఁ గశ్యపుఁడు మున్ను, మజ్జటాజూటగంగను మహికిఁ దెచ్చె
దానఁ గాశ్యపతీర్థ మాస్థాన మయ్యెఁ, జలుపునెడ స్నాన మచ్చోటఁ గలుగు ముక్తి.

వ. అందుఁ గశ్యపనిర్మితం బైన కాశ్యపకుండంబున స్నాతుం డై తద్ధామాధీశ్వరుం డగు
కశ్యపేశ్వరుని దర్శించె నేని నిరయంబు దర్శింపకుండు. 910

గీ. అచటఁ గశ్యపనిర్మితం బైన నగరి, కాశ్యప యటన్న పేరను గ్రాలుచుండె
నది ప్రభావంబుచేఁ గాశియట్లు సకల, జనులఁ బావనులను జేయు సంతతమును. 911

—: భూతాలయతీర్థమాహాత్మ్యము :—

వ. మఱియును సాభ్రమతీతటంబున భూతాలయతీర్థం బేర్పడియె. 912

క. భూతాలయతీర్థంబున, భూతాలయ మనువటంబుఁ బొడగనునెడలన్
భూతేశ్వరకృపచేతను, భూతంబులవలన భయముఁ బొందరు మనుజుల్. 913

వ. అచ్చటఁ బ్రాచి యగుచందనానది సాభ్రమతీసంగత యై సకలపాతకనివారణదక్షతం

—: ఘ టే శ్వ ర తీ ర్థ మా హా త్మ్య ము :—

బడసి యుండె. మఱియును సాభ్రమతీతీరంబున ఘటేశ్వరతీర్థం బేర్పడియె. 914

క. అటనుండుటచే లింగము, ఘటముగను ఘటేశ్వరాఖ్య కల దై యదియు
త్కటముగ నిజపూజాలం, పటులకు నొసఁగూర్చుచుండు భద్రము లెల్లన్. 915

గీ. స్నాన మొనరించి యట ఘటేశ్వరునిపూజ, సలుపునెడ లక్షబిల్వసంచయముచేత
నభిమతార్థంబు లెల్లను నంది భువిని, బరమపదమును బ్రాపించుఁ బరమసంచు. 916

—: వై ద్య నా థే శ్వ ర తీ ర్థ మా హా త్మ్య ము :—

వ. మఱియును సాభ్రమతీతీరంబున వైద్యనాథేశ్వరతీర్థం బేర్పడియె. 917

గీ. అచ్చటను స్నానపితృతర్పణాదివిధులఁ, జేయునెడ సర్వయజ్ఞముల్ చేసినట్టి
సుకృతమును నొందఁగలుగును జూచె నేని, వైద్యనాథేశ్వరునిఁ దీరు వాంఛ లెల్ల.

—: దే వ తీ ర్థ మా హా త్మ్య ము :—

వ. మఱియును సాభ్రమతీతీరంబున దేవతీర్థం బేర్పడియె. 919

సీ. మునుధర్మనందనుం డొనరించి దిగ్జయం, బును విభీషణునిచేఁ గొని కిరంబు
రాజసూయము సేసి భ్రాతృయుక్తంబుగా, సాభ్రమతీతటస్థలమునందుఁ
బాండురార్యాంబను బాదుకొల్పుట నది, దేవతీర్థంబునాఁ దేజరిల్లె
నచట స్నానము సేసి యాపాండురార్యను, దిలకింప సష్టసిద్ధులును గలుగు

గీ. నందు మున్నంజనాపుత్రుఁ డాచరించి, తపమును సముద్రలంఘనాదక్షుఁ డయ్యె
మరణమును బొందునెడ నందు మత్పదంబు, నొంది చండేశ్వరగణత్వ మొందు వాఁడు.

—: చ ం డే శ తీ ర్థ మా హా త్మ్య ము :—

వ. మఱియును సాభ్రమతీతీరంబునఁ జండేశతీర్థం బేర్పడియె. 921

గీ. అచటఁ జండేశ్వరుండు నిత్యము వసించి, తన్ను దర్శించువారిపాతకము లడఁచు
నందుఁ జెండేశ మనుపురి నమరు లెల్లఁ, గలిసి నిర్మించి రది ముక్తి గలుగఁజేయు. 922

—: గా ణ ప త్య తీ ర్థ మా హా త్మ్య ము :—

వ. మఱియును సాభ్రమతీతటంబున గాణపత్యతీర్థం బేర్పడియె. 923

గీ. చలిపి స్నానంబు నట గణేశ్వరునిపూజ, సేయునెడ మోక్షసామ్రాజ్యసిద్ధి గలుగు
నచట శ్రాద్ధంబు సలిపిన నాచరించి, నను వృషభదానమును వాఁడు నన్నుఁ జేరు. 924

—: వా ర్త్ర ఘ్ని స ం గ మ తీ ర్థ మా హా త్మ్య ము :—

వ. మఱియును సాభ్రమతితోడ వార్త్రఘ్నినది గలియుటంజేసి వార్త్రఘ్నిసంగమతీర్థం
బేర్పడియె. 925

సీ. మును వృత్రునకు మహేంద్రునకును బదొకొండు, వేలవర్షము లయ్యె నాల మంత
నమరేంద్రుండు పరాజయము నొంది దిక్కు లే, కునికి సంగమతీర్థమునకుఁ జేరి

స్నాన మచ్చటఁ జేసి నను సన్నుతింప నా, తనినొంది నాకు వాత్సల్య మొదవె
నంత నేఁ బ్రత్యక్ష మగుడు నింద్రుని కటఁ, బాశెపై ముద్దేహాభ సితిలవము
గీ. లింగరూపంబు కొంచె వెలింగె భస్మ, గాత్రమని పరి గిరిసుమ సో త్రిశాన
దానిఁ బూజించి మత్ప్రసాదంబు వడసి, క్షణములోపల వృత్రుని సంహరించె. 926
సీ. అంతట వృత్రదేహమునుండి లోకభ, యంకరం బగుబ్రహ్మహత్య వెడలి
యనిమిషేంద్రునికంఠమును బట్టుకొనుటయు, నాతఁ డాహరాపేక్ష నాంగిరేక
బిసమధ్యమునఁ జొచ్చి పెక్కేండ్లు సూక్ష్మరూ, పముదాల్చి యుండె నప్పుడుకఁ గూడ
నది విడనాడమి నతఁడు పేపాకార, ముని పరించిసనిగాసవునకుఁ బోయి
గీ. చేష్ట లేకుండఁ బడుటయు స్రష్ట యొకఁగి, యెనగొ నచ్చినవారు నా కెఱుంగఁ జేయుఁ
డనుటయును బ్రహ్మహత్య యి ట్లనియె దేవ, వచ్చితిని బ్రహ్మహత్యను వా_స్తవముగ.
క. అనవుడుఁ బితామహుం డి, ట్లనియె జగత్క్షేమమునకు నై ప్రసవుడుము న
క్రుని నొంగ నాకుఁ జూపుము, వనజాసన యుండె వసతి వదలెద పీనిఁ. 928
సీ అని పలుకుటయు బ్రహ్మహత్య లోకేశుండు, విని దానివాక్యము వీను లొగ్గి
యగ్నినిఁ బిలిచి హుతాశన బ్రహ్మహ, త్యాచతుర్థాంశంబుఁ దాల్పు మీవు
నావుడు ననలుండు దేవ తన్ముక్తి నా, కెపు డగుఁ జెపు మది యేను దాల్తు
ననవుడు బ్రహ్మ యి ట్లనియెఁ బావక నీవు, జ్వలియించుచుండెడిసమయమందు
గీ. హవ్య ముంపఁడొ యెవఁడు నీయందువానిఁ, బట్టుకొనుఁ బ్రహ్మహత్య నిఁ బాసియనుడుఁ
గమలజునివాక్యమున నుండుగౌరవమున, బ్రహ్మహత్యాంశమును దాల్చెఁ బావకుండు.
సీ. అంతటఁ బరమేష్ఠి యవనిమహౌషధి, తృణముల కగ్నికిఁ దెలిపినట్లె
తెలుపఁగ నవియు నర్థించెఁ గృశానువు, వలె నంతట విరించి వానిఁ జూచి
యుచితకారణము లేకుండఁగ మిమ్ముల, ఛేదించునప్పు డాఛేదకులను
బట్టి వేధించును బ్రహ్మహత్య త్యజించి, మిమ్ము నా నజునివాక్యమ్ము నమ్మి
ఆ. యవి గ్రహించె బ్రహ్మహత్యాంశమును నంత, నచ్చరలకుఁ జెప్ప నచుఁడు వార
లడుగఁ దద్విముక్తి యగుసాధనము వారి, కట్టు లనియె ధాత హితవిధాత. 930
క. ఒనరించునో యెవ్వఁడు మై, థునమును దొయ్యలులు ఋతుమతు లయినసమయం
బున బ్రహ్మహత్య వానిం, గొని మీము విడనాడు వలదు కొంకఁగ మీరుఁ. 931
సీ. అనవుడు నప్సరోంగనలు గ్రహింపంగ, బ్రహ్మహత్యాంశంబుఁ బద్మభవుఁడు
పిలిచి తోయంబులఁ దెలుపంగ మునుపోలె, నర్థించెఁ బ్రాక్తనులట్లె యవియు
నంతట బ్రహ్మ తోయములార మీయందు, మలమూత్రములను శ్లేష్మమును నెవఁడు
విడుతురో వారిని విడుచుకాలముననె, పట్టి మిమ్ముఁ ద్యజించు బ్రహ్మహత్య
గీ. యనుటయును బ్రహ్మహత్యాంశమును గ్రహించె
తోయములు వాస నింద్రునిఁ దొఱఁగి పోయె

బ్రహ్మహత్యా పదంపడి పాకివై రి
తపము నతీర్థమునఁ జేసి ధన్యుఁ డయ్యె. 932

— భద్రాసంగమతీర్థమాహాత్మ్యము :—

వ. మఱియును సాభ్రమతికి భద్రానదితోడ సంగమం బేర్పడినస్థలంబు భద్రాసంగమతీర్థం బయ్యె. 933

క. స్నానముఁ బితృతర్పణమును, దానంబును నచటఁ జేయుతనుధారులకును
మానులకుఁ గూడ దుర్లభ, మైనపదం బబ్బు నేల యధికోక్తు లికన్. 934

— వారాహతీర్థమాహాత్మ్యము —

వ. మఱియును దత్సమీపంబున వారాహతీర్థం బేర్పడియె. 935

సీ. మును వరాహశరీరమును దాల్చి విష్ణువు, తత్సంగమాఖ్యతీర్థంబునుండి
రత్నాకరముఁ జొచ్చి రాత్రించరుల నెల్లఁ, బరిమార్చి సంతోషపడెచి సురల
నచ్చోటనుండి పై కేతెంచె నచ్చోటు, వారాహతీర్థ మనఁ బేరఁ బరగె
నచ్చట స్నానంబు నాచరించినను శ్రా, ద్ధము వెట్టినను బితృతిరణమునను
గీ. నుభయవంశంబులనుగూడ నుద్ధరించి, తాను నివసించు వైకుంఠధామమందు
నది మహావిష్ణునిర్మితం బైనకతన, దాని కీడైనతీర్థంబు కానరాదు. 936

—. సాగరసంగమతీర్థమాహాత్మ్యము :—

వ. మఱియును సాభ్రమతి సాగరంబుతోడఁ గలిసినధామంబు సాగర సంగమతీర్థం బయ్యె.
గీ. అచట స్నానంబు గావించినంతమాత్ర, మునసె పంచమహాపాపములును దొలఁగు
దానజపహోమతర్పణధ్యానములను, నేరుపడియెడిఫల మింక నేమిచెప్ప. 938

—: ఆదిత్యతీర్థమాహాత్మ్యము :—

వ. మఱియును సంగమతీర్థసమీపంబున నాదిత్యతీర్థం బేర్పడియె. 939

గీ. దాని దర్శించినను నందు స్నాన మాచ, రించినను దర్పణం బొనర్చినను నర్క
సుమములను గరవీరపుష్పములఁ బూజ, సలిపినను సర్వపాతకంబులును మాయు. 940

—: నీలకంఠతీర్థమాహాత్మ్యము :—

వ. మఱియును దత్సమీపంబున నీలకంఠతీర్థం బేర్పడియె. 941

ఆ. దానిలోనఁ జేసి స్నానంబు నీలకం, ఠార్చనంబు చేయునట్టివారు
సకలవాంఛితార్థసంసిద్ధులను బొందు, నట్టివార సంశయంబు లేదు. 942

—. దుర్గాసంగమతీర్థమాహాత్మ్యము :—

వ. మఱియును నచ్చట దుర్గాసంగమతీర్థం బేర్పడియె. 943

గీ. సాభ్రమతి దుర్గతోడను సంగమించి, నట్టిచోటు మహాతీర్థ మయ్యె నందుఁ
జేయుస్నానంబు గోమహిషీప్రదాన, మున్ననిసుఖపూజనమ్మును ఫలాధికములు. 944

—: నృసింహతీర్థమాహాత్మ్యము :—

వ. మఱియును దత్సమీపంబున నృసింహతీర్థం బేర్పడియె. 945

గీ. అచ్చట నృసింహుఁ డుండంగ హతహిరణ్య, కశిపుఁ డై శాంతిముగ నట్టికాలమందు
నధికభక్తిని బ్రహ్లాదుఁ డతనిచెంత, నిలువఁబడి యి ట్లనియె మేనఁ బులక లొలయ.

గీ. తండ్రి నీవు మహాగుణోత్తరుఁడ వేను, మందబుద్ధిని నాకు నీయందు భక్తి
గలుగఁగను నీకు నాయందుఁ గరుణ గలుగ, హేతు వేమియొ వినఁగ నాకిచ్ఛ పొడమె.

వ. అని ప్రార్థించుటయు నృసింహుం డాతని కి ట్లనియె. 948

సీ. ప్రహ్లాద యిది మున్ను పరగె మహాస్థాన, మనెడిక్షేత్రంబుగా నవనియందు
హారీతుఁ డనెడిబ్రాహ్మణుఁడు లీలావతి, యనుపత్నితోడ నిం దధివసించి
సలుపంగ నేకవింశతియుగంబులు తపం, బేను ప్రత్యక్షమై వాని కపుడు
వర మీయనుండంగి వాంఛించె నాతండు, తనయుండు గాఁగను దనకు నేను

గీ. దాని కామోదమును జెంది నేను విప్ర, ప్రార్థనుండను గాన గర్భమునఁ జేరఁ
గాని యీక్షేత్రమందు నీసూనుఁడుగనె, నిత్యమును నుండి కలిగింతు నీకుఁ దుష్టి.

క. అనవుడు నావాక్యము నా, యనఘుం డంగీకరింప నది మొదలుగఁ ద
త్తనయుం డనియెడివిశ్రుతిఁ, గని నే నీక్షేత్రమందె కదలక యుంటిన్. 950

సీ. మును నీవు ద్విజున కొక్కనికిఁ బుత్రుండవై, జనియించి వసుదేవుఁ డనెడిపేరఁ
జదువు సంధ్యయు లేక సద్గుణంబును లేక, దుర్మార్గవర్తులతోడు గాఁగ
వేశ్యారతుండవై విహరించుచును దైవి, కంబుగా నొక్కదినంబునందుఁ
జనుదెంచి యీక్షేత్రమునకు మద్వ్రతమును, దిలకించి భక్తులు సలుపుచుండఁ

గీ. గౌతుకం బామతిల్ల నాగణికతోడఁ, జలిపితివి మద్వ్రతంబు నిచ్చటనె దాన
నాధనాంగన నాలోన నైక్య మొందెఁ, జేరెదవు నన్ను నీవును శీఘ్రముగనె. 951

క. అనవుడుఁ బ్రహ్లాదుఁడు దన, మనమున సంతసము నొంది మాధవ నాకున్
వినిపింపుము త్వద్వ్రతమును, నని వేఁడ నృసింహుఁ డిట్టు లనియె నతనికిన్. 952

వ. స్వాతీనక్షత్రముతోడంగాని సిద్ధియోగంబుతోడంగాని వణిజకరణంబుతోడంగాని శని
వారంబుతోడంగాని యన్నిటితోడంగాని కొన్నిటితోడంగాని కూడినవై శాఖశుక్ల
చతుర్దశి నే నావిర్భవించినదినం బగుట నాదినంబున గృహంబునంగాని దేవఖాతతటా
కంబులం దెందేని మృత్తికాగోమయధాత్రీఫలరసతైలంబులతోడ స్నానంబు గావించి
శుద్ధుం డై ధౌతవస్త్రంబులం దాల్చి నిత్యకర్మంబు ననుష్ఠించి గృహంబునంగాని
సుక్షేత్రంబునంగాని మండపంబు నేర్పఱిచి యం దష్టదళపద్మంబు లిఖించి దానిపైని
రత్నసమన్వితతామ్రకలశంబును స్థాపించి దానిమీఁదఁ దండులపూరితం బగుపాత్రంబు
నుంచి దా[illegible] స్వర్ణమయం బగులక్ష్మీనృసింహమూర్తి నుంచి ధ్యానించి యథావిధిఁ
[illegible]నంబులను గావించి ధూపదీపనైవేద్యాదు లొసంగి యూ

దినం బెల్ల నుపవాసం బొనర్చి రాత్రి జాగరణంబు చేసి మఱునాఁడు ప్రభాతకాలం
బున స్నానంబు గావించి పూర్వవిధానంబున న న్నర్చించి నాయెదుట మత్ప్రీతికరం
బుగా వైష్ణవశ్రాద్ధంబు గావించి యథాశక్తి దానంబులు బ్రాహ్మణుల కొసంగి భోజన
దక్షిణాతాంబూలంబులచే సంతృప్తి గలిగించి. 953

ఆ. కావు ముద్ధరించి దేవ మద్వంశజు, లైనవారలను భవాబ్ధినుండి
పాపవార్ధిలోనఁ బడియున్న నాకుఁ గ, రావలంబ మిమ్ము నీవె దిక్కు. 954

క. అని వేఁడి మదుద్వాసన, మొనరించి మదీయమూర్తి నొసఁగిన నాచా
ర్యున కర్థసిద్ధు లెల్లను, ననువుగఁ బ్రాప్తించు నెవరికైనను ధరణిన్. 955

క. ధనహీనుఁ డైన నియతము, గను నుపవాసంబు చేయఁగలిగినయెడ మ
జ్జననదినంబునఁ జాలున్, గనఁగను మద్వ్రతమువలనఁ గలుగు ఫలంబున్. 956

ఆ. ధాత సృష్టి చేయ దక్షత్వమును బొందె, శివుఁడు త్రిపురవధము చేయఁగలిగె
మునులు సురలు ప్రభువులును సిద్ధి నొందిరి, మద్వ్రతోపలబ్ధమహిమ వలన. 957

వ. అని చెప్పి యంతర్ధానంబు నొందుటయుఁ బ్రహ్లాదుం డపరిమితానందముం జెందె. 958

గీ. కలియుగమ్మున బహుకామఫలము లొసఁగఁ, బ్రాభవము గలగంగ సాభ్రమతి యొకఁడె
దానిమహిమంబు వర్ణింపఁదరము గాదు, నిక్కముగ శతజిహ్వ లుండినను నాకు. 959

ఆ. ఎచటఁ దీర్థనామ మెఱుఁగకుండురో లోకు, లచట మామకాహ్వయమునఁ దీర్థ
మేరుపఱుపవలయు నిది సూక్ష్మధర్మంబు, తెలుపఁదగిన దగుటఁ దెలిపినాఁడ. 960

వ. అని పలుకుటయుఁ గాత్యాయని యపరిమితానందముం బొందె. 961

క. మునివర్య వినుము భార్గవి, మును విన గీతామహత్త్వమును వాంఛింపం
గను నొకతఱి శౌరిని ముద, మొనయఁగ మాధవుఁడు లక్ష్మి కిట్లు వచించెన్. 962

—: గీతామాహాత్మ్యకథనము :—

సీ. అతివ నామాత్మ పరాపరభేదంబు, లను ద్వివిధంబుగాఁ దనరుచుండు
నందుఁ బరాత్మ నిరాకారముగ నిర్గు, ణముగ సాక్షిగ నిష్కళముగ వెలసె
నపరాత్మ త్రిపురాంతకాకార మదియె మ, దాస్యవినిర్గత మైనగీత
యధ్యాయపంచకం బాస్యపంచకముగ, దశబాహలుగ దశాధ్యాయములును

గీ. నావలఁ బిచండముగను నధ్యాయ మొకటి, యంఘ్రియుగ్మకముగను నధ్యాయయుగము
తనరి యుండెను దాన మత్తత్వ మెల్లఁ, దెలుపఁబడియుండె నది నీకుఁ దెలియనిదియె.

ఆ. అందులోన నొక్క యధ్యాయ మేనియుఁ, గాకయున్న నొక్కశ్లోక మేని
యర్ధ మేని తుదకు నర్ధార్ధ మేనియు, ననుదినమును జదువ నెనయు ముక్తి. 964

వ. అష్టాదశాధ్యాయాత్మకంబును గీతానామకంబును వాఙ్మయంబును నీశ్వరాకారంబును
నగుమదీయాపరాత్మమూర్తిని సేవించె నేని ద్వైతాద్వైతవివర్జితంబును భావాభావ
వినిర్ముక్తంబును నాద్యంతరహితంబును శుద్ధసంవిత్ప్రభానందమయంబును నిర్గుణంబును

నిష్కళంబును నిరాకారంబును నగుమత్పరాత్మస్వరూపం[illegible]. దాన
నాత్మైక్యభాగ్యంబు చేకూరు. 965

— గీతాప్రథమాధ్యాయమాహాత్మ్యము —

సీ. మును ధరిత్రీతలంబున నుండెను సుశర్మ, యనునామమున నొక్కయవనిసురుఁడు
స్నానసంధ్యాదివిహీనుఁడై కృషిచేత, జీవించుచును బుట్టచివర కితఁడు
మృగపక్షులను వధియింపఁగ నొకనాఁడు, మస్సహావాసులఁ గూడఁగూడి
యటవీస్థలికిఁ బోయి యానన్న మగుటచేఁ, దనుఁ గాలను సర్పదష్టుఁ డయ్యె
గీ. సంతటను యమకింకరు లరుగుదెంచి, వానిఁ గొనిపోయి యమసన్నిధానమునకు
నిలుపఁ దత్కృతపాతకంబులకు శమనుఁ, డర్హశిక్షను జలుప వాఁ డనుభవించి. 966
గీ. అవనిఁ గడ కెద్దుగను బుట్టె నావృషంబు, హలము లాగుచు మోయుచు నలవిగాని
భారమును బహుకాల మస్పగిదిఁ గడపి, కొనకు నొంపంగువును మోయుపనికిఁ జిక్కె.
గీ. నడువఁజాలక రొజుచు నడుమనడుమ, నిలుచుచుండఁగఁ బంగువు నిలువనీక
దండమునఁ గొట్టుటయు నది తాళలేక, పడియె మునలిది యగుటచేఁ బుడమిమీఁద.
క. దారిం బోవుచునుండెడి, వారాంగన యొకతె దానివ్యథ గని లోనం
గారుణ్య మొదవ దానికిఁ, దారకముగ ధారవోసెఁ దనసుకృతంబుల్. 969
గీ. అంత నాయెద్దు లేవలే కసువు లుడిగె, నచ్చటనె యమకింకరు లపుడు వచ్చి
దానిఁ గొనిపోవ యమునియొద్దకుఁ ద్యజించె, యముఁడు వేశ్యాప్రదత్తపుణ్యమున దాని.
సీ. అంతట నావృష మరుదెంచి భూలోక, మునకు భూసురకులంబున జనించె
జాతిస్మరణశక్తి సంభవించుటను నా, క్షితిసురుం డావేశ్య చెంత కరిగి
తన కామెవలనఁ గల్గినయుపకారంబుఁ, దెలిపి నీపుణ్యంబుఁ దెలుపు మనియె
నపు డామె యతని కిట్లనియె విప్రోత్తమ, యొకశుకంబు పఠించుచున్నగీత
గీ. యాలకించుటఁ బూతాంతరాత్మ నగుచు, నిన్నుఁ దరియింపఁజేయుపుణ్యమును జెందఁ
గలిగితి నటంచుఁ జెప్ప నాచిలుకకడకు, నామెతోఁగూడ నేఁగి యాభూమిసురుఁడు.
సీ. చిలుక నీగాథను దెలుపుము దయతోడ, నాలకింపఁగ నా కాశ పొడమె
నావుడుఁ బూర్వజన్మస్మృతి గలదియై, యాశుకం బీక్షించి యతనిమోము
భూసురోత్తమ నేను బూర్వము బ్రాహ్మణ, కులమునఁ బుట్టి విద్యలను జదివి
వైదుష్యగర్వంబువలన దుర్వాదముల్, సలుపుచుఁ దిరుగుచు స్వైరముగను
గీ. నొక్కతతిఁ గాలధర్మంబు నొంది నరక, యాతనలఁ జెంది తుద కెట్లొ యవనిలోనఁ
జిలుకనై పుట్టి యొకమునిచేతఁ జిక్కి, పట్టువడితిని బంజరబంధమందు. 972
సీ. అంతట నమ్మునియాశ్రమంబున ముని, చ్ఛాత్రు లెల్లరుఁగూడి సంతతమును
బఠియించుచుండఁగ శ్రావణం బైనగీ, తాదిమాధ్యాయంబు నాలకించి

పఠియించుచుంటిని ప్రతిదినంబుఁ నేను, శ్రవణఁజేయుము నాఁగ జనులు కెల్ల
నటు లుండ నొకచోరుఁ డరుదెంచి యొకనాఁడు, కరుఁ గొనివచ్చి యీపతిత కెమ్మె

గీ. నేను గీతాద్వితీయాధ్యాయ మెపుడుఁ గూడఁ, జదువుచుండఁగ నీవేళ్ళ శ్రద్ధతోడ
వినుటచేఁ బుణ్యవతి యయ్యె నని వచింప, నంతలో నిర్జరవిమాన మరుగుదెంచె. 973

వ. ఆముగ్గురును దివ్యరూపంబులతోడ నావిమానంబునెక్కి వైకుంఠంబునకుం
జనిరి. 974

గీ. కాన గీతాద్వితీయాధ్యాయ మేనరుండు, వినుచుండఁగ నెవరో చదువఁగ నయ్యు
శ్రద్ధతోడను జదువునో శాశ్వతముగ, వార లుందురు వైకుంఠవాసమందు. 975

—. గీతాద్వితీయాధ్యాయమాహాత్మ్యము .—

సీ. ధాత్రిలో నొకఁ డుండె దక్షిణదిగ్భాగ, మందుఁ బురందరం బనుపురంబు
దానిలో నొకఁ డుండె ధరణిదేవుఁడు దేవ, శర్మ నాఁగను బుధశ్లాఘ్యగుణుఁడు
నిజధర్మముల నెల్ల నెఱవేర్చికొనుచుండి, యును మనశ్శాంతి లేకునికి నతఁడు
పరితపించుచునుండ భావంబులోపల, దైవికంబుగ నొక్కతాపసుండు

గీ. వచ్చుటయు నొక్కతఁడె దదావసథమునకుఁ, నమ్మహీసురుఁ డతనికి నతిథిపూజ
సలిపి తనకు మనశ్శాంతి గలుగువిధము, నఖిలమీఁపఁగ వాని కిట్లనియె నతఁడు.

ఆ. ఆర్య మిత్త్రవంతుఁ డనుపేర నొకయజా, వాలుఁ డుండెఁ బుణ్యపట్టనమున
నతఁడు నీకుఁ దెల్పు నాత్మశాంతిఘటిల్లు, నట్టిమార్గ మరుగు మతనికడకు. 977

గీ. అనుటయును దేవశర్మ తదాజ్ఞ వడసి, పుణ్యనగరాంతికారణ్యమున నదీత
టమున శిలమీఁదఁ గూర్చుండి ప్రమద మొదవఁ, గనుఁగొనెడిమిత్త్రవంతునికడకుఁ జేరి.

గీ. ఆర్య నీయంతికమున కే నాత్మశాంతి, గలుగుమార్గంబు నెఱుఁగంగఁ దలఁచి యరుగు
దెంచినాఁడను నావాంఛ తీర్పు మనుడు, నతనిఁ గని మిత్త్రవంతుఁ డత్యాదరమున.

సీ. భూసురోత్తమ విను పూర్వగాథ యొకండు, వినిచెద నీకు సవిస్తరముగ
ధరను గోదావరీతటినిఁ బ్రతిష్ఠాన, మనుపురం బొకఁ డుండె నచట నుండె
విక్రముఁ డనెడిపృథ్వీపతి యొక్కఁడు, తత్సమీపంబున దానములను
గొనుచు దుర్దముఁ డనుక్షోణీసురుం డొక్కఁ, డొనరించు చుండె జీవనము నెటులొ

గీ. యట్లు లుండంగ నొక్కనాఁ డాద్విజుండు, కాలధర్మంబు నొందుడుఁ గాలభటులు
వానిఁ దోడ్కొని పోయి యనూననరక, యాతనలఁ బెట్టి విడువంగ నంతమునకు.

సీ. ఆదుర్దముఁడు పుట్టె నవనిలోన దరిద్రుఁ, డై యుండునొక్కబ్రాహ్మణునియింటఁ
దత్పూర్వపాపవర్తనవాసననుజేసి, యొక్కకామిని వాని కుఁడ యయ్యె
నాయింతి జారిణి యై చరించుచు నొక్క, చండాలకులజునిసంగమమున
గర్భంబుఁ దాలిచి కని కన్యకను జచ్చె, డాకినీరూపంబు చేకుఱంగ

గీ. శ్వపచుని బట్టి చంపు నాస్వప్నమందుఁ గలత, సరిక ఆ లిన లోంది యంతిముసఁ బుట్టి
వ్యాఘ్రము పై డాకినియు స్వదేహాంతమందు, ననుభవించి యమాలయయాతనలను.

క. జనియించెను నాగేహం, బున నజ యై దాని నేను బోషించుచుఁ గా
ననమందుఁ ద్రిప్పుచుండం, గను నాశార్దూల మటకు గ్రసింపన వచ్చెన్. 982

క. దానిం గనుఁగొని శాంతుఁడ, నై నే నుండంగ వ్యాఘ్రము మజను గ్రసింపం
గా నొగ్గుచుండ నజయును, దానికడకు నరిగి నిలిచె ధైర్యముతోడన్. 983

సీ. అంతట నావ్యాఘ్ర మపగతక్రోధ మై, నిలువంగఁ బశువును నిశ్చలముగ
నజ దాని నీక్షించి వ్యాఘ్రమ సిద్ధాన్న, మును నుపేక్షింపఁగ జనునె నీకు
ననవుడు వ్యాఘ్రము మి ట్లనియె నామదిలోనఁ, గలక్రోధ మెల్లను దొలఁగిపోయె
శాంతించె క్షుత్పిపాసలును నిచ్చోటను, గలమహత్వం బేమొ తెలియరాదు

గీ. నావుడు మృగాదనంబ నిన్ గనిన నాకు, భీతి జనియింపకుంటకు హేతు వేమొ
తెలిసిన వచింపు మని మేక పలుకుటయును, దెలియదాయెను నా కని ద్వీపి పలికె.

వ. అంతట నయ్యజావ్యాఘ్రంబులు నాకడ కరుదెంచి తమసంశయంబు లడుగ నేనును
నయ్యును గలసి యొకవృక్షంబునం దుండువానరంబు నడిగితిమి. 985

సీ. ఆవానరం బిట్లు లనియె నజాపాల, యిను మొక్కవిషయంబు వినుతు నీకుఁ
గను మీవనంబునఁ గనఁబడుచుండెడి దే, వాలయం బొక్కటి యందులోన
నుండెఁ ద్రయంబకలింగి మొక్కటి ము న్నది, సంస్థాపితం బయ్యె స్రష్టచేత
ననుదినంబు సుకర్ముఁ డనువిప్రుఁ డొకఁడు చే, యుంగఁ దొడంగెఁ దల్లింగిపూజ

గీ. యావిధంబున బహుకాల మరుగ నొక్క, తఱిని నొకతాపసుండు తత్సవిధమునకు
నరుగుదెంచి సుకర్మునిహారసపర్యఁ, గాంచి యంతనియెడలోనఁ గరుణ యొదవ. 986

గీ. అవనిసుర యేమి కోరి శివార్చనంబు, చేయుచుండినవాఁడవొ చెప్పు మనుడు
నాతఁ డి ట్లనియె మహాత్మ యన్నశాంతి, చేత లింగార్చనంబు నేఁ జేయుచుంటి.987

సీ. అనవుడు నాబ్రాహ్మణునిసత్యవాక్యంబు, నకు నాతపస్వి యానంద మొంది
తత్సముద్ధరణేచ్ఛ తనచిత్తమునఁ గలు, గంగ నిచ్చట నొక్కగ్రావమందుఁ
దగ లిఖియించి గీతాద్వితీయాధ్యాయ,మును బఠింపుము దీని నని వచించి
కనఁబడకుండంగఁ జనియె సుకర్ముండు, చూచుచుండంగనె చోద్యముగను

గీ. నంతట సుకర్ముఁ డాశిలయందు వ్రాసి, నట్టి వ్రాఁతను గట్టిగా నభ్యసించి
చదువుచును నిత్యమును మనశ్శాంతితోడ, నీయరణ్యంబునను జరియింపఁ దొడఁగె.

క. దానిమహాత్మ్యముచే నీ, కనను నాకలియు దప్పికయును భయంబున్
గ్లానియు విద్వేషంబును, దేనికినిం గలుగ వనుడు విని నే నంతన్. 989

వ. అజావ్యాఘ్రంబులతోడం గూడి తచ్ఛిలాప్రదేశంబున కరిగి శిలపై ని వ్రాయఁబడి
[illegible] బఠియించి మనశ్శాంతంబు గావించుకొనుచుఁ [illegible]

వంబున నపగతసంసారక్లేశుండ నై బ్రహ్మానందంబున నోలలాడుచుండె. తచ్ఛ్వాన ప్రభావంబుచే నజావ్యాఘ్రంబులు వీతకలుషంబు లై ముక్తిం బొందె. 990

క. అని పలుకఁగ నామాటలు, విని భక్తిని దేవశర్మ విశ్రాంతి మనం
బున కొదవఁ దదుపదేశము, గొని యాతనివలనఁ జేరుకొని నిజపురికిన్. 991

క. అనుదినముఁ దదధ్యాయం, బును బఠియించుచును దాను బొడమినజ్ఞానం
బునఁ దొలఁగి వాంఛ లెల్లను, జననమరణశూన్య మైనసద్గతి నొందెన్. 992

— గీతాతృతీయాధ్యాయమాహాత్మ్యము —

సీ. మును జనస్థానంబునను జడుం డనుపేర, నుండెఁ గౌశికగోత్రుఁ డొకద్విజుండు
విడనాడి నిజకులవృత్తి నాతఁడు వణి, గ్వృత్తిలో నుండి యార్జించి ధనము
ధనమదాంధ్యంబునఁ గనులు గానక ప్రవ, ర్తించుచు లోకనిర్వృతము గాఁగ
నొకనాఁడు వచ్చుచు నొకపురంబుననుండి, చోరహస్తంబున జయి దారిలోన

గీ. నొకతరువుక్రిందఁ బడి మృతి నొంది స్వకృత, పాతకమునఁ బిశాచరూపంబుఁ బడసె
నంత నాతఁడు మరణించె ననెడివార్త, తెలిసికొని పుత్రుఁ డాతని వెదకి మరలి.

సీ. కావింపఁ బరలోకకర్మంబుఁ దండ్రికి, నెంచి తచ్ఛవ మున్న యెడకు నేఁగి
యచట గీతాతృతీయాధ్యాయముఁ బఠించెఁ, బ్రతిదినంబుఁ బఠించుచున్నఁ దాను
దానిని విన్నమాత్రనె పిశాచం బొందు, పడియె వ్యోమమునుండి పుష్పవృష్టి
నవల దివ్యవిమానమందు దివ్యాకార, మునఁ గానఁబడియెఁ దజ్జనకుఁ డంత

గీ. జడునకు సుతుండు మ్రొక్కి నీచరిత మేమొ, తెల్పు మన నాతఁ డంతయుఁ దెలిపి వత్స
త్వత్పఠితగీత వినుటచేతను బిశాచ, రూపము దొలంగి దేవతారూపి నైతి. 994

గీ. నీకు భద్రంబు గలిగెడుఁగాక తండ్రి, నాసహోదరుఁ డొకఁడు నేఁ జేసినట్లె
యఘము లొనరించి నరకస్థుఁ డయ్యె మఱియు, నస్మదన్వయజులు గొంద ఱట్లె యైరి.

క. నరకములనుండి వారిని, దరియింపఁగఁ జేయు మీవు తత్క్షణము నను
దరియింపఁజేసినట్టులె, యరిగెద నే నింక నిలువ నని దివి కరిగెన్. 996

సీ. అంతట జడపుత్రుఁ డానంద మొదవంగఁ, జనుదెంచి నిజజనస్థానమునకు
నిరయసంస్థితు లైననిజపూర్వికుల నెల్లఁ, దరియింపఁజేసెడితలఁపుతోడఁ
దగునియమమున గీతాతృతీయాధ్యాయ, మును బఠింపంగఁ దత్పుణ్యమునను
యమసన్నిధికిఁ బోయి హరిభృత్యులు కృతాంత, వదలిపెట్టుము జడవంశజులను

గీ. నని వచింపంగ నంతకుం డచటనున్న, జడకులసుల నెల్లను విడిచిపెట్టె
నంత మాధవకింకరు లరుగుచుండ, వేడ్కతో వారిఁ దోడ్కొని విష్ణుపురికి. 997

ఆ. వారితోడఁ గూడి వైవస్వతుండును, బోయి విష్ణుధామమునకు హరికిఁ
బ్రణతి సేసి నిలువఁబడి దేవ పాపుల, నెల్ల విడువు మనఁగ హేతు వేమి. 998

వ. అని సానయంబుగా సహస్రాక్షుండు నారాయణుండు వికసితవదనుం డై గీతాతృతీయాధ్యాయప్రభావ మెల్ల దెలిపెను. ఈ ప్రకారంబున గీతాపారాయణంబున పాపాత్ములెల్ల నరకంబున ముక్తి చేకూరి నాకపదంబుం బడయంగలిగె నని నుడువుటయుం గాలుండు తదధ్యాయమహిమంబున కాశ్చర్య మొంది తదనుజ్ఞం బడసి స్వధామంబున కరుదెంచె. 999

— గీతాచతుర్థాధ్యాయమాహాత్మ్యము :—

సీ. గంగాతటంబునఁ గలదు వారాణసి, యనుపురం బొక్కటి యవనియందు
ఆపురంబున నుండె నఖిలసిద్ధిప్రదం, బగు నై మైన విశ్వేశ్వరాలయంబు
దానిలో భరతుండను నొక విప్రుఁ, డనుదినంబును శ్రద్ధ యమరఁ దిల్లఁ
దప్పకుండఁగను గీతాచతుర్థాధ్యాయ, మును జపించుచు నుండె మోదమునను

గీ. జరుగఁగను నట్లు కొన్నివత్సరము లొక్క, తఱిని భరతుఁడు తత్పురోద్యానభూమి
కరిగి బదరీద్రుమయుగ్మంబు నచటఁ జూచి, కాల నొకటియుఁ గేల నొక్కటియుఁ దాఁకి.

గీ. కొంతసే పుండి యక్కడఁ గుతుకమునను, నవలఁ జనుదెంచె విశ్వేశ్వరాలయమున
కంతటను నమ్మహీజద్వయంబు శుష్క, మయ్యె నిలువునఁ జూపఱ కచ్చెరువుగ.

ఆ. అట్లు లెండిపోయి యాద్రుమంబులు రెండు, పుట్టి కన్యకలుగఁ బురమునందె
యొక్కద్విజునియింట నొందుచుండఁగ వృద్ధి, భరతుఁ డొక్కతఱిని నరిగె నటకు.

సీ. అతనిఁ గన్గొని కన్య లానంద మొదవంగఁ, దత్పాదములకు వందన మొనర్చి
దేవ నీకృపను బొందితిమి మానుష్యంబు, ననుడు నాతఁడు విస్మయంబు నొంది
కన్యకలార మీగాథ యేమిరొ నాకుఁ, దెలుపుఁ డాలింపంగఁ గలిగె వేడ్క
యనవుడు వార లి ట్లనిరి మహాభాగ, వినుము చెప్పెదము మావిషయ మెల్లఁ

గీ. గలదు గోదావరీతటస్థలిని ఛిన్న, పాప మనుతీర్థ మొకటి తత్పరిసరమున
సత్యతపుఁ డనియెడిధరాదిత్యుఁ డొకఁడు, తపము నొనరించు చుండె నత్యద్భుతముగ.

సీ. అప్పు డచ్చరలలో నందకత్తెల మగు, మముఁ బిల్చి తనయొద్ద కమరవిభుడు
తత్తపోభంగంబు నెత్తెఱంగున నైన, నొనరింపఁగను మాకు నొసఁగె నాజ్ఞ
యంతట మేము తదాజ్ఞ నొదలఁ దాల్చి, చనుదెంచి యమ్మునిసవిధమునకుఁ
జేసితి మెన్నెన్నొ శృంగారచేష్టలు, వానిచిత్తము కామవశము గాఁగ

గీ. నపుడు సత్యతపుం డాగ్రహమున మమ్ముఁ, దిట్టె గంగాతటంబునఁ బుట్ట రేఁగుఁ
జెట్లుగను నంతటను మేము చేరి వాని, దరికి నేడ్చుచు నుండ నత్తరుణమందు. 1004

గీ. భరతసంస్పర్శమునను శాపంబు దొలఁగి, పూర్వజన్మస్మృతి ఘటిల్లఁ బుట్టఁగలరు
మర్త్యకన్యలుగను మీరు మహి నటంచు, నతఁడు కరుణింప నిలకు మే మరుగుదెంచి.

గీ. జా[illegible]లో జనన మొందఁ, గలిగితిమి బదరీద్రుమంబులుగ నాఁడు
[illegible]సంస్పర్శనమునఁ, గాంచితిమి జన్మ మిట్లు మర్త్యకన్యలముగ..

క. కావున నద్ధ్యాయంబును, గావింపఁగ మాకు నీవె గతి యింక మహీ
దేవోత్తమ యని వేఁడఁగ, నావిప్రుఁడు లోనఁ గరుణ దయ మతిలంగన్. 1007

క. గీతాతుర్యాధ్యాయము, చేతోమోదంబు గలుగఁ జెప్పఁగ వారల్
ప్రీతిమెయి నది జపించుచుఁ, బాతకములు గోలఁగిపోవఁ బడసిరి ముక్తిన్. 1008

—: గీతా పంచమాధ్యాయ మాహాత్మ్యము :—

సీ. కలఁడు పింగళుఁ డనుతమ్మోసురుం డొక్కఁడు, పురుకుత్సపురమున భువిని మున్ను
బ్రాహ్మణధర్మంబు పరిహరించి యతండు, తౌర్యత్రికప్రసక్తిలను జెంది
పరదారలోలుఁడై తిరుగుచుండఁగ వాని, కౌర్త్యంబుఁ జూచి తద్భార్య యరుణ
తా నొక్కజారునిఁ దవిలి వర్తించుచు, భర్తృనిర్బంధంబుఁ బాపికొనఁగ

గీ. నొంది పల్లవసాహాయ్య మొక్కరేయిఁ, గత్తిచేఁ బింగళునితల గత్తరించె
నంతటను బింగళుఁడు యమయాతనలను, గుడిచి గృధ్రంబుగాఁ బుట్టెఁ గడకు నిలను.

క. అరుణయుఁ బతిహింసాగత, దురితమున భగందరంబు దొరకొన దానన్
మరణించి కుడిచి దారుణ, నిరయంబులు తుదకు నిల జనించెను శుకియై. 1010

సీ. చేరె నాగృధ్ర మాచిలుకయుఁ బూర్వవా, సనచేత నొక్కకాననమునందె
కడచుటయును గొంతకాల మచ్చట వాని, కొకనాఁడు దివి నేఁగుచుండఁ జిలుక
ప్రాక్తనవైరానుబంధంబుచే గృధ్ర, మాశుకి వెంబడి నరిగి కొట్టె
నంతట నాశుకి యవనిస్థనృకపాల, జలములోఁ బడి ప్రాణములను విడిచె

గీ. దానిఁ గొన వచ్చుచుండ గృధ్రంబు దాని, పైని నొక్కకిరాతుఁడు బాణ మేసె
నంత నాడేగ శుకి పడినట్టికడనె, పతితమై వీడె శుకివోలెఁ బ్రాణములను. 1011

సీ. అంతట యమదూత లరుదెంచి వానిని, గాలపాశములచేఁ గట్టివైచి
కొనిపోయి వైవస్వతునికడ నిలుపంగఁ, దత్పుణ్యపాపముల్ దండధరుఁడు
ధ్యానయోగంబుచే దర్శించి పొందు మీ, యిష్టలోకములకు నిపుడె యనియె
నంతట విస్మయం బంది శుకీగృధ్ర, ములు సమవర్తికిఁ జలిపి ప్రణతి

గీ. స్వామి పాపాత్ములకు మాకు సంఘటిల్ల, నిష్టలోకంబులు నిదాన మేమొ చెప్పు మ
నావుడుఁ గృతాంతుఁ డధికసన్మానబుద్ధి, యేర్పడఁగ వానియెడలఁ దా నిట్టు లనియె.

సీ. మున్ను గంగాతటంబున నుండె వటు వను, బ్రాహ్మణుం డొక్కఁడు బ్రహ్మవేత్త
యతఁడు గీతాపంచమాధ్యాయపఠనంబు, గావించుచును సర్వకాలమందు
నొకనాఁడు కాయంబు నుడిగి కాలవశంబు, నను సనాతనధామమునకుఁ జేరె
నంతట నొకచోట నతని కపాలంబు, పడియుండఁ దద్గతాంభస్సునందుఁ

గీ. బడి యసుత్యాగ మొనరించుభాగ్య మొదవి, నందునను మీకుఁ దత్పుణ్య మొందఁగలిగె
ననుచు నాయండజంబులు చనిరి మెట దివ్య, యానముల నెక్కి హరిసన్నిధానమునకు.

ఆ. కాన గీతలోనఁ గలపంచమాధ్యాయ, మహిమ లెల్లఁ గల్గి మహిమను వచింప
నలవి గాదు బ్రహ్మకైనను నీకింక, నింతకంటె నధిక మేమిచెప్ప. 1014

— గీతాషష్ఠాధ్యాయమాహాత్మ్యము —

సీ. గౌతమీతటమునఁ గలదు ప్రతిష్ఠాన, మనుపురం బొక్కటి యవనియందుఁ
బిప్పలేశుఁ డనువాఁ డీశ్వరలింగ, మొకటి యచ్చోట నుద్భవించె
నచట జానశ్రుతి యనుపేర నొకఁ డుండు, నన్నశాలల నెప్పరుగఁ జేసి
తత్కీర్తి వ్యాపింప దిశదిక్కులను నొక్క, దినమున హంసలు దివిని జనుచుఁ

గీ. బ్రజ్వరిల్లు జానశ్రుతిప్రాభవంబు, చూచి యొక్కటి నవ్వుచుఁ జోద్యముగను
నంబరంబున నేఁ జెప్పఁగా నభినుతింపఁ, బోడఁగని మఱియొక్కటి రైక్వునిఁ [illegible]

సే. అపుడు జానశ్రుతి యామాటలను విని, యిల నుండి విని నిస్పృహుండై డిగ్గి
రైక్వునిఁ దోడ్కొని రమ్మని సారథి, కాన తీయఁగ నాతఁ డరసి యరసి
కాశీగయాప్రయాగములు కేదారంబు, కోల్హాపురంబును గోమతియును
ద్వారావతియును నోంకార మవంతియు, గోదావరీసరస్వతీనదులఁ

గీ. గ్రమముగను దాటి దివ్యక్షేత్రములచేతఁ, గ్రాలుచుండును మాణిక్యేశ్వరాలయంబు
శేఖరంబుగ నున్నకాశ్మీరపురికిఁ, జేరి తత్పురి [illegible] కచ్చెరువు నొందె 1016

సీ. అవల మాణిక్యేశ్వరాలయద్వారంబు, నందుఁ గూర్చుండి నిగూఢముగను
గోఁకికొంచును విదిక్కులను జూచుచు మిగుల, సదంబు నొందుచు నందమందుఁ
గానంగఁబడు నొక్క కౌపీనధారిని, వీక్షించి యొకచేఁ గిల్లు తృణముల
నతఁడె రైక్వుం డని యాత్మలో నిర్ణయం, బొనరించికొని వానియొద్ద కరిగి

గీ. ప్రణతిఁ గావించి తత్పాదపద్మములకు, స్వామి నీనామ మేమి నీ వేమి చేయఁ
దలఁచి యిచ్చోట నుంటివో తెలుపు మనుచు, నవ్వ రైక్వుండు వానియాననముఁ జూచి.

సీ. నను రైక్వుఁ డందురు జనులు నేఁ బరిపూర్ణ, కాముఁడ నెట్టికాంక్షయును లేదు
తెలిసి నాచిత్తవృత్తిని నాకుఁ బరిచర్య, సలిపినవాఁడు తత్ఫలము నొందు
నని యూరకుంటయు నాతనిభావంబు, సారథి గ్రహియించి సత్వరముగఁ
దనరేనియొద్దకుఁ జనుదెంచి రైక్వుని, వృత్తాంత మంతయు విన్నవించె

గీ. నంత జానశ్రుతివసుంధరాధినేత, హర్షమున గోవులను రత్నహారములను
గనకవసనంబులను నుపాయనములుగను, గైకొని రయంబ రైక్వునికడకు నేఁగి.

గీ. అమ్మహాత్మున కెరఁగి సాష్టాంగముగను, దాను దెచ్చినవస్తుసంతతుల నెల్ల
నతనికడ నుంప నవి రైక్వుఁ డంటకుండ, నిట్లనియె శూద్ర నాచిత్త మెఱుఁగ వైతి.

క. కొని యివి యన్నియు శీఘ్రమ, చను మని కోపమునఁ బలుక జానశ్రుతి రై
క్వునిపదములపైఁ బడి ప్రా, ర్థన చేసె క్షమింప స్వాపరాధము నంతన్. 1020

వ. రైక్వుండు సుప్రసన్నవదనుం డగుటయు జానశ్రుతి తదాననంబు నుపలక్షించి సవినయంబుగా నిట్లనియె. 1021

గీ. స్వామి నీ దయలో భక్తిభావంబు దేనఁ, గలిగె నిదియె వచింపుము కరుణతోడ
నని యడుగ రైక్వుఁ డతని కిట్లనియె రాజ, యనఘ! తెలిపెద గాన షష్ఠము నే నుడువువాఁడ.

క. గీతాషష్ఠాధ్యాయము, ప్రీతిమెయిన్ సతతమును జపించుచు నుంటన్
జేతస్స్ఫూర్తి ఘటిల్లెను, ఖ్యాతంబుగ నైతి ననుడు నతఁ డిట్లనియెన్. 1023

క. అనఘ తదధ్యాయము గృప, యెనయంగను నాకుఁ జెప్పు మిప్పు డని వేడం
గను రైక్వుం డుపదేశిం, చెను దానిని శిష్యబుద్ధిచే నాతనికిన్. 1024

క. అంతట జానశ్రుతిభూ, కాంతుఁడు తత్పఠనగలితకామక్రోధా
ధ్వాంతస్వాంతుఁ డై కడు, సంతసమున నొందె మోక్షసామ్రాజ్యంబున్. 1025

సీ. అంత రైక్వుఁడు తదధ్యాయంబు జపియించు, చుండఁగ మును వోలె నొక్కనాఁడు
చనుదెంచి హంసవేషములతో నమరులు, వరదానకాంక్షచే వానికడకు
నిష్కాముఁ డైనవానిని జూచి విస్మితా, త్ముల రయి చనిరి స్వధామమునకుఁ
గొంతకాలంబు రైక్వుం డావిధంబునఁ, గడపి విజ్ఞానయోగంబుచేత

గీ. నొడలు విడనాడి స్వేచ్ఛచే నొక్కనాఁడు, లీన మయ్యె మహేశునిమేనిలోనఁ
గాన నేను దదధ్యాయమునకు నిట్టి, దని వచింపంగఁ జాల యథార్థముగను. 1026

—: గీతాసప్తమాధ్యాయమాహాత్మ్యము —

సీ. మున్ను పాటలిపుత్రమున నుండె శంకుక, ర్ణుండను నా నొక భూసురుండు ధరను
నాతఁ డవ్విడిచి బ్రాహ్మణధర్మమును వైశ్య, వృత్తిచే మిగుల నార్జించి ధనము
కామించి కొనఁగ నాల్గవపెండ్లి యొకనాఁడు, బంధుసంతతితోడ బయలుదేఱి
యరుగుచు మార్గమధ్యంబున నొకయూర, శయనించి రేయి యాసమయమున కతనఁ

గీ. గాలవశమున నొకపాము కాటు వైవ, నచటఁ బడి చచ్చి స్వాత్మకృతాఘమునను
వ్యాళ మై తాను నిధి నుంచినట్టికడను, బుట్ట నిర్మించుకొని చేరి పుట్టలోన. 1027

సీ. ఒకనాఁటిరాత్రి రి స్వకుమారులకు స్వప్న, మందుఁ గానంబడి వ్యాళముగనె
తనకుఁ గల్గినయవస్థయును దా నుండిన, తావును దెలిపి నాతనయులార
యన్నుద్ధరింపుఁడు నాకు మీకంటెను, దిక్కు లే దని యేఁగఁ దెల్లవాఱె
నంత వారలు లేచి యన్యోన్యమును స్వప్న, కథ చెప్పికొనుచుండుకాలమందు

గీ. జ్యేష్ఠుఁడు తరింపఁజేయుద మితని ననియె, మధ్యముఁడు చంపి ఫణిని హేమంబుఁ గొంద
మనియెను గనిష్ఠుఁ డహా వైతె యయ్య యనుచుఁ, గాలువలు గట్టి కన్నీరు గాఱ నేడ్చె.

సీ. అంతట నాదినం బరుగంగ నారేయి, మధ్యయామంబున మధ్యముండు
తెలియకుండఁగ సోదరుల కతిధృతుం డయి, పడఁతితోడను బుట్టకడకుఁ బోయి
త్రవ్వుచుండఁగఁ బుట్ట ద్రవ్యాశచేఁ దన, పూఁబోఁడి మన్నెత్తిపోయఁ దొడఁగె
నప్పుడు లోనుండి యాశీవిషంబు కో, పంబుచే బుసతోడఁ బైకి వచ్చి

గీ. యుద్ధత యెవండ వీవు నే నుండుపుట్ట, త్రవ్వఁ బనియేమి చెపు మనఁ దండ్రి నేను
నీసుతుండను శివుఁడను నిధినిఁ గొనఁగఁ, ద్రవ్వుచున్నాఁడఁ బుట్టను దప్పికొ[illegible]

గీ. అనుటయును విని సర్ప మట్లనియె విప్ర, సత్తమ ముని సాత్త్వికుండ వైన నీవు నాకు
నున్నఁ గడతేర్చి నీచజన్మంబునుండి, కొనుము నేఁ గష్టపడి గడించినధనంబు. 1030

చ. అనుడు శివుండు చిత్తమునఁ దయ గొదవన్ గ్రసించి పంచభూతముల్
గినుఁగొని తండ్రి నీకుఁ దరిణంబులు ఘోరకల్లడికార్య మేమిది నై
నను గల చేని తప్పక యొనర్చెదఁ ద్వాదశవారంబులోన స
న్యాసను మని వేఁడె నట్లనియె గూఢసుతుండు ప్రహృష్ట మొందుచున్. 1031

ఆ. తనయ గీతలోనఁ దనరారు సప్తమా, ధ్యాయమును జపించు మిట్టివేని
శ్రాద్ధభోక్తఁ జేసి శ్రాద్ధంబు పెట్టుఁడు, వెలుఁగు ముక్తి దానివలన నాకు. 1032

క. అని సుమతియును నంతని, తనయులు తత్ప్రోక్తరీతిఁ దద్భావ్యాధ్యాయంబున్
బొనరింప శంకుకర్ణుం, డనిమిషతను నొంది వెడలె యహిరూపంబున్. 1033

గీ. అంత నాతనిసుతులు పరార్జితార్థ, మంతయును గూడ ధర్మకార్యములకొఱకు
వ్యయము గావించి తుదఁ దదధ్యాయజపము, వలనఁ జెందిరి పరమకైవల్యపదము.

— గీతాష్టమాధ్యాయమాహాత్మ్యము —

సీ. ఆమర్దకం బనునట్టిపురం బుండె, దక్షిణాపథమున ధాత్రి నొకట
యం దుండె భావశర్మాభిధానుం డైన, బ్రాహ్మణుం డొకఁడు ధర్మవిహీనుండు
తాళాసవంబు నాతఁడు త్రావి యొకనాఁడు, కంఠపర్యంతము గాయ ముడిగి
స్వకృతకర్మంబున జన్మించి తాళ మై, యొందుచుండఁగ వృద్ధి నొక్కచోట

గీ. నచ్చటికి వచ్చిరి కుశీబలాఖ్యుఁ డైన, బ్రాహ్మణుండును గుమతి నాఁబడుతదీయ
భార్యయును విశ్రమింపంగ బ్రహ్మరాక్ష, సాకృతులతోడఁ దిరుగుచు నవని నెల్ల.

సీ. అట్లు వచ్చి వసించి రాచెట్టుక్రింద నా, రాఁకలి దప్పియు నార్తిఁ గొలుప
నప్పుడు కుమతి యి ట్లనియె దుర్దానముల్, పట్టి సంపాదించినట్టిధనము
పాత్రదత్తము గామి బ్రహ్మరాక్షసజన్మ, ముభయులకును గూడ నొదవె మనకు
నీవినిందితజన్మ మేనాఁటి కైనను, దొలఁగెడిమార్గంబు గలదె నాథ

గీ. యనుటయుఁ గుశీబలుం డిట్టు లనియెఁ దన్వి, యీశరీరంబు ఘోరదుష్కృతమువలనఁ
బ్రాప్త మగుటను బ్రహ్మకర్మములఁగూర్చి, చేసెడివిచారమునఁ దప్పఁ బాసిపోదు.

వ. అని పలుకుటయు "కిం తద్బ్రహ్మ కి మధ్యాత్మం కిం కర్మ పురుషోత్తమ" యను గీతాష్టమాధ్యాయార్ధశ్లోకంబు కుమతినోట దైవికంబుగా నిస్సృతం బయ్యె. 1037

గీ. తచ్ఛ్రవణమాత్రమునఁ బడి తాళవృక్ష, మవనిపైఁ బూర్వదేహంబు నధిగమించె
నవల నాదంపతులు రాక్షసాకృతులను, బాసి నిలిచిరి దివ్యరూపములతోడ. 1038

గీ. అప్పు డాకాశమునునుండి యరుగుదెంచి, తత్క్షణమ దివ్యయాన మాదంపతులను
దోడుకొని పోయి నిలుప నింద్రునకు నెదుట, వారలను నిల్పె దివమున వాసవుండు.

వ. అది య ట్లుండ భావశర్మ తదర్ధశ్లోకంబు వ్రాసికొని వారాణాసికి నేఁగి భాగీరథీతీరంబున నుపవిష్టుం డై దానిని జపియింపం దొడఁగె. 1040

గీ. ఆజపంబున కే నంతరంగమందుఁ, బరమసంతోషమును బొందె భావశర్మ
కపునరావృత్తికర మయినట్టిపదము, నిచ్చినాఁడను నింక నీ కేమి చెప్ప. 1041

—: గీతా నవమాధ్యాయ మాహాత్మ్యము —

ఆ. రమణి నర్మదాతటమున మాహిష్మతి, యనెడినగరి యుండె నందుఁ గలఁడు
మాధవుండను నాఁగ మహిదేవుఁ డొక్కఁడు, క్రతువిధానబద్ధకంకణుండు. 1042

సీ. ఆవిప్రు డొకతఱి నధ్వరం బొనరింప, సంకల్ప మొనరించి సమిధలోన
యూపంబునకుఁ గట్టి యొక్కఛాగమును ద, ద్విశసనంబునకు యత్నించు చుండ
నట్టహాస మొనర్చి యాఛాగ మి ట్లనె, సహజవాక్కునను విస్మయము గలుగ
బ్రాహ్మణోత్తమ నశ్వరఫలంబునకును నీ, వాసించి హింస చేయంగ నగునె

గీ. జన్మమృత్యుజరాదుఃఖసంతయంబు, గలుగఁజేయఁగఁజాలనిక్రతువు లేల
తెలివితక్కువచే నేను సలిపి యిట్లె, మును సవంబుల హీనజన్ముండ నైతి. 1043

క. అనవుడుఁ దద్వాక్యములను, విని యజ్వ మనంబు నందు విస్మయ మొదవం
గను దానిఁ జూచి ఛాగమ, వినిపింపుము నీచరిత్ర విశదము గాఁగన్. 1044

సీ. అనవుడు ఛాగి మి ట్లనియెఁ బూర్వము నేను, బుట్టి బ్రాహ్మణుఁడనగాఁ బుడమియందుఁ
జదివి వేదములను శ్రద్ధాయుతుండ నై, సలుపుచు వేదోక్తసత్క్రియలను
నక్షీణఫల మేవొ ప్రక్షీణఫల మేదొ, యనువిమర్శంబు లేనట్టికతన
నొకతఱి యజ్ఞంబు నొనరించుచును నందు, ఛాగవిశసనము సలుపు చుండఁ

గీ. గాంచి యది దానిజనయిత్రి కన్నునీరు, గార్చుచును బ్రాహ్మణాధమ త్వమ్మతలమున
నీచయోనులలోన జన్మింపు మనుచుఁ, దిట్టె నను నేను జేయుచున్నట్టిపనికి. 1045

సీ. అంతటఁ గపియోనియందు నే జన్మించి, యొకనాఁడు మత్పాపయోగమునను
నాహితుండొకనిచే నాకస్మికంబుగా, బంధింపఁబడి వీడి బాంధవులను
జని వానివెంట నాతనిశిక్షచేత నా, ట్యము సేయువిధమును నభ్యసించి
తిరుగుచుంటిని వాఁడు త్రిప్పుచోటుల కెల్లఁ, జేయుచు నాట్యంబు చిత్రముగను

గీ. నట్టు లుండఁగ నొకదినమందు నేను, దరువులం దుండి చూచునాతరుణిసుతులఁ
గాంచుచును నాట్యమును దప్పుగా నొనర్పఁ, గఱ్ఱచేఁ గొట్టె వాఁడు నాపుఱ్ఱె పగుల.

ఆ. చేష్ట లుడిగి యపుడు క్షితిమీఁదఁ బడి ప్రాణ, ములను విడిచి నేను బుట్టి శునక
గర్భమందు నన్నకణ మేని దొరకమి, క్షుద్భరంబు నాఁపికొనఁగలేక. 1047

ఆ. తిరిగి తిరిగి దిమ్మదిరుగఁగఁ గొంపకొం, పకును గొట్లు గొట్ట బాధపడుచు
నంతమునకు నాగృహంబులోనికిఁ బోయి, దూఱి వంటయింట దొంగవోలె. 1048

క. పాత్రస్థ మైనయన్నము, నాత్రముతోఁ దినుచునుండ నాధ్వని విని నా
పుత్రులు నాభార్యయు మ, ద్గాత్రము విఱుగఁగఁ గొట్ట దండంబులచేన్. 1049

గీ. పావటఁ బడి నేను మృతినొందఁగ యవలనొక్క, శౌండికునింటఁ గాపాయముగా సంభవించి
చేయఁగలయంతకాలము చేసి పనులు, వాగ్ఘటము నొంచ పడ యింటి వ్యర్థ మనుచు.
క. నను శౌండికుఁడు నిక్రయ, మొనరింపఁగ రథ్యలోన నునిచి మదీయాం
గన యల్పద్రవ్యమునకుఁ, గొని యింటికి నన్నుఁ దోలుకొనిపోయి వెసన్. 1051
గీ. ఆత్మబాలుకోడ ద్వారకాంత త్రకేఁగి, దలఁచి నానిజసిఁ గూర్చుండి తాను సుతులఁ
దోలఁగను నన్న బడసినతోడ నేను, వారలను మోనికొని చింతపడుచుఁ బోయి.
గీ. వాహ మనటను మార్గమధ్యమున జలముఁ, ద్రావఁగా నెంచి యొక్కప్రవాహంబుఁ జొచ్చి
త్రావి సలిలంబు దానిసర్ధమములోనఁ, గాళ్లు దిగఁబడి నిలుచుంటఁ గదలలేక. 1053
ఆ. ఆపుడు నన్నుఁ గొట్టి రదయంబుగను సతి, సుతులు దాన నేను సొలసి యందె
పడి పరిత్యజించి ప్రాణంబులను ఛాగ, యోనియందు జన్మ మొందినాఁడ. 1054
సీ. మఱియొక కథను నీ కెఱిఁగించెదను నేను, మాశ్చర్యకర మగునట్టిదాని
మున్ను కురుక్షేత్రమున నుండె సూర్యవం, శ్యుఁడు చంద్రవర్మ నా నొకనృపుండు
ప్రాప్తింప నొకదినమందు సూర్యోపరా, గంబు తత్పుణ్యకాలంబునందుఁ
గావింపఁగా నెంచి కాలపురుషదాన, మాతఁడు పిలిపించి యనవిసురుల
గీ. దానమును బుచ్చుకొనియెడు ధైర్యశాలు, లెవ్వరైన గలరేని యిందుఁ దెలుపుఁ
డనుడు నొకబ్రాహ్మణుండు పృథ్వీనాథ, యట్టిదానంబు నైన నా కీయు మనియె.
గీ. అంతటను ఱేఁడు బంధుసమన్వితముగ, స్నాన మొనరింపఁగాఁ బుణ్యనదికిఁ జనియె
నప్పు డాకాలపురుషుఁ డిట్లనియె నట్టి, హోమ మొనరించి ద్విజు లెల్ల నాలకింప
ఆ. వెఱ్ఱిబ్రాహ్మణుండ విప్రుఁ డెవ్వండైనఁ, బూనుకొనునె యిట్టిదానమునకు
ద్రవ్యలోభమునను దనువును జేసేత, యమున కొప్పగించునట్టె యన్న. 1057
క. అనవుడుఁ దద్వాక్యంబులు, విని బ్రాహ్మణుఁ డిట్లనియె విప్రుఁ డశేషా
ఘనివారణదక్షుఁడు వా, నిని జెనకం దరమె ఫాలనేత్రున కైనన్. 1058
వ. అని ధైర్యంబునం బలుకుటయుఁ గాలపురుషుం డూరకుండె. 1059
సీ. అంతట స్నాతుఁడై యవనీశ్వరుఁడు వచ్చి, బ్రాహ్మణపర్వులకు నమస్కరించి
దానంబు గైకొనుధరణీసురుని నుప, విష్టునిఁ గావించి విష్టరమునఁ
గల్పోక్తరీతిని గాలపురుషదాన, మొనరింప దానిఁ గైకొనియె ద్విజుఁడు
కైకొన్నవెంటనె కడువిస్మయంబుగాఁ, గాలపురుషమూర్తి గర్భ మగలి
గీ. దానిలోనుండి యొక్కమాతంగుఁ డొక్క, శ్వపచతరుణియుఁ బ్రభవించి సంహరింప
దానమును గొన్నవిప్రుని దరియ నతఁడు, గజగజవడంకుస్వప్రతీకములఁ జూచి. 1060
క. గీతానవమాధ్యాయముఁ, జేతమున జపింపఁదొడఁగె శీఘ్రము యంతన్
మాతంగీమాతంగులు, భీతిన్ బరువిడిరి పరితపించుచు నెదలన్. 1061
గీ. అప్పు డది యెల్లఁ జూచి ప్రత్యక్షముగను, నచ్చెరువు నొంది ప్రభువు బ్రాహ్మణునిఁ గాంచి
స్వామి యేటు దాఁటితివి విపత్సాగరంబుఁ, ఒరువులిడువీర లెవరో యేర్పడఁగఁ జెపుమ.

సీ. అని వేఁడుటయును ని ట్లనియె నావిప్రుండు, జననాథ నీయొసఁగినయుపవనంబు
చండాలుఁడగుచు నీచవిప్రపరనింద, చండాలి యగుచు నట సంహరింప
నరుదేర దరికి నే నపుడు గీతానవ, మాధ్యాయజపము చేయంగఁ బోఁగ
వార లిచ్చట నిలువంగఁజాలక పరు, విడిచి తాపము వుట్ట నొడళ్ళపోలుచు
గీ. నని నుడువ భూవరుండును తదధ్యాయమహిమ, మునకు నాశ్చర్యమును జెందినపుడుపవనముఁ
దదుపదేశంబు నొంది యా తనిసమక్ష, మందు జపియించుచును దాని గొంచె ముక్తి.
గీ. విప్రతనువున నేను గావించినట్టి, శ్రేయమున జాతిసంస్మృతి చేకుఱుటను
దెలుపఁగలిగితి నిట్టు లాత్మీయచరిత, మనుచు మాధవుఁడు వివేక మానతిల్ల.
వ. అధ్వరంబు నుజ్జగించి గీతానవమాధ్యాయపఠనంబు గావించుచు మోక్షసామ్రాజ్యముం బడసె. నాగింబును దదధ్యాయశ్రవణంబున జన్మరాహిత్యముం బొందె. 1065

— గీతా దశమాధ్యాయ మాహాత్మ్యము —

సీ. మున్ను కాశీపురంబున విప్రుఁ డొకఁ డుండెఁ, దత్త్వానుచింతనతత్పరుండు
నాసాగ్రవిన్యస్తనయనుఁ డర్ధోన్మీలి, తాక్షుండు సంతతాహ్లాదయుతుండు
త్రిపురాంతకద్వారదేహళీసంస్థుఁ డై, తనికి నిత్యమును సదాశివుండు
హస్తావలంబంబు నతిగౌరవంబునఁ, గరుణించు చుండ భృంగిరిటి చూచి
గీ. దేవ యీతం డెవండు నీదివ్యకృపకు, నుత్కటంబుగఁ బాత్రుఁ డై యున్నవాఁడు
వీనిమహిమంబు విన నాకు వేడ్క యయ్యెఁ, జెప్పు మని వేఁడ హరుఁ డిట్లు చెప్పఁదొడఁగె.
సీ. గణనాథ వినుము నేఁ గైలాసపార్శ్వంబు, నను నుండుపున్నాగవనమునందు
మాణిక్యవేదికామధ్యంబునందు నుప, విష్టుండ నై యున్నవేళయందు
వీవంగ నొకచండవిషమవాయువు దాని, వెంబడి నొక్కఘోషంబు గలిగె
దానివెంటనె తమోధరణీధరమువోలె, ఛిన్నపక్షంబైన శిఖరివోలె
గీ. నాకసమునుండి పడి యొకయండజంబు, పొరలుచును భూమిమీఁద నాదరికి వచ్చి
ప్రణతి యొనరించి యమ్లానపద్మ మొకటి, నాపదంబులపై నుంచి నను నుతించె.
ఆ. అపుడు నేను జూచి యాఖగంబును బత్త్రి, యెవరు నీవు కార్య మేమి యిటకు
రాఁగ నీకు ననుచుఁ బ్రశ్నయానతగళ, మగుచు నిట్టు లనియె నాఖగంబు. 1068
సీ. చంద్రశేఖర నేను జతురాననునిహంస, నధికపాండుచ్ఛాయ నలరుదాన
నరుదెంచి మానసహ్రదమున గ్రొక్కది, నముున నందలిబిసనాళములను
భక్షించి తృప్తిగా బ్రహ్మయొద్దకుఁ బోవ, నెగిరి వ్యోమమున క దేమొ కాని
వెంటనె పడి పృథివీస్థలంబునఁ జేష్ట, దప్పి శీతలమారుతంబువలనఁ
గీ. బడసి సంజ్ఞను నెట్లొ తత్పతనమునకు, హేతు వేమియొ యని మది నెంచు చుండఁ
గాళిమం బేరుపడియెను గాయమందు, దీనిఁ గనుఁగొని మిగుల జింతించు చుండ.
గీ. అప్పుడు ప్రాకంబులోనుండి హంస చింత, పడఁగ నేటికిఁ దావకపావనైల్యా
ఘములకు నుండెడిహేతువు దెలుపుదాన, ననెడుమాట వినంబడె నద్భుతముగ. 1070

గీ. అంతఁ గనఁబడి రాక్షసమందుఁ గనక, వసనులు పీతవర్ణాంగులు నొప్పునీల
కాయులు గదాబ్జశంఖచక్రాయుధులును, నై సహస్రసహస్ర సూర్యప్రకాశులు. 1071

గీ. అప్పుడు ప్రణామమును వారి కాచరించి, నేను మిమ్మునై ల్యనిదానఁ మరయఁ
జింతిలుచు నుండఁ దివ్యసిద్ధిని గలదె, పట్టి సర్వస మనుఁగూర్చి యిట్టు లనియె. 1072

సీ. కలహంస మద్విలంఘనము సేసి నభంబు, నకు నీవు చనిన పాతకమువలనఁ
బాతనైల్యములు సంప్రాప్తించె నీకుఁ ద్వ, త్పాపంబు గాంచిన ...
మూలోకని నాగం నమును విష్ణుపదమున, దిరిగెను భ్రమరంబు లమరు లగుచు
నీకు వ్యోమమునఁ గాన్పించినపురుషు లా, ... యని నీవు తెలిసికొనుము

గీ. వార లుదయించి మానికుమారులుగను, జనినసప్తమజన్మంబునను వసంబు
సలిపి యీహ్రదతీరదేశమున కొక్క, యప్సరోంగనగానంబు నాలకించి 1073

క. దానను మనములు చెదరుట, నీనెలఁతను గొంచు నేనె నేనె యటంచుఁ
మానుగ నన్యోన్యము గను, గానకె కొట్టుకొని చచ్చి కని నరులోకన్. 1074

ఆ. పుట్టి కడకు శరభములుగ శ్వాపదములఁ జంపుచును నిరంకుశముగ దావ
దహనమునను జచ్చి దంతులై జనియించి, పాంథజనుల నెల్ల బాధపెట్టి. 1075

గీ. విపినమునఁ ద్రావి చివరకు విషజలంబు, మరణమును బొంది క్రమముగా ఖరమహాంగ
వృకబిడాలంబులై జనియించి తుదకు, షట్పదము లయి చేరి రీస్థానమునకు. 1076

వ. యింక నావృత్తాంతముం జెప్పెద వినుము. 1077

సీ. ఈజన్మమునకు మున్నేను దృతీయజ, న్మమునఁ గన్యక నయి భూసురునకు
నుదయ మొంది సరోజవదనాహ్వయము కోడఁ, బరగి పాతివ్రత్యనిరత నగుచు
నొకతటి నొక్క సారికకు మాటలు నేర్పు, చుండఁగ నావల్లభుండు చూచి
సారిక వగు మని శపియింప సారిక, నై మదాచరితపుణ్యంబువలనఁ

గీ. బుట్టి యొకమునియింటఁ దత్పుత్రి పెంపఁ, జెందుచును వృద్ధి గీతలోఁ జెప్పఁబడిన
పదనయధ్యాయ మమ్మునిప్రతిదినంబుఁ, జదువుచుండంగ వినునదృష్టమును గంటి.

వ తచ్ఛ్రవణమహిమంబుచేఁ గొలఁదికాలంబులోన సారికాశరీరంబు విడిచి పద్మావతి యనునచ్చరనై పద్మాసఖీత్వంబు నొంది వైకుంఠంబు నధివసించి యనవధికసుఖంబు లనుభవించి యొకనాఁడు విమానంబు నెక్కి నభోమార్గంబున నేఁగుచు మనోజ్ఞం బగునీసరోవరముం జూచి దిగి యిందు జలక్రీడ గావించుచుండ దైవికంబుగా దుర్వాసుం డరుదెంచి వివస్త్ర నగునన్ను వీక్షింప నేను భయగ్రస్తనై పాదద్వయంబు పద్మద్వయంబు గాహస్తద్వయంబు పద్మద్వయంబు గా ముఖం బేకపద్మంబు గాఁ బంచపద్మ యగుపద్మినినై యొదిగి యుంటి. 1079

గీ. అపుడు దుర్వాసుఁ డాగ్రహం బామతిల్లఁ, బద్మినీరూపమున శతాబ్దములవఱకు
నిందె యుండంగ నను శపియించి చనియె, నదియె మొదలుగ నుంటి నీహ్రదమునందు.,

వ. గీతావిభూత్యధ్యాయశ్రవణప్రభావంబునంజేసి పూర్వజన్మస్మృతియుం, మహత్త్వం
బును నన్నెడబాయ వయ్యె. మద్విలంఘనంబున నీకుఁ బతనంబును శరీరనైల్యంబును
నేర్పడియె. తదధ్యాయమాహాత్మ్యంబు నేడు నీకు వినిపించుటచే నాకు శాపవిముక్తి
కాలంబు ప్రాప్తించె. నీ వీతామరసంబు నీశ్వరున కుపాయనంబుగా సమర్పించి తద
ధ్యాయమాహాత్మ్యశ్రవణఫలంబుగా మోక్షార్హజన్మంబు నొంది యీశ్వరానుగ్రహ
పాత్రం బగుదువుగాక యని వాక్రుచ్చి నా కీపద్మంబు నొసంగె. 1081

క. అచ్చర వైతాఁ జనియె వి, యచ్చరమార్గమున దివికి నాపద్మము నీ
కిచ్చితి ననుచు స్వదేహము, నచ్చెరువుగ విడిచె నాసమక్షమునందున్. 1082

గీ. అనుటయును భృంగిరిటి విస్మయమున దేవ, బ్రహ్మహంస మెవండొ ప్రాగ్భవమునందుఁ
దచ్చరిత్రంబు విన నాకు నిచ్చ వొడమెఁ, నాన తిమ్మన నతని కిట్లనియె హరుఁడు.

సీ. వినిచెద గణనాథ విను మామరాళంబు, ప్రాక్తనభవమున బ్రాహ్మణునకు
సుతపుం డనెడిపేర సుతుఁడయి జన్మించి, చరియించుచును బ్రహ్మచర్యమునను
శయనించి యుండంగ శయ్యమీఁద గురుండు, తాను నిద్రాదశాధీనుఁ డగుటఁ
దచ్ఛయ్యను స్పృశించెఁ దనపాదమున దానఁ, బ్రాప్త మయ్యెను మహాపాతకంబు

గీ. దానఁ దిర్యక్త్వమును నొంది తాను వినుట, నబ్జినీముఖమునఁ దదధ్యాయమహిమ
విడిచి నాకడ దేహంబు పుడమిలోన, సంభవము నొందె విప్రవంశంబునందు. 1084

సీ. అతఁడె యీతఁడు పూర్వమందు గీతాదశ, మాధ్యాయమును వినినందువలనఁ
దద్భావనను జేసి తనువును మఱచి త, చ్చింతనాసక్తుఁడై సంతతమును
భువనపరాఙ్ముఖభూతుఁడై చూచుచు, హరిని నంతర్యామి యైనవాని
నానందమున నోలలాడు చుండంగ నా, వీఁటికి వీని రావించుకొంటి

గీ. నెవరిపైఁ బ్రసరించునో యితనిదృష్టి, వారు మోక్షంబు నొందెడివార దాన
వీనిమహిమంబు నెఱుఁగుట నేను వీని, కెపుడును గరావలంబన మిచ్చుచుందు. 1085

వ. అని చెప్పుటయును భృంగిరిటి విస్మయంబు నొంది యది మొదలుగ విభూత్య
ధ్యాయంబు పఠింపం దొడంగె. 1086

క. కాన విభూత్యధ్యాయము, నానాపాతకవినాశనము చేసి యశే
షానందమూల మగుబ్ర, హ్మానందము గలుగఁజేయు నధ్యేతలకున్. 1087

—: గీతైకాదశాధ్యాయమాహాత్మ్యము :—

సీ. మఱను ప్రణీతాతటంబునను మేఘంకరం, బనియెడినగర మొండవని నుండె
నచట సునందాఖ్యుఁ డగువిప్రుఁ డొకఁ డుండె, నతఁడు నిష్కాముఁడై యనుదినంబు
సలిపి స్నానంబు మేఖల యనుతీర్థంబు, నను నారసింహదర్శనము సేసి
పఠియించు చుండుటఁ బారాయణముగ గీ, తైకాదశాధ్యాయ మేకభక్తి

గీ. సకలదుఃఖవిముక్తుఁడై యొకదినంబు, నతఁడు గోదావరీతీర్థయాత్ర సేయఁ
బ్రస్థితుం డయి వీరజతీర్థమును జేరి, చేసి స్నానంబు నచటఁ బూజించి రమను. 1088

వ. అంతట కపిలాసంగమంబుం జేరి తాత్తీర్థంబున స్నానంబు బొనరించి పిదప సప్తతీర్థంబునఁ బితృతర్పణంబు సేసి కపిలాద్వారమున కరిగి యచ్చట స్నాతుండై మధుసూదనుని దర్శించి యాచేయి నందుండి ప్రాతఃకాలంబున నరసింహావతీర్థంబున రామదీర్ఘిక యందు మునింగి ప్రహ్లాదపూజితుం డగునృసింహుని దర్శించి యచ్చటనుండి యంబికా పురి కరిగి వాంఛితార్థప్రదాయిని యగునంబిక నర్చించి యవలఁ గరస్థానపురంబునకుం జేరి యచ్చట నద్వయరూపిణియు ననాహతమహానాదమయియును యోగిరాజ హృదంభోజరాజహంసియును నగుమహాలక్ష్మిని బూజించి పిదప వివాహమండప పురముం జేరి యందు శయనించుటకు నేగృహంబునందును స్థానంబు లభింపక తిరుగు చుండ గ్రామపాలునిచే నొక్కవిశాలమందిరంబు చూపింపంబడియె. 1089

గీ. అంత నాబ్రాహ్మణుం డాగృహంబునందుఁ, బండుకొని రాత్రి యెల్ల నిర్భయము గాఁగ నుదయమున లేచి పోవుచు నున్నతఱిని, గ్రామపాలుఁడు చూచి యాభూమిసురుని,

చ. అనఘ నినుం గనుంగొనఁగ నప్రతిమానుఁడ వంచుఁ దోఁచె నా మనమునకుఁ భవాదృశులు మాకు లభించుట యన్న మాపురా తనసుకృతప్రభావమె హితంబును మా కొనరింపు మీపురం బున నివసించి కొన్నిదినముల్ దయతోడ నటం చు వేఁడఁగన్. 1091

క. ఆవేఁడికోలునకు భూ, దేవుం డంగీకరింప దినదినమును ద త్సేవను గ్రామాధీశుఁడు, గావించుచు నొక్కనాఁడు కనుగొని యతనిన్. 1092

గీ. స్వామి యాలింపు మొక్కవిజ్ఞాపనంబు, నీపురంబున కొకదైత్యుఁ డేగుదెంచి మున్ను భక్షించుచుండె నిం దున్నజనుల, నపుడు పూర్వికు లాతని నాశ్రయించి.

వ. ప్రతిదినంబును రాత్రికాలంబునఁ బురమందిరంబునం దతనికి నరగ్రాసంబు నొసంగు నట్లును నాతండు నగరప్రజల భక్షింపకుండునట్లును సమయంబు గావించిరి. 1094

సీ. అది మొదలుగఁ బాంథు లగువారలను గ్రామ, పాలకుం డగువాఁడు ప్రతిదినంబు శయనించుటకు రాత్రిసమయంబునందును, బంపుచుండఁగఁ బురభవనమునకు నారాక్షసుఁడు వారి నారగించుచు నుండె, నరిగె నట్టులె కొన్నిహాయనములు దైవికంబుగను మత్తనయమిత్రుఁ డొకండు, చనుదేర నిట కొక్కదినమునందు

గీ. వాని నారాత్రి పనిచితి నేను నగర, భవనమున కయ్యది మదాత్మభవుఁ డెఱింగి వానిఁ గొని రాఁగఁ జని పురావసథమునకు, భక్షితుం డయ్యె నాక్రవ్యభక్షిచేత.

ఆ. అంత నే నెఱింగి యావార్త దైత్యుని, దరికిఁ బోయి యేడ్చి దానవేంద్ర న్యాయ మగునె నీకు నాకుమారుని మ్రింగ, మఱచిపోతి వేమొ మదుపకృతిని. 1096

వ. అని పలుకుటయు నారాత్రించరుం డి ట్లనియె. 1097

సీ. అతఁడు నీ నెఱుంగక యారగించితి భవ, త్తనయునిఁ బాంథసంతతులతోడ నుపకార [illegible] యొనరింపకున్నను, నపకార మొనరించువతఁడు వాతండు

నేను గృహస్థుఁడఁగా నొక్కవిషయంబు, వినుము చెప్పెద నీకు వినోదముగను
బఠియించుచుండు నొక బ్రాహ్మణుం డెనయంగ గీతైకాదశాధ్యాయ మెప్పుడుం గూడ

గీ. నతఁడు మహాసీయుఁ డతని నే నంటఁజాల, నమ్మహాత్ముండు మంత్రించినట్టి జలముఁ
జల్ల నామీఁద నా కిట్టు శాపముక్తి, యబ్బె మద్భక్తజనులకు హాయిపదంబు. 1098

గీ. అనుడు నే నిట్టు లంటి విశాల నీకు, శాపమేకారణంబున సంభవించె
నట్టిమాహాత్మ్యమును నదధ్యాయమునకు, నెట్లు చేకూరె ననఁగ వాఁ డిట్టు లనియె.

ఆ. వినుము గ్రామపాల వినిచెద నీవిట్టు, లుండె నొక్కబ్రాహ్మణుండు మున్ను
వాఁడు స్వకులవృత్తివలన జీవింపఁగ, జాలకునికిఁ గృషిని జలుపఁదొడఁగె. 1100

సీ. ఆపిధిఁ గృషివృత్తి నాశ్రయించి యతండు, శాలిసంరక్షణాసక్తిఁ దగుచు
నొకనాఁడు పొలములో నుండఁ దన్మార్గంబు, నని యొక్కపాంథుఁడు చనుచునుండ
నాతని నొకగృధ్ర మారగింపఁగ నెంచి, చంపుచుండంగ దత్సమయమందుఁ
గాంచుచుండియు నన్యకార్యలౌల్యంబున, నాలస్య మొనరింప నవనిసురుఁడు

గీ. చూచి యూహింప నొకతాపసుండు దూర, ధరణి నుండఁగఁ బరువెత్తి యరుగుదెంచు
నంతలో గృధ్ర మాతని నాహరించి, చనియె నప్పుడు మౌని యచ్చటికి వచ్చి. 1101

సీ. కనుఁగొని శాలిరక్షకుఁడై నవిప్రుని, నోరి దుర్బ్రాహ్మణ యోరి పాపి
చోరసర్పారిక్రూరానుగృధ్రవిహాంబు, యాతుధానార్దితులై నజనులఁ
గావ శక్తుండ వయ్యుఁ గావకుండినవాఁడు, తద్వధపాపంబుఁ దాను జెందు
దాన దుర్గతులను దా నొంది చివరకు, వృకముగా జనియించుఁ బృథివియందు

గీ. శక్తి లేకున్న నార్తరక్షణమునందు, విముఖ మని గట్టిగా నోట నుడివె నేని
యతఁడు వైకుంఠమును బొందు నార్తరక్ష, కేసుకృతకార్యములు గూడ నీడు గావు.

గీ. ఆర్తసంరక్షణమునకై యాత్మతనువు, లెందఱెందఱో విడిచి యోగీంద్రులకును
బొందఁగారానిపదమును బొంది రేల, యబ్బె నీకోటిపాపుల కట్టిపదము. 1103

క. వారణశక్తుఁడ వయ్యును, వారింపక యూరకున్నవాఁడవు నీవా
క్రూరపతత్రినిఁ గరుణా, దూరుఁడ నీ కాఫలంబు తోడనె కలుగున్. 1104

క. అని పలికి రాక్షసుఁడవై, జనియించెదుగాక యనుచు శాపం బీయం
గని యాద్విజుఁ డెద నొదవఁగ, ననుతాపము వ్రాలి తాపసాంఘ్రులమీఁదన్. 1105

క. తెలియనితతమున దోషము, సలిపితి మన్నించి మదపచారము నాకున్
దొలఁగింపుము శాపము నని, పలవింపఁగఁ దాపసుఁడు కృపాయుక్తుండై. 1106

వ. గీతైకాదశాధ్యాయంబు నిత్యంబును బఠియించు బ్రాహ్మణుం డభిమంత్రించి జలంబు నీపయినిం జల్లిన నీకు శాపవిముక్తియును ద్వద్భక్షితప్రాణివర్గంబునకు వైకుంఠమందిరావాసంబునుం జేకూరు నని ప్రసాదించి యంతర్ధానంబు నొందె. 1107

గీ. అంత నాబ్రాహ్మణుఁడు నిశాచరుఁ డయ్యె, నానిశాచరుండ నేను నీ వస్త్రిరోట
నుండుటను నున్నసందర్భ మున్నయట్లు, చెప్పినాఁడను నీ కేను చెప్ప నిఁకె. 1108

ఆ. విను మొకింత మఱియు విశ్వరూపాధ్యాయ, మునఁ గలట్టిమహిమమును వచింతు
మున్ను గృధ్ర మొకటి ముక్కునఁ గొని యస్థిఖండ మొకటి పోవుచుండ నంత.

గీ. పడియె నాయస్థిఖండంబు పుడమిమీఁద, నొక్కపల్వలమున ముక్కు నుండి జాఱి
దానిఁ గన్గొని యొక్కవిప్రాని వచ్చి, యటకు నది తీర్థ మని యెంచి యందు మునిఁగె.

గీ. చేయఁదగుతీర్థవిధులను జేయుచుండ, నచ్చటికి యాత్రికులు కొంద ఱరుగుదెంచి
యార్య యీగుంట తీర్థ మెట్లయ్యెఁ జెప్పు, మనుడు నాబ్రాహ్మణుం డిట్టు లానతిచ్చె.

సీ. వినుఁడు యాత్రికులార విశదంబుగను మీకు, వినిచెద నీతీర్థవిషయ మెల్ల
విత్తవంతుం డనఁ బ్రశ్రుతి గైకొన్న, భూసురుం డొకఁ డుండెఁ బూర్వమిలను
నతఁడు గీతైకాదశాధ్యాయమును బ్రతిదినం, ధ్యానమును బఠించెడునట్టివాఁడు
దైవికంబుగ నొక్కతఱి నాతఁ డేఁగుచు, నటవీస్థలమున దేహంబు విడిచె

గీ. నప్పు డొకగృధ్ర మాతనియస్థిఖండ, మొకటి కొని యేగుచుండంగ నుప్పరమునఁ
బడియె నాముక్కు జాఱి యీపల్వలమున, దాన నిది పుణ్యతీర్థ మై తనరె భువిని.

గీ. ఇందు స్నానం బొనర్చిన నెవ్వ రేని, పడయుదురు ముక్తి ననుడు నాభక్తు లెల్ల
దానిలో స్నాన మొనరించి తత్క్షణంబ, దివ్యరూపంబులను దాల్చి దివికిఁ జనిరి. 1113

ఆ. పంప నీవు నగరభవనంబునకు నేను, ముట్టఁజాలకునికి ముక్తుఁ డైన
విప్రుఁ డొకఁ డుండె విశ్వరూపాధ్యాయ, పార యతఁడు మనకు భద్రదాత.

క. అని చెప్ప నాకు దానను, నిను శరణొందితిని మేదిసుర నాపైఁ
గనికరము నుంచి నాకో, ర్కిని దీర్పుము నాఁగ నతఁడు కృప దనరారన్. 1115

సీ. త్వరితంబుగను నిశాచరునియంతికమున, కరుదెంచి నగరనాయకునితోడఁ
బిలిచె దైతేయునిఁ బిలుపువెంటనె వాఁడు, పలికె విప్రునియొద్ద నిలిచె నంత
బ్రాహ్మణుం డాతనిపైని గీతైకాద, శాధ్యాయమంత్రతోయమును జల్లె
నంతట వాఁడు దైత్యాకారమును వీడి, ద్విజరూపమున నిల్చె ద్విజునియెదుట

గీ. నపుడు రాక్షసభక్షితు లైనవార, లందఱును శంఖచక్రగదాబ్జములను
దాల్చి నాల్గుభుజంబులఁ దత్క్షణంబ, కానఁబడిరి విమానవర్గంబునందు. 1116

ఆ. అపుడు గ్రామపాలుఁ డానందమును జెంది, యిందు నాకుమారుఁ డెవఁడొ తెల్పు
మనుడు శాపముక్తుఁ డైనవిప్రుం డిట్టు, లనియెఁ జూపుచును దదాత్మభవుని. 1117

ఆ. ఇతఁడె నీకుమారుఁ డిందీవరాక్షుఁడు, కనకచేలుఁ డబ్జకరుఁడు రత్న
కుండలుండు ముకుటమండనుండు చతుర్భు, జుండు శంఖచక్రశోభితుండు. 1118

క. శోభిత్వ మొంది యాతఁడు, దేవవిమానంబు నెక్కి త్రిదివంబునకుం
బోవంగ నున్నవాఁ డవ్వ, నావహిలు విష్ణు మాపురాధిపుఁ డంతన్. 1119

సీ. తండ్రి నన్నడవిబాసి తగునె పోవఁగ నీకు, బ్రహ్మరాక్షసులచే బడితి నేను
రమ్మ నాకడకు శీఘ్రమ్ముగా ననవుడు, వానిఁ గనుంగొని సుతుండు నవ్వి
యెన్నిమారులు జనియించినాఁడవో నీవు, నా కెన్ని జన్మలెత్తెనో మరి. నేను
దండ్రి యెవ్వండు పుత్రకుఁ డెవ్వఁడు వివేకి, దృష్టిఁ గాంచిన నింక యేల
గీ. యీసునందునికృపచేత నేను దివికి, నేఁగుచున్నాఁడ నీవును నితనివలనఁ
జెంది యుపదేశమును రమ్ము శీఘ్రముగను, దత్ప్రభావంబునను స్వర్గధామమునకు.
క. అని నుడివి వారితోడను, జనియె దివికి వానివెంబడి జనియె విమానం
బున నెక్కి శాపముక్తిం, గనినధరామరుఁడు దివ్యకాయముతోడన్. 1121
వ. అంతట గ్రామపాలుండు సునందునివలన గీతైకాదశాధ్యాయోపదేశము వడసి తత్ప
రసజపంబులచే విగళితపాతకుం డై సునందునితోడం గూడి యమరాలయంబునకుం
జనియె. 1122

—: గీతాద్వాదశాధ్యాయమాహాత్మ్యము :—

గీ. పృథివిలోపల దక్షిణాపథమునందు, నుండెఁ గోల్హాపురం బనునొక్కపురము
కలదు పరశక్తిపీఠ మక్కడ సమస్త, దేవతాబృందనిత్యనిషేవితంబు. 1123
ఆ. కలవు కోటితీర్థములు కోటిశంభులిం, గములు రుద్రగయయుఁ గనకకేతు
భాసురంబు లైనప్రాసాదతతులును, ననుపమాన మైనయాపురమున. 1124
సీ. అచ్చోటి కొక్కధరాధిపనందనుం, డరుదెంచి యొకనాఁడు పురము నెల్లఁ
దిలకించి మణికుండతీర్థంబున మునింగి, కావించి కర్తవ్యకర్మములను
బరశక్తిపీఠేశ్వరి యైనశ్రీమహా, లక్ష్మిని దర్శించి ప్రణవ మొదవ
నిలఁబడి యామెముంగల నేత్రములు మూఁత, వడఁగఁ జిత్తము భక్తిపరవశముగ
గీ. సన్నుతింప మహాలక్ష్మి సత్వరముగ, నతనియెదుటను నిల్చి ప్రత్యక్షముగను
వత్స కోరుము శీఘ్రంబ వరము నిత్తు, ననుడుఁ గన్నులు తెఱచి యి ట్లనియె నతఁడు.
సీ. అమ్మ నాతండ్రి బృహద్రథుం డనుతేఁడు, హయమేధయాగంబు నాచరింప
సంకల్ప మొనరించి సవనసైంధవమును, విడిచి దైవికముగా విడిచెఁ దనువు
తద్దేహమును బక్వతైలంబునం దుంచి, సలుపమండఁగ నేను సవనపూర్తి
యంతలో నెవ్వరో హరియించిరి హయంబు, నధ్వరం బద్దాన నాఁగిపోయె
గీ. తండ్రిసంకల్ప మీడేర్పఁ దలఁపుతోడ, ఋత్విజులయాజ్ఞ గైకొని యేను నిన్ను
శరణుచొచ్చితి నాపైనిఁ గరుణ నీకుఁ, గలుగునెడ నిమ్ము క్రతుతురంగంబు ననియె.
గీ. అంత నాతనివాక్యమ్ము లాలకించి, యిట్టు లనియె మహాలక్ష్మి నృపకుమార
మద్భటుం డగుసిద్ధసమాధికడకుఁ, బొమ్ము నెఱవేర్చు భవదభీష్టమ్ము నతఁడు. 1127
క. అనవుడు నానృపసూనుఁడు, చనిసిద్ధసమాధికడకుఁ జయ్యనఁ బ్రణతిన్
బొనరించి నిలువ నాతఁడు, కనుఁగొని తద్విషయ మెల్ల క్షణకాలములోన్. 1128

క. తెలుపఁగ నింద్రుని మదిలో, పల వణఁకుచు వచ్చి వజ్రపాణి మునీంద్రాం
ఘ్రులకు నమస్కరించుక్, జలిపి మఖాశ్వము నొసఁగి చనియెన్ దివికిన్. 1129

గీ. అంత నది యెల్లఁ గాంచి నృపాత్మజుండు, విస్మయము నొంది మౌనీంద్ర విదిత మయ్యె
నీప్రభావంబు దానను నీకు నలవి, గాని పని యుండ దని నాకుఁ గానఁబడియె. 1130

క. కనికరము నుంచి స్వామీ, దను గ్రతుఫలమునకుఁ బాత్రతను జెందఁగ నా
జనకుని బ్రదికింపుము నీ, యనుగ్రహమువలన నేఁ గృతార్థుఁడ నగుదున్. 1131

సీ. అని వేఁడుకొనుటయు నాత్మలోఁ గారుణ్య, ముదయింప వానిపై నుత్కటముగ
నరిగి సిద్ధసమాధి యతనితోఁ దత్పిత్రు, శవ మున్నచోటికి సత్వరముగఁ
గరమున సలిలంబు గైకొని మంత్రించి, చల్లెఁ దత్పితృమస్తకమునందు
నపుడు చిత్రంబుగా నుపగతప్రాణుఁడై, యట్టిట్టు కదలి బృహద్రథుండు

గీ. తెఱచి లోచనములను నల్దెసలఁ జూచి, యాత్మజనివేదితాత్మవృత్తాంతుఁ డగుచు
నెనయ నాశ్చర్య మాత్మలో నెదుట నున్న, మౌనివర్యునిపదములపైని వ్రాలి. 1132

సీ. పాదచారముగ నీపదములయొద్దకు, రావించినాఁడవు దేవవిభుని
నపహృతవాజిమేధాధ్వరతురగంబు, నిప్పించినాఁడ వొక్కింతలోనఁ
గాంచువారలకు నక్కజము చేకూరంగ, బ్రతికించినాఁడవు మృతుని నన్ను
గోల్హాపురిని నెలకొన్నమహాలక్ష్మి, నలరించినాఁడవు సులభముగను

గీ. స్వామి నీ కిట్టిమహిమంబు సంఘటిల్ల, నేది కారణ మగునొ నా కెఱుఁగఁ జెప్పు మ
యనుడు సిద్ధసమాధి యి ట్లనియె రాజ, తెలుపువాఁడను వినుము నాకల తెఱంగు.

క. ఏయెడ జపించు చుందును, బాయక నే గీతలోనిపంద్రెండవయ
ధ్యాయమును దాన నొదవె న, మేయమహత్త్వంబు నాకు మితి యేమిటికిన్. 1134

క. అని తెలుపఁ దదధ్యాయం, బును సిద్ధసమాధివలన భూపతియును ద
త్తనయుఁడును గొని జపించుచు, ననిమిషలోకమున కేఁగి రంతమునందున్. 1135

—: గీతాత్రయోదశాధ్యాయమాహాత్మ్యము :—

సీ. భువిని దక్షిణభాగమునఁ దుంగభద్రామ, హానదీతీరమునందుఁ గలదు
హరిహరం బనునొక్కపుర మం దొకం డుండె, హరిదీక్షితుం డనునవనిసురుఁడు
కల డాతనికి నొక్కకాంత దురాచార, యనుపేర నామధేయార్హశీల
యాచాన యొక్కనాఁ డరుగుచుండఁగ రేయి, నభికసంగమకాంక్ష నడవిలోన

గీ. దైవికంబుగ మార్గమధ్యమున వచ్చి, వ్యాఘ్ర మొక్కటి తన్మాంస మారగింప
నామెచుట్టును దిరుగుచు నార్చుచుండ, నాదురాచార కని దాని నడలువుట్ట. 1136

ఆ. దిక్కు లేనిదాన దీనురాలను నాఁడు, దాన నన్నుఁ జంప ధర్మ మగునె
లేవె నీకు మృగము లే వేనియును ద్వీపి, క్షుత్ప్రశాంతి చేసికొనఁగ నిచట. 1137

వ. అని పలుకుచుండియు నామెతో శార్దూలం బి ట్లనియె. 1138

గీ. ఓసి పాపాత్మురాల నీచేసినట్టి, పాపములు పండి నేఁడు నాపాలఁబడితి
వంతియును నే నెఱుంగుదు ననుడు నామె,యెదను నాశ్చర్యమును బొంది యిట్టు లనియె.
క. నినుఁ జూడఁగ శార్దూలము, వని తోఁచెడు నాకు భవదుదంతము నెల్లన్
వినిపించి కరుణతోడను, ననుఁ జంపుము పిదప నీకు నతు లొనరింతున్. 1140
వ. అని వేడుకొనుటయు వ్యాఘ్రంబు బాదురాచార కిట్లనియె. 1141
సీ. వినుము దక్షిణదేశమున మలాపహా యను, తటిని యుండెఁ దదీయతటమునందు
మునిపర్ణ యనుపేరుఁ గొనినపురం బుండె, నచట విప్రుం డుండె నఘనుఁ డొకఁడు
పుత్రుఁడనై నేను బుట్టివానికి ద్రవి, ణాశచేత నయాజ్యయాజనములు
దుష్ప్రతిగ్రహములు దురితాన్నభోజనం, బులు మంత్రవిక్రయంబులును జలిపి
గీ. వార్ధకమునందు నొకయమావాస్యనాఁడు, తర్పణంబులు చేయుచుతలఁపుతోడ
దర్భలను గొనిపోవుచు దారిలోనఁ, గాలు వైచితిఁ గుక్కపైఁ గానరాక. 1142
క. అది యంతటఁ జెడఁగఱవఁగఁ, బడ మేనియుఁ గదలలేక పడి యచ్చోటన్
వదలి శరీరంబును శ్వా, పదమై పుట్టితిని స్వకృతపాపమువలనన్. 1143
సీ. ఎపుడో నేఁ జేసినతపముచే నీజన్మ, మునఁ బూర్వసంస్మృతి యొనరె నాకు
దానిచేతఁ బతివ్రతలను సజ్జనులను, యతులను ధర్మనిష్ఠితుల విడిచి
భక్షించు చుంటి క్షుద్బాధానివృత్తికై, పాపంబు చేసినప్రాణితతులఁ
బ్రాప్తించితివి నేఁడు గ్రాసంబుగను నాకు, నసతివి గానఁ బాపాత్మురాల
గీ. యని పలికి ఘీంకరించి నఖాగ్రములనుఁ, జీల్చి తద్దేహమును రెండుచీలికలుగఁ
ద్రావి తద్రక్తమును మెక్కె తత్పలంబు, నరిగె నంతఁ గృతాంతకింకరులు వచ్చి. 1144
గీ. ఆయమను దోడుకొని చని యమునికడకు, నతనియెదుటను నిలుపంగ నంతకుండు
దారుణము లగునరకయాతనలలోన, దానిఁ బడవైచి యేర్చి యంతమున విడిచె.
ఆ. అంత నాపె నరకయాతనలను నెల్ల, ననుభవించి కడకు నంత్యయోని
యందుఁ బుట్టి హేయ మగుకార్యములను జే, యుచును దైవికముగ నొక్కనాఁడు.
సీ. వాసుదేవుం డనుభూసురుం డొకఁ డొక్క, దినమున జృంభకాదేవికడను
జేతఃప్రియంబుగా గీతాత్రయోదశా, ధ్యాయంబు నందఱు నాలకింపఁ
జదువుచు నర్థంబు సవిమర్శముగఁ జెప్పు, చుండంగఁ ద్రోవలో నొదిగి నిలిచి
యాలించి శ్రద్ధతో నంతయుఁ దనయింటి, కరుగంగఁ దలఁచుచున్నంతలోన
గీ. నద్భుతంబుగ దివ్యదేహంబు రాఁగ, ననిమిషానీత మగుదివ్యయానమందు
నధివసించి సవిస్మయు లగుచు నెల్ల, వారలును జూడఁ దా నేఁగె స్వర్గమునకు. 1147

—: గీతాచతుర్దశాధ్యాయమాహాత్మ్యము :—

సీ. కలదు మేదినియందుఁ గాశ్మీర మనియెడి, నగర మొక్కటి మహానందదంబు
తనరాజధానిగా నొనరించుకొని దాని, భారతి నిత్యంబు బ్రహ్మకడకు

హంసయానము నెక్కి యటనుండి చనుచున్న, నరుగు దెంచుచు నుండు నద్భుతముగఁ
గరతలామలకంబుగా నుండు నం దుండు, వారి కెల్లరకు గీర్వాణవాణి

గీ. స్వామి యగుచును దానికి శౌర్యవర్మ, యనునృపుం డేలుచుండును జనుల నెల్లఁ
దనపరాక్రమమున కోడి ధరణినేత, లెల్లవారును గానుక లిచ్చుచుండ. 1148

వ. అట్లుండ నావిశ్వంభరాధీశ్వరునకు సింహళద్వీపప్రభుండును నిర్వక్రపరాక్రమశాలి
యును నగు విక్రమసేనుని తోడ సౌహార్ద్రం బేర్పడియె. 1149

గీ. యంత నొకనాఁడు శౌర్యవర్మాధిపుఁడును, బంపె విక్రమసేనపార్థివునకు
హార్దసూచకముగ మృగయు ప్రవీణ, మైన శునిని నొకదాని నత్యాదరమున. 1150

ఆ. అంతటను గ్రహించి యాసారమేయుని, హర్ష మొదవ సింహళాధినేత
శౌర్యవర్మ కనిపె సంతోషసూచకం, బుగను గజతురంగభూషణముల. 1151

సీ. అంతట నొకదినమందు రాజకుమార, సహితుఁడై సింహళక్ష్మాధవుండు
వేఁటకుక్కను దనవెంటఁ బెట్టుకొని స, కౌతుకంబుగ నొక్కకాన కరిగి
బహుధనంబును బెట్టి పందెంబుగను నొక్క, క్షితిపసూనునిఁ బిల్వ నతఁడు వచ్చె
నపుడు సింహళవసుధాధీశుఁడును రాజ, సుతుఁడును శశముపై శునుల విడువ

గీ. శశము పరువిడుచుండంగ శశము వెంట, శునలు తీవ్రాన నరిగె నాశుగములట్లు
పఱచి పఱచి శశంబు పైఁ బఱవలేక, పడియె నొకయాశ్రమంబునఁ బంకమందు. 1152

గీ. అప్పుడు నృపాలశుని వచ్చి యతిజవమున, శశముపైఁ బడి కఱువ నాశశము చచ్చెఁ
దచ్ఛ్రమంబున శునియును దనువు దొఱఁగె, నంత దివ్యవిమానంబు లరుగుదెంచె.

సీ. దివ్యదేహములతోఁ దేజరిల్లుచు నప్పు, డాశునీశశము లత్యద్భుతముగ
నావిమానములయం దధివసింపఁగ నంత, లోన సింహళనృపాలుండు వచ్చి
యది చూచి యాశ్చర్య మెదను జెందుచు నుండ, హసియించె మునిశిష్యుఁ డచటనొకఁడు
కని వాని సింహళక్ష్మాపాలుఁడు మహాత్మ, హేతు వేమి హసింప నెఱుఁగ జెపుమ

గీ. యనుటయును మునిశిష్యుఁ డిట్లనియె రాజ, వత్సుఁ డనియెడి యొకవిప్రవర్యుఁ డిచట
నున్నవాఁడు తదీయశిష్యుండ నేను, బిలుతురు స్వకంధరుం డనుపేర నన్ను. 1154

గీ. అతఁడు గీతాచతుర్దశాధ్యాయపరన, నిరతుఁడై యుంట నాకును నేర్పె దాని
గురువునకుఁబోలె నా కొడఁగూడె దానిఁ, జదువు చుండుటచే దివ్యశక్తు లెల్ల. 1155

గీ. శశము శునియును మత్పదక్షాళనాంబు, పంకసంస్పర్శమునఁ జేసి పడసి దివ్య
దేహముల నేఁగనున్నవి త్రిదివమునకు, నీశునీశశములగాధ యింక వినుము. 1156

సీ. ప్రత్యుదకంబు నాఁబడుపురం బొకఁ డుండె, క్షితిపై మహారాష్ట్రసీమయందు
నుండె నచ్చటఁ గేశవుం డనుపేరను, బాపాత్ముఁ డగునొక్కబ్రాహ్మణుండు
వానికిఁ గల దొక్కస్వైరసంచారిణి, యైనచాన విలోభనాభిధాన
కేశవుం డొకనాఁడు కినిసి తద్వృత్తికిఁ, ఖండించె ముక్కముక్కలుగ దాని,

గీ. నంత నాకాంతి స్వకృతపాపానుగుణము, లైన యమయాతనల నొంది యంతిమమునఁ
బుట్టె శునియయి శశమయి పుట్టె వాఁడు, స్త్రీవధాఘంబునను జేసి క్షితితలమున.

గీ. పూర్వజన్మానుగతవైరమునను జేసి, యిప్పుడు శశమును శుని వధియించె వీని
జన్మవిషయంబు నాదివ్యచక్షువునకుఁ, విదిత మగుటను జేసి నవ్వితిని నేను. 1158

క. అని నుడువుటయును సత్యము, మునిశిష్యుఁడు పలికె ననుచు ముదమున శశముం
శునియును వచించి తత్క్షణ, మున నేఁగెను దివమునకు నభోమార్గమునన్. 1159

గీ. అంత విక్రమబేతాళుఁ డాత్మలోనఁ, జెంది విస్మయమును మునిశిష్యునొద్ద
నపుడె గీతాచతుర్దశాధ్యాయమంత్ర, మును గ్రహించి జపించుచు ముక్తి నొందె.

—. గీతాపంచదశాధ్యాయమాహాత్మ్యము —

సీ. గౌడదేశంబునఁ గలఁడు కృపాణనృ, సింహుండు నా నొక్కక్షితివరుండు
తనకృపాణమున నతండు దిగ్జయమును, గావించి దశదిగంగణములందు
వ్యాపింపఁగను గీర్తి యచ్చట నచ్చట, స్థాపించి బహుజయస్తంభములను
క్షోణి నేలుచు నుండఁ గొంతకాలమునకు, నతనికి వార్ధకం బంకురించె

గీ. నపుడు తత్సైన్యనాయకుం డైనయట్టి, శరభభేరుండుఁ డాత్మీయసఖులతోడ
మంత్ర మొనరించి భూపుని గ్రుందఁజేసి, తాను రాజ్యంబు గైకొనుతలఁపుతోడ.

గీ. తత్ప్రయత్న మొనర్చుచు దైవికముగ, గ్రుంది యొకనాఁడు స్ఫోటకామయమువలన
నాత్మదుష్కృతబుద్ధిచే నశ్వముగను, జననమును బొందె సింధుదేశంబునందు. 1162

సీ. అంతట నొకవణిగాత్మజుం డాయశ్వ, మును గొని బహుమూల్యమునకు నచట
దానిపై లాభంబుఁ దాను సంపాదించు, నాశతోడను గౌడదేశమునకు
నరుగుదెంచి కృపాణనరసింహభూపతి, కిచ్చి దానిం గొని హెచ్చుధనము
సంతోషమున నిజసదనంబునకుఁ బోయె, నప్పుడు గౌడదేశాధినేత

గీ. వేఁట గావింపఁగను నొక్కవిపినమునకు, నాహయంబు నధిష్ఠించి యరిగి యచట
విపినసూకరవధము గావించి యలసి, దాహ మగుటను డిగ్గి సైంధవమునుండి. 1163

వ. ఆఘోటకంబు నొక్కపాదపశాఖకు బంధించి యచ్చటఁ దాను విశ్రమింప నెంచుచుండ నంతలోపలఁ దనకడ కొకపత్త్రంబు కొట్టుకొని రా దానిం గైకొని యానరేంద్రుం డందు లిఖింపంబడియున్న గీతాపంచదశాధ్యాయశ్లోకార్థముం జదివె. 1164

సీ. అది విన్నవెంటనె యశ్వంబు పడిపోయె, క్షితిమీఁద నిర్గతచేష్ట మగుచు
దానిఁ జూచుచునుండ ధరణీంద్రుఁ డంతలో, నశ్వంబు దివ్యదేహమును దాల్చి
యధివసించి విమానమందు నభోమార్గ, మున నేఁగుచుండంగఁ గని నృపుండు
విస్మయం బొంది తద్విషయంబు నెఱుఁగంగ, నాత్మలో నభిలాష మామతిల్లఁ

గీ. దత్సమీపస్థ మగు నొక్కతాపసాశ్ర, మమున కరిగి తపోధనోత్తమున కెరఁగి
స్వామి మద్వాజివృత్తాంత మేమొ తెల్పు, మని యడుగ నాతనికి నిట్టు లనియె మౌని.

ఆ. రాజ తెలిసికొంటి వాఁడవృత్తాంతంబు, దివ్యదృష్టివలనఁ దేటపడఁగఁ
దా నొకండు దలఁప దైవ మొండు దలంచు, వినుము నుడువువాఁడ విశదముగను.
సీ. భవదీయసైన్యాధిపతి యైనశరభభే, రుండుండు మున్ను నీ కుండఁ యశము
సైఁ ప్రజాలక నిన్నుఁ జంపి నీరాజ్యంబు, గొన దురాలోచనమును నొనర్చి
యంతలో స్ఫోటకవ్యాధిచే మరణించి, తనపాపబుద్ధిచే ధాత్రిలోన
సింధుదేశంబున సైంధవ మై పుట్టి, కొనకు నీయంతికంబునకుఁ జేరి
గీ. దైవవశముననేఁడు కాంతారమందు, నీకు వారకసప్త్రంబు నీవు చదువు
చుండఁగను విని స్వకృతపాపౌఘ మెల్ల, క్షయము గా ముక్తికాయు డై చనియె దివికి.
వ. అని పలుకుటయుఁ గృపాణనృసింహుం డావిష్ణుశర్మవలన గీతాపంచదశాధ్యాయోపదేశముం బడసి నిజపురంబున కరుదెంచి తదధ్యాయనిత్యపరనప్రశాంతచేతస్కుం డై నిజకుమారునకుఁ బట్టంబు గట్టి తాను బరమపదంబుం బొందె. 1168

— గీతాషోడశాధ్యాయమాహాత్మ్యము —

సీ. మహి నుండె గుర్జరమండలంబునను సౌ, రాష్ట్రికం బనెడిపురం బొకండు
ఖడ్గబాహుం డనుక్ష్మాపాలుఁ డొకఁ డుండె, నాప్తతనమునఁ బ్రతాపమూర్తి
యరిమర్దనం బనుహస్తి యాతని కొక్కఁ, డుండె నాసామజ మొక్కనాఁడు
శృంఖలాబంధంబుఁ ద్రెంచి వీధులఁ బడి, పరువెత్తఁదొడఁగెను బ్రజలు బెగడ
గీ. హస్తిపకు లేమియును జేయ నలవి గామి, దాఁగి యుండంగ నందందు ధైర్య ముడిగి
సౌధమున నిల్చి పరివారసహితముగను, డగ్గఱగ లేమిఁ జూచుచుండంగ ఱేఁడు.
గీ. ఒకరు గూడను ద్రోవలో నుండకునికి, మాటుమణఁగినయ ట్లుండె మార్గ మెల్ల
నప్పు డొకబ్రాహ్మణుఁడు స్నాన మాచరించి, పోవుచుండంగ నింటి కాత్రోవనుండి.
ఉ. చచ్చెను బ్రాహ్మణుం డనుచు సర్వజనంబులు గోలవెట్టఁగా
హెచ్చుగ ధైర్య మేర్పడ మహీసురుఁ డాఁగక యేఁగుచుండఁగన్
వచ్చి తదంతికంబునకు వారణ మల్లన మేన భీతిచే
ముచ్చెమటల్ స్రవింపఁగను మ్రొక్కి నిలంబడియెన్ వణంకుచున్.
సీ. అప్పు డత్యాశ్చర్య మావతిల్లఁగ ఱేఁడు, చనుదెంచి సౌధదేశంబునుండి
యాబ్రాహ్మణునకు సాష్టాంగంబుగను మ్రొక్కి, బ్రాహ్మణోత్తమ యేప్రభావమునను
మదసామజంబును గదల కుండఁగఁ జేయఁ, గలిగినాఁడవొ నాకుఁ దెలుపు మనియె
నంత నాద్విజుఁ డిట్టు లనియె గీతాషోడ, శాధ్యాయపరనమాహాత్మ్యమునను
గీ. జేకుఱె సమస్తసిద్ధులు నాకు భూప, దీని కాశ్చర్యపడ నేల దేవుఁ డైన
రమ్మనిన వచ్చి నిల్చు నాసమ్ముఖమున, ననుడు నాశ్చర్యమును బొంది యాప్రభుండు.
వ. అమ్మహాత్మునివలన గీతాషోడశాధ్యాయోపదేశముం బడసి యది మొదలుకొని యనుదినంబును నియతంబుగా దానిం బఠించుచు నొకనాఁడు తన్మంత్రప్రభావముం బరీక్షింప నెంచి యామత్తగజంబును విశృంఖలంబుగా విడిచిపుచ్చె. 1173

గీ. అప్పుడు చెలరేఁగి వారణం బపరి కెసలు, ఘీంకరించుచు వెడలె నిరంకుశముగ
బజారుదోడఁగొను వీథులఁబడి భయంబు, వలన జను లెల్ల నిండ్లలోపలను దూఱ.

ఆ. అపుడు జేడు మంత్రమం దుండుపెళ్వాస, మునను నిర్భయముగఁ బోయి దాని
దరికె నిలువఁబడఁగ దంతి కంపించుచు, మంత్రరుద్ధభాగమాడ్కి నిలిచె. 1175

గీ. అంతటను బట్టికొని దాని హ స్తమునను, ఖడ్గబాహుండు గజశాలకడకు వచ్చి
విడిచి యచ్చోట సంతసంపడుచు మంత్రి, మహిమమున కెంత యేనియు మానసమున.

క. తనసుతుని నాత్మరాజ్యం, బున కధిపునిఁ జేసి నిత్యమును నేకాంతం
బున నుండి తదధ్యాయం, బును జపియించుచును దుదకు మోక్షము నొందెన్.

— గీ తా స ప్త ద శా ధ్యా య మా హా త్మ్య ము —

సీ. మును ఖడ్గబాహుపుత్రునకు దుశ్శాసనుఁ, డనుభృత్యుఁ డొకఁ డుండె నధికబలుఁడు
బలగర్వమున వాఁడు పలుకుచు దంభవా, క్యముల నెల్లరు విస్మయంబు నొంద
నరిమర్దనముమీఁద నధివసించి పదంబు, చేతఁ గొట్టంగ నాసింధురంబు
క్రోధంబునను వానిఁ గూల్చి ధరిత్రిపైఁ, ద్రొక్కి పాదంబులతోడఁ జంపె

గీ. నంత దుశ్శాసనుఁడు స్వకృతాఘమునను, బుట్టి యచటనె గజముగాఁ బూర్వజన్మ
సంస్మృతిని జెంది నిజబంధుజనులఁ జూచి, కార్చుచుండెను గన్నీరు కాల్వలుగను.

ఆ. అట్లు కొంతకాల మరుగంగ నొకనాఁడు, ఖడ్గబాహుసుతుఁడు కవులఁ బిలిచి
యీయఁగను సమస్య లింపుగా నొకకవి, పూర్తి చేయ నతఁడు పొంది ముదము.

క. కానుకగా నాకవి కా, యేనుంగు నొసంగె నంత నెంతయుఁ బ్రీతిన్
దానిం గొని చని మాలవ, భూనాధున కమ్మె నతఁడు ప్రోవఁగ లేమిన్. 1180

సీ. అంత నాకుంజరం బనుదినంబును దన, వెలఁదిని సుతులను దలఁచికొనుచు
నాదుఃఖమునను నిద్రాహారములు మాని, కన్నీరు జాలుగాఁ గార్చుచుండ
నది వ్యాధి యని యెంచి యాధోరణులు చేసి, వివిధచికిత్సలు విసివి తుదకు
మనవి గావింపంగ మాలవనేతకు, నాప్రభు వచ్చోటి కరుగుదెంచి

గీ. కాంచు చుండంగ గజము నాగజము మనుజ, వాక్కుతో నిట్టు లనియె భూవర యొనర్ప
వలదు వైద్యంబు లేవియు ఫలము లేదు, నీకు నామీఁదఁ గరుణ జనించె నేని.

వ. గీతాసప్తదశాధ్యాయజపపరాయణుం డగువిప్రునిం బిలిపించి తన్మాలంబున నారో
గంబు శమింపంజేయుము. 1182

గీ. అనవుడు నృపాలుఁడు గజోక్తి ననుసరించి, యనుదినంబుఁ దదధ్యాయమును జపించు
నట్టివిప్రుని రావింప నతఁడు వచ్చి, జలము మంత్రించి గజముపైఁ జల్లె నంత.

సీ. ఆసామజము స్వదేహంబును విడనాడి, వెంటనె తాల్చి ప్రాస్విగ్రహమును
దివ్యరూపంబుతోఁ దేజరిల్లుచు నుండ, దివ్యయానంబుపై దివమునందు

మాలవాఢ్యుఁడు విస్మయమునఁ గని నాతని, నెత్తేఁచి సహాసీయు దొనఁడు నీవు
దంతిజన్మంబు నొందఁగఁ గారణంబు నేమి, యిప్పుడు నెట్లు ముక్తి నీ కిట్లు గలిగె
గీ. నంతయును వచింపు మనుటయు నాత్మగాథ, యెల్ల సుశర్ముఁడా తేటతెల్లముగను
దెలిపి క్షణకాలమును నాదు నిలువకుండ, నరిగెఁ ద్రిదివంబునకు మహాహ్లాదమునను.
వ. అంతట మాలవాధీశ్వరుం డా బ్రాహ్మణునికడ గీతాసప్తదశాధ్యాయోపదేశముం బడసి తజ్జపంబు గావించుచు ననేకసిద్ధులం బొంది దేహావసానంబున ముక్తుం డయ్యె.

— గీతాష్టాదశాధ్యాయ మాహాత్మ్యము .—

సీ. కనకమహీధ్రశృంగమునందుఁ గల దమ, రావతి యనెడుపురం బొసంగు
ప్రమథాధిపతివినోదమునకై మును విశ్వ, కర్మచే నది యయ్యె నిర్మితంబు
దాని కీడైనపత్తన మేదియును లేదు, విశ్వంబులం దెందు వెదకి చూడ
దాని కింద్రుండు శతక్రతు వగుటచేఁ, బ్రభువుగా నుండె నిర్జరులు గొలువ
గీ. నట్టు లుండంగ నొకనాఁడు హరినియోజ్య, లోకపురుషునిఁ గొనిపోవుచుండ విష్ణు
సన్నిధికి వాని తేజఃప్రసారమునను, నడలి సింహాసనమునుండి పడియె వజ్రి. 1186
సీ. సింహాసనచ్యుతిఁ జెందినయింద్రుఁడు, తగఁడు స్వర్గాధిపత్యమున కనుచు
భావించి వైకుంఠభవనంబునకుఁ దాము, గొనిపోవుపురుషుని ననిమిషులకు
నధినాథుఁడుగను బట్టాభిషిక్తునిఁ జేయ, నతఁ డధిష్ఠింప సింహాసనమును
గుసుమవర్షంబును గురిసిరి నిర్జరుల్, నభమున దేవదుందుభులు మ్రోగెఁ
గీ. బాడ గంధర్వు లాడ నప్సరస లొసఁగ, నమరకాంతలు నీరాజనములు ఋషులు
దీవన లొనర్పఁ బౌలోమి సేవ సేయ, భాసిలె సుధర్మ నభినవవాసవుండు. 1187
సీ. ఆవిధంబున వెల్గునభినవేంద్రునిఁ జూచి, యింద్రుండు విస్మయం బేర్పడంగఁ
జలుపఁ డాయెను క్రతుశతమును నెలకొల్పఁ, డాయె విశ్రాంతికై యవనిజములఁ
ద్రవ్వింపఁ డాయెను ధర్మకూపాదులఁ, బెట్టఁ డాయెను భిక్షభిక్షుకులకు
స్థాపింపఁ డాయె సత్రముఁ బాంధజనులకుఁ, జేయఁడాయెను దీర్ఘసేవనంబు
గీ. కవులఁ బూజింపఁ డాయెను గంగలోన, స్నాన మొనరింపఁ డాయెను జలుపఁ డాయెఁ
బాత్రదానంబు వీని కేపగిది నిట్టి, దివ్యభోగంబు కలిగెనో తెలియరాదు. 1188
క. అని వ్యాకులమానసుఁడై, చని సత్వరముగను క్షీరసాగరమునకున్
వనజాక్షునిదర్శనముం, బొనరించి నుతించి వినయమున నిట్లనియెన్. 1189
ఆ. స్వామి క్రతుశతంబు సలుపక చేయక, యెట్టిపుణ్యకర్మ మేని నేఁడు
చిత్రముగను స్వర్గసింహాసనారూఢుఁ, డయ్యె నెవఁడొ తెలుపు మతనిగాథ. 1190
వ. అని ప్రార్థించుటయు గోవిందుం డాతని కిట్లనియె. 1191
సీ. పాకశాసన యల్పఫలదాయకము లైన, క్రతుశతంబును బుణ్యకర్మములును
సంతృప్తి గలిగింపఁజాలవు నాకు గీ, తాష్టాదశాధ్యాయ మట్లు గాన

నాపురుషుఁడు తదధ్యాయముఁ శ్లోక, పంచకంబుఁ బఠించుఁ బ్రతిదినంబు
దాన నాతనిసుకృతమునకుఁ దోలవు, క్రతుశతంబును బుణ్యకర్మములును
గీ. దన్మహత్త్వంబునను స్వర్గధామమునకు, నాధిపత్యంబు వహియించె నాద్విజుండు
చేరఁగలఁ డింక ముందు నాచెంత కతఁడు, మన్మనఃప్రీతికరుఁ డై సమహితుఁ డగుట.
క. అని చెప్పి యమ్మహత్త్వం, బును బొందుటయును సురర్షభుఁడు స్వారాజ్యం
బున నొంత వృష్ట స్వర్గం, బున కేఁగిక విప్రవేషమును దాల్చి వెసన్. 1193
సీ. ధరణికి వచ్చి గోదావరీతటమునఁ, గ్రాలెడికాశికాగ్రామమునకు
నరిగి యచ్చటను గీతాష్టాదశాధ్యాయ, పరుఁ డైనయొక్క—భూసురునిఁ గాంచి
ప్రణమిల్లి తత్పాదపద్మంబులకు మ్రొక్కి, వర్షంబు గావించి వానిసేవ
డాతనివలన గీతాష్టాదశాధ్యాయ, మును గొని యుపదేశపూర్వకముగ
గీ. దాని జపియించుచును సంతతమును నేక, దీక్షతోడను జాహ్నవీతీరమందు
నపునరావృత్తికరమును నక్షయమును, మహితమును నై నమోక్షధామమును జెందె.
క. ఏతద్గీతామహిమము, శ్రోతలకును వాచకులకు సుఖము నొసంగున్.
భూతలమున స్వర్గమునను, జేతస్సంతుష్టి గలుగఁజేసెడి కతనన్. 1195
ఆ. సర్వయజ్ఞఫలము సర్వతీర్థఫలంబు, సర్వపుణ్యకర్మజన్యఫలము
సంఘటిల్లు దీనిఁ జదివిన వినినను, దానివలన ముక్తిపదంబు దొరకు. 1196
క. అని వచియించుటయును మన, మున గీతామహిమమునకుఁ బొంది ప్రమోదం
బును విస్మయమును గీతను, గొనియాడెను లోకమాత కుతుకం బొదవన్. 1197

—: భాగవతమాహాత్మ్యము :—

ఆ. మునివరేణ్య వినుము వినిచెద నిలలోనఁ, గలదు భాగవతము కలుషహరము
దాని వినిన సకలధర్మంబులను విన్న, ఫలము గలుగు నెట్టిపాపి కేని. 1198
క. భువనంబున భాగవత, శ్రవణము లభియించు టరుదు జన్మాంతరసం
భవపుణ్యాఢ్యులు లగుమా, నవులకు వాస్తవముఁ దెల్పినాఁడను నీకున్. 1199
ఆ. చిత్తశుద్ధి గలుగఁజేసి శాశ్వత మగు, బ్రహ్మపదము నీయ భాగవతము
కంటె లేదు వేఱొకండు దేహికి ముక్తి, సాధనంబు లై నచదువులందు. 1200
సీ. భాగవతంబుఁ జెప్పఁగఁ బరీక్షితునకు, సభలోన శుకుఁ డున్నసమయమందు
నిజకార్యపరు లై ననిర్జరు లమృతంబు, గొనివచ్చి శుకునకు వినతిచేసి
దేవ పరీక్షిన్మహీవరునకు మేము, తెచ్చినయమృతంబు నిచ్చి మాకు
నిమ్ము భాగవతామృతమ్ముఁ గ్రోలుద మన, సుర లభక్తు లటంచు శుకుఁ డెఱింగి
గీ. నవ్వి కృష్ణకథామృతానంద మేడ, ననిమిషామృతముద మేడ నమరులార
మణికిఁ గాచంబునకును సమత్వ మున్నె, మీయమృతమును గొని పొండు మీరు దివికి.
క. అనవుడు నాశాచ్యుతు లై, యనిమిషు లేగుటయు దివికి నతఁడు పరీక్షి
జ్జనపతికిఁ జెప్పెఁ దత్కథ, యనుకూలము తేఁడు నొందె నమృతపదంబున్. 1202

సీ. అది చూచి విస్మయం బొదవంగ మదిలోన, లోకేశుఁడు స్వసత్యలోకమందు
వేదవేదాంగాదివిద్యల నొకప్రక్క, భాగవతము నొక్కప్రక్కనుంచి
తులఁదూపఁగను వంగె ములు భాగవత మున్న, కడకు నం దుండుట గౌరవంబు
దానఁ దాపసు లమ్ముతము నొందె విష్ణురూ, పంబుగ భాగవతంబు నెంచి
గీ. తచ్ఛ్రవణమున నైనఁ దత్పఠనమునను, నైన మోక్షంబు ప్రాప్తించు నని వచించి
రాంతరంగనఁ గృష్ణకథామృతంబు, గ్రోలువా రెల్లరును ముక్తిఁ గొనెడివార. 1203
గీ. భాగవతమును నొక్కయబ్దంబు వినిన, సౌఖ్య మొనగూడు నొక్కమాసంబు వినిన
నామతిల్లును భక్తి సప్తాహ మాల, కించునెడఁ గల్గు మోక్షలక్ష్మి భజింప. 1204
క. మును శుకుఁడు నాకు వినిపిం, చెనో దేనిని శిష్యబుద్ధిచే గోప్యముగన్
వినిచెద నే నదె నీకును, వినుము తపోధనవరేణ్య విశదము గాఁగన్. 1205
సీ. ఒకనాఁడు నారదుం డుండ విశాలాపు, రంబున సాధుదర్శనము చేయ
నరుదెంచి యటకు నల్వురు కుమారులు ఖిన్న, వదనుఁడై యున్న నారదునిఁ జూచి
మునివరేణ్య వినష్టధనునికై వడిఁ గానఁ, బడుచుంటివి విషణ్ణభావమునను
యుక్తంబు గా దిట్లు ముక్తసంగుల కుండ, హేతు వేమియొ దీని కెఱుఁగఁ జెపుమ
గీ. యనుడు దేవమునీంద్రుఁ డి ట్లనియె నేను, ధాత్రి కేతెంచి సకలతీర్థములఁ జూచి
యెందును బ్రశాంతి గలుగమి హృదయమునకు, ఖిన్నభావంబు నొందుచు నున్నవాఁడ.
సీ. ధాత్రి నెల్ల నధర్మమైత్రిచేఁ బ్రబలిన, కలి యాక్రమించినకారణమున
సత్యంబు పోయె నష్టం బయ్యె శౌచంబు, దానంబు క్షీణించెఁ దపము సెడియె
దయ యంతరించెను దాక్షిణ్య ముడివోయెఁ, దరుణీస్వతంత్రత దాపరించె
స్వాలకుల్ బుద్ధిదాయకు లైరి యాచార, హీను లైరి సమస్తమానవులును
గీ. నాశ్రమంబులు చెడిపోయె నాపగలును, దేవతాయతనములును దీర్థములును
బాలకీజనావృతము లయ్యెఁ భ్రష్ట మయ్యె, జ్ఞానము నశించె యోగంబు సమసె సిద్ధి.
గీ. జనపదము లన్నవిక్రయాస్పదము లయ్యె, భూసురులు వేదవిక్రయకారు లైరి
కోమలులు యోనివిక్రయకుశల లైరి, ఘోరకలిసంవృతము గాఁగఁ గుతల మెల్ల.
వ. అట్లు నేను గలివిజృంభణముం గాంచుచుఁ బుడమి యెల్లం దిరిగి కడకు యమునాతటం
బునకుం జేరి యచ్చట విచేష్టులై పడియున్న యిరువురువృద్ధుల కుపచారముం జేయుచు
ఖిన్నమానస యై రక్షకునికొఱకు దెస లెల్ల విలోకించుచు శతస్త్రీపరివేష్టితయై యున్న
యొక్కతరుణి నాలోకించి యాయమకడ కేఁగితి. 1209
గీ. అంతటను లేచి మ్రొక్కి నా కాలకాంగి, స్వామి నాచింత మాన్పుము సాధుజనులు
దీనులను నుద్ధరింపంగఁ దిరుగు చుందు, రాత్మజను వై పరోపకారార్థ మగుట 1210
సీ. అని వేఁడుటయును నే నాయమ కి ట్లంటి, వింతి నీచరితంబు నెఱుఁగఁ జెపుమ
యనవుడు నాతో ని ట్లనియెఁ దపోధన, భక్తినామమున నేఁ బరగుదాన

వీ రిర్వురును జ్ఞానవైరాగ్యనామధే, యాన్వితు లైన నాదు పుత్రభవులు
గంగాదిదివ్యతరంగిణుల్ వీరలు, నన్ను సేవించుచు నున్నవారు

గీ. కాని నాయాత్మ కించుక యేని శాంతి, యేరుపడదాయె నే మున్న నేమి ఫలము
ద్రవిడమునఁ బుట్టి వృద్ధిఁ గర్ణాటకమునఁ, జెంది గుర్జరమున జీర్ణజీర్ణ నైతి. 1211

గీ. ఘోరపాషండజనులచే గుర్జరమున, ససుతముగ ఖండితాంగి నై చావు దప్పి
యెట్లో బృందావనమునకు నేఁగుదెంచి, ప్రదికితిని బూర్వరూప మేర్పడఁగ మేన.

క. నాకొడుకు లిట్లు వృద్ధతఁ, గై కొనఁగను నేను దరుణిఁగా నుండంగా
నేకారణంబొ తెలుపుము, సాకల్యంబునను నాకు సంయమివర్యా. 1213

ఆ. తల్లి వృద్ధురాలు తరుణులు సుతు లన్న, మాట లోకమున సమంజసంబు
తరుణి యగుట జనని తనుసంభవులు వృద్ధు, లగుట తెలదె యెచట నైనఁ జెపుమ.

క. అనవుడు నే నొకనిమిషం, బున నెఱిఁగి సమస్తవిషయమును ధ్యానముచే
తను భక్తి కిట్టు లంటిని, జనని వచించెదను వినుము సర్వము నీకున్. 1215

సీ. కలియుగం బిది మహాకలుషాత్మకం బిందు, నధిము లుందురు ప్రహర్షాన్వితులుగ
నుత్తముల్ చింతిల్లు చుందు రధర్మంబు, నాల్గుపాదంబుల నడచు చుంట
నస్పృశ్యులను దాల్చి యవని యేడ్చుచు నుండె, సార మెల్లను నదృశ్యతను బొందె
నిను నీకుమారులఁ గనువాఁ డొకండును, గానంగరాఁ డెందు నేని యిచట

గీ. దైవికంబుగ నీవు బృందావనంబుఁ, జేరుటను నిందు నినుఁ జూచువార లుంటఁ
దరుణి వైతివి మరల వార్ధకమునందె, యుండిరి భవత్సుతులు వారి కండ లేమి.

వ. అని పలుకుటయు భక్తి యి ట్లనియె. 1217

క. శిష్టార్హఁ డై నకలిని బ, రీక్షిన్నృపుఁ డేల యుంచెఁ బృథ్వీస్థలిపై
దక్షుఁ డగుహరియు నేల యు, పేక్షించెనొ సార మెట్టు లేఁగెనొ చెపుమా. 1218

సీ. అనవుడు నే నిట్టు లంటిఁ దల్లి వచింతు, వినుము సత్యము నీకు విశదముగను
భువిని ముకుందుఁ డెప్పుడు వీడి యరిగెనొ, తనపదంబునకు నాదినమునందె
కలి ప్రవిష్టుం డయి యిలను దిగ్విజయంబు, సలుపుభూపాలుని శరణుచొచ్చె
నపుడు పరీక్షిద్ధరాధిపుఁ డాతని, స్థాపించెఁ గలిజనసౌఖ్యమునకె

గీ. కలివశంబునఁ గలిగెడికలుష మెల్ల, క్షీణ మగు నొక్క-విష్ణుసంకీర్తనమున
దానయజ్ఞతపోయోగదానములను, గలుగుఫలము సంప్రాప్తించు సులభముగను.

క. కలివలనఁ గలుగుక్లేశం, బులు హరినామమున నాశమును బొందుటచే
సులభముగ నుపేక్షించెను, జలజాక్షుఁడు కలిని కార్యసాధకుఁ డగుటన్. 1220

సీ. హరికథల్ నుడువుట నర్థాశ ననుచిత, స్థలములలోఁ గథాసార ముడిగె
దాంభికుల్ ఘోరపాతకులును దీర్థవా, సంబు సేయుటఁ దీర్థసార ముడిగె

నొనరించుటను దపంబును గామలోభాది, సక్తచిత్తులు తపస్సార ముడిగె
సలుపుట యోగంబు శాస్త్రాభ్యసనమనో, జయశూన్యముగ యోగసార ముడిగె

గీ. నిల్లె వస్తువు లన్నియు నెల్లయెడల, దండులవివర్జితం బైనధాన్యమట్లు
సారరహితంబుగా నుండె జన్మతలంబు, కలిమహామాయచేత నాక్రాంత మగుట.

గీ. మహిషములువోలెఁ బండితమ్మన్యులాత్మ, యోషలనుగూడిరమియించుచుందు రెపుడు
నంతె కాని విముక్తిపై నాస గలుగు, వాఁ డొకండును గానంగ రాఁడు కలిని. 1222

క. తనయుల నుత్పాదించెడి, పనిలో నుండెడిసమర్థభావము లే దొ
క్కనికిని వైకుంఠపదం, బును సంపాదించుకార్యమునఁ గలిలోనన్. 1223

గీ. సారవర్జితకలిలోన సారభూత, మైన దొకకృష్ణనామంబె యని యెఱింగి
యాశ్రయింపుము కృష్ణుని నఖిలదుఃఖ, ములు శమించును నీకు నీపుత్రులకును.

గీ. ద్రౌపదీప్రాణమానసంరక్షకుండు, గోపకాంతాంతరంగసంతాపహరుఁడు
త్వన్మనోవల్లభుండు గావండె నిన్ను, ద్వారకావాస యని యొక్కసారి పిలువ.

క. నీ వెచ్చట వసియింతువొ, గోవిందుం డచట నుండుఁ గౌతుకం బొదవన్
దావకరూపమె దైవము, నీవు తదాకృతియె యేల నిక్కము దాఁపన్. 1226

గీ. జ్ఞానవైరాగ్యములు ముక్తిసాధనంబు, లనియు సత్యాదియుగములయందు మూఁటఁ
గలియుగంబున భక్తి యొక్కటియె ముక్తి, దం బనియుఁ బల్కుచుందురు తత్త్వవిదులు.

గీ. కలియుగము జ్ఞానవైరాగ్యములకుఁ దావు, గామి నీపుత్రకులు వార్ధకంబు నొంది
రీయుగంబున నైనను నించు కేని, చింత వహియింపవలదు నీచిత్తమందు. 1228

సీ. అన్యధర్మంబుల నడఁగఁద్రొక్కి భవత్ప్రభావంబు నింటింటఁ బాదుకొల్పి
హరిదాసుఁ డనెడివిఖ్యాతిని శాశ్వతం, బుగ నిల్పికొని నేను జగములందు
భక్తియోగంబునఁ బాపాత్ములను నేని, పొందింతు వైకుంఠమందిరంబు
భక్తియుక్తుఁడు గానఁబడినమాత్రముననె, వణఁకుచుండును భూతగణము లెల్ల

గీ. సాధ్యుఁ డైనట్లు భక్తిచేఁ జక్రపాణి, కాఁడు సాధ్యుఁడు తపమునఁ గాని జ్ఞాన
కర్మములచేతఁ గాని నిక్కముగ గోప, జలజముఖు లిందులకు నిదర్శనము గాదె.

గీ. ప్రాప్త మగుఁ బ్రీతి నరులకు భక్తిపైనిఁ, గడచునెడ వేయిజన్మముల్ కట్టకడకుఁ
గలియుగంబున భక్తి యొక్కండె శరణు, జలరుహాక్షుఁడు భక్తిచే నిలుచు నెదుట.

గీ. మూఁడులోకంబులందును ముప్పు నొందు, దేహి యెవఁ డేని భక్తిపై ద్రోహబుద్ధిఁ
జేసినట్లైన మున్ను దుర్వాసుఁ డిలను, దుఃఖమును బొందె భక్తివిద్రోహి యగుట.

గీ. ఏల యోగంబు తీర్థము లేల యేల, జ్ఞాన మేల విరాగంబు ధ్యాన మేల,
క్రతువు లేల తపం బేల కలియుగమున, ముక్తిదాయక మై యుండ భక్తి యొకఁడె.

క. అనవుడు భక్తి ప్రమోదం, బును బొంది మహాత్మ నీప్రబోధముచేఁ గ
ల్గెను దేహపుష్టి యైనను, మనఁజాలను సుతులయిడుమ 'మాన్పక యున్నన్.

సీ. అని వచించుటయును విని నారదుండు తన, యాత్మలోఁ గారుణ్య మంకురింప
భక్తిపుత్రులకళేబరముల నిమురుచుఁ, గరములచే సౌఖ్యకరము గాఁగఁ
దత్కర్ణములయొద్దఁ దనముఖం బుంచి గీ, తయు వేదములును బెద్దగాఁ బఠింప
నావులించుచు వార లట్టిట్టు చూచియుఁ, గదలంగఁజాలమిఁ గదల రైరి

గీ. నారదుం డంతఁ దోఁపమి వారియెడలఁ, జేయఁదగినచికిత్స స్వచిత్తమునకుఁ
బరితపించుచు నుండ నుప్పరమునుండి, ఘనఁబడియెఁ జేయుము సుకర్మ మనెడిమాట.

గీ. అంత నారదముని విస్మయంబు నొంది, యాసుకర్మంబు నెఱుఁగంగ నాత్మ నెంచి
తీర్థముల కేఁగి యచటి కేతెంచినట్టి, మునులకడ నాత్మసంశయమును వచించె. 1235

ఆ. అంత వార లెల్ల నాసుకర్మం బేదొ, యెఱుఁగకనికి నిర్ణయింప రైరి
వనజయోనిసుతుండకును గోచరింపని, దన్న్యులకు నెఱుంగ నలవి యగునె. 1236

క. అంతటఁ దంతాంతకాంత, స్వాంతుం డై నారదుండు చయ్యన బదరీ
కాంతారముఁ జేరి తన, భ్యాంతరమునఁ దపముఁ జేయ నరయుచు నుండెన్. 1237

క. సనకాదిమునులు నలువురు, కనంబడిరి యెదుటఁ జండకరకోటిద్యో
తనమూర్తులు కృష్ణకథా, మననానందప్రపూర్ణమానసు లంతన్. 1238

గీ. నారదుండు వారలకు మ్రొక్కి గౌరవమున, మౌనివరులార మీమహామహిమ నెన్న
నలవి యగునది గాదు బ్రహ్మాదులకును, నల్పుఁడను దాని నెఱుఁగ నే ననఁగ నెంత.

సీ. పూర్వికులకుఁ గూడఁ బూర్వు లై నను నిత్య, మును బంచహాయనంబులను బరగి
కృష్ణనామామృతం బెపుడును గ్రోలుట, జర వహింపక కళేబరములందు
నిగ్రహంబునను ననుగ్రహంబునను సా, మాన్యంబుగాని సామర్థ్య మొంది
దై వాఱుచుండు మీదర్శనం బప్రాప్య, మది నాకు నేఁడు పుణ్యమున నబ్బె

గీ. సరి నగునాయెడఁ గృపాకటాక్ష ముంచి, యానతింపు నభోవాణి యానతిచ్చి
నట్టిసత్కర్మ మేదొ నా కనుడు వారు, దివ్యదృష్టి నెఱింగి తద్విషయ మెల్ల. 1240

సీ. నారద మము నీవు కోరినవిషయంబు, సర్వంబు మాకు విజ్ఞాత మయ్యెఁ
జింతింపకుము నీకుఁ జెప్పెద మంతయుఁ, దగినకార్యము నీవు తలఁచికొంటి
ఋషు లనేకులు వచియించి రనేకమా, ర్గములను సద్గతిప్రదములుగను
నవి యెల్ల స్వర్గదాయకములు శ్రమసాధ్య, ములును నై యుంట నిష్ఫలము లయ్యెఁ

గీ. గలదు వై కుంఠధామంబు గలుగఁజేయు, నట్టిసత్కర్మ మొకటి రహస్యముగను
నదియె యాకాశవాణి నీ కానతిచ్చె, భక్తిబోధవిరాగముల్ బ్రతుకుటకును.

వ. ద్రవ్యయజ్ఞతపోయజ్ఞయోగయజ్ఞస్వాధ్యాయయజ్ఞజ్ఞానయజ్ఞంబు లను పంచయజ్ఞంబులలోన మొదటినాల్గుయజ్ఞంబులు కర్మసూచకంబులుగను జ్ఞానయజ్ఞంబు సత్కర్మసూచకంబుగను సిద్ధాంతీకరింపంబడియె. 1242

క. అదె భాగవతాలాపం, బదె సత్కర్మాభిధాన మక్షయధామ
ప్రద మదియె లేదు మోక్ష, ప్రద మగుమార్గంబు తదితరంబు ధరిత్రిన్. 1243

గీ. సింహనాదంబు నాలకించిన వృకంబు, లెట్లు పరువెత్తిపోవునో యట్లె పఱచు
భాగవతశబ్దనాదంబు పతిత మైన, శ్రవణములలోనఁ గలిదోషజాల మెల్ల. 1244

క. భక్తిజ్ఞానవిరక్తులు, శక్తములై యపుడు మోక్షసామ్రాజ్యంబున్
భక్తులకు నొసఁగు భాగవ, తోక్తులసాయమునఁ బుష్టి యొదవఁగఁ దమకున్. 1245

క. అనవుడు బ్రహ్మసుతుం డి, ట్లనియెను మహనీయులార యామ్నాయాదుల్
వినిచినను శక్తి యొదవని, యనదలు భాగవతగాథ నగుదురె శక్తుల్. 1246

క. అని యడుగుటయును వేదో, పనిషత్సారమునఁ బుట్టి సార్థక్యంబున్
గొనుటను సత్యోత్తమమౌను, గనియెను భాగవతకథ జగత్త్రయమందున్. 1247

గీ. ఆమ్రఫలమున రస మున్న నధికముగను, నగునె యి స్వాద్యము పృథక్త్వ మంద కున్న
నిక్షువున నున్న శర్కర యెల్లయెడలఁ, జేయఁబడకున్న నేఱుగాఁ జేయ మగునె 1248

గీ. అంతటను నుండినను క్షీరమందు నేయి, చెందకున్నఁ బృథక్త్వముఁ జేయఁగలదె
యాయురభివృద్ధియును నింద్రియముల కెల్ల, బలవివర్ధనమును నొసఁగెట్లు నేసె. 1249

గీ. వ్యాసుఁ డొకతఱిఁ బుత్రమోహమున శోకి, యొందుచుండఁ జతుశ్శ్లోకయుక్త మైన
భాగవతమును జెప్పి తద్భావమునకు, శాంతిఁ గొలుపవె మును నీవు సంయమీంద్ర.

గీ. అట్టినీవును సంశయం బంది యిట్లు, ప్రశ్న మొనరింపవచ్చునె భాగవతము
నాలకించినఁ గలుగు శ్రేయములపట్లు, సంశయింతురుగాక యజ్ఞాను లిలను. 1251

క. అని సనకాదులు పలుకుట, యును సంశయ ముడిగి పద్మజోద్భవుఁడు తపో
ధనులార జ్ఞానయజ్ఞము, నొనరింపఁగఁ జెల్పుఁ డొక్కయుచితస్థలమున్. 1252

వ. అని యడుగుటయు న త్తపోధనులు నారదున కిట్లనిరి. 1253

క. నారద గంగాద్వారము, ధారుణిలోపలఁ బవిత్రతను గన్నయనా
ధారణతీర్థము నాఁగను, బేరుకొనంబడియె మౌనిబృందముచేతన్. 1254

గీ. సహజవిద్వేష మొదవినజంతువులును, మైత్రితో నుండు నచ్చటఁ జిత్రముగను
నమ్మహాక్షేత్రమునఁ జేయనగును నీకు, జ్ఞానయజ్ఞంబు నది శమస్థాన మగుట. 1255

సీ. జ్ఞానయజ్ఞంబు నచ్చట నీవు చేయ సం, కల్పం బొనర్పు మాక్షణములోన
భక్తియుఁ దత్తనూభవు లిద్దఱును వత్తు, రాస్థలంబునకు నాహ్లాద మొదవ
వచ్చినవెంటనె వారికిఁ దారుణ్య, మొనగూడు భాగవతోక్తి వినుట
నని పల్కి బ్రహ్మపుత్రునితోడఁ గూడి గం, గాద్వారమునకు శీఘ్రముగ రాఁగ

గీ. నది గ్రహించి తపోధను లనిమిషులును, వేదశాస్త్రపురాణాదివివిధకలలు
నదులుఁ దీర్థంబులును నరణ్యములు గిరులు, నందఱును వచ్చి రచ్చటి కద్భుతముగ.

సీ. అప్పుడు దీక్షితుండై నారదుఁడు శ్రోత, గను నుండ నగ్రభాగంబునందు
నొకప్రక్క ఋషులును నొకప్రక్క సురలును, నుపనిషద్వేదంబు లొక్కప్రక్కఁ
దీర్థంబు లొకప్రక్క స్త్రీజనం బొకప్రక్కఁ, గులగిరు లొకప్రక్కఁ గూరుచుండ
మధ్యభాగమున బాలమునివరేణ్యులు నార, దానీతపీఠంబు నధివసించి

గీ. భాగవతపురాణంబును బలుకఁ దొడఁగఁ, గురిసె నప్పురమునుండి కుసుమవృష్టి
శంఖనాదంబులును జయశబ్దములును, బయలుదేఱెను దత్సభాభవనమందు. 1257

వ. అంత సనకాదికుమారమునులు సోత్సాహంబుగ ని ట్లనిరి. 1258

సీ. నిత్యంబు సేవ్యంబు నిత్యంబు సేవ్యంబు, ప్రాణధారుల కెల్ల భాగవతము
ద్వాదశస్కంధ మష్టాదశసాహస్ర, పరిమిత మది దానిఁ బలికె మున్ను
శుకుఁడు పరీక్షిత్తునకు దాని శ్రవణంబు, గావించినంతనె కలుగు ముక్తి
శుకశాస్త్రకథ చెవిఁ జొరకుండుదాఁకనె, సంసారచక్రంబు సంచరించు

గీ. గర్జనము చేయుచుండ భాగవతగాథ, ముక్తిదానంబునను దీర్థములకు వేద
శాస్త్రపారంబులకును యజ్ఞంబులకును, బరువులెత్తుచు నుందురు భ్రాంతమతులు.

క. ఏగేహము నిత్యంబును, భాగవతకథానినాదపరమపవిత్రం
బై గౌరవంబు గాంచునొ, యాగేహమె పుణ్యతీర్థ మందురు ప్రాజ్ఞుల్. 1260

గీ. గంగయును గాశియును బ్రయాగమును గయయు, వాజిమేధసహస్రముల్ వాజపేయ
శతములును భాగవతశతాంశమున కేని, సాటి గావేర వీఁకఁ బలుమాట లేల. 1261

గీ. అంతదాఁకనె దేహమునందుఁ బాప, సంతతులు మూఁగికొని యుండు సంతతమును
నెక్కకుండునొ చెవులకు నెంతదాఁక, భాగవతదివ్యగాథికాపరనరవము. 1262

వ. ప్రణవంబునకును గాయత్రికిని బురుషసూక్తంబునకును ద్రయికిని భాగవతంబునకును ద్వాదశాక్షరమంత్రంబునకును ద్వాదశాత్మునకును సంవత్సరాత్మకకాలంబునకును బ్రాహ్మణునకును నగ్నిహోత్రంబునకును సురభికిని ద్వాదశికిని దులసికిని వసంతునకును బురుషోత్తమునకును బృథగ్భావంబు లేదు. 1263

గీ. అర్థయుతముగఁ బఠియించినట్టు లైన, భాగవతము జన్మకోటిపాతకములు
పాఱిపోవు జనార్దనభటులఁ జూచి, శమనభృత్యులు పఱచెడిచందమునను. 1264

గీ. ప్రతిదినంబును జదివిన భాగవతము, నందు నొకశ్లోక మేని శ్లోకార్థ మేని
శ్లోకపాదంబు నేనియు శోకరహిత, మైనపద మొందుఁ బొరకుఁ డైనవాఁడు. 1265

వ. విష్ణుచింతనంబును దులసీపోషణంబును గోసేవయును భాగవతపఠనంబును సమానంబులుగాఁ జెప్పంబడియె. 1266

క. ఆలించిన భాగవతక, థాలాపం బంతకాలమం దింతైనన్
జాలు నది విష్ణుకింకర, జాలములోఁ జేర్చి నిత్యసౌఖ్యము నీయున్. 1267

వ. భాద్రపదపూర్ణిమాతిథియందు హేమసింహాయుతభాగవతగ్రంథదానంబు గావించె నేని విష్ణుసాయుజ్యంబు చేకూరు. 1268

గీ. జన్మమున నెప్పు డేని యేస్వల్ప మేని, భాగవతకథ విననినిర్భాగ్యు డిలను
నాత్మజన్మంబు వితథ చేసినట్టి డగుట, నతఁడు నిజముగ మాతృగర్భార్తికరుఁడు.

క. ఎవఁ డేనియు భాగవత, శ్రవణము నిలఁ జేయకున్న స్వల్పం బైనన్
దివిషదులు వాని జీవ, చ్ఛవముగఁ బశువుగను గణన సలుపుదురు దివిన్. 1270

గీ. జన్మశతకోటిపుణ్యసంచయము లేని, మానవులకు లభింప దీమహాత్మ్య మిది
భాగవతమును వినియెడిభాగ్య మిలను, దానిమహిమంబు నెన్న మాతరము గాదు.

క. దిననియమము లేకుండఁగ, ననిశంబును భాగవతకథాలాపంబుల్
బొనరింపవలయు దానను, ననవాప్యం బైనధామ మందంగలుగున్. 1272

సీ. సత్యంబునను బ్రహ్మచర్యంబునను సర్వ, కాలంబులందును గలియుగమున
శ్రవణంబు గావింప శక్యంబు గామిని, దుర్లభం బగుటఁ జేతోజయంబు
జనుల కాయుష్యంబు సంక్షీణ మగుటను, సాగకుంటను సదాచారసరణి
యధికదీక్ష వహింప నలవి గాకుండుటఁ, గలి దోషబాహుళ్యకలిత మగుట

గీ. నిత్యమును శ్రద్ధతోడను నియమయుతము, గాఁగ శ్రవణంబు గాని పెఁ గలుగు ఫలము
సంఘటిలునట్లు సప్తాహసంశ్రవణము, చేతఁ గలియం దనుగ్రహించెను శుకుండు.

గీ. ఇలను యోగతపస్సమాధులకుఁ గూడ, నందరానిఫలంబు సప్తాహమునను
భాగవతమును వినుటచేఁ బడయఁగలుగుఁ, దన్మహత్త్వంబుఁ దెలుప మాతరముగాదు.

క. జ్ఞానంబును యోగంబును, ధ్యానంబును యజ్ఞములును దపమును జపముల్
దానంబును దీర్థములను, గానిచి సప్తాహ మడలఁగను గర్జించున్. 1275

సీ. విడిచి కృష్ణుఁడు మున్ను పుడమిని స్వపదంబు, నకుఁ బోవ నున్నసందర్భమందుఁ
గని యుద్ధవుం డిట్టు లనియె నచ్యుత కలి, యుగము వచ్చుచు నుండె నుద్ధతముగ
దుష్టు లం దుద్భవింతురు వారివలనఁ గ్లే, శములు సంప్రాప్తించు సాధువులకు
నపుడు భారంబు మోయఁగలేక విలపించు, ధర నోమ నీకంటె దక్షుఁ డెవఁడు

గీ. కాన సాధుజనంబులపైని గరుణ, యుంచి పోవంగవలదు నీ వుర్వి విడిచి
యవతరించితి కాదె భక్తార్థ మిలను, రూపరహితుండ వయ్యును రూపమునను. 1276

గీ. భక్తు లెల్లరు నిర్గుణోపాసనంబు, కష్ట మగుటను ద్వద్వియోగంబుతోడ
నుండఁజాలరు ధరలోన నున్నమాట, మనవి చేసితి నీ వెఱుంగనిది కలదె. 1277

క. అనవుడుఁ గృష్ణుం డాలో, చన చేసి మనంబులోన సవిశేషముగన్
దనతేజము భాగవతం, బున నుంచెను సాధుజనసముద్ధరణమతిన్. 1278

గీ. కానఁ బ్రత్యక్షముగను భాగవత మంబు, జాక్షమూర్తియె యని తెలియఁగవలయుఁ
దచ్ఛ్రవణపాఠసేవనదర్శనముల, భస్మమై పోవు ఘోరపాపములు గూడ. 1279

గీ. కలవు బహుసాధనములు మోక్షమును జెంద, నిలను నవ్వానికంటెను గలియుగమున
నధిక మగుసాధనంబు సప్తాహ మంచుఁ, జలుపఁబడుభాగవతకథాశ్రవణ మొకఁడె.

గీ. కలియుగంబున దారిద్ర్యకలుషదుఃఖ, కామలోభాదిశత్రువర్గముల నడఁపఁ
జాలుధర్మము సప్తాహసంశ్రవణము, కంటె నెందును వేఱొండు గానరాదు.

క. అని నుడివి భాగవతకథ, ననువుగ వచియించుటకును నారంభింపం
గనె భక్తియుఁ దత్సుతులును, జనుదెంచిరి యావనోల్లసద్గాత్రములన్. 1282

క. తారుణ్యోద్దీపితు లగు, వారిం గని పుష్పభక్తి ధాత్రీమహిమకు నే
పారఁగ విస్మయ మెదలో, నారదుఁ డాయంబరీషునకుఁ దెల్పెన్. 1283

గీ. అంతటను బాలికాంక్షల కిందఱకును, భక్తి ప్రణమిల్లి యిట్లనె ఋషివరులార
యెచట నే నుండవలయునో యెఱుకపఱుపుఁ, డనుచు బాలమునీంద్రుల నామమను జూచి.

ఆ. అమ్మ నీవు వైష్ణవాంతరంగగృహంబు, లందు ధైర్యమునను నధివసింపు
మాత్మజోపపన్న వగుచు సంతతమును, గలిభయంబు నీకుఁ గలుగ దమ్మ. 1285

క. అని బోధించఁగ వైష్ణవ, జనచిత్తగృహంబులందు సన్నిహిత యనెన్
చెను భక్తి సుతులతోడను, దనయులకును నెనసి సమ్మదం బెలరారెన్. 1286

గీ. అంతఁ దద్భక్తివల్లభుఁ డగుట శార్ఙ్గి, స్వీయధామము వదలి యాసక్తి విడిచి భక్తి
యున్న చోటనె నివసించె నుండి వెల్ల, విష్ణుభక్తులు సభలోన వినుచుఁ గథను. 1287

సీ. అపుడు నారదుఁ డిట్టు లనియెఁ దాపసులార, సప్తాహమహిమ యాశ్చర్యకరము
పశుపక్షులును గూడఁ బరమపావనము లై, కనుపట్టుచున్నవి కథను వినుటఁ
బరిశుద్ధి నొందెడివారు లెవ్వ రెవ్వరో, సప్తాహపారికథాశ్రవణమునను
దెలియఁబల్కుఁడు నాకుఁ దేటపడంగను, నని కోరుటయును ని ట్లనిరి వారు

గీ. వినుము సప్తాహయజ్ఞంబునను విశుద్ధిఁ, బడయుదురు బ్రహ్మహత్యాదిపాతకులును
ననృతవాదులు శఠులు దుర్వ్యసనపరులు, ఖలులు క్రూరులు కుటిలులు కాముకులును.

సీ. ఈవిషయంబున నెఱిఁగింతు మొకయితి, హాసంబు పూర్వమం దవనిలోనఁ
దుంగభద్రాసరిత్కూలంబునం దుండె, నుత్తమం బగు నొకపత్తనంబు
దానిలో నుండె నుత్తమగుణుం డైనభూ, దేవుఁ డొక్కం డాత్మదేవుఁ డనఁగ
వానికిఁ గల దొక్కచాన ధుంధులి నాఁగ, స్వమతానుకూలసంచారశీల

గీ. యట్లు లుండంగ వారు కామార్థసహితు, లయ్యు సంతానవర్జితు లగుటఁ జేసి
తన్నిమిత్తము ధర్మంబు లెన్నొ చేసి, తుదకు విసివిరి సంతతి యొదవ కునికి. 1289

సీ. అంతలో నుండక యాత్మదేవుఁడు పుత్ర, తృష్ణచే నొకనాఁడు గృహము విడిచి
చని యొక్కకాననంబున కట నేకాంత, ముగ వసించెడియొకమునిని జూచి
పోయి తదంతికంబునకు సాష్టాంగవం, దన మాచరించి తత్పాదములకు
నిలువంగఁబడియెఁ గన్నీరు కాఱుచు నుండ, దీనాననంబుతో వానియెదుట

గీ. నపుడు యతి చూచి యతనియాస్యంబు విప్ర, చింతిలఁగ నేమి హేతువో చెప్పుము నాఁగ
నాత్మదేవుఁడు వాని కిట్లనియె స్వామి, యేను జేసినపాపంబు నేమి చెప్ప. 1290

సీ. నే నిచ్చుసలిలంబు నిజపరితాపని, శ్శ్వాసంబులను గవోష్ణంబు గాఁగఁ
ద్రావుచుండిరి నాపితరులు మద్దత్తంబుఁ, గొనరు ప్రీతిని విప్రు లనిమిషులును
బ్రజ లేనిభవనంబు ప్రజ లేనిద్రవ్యంబు, ప్రజ లేనిబ్రతుకు నిరర్థకములు
నేను బోషించెడిధేనువు గొడ్డౌటు, నేను బెట్టినచెట్టు నిష్ఫలంబు

గీ. మద్గృహంబున కేతెంచుమంచిఫలము, గోవు మైపోవు నౌటన గోప్యముగను
నుండియును నేను బుత్రసౌఖ్యంబు నగుట, లేనివాఁడనై యిహపరస్థానములను. 1291

క. అని పల్కి యేడ్చె బోరున, విని యతి తద్వాక్యములను విశదంబుగఁ గ
న్గొని యోగిదృష్టిచే ని, ట్లనియెను భూసుర వచింతు నంతయు నీకున్. 1292

సీ. చూచితి నీకర్మసూత్రంబు లేదప, త్యము నీకు సప్తజన్మములవఱకుఁ
గర్మంబు తప్పింపఁగా నెవ్వరికిఁ గూడ, సంతతి లేదను భ్రాంతి వలదు
సంసారవాసనాక్షయమును గావించు, జ్ఞానంబు నార్జించి మాని వగుము
దాన శాశ్వతమైనయానంద మొదఁగూడు, సంసారమునను నిస్సార మొదవు

గీ. సగరుఁ డొందెను దుఃఖంబు సంతువలన, దానిపై నాసపడెద వజ్ఞానమునను
బ్రాహ్మణుఁడ వందులోపలఁ బండితుఁడవు, నీకుఁ దెలియని దున్నదె నేను జెప్ప.

గీ. అని ప్రబోధించుటయుఁ గర్మ మపరిహార్య, మగుటచే నాత్మదేవుఁ డి ట్లనియె స్వామి
యెంత బోధించినను నాక దేమొ కాని, సుతులు లేనట్టిజన్మంబు వితగఁ దోఁచు.

గీ. ఏవిధంబున నేని నా కేరుపడఁగ, నేకసుతుఁ డేనియు ననుగ్రహింపు మట్లు
కానియెడ నుజ్జగింతు నాకాయ మిందె, యనుచు నాభిక్షుకుం డిట్టు లనియె మరల.

గీ. చిత్రకేతువు దుఃఖంబుఁ జెందె మున్ను, బ్రహ్మలిఖితాక్షరప్రమార్జనమువలన
నట్లె దైవోపహతుఁ డగు నాగ్రహమునఁ, గార్యసాధకుఁ డైనను గట్టకడకు. 1296

క. అని చెప్పి యొకఫల మా, తని కిచ్చి భుజించునెడలఁ దద్దేహిని దీ
నిని జనియించు సుపుత్త్రుం, డని పలికి యదృశ్యుఁ డయ్యె నాత్రుటిలోనన్. 1297

గీ. అంతటను నాత్మదేవుఁడు హర్షమునను, గృహమునకు వచ్చి ఫలము గేహినికొసంగి
దీని భక్షింపు ముదయించు సూనుఁ డనియె, నంత ధుంధుళి గైకొని యాఫలంబు.

గీ. ఎన్నియెన్నియొ చేసితి మింతవఱకు, ధర్మకార్యంబులను సుతార్థంబు దాన
ఫలము లేదాయెఁ దినిన నీపండు నేఁడు, ఫలము కల దని నమ్మట తెలివి యగునె.

గీ. కాననంబున నేమాయకాఁడొ యొసఁగె, నీఫలంబును దీనఁ గీ డేమి యగునొ
యింత తలఁపక యీయమాయికుఁడు తెచ్చి, యిచ్చినంతనె పెట్టిన యేను దినఁగ.

క. అని యాలోచించి మదిన్, దినియెద స్నానంబు చేసి దీనిని బో మ్మా
వని పలుక నాత్మదేవుఁడు, తనపనికిం బోయె నమ్మి తద్వాక్యంబున్. 1301

సీ. అంతట ధుంధుళి యాఫలంబు భుజింప, కుండ గోప్యంబుగా నుంచి యింట
నపుడు దైవికముగా నామెచెల్లెలు రాఁగఁ, దనయింటి కామె కంతయును జెప్పె
నది యెల్ల విని యామె యక్క చింతిలకుము, ప్రసవించి నేను నాపట్టి నిత్తు
గర్భిణి వైనట్లు కనఁబడు మంతదాఁ, కను నెల్లరకును నీకౌశలమున

గీ. నాకుఁ బుట్టినబిడ్డ వినష్ట మయ్యె, ననుప్రవాదంబుఁ బుట్టింతు నపుడు నేను
ఫలపరీక్షను గావింపవలయుఁ గాన, దీనిఁ బెట్టుము నీయింటిధేనువునకు. 1302

క. అని బోధింపఁగ ధుంధుళి, తనచెల్లెలివాక్యములకుఁ దాను బ్రహర్షం
బున గని వెంటనె ఫలమును, దినిపించెను నిజగృహస్థధేనువుచేరన్. 1303

ఆ. అంతఁ గొంతకాల మరుగంగఁ గని యొక, కొమరు నామెభగిని గోప్యముగను
జేర్చి యక్కయింట స్వీయగర్భము నణి, యించినట్లు వెల్లడించె వార్త. 1304

క. అప్పుడు ధుంధుళి భర్తకుఁ, జెప్పెను నా కుద్భవించె శిశు వని మదిలో
నుప్పతిల నాత్మదేవుఁ, డప్పలుకునకుం బ్రమోద మానసమయమునన్. 1305

గీ. భూరిదానంబుల నొసంగి భూసురులకు, జాతకర్మంబు గావించి శాస్త్రవిధిని
ధుంధుళియభీష్టమును బట్టి ధుంధుకారి, యనెడినామంబు వెట్టె నయ్యాత్మజునకు.

సీ. అంతట ధుంధుళి యాత్మదేవునిఁ జూచి, బాలునిఁ బెంపంగఁ బాలు లేవు
జనియించి సుతుఁడు నాస్వసకు నిన్నటి క్రమంబె, నది నేఁటి పిలిపింప నామె నిటకుఁ
బోషింపఁగల దామె పుత్రునిఁ బాలిచ్చి, స్తన్యంబు విడుచునందాఁక నుండి
యని పలుకుటయును వెంటనె యాత్మదేవుఁడు, పిలిపించె నామెచెల్లెలిని నటకు

గీ. నంతటను ధుంధుళిస్వస యర్భకునకు, స్తన్య మిచ్చుచు నుండెఁ దత్సదనమంద
యట్టు లుండంగ నొకదినమందుఁ బుట్టె, సూనుఁ డొక్కఁడు తద్గృహధేనువునకు.

క. ఆతనికనకప్రభయును, నాతనిసర్వాంగసుందరాకారంబున్
జేతమునకు విస్మయమున్, బ్రీతియుఁ గలిగింప మేదినీసురుఁ డంతన్. 1308

క. తనభాగ్యముచేఁ దనయిం, టను దేవుఁడె పుట్టె గోవునకుఁ బుత్రుఁడు గా
ననుకొని ద్విజసంస్కారము, లను వానికిఁ జేసి బహుకళావిదుఁ డగుటన్. 1309

వ. ఆకుమారునకు గోవునకుంబోలెఁ గర్ణంబు లుండుటంజేసి గోకర్ణుం డనునామకరణంబు గావించె. 1310

గీ. ఆకుమారునిఁ జూచెడియాశతోడ, నెడతెఱపి లేక వచ్చుచు నేగుచుండ
నవనిలోఁ గలజనులు నిత్యమును నాత్మ, దేవునినికేతనము పుణ్యతీర్థ మయ్యె. 1311

గీ. అట్టు లుండంగ గోకర్ణుఁ డఖిలవిద్య, లందు నుత్తీర్ణుఁడై జ్ఞాని యయ్యె ధుంధు
కారి దుర్జనసాంగత్యకలుషితాత్మ, వర్తనుం డయి ఖలచక్రవర్తి యయ్యె. 1312

ఆ. అట్లు ధుంధుకారి యపమార్గమునఁ బడి, తగులబెట్టె యున్నధనము నెల్ల
నడ్డుచెప్పుచుండ నప్పు డప్పుడు తండ్రి, వాని నడిచి వీధిలోనఁ ద్రోసె. 1313

సీ. అంతట బలహీనుఁడై యాత్మదేవుఁడు, పదుగురిలో నగుబాటు గాఁగ
నెక్కడ నుండు నే నెచ్చోటి కేగుదు, నిక్కడ నున్న నా కెవరు దిక్కు
కనుటకంటెను గుపుత్రుని వంధ్యతయె మేలు, కాకున్న నటు మృతి గనుట మేలు
షష్టిహాయనములు జరిగినపిదప ని, ప్పటికి నా కీబాధ ప్రాప్తమయ్యె

గీ. నని విలాపం బొనర్చుచుఁ బ్రాణములను, నుజ్జగింపంగ యత్నించుచుండ నప్పు
డతనియొద్దకు గోకర్ణుఁ డరుగుదెంచి, యేర్పడఁగ భక్తివినయంబు లిట్టు లనియె. 1314

సీ. స్వామి సంసారం బసారంబు దుఃఖమో, హాదులకు నాస్పదం బై సతతము
సుతుఁ డొచుఁ బతి యంచు శోకించు చుందురు, స్నేహబంధంబున జీవు లెల్లఁ
జక్రవర్తులకును శక్రునకును గూడ, సౌఖ్యంబు లేదు సంసారమందు
నజ్ఞానమును విడనాడి వైరాగ్యంబు, నాశ్రయించి సుఖింపు మదియె లోనఁ
గీ. గలుగు నేకాంతజీవిక సులభముగను, జిత్తశాంతియు మోక్షంబుఁ జెందు [illegible]
మోహమునఁ జచ్చిపోయెడిమూఢజనులు, ఘోరనరకంబులోపలఁ గూలువార
తే. అని ప్రబోధించుటయు విని యాత్మదేవుఁ, డాత్మలోఁ గొంతవిజ్ఞాన మంకురింప
విడిచి నిజనాహసమును వివేకమూర్తి, యైనగోకర్ణునిపదంబులందు వ్రాలి. 1316
ఆ. తండ్రి స్నేహవహ్నిదగ్ధుండ నైన నా, కేది దిక్కొ యడవి కేగి యేమి
చేయవలెనొ నేను చెప్పుము నీ వన, న్నుద్ధరించుబుద్ధి యొదవె నేని. 1317
వ. అని దీనుండై వేఁడుటయు వైరాగ్యపరినిష్ఠితమానసుం డగుగోకర్ణుండు వాని కిట్లనియె.
సీ. అస్థిమాంసాస్రమయం బైనమేనిపై, నుండినయభిమాన ముజ్జగించి
జాయాసుతాదిస్వసంబంధిజనులందు, నెనసినమమకారమును ద్యజించి
క్షణభంగురంబుగా జగమును జూచుచుఁ, బోనీకవ్యవహారములకు మనసు
వైరాగ్యమును బొంది వస్తుసంతతులందు, విష్ణువె గతి యని విశ్వసించి
గీ. భాగవతదశమస్కంధపఠనమునను, గాలమును బుచ్చు చుండుము కాయ ముడుగు
నంతదాఁకను దేహాంతమందు నీకుఁ, బ్రాప్తమయ్యెడి మోక్షసామ్రాజ్యలక్ష్మి.
ఆ. అని వచించుటయును నాత్మదేవుఁడు ధైర్య, మును వహించి చిత్తమునను నపుడె
పోయి యొక్కవిపినమునకు గోకర్ణుఁడు, చెప్పినట్లు చేసి చెందె ముక్తి. 1320
సీ. ఆత్మదేవుఁడు కాన కరిగినపిమ్మటఁ, దోషితస్వాంతుఁడై ధుంధుకారి
ధనము మాతండ్రి యుంచినతావు చెపు మని, యడిగి తల్లి నెఱుంగ ననుచు నామె
చెప్పకుండిన నిన్నుఁ జీల్చివై చెద నని, బాదంగ బత్తెను బాదినట్లు
తద్బాధపడలేక తనలోన నేడ్చుచు, ధుంధులి బావిలో దూఁకి చచ్చె
గీ. నంతటను ధుంధుకారి నిరంకుశముగఁ, దిరుగుచును భోగినులను నేగురను నింటఁ
జేర్చికొని వారి కెంత యిచ్చినను ధనము, చాలమిని దొంగతనమును జలుపఁదొడఁగె.
వ. ఆతని దురాకృతంబు లెల్లం జూచుచు నింట నుండఁజాలక గోకర్ణుండు తీర్థయాత్ర గావింపఁ బరదేశంబునకుం జనియె. 1322
గీ. అట్లు చౌర్యంబు చేసి ద్రవ్యమును భూషణములు వస్త్రంబులును దెచ్చియమితముగను
ధుంధుకారి యొసంగ నత్తొయ్యలులకు, వారు గైకొని తెచ్చినవాని నెల్ల.
సీ. ఒకరేయి యన్యోన్య ముత్సాహమున నొక్క, స్థానంబునను రహస్యముగఁ జేరి
కావించి వీఁడు దొంగతనంబు నీవీటఁ, దెచ్చినదంతయు నిచ్చె మనకు
నిది పురపాలకుం డెఱిఁగినచో మన, ప్రాణంబులకుఁ గూడ హాని గలుగుఁ
గావున నీరాత్రికాలంబుననె నిద్ర, లో నున్నవీని నెట్లైనఁ జంపి

గీ. పూడ్చిపెట్టి నికేతనంబునను మనము,గుప్తముగఁ బోవ మీఁద నెల్లఁ గొని యుడుముఁ
జేసి యాలోచనము వల్లె చేసి రంత, సాహసము నైన నతివలు సలుపువార. 1324

క. తరుణులవచనము లమృతము, క్షురధార మనంబు దానిఁ జూడక చెలులకె
నరు లెవరు విశ్వసింతురొ, పరిభవములు పొంది దుఃఖపడుదురు వారల్. 1325

గీ. అంత నాధుంధుకారి నిజాఘమునను, బ్రేత మై వాత్యారూపంబుచేత నచల
నచటఁ దిరుగుచు శీతాతపాదిబాధ, కాఁకలికి నోర్వలేక యల్లాడఁదొడఁగె. 1326

సీ. అవధి బహుకాల మరుగంగ నొకనాఁడు, గయ కేఁగుదెంచి గోకర్ణుఁ డండ
నరుదెంచి యొకపాంథుఁ డతనియొద్దకు ధుంధు, కారి నశించినకథను జెప్పె
నంతట గోకర్ణుఁ డాధుంధుకారికి, నచ్చట శ్రాద్ధంబు నాచరించి
స్వపురంబునకు వచ్చి స్వగృహంబునను రేయి, నిదురించుచుండ నానిద్రలోనఁ

గీ. గనఁబడియె నాతనికి ధుంధుకారి యొక్క, నారి మేషంబుగను నొక్కసారి మహిష
ముగను నొకసారి సామజంబుగను నొక్క, పరిఁ బిసాసిగ నొకపరిఁ బురుషుఁడుగను.

సీ. అంతట గోకర్ణుఁ డారూపముల నెల్లఁ, గని మేలుకొని చిహ్నలును లేచి
యెవ్వఁడ వీ వేల యీవేషములు నీకు, నీకథ యేమియొ నాకుఁ జెపుమ
యనవుడుఁ బ్రేత నోరాడమిఁ జెప్పంగ, సారెసారెకు నేడ్వసాగె నంత
గ్రహియించి దాని గోకర్ణుండు మంత్రోద, కము పైనిఁ జల్లి వాగ్బంధ ముడిపె

ఆ. నంత ధుంధుకారి యాత్మవృత్తాంత మం, తయును జెప్పి యేడ్చి తండ్రి నేను
బ్రేతరూపమును భరింపలే నింక నెట్టు, లేని యుద్ధరింపు మీవె దిక్కు. 1328

క. అనవుడు గోకర్ణుం డి, ట్లనియెను సోదర్య నే గయాశ్రాద్ధంబుల్
బొనరించితి నీకొఱ కది, వినిహత మై పోవ నింక వే తే ముందుల్. 1329

గీ. ప్రేతరూపంబు దొలఁగింప భూతలమునఁ, జాలునది చూడఁగను గయా శ్రాద్ధ మొకఁడె
యంతకంటె నుపాయ మన్యంబు నీకుఁ, దెలిసిన వచింపు మది నేను సలుపువాఁడ.

గీ. అనుటయును ధుంధుకారి యి ట్లనియెఁ దండ్రి, సలిపినను నీవు శతగయాశ్రాద్ధములను
గలుగనేరదు ముక్తి నాకలుషమునకుఁ, గాన గమనింపు మన్యమార్గమును నీవె.

క. అనవుడు గోకర్ణుఁడు తన, మనమున విస్మయము నొంది మార్గాంతరముల్
గనుఁగొనియెద నట్లైనను, జనుము భవత్స్థానమునకుఁ జయ్యన ననియెన్. 1332

గీ. అంత నాధుంధుకారి తదాజ్ఞ వడసి, చనియెఁ దా నుండునట్టిశ్మశానమునకు
నవల గోకర్ణుఁ డతని కె ట్లైన ముక్తిఁ, గలుగఁజేయంగ దృఢముగాఁ దలఁచి లోన.

గీ. జ్ఞానులును యోగనిష్ఠులు ధ్యానపరులు, బ్రహ్మవాదులు విద్వదగ్రణులు గలుగు
స్థానమున కేఁగి జరిగినచరిత మెల్లఁ, దెలిపి తన్ముక్తిమార్గంబుఁ దెలుపుఁ డనఁగ.

వ. వార లెల్లరును శాస్త్రంబుల నన్వేషించి తన్ముక్తిసాధనంబుం గానక యేతద్విషయం
బునఁ గర్మసాక్షివచనంబు ప్రమాణం బని యేకగ్రీవంబుగా నిర్ణయింప గోకర్ణుండు
సౌరమంత్రంబుచే నాదిత్యుని నిలిపి నమస్కరించి తనసంశయంబు నడుగ భాస్కరుండు

ప్రసన్నుండై గయాశ్రాద్ధంబువలనను విముక్తి లేనిప్రేతకు సప్తాహభాగవతశ్రవణంబు
వలన విముక్తి చేకూరు నని నిర్గమించె. 1335

సీ. అంతట ద్విజు లెల్ల నాశ్చర్యమును బొంది, ధ్వనిరూప మగురవివాక్యములకు
సప్తాహ మిచటనె సలుపుము గోకర్ణ, యనుటయు నాతఁ డాహ్లాద మొదవ
సంకల్ప మొనరించె సప్తాహయజ్ఞంబు, నాచరింపఁగ బ్రాహ్మణానుమతిని
నపుడు వచ్చిరి జను లట కసంఖ్యంబు గా, భక్తితో నాలింప భాగవతము

గీ. నంతఁ గూర్చుండి గోకర్ణుఁ డాసనమునఁ, జదువ భాగవతంబును మొదలువెట్టె
నత్తరిని ధుంధుకారియు నరుగుదెంచి, శ్రవణ మొనరింపఁగను బహుశ్రద్ధతోడ. 1336

వ. తత్సమీపంబునందు సప్తగ్రంధియుక్తం బగునొక్కవంశంబు నుపలక్షించి తాను బ్రేత
యగుట వాయురూపంబునఁ దన్మూలరంధ్రంబునం బ్రవేశించె. 1337

సీ. అంతట గోకర్ణుఁ డాదినాంతము పఠి, యించి నాఁటికి విరమించుటయును
నపుడు గల్గఁగ విస్మయము పెద్దరొదతోడ, వంశాదిమగ్రంధి వ్రక్క లయ్యెఁ
బ్రథమదినంబునంబలె మఱునాఁడును, జదివి యాఁపుటయు నాసమయమునకు
నయ్యె వంశద్వితీయగ్రంధిభేద మా, తీరున నాగి నేఁడుదివసములును

గీ. బ్రద్దలయ్యెను గీచక్రగ్రంధు లేడుఁ, దత్క్షణమ ధుంధుకారి ప్రేతత్వ ముడిగి
దివ్యరూపంబుతోడను దేజరిలుచుఁ, జలిపి గోకర్ణునకు నమస్కారములను. 1338

గీ. తండ్రి ప్రేతత్వ ముడిగె నీదయను నాకు, నన్నుఁ దరియింపఁజేసినపుణ్యమునను
ధన్యతను బొందితివి నీవు ధన్యతమము, భాగవతము సప్తాహంబు పావనంబు. 1339

గీ. వినినమాత్రనె సప్తాహ మనెడిమాట, కంపమును బొందుఁ బాపసంఘంబు లెల్ల
భరతవర్షంబులోపల భాగవతము, విననివారలజన్మంబు వితయ చూవె. 1340

ఆ. సర్వకర్మములును సంక్షయంబును జెందు, సంశయంబు లెల్ల సమసిపోవు
ఛిన్నభిన్నమై నశించు మనోగ్రంధి, వినిన భాగవతము వీనులార. 1341

క. అని పలుకుచుండ హరిభటు, లనులు విమానంబు నెక్కి చనుదెంచి రయం
బున నందు ధుంధుకారిని, నునిచి కొని చనంగ దివికి నుద్యుక్తులు గాఁ. 1342

సీ. వారిని గని నమస్కారంబు గావించి, గోకర్ణుఁ డత్యంతకుతుక మొదవ
విష్ణుకింకరులార వీనితో సాటిగ, భాగవతము విన్నభక్తజనులు
కల రసంఖ్యాకు లిక్కడ వీరి నెల్లరఁ, గొనిపోవ రేల వైకుంఠమునకు
ననవుడు వార లి ట్లనిరి సప్తదినంబు, లుపవాస మొనరించి యుక్తముగను

గీ. శ్రవణ మొనరించి దిన మెల్ల రాత్రివేళఁ, జలిపె మననంబు నీతఁడు శ్రద్ధతోడఁ
గాన వీనికి వీరికిఁ గలిగె శ్రవణ, భేద మాహేతువున ఫలభేద మొదవె. 1343

సీ. హతము దార్ఢ్యవిహీన మైనజ్ఞానము ప్రమా, దప్రాప్త మైనశ్రుతంబు హతము
హతము సందిగ్ధ మైనట్టిమంత్రంబు వై, ష్ణవశూన్య మైనదేశంబు హతము

హతము పాత్రవిహీన మైనశ్రాద్ధము సదా, చారంబు లేనివంశము హతంబు
హతము పాత్రున కీయనట్టిదానము నిశ్చ, లముగఁ జేయనిశ్రవణము హతంబు

గీ. సత్వరంబుగఁ జేసెడిజపము హతము, మంత్రవిశ్వాసపరిహీతమతి హతంబు
కాన వీ రెల్లశాస్త్రయుక్తముగ మరల, శ్రవణ మొనరింప వైకుంఠసదన మొదవు.

క. అని తెల్పి విష్ణులోకం, బున కేఁగిరి విష్ణునామములఁ గీర్తనముల్
బొనరించుచు నట నుండిన, జను లెల్లరుఁ జూచు చుండ సంతోషమునన్. 1345

సీ. అంతట గోకర్ణుఁ డచటనె మరల శ్రా, వణమాసమున భాగవతము భక్తిఁ
జదువంగ మొదలిడి సప్తాహమునయందు, ముగియించె జగ మెల్ల ముదము నొంద
నంతిమదినమున నచ్యుతుం డేతెంచి, సపరివారముగ దర్శన మొసంగి
యెక్కించి శ్రోతల నెల్ల దివ్యవిమాన, ములయందు వైకుంఠమునకుఁ బనిచి

గీ. తనవిమానంబునం దుంచికొని ప్రహర్ష, మెనయ గోకర్ణుని సుపర్వు లెల్లఁ బొగడ
నరిగె గోలోకమునకు నత్యద్భుతముగ, భాగవతసేవచేఁ గల్గుఫలమె ఫలము. 1346

వ. ఆషాఢశ్రావణభాద్రపదాశ్వయుజకార్తికమార్గశీర్షమాసంబులు భాగవతశ్రోతలకు మోక్షదాయకంబులు. శ్రవణారంభమునకు సూతసూతకసంభవంబునం జేసి ద్వాదశి వర్జనీయంబు. భౌమశనివారంబులును ధ్రువమృదునక్షత్రంబులును త్యాజ్యంబులు. సప్తాహశ్రవణంబునకు భక్తాహ్వానం బవశ్యకర్తవ్యంబు. తీర్థవనగృహంబులు శ్రవణార్హస్థానంబులు. పాషండవాదులును నాస్తికులును శ్రవణానర్హులు. సప్తాహమధ్యంబున క్షౌరమైథునాదికార్యంబు లప్రశస్తంబులు. మండపంబున విష్ణుప్రతిష్ఠ గావించి విష్ణుపూజయును భాగవతగ్రంథపూజయును నిత్యంబును సంగ్రహంబుగాఁ గావించి భాగవతంబు పఠింపందగు. శ్రవణారంభంబున ద్వాదశాక్షరవిష్ణుమంత్రజపంబును వక్తృపూజయును నియమగ్రహణంబును శ్రోతలకు ముఖ్యంబులు. 1347

గీ. విష్ణుసంకీర్తనంబు గావించునట్టి, భాగవతులయనుజ్ఞను బడసి యున్న
తాసనంబునఁ గూర్చుండ నగును వక్త, యతని శుకదేవునిఁగ నెంచ నగును శ్రోత.

వ. సూర్యోదయంబు మొదలుకొని సార్ధత్రిప్రహరాంతంబువఱకును బఠనంబు కార్యంబు. మధ్యాహ్నంబున ఘటికాద్వయంబు విరామంబు గొనందగు. సప్తరాత్రంబును నుపవాసంబు గావించి శ్రవణంబు గావింపందగు. శక్తిలేనియెడల ఘృతపాయసంబునం గాని పయఃపానంబునం గాని ఫలాహారంబునం గాని యేకవారభుక్తిం గాని శ్రవణంబు గావింపనగు. సప్తాహవ్రతస్థులు వ్రతనియమంబులం గైకొనందగు. 1349

క. వినవలయు భాగవతమును, ధనపత్యులు మోక్షకాము లర్థవిహీనుల్
జనవశకాంక్షులు రుగ్ణులు, వనజాక్షునికేతనాధివాసాపేక్షుల్. 1350

క. శుకశాస్త్రశ్రవణంబున, సకలప్రతిబంధములును క్షయముం జెందున్
సకలాఘములును దొలఁగును, సుకరంబుగ నొందఁగలుగు శోకజయంబున్. 1351

వ. ఫలకాంక్షులు జన్మాష్టమీవ్రతింబునఁ గాంచవలె సప్తాహశ్రవణంబున కుద్యా
పనంబు గావింపవలయు. నిష్కాము లగుభక్తుల కుద్యాపనావశ్యకత లేదు.
సప్తాహయజ్ఞపరిసమాప్తియందు గ్రంథపూజయును వక్తృసమ్మానంబును గోభూహి
రణ్యాదిదానంబులును గావింపందగు. గృహస్థుండైనచో దశమస్కంధంబునందలి
ప్రతిశ్లోకంబునకును మధుపాయసఘృతతిలాన్నహవిర్ద్రవ్యంబులచేఁ గర్మశాంతికొఱకు
హోమంబు గావింపఁజను. హోమాశక్తుండైనఁ దత్ఫలప్రాప్తికై హోమద్రవ్య
దానంబు గావించి సర్వలోపనివారణార్థంబు విష్ణునామసహస్రపారాయణంబు చేసి
ద్వాదశబ్రాహ్మణులకు భోజనముం బెట్టవలయు. శక్తుండైనయెడల పలత్రయపరి
మితం బగుసువర్ణసింహంబును లిఖితభాగవతగ్రంథంబును బూజించి యాచార్యున
కర్పింపవలయు. విరక్తుండైనచో సప్తాహాపరదినంబున గీతాపఠనంబు గావింపవలయు.
కలియుగంబునఁ ద్రింశద్వర్షకాలంబు గడచినపిదప భాద్రపదశుద్ధనవమినాఁడు శుకుఁడు
పరీక్షిత్తునకును ద్విశతవర్షకాలంబు గడచినపిమ్మట నాషాఢశ్రావణశుక్లనవమీదినంబు
లందు గోకర్ణుండు బ్రాహ్మణులకును షడుత్తరత్రిశతవర్షకాలంబు గడచినతరువాత
కార్తికశుక్లనవమినాఁడు సనకాదులు నారదునకును సప్తాహవిధానంబున భాగవతకథ
వినిచి కృతార్థులం గావించిరి. 1352

క. శుకశాస్త్రముకంటెను వే, ఱొకమార్గము లేదు భవపయోధినిమగ్నుల్
సుకరముగఁ బార మొందఁగఁ, బ్రకటింపఁగ నేటి కింక బహుభాషణముల్. 1353

—: కాళిందీమాహాత్మ్యము :—

క. అని పలుకుటయును శౌనక, మునివర్యుఁడు పొంది హర్షమును సూత వినం
గను యమునామాహాత్మ్యము, జనియించెను వేడ్క చెప్పుమ సవిశేషముగన్.

వ. అని కోరుటయు సూతుం డాతని కిట్లనియె. 1355

సీ. తాపసోత్తమ మున్ను ధర్మజుం డొకనాఁడు, సౌరభికడ కేఁగి సవినయముగ
నొనరించి వందనంబును స్వామి విన నాకు, యమునామహత్త్వము నాశ గలిగె
ననవుడు సౌరభిమునివరుండు ప్రమోద, మొనయంగ నాతని కిట్టు లనియె
ధర్మజ విను మొకతఱిని బర్వతనార, దులు పోవుచును నభస్స్థలమునందుఁ

గీ. గాంచి ఖాండవవనము నక్కడను డిగ్గి, స్నాన మొనరించు చుండంగ జమునలోన
వేటకై శిబి వచ్చి యావిపినమునకు, నామునీంద్రులఁ గనుఁగొని యమునలోన. 1356

గీ. చలిపి స్నానంబు ధౌతవస్త్రములు వారు, కట్టుకొని వచ్చునందాఁక నట్టె నిలిచి
వారు తత్తీరమునకు జేరిన నంతఁ, దత్పదాంబుజమ్ములకు వందన మొనర్చి.

సీ. శమధనులార [illegible] బున, [illegible] బు [illegible] ముగను
[illegible]

నిచట నున్నవిశేష మేమియొ దయతోడఁ, దెలుపుఁడీ నన నాకుఁ దెలిసె వేడ్క-
యని వేఁడుటయు నిట్టు లనియె నారదుఁడు ఘ, నర వచించెదను సర్వమును వినుము

ఆ. మును హిరణ్యకశిపుఁ డనుదైత్యనాథుఁడు, త్రిదశులను జయించి దివముఁ గొనఁగ
నపుడు హరి నృసింహుఁడై వాని వధియించి, యిచ్చె మరల దివము వృత్రహునకు.

సీ. అంతట వృత్ర బృహస్పతికడ కేఁగి, సాష్టాంగవందన మాచరించి
యాచార్య తలఁచితి నధ్వరంబులు సేయ, నావహిల్లఁగ దృప్తి యచ్యుతునకుఁ
దత్క్రియాస్థానం బగుధామంబు నెఱిఁగింపు, మని వేఁడుటయు నిట్టు లనియె గురువు
కలదు పావనమైనఖాండవవన మిల, నట నుండె యమున పుణ్యస్రవంతి

గీ. తలఁచు నెడ దాని స్వర్గంబు గలుగు నచటఁ, దనువు విడిచిన బ్రహ్మపదంబు గలుగుఁ
దత్తటంబునఁ జేయు మధ్వరము లోదవ్వు, హరికి సంతృప్తి కగును నగు శుభంబు.

సీ. అని వచింపఁగ నింద్రుఁ డాహ్లాద మొదవంగ, నిచటికి సురలతో నేఁగుదెంచి
ఋత్విజులుగ వరియించి బ్రహ్మర్షుల, నారంభ మొనరించె నధ్వరంబు
నపుడు విష్ణువు బ్రహ్మహరులతోడను గూడి, యరుదేర వారికి హరిహయుండు
కావింపఁదగినట్టిగౌరవం బొనరించి, దతితనూభవునై దిదృక్షఁ జూచి

గీ. జలజలోచన మూఁడుమూర్తులును నీవె, విధియు హరుఁడును నీకంటె వేఱు గారు
స్ఫటికమునకు బహుత్వ మేర్పడినయట్లు, గలిగె నీకు నుపాధులవలన బహుత. 1360

గీ. కాష్ఠములలోన గూఢంబు గాఁగ నుండు, వహ్ని ఘర్షణమున వచ్చునట్లు పైకి
నఖిలభూతాంతరాత్ముండవై ననీవు, ప్రాప్తమగుదువు కేవలభక్తిచేత. 1361

క. వారు తరింపంగలిగిన, వా రీజగమంతయును నవాస్తవ మని ని
ర్ధారణము సేసికొని యె, వ్వారలు భజియించెదరొ భవత్పాదములన్. 1362

వ. అని సన్నుతించుటయు నమందానందంబు నొంది పుండరీకాక్షుం డి ట్లనియె. 1363

—: ఇంద్రప్రస్థమాహాత్మ్యము :—

సీ. శక్ర కోరికతోడఁ జలుపుటచే మున్ను, క్రతుశతంబును స్వర్గరాజ్య మొదవెఁ
గడఁగితి నేఁడు నిష్కామంబుగను జేయఁ, గ్రతువుల సంతృప్తి గలుగ నాకు
నచ్చెరియము నొంద నక్కఱలే దిందు, గురువగుటనుజేసి గురువు నీకు
సలుపుచు బహుయజ్ఞముల నిట్టి యందు ర, త్నప్రస్థముల నిమ్ము దక్షిణలుగ

ఆ. దాన నీస్థలంబు దాల్చు నింద్రప్రస్థ, మనెడిపేరు తావకాఖ్య వెలయ
సర్వయజ్ఞములను జలిపినవిమ్మటఁ, బ్రాప్తమగు మదీయపదము నీకు. 1364

సీ. స్రష్ట ప్రయాగతీర్థము నిల్పు మిచ్చోట, గంగాసరస్వతీసంగతము గ
గౌరీశ శివకాంచిఁ గాశి నిచ్చట నుంచి, యుమతోడ నీవును నుండు మిందె
బ్రహ్మాత్మభవులార భవదీయమహిమచేఁ, జలుపుఁ డిచ్చటఁ దీర్థస్తకంబు
నమరదేశ సృజింపుము నిగమోద్భేద, కం బనుపుణ్యతీర్థంబు నిచట

గీ. మునిఁగినంతనె త్వత్తీర్థమునఁ లభించుఁ, జదువకున్నను వేదముల్ శాస్త్రములును
బూర్వజన్మస్మృతియు నబ్బుఁ బూర్ణముగను, నేను ద్వారక నిచ్చోట నిలుపువాఁడ.

వ. నాద్వారకాపురంబున గోమతీసముద్రసంగమంబు గలుగు. మఱియును నే నిచ్చటఁ గోసలయును మధువనంబును బ్రతిష్ఠించి వానిలో రామకృష్ణనామంబులతోడ నవతరింతు. మఱియును నరనారాయణాస్పదం బగు బదర్యాశ్రమంబును హరిద్వారంబును బుష్కరంబును నైమిషారణ్యకాలంజరాద్రిసరస్వతీమహానదీతటంబులుం దుండుతీర్థంబు లన్నియును నిచ్చట నెలకొల్పువాఁడ. 1366

సీ. అని పల్కుటయును వెంటనె యుక్తకార్యంబు, లన్నియు జరిగె నత్యద్భుతముగ
శక్రుఁ డిచ్చోట నసంఖ్యాకమఖములఁ, జేసి వైకుంఠుఁడు చెప్పినట్లు
స్వర్ణయూపంబుల స్థాపించె నిచ్చోటు త, దాది యింద్రప్రస్థ మనఁగఁ బరగె
నధ్వరాంతమున బ్రాహ్మణులు వాసవదత్త, సత్కారములకు హర్షమును బొంది

గీ. యింద్రున కనుగ్రహించిరి యిలను బుట్టి, యవనిసురుఁడుగఁ దుదఁ దురీయాశ్రమంబుఁ
బడసి నిజతీర్థమును జొచ్చి పడిసి పూర్వ, జననసంస్మృతి మోక్షంబు నెనయునట్లు.

సీ. అంతట వాసవుం డరిగి స్వర్గమునకు, హరిచింతనాసక్తుఁ డగుచు నచటఁ
బాలించి యొకకొంతకాలంబు సురలను, దత్పుణ్య ముడుగంగఁ దత్క్షణంబ
ధరణిలో హస్తినపురమందు శివశర్మ, యనెడిబ్రాహ్మణునకు నాత్మజుఁడుగ
జనియించె సుముహూర్తమున నంత శివశర్మ, దైవజ్ఞుఁ డగుటఁ దద్భావ్య మెఱిఁగి

గీ. యాతనికి విష్ణుశర్మాహ్వయంబుఁ బెట్టి, యుక్తకాలంబున నొనర్చి యుపనయనము
ద్వాదశాబ్దంబువఱకు వేదములఁ జెప్పి, సాంగముగఁ బిమ్మటను వివాహంబు సేసె.

గీ. అంతటను విష్ణుశర్మ గృహస్థవిధుల, నాచరించుచుఁ దనసతియందు నొక్క
యాత్మజునిఁ గాంచి సంసారమందు విరతి, గల్గుటను దనజనకునికడకుఁ జేరి. 1369

సీ. తండ్రి స్వాధ్యాయసంతతుఁచేత ఋణద్వ, యంబు దీర్చెడిభాగ్య మబ్బె నాకు
సంసారసుఖములు జలబుద్బుదాభముల్, సక్తుఁడు గాఁ డండె సతము బుధుఁడు
హరితృప్తికై తీర్థయాత్ర గావించి స, న్న్యాసంబు గైకొని యంతమందుఁ
బ్రారబ్ధ ముండెడునంతదాఁకను నుండుఁ, దెలుచుచు హరి నొకతీర్థమందు

గీ. నాజ్ఞ యొసఁగుము పోయెద నని వచింప, విబుధుఁ డగుటను శివశర్మ విని తదుక్త
లెనయఁగను సంతసం బుంచి గృహభరంబుఁ, స్వద్వితీయాత్మజుఁ డగుసుశర్మ మీఁద

ఆ. విష్ణుశర్మతోడ వెడలిపోయి యొనర్చి, తీర్థయాత్ర జన్మసార్థకతకు
నేఁగుదెంచెఁ గడపు నీతీర్థమున కాత్మ, పుణ్యవశముచేత బుద్ధిపుట్ట. 1371

ఆ. అపుడు విష్ణుశర్మ యది చూచి పూర్వజ, న్మస్మరణము గలుగ విస్మయముగ
జనక నేను మున్ను శక్రుండ నై యిటఁ, జలిపినాఁడ భూరిసవనములను. 1372

సీ. యమునాతటంబునయందుఁ గానంబడు, స్వర్ణయూపములు మత్స్థాపితముల
స్రష్ట గంగాసరస్వతులతో నీస్థాన, మం దేర్పఱిచెఁ బ్రయాగ మదియె

భర్గుఁడు తత్పూర్వభాగంబునందు మో, క్షదము గా నుంచినకాశీ యదియె
తత్పశ్చిమముగను ధనుశ్శతకపంశతి, క్షమ నుగ్రకృతశివకాంచి యదియె
గీ. దానికి ధనుర్ద్వయీమితధాత్రియందుఁ, ద్రిపురహరకృతగోకర్ణతీర్థ మదియె
దానికి శరాసనశతిమానధరను, గృష్ణుఁ డుంచినద్వారకాక్షేత్ర మదియె. 1373
గీ. ద్వారకాక్షేత్రచాపసప్తతిమితోర్వి, యందు ద్రుమంబుఁ జతుర్భుజం డగుఁ నరుండు
కాశిలోన ద్విపంచాశదాశుగాస, మహిని జచ్చిన మరల జన్మంబు లేదు. 1374
వ. ద్వారకకుఁ బూర్వదిగ్భాగంబునం దష్టాదశధనుర్మితప్రదేశంబునందుఁ గోసలయును గోసలాపశ్చిమభాగంబున దశచాపప్రమాణదేశంబున మధువనంబును దాని కుత్తర భాగంబున నేకాదశధనుఃప్రదేశంబున బదర్యాశ్రమంబును దానికి దక్షిణంబుగాఁ ద్రింశద్ధనుఃప్రదేశంబున హరిద్వారంబును దానికి ద్వావింశచ్ఛాపసమాత్రభూభాగంబునఁ బుష్కర తీర్థంబును బ్రయాగంబునకుఁ బూర్వంబుగా నేకగవ్యూతిమాత్రప్రదేశంబున సప్తర్షుల సప్తతీర్థంబులును గలవు. కాశీతీర్థసప్తకంబులం దనేకపుణ్యతీర్థంబులు గలవు. ప్రయాగంబునకుఁ బశ్చిమంబుగా నేకగవ్యూతిమాత్రప్రదేశంబున బృహస్పతిస్థాపితం బగు నిగమోద్బోధకతీర్థంబు గలదు. కాళిందికిఁ బూర్వపశ్చిమభాగంబులం దేకయోజన విస్తృతియును దక్షిణభాగంబున యోజనచతుష్టయవిస్తృతియును నింద్రప్రస్థంబునకు మర్యాదగా మహర్షులచే నేర్పఱుపఁబడియె. మత్కృతయజ్ఞంబులందు నేను బ్రాహ్మణోత్తములకు రత్నప్రస్థంబు లొసంగుటచే నీస్థానం బింద్రప్రస్థనామముం బడసి పుణ్య తీర్థం బయ్యె. అమ్మహాత్మ్యంబు నా కిచ్చోటఁ బూర్వజన్మస్మృతి చేకూరునట్లును దనుత్యాగం బగునట్లును హరిపదంబు జెందంగలుగునట్లును ననుగ్రహించుటం జేసి నేను నాపూర్వవృత్తాంతంబు నెఱుంగంగలిగితి. నిగమోద్బోధకంబునందు స్నానంబు గావించితి వేని సర్వంబును విదితం బగు నని చెప్పుటయును శివశర్మ కౌతుకంబునఁ దత్తీర్థంబునందు మునుంగ నుద్యమించుచుండ భీతుండై పరువెత్తుకొనివచ్చునొక భిల్లుండును వానివెంటంబడి గర్జించుచు నరుదెంచునొక్కసింహంబునుం గానంబడియె.
సీ. అప్పుడు వడఁకుచు నాశివశర్మయు, నావిష్ణుశర్మయు నాశ లుడిగి
యెట్లో తటుక్కున నెక్కిరి తత్తట, సంస్థితం బగునొక శాఖిమీఁద
నంతట నాభిల్లుఁ డటకు వచ్చెడునంత, లోన సింహము దూఁకి వానిఁ బట్టె
నపుడు వాఁ డుడిగి ప్రాణాశ నెట్టులో దానిఁ, బొడిచి కుంతమునఁ దాఁ బడియె భువిని
గీ. కుంతఘాతంబునకు బ్రీల గుండె సింహ, ముడిగె నసువుల వాఁడును ముడిసె నంత
భిల్లునకు సింహమునకుఁ బ్రాప్తించె దివ్య, దేహములు పూర్వజన్మస్మృతియును గలిగె.
వ. ఆసమయంబున విష్ణుభటులు దివ్యవిమానంబులతోడఁ దదంతికంబునకు విచ్చేసి విమానంబుల నెక్కుఁ డని వేఁడుటయు నాభిల్లసింహంబులు వారలం జూచి. 1377
సీ. హరిభటులార పాపాత్ముల మగుమాకు, నీదివ్యదేహంబు లేల కలిగెఁ
బూర్వజన్మజ్ఞానమును నెట్లు చేకూరె, వినిపింపుఁ డని వేఁడ విష్ణుభటులు

కని వారి నీతీర్థమునఁ జచ్చుటనుజేసి, ప్రాప్తించె మీ కమహత్త్వ మెల్ల
నిందు ప్రమదవనవారి కెల్ల నీమహిమంబు, సమకూరెఁ గరుణించె శౌరి మున్ను
గీ. శీఘ్రముగ రండు మా ఘనసేవచేయు, సమయ మయ్యెడి నన వారు ప్రమద మొదవ
నెక్కి దివ్యవిమానంబు లేఁగి విష్ణు, పురమునకుఁ జేరి రాశ్చర్యకరము గాఁగ. 1378
గీ. అవి పిలుచుగొని విస్మయ మావహిల్లఁ, చంద్రికయు సుతుఁడు దిగిరి పాదపమునుండి
యంత శివశర్మ తత్తీర్థమందు మునిఁగి, సలిపి సంధ్యాదివిధులను సక్రమముగ. 1379
వ. తత్తీర్థస్నానంబునఁ బూర్వజన్మస్మృతి కలుగుటంజేసి యచ్చెరువుపాటొందుచుఁ దత్తీ
రంబునం దుపవిష్టుండై విష్ణుశర్మం గాంచి యి ట్లనియె. 1380
గీ. తనయ నీమాట తథ్యంబ మునిఁగినంత, మాత్రమున నిందుఁ బూర్వజన్మప్రవృత్తి
యంతయును గోచరం బయ్యె నద్భుతముగ, వినుము సర్వంబు వినిచెద విశదముగను.
సీ. పూర్వము భూతలంబున నుండెఁ గాన్యకుబ్జంబు నాఁగను నొక్కపట్టనంబు
దానిలో శరభాభిధానంబువను నొక్క, యారవ్యుఁ డుండె సత్పుత్త్రముండు
వార్ధకం బొదవ నావైశ్యుండు చింతింపఁ, దొడఁగెఁ బుత్త్రులు లేమి కెడఁదలోన
నటు లుండ నొక్కనాఁ డతనియింటికి వచ్చె, దేవలుం డనుయోగి దైవికముగ
గీ. నపుడు శరభుండు యోగి కత్యాదరమునఁ, బూజ గావించి తనచిత్తమునఁ గలట్టి
చింత యెఱిఁగింప నమ్మౌని కొంతతడవు, ధ్యాన మొనరించి సర్వంబుఁ దా గ్రహించి.
సీ. ఆర్య చెప్పెద విను మంతియు నొకనాఁడు, త్వత్పత్ని సుతవాంఛ దనర మదినిఁ
జని చండికాలయంబునకుఁ బార్వతి భవ, త్కరుణచేతను నాకు గర్భ మైన
నుత్సవంబును నీకు నొనరింతు నధికమై, భవముతోడను భవద్భవనమందు
నని మ్రొక్కి యింటికిఁ జనుదేర నామాస, మందె యామెకు గర్భమయ్యె నంత
గీ. నామె నీకడ కేతెంచి ప్రాణనాథ, గౌరికారుణ్యమున నాకు గర్భమయ్యెఁ
గాన నామెకు నుత్సవం బేను జరుప, వలయును దదాలయంబున నలర దేవి. 1383
సీ. అని తెల్పుటయును సత్యానందమును బొంది, నీ వాయమను గాంచి నీరజాక్షి
పరికరంబుల నెల్లఁ బనిచి నీసఖులచే, జరిగింపు మంబికోత్సవము నచట
ననవుడు నాయింతి తనసఖులను బంప, వా రేఁగి చండికాగారమునకు
జరిపి శర్వాణి కుత్సవమును జనుదెంచి, తెలిపి రావార్త నీచెలికి నీకు
గీ. వారు వచ్చినతరువాత వారిసేవ, కాత్మలో గౌరి సంతృప్తి నంద కునికి
నెఱిఁగి తద్భృత్య విజయ తా నిట్టు లనియెఁ, దల్లి సంతృప్తిఁగొలిపెనె తత్సపర్య.
వ. అని సవినయంబుగా నడుగుటయు శర్వాణి యామె కి ట్లనియె. 1385
సీ. విజయ చెప్పెద నీకు వినుము వైశ్యాంగన, నిజసఖీముఖమున నేఁడు నాకు
జరిగించినట్టియుత్సవ మెల్ల వ్యర్థంబ, దానఁ దద్గర్భపాతంబు గలుగుఁ
బరమాస్తికృత మైనబలి గాదు మాదృగు, త్తమదేవతాతృప్తిదాయకంబు
నావుడు విజయ ఖిన్నస్వాంత యై దేవి, యటు లైన నామె కె ట్లగు శుభంబు,

గీ. కనికరముతోడ నచియింపు మనుచుఁ జేటి, యామె యైనను దత్పుత్రి యైన లేక
తన్నియుక్తద్విజుం డైనఁ దగుసపర్య, చేయునెడ సేమమగు నని చెప్పె గౌరి.

గీ. ఆమె శాపంబుఁ దెలియమి నయ్యె నింత, కాల మీరీతిఁ జరింపఁ గారణంబు
కాన నిపు డేఁగి మీరలు గౌరికడకు, సేవ గావింపుఁ డగు నిష్టసిద్ధి మీకు. 1387

గీ. మును వసిష్ఠప్రబోధంబునను దిలీపుఁ, డర్చన యొనర్చి నందిని కతివతోడఁ
బడసెఁ బుత్రుని నట్టులె పడయఁగలవు, సుతుని నర్చించి యుమను నీసుదతితోడ.

క. అని వినుచుటయును శరభుఁడు, మనమున సంతోష మొంది మహాసేంద్ర వసం
గను వేడుక గల్గె దిలీ, పునిచరితము చెప్పుము సాంతముగ నా కనియెన్. 1389

—: దిలీపచరిత్రకథనము —

సీ. అనుడు దేవలుఁ డిట్టు లనియె వణిగ్వర, మహిని వైవస్వతమనుకులమున
జనియించెను దిలీపుఁ డనుతేఁడు స్వాయంభు, వ మనువంశంబున వజ్రవోలె
వజ్రికి శచివోలె వానికి మగధేశ, తనయ సుదక్షిణ దారయయ్యెఁ
గోసలాధీశుఁడై కువలయం బెల్లను, రక్షింపఁ దొడఁగె ధర్మమున నతఁడు

గీ. చనఁగ బహుకాల మావిధంబున నె యొక్క, తనయుఁ డేనియు జన్మింప కనికి మదిని
చింత యేర్పడ నొకనాఁడు కాంతతోడఁ, జని వసిష్ఠాశ్రమమున కాజనవిభుఁడు. 1390

సీ. ఒనరించి వందనంబును వసిష్ఠునకుఁ ద, త్సంభాషితుం డయి సముచితముగ
గురువర యేలితి ధరణి నేకాతప, త్రముగఁ జేసితి సప్తతంతువులను
సంతృప్తిపఱిచితి తెస్మాసురులను సన్న, దానగోభూస్వర్ణదానములను
దీనులఁ బోషించితిని గోశమును బెంచి, తిని ధర్మసంభృతధనముచేతఁ

గీ. ప్రచురముగ సత్రములను నారామములను, జెఱువులను బావులను బ్రతిష్ఠించినాఁడ
సర్వలోకసుఖంబె మత్సౌఖ్యముగను, దలఁచి లోపంబు లేకుండ మెలఁగినాఁడ. 1391

ఆ. కాని నాకు సుతుఁడు లేనిలోపముమాత్ర, మఖిలసౌఖ్యములను నడఁగఁద్రొక్కె
దాన జీవితంబుపై నాశయును దగ్గె, నేమి చేయఁదగునొ యింకఁ జెపుమ. 1392

క. అనుడు వసిష్ఠుఁడు కనికర, మెనయఁగ మదిలోన దివ్యదృష్టిని సర్వం
బును గనుఁగొని యాతని కీ, ట్లనియెను రాజేంద్ర విషయ మంతయుఁ దెలిసెన్.

సీ. మును నీవు పాకశాసనునియొద్దకుఁ బోయి, సల్లాప మొనరించుసమయమందు
జ్ఞప్తికి రా ఋతుస్నాత యైనత్వదీయ, పత్ని శీఘ్రంబుగా బయలుదేఱి
వచ్చుచుండఁగ నిజావసథంబునకు మార్గ, మునఁ గల్పపాదపమూలమందు
శయనించి యుండంగ స్వర్గధేనువు దాని, కాచరింపక ప్రణామాదివిధుల

గీ. నరుగుదెంచితి వద్దాన నది మదీయ, సంతతిని నీవు సేవింపనంతవఱకు
నుండెదవుగాక పుత్రహీనుండ వగుచు, నని శపించె జనింప లో నాగ్రహంబు. 1394

గీ. కాన నిప్పుడు తత్పుత్రికాతనూజ, యైననందినికి సపర్య యాచరించి
శాపముక్తుండ వై కీర్తిశాలి యైన, సుతునిఁ బడయుము వంశవిస్తృతి ఘటిల్ల.

క. అని పలుకుచుండఁగనె నం, దిని వచ్చె వనంబునుండి దిగ్గున శుభసూ
చనముగ వత్సస్నేహం, బునఁ బొదుగుననుండి పాలు పొటపొటఁ గురియన్. 1396

సీ. అపుడు వసిష్ఠుఁ డిట్లనియె రాజ స్మరించి, నంతనె నందిని యరుగుదెంచె
దీనిచేఁ గార్యసిద్ధి నిక్కము నీవు, చెందెదు లే డెందు సందియంబు
సేవింపు మిష్టానిచెంతనె యుండి యె, ప్పుడును బ్రమాదంబుఁ బొందకుండ
నను డిలీపుఁ డమ్మునియానతిని దదా, శ్రమమునందె వసించి చానతోడ

గీ. నవలినాఁట నుషఃకాలమందు లేచి, జాయయును దాను వత్సద్వితీయ యైన
నందినీధేనువునకు నానంద మొదవఁ, బూజఁ గావించిరి సువర్ణపుష్పములను. 1397

సీ. అంతట నందిని యడవికిఁ బోవంగ, బయలుదేఱఁగఁ జాపబాణములను
గేల డిలీపుఁడు దాలిచి తత్పృష్ఠ, భాగంబునను ఛాయపగిది నుండి
యది చనఁ దా నేఁగు నది మేయుచుండ ఘా, సముఁ దినఁ గందమూలములఁ దాను
శయనింప నది తరుచ్ఛాయఁ దాఁ గూర్చుండుఁ, ద్రావఁ దోయము నీరు ద్రాగుఁ దాను

గీ. సమయము నెఱింగి పెట్టు ఘాసమును గోకుఁ, బోవఁ గండూతి దంశముల్ పోవఁద్రోలుఁ
గుడుచుఁ జెమ్మట వలువచేఁ గిడుగు మేను, సేవకుఁడు వోలెఁ బరిచర్య చేసె నతఁడు.

ఆ. అట్లు ప్రొద్దు గ్రుంకు నందాఁక నట నుండి, ధేను వంత బయలుదేఱ నతఁడు
దానివెంట వచ్చెఁ దత్ఖురోద్ధూతరజః, కణపవిత్రితాత్మకాయుఁ డగుచు. 1399

గీ. అంత నా నందిని తదాశ్రమాంతికమున, కేఁగుదేర సుదక్షిణ యెదురు వచ్చి
ప్రణతి గావించి సలిపి యర్చనము దాని, కెదుట నిలువంగఁ గేలుదోయిని మొగిడ్చి.

గీ. అపుడు నందిని సంతోష మామతిల్ల, నాశ్రమంబుఁ బ్రవేశించె నంత దాని
వెంట నాదంపతులు వచ్చి వివిధగతులఁ, జలిపి రాగోవునకుఁ బరిచర్య లేయి. 1401

వ. ఆవిధంబున నేకవింశతిదినంబులు గడవ ద్వావింశదినంబున నందిని వనంబున యథాపూర్వంబుగాఁ దిరుగుచు భూపతిభావంబు నెఱుంగం దలంచి హిమవద్గుహాంతికంబునకుం జనియె. 1402

సీ. అంతటఁ దద్గుహాభ్యంతరముననుండి, యొకసింహ మేతెంచి యుద్భటముగ
నందినిపైఁ బడ నరనాథుఁ డది చూచి, సంభ్రమంబును బొంది స్వాంతమందు
దానిఁ గూల్పఁదలంచి తనదక్షిణకరంబు, నిషుధిలోపలఁ జొన్పి యిషువు లాగి
చాపంబునను దాని సంధించి జ్యాకర్ష, ణము చేయుచుండెడిసమయమందు

గీ. స్తంభితం బయ్యె హస్త మద్దాన నేఁడు, విడువ శరము నశక్తుఁడై విస్మయంబుఁ
జెందుచుండంగ నతని నీక్షించి క్రూర, దృష్టితోడను నాసింహ మిట్టు లనియె. 1403

సీ. వీర దిలీప నీవీర్యంబు నెఱుఁగుదు, రవివంశజుం డై నప్రభుఁడ వీవు
కుంభోదరుం డనుశంభుదాసుఁడ నేను, దధి నున్న యీదేవదారుతరువు

పాలింపఁబడుచుండఁ బార్వతిచేతఁ బు, త్రప్రేమమున నొక్కతరుణమందు
నిట కొక్కసామజం బేతెంచి కటమున, రాయంగ దీని చర్మంబు వాసె
గీ. నది కనుంగొని పార్వతి యప్పుడు నన్ను, సింహముగఁ జేసి దీని రక్షించు చుండు
మిటకు వచ్చినజంతువు నెరగఁ గొనుచు, నని యొసంగెను నాజ్ఞ చే నట్ల యుంటి.
ఉ. కావున నన్నుఁ గూల్పఁగను గావు సమర్థుఁడ వీవు నైన మీ
గోవును నేఁడు నాకు నొసగూర్చెను భక్ష్యము గాఁగఁ బొమ్ము నీ
త్రోవను నీవు ప్రాణములతోడను మృత్యుముఖచ్యుతుండ వై
నావుడు నానరేంద్రుఁడు వినమ్రతతోడను దాని కిట్లనున్. 1405
సీ. మృగరాజ సర్వజ్ఞభృత్యుండ వగునీకుఁ, దెలియనిధర్మ మెందులను లేదు
గోబ్రాహ్మణుల కొదఁగూడునప్పుడు ప్రాణ, హాని యుపేక్షింప నగునె దాని
వాత్సల్యమున దీని వదలి భుజింపుము, మద్దేహమున నున్నమాంస మెల్ల
నపకీర్తిమలిన మైనట్టియీమేనితో, బ్రదుకంగఁజాల భూభారముగను
గీ. చేకుఱదు దీన ధర్మవిచ్ఛిత్తి నీకుఁ, బ్రాప్త మగు భోజనంబును దృప్తిదీర
నాకును లభించు నుత్తమలోకవసతి, పాయుటను గోనిమిత్తంబు ప్రాణములను.
క. అని వేఁడుటయును సింహము, విని యూరక యుండ ఱేఁడు వెంటనె హర్షం
బున దానియొద్దకుం జని, తనశీర్షము నుంచె నరగఁ దద్వక్త్రమునన్. 1407
ఆ. అపుడు పుష్పవర్ష మంతరిక్షమునుండి, కురిసె దుందుభులును మొరసె దివిని
జైమినీ బడియెఁ బుత్ర జపింపు మనుమాట, యంత నృపుఁడు చూచి యట్టు లిట్లు.
క. కనఁబడక యుండుటను నెం, దును హర్యక్షంబు విస్మితుం డగుచుండం
గను మదిని మనుజభాషా, మున నందిని యిట్టు లనియె ముద మొదవంగన్.
క. జనవర నీభావంబున్, గనుఁగొన నే నిట్లు మాయ కల్పించి భవ
న్మనమునఁ గలధర్మాగ్రహా, మునకుం బొందితిఁ బ్రమోదమును బూర్ణముగన్.
క. వర మిచ్చెదఁ గోరుము స, త్వరముగ ననుటయు దిలీపధాత్రీంద్రుఁడు త
చ్చరణముల కెరఁగి యన్వయ, కరుఁ డగుపుత్రుని వరంబుగా ని మ్మనియెన్. 1411
సీ. అంత నందిని యట్లె యగుఁగాక యని పల్కి, యూరకుండుటయును నుల్ల మలర
జనవల్లభుం డిట్టు లనియెఁ దల్లి త్వదీయ, వాక్యసుధారసాస్వాదమునను
సంతర్పితుండ నైతి సర్వంబు సమకూరె, నీదయాదృష్టిచే నేఁడు నాకు
ధన్యుండ నైతిని ద్వత్సపర్యను విశ్వ, జనపూజ్యవిద్యచే జడుఁడువోలె
గీ. నమరధేనుప్రదత్తశాపమును నాకు, వరముగా నయ్యె లేకున్నఁ బరమపూజ్య
రాల వగునిన్నుఁ గొల్చుభాగ్యమును బుత్ర,లాభమును బొందుయోగంబు లబ్ధ మగునె.
క. అనవుడుఁ దదుక్తులకు నా, నన ముత్ఫుల్లంబు గాఁగ నందిని శీఘ్రం
బున వచ్చె నాశ్రమమునకు, జననాథుఁడు దానివెంటఁ జనుదేరంగన్. 1413

క. అపుడు సుదక్షిణ దానికి, నపచితిఁ గావించెఁ బూర్వవృత్తమెల్ల యాత్మన్
నృపుఁడు గతవిషయమును వి, న్నప మొనరింపఁగ వసిష్ఠునకు నెంచి మదిన్. 1414

సీ. తనపత్నితోఁడను జని వసిష్ఠునిపాద, పద్మంబులకు మ్రొక్కి భక్తితోడ
నిలువంగఁబడుటయుఁ దిలకించి వారల, ముఖవికాసంబు సమ్మునివరుండు
గ్రహియించి సర్వంబు తన్మాత్రలాభిప కార్య, సిద్ధి యయ్యెనె నాఁగ క్షితివరుండు
జరిగినదంతయు సక్రమంబుగఁ జెప్పి, యిది యంతయును భవత్కృపయె యనియె

గీ. నంతట వసిష్ఠుఁ డతనిధన్యతను బొగడి, యానతిచ్చెఁ బుత్రుఁ డగు నని యరుగ నపుడు
ప్రణతి యొనరించి గురుపాదపద్మములకుఁ, జనియెను దిలీపుఁ డంగనాసహితుఁ డగుచు.

వ. అంత సమ్మాసంబునంద సుదక్షిణాదేవి యంతర్వత్నియై దశమమాసంబున నొక్క
సుముహూర్తంబున వంశవర్ధనుం డగురఘువును గనియె నని చెప్పి చనియె.

సీ. అంతట శరభుఁ డత్యంతహర్షము నొంది, కైకొని పూజోపకరణములను
జని చండికాలయంబునకు నఁగనతోడ, నంబకు దయగల్గునంతవఱకు
సంకల్ప మొనరించి సలుపంగఁ దత్సేవ, నొనరింపఁ దొడఁగె దమహోత్సవముల
నట్లు సప్తదినంబు లరుగంగ నారాత్రి, ప్రత్యక్షమై దేవి ప్రమద మొదవ

గీ. వత్స భువిలోన ఖాండవవనమునందు, నలరెడిని నిగమోద్బోధకాఖ్యతీర్థ
మందు సుతవాంఛతో స్నాన మాచరింపు, మీవు సతితోడఁ గల్గు నీ కిష్టసిద్ధి.

క. మును నేను బుత్రవాంఛను, మునుఁగంగను సప్తదివసములు నియమముతో
డను నిగమోద్బోధకమున, జనియించెను శీఘ్రముగనె స్కందుఁడు నాకున్.

క. అని చెప్పి యదృశ్యత్వం, బును జెందఁగ శరభుఁ డిటకు మోదముతోడన్
జనుదెంచి సతీయుతముగ, మునిఁగి యిచట సప్తదివసములు నియమముతోన్.

గీ. చనియె నింటికి సుతలాభసమ్మదమున, నంతటను నెలలోపల నతనిసతికి
గర్భమై నవమాసముల్ గడచుటయును, జననమైతిని దశమమాసమున నేను.

వ. ఈవృత్తాంతం బంతయును దశాబ్దవయస్కుండ నగునాకు నాతండ్రి వచియించె.

ఆ. అవలఁ గొంతకాల మరుగంగ మాతండ్రి, నన్నుఁ బిలిచి యొక్కనాఁడు వత్స
విరతి గల్గె నాకు విషయంబులం దింక, నిలువఁజాల నింట నిమిష మేని. 1422

క. హరిచరణంబులఁ గొలిచెడి, పురుషుఁడు విడనాడి కామముల నెల్ల నిరం
తరమును సంతుష్టుండై, తిరుగుచుఁ దీర్థములలోన దేహము విడుచున్. 1423

ఆ. పూర్వకృతములైన పుణ్యపాపములచే, సంభవించుసుఖవిషాదములను
ననుభవించుచును నిరభిలాషముగ జ్ఞాని, కొలుచు హరిని మేను దొలఁగువఱకు.

గీ. చేకుఱదొ యెంతదాఁకను జిత్సుఖంబు, వృద్ధి గను నంతదాఁక నె విషయవాంఛ
సమకుఱదొ యెంతదాఁకను నమృతలబ్ధి, యభిరుచి జనించుఁ దక్రమునం దంతవఱకె.

వ. విహితకర్మంబులు ఫలకాంక్షచేఁ గావించుట ప్రవృత్తి యనియు విహితకర్మంబు
లాచరించుచుఁ దత్ఫలంబు నీశ్వరున కర్పించుట నివృత్తి యనియు శాస్త్రంబులందుఁ

చెప్పఁబడియె. ఈశ్వరార్పణంబుగా నాచరింపఁబడిన సత్కర్మంబులు సిద్ధబీజంబులుంబోలె
నంకురింపకుండు. కర్మలయంబె మోక్షంబు. కర్మక్షేత్రము భారతంబు. 1426

గీ. కాన నే నీశ్వరప్రీతికరము గాఁగఁ, జలుపుచుండి నిర్మలాంతరంగమున నిట్టు
జలిపి తీర్థాటనంబు సత్సంగ మొంది, క్రమముగ నొకదినంబు భవామయము బాప.

వ. అని నుడువుటయు నాజనకుండు నే నిట్లంటి. 1428

సీ. తండ్రి స్మరించినంతనె సర్వపాపముల్, శమియింపఁజేయు గంగాదేవియు
స్పర్శంబుననె త్రివిష్టపము బట్టి సమ్రాజ్య, సౌఖ్యప్రదంబైన గోదావరియు
స్నానమాత్రమునను సర్వకర్మక్షయం, బొసఁగించి మోక్షంబు నొసఁగునదియు
ముక్తికాములచేతఁ భుక్తికాములచేత, నిరతము సేవింపఁబడునదియును

గీ. త్రిభువనములఁ బవిత్రీకరించునదియు, నస్మదావాసభూమి కౌత్తరమైనదియును
నైన భాగీరథిని విడనాడి యితర, పుణ్యతీర్థంబులకు నీవు పోవ నేల. 1429

గీ. ఎవనియస్థులు గంగలో నెంతవఱకుఁ, బడియుండులు నన్నివత్సరములు
నంతవఱకును వాఁడు పాపాత్ముఁ డైన, నరకలోకంబులను నెల్లఁ బరిహరించి. 1430

గీ. కాయము దొఱఁగునెడల గంగాజలంబు, నందు నేనియుఁ బత్త్రమందు నేని
ప్రాప్త మగుబ్రహ్మపదము తిర్యక్కులకును, నట్టిగంగను విడనాడ నగునె నీకు. 1431

సీ. అనవుడు నాతండ్రి విని మదీయోక్తుల, నెల్లను గిడుచుఁ దా నిట్టు లనియె
వినుము వత్స వచింతు విశదంబుగను నీకు, ధరణిపైసర్వతీర్థములకెంచె
ఘన మైనతీర్థంబు కాళింది యని సూతుఁ, డెన్నిమాఱులు వచియింప వింటి
ననవుడుఁ దండ్రివాక్యము నెదలను దాల్చి, గౌరవంబునను నే నూరకుంటి

గీ. నంత మాతండ్రి సర్వతీర్థాటనంబు, చేసి యరుదెంచి తుదకు నీక్షేత్రమునకుఁ
జలుపుచును ననుదినమును స్నాన మొనర్చుచుఁ,దలఁచుచును మాధవునిఁ గొన్నినెలలు గడపి.

వ. ఒకనాఁడు దైవికంబుగా దారుణజ్వరాభిభూతుండై తద్బాధచేఁ జేష్ట లుడిగి కొంత
కాలంబునకుఁ దెలివి రా నిట్లు తనలోఁ జింతింపం దొడంగె. 1433

ఉ. అక్కట దిక్కు లేనిగతి యయ్యెను నా కిఁకఁ డేమి చేయుదుఁ
జిక్కు ఘటిల్లె నాసుతుఁడు చెప్పినమాటలు త్రోసిపుచ్చి నే
నిక్కడ కేఁగుదెంచితిని నీ యవివేకముచేత నింతకుఁ
నక్కలపాలు గా విధి యొనర్చెనొ యేమొ మదీయదేహముఁ. 1434

క. ఈ సమయంబున మదగ, మ్యాసంగమపాపమునకుఁ బ్రాయశ్చిత్తం
బాసమెయింం జేయింపఁడె, నాసుతునిసమక్షమందు నాతను వుచ్చఁ. 1435

క. అని బహువిధములఁ జిత్తం, బున వగచుచు లోచనములు మూఁతపడఁగ ను
డినతఱిని నొక్కపాంథుఁడు, చనుదెంచి తదుటజమునకు సత్వరరీతిఁ. 1436

క. కనుఁగొని మాతండ్రిని వం, దనముం గావించి మునివతంసమ సాయం
తనవేళను నిద్రింపఁగఁ, జనునె భవాదృశుల కని ప్రసంగింపంగఁ. 1437

సీ. అది విని మాతండ్రి యతియత్నమునఁ గన్గల్, నెఱిచి పాంథునిమోము తేఱి చూచి
తనగాథ యెల్ల నాతనికి నెఱింగించి, తండ్రి నీ కెత్తు నాబ్రదవిం మెల్లఁ
గొనిపొమ్ము నాగృహంబున కని ప్రార్థించి, మునుముందుగాఁ గొంత ధనము నొసఁగఁ
గొని పాంథుఁ డాధనంబును దానిలోఁ గొంత, హరియించి మిగిలినయర్థమునను
గీ. యాప్యయానంబు మోచెడియట్టివారిఁ, దోడుకొని వచ్చి నాతండ్రిఁ దోడుపట్టి
పండుకొనఁబెట్టి శిబికలోపలను దాల్చి, కరమునందు నదస్థ్రకమలఘటము. 1438
క. దాహ మగునపుడు శిబికా, వాహకులకు మత్పితకును స్వకులవారిన్
దాహము దీర్చుచుఁ దానిన్, దాహము గాఁ దజ్జలంబుఁ ద్రావుచు నడుమన్. 1339
వ. ఆతీర్థంబునుండి కాన్యకుబ్జదేశంబునకుఁ బయనమై శిబికావాహకులు తనవెంట నడువఁ
దాను ముందు నడుచుచు నొకకాననమార్గంబున నేగు చుండ. 1440
క. వికటుం డనియెడిరాక్షసుఁ, డొకఁ డపు డేతెంచి మిగుల నుగ్రుండై శి
బికులను బాంధునిఁ గూలిచి, తెకె తేరఁగఁ ద్రావి తద్రుధిర మెల్లఁ దుదిన్. 1441
సీ. ఆమయగ్రస్తుఁ డై నట్టినాతండ్రిని, భక్షింప నెంచి తత్పార్శ్వమందుఁ
దిలకించి తీర్థాంబుకలశంబు నది కొని, దానిలోనిజలంబుఁ ద్రావి కొంత
తత్క్షణంబునయందె తినకు నచ్చెరియంబు, సంతోషమును గల్గ స్వాంతమందు
స్వప్రాగ్జనిస్మృతి సంఘటిల్లుటయును, ద్యజియించి యాత్మీయదౌష్ట్య మెల్లఁ
గీ. గాంచి నాతండ్రిని మహాత్మ కరుణతోడఁ, జెప్పు మెవఁడవో నీవు నాచేతఁ గూల్పఁ
బడినవీ రెల్ల నెవరో యీపాత్రమందు, నేరుపడియున్నపానీయ మెక్కడిదియొ. 1442
సీ. అనుడు నాతండ్రి యి ట్లనియె రాత్రించర, ప్రవర నై శ్యాన్వయభవుఁడ నేను
శరభుం డనెడివాఁడ జ్వరబాధచేత నేఁ, గుచు నుంటి నాకాన్యకుబ్జమునకు
నితఁడు పాంథుఁడు నాకు హితుఁడు వీరు మదీయ, శిబికాధరులు విధిచేత నీకు
నర్పింపఁబడిరి భోజ్యంబుగా నీనాఁడు, తెలిపెద విను మింక సలిలవార్త
గీ. యీజలము ఖాండవంబునఁ దేజరిల్లు, యమునదరిని హరిప్రస్థ మనెడిపుణ్య
తీర్థమున నుండుగిప్పతితీర్థజలము, ప్రాగ్జనిస్మృతి జనియించుఁ ద్రావ దీని. 1443
క. త్రావితివి నీవు దీనిం, గావున నేకారణమునఁ గ్రవ్యాదుఁడ వై
యావిర్భవించినాఁడవొ, కావింపుము శ్రుతము నాకుఁ గల దిచ్ఛ వినన్. 1444
వ. అని యడుగుటయు నారాక్షసుండు సవినయంబుగా మాజనకున కి ట్లనియె. 1445
సీ. పుణ్యాత్మ వినుము నాపూర్వవృత్తాంతంబు, తెలియఁజేసెద నీకుఁ దేటపడఁగ
భూతలంబున మున్ను పుణ్యాలభ్యం బైన, భూసురాన్వయమునఁ బుట్టి నేను
క్షితిసురధర్మవర్జితుఁడ నై తిరుగుచు, స్వచ్ఛందముగను దుర్జనులతోడఁ
బితృపితామహసమార్జిత మైనధన మెల్ల, వ్యయము సేయుచు నుండ వ్యర్థముగను
గీ. నపుడు నాతండ్రి మద్విషయంబు నెల్ల, క్ష్మాపతికిఁ జెల్పి నన్ను గ్రామంబునుండి
వెడలఁగొట్టింప నాయూరు విడచిపెట్టి, యెట్లొ గ్రామాంతరమునకు నేఁగి నేను. 1446

గీ. అచట నివసించి నిస్స్వేచ్ఛ నైనకతన, బిచ్చ మెత్తుచు నుండంగఁ బిలిచి నన్ను
దేవకుం డనుద్విజుఁ డొకదినమునందు, మత్పితృపితామహాదినామముల నడిగె. 1447

ఉ. అంతట నేను వారలసమాహ్వయముల్ వచియింప నాతఁ డ
త్యంతము గౌరవించి నను దత్ప్రథితిన్ గని యుండెపట్టినే
మంతుఁడు గాన నిల్పె నిజమందిరమందె లదాసిగాఁగ నే
సంతస మొప్పఁగా నతనిసద్మమునన్ నివసించి మెక్కుచున్. 1448

సీ. అతఁ డొకనాఁడు గ్రామాంతరంబున కేఁగ, నానాఁట రేయిఁ గామాంధ్యమునను
దద్భామినిని బలాత్కారంబునను బొంద, నామె సాధ్వీమణి యగుటఁజేసి
గరళంబు ద్రావి తత్కాలంబునను చచ్చె, నది గాంచి నేను భయంబువలన
నెటకేని పోవంగ నెంచి త్రోవంబడి, పరువెత్తుచుండ దావ్యటులు చూచి

గీ. తఱిమికొని వచ్చి నొంగ యటంచలంపుత్తోడఁ, బట్టి నన్నుఁ గొట్టి చంపిరి సాస మవల
యంతటను దండధరభటు లరుగుదెంచి, నన్నుఁ గొనిపోయి యమయాతనలను గుడుప.

వ. తత్తీవ్రయాతనాక్లేశంబు షష్టిసహస్రవర్షంబులు నే ననుభవించి శేషించినపాపంబున
రాక్షసుండ నై జన్మించి శతవర్షంబులు నీచవృత్తిచేఁ గడపితి. 1450

గీ. ఇపుడు నా కిట్టిసంవేదో మేర్పడంగఁ, గారణం బయ్యె నీతీర్థకలశజలమె
యిది తటస్థించుటకుఁ గూడ హేతు వొండు, కలదు వినుమది నీవు నేఁ దెలుపువాఁడ.

సీ. మున్ను నే నొకజన్మమున హరివాసర, వ్రతము సత్సంగంబువలనఁ జేసి
ద్వాదశీదినమున నోదనంబు భుజింపఁ, బోయెడితఱి నొక్కభూసురుండు
చనుదెంచి భోజనంబును బెట్టు మని కోర, నాతనిఁ గాంచి నే నాగ్రహమునఁ
దిట్టితి నంతటఁ దిరిగి మాటాడక, యరుగుచుండంగ నాధరణీసురుఁడు

గీ. వానివెంటన పోయి నావనిత యతని, యంఘ్రులకు మ్రొక్కి ప్రార్థించి యాదరమున
గృహమునకుఁ దోడుకొని వచ్చి యిట్టు లనియె, నన్నుఁ గని నాథ విష్ణుసనాభి యతిథి.

సీ. అనవుడు నే నాగ్రహముఁ బాసి కడిగి త, చ్చరణముల్ వాని నాసనమునందు
నుపవిష్టునిం జేసి యొసఁగి నన్నము నమ్మ, హాత్ముఁడు భుజియించి యలరి చనియె
నాపుణ్యముననె సంప్రాప్తించె నాకు నేఁ, డుత్తమం బైనతీర్థోదకంబు
పానంబు చేసెడిభాగ్యం బని వచించు, చుండంగ నంతలో నుప్పరమున

గీ. దివ్యదేహంబులను దాల్చి తేజరిలుచుఁ, గానఁబడి పాంథుఁడును యాహ్వయానధరులు
వైశ్యపుంగవ యీతీర్థవారి ద్రావి, నందుచే మాకు దేవత్వ మామతిల్లె. 1453

గీ. అందఱము గూడ మేము ధనాశచేత, నంతకాలంబునను జచ్చినట్టికతన
నరుగుచున్నాము గుహ్యకేశ్వరునిపురికి, నని వచించి నభోమార్గమునను జనిరి. 1454

సీ. అంతట మాతండ్రి యాశ్చర్యమును జెంది, దనుజునిసాహాయ్యమునను మరలఁ
జనుదెంచి యీతీర్థమువ కిచ్చుటనె యుండఁ, దలపెట్టి యసువులు తొలఁగుపఱకు

స్నానంబు చేయుచుండంగ నీపుణ్యతీ, ర్థమునఁ దండ్రిని జూచితిలఁ బుత్రతోడ
నీతీర్థమునకు నే నేతెంచి వ్యాఘ్రబాధ, లో నున్న తండ్రికిఁ గానఁబడితి

గీ. నపుడు నాతండ్రి నన్నుఁ జూచి హర్షమునను, విడిచి కన్నీరు వత్స మే నుడుగుకాల
మేఁగుదెంచెను నీ విపు డేఁగుదెంచు, టెంతయును నాకు సంతోషహేతు వయ్యె.

ఆ. అరుగుదెంచు నొక్కయసురుఁడు నామిత్రుఁ, డిటకు నిపుడె వాని నీవు చూచి
యడలు చెందకుండ నభివాదనము సేయు, మతనివలన క్షేమ మబ్బు నీకు. 1456

సీ. అని పల్కుచుండంగ నంతలో నేతెంచెను, చనుదేర వానికి వినయ మొదవఁ
గావించితిని నమస్కారంబు నే నంత, నారాక్షసుండు న న్నాదరించి
వత్స ధన్యత నొందవలసినయోగి ముం, డుటచేత వచ్చితి విటకు నేఁడు
మునుఁగు మీతీర్థంబునను మొట్టమొదటను, బూర్వజన్మస్మృతి పొడము నీకు

గీ. ననుడు నీతీర్థమున నేను మునిఁగి పూర్వ, జన్మసంస్మృతి వడసి యాశ్చర్యముగను
వచ్చి నాతండ్రికడకుఁ దద్వదనమునను, విని యదతీర్థమహిమంబు విశదముగను.

సీ. కావించుచును బితృసేవ సంతతమును, నిక్కడ నుండి నే నొక్కనాఁడు
స్నానార్థినై యనమజ్జనకుని నీతీర్థ, సలిలంబునను ముంచుసమయమందుఁ
దత్ప్రాణములు పోయె దైవికంబుగ నంత, నరుదెంచి యాదినారాయణుండు
తనరూప మొసఁగి నాజనకున కేను సం, దర్శించుచుండ నత్తరుణమంద

గీ. తనగరుడవాహనమున నాతండ్రి నుంచు, కొని రయంబునఁ జనియె వైకుంఠమునకు
బ్రహ్మరుద్రేంద్రముఖ్యనిర్జరగణంబు, లెల్ల నుతియించుచును వెంట నేఁగుదేర. 1458

సీ. అపుడు నే నీతీర్థమం దుండి మహిమకు, సద్భుతానందము లావతిల్ల
నాతండ్రి కిచట నొనర్పఁగావలసిన, యంత్యక్రియల నెల్ల నాచరించి
గృహమునం దుండెడిప్రీతిని విడిచి నా, జనకుఁ డుండినపర్ణశాలయంద
యసురునితోఁ గూడ వసియించి యాతీర్థ, మందుఁ జేయుచు స్నాన మనుదినంబు

గీ. కాలమును బుచ్చుచుండ నాకస్మికముగ, నొక్కగో విచ్చటికి వచ్చి యొక్కనాఁడు
పడుడు నీతీర్థమున దానిఁ బట్టి లేవఁ, దీయఁగా నెంచి మదిని రాత్రించరుండు. 1459

సీ. ఈతీర్థమున దూఁకి యెల్లని గోవును, లేవఁదీయంగ నాగోవు లేచె
నంతలో నొక్కగ్రాహము దైత్యునిపదంబుఁ, బట్టి లోనికి లాగ బలముకొలఁది
నారాక్షసుండు నిరాధారుఁడగుటను, బోయి లోనికిఁ బ్రాణములను విడిచి
దేవతాకృతితోడ దివి కేఁగుచుండంగఁ, గని నేను వాని రాక్షసవరేణ్య

గీ. మోక్షదాయక మగుతీర్థమునను జచ్చి, త్రిదివమున కేల పోయెదు తెలుపు మనుడు
వైశ్యనందన వాంఛించి స్వర్గసుఖము, నరుగుచుంటి నటంచు వాఁ డరిగె దివికి.

సీ. అది మొదలుగను నే నహర్నిశంబును హరి, ధ్యానంబు సేయుచు నను దినంబు
[illegible] తీర్థజలంబున స్నానంబు, నిత్యోపవాసంబు గా నిలిపి [illegible]

నొకనాఁడు హరిపూజ యొనరించుచుండ నే, తెంచి దుర్వాసుఁ డీక్షించి నన్నుఁ
దనకు సత్కారంబు నొనరింపలే దను, భావంబునను గిన్క పట్టలేక

గీ. శాపము నొసంగె నాకు నాజన్మమందు, ముక్తి లేకుండునట్లు తన్ముక్తి నేను
వినుట వెంటనె హరిపూజ విడిచి లేచి, వానిచరణాంబుజంబులపైని వ్రాలి. 1461

గీ. స్వామి నాయపరాధంబు సైఁచి శాప, ముక్తిని ననుగ్రహింపుము భక్తజనుల
భావ మెఱుఁగనివాఁడవు కావు నీవు, నాఁగ నమ్మునిశాంతమానసుఁ డగుచు. 1462

క. జనియించి భూసురాన్వయ, మున భూతలమందు ధర్మమున నిల్చి మనం
బును దుద తీర్థంబునఁ, జని మరణము మోక్ష మొందెద వని పలికెన్. 1463

వ. అంతట మునివాక్యంబు మిథ్య కానేరదని నిశ్చయించుకొని స్వగృహంబున కరుదెంచి విష్ణుధ్యానపరాయణుండనై కాలముం బుచ్చుచు నొక్కతరుణంబున గంగాస్నానంబు గావించి తత్తీరంబున హరినామస్మరణంబు సేయుచుఁ బ్రాణంబు లుజ్జగించి దుర్వాసుఁ డనుగ్రహించిన ట్లొక్కబ్రాహ్మణగృహంబున బ్రాహ్మణుండనై జన్మించి నేఁటి క్షేత్రంబునకు రాఁగలిగితి. 1464

గీ. అనుభవించుచు దేహ మున్నంతవఱకు, సుఖమొ దుఃఖంబొ యుండి యిచ్చోట నేను
మరణమును బొంది మోక్షసామ్రాజ్యలక్ష్మి, నేలుకొనువాఁడ నని వచియించె నంత.

క. విని విష్ణుశర్మ జనకుఁడు, వినిచినవిషయంబు నెల్ల విశ్వాసము లో
నొనరఁగ నిగమోద్భాసిత, మనుతీర్థంబున వసించె నాతనితోడన్. 1466

ఆ. అట్లు కొంతకాల మాయిర్వురును నుండె, యుండి హరిపదంబు నొందిరొక్క
దినమునందె వారిదివ్యచరిత్రంబు, త్రిభువనంబులందుఁ దేజరిల్ల. 1467

క. ఈతీర్థమహాత్మ్యంబును, జేతం బలరంగ నెవరు చెప్పెదరో మనః
ప్రీతిమెయి నెవరు వింటురో, కాతర్యము లేనిపదము గాంతురు వారల్.

క. అని సువృత్తయును విని శిబి, మనమున సంతోష మొంది మౌనీంద్ర వినం
గను ద్వారకామహాత్మ్యము, జనియించెను వేడ్క చెప్పుము సవిశేషముగన్. 1469

—: ఇంద్రప్రస్థద్వారకామాహాత్మ్యము :—

సీ. అనుడు నారదుఁ డిట్టు లనియె భూమీంద్ర యిం, ద్రప్రస్థపుణ్యతీర్థంబునందు
ద్వారక యనెడియుత్తమతీర్థ మొకఁ డుండె, నం దుండుబ్రాహ్మణులం దొకండు
కాంపిల్యదేశంబుఁ గన నేఁగి యొకనాఁడు, సలుపుచు గానంబు శ్రావ్యముగను
సంచరింపఁదొడంగెఁ బంచబాణుఁడు నాఁగఁ, బ్రతివీథియందును బ్రౌఢి మెఱయ

ఆ. సతనిభువనమోహనాకారగానముల్, పరవశంబు సేయ భావములను
భవనములను విడిచి పౌరభామిను లెల్ల, విస్మయముగ వాని వెంటఁబడిరి. 1470

సీ. అప్పుడు తద్భర్త లతనిఁ దత్పురినుండి, వెడలఁగొట్టింపంగ నెడల నెంచి
తత్పురపాలునిదరి కేఁగి భూపాల, మనపురి కొక్కబ్రాహ్మణుఁడు వచ్చె

నాతనిభువనమోహనరూపగానంబు, లెడఁదలఁ గలఁప మాయింతు లెల్ల
నతనివెంబడిఁబడి యరుగఁ దొడంగిరి, వాఁ డిఁక నీయూరు వదల కున్న

గీ. భ్రష్ట లగుదురు మాధర్మపత్ను లెల్ల, మేము వసియింపఁజాల మీగ్రామమందు
ధర్మరక్షకుఁడవు గాన దాఁపకుండఁ, దెలిపితిమి నీకు నంతయుఁ దేటపడఁగ. 1471

క. అని చెప్పఁగఁ గాంపిల్యుఁడు, విని వారలనుదువు లెల్ల విశదంబుగ వి
ప్రుని రావించి నిజాంతిక, మునకుఁ దద్రూపధేయమోహితమతి యై. 1472

సీ. భూసుర నీవు మాపురమున నుండిన, భ్రష్ట లై పోదురు పడఁతు లెల్లఁ
జనుము శీఘ్రముగ నీజనపదంబున కీవు, చన కున్న యెడ శిక్ష సలుపువాఁడ
ననవుడు విప్రుఁ డి ట్లనియె మహారాజ, లేదు నాయెడ దోషలేశ మేని
యజితేంద్రియలు త్వత్పురాంగన లగుటయె, యీయనర్థమునకు హేతువయ్యె

గీ. నని వచించుచు నుండెడునంతలోనఁ, బురవధూమణు లెల్ల గుంపులుగఁ గూడి
యరుగుదెంచి మనోహర యగునె నీకు, విరహకాతరలను మమ్ము విడిచి పోవ. 1473

క. అని పరివేష్టింపఁగ ని, ట్లనియె మహీసురుఁడు సవినయంబుగ మీకున్
దనయుఁడను నేను నాకున్, జననులు మీ రతివలార సత్యము గాఁగన్. 1474

సీ. పతికంటె దైవంబు పడఁతికి లే దని, వివరించు శాస్త్రంబు విశ్వసించి
పరిచర్య సేయుచు భర్తల కిహపరం, బులలోన లోపంబు గలుగకుండ
వర్తింపఁ డద్దాన వాసుదేవప్రీతి, ఘటియిల్లు శుభములు గలుగు దాన
భర్తను విడనాడి పరపూరుషునిఁ బొందు, నతివ యుర్వరను గర్హ్యతను బొంది

గీ. కాయ ముడిగినపిదప దుర్గతులలోనఁ, బిక్కు పడరానిబాధలు చెంది యవల
నిలను వృక్షంబులుగఁ బశువులుగఁ బుట్టి, వ్యంగ యై మర్త్యయోనియం దవల నొదవు.

ఆ. అంధుఁ డైన బధిరుఁ డైన రుగ్ణుం డైన, రూపహీనుఁ డైన రూపి యైన
నధనుఁ డైన నెట్టిఁ డైనను భర్తను, సుగతి గోరుసుదతి తగదు విడువ. 1476

క. కావున మీకుం గలిగిన, భావంబుల నుడిగి పొందు భర్తలకడకున్
బావనము లై నయుష్మ, జ్జీవితముల నేల పాడుచేసికొనంగన్. 1477

క. అనవుడు వారలు లజ్జా, వనతానన లై తదీయవాగ్జలపూరం
బున నిజకామాగ్నిశమం, బును జెందఁగఁ జనిరి స్వగృహముల కేకమతిన్. 1478

వ. అంతటఁ గాంపిల్యుండు ద్వారకానివాసి యగునాబ్రాహ్మణునియోగ్యతను బ్రశంసించి వస్త్రభూషణాదులచే సమ్మానించి గౌరవపూర్వకంబుగాఁ దత్పురంబున కాతనిం బనిచె.

ఆ. అవలఁ గొంతకాల మరుగంగఁ గారూష, జనవరేణ్యుఁ డొక్కసమయమందు
దాడివెడలి సేనతోడఁ గాంపిల్యుని, నగరి ముట్టడించెఁ బగతుఁ డగుట. 1480

క. అంతటఁ గాంపిల్యధరా, కాంతుండు కారూషభూమికాంతునితోడన్
వింతగను జేసి యుద్ధము, నంతంబున నొందె నాజి నాఁగఁగ లేమిన్. 1481

క. అరివలన మానభంగము, జరుగుననెడిభీతి మానసములఁ గలంపన్
గరళమును ద్రావి వెంటనె, మరణించిరి నగరిలోనిమానిను లెల్లన్. 1482

సీ. మరణించి వార లామూఢ్కని బరపురు, షాభిలాషప్రభూతాఘమునను
లంకలో దానవలలనలుగ జనించి, మారుతిచే మున్ను మరణ మొంది
పైశాచరూపంబుఁ బడసి పిమ్మట నుండఁ, దావు చిక్కమిని సంతాపపడుచుఁ
జని యొకమరుదేశమునకు క్షుత్తృష్ణల, శాంగంగలేక యల్లాడుచుండి

గీ. జేకుఱె విముక్తి ద్వారకాక్షేత్రపుణ్య, సలిలసంస్పర్శమాత్రంబువలన వారి
కనుడు శిబి విస్మయము నొంది మునివరేణ్య, చెపుము తన్ముక్తిగాథ యశేషముగను.

సీ. అనుడు నారదుఁ డిట్టు లనియె మహారాజ, వినుము తెల్పెద నీకు విశదముగను
విమలుండు నా నొక్కవిప్రోత్తముఁడు మున్ను, తుహినశైలోచ్చయప్రోణియందు
వసియించు చుండంగ వానికి వార్ధకం, బున జనియించెను బుత్రుఁ డొకఁడు
విష్ణుభక్తుఁడు గాన విమలుఁ డాత్మజునకు, హరిదత్తుఁ డనెడియాహ్వయముఁ బెట్టె

గీ. వేదవేదాంగములు నేర్పు విద్య లెల్లఁ, జదివి యాతండు తద్గతసార మెఱిఁగి
బ్రహ్మచర్యంబునందె వైరాగ్యమునను, గొని తురీయాశ్రమము నేఁగెఁ గొంప విడిచి.

గీ. అంతఁ దన్మాత పుత్రమోహమున నేడ్చు, చుండ విమలుండు తద్దుఃఖ ముడుపలేక
కలికి మఱియొకపుత్రుఁడు గలుగునట్లు, లాచరింతుఁ దపం బని యనునయించి. 1485

గీ. అరిగి కాశీప్రయాగగయాద్యనేక, పుణ్యతీర్థంబులకు స్నానముల నొసర్చి
యందు నందుహరిప్రస్థ మనెడితీర్థ, మునకు నంతంబునను జేరి మునిఁగి యందు. 1486

క. యమునాతటి నాశ్రేయి ని, యమమున శయనించి యుండ ననిమిషయుతుఁడై
కమలజుఁడు వచ్చి యాతని, సమక్షమున నిలిచి యిట్లు సంభాషించెన్. 1487

సీ. బ్రాహ్మణోత్తమ భవద్భావంబునం దుండు, వాంఛ దీర్పఁగ మాకు వశము గాదు
వినుము కారణము నే వినిచెద మున్నొక్క, తరుణంబునను దేవతలును నేను
మేరుశృంగంబున నారాయణునిఁగూర్చి, తపము గావింప మాధవుఁడు మెచ్చి
వరము లిచ్చెద మీకు వాంఛింపుఁ డన సురల్, స్వస్వేష్టములు గొని చనిరి దివికి

ఆ. నపుడు కోరితిని బ్రయాగ మింద్రప్రస్థ, మును మదీయతీర్థములుగ నుండ
నంబుజాక్షుఁ డట్లె యగుఁగాక యని నాకు, నిచ్చి వరము మఱియు నిట్టు లనియె.

క. కమలోద్భవ యింద్రప్ర, స్థమున మహాతీర్థముగను ద్వారక నాచే
సమకూర్పఁబడియె నచ్చట, సమస్తవాంఛలును దీరు స్నానము చేయన్. 1489

క. చలిపి తదుల్లంఘనమును, జలిపినయెడ స్నాన మెట్టిసమధికతీర్థం
బులలోన నైన స్నాతకుఁ, గలుగదు తత్స్నానఫలము కణికం బైనన్. 1490

క. అని చెప్పి తిరోధానము, గనియెను గావునను ద్వారకాతీర్థమునన్
బొనరించినయెడ స్నానము, తనయుఁడు జనియించు నీకుఁ దథ్యము గాఁగన్. 1491

వ. అని ప్రబోధించి యంతర్ధానముం జెందె. 1492

సీ. అంతట విమలుఁ డాహ్లాదించుచును జని, ద్వారకాఖ్య తీర్థంబునందు
స్నానంబు గావించి స్మరియించు చుండఁగ, నంబుజాక్షుని హృదయములోన
విప్ర యింటికిఁ బొమ్ము వేగ మేలగు నీకు, నని యెనంబడఁ బలికె నమరవాణి
కలశంబునను ద్వారకాతీర్థతోయంబు, గైకొని విమలుఁడు కదలి యపుడు

గీ. యరుగుదెంచుచు నుండఁగ నాత్మసదన, మునకు స్మృతిమధ్యమున వేసములఁ బిశాచ
లడ్డుపడి పైకి రాలేక యాఁగి యెదుట, స్వామి తెల్పుము నీగాథ యేమొ మాకు.

వ. అని సవినయంబుగా నడుగుటయు విమలుండు తద్వికారాకారంబులు గాంచి పిశాచములుగా నిశ్చయించుకొని వారి కిట్లనియె. 1494

గీ. భూసురుండను నేను మద్వ్యాసభూమి, హిమగిరిద్రోణి పరగుదు విమలుఁ డనఁగఁ
జలిపి బహుపుణ్యతీర్థయాత్రలను దిరిగి, పోవు చున్నాఁడ నా గృహంబునకు నేఁడు.

క. అనవుడు నతనికి వందన, మొనరించి పిశాచు లెల్ల నుర్వీసుర నీ
వనఘుఁడవు తీర్థయాత్రల, నొనరించుట మాకు ముక్తి నొసఁగుము దయతోన్. 1496

క. అని దైన్యంబున నడుగుట, యును విమలుఁడు నిజకమండలూదకమును జ
ల్లెను వారిపైఁ గనికర, మొనయంగను నంత వార లెల్ల తక్షణములోన్. 1497

గీ. అప్పిశాచదేహములఁ దాల్చి యమ్ముదముగ, నధివసించి మరుద్వ్యాప్తయాన ముఖులను
దెలుచుచును ద్వారకాపుణ్యతీర్థమహిమ, చనిరి దివి కా ద్విజన్ముఁడు చనుచు నుండ.

గీ. అపుడు విమలుఁడు విస్మయం బావహిల్ల, ద్వారకాతీర్థజలమహాత్మ్యమున కెదను
సత్వరంబుగ నేఁగి స్వస్థానమునకుఁ, దనదు భామిని కిచ్చి తత్కలశజలము. 1499

గీ. బాలతి యిది ద్వారకాతీర్థపుణ్యజలము, గ్రోలు మిద్దాని నీకుఁ బుత్రుండు జనించు
ననుడుఁ దత్కాంత వెంటనె యాజలంబు, గ్రావి గర్భంబుఁ దాల్చి యర్భకునిఁ గనియె.

వ. ఏతద్ద్వారకాతీర్థమాహాత్మ్యంబు పఠించినను వినినను వేదవిదు లగునూర్గురు బ్రాహ్మణులకు భోజనము పెట్టినఫలంబును సూర్యేందుగ్రహణకాలంబున వింశతిపలసువర్ణదానంబు గావించినఫలంబునుం జేకూరు. 1501

క. అని తెలుపుటయును శిబి యి, ట్లనియెను నారద వినంగ నభిలాషము గ
ల్గెను నాకుఁ గోసలామహి, మను జెప్పుము నాఁగ నిట్లు మౌని వచించెన్. 1502

— ఇంద్రప్రస్థ కోసలాతీర్థ మాహాత్మ్యము :—

సీ. కలదు కోసల యనంగను నొక్కనగరంబు, చంద్రభాగాతటస్థలమునందు
నది పుణ్యతీర్థమై యలరారె నచటఁ జం, డకుఁ డనియెడు నొక్కనాపితుండు
బ్రదుకుచుఁ జౌర్యవర్తనముచే నొకనాఁడు, జను లెల్ల నిద్రించుసమయమందుఁ
బురవీథిలోపలఁ దిరుగుచును ముకుందుఁ, డనెడి వైష్ణవునిసంస్థానమునకుఁ

గీ. గన్నమును ద్రవ్వి చొచ్చి యగారమందు, నొక్కగదిలోన శయ్యపై నువిదతోఁ గ
బండుకొని యుండఁగను ముకుందుండు వారి, కడకుఁ జని నిద్రవోయెడికళ నెఱింగి.

క. ధ్వని కాకుండంగ ముకుం, దునిపతిహస్తముల నిష్కృతోదవ్రులఁ గొనుచుం
డినతఱిని ముకుందుఁడు మే, ల్కని దైవికముగను వానిఁ గని క్రేఁగంటన్. 1504

సీ. కదలక యుండి తత్కరభూషణములను, గొని వాఁడు మెల్లఁగాఁ జనుచు నుండ
శయ్యాతలమునుండి యొయ్యన లేచి త, త్పృష్ఠదేశంబున నేఁగి వానిఁ
గరయుగ్మమునఁ బట్టి గట్టిగా నాతఁడు, తనమొల నున్నశస్త్రమును లాగి
ఖండించి దానఁ దత్కరంబు బిరబిరఁ, జనియె వచ్చినత్రోవ స్వగృహమునకు

గీ. నంతట ముకుందునిపడంతి యడలి లేచి, క్షితిని బడియున్నపతిని వీక్షించి యేడ్చి
సాధ్వి యగుటను భర్తతో సహగమనము, చేయ దృఢముగ నిశ్చయించికొని యుండ.

సీ. అపుడు వేదాయనుం డనునొకసన్న్యాసి, తనశిష్యుఁ డగుముకుందునిఁ గనఁగ
నాకస్మికంబుగ నచటికి విచ్చేసి, కాంచి తచ్ఛవమును గిన్నులారఁ
బరితాప ముదయింప భావంబునను గొంత, శమియింపఁజేసి జ్ఞానమున దాని
సహగమనము సేయ సంసిద్ధురాలైన, తద్వధూటినిఁ గాంచి తత్క్షణంబ

గీ. యతివ దేహము కర్మజన్యంబు జడము, జ్ఞానరూపుఁడు జీవుఁ డజ్ఞానమునను
దేహమం దాత్మబుద్ధి సంధిలుటఁజేసి, జీవునకు శోకమోహంబు లావహిల్లె. 1506

క. శమియించు నెడల నజ్ఞా, నము జీవుఁడు బ్రహ్మ మగుట నశియింపఁడు దే
హము జడ మగుట నశించును, సమయజ్ఞులు దీని కేల సంతాపింపన్. 1507

క. జీవునకు లేదు చావును, నావిర్భావమును దత్త్వ మరసినయెడలన్
జీవుఁడె దేవుం డగుటను, దేవున కుదయమును సంస్థితియు లేకుంటన్. 1508

వ. అని బహుప్రకారంబులం బ్రబోధించి యంతర్వత్ని యగునాయమను సహగమనంబు నుండి తొలంగించి ముకుందునకుఁ దదనుజునిచే దహనాదిసంస్కారంబులు గావింపం జేసి తచ్ఛల్యంబు లొకశరావంబునం దుంచి యది వస్త్రంబునం గట్టి ముకుందానుజునిచేతి కిచ్చి యతనితోడం గూడి తాను బయనంబై యింద్రప్రస్థంబున కేతెంచి యిం దుండుకోసలాతీర్థంబుం జేరి యారాత్రి యమునాతటంబున శయనించి యుభయులనడుమ నాయస్థిశరావగ్రంథి నుంచికొని నిద్రించుచుండ. 1509

సీ. సారమేయం బొండు చనుదెంచి యచటికి, గట్టిగా నోట నాగ్రంథిఁ బట్టి
కొనిపోయి యొకచోట నునిచి చీలిచి దాని, పైనిఁ గట్టినగుడ్డ పండ్లతోడఁ
దచ్ఛరావాంతస్స్థితము లైనయస్థిసం, తతులను నోటను నమలి నమలి
విడిచిపెట్టుటయును బడిరెు నయ్యవి కోస, లాతీర్థపుణ్యజలంబునందు

గీ. దానను ముకుందుఁ డమరవిమాన మెక్కి, దివ్యదేహంబుతోడను దేజరిలుచు
దేశికుఁడు సోదరుఁడును నిద్రించుచున్న, చోటి కేతెంచి వారలఁ జూచి లేపి. 1510

సీ. ప్రణమిల్లి గురుపాదపద్మంబులకు నను, జన్మున కాశీర్వచన మొనర్చి
మహనీయులార యుష్మదనుగ్రహమున నా, శల్యంబు లీనికాసమయ్యెఁ బుణ్యుఁ

బడసెయెను గోసలు గాసరి మహాపాపకర్త, వారిలోపలను దాక్కి-రీణమును
సపమృత్యుగతుఁడ నై యతిఘోరనరకంబు, లనుభవించుచు నుండినట్టినాకు
గీ. దివ్యదేహంబు ప్రాప్తించి త్రిదివమునకు, నరుగుభాగ్యంబు లభియించె నానతిండు
చనియెద దివంబునకు మీరు సలిపినట్టి, యుపకృతిని విస్మరింప నే నుండనవలను. 1511
క. అనవుడు వేదాయనుఁ డి, ట్లనియెను నీ కట్టినరకయాతన లొదవం
గను హేతు వేమొ నాకుఁ, వినిపింపుము దెలిసియున్న విశదము గాఁగన్. 1512
వ. అని యడుగుటయు ముకుందుం డాతని కి ట్లనియె. 1513
సీ. దేశికోత్తమ యద స్తీర్థప్రభావంబు, వలనఁ బూర్వస్మృతి గలిగె నాకు
దాన సర్వముఁ దెల్పెదను నీకుఁ జండక, హతుఁడ నై వచ్చినయవల నేను
యాతనాదేహంబునందుఁ బ్రవేశించి, యమపురంబున కేఁగుసమయమందు
శమనభృత్యులు శిక్ష సలుపుచుండఁగను ద, ద్బాధకు సుంతయుఁ దాళలేక
గీ. కాలభటులార యేపాతకమును నేను, జేయఁ గలైనో యీబాధ చెప్పుఁ డనుచు
వేఁడ వారు గురుద్రోహి వీవె నీకు, జ్ఞాత మొనరింపవలెనె త్వత్పాతకంబు. 1514
సీ. నీకుఁ బుత్రుండు జన్మించినప్పుడు త్వత్కు-, లాచారమార్గంబు ననుసరించి
యీయవలె తివి పురోహితునకు గోవును, సంప్రదాయాచారసరణి యుడుగఁ
దద్గురుద్రోహపాతకము ని న్నంటుట, నీమహాబాధ నీ కేరుపడియె
నని నన్నుఁ దోడ్కొ-ని చని కృతాంతునిమ్రోల, నిలుపంగి వణఁకుచు నిలువ నేను
గీ. గాలుఁడు మహాభయంకరాకారమునను, గానఁబడి నాపు గురులోపకరుఁడు తల్లి
దండ్రులను నోమకుండునాతఁడును భూరి, పాపు లని పల్కి- ననుఁ జూచి పండ్లు కొఱికె.
సీ. ఈహతాత్ముఁడు గురుద్రోహపాతకమున, నపమృత్యువును బొందినట్టివాఁడు
వర్షాయుతము రౌరవంబునఁ బడవైచి, యవలఁ గుంభీపాకమందుఁ ద్రోసి
క్రమముగా సకలదుర్గతులలోఁ గూలిచి, ఖండింపుఁ డవల ముక్కలుగ వీని
నని యానతీయంగి యమకింకరులు నన్నుఁ, గొనిపోయి ఘోరయాతనలు వెట్టఁ
గీ. గడచెఁ ద్రింశద్దినమ్ములు క్షణము యుగము, గాఁగ నే మనువాఁడ నాకష్టదశను
బడియె నామఱునాఁడె మద్భాగ్యమున మ, దీయశల్యంబు లీపుణ్యతీర్థమందు. 1516
గీ. అపుడు యమభృత్యు లెల్ల దివ్యాకృతులను, గాలుచుఁ బ్రసన్నముగ నాకుఁ గానఁబడిరి
యంతటను దుర్గతివిముక్తి యగుటె కాక, యమరయానంబునాకొఱ కరుగుదెంచె.
క. అనవుడు వేదాయనుఁ డి, ట్లనియె నద స్తీర్థమునఁ ద్వదస్థులు పడ నీ
వొనరిచినపుణ్య మేమియొ, వినిపింపుము వినఁగ నాకు వేడ్క- జనించెన్. 1518
సీ. అనుడు ముకుందుఁ డి ట్లనియె గురూత్తమ, నాగృహంబున కొక్క-నాఁడు మున్ను
క్షితిసురుం డొకఁడు విచ్చేయ సాయంవేళ, నతని కారాత్రి నే నన్న మొసఁగి
శయనింప నిచ్చితి శయ్య దాని కతండు, ప్రముదితాత్ముం డయి పవ్వళించె
నంతట నది యేమొ యాకస్మికంబుగా, వానికి దారుణజ్వరము తగిలె

గీ. బాధపడుచుండ దాన నాబ్రాహ్మణుండు, సలిపితిని నేను బహుళోపచారములను
గాని యాసన్న మగుటను గాల మతఁడు, విడిచె నసువులను బ్రభాతవేళలోన. 1519

గీ. అంతటను నేను వానికి నాచరించి, దహనకర్మంబు మంత్రయుక్తముగ నతని
యస్థు లుంచితి గంగలో నందువలన, బడితి నాయస్థు లీక్షీరపాథమందు. 1520

క. అని చెప్పి తదనుమతిఁ గొని, చనియె దివంబునకు నమరసంఘం బెల్లన్
గొనియాడుచు నుండఁగఁ దా, మును సేసినయట్టిపుణ్యమును వేనోళ్లన్. 1521

సీ. ఇఁకఁ జండకునిగాథ యెఱిఁగించెదను వినుఁ, మస్తమింప ముకుందుఁ డప్పు డట్లు
జను లెల్లఁ జండకుం డొనరించె నీపని, యని తత్పురాధీశ్వరునకుఁ దెలుప
నతఁడు విచారించి యఖిలంబు భటులను, రావించి నిజసభారంగమునకు
భటులార విశసనపాత్రుఁ డీచండకుఁడు, దయ్యెను స్వకృతకృత్యంబువలనఁ

గీ. చంద్రభాగకు నైదుక్రోశములలోన, మరణమును బొందువాఁ డొందు సురపురంబుఁ
గాన నీసీమలోపలఁ గాక వీని, నన్యదేశంబున వధింపు డని వచించె. 1522

సీ. అంతట భటులు నృపాజ్ఞ నొందలఁ దాల్చి, యాతనిఁ గొనిపోయి యాక్షణంబ
చంద్రభాగకు ద్వియోజనదూరమున నున్న, యొకయరణ్యంబులో నొక్కచోట
ఖండించి ముక్కముక్కలుగను జని రంత, శమనబాధలఁ జెంది చండకుండు
భుజగమై యావనంబునఁ జరించుచు నుండఁ, దైర్థికు లట కొక్కతఱిని వచ్చి

గీ. పండుకొనియుండ నొకపాదపంబుకడను, నాఫణి నిశీథకాలమునందు వారి
దరి కరుగుదెంచి యొక్కభూసురునిచెంత, నుండునొకపెట్టెలోఁ దూఱి పండుకొనియె.

వ. అంతఁ గొంతసేపునకుఁ బ్రభాతం బగుటయుఁ దైర్థికు లెల్లరును నుత్థితులై బదరీ
నారాయణక్షేత్రంబునకు నడచు చుండ నాబ్రాహ్మణుండును నిజక్షిత్రస్థపేటికకుఁ గంబ
లంబుఁ జుట్టి స్కంధంబుమీఁదం బెట్టికొని జాహ్నవికిఁ బయనం బై వారివెంట నరు
గుచు నారాత్రి కోసలాతీర్థంబునకుం జేరి శీతబాధ కోర్వంజాలక కప్పికొనుటకై
మంజూషకుం జుట్టినకంబలంబు నూడఁదీయ దానిలోనుండి భుజగంబు చివుక్కున
నచటం బడియె. 1524

సీ. అంతట వా రెల్ల నాసర్పమును గొట్టి, చంపంగ నది మహాశ్చర్యముగను
దివ్యవిమాన మధిష్ఠించి దేవతా, దేహంబుతోడఁ దైర్థికులఁ జూచి
సాధువులార నేఁ జండకుం డనెడిత, స్కరుఁడ బ్రాహ్మణవధకారణమున
నపమృత్యువును బొంది యతిఘోరనరకంబు, లనుభవించి భుజంగమై జనించి

గీ. విపినమున నిన్న మీరు దైవికము గాఁగఁ, బండుకొనియున్నతఱిని మద్భాగ్యమునను
నీద్విజునిపెట్టెలోఁ దూఱి యేఁగుదెంచి, మీరు వధియింప నేఁడు నామేను విడిచి. 1525

గీ. దివ్యదేహంబుఁ దాల్చి యీతీర్థమహిమ, మునను ద్రిదశాలయమునకుఁ బోవుచుంటి
నని వచించి దివంబున కరిగె నపుడె, చోద్యముగ నెల్లవారును జూచు చుండ. 1526

వ. అంతటఁ గోసలాతీర్థమహిమంబునకు సంతృప్తుండై యాబ్రాహ్మణుండు గంగా

ప్రయాణంబు నుజ్జగించి తత్తీర్థతోయంబునందు స్వపితృశల్యంబుల నిక్షేపించె. 1527

గీ. అప్పు డాతనితలిదండ్రు లమరదేహ, ములను దాల్చి కుమారుఁడు సలిపినట్టి
పనికి సంతోష మొంది దీవన లొసంగి, స్వర్గమున కేగి రది కాంచి వార లెల్ల. 1528

వ. బదరీనారాయణక్షేత్రప్రయాణంబు మాని కోసలాతీర్థంబునందు కృతావాసులై గోవిందనామధ్యానంబు గావించుచుండ నంతనొక్క బ్రాహ్మణుండు వారాఖ్యంబునఁ దత్తీర్థంబు ననాదరించి నారాయణక్షేత్రంబున కరుగుచుండ మార్గమధ్యంబున నారాయణుండు వృద్ధబ్రాహ్మణరూపమును దాల్చి యాతని కెదురుగా వచ్చి యి ట్లనియె.

సీ. భూసుర విడనాడి కోసలాతీర్థంబు, నెట కేగుచుంటివో యెఱుఁగఁ జెపుమ
యనవుడు నాతఁ డి ట్లనియెను బదరికా, శ్రమతీర్థమున కుండఁ జనుచు నుంటి
ననుటయు వృద్ధుఁ డి ట్లనియెను ముక్తి నీ, కొదవ దీతీర్థంబు వదలి చనిన
నమృతవార్ధిని విడనాడి తృషార్తుండు, చనునె కర్దమమయసలిలమునకుఁ

గీ. పాణి నున్న చింతామణిఁ బరిహరించి, తిరిపమున కేగుచుంటివి హరిని విడిచి
క్షుద్ర మగునింద్రియసుఖంబుఁ గోరుచుంటి, నీమతిప్రాభవము నీక నేమిచెప్ప. 1530

క. అనవుడు నా బ్రాహ్మణుఁ డి, ట్లనియెను బొగడకుము స్వల్ప మగుతీర్థంబుల్
విని యెఱుఁగ దీనినామం, బును నే నెన్నఁడును బుద్ధిపోయెనె నీకున్. 1531

క. అనుటయు నావృద్ధుం డి, ట్లనియెను జూచియును గన్నులార సురత్వం
బును జెందనచక్రిని ద్విజ, జననీజనకులను నిట్లు చనునె వచింపన్. 1532

సీ. అని స్వరూపమునఁ బ్రత్యక్షమై మోక్షసా, మ్రాజ్యాశ నున్నయాబ్రాహ్మణునకు
క్షితిసుర తీర్థసంతతిలోన నుత్తమ, తీర్థ మింద్రప్రస్థతీర్థ మొకఁడె
బ్రహ్మజ్ఞులందు ధూర్జటిపోలె మదవతా, రముల రామావతారంబుపోలె
భూదేవవర్ణంబుపోలె వర్ణములందు, నద్రులలోఁ దుహినాద్రిపోలె

గీ. ననిమిషులలోన బాకశాసనుఁడుపోలె, నండజములందు వైనతేయుండుపోలె
నదులలో గంగపోలె నారదుఁడుపోలె, వైష్ణవులలోన క్షమలలో వసుధపోలె. 1533

సీ. అట్టియింద్రప్రస్థమందు మాణిక్యంబు, బలెఁ గోసలాతీర్థ మలరుచుండు
దాని విసర్జించి తదితరతీర్థకో, టులను సేవించిన ఫలము లేదు
ఫలకాంక్ష గల్గియు ఫలకాంక్ష లేకయుఁ, దీర్థసేవ యొనర్చుతైర్థికులకు
సకలతీర్థములలో సముచితంబుగ ఫలం, బొసఁగుచుండెడివాఁడ నొకఁడ నేనె

గీ. యనుటయును విష్ణువాక్యంబు లాలకించి, మాధ్యము తొలంగ వారికి నమస్కరించి
తిరిగి యరుదెంచి కోసలాతీర్థమునకు, సాధుబృందంబుతోడ నచ్చటనె యుండి. 1534

వ. దేహావసానంబునఱకును దత్తీర్థస్నానంబును విష్ణుధ్యానంబునుం గావించుచు నంతంబున ననశనవ్రతంబుచే నాత్తైర్థికులుపోలెఁ దానును బ్రాకృతదేహంబు విడిచె. 1535

సీ. అప్పుడు గోవిందుఁ డరుదెంచి స్వయముగా, వైకుంఠముననుండి వారికడకు
స్వచరణదాసభావమును స్వసారూప్య, మును వారి కందఱకును నొసంగి

గిరుడాధిరూఢులఁ గావించి నిజధామ, మునకుఁ దోడ్కొని పోయి యునిచె నచట
నది యాదిగను జెండె నచ్చోటు దక్షిణ, కోసలాభిధాఖ్యఁ గుశలమందు

గీ. నవల నుత్తరకోసలాఖ్యను వహించె, దాశరథి యయి రాముఁ డుద్భవము నొంది
నట్టిచో టీస్థలద్వయమందు నెచటఁ, బాసినను మేను వైకుంఠవాస మొదవు. 1536

వ. దక్షిణకోసలలోనఁ దనువు దొఱఁగినవారలను బుండరీకాక్షుండును నుత్తరకోసలలోనఁ గాలధర్మంబు నొందినవారలను విష్ణుభటులును వైకుంఠంబునకుం గొనిపోవుదురు.

గీ. కాన నుత్తరకోసలకంటె దశగు, ణాధికంబుగ వచియింతు రార్యు లెల్ల
నిలను దక్షిణకోసల నిదె విశేష, ముభయకోసలలకు ఫల మొకటె యగుట. 1538

క. అని పలుకుటయును శిబి తన, మనమున సంతోష మొంది మానీంద్ర వినం
గను మధువనమహిమంబును, జనియించెను గోర్కి చెప్పుము సవిశేషముగన్. 1539

వ. అని యడుగుటయు నారదుం డాతని కిట్లనియె. 1540

—: ఇంద్రప్రస్థమధువనమాహాత్మ్యము :—

సీ. మానవాధిప యిట మధువనం బనుపేరఁ, బరమపావన మైనపుర మొకండు
నాపింపఁబడియె మాధవునిచే మును మహేం, ద్రప్రీతికొఱకుఁ దత్సమీపమందు
విశ్రాంతి యనుపేర వెలసెఁ దీర్థం బొండు, దానిమహాత్త్వ మత్యద్భుతంబు
దొరక దచ్చోటను మరణంబు బహుజన్మ, ములు విష్ణుసేవ సలుపకున్నఁ

గీ. గలదు విశ్రాంతి యనుపేరు గలమఱొక్క, తీర్థరాజంబు కాళిందితీరమందు
శౌరి యచ్చోటఁ గంసుని సంహరించె, నాయుభయతీర్థములు మోక్షదాయకములు.

సీ. కలదు కిరాతనగర మనుపురము పూ, ర్వాచలోపత్యకయం దొకండు
కుద్దాలుఁ డనునొక్కక్షోణీసురుం డందుఁ, గలఁడు దరిద్రుఁడు కష్టజీవి
యతనికిఁ గల దొక్కయతివ సుందరి యామె, పతిని గణింపక భావమందు
జారులతోఁ గూడి సంచరించుచుఁ ద్రపా, శూన్యంబుగను నొక్కసుతునిఁ గాంచె

గీ. నంతఁ గుద్దాలుఁ డఖిలజనాపహాస, పాత్రుఁడై రోఁత గలుగుట బ్రదుకుపైని
బ్రమండెఁ ద్రావి విషం బొకరాత్రివేళ, లోన సంతస మొందుచు దాని కాపె. 1542

వ. మఱునాఁడు భర్తకు దహనాదిసంస్కారంబులు గావింపంజేసి కొలఁదికాలంబులోన జారార్పితధనంబుచే సుతున కుపనయనంబు నొనరించి యథేచ్ఛంబుగాఁ బల్లవులతోడ విహరింపం దొడంగె. 1543

సీ. అపుడు తదాత్మజుం డామెదుశ్చర్యలకుఁ, దల యెత్తుకొని యూర నిలువలేక
యొకనాఁడు వైరాగ్య మొదవఁ దీర్థంబుగా, నావెంటఁ జెప్పక యడవి కరిగి
సాధుసాంగత్యంబు సమకూర నచ్చోట్ల, దానిచే నుదయింప జ్ఞాన మెదను
హరిని స్మరించుచు నాత్మలో శుద్ధజ, న్మంబు ప్రాప్తింపఁ గాయంబు విడిచెఁ

గీ. దత్సుతవియోగదుఃఖ మింతయును లేక, సంచరించుచు నట్టి యాగాచంచలాక్షి
కొంతకాలంబునకు జరాక్రాంత యగుట, వార్ధకముఁ గుట్టసీత్వంబువలనఁ గడపి.

గీ. కుష్ఠరోగంబు ప్రబల మై కొఱికివై వ, ఘ్రాణమును బొదయుగిమును గరియుగిమును
దీన మై దిక్కు లేమిని దిండికొఱకు, నేడ్చుచుండంగఁ గని త్రోవ నేఁగుజనుల. 1545

సీ. చూచి యాయమ నొక్కఁడు శ్రోణీసురుం డోసి, పాపిని చేసినపాతకంబు
దుఃఖంబు సియక తొలఁగిపో దిహపరం, బులలోన నెట్టివారలకు నేని
నీకర్మమునఁజేసి నీకు సాయము సేయ, నుద్భవింపదు బుద్ధి యొక్కరికని
నిదియె కాకుండ నీ కింతకంటెను ఘోర, నరకబాధలు గల్గుఁ బరమునందు

గీ. సులభముగఁ జేయుదురు పాపములను మూఢు, లనుభవించెడితఱిని వదసుఫలంబు
నేడ్తు రద్దాన ఫల మేమి యెగిరిపడినఁ, గలుగునాయంబు మానునె పలవరింప. 1546

క. అని పలికి తివవలోకన, మును జేసినకతన నర్యమునిఁ జూచి మనం
బునఁ గృష్ణ కృష్ణ యనుకొని, చనియెను దనత్రోవఁ దాను జయ్యన నంతన్. 1547

ఆ. అట్లు లేడ్చియేడ్చి యాదుష్టురాలు ప్రా, ణములు కోపెలంగి నాఁటిరేయిఁ
దనువుఁ దొఱఁగె నంతఁ జనుదెంచి శ్వపచులు, దానిపాదములకుఁ ద్రాళ్లు గట్టి. 1548

క. శునకంబు నీడ్చికొనిపో, యినగతి నీడ్చికొనిపోయి యెల్లరుఁ జూడం
గను నగరబహిర్దేశం, బునఁ బాఱఁగవైచి తిట్టి పోయిరి కడకున్. 1549

గీ. అగ్నిసంస్కార మొనరింపఁడయ్యె నొక్కఁ, డైన నాపాపురాలికి నంత శమన
భటులు చనుదెంచి బంధించి పాశములను, నాయమను గొనిపోయిరి యమునికడకు.

క. అంతటఁ గృతాంతుఁ డొకము, న్వంతర మాయమను ఘోర మగునరకములో
నెంతయును వేచి విడువఁగ, నంతమునకు భువిని బుట్టె నాయమ యుడు మై. 1551

ఆ. అట్లు పుట్టి గోధ యై యామె యొక్కశ్మ, శానమందుఁ జేరి శవపలంబు
నారగింపఁ దొడఁగె ననుదినంబును నట్లు, తినుచు నుండ నొక్కదినమునందు. 1552

సీ. ఒకమహామునియింట నుదయంబు నొందిన, తత్పుత్రుఁ డచటికి దైవికముగఁ
జనుదెంచి యాగోధికను జూచి తద్బాధ, యెఱిఁగి సర్వము ధ్యానదృష్టిచేతఁ
దనతల్లి యగునాయమను నెట్టు లేనియు, నుదరించెడిబుద్ధి యుద్భవిల్లఁ
దనతండ్రి యగుతపోధనునియొద్దకుఁ జని, తనతల్లివిషయ మంతయును దెలిపి

గీ. యామెయుద్ధారమునకు నుపాయ మేది, యైన నెఱిఁగింపు మని వేఁడ నమ్మహర్షి
సంతసము నొంది తద్బుద్ధి కెంత యేని, వత్స తెలిపెద విను మున్నవాస్తవంబు. 1553

వ. పుణ్యతీర్థంబునందుఁ బుత్రునివలనఁ బిండోదకంబులం గొనినపితృవర్గంబు నరకహీనజన్మోద్ధృతం బై స్వర్గంబును స్వర్గంబునుండి వైకుంఠంబునుం జెందంగలుగు. దానంజేసి స్వపితృవర్గంబును బుత్రుం డుద్ధరింపకున్న నరకముం జెందు. కావున నీవు శీఘ్రంబుగా లెమ్ము. సూర్యుం డిప్పుడు కన్యారాశిగతుం డై యున్నవాఁడు. పితృవర్గంబు నుద్ధరింప నియ్యది ముఖ్యకాలంబు. 1554

సీ. కలదు భువిలోన ఖాండవకాననంబు, కలదు కాళింది దానిలోఁ గలదు దాని
తీరమందు నింద్రప్రస్థతీర్థ మందుఁ, గలదు మధువనతీర్థంబు కలుషహరము. 1555

సీ. దానిలో నొనరించి స్నానసంధ్యలను శ్రా, ద్ధంబు గావింపుము తల్లటముగ
దాన నీతల్లి గోధారూపమును వీడి, చను విష్ణుమందిరంబునకుఁ వేగ
మధుకాననశ్రాద్ధ మధికంబు సుమి గయా, శ్రాద్ధంబుకంటెను శతగుణములఁ
జలుప కుండిన నట శ్రాద్ధ మామెకు లేదు, ముక్తి యర్బుదకల్పములకుఁ గూడ

గీ. నని వచించుటయును మునితనయుఁ డతని, కెఱఁగి తన్మధువనమున కేగి పూర్వ
జన్మపితృవర్గముక్తి కై శ్రాద్ధ మచటఁ, జలిపి షట్పిండదానమునిని బ్రశాంతుఁ డగుచు. 1556

గీ. అరుగుదెంచుచునుండంగ స్వాశ్రమమున, కధ్వమధ్యంబునను దేవతాకృతులను
నమరుచును నెక్కి పద్మవిమానముల నేఁగు, దెంచి దర్శన మిచ్చి తత్పితృగణంబు.

గీ. వత్స కోరుము వరమును దత్ప్రసాద, మునను నరకమిము క్తిని బొంది మేము
పోవుచున్నాము వైకుంఠమునకు దివ్య, దేహములతోడ ముద మామతిల్ల నెదల.

సీ. అని పల్కుటయును నమ్మునిపుత్రుఁ డాశ్చర్య, మెలయంగ నాదేవతలను జూచి
మహనీయులార యుష్మచ్చరిత్రములను, దెలుపుఁడు నాపైని వెలయఁ గరుణ
యనుచు నం దొక్కఁ డిట్లనియె నాయన నేను, జనకుండఁ బ్రాగ్జన్మమునను నీకుఁ
ద్వన్మాత వ్యభిచారవర్తనంబున నిన్ను, గనుటను నా కది గామి హితము

గీ. త్రావి విషమును జచ్చి తత్పాతకమున, రాక్షసుఁడ నయి మన్వంతరమును బంచ
దశశతాబ్దంబులును హీనదశను నెల్లా, కడపి యీపోడశశతాబ్దకాలమందు. 1559

ఆ. నీవు మధువనమునఁ గావించినట్టిశ్రా, ద్ధమునఁ బొలఁగి దైత్యతనువు దివ్య
దేహ మేరుపడియెఁ దెలిపితి నాగాథ, యనుచు మునికుమారుఁ డతని కెఱఁగి. 1560

గీ. దేవ హరిభక్తి మామకభావమందు, స్థిరముగను బాదుకొనియుండ వర మొసంగు
మని యడుగ నాతఁ డట్టులె యగునుగాక, యని వరం బిచ్చి వైకుంఠమునకుఁ జనియె.

గీ. అంతఁ దత్పాప్రిగ్జననమాత యతనిఁ జూచి, తండ్రి నాయొనరించినతప్పువలనఁ
గడపి యొకకల్పమును నరకములలోనఁ, గొనకు నిలలోన గోధ నై జనన మొంది. 1562

గీ. తినుచు శవమాంసమును ననుదినము నొక్క, కాటిలో శతవర్షము లడపి నేఁడు
దివ్యతను బొందితి నికృష్టదేహ ముడిగి, సలుపుటను నీవు మధువనశ్రాద్ధవిధిని. 1563

క. అని పలుకుటయును నామెకు, నొనరించి ప్రణామ మూరకుండుటయును నా
మునిసుతుఁడు తదనుమతిఁ గొని, చనియెను నాకాంత విష్ణుసదనంబునకున్. 1564

వ. అంతటఁ దత్పూర్వజన్మపితామహుండు పత్నీసమేతంబుగా నాతనిం గని. 1565

సీ. నాయన మేము సనాతనాచారంబు, వదలి యధర్మవివాదములను
గావించుచును నంతకాలంబువఱకును, జీవించితిమి దానఁజేసి మాకు
దేహాంతమునఁ దటస్థించె రౌరవదుర్గ, తిని బడి దుఃఖ మొందెడియువప్ప
గడచె సహస్రయుగంబు లిప్పటి కింక, నెంతకాలం బిట్టు లేడ్వవలెనొ

గీ. యని వగచు చుండె మేము నిరంతరంబు, సలిపితిని నేఁడు మఖువనభ్రాద్ధమున
మాకు నుచ్చైఃపదస్థితి చేకుఱంగ, నీవు చేసినయుపకృతి యేమిచెప్ప. 1566

క. అనవుడు వారల కాతం, డొనరించి ప్రణామ మూరకుండుటయును దీ
వన లిచ్చి వార లతనికిఁ, జని రతిహర్షమున విష్ణుసదనంబునకున్. 1567

వ. అంతట నాతనిపూర్వజన్మప్రపితామహుం డి ట్లనియె. 1568

సీ. తండ్రి భవత్ప్రపితామహుండను నేను, బూర్వజన్మంబున భ్రూణహత్య
కావించి తత్పాతకంబున ఘోరదు, ర్గతులందుఁ గూలి దుఃఖములు చెంది
కడ కిలలోన సూకరగర్భమునఁ బుట్టి, మలభక్షణంబును జలిసి చలిసి
శునకగర్భంబున జనియించి తరువాతఁ, బడి పడి పడరానిబాధ లెల్ల

గీ. నవల వృక్షంబుగను బుట్టి యమితదుఃఖ, మనుభవించి వచింప నో రాడ కనికిఁ
గడపి మన్వంతరశతంబు కడకు నేఁడు, దురితము త్తుండ నైతి నీకరుణచేత. 1569

క. అనవుడు మునితనయుం డి, ట్లనియెను నీ వెట్లు భ్రూణహత్యను గావిం
చినవాఁడవొ వచియింపుము, కనికరమున నాకు వినఁగఁ గాంక్ష జనించెన్. 1570

వ. అని యడుగుటయు నాతనికిఁ దత్ప్రపితామహుం డి ట్లనియె. 1571

సీ. మున్ను బ్రాహ్మణవంశమున నేను జనియించి, ధనలోభమున మంత్రతంత్రవిధుల
నేర్చి యౌషధముల నెలఁతల కిచ్చుచు, నార్జించు చుంటి ద్రవ్యంబు దాన
నధనునిజ్ఞానంబు హరియించు లోభంబు, కల్యాంబువును రవి కొనినయట్లు
జ్ఞానంబు నశియింపఁ జలుపు పాపము దాన, నరకంబు హీనజన్మమును బొందు

గీ. నట్టు లుండంగ నొకదిన మందు నొక్క, గర్భవతి యరుదెంచి నాకడకు స్వామి
కంటి నిప్పటి కార్గురు కన్యకలను, జెప్పు మీగర్భమున నెట్టిశిశువు కలదొ. 1572

క. అని ప్రశ్నించుటయును నేఁ, గనులను మూసికొని బకముక్రై వడి ధ్యానం
బును జేసినట్టు లభినయ, మొనరించి క్షణంబు పిదప నూఁపుచు శిరమున్. 1573

గీ. తెఱచి కన్నుల మెల్లఁగాఁ దెలుప నీకు, నిప్పుడును గన్యకయె పుట్టుఁ దప్ప దంటి
నంతటను నామె పడి మదీయాంఘ్రులందు, నేడులుగఁ బాఱఁ గన్నునీ రేడ్వఁ దొడఁగె.

సీ. ఆసమయమున నే నాయమ నోదార్చి, యింతి నీ వేడ్వంగ హేతు వేమి
చెపుము నావుడు నామె క్షితిసురోత్తమ నాకుఁ, బ్రభవించె నేని స ప్తమకుమారి
చావు సిద్ధం బని జాతకంబున నుండె, నేఁ జేయవలసిన దేమి యింక
ననవుడు నిదె సమయంబు ద్రవ్యము లాగ, నని యెంచి మది నిట్టు లంటి నేను

గీ. కలికి భయపడవలదు నీగర్భకన్య, పురుషుఁ డగునట్టు లౌషధంబును నొసంగు
వాఁడ నని చెప్పుటయును నవ్వనిత నిధిని, గన్న పేద తెఱంగునఁ గని ముదంబు. 1575

క. తనచెఱఁగులోనఁ గట్టిన, కనకపలం బొసఁగి నాకుఁ గరుణింపుము న
న్ననుటయును శ్రీఘ్రకాలం, బున నిచ్చెద నౌషధంబుఁ బురుషుఁడె పుట్టున్. 1576

క. అని చెప్పి యుపాయమును నే, ననిపి గృహంబునకుఁ జనవ నాలోచనముం
బొనరించి మానసముననె, కని కొంక్క యుపాయమును సకౌతుకమతి నై. 1577

ఆ. పనిచినాఁడ గర్భపాతంబు గావించు, నౌషధంబు నప్రశస్త మొకటి
చేతి కిచ్చి దాని నాతన్వి భుజియించెఁ, గొడుకు పుట్టుననెడి కుతుకమునను. 1578

ఆ. అంత నాఁటిరేయి నయ్యె గర్భస్రావ, మాపడంతి కాఁపు యయ్యె తృతీయ
మాస మగుట శిశువు మగవాఁడొ యాఁడుదో, యెఱుఁగరాదు చిహ్న మేరుపడమి.

సీ. అంతట మఱునాఁడు చింతతో నాయింతి, యేతెంచి నాయింటి కేడ్చి యపుడ
నొకటి చేయఁగఁబోవ నొకటి యయ్యె మదీయ, పాపకర్మమునఁ నిర్భాగ్య నగుట
నని పల్కి నాద్రవ్యమును నా కొసఁగుము, చనియెద ననుడు నాచాన కపుడె
ముసు నేను జేసి యుంచిననిశాభస్మాన్వి, తేష్టికాచూర్ణంబు పెట్టి చూపి

గీ. తల్లి యీయౌషధంబును ద్వన్నిమిత్త, మొనరిచితి దీనిలోన నీ వొసఁగినట్టి
ధనముకంటెను నిబ్బడిధనము పడియె, ననఁగ నా దని యిపుడు నిన్నడుగ నైతి.

క. అనవుడు నాయమ యేమియు, ననకుండఁగఁ బోయె నింటి కావలిముఖి యై
వినిచితిని నేను గావిం, చినపాపము దాఁపకుండఁ జివరకు నీకున్. 1581

క. మధువనతీర్థశ్రాద్ధం, బధికాధికఫలద మగుట నతిఘోరాఘో
దధినుండి గట్టుఁ జేరిచె, నధోగతులలోనఁ జిక్కి యల్లాడుననున్. 1582

క. అని చెప్పుటయును వందన, మొనరిచి మునిపుత్రుఁ డూరకుంటయు నేఁగెన్
దనప్రపితామహుఁడు రయం, బున వైకుంఠంబునకుఁ బ్రమోదముతోడన్. 1583

వ. అంతటఁ దత్పూర్వజన్మప్రపితామహి యిట్లనియె. 1584

గీ. తండ్రి నరకాగ్నిలోఁ గ్రాఁగి తల్లడిల్లు, చున్న నన్నిప్పు డమృతాబ్ధి నోలలార్చి
సౌఖ్యపఱిచితి మధువనశ్రాద్ధమునను, నీకతంబున ధన్యత నాకుఁ గలిగె. 1585

క. అని చెప్పి తత్ప్రణామం, బును గొని వైకుంఠమునకుఁ బోయె సుపర్వుల్
తనవెంట నరుగుదేరఁగ, వినుతించుచు విష్ణునగరవీథులలోనన్. 1586

సీ. అంతట మునిపుత్రుఁ డరుదెంచి మరలను, జనకాశ్రమమునకు సత్వరముగ
నెఱిఁగింప జరిగినవృత్తాంత మఖిలంబు, నమ్మహాముని ప్రమోదమ్ము నొంది
యాశ్రమభారంబు నాత్మజున్మనిపై ని, నునిచి తా మధువనంబునకు నేఁగి
యచ్చట స్నానంబు నాచరించుచును వి, శ్రాంతితీర్థాంబుపూరంబునందుఁ

గీ. గొంతకాలంబు గడపి నిశ్చింతముగను, స్నాన మొనరించుచును నొకనాఁడు విష్ణు
దర్శనము గోర శార్ఙ్గి తత్క్షణమునంద, యతనిముంగల నిల్చి ప్రత్యక్షముగను. 1587

క. తనగరుడవాహనముపై, నునిచికొని తపోధనుని మహోత్సాహమునన్
జనియెను వైకుంఠమునకు, ననిమిషులును మునులు విస్మయంపడు చుండన్. 1588

సీ. అని చెప్పుటయు శిబి విని సర్వమును నొక్క-, సంశయం బుదయింప స్వాంతమందు
నారద పితృగణోద్ధారకుం డగుమహా, త్ముం డేకతంబునఁ గుండఁ డయ్యె
విశదంబుగను నాకు వినిపింపుము తదీయ, వృత్తాంతమును విన వేడ్క- గల్గె
ననుడు నారదుఁ డిట్టు లనియె నాతనిఁ జూచి, విశ్వంభరాధీశ వినుము వినుతుఁ

గీ. జేరి మును లెల్లరును హరిద్వారమందు, జ్యేష్ఠసితదశమీతిథి నేకతమున
నుండ నచ్చటి కపుడు బుధుండు రాఁగ, నందఱును లేచి కూర్చుండి రతఁడు మ్రొక్క-.

సీ. అం దొక్క-మునిపుత్రుఁ డది యెల్ల వీక్షించి, య శ్చర్య మొదవంగ నాత్మలోనఁ
దనజనకునిఁ గనుంగొని యి ట్లనియెఁ దండ్రి, యీచిన్నవాఁ డెవ్వఁ డితఁడు రాఁగ
మునులెల్ల గౌరవంబున లేచి రనవుడు, వాని కి ట్లనియెను వానితండ్రి
తనయ యీతఁడు గురుతనయుండు బుధుఁ డను, వాఁడు చంద్రాన్వయవర్ధనుండు

గీ. నావుడుఁ దదుక్తు లెల్లఁ దన్నందనుండు, విని మరల నిట్టు లనియెను జనక నీవు
చెప్పినది సంగతము గాదు జీవసుతుఁడు, హిమకరాన్వయవర్ధనుం డెట్టు లయ్యె. 1590

సీ. అనవుడు వానికి నమ్మౌని బుధజన్మ, వృత్తాంత మంతయు నెఱుఁగఁజేయ
మునికుమారుండు పక్కు-న నవ్వె యీతఁడు, కుండుఁడా యని యూరకుండె నంత
సర్వభూతాంతరజ్ఞాత యైనబుధుండు, గ్రహియించి తద్ధాసకారణంబు
మునిసభలోన నమ్మునిపుత్రునకు శాప, మిచ్చెఁ గుండాండుగా నిలను బుట్ట

గీ. నంతఁ దజ్జనకుండు బుధాంఘ్రులందు, నిజతనూజునిఁ బడ వైచి నిర్మలాత్మ
తగదు బాలుని శపియింపఁ ద్వాదృశులకు, నగునె పిచ్చుకపై ని బ్రహ్మాస్త్ర మేయ.

సీ. రాదు సాధువుల కాగ్రహ మెప్పుడును గూడ, నేకతంబున నైన నెన్నఁ డేని
వచ్చినఁ గ్రోధంబు వహ్నితప్తం బైన, యుదకంబు శైత్యంబు నొందినట్లు
క్షమచేత శమియించుఁ గాన క్షమాసారు, లని చెప్పుదురు సాధుజనుల బుధులు
జ్ఞానవివర్జితుం డైనబాలకుని న, నుగ్రహింపుము వీడి యాగ్రహంబు

గీ. నని వచించుటయును బుధుం డాగ్రహంబు, నుడిగి తాపస నీపుత్రుఁ డుర్విలోనఁ
బుట్టినను గుండుఁ డై జ్ఞానమునను మేను, విడిచి జన్మాంతరంబునఁ బడయు ముక్తి.

ఆ. అని యనుగ్రహించి చనియె నాతాపస, సుతుఁడె కుండుఁడుగను క్షితిని బుట్టి
మ్రంది మరలఁ బుట్టి మానిసూతిగఁ బిత్రు, గణము నుద్ధరించి కాంచె ముక్తి. 1593

క. ఈమధువనమాహాత్మ్యము, నేమానవుఁ డేని వినిన నిహలోకమునన్
క్షేమమును బొంది పరమున, దామోదరసన్నిధానదాస్యముఁ బడయున్. 1594

క. అని చెప్పుటయును శిబి యి, ట్లనియెను మహానీయ బదరికాశ్రమమహిమం
బును వినఁగ నాకు వేడుక, జనియించెను మదిని జెపుము సవిశేషముగన్. 1595

వ. అని యడుగుటయు నారదుం డాతని కి ట్లనియె. 1596

— ఇంద్రప్రస్థబదరికాశ్రమమాహాత్మ్యము :—

సీ. జననాథ మధువనంబునకు నేకాదశ, కార్ముకపరిమితక్రోశతలమునఁ
బరమపావన మైనబదరికాశ్రమ ముండె, దానిమాహాత్మ్య మత్యద్భుతంబు
వినుము దృష్టాంతంబుగను నీకు నే నొక్క, వృత్తాంతమును వచియించువాఁడ
మున్ను మగధదేశమున నొక్కధాత్రీసు, రుం డుండె దేవదాసుండు నాఁగ
గీ. నాతనికి నుండె నుత్తమ యనెడిపత్ని, నామధేయార్హ శీల యాసుముఖికిఁ
బుట్టి రంగదుఁ డనియెడిపుత్త్రుఁ డొకఁడు, వలయ యనుకన్య యొకతెయు వర్ణ్యగుణులు.
క. వారికి విద్యాబుద్ధులు, నేరిపి సుగుణముల కెల్ల నిధు లని లోకుల్
పేరుకొనుయోగ్యతను జే, కూరిచి తలిదండ్రు లొదవఁ గౌతుకం బెదలన్. 1598
గీ. యుక్తకాలములందు శాస్త్రోక్తవిధిని, బరిణయంబులు నేసిరి ప్రజలు పొగడ
నవల భర్తృగృహంబున కరిగె వలయ, యంగదుఁడు గృహకార్యధుర్యత వహించె.
గీ. అంతటను దేవదాసుఁ డాహ్లాద మొదవఁ, దనవధూటిని బిలిచి యి ట్లనియెఁ దన్వి
చేయవలసినకార్యముల్ చేయఁబడియెఁ, గొడుకు గృహకార్యనిర్వాహకుఁ డయ్యె.
సీ. శమియింప నున్నది జవ్వనం బాసన్న, మైనది జర యది యంటె నేని
శాంతింపఁజేయు సచంద్రనక్షత్రకాం, తిని ప్రభాతమువోలె నేత్రశక్తి
గమనమాంద్యంబును గలుగంగఁ జేయును, బంధశృంఖలవోలెఁ బాదములకుఁ
గంపింపఁజేయు నంగములను మేదినీ, రుహదళంబులను మారుతమువోలెఁ
గీ. గాన జర రాకయుండె శీఘ్రముగ నేఁగి, పుణ్యతీర్థంబులకు స్నానములను గాయ
శుద్ధి గావించుకొని చిత్తశుద్ధి దానఁ, దనరఁ దరియించుగతి చూచుకొనఁగవలయు.
గీ. చచ్చువఱకును మోహపాశమునఁ జిక్కి
విడువఁ జాలక సుతదారవిత్తములను
నేడ్చు చుండును మూఢుఁడు గృహమునందె
బుధుఁడు వైరాగ్యమున సర్వమును ద్యజించు.
ఆ. ఆత్మ నాత్మ తప్ప నన్యులు తరియింపఁ, జేయఁజాల రనుట చివరమాట
దాని నెఱిఁగి ప్రాజ్ఞు లైనవారలు భవ, రక్తి విడుతు రాత్మముక్తికొఱకు. 1603
క. కావున నె తీర్థయాత్రను, గావింపఁగ నేఁడు వాంఛ గలిగెను నాకున్
నావుడు నుత్తమ యుత్తమ, భావ యగుట నిట్టు లనియె బహుభక్తి మెయిన్. 1604
ఆ. పతిని విడిచి యుండ భావ్యంబె సాధ్వికి, నరునివెంట నీడ యరుగ కున్నె
యనుడు దేవదాసుఁ డామెభావమునకు, సంతసంబు నొంది స్వాంతమందు. 1605
గీ. ఆమెతోడను బయన మై యాత్మజుండు, కొంతదూరంబు తమవెంటఁ గూడిరాఁగ
నతని సామోక్తులను నింటి కనిపి పైని, నరుగు చుండంగ మార్గమధ్యంబునందు.
క. కనఁబడుటయు నొకసిద్ధుం, డొనరించి ప్రణామ మాగుణోత్తరునకు ని
ట్లనియె మహాత్మ వచింపుము, వినఁగ భవద్గాథ నాకు వేడుక గలిగెన్. 1607

వ. అని వేఁడుటయు నాసిద్ధుండు పిశాచునిం గ ట్లనియె. 1608

సీ. క్షితిసుర నే నొకసిద్ధుండ సాంఖ్యవిదుఁ, బ్రసిద్ధపుణ్యతీర్థములు సేవించి
[illegible] వెలసినాఁ [illegible], యెప్డు [illegible]
నాకనాయకు [illegible] స్నానంబు, యమునలో [illegible]
జని బదరీక్షేత్రమునకుఁ [illegible], [illegible]

గీ. నప్పు డొకకాసారము వచ్చి యందు మునిఁగి, లేచి యట నున్నకిల్బిషము గాంచి మర్త్య
వాక్యత్రోవ నిట్లు లనియెను స్వామి యిపుడు, నన్ను [illegible] నాపూర్వజన్మగాథ.

గీ. ఈమహాపుణ్యతీర్థ మేనామమునను, వెలసి యున్నది చెప్పుము వినఁగ నాకు
ననుడు మాదేశికం డిట్టు లనియె నప్డు, నేమొ నీపూర్వవృత్తాంత మొలయఁ జెపుమ.

సీ. అనుడు నామహిప మిట్లనియె స్వామి వచింతు, వినుము నాకథ యెల్ల విశదముగను
మున్ను నేను గళింగమునకుఁ బ్రభుండ నై, ధనమదాంధ్యంబు నేత్రములఁ గప్పఁ
గామంబు తల కెక్కఁ గనఁబడ్డసతి నెల్ల, గ్రహియించుచును బలాత్కారమునను
వనసామజమువోలె వర్తించుచుండంగ, నస్యులవలన భయంబు లేక

గీ. ప్రజలు నాదౌష్ట్యమును సహింపంగ లేమిఁ, జనఁగఁ బరదేశమునకు రాష్ట్రమును విడిచి
యుద్యమించుచు నుండంగ నొక్కదినము, నందు దుర్వాసుఁ డచ్చటి కరుగుదెంచె.

క. అరుదేరఁగ దుర్వాసుం, డరిగి యతనికడకుఁ బౌరు లందఱు నాదు
శ్చరితమును జెప్పి యమ్మునిఁ, జరణంబుల మీఁద వ్రాలి సంక్షోభింపన్. 1612

సీ. అంతట దుర్వాసుఁ డాగ్రహావిష్టుఁ డై, సఖులతో నే నున్నసమయమందుఁ
జనుదెంచుచుండె మత్సదనంబులోనికి, నతని నెట్టంగి నే ననుప భటుల
వారల నతఁడు హుంకారమాత్రంబుచే, క్షణకాలముననె భస్మం బొనర్చి
ననుఁ జూచి మహిప మై వనములోఁ జరియింపు, మని తిట్టి స్వాశ్రమంబునకుఁ బోయె

గీ. నంతటను నాకు రాజదేహంబు పోయి, కానరిశరీరము జనింపఁ గానలందుఁ
దిరిగి బహుకాల మిచటి కేతెంచినాఁడ, నాయొనర్చినపూర్వపుణ్యమున నేఁడు. 1613

సీ. అని వచించుటయు ని ట్లనియెను గపిలుండు, వసుధాధినాథ పూర్వంబు నీవు
పొనరించితివో యేమి పుణ్యంబు నుడువుము, నాఁగ ని ట్లనియె నానరవరుండు
నెలకొల్పితిని గూపములఁ దటాకముల వృ, క్షములను లోకోపకారకముగ
దాన నీపుణ్యతీర్థమున మునుఁగుటయుఁ బ్రా, గ్జన్మసంస్మృతియును సంఘటిల్లె

గీ. నింక నీకాసరశరీర మెట్లు నాకుఁ, దొలఁగి వెంటనె త్రిదివంబు కలుగఁగలదొ
చెపుము దయతోడ మఱవ నీచేయునట్టి, యుపకృతిని నెన్నటికిఁ గూడ. నుల్లమందు.

వ. అని వేఁడుటయుఁ గపిలుం డాతని కి ట్లనియె. 1615

సీ. ఇది బదరీతీర్థ మిందు స్నానము చేయు, నప్పు డేసంకల్ప ముప్పతిలునొ
తత్సిద్ధి గలుగు నేత త్తీర్థమున, [illegible] మాడినవెంటనె యద్భుతముగఁ

గావున నీక్షుద్రకాయంబు వోలంగంగ, స్వర్గంబు గలుగంగ స్వాంతమందుఁ
దలఁచి యీనీటను జలుప్రము స్నానంబు, శీఘ్రంబ సేసెఁ దత్సిద్ధి గలుగు
గీ. ననుచు నమ్మునివచియించినట్ల లోనఁ, దలఁచికొని యానృపాలుఁడు సలిపె నంద
స్నానమును వెంటనె తొలంగి సైరిభాంగ, మమరతను వాలెసికి గ్రైత నమ్మాతిముని.
గీ. అంతటను శక్రుఁ డచ్చటి కరుగుదెంచి, యతని నెక్కించుకొని దివ్యయానమందు
నరిగెఁ ద్రిదివంబునకు మును లనిమిషులును, జేయు చుండఁగ నుతులను వేయినోళ్ల.
క. కావున మీ రాత్రిభువన, పావనతీర్థమున కరిగి పడయుఁడు ముక్తిన్
గావించి యందు స్నానము, భావంబున మోక్షవాంఛ పరఁగుచు నుండన్. 1618
చ. అని వచియింపఁగన్ బదరికాశ్రమభూమికి నేగి దానిలో
నొనరెడిపుణ్యతీర్థమున నుత్తము లైనతపోధనాగ్రణుల్
మునుఁగుచు నుండఁ జూచి కడుమోదము సంఘటిలంగ స్నానముం
బొనరిచి మోక్షకామమున ముక్తిని బొందిరి విప్రసత్తముల్. 1619
గీ. భక్తితో విన్నయెడ హరిప్రస్థసుస్థ, బదరికాశ్రమతీర్థప్రభావ మెవ్వఁ
డేని తత్తీర్థమున మున్గుమానవునకుఁ, గలుగుపుణ్యంబు నార్జించు సులభముగను.

—: ఇంద్రప్రస్థహరిద్వారమాహాత్మ్యము :—

సీ. మఱియు నీ కొకగాథ యెఱిఁగించెదను విను, కాంగుఁ డనెడితస్కరుఁ డొకండు
చండాలకులభవుం డుండె హరిద్వార, మందు వాఁ డెపుడును సర్థవాంఛఁ
గావింపరానిదుష్కార్యముల్ చేయుచు, నొకనాఁడు రవిపర్వ మొదవుటయును
నచటికి స్నానార్థ మరుగుదెంచినయొక, యర్యునిద్రవ్యంబు నపహరించె
గీ. నంతటను వైశ్యసేవకు లతనిఁ బట్టి, కొనఁగఁ బరువెత్తి నందుద్వారను వధించి
వాఁడు మరణించె మూఁడనవానిచేత, నపుడు మూఁడువిమానంబు లటకు వచ్చె.
ఆ. అరుగుదెంచినట్టియావిమానములపై, దివ్యదేహములను దేజరిలుచు
నధివసించి వచ్చినట్టియామువ్వురు, గగనవీథియందుఁ గానఁబడుచు. 1622
సీ. కని యారుజుని నిట్టు లనిరి పుణ్యాత్మ మా, తుచ్ఛశరీరముల్ తొలఁగిపోయి
దివ్యదేహములు ప్రాప్తించె నీపుణ్యతీ, ర్థమునందు విడుచుటఁ బ్రాణములను
నమరలోకమునకు నరుగుచుంటి మటంచుఁ, దెలిపి యాక్షణమందె దివికిఁ జనిరి
యంతట నావైశ్యుఁ డాత్మసేవకులకుఁ, జలిపి విధ్యుక్తసంస్కారములను
గీ. వారిశల్యంబులను హరిద్వారతీర్థ, గంగలోఁ బడవైవ నాక్షణమునంద
త్రిదివమునుండి వార లేతెంచి యిట్టు, లనిరి వైశ్యునిఁ జూచి యాహ్లాద మొదవ.
గీ. స్వామి మృతు లైనవారలశల్యములను, నిమ్మహాపుణ్యతీర్థతోయమ్ములోనఁ
గలుప మృతులకు బ్రహ్మలోకంబు గలుగు, స్థలమున నెయున్న నస్థులు గలుగు దివము.
ఆ. కాన నీవు మాకుఁ గావించినమహోప, కారమునను దివము గడచి మేము
చనుచు బ్రహ్మలోకమునకు నీవిషయంబు, తెలుప నీకు వచ్చితిమి మహాత్మ. 1625

క. అని చెప్పి కన్నులారఁగఁ, గనుచుండఁగ నూరుజుండు గగనవిమానం
బున బ్రహ్మలోకమునకుఁ, జనిరె హరిద్వారమహిమ శక్యమె పొగడన్. 1626

గీ. అంతటను నూరుజుండు ప్రత్యక్షముగను, గాంచుటను దన్మహత్త్వ మెక్కుడనె యుండి
మునుఁగుచును గంగలోపల ననుదినంబుఁ, బొందె దేహావసానమునందు ముక్తి. 1627

గీ. అనుడు శిబి యిట్టు లనియె మహానుభావ, వింటి శ్రావ్యంబుగ ననేకవిషయములను
నింకఁ బుష్కరతీర్థమహిమ వచింపు, మని యడుగ నారదుం డిట్టు లతని కనియె.

—: ఇంద్రప్రస్థ పుష్కరతీర్థ మాహాత్మ్యము :—

సీ. కలఁడు విదర్భనగరమున మాలవుం, డనియెడియొక్క బ్రాహ్మణుఁడు మున్ను
తత్త్వజ్ఞుఁ డగుట నాతఁడు సంసృతిని రోసి, సన్న్యసింపఁ దలంచి స్వాంతమందుఁ
జని గౌతమికి బృహస్పతి సింహగతుఁ డైన, తఱి స్నాన మొనరించి దానిలోన
నాత్మస్వస్సృతనూజుఁ డగుపుండరీకుంపు, సకలపావనగుణశాలి యగుట

గీ. నాతని కొసంగి స్వసమార్జితార్థ మందు, సగము సగ మిచ్చి తదితరబ్రాహ్మణసురులకు
సన్న్యసింపంగ నంతఁ దత్స్వస్సుతుండు, స్వధనమున నాలుగవపాలు బుధుల కిచ్చి.

క. కొని మిగిలినధనభాగముఁ, గొని మాతులునాజ్ఞ విడిచి గోదావరి న
ల్లన నీపుష్కరతీర్థం, బునకుం జనుదెంచి స్నానమును గావింపన్. 1630

ఆ. పుష్కరమున నొక్కభూప్రదేశమునందు, నోడలినిండి రక్త మురలుచుండ
నగతికముగఁ బతితుఁ డై యున్న భరతునిఁ, గాంచి కళవళంబు గదుర మదిని. 1631

క. అక్కట యనుజున కీగతి, యిక్కడఁ గలుగంగ నేమిహేతువొ యనుచున్
బొక్కుచు నుండఁగ మదిలోఁ, గ్రక్కి రుధిర మతఁడు నోటఁ బ్రాణము విడిచెన్.

సీ. అంత దివ్యవిమాన మటకు రా భరతుండు, దివ్యదేహంబుతోఁ దేజరిలుచు
నం దధిష్ఠించి యి ట్లనియెను బుండరీ, కునిఁ జూచి యగ్రజ వనరవలదు
భవదనుజుఁడ నేను భరతాభిధానుండ, వినుము నాచరితంబు వినుతు నీకు
ద్యూత మాడుటయుఁ జేయుటయుఁ జౌర్యము ప్రభావతి యనువేశ్యతో వర్తిలుటయు

ఆ. మదిర ద్రావుటయును మద్భాగధన మెల్ల, నార్చుటయును దెలిసినదియ నీకుఁ
గాని తెలియనట్టికార్యంబు గల దొండు, తెలుపువాఁడ దానిఁ దేటపడఁగ. 1633

వ. మాతులుండు దానపాత్రుండ వగునీకుఁ దనధనం బెల్ల నొసంగి తాను సన్న్యాసంబుఁ గైకొనఁదలంచి నిన్నుఁ దోడ్కొని గోదావరి కేఁగె ననువార్త యొకపక్షంబు గడచిన పిదప నాచెవింబడ నేను గామాంధుండ నగుటచే యుక్తాయుక్తంబు లెఱుంగక నీవు ధనమ్ముం దీసికొని పుష్కరతీర్థంబునకు వత్తు వనియు నచ్చట నిన్ను వధించి యాధనముం గొనివచ్చి ప్రభావతికి సంతోషముం గలిగింపవలయు ననియు నాలోచించి వచ్చి పుష్కరతీర్థంబున నీకొఱకు వేచికొనియుంటి. 1634

సీ. అంతలోపలఁ గొంద ఱర్యులు వాణిజ్య, మున గడించి ధనంబు పూర్ణముగను
[illegible]

నిచటనె శయనించి నేను గూడను బండు, కొంత వారలుపండుకొన్నచోట
నర్ధరాత్రంబు గా నపహారింపంగ ద, ద్ధనమును నే లోన దలంచు చుండ

గీ. నెవఁడో లెస్కరుఁ డప్పు డిట కేఁగుదెంచి, తద్ధనము గొనిపోయెడి తఱిని దాని
నపహరింపంగ నే నెంచి యాత్మలోన, వాయువేగంబునను బోతి వానివెంట. 1635

ఆ. అపుడు తిరిగి వెనుక కాతఁడు నను జూచి, యీాకెత్తోడ బొడిచె నెడఁద యగల
నంత నేను ఖడ్గహస్తుండ నయ్యును, బోర శక్తి లేమి భువిని బడితి. 1636

సీ. అంతట వాఁ డేగె నతిరయంబున గుండె, చెదరుటచే నేను స్మృతి తొలంగ
బ్రాణావశిష్టుండ నై యిట నుండంగ, నీ వేగుదెంచితి వింతలోన
నిను గనుంగొనినవెంటనె ప్రాణములు పోయెఁ, బోవుటఁ బ్రాణముల్ పుష్కరమున
బాపి నై నను నాకుఁ బ్రాప్తించె స్వర్గంబు, పూతుండ నై నేను బోవుచుంటి

ఆ. ననుడుఁ బుండరీకుఁ డాశ్చర్యమును జెంది, యనఘ నీకు నిచట ననుపమ ముక్తి
గలుగ నేమి పుణ్యకర్మంబు చేసితో, తెలిసె నేని నాకుఁ దెలుపు మయ్య. 1637

వ అని యడుగుటయుఁ బుండరీకునకు భరతుం డి ట్లనియె. 1638

సీ. ద్యూతంబులో జయ మొందె నే నొకనాఁడుఁ గొని ధనం బింటికిఁ జనుచునుండ
మార్గమధ్యంబున మాణవకుఁ డొకఁడు, మృతుఁ డయి పడియుండె నేను వాని
నెత్తికొని తలపైని నేఁగి గంగకు దాని, తటమున శవమును దగులఁబెట్టి
కలిపి తదస్థులు గంగలోఁ దత్క్రియ, మునకు ద్యూతార్జితధనము నెల్ల

గీ. వ్యయ మొనర్చితిఁ దత్పుణ్యవశముచేతి, నేడు పుష్కరమున నాకు నిధన మబ్బె
నిచట మద్దేహమును దహియించి నీవు, చెందుము కృతార్థతను నేను జెందినట్ల.

క. అని చెప్పి త్రిదివమునకుఁ, జనుటయుఁ దత్కాయమునకు సంస్కారంబుల్
బొనరించి పుండరీకుఁడు, మనమునఁ దలఁచుచును దీర్థమాహాత్మ్యంబుల్. 1640

గీ. మాఘమాసంబునం దెల్ల మాధవుండు, నానికేతనమందు నుండంగవలయు
ననెడిసంకల్పమున స్నాన మచటఁ జేసి, స్వగృహమున కేఁగి భరతునివార్త దెలిపె.

గీ. అపుడు తనబాంధవులలోన నజ్ఞు లైన, వారు శోకంబు నొందిరి వానిమృతికిఁ
బ్రాజ్ఞు లగువారు సంతోషపడిరి వాఁడు, పడసినత్రివిష్టపావాసభాగ్యమునకు. 1642

ఆ. అంతఁ గొంతకాల మరుగంగ మాఘమా, సంబు వచ్చుటయును జక్రపాణి
ప్రీతితోడఁ బుండరీకునిగృహమున, కరుగుదెంచె గరుడి నధివసించి. 1643

ఆ. అపుడు పుండరీకుఁ డానంద మొదవంగ, ననుదినంబు శౌరి కర్చనంబు
సలుపుచును నొసర్చి జాహ్నవీస్నానంబు, గడపె మాఘమాసకాల మెల్ల. 1644

సీ. అంత నాతనిభక్తి కానందమును బొంది, హరి యిట్టు లనియె భక్తాగ్రగణ్య
యొకదినంబునను ము న్నొనరించుటను నీవు, పుష్కరస్నాన మాఘవ్రతా మునను
క్రీతుండ నై యుంటి నీతపోమాస మం, తయును జాపక నీవాంతరమున నేను
పుష్కరై కస్నానమును జేసి జాహ్నవీ, పూర్ణమాసస్నానపుణ్యవైభవపు

గీ. నని ప్రబోధించి తార్క్ష్యవాహనుఁడు పైని, సతిని నెక్కించుకొని యంత సరగునంచి
ముక్తికై పుష్కరంబున ముంచఁగఁ జేసి, చనియె వైకుంఠమునకుఁ దత్సహితముగను.

క. అని చెప్పుటయును శిబి యి, ట్లనియెఁ దపోధన యిఁకఁ బ్రయాగమహాత్మ్యం
బును జెప్పుము వినఁగ నాకుఁ, జనియించెను గోర్కి నాఁగ నారదుఁ డంతన్. 1646

—: ఇంద్రప్రస్థప్రయాగమాహాత్మ్యము :—

సీ. శిబిచక్రవర్తి నీక్షించి యి ట్లనియెం బృ, థ్వీపాల నర్మదాతీరమందు
మాహిష్మతి యనునామమున విశ్రుతి గన్న, నగరి యొకం డందు నానగరమందుఁ
గలదు మోహిని యనువెలయింతి యొక్కతె, యది రూపమునను యౌవనమున
నృత్యగీతములను నిశ్చేష్టుల నొనర్చి, పురుషుల బహుధనంబును గడించి

గీ. క్రమముగను జవ్వనమును రూపమును బోయి, వార్ధకము రాఁగ వైరాగ్యవశముచేత
దానధర్మంబులకుఁ దనధనము నెల్ల, వ్యయము గావించి గృహమును వదలిపెట్టి.

క. చనుచుండఁగ వనమార్గం, బునఁ దస్కరు లడ్డగించి మోదఁగ నాయు
గన చేష్ట దక్క పడ నా, వనభూమిని జనిరి విడిచి వా రావనితన్. 1648

సీ. ఆసమయమునఁ బ్రయాగతీర్థమునుండి, చనుదెంచుచును నొక్క భూసురుఁడు
కొనప్రాణమునఁ గొట్టుకొనుచుండు నామెను, గాంచి తాఁ దెచ్చినగాంగజలము
కొంచె మాయమనోట నుంచి చూచుచు నుండ, నది ప్రాపుకాలమునందు నామె
మహిషిగా నుండంగ మది నెంచుచును వీడు, టను మేను కేరళేశునకుఁ బుట్టి

గీ. సార్థకంబుగ హేమాంగి యనెడిపేరు, వడసి ప్రాగ్దేశవసుమతీపాలకునకు
మహిషి యై తనభాగ్యంబు మహిళ లెల్ల, సన్నుతించుచు నుండంగ సంతసిలుచు.

సీ. ఒకనాఁడు మంత్రిపుత్రిక యను నిజవయ, స్యయు నై సకలయింటి కరిగి తాను
గావింప నామె సత్కారంబు గైకొని, సలుపుచుఁ దాంబూలచర్వణంబు
చెలి నీగృహంబునఁ జిత్రవస్తువు చూపు, మే దేని గల దేని యెప్పుడు నాకు
ననవుడుఁ గల తెచ్చి తనహేమమంజూష, నుంచి యం హేమాంగియొద్దఁ దెఱచె

గీ. నప్పు డారాజమహిషి తదంతరస్థ, మైనపుస్తకమును గొని హస్తమునను
నద్రులను ద్వీపములను సముద్రములను, ఖండములను స్రవంతులఁ గాంచి యందు.

సీ. కొనకు యమస్వసృకూలస్థ మైనయిం, ద్రప్రస్థమును గాంచి దానిలోనఁ
దీర్థరాజాఖ్యచేఁ దేజరిల్లెడిప్రయా, గనుఁ జూచి తదవలోకనమువలనఁ
బూర్వజన్మస్మృతి పొడమంగ లజ్జచే, వినమితవదన యై వేగ లేచి
చని నిజమందిరంబునకు భర్తను జూచి, తనపూర్వజన్మగాథను వచించి

గీ. నాథ మన మేఁగవలయు నీనాఁడె తీర్థ, రాజమున స్నాన మొనరింప రమ్ము నాఁగఁ
గలుగమిని నమ్మకం బామెపలుకులందు, సంశయించుచు నుండంగ తన్మవరుండు.

గీ. మానవాధిప హేమాంగిమాట లెల్ల, సత్యములు సంశయింపక చనుము సర్వ
[illegible]ప్రయాగమున కనెడి, పలుకులు వినంబడియె వ్యోమపథమునుండి.

గీ. విస్మయము నొంది దానికి వివరమ్ము, సంశయము లెల్ల విడిచి తత్క్షణమునందు
రాజ్యమున నిల్పి మంత్రిని విధము నెఱ్ఱ, ఘనాత్మసతితోడ వచ్చి ప్రయాగకునకు.
గీ. కలుగఁగను విష్ణుసంప్రీతి తలఁచికొనుచుఁ, దనదనూమణితోడ నుత్సాహమునను
స్నానమొనరించెఁ దీర్థరాజమున నంత, నచటఁ గేతెంచి మాధవుఁ డజునితోడ. 1654
గీ. వారి నెక్కించుకొని నిజవైనతేయ, వాహనమునందుఁ బరమేష్ఠివాంఛవలన
సత్యలోకంబునకుఁ బోయి క్షణము నిలిచి, వచ్చి వైకుంఠమున కందు వారి నునిచె.
వ. ఇంకఁ గాశీకోర్ణశివకాంచీతీర్థంబులమాహాత్మ్యముం జెప్పెద వినుము. 1656

— ఇంద్రప్రస్థకాశీమాహాత్మ్యము —

సీ. పార్థివోత్తమ హరిప్రస్థతీరమునఁ గ్రొ, క్కారించు చుండెడికాశిలోన
బూర్వము శ్వేతయుగంబున శింశుపావృక్షము, శిరఃశిఖం బొకఁ డుండె దానిమీఁద
వాయసం బొకటి కలాయంబు నిర్మించు, కొని యుండె నద్దానికోటరమున
వ్యాళ మొక్కటి యుండె వాత్యచే నొకనాఁడు, పడిపోవ శింశుపాపాదపంబు
గీ. తత్ప్రమాదంబునను విషధరము చచ్చెఁ, గాకియును మ్రందె నంతలోఁ గలిగె వ్యాళ
శింశుపాకాకములకు విచిత్రముగను, దివ్యదేహంబు లమితప్రదీప్తితోడ. 1657
ఆ. అప్పు డేఁగుదెంచె నమరవిమానము, లాకసంబునుండి యద్భుతముగ
నందుఁ గూరుచుండి యాదివ్యమూర్తులు, చనిరి వేగ విష్ణుసదనమునకు. 1658
క. అనవుడు శిబి యి ట్లనియెను, మునివర వా రెవరొ పూర్వమున నేపుణ్యం
బున విష్ణుపురికిఁ బోయిరొ, వినిపింపుము నాకు వినఁగ వేడుక గలిగెన్. 1659
వ. అని వేఁడుటయు నారదుండు శిబి కి ట్లనియె. 1660
సీ. మును కురుజాంగలంబున శ్రవణుండు నా, నొకబ్రాహ్మణుం డుండె నుర్విలోన
నతని కుండిరి కుంర యనుభార్య యొక్కతె, యును గురంటకుఁ డనునను జా డొకఁడు
శ్రవణుండు విప్రధర్మము మానుటను గోప్య, ముగఁ జేయుటను మిష్టభోజనంబు
పొందె వాయసజన్మమును గురంటకుఁడు దూ, షించుచు దేవతాతిథిసురులను
గీ. సలుపుచును వేదశాస్త్రదూషణము నిర్వి, శంకముగ సంచరించుట సర్ప మయ్యెఁ
గుంర తదుభయపాపానుకూలవృత్తి, నుండుటను వృక్ష మై వారి కండ యయ్యె.
సీ. ఇంకఁ దత్పుణ్యంబు నెఱిఁగింతు వినుము వా, రలు ముప్వురును నొక్కగ్రామమునకు
నరిగి యొక్కదినంబునందు వచ్చుచునుండ, రాత్రికాలమున స్వగ్రామమునకుఁ
బథమధ్యమున నొక్కపాంథుఁడు నిల్చి యీ, కూపంబునందు నాగోవు పడియెఁ
జావకపూర్వమె లేవఁదీయుం డని, యడుగ వారినిఁ గుంర యనుమతించె
గీ. శ్రవణుఁడు గురంటకుండును సాహసమున, బావిలో దూఁకి గోవును లేవఁదీసి
దరికిఁ జేర్చిరి యాసుకృతమున వారు, ముప్వురును గాశిలోఁ జచ్చి ముక్తు లైరి. 1662
గీ. అవనినాథ హరిప్రస్థమందు నున్న, కాశియును శివనగరియె కాని యుందు
మ్రందువారికి వైకుంఠమందిరంబు, నందు వసతియు విష్ణుసఖ్యమును దొరకు. 1663

— ఇంద్రప్రస్థగోకర్ణతీర్థమాహాత్మ్యము —

సీ. గోకర్ణతీర్థమం దాకాశమున నేని, స్థలజలంబులను నెచ్చటను నేని
చచ్చినజంతువు శంకరుం డై ప్రకా, శించుచుఁ గైలాసశిఖరమందు
శివునితోఁ గూడను జెందు ముక్తిని నంతె, కాని పునర్జని గాంచఁ డిలను
మును నాకు బ్రహ్మ చెప్పినగాథ యొక్కటి, దృష్టాంతముగ నీకుఁ దెలుపువాఁడ
గీ. నొక్కగవ్యూతిదూరమం దున్నయది ప్ర, యాగమునకు మర్యాదాద్రి యందుఁ గిర్క-
టాఖ్యుఁ డగునొక్కవనచరుం డధివసించు, నా తనికి జర యనునొక్క నాతి యుండె. 1664
గీ. అప్పటికె నాపె భర్తల నైదుగురిని, విసముచేఁ జంపె నని తనస్వస వచింపఁ
దన్నుఁ గూడను నది చంపు నన్నబుద్ధి, దానిఁ జంపంగ ఖడ్గముఁ దాల్చి వాఁడు.
క. అరుదెంచుచుండఁగను దన, దరి కాపె గ్రహించి యడవిదారిం బడి వే
పరువెత్తఁ దొడఁగె నాతఁడు, పరువెత్తుచు నుండ వెంటఁబడి పట్టుకొనన్. 1666
ఆ. అట్లు పఱచి పఱచి యాజర గోకర్ణ, తీర్థభూమి కేఁగుదెంచి యవలఁ
బఱవలేక పట్టుపడి వానిచేతను, ఖడ్గనిహత యగుచుఁ గాయ ముడిగె. 1667
ఆ. అంత భిల్లుఁ డపగతామర్షుఁ డగుచును, దననివాసమునకుఁ జనియె నామె
పుణ్యతీర్థమందుఁ బొలియుటచే దివ్య, కాయ మొంది గౌరికడకు జనియె. 1668

—: ఇంద్రప్రస్థశివకాంచీమాహాత్మ్యము :—

సీ. అధిప యింద్రప్రస్థమం దుండుశివకాంచి, మహిమంబుఁ దెలుపంగ మాదృశులకు
శక్యంబు గా దిందు శర్వుఁ డారాధించి, హరిని దత్త్వజ్ఞాన మతనివలనఁ
బడయుట మే మెల్లఁ బరమేశ్వరునిఁ గొల్చి, చుందుము శివకాంచియందు సతము
హాయనశతము బాణాసురుం డిచ్చటఁ, గావించి తపము శంకరునికృపను
గీ. శివగణంబులలోపలఁ జేరి శివుని, స్వీయపురరక్షకునిగఁ గావించుకొనియె
నిచ్చటను మున్ను శివునకు మెచ్చి శౌరి, వెలసె శివకాంచి యనుపేర విష్ణుకాంచి.
సీ. మఱియొకగాథ నీ కెఱిఁగింతు వినుము హే, రంబాహ్వయుం డొక్కబ్రాహ్మణుండు
శివభక్తుఁడై మున్ను శివతీర్థముల నెల్ల, సేవించి శివకాంచిఁ జేరి తుదకు
నటనె వసించుచు నంతకాలమునకుఁ, దత్తీర్థమున మున్గి తనువు విడిచె
నప్పుడు శివభటు లరుదెంచి కైలాస, మునకు నాతనిఁ గొనిపోవుచుండఁ
గీ. ద్రోవలో నడ్డుపడి విష్ణుదూత లతనిఁ, గొని చనంగను వైకుంఠమునకు రుద్ర
భటులతోఁ డీకొనఁగ రుద్రభటులు గూడ, వారితోఁ బోరఁదొడఁగిరి ఘోరముగను.
ఉ. అంతట విష్ణురుద్రభటు లాహవముం బొనరించు చుండ ది
గ్దంతులు బెగడిల్లఁగను గంపము నొంద వసుంధరాతలం
బంతయు దేవతల్ బెగడి యార్చుచు నుండఁగ వచ్చి శంభుదై
త్యాంతకు లిర్వురున్ నగుచు నాఁపిరి వారలఘోరయుద్ధమున్. 1671

గీ. అట్టు లాఁగంగ సంగ్రామ మచ్యుతుండు, గరుడిపైని హేరంబుని గౌరవంబు
వెలయ నెక్కించికొని తనవెంట రాఁగ, హరముఖాఖిలసురులు రౌప్యాద్రి కేఁగి.

ఆ. అచట దించి వాని హరుఁడు సత్కారంబు, సేయఁ జనకు దాని స్వీకరించి
స్వభటయుక్తముగను స్వపదంబునకుఁ బోయె, విస్మయంబు నొంద విబుధు లెల్ల.

—: ఇంద్రప్రస్థసప్తర్షితీర్థమాహాత్మ్యము :—

గీ. కలదు సప్తర్షితీర్థాఖ్య గలిగినట్టి, తీర్థ మొక్కటి యీపుణ్యతీర్థమందు
సప్తఋషులకు సిద్ధి నొసంగినట్టి, దగుట సప్తర్షితీర్థాఖ్య నది వహించె. 1674

గీ. అది చతుర్వర్గము నొసంగు ధ్యానమునను, స్మరణమున దర్శనంబున స్పర్శమునను
నందుఁ గల రెండవ మహాత్మ్య లనశనముగ, నద్భుతితపంబు గావించునట్టివారు.

వ. సృష్టి గావింపం దలంచి తత్తీర్థంబున ఘోరతపం బొనర్చి తీర్థప్రసాదంబున మరీచి కశ్యపుం డనుపుత్రుని నత్రి సోముఁడు దుర్వాసుఁడు దత్తాత్రేయుఁ డనుపుత్రత్రయంబును నంగిరుం డాంగిరసు లనుపుత్రులను బులహుండు దంభోళి యను పుత్రుని బులస్త్యుండు కుబేరుం డనుపుత్రుని గ్రతువు వాలఖిల్యు లనుపుత్రులను వసిష్ఠుండు రజఃప్రభృతు లగుపుత్రులనుం గాంచిరి. దానిచేతన యయ్యది యన్వర్థనామం బయ్యె. 1676

గీ. రాజ యింకను నీహరిప్రస్థమందుఁ, గలవు బహుతీర్థములు వాని గణనసేయ
శేషుఁ డైనను జాలఁ డశేషముగను, నింక నస్మాదృశులమాట యేమిచెప్ప. 1677

ఆ. అని వచించుటయును నౌశీనరుం డగు, శిబిమహీధవుండు చెంది ముదము
తనకుఁ గల్గినట్టిధన్యత కెంతేని, స్నాన మాచరించి దానిలోన. 1678

క. మునివరులయాజ్ఞఁ గైకొని, చనియెను నిజనగరమునకు సంయమివరులున్
జనిరి నిజాశ్రమములకున్, గనుచు హరిప్రస్థతీర్థగతతీర్థములన్. 1679

గీ. ఈహరిప్రస్థమహిమంబు నెవ్వ రేని, వినినఁ జెప్పినఁ బఠియించినను సమస్త
పాతకంబులు నశియించి పడయఁగలుగు, నపునరావృత్తిదాయక మైనపదము. 1680

సీ. అని వచించుటయును విని యుధిష్ఠిరుఁడు మ, హానందమును బొంది యాత్మలోనఁ
బోయి యింద్రప్రస్థమునకు సమస్తబాం, ధవసమేతముగ నాస్థానమందు
రాజసూయమహాధ్వరము చేసి కృతకృత్యుఁ, డయ్యె నాతీర్థంబునందు శౌరి
శిశుపాలుని వధించెఁ జేకూర్ప మోక్ష మా, తని కంతరంగంబునను దలంచి

గీ. భీముఁ డచ్చట గదచేతఁ బ్రిదులఁగొట్టి, నట్టిదేశంబు భీమకుండాఖ్యఁ బడసె
నందు మునిఁగిన సర్వతీర్థావగాహ, మాచరించినసుకృతంబు నందు నరుఁడు. 1681

సీ. అనుదినంబును జేయనగుఁ బ్రదక్షిణమును, క్షేత్రంబునకు నెల్ల క్షేత్రవాసి
చెందఁజాలఁడు క్షేత్రసిద్ధి నొనర్పక, యున్నఁ బ్రదక్షిణం బెన్నఁ డేని
చేయునప్పుడు ప్రదక్షిణమును గోవింద, నామకీర్తనము నొనర్చి నేని
[illegible] సంప్రాప్తించుఁ గపిలాప్ర, దానపుణ్యము ముక్తి దానఁ గల్గుఁ

గీ. ఇట్టి ఫాల్గునమున హరిప్రస్థమునకుఁ, జైత్రకృష్ణచతుర్దశిం జలసి నేని
యొక్కసారి ప్రదక్షిణ మొందఁగలుగు, నపహతాఖిలపాపుఁడై హరిపదంబు. 1682

వ. ఇంక మాఘమాసమాహాత్మ్యంబు వినుము. 1683

— మా ఘ మా స మా హా త్మ్య ము —

క. మునివర్య ధర్మమార్గం, బుననుండి తొలంగకుండ మున్ను దిలీపుం
డనుతేఁ డయోధ్య నేలుచు, నొనరఁగ మృగయావినోదమునకు నొకనాఁ డిలం దిరిగెన్. 1684

సీ. కవచంబు ధరియించి కాయంబునను మూర్ధ, మునను నీలోష్ణీషమును వహించి
బంధించి గోధను బాహ్యాంగుళులను ను, పానహంబులఁ బొందికై పాదములకుఁ
గైకొని కోదండకాండంబులను కేల, మృగయాతురంగమముమీఁద నెక్కి
యాఖేటకవ్యూహ మరుదేరఁగను నిరు, ప్రక్కలందును బృష్ఠభాగమునను

గీ. నరిగి యొకకాననంబున కందులోన, నుండుకంఠీరవద్వీపిగండకాది
మృగముల వధించి తుద నొకమృగము పరువు, వెట్టుచుండంగ నద్దానిఁ గొట్ట నెంచి.

ఆ. దానివెంటఁబడి ప్రతాపంబు మెఱయంగ, నిశిఖ మెక్కుపెట్టి విడువఁబోవు
నంతలోనఁ గనుల కది కానఁబడకుండె, నెక్కుడింప మరల నేఁగుచుండె. 1686

గీ. అప్పు డద్దానిఁ గొట్టంగ నభినివేశ, మెనయఁగను వేఁడు శ్రమ మని యెంచకుండ
దానివెంటనె పఱచుచుఁ గాన యెల్లఁ, దిరిగె నది త్రిప్పఁగను ముప్పతిప్పలుగను. 1687

క. తిరిగి తిరిగి విసు వేర్పడ, నరపతి యాఁగుటకు మనమునను నెంచఁగఁ ద
త్కరగిత మైన తెఱంగున, హరిణము కనఁబడుచు మరల నాసం గొలుపున్. 1688

గీ. దాన నాతండు తత్ప్రయత్నంబు విడువ, మానసం బొప్పకునికి నద్దానివెంటఁ
బడి పఱచుచుండ నది కనంబడుచు నొక్క, తఱిని గనఁబడకయు నొక్కతఱినిఁ జనుచు.

క. ఒకవిషమారణ్యములో, నికిఁ బోయి యదృశ్య మగుడు నివ్వెఱ యొదవన్
గకవిక యై భూనాథుం, డొకదారియు నొక్కచోంకయును నట లేమిన్. 1690

క. తపనుఁడు వ్యోమాంతరమునఁ, దపియించుచు నుండ మిగుల దాహము గాన
న్విపినమున నెందుఁ జూచినఁ, గృపీట మించుకయు లేమి ఖేదం బొదవన్. 1691

క. దైవమె శరణం బనుచున్, సేవకియు క్రమముగ గహనసీమంబడి తాఁ
బోవుచు నుండంగను నొక, తావునఁ గనఁబడియె నొకహ్రదం బాతనికిన్. 1692

సీ. సాధుచిత్తమువోలె స్వచ్ఛంబు కృపణగే, హమువోలె శైవాలకావృతంబు
తృష్ణార్తిహరణసంభృతదీక్ష మఖిలస్వ, దానంబుచేతను దాతవోలె
శశివోలెఁ దాపప్రశమన మంత్రగ్రాహి, భరితంబు దుర్జనాంతరమువోలె
మరకతంబులువోని సురుచిరపద్మినీ, చ్ఛదములచేత నాచ్ఛాదితంబు

గీ. మధురసాస్వాదమత్తబంభరమనోజ్ఞ, నినదమేదురితము హంసనిచయరమ్య
గమనశోభితము ప్రఫుల్లకమలభాసు, రమును నగునాహ్రదంబు నార్యాజు గాంచి. 1693

క. ధారాధరముం గాంచిన, సారంగముఁబోలె లబ్ధసంతోషుండై
చేరి తదంతర్గతజల, పూరంబునఁ జేసి స్నానమునఁ గ్లమము మాఱన్. 1694

సీ. కావించి మాధ్యాహ్నికక్రియలను మృగ, యామాత్తభోజ్యంబు నారగించి
మృగయులతోడ నా రేయి నందె వసించి, హింస్రమృగంబుల నెల్లఁ జంపి
యుత్థితుండై యరుణోదయంబునకుఁ బూ, ర్వమె పరీవారవర్గంబుతోడ
స్వపురంబునకుఁ బోవ సమకట్టి పోవుచు, నెదురుగా ముని యొకం డేఁగుదేర

గీ. వదలి మార్గంబు నతనికి వందనంబు, నాచరించి తదీయవృత్తాంత మడుగ
నాతఁడు గ్రహించి రాజేంద్ర యతిని నేను, వృద్ధహారీతుఁ డనుపేర నెసఁగువాఁడ.

సీ. అమితఫలప్రదాయక మైనమాఘమా, సస్నానమును వీడి చనుట దగదు
రమ్ము నాతోడ శీఘ్రమ్ముగా సూర్యోద, యము కాకమును పై యీ హ్రదములోన
జలుపఁగావలయును స్నానంబు నావుడు, నవనిపాలుఁడు హర్ష మామతిల్ల
ననఘ మాఘస్నానమునఁ గల్గుఫల మేమొ, కృప యుప్పతిల్లంగఁ జెప్పుము నాకు

గీ. ననుడు భూమీంద్ర యిది సమయంబు గాదు, తావకప్రశ్నమునకు నుత్తరము సెప్ప
మీకులాచార్యుఁ డఖిలజ్ఞుఁ డేకతమున, నడుగునెడ నీవు సర్వంబు నతఁడు నుడువు.

క. అని చెప్పి యమ్మునీంద్రుఁడు, చనుచుండఁగ నతనివెంటఁ జని స్నానంబుఁ
బొనరించి హ్రదములోపల, జనవరుఁ డరుదెంచి వేగ స్వపురంబునకున్. 1697

సీ. చని వసిష్ఠాశ్రమంబున నేకతంబుగా, నెరఁగి వసిష్ఠుని చరణములకు
నాచార్య వర్ణాశ్రమాచారవిధులును, దండనీతియు రాజధర్మములును
గ్రతువిధానములును వ్రతవిధానములును, భగవదారాధనాపద్ధతులును
జెప్పినాఁడవు నాకు శ్రేయంబుగా నస్మ, దన్వయాచార్యుఁడ వగుటఁ జేసి

ఆ. యిపుడు కరుణతోడఁ జెప్పుము మాఘస్నాన, విధియుఁ దత్ఫలమును విశదముగను
ననుడు నిట్టు లనియె నాతనివాంఛకుఁ, జెంది హర్షమును వసిష్ఠమౌని. 1698

సీ. విడిచి యిష్టాపూర్తవిధులను వహ్న్యుపా, స్తిని నూర్ధ్వలోక మర్థించువారు
స్వర్ణగోభూధాన్యవస్త్రాన్నదానముల్, చేయక దివము వాంఛించువారు
కాయంబు శోషిల్లఁ జేయక తపముచే, విష్ణుసాన్నిధ్యంబు వేఁడువారు
కృచ్ఛ్రాతికృచ్ఛ్రాదికృత్యంబులను గాసిఁ, జెందక సుగతి నాశించువారు

గీ. మకరమును బొంది రవి యుండ మాఘమాస, మునను నిత్యము విధ్యుక్తముగను స్నాన
మాచరించిన బాహ్యజలాశయమునఁ, గలుగు స్వాభీష్టసంసిద్ధి సులభముగను. 1699

వ. వైశాఖమాసంబున సలిలాన్నంబును గార్తికమాసంబునఁ దపఃపూజలును మాఘమాసంబున జపహోమదానంబులును విశేషవిధులుగాఁ జెప్పంబడియె. 1700

గీ. చలిపి ద్వాదశమాఘమాసంబు లదితి, స్నాన మౌనముగ మానసహ్రదమునఁ
బడసె నమితప్రభావసంపన్ను లైన, ద్వాదశాదిత్యులను నిజతనయులుగను. 1701

క. ఒనరించుటచే మాఘంబున స్నానము శచి త్రిలోకమోహనరూపం
బును రోహిణి సౌభాగ్యముఁ, గనికరము నరుంధతియును గాంచంగలిగెన్. 1702

ఆ. దానశీలురకును మానులకును బిత్రు, దేవతాతిథులకు దృప్తిపఱుచు
నట్టివారలకును బ్రాప్తించులోకముల్, మునిఁగె నేని మాఘమునను లభించు. 1703

ఆ. అన్యపుణ్యములను నమరాలయమునకుఁ, జేరువారు భువికిఁ జేరువార
మరల రారు భువికి మాఘమాసస్నాన, పుణ్యమునను దివికిఁ బోవువారు. 1704

క. మాఘస్నాన మొకండె య, మోఘంబగు నాయుధంబు ముసరుకొనినపా
పౌఘక్రూరమృగంబుల, నాఘాతింపంగ నేల య[illegible] లిలన్. 1705

క. దురితక్షయముం గోరెడి, నరులకు మాఘావగాహనము[illegible]ను లే
వరయంగ నిజమనోరథ, పరిపూర్తి యొనర్పఁగలయుపాయాంతరముల్. 1706

గీ. మాఘమున స్నాన మొనరించుమానవుండు, నరక[illegible]లను [illegible] పరితపించు
నుభయకులసప్తపురుషుల నుద్ధరించి, దివ్యదేహంబుతోఁ దాను దివికి నేఁగు. 1707

గీ. పుష్కరమున బ్రహ్మవర్తమునఁ బ్రయాగ, మునఁ గురుక్షేత్రమున సోమతీర్థమునను
స్నాన మొనరింపఁ గల్గుపుణ్యంబు మాఘ, మున దినత్రితయస్నానమున లభించు.

వ. ఈవిషయంబున మున్ను భృగుమహర్షికిని విద్యాధరునకును జరిగినసంవాదంబు నీకుం
జెప్పెద వినుము. 1709

సీ. మున్ను ద్వాదశవర్షములు వృష్టి లేమిని, హిమశైలసహ్యశైలములనడుమ
నున్నదేశము లెల్ల సోపప్లవంబులై, స్వాహాస్వధాదివివర్జితము గ
క్షీణించుచుండంగ శిష్యులతోఁ గూడి, హిమశైలమును జేరి భృగుమహర్షి
యచ్చట మణికూట మనుశైలమును గాంచి, దానివైభవసమృద్ధతకు మెచ్చి

గీ. యచట వసియించి వాసార్హ మగుటఁ జేసి, తపముఁ గావింపఁ దొడఁగె నంతటను నొక్క
నాఁడు తద్గిరిశృంగకందరమునుండి, యొక్కవిద్యాధరుఁడు డిగ్గి యువిదతోడ 1710

ఆ. భృగుమహర్షియొద్ద కేతెంచి తత్పాద, వనజములకుఁ జేసి వందనంబు
నిలువఁబడుడు ఖేద మొలయంగ మొగమునఁ, గనులు దెఱచి వారిఁ గాంచి మౌని.

క. ఒనరించి యుచితగౌరవ, మును వారికి దేవయోనిపుంగవ మీయా
ననములయందు విషాదము, గనఁబడియెడి నాకుఁ జెపుము కలకారణమున్. 1712

—: విద్యాధరవృత్తాంతకథనము —

వ. అని యడుగుటయు విద్యాధరుం డమ్మహర్షి కిట్లనియె. 1713

సీ. వినుము మునీంద్ర మావిషయంబు వినిచెదఁ, బ్రాక్కృతపుణ్యకర్మంబువలన
విద్యాధరుండనై వెలసి దివ్యసుఖంబు, లనుభవించుచుఁ గూడ ననుదినంబుఁ
గలుగుట వ్యాఘ్రముఖం బేమహాపాప, కృత్యంబునకొ దుఃఖ మేరుపడియె
నీదుఃఖ మిట్లుండ నీజగన్మోహిని, వ్యాఘ్రముఖుండనై నట్టినాకు

ఆ. వెలఁది యయ్యె ననెడివేఁజోకదుఃఖంబు, సంభవించె నాపిశాచముసకె
యీయయమకును జింత యేర్పడె మాచింప, యెట్లు పోఁజాలదో యెఱుఁగఁ జెప్పుము.

సీ. అని వేఁడుటయు భృగుమునివల్లభుఁడు దివ్య, దృష్టిచే నెఱిఁగి తద్విషయ మెల్ల
విద్యాధర వచింతు వినుము నీప్రాగ్జన్మ, వృత్తాంత మంతయు విశదముగను
వొనరించి యుపవాసమును నీవు మును మాఘ, మునను నేకాదశీదినమునందు
స్వల్పంబు గా నుండ ద్వాదశి మఱునాఁడు, పారణ సలిపి యాపర్వవేళ

గీ. నాఁడె పిదపఁ ద్రయోదశీనాఁడులందుఁ, జలిపికొంటి వభ్యంగము శాస్త్రతత్త్వ
మును గ్రహింపక స్వకుతర్కమునను నిర్ణ, యంబు గావించుకొని ధర్మ మాత్మలోన.

గీ. ఆకతంబున నీకు సంప్రాప్తమయ్యె, వ్యాఘ్రవక్త్రంబు ద్వాదశియందె యట్టి
కార్య మొనరించి యున్న వ్యాఘ్రము మయి యుండు, నపుడె తద్ఘోరపాతకం బట్టి దగుట.

—. పురూరవోవృత్తాంతకథనము :—

సీ. మున్ను తైలాభ్యంగమును జేసికొని పురూ, రవుఁ డొకద్వాదశీదివసమందుఁ
బ్రాప్తింపఁగను గురూపంబు మేనికి దాన, బహుకాల మాత్మలోఁ బరితపించి
కొనకు హిమాహార్యమున కేఁగి యం దుండు, దేవికాప్రవాహతీరదేశమందుఁ
జిరకాలము తపంబు సేయంగఁ దత్తప, స్సంతోషితాత్ముఁ డై చక్రపాణి

గీ. యాతనికి దర్శనం బిచ్చి యాత్మశంఖ, జలముచేతను స్నాతునిఁ జలిపె నతని
మకరరాశిగతుం డయి మాఘశుక్ల, మునను రవి యుండ ద్వాదశీదినమునందు. 1717

గీ. అంతటఁ ద్రిలోకమోహనం బైనరూపు, ప్రాప్తమయ్యెఁ బురూరవఃపార్థివునకు
దానిఁ జూచియె కామించె వాని స్వర్గ, యోషిదవతంస మైనట్టియూర్వశియును.

గీ. కాన నెంతటివారికి నైనఁ గర్మ, గతిని దాఁటంగ శక్యంబు గాదు నీకుఁ
గలిగె నేని కురూపంబు దొలఁగ వాంఛ, సాధన మొకండు వినుతు విద్యాధరుండ.

వ. పౌషమాసశుక్లపక్షైకాదశీదినంబు మొదలుకొని మాఘమాసశుక్లపక్షైకాదశీపర్యం
తం బొకమాసంబు వ్రతనియమంబుల ననుసరించి త్రికాలస్నానంబును ద్రికాలవిష్ణు
వార్చనంబును స్థండిలశయనంబును గావించుచుఁ దృక్తభోగుండ వై ప్రతిదినంబును
బదరీఫలంబులును గదళీఫలంబులును నామలకీఫలంబులును ఘృతప్రస్థంబును దిల
ప్రస్థంబును దండులాఢకంబును గూశ్మాండంబును గృసరంబును దాంబూలంబును
ననునీనవపదార్థంబులును బక్వాన్నభక్ష్యంబులును శీతార్తినివారణార్థంబు శుష్కేంధ
నంబులును గంచుకంబులును మాంజిష్ఠంబును రక్తవస్త్రంబులును శయనంబులును
జాతీఫలలవంగకర్పూరాదిసువాసనాద్రవ్యంబులును జిత్రకంబళంబులును నిర్వాత
గృహంబులును బాదరక్షలును సుగంధ్యుద్వర్తనద్రవ్యంబులును బ్రాహ్మణుల కర్పింప
వలయు. దానంజేసి నీకు వ్యాఘ్రముఖంబు తొలఁగి సువదనంబు ప్రాప్తించు. 1720

గీ. అని ప్రబోధించుటయును విద్యాధరుండు, చేసె స్నానంబు మహిమాటశిఖరితీర్థ
మందు సతితోడ మాఘమునందుఁ దొలఁగి, వ్యాఘ్రవదనంబు సురుచిరాస్యతఁ బడసె.

క. గర్జించు యాగములఁ గని, గర్జించును యోగములను గాంచి ప్రాయములన్
దర్జించును దీర్ఘములను, దర్జించును మాఘమాహాత్మ్యకథాకథనతన్. 1722

సీ. ఆయురారోగ్యంబు లర్థించువారికిఁ, గాంక్షించువారికిఁ గామసుఖము
దారపుత్రాదులఁ గోరెడివారికి, వాంఛించువారికి వాగ్విభూతి
యాశించువారి కష్టైశ్వర్యసిద్ధుల, నభిలషించెడివారి కమరపదము
వేఁడెడివారికి విద్యావిశేషముల్, ప్రార్థించువారి కాపద్విముక్తి

ఆ. మంచిగుణములను సమంచితమహిమంబు, నిచ్చగించువారి కిచ్చగించి
నట్లు కాంక్ష దీర్చునది మాఘ మొక్కఁడు, దాని కీడు వేఱె కానరాదు. 1723

గీ. ఇది యది యటంచు లెక్కింప నేల కామ, ధేనుచింతామణులు వోలె మానవులకు
సకలవాంఛార్థసిద్ధు లొసంగ మాఘ, మీయెడల సదా స్నాన దినము చేయు మానె. 1724

గీ. మొదటఁ జేసి నిత్యస్నానమును విచేయ, తారకం బగు వేళను దగు నొసర్ప
నవల మరల మాఘస్నాన మనుదినంబుఁ, దరణి యర్ఘోదితుం డైన సారుణమందు.

గీ. కృతయుగంబునఁ దపమును త్రేతయందు, జ్ఞానమును ద్వాపరమున యజ్ఞమును గలిని
దానము ప్రశస్తములు ప్రశస్తములు మాఘ,మాసమున నన్నియును గూడి మానవేంద్ర.

ఆ. సర్వవర్ణములకు సర్వాశ్రమములకు, మాఘమాస మనెడిమేఘమాల
ధర్మ మనెడియమృతధారను వర్షించు, భాగ్యవంతు లెల్లఁ బట్టుకొనఁగ. 1727

గీ. కామమున నైన లేక యకామమునను, నైన మునిఁగిన మాఘమునందు నెచట
నేనియు బహిర్జలంబున నిహాపరంబు, లందు నెం దేని దుఃఖము నొందఁ డతఁడు.

వ. అంతట భృగుమహర్షి యచ్చోటు విడిచి లోకోపకారార్థంబు శిష్యసమేతంబుగా వింధ్యపర్వతంబునకుం జేరి రేవానదీతటంబున నాశ్రమంబు నెలకొల్పికొని యందుండి తన్నదీతోయంబున విధ్యుక్తప్రకారంబుగా మాఘస్నానంబు గావించుచుఁ దపంబు సేయం దొడంగె. 1729

—: మృగశృంగమహర్షివృత్తాంతకథనము :—

సీ. వినుము వే ఱొకగాథ వినిచెదఁ గృతయుగం, బున రథంతరకల్పమునను మున్ను
కలఁడు కుత్సుండు నాఁగను బేరువడినభూ, సురుఁ డొక్కరుఁడు భోజపురమునందుఁ
గైకొని కర్దమకన్యక నాతండు, ధర్మపత్నిగను నత్తరుణియందుఁ
దనయుని వత్సాభిధుని నొకరునిఁ గని, యతనికి జాతకర్మాదివిధులఁ

గీ. జలిపి యుపనయనము సేసె సక్రమముగ, నంత వత్సుండు బ్రహ్మచర్యాశ్రమార్హ
ధర్మముల నాచరించుచు దైవికముగ, వచ్చి కావేరికడ నొకవాసరమున. 1730

సీ. ఉదధి కేఁగెడిమహానదులందుఁ బశ్చిమ, వాహినులును నుదగ్వాహినులును
[illegible] ప్రయాగముకంటె నధికంబు, లనెడిశాస్త్రము మెఱింగినట్టికతనఁ
[illegible] ప్రవహించునచ్చోట, నివసించి తన్నదీనీరమందు
[illegible] స్నానముల్ మాఘమాసత్రయంబు

గీ. తదవగాహనపుణ్యసంతానజనిత, తత్త్వవిజ్ఞానుఁ డై నుమత్త్వమును విడిచి
సహ్యాజోత్తరతటసమధిష్ఠ మైన, యష్టినాకాయశాద్రిపై నధివసించి. 1731

సీ. అచ్చోట నున్నకళ్యాణతీర్థంబునఁ, జేసి స్నానము మాఘమాస మెల్లఁ
దత్సరఃపశ్చిమతటమునఁ గూర్చుండి, తపము సేయఁ దొడంగె దారుణముగ
దాన నంతయు నిండి నేనె యుంటి నటన్న, జ్ఞానంబు జనియింప దానివలనఁ
గదలకుండఁగ మేను కాష్ఠంబువలె నుండ, నేతెంచి యచటికి మృగము లెల్ల

గీ. నాహ్లాదంబునఁ ద్రావి తోయంబు వాని, కాయమును శృంగములచేత గాయుచుండ
నాతనికిఁ గల్గె మృగశృంగుఁ డనెడిపేరు, యుగశతం బట్లె కడచఁగ నొక్కనాఁడు.

గీ. తత్తపఃప్రీతుఁ డై జనార్దనుఁడు వచ్చి, హస్తమునఁ దత్సహస్రార మంటె నంతఁ
దెఱచి కన్నుల నతఁడు ముందఱ వెలుంగు, చున్ననారాయణునిఁ జూచి కన్నులార.

క. అనవధిక మైనహర్షం, బున లేచి నమస్కరించి పులకలు మేనన్
జనియింప బాష్పములు లో, చనములఁ గ్రమ్మంగ భక్తి సమకూర నెదన్. 1734

సీ. ధర్మసంస్థాపనార్థము భూతలంబున, నవతరించుచు నుండునాదిపురుష
చేయుచు విశ్వసృష్టిస్థితిలయములఁ, దేజరిల్లుచు నుండుదివ్యమూర్తి
యొక్కటి వయ్యు ననేకరూపములతోఁ, జెలువారు చుండెడిచిత్స్వరూప
యణువుకంటెను నణు వగుచు మహత్తుకం, టెను మహత్తగుచు నుండెడియమేయ

గీ. నిర్వికారుండ వయ్యును నిర్గుణుండ, వయ్యును వికారగుణశాలి వగుచు నుందు
వెవ్వఁ డెఱుఁగు భవత్తత్త్వ మిట్టి దనుచు, నెన్నఁగను నిన్ను దేవ నే నెంతవాఁడ.

క. శరణాగతరక్షకుఁడవు, పరమపురుష నీవు నేను బరిపాల్యుఁడఁ ద్వ
చ్చరణముల శరణుచొచ్చితిఁ, గరుణాదృష్టులను నన్నుఁ గాంచుము చాలున్. 1736

సీ. అని నుతింపఁగ శార్ఙ్గి యాననంబున హర్ష, హాసంబు చెలువార నతనిఁ గాంచి
మృగశృంగ నీ వొనర్చినమాఘమాసావ, గాహనంబునఁ దృప్తి గలిగె నాకు
దానవె నీ కిట్టితపము చేసెడిశక్తి, యును నాదుదర్శనంబును లభించె
భావిజన్మంబునఁ బ్రభవించెదవు ఋభు, వను పేర మౌని వై యపుడు నీకుఁ

గీ. ప్రాప్తమగు ముక్తి బ్రహ్మచర్యమున నేఁడు, ఋషుల సంతృప్తిపఱిచినరీతి సురల
జన్నములచేతఁ బితరుల సంతుచేత, నగు నొనర్పఁ బ్రతుష్టుల నంతవఱకు. 1737

గీ. అని ప్రసాదించుటయు వత్సమునివరుండు, దేవ నీ వుండవలయు నీతీర్థరాజ
మందు నని వేఁడ నీకోరినట్ల యుందు, నిచట నని చెప్పి శౌరి యదృశ్యుఁ డయ్యె.

సీ. అంతట మృగశృంగుఁ డరుదెంచి యింటికిఁ, దలిదండ్రులపదాబ్జములకు మ్రొక్కి
తెలియంగఁజేసి తాఁ జలిపినమాఘమ, జ్జనమున కామతిల్లినఫలంబు
వారిని సంతోషవార్ధిలో నోలార్చి, తత్సపర్యాపరత్వమున నుండ
నొకదినంబున సుచథ్యునికడఁ గుత్సుఁడు, తనకుమారునిచరిత్రమును జెప్ప

గీ. నతఁడు సంతోషమును [illegible] యాత్మశుద్ధి, [illegible] దగుట మాఘ
మజ్జనంబును మూఁడు సంవత్సరంబు, [illegible] సేయఁగ [illegible] 1739

క. తనపుత్రికి సుగుణంబులు, వినుచుం [illegible] సర్వ [illegible]
వనితనయున కాయము ని, మ్మని కోర [illegible] నా [illegible] 1740

వ. అంతటఁ గుత్సుండు మహానంద [illegible] స్వగృహం [illegible] నతఁడున
కెఱిఁగించె. 1741

సీ. ఒకనాఁడు నిజసుతయు [illegible] మాఘ, మునను గాఁ [illegible] గావ్రత్తి
యరుణోదయంబున నందు స్నాన మొనర్చి, వచ్చు [illegible] వారణంబు
పరువెత్తుచును రాఁగఁ బైకి భయంబున, [illegible] నూరు
విడిచిరి యసువు లావృత్తాంతమును విని, యరుదెంచి యటనుండు [illegible] లెల్ల
గీ. నేడ్చుచుండంగ వచ్చి యయ్యోడను [illegible] కన్యకలను
బ్రతుకఁజేయుదు వీరి నెప్పగిది నైన, మీరు [illegible] 1742

చ. అని వచియించి వారికి రయంబున సహ్యజ కేఁగుదెంచి దా
నను గళదఘ్నజీవనమునన్ నిలుచుంబడి యూర్ధ్వబాహుఁడై
కనుచుఁ దదేకదృష్టిని [illegible] మృత్యుసంస్తవం
బొనరుచుచుండ నాకరి మహోత్సుకతన్ జని వాసియొద్దకున్. 1743

క. కనఁబడుచుచు సంతోషం, బున దోఁ [illegible] పట్టి మూర్ధమున దా
తని నిడుకొని [illegible] కనుఁగొని [illegible] గాన్. 1744

క. కొని హస్తంబునఁ దోయం, బును నిజమాఘాష్టదివసపుణ్యంబును వెం
టనె ధారవోసి ఘనవ్రత, మొనరూడెఁగి దాని [illegible] యుల్లమునందున్. 1745

ఉ. అంతట నాగజంబు ద్విరదాకృతి వోవఁగ దివ్యరూప మ
త్యంతముదావహంబుగను బ్రాప్తము గాఁగ నభంబునన్ విమా
నాంతరమందు నిల్చి వినయంబున మ్రొక్కి మునీంద్రసూతికిన్
వింతగఁ బ్రాగ్జనిస్మృతి జనింపఁగఁ జిత్తమునందు నిట్లనున్. 1746

—: ధర్మగుప్త వృత్తాంత కథనము :—

సీ. స్వామి నీకృపచేతఁ జరితార్థతను జెందఁ, గలిగితి నేఁడు నాగాథ వినుము
మున్ను నైషధపురంబున ధాత్రి నొక్కఁడై, శ్యుండుండె విశ్వగుప్తుండు నాఁగ
నతనికిఁ బుత్రుండనై పుట్టి ధర్మగు, ప్తాఖ్యను జెంది నామార్గ్హముగను
దాఁటక న్యాయపథంబు వాణిజ్యంబు, గావించి కోటినిష్కములనేను
గీ. గడన యొనరించి నాకొక్కకొడుకు గలుగ, వానికి నొసంగి యర్థంబు దానిలోన
ధర్మకార్యంబులకు మదర్థంబు కొంత, వ్యయము సేసితి శ్లాఘింప నఖిలజనులు. 1747

సీ. మరుభూములందును మార్గంబులందును, స్థాపించితిని బ్రపాకూపములను
నెలకొల్పితిని వృక్షములు పెక్కుచోట్లను, విశ్రమింపఁగఁ బ్రాణివితతి యొల్లఁ

గట్టించితిని శివాగారంబులును విష్ణు, సదనంబులును శక్తిసదనములును
బేదసాదుల కెల్లఁ బెట్టించితిని నన్న, సత్త్రంబులను బహుస్థలములందు

గీ. సలిపినాఁడను గోదానములును భూమి, దానములు స్వర్ణకన్యాప్రదానములును
నేమి యొనరించినను ఫల మేమి యెవియు, దక్షములు గావు తుడుప పాపాంకురముల.

గీ. ద్విరదభుక్తకపిత్థంబుకరణిఁ బోవఁ, దగిన వెల్లను బోవు వాఁడగిన వెల్ల
నారికేళాంబువుతెఱంగునను ఘటిల్లు, నిదియె సిద్ధాంతము బహూక్తు లేల యింక.

సీ. అప్పుడు రసవాది యైనకాపాలికుం, డొకఁడు నాగృహమున కొక్కనాఁడు
చనుదెంచి మాయచేతను నాకుఁ దనయెడఁ, బ్రభవింపఁగాఁ జేసి ప్రత్యయంబు
నాయొద్ద నున్నధనం బెల్ల హరియించి, నను దరిద్రునిఁ జేసి చనియె నంత
దారిద్ర్యమునకు వార్ధకము తోడై నన్నుఁ, వేధింపఁ బొడఁగె నవ్వేళయందు

గీ. నమ్మితిని మున్ను నేఁ జేసినట్టిధర్మ, చయము నెల్లఁ గుటుంబరక్షణముకొఱకు
నవల మాఘంబునందు సంప్రాప్తమయ్యె, దశదినస్నానములు నాకు దైవికముగ.

ఆ. అంతఁ గొలఁదిదినములందె నా కొనగూడె, మరణ మపుడు నేను మాఘమాస
మం దొనర్చినట్టియవగాహనమునకు, ఫలముగాఁ ద్రివిష్టపంబుఁ జెంది. 1751

గీ. అచట స్వర్గసుఖంబుల ననుభవించి, యపరిమితముగ నొక్కమన్వంతరంబు
పిదపఁ దత్పుణ్యము నశింప నుదయ మైతి, గజముగను నిల ధర్మవిక్రయముకతన.

ఆ. ఇపుడు నీవు నాకు నిచ్చినమాఘావ, గాహపుణ్యమునను గాంచఁ బోవు
చున్నవాఁడ సుఖము నూర్ధ్వలోకంబున, నని వచించి చనియె నమరపురికి. 1753

వ. అంతట మృగశృంగుండు యథాపూర్వంబుగఁ గంఠదఘ్నం బగు కావేరీజలంబున
నిలువంబడి. 1754

సీ. సంజ్ఞాతనూభవ సదసత్క్రియాసాక్షి, ధర్మస్వరూప యధర్మశాస్త
శరశక్తిముసలపాశత్రిశూలాసిగ, దాంకుశవిస్ఫురదష్టహస్త
వైవస్వత కరాళవదన ప్రలంబోష్ఠ, దక్షిణాశానాథ దండధారి
మహిషవాహన దీప్తదహనసన్నిభనేత్ర, సాధులోకైకప్రసన్నరూప

గీ. యంజనాద్రిసమచ్ఛాయ యప్రమేయ, సత్యధర్మదమాచారశాంతిసహిత
నిత్యసంతోష సంయమనీపురీశ, శమన యమునాసహోదర శరణు శరణు. 1755

క. అని నుతియించుచు నుండఁగఁ, జనుదెంచి కృతాంతుఁ డధికసంతోషముతో
డను నిలిచి యతనిముంగలఁ, గనులను లేనగవు దొలుకఁగా నిట్లనియెన్. 1756

ఆ. వత్స తావకస్తవంబున కెంతేని, సంతసంబు గలిగె స్వాంతమందు
వరము గోరు మనుడు వత్సుఁ డత్యానంద, మొలయ యమునిపాదములకు మ్రొక్కి.

సీ. అంతక మృతసువృత్తాదికన్యాచతు, ష్టయమును బ్రతికించి దయ యొలర్ప
నను సఫలప్రతిజ్ఞునిఁ జేయు మని కోర, యముఁ డట్లె యగుఁగాక యని వచించి

యంత్రిస్తాతుం డయ్యె వారట వత్తురంత, కన్యాశవము లున్న [illegible] నప్పు
నపుడు కన్యలు సుప్తలై మేలుకాంచిన, కరణిని [illegible] నిన్న [illegible]

గీ. కనుఁగొనఁగ నట్లు కన్యలు గాంచి వారి, విస్మయంబునఁ [illegible] యెల్ల
నమ్మ బ్రదికితె బ్రదికితె యమ్మ యనుచు, నేడిచిరి హర్షబాష్పము లీగ్లువారఁ. 1758

ఆ. అవనిశయ్యనుండి యప్పు డా కన్యలు, లేచి [illegible] చుండి [illegible] వారి
నెల్ల విశదముగను నిట్లు వచించిరి, హర్షవిస్మయంబు [illegible]. 1759

ఆ. అమ్మలార మేము యమలోకమున కేఁగి, కాంచి యచట [illegible]
నరకములను వచ్చినారము శమనాజ్ఞ, యగుటఁజేసి [illegible]. 1760

చ. అనుటయు వార లిట్లనిరి యమ్మక చెల్ల కృతాంతలోకమున్
గని ధరణీతలంబునకుఁ గ్రమ్మఱ వచ్చుట యెన్నఁడున్ గనుం
గొనినది లేదు విస్మయముగొల్పెడు మీపలుకుల్ వచింపుఁ [illegible]
య్యన నచటం గనుంగొనినయట్టివిశేషము లెల్ల మాకడన్. 1761

వ. అని యడుగుటయు వారల కాకన్యక లిట్లనిరి. 1762

—: యమలోకవృత్తాంతకథనము :—

సీ. పోక తప్పదు యమలోకంబునకుఁ జతు, ర్విధజంతువులు గూడ వివశు లగుచు
నీలోకమం దొక్కఁ డేనియుఁ గనరాదు, యమలోకమున కేఁగనట్టిప్రాణి
పోదురు సుఖమార్గమున నచ్చటికి మాఘ, మందు నుషఃకాలమందు మునిఁగి
బదరీఫలంబులు గదళీఫలంబు లా, మలకంబులును గోధుమలును దిలలుఁ

గీ. బాదుకాదర్శకబికాతపత్రములును, నిలయశయ్యాసనాన్నపానీయములును
స్వర్ణధనధాన్యగోభూమివస్త్రములును, ఘృతము గూశ్మాండమును దాన మిచ్చువారు.

వ. మఱియును మాఘమాసంబునందుఁ బ్రయాగస్నాతులును హరిహరపూజాపరాయ
ణులును గజతురగవృషభశకటతండులాఢకాద్యర్ఘ్యవస్తుప్రదాతలును దేవాగ్నిగురు
విప్రమాతాపితృసేవకులును నారామకూపవాపీతటాకదేవాలయయతిమఠదీనానాథ
విశ్రాంతినిలయస్థాపకులును విప్రపాదశౌచపాదాభ్యంగశిరోఽభ్యంగకర్తలును దదితర
వివిధప్రశస్తదానకర్తలును నానావ్రతకర్తలును దదితరానేకపుణ్యకర్తలును యమ
లోకంబునకు సుఖంబుగా నేఁగుదురు. 1764

క. ఆనానావిధపుణ్యాగ, ణానీకముతోఁ దదీయయానంబులతో
భానుజపురంబు నిండి మ, హానందముగొల్పు చుండు ననుదినసంబున్. 1765

సీ. అనుదినంబును బుణ్యు లరుదెంచి రనువార్త, విని దండధరుఁడు సోద్యోగముగను
నుత్థితుం డై భటయుతముగాఁ జని దివ్య, వాహనస్థితు లైనవారికడకు
సవినయంబుగ మ్రొక్కి సలిపి యర్ఘ్యసపర్య, శ్లోకించి తత్కృతసుకృతములన్ను
వారలలో [illegible] పుణ్యముల్, సలిపినవారిని స్వర్గమునకు

గీ. శంభుభక్తులు గైలాసశైలమునకు, హరిశరణ్యుల వైకుంఠపురమునకును
ప్రాప్తమాఘప్రయాగతీర్థావగాహ, సుకృతులను బ్రహ్మలోకంబునకును జనుచు.

క. ఎఱుఁగము వా రెవ్వారలొ, మఱికొందఱు పావనులు విమానంబులలోఁ
దఱచుగఁ దిరుగుచు నుందురు, గఱువతనంబున సతంబుఁ గాలునిప్రోలన్. 1767

గీ. మాతపోమాసమజ్జనమహిమమునను, యమపురంబున రంభావనాంతరమున
నుండి సుఖముగఁ జూచి పుణ్యోత్తరులను, బడసితిమి జన్మనేత్రసాఫల్యములను.

సీ. ఇంకఁ బాపులగాథ యెఱిఁగింతుము వినుండు, ధైర్యంబు నూని చిత్తంబులందు
స్నానదానాదివిహీనులు ఘోరమా, ర్గమునుండి తీవ్రదుఃఖములు పడుచు
దక్షిణదిగ్గతాంతకపురంబును బ్రవే, శింతురు ప్రాణావశేషముగను
నది షడశీతిసహస్రయోజనముల, కంటె నిచ్చటికి నధికముగ నుండు

గీ. యమపురము పుణ్యవంతుల కతిసమీప
మందు నున్నట్లు పాపుల కధికదూర
మందు నున్నట్లు తోఁచు సౌమ్యముగఁ బుణ్య
మార్గము కఠోరముగఁ బాపమార్గ ముంట. 1769

సీ. ఒకచోట సర్పంబు లొక్కచోటను వృశ్చి, కములును నొకచోటఁ గంటకములు
గ్రావంబు లొకచోట గర్తంబు నొకచోట, నొకచోటఁ గిరు లేఱు లొక్కచోట
నొకచోట వ్యాఘ్రంబు లొకచోట సింహంబు, లొక్కచోట వరాహయూథములును
నొకచోటఁ జీకటి యొకచోట దావాగ్ని, యొకచోట రజ లార్పులొక్కచోట

గీ. రక్తపాషాణపాంసువర్షములు పిడుగు, లుఱుములు పిశాచములు చలి యుడుకు సకల
విధములను బీడవెట్టంగ వెతలుపడుచు, నేడుతురు పాతకులు త్రోవ నేఁగునపుడు.

సీ. అల్లాడు చుండ దాహంబున లభియింప, దొక్కచోటను నీటిచుక్క యేని
కాఱు చుండంగ రక్తము కాయములనుండి, కంటికైనను మందు కానరాదు
గుదెలచే యమభటుల్ క్రుళ్ళఁ గ్రుమ్ముచు నుండ, హరి శివ యనఁ డొక్కప్రాణి యేని
యాఁకలిచేఁ బ్రాణ మసురుసు రగుచుండఁ, బ్రాప్తింప దొకపట్టెఁ డన్న మేని

గీ. తాముచేసిన పాపముల్ తలఁచికొనుచు, నేడ్చు చుండంగ నాలింపఁ డెవఁడు గూడ
నార్తులై భీతితోడఁ గృతాంతపురికిఁ, గలుషు లేఁగెడిఘోరమార్గంబునందు. 1771

వ. ఏకాకులును బరాధీనులును బంధుమిత్రాదిపరిత్యక్తులును నగ్నులును గృశాంగులును శుష్కకంఠోష్ఠతాలువులును క్షుదగ్నిదహ్యమానులును శృంఖలాబద్ధులును గాలపాశాకృష్యమాణులును బృష్ఠభాగవినిబద్ధభుజులును రజ్జుబంధాకృష్టనాసికాజిహ్వాకంఠశిశ్న వృషణకరపాదకటిప్రదేశులును ఛిన్నసర్వాంగసంధులును నానాశస్త్రప్రహతులును గృత్తకరపాదులును సరఘాదంశక్రిమిదష్టులును సవ్రణులును స్రవద్రక్తధారానిషిక్తగాత్రులును నిరాశ్రయులును బాధేయవర్జితులును నగుపాపులను భీషణాకారు లగుయమ

భటులు సంయమనీపురంబునకుఁ దోడ్కొనిపోఁగు నాకాశమ్ముగ్రసన్నవుగు నిశితనానావిధా
యుధభయంకరాష్టాదశకరుండును నగుమృత్యుదేవతం గనుంగొనుట నిలుచుంబెట్టె వారెల్లరును.

సీ. ప్రళయాగ్నిరీతిని బ్రజ్వరిల్లెడివాని, నేపుమీఱఁ బెల్లు గర్జించువాని
వార్ధిని ద్రావుకై వడి జ్వలించెడివాని, దంష్ట్రాకరాళవక్త్రంబువాని
ననలంబు నుమియుచాయను దీపించెడువాని, సంజకెంజాయఁ గచముల నమరువాని
జగములఁ గబళించుపగిదిఁ గ్రాలెడివాని, మేరుశైలోన్నతి మీఱువాని

గీ. నూర్ధ్వకేశుని మహిషవాహుని సమర్థు, నుగ్రనేత్రుని నుగ్రాసి దండధరుని
వానికడ నున్నమృత్యుదేవతను నతని, పరిజనంబులను గాంచి కంపించి రపుడు. 1773

క. విలపించుచుండ లోచన, ములనుండి నిండుబాష్పములు గురియఁగఁ
దిలకించి వారిమోముల, నెలయఁగఁ గృప చిఱునగవు చెలఁగ వచించున్. 1774

క. కలుషాత్ములార మీరలు, సలిపినపాపంబు లెల్ల సమయఁగ నరకం
బుల ననుభవింపఁ డావలఁ, గలుషంబులు వోలఁగి బాసఁ గలుగు శుభంబుల్.

సీ. అల్పకాలం బుండునట్టిభోగములకై, కావించితిరి నీచకార్యములను
ధారవోసితిరి శరీర మంతయును నా, పత్కాలమున రానిబాంధవులకు
నార్జించితిరి పాతకాద్రుల వేదశా, స్త్రపురాణవాక్యముల్ సరకుగొనక
తలఁచికొంటిరి గృహధనదారసుతుల నె, సుఖహేతువులుగ నశుద్ధమతిని

గీ. మీరు చేసినకర్మముల్ మీతలంపు, లన్నియును గూడి యుష్మదనర్థమునకుఁ
గారణము లయ్యెఁ దుద కంతె కాని మాకు, నించుకయు లేదు హేతుత్వ మిందులోన.

గీ. ఒకనిసుఖదుఃఖములకు వే ఱొకఁడు గాఁడు, కారణం బెన్నఁటికిని స్వకర్మమునను
గలుగు దుఃఖంబు గాని సుఖంబు గాని, పరులపైఁ బడి యేడ్తురు పాపమతులు.

గీ. పాపములు మీరు చేయుటఁ బాపఫలము, గుడువవలయును మీరలె కుడువ రొరులు
పతితుఁ డగునెడ నొకఁడు తత్పతనబాధ, ననుభవించుట యన్యుఁ డెందైనఁ గలఁడె.

క. ఒనరించి చేతులారఁగ, నొనరింపఁగరానియఘము లుత్సాహముతో
డను దత్ఫలానుభవవే, ళను నేడ్తురె బుద్ధిశాలులరు మీ రెల్లన్. 1779

చ. అనవుడుఁ గాలుఁ డిట్లను మహాగ్రహ మేర్పడ భృత్యులార వీ
రిని గొనిపోయి కట్టి తలక్రిందుగఁ గంబములందుఁ గ్రింద వ
హ్నిని జ్వలియింపఁజేసి దహియింపుఁడు కొంతవిశుద్ధి యేర్పడం
గను ముసుముందు ఘోరనరకంబులలోపలఁ గూల్పఁ డావలన్. 1780

క. అని యాజ్ఞాపించుడుఁ జ, య్యన వారలఁ బట్టికొని కృతాంతభటులు ఘో
ర నినాదంబులుఁ జేయుచుఁ, జని చేయుదు రంతకుండు శాసించినటుల్. 1781

తే. ఇంత నరకవిశేషంబు లెఱిఁగించువారము, వినుఁడు సృష్టిచేసె విధి యనేక
నరకము [illegible], పరుషులు [illegible] దానఁ బాపు లెల్ల.

—: అష్టావింశతికోటినరకకథనము :—

వ. సప్తమతలాంతరంబున ఘోరతమస్సునం దష్టావింశతికోటినరకంబులు గలవు. అందుఁ బ్రథమకోటి ఘోర యనియు ద్వితీయకోటి సుఘోర యనియుఁ దృతీయకోటి యతిఘోర యనియుఁ జతుర్థకోటి మహాఘోర యనియుఁ బంచమకోటి ఘోరరూప యనియు షష్ఠకోటి తరళతార యనియు సప్తమకోటి భయానక యనియు నష్టమకోటి కాళరాత్రి యనియు నవమకోటి భయోత్కట యనియు దశమకోటి చండ యనియు నేకాదశకోటి మహాచండ యనియు ద్వాదశకోటి చండకోలాహల యనియుఁ ద్రయోదశకోటి ప్రచండ యనియుఁ జతుర్దశకోటి కరాళ యనియుఁ బంచదశకోటి వికరాళ యనియు షోడశకోటి వజ్ర యనియు సప్తదశకోటి క్రూర యనియు నష్టాదశకోటి మహాభయ యనియు నేకోనవింశకోటి యతిక్రూర యనియు వింశకోటి మహాక్రూర యనియు నేకవింశకోటి త్రికోణ యనియు ద్వావింశకోటి పంచకోణ యనియుఁ ద్రయోవింశకోటి సుదీర్ఘ యనియుఁ జతుర్వింశకోటి పరివర్తుల యనియుఁ బంచవింశకోటి సప్తభౌమ యనియు షడ్వింశకోటి యష్టభౌమ యనియు సప్తవింశకోటి దీప్త యనియు నష్టావింశకోటి మాయ యనియుం జెప్పంబడియె.

క. భూవలయంబున నఘములు, గావించినవారి కెల్లఁ గలుషవిముక్తిం
గావించుఁ గాల్చి యీయా, యష్టావింశతికోటినరకసంస్థానంబుల్. 1784

వ. అష్టావింశతికోటినరకంబులలో నొక్కొక్క కోటికై దైదు నాయకనరకంబులు గలవు. అయ్యవి ప్రథమకోటికి రౌరవము మహారౌరవము తమస్సు శీతము నుష్ణము ననియును ద్వితీయకోటికి సుఘోరము సుతమస్సు తీక్ష్ణము పద్మము సంజీవనము ననియును దృతీయకోటికి శరము మహామాయము నతిలోమము సుభీమము కటంకటముననియును జతుర్థకోటికిఁ దీవ్రవేగము కరాళము వికరాళము ప్రకంపనము మహాపద్మము ననియును బంచమకోటికి సుచక్రము కాలసూత్రము ప్రతర్జనము సూచీముఖము సునేమి యనియును షష్ఠకోటికి ఖాదకము సుప్రదీపకము కుంభీపాకము సుపాకము కూపము ననియును సప్తమకోటికి నంగారరాశి భవనము నసృక్పూయహ్రదము విరామము తుండశకుని యనియును నష్టమకోటికి మహాసంవర్తకము క్రతువు తప్తజతువు పంకలేపము పూతిమాంసము ననియును నవమకోటికి ద్రవము త్రపువు నుచ్ఛ్వాసము నిరుచ్ఛ్వాసము సుదీర్ఘము ననియును దశమకోటికిఁ గూటశాల్మలి దురిష్టము సుమహానాదము ప్రభావము సుప్రభావనము ననియును నేకాదశకోటికి ఋక్షము మేషము వృషము శల్యము సింహాననము ననియును ద్వాదశకోటికి వ్యాఘ్రాననము మృగాననము సూకరాననము శ్వానాననము మహిషాననము ననియును ద్రయోదశకోటికి వృకాననము మేషవరాననము గ్రాహము కుంభీరము నక్రము ననియును జతుర్దశకోటికి సర్పము కూర్మము వాయసము గృధ్రము నులూకము ననియును బంచదశకోటికి జలూక శార్దూలము కపి కర్కటము గండము ననియును షోడశకోటికిఁ బూతివక్త్రము రక్తా

క్షుము పూతిమృత్తికము కణఘనామము సుషాగ్ని యనియును సప్తదశకోటికి క్రిమి నిచయము నమేయము నప్రతిష్ఠము రుధిరాన్నము శ్వభోజనము ననియును సప్తా దశకోటికి లాలాభక్షము నాత్మభక్షము సర్వభక్షము విశటము సుశీలాఖ్యము నని యును నేకోనవింశకోటికి సుకటము సంకటము కటము పురీషము కేశాహము నని యును వింశకోటికి వైతరణీనది సుతప్తలోహాశంకువు నయశ్శంకువు ప్రస్ఫురితము నసి తాలవనము ననియును నేకవింశకోటికి ఘోరము నస్థిభంగము ప్రసీడకము నీలయం త్రము నతసీయంత్రము ననియును ద్వావింశకోటికి నిక్షుయంత్రము కూటము నంశ ప్రమర్దనము మహాచూర్ణి సుచూర్ణి యనియును త్రయోవింశకోటికి దప్తలోహము శిల పర్వతము క్షురధారాదము మలపర్వతము ననియును జతుర్వింశకోటికి మూత్ర కూపము విష్ఠాకూపము నంధకూపము పూయకూపము శాల్మలము ననియును బంచ వింశకోటికి ముసలోలూఖలము యంత్రశిలాశకటలాంగలము తాళపత్రాసిగహనము మహామశకమండపము సమ్మోహనము ననియును షడ్వింశకోటికి నస్థిభంగము తప్త శూలమయము గుడము బహుదుఃఖము మహాదుఃఖము ననియును సప్తవింశకోటికి గశ్మలము శమలము హాలాహలము విరూపము భీమరూపము ననియును సప్తావింశ కోటికి భీమగము నేకపాదము ద్విపాదము తీవ్రము నవీచి యనియును జతుర్వింశ దధికశతనాయకనరకంబు లయ్యె. రౌరవాద్యవీచ్యంతంబు లగు నాయకనరకంబు లన్నియును మహానరకమండలం బనుపేరం బరగు. 1785

సీ. వీతిహోత్రంబున ధాతువులను మల, క్షయ మగువఱకును గాల్చుపగిదిఁ
బాపులఁ గర్మానురూపంబుగను నమ్మ, హానరకాగ్నులయందుఁ గాల్చి
కర్మక్షయంబుదాఁకను గాల్చి విడుతురు, కర్మశేషం బుండుకాలమందుఁ
దత్కర్మశేష మాధారంబుగాఁ గొని, భువిలోన స్థానరంబులుగ మొదటఁ

గీ. బురుగులుగఁ బిమ్మట విహంగములుగఁ బిదప, నవల మృగములుగను దదనంతరంబ
పశువులుగ గోవులుగను నాపైనిఁ బుట్టి, యవశముగ వారు బహుదుఃఖ మనుభవించి.

క. తరువాతను జనియింతురు, మరల మనుష్యులుగ నింతమాత్రమె మాకుఁ
బరిచిత మయ్యెను విషయము, పరేతరాట్పురమునందుఁ బరికింపంగన్. 1787

గీ. కల వదృష్టంబు లశ్రుతంబులును నైన, నరకవిషయంబు లట నగణ్యంబులుగను
వాని నెల్లను జూచుట గాని లేక, తెలిసికొనుటయుఁ గాని మా కలవి గాదు.

సీ. అని చెప్పుటయును నాయతివ లెల్లరు మహా, భయమును బొంది విభ్రాంత లగుచు
గాత్రంబు లెల్లను గంప మొందుచు నుండ, క్షితిపైనిఁ బడిరి నిశ్చేష్టముగను
నంతట నాకన్య లతిధైర్యమునను నా, సీమంతినుల నెల్ల సేదఁ దేర్చి
చేడెలార భయంబుఁ జెంద నర్హామె మీకు, భరతవర్షంబునఁ బ్రభవ మొంది

గీ. భస్మ మైపోవు సకలపాపములు గూడ, మాఘమాసంబున నొనర్చుమజ్జనమున
దగ్ధపాతక లగుదురు మాఁక వశమె, యమునియోజ్యుల కైనను యమున కైన.

ఆ. జన్మశతసహస్రసంపాదితం బైన, పుణ్యమునను కర్మభూమియందు
జననమొందఁగల్గు మనుజులుగను నూర్ధ్వ, గతికి మార్గ మిచటఁ గలిగియుంట. 1790

క. అందును బ్రాహ్మణజన్మము, నొందెడిభాగ్యంబుకంటె నొండొకభాగ్యం
బెందును లేదు మహీసురుఁ, డిందె యనుభవింప నర్హుఁ డిహపరసుఖముల్. 1791

గీ. తపములు జపములును దానసత్కర్మములును
యాగములు యోగములును సురార్చనలును
ధ్యానములును మహానదీస్నానములును
గల విధిఁ గర్మసాధనంబులు తలఁప. 1792

క. మానుషజన్మము భారతమందు, మోక్షము బడయుదు ముక్కుముక్కలుగాఁ బా
పౌఘములోఁ బుట్టుదురు, నాకపూర్తింపంగ నేల యవి యివి యెల్లన్. 1793

క. అమరత్వము నమరేంద్ర, త్వము బ్రహ్మత్వమును జెందెదరు నరు లిటఁ బు
ణ్యము చేయుచున్నాఁడు గర్మ, మిది గుణకర్మ స్వర్గమోక్షసాధన మర్వన్. 1794

ఆ. భోగభూము లన్యభూములు గావున, నూర్ధ్వగతుల నిచట నొంద వీలు
పడమిఁ గర్మభూమిపై ని జనియింపంగ, నభిలషించు చుందు రనిమిషులును. 1795

ఉ. కావున సర్వదేశములకంటెను భారతవర్షముల్ గడున్
బావన మైనదేశముగఁ బ్రాజ్ఞులు సెప్పుదు రిట్టిభూమిపై
దైవవశంబునన్ మనుజతన్ వహియించి జనించియున్ స్వజ
న్మావితథత్వమున్ బడయనట్టివి నేరిహీను లాహాతుల్. 1796

గీ. ఊర్ధ్వలోకసుఖస్థితి నొందఁజేయు, పరికరము లెల్లఁ గలిగినభరతవర్ష
మునను గులకోటిసద్గతిని జేసికొననివాఁడు, పరికరవిహీన మగు చోట బాగుపడునె.

ఆ. పరిగృహీతదానపాత్రేయ లై సుఖం, బుగను ధర్మరాజనగరమునకు
నేఁగఁగలరు విప్రాలికి లెందు పుణ్యంబు, లాలసింపకుండ నాచరింప. 1798

క. క్షణికము చిత్తము విత్తము, క్షణికము ప్రాణానిలములు క్షణికంబులు గా
రుణికుఁడు గాఁడు కృతాంతుఁడు, క్షణమును ధర్మమునఁ దగదు సలుప నుపేక్షన్.

క. అని చెప్పుటయును వారలు, విని కన్యావచనములను విగళితభయ లై
యొనరింపఁ దొడఁగి రాప్లవ, మును గావేరీకృపీటమున మాఘమునన్. 1800

క. అనవుడు దిలీపుఁ డబ్బుర, మును జెంది మదిన్ గృతాంతపురవృత్తాంతం
బున కాత్మ ని వసిష్ఠునిఁ, గనుఁగొని యిట్లనియెఁ గౌతుకం బొదవంగన్. 1801

సీ. మునివర బహుదూరమున నున్నయమపురం, బునకు నాకన్యలు పోవ రాఁగ
నెంతకాలము పట్టె నెంతకాలము వారి, యొడళులు చెడిపోవకుండ నిలిచె
నానతి మ్మనుడు ని ట్లనియె వసిష్ఠుండు, నరనాథ యొక్కమండలమువఱకుఁ
గృతయుగం బందును త్రేతాయుగంబులో, పలను బాదోనమండలముదాఁక

గీ. నర్ధమండల మయ్యెడునంతవఱకు, ద్వాపరంబునఁ గలియుగావసరమందుఁ

బాపమండల మగుచాఁడె భద్రముగను, [illegible] 1802

గీ. బుద్ధి యుండును గృతయుగంబునఁ జతుర్గు, [illegible] [illegible]
ద్రిగుణముగ ద్వాపరంబున ద్విగుణముగను, [illegible] స్వల్పమునను.

సీ. ద్వాదశాహమునకుఁ దరువాత యమపురిఁ, [illegible] మర్త్యు లనెడిమాట
యగు నన్వయింపఁ బాపాత్ము లనియ బు, [illegible] వారు
కాయంబు నుడిగినక్షణమంట పోదురు, [illegible]
మాఘమాసస్నానమహిమంబుచేత నా, కస్యలు [illegible] గాలివోలె

గీ. శమనపురి కేఁగి శమనప్రసాదమునను, నరకకోటులఁ [illegible]
గని మరల వచ్చి రొకమాసమునకు సంత, [illegible] వారలు మోహ మెం.

వ. ప్రేతశరీరంబులకు శవాలంకారంబు గాంచుట ముఖ్య స్పర్శదోషంబు లేదు. 1805

గీ. కృతయుగంబు నాట నది తచ్ఛరీరములకు, విస్మృతి [illegible] సంభవించదాయె
నట్టి పుణ్యాత్ము లెందఱో యరిగి శమన, పురమునకు వచ్చు చుండురు మరల నిటకు.

క. అనుడు దిలీపుఁడు గురువర, మును పోయి కృతాంతలోకమునకున్ మరల
జను దెంచినవా రెవ రై, నను నిందను గల రె యున్న నాకుం జెప్పుమా. 1807

వ. అని యడుగుటయు వసిష్ఠుం డాతని కి ట్లనియె. 1808

—: పుష్కరబ్రాహ్మణవృత్తాంతకథనము :—

సీ. మున్ను నందిగ్రామమున నుండెఁ బుష్కరుం, డనియెడిపేర బ్రాహ్మణుఁ డొకండు
హరిభ క్తినిరతుఁ డై యతఁడు మాఘస్నాన, ములు చేయుచును విధిపూర్వకముగఁ
గడపు చుండఁగను గాలంబుఁ దన్నామ, మున నొప్పు నొకఁడు భూసురుండు
చనిపోయె నొకదివసమున నాయూర నె, య్యంతటఁ గని యముం డాత్మభటులఁ

గీ. పుష్కరునిఁ దోడుకొని రండు పోయి శీఘ్ర, ముగను మీరు నందిగ్రామమునకు నాఁగ
వార లట కేఁగి తోడ్కొని వచ్చి విష్ణు, భక్తుఁ డగుపుష్కరుని నిలుపంగ నెదుట.

సీ. యముఁ డాతనిం గాంచి యాసనంబుననుండి, డిగ్గి దిగ్గున గుండె దిగ్గు రనఁగ
వందనం బొనరించి వానికిఁ బుణ్యాత్మ, సైఁపుము నాయపచారములను
నొకటి చెప్పంగ నే నొకటి చేసిరి ప్రమా, దమున నాభృత్యులు తప్పు జరిగెఁ
జనుము శీఘ్రముగ నీసదనంబునకు విష్ణు, పురి కేఁగఁ దగినభూసురుఁడ వీవు

గీ. నావుడుఁ గృతాంత నరకమానవులఁ జూచి, యేఁగెదను జూడఁగ ననుగ్రహింపు మనుచుఁ
బలుకుటయుఁ బుష్కరుఁడు పితృపతి తదీయ, కాంక్ష దీర్పంగ మది నెంచి గౌరవమున.

వ. రౌరవమహారౌరవశ్వభోజనవిశసనతప్తాంగారకర్దమాసిపత్రవనతప్తకుంభక్రిమిశక్రిమిభక్షవైత
రణీకరంభవాలుకలాలాభక్షసూకరరోధనతప్తవాలుకావీచిప్రముఖనరకపీడ్యమానులగు
పాపులం జూపింపఁ బుష్కరుండు సర్వభూతదయాపరుం డగుటంజేసి తద్బాధలు
చూడంజాలక దుఃఖతరంగంబునఁ జింతిల్లుచు వారలం గాంచి. 1811

క. కలుషాత్ములార మీరలు, సలిపినపాపంబు లేవొ సంగ్రహరీతిన్
దెలుపుఁడు మిమ్ముల నెల్లన్, దిలకింపఁగ నాకు గుండె నీరై పోయెన్. 1812

సీ. అని యడుగుటయు నాతనిదయార్ద్రవాక్యముల్, స్వవిషాదమును గొంత శాంతిపఱుప
నమ్మహాపాపు లి ట్లనిరి మహాత్మ మా, వంటినిర్భాగ్యు లెవ్వరును లేరు
సర్వభూతములకుఁ జలిపినారము హింస, హరియించినారము న్యాసములను
గూటసాక్ష్యములచేఁ గొంపలు గూల్చితి, మపకృతి సేసితి మాప్తులకును

గీ. బ్రొద్దు పొడవకపూర్వమె పెద్ది లెల్లఁ, జలుపు చుండంగ మాఘమాసంబునందు
స్నానములు వారలను జూచి యైనఁ జేయ, మైతి మొకనాఁడు గూడను నాప్లవంబు.

సీ. చలిపినారము ధనార్జననిమిత్తంబుగా, నధ్యయనమును నధ్యాపనమును
నన్నంబు లేక యల్లాడు చుండఁగ జనుల్, భుజియించినారము పొట్ట లగల
ధార్మికు లొనరించుదానంబులకుఁ బెను గా, వించినారము బహువిఘ్నములను
గోగ్రాస మొసఁగక గోక్షీరమును ద్రావి, పెరిఁగినారము చెట్లు పెరిఁగినట్లు

గీ. సలిపితిమి భోజనంబు స్నానములను గాక, యపహరించితి మన్యదారార్థములను
జౌర్య మొనరించితిమి నిర్విశంకముగను, జేసితిమి బ్రహ్మహత్యలు చేతులార. 1814

సీ. గోపశూన్యులమీఁద దోషంబులను మోపి, నిందించినారము నిర్దయముగ
నిచ్చెద మని వచియించి బ్రాహ్మణులకు, నీయ మైతిమి లోభహేతువునను
బర్వంబులందును బడఁతులతోఁ గూడి, క్రీడించినారము వ్రీడ యుడిగి
సంచరించితిమి స్వచ్ఛందంబుగను నంకు, శము లేనిమదసామజములభంగి

గీ. శీలవతు లైన సతులఁ ద్యజించి పణ్య, తరుణులకు నర్థ మంతయు ధారవోసి
ధర్మ మనుమాట యెఱుఁగక దారి దప్పి, నడిచి భ్రష్టుల మైతిమి కడకు మేము.

ఆ. స్వామి నీశరీరవాయువు సోఁకుట, వలన మాకు నరకవహ్నితాప
మాఱెఁ గొంత కావ నాపన్నులను నొక్క, క్షణము నిల్వు మిచటఁ జాలు నదియె.

క. అని వేఁడుటయును యముఁ డి, ట్లనియెను బుష్కరునిఁ జూచి యనఘాత్మ యిటన్
జన దీవు నిలువఁ ద్రుటియును, జనుము నిజావసథమునకుఁ జయ్యన నింకన్. 1817

గీ. అనుటయును బుష్కరుండిట్టు లనియె దేవ, యార్తులను విడనాడి నే నరుగఁజాల
నాఁగు మించుకసేపు నాయందు నీకు, నున్నచోఁ గృప యన యముఁ డూరకుండె.

సీ. అంతటఁ బుష్కరుం డంతరంగంబును, బద్మనాభునియందుఁ బాదుకొల్పి
సరసిజనాభుండు సర్వగతుం డయ్యె, ననుమాట వాస్తవం బయ్యె నేని
సర్వంబు హరియందు సంప్రతిష్ఠిత మయ్యె, ననుమాట నిక్కువ మయ్యె నేని
సర్వాత్మునిఁగ నెంచి శార్ఙ్గిని నేఁ జేయు, నారాధనము సాధు వయ్యె నేని

గీ. ద్వారకావాస గోవింద వాసుదేవ, కేశవ జనార్దన ముకుంద కృష్ణ శౌరి
చక్రపాణి జగన్నాథ స్వామి కావు, మీమహాపాతకుల నెల్ల నీక్షణంబ. 1819

సీ. అని వచించుటయును నావిష్ణునామంబులుల్, కర్ణగోచరములు గాఁగ సూవి
విష్ణురూపములతో వెలసిల్లుచును నిసురా, నాహోసును హైగు నెల్లనారింబును
నిలిచి వ్యోమమున వర్ణించి పుష్ప రథ స్థ, ఘనతను స్తుతింపఁబుంబునఁ జనిరి
యపుడు కృతాంతుఁ డాయై శ్వర్యమును గాంచి, పుష్ప విమానాధిరూఢ్యమును నుతించి
గీ. యతనికిని దత్సహృద్బాంధవాదులకును, వచ్చగిరిఁ దెలిపి స్వర్గంబు నొసఁగెను
బాటిలఁ యుండ నపమృత్యుభయము వరము, నిచ్చి చనె నాతఁ డిపుడు దుర్గతిలఁ వచ్చు.

—: శంబూకవధవృత్తాంతకథనము :—

సీ. మఱియొకగాథ నీ కెఱిఁగించెద నయోధ్య, యందు రాముఁడు పృథ్వి పాలనసేంచి
నాల్గుపాదములతో నడపుచు ధర్మంబు, భూమండలంబును బ్రోచు చుండ
వృద్ధభూసురుఁ డొక్కఁ డేతెంచి తద్ద్వార, మునఁ జేరి నిజపుత్రశవముఁ బ్రోవనవము
వత్స వచ్చెనె పంచవర్షంబులకె మృతి, యిట్లు చేసినవాఁ డెవఁడు తెలుపు
గీ. నాయఘం బనుకొన్నను నాయెఱింగి, నంతలోన ససర్వగంబు నాపనైతిఁ
జేయనైతిని హింస నేజీవి కేని, యెట్లు ప్రాప్తించె నీదుఃఖ మెఱుఁగనైతి. 1821
ఆ. ఎఱుఁగ కేమి రాజకృతదోషమున నిట్టి, యాపదలు ఘటిల్లు నగును బ్రజకు
నేను గూడఁ జత్తు నిటనె చిరాయు నై, బ్రదుకుఁగాక రామభద్రుఁ డిలను. 1822
క. అని పలికి పుత్రశోకం, బున నేడ్చుచు నుండ దుఃఖమూలం బెల్లన్
విని రాముఁ డాత్మదోషం, బును దెలిసికొనఁగ లేమిఁ బొగులుచు నెదలోన్. 1823
క. నాపూర్వులు లెల్లను భూమీ, పాలనమునఁ బ్రతిష్ఠ నెలకొల్పినటుల్
చూపట్టెడి నే నొకఁడనె, పాపాత్ముఁడఁ బుట్టి కీడు పఱిచితిఁ గులమున్. 1824
క. ఆహుతి యొనరింతునొ యీ, దేహము ననలంబులోన దిగ్గున శైలా
రోహణము సేసి పడుదునొ, దేహత్యాగంబు గాఁగ దెగువరి నగుచున్. 1825
వ. అని బహువిధంబుల నాత్మగర్హణంబు గావించికొని యించుక యాలోచించి మార్కండేయవామదేవ కశ్యపకాత్యాయనజాబాలిగౌతమనారదులనునన్నును రావించి నమస్కరించి యుచితాసనంబులందుఁ గూర్చుండంబెట్టి యీయుగంబున బ్రాహ్మణపుత్రుం డకాలమరణంబు నొందఁ గారణం బే మని ప్రశ్నించుటయు నస్మదభ్యనుజ్ఞాతుండై నారదుం డి ట్లనియె. 1826
సీ. ఇనకులాంబుధిచంద్ర వినుము పూర్వము కృత, యుగమున బ్రాహ్మణుం డొకఁడె తపము
గావించు చుండె నాకతమున నప్పుడు, మృత్యువు లేదయ్యె నెవ్వరికిని
త్రేతాయుగంబు ప్రాప్తింపఁగఁ దొడఁగెను, క్షత్రియుండును దపఃకార్యమునకు
దాన నిప్పుడు యుక్త మైనమృత్యువు గల్గి, చరియించు చుండిరి సకలజనులు
గీ. ప్రాప్త మగునెడ నింక ద్వాపరయుగంబు, సలుపు వైశ్యుండును దపంబు సకలజనులు
దానివలన యుక్తాయుక్త మైనమృతిని, గాంచుచుఁ జరించు చుందు రాకాలమందు,

క. కలియుగమున శూద్రుండును, జలుపుఁ దపము దాన నపుడు జనముల కెల్లన్
గలుగు నకాలప్రళయం, బులు దుర్మరణములు గలహములు దుఃఖములున్. 1828

గీ. దశరథాత్మజ యుగనిరుద్ధముగ నిపుడు, త్వద్ధరాచక్రమున ఘోరతపము నొక్క-
యవరవర్ణుఁ డొనర్చు చున్నందువలనఁ, దండ్రి యుండఁగఁ బుత్త్రుఁ డత్యయము నొందె.

గీ. భూమిపతి యుండ నెవఁడు తత్పురమునందుఁ, గాని తద్దేశమునఁ గాని కానికార్య
మాచరించునో దుర్గతి నందు వాఁడు, ప్రభువు తత్పాతకచతుర్థభాగ మొందు. 1830

క. కావున నధర్మనాశము, గావింపుము నీకుఁ బాతకము లేకుండన్
జీవించు విప్రతనయుఁడు, దేవతలకు నెల్ల దానఁ దృప్తి ఘటిల్లున్. 1831

సీ. అనవుడు రాముఁ డత్యాశ్చర్య మొంది తై, లద్రోణియందు బాలకునిశవము
పెట్టించి కావలి నెట్టి లక్ష్మణునిఁ ద, త్సంరక్షణము సేయఁ దత్క్షణంబ
కార్ముకతూణమార్గణఖడ్గములు గొని, కామగం బగుపుష్పకంబు నెక్కి
ప్రస్థాన మొనరించి పశ్చిమోత్తరపూర్వ, దిగ్దేశముల నెల్లఁ దిరిగి వెదకి

గీ. యందు లేకుంట నొకఁడును నవగుణుండు, పోయి దక్షిణదిగ్దేశమునకు వింధ్య
శైలదక్షిణపార్శ్వదేశమున నొక్క-, హ్రదము వీక్షించి యట నొక్క-యతిని గాంచి.

గీ. పుష్పకమునుండి దిగి వానిపొంత కరిగి, చూచి తల్లక్షణములను శుద్ధుఁడుగను
గనఁబడమి ని ట్లనియెఁ బారికాంక్షి నేను, రాముఁడ నశేషవిశ్వంభరాధిపుండ.

క. నీ వేవర్ణమువాఁడవో, కావింపఁగ నిట్లు తపము కత మేమియొ నా
కావిర్భవించె వినఁగను, భావంబునఁ గోర్కి తెలియఁబఱుపుము ఋతమున్. 1834

సీ. అనవుడు నాతఁ డి ట్లనియె మహారాజ, ప్రాప్తించుఁగాక భద్రంబు నీకుఁ
బిత వీవు మా కెల్ల క్షితిపతి వగుటఁ బు, త్రకులము నీ కేము ప్రజల మగుట
స్వర్గంబుఁ గోరి నేఁ జలుపు చుంటిఁ దపంబు, దీనిచే సిద్ధి నొందెదవు నీవు
వేనిరాజ్యమునఁ గావింతురో తాపసుల్, తపమును సుకృతి యగు ధరణిభర్త

గీ. శూద్రజాతిని బొడమితిఁ జూవె నైనఁ, గర్మమున బ్రాహ్మణత్వంబు గలిగె నాకుఁ
బేరు శంబూకుఁ డనవుడుఁ బెఱికి కత్తి, రాముఁ డొరనుండి వానిశిరంబు నఱకె.

గీ. అంతటను మ్రోఁగె దుందుభు లాకసమునఁ, గురిసె రామునిమీఁదను గుసుమవృష్టి
యమరబృందంబుతో నింద్రుఁ డరుగుదెంచి, యచ్చటికి రామభద్రుని నభినుతించి.

క. ఇనకులవర్ధన యియ్యది, యనిమిషకార్యంబు నీకటాక్షముచే నేఁ
డొనరింపఁబడియె జగముల, కొనగూడె శుభంబు కోరు మొసఁగెద వరమున్. 1837

వ. అని నుడువుటయు రామభద్రుండు బద్ధాంజలి యై నిలువంబడి. 1838

క. అనిమిషవల్లభ నాపయి, ననుగ్రహము గల్గె నేని యమరుల కెల్లన్
నిను నేఁ గోరెద బ్రాహ్మణ, తనయుఁడు జీవింప వరముఁ దదితర మొల్లన్. 1839

క. అనవుడు రామునిఁ గని సుర, లనఘా శంబూకహనన మైనముహూర్తం
బునయందె బ్రదికె బ్రాహ్మణ, తనయుఁడు త్వత్కృతగరిష్ఠధర్మమువలనన్. 1840

క. అని చెప్పి యదృశ్యత్వం, బును గాంచఁగ రాజపుంగవుఁ డా భాగ్యప్రమదం
బున మరల నయోధ్యాపుర, మునకుం జనుదెంచి కాంచి భూసురసుతునిన్. 1841

చ. మనమునఁ జెందు చుండఁగ నమందముదంబును విప్రసూనుఁ డా
తనికడ కేఁగుదెంచి నృపతల్లజ యంతకలోకభాగ్యముల్
గని చనుదేరఁగల్గితిని గ్రమ్మఱఁ దావకధర్మపాలనం
బున నని పల్కె నందఱము పొందిరి మానసము లేనిహర్షముల్. 1842

—: సాందీపని వృత్తాంత కథనము :—

సీ. మఱియొకగాథ నీ కెఱిఁగించెదను వినుము, మావిషయమునన భూపాలశ్రేష్ఠ
యవని నుండెడి నవంతి యనుపురం బొకఁడు యో, జనములు మూఁడు విస్తారయుతము
దానిలోఁ గలరు వేదజ్ఞులు శాస్త్రజ్ఞు, లఖిలపురాణజ్ఞు లనఘసురులు
వారిలోఁ గలఁ డొకవసుధామరుండు సాం, దీపని యనునామధేయమునను

గీ. నాతఁడు సమస్తవేదరహస్యవిదుఁడు, సత్యవాది దయాశాలి సాత్త్వికుండు
విష్ణుపూజారతుండు వివేకధనుఁడు, వాని కొక్క-సుతుఁ డుండె వరగుణుండు. 1843

గీ. ఆకుమారుఁడు వేదవేదాంగవిద్య, లన్నియును నభ్యసించి బాల్యంబునందె
మతిమదగ్రణి యనెడికీర్తి గడించి, హర్షవారాశిఁ బితల నోలార్పఁ దొడఁగె. 1844

ఆ. అట్లు గొంతకాల మరుగంగ నొకమాఘ, మాసమందుఁ బూర్ణిమాదినంబు
నందు సఖులతోడ సాందీపనిసుతుండు, చని ప్రభాసతీర్థమునకు వేగ. 1845

క. వనజాక్ష కృష్ణ యచ్యుత, మునుఁగుచు నుంటిని ప్రభాసమున మాఘమునన్
గనికరముతోడ భవవా, ర్ధినిఁ బడిపోకుండ నుద్ధరింపుము నన్నున్. 1846

క. అని వేఁడి ప్రభాసంబున, మునిఁగి మరలఁ బైకి రామి మును తనతోడన్
జనుదెంచినసఖు లెల్లరుఁ, జని తెలిపిరి దుఃఖవార్త సాందీపనికిన్. 1847

వ. అంతట సాందీపని తనపుత్రుండు ప్రభాసతీర్థస్నానకాలంబునం గావించినకృష్ణప్రార్థనంబు స్మరించుకొని కృష్ణానుగ్రహంబున స్వసూనునకు క్షేమంబు గలుగు నని నిశ్చయించికొని ధైర్యంబు వహియించి పుత్రమరణవార్తాశ్రవణంబున విలపించు చున్నస్వపత్నికి ధైర్యంబు బోధించి దుఃఖవిముక్తం జేసి బ్రహ్మానుసంధాననిష్ఠాగరిష్ఠుం డై సుఖం బుండె. అప్పుడు గోకులంబుననుండి నందుండు రామకృష్ణులను జగత్ప్రసిద్ధుం డగు సాందీపనియొద్దకుఁ జదువం బనిచె. 1848

ఆ. అపుడు రామకృష్ణు లరిగి సాందీపని, సవిధమునకు వేదశాస్త్రములను
నభ్యసించి పూర్వ మభ్యసించిరో నాఁగ, నల్పకాలముననె యద్భుతముగ. 1849

గీ. తుష్టిపడ దేశికుఁడు చతుష్షష్టికళలఁ, దెలిసికొనిరి చతుష్షష్టిదివసములకుఁ
బ్రకటితముగాఁగ నిజదేవభావ మిలను, గలసమస్తమనుష్యసంఘాతమునకు. 1850

గీ. ఇట్లు గ్రహియించి సకలవిద్యలను రామ, కృష్ణు లాచార్య నీకు దక్షిణ యొసంగ
నెంచినారము కోరు మేమి చేసి యనుడు, నతఁడు తచ్ఛక్తివిజ్ఞాత యగుటఁజేసి. 1851

క. మరణించిననిజపుత్త్రుని, గురుదక్షిణ గాఁగ నొసఁగఁ గోరుటయును వా
రిరువురును నప్పాంపతికడ, కరిగి ధనువు లెక్కు-నెట్ట నాసమయమునన్. 1852

సీ. వరుణుఁడు దిగ్గున వచ్చి ప్రత్యక్షమై, నిలఁబడి రామకృష్ణులకు నెదుట
మహనీయులార యుష్మద్గురుపుత్త్రుని, శంఖాసురుఁడు మ్రింగి జలధిలోనఁ
జరియించుచున్నాఁడు చంపి వానిఁ దనీయ, కుక్షి చీల్చిన వచ్చు గురుసుతుండు
నావుడుఁ గృష్ణుఁ డర్ణవములోఁ జొచ్చి త, త్క్షణమంద శంఖుని సంహరించి

గీ. చీల్చి తత్కుక్షి నందు దేశికసుతుండు, కనఁబడక యొక్క-శంఖంబు గానఁబడుట
దానిఁ గొని వచ్చి శంఖనాదం బొనర్చి, యమునికడ కేఁగె భ్రాతృసహాయముగను.

గీ. అప్పుడు యముఁడు వారల కర్ఘ్యముగను, పూజ గావించి తద్భావమును గ్రహించి
యాత్మకృతపుణ్యభోగంబు లనుభవించు, చున్నసాందీపనితనూజు నొప్పగించె. 1854

గీ. అంతటను రామకృష్ణు లత్యద్భుతముగ, గురుకుమారునిఁ గొనివచ్చి గురున కొసఁగి
శ్లాఘ్యతను గాంచిరి సమస్తజగములందు, నిట్టిప్రాప్తనగాథ లెన్నేని కలవు. 1855

చ. అనుచు దిలీపుఁ డంతయును నచ్చెరియంబును జెంది మానసం
బున గురువర్య చెప్పితివి పూర్వచరిత్రము లద్భుతంబుగన్
విని ముదితుండ నైతిఁ గరుణించి యికన్ మృగశృంగమౌనిగా
థను వచియింపు ముల్లమునఁ దచ్ఛ్రవణస్పృహ పల్లవించెడిన్. 1856

వ. అని యడుగుటయు దిలీపునకు వసిష్ఠుం డిట్లనియె. 1857

—: మృగశృంగవివాహకథాకథనము :—

సీ. అంతటసంతోష మూమతిల్ల నుచథ్యుఁ, డాహ్వాన మొనరించి యఖిలమునులఁ
దత్సమక్షంబునఁ దనపుత్త్రి యగుసువృ, త్తను కుత్సమౌనినందనున కొసఁగ
సంసిద్ధుఁ డై యుండుసమయంబునందుఁ ద, త్తనయామణీసఖీత్రయము వచ్చి
భావించితిమి నిన్ను భర్తఁగ మృగశృంగ, మముఁ గొమ్ము నీకు క్షేమంబు గలుగు

గీ. నట్లు గాకున్న విడుతుము ప్రాణములను, ననుడుఁ గుత్సాత్మజుఁడు సంశయంబు నొందు
చుండఁ దద్భావ మెఱిఁగి వ్యాసుండు వత్స, కన్యకల నెల్లఁ గొను మేకకాలమంద.

సీ. దోషంబు లే దిందుఁ దొల్లి సౌభరిముని, గ్రహియించె నిజకళత్త్రములు గాఁగ
మాంధాతృభూపకుమారికామణులను, నేఁబదిమందిని నేకవేళ
గ్రహియించె నట్లె దక్షప్రజాపతితనూ, జలను బల్వురను నిశాకరుండు
నావుడు వత్సుఁ డానల్వురకన్నెలఁ, బ్రీతితో నప్పుడె పెండ్లియాడె

గీ. ననవుడు దిలీపుఁడు తపోధనాగ్రగణ్య, యేల సౌభరి మాంధాతృబాలికలను
బరిణయంబయ్యెఁ జెప్పు మాచరిత మెల్ల, ననుడు ని ట్లనియె వసిష్ఠుఁ డతనిఁ గాంచి.

— సౌభరి[illegible]కథనము. —

సీ. పూర్వము కాంపిల్యపురమున సౌభరి, యనుమునిశ్రేష్ఠుం [illegible]
సలిపి యాతం డాదిం జాంద్రాయణవ్రతముల నా, వల నేసి [illegible]
నవలం బర్ణాశనుం డై పిమ్మటను సిగ, [illegible]
జలములోపల నుండి సలుపు చుండంగ ఘోర, [illegible]
గీ. సామమద మనునొక్క మత్స్యము స్వ[illegible], పుత్ర[illegible]
బంధుపరివేష్టితం బయి ప్రభువు[illegible], [illegible] 1860
సీ. అపుడు సౌభరి చూచి [illegible] మత్స్యమును [illegible]
సలిలనిర్గతుం డయి సత్వరంబుగ నేగి, మాంధాతృనృపతి[illegible]
దత్పూజితుం డయి ధరణీంద్ర స[illegible], [illegible]
నీకన్యకలలోన నా కొక్కకన్యక, నిమ్ము [illegible]
గీ. ననుడు విభుండు జరాశీర్ణాంగుం డైన, మునికిం [illegible] నిలయ
మైనతనపుత్రి నీయలే కతండు శాప, మిచ్చునని జంకి [illegible] లనియె.
సీ. శమధన క్షత్త్రియసంప్రదాయము దాటంగ, [illegible]
గావునం గన్యక కాంచి వరించిన, వరున కీయుము [illegible]
కులధర్మములు మీరు నిలుపంగవలసిన, విజ్ఞాతు లగుట[illegible]
నని యూరకుంటయు నమ్మునీంద్రుండు రాజ, నీవు [illegible]
గీ. కానిపింపుము నన్ను నీకన్నియలకు, వారిలో నెవ్వరును [illegible]
వదలుకొని పిచ్చి[illegible] వాస్తవముగ, సరిగెద మదాశ్రమంబున కపుడె నేను.
సీ. అనవుడు తాం డట్లె యొనరింతు నని వర్ష, వరుని రావించి సత్వరము గాంగం
గంచుకి నాపుత్రికలకడ కీపారి, కాంచ్కిం దోడ్కొనిపోయి కన్యలార
యెవతె వరించునో యితని మీలో నామె, నితనికి మీతండ్రి యిచ్చు ననుము
నావుడుం గంచుకి దేవరయాన నో, దలం దాల్చి [illegible]తపోధనునిం దోడ్కొం
గీ. బ్రభుకుమారిక లుండినభవనమునకు, నరిగి వారికిం దెలిపె నృపాజ్ఞ నంత
వారలకుం గానంబడియె నప్పారికాంక్షి, కామశతకోటిసుందరాకారమునను. 1863
ఆ. అపుడు వార లెల్ల నాతపస్విని గాంచి, మోహవివశ లగుచు దేహములను
విస్మరించి వాని వేష్టించి రాతని, భర్తగను గ్రహించుభావమునను. 1864
సీ. అది విని మాంధాత యాశ్చర్యమును బొంది, యంతరంగమునం గన్యకల నెల్ల
నమ్మునీంద్రున కిచ్చె నంత నేంబదిమంది, మాంధాతృకన్యల మానివరుండు
గ్రహియించి పత్నులు గా యథావిధి నిజా, శ్రమమున కేగి యాసతులతోడ
రావించి విశ్వకర్మను తపోబలమునం, గట్టించి నిరుపమాగారములను
గీ. [illegible] నొక్కొక్కసతిని, నఖిలభోగంబులను నోలలార్చు చుండ
[illegible]ల నమర, తాము లన నొప్పు చుండి రారాజసుతలు.

సీ. అటు లుండ నొక్క-నాఁ డాత్మలోఁ నుదయింపఁ, దనకుమారికలను గనెడివేడ్క-
చనుదెంచి మాంధాత సౌభరిముని ప్రభావం, బునకుఁ దద్వైభవంబునకు నెదను
విస్మయం బొదవంగ వీక్షించి వీక్షించి, యపరిమితం బైనహర్ష మొంది
తన పెద్దకూఁతు రుండునంతఃపురమున కేఁగి, నామె తండ్రికి మ్రొక్క- నాదరమున
గీ. సభ్యతా సుఖంబుల పుత్రి నీ కిట్టిదెల్ల, నిన్ను నీభర్త ప్రేమించు చున్నవాఁడె
కలదె సుఖమా విభూతులు ఘన సుఖంపు నీకుఁ, గలదె నీమానసమున కెక్కు-డ సుఖంబు. 1866
వ. అని యడిగినతండ్రికిఁ బెద్దకూఁతు రిట్లనియె. 1867
సీ. జనక నాకు నరయ నాయనను లేదు లోపంబు, ననరత్నగుంఫితభవనములును
దివ్యవస్త్రములును దివ్యభూషణములు, మేరు నిభాటవిపరిచారికలును
వరమణి ఖచిత పర్యంకములు మృదుతల్పము, లగరుప్రతానముల మహోద్యానములును
నత్యద్భుతములు లై సకలశయనంబులును సర్వ, సౌఖ్యప్రదము లైనసుసదలును
గీ. గలిగియున్నవి గాని నాకాంతుఁ డెపుడు, మామకీనసహోదరీమణుల నెల్ల
ననిశమును నాకుపోని యటువలె నడచు నెడి చింత, మాత్ర మొక్క-టి కలదు నామానసమున.
గీ. అనుడు డోలాయితము గాఁగ నంతరంగ, మపుడె మాంధాత తనద్వితీయాత్మజాత
గృహమునకుఁ బోయి జ్యేష్ఠపుత్రికనుబోలె, నామె నడిగిన జనకున కాపె మ్రొక్కి-.
గీ. తనకు నెందును లోటు లేదనియు నాత్మ, వల్లభుఁడు తనసహజల వదలి సతముఁ
దనకడనె యుండు ననుకొనుచుండ బోకుండు, మాత్ర మెద నున్న దనియును మనవిచేసె.
సీ. అంతట మాంధాత యాశ్చర్యమును జెంది, మొదలోన నాపుత్రియిల్లు విడిచి
మిగిలినకూఁతులమేడల నన్నింటి, కనిఁ బోయి యాత్మనందనలఁ జూచి
వెనుకఁ దా నడిగినవిధమున నడుగ వా, రలు చెప్పినట్లె వీరలును జెప్ప
నపరిమితం బైనయానంద ముదయింప, సౌభరి యున్నకుంజమున కరిగి
గీ. బహువిధంబుల నాతనిమహిమఁ బొగడి, తనకుఁ గల్గినధన్యతఁ దలఁచికొనుచుఁ
దనపురంబున కరిగె నంతటను గొంత, కాలమున కామహారాజకన్య లెల్ల. 1871
ఆ. కనిరి ముగురుముగురుతనయులఁ బ్రత్యేక, ముగిఁ దనూనపాత్సముజ్జ్వలులను
సౌభరిప్రభావసహితుల వారికిఁ, గలిగి రాత్మజులును గన్యకలును. 1872
క. వారలకుం బ్రభవించి ర, పారముగను సుతులు సుతలుఁ బ్రభవించిరి వి
స్తారముగ సుతులు సుతలును, వారలకును నేమి చెప్ప వారలవృద్ధిన్. 1873
వ. అట్లు సౌభరి ద్వాదశవర్షమాఘస్నానసలిలమధ్యతపఃఫలంబుగాఁ బుత్రపౌత్రదౌహి
త్రాదిబహుసంతానపరివేష్టితుం డై చిరకాల మిహసుఖంబుల నెల్ల ననుభవించి
తుదకు సకలపత్నీసమేతంబుగా నక్షయం బైనపరమపదముం బడసె. 1874
క. ఈసౌభర్యాఖ్యానము, నాసక్తిని వినిన జనుల కాశ్చర్యపం
జేసినను వంశవృద్ధియు, వాసియు నుత్తమపదంబు వారల కొదవున్. 1875

వ. అట్లు మృగశృంగుండు భార్యాసమేతుండై [illegible] సుశీలలగు వారల
తోడం గూడి ధర్మయుక్తంబుగ గార్హస్థ్యంబు నిర్వహించుచుండె. [illegible] బునకు
సువృత్తయందు సకలసుగుణగణసమేతుం డగు [illegible] యను [illegible] కా
లజ్ఞుం డగుటంజేసి భవిష్యత్కాలంబున మృగంబులు [illegible] డను మహానిష్ఠా
గరిష్ఠుం డగునాతని దేహంబును [illegible] సూచి
తంబుగా నాపుత్రునకు మృకండుం డను నామధేయంబు [illegible] క్రమంబుగా నుప
నయనంబు చేసి సాంగంబుగా జతుర్వేదంబులు [illegible] గృహస్థాశ్రమంబున కభ్యనుజ్ఞ
యొసంగ మృకండుండు ముద్గలసమాగమ [illegible] క్రమం
బుగా గమలయు విమలయు సురసయు [illegible] గాంచిరి. మృగశృం
గుండు కమలాపుత్రునకు సువృత్తయు [illegible] విమల [illegible] సుమతి యని
యును సురసాసూనునకు సువ్రతుం డనియును [illegible] సకలవిద్యలం
జెప్పి గృహస్థాశ్రమంబున కభ్యనుజ్ఞ యొసంగ సువృత్తయు [illegible] యగుకుశను
సుమతి సుమతితనూజ యగుసత్యను సువ్రతుండు [illegible] యగు ప్రియంవదను
ధర్మపత్నులు గా గ్రహియించి వారలయందు [illegible] లగుబహుపుత్రులం
గాంచిరి. 1876

సీ. అంతట మృగశృంగుఁ డాత్మసతీతనూ, జస్నుషాపౌత్రాదిసహితుఁ డగుచు
సతతంబు మాఘమాసములం దుషఃకాల, మునను చేయుచు స్నానములను భక్తి
ననుభవించి సుఖంబు లన్నియు గార్హస్థ్య, మున విరక్తి జనింపఁ గొనను మదిఁ
దనకుటుంబభరంబు నునిచి పుత్రులయందుఁ, బోయి తపోవనంబునను నచట
గీ. సర్వభూతంబులను నాత్మసామ్యమునను, గాంచుచు మృగవ్రజంబులతోఁ గలిసి నిర్భ
యంబుగఁ జరించుచును శాంతి యావహిల్లఁ, గడపి యొకకొంతకాలంబు గాతుకమున.
క. తనువుఁ దొఱంగెడికాలము, చనుదేరఁగ నశ్రమముగ స్వశరీరము న
ల్లన విడిచి బ్రహ్మపదముం, గని ప్రళయమువఱకు సుఖముగా నుండి యటఁ. 1878
గీ. ప్రళయకాలావసానంబు ప్రాప్త మగుడు, రసను జనియించి శ్వేతవరాహకల్ప
మందు నజపుత్రుఁడుగ ఋభు వనెడిపేర, నుద్ధరించి నిదాఘుని నొందె ముక్తి. 1879

—: మృకండువృత్తాంతకథనము :—

వ. అంతట మృకండుండు తన కనపత్యత సంభవించినందులకుఁ జింతిల్లుచు మాతృభార్యా
సమేతుం డై తద్దేశభూపాలుం డగురాష్ట్రవివర్ధనుండు సైన్యంబుతోడఁ బ్రస్థితుండు గా
నాతనిసాహాయ్యంబున విశ్వేశ్వరరాజధాని యగుకాశీపురంబునకుం జేరి గంగాస్నా
నాదికార్యంబులు యథావిధిని నిర్వర్తించి డుంఠివిఘ్నేశ్వరపురోదేశంబునఁ దనపేర
లింగంబు ప్రతిష్ఠించె. పిదపఁ దల్లింగపురోభాగంబున సువృత్త సువృత్తేశ్వరలింగం
బును దక్షిణభాగంబునఁ గమల కమలేశ్వరలింగంబును విమల [illegible]
సన్నిధియందు [illegible] లింగంబును సురస తదీశానభాగంబున సురసేశ్వరలింగం

బును మరుద్వతి మణికర్ణికాపశ్చిమభాగంబున మరుద్వతీశ్వరలింగంబును బ్రతిష్ఠాపించిరి. మృకండేశ్వరసందర్శనంబున సర్వకార్యసిద్ధియును గాశీవాసంబును సువృత్తేశ్వర దర్శనంబున సద్వృత్తియును నిర్విఘ్నతయును గమలేశ్వరదర్శనంబున సర్వకామసిద్ధియును విమలేశ్వరదర్శనంబున విమలజ్ఞానప్రాప్తియును సురసేశ్వరదర్శనంబున సురసామ్రాజ్యలాభంబును గాశీమరణంబును మరుద్వతీశ్వరదర్శనంబునఁ బునర్జన్మరాహిత్యంబునుం గలుగు. 1880

గీ. అట్లు వారాణసీక్షేత్రమందు వార, లందఱును లింగములను నిజాహ్వయముల
నిలిపి యుండిరి కాశిలోపలనె యొక్క, హాయనము చేయుచుఁ దదీయయాత్ర లెల్ల.

సీ. అంతట నొకదినమందు మృకండుమా, తలు నల్వురును వృద్ధదశను నుంటఁ
గావించి మణికర్ణికాతీర్థమందు మా, ధ్యాహ్నికస్నానంబు నల్లనల్ల
నరిగి శ్రీవిశ్వేశ్వరాలయంబునకు నొ, నర్చుచును బ్రదక్షిణముల నచట
శక్తి చాలమిని లోచనములు దిరుగంగఁ, బడి రిలపైని విభ్రమముతోడ

గీ. నంత విశ్వేశ్వరుండు స్వహస్తములను, బట్టికొని వారిమూర్ధముల్ ప్రణవమంత్ర
మును జపింపంగఁ దత్కర్ణములను వారు, తనువులను వీడి కైలాసమునకుఁ జనిరి.

సీ. అపుడు మృకండుమహర్షి మాతల కెల్ల, నౌర్ధ్వదైహికకర్మ మాచరించి
తనభార్య యగుమరుద్వతితోడ నివసించి, యాక్షేత్రమునయందె యనుదినంబు
గంగలో స్నానంబు గావించుచును విశ్వ, నాథుని సేవ యొనర్చు చుండ
నతనిభక్తికి మెచ్చి యాత్మలో నొకనాఁడు, విశ్వేశ్వరుం డామునీశ్వరునకు

గీ. దర్శనం బిచ్చి వాంఛితార్థంబు కోరు, మిచ్చెదను నాఁగ నతఁడు మహేశ్వరునకు
మ్రొక్కి సాష్టాంగముగ శర్వ యొక్కసుతుని, నా కొసంగు మపుత్రతాశోక ముడుగ.

వ. అని వేఁడుటయు మృకండునకు సర్వజ్ఞుం డిట్లనియె. 1884

సీ. గుణవంతుఁ డైనట్టికొడుకు గావలె నన్న, బ్రదుకు షోడశవత్సరములు వాఁడు
చిరకాలజీవి యగుశిశువు గావలె నన్న, నగువాఁడు గుణహీనుఁ డైనవాఁడు
వీరిలో నెవ్వనిఁ గోరుకొందువో నీవు, కోరుకొ మ్మతనిఁ జేకూర్తు నీకు
నావుడు నమ్ముని భావంబులోఁ గొంత, కలఁక గల్గఁగ దానిఁ దొలఁగఁ ద్రోచి

గీ. స్వామి యల్పాయు వైనను సగుణుఁ డైన, యాత్మజుని నిమ్ము నిర్గుణుఁ డైనసుతుఁడు
కల్పకోటులు జీవించుఁగాక వాఁడు, కాఁడు పితృమాతృసంతోషకారకుండు. 1885

ఆ. అనుడు విశ్వనాథుఁ డామృకండునకుఁ గో, రినవరంబు నిడి యదృశ్యుఁ డయ్యె
నంత లబ్ధవాంఛితార్థుఁ డై సతితోడ, శమధనుండు స్వాశ్రమమును జేరె. 1886

—: మార్కండేయవృత్తాంతకథనము :—

ఆ. అంతఁ గొంతకాల మరుగ మరుద్వతి, గర్భమును ధరించి కాలవిధులు
స్తుతి యొనర్పఁ దగినసుముహూర్తమునఁ గాంచె, సుగుణభరితుఁ డైనసుతుని నొకని.

గీ. కుసుమవర్షంబు గురిసె నాకసంబునుండి, సభ[illegible] ప్రయాగ[illegible]లు [illegible]సలు
సమానస ప్రసాదమును [illegible] నుదయతిరి, [illegible] సంతసించి[illegible].
సీ. అప్పుడు వ్యాసమహర్షి యరుదెంచి యచ్చ[illegible], [illegible]
జయవినాదంబులు సలుపుచుండగ [illegible], [illegible] లెల్ల
జాతకర్మంబును జలిపి మార్కండేయుఁ, [illegible]
జనియె నిజాశ్రమంబునకు మృకండుఁడు, [illegible]
గీ. నవలఁ గడనంగఁ గొంత బాల్యంబు సడచె, [illegible] [illegible]
జేసి యుపనయనంబును జెప్ప సాగె, ముని [illegible] నల్ల. 1889
క. అంతట మార్కండేయుఁడు, వింతె జనింపఁగ సకలవిప్రులకు నా జ
న్మాంతరసంచితవిద్యా, సంతతులంబోలె నేర్చె సకలాగమముల్. 1890
వ. అప్పటికి మార్కండేయునకుఁ బంచదశాబ్దంబులు గడచి షోడశాబ్దంబు ప్రాప్తించె.
సీ. అపు డాత్మజునిఁ జూచి యాత్మలో నిముడక, శోకప్రవాహంబు పైకఁ బొంగ
నాఁడుకొనంగ శక్యము గామిని మృకండు, తాపసోత్తముఁడును దల్లియును
విలపింపఁ దొడఁగిరి వీక్షించి తద్విషా, దమును మార్కండేయసమధనుఁడు
తండ్రి మీరలు విషాదము నొందఁ గతమే మేమొ, వినిపింపుమని వేఁడ వినయమునను
గీ. జెప్పలేక మృకండుఁడు చెడ్డమాట, కొంతవడి కాత్మలోఁ బలఁ జింత నొంది
కడకుఁ జెప్పక తప్పనికతనఁ జెప్పె, విఘ్నుఁ డగుటను జరిగినవిషయ మెల్ల. 1892
క. అది విని మార్కండేయుం, డెదలోఁ గలుగమి నధైర్య మించుక యేనిన్
వదనంబున లేనగ వ, భ్యుదితము గా నిట్టు లనియె నుత్సాహమునన్. 1893
చ. వలదు భయంబు దండ్రి శ్రితవత్సలుఁ డైనఫాలనేత్రునిన్
గొలిచి జయించి మృత్యువును గొందు నమర్త్యత నాఁగ నాత్మలోఁ
గలుగఁ బ్రమోద మెంతయు మృకండుఁడు వానిని గ్రుచ్చి కౌఁగిటన్
జలుపుము వత్స యట్టులె యొసంగు మహేశుఁడు నీకు భద్రముల్. 1894
సీ. కాలపాశంబుచేఁ గట్టఁగాఁ బడియున్న, శ్వేతకేతువును రక్షించినాఁడు
ప్రళయాగ్నివలెఁ బ్రజ్వరిలుకాలకూటంబుఁ, గ్రోలి ముజ్జగములఁ బ్రోచినాఁడు
ధట్టించి యరకాలఁ దన్ని మిత్తిని శిలా, దునితనూజాతుని మనిచినాఁడు
జాలకారకుఁ డైనజాలంధరుని నుక్కు, డంచి దేవతలఁ బాలించినాఁడు
గీ. త్రిపురదైత్యుల భస్మీకరించి విష్ణు, బాణమున సాధువులను గాపాడినాఁడు
దర్పితాంధకగర్వవిధ్వంసకుండు, శిక్షితమనోభవుం డిందుశేఖరుండు. 1895
క. కావున శరణాగతర, క్షావిధినిర్వాహణదీక్షుఁ డై కొనినమహా
దేవుండె శరణము నీ కిఁక, నావుడుఁ బితృమాతృచరణనళినంబులకున్. 1896
వ. మార్కండేయుండు సాష్టాంగవందనంబు గావించి తదనుజ్ఞం బడసి దక్షిణార్ణవకూలం

బునందుఁ దనపేర లింగంబుం బ్రతిష్ఠాపించి యచ్చట మాఘస్నానంబు గావించి యమ్మార్కండేయలింగంబునకుఁ ద్రికాలపూజ చేసి పూజావసానంబున నానందపులకాంకితగాత్రుం డై నాట్యం బొనర్చి శివస్తోత్రంబు గావించు చుండఁ దదాయుష్యావసానకాలంబు ప్రాప్తించుటయు. 1897

—: మార్కండేయయమసంవాదము :—

సీ. దంష్ట్రాకరాళవక్త్రంబుతోడను నంజ, నాచలతుల్యకాయంబుతోడఁ
గరకశాయుధయుక్తకరములతోడను, సర్పవృశ్చికరోమచయముతోడఁ
బ్రజ్వలద్రక్తనేత్రంబులతోడను, దీర్ఘాంచలక్రూరదృష్టితోడఁ
బ్రళయకాలానలోపమదీప్తితోడను, దారుణం బైనక్రోధంబుతోడ

గీ. మృత్యుదేవతతోడను భృత్యగణము, తోడ నంతకుఁ డేతెంచి ఘూర్తముగను
గాలపాశంబు దగిలించి కంఠమునకు, లాగఁ దొడఁగె మృకండుబాలకుని బలిమి.

సీ. అపుడు మార్కండేయుఁ డాలింగమును దృఢం, బుగఁ బట్టికొని బాహుయుగముతోడ
యముని వీక్షించి కృతాంత శివస్తోత్ర, మును బూర్తి గావింతుదనుక నాకు
గమనభోజనశయనములు వర్జించెడి, వ్రత ముండుటను నంతనఱకు నీవు
తాళుము వచ్చెదఁ దరువాత నీవెంట, ధర్మంబు గాదు వ్రతంబు చెఱుప

గీ. ననుచు దండధరుం డిట్లు లనియె మూఢ, చేయవలసినకృత్యంబు చేసికొనక
యేల యాలస్య మొనరించి తింతవఱకు, యముఁడు నీకృత్యములకొఱకు కాఁగువాఁడె.

సీ. పూర్వవయస్సునం బొనరించుకొనక ధ, ర్మమును మూఢుండు వార్ధకమునందుఁ
దపియించు చుండు సార్థభ్రష్టుఁ డై నయ, ధ్వగునిచందంబున దారి దప్పి
చేసినఁ గర్మంబు మాసాష్టకముదాఁక, నొకవత్సరము సుఖంబుండఁగలుగుఁ
గావించు నెడలను గార్యంబు దిన మెల్ల, నొకరేయి సుఖముగా నుండవచ్చు

గీ. వార్ధకంబున సుఖము గావలయు నేని, వలయుఁ జేయంగఁ బని పూర్వవయసునంద
కలుగునెడ వాంఛ చచ్చియుఁ గాంచ సుఖము, వలయు ధర్మము నొనరింపఁబోలియువఱకు.

సీ. సలుపఁగా వలయును శ్వఃకార్య మీనాఁడె, యపరాహ్ణవిధినిఁ బూర్వాహ్ణమంద
కృత మిది కర్తవ్య మిది యని చింతనఁ, గావించువారలు కాలహతుల
విశిఖకోటిసహస్రవిద్ధుఁ డైనను జావఁ, డప్రాప్తకాలుఁ డైనట్టివాఁడు
ప్రాప్తకాలుఁడు కుశాగ్రస్పర్శ మొదవిన, యంతమాత్రముననె యంతరించుఁ

గీ. చక్రవర్తిసహస్రముల్ శక్రశతము, లప్రతిహతంబుగ సధీను లైరి నాకు
బాలుఁడవు నీ వనఁగ నెంత పట్టువడఁగ, వదలిపెట్టుము లింగంబుఁ బదర నేల.

వ. అని తర్జించుటయు మార్కండేయుండు వైవస్వతున కి ట్లనియె. 1902

సీ. సమవర్తి శంకరస్తవమున కంతరా, య మొనర్చువారి కనర్థ మొదవుఁ
గలవా స్తవంబును దెలిపినాఁడను నీకు, మఱియు నిం కొకమాట యెఱుఁగవలయు

రాజభృత్యుల కెట్లు రాజు [illegible] శాస్త్ర
వారిపై లే దధికారంబు నీ [illegible] చేసి

గీ. శైలములఁ బెల్లగింతురు సాగరములు, [illegible] స్వాస్థ్యసమముగను
జేయుదురు శివభక్తులు చేయలేని, కార్యములు లేవు [illegible] గలిగ నేని. 1903

గీ. ఆపదలు రావు శివభక్తు లైనవారి, [illegible]
యాగ్రహావిష్టు లైన బ్రహ్మాదులకును, [illegible] తెమ. 1904

క. అనవుడు దండధరుం డి, ట్లనియెఁ [illegible]
బున మండిపడుచు నుర్కృతి, తను [illegible] సాగ్రహోక్తిన్. 1905

క. గంగాసికతాకణముల, భంగిని [illegible]
భంగింపఁబడిరి [illegible]. 1906

క. అని పలికి తెఱచి వక్త్రము, [illegible]
యుని ద్రింగఁ గడఁగు చుండఁ, గను [illegible]. 1907

గీ. అప్పు డాలింగముననుండి యష్టమూర్తి, [illegible] ప్రాదుర్భవించి
హుంకరించి యురంబున నొక్క తన్ను, దన్ని వామపదంబున దండధరుని. 1908

గీ. ఆప్రహారంబుతోడనె యంతకుండు, పడియె దూరంబుగను నేలపైని దండ
తాడితం బైనఫణిపోలెఁ దాళ లేక, యంతట మృకండుతనయుండు హరునిఁ జూచి.

—: మృత్యుంజయస్తోత్రము :—

మత్తకోకిలము. బాలచంద్రకళావిభూషణభాసమానకపర్దునిన్
వ్యాళరాజగుణోపపన్నసువర్ణశైలశరాసనున్
నాళికేక్షణబాణునిన్ గణనాథునిన్ ద్రిపురఘ్నునిన్
గాలకాలునిఁ జొచ్చితిన్ ననుఁ గాలుఁ డేమి యొనర్చెడిన్. 1910

మత్తకోకిలము. శైలరాజసుతాపరిష్కృతచారువామకళేబరున్
హేళిలోచనహారి నీక్షణనిర్మితాఖిలలోకునిన్
బాలితావనపాత్రునిన్ మునిభావనీయచరిత్రునిన్
గాలకాలునిఁ జొచ్చితిన్ ననుఁ గాలుఁ డేమి యొనర్చెడిన్. 1911

మత్తకోకిలము. వ్యాళభూషణభూషితాంగుని నార్తలోకశరణ్యునిన్
ఫాలలోచనదగ్ధకాముని భస్మదిగ్ధశరీరునిన్
శూలపాణి నశేషదుష్టనిషూదనవ్రతదీక్షితున్
గాలకాలునిఁ జొచ్చితిన్ ననుఁ గాలుఁ డేమి యొనర్చెడిన్. 1912

మత్తకోకిలము. నాళికాసనవిష్ణునిర్జరనాయకాద్యఖిలద్యుస
ద్వాళిసేవితపాదపద్ముని దక్షయజ్ఞవిభంజనున్
[illegible] సర్వలోకమహేశునిన్
[illegible] జొచ్చితిన్ ననుఁ గాలుఁ డేమి యొనర్చెడిన్. 1913

మత్తకోకిలము. నీలలోహితమూర్తి నుగ్రుని నిత్యునిన్ బ్రళయానలా
భీలమూర్తిని నాగభూషణు భానుకోటిసహస్రసు ను
ఫాలనేత్రు ననశ్వరోర్ధ్వగతిప్రదాత నమేయునిన్
గాలకాలునిఁ జొచ్చితిన్ నను గాలుఁ డేమి యొనర్చెడిన్. 1914

మత్తకోకిలము. బాలశీతకరప్రభావునిఁ బంచవక్త్రుని శాప్యగో
త్రాలయస్థితిసౌఖ్యవేద ననాది నవ్యయునిన్ విప
త్కాలమూలసమీరునిన్ గజచర్మధారి నలభ్యునిన్
గాలకాలునిఁ జొచ్చితిన్ నను గాలుఁ డేమి యొనర్చెడిన్. 1915

మత్తకోకిలము. శ్వేతశాయిని మృత్యుజేతను సిద్ధిదాత నశేషదు
ష్కాలదాహదవాగ్ని నాశ్రితకల్పశాఖి నజున్ దిశా
చేలునిన్ భగవంతునిన్ గుణసింధువున్ బరమాత్మునిన్
గాలకాలునిఁ జొచ్చితిన్ నను గాలుఁ డేమి యొనర్చెడిన్. 1916

మత్తకోకిలము. కాళికాహృదయాబ్జభానునిఁ గామితార్థదునిన్ మహా
కాలునిన్ భవరోగవైద్యునిఁ గర్మపాదపమూలని
ర్మూలనక్షమునిన్ గృపాశ్రయరూపునిన్ గరుణానిధిన్
గాలకాలునిఁ జొచ్చితిన్ నను గాలుఁ డేమి యొనర్చెడిన్. 1917

ఆ. కాళ్లు పట్టుకొంటిఁ గాలకంఠునిఁ గలా, మూర్తి నఖిలగురుని మోక్షకరునిఁ
త్రిభువనాధిపతిని దేవాదిదేవుని, మృత్యు వేమి చేయు నింక నన్ను. 1918

ఆ. కాళ్లు పట్టుకొంటిఁ గాలాగ్నిరుద్రుని, వృషభవాహనుని గిరీశు నజునిఁ
జండికాంతరంగసరసీరుహార్కుని, మృత్యు వేమి చేయు నింక నన్ను. 1919

ఆ. కాళ్లు పట్టుకొంటి గంగాధరుని మహా, సాంబుని శివుని దుష్టనాశకరుని
భక్తరక్షకునిఁ గపాలిని శూలిని, మృత్యు వేమి చేయు నింక నన్ను. 1920

ఆ. కాళ్లు పట్టుకొంటిఁ గైలాసనాథుని, సృష్టిరక్షణప్రణష్టికరుని
సర్వభూతపతిని సర్వేష్టదాతను, మృత్యు వేమి చేయు నింక నన్ను. 1921

ఆ. కాళ్లు పట్టుకొంటి ఖండేందుమౌళినిఁ, బంచబాణహరునిఁ బాపహరునిఁ
త్రిపురదైత్యహరుని దివ్యప్రభావుని, మృత్యు వేమి చేయు నింక నన్ను. 1922

సీ. అని నుతించుటయు మహాకాలుఁ డతనికి, నపరిమితంబుగా నాయు విచ్చె
నంత లేచి కృతాంతుఁ డష్టమూర్తిని స్వాప, చారవిముక్తికై సన్నుతించి
తదనుజ్ఞఁ గొని నిజధామంబునకు నేఁగె, నంత నీశ్వరుఁ డదృశ్యతను జెందె
నావల సంతోష మావహిల్ల మృకండు, పుత్త్రుండు స్వాశ్రమంబునకు వచ్చి

గీ. తల్లిదండ్రుల కెఱిఁగించెఁ దద్విశేష, మంతయును వార లది యెల్ల నాలకించి
యత్యద్భుతానందభరితాత్ము లైరి యంతఁ, జెంది యమృతత్వము మృకండునందనుండు.

క. కనియె బహుప్రళయములను, గనియెను బహుకల్పములను గంగను మాఘం
బున మును మృగశృంగుం డనఘ, [illegible] [illegible]. 1924

క. చలుపుచు మాఘస్నానం, బుల మఱి [illegible] [illegible]
పలఁ దిరుగఁ జొచ్చె నాయువు, కలకాలము [illegible] [illegible]. 1925

ఆ. మృత్యుభయము లేమ నమృత్యుంజయునిస్తోత్రి, మును [illegible]
జమునలేనియెడలఁ [illegible] [illegible]. 1926

క. అని నుడువుటయు దిలీపుఁడు, మునిపుంగవ ముఖ్యతీర్థములఁ [illegible]
బొనరింప మాఘమాసం, బున [illegible] [illegible]. 1927

—. మా ఘ స్నా నా ర్హ తీ ర్థ క థ న ము : –

సీ. వినుము మహారాజ మును మహర్షులు బహ్వి, గ్జలములను మాఘమాసమునందు
గంగాసమానంబుగాఁ జెప్పి రెట నున్న, నది పవిత్రము స్నాన మాచరింప
నదె కాక మఱియు ముఖ్యము లై తీర్థంబు, లొనరి ప్రసిద్ధి [illegible]
నాదితీర్థంబు ప్రయాగంబు ధర్మార్థ, కామమోక్షంబులు గలుగు బాస
గీ. నాకతంబునఁ దీర్థరాజాహ్వయంబు, దాని [illegible] [illegible]
సప్తగోదావరము నైమిషమును బదరి, కాశ్రమంబును భూతిపుణ్యావహములు.

వ. మఱియును గురుక్షేత్రంబును గంగాద్వారంబును ననంతశయనము నగయువును యమునయును నమరావతియును సరస్వతీసింధుసంగమంబును గంగాసాగరసంగమంబును గాంచియును దైమియంబకంబును గాలంజరంబును బ్రభాసంబును మహాలయంబును నోంకారక్షేత్రంబును బురుషోత్తమంబును గోకర్ణంబును భృగుకర్ణంబును భృగుతుంగంబును బుష్కరంబును మంగభద్రయును గావేరియును గృష్ణయును వేణియును నర్మదయును సువర్ణముఖరియును వేగవతియును మాఘస్నానముఖ్యతీర్థంబులుగాఁ జెప్పంబడియె. గయాతీర్థంబు పితృతృప్తిదాయకంబు. పుణ్యక్షేత్రతీర్థంబు లన్నియును భౌమతీర్థంబులు. 1929

—: మా న స తీ ర్థ క థ న ము :—

క. తెలిపెద మానసతీర్థం, బుల నింకను వినుము మోక్షమును జేకూర్పం
గల వవి దానని ప్రాజ్ఞులు, సలుపుదు రవ్వానిలోన స్నానము నెపుడున్. 1930

వ. సత్యంబును క్షమయును నింద్రియనిగ్రహంబును భూతదయయును నార్జవంబును దానంబును దమమును సంతోషంబును బ్రహ్మచర్యంబును నియమంబును జపంబును నిజ్యయును శౌచంబును దపంబును వక్తృత్వంబును శ్రుతంబును జ్ఞానంబును ధృతియును నహింసయును ధ్యానంబును శివస్మరణంబును నాత్మశుద్ధియును మానసతీర్థంబులుగాఁ జెప్పంబడియె. 1931

గీ. తీర్థమహిమలలోన సత్తమతీర్థ మాత్మ, శుద్ధితీర్థంబు దానిలోఁ జొచ్చి సంత
తము [illegible] [illegible] యుత్తముల కొదవు, నపునరావృత్తికర మైనయమృతపదము.

సీ. మునిఁగినమాత్రంబునను జలంబున శుద్ధి, గలుగదు స్నాతుఁడు గాఁడు వాఁడు
స్నాతుండగు నాఁ డమనస్స్నాతుండై యగ్గలోఁ, ర్ధస్నాతుఁ డైనఁ బాతకి మలినుండె
తనుమలత్యాగమాత్రమునఁ గాఁ డమలుండు, గలుగ నుండఁగఁ జిత్తమలవిముక్తి
కలుగదు జలజంతువులకు మోక్షము జని, స్థిత్యంతములు నీటఁ జెందు చున్నఁ
గీ. జిత్తమల మను నీరను జెప్పఁబడియె, విషయరాగంబు విషయనివృత్తి భావ
శుద్ధి యనునీర నొప్పఁ దచ్ఛుద్ధి యుండు, దేహి గలవోటులె సమస్తతీర్థములును.
గీ. జ్ఞానశాస్త్రంబులను ధ్యానజలము ద్వేష, రాగమలనాశకమును నై రహి నహించు
నట్టిమానసతీర్థమునందు మునుఁగు, భాగ్యవంతుఁడు ప్రాపించుఁ బరమపదము. 1934
గీ. దేహమున నెల్ల కొన్ని ప్రదేశములను, గలదు పుణ్యత్వ మట్టులె కలదు కొన్ని
ధామములకుఁ బవిత్రత భూమియందు, నటులె సుమి భౌమతీర్థంబు లవనినాథ. 1935
గీ. భౌమతీర్థంబులును జగత్పావనంబు, లయ్యె జలతేజమునను భూమ్యాగితప్ర
భావమునను దపోధనప్రవరసత్ప్ర, తిగ్రహమునను జగమునఁ ద్రివిధగతుల. 1936
ఆ. కాన నొప్పు భౌమమానసోభయతీర్థ, సేవ సేయు మోక్షసిద్ధికొఱకు
నెట్టిపుణ్యకర్మ మేనియు నిలలోనఁ, దీర్థసేవతోడ దీటు గాదు. 1937
ఆ. చేయ కున్నఁ దీర్థసేవ త్రిరాత్రంబు, లుపవసింప కున్న నొసఁగ కున్న
శక్తి యున్నకొలఁది స్వర్ణంబు గోవును, నవనిలో దరిద్రుఁ డై జనించు. 1938
గీ. విద్యయుఁ దపంబుఁ గీర్తియు వెలయఁ దీర్థ, ఫలము నొందంగలరు హస్తపాదచిత్త
సంయమము సేయువారును సంప్రహర్ష, భరితమానసులును గర్వవిరహితులును.
సీ. కావించు నెడఁ దీర్థసేవను శ్రద్ధతో, డను గృతఘ్నుం డైన జనుఁడు గూడఁ
బరిశుద్ధుఁ డగు నింకఁ బరిశుద్ధచరితుఁడు, చెందెడిభాగ్యంబుఁ జెప్పఁ దరమె
యరుగ నెంచిన నేఁగు నమరాలయమునకుఁ, దలఁచిన నరుగు గంధర్వపురికిఁ
గాంక్షించు నెడలను గైలాసమున కేఁగు, మోక్షార్థి యగు నేని ముక్తి నొందు
గీ. నేది గోరిన నది గల్గు నిన్ని యేల, చెందఁడు విషాద మేలోకమందుఁ గూడ
వానికి సమాన మగువాఁడు వాఁడె కాని, తగఁ డెవండును బరుఁడు తత్సామ్యమునకు.
ఆ. శ్రద్ధ లేనివాఁడు సంశయగ్రస్తుఁడు, హేతునిష్ఠితుఁడును బాతకియును
నాస్తికుఁడును వీర లైదుగురును గూడఁ, బడయలేరు తీర్థఫలము నధిప. 1941

—: సువ్రతబ్రాహ్మణవృత్తాంతకథనము :—

సీ. కల దగ్రహార మొక్కటి నర్మదాతీర, మందు ము న్నకలంక మనెడిపేరఁ
గల రందు బహుపండితులు వారిలో సువ్ర, తుం డనునొకబ్రాహ్మణుండు గలఁడు
వేదవేదాంగాదివిద్య లెల్లను నేర్చి, యతఁడు లోభాక్రాంతుఁ డగుటఁ జేసి
గోవిక్రయము గన్యకావిక్రయము భృత, కాధ్యాపనము మొద లైనపనులు

గీ. చేసి యార్జించి ధనమును [illegible]
బెట్టి రొక్కలకు నిష్క ముల్ [illegible] గాఁమి.

గీ. చింత నొందుచు నుండంగ స్వాంతమునను, [illegible] డగుట
నొక్కదివసంబున వినేశ మునియ [illegible]

—: సు వ్ర తు ని వి చా ర ము :—

సీ. ధన మెంత గడియించినను నిష్ప[illegible] [illegible] నకు
నతిదుస్సహం బయ్యె నాశ [illegible]
స్వస్వశక్తులు పోయి స[illegible]ంద్రియంబులు, [illegible] మరుఁగు మండఁ
దను వెంతజీర్ణత్వమును వహించెనో [illegible]

ఆ. నాశలోనఁ బడి వినాశంబు నొందు [illegible]
బుద్ధిమంతుఁ డేని బుద్ధివిహీనుఁడౌ, [illegible] 1944

ఆ. ఆశ వహ్నితుల్య మైనది గావునఁ, జేర్పఁ జిగియు [illegible]
బ్రతుకఁ దలఁచువాఁడు శ్రుతమానబలయశో, [illegible] 1945

ఆ. స్వల్పదాత యైనఁ జండాలుఁ [illegible]
గానుపించు నింతకంటె నాశాగ్రస్తుఁ, [illegible] 1946

గీ. అవని నాశాభిహతులు మోహావశులు, [illegible]
పరిగణింపక పరకృతపరిభవోక్తి, బాధను జరించు చుందురు ప్రజలలోన. 1947

గీ. ఇట్టి క్లేశంబు లె న్నెన్ని యేను బొంది, [illegible] సార్థకముగ
ధర్మకార్యంబు లొనరింపఁ దరుణ మిదియె,యని తలఁచి సద్భక్తిసహితుఁడయ్యె నంత.

ఆ. ఆదినంబునందు యర్ధరాత్రంబునఁ, [illegible] లతని
ధనము నెల్ల దోఁచికొని పోయి రొకగవ్వ, [illegible] 1949

వ. అంతట సువ్రతుండు దుఃఖాక్రాంతచిత్తుం డై యిట్లు నిలపింపం దొడంగె. 1950

సీ. చన దొక్కగోవు నైనను గ్రహింపఁగ నది, [illegible] గాని
రెండవదాని నెన్నండును గొనరాదు, కూడ దమ్మంగఁ గైకొనినదాని
నట్లు చేసినయెడ నాపాతకము సప్త, పురుషాంతరములను బూదిచేయు
ననుశాస్త్రము నెఱింగియును లోభమునఁ గాని, యెన్నొ గోవుల విక్రయించినాఁడ

గీ. ధనము నార్జించుపనిలోనఁ దవిలి యొక్క, వాసరం బేనియును సంధ్య వార్వ నైతి
విడిచినను బ్రాహ్మణోచితవిధుల నెల్లఁ, జివర కాచమనం బైన జేయ నైతి. 1951

సీ. ఒకపుష్ప[illegible] లేక యొకపత్త్రమునో మంత్ర, సహితంబుగనొ మంత్రరహితముగనొ
[illegible] నుద్ధృతం బగుఁ, గులకోటి యదియును జలుప నైతి
[illegible] సకలపాపములను, [illegible]యించుహరి నైనఁ దలఁప నైతిఁ
[illegible] లక్షించుచుసూ, ర్యున కైనఁ జే యెత్తి మ్రొక్క నైతి

గీ. ఘనసపూజకు మెచ్చి విఘ్నముల నెల్లఁ, జెండుగణపతి నైనఁ బూజింప నైతిఁ
జలుపునెడ సేవ యించుక సర్వకామ, సిద్ధి లిడుశక్తి నైన భజింప నైతి. 1952

గీ. చలుప నైతిని బంచయజ్ఞములు చేయ, నైతిఁ బంచాయతనదేవతార్చనంబు
బ్రహ్మచారికి హంతకారము నొసంగ, నైతి భిక్షుకునకు నీయ నైతి భిక్ష. 1953

వ. బ్రహ్మచారియును భిక్షుకుండును బక్వాన్నస్వాము లగుటంజేసి వారలకు భోజనంబు నొసంగిన భుజించువారలు చాంద్రాయణంబునం గాని శుద్ధిం జెందంజాలరు. 1954

క. ఘృతసిక్తము లగుతిలలను, హుతాశనునియందు మంత్రయుక్తము గాఁగన్
హుత మొనరించినఁ జను నా, ర్జితపాపము లెల్ల నదియుఁ జేయకపోతిన్. 1955

సీ. చలుపకపోతిని స్వర్గదాయకుఁ డైన, యతిథికి సంతృప్తి నన్న మొసఁగి
శ్రోత్రియుఁ డైన సత్పుత్రునకు నీయకపోతి, నవ్రస్త్రవృద్ధిగ నొక్క వసన మేని
పాదుకొల్పకపోతిఁ బాదపు బొకఁ డేని, యమలోకమార్గతాపము శమింప
స్థాపింప నైతిని గూప మొక్కం డేని, పరలోకమార్గపిపాస యుడుగ

గీ. నొక్క గోవును సైతము నుద్ధరింప, నైతిఁ గర్దమమగ్న మైనట్టిదాని
నరకమునుండి యుద్ధరణంబు గలుగఁ, దనుధనబలంబు లుండినతరుణమందు. 1956

వ. శయ్యాశ్వమహిషీదాసీశ్వేతకృష్ణాజినతిలకరంభతోయకుంభాసనపాదుకాపాదాభ్యంగదీపప్రపావ్యజనచ్ఛత్రతాంబూలనిత్యశ్రాద్ధభూతబల్యతిథిభోజనంబు లనువింశతి దానంబులు యమలోకమార్గతనానివారకంబులుగాఁ జెప్పంబడినను వానిలో నొక్కటి యును నాచే నిర్వర్తింపఁబడ దయ్యె. 1957

ఆ. చలుప నైతిఁ గృచ్ఛ్రచాంద్రాయణాదులఁ, గాయమునకు శుద్ధి గలుగునట్లు
ధేనువునకు గ్రాస మేనాఁడు గూడను, నొసఁగ నైతిఁ బాప ముడిగిపోవ. 1958

క. సాలగ్రామశిలాంబువుఁ గ్రోలినఁ దలపైని జల్లుకొనినను వహ్ని
జ్వాలలు గాష్ఠములంబలెఁ, గాలుచు నంతర్బహిష్ఠకాలుష్యముల్. 1959

క. అని యెఱిఁగియు నాపనులును, నొనరింపకపోతిఁ దుదకు నొద్దకు రా గో
వును నైన గోఁక నైతిని, ననువుగ గోలోకవాస మామతిలంగన్. 1960

గీ. ఒక్క కాసేనియును నర్థి కొసఁగ నైతిఁ, గలిమి జన్మాంతరంబునఁ గలుగ క్షుధితుఁ
డైనవానికి నొకపట్టెఁ డన్న మేని, పెట్ట నైతిని గలుగంగఁ బుట్ట గతులు. 1961

ఆ. ఉపవసింప నైతి నొకశివరాత్రియు, నైక్య మొంద శివునియందు విష్ణు
తృప్తిదముగ నొక్క యేకాదశియు నుండ, నైతి నశనముగ నక్కటకట. 1962

గీ. కష్టపడి నేను జీవితకాల మెల్లఁ, జేయరానియకృత్యముల్ చేసి గడన
సలిపినట్టిధనం బెల్ల క్షణములోనఁ, బోయె నిలువునఁ బ్రాణముల్ పోయినట్లు. 1963

సీ. ఆత్మానుసంధాన మాచరింపకపోతి, గర్భవాసక్లేశగతి తొలంగ
దానపాత్రులకును దాన మీయకపోతిఁ, గలుగ కుండఁగ నూర్ధ్వగతికి హాని
యనుభవింపకపోతి నాత్మకు సుఖము గాఁ, భోగి యీతం డని పొగడ జనులు

సాధింప నైత్రి వేదాంతసుగు [illegible]

గీ. హోమ మొనరించిన ట్ల దొ [illegible] ప్రవిరాలేఁ
దిరిగి సేఁబవలును స్వఁధి పిరిధి [illegible]. 1964

ఆ. నన్ను నేనె వందనము చేసి [illegible]
కొంటె నువధరించుకొనఁగ నీవి [illegible]. 1965

ఆ. కాటిలోన నిడిచి ధాయ [illegible]
రాదు విద్య ధనము [illegible] హీనులు.

ఆ. దారిబత్తె మోక్ష-ధర్మంబ యది [illegible]
వశము గాకయుండె వార్ధకంబున [illegible]. 1967

గీ. ఏమి చేయుదు నే నిట్టిహీనదశను, [illegible]
మునకు నై వస్వాతపురంబు కనికరింప, [illegible]. 1968

ఆ. దండధరునిపేరు దలఁచికొన్నంతనె, చేష్ట [illegible]
మేనఁ బ్రాణ మున్న నేను మృతుండన, యమునిమి [illegible] నాత్మలోన. 1969

సీ. మును దాను గాశ్మీరమునను భూరిధనార్థ, సముననై [illegible]
గంగాతటమున మాఘస్నానము లెల్లరుఁ, గూర్చు [illegible] కంఠమ
చదివినమాఘమాసస్నానఫలబోధ, [illegible] సద్వ్రము స్మృతి కపుడు రాఁగ
ధైర్యంబు వహించి తత్క్షణంబున నర్మ, దామహానది కేఁగి దానిలోన

గీ. స్నాన మొనరించి దశదివసములు దశమ, దినమునను శైత్యబాధను దేహ మెల్ల
గజగజ వడంకు చుండంగఁ గదల లేక, హరి హరి య టంచుఁ దత్తీరమంద బ్రమందె.

సీ. అంతటఁ బాపాత్ముఁ డైనసువ్రతుఁడు మా, ఘస్నానమాహాత్మ్యకారణమున
దివ్యరూపంబు బ్రాప్తింపంగ దేవతు, నను నెక్కి స్వర్గలోకమున కరిగి
యచట భోగము లెల్ల ననుభవించుచు స్వేచ్ఛ, నొక్క-మన్వంతరం బుండి పిదప
భూసురుం డై పుట్టి భువిని మాఘస్నాన, మును బ్రయాగక్షేత్రమున నొనర్చి

గీ. బ్రహ్మలోకంబు నొందె తత్ఫలము గాఁగఁ, గడపి సుఖముగ నొకకల్పకాల మచట
నవల జన్మించి విప్రుఁ డై యవనిలోనఁ, గాశిలో మరణించి మోక్షమును బడసె.

సీ. అధ్వరంబులలోన నశ్వమేధమువోలె, నద్రులలోఁ దుషారాద్రివోలెఁ
బ్రణవంబువోలె మంత్రములలోపలను దా, నములలో నభయదానంబువోలెఁ
జానలలోపల సర్వమంగళవోలె, విద్యలలో నాత్మవిద్యవోలె
శంభుభక్తులలోన సరసిజాక్షుఁడువోలె, వ్రతములలో బుతవ్రతమువోలెఁ

గీ. దపములందుఁ బ్రాణాయామతపముకరణి, ధర్మములలో నహింసచందమున నాహి
[illegible]కై పడిఁ బాత్రులయందు సర్వ, మాసములలోన శ్రేష్ఠంబు మాఘ మధిప.
గరుడాగమనంబున విష, ధరములు నిర్విషము లగువిధంబునను దివా
కరు[illegible] గళావిదర్పితమ్ము లగు నఘముల్. 1973

క. ధనవర్జితుండు పాతకి, యును వ్యసనియు నైననరున కుర్వీస్థలిలోఁ
గనరాదు గిలి మఘమాస, మనుపఁగ నరకంబునుండి మాఘముకంటెన్. 1974

క. లసయుం బగునైశ్వర్యం, బును బుష్పహీనభూజమును శశధరశూ
న్యనిశయు మాఘస్నానం, బును జేయనిప్రాణివర్గమును దుల్యంబుల్. 1975

గీ. ఘోర మెంత ప్రమాదంబొ యూర యెంత, గాఢమోహంబొ నరులకుఁ గాంచ కుండ
మాఘమాసాప్లవఫలంబు మోఘముగను, బరవిధులలోనఁ జెందు చుందురు శ్రమంబు.

ఆ. మాఘమజ్జనంబె మాంగల్య మర్థసం, పాదనంబు మాఘమజ్జనంబె
మాఘమజ్జనంబె మనుగడ సర్వంబు, మాఘమజ్జనంబె మానవులకు. 1977

ఆ. ధరను లేవు నేఁటె ధర్మార్థకామమో, క్షములు మాఘమందుఁ జలుపునట్టి
మజ్జనంబుకంటె మానవకోటికిఁ, దెలిపినాఁడ నిజముఁ దేటపడఁగ. 1978

క. లదియె యభాగ్య ముపద్రవ, మదియె సమస్తాశుభంబు లదియె నరులకున్
ముదమునను మాఘమం దిం, పొదవఁగ నొనస్నాన మేని యొనరుపకున్నన్. 1979

ఆ. మంచిభార్య నిచ్చు మంచిబిడ్డల నిచ్చు, మంచిభర్త నిచ్చు మహిమ నిచ్చు
స్వర్గ మిచ్చు మోక్షసామ్రాజ్యపద మిచ్చు, మాఘమాసమకరమజ్జనంబు. 1980

గీ. సలుపఁడో యెవండు సామర్థ్యశాలి యయ్యు, మాఘమాసంబునందు నిమజ్జనంబు
వాఁడె దృష్టివిహీనుఁడు వాఁడె పాద, వర్జితుఁడు వాఁడె ప్రాణవివర్జితుండు. 1981

ఆ. సర్వదేశములును సర్వకాలములును, సుకృతదాయకముల సకలజనులు
దానమునకుఁ బాత్రు లైనవారల రవి, మకరమున వసించుమాసమందు. 1982

వ. మాఘమాసంబున నిర్ఝరిణీసలిలస్నానం బుత్తమంబు. వాపీకూపతటాకస్నానంబు మధ్యమంబు. 1983

గీ. శ్రేయమును గోరువాఁ డొనరింపఁ దగిదు, స్నానమును గేహమున నుష్ణసలిలమునను
గష్టపడినకొలందిని గలిగినట్లు, సంభవింపదు పుణ్యంబు సౌఖ్యమునను. 1984

క. శీతార్తుఁ డయ్యు మాఘ, స్నాతుఁడు సేవింపఁ దగదు జ్వలనము నెపుడున్
శీతవ్యథ యుడుగంగను, స్నాతుఁడు చెందండు దాన స్నానఫలంబున్. 1985

వ. రాత్రియందు వాయుతాడితంబుగా నుంపఁబడినవకుంభజలంబు గంగాతోయకల్పంబుగాఁ జెప్పంబడుటంజేసి సద్యాద్యభావంబునఁ దజ్జలస్నానంబు గావించుట ప్రశస్తంబు. దేవతలు ప్రతిమాఘమాసంబునను నీటఁ దేజంబు నుంచుచుండుటంజేసి బుధులు మాఘస్నానంబు నగ్నిప్రవేశంబుకంటె నధికంబుగా నుడివిరి. 1986

క. ఏనియమంబులచేతను, బోనియఘంబులును మాఘమున నశియించున్
స్నానమునఁజేసి మాఘ, స్నానం బాహేతువుననె శ్లాఘ్యం బయ్యెన్. 1987

క. అనుదినము వలయు నీయం, గను శర్కరతోడఁ దిలలు తెచ్చి దేవునకున్
గన వృద్ధి నిజకులంబులు, మనములలోఁ గోర్కి యున్న మాఘస్నాతుల్. 1988

వ. మాఘామావాస్యయందు వ్రతపరిపాలన [illegible] [illegible] నిష్ఠ [illegible] గావిం పందగు. అభ్యంగవర్జనంబుగా [illegible] [illegible] [illegible] బ్రాహ్మణోత్తము లకు మార్తండప్రీతికరంబుగా వస్త్రంబులును [illegible] [illegible] తిలభాగ త్రయమైలానారికేళశర్కరమరిచంబులు [illegible] [illegible] [illegible]ంబులును సమర్పించి నేని సూర్యబింబంబును [illegible] [illegible] [illegible] నిష్ఠాపకంబుం బ్రాపింపంగలరు. 1989

—: భీమసేనవృత్తాంతకథనము :—

సీ. తిమపురోహితుండు [illegible] [illegible] [illegible], [illegible] [illegible] ప్రభుత్వ
స్వామి నే నొనరింపఁజాలకే యుపవాస, [illegible] [illegible] [illegible]
ననుఁ జూచి నింద యొనర్చు చుందురు, [illegible] [illegible] [illegible] ల్లను
నది నాకు నవిషహ్య మయ్యెడి నే నీవు, చేయుఁగ [illegible] [illegible] [illegible]

గీ. ననుడు ధౌమ్యుఁడు వాని కిట్లనియె భీమ, [illegible] [illegible] [illegible] వచ్చు
హరిదినంబున నుపవాస మది [illegible], సర్వహరి[illegible]. 1990

క. దానను జననిందయు నీ, మానసదుఃఖమును [illegible] [illegible] [illegible]
యానందించెద విహపర, నానాభోగములఁ [illegible] [illegible]. 1991

సీ. రాష్ట్రంబువోలెఁ గుప్రభువుచే ధనసంచ, యంబు చేతను ననర్థంబువోలె
దానంబువోలెఁ గీర్తనమున ద్రవిణంబు, వోలె ననర్గసంబునను జేసి
శ్రాద్ధంబువోలె నాగ్రహమున శిశు లే, కుండుటచేసి [illegible]వోలె
ననలసంయోగంబునను మంచువోలె న, బ్రంబుఁ [illegible]దుటను దపంబువోలె

గీ. ధేనువులువోలె దూరప్రదేశగతిని, విగళితామ్నాయతను జేసి విద్యవోలెఁ
బాపతతు లెల్ల హరివాసరోపవాస, మునను నాశంబు నొందు సమూలముగను.

గీ. గయయు వారాణసియుఁ బ్రయాగమును గంగ,యును సరస్వతియును గేవయును ద్రిపుష్క
రములు మున్నగు పుణ్యతీర్థములు సాటి, గావు హరిదినషోడశకళకు నేని. 1993

గీ. ధరణిదానంబు నొకప్రక్క హరిదినంబు, నొకప్రక్కను దులలోన నునిచి తూఁప
సమము గాదాయె హరిదివసంబుతోడ, ధరణిదానం బని వచించె ధాత మున్ను.

వ. దశమియం దేకభక్తంబు గావించి బ్రహ్మచర్యంబు వహించి యేకాదశియం దుషః కాలంబున స్నానంబు సేసి యగ్నిహోత్రంబు నుపాసించి బ్రహ్మయజ్ఞంబు గావించి యుపవాసంబునకు సంకల్పించి. 1995

గీ. పుండరీకాక్ష యనశనంబుగను నియమ, సహితముగ నుండి యాదివసమున రేపు
సలిపెదను భుక్తి విఘ్నంబు గలుగకుండ, మద్వ్రతమున కనుగ్రహింపంగవలయు.

వ. అని ప్రార్థించి గోమయోపలిప్తం బగుశుచిప్రదేశంబున ధాన్యపీఠంబునందు నానావిధ రత్నపూరితంబును శ్వేతవస్త్రాలంకృతంబును నగుపూర్ణకుంభంబును స్థాపించి దాని మీఁద [illegible]ంబు నుంచి [illegible]పీఠంబున స్వర్ణమయం బగువరాహరూప

మహావిష్ణుప్రతిమ్రతిని బ్రతిష్ఠాపించి యర్చించి వరాహునిపాదంబులును గ్రోడుని కటియును హిరణ్యగర్భునినాభియును శ్రీవత్సధారికుక్షియును సహస్రశిరస్కుని బాహువులును సర్వేశ్వరునిగ్రీవయును సర్వాత్మునిముఖంబును సుప్రభునిలలాటంబును జక్రధరునికేశంబులును బూజించి విష్ణుమాహాత్మ్యప్రతిపాదకం బగుపురాణంబు వినుచు నారాత్రి జాగరంబు గావించి మఱునాఁడు ప్రభాతకృత్యంబులు నిర్వర్తించికొని పునః పూజ గావించి మనోరథసిద్ధి యగునట్లు ప్రార్థించి కుంభంబును విష్ణుబింబంబును వస్త్రంబులును ధాన్యపాత్రంబులును బూజితద్రవ్య మంతయును దక్షిణాసహితంబుగా నాచార్యునకు సమర్పించి బంధుయుక్తుం డై ద్వాదశీపారణంబు గావింపవలయు.

గీ. చేయు మీవిధి నేకాదశీవ్రతంబు, మాఘమాసంబునను నీకు మరల గర్భ
వాసదుఃఖంబు గలుగదు వాస్తవముగ, ననుడు భీముఁడు సంతోష మావహిల్ల.

వ. మాఘశుక్లైకాదశీదినంబున సకలఫలసమృద్ధం బగుహాస్తినపురోద్యానంబున కరిగి యచ్చట సహస్రనారికేళంబులును నయుతకదళీఫలంబులును శతపనసఫలంబులును ద్రిశతపుండ్రేక్షువులును నారగించి బహుప్రయత్నంబున నుపవాసంబు గావించి యథోక్తంబుగా వ్రతంబు నాచరించె. దానంజేసి యది మొదలు మాఘశుక్లైకాదశి భీమైకాదశి యనుపేరం బరగె. 1999

గీ. లోకములలోన నుత్తమలోక మనెడి, గౌరవము బ్రహ్మలోకంబు గాంచినట్లు
మాసములలోన నుత్తమమాస మనెడి, వాసి గైకొనియెను మాఘమాస మధిప.

గీ. కలదు శివరాత్రి యనఁగ మాఘంబునందుఁ, బుణ్యతిథి యొండు దానిని బోలఁ జాల
వెట్టితిథులును మున్నది యిచ్చు విస్మ, యముగఁ గైలాసపదమును వ్యాధునకును.

క. అనుడు దిలీపుఁడు విస్మయ, మును జెంది మనంబులోన మునివర నాకుం
వినిపింపుము విశదముగను, వినఁగను శివరాత్రిమహిమ వేడ్క జనించెన్. 2002

వ. అని వేఁడుటయు వసిష్ఠుం డామహీవల్లభున కిట్లనియె. 2003

—: శి వ రా త్రి మా హా త్మ్య ము :—

సీ. వినుము మహారాజ విశదంబుగను నీకు, శివరాత్రిమహిమంబుఁ జెప్పువాఁడఁ
గైలాసశైలశృంగమున నాసీనుఁ డై, యున్నశంభునిఁ జూచి యొక్కనాఁడు
మున్ను పార్వతి వేఁడు నన్ను నీ వడిగిన, ట్లడుగంగ నామె కిట్లనియె శివుఁడు
వనజాక్షి శివరాత్రి యనఁబడు మాఘకృ, ష్ణచతుర్దశీరాత్రి శైవి యగుట

గీ. దానికోట్యంశమునకును దానయజ్ఞ, తీర్థహోమవ్రతాదులు దీటుగావు
దాన నుపవాస మొనరించుమానవులకు, శమనఘోరస్వరూపదర్శనము లేదు. 2004

వ. శివరాత్రిదినంబునందుఁ బ్రభాతకాలంబునఁ బ్రబుద్ధుం డై కాల్యకృత్యంబులు నిర్వర్తించికొని శివరాత్రివ్రతాచరణంబునకు బ్రాహ్మణానుజ్ఞం బడసి సంకల్పం బొనర్చి యాదినం బెల్ల నుపవసించి రాత్రి శివలింగంబును బంచామృతంబులచే నభిషేకించి వస్త్రభూషణాదులచే నలంకరించి జాతీచంపకపున్నాగనీలోత్పలాదిపుష్పంబులచే బూ

జించి ధూపదీపనైవేద్యతాంబూలాదు లర్పించి తూర్యఘోషశంఖనాదంబులు గానవేదఘోష
స్తోత్రపాఠపురాణపఠనన్నృత్యగీతాదులచే జాగరంబు గావించి మఱునాఁడు ప్రభాతం
బున యథాశక్తి మత్ప్రీతికరంబుగా సకలదానంబులును జేసి గురుపూజ గావించి
శివలింగంబున కెదుటఁ గృతాంజలిబంధుం డై నిలువంబడి. 2005

క. శితికంధర శివరాత్రి, వ్రతమును జేసితిని నేను దత్ప్రీతికి నై
హిత మేదియొ యదియె దయా, మతి నొనరింపుము వినుమాశమతి నగునాథా.

వ. అని ప్రార్థించి బ్రాహ్మణసంతర్పణంబును బీదల కన్నవస్త్రప్రదానంబును గావింపవలయు.
ఏతద్వ్రతంబునందు స్త్రీపురుషవిశేషంబును వర్ణవిభేదంబును లేకుండ సర్వజనంబులకును
నధికారంబు గలదు. ప్రాజాపత్యచాంద్రాయణమాసోపవాసాదివ్రతంబులకంటెఁ గోటి
గుణాధికం బగుపుణ్యంబును జన్మకోటిసహస్రసంపాదితపుణ్యసంచయఫలంబును
శివరాత్రివ్రతంబునం జేకూరు. శివరాత్రిజాగరంబున దేవబ్రహ్మస్వాపహారులును బంచ
మహాపాతకులును బరదారహారులును గృతఘ్నులును నతిథిసన్యాసుల నెట్టనివారును
వృషలీరక్తులును శివరాత్రిప్రభావంబు నితరులకు బోధింపనివారును విననివారును
శివలింగంబు నర్చింపనివారును వేదంబులను వైదికాచారంబును శివభక్తులను నిందించు
వారును లలాటంబున భస్మంబు ధరింపనివారును శివక్షేత్రంబుల కేఁగనివారును బర్వ
మైథునకర్తలును బ్రహ్మాదిదేవతలతోడ సన్నను దివ్యశక్తులతోడ నిన్నను నోళ్ళు
వారును సర్వపాపవిముక్తిం జెందఁగలరు. 2007

గీ. దేవ యేజన్మమం దైనఁ ద్రికరణముల, చేతఁ గావింపఁబడినట్టిపాతకంబు
లన్నియు నశించు శివరాత్రియందుఁ జలుపు, నెడల జాగరణము బహువిధాస్తు లీల యింక.

వ. అబుద్ధిపూర్వంబుగా శివరాత్రివ్రతంబు గావింపంబడినను బూర్ణఫలంబు చేకూరు.

క. దీనికి నిదర్శనంబుగ, నే నొక్కపురాణగాథ నీ కెఱిఁగింతున్
మానిని వినునెడ నాకథ, నానాపాతకవితానవినాశం బాదవున్. 2010

సీ. కలఁడు నిషాదుఁ డొక్కఁడు మున్ను ధరలోనఁ, జేయుచు నాతండు జీవహింస
వనములలో నిత్యమును సంచరించుచు, స్వకుటుంబరక్షను జలిపికొనుచు
నొకదివసమున దైవికముగా నొకయర, ణ్యంబున కేఁగి జాలంబు నొడ్డి
యొకపొదలోఁ బొంచియుండి చూచుచు నుండఁ, బడదాయె నం దొక్కపక్షి యేని

గీ. యంతటను రవి గ్రుంకుడు నతఁడు పట్టు, విడువకుండఁగ నారాత్రివేళ నొక్క
హ్రాదముదరిఁ జేరి జాలంబు నచట నొడ్డెఁ, దోయమున కేఁగుదెంచుజంతువులఁ బట్ట.

ఆ. అట్లు జాల మొడ్డి వ్యాధుఁడు తత్సమీ, పమున నున్నబిల్వపాదపమును
జేరి దానిచుట్టు సెలగి శాఖల వీలు, చేసికొని వసించి చెట్టుక్రింద. 2012

క. కనుఱెప్ప వై వకుండఁగఁ, గను చుండఁగ జాలమున మృగం బెయ్యది యై
నను బడునో యేమొ యని మది, ననుకొనుచును జెల్లవాలె నంతటిలోనన్. 2013

వ. అంతటఁ బుష్పదంతుఁడు నిరాశుఁడై రిక్తహస్తంబులతోడ గృహంబున కేతెంచ దజ్జ
నకుండు వానిం జూచి. 2014

క. నాయన నిన్నటినుండియు, నేయెడలను నీకు భుక్తి యించుకయును లే
దాయెనె నకనకలాడెడి, నీయుదరముఁ జూడఁ గలిగె నెవ్వగ నాకున్. 2015

క. ఆనపుడు నావ్యాసుం డి ట్లనియెను బసిదాయె చాలమం దొకమృగ మై
నను బక్షి యైన నిన్నటి, దిన మెల్లను లేదు కినుకఁ దిండియు నాకున్. 2016

ఆ. తెలియరాని భాష కలుగు చున్నది యేమొ, బెడిదముగను నాకుఁ గడుపులోన
నిలువఁజాల నింక నే నని పలుకుచు, వ్రాలి భువిని విడిచెఁ బ్రాణములను. 2017

సీ. అంతట యమదూత లరుదెంచి శీఘ్రంబు, గను పాశములతోడఁ గట్టి వానిఁ
గొనిపోవ్రు మంచిగాఁ జని మదాజ్ఞాకరు, లెదురుగా వారినిఁ జెదరఁ గొట్టి
యాకిరాతుని దివ్యయానంబుపై నుంచి, కొని నాదుసాన్నిధ్యమునకు వచ్చి
జరిగిన విషయంబు సర్వంబుఁ దెలుపంగ, నాకిరాతకుని నే నాదరించి

గీ. తన్మనోగత మైనసాధ్వసము నెల్ల
దీర్చి నాగణములలోనఁ జేర్చికొంటి
నది య టుండఁగ యమభృత్యు లరిగి యముని
కడకుఁ దెలిపిరి జరిగినగాథ యెల్ల. 2018

సీ. అప్పు డంతకుండు క్రోధారుణనేత్రుఁడై, చిత్రగుప్తునిఁ బిల్చి శీఘ్రముగను
నాపుళిందునిగాథ యడిగివాఁ డతికలుషుం డని చిత్రగుప్తుండు చెప్పఁ
దత్క్షణంబున లేచి దండముద్రను గొని, చనుదెంచి కైలాసమునకు నాకుఁ
బ్రణమిల్లి మత్పదాబ్జములపై దండము, ద్రను సమర్పింప నే దానిఁ జూచి

గీ. దండధర కారణం బేమొ దండముద్ర, నివ్విధంబున విడనాడ నెఱుఁగఁజెపుమ
నావుడు యముండు సర్వజ్ఞ నీ వెఱుంగ, నట్టివిషయంబు గలదె న న్నడుగ నేల.

సీ. దురితాత్ముఁడై నవ్యాధునిఁ దోడుకొని రాఁగ, మత్సేవకులను బంపంగ నేను
నీభృత్యు లరుదెంచి నాభృత్యులను గొట్టి, కొనివచ్చి నీయొద్ద నునుప వాని
నఖిలధర్మజ్ఞుఁడవై ననీవును వాని, కేటికియును విధియింపవైతి
తలవంపు గలదె యింతటికంటె నా కింక, నీదండముద్రను నీవె కొనుము

గీ. తపము గావించుకొందుఁ గాంతారమునకు, నేఁగి సుఖముగ నా కేల యీశ్రమంబు
నాఁగ నే నవ్వి యంతక నయవిదుండ, వై ననీ విట్లు పలుకంగ న్యాయ మగునె.

సీ. సృష్టించినాఁడను శివరాత్రి మును మహా, పాపుల నుద్ధరింపంగ నేను
దానిప్రభావ మెంతటివారి కేనియు, గ్రహియించుటకును శక్యంబు గాదు
నా కాదినంబు ప్రాణముకంటెఁ బ్రియ మైన, యది గాన శివరాత్రి యనఁగఁ బరగెఁ
జేసిన నాఁ డుపవాసజాగరముల, నేవిధంబున నైన నెవ్వఁ డేని

గీ. వాఁడు నాథామమున నుండువాఁడ కాని, కాఁడు యమలోకమున కేఁగువాఁడు వింటె
యనుచు శివరాత్రి యట్టిద యనియె యముఁడు, దానిపై నిట్టు లంట నంతకుఁ డేఁగెను.

వ. ఈపుళిందుండు శివరాత్రినాఁడు వనంబున కరిగి జంతువు లేమియును దొరకమిని నాది
నం బెల్ల నిరాహారుం డై యుండ నయ్యెగి యుపవాసంబుగను జంతువులకొఱకు
నక్తందివంబును మేల్కొని యుండుటం జేసి యయ్యది జాగరంబుగను మారేడువృక్ష
శాఖలను సెలగి పాఱవైవఁ దత్పత్త్రంబులు తత్రత్యస్వయంభూలింగంబునం బడుట
వలన నయ్యది శివపూజగను నగుటం జేసి శివరాత్రివ్రతఫలంబు వీనికిఁ బ్రాప్తించె.

గీ. ఆకతంబున నీభిల్లుఁ డయ్యె నాకు, భక్తుఁ డిద్దానఁ గైలాసపదము నొందఁ
ననుడు యముఁడు మదుక్తుల నాలకించి, శాంతి యొదవంగ మది నేఁగె స్వపదమునకు.

క. శివరాత్రిమహత్త్వంబును, జెవులకు నింపుగను వినినఁ జెప్పినను దు
ర్భవరహితు లగుచు వారలు, నివసింతురు మామకీననిలయమునందున్. 2024

క. అని చెప్పుటయును బార్వతి, విని శివరాత్రిమహిమంబు విస్మయ మొదవం
గను జెప్పఁ దొడఁగె స్వసఖి, జనమునకును విబుధు లెల్ల శ్లాఘింపంగన్. 2025

సీ. వినుము దిలీప యింకను మాఘమాహాత్మ్య, మును వచించెద ముఖ్యముగను నీకు
మును సహ్యభూధరంబునను దత్తాత్రేయుఁ, డాచరించుచుఁ దపం బధివసింపఁ
గార్తవీర్యుఁడు తత్సకాశంబునకు నేఁగి, ప్రణమిల్లి తత్పాదపద్మములకు
మాఘమాసస్నానమాహాత్మ్యమును జెప్పు, మని వేఁడుటయు నిట్లు లనియె నతఁడు

గీ. రాజపుంగవ తావకప్రశ్నమునకు, హర్ష మయ్యెను నీవు న న్నడిగినట్లు
యడుగఁగను మున్ను నారదుం డబ్జభవుని, నబ్జభవుఁ డిట్లు లనియె నయ్యమరమునికి.

క. మోఘం బగుఁ దజ్జన్మము, మాఘస్నానంబు నొక్కమాఱైనను న
ద్యోఘమునఁ జేయకున్న న, ఘౌఘపరీతాత్ము లైనయుర్వీజనముల్. 2027

క. ఇనవిరహితదినము తెఱం, గునఁ జంద్రుఁడు లేనిరేయికొమరున దీప్తిం
గన వెట్టిపుణ్యకర్మము, లును మాఘస్నానవిముఖలోకకృతంబుల్. 2028

క. పూతికలువోలె జంతు, వ్రాతంబున బుద్బుదములవలె జలమున సం
జాతు లగుచుండ్రు మాఘ, స్నాతులు గానట్టివారు చచ్చుటకె ధరన్. 2029

సీ. విష్ణుభక్తుఁడు గాని విప్రుండు హతుఁడు క్రో, ధమునఁ గావించెడితపము హతము
దంభకృతం బైనదానంబు హత మనా, చారంబువలన వంశంబు హతము
దారిద్ర్యమునను హతం బిహలోకంబు, దక్షిణ లేనిశ్రాద్ధంబు హతము
హతము లోభిధనంబు హత మసాత్త్వికభోజ, నంబు సందిగ్ధమంత్రంబు హతము

గీ. హత మదీప్తాగ్నినిహితహవ్యంబు హతము, వృషలభిక్షును గొని యొనర్చినమఖంబు
శ్రద్ధతోడను మకరమాసంబునందు, స్నాన మొనరింపకున్న జన్మము హతంబు. 2030

క. వచ్చె ననంగనె మాఘం, బెచ్చటనుండినను నఘము లెల్లను మనకున్
జిచ్చుఱపిడుగుతెఱంగున, వచ్చెను లయకాల మనుచు వడఁకుచు నుండున్. 2031

గీ. బ్రహ్మహత్యాదిఘోరపాపములు నేసి, నట్టివారల నేని మే మిట్టి పరమ
పావనులఁ జేయఁగల మనిప్రకటముగను, జలము ఘోషించు మాఘమాసంబునందు.

గీ. జలధిములనుండి భీతిఁ బోలె సర్వపాప, వహ్నిములనుండి ముక్తుఁడై వహ్నివోలెఁ
బ్రజ్వరిల్లును రవి వోలెఁ బ్రకాశించు, మాసమున స్నాన మొనరించుమానవుండు. 2033

వ. జ్ఞానకృతంబులును నజ్ఞానకృతంబులును బ్రమాదకృతంబులును వాఙ్మనసకాయకృతంబులును నగు నుపపాతకమహాపాతకంబు లన్నియును మాఘస్నానంబున నన లంబుచేఁ గాష్ఠంబులువోలె దగ్ధంబు లగు. 2034

క. నిలుపును మాఘస్నానము, నిలుపఁగాఁబోల నెల్ల నడఁచి కలకాలంబుల్
గెలుచు ప్రాయశ్చిత్తము లి, ట్టలఘుగతి హరిభక్తివోలె సకలజనములల్ 2035

క. మాఘస్నానము సముచితము, మాఘస్నానంబె తపము మంత్రము లెల్లన్

గీ. మాఘస్నానము ఫలప్రదము, మాఘస్నానంబుకంటె మఱి లేదు సుమీ. 2036
ఒసరు జన్మకృతానంతపాపములను మాఘ, మాసమున స్నాన మాచరింపంగ బుద్ధి
యుక్తత్వ ప్రవర్తించు నిష్ఠ బోలెఁ, మహిని బ్రాదుర్భవించినమానవులకు. 2037

క. జనులకు స్వర్గము, గను నిశ్చయమగు లోకమున నెందుఁ గనుం
గొనిననుమాఘస్నానము, ఒనరించను నన్యమార్గములు లేవు సుమీ. 2038

— ఋషీకావృత్తాంతకథనము —

సీ. కలదు ఋషిక నాఁగను గన్య యొకర్తె, భృగువంశమున మున్ను పృథ్విలోనఁ
బ్రాప్తించుటనుజేసి బాల్యంబునంద వై, ధవ్యంబు తన కామె ధైర్యమునను
నిగ్రహీతచిత్తయై నియమంబులోడను, నాచరించు చును గృచ్ఛ్రాదివిధుల
నుంచవృత్తిని భక్తి నొనరించుచును మష్ఠ, కాలంబునను బారికాంక్షవోలె

గీ. సలిపి స్నానంబు షష్టివర్షములదాఁక, మాఘమాసంబులందుఁ బ్రమాదరహిత
ముగను రేవాశిలసంగమునను నొక్క, దినమునను నర్మదాతటంబునను బ్రమందె.

సీ. అంతట హరిభృత్యు లరుదెంచి యామెను, గొనిపోవ వైకుంఠమునకు నచట
నుండి నాలుగువేలయుగములవఱ కామె, యఖిలభోగంబుల ననుభవించి
సత్యలోకమునకుఁ జనుదెంచి పిమ్మట, నుండి నాలుగువేలయుగము లచట
నఖిలభోగంబుల ననుభవించుచు నుండ, స్వకృతమాఘస్నానసుకృతమునను

గీ. నపుడు సుందోపసుందాఖ్యు లైనదైత్యు, లమరులను బాధపెట్టంగ నమరు లెల్ల
నాకడకు వచ్చి వారిదుర్నయముఁ దెలుప, దైత్యనాశన మొనరింపఁ దలఁచి నేను.

వ. మాఘస్నానపుణ్యశేషంబునంజేసి సంకల్పమాత్రంబున నాసతీమణినిఁ ద్రిలోకమోహినిఁ గా నొనరించి యామెకుఁ దిలోత్తమ యనుపేరు నెట్టి సుందోపసుందనాశంబు గావింప నానతీయ నానారీమణి నాయాజ్ఞ నాదలం దాల్చి వీణాపాణి యై నాలోకంబునుండి బయల్వెడలి సుందోపసుందు లుండుపురంబునకుం జేరి తత్సమీపంబునం

నుండునశోకవనంబునం బ్రవేశించి యందు దాక్షవిటపిక్రిందం జంద్రకాంతశిలావేదిపైఁ గూర్చుండి జగన్మోహనంబుగా వీణాగానముం జేయుచుండె. 2041

సీ. ఆగానమునకును నారూపమునకును, వనపాలు రాశ్చర్యమును వహించి
కేళికూళిని జలక్రీడ గావించుచుం, దోపసుందరులెల్ల కొయ్యనేఁగి
విస్మయింపంగ నావెలఁదిలావణ్యంబు, సుందోపసుందులు చూచి యెంది
విడిచి జలక్రీడ విడిచి కేళాకూళి, యమరాంగనాసహస్రమును విడిచి

గీ. కాలదండంబు లన నొప్పుగదలఁ దాల్చి, వసమునను దస్యుఁ డెపుడగా నట్టివిస్ఫోటి
మృత్యుదేవత నాఁ దేజరిల్లుచున్న, యంవనసూపమునకు నేఁగి రంతఁ జేరంబు. 2042

క. కనుఁగొని తద్రూపంబును, గనువేడుక గదుర నీజగన్మోహిని నేఁ
గొనియెద నేఁ గొనియెద నేఁ, గొనియెద నని కలిసి కొట్టుకొని చచ్చి రటన్. 2043

సీ. అంతట నాకాంత యమరకార్యంబును, నెఱవేర్చి యత్యంతనిపుణముగను
దిరుగ మామకసన్నిధికి నేఁగుదెంచి వం, దనము గావింప మత్పాదములకుఁ
జెంది నే ననుపమానంద మామెకు నిచ్చి, స్థానంబు సూర్యరథంబునందు
నాదిత్యుఁ డుండెడునంతదాఁకను నుండె, వసియింపఁగను వర మొసఁగినాఁడ

గీ. నాబుషీక తిలోత్తమ యై సమస్త, సౌఖ్యము లనుభవించుచు సౌరలోక
మందు నిప్పటికిని నుండు నలవి గాదు, తెలియఁజేయ మాఘస్నానసఫలము ననఘ.

క. అనవుడు నారదుఁ డెంతయు, మనమున విస్మయము గదుర మాఘస్నానం
బున నొదవుఫలమునకుఁ ద, ద్ఘనతను దొడఁగెను నుతింపఁగను జగములలోన్. 2045

—' శ్రీకుండలవికుండలవృత్తాంతకథనము :—

వ. పూర్వము కృతయుగంబున నిషధపట్టనంబునందుఁ గులీనుండును దేవబ్రాహ్మణసేవాపరుండును సత్కర్మపరాయణుండును నగుహేమకుండలుం డనునొక్కవైశ్యుండు గలండు. 2046

గీ. శాకములు తైలములును గాష్ఠములు ధాన్య
ములును క్షీరాజ్యదధితక్రములును వస్త్ర
ములు ఫలంబులు మొదలుగాఁ గలపదార్థ
ములను గొని యమ్ము నావైశ్యపుంగవుండు. 2047

క. చలుపును బశుపోషణమును, జలుపున్ గృషి వర్తకంబు సలుపును దేనం
గలుగునొ లాభము దానిన్, జలుపును వైశ్యుండు లోకసమ్మతి గాఁగన్. 2048

క. వెలఁగుచుఁ దలలో నాలుక, వలె లోకుల కాతఁ డట్లు వ్యాపారములన్
జలుపుచును బలుతెఱంగుల, యలవుల నార్జించె నష్టహాటకకోటుల్. 2049

క. అంతట నాతఁడు బహుధన, వంతుం డని తలఁచి వలచివచ్చె నన జరా
కాంత యరుదెంచి లేను వా, ర్ధ్యంతంబును నాక్రమించె నతిచిత్రమ్ముగన్. 2050

గీ. ఇప్పుడు సంసారవైచిత్ర్య మాత్మలోన, నతఁడు తలపోసి తలపోసి యార్జితార్థ
మందు సగపాలుమును బరమార్థకార్య, ములకు వినియోగపఱచెడితలఁపు గలిగి.

సీ. హరిహరదేవాలయములు గట్టించి త, త్పూజకుఁ జాలినభూము లొసఁగె
నశ్వత్థజంబూవట ప్రముఖంకేసినిం, బాదిపుణ్యానోకహములు నిలిపెఁ
బుష్కరిణులను వాపులు దటాకంబులుఁ, ద్రవ్వించె సలిలంబు తఱుగకుండ
నన్నపానము లవిచ్ఛిన్నంబులుగ నీయ, స్థాపించె శాశ్వతసత్త్రములును

గీ. నాల్గువెసలను బెట్టించె నగరమునకు, బహుళపానీయశాల లేర్పఱిచెఁ బుష్ప
వనములు పురాణములలోన వినినయట్టి, దానములు సేసె బ్రాహ్మణోత్తముల కధిప.

క. జననము మొదలుగఁ గావిం, చినపాపము లెల్ల నుల్లఁ జేసికొనియెఁ బె
త్తనమునఁ బ్రాయశ్చిత్తము, వినయముతోడను నతండు విప్రులయెదుటన్. 2053

గీ. అటులు చేయంగఁదగినకార్యముల నెల్లఁ, జేసి యాతండు పిదప శేషించినట్టి
ధనము సర్వంబు సర్పించెఁ దనతనూజు, లైన శ్రీకుండలవికుండలాహ్వయులకు. 2054

ఆ. అవల వారిపైని నాత్మీయభారమం, తయును మోపి విగతతాపుఁ డగుచుఁ
జొచ్చి వనము తనువు శోషిల్లఁ దపము గా, వించి చేరె నతఁడు విష్ణుపదము. 2055

వ. అంతటఁ గొలఁదికాలంబునకు నవయౌవనంబు ప్రాప్తించుటయు శ్రీకుండలవికుండలులు ధనమదంబునఁ గన్నుగానక. 2056

సీ. విహరింపఁ దొడఁగిరి వీథులలోఁ బణ్య, భామలతోఁ గూడి పాడుకొనుచు
నార్జింపఁ దొడఁగిరి యతిసులభంబుగాఁ, బరవధూసంసర్గపాతకంబుఁ
జేర్పంగఁ దొడఁగిరి తార్పుకృత్తియలను, జాటుకారులఁ దమసవిధమునకుఁ
జరియింపఁ దొడఁగిరి సర్వకాలములందు, ద్విపహయస్యందనాదికము నెక్కి

గీ. తల్లి చెప్పెడిబుద్ధులు పొల్లుచేసి, పెద్దలు వచించుమాటలు బెండువఱచి
యంకుశము లేనికలభములట్లు బలిసి, తిరుగఁ దొడఁగిరి భయము భక్తియును లేక.

క. ఒకక్షణమునఁ గలవేషం, బొకక్షణమునఁ బనికిరాని నొకటి విడిచి పై
నొకటి ధరించుచు నుందురు, వికలమతులువోలె నెల్లవేళల వారల్. 2058

క. ఘనసారము చందనముం, బునుఁగును గస్తురియుఁ జాఁదు మొదలైనసువా
సనవస్తువుల ననారత, మును దాల్తురు వారు జనులు మోహము చెందన్. 2059

క. చలిపి వెఱుంగరు వారలు, జలజాక్షునిపూజ యెట్టిసమయమునందున్
బలికి వెఱుంగరు హరి యను, పలుకును గలనైన నెట్టిపాపులొ వారల్. 2060

గీ. కితవులను గూడి కైతవక్రీడనములు, సేయుచును జేయుచును మద్యసేవనములు
ద్రవిణమును నీతిబాహ్యకార్యముల కెల్ల, వ్యయముచేయఁ దొడంగి రావైశ్యసుతులు.

గీ. ఊషరక్షేత్రమున బీజ ముంచినట్లు, తండ్రికష్టార్జితము నపాత్రములయందు
ధారపోసెదరే కాని వారు కడకు, దర్శనంబైన నీరు విద్వాంసుఁ డనిన. 2062

గీ. ఆవిధంబునఁ గొన్నినాళ్లరుగ నచిర, కాలముననె గతించెను గలధనంబు
సర్వమును దోయనిధులను సహసపోనె, యొక పొగగి తోయ మెతమునెత్తి తోఁచ.

క. ఎప్పుడు లక్ష్మి తొలంగెనొ, యప్పుడె పరివార మెల్ల నవలకుఁ దొలఁగెన్
గుప్పలుగ మూఁగునీఁగలు, తప్పికొనుంగాదె గుడము తరిగిననెనుకన్. 2064

క. అంతట వారలు చింతా, క్రాంతహృదయు లగుచుఁ జేరి గవ్వయు లేమిన్
జెంతకు నెవరును జేరమి, నంతంతకు హెచ్చుక్షుధను నాఁగఁగ లేమిన్. 2065

క. ప్రారంభించిరి చౌర్యము, పౌరుల గేహంబులందుఁ బ్రజను వాసికల్యం
బారసి దేశమునుండియె, వారిని వెడలంగఁగొట్ట నసభాసములకున్. 2066

చ. వనమును జొచ్చి వారచట వర్తిలుచుండె కిరాతకోటితో
నొనరిచి చెల్మి వేట కుపయుక్తము లైనవిధానములన్ గనుం
గొని మృగపక్షిసంతతులఁ గొట్టి తదామిషమున్ భుజించుచున్
దినములు గొన్ని యావిపినదేశమునన్ వెడలించి రావిధిన్. 2067

క. అంతటను నొక్కనాఁ డా, కాంతారమునందు నొకమృగంబును లేమిన్
జింతిలి యొకఁ డొక్కయెర, కాంతరమున కొక్కఁ డొక్కయద్రికిఁ బోయెన్.

గీ. అరిగి యట మెకములను వేటాడుచుండె, విధివిధానంబుచే నొక్కవేళయందు
పెద్దపులినోటఁ బడి చచ్చెఁ బెద్దవాఁడు, పన్నగముకాటునను జచ్చెఁ బిన్నవాఁడు.

ఆ. శమనదూత లంతఁ జనుదెంచి వెంటనె, కాలపాశములను గట్టివారి
ననిలజవముతోడఁ గొనిపోయి యుంచిరి, దండధరునిసన్నిధానమందు. 2070

చ. కనుఁగొని వారి నంతకుఁడు గన్గొని తద్విషయంబు చిత్రగు
ప్తునివలనన్ సమస్తమును దూతల కాజ్ఞ నొసంగి వారిలో
ననుజుని నాకలోకమున కంపఁగ నన్నను రౌరవంబునం
దునుపఁగ నేఁగె నొక్కత్రుటియున్ నివసింపక యాస్థలంబునన్. 2071

క. శమనుం డాజ్ఞాపించిన, నిమిషముననె భటుఁ డొకండు నిలిపె ననలకుం
డమునం దన్నను నొకభటుఁ, డమరపురికి బయలుదేరె ననుజునితోడన్. 2072

వ. అప్పుడు వికుంఠలుండు దివ్యవిమానంబు నధిష్ఠించి దేవదూతతోడ సుఖంబుగాఁ ద్రివిష్టపంబున కేఁగుచు మనంబునం దొక్కసందేహంబు గలుగ నాతనితో ని ట్లనియె.

క. దేవా దేవభటుండవు, నీ వెఱుఁగనిధర్మ ముండనేర దొకండున్
గావున నామదిలోపల, నావహిలినయొక్కసంశయము దీర్పఁగదే. 2074

చ. కలిగితి మన్నదమ్ములము గా నొకగర్భమునందె పాపముల్
సలిపితి మొక్కతీరునను చావును దుల్యమె యిందులోన నేఁ
జలిపినపుణ్య మేమి సహజన్ముఁడు సల్పినపాప మేమి నా
కొలయుఁగ నేల యూర్ధ్వగతి యొందఁగ నేల యుతం డధోగతిన్. 2075

చ. అనవుడు దీనదృష్టి యతఁ డాడినమాటకు నుత్తరంబు గాఁ
గను నిరపేక్షఁ బ్రాణులు జగంబున నగ్రజ యటుమఁ దల్లి యం
చును సుతుఁ డంచు మామ యనుమిత్ స్వస యంచును భ్రాత యంచు సం
జ్ఞను వహియించి ఘర్మదుచును వచ్చుచు నుందురు కర్మభుక్తికై. 2076

క. ఒక పేదపడుచుగ నానా, దిక్కుల తెరువరులు చేరినట్లు జంతుతతులు స్వ
స్వకృతకర్మల ననుభవించుటకు, ఘనసంసారమునఁ జేరు చుండు ధరిత్రిన్. 2077

గీ. సకలసత్త్వముల నొందుచుండు, కర్మములు పుణ్యములో పాతకములో యేవొ
ప్రాణి తత్కర్మఫలముల ననుభవించు, చుండు నీయర్థమును నెడ తెగి కుంద కనఘ. 2078

క. ఒక్కఁడు చేయును గర్మము, నొక్కఁడె తత్కర్మఫలము నొందును వత్సా
యొకనికొకఁడు చేసిన కర్మము, నొక్కఁడు చేసినను సాటి రాదెవ్వనికిన్. 2079

క. కావున నీసహోదరునకుఁ, గావించిన యీశుభ మనుభగతి నాతనికిన్
గావింపను గానిం దనువు, నీ వొసఁగిన దినశుభము నీకు శుభంబున్. 2080

క. అనవుడు విని యాదేవభటు, లనిరయ్యును నే నాదినుండి యఘములు దక్కన్
బొనరించి దేవునకు ధర్మము, లను నొకటి యొనర్చ సుకృతలాభము చెప్పుమా. 2081

క. అనుటయు నమరభటాలు డ, ట్లనియె విసంధులునినీకొడ నయ్యా నీచే
సినపుణ్య మిది యెఱుంగవు, విను మేను వచింతు నీకు విశదము గాఁగన్. 2082

సీ. కాళిందితటిని నొకకాలంబునం దుండె, ననవద్య మగు నొక యాశ్రమంబు
హరిమిత్రుఁ డనెడి బ్రాహ్మణునిపుత్రుం డొక్కఁ, డాయాశ్రమంబున నధివసించె
నా మహాత్ముని మహితాశ్రమ సురునితోడఁ, గలిగె స్నేహము దైవికముగ నీకు
దానిచేతన గంగాస్నానముల్ నీకు సం, ప్రాప్తించె యమునలో మాఘమందు

గీ. మొదటిస్నానంబువలన నీ దుష్కృతములు, సకలపాతకములు గూడ సమసిపోయె
మాస్తుగమ మయ్యె ననిదరప్రాప్య మగున, స్వర్గలోకంబు రెండవస్నానమునను. 2083

గీ. కాన సుఖయింపు మింక స్వర్గమున నీవు, శాశ్వతంబుగ దేవతల్ సన్నుతింప
ననుభవించును గాక మీయన్న తీవ్ర, యాతనలు ఘోరనరకములందుఁ గూలి.

చ. అనుటయు భ్రాతృదుఃఖమును నాఁడి కొనంగ వశంబు గామిచేఁ
గనుఁగవనుండి బాష్పములు గాల్వలు గట్టఁగ నాతఁ డేడ్చె నా
ననమున దీనభావమును నాలుకయందును శుష్కభావమున్.
మనమున స్నేహభావమును మాటికి మాటికిఁ బ్రస్ఫురింపఁగన్. 2085

ఆ. అట్లు లేడ్చి యేడ్చి యాతఁడు పులకాంకు, రాంకితాఖిలాంగుఁ డగుచు నపుడు
పలికె నిట్లు దేవభటునితోఁ దనయన్న, నుద్ధరించుటకును బుద్ధి గలిగి. 2086

క. తెలిసినవాఁడవు సర్వముఁ, దెలిపితివి ప్రమోద మయ్యె దేవా నాకున్
దెలుపఁగవలసినవిషయము, కలదు మఱొకటండు నీవు కరుణించినచోన్. 2087

క. చేకూరునో దుర్గతి యే, యేకర్మంబులను సుగతి యేరుపడునో యే
యేకర్మములను నా కా, యాకర్మంబులను జెప్పుమయ్య మహాత్మా. 2038

చ. అనవుడు నావిసుండలున కాతఁ డిట్టుల్ వచియించె నయ్య నీ
వనఘుఁడ వైతి ధర్మముల నారయుబుద్ధి విశుద్ధమానసం
బునను జనించు లేనియెడఁ బుట్టదు గావున నీకు శ్రేయముల్
వినిచెద ముందు నాకు నెఱవేర్పఁగఁ గార్యము లెన్ని యుండినన్. 2089

—: సుగతిదుర్గతిహేతుకర్మకథనము :—

క. మనమున వాక్కునఁ గాయం, బున నెవనికి నెట్టికాలమునను నైనను హిం
సను గావింపక యుండెడి, జనములు యమలోకమునకుఁ జనరు కుమారా. 2090

క. ఉత్తమధర్మ మహింసయె, యుత్తమదానంబు హింస యొనరింపమిగనే,
యుత్తమతపం బహింసయె, యుత్తమగుణ మన నహింస యొకటియె వత్సా. 2091

క. క్రిములను మశకములను స, ర్పములను బక్షులను నరులఁ బ్రాణులసందో
హము నెల్లను నాత్మౌప, మ్యమునం గనువారు గనరు యమలోకంబున్. 2092

క. పితృపతిపుటభేదనమున, నతఁ డొందఁడు మాదమును నయస్కీలను స్రవే
తతరంగిణి మొదలగుదు, ర్గతులను జేయండొ యొనఁడు ప్రాణికి హింసన్. 2093

సీ. స్థలజలచరజంతువులను జీవికకునై, హననంబు గావించునట్టివారు
కాలసూత్రంబునఁ గూలి భక్షించుచు, శునకమాంసము పూయశోణితములు
పానంబు సేయుచుఁ బడి వసాపంకంబు, నను మునుంగుచుఁ గనుంగొనఁగలేక
యన్యోన్యతాడనాన్యోన్య ఖాదనములు, గావించుకొనుచుఁ జీకాకుపడుచుఁ

గీ. బొడుచు చుండ నధోముఖంబు లగుక్రిములు
మూర్ఛిలుచుఁ దెప్పిఱిల్లుచు మొత్తుకొనుచుఁ
గల్పము లనేకములు పుచ్చి కట్టకడకుఁ
బుట్టుదురు స్థావరములుగాఁ బుడమిలోన. 2094

ఉ. అట్టులు స్థావరంబులుగ నై బహుకాలము మున్ను చేసియు
న్నట్టియధర్మకర్మమున కై నఫలంబు భుజించి యంతమం
దట్టులొ తిర్యగాకృతి వహించి విగర్హ్యము లై నయోనులం
బుట్టి పురాకృతాఘఫలముల్ భుజియింతు రనేకవర్షముల్. 2095

గీ. అటులు కర్మఫలంబు వా రనుభవించి, యుదయ మొందుదురు మనుష్యయోనులందుఁ
దుదకు జాత్యంధులుగ దరిద్రులుగ బుద్ధి, హీనులుగ హీనులుగ నంగహీనులుగను.

క. కావున లోకద్వేషము, గావలయు న టన్నకోర్కి గలిగినవారల్
జీవులకు హింస నెన్నఁడుఁ, గావింపఁగ రాదు త్రికరణములను వత్సా. 2097

గీ. తలఁపు మనమునఁ గో యెవరు ప్రాణులకు హింస, కలుగదు భయంబు వారి కెక్కడను గూడఁ
దలఁచు మనమున నెవరు ప్రాణులకు హింస, గలుగ దభయంబు వారి కెక్కడనుగూడ.

గీ. అఖిలనదులును సాగరమందుఁ జేరు, తీరున సమస్తధర్మముల్ చేరు నిఖిల
వృజినహారిణి యైనయహింసయందు, దానితో సాటి యైనతీర్థంబు లేదు. 2099

గీ. అభయమును భూతములకు నిచ్చినట్టివాఁడు, యఖిలయజ్ఞంబులును జేసినట్టివాఁడు
ప్రాణులను ద్వేషమునఁ జూడనట్టివాఁడు, యఖిలతీర్థంబులను మునిగినట్టివాఁడు. 2100

గీ. చేయరాని యకృత్యముల్ చేయవలయు, ననుచు శాస్త్రంబు విధియించినట్టివిధుల
దాఁటఁ గలుగంగఁ బాలించు సాత్త్వికులకుఁ, గలుగనేరదు శమనలోకప్రసక్తి. 2101

క. కౌ సంబంధమున గురు ప్రీతి వ, స్థాపనమునయందు బ్రహ్మచారియు గృహియున్
వానప్రస్థుఁడు యతియును, మానక నిజధర్మములను మసలిర యేనిన్. 2102

సీ. అధ్యయనము సన్న్యాసయును జేసి, మరణంబు నొందినధరణిసురులు
శత్రువుల్ మూఁగిన సంగ్రామమున వెన్ని, చూపక చచ్చినశూరభటులు
శరణన్నవారిరక్షణమునకై తమ, తనువు లర్పించినధార్మికులును
స్వస్వవర్ణాశ్రమాచారధర్మము లను, ష్ఠించి గతించినచేతనులును

గీ. నాపదను బొందియున్నబ్రాహ్మణుని బురదఁ, గూరుకొనిపోయి లేవనిగోవు నుద్ధ
రించినట్టిమహాత్ములుఁ ద్రిదివమందు, ననుభవింతురు దివ్యసౌఖ్యముల నెల్ల. 2103

గీ. రోగుల ననాథులను దరిద్రులను గ్రుడ్డి, వారలను గుంటివారల వార్ధకమున
నున్నవారల నోమినయుత్తములకు, నాకముననుండి విచ్యుతి లేకయుండు. 2104

క. గోవుల నధిరోహింపక, గోవులకున్ గ్రాస మిడుచు గోశుశ్రూషన్
గావించుచు జీవించెడి, పావనులకు దివము కొంగుపసిడియె వత్సా. 2105

క. గోవులు జలపానంబుం, గావించుటకొఱకు నొక్కగిర్తం బైనన్
గావించుపుణ్యపురుషుల, నైవస్వతభటులు చూడ వణఁకుదు రనఘా. 2106

క. సురలను గురులను ధరణీ, సురులను బూజించునట్టిశుద్ధాత్ములకున్
సురలోకవాసభాగ్యము, కరబదరసమాన మనుచుఁ గాంచుము వత్సా. 2107

క. జలమందును స్థలమందును, గలప్రాణులు జలముఁ ద్రావఁగాఁ దగుకూపం
బులు గాలువలు తటాకం, బులు నిలిపినఁ గలుగుఁ ద్రిదివమున నిలువంగన్. 2108

క. ప్రాతస్స్నానమునందుం, బాతకముల నెల్ల రూపుమాపెడిపరమ
జ్యోతి వెలయుటను బ్రాత, స్స్నాతుల కెన్నఁడును లేదు నరకము వత్సా. 2109

క. స్నానము సేయక తినియెడి, మానవుఁడు మలంబు దినెడిమానవుఁడె సుమీ
కానఁబడఁ డపరిశుద్ధుఁడు, కానఁబడఁడు పాపి వానికంటెఁ గుమారా. 2110

క. పితృదేవత లస్నాయికిఁ, బ్రతికూలురు వాఁడు నరకపతితుం డగుచున్
మితి లేనిదుఃఖములు గని, క్షితిలోనఁ బురీషమందుఁ గ్రిమి యై పుట్టున్. 2111

క. కానరు యమలోకమును గ్రహ, యోనులలోఁ బుట్టి [illegible] నొందరు స్రోత
స్స్నానము పర్వదినంబుల, లోనం గావించునట్టిలోకులు వత్సా. 2112

క. తిలలు తిలప్రస్థంబును, దిలపాత్రంబును యథాసిద్ధిగ దానంబుల్
జలిపినపుణ్యాత్ములకుఁ, గలుగదు యమలోకదర్శనంబు కుమారా. 2113

క. కానరు యమలోకము గో, దానంబును స్వర్ణరజతదానంబును భూ
దానము మొదలగు బహువిధ, దానంబులు చేసినట్టిధార్మికు లనఘా. 2114

క. వెలలేనిపుణ్యదినములు, సలుపక వంధ్యముగ నుండు స్నానము దానం
బులును దమశక్తికొలఁదిని, జలిపినవారలకు సుగతి సంప్రాప్తించున్. 2115

క. దాత లగువారు రౌరవ, ఘోరతనలకుఁ బోక దివికి నరిగి మరలఁ దం
మేతెంచి రేని పుట్టరు, భూమితలమున నిర్ధనావసథములలోనన్. 2116

సీ. పరుషవాక్యంబులు పలుకనివాఁడును, నాచారసంపన్నుఁ డైనవాఁడు
పరదోషములను గోపనము సేసెడివాఁడు, పరగుణంబులు బయల్పఱచువాఁడు
ననసూయకుఁడు మనంబం దైనఁ బరధనం, బపహరింపఁ దలంపనట్టివాఁడు
నఖిలభూతములయం దనుకంప గలవాఁడు, దాక్షిణ్యగుణముచేఁ దనరువాఁడు

గీ. మాని యగువాఁడు దుర్బుద్ధి లేనివాఁడు, ఋతము పలికెడివాఁడును బ్రియము నుడువు
నట్టివాఁడును యమలోకయాతనలను, గడకు స్వప్నమునం దైనఁ గనరు వింటె.

క. దురితాత్ములలో నధికులు, పరాపవాదియును మఱియుఁ బాషండుండున్
నరకములె గతులు వారికి, వరుసగ నాభూతసంప్లవంబును వత్సా. 2118

క. పరుషముగ మాటలాడెడి, నరులకు యమలోకమందు నరకము నీఁదన్
నరకమె తప్ప మఱొక్కటి, దొరకదు చేయూఁత యెంతదుఃఖంపడినన్. 2119

క. పితృపతిదండప్రహారణ, గతి దప్పఁ గృతఘ్నునకు జగంబులలో ని
ష్కృతి లేదు తీర్థములచేఁ, గ్రతువులచే నఖిలపుణ్యకర్మంబులచేన్. 2120

క. నియతాహారుం డయి యిం,
ద్రియముల నియమించి పుణ్యతీర్థములందున్
మెయి ముంచినట్టిమానవుఁ,
డెయిదఁడు యమభటులచేతియీఁటెలపోటుల్. 2121

గీ. చేయఁగూడదు తీర్థోపజీవనంబు, తీర్థమునఁ బాతకమును బ్రతిగ్రహమును
ధర్మవిక్రయమును జేయఁ దగదు చేసె, నేని తప్పదు నరకంబు వేని కైన. 2122

క. సరిగావు జపతపంబులు, సరిగావు మఖంబు లెట్టిసత్కర్మములున్
సరిగావు జహ్నుతనయా, సరిదంబుకణాభిషేకసంసిక్తునితోన్. • 2123

మ. హరిపాదాగత మైనధర్మరస మై యబ్జజ మై మాయతన్
బర మై నిర్గుణ మై [illegible] మై బ్రహ్మాత్మకం బై [illegible]

తరముఁ భాసిలు మంచు గాంగిజల మాత్రంబు గుర్తించుటఁ
ధరియించెఁ బరమేశ్వరుండు తనమూర్ధంబందు భాగీరథిఁ. 2124

క. తీర్థములలోన నుత్తమ, తీర్థం బగుగంగ నన్యతీర్థసమముగా
నర్థమెఱుంగక పలికెడి, వ్యర్థుం డిహపరములందు వ్యర్థుఁడు వత్సా. 2125

క. తనయునికి యోజనంబులు, గను నున్నను నోట గంగ గంగి యని వచిం
చినమాత్రఁ బాపములు, లును డించ నరుండు విష్ణులోకము నొందుఁ. 2126

గీ. శతసహస్రజన్మసంచితసంచితంబు, లైనపాతకరాసుల నగ్నికణము
తూలరాసులఁ బోలె నిర్మూలముగను, జేయునది యొక్క గంగాంబుశీకరంబు. 2127

క. కావున గంగాసలిలో, నేఘముసన్నైన స్నాన మేనాఁ జేసిం
గావింపవలయు శ్రేయము, కావలయు న టన్నకోర్కి గలిగినవారల్. 2128

క. జీవనము జలము ప్రాణికిఁ, గావున జలదానమునను గలుగు నరులకుఁ
జీవనదానఫలం బది, చేవ్యాము నొసఁగు దానిఁ దెలియరు మూఢుల్. 2129

క. కలిగియును బ్రహ్మగ్రహమును, జలముఁగ సామర్థ్య మట్లు సలుపనిప్రభుల్
విలసిల్లుదు రాతిసముగఁ, గళికిళిలామచును దారికారూపములఁ. 2130

గీ. ఉరిని బిక్కనపక్షుల నుద్ధరించి, నట్టివారును గోష్ఠమునందుఁ బ్రాణ
ములను విడిచినయట్టివారలును గూడఁ, దార లై యుండెదరు నభస్థలమునందు.

గీ. ప్రతిదినంబును బహునాఁడు ప్రాణసంయ, మములఁ గావించు చుండెడిమహిమ యొకఁడె
బ్రహ్మహత్యను జేసినపాపి నైనఁ, బావనునిఁ జేసి నైకింతపదముఁ జేర్చు. 2132

క. అనుదివసమును గుశాగ్రం, బున నబ్బించువు శతాబ్దములవఱకును ద్రా
వినవారి కొదవుఫలమును, గనుఁ బ్రాణాయామకరుఁడు కడు సులభముగఁ. 2133

క. ఒకమాట వినుము తీర్థ, ప్రకరములును వ్రతశతములు క్రతుసంతతులుఁ
సుకృతవిధానము లన్నియు, నొకయెత్తును బ్రాణరోధ మొకయెత్తు సుమీ. 2134

క. మనమున నైనను బరకాం, తను వలవనివాఁడు త్రిభువనములును ధరియిం
చినవాఁడు వానివలననె, యునికి జగంబులకు నెల్ల నొదవెడు ననఘా. 2135

క. దొరలించు నేకవింశతి, నరకములందును బరాంగనాసంగమ మా
తెరువునకుఁ జనదు పోవఁగ, నరకములకు భయముఁ జెందునరులు కుమారా. 2136

క. పరసతుల నభిలషింపని, పురుషులు నెలకొల్పి యశము భూస్థలి నాపై
సురలోకమందు వసియిం, తురు దివ్యకళాప్రదీప్తితోడ సుఖముగఁ. 2137

గీ. సారెకును సారెకును క్రోధకారణంబు, లెన్ని సమకూరినను వాని నెన్నకుండఁ
గ్రోధము జయించినట్టియక్రోధనుండె, స్వర్గలోకంబును జయించుసత్త్వశాలి. 2138

క. తలిదండ్రుల దేవతలం, బలె నారాధించినట్టిపావనమూర్తుల్
తిలకింపరు వైవస్వత, నిలయమునును గృహశాఖిలాఘనిగ్రహము లగుటఁ. 2139

క. తమదండ్రములకంటెను నధి, కముగా గురువులను బూజగావించునరో
త్తము లేగుదు రతిథులుగాఁ, గమలాసనునింటికి పదివేగౌరవు లగుటన్. 2140

క. శీలపరిరక్షణంబున, స్త్రీలకు నిహమంద సకలసిద్ధులు గలుగున్
గాలునిపోటులు తప్పవు, శీలము చెడ నేని యెట్టిచెలువల కైనన్. 2141

క. ప్రతిషిద్ధకర్మకరణము, కృతంబునను బాకయజ్ఞసరణములను స
ద్గతి గలుగు శూద్రునకు స, ద్గతి గలుగును నిహితకర్మనిరతుండయ్యెన్. 2142

సీ. ఆమ్నాయ మంత్రయు నధ్యయనము చేసి, శాస్త్రములందు గలసార మెఱిఁగి
స్మృతిధర్మములను గుర్తించి పురాణముల్, చదివి సంహితలను సంగ్రహించి
పోఁగొట్టుకొని పాపముల నెల్లఁ దత్తద, ధ్యానమాహాత్మ్యసంప్రాప్తవలను
నొనరించుకొని జన్మమును సార్థకంబుగా, వేదాంతనిష్ఠాపినోదమునను

గీ. బూజనీయంబు లగుధర్మబీజములను
జనులసుఖమునకై వెదచల్లునట్టి
బ్రాహ్మణులు బ్రహ్మలోకంబు వడయువారు
వారె జగములు ధరియించువారు వింటె. 2143

క. నిగమాగమసింధూద్గత, మగుజ్ఞానామృతము నజ్ఞ లాస్వాదింపన్
దగున ట్లొసంగువిప్రుని, నిగమాగమములును దేవునిఁగఁ బూజించున్. 2144

క. అమితరహస్యం బగువిష, యము నీకు వచింతు వినుము హరిపదభక్తుల్
యమభటుల కైన యమలో, కము కైనను యమునికైనఁ గాంచరు వత్సా. 2145

వ. అది యెట్టు లంటి వేని. 2146

క. ఆచారహీను లైన న, నాచారహతాత్ము లైన హరిభక్తులు మ
ద్గోచరులు గారు గావున, నాచరితార్థులను మీర లంటకుఁ డెపుడున్. 2147

క. మనుజులలో నెవఁ డేనియు, వనరుహనాభునిఁ బ్రసంగివశమున నైనన్
మనమున నొకపరిఁ దలఁచిన, నసఘుం డయి విష్ణుపదము నాసాదించున్. 2148

క. హరిభక్తులసాంగత్యము, దురితంబుల నెల్లఁ బాఱఁదోలును గానన్
హరిభక్తులతో నుండెడి, పరమపవిత్రులకుఁ దొలఁగి పాఱుఁడు మీరల్. 2149

క. అని యముఁడు భటుల కనుడిన, మును నాజ్ఞాపించు చుండు మొదటను గానన్
జనులకు సులభోపాయం, బనఁ దగు హరిభక్తి యమభయంబును గడవన్. 2150

క. నరకాంబుధిలోపలఁ బడి, పరిదేవనముల నొసర్చుపాపిష్ఠులకున్
హరినామస్మరణం బను, తరణి యొకటె యుద్ధరింపఁ దగినది వత్సా. 2151

చ. కనుఁగొనరాదు నీచునిఁగఁ గంసవిరోధిపదాంబుజంబులన్
దనమనమందు నిల్పికొని ధ్యానము సేయుచు నుండుమాలవా
నిని నయినన్ సరోజదళనేత్రునిభక్తులు వర్ణబాహ్యు లై
నను భువనత్రయంబును నొనర్తురు పూతముగన్ గుమారకా. 2152

క. హరినామకర్మగుణములు, హరియుపగీతాలు నెట్టియఘముల నైనన్
శరణము తెల్పఁగఁ గీర్తన, పరాయణతకంటె లేదు పాపాత్ములకున్. 2153

గీ. పాతకాద్రుల నెల్లను బగులఁగొట్టి, సత్వరముగను ఘోరసంసారవార్ధి
గట్టు చేర్చు నుపాయంబు గానరాదు, విష్ణుసంస్మరణముకంటె వేఱొకండు. 2154

గీ. నియమమునఁ గట్టిపెట్టి యింద్రియము లెల్ల, ఘోర మైనతపంబు కాంతారమందుఁ
జేసినఫలంబు సమకూరుఁ జేసె నేని, వాసుదేవున కొకసారి వందనంబు. 2155

గీ. ఎన్నిపాతకములు సేసియున్న గాని, యన్నియును భస్మ మైపోవు నాక్షణంబ
యఖిలపాపసంహారి యైనశౌరి, కొక్కపరిఁ జేతులను జోడించి మ్రొక్కెనేని. 2156

గీ. ధరణిలోఁ గలపుణ్యతీర్థములలోన, నన్నిటను స్నాన మొనరించినట్టిఫలము
గలుగు నొకసారి తేనియ లొలుకు చుండ, నెలమిఁ గృష్ణా యనుచు నోటఁ బలికె నేని.

గీ. అమితపాతకి యయ్యును నంత్యకాల, మందుఁ బుత్రుని నారాయణా యటంచుఁ
బిలిచినంతనె సర్వాఘములును దొలఁగి, చనియె వైకుంఠమునకు నజామిళుండు. 2158

గీ. నరకమం దుండి యుగ్రవేదనలను బొందు, తనకులద్వయపితృదేవతలకు దివముఁ
గలుగఁజేయును హరిపూజ సలుపునట్టి, యనఘశీలుఁడు నిస్సంశయముగ వత్స. 2159

క. గోవిందనామజపమును, గావించుచు మేను విడువఁగలిగినవానిన్
వైవస్వతుండు గాంచఁడు, వైవస్వతు నతఁడు గనఁడు వైశ్యతనూజా. 2160

చ. మునియును ధ్యాన మంగములు ముద్రలు ఛందము దైవతంబునుం
దనరఁగ ద్వాదశాక్షరయుతం బగుమంత్రము నష్టవర్ణముల్
తనరెడిమంత్రమున్ విధివిధానమునన్ జపియించువిష్ణుభ
క్తునిఁ బొడగాంచినన్ శుచి యగున్ ద్రుటిలోపల విప్రహంతయున్. 2161

క. శివనిందను జేసెడివై, ష్ణవునకు వైకుంఠపదము సమకూరమియున్
వివిధము లగునరకములం, దవులుకొని తపించుటయును దప్పవు వత్సా. 2162

గీ. వెలయఁగా శంఖచక్రముల్ విష్ణురూప, మునను భక్తులు వైకుంఠపురమునందు
భాసిలుచు నుండెదరు విష్ణుభక్తివలనఁ, గలుగుమాహాత్మ్యమున కంతు గానరాదు.

గీ. ప్రతిమయం దైన భానుబింబమున నైన, జలమునం దైన హృదయదేశమున నైన
హరిని నర్చించునట్టిపుణ్యాత్ములకుఁ, గాను విష్ణుపదము మీఁదుగట్టఁబడియె. 2164

సీ. వజ్రకీటంబుచే వలనుగా నిర్మింపఁ, బడినచక్రాదిరూపములతోడ
వెలయుసాలగ్రామశిలయందు విష్ణువు, నర్చింతురు ముముక్షు లైనవారు
విశ్వగతుం డయ్యు వెలుఁగొందు నద్దాన, హరి కాష్ఠముఖమున నగ్నివోలెఁ
జక్రి కయ్యది యధిష్ఠానంబుగా నుండుఁ, గావున లోకైకపావనంబు

గీ. సకలపాపహరంబును సర్వసుకృత, దాయకంబును ముక్తిప్రదాయకమును
గానరాదు మఱొక్కటి దానికంటె, మర్త్యధర్మపరీతు లౌ మానవులకు. 2165

గీ. చక్రధరుని సాలగ్రామచక్రమందుఁ, బూజగావించు చుండెడిపుణ్యపురుషు
లగ్నిహోత్రంబు లొనరించినట్టివారె, యఖిలభూదానమును జేసినట్టివారె. 2166

గీ. చక్రపాణి సాలగ్రామచక్రమందు, నుండినట్టులు ప్రీతితో నుండఁ డెపుడు
నాత్మవక్షస్స్న యగులక్ష్మియందుఁ గాని, స్వాశ్రయం బగువైకుంఠమందుఁ గాని.

గీ. ఉపనిషత్తులు బ్రహ్మమై యుండినట్టి, యచ్యుతుని నన్వహముఁ గొనియాడు చుండు
నచ్యుతుండు సాలగ్రామమందు నుండుఁ, గానఁ దత్పూజకులు ముక్తిగనుట యరుదె.

క. పనివడి సాలగ్రామా, ర్చనమునుఁ బ్రతిదినముఁ జేయుసత్పురుషుఁడు పొం
దును వేయి రాజసూయము, లనుదినమును జేయుచుండినట్టిఫలంబుల్. 2169

క. అనవధికపాపయుతుఁ డై, నను గిర్మానరణవిధమునను సధికారం
బొనరనివాఁ డైనను గె, ల్చును సాలగ్రామపూజవొప్పున యమునిన్. 2170

వ. ఒక్కదినంబునందు ద్వాదశసాలగ్రామంబులు యథావిధిగ నర్చించుపుణ్యపురుషుండు ద్వాదశకోటిలింగంబులు ద్వాదశకాలంబులందును సువర్ణపద్మంబులచే నర్చించిన ఫలంబు వడయు. సాలగ్రామశతంబు నర్చించినమహాత్ముఁ డనేకకల్పంబులు విష్ణులోకంబునం దుండి కడకు భూలోకంబునఁ జక్రవర్తిగా నవతరించు. 2171

క. కామక్రోధాదిరిపు, స్తోమార్దితుఁ డైనయపరిశుద్ధుం డేనిన్
క్షేమమున నుండు సాల, గ్రామార్చనవలన హరిసకాశమునందున్. 2172

క. క్రిమిజన్మంబును దిర్య, క్త్వమును శమనలోకనరకవాసవ్యథయున్
సమకూరవు సాలగ్రా, మము నర్చనచేయు చుండుమహాత్ములకున్. 2173

క. ఒకపరి సాలగ్రామము, నకు నభిషేకంబు సేసినను సమకూరున్
సకలాఘనాశనంబును, సుకృతావాప్తియును జిత్తశుద్ధియు ననఘా. 2174

క. సాలగ్రామశిలాకృతిఁ, దాలిచి హరి యున్నచోటఁ దపసులు యతులున్
వేలుపులు సిద్ధులును బదు, నాలుగుజగములును నుండు నైయత్యమునన్. 2175

గీ. శ్రద్ధతోడ సాలగ్రామచక్రమందుఁ, బితరులను గూర్చి పిండంబుపెట్టె నేని
పితరు లతితృప్తులై కల్పశతముదాఁక, దీవన లొసంగుచుందురు త్రిదివమందు.

క. రేవయు జాహ్నవియును గో, దావరియును మఱియు ముక్తిదము లైనదుల్
ప్రోవయి సాలగ్రామ, గ్రావాంబుకణంబులందుఁ గలవడి యుండున్. 2177

క. సాలగ్రామశిలాంబువుఁ, బోలినతీర్థంబు లేదు పుడమిని దానిన్
గ్రోలునెడఁ బంచగవ్యము, లేలా బహుతీర్థయాత్ర లేలా వత్సా. 2178

క. సాలగ్రామజలంబును, గ్రోలినమానవుఁడు మరలఁ గ్రోలఁడు తా నే
వేళను మాతృస్తన్యము, వాలాయము విష్ణులోకవాసి యగుటచేన్. 2179

గీ. పురుగు లేని సాలగ్రామమునకుఁ గ్రోశ, మాత్రదూరంబులోపల బ్రమ్మరేని
దివ్యరూపంబుతోడ వర్తిల్లు విష్ణు, భక్తులను గూడి వైకుంఠభవనమందు. 2180

గీ. ఎవని యింట సాలగ్రామ మహాశిల [illegible], మనఁగ నుండు పయోజపత్రితయంబువలెకు
నంటుఁ జేసెడి [illegible], [illegible]మసుములు గోటిగుణము లై యొప్పుచుండు.

గీ. తాన్ముసురునకు సాలగ్రామచక్ర మొసఁగి, దాన మొసఁగినయుత్తమమానవుండు
శైలవనయుక్తమగు భూచక్ర మెల్ల, ధారపోసినఫలమును దాను గాంచు. 2182

గీ. గంధపుష్పాదులను [illegible], జలిపనేని సాలగ్రామచక్రపూజ
కల్పకోటిసహస్రంబు గడచువరకు, మానవుం డుండు వైకుంఠమందిరమున. 2183

గీ. భూతలంబున సాలగ్రామమును బరీక్ష, సేసిననుఁ జాల నిర్ణయించినను విక్ర
యించినను గొన్న వారల కెల్లరకును, గలుగు యమలోకవాస మాకల్పముగను.

క. ఏకాదశి గోల్పోయిన, కా[illegible] ఘనదివస మాదివసమునన్
జేకూరినయుపవాసము, వైకుంఠంబునకు మెట్లు నరునకుఁ గట్టున్. 2185

క. లేదు త్రిలోకములను నే, కాదశితోఁ బోలునది యొకండును నఘసం
భేదనమునఁ బావనతా, పాదనమున సరసభయవిపాటనమందున్. 2186

క. ఒక యేకాదశి నైనను, నొక సత్కార్యంబునకు నేని యెవఁ డుపవాసం
బొకతి [illegible] జేయునో వాసిగఁ, దని [illegible]దరు దండధరునినియోజ్యుల్ 2187

క. ఎంతవలెఁ జేయఁగా [illegible], త్యంతశుభవాసరంబునఁ దుపవాసం
బంతవలెకు దేహమును, దంతటనున్ నిండి యుండు నంహోరాసుల్. 2188

గీ. వాజిమేధసహస్రముల్ రాజసూయ, శతములును గూడ హరిదివసమునఁ జలుపు
నట్టియుపవాసమున షోడశాంశమునకు, నైన సామ్యంబు వడయ సర్వములు గావు.

క. ఏకాదశ్యుపవాసం, బేకాదశవిషయసమితి నేర్పడినయఘా
నీకమును జండభానుఁడు, చీకట్లను బోలెఁ జీల్చి చెండాడుఁ జుమీ. 2190

క. హరివాసరోపవాసము, కరుణించును సాధ్వి యైనకాంతకు నాయుః
పరిపూర్ణు లైనసుతులను, నరోగమును దవముఁ దుదకు నపవర్గంబున్. 2191

క. హరివాసరంబునకుఁ బు, ష్కరమును గంగయును గయయుఁ గాశియు మఱియున్
దురితాపహారకము లగు, సరిత్తులును క్షేత్రములును సరిగావు సుమీ. 2192

గీ. హరిదినంబున నుపవాస మాచరించి, రేయి జాగరణము నొనరించె నేని
యతఁడు పితృమాతృదారాన్వయములలోన, నొ[illegible]పదితరములవారి నుద్ధరించు.

గీ. వార్ధకంబునఁ గాని యౌవనమునందుఁ, గాని శైశవమునయందుఁ గాని విష్ణు
వాసరంబునయం దుపవాస మున్న, వారు చూడరు యమపురద్వారములను.

గీ. హరిదినమున నుపవసించినట్టివారు, ద్వంద్వసంగంబు విడనాడి తార్క్ష్యకేత
నములు మాలలు పీతవస్త్రములుఁ దాల్చి, తరలిపోదురు వైకుంఠధామమునకు.

గీ. తీర్థమజ్జనమ్మును గాని త్రిదివసంబు, లనశనము గాని కావించి హైమతిలలు
గోవులును దానమిచ్చినపావనులకు, శాశ్వతస్వర్గలోకవాసంబు గలుగు. 2196

క. స్నానము దపమును గాంచన, దానంబును దీర్ఘముస యథాశక్తిగ నే
మానవుఁడు సేయకుండునొ, వానికిఁ జెడు నిహము పరము వైశ్యతనూజా. 2197

క. కావించినదానంబును, గావించినతపముఁ దెలుపఁగారాదు మునీ
యేవేళ నైన స్వర్గము, కావలయు న టన్నవాంఛ గలిగినవారల్. 2198

గీ. పాదుకలొ వస్త్రములొ యాతపత్రకములొ
పత్రమో మూలమో లేక ఫలమొ జలమొ
యిచ్చు చుండంగవలెఁ గాని యెన్నఁ డేని
వంధ్యముగఁ జేయఁగూడదు వాసరంబు. 2199

గీ. శక్తికొలఁదిని దానంబు సలుపవలయు, ననుదినము నెంత లేనివాఁ డైనఁ గాని
యిహపరంబులలోపల నెచట నేని, పెట్టినను బుట్టుఁ బుట్టదు పెట్ట కున్న. 2200

వ. ఒక్కయశ్వత్థవృక్షంబును నొక్కనింబవృక్షంబును నొక్క వటవృక్షంబును నొక్క కపిత్థ
వృక్షంబును నొక్కబిల్వవృక్షంబును నొక్కయామలకవృక్షంబును నైదు చూతవృక్షం
బులును బది తింత్రిణీవృక్షంబులును నొక్కకూపంబును నారామంబుగా స్థాపించినవారు
శాశ్వతస్వర్గలోకనివాసంబు వడయుదురు. 2201

క. ఫలములచేతను బత్రం, బులచేఁ బుష్పములచేత మూలంబులచేఁ
జలుపుదురు సురలకును బి తృలకును నతిథులకు భూసురులకును దృప్తిన్. 2202

క. కావున నలువురు నడిచెడి, త్రోవలచెంతలను భూమిరుహారోపణముం
గావించెడిపుణ్యాత్ములు, గావించినవారె పుణ్యకర్మము లెల్లన్. 2203

గీ. ఆతపక్లాంతులై నష్టచేతనులకు, నాశ్రయము లేక తిరుగువిహంగములకు
నాశ్రయములును బుష్పఫలాఢ్యములును, నగుకుజంబుల నఱకుదు రల్పమతులు.

క. వారలకును నవ్వారినిఁ, బ్రేరేచెడువారలకును బిత్రుపతి సేయున్
గారవము ఘోరనరకా, గారంబునఁ గాలదండఘాతంబులచేన్. 2205

క. తులసీవృక్షం బుండిన, నిలయము కనఁబడిన నచట నిలువక భీతిన్
గలఁగుచును బాఱిపోదురు, పులిఁ గాంచినహరిణగణముపోలె యమభటుల్. 2206

క. తులసీవనరోపణమున్, జలిపినఁ దత్పత్రబీజసంతతిసంఖ్యం
బొలిచెడివర్ష సహస్రం, బులు వసియించెదరు స్వర్గభువనమునందున్. 2207

క. తులసీగంధము ఘ్రాణం, బులకున్ సోఁకినను హర్షపూరితచిత్తం
బులతోడఁ దార్క్ష్యవాహన, ములపై వైకుంఠమునకుఁ బోదురు పితరుల్. 2208

క. పలుకుదురు సమంబులుగా, నిలలో మాఁటిని మహాత్ము లెల్లరు గంగా
సలిలస్నానము తులసీ, దళసంస్పర్శమును నర్మదాదర్శనమున్. 2209

గీ. త్రికరణములను బ్రాణు లార్జించికొన్న, పాపముల నెల్లఁ గావించు భస్మముగను
స్థాపనమునను నేకసంస్పర్శములను, బోషణమునను దర్శనంబునను దులసి. 2210

వ. ప్రతిదినమునందును బ్రహ్మాదిదేవత లెల్లరును దులసీపూజ గావించుచుందురు. కావున నాయనా! తులసీసేవనంబు గావింపం జనదు. 2211

క. కలధౌతరత్నములున్, గోసహస్రదానములు పేరువడినను దులసీ
దళదానంబునకోసిన, నెంతయు సరిగావు చక్కఁగాఁ గనుఁగొన్నన్. 2212

గీ. పుష్కరప్రముఖమహాతీర్థములును [illegible], గంగప్రముఖనదీసమూహములును వాసు
దేవుఁ డాదిగాఁ గలసుపర్వదేవతలును, సన్నివసింతురు తులసీదళాంతరమున. 2213

క. హరిహరాదులును బ్రహ్మయును, సురులను బూజించునట్టిజనులు నిజకళే
బరములఁ బడవైచినపిమ్మట, మరలఁ జనరు మాతృగర్భమందిరములకున్. 2214

ఆ. ఆశ్రమోచితముగ నుపవాసంబును, నిలిపినట్టిభూరిఫలము గలుగు
[illegible] తులసీప్రసూనంబును, దానిమహిమ యేమొ దైవ మెఱుఁగు.

క. శివమంత్రపఠనమును, శివలింగస్థాపనమును శివపూజయు ను
ద్భవముఁ గలిగించి ప్రాణుల, శివలోకమునందు నిల్పుఁ జెడ కెండంగన్. 2216

గీ. సత్యమును ద్యాగితయును నిరాపసంపదయును
శూరతయును సౌభాగ్యముఁ గీర్తియును
వక్తృతయు సుసంతానము వసుధలోన
ఫలములుగ శివపూజ కేర్పఱుపఁబడియె. 2217

సీ. మాధవునకు దైత్యమర్దనంబును సృష్టి, కర్తృత్వము హిరణ్యగర్భునకును
బలిభిద్గురునకు దానపరవశత్వంబును, శౌర్యసంపద కార్తవీర్యునకును
ధనసమృద్ధియుఁ గుబేరునకు నర్జునునకు, జయమును ధ్రువున కుచ్చైఃపదంబు
మరుదాత్మజున కబ్ధితరణసామర్థ్యంబు, వాచస్పతికి మహావాగ్మితయును

గీ. ద్రౌపదికి సుపతిత్వంబు బ్రహ్మవర్చ, సము వసిష్ఠున కబ్ధిపానమును గుంభ
భవునకును రామునకు సేతుబంధనంబు, సంఘటిల్లుట శంభుపూజాఫలంబు. 2218

క. సకలాఘములును దొలఁగఁగ, సకలైశ్వర్యములు గలుగ శాంభవలింగా
ర్చనకు సమ మగుపుణ్యము లే, దొకటియు ముల్లోకములను నూరుజతనయా. 2219

గీ. భక్తితోడను గాని దంభమునఁ గాని, కామమునఁ గాని మఱి యేప్రకారమునను
గాని శివపూజ గావించుమానవుండు, కనఁడు యమలోకమును గడకంట నైన.

గీ. మంత్రసహితంబుగను నేని మంత్రరహిత, ముగను నేనియు శివలింగమునను బుష్ప
మొనఁ బత్త్రంబు నైనఁ దోయంబు నైన, నుంచునాతండు కులకోటి నుద్ధరించు.

క. శివపూజలు సేయుచుఁ గే, శవునిపయిన్ ద్వేష మూనుజనుఁ డెవఁ డైనన్
దవులువడి రౌరవంబున, నివలకుఁ జేరఁడు చతుర్దశేంద్రులవఱకున్. 2222

క. శివుఁడును హరియును బ్రహ్మయు, నివసింపఁగ నాలయములు నెలకొల్పినమా
నవులు వసింతురు తత్త, ద్భువనంబులయందుఁ గల్పములుగల్పములున్. 2223

గీ. దంభపదమాత్ర మైనను దానిరాదు, నశనము జూచినను వినను దా
గడచికొనుమానవులు కల్పకల్పములును, బాహ్మణుల చుట్టు దరు కాలసూత్రమందు.

గీ. మార్గములయందు విశ్రాంతిమందిరములు, ధర్మశాలలు నెలకొల్పుధార్మికులకు
నెలవు గోబ్రాహ్మణులకును నెలవుకొలుపు, మాన్యులగు సాసగృహా మింద్రమందిరంబు.

గీ. జీర్ణదేవాలయంబులు జీర్ణసత్ర, మందిరంబులు జీర్ణగోమందిరములు
జీర్ణధర్మగృహంబులు సేసె నేని, యుద్ధృతిగాంచు వారు పొందు మాధ్వపదము.

క. యతిమఠములు నెలకొలిపిన, మతిమంతులు మరల గర్భమందు జనరు
స్థితిపాలం బడరు వారలు, వ్యాఘ్రతు లైనను నున్నవారు యమునిలోనన్. 2227

క. యతు లుండెడిమఠముల కధి, పతి యగువాడు ఋషులకొక్కబారి బ్యాగ డిగు నా
పతితున కేనాటికెనిన్, గృతికృత్యత లేదు స్వర్గసుఖములవలనన్. 2228

క. ఫల మైనం బుష్ప మైనను, జల మైనను బత్ర మైన సంప్రాప్తి సన్
గలిగినను జాలు యతిధన, మలమట గుడుపంగి నరకములనలంచున్. 2229

క. మతి గలిగెనేని కౌరవ, పతితునింగాం జేయం బుత్రపశుబాంధవసం
యుతముగ గోబ్రాహ్మణసుర, యతికార్యములందుం జేయు నగు నధిపతిగాన్. 2230

క. హరిహరవిరించిపూజా, పరిసరముగం బుష్పవనము పాదుకొలుపు స
త్పురుషులు విహరింతురు ని, ర్జరలోకమునందుం బారిజాతచ్ఛాయన్. 2231

క. పితృదేవాతిథితృప్తిని, సతతముం గావించు మండపాసువులు ప్రజా
పతిలోకంబునకును నధి, పతు లగుదురు స్వాస్థ్యతపూర్వ్యసరిపాకమునన్. 2232

క. వేనిగృహంబున భోజన, పానంబులచేతం దృప్తిపడుదురో యతిఘుల్
వానికి నమృతాన్నము స్వ, స్థానంబున దొరకుం ద్రిదశసమపంక్తులలోన్. 2233

క. అతిథి యగువాడు పూజ్యుడు, పతితుం డయిన మూర్ఖుం డైనం బండితుం డైనన్
యతి యైన నెవ్వం డైనను, నతిథిసమాదరణ మధికి మన్నిటికంటెన్. 2234

గీ. అతిథి తృప్తుం డగుచు నరిగినగృహమేధి, యరుగు బ్రహ్మయింటి కతిథి యగుచు
నతిథి విముఖుం డగుచు నరిగినగృహమేధి, యరుగు యమునియింటి కతిథి యగుచు.

ఆ. అతిథి వచ్చి యన్న మడిగినప్పుడు లేదు, పొమ్మ టన్న నతండు పోవునపుడు
కొనుచుం బోవు గేస్తు జననంబు మొదలుగాం, బొదుపుచేసికొన్నపుణ్య మెల్ల 2236

క. అతిథిసమం బగుధర్మం, బతిథిసమం బైనబంధు వతిథిసమం బా
హిత మతిథిసమం బగుస్వా, పతేయమును లేదు నిజము పరికింపంగన్. 2237

వ. ఆతిథ్యప్రభావంబునం జేసి ఋషులును రాజులును బ్రహ్మలోకంబునం దిప్పటికిని భోం
గంబు లే కున్నవారు. 2238

గీ. దంభమున నేనియును బ్రమాదమున నేని, జన్మమధ్యంబునం దొక్కసారి యైన
నతిథి కన్నంబు వెట్టినయట్టివాడు, కాలభటులకుం గల నైనం గానరాడు. 2239

గీ. అన్నదానంబు గావించినట్టివాఁడు, స్వర్గమునుండి చ్యుతుఁడై న వసుధలోనఁ
బుట్టి యుత్తముఁడు రూపవంతుఁడగుచు [illegible], [illegible] యగు సర్వభారతవర్షమునకు. 2240

గీ. స్థలజలచరంబు లగునట్టి [illegible], సన్నగిల్లియుండు ప్రాణము లగుటఁ జేసి
యన్నదానంబు గావించినట్టివాఁడు, ప్రాణదానంబు గావించినట్టివాఁడు. 2241

సీ. పుణ్యాత్ముఁడు [illegible] స్వర్గమునుండి, [illegible] బహుమంచుతరుణమందుఁ
గేసరిధ్వజ [illegible], [illegible] నై వస్త్రాంబు
[illegible] నారల స్వర్గముననుండి [illegible], గలిగిన ముదిలోనఁ గాంతు నీకు
నన్నదానము చేయుము [illegible], మన్నదానము చేయు మని చుఁ బలికె

గీ. యమునిమ్ముఖమునుండి [illegible], నీవు [illegible] నామాట [illegible] నేను
గాన [illegible] జగములలోన [illegible], [illegible] పైన [illegible]. 2243

గీ. కాలపురి [illegible], [illegible] నదము గ్రీష్మమునఁ జేయఁ
దగును [illegible], [illegible] సన్నదానంబు సలుపవలయు.

వ. జ్ఞానంబువలనను [illegible] చుండమహాపాతకంబులకును క్షుద్ర
పాతకంబులకును [illegible] బగుప్రాయశ్చిత్తముం జేసి
కొనువాఁడు నిష్కా[illegible] జేసి దేవగంధర్వాదిసేవితంబు లగుపుణ్యలోకంబు
లం [illegible]. [illegible] యమలోకము చేరనువాఁడు. 2244

క. గాయత్త్రీజప [illegible], [illegible] చె[illegible] గడచిరి
ధ్యేయమొక్క [illegible], గాయత్త్రీమంత్రమునకుఁ గావు సమంబుల్. 2245

క. వైదికమంత్రజపంబును, [illegible] సకలపథనరకమూలక్
భేదించు భిదుర మంత్రము, భేదించినసరకశ గిలుమ భేదకి మగుటక్. 2246

క. సాయంప్రాతర్హవనము, గాయికమానసికవాచికము లగువ్రతముల్
చేయుచు నుండెడివారికిఁ, జేయుగ్గిన నందు దివము సిద్ధులు వారల్. 2247

క. తెలిపెదను వినుము తొడకుం, గలమాటను సర్వదేశకాలములందుక్
గలుగును నరక మధర్మము, వలనను ధర్మంబువలన స్వర్గము గలుగుక్. 2248

క. కావున బాల్యము మొదలుగఁ, గావింపగవలయు ధర్మకార్యము లెపుడుక్
గావింపరాదు మీఁదను, నేవేళను నేమి యగునొ యెవ్వఁ డెఱుంగుక్. 2249

గీ. చెప్పినాఁడను నీకు సంక్షేపముగను, సుగతియును దుర్గతియుఁ గల్గుసుకృతదురిత
కర్మములు గొన్ని వినఁ గాంక్ష గలిగె నేని, యింకను వచింతు నన నాతఁ డిట్టు లనియె.

క. దేవా నీవు వచించిన, పావనధర్మములు చిత్తపరితాపంబుల్
బోనెట్టుచు నఘుసారంబులు, గావే సాధువులనుడులు గంగాంబువులుక్. 2251

గీ. ఉచిత మగుమాట చెప్పుట యుపకృతులను, జలుపుటయు సాధువులకు నై సర్గికంబ
భువనపూతకథల [illegible] నడిగినాఁడవు చేయుంగంబడెనె, శీతలుండుగ నెవ్వని చేతనైన. 2252

గీ. స్వామి నామీఁద నొలయువాత్సల్యమునను, [illegible]
నరకముననుండి నాసహోదరుస కొసె, స్టెట్టు [illegible] సెపుమ.

—: ఆతిథ్యమహిమము :

చ. అనవుడు దేవదూత క్షణ మాత్మను ధ్యాన మొనర్చి [illegible]
గనుఁగొని యిట్లు వల్కె నననఘా భవదష్టమజన్మ [illegible]
గినుకను ధారవోయునెడ నారకలోకమున [illegible]
బునసె భవత్సహోదరుఁడు ముక్తిఁ బొంది [illegible]. 2254

గీ. అనుటయును నావికుండలుం డతనిఁ జూచి, స్వామి [illegible]
యపుడు నే నొనరించినయట్టి [illegible], మెట్టిదని [illegible] సెపుమ.

వ. అని యడుగుటయు దేవదూత వికుండలున కిట్లనియె. 2256

క. మును మధువనంబునను శా, కుని యను బ్రహ్మర్షి గలఁ [illegible]
గన యగు రేవతియందుఁ, గనియెను నవపుత్రకులను [illegible]. 2257

క. వారలలో జ్యోతిష్మ, త్తారధ్రువశాలిబుధులు [illegible]
జేరుకొని యుండి రగ్నుల, నారాధించుచును శ్రీతగృహస్థాశ్రమము లై. 2258

వ. నిర్మోహజితకామధ్యానకాష్ఠగుణాధికు లనుమిగిలినయల్వురును వైరాగ్యంబు నవలంబించి సర్వసంగపరిత్యాగంబు గావించి తురీయాశ్రమంబు నాపాటించి బ్రహ్మజ్ఞానసంపన్ను లై క్రియారహితు లై యసంశయు లై నిరాగు లై నిష్పరిగ్రహు లై లోష్టాశ్మకాంచనంబుల సమానంబుగాఁ దిలకించుచు నప్రయత్నప్రాప్తం బగుదానం బరితుష్టిం జెందుచు జితనిద్రాహారు లై శీతవాతాతపములను సహించుచు ననవరతంబును నాత్మనిష్ఠాగరిష్ఠు లై చరాచరం బగుజగం బంతయును విష్ణుమయంబుగాఁ జూచుచు మౌనంబు వహియించి గ్రామైకరాత్రంబుగా భూతలం బంతయుం ద్రిమ్మరుచు మధ్యాహ్నకాలం బగుట క్షుత్పిపాసోపశాంతికొఱకుఁ బూర్వ మష్టమజన్మంబున విప్రుండ వై సతీసుతసమేతంబుగా మార్గమధ్యంబునం [illegible] గ్రామంబునం దుండునీగృహంబునకు వచ్చుటయు నీవు భక్తిభావంబున లేచి యెదురుగా నేఁగి. 2259

గీ. వారలకుఁ జేసి సాష్టాంగవందనంబు, మానసంబున హర్షసంభ్రమము లొదవ
నయనములనుండి యశ్రుసంతతులు దొరలఁ, గంఠకుహరంబులోన గాద్గద్య మొనయ.

సీ. చరితార్థ మయ్యె నాజపతపంబులు నేఁడు, మహిమంబు గాంచె నాగృహము నేఁడు
లోకోత్తరం బయ్యె నాకుటుంబము నేఁడు, పావనం బయ్యె నాభవము నేఁడు
గతు లేర్పడియె నాపితరులకును నేఁడు, కృతకృత్య మయ్యె నాశ్రుతము నేఁడు
శౌరి నామీఁదఁ బ్రసన్నుఁ డయ్యెను నేఁడు, స్తవనీయ మయ్యె నాధనము నేఁడు.

గీ. ధన్య మయ్యెను నాచరిత్రంబు నేఁడు, భువనమునఁ గల్గె నాకు గౌరవము నేఁడు
పాపముల నన్నిటిని [illegible] యుష్మదీయ [illegible] భాగ్యోదయమున. 2261.

గీ. కుసుమ సుమిళితంబగు పారిజాతాంబుజములు, కడిగి తత్తీర్థమును మస్తకమునఁ దాల్చి
పీఠములనిడి యర్ఘ్యపాద్యంబు లొసఁగి పూజ, సలిపి వారికి సకలోపచారములను. 2262

గీ. షడ్రసోపేత మైనట్టి భోజనము పెట్టి, తృప్తి గావించుటనుజేసి తృప్తి నొంది
బ్రహ్మచారులు నగుచు నాఁడు రాత్రి నీదు, సదనమునయందు వారు విశ్రాంతులైరి

సీ. ప్రాణులు భూతంబులందు శ్రేష్ఠము లగు, శ్రేష్ఠముల్ మతి గలచేతనములు
వానిలో శ్రేష్ఠులు మానవుల్ మానవు, లగువారిలో శ్రేష్ఠు లవనిసురులు
వారలలోన విద్వాంసులు శ్రేష్ఠులు, కృతబుద్ధు లగునారు శ్రేష్ఠు లందు
శ్రేష్ఠులు కర్తలు కృతబుద్ధులందుఁ గ, ర్తలలోన శ్రేష్ఠులు బ్రహ్మవిదులు

గీ. వారలకు నీవు భక్తిభావమున నాఁడు, చేసినట్టి యాతిథ్యంబుచేతఁ బ్రాప్త
మైనపుణ్యంబు గణియింప నలవి గాదు, వదనములు వేయి కలిగినవాని కేని. 2264

క. గృహమేధి యైనవానిని, గృహమం దొకరాత్రి యుండె నేని యతి గృహిక్
దహియించెడిపాపములను, దహియించును గాష్ఠములను దహనమునోలెన్. 2265

గీ. బ్రహ్మవిదుఁ డేగృహస్థునిభవనమందు, హర్షమున నుండు నొకత్రుటి యాగృహస్థుఁ
డపునరావృత్తిగను నుండు నెప్పుడుఁ గూడ, శాశ్వతం బైనవైకుంఠసదనమందు.

క. కావున భవదష్టమట, న్మావాప్తం బైనపుణ్య మయ్యెను తెలియన్
నావుడు నికుండలుఁడు ముద, మావహిలఁగ భారవోసె నానుకృతంబున్. 2267

క. అంతట శ్రీకుండలుఁ డ, త్యంతరయంబునను వచ్చె నంతఁ సలోకా
భ్యంతరమునుండి విధుఁడు వి, ధుంతుదవక్త్రమునుండి తొలఁగెంచినటుల్. 2268

ఆ. అప్పు డన్నదమ్ము లన్యోన్యమును సఖ్య, కణము లొలుకు చుండఁ గౌఁగిలించు
కొని క్షణంబు చేష్టలను దక్కి యుండిరి, ప్రేమబంధ మెంతప్రిదులనిదియొ. 2269

ఆ. అంతఁ బుష్పవర్ష మాకసమునుండి, కురియ వారు మిగులఁగుతుకమునను
దేవభటుఁడు దమకుఁ గావించినప్రియంబు, చాటుకొనుచుఁ జనిరి స్వర్గమునకు. 2270

క. ఈయితిహాసము మానవ, నాయక వినినను బఠించినను ధేనువులన్
వేయిటిని దాన మొసఁగిన, శ్రేయము సులభముగఁ బడయు క్షితి నెవఁడేనిన్.

గీ. మాఘమాసవిశేషంబు మఱియుఁ గొంత, వినిచెదను నీకు వినుము పృథ్వీవరేణ్య
మాసములలోన శ్రేష్ఠంబు మాఘమాస, మఖిలకర్మంబులకుఁగూడ నర్హ మగుట.

సీ. సర్వదేశములందు సలిలంబు సంప్రోక్త, మగుటను నారాయణాత్మకముగ
మకరస్థుఁడై రవి మాఘమం దుండ గో, ష్పద మంత మేఘపుష్పమున నేని
యొదవనియెడ శక్తి త్రిదినంబు లేనియు, స్నానంబు సేసిన స్వర్గ మొదవు
ఫలవిశేషంబుపైఁ గలిగినయెడఁ గోర్కి, సలుపంగ నగు బహుస్నానములను

గీ. సతిలఘృతహోమమును నన్నసలిలవసన, ధరణిగోస్వర్ణగృహధనధాన్యముఖ్య
దానము లఖండదీపసంస్థాపనమును, మాధవునకుఁ ద్రికాలసమర్చనమును. 2273

గీ. అగు నౌనర్పంగ మాఘమాసాంతమందు, హరిదినంబున లీలె నుద్యాపనంబు
విప్రసంతర్పణంబును విష్ణుపురము, నందు శాశ్వతియుగ నుండెడి నాస యున్న. 2274

వ. మాఘమాసంబునఁ గూపస్నానంబు ద్వాదశాబ్దఫలప్రదంబుగను తటాకస్నానంబు తద్ద్విగుణఫలప్రదంబుగను నదీస్నానంబు తచ్చతుర్గుణఫలప్రదంబుగను దేవఖాతస్నానంబు తద్దశగుణఫలప్రదంబుగను మహానదీస్నానంబు తచ్ఛతగుణఫలప్రదంబుగను మహానదీసంగమస్నానంబు ద్విశతగుణఫలప్రదంబుగను గంగాస్నానంబు సహస్రగుణఫలప్రదంబుగను గంగాయమునాసరస్వతీసంగమస్నానంబు లక్షగుణఫలప్రదంబుగను చెప్పఁబడెను.

గీ. ప్రతిదినంబును వృషసహస్రము సహస్ర, హైమనిష్కములును గిరిల యిడుటయును
భూసురున కిచ్చినఫలంబుఁ బొందు మాఘ, మున సితాసితజలమున మునిఁగి నరుఁడు.

ఆ. ప్రజలఘోరపాపరాసుల దహియింప, సృష్టిచేసె బ్రహ్మ యిలఁ బ్రయాగ
మనెడితీర్థరాజమును దాని సేవించి, మాఘమందు ముక్తి మనుజుఁ డొందు. 2277

ఆ. పంకజాసనుండు బ్రహ్మలోకమునకు, మార్గముగ సృజించె మహిని యున్న
దివ్య మగుసరస్వతీగర్భితసితాసి, తాంబుధార సురల కచ్చెరువుగ. 2278

గీ. గాంగసలిలంబునను బ్రయాగంబునందు, స్నానము లొనరువారు మాఘమాసంబులోన
నాకమునుండి ధరణికి నాల్గువేల, యుగము లనునంతవత్సరంబు దిగరు సుమ్మ. 2279

సీ. అశ్వమేధంబు నే నాచరించినవాఁడ, నని గర్వ మొందను మశ్వమేధి
బ్రహ్మహత్యామహాపాప మేర్పడె నని, భయపడఁబోకుము బ్రహ్మహంత
మాఘమాసమునందు మకరస్థుఁడై ప్రభా, కరుఁ డుండఁ గను బ్రయాగంబునందు
స్నానంబు సేసితి రేని సితాసితాం, భస్సులో మీమదభయము లుడుగు

గీ. నని వచించె విధాత ప్రయాగతీర్థ, మహిమమును బ్రకటింపఁగా మదిఁ దలంచి
యచట మునిఁగినఁ బ్రాప్తించు నమరపురము, తనువు దొఱఁగిన నట నమృతత్వ మొదవు.

సీ. అనశనంబుగ శతహాయనంబులు తపం, బాచరించినవారి కగుఫలంబు
రాజసూయమహాధ్వరసహస్ర మొనరించి, నట్టివారికిఁ గల్గునట్టిఫలము
నభ్యసించిన యోగ మబ్దశతత్రయం, బవికలంబుగఁ బ్రాప్త మగుఫలంబు
కనకభారసహస్రమును రవిగ్రహణవే, ళను బాత్రునకు నొసంగినఫలంబు

గీ. సంఘటిల్లును మాఘమాసంబునందు, స్నానము త్రివేణిలోన దినత్రయంబు
సలుపునెడలను మానవజాతి కెల్ల, మాసమహిమంబునను దీర్థమహిమమునను.

గీ. సర్వతీర్థంబులును బాపసంగమమున, మలినతను జెందుటను మాఘమాసమందు
ననుసతంబును వచ్చి ప్రయాగమునకు, గంగలో మున్గి పరిశుద్ధిఁ గాంచి యేఁగు.

గీ. సప్తపురములు దమకు సంప్రాప్త మైన, పాపిజనసంగదోషంబుఁ బాపికొనఁగ
ననుసతంబును వచ్చి ప్రయాగమునకు, గంగలో మున్గు చుండు మాఘంబునందు.

గీ. అమరు లమరులు నర్చనీయ మైనట్టివిష్ణు, మాయయు సితాసితాంబునిమజ్జనంబు
మాఘమాసంబునందు సేయుమానవాళి, నంటఁ జాలదు సుకృతులు యముఁడుబోలె.

గీ. స్నానమును మాఘమాసంబునను బ్రయాగ, మందుఁ జేసిననరుఁడు దేహావసాన
మందుఁ బేరోమయుగంబులందు నొంది, సౌఖ్యముల నెల్లఁ దుదిఁ జేరు శార్ఙ్గిలోన.

ఆ. మకరగతుఁడై గాఁగ మార్తాండుఁడు ప్రయాగ, మున సితాసితాంబువును స్పృశించి
నేని వారిసుకృత మాంతింత యని వ్రాసి, కొనఁగ లేఁడు చిత్రగుప్తుఁ డేని. 2286

క. త్రిదినం బెన్నాతి మునింపఁ బసను, సకలాఘ నశించు నొక్కసారి ప్రయాగో
దకమున మునిఁగిన సుకృతుఁడు, మకరమునం దుండ మాఘమాసమునందున్. 2287

ఆ. మునిఁగ నేని త్రిదినములు ప్రయాగంబున, మాఘమాసమున నిజాఘ మెల్ల
నవలి నవలియట్టి పర్వతంబు గూలును, నేఁగు ద్రిదివమునకు నవ్వాఁ డేని. 2288

గీ. జన్మకృతసంచయమహస్రసంగ్రహమున
శ్లాఘ్యతమమైనమాఘమాసంబునందు
నఖిలఋషిముఖ్యనుతవదినత్రయంబు వేల
తీర్థములఁ జేరుటయుఁ దలఁపింపు భూప.

ఆ. జన్మజన్మమునను స్వర్గాదినుండియు, గడన సేసినట్టికలుష మెల్లఁ
బాసిపోవు మాఘమాసంబునఁ బ్రయాగ, మందుఁ జేయుత్రిదివసాప్లవమున. 2290

వ. గంగ యెచ్చట నున్నను పావనత్వంబునఁ గురుక్షేత్రతుల్యంబు. దానికంటెను వింధ్య సంగతి యగుగంగ దశగుణాధికంబు. దానికంటెను గాశిలో నుత్తరవాహిని యగు గంగ శతగుణాధికంబు. దానికంటెను యమునాసంగతి యగుగంగ శతగుణాధికంబు. దానికంటెను బ్రయాగంబునందుఁ బశ్చిమవాహిని యై కాళిందీ సంస్రోతంబులతోడం గూడిన గంగ సహస్రగుణాధికంబు. అయ్యది త్రివేణి యనుపేరం బరగు. 2291

సీ. అది మాఘమాసమం దమృతమై యుండుటఁ, బ్రస్టయు విష్ణువు శంకరుఁడును
రుద్రు లాదిత్యులు రుద్రగణంబులు, దిక్పాలురు సమస్తదేవతలును
బ్రహ్మాణియును సరస్వతియును లక్ష్మియు దేవ, తాంగనామణులును నచ్చరలును
యక్షగంధర్వవిద్యాధరాదిసమస్త, దేవయోనులు పితృదేవతలును

గీ. నందులోపల మునుఁగుదు రన్వహమును, గృతయుగంబునఁ బ్రకటశరీరులు గను
గలియుగంబునఁ బ్రచ్ఛన్నకాయులుగను, దానిమహిమంబు నెన్న నాతరము గాదు.

గీ. అశ్వమేధసహస్రంబు నాచరింప, నేర్పడినసుకృతంబును నీడు గాదు
త్రిదినములు మాఘమునయందుఁ దీర్థరాజ, మునను స్నానం బొనర్చినపుణ్యమునకు.

క. దీనికి దృష్టాంతంబుగ, నే నొకయితిహాస మిపుడు నీకు వచింతున్
భూనాథ దాని వినుటనె, నానాపాపౌఘములు వినాశము నొందున్. 2294

—: కాంచనమాలినీచరిత్రకథనము :—

సీ. ఒక్కదినంబున నొకయప్సరఃకాంత, యభ్రమార్గంబున నరుగుచుండ
రక్కసుం డొక్కఁడు దారాజాస్య నొడిసిప, ట్టఁగ నెంచి హిమగిరి డాఁగియుండెఁ

బడియె నాదైత్యునియొడలిపైని వెడాస్రి, వస్త్రాగ్నిసమితంబు నాయుహూత్రిసి
నంతట రాక్షసుం డత్యద్భుతంబుగా, నాశ్రమమున శక్తిగని మహాపాల్ల

గీ. వినయమునఁ బిల్చి యపుడు వసూరిని లతాంగి, యెవ్వరవు నీవు నీయునిక్క యేమి యెటకు
నేఁగుచుండితి వెటనుండి హేతు వేమి, యమూర్తిముగ నుగ్గు నీకు బర్వుబనిసుము.

క. నీయొద్దనుండి వచ్చిన, తోయజముఖి పరమ మహాత్మ్యనిమిష మెల్లన్
మాయ మయి పోయె నీ క, న్యాయముచే నల పెట్టివ దేనిని కేన నిపుడు యిపుడున్. 2296

క. తావకరూపము గనుఁగొనఁ, బావనశీలస్ఫురిఁ గానఁబడియె నామన్
దేవవధూమణి సకరుణ, భావంబున నెఱుఁగు నీప్రభావము నెల్లన్ 2297

సీ. అని వేఁడుటయును ని ట్లనియె నయ్యప్సరః, కాంతామణి యమునారక్షస
రాక్షస నే నప్సరసను బిల్తురు నన్నుఁ, గాంచనమాలిని యనుపేరు సురలు
చనుచుంటిఁ గైలాసమునకుఁ బ్రియునిఁ గలసి, పదము మాఘమాసమున మాసిరించి
తద్గాంగజలముచేతను మామకాంబర, ధమ్మిల్లములును నార్ద్రంబు లయ్యెఁ

గీ. దజ్జలకణంబు పడుట నీతనువునందు, సమసి రాక్షసగుణములు శాంతి నొనరె
నింక వినిచెద నాగాథ యెల్ల వినుము, తత్ప్రభావంబు దెలియు నప్సరస నీవు. 2298

సీ. పూర్వమందుఁ గళింగభూపతి కుఁబుడను, కన్యనై నేను భోగముల నెల్ల
ననుభవించుచు ధనయౌవనసౌందర్య, మదములచే నన్యమానినులను
బరిభవించుచు నన్యపురుషసాంగత్యంబు, సలుపుచుఁ బన్నిదు గాలములను
నార్జించి మితి లేనియర్థంబు తుదకు వా, ర్ధకము ప్రాప్తించినతరుణమందుఁ

గీ. జేసి పాపము లెల్ల నార్జించినట్టి, ధనమునకు సార్థకత రివంతయును గాన
రామిఁ జింతించి చింతించి రాజగురుని, కడకు నొకనాఁడు పోయి నాకథను వినిచి.

ఆ. కన్నునీరు గాఱఁ గాల్వలుగను నేడ్చి, పాపపంకమునఁ బడినదాన
గట్టుఁజేర్ప నీవె గతి యని యిరుగేల, బట్టికొంటి నతనిపాదములను. 2300

ఉ. అంతట నమ్మహాత్ముఁడు గృపాన్వితమానసుఁడై వరాకి నీ
కింతట నైన బుద్ధి జనియించెను బాపవిశుద్ధి నొందఁగా
సంతస మయ్యె నీదురితసంచయముం దొలఁగింప లేదు పు
ణ్యాంతర మేది యేనియుఁ బ్రయాగనిమజ్జన మొండు దక్కఁగన్. 2301

ఆ. ఆనిమజ్జనంబు ప్రాప్తించునెడ మాఘ, మాసమందు రూపుమాపి సకల
దురితములను నిలుపు నిరపాయముగ నమ, రాలయమున స్నాతులైనజనుల.

—: ఇంద్రశాపమోక్షవృత్తాంతకథనము :—

సీ. మున్ను శక్రుండు గౌతమునిభార్య యగునహ, ల్యను బొంది మోహాంధ్య మావరింప
గౌతమశాపంబుచే నతం డెల్ల సహస్ర, భగచిహ్నితతనుండు గాఁగఁ బరితపించి

తల యెత్తికొన లేక నలువురిలోపలఁ, జేసినకార్యంబు సిగ్గుపఱుప
మేరుమహీధ్రగుహాంతరస్థలంబులోన, నిట్టిమలంబునఁ జొచ్చి గోప్యముగను
గీ. దనకుఁ గల్గినయవమానమును మనోజ, గోప్యమును స్వకృతాపరాధమును సారె
సారె గర్హించుకొనుచును జావనేయును, వచ్చినట్టులె కాలముఁ బుచ్చుచుండె. 2303
సీ. అంతట దేవత లందఱు శక్రునిచే, కానరామిని భీతి గడలుకొనఁగ
నాంగిరసునికడ కరిగి సురాచార్య, శక్రుండు లేఁడాయె స్వర్గమందుఁ
గొమరుచెడిన లేనివనమువోలె శోభిల్ల, దాయె నింద్రుఁడు లేనియమరపురము
కావున వలసినకార్య మేమొ యింక, నతిశీఘ్రముగఁ దగు నాచరింప
గీ. అని వినిపించినంతయు విని యాంగిరసుఁడు, తెలిసికొని సర్వమును దివ్యదృష్టిచేత
నకట కమలనాళసంస్థుఁడై యున్నమతిల్లె, నింద్రునకుఁ గామమున నోడ లెఱుఁగ కునికి.
క. గౌతముసద్భార్యఁ బొందుట ఘోరము, పాపంబు దండిట యెంతమాట యొరు లిది విన్నన్
ఖ్యాతికి సిగ్గగు ఘోరతక, నైతిహ్యంబునకుఁ గూడ హానియె కాదే. 2305
ఆ. ఏమి చేయవచ్చు నింతనుఁ గర్మంబు, గడవరాని దగుట చెడుమఱపడియె
నింద్రుఁ డనఁగ బుద్ధిహీనుఁడై యవివేక, లాచరించుపనుల కగ్గిపడఁగ. 2306
క. అని కొంతతడవు వగచి మనం, బునకు విచారించి చిత్తమున గురు వగుటన్
జని యింద్రుఁ డున్నచోటికి, ననిమిషు లెల్లరును వెంట నరుదేరంగన్. 2307
ఆ. దేవరాజ బయలుదేఱుము శీఘ్రంబ, నీవు లేనిదివము నిష్ప్రభంబు
భాసిలునె దినంబు భానుఁడు లేకున్న, విధుఁడు లేక రాత్రి వెలుఁగఁగలదె. 2308
క. అని పెక్కుతెఱఁగులను నుతి, యొనరింపఁగఁ బద్మకుట్మలోదరభాగం
బుననుండి విస్తృతరూపం, బున నింద్రుఁడు వచ్చి వెలికి ముకుళితముఖుఁ డై. 2309
క. అమరాచార్యునిపదయు, గ్మముపైఁ బడి స్వామి నేను గావించినపా
పమునకు నిష్కృతి యున్నదె, సమకూరునె యింకఁ జిత్తసౌఖ్యము నాకున్. 2310
క. అని విలపించుటయును నపు, డనిమిషగురుఁ డిట్టు లనియె నమరాధిప నీ
వొనరించినఘోరాఘం, బును బాపఁగ నొకయుపాయమును వచియింతున్. 2311
ఆ. నీయదృష్టమునను నేఁడె మాఘము వచ్చె, నరిగి శీఘ్రముగఁ బ్రయాగమునకు
నటఁ ద్రివేణిలోన నాచరింపుము స్నాన, మఘవిముక్తి యొదవు నాక్షణంబ. 2312
సీ. అని వచింపఁగ నింద్రుఁ డనిమిషాచార్యుని, తోడను గూడి సంతోషమునను
జనుదెంచి శీఘ్రంబుగను బ్రయాగమున క, చ్చటఁ ద్రివేణీపుణ్యసలిలమందు
మునిఁగి ఘోరాఘవిముక్తుఁ డై భాసిల్లె, ఘనముక్తుఁ డై నభాస్కరుఁడువోలె
నపుడు బృహస్పతి యధికదీప్తిని వెల్గు, నమరనాథునిఁ జూచి హర్షమునను
గీ. గాయమున నాతనికి నున్న వేయియోను, లీక్షణసహస్ర మగునట్టు లిచ్చె వరము
నంతటను వేయికనులతో నలరె వజ్రి, యబ్జములతోడ మానసహ్రదమువోలె. 2313

క. సురలును మునులును నప్సరస, పరివేష్టింపఁగ విప్రవా! నీ గురుపుర
స్సరముగఁ ద్రివిష్టపమునకు, నరిగి స్వసింహాసనమున నాసీనుఁడగుగా. 2314

సీ. కావున నీవు శీఘ్రంబుగ మాఘమా, సమునఁ బ్రయాగతీర్థమున కరిగి
యచ్చట శ్రద్ధతో నాచరింపుము స్నాన, మును సితాసితతోయముల నందు
దాన నీ కఖిలపాతకనాశనంబును, స్వర్గలాభంబును సంభవిల్లు
నని వచించుటయు నే నమ్మహాత్మునివచ, నము నమ్మికొని ప్రయాగమున కరిగి

గీ. భూసురుఁడు చెప్పినట్టులె మాస మెల్లఁ, జేసితిని స్నానములను దానసిద్ధి వినుము
త్రిదినములకు నఘక్షయం బొదవెఁ గల్గె, దేవతాత్వంబు మిగిలినదివసములకు. 2315

సీ. అటుమీఁద నే రజతాచలంబున కేఁగి, నివసించి శాస్త్రోక్తవిధి నటనుండు
మంత్రోక్తసుస్నానమహిమంబునను బూర్వ, జన్మవృత్తాంతసంస్మరణ మొదవ
నరుదెంచుచును బ్రతిహాయనంబును బ్రయాగ, కిమ్మునను మాఘమాసంబునందు
స్నానంబు గావించి చనుచుందు మరల రా, జతశైలమునకు నాచరిత మిదియె

ఆ. యింక నీచరిత్ర మెఱిఁగింపు మనవుడు, దైత్యుఁ డిట్టు లనియెఁ దల్లి నీవు
నాచరిత్రమును వినంగఁ గోరుట నార్త, జనుల నోముదాన వనుచుఁ దోఁచె. 2316

గీ. కాని దోఁ బాపి నైన నాగాథ పుణ్య, కాంత వగునీవు వినిన నేల కలుగుఁ గోర్కి
యింతకును నేను ధన్యుఁడ నీశ్వరునకుఁ, గరుణ నామీఁద నేఁటికిఁ గలిగె నేమొ.

గీ. అన్యవృత్తాంత మడుగుదు రాత్మగాథ, చెప్పుదురు చేయుదురు పరక్షేమములను
నెనయుదురు పుణ్యమును సాధుజనులు గాన, బడెడి నాలక్షణములు నీయెడల సాధ్వి.

క. తనదుఃఖముఁ దెలిపిన స, జ్జనులకు సుఖ మొదవు దుఃఖసంతప్తుఁడు గా
వున నాపాపచరిత్రము, వినుము వచించెదను నీకు విశదము గాఁగన్. 2319

—: కాశీబ్రాహ్మణవృత్తాంతకథనము :—

సీ. మును బ్రాహ్మణకులంబునను వారణాసిలోఁ, బ్రభవించితిని నేను బహ్వృచుఁడను
జదివితి వేదశాస్త్రము లన్నియును గాని, మత్పూర్వపాపకర్మమునఁ జేసి
కలిగె ధనాశ తత్కారణంబున క్షేత్ర, మనుశంక యించుకైనను లేక
దుర్దానములు పట్టఁ దొడఁగితిఁ దగ దని, పెద్ద లెల్లరును జెప్పినను వినక

ఆ. యట్లు గొంతకాల మార్జించి యార్జించి, ధనము భూమిలోన దాఁచిపెట్టి
తెలుపకుండఁగనె సతీసుతాదులకును, నుసురు విడిచినాఁడ నొక్కనాఁడు. 2320

ఆ. వారణాసిలోన వసియించువారలు, సలిపినను నశేషకలుషములను
నరకలోకమునకు నరుగరు గాని త, త్ఫలము గుడువకుండఁ దప్పి పోదు. 2321

గీ. సకలదేశంబులందును జలిపినట్టి, కలుషము నశించుఁ గాశిలోఁ గాశిలోన
నొనరించినకొల వజ్రలేపమంబు, నాకు దానను క్షుద్రజన్మములు గలిగె. 2322

గీ. గ్రద్దగను రెండుమార్లు వ్యాఘ్రముగ మూఁడు, మార్లు సర్పంబుగను రెండుమాఱులొక్క
మా ఱులూకంబుగను నొక్కమాఱు విద్వ, రాహముగఁ బుట్టి కడ కైతి రాక్షసుఁడను.

క. ఈగాథసజన్స్మరణాగాన, ఘోరగిరిద్వాష నార్చుకొనఁ జాలక కాం
తారములు దప్పించిచనిఁ, జేరితిఁ గ్రమముగఁ బహారశిఖరికిఁ బుడమన్. 2324

వ. ఈపురవస్థలంగోడ నిష్పాపినైన నాకు వెబ్బదియేనువేలవత్సరంబులు గడచె. 2325

గీ. ఎంతగా నీకుఁ జెప్పిననిం తవఱకుఁ, గానఁబడదాయె నించుక యేని గట్టు
మానుష విహీనవనస్థలనేని చెప్ప, నమ్ముమయ యథార్థముగఁ దెల్పినాఁడ నీకు. 2326

గీ. దైవయోగంబునఁ దలఁచ నీదర్శనంబు, ప్రాప్తమగుటను నేఁడు నాపాప మెల్ల
దగ్ధమైపోవు నసిరియధర్మార్థ మొదవ, నెల్ల కానున్నదియె తుద కీశ్వరాజ్ఞ. 2327

క. అతిచిత్రంబుగఁ బూర్వ, స్మృతి యిప్పుడు కలుగఁ జేసియఁ జేసితి నాదు
స్థితి యెల్ల గనిన నీ, హితదృష్టియె కారణముగ నే నూహింతున్. 2328

గీ. కాలమునఁ దీర్థము ఫలము లొసఁగఁజేయు, సాధుసంగము ఫలము దక్షణమ యిచ్చుఁ
గావునను దీర్థసంసేవకంటె సాధు, సంగమును జెప్పుదురు ప్రశస్తముగ బుధులు. 2329

గీ. సాధువులు గరుణించుదురు సర్వజనుల
హెచ్చుతగ్గులు మది గణియింపకుండ
క్షీరవారిధి తనలోని క్షీరధార
నిచ్చి హంసకు బకమునకు నీయకున్నె. 2330

సీ. అని పల్కి వందన మొనరించి కన్నీరు, స్రవియించుచుండ నేత్రములనుండి
తల వంచి ధ్యానించుచు నిలిచియుంటయుఁ గని, కాంచనమాలిని కరుణతోడ
దానవోత్తమ విషాదము నొందకుము నేఁడు, మంచికాలంబు ప్రాప్తించె నీకు
నని వచియించి నిజాంశుకాంచలమునఁ గ్రన్న, సలిలంబు వామహస్తమునఁ బిండి

గీ. దక్షిణకరంబునం గొని దానవునకు, దానవత్త్వవిముక్తికై ధారవోసె
నొకతపోమాసమందుఁ దా నొందినట్టి, స్నానఫలమునఁ ద్రిదినసస్నానఫలము. 2331

ఉ. అంత సురారి యాత్మవికృతాకృతి మాయఁగ దివ్యరూపమున్
వింతగఁ దాల్చి భానుఁ డన వెల్గుచు నాల్గుదెసల్ స్వదీప్తిచేఁ
గాంతి వహింపఁ గేల్మొగిచి కాంచనమాలినికిన్ మదంబ నే
సంతతమున్ సుఖించుటకుఁ జక్కనిమార్గ మనుగ్రహింపుమీ. 2332

వ. అని ప్రార్థించుటయుఁ గాంచనమాలిని సానుగ్రహంబుగా నాతని కిట్లనియె. 2333

సీ. ధర్మమార్గంబును దప్పివర్తిలకుము, విడుపు మహంబుద్ధి నొడలిపైని
క్షణభంగురంబుగా జగమును జూడుము, వైరాగ్యసాధవిహారి వగుము
పరకీయదోషముల్ ప్రకటింపకుము పర, స్తవము చేయకుము సత్యమును జెపుము
తలపెట్టకుము భూతములకు హింస నొనర్పఁ, జేయుము సాధుసంసేవనంబు

గీ. దారపుత్రాదిబంధుసంతతులయందుఁ, బరిహరింపుము మమతను హరిపదంబు
లాశ్రయింపుము పుణ్యతీర్థములందు స్నాన, మాచరింపుము సకలసౌఖ్యములఁ గొనుము.

క. అని యుపదేశించుటయును, [illegible]
మనమున నాతం డాయమ, యను [illegible]

గీ. అప్పు డరుదెంచి దేవకన్యకలు [illegible]
సృష్టి గురియించి యంతమె [illegible]

క. అంతటఁ గాంచనమాలిని, [illegible]
త్తాంతముఁ జెప్పుచు వారికి, స్వా[illegible] 2337

క. ఈకథ నాలించిన నిహ, లో[illegible]
నాకమున దేవతాత్వముఁ, [illegible] 2338

క. అని చెప్పుటయును నంతియు, [illegible]
బొనరించుచు మాఘములం, దొసరించి [illegible] 2339

ఆ. సర్వదానఫలము సర్వవ్రతఫలంబు, సర్వయజ్ఞ ఫలము [illegible]
మాఘమాసమందు మకరార్కుఁ డుండఁగ, [illegible] 2340

గీ. సత్యహీనులు పితృమాతృశాసకులును, బ్రహ్మ[illegible]
బతితులును జెందుదురు పావనతను మాఘ, [illegible]

సీ. అన్నదానము చేయునట్టివా రమృత[illegible]
స్వర్ణదానము చేయువారలు కూర్చుందు, [illegible]
వస్త్రదానము చేయువార లుందురు ప్రభా, [illegible]
గృహదాత లగువారు విహరింతురు పురంద, [illegible]

గీ. భూమిదానంబు గోదానమును నొసర్చు, వార లుందురు గోలోకవాసులగను
సర్వదానఫలంబు లొసంగఁ జాలు, మాఘమును గొల్చుటదివాఁడు మానవుండె. 2342

క. దానంబులు యజ్ఞంబులు, ధ్యానంబులు వ్రతములును సమాధులు మాఘ
స్నానసహస్రాంశంబున, కైనను బోలంగఁ జాల వారని చూపెన్. 2343

క. మానవుఁ డెంతటిధీరుం, డైనను సకలాఘశుద్ధి నచ్చుగ మాఘ
స్నానమునఁ బొందినట్టులు, కానఁగ లేఁ డితరపుణ్యకర్మంబులచేన్. 2344

క. నానాఘాద్రులు మాఘ, స్నానమున సమూలముగ వినాశము నొందున్
నానాకాష్ఠంబులు దీ, ప్తానలమునఁ జొచ్చి భస్మ మయ్యెడిభంగిన్. 2345

గీ. మాఘమున స్నాతు లగువారు మరల భువికి
దిగరు దివినుండి యెపు డేని దిగినయెడల
[illegible] సత్యసంధులు ప్రభూత
[illegible] నగుమహాప్రభువు లగుచు. 2346

క. త్రికరణ[illegible] లకంబు లన్నియును బాయుఁ దత్క్షణమున మ్మా
[illegible] లచ్యుతస్మరణమునఁ బోలెన్. 2347

క. జ్ఞానముచే నైనను స, జ్ఞానముచే నైన నరులు సలిపినయఘసం
తానము సర్వము మాఘ, స్నానముచే దగ్ధమగు నసందేహముగన్. 2348

—. గంధర్వకన్యావిప్రశాపకథాకథనము .—

ఆ. వినుము మానవేంద్ర విశదంబుగా ధర్మ, గర్భ యగుమహోక్కగాధ వినుతు
నది యశేషపాపహరణం బొనర్చెడి, నగ్నిగర్భ మైనయరణివోలె. 2349

వ. సుఖసంగీతుండును సుశీలుండును స్వరవేదియును జంద్రకాంతుండును సుప్రభుండును ననునేగురు గంధర్వులకు యథాక్రమంబుగాఁ బ్రమోహిని సుశీల సుస్వర సుతార చంద్రిక యనునేగురు పుత్రికలు గలరు. 2350

క. ఆకన్యలు విలసిల్లుదు, రాకారమునందు వయసునందును జనులన్
వాకులను నెపుడు చూచిన, నేకోదరలట్లు భేద మేర్పడ కుండన్. 2351

గీ. చంద్రికలువోలె నాహ్లాదజనిక లగుచుఁ, దారకలువోలె నుజ్జ్వలాకార లగుచుఁ
బద్మినులువోలె సౌగంధ్యభరిత లగుచు, నొప్పుచుండిరి యాకన్య లుర్వరేంద్ర.

క. తనరారఁగ నుదయద్యౌ, వనములు నవపల్లవములవలె నాసుదతుల్
జనలోచనపారణముం, బొనరించిరి మిగుల లతలువోలె నృపాలా. 2353

క. హేమపరిధానములచే, హేమాభరణములచేత హేమాభలచే
హేమసుమమాలికలచే, నామానిను లొప్పుచుండి రాశ్చర్యము గన్. 2354

క. ఆనళినముఖులు వీణా, గానంబునయందు వేణుగానమునందున్
దానమునందును స్వరసం, ధానమునందును విశారదలు భూపాలా. 2355

క. చెలువలకంఠస్వరములు
గలిగించును గోకిలప్రకాండంబులకున్
దలవంపులు గిలిగింతలు
గలిగించును నమృతమందుఁ గలమధురిమకున్. 2356

క. నృత్యమునఁ జిత్రలేఖన, కృత్యంబునఁ దాళవాద్యఖేలనమున వై
యాత్యము గలిగి దివౌక, స్స్తుత్యలుగా నుండి రావధూమణు లధిపా. 2357

క. జనకులు లాలింపఁగ నా, వనితలు ధనదాలయమున వర్తించిరి క్రీ
డనలాలస లగుచు సురాం, గనలకు మేల్బంతు లనెడిఖ్యాతి చెలంగన్. 2358

సీ. అటు లుండ వైశాఖమం దొక్కనాఁ డావ, ధూమణుల్ గుతుకంబుతోడఁ గూడి
యచ్ఛోద మనియెడిహ్రదమునకుం బోయి, యాహ్రదంబున స్నాన మాచరించి
ధరియించికొని క్షౌమపరిధానముల నాస్య, ములఁ గమ్మకస్తురిబొట్లు దాల్చి
మృత్తికచేత గౌరీదేవి నొనరించి, యాభరణముల నాయమకుఁ బెట్టి

గీ. స్ఫటికవైడూర్యమాణిక్యఘటిత మైన, తత్తటంబున నిలిపి యథావిధిగను
బత్తి చిత్తంబులం దిగురొత్తుచుండఁ, బూజ సేసిరి బంగరుపూలతోడ. 2359

క. కలకండములును దాడిమ, ఫలములు ద్రాక్షయు రసాలఫలములుఁ గిసమి
ఫలములును నివేదించిరి, కలకంఠులు హర్ష మొదవఁ గాతిథ్యయునికిన్. 2360

క. నృత్తంబులు సలిపిరి నిజ, చిత్తంబులు దేవతావశీకృతిపటులు గా
న త్తరుణీతిలకంబులు, తత్తాతకతక్క-తక్క-త్తై తక యనుచున్. 2361

క. పాటలు పాడిరి వీణలు, మీటుచు గాంధర్వవిద్య మేసులకోసు
చ్చోటికి వచ్చెనొ యనియెడి, సూటిగి నాచెలులు లేనెసోసలు గురియన్. 2362

క. అటు లాచెలు లగజకు ను, త్కటహర్షము గోష్ఠిఁ జేసి తైగనిధ్ధియు సు
తట నవ్యోదసరోవర, తటమునఁ గూర్చుండి రగ్గతరుణామునామన్. 2363

సీ. ఆజానులంబిబాహార్గళంబులవాఁడు, పంబైనవక్షస్స్థలంబువాఁడు
ముచ్చుట్లు చుట్టినముంజి దాల్చినవాఁడు, హరిణాజినో త్తరీయంబువాఁడు
మీనుమీసమునుద్ది యైనజందెమువాఁడు, శిఖయు దండంబును జెలఁగువాఁడు
తెలిదమ్మిఱేకులఁ దెగడుకన్నులవాఁడు, సోముబింబము నోముమోమువాఁడు

గీ. కుసుమశరుఁ డనుభ్రాంతిని గొలుపువాఁడు, బ్రహ్మచర్యవ్రతంబునఁ బరగువాఁడు
తరుణతాభరుఁ డొకధరామరుఁడు వచ్చె, నటకు సూర్యాహ్నికస్నాన మాచరింప.

క. అరుదెంచినయాబ్రాహ్మణ, వరునకు దృక్క-వలయముల వారలు గావిం
చిరి యతిథిపూజ యదియే, తరుణం బని మరుఁడు శరముఁ దాలిచి వింటన్.

క. ప్రహరించె నాలతాంగులఁ, గహకహ నవ్వుచును వేటకాఁడు హరిణులన్
బ్రహరించినట్లు లెదలను, దహతహ వొడమంగ నానితంబినులంతన్. 2366

క. నవమన్మథవిగ్రహుఁ డితఁ, డెవఁడొకొ మెప్పుడేని చూచి యెఱుఁగము మన మీ
భువనములలోన వీనికి, సవతుగ నిలువంగఁ దగినసౌందర్యనిధిన్. 2367

సీ. భావింతమా పంచబాణునిఁగా వీని, రతిఁ బాసియుండఁగా నతని కేల
యనుకొందమా దస్రులం దొక్క-నిఁగ వీని, యుగచారు లొకఁడుగా నుండు టెట్లు
కనుఁగొందుమా పారికాంక్షిసూతిగ వీనిఁ, దాపసు లేడ నీరూప మేడఁ
దలఁతుమా భూమీంద్రతనుజన్మునిఁగ వీని, రాజుల కీబ్రహ్మతేజ మేడఁ

గీ. గాఁడు యక్షుఁడు సిద్ధుఁడు గాఁడు కామ, రూపుఁడును గాఁడు విద్యాధరుండు గాఁడు
కాఁడు గంధర్వుఁడును నిట్టికాంతి వడయఁ, గలుగుదురె వారు శతజన్మములకు నైన.

క. చతురాననుండు మనకొఱ, కితనిన్ సృజియించి పంపెనేమొ కాదేన్
క్షితిభృత్కన్యక యస్మ, త్కృతసేవకు మెచ్చి పతిగ నిచ్చెనొ వీనిన్. 2369

క. నేను వరించెద వీనిని, నేను వరించెదను వీని నేను వరింతున్
వీని ననుచు నాయెగురు, చానలు గావించు చుండ సంభాషణముల్. 2370

శా. ఆకన్యల్ [illegible] వీడి వాకొన్నెడివ్యాహారంబు లాబ్రాహ్మణుం
డాకర్ణించి [illegible] మన్మథుం డిట్లు తర్కించె మ్మ

ల్లోనం [illegible] తిరుగుచు [illegible] గొనియున్న నా స్తబము
లోకేశుఁ డన [illegible] హారములను లోనై ప్రవర్తింపఁగన్. 2371

ఉ. ఏమి ప్రయోజనంబు గల దింతటి సత్త్వము గల్గియుండినన్
గామిని [illegible] తన్వగి యూఘుసాయక
ప్రోగుముచేత [illegible] ప్రహరింప వేనిచే
లో [illegible] నిల్చియుండెడిన్. 2372

ఉ. ఎంతటివానికైనే [illegible] నంతటివానికైనే
యంతటివానికైనే ధృతియు నన్వయగౌరవ మంతవానికైనే
యంతటివానికైనే జపములు [illegible] లంతవానికైనే
యెంతటివానికైనఁ గామినులయు [illegible] మత్తుఁగొల్పదో. 2373

ఉ. కన్యలకోలి [illegible] ప్రథము [illegible] నై
వన్యములన్ భుజించుచును వర్తిలు చుండెడినన్ని యట్టి లీ
కన్యలవన్నచిన్నలు వికల్పములోఁ బడి ద్రోయు చుండ సా
మాన్యుల నెల్ల నింక గృహస్థసదాసులఁ జేయకుండునే. 2374

క. మలమూత్రమాంసరక్తా, దులచేతను నిండి వివిధదుర్వాసనలున్
గలిగినపడఁతులమేనులు, వలపులు గల వనుచుఁ దలఁచి వలతురు మూఢుల్ 2375

క. క్రూరము లగుసర్పంబులు, నారీమణు లంచు బుధు లనంగను విందున్
వీరలు నాచెంగటికిన్, జేరక మునుపే గృహంబు చేరఁగ వలయున్. 2376

క. అని యెంచి యిరువఁ [illegible] లు, తనచెంతకు రాకమునుపె ధరణీసురనం
దనుఁడు మనోజవమునఁ బో, యెను గనఁబడకుండ నమ్మృగేక్షణ లంతన్. 2377

క. ఎక్కడ నాప్రాణేశ్వరుఁ, డెక్కడ నాహృదయచోరుఁ డెక్కడ నావాఁ
డెక్కడ నానిధి యని తా, మక్కడనక్కడను జూచి మాతవాంఛిత లై. 2378

క. కాననములు దారుణదా, వానలమున భగ్గుభగ్గు మనుచందమునన్
మానసములు ఘోరవిరహా, గానలసందీపితంబు లగు చుండంగన్. 2379

క. హరిణులచందంబునఁ గా, తరలోచన లగుచుఁ జూడ దశదిశలును నా
తరుణులకు శూన్యములుగాఁ, బరగుటయును దోడఁగి రిట్లు పరితాపింపన్. 2380

క. కనులకుఁ గనఁబడు చుండియుఁ, గనఁబడ వీ వెంతమాయకాఁడవొ నాధా
నిను వలచియున్నకన్యల, ననాథలను జేయ నీకు న్యాయం బగునే. 2381

గీ. ఏల మామీఁద నీయింద్రజాలబలము, చూపెదవు ముగ్ధలము మేము సుందరాంగ
కానఁబడు మొక్కసారి మాకనులయెదుటఁ, బ్రథమకబళము మక్షికాపాత మౌర.

గీ. ఏల రావింప మ మ్మిట కేల ప్రియునిఁ, గానఁబడుపంగ నడుమ విఘ్నంబు సలుప
నేల ధాతకుఁ గ్రీడ మార్జాలమునకు, మూషికములకుఁ బ్రాణసంశోషణంబు. 2383

సీ. నీమానసమునకు నిలుకడయో లేదొ, నూపురాంచ నీకు సమ్మతమయ్యెఁగా
చిత్తంబులోనికిఁ జేర నేర్చితి వేమొ, చేరి యీపాలకు వానేమొ
యపరాధములు లేనియబలామణుల నేచ, నెఱిఁగియుఁ బరితుణుఁ డైతి వేమొ
క్రూరాత్ముఁడవొ సుందరులమానధనమును, దస్కరించెడి మోసకారివొ
గీ. మాయ లెఱిఁగినవాఁడవో మాంత్రికుఁడవొ
మమత లేనట్టివాఁడవో మముఁ బరీక్ష
సలుపఁ దలపెట్టితివొ కార్యసాధకుఁడవొ
పలుకు మొకమాట నాథ నీ పెడఁ జనోట. 2384

క. మాకడకు నీవు రామికి, నేకారణమైన నుండ నేని మహాత్మ
నీకడకు మేమె వత్తుము, కైకొనినచో ప్రేమల మముఁ గాఁచియు చట్టన్. 2385

క. నీవు గినంబడ కుండిన, జీవనము మేము నిల్పఁ జేకొనునాస్
జీవితము జీవించిన, నీవె కదా మాకు జీవితేశుఁడ వింకన్. 2386

క. విని మామొఱ కృపతో ద, ర్శన మీయుము మరల నొక్క-సారి మహాత్మా
కనుఁగొనరు గాదె యుత్తము, లనఁ దగియెడువార లొకరి యాటములన్. 2387

క. అని యీవిధమున నాయం, గనలు పరితపించి యతఁడు గనఁబడునేమో
యని కొంతకాల మచటనె, కను చుండిరి జనలు కనులు కాయలు గాయన్. 2388

వ. అట్లు లెంతకాలంబు నిరీక్షించినను బ్రియుండగు రాముంజేసి మిగుల విషాదంబు నొంది పితృభయం బుత్తలపాటుగొలుప నెట్ట కేలకు నించుక ధైర్యం బవలంబించి యక్కన్యామణులు నిజగృహంబులకుం జనిరి. 2389

క. చనుదెంచినయక్కన్యలఁ, గనుఁగొని తజ్జనను లేల కాలాత్యయ మా
యెనొ బిడ్డలార తెలుపుఁడు, చనుదేరఁగ మీరు నేఁడు సదనంబులకున్. 2390

క. మఱియును మేనులు వాడిన, తెఱఁగునఁ గనఁబడుట కేమి తెఱఁగో మాకో
నెఱిఁగింపుఁడు తల్లులకడ, మఱుఁ గేటికి బిడ్డలకుఁ గుమారికలారా. 2391

క. అనవుడు ముగ్ధలు గావునఁ, బెనఁగొనినత్రపాభరంబు పెంపున లోగు
ట్టును బయలు పెట్టఁ జాలక, జననుల కిట్లనిరి పూర్ణచంద్రనిభాస్యల్. 2392

ఆ. అతికుతూహలమున నచ్ఛోదసరసునఁ, గిన్నరులును మేముఁ గ్రీడలాడు
కొనుచు నుండఁ బ్రొద్దు కనఁబడ కుండంగఁ, జనియె నేమి చెప్ప జననులార. 2393

ఆ. ఇటనె ప్రొద్దు గ్రుంకె నిఁక మన మొకత్రుటి, నిల్లు చేరఁగలుగు టెట్టు లనుచు
నలసి సొలసి రాఁగ నాయాస మొదవెను, దనువులకును గ్లాని దానఁ గలిగె. 2394

క. మ్లానతచేఁ గాఁబోలును, మేనులకుం దాప మొదవె మే మోరువ మి
దాని కనుచుఁ దొడఁగిరి హిమ, భానుప్రస్తరధరిత్రిఁ బండుకొనంగన్. 2395

క. చిలుకలకుఁ జదువు చెప్పరు, పలికింపరు శారికలను బర్హిణముల కా
టలు [illegible] నూపురములఁ, దిలకింపరు సారసముల దిద్దరు వారల్. 2396

క. ఆరామ[illegible] వను, [illegible] గిరి[illegible] బున నే
పారు[illegible], [illegible] వహ్ని[illegible]ల్పము లారయఁ. 2397

క. పిలివినటు [illegible], [illegible] బంధు[illegible] బలికెం[illegible] వీ
[illegible]లను [illegible] పరు [illegible], [illegible] చేతి [illegible]పాటలం[illegible]. 2398

క. [illegible] యోగము లను [illegible], [illegible] నానాగ్ర దేశవిస్ఫూర్జితవృ
ష్టులను [illegible], [illegible] త్రిమునిగ త్ర్యంతరలును నగుటచేఁ. 2399

వ. [illegible]. 2400

సీ. [illegible] పుష్పకారు [illegible], [illegible]వాతెజిరత్న సదనసు[illegible]
[illegible] పుష్పకారు [illegible], లాగు వీచెడిగవాక్షంబులందు
[illegible] పుష్పకారు [illegible] నా, సాగింపు జలయంత్రభవనమందు
[illegible] పుష్పకారు [illegible]సారంబు, ప్రసరించుసౌధోర్ధ్వభాగమునందు

గీ. [illegible], సప్త[illegible] బై నవాన్నపంచు
శీతలాంభోజనమ్ముల చేతఁ [illegible], ముసరుకొని తాప మూలంగ [illegible]చుండ.

క. ఈరీతిని [illegible], నారాతిరి యెల్లఁ గడపె యరుణుఁడు ప్రాక్ఛై
లాగ్రముఁ [illegible] ప్రబలిన, వారల మని తలఁచికొనుచు వారలు వేడ్కఁ. 2402

క. జననీజనకులగుణ్యస్థా, ననుమతిగొని పుణ్యమట్లు లవ్యోదసర
స్సునకుం జని [illegible], జనము ప్రబోధించు చుం హసమయమునందుఁ. 2403

క. మును పటివలె స్నానంబును, నొనరింపఁగ విప్రసూతియును నచ్ఛోదం
బునకుం జనుదేర నాతనిఁ, గనుఁగొని యక్కన్య లమితకౌతుక మొదవఁ. 2404

క. ఇనదర్శనంబునను బ, ద్మినులు ప్రకాశించినట్లు దీపించిరి నె
మ్మనముల కిం పొలయఁగఁ బో, యినయర్థము మరల దొరకె నే మని చెప్పఁ.

గీ. అట్టు లాకన్యకామణు లలరి మరలఁ, బోవునో యేమొ యతఁ డనుబుద్ధి వొడమఁ
దత్క్షణమ యేఁగి తిత్సన్నిధానమునకు, నతనిచుట్టును బరివేషమట్లు నిలిచి. 2406

ఆ. హావభావములు బయల్పఱచుచు నాథ, నిను వరించినట్టివనజముఖుల
వదలిపోదు వనుచు మది నెంచ మైతిమి, యబల లన్న నంత యలుచె నీకు. 2407

ఆ. నిన్న నిచట నిన్నుఁ గన్నది మొదలుగా, విషమశరుఁడు మమ్ము వెతలఁ గుడుపు
చున్నవాఁడు బ్రతికి యున్నవారము నేఁడు, నిన్ను మరలఁ గాంతు మన్నయాస.

గీ. ఇచ్చటికి నేఁడు రాకున్న యెడల నీవు, కన్యకాసంహననపాతకంబు చుట్టు
ముట్టుకొని ముప్పతిప్పలు పెట్టి యుండు, నిప్పటికి నిన్నుఁ బలుమాట లేటి కింక.

క. తీఁగెలవలెఁ గౌగిళ్లను,
నూఁగించెడిచిగురుఁబోఁడు లుండఁగఁ జెంతన్
ద్రోఁగంట నైనఁ జూడక,
వేఁగునొకో యెంతకఠినహృదయుం డైనన్. 2410

క. నిన్నుఁ జనినట్లు చనుటయు, నెన్నఁగ [illegible]
యున్నారము నీవే పతి, వన్నారము మమ్ము గ్రహియింపుము [illegible]. 2411

చ. అనుటయు సాధ్వి [illegible]
వనజదళాక్షులార ప్రియవాక్యము లిట్టివి [illegible]
ద్యను గ్రహియించుకొంచుఁ బ్రహ్మచర్యాశ్రమధర్మ[illegible] వ్రతం
బునఁ జరియించునే [illegible]. 2412

వ. ఏయాశ్రమంబున కేధర్మంబు విహితంబై [illegible] డగువాఁడు రక్షింప
వలయుఁ గాన నీవివాహంబు నాకనుచితంబు [illegible]
వధూమణులు [illegible] ని పల్కిరి. 2413

గీ. ధర్మమునఁ జేసి యర్థ మర్థమునఁ జేసి, కామమును గామమునఁ జేసి కలుగు సౌఖ్య
మని వచింతురు పండితు లట్టికామ, మిప్పుడు నీ [illegible] చెప్ప. 2414

క. ఆకామ మనుభవింపుము, సాఫల్యంబుగను మంచిసమయం బిది భూ
నాకం బనఁ దగునిచ్చో, నేకాంతసుఖంబు గలుగునే [illegible]. 2415

వ. అనుటయు నాకన్యామణులకు బ్రహ్మచారి యిట్లనియె. 2416

గీ. అబలలార చతుర్వర్గమందు మొదటి, దైన ధర్మంబు [illegible] తవలనె కా
కామ మర్థంబు మోక్షంబు గలుగఁజేయు, స్వస్వఫలములఁ దెలియన్న సమయఁ జేయు.

గీ. ఆసమయంబున నుద్వాహమాడ నెట్లు, లనుమతింపఁగఁ దగు బ్రతినైన నాకుఁ
గార్యకాలం బెఱుంగనికర్త కార్య, ఫలము నొందుట యెపుడు లేని కలుగఁగలదె.

క. అని వచియించుటయును న, వ్వనజాక్షులు పలికి రిట్లు వానికి ద్విజనం
దనుఁడవు సకలజ్ఞుండవు, చనునే నీ కిట్టిమూర్ఖసంభాషణముల్. 2419

క. వనితారత్నంబును నిధి, యును సిద్ధౌషధము సిద్ధియును సిద్ధరసం
బును మంత్రమును రసాయన, మును నబ్బిన సేవనీయములు ప్రాజ్ఞులకున్. 2420

ఆ. దైవవశముచేతఁ దాను గావించిన, చేత సిద్ధవడసి శీఘ్రముగను
ఫలము నీయనున్నపట్టున దానికి, విముఖభావ మొందు వెఱ్ఱి గలఁడె. 2421

క. ఏల యుపేక్ష యొనర్చెద, వాలస్యమువలన నమృత మైనను విష మౌఁ
జాలును నిఁక నీనయపరి, శీలన మేగురువు చదువు చెప్పెనొ నీకున్. 2422

క. కొనఁదగు స్వర్ణమును మలం, బున నైనను సుధను గరళమున నైనను నీ
చునివలన నైన సద్వి, ద్యను దుష్కులమునను నైన నబలామణులన్. 2423

క. అనురాగము రూపము యౌ, వనమును గులజన్మశుద్ధి వాఙ్మాధుర్యం
బును గలిగి స్వయముగ వరిం, చినకన్యారత్నములఁ ద్యజింతురె ప్రాజ్ఞుల్. 2424

గీ. ఏడ సురసుందరులము మే మేడ నీవు, తాపసుండవు మనకు సంధాన మేడ
[illegible]టంబుల ఘటియించు బ్రహ్మ హీనుఁ డోకఁడె, పండితుఁడవు గాక యితరుఁడు పండితుండె

క. కావున నీ విప్పుడు మమ్ముం, గ్రన్నన మన్నించుటయే సుమ్ము గాంధర్వవిధిన్
జీవితము విట్టులైనను, నావృత్తి నాప్రియుం డంగనల కిట్లనియెన్. 2426

క. ధర్మఘను లైనపురుషులు, ధర్మంబును బరిత్యజింపఁ దలఁపరు సుమ్మీ
ధర్మేతర మగునుపాయము, కర్మము నా కేల చాలుఁ గదలుం డింకన్. 2427

క. [illegible] బలుకుచు, యును సుస్వరయును సుశీలయును బాహుయుగం
బును [illegible] ప్రమోదిని, యును బట్టి రతండు గదల కుండెనుభంగిన్. 2428

క. చుంబించెను [illegible] న, [illegible] గట్టిగ సూత్రార గౌఁగిటఁ జేర్చెన్
[illegible] నాఁటుచునుండన్. 2429

ఉ. [illegible] నావసుధామరసూతి కన్నులన్
[illegible] పిశాచములెల్ల న
న్నిప్పుగిదిం [illegible] పిశాచదేహపముల్
తప్పక [illegible] వారలు వీడి [illegible]. 2430

క. [illegible], [illegible] విప్రనందన నిర్మా
యికులైన దేవతలు, [illegible] చినాఁడవు తగునే. 2431

క. నై కొని నిను భర్తగఁ బ్రదిసి, [illegible]పతిభోగములను నొందింపఁగ లో
నాకాంక్షించినమాకున్, జేకూర్చితి విట్టిచేటు శ్రేయమె నీకున్. 2432

క. ఇంతిటిరసికుఁడ వని మా, స్వాంతములఁ దలంచియున్నఁ జనుదెంతుమె నీ
చెంతకు వలచిన కాంతల, నెంతటిధర్మజ్ఞుఁ డైన నిటు చేయు నొకో. 2433

క. ధర్మకృతాంతుండవు నీ, ధర్మజ్ఞత జెలిసె నేమి తప్పని మా కీ
కర్మము మెడఁ గట్టితి నీ, కర్మము నినుఁ గట్టికుడుపక యె పోవు నొకో. 2434

క. అనురాగముతో నుండెడి, జనులయెడను భక్తులైనజనులయెడ సుహృ
జ్జనులయెడన్ ద్రోహము చే, సినసరులకు నిహము పరముఁ జెడు నంద్రు బుధుల్.

ఆ. కాన నీవు గూడఁ గమ్ము పిశాచమ, వంచు శాప మిచ్చి రతని కంత
నాఱుగురకుఁ గూడ నపుడె పైశాచరూ, పములు ప్రాప్తమయ్యెఁ బార్థివేంద్ర.

ఉ. అంతట వార లాఱువురు నాఁకలి కేడ్చుచుఁ దత్సరోవర
ప్రాంతములం జరించుచును రాతిరియుం బవలున్ మనంబులన్
జింతిలుచుండి రే మనుచుఁ జెప్పుదు దేవత లేని తప్పుగా
వింతు మనంగరా దనుభవింపక తప్పవు పూర్వకర్మముల్. 2437

క. ఏకాలమునకు నేస్థితి, చేకూరఁగ వలెనొ తాము చేసినపనికిన్
జేకూరితీఱు నాస్థితి, యాకాలంబునకు నెల్లయసుధారులకున్. 2438

క. తమచేసినపుణ్యాపు, ణ్యము లనివార్యములు గాఁగ నాత్మచ్ఛాయా
క్రమమునను నంటి నరులకు, సమ్మకూరఁగఁజేయు మోదసంతాపములన్. 2439

వ. ఇది యిట్లు [illegible] తజ్జనసీజనకులు [illegible]. 2440

క. పురములు వనములు గిరులును, [illegible]
దిరుగం బొచ్చిరి దైవము, [illegible]. 2441

క. ఆటలు [illegible] సే
యుట కాయ [illegible]. 2442

ఆ. ఆపురాపు [illegible]
యును దదీయ తేజమునకు భయ [illegible]. 2443

క. మును చేసినసుకృతముచే, [illegible]
చెను సాష్టాంగములను నే, [illegible]. 2444

వ. ఆసమయంబున వేదనిధి [illegible] తప్త
మానసుండై బహుదేశంబులు తిరిగి తిరిగి [illegible] విచా
రించుచుం దుదకు దైవికంబుగా [illegible] లోమ
శమహామునిం గాంచి నమస్కరించి తదనుజ్ఞం [illegible] నివేదింపఁ
దత్సమీపంబున నుపవిష్టుం డయ్యె. 2445

ఆ. అపుడు ద్విజపిశాచ మానసంబున [illegible] గింప [illegible]
గరము లొగ్గి మౌనిపురుహూతునకు నిట్లు, లనిరి [illegible]. 2446

క. ఏదియొ మాకు మహాభా, గ్యోదయము [illegible]
కా దేని సంఘటిల్లునె, [illegible]. 2447

గీ. సతము గంగాదితీర్థరాజములయందు, స్నానములు సేయు [illegible]
తుణము సమకూరినను సాధుసంగమంబు, [illegible]. 2448

గీ. స్వామి మహనీయు లగువారిసంగమంబు, కలుగఁ జేయు దృష్టాదృష్టఫలము [illegible]
సకలజాడ్యాపహారియు స్వర్గదమును, నాంతరతిమిరాపహారియు నగుటఁ జేసి. 2449

క. మునివర నే విప్రుఁడ వే, దనిధిసుతుండ నగ్నిశాభిధానుఁడ వీరల్
తనయులు గంధర్వులకుఁ, మును మే మన్యోన్యశాపముల నైతి మిటుల్. 2450

క. అది మొదలు నేటివఱ కీ, బ్రహ్మదముదరికి దిక్కు లేక యల్లాడుచు లో
నొదవినయాఁకటి నెల్లున, నదవద లై యున్నవార మతిసీచదశకు. 2451

గీ. ఇంతలో మీరు కన్నులయెదుట మాకుఁ, గానఁబడితిరి దైవయోగంబువలన
నేటితో మావిపత్తు లన్నియును దీఱె, భానుఁ డుదయింపఁ జీకట్లు కానఁబడునె.

క. అనవుడుఁ గటకటఁబడి వే, దనిధి విషాదాశ్రుధార తననయనయుగం
బుననుండి కాఱు చుండఁగఁ, గనుఁగొని లోమశుని మెల్లఁగా ని ట్లనియెన్. 2453

చ. మునివర వీఁడు నాసుతుండు ము న్నిటకుఁ జనుదెంచి స్నానముం
[illegible] పంతటనె పోయెఁ గనంబడకుండ దానిచే

[illegible] దేశదేశముల్
వనములు [illegible] గంగ [illegible]. 2454

క. [illegible] మాత్మజభిక్ష
భూ[illegible] మాసనత్వర్తనుండ. 2455

క. అని [illegible] లోమశ, మునివరుండు కృపార్ద్రచిత్తమున నాద్విజునిం
[illegible] మది శమియింపఁ. 2456

క. [illegible] విన [illegible] బొదవఁ
[illegible] గావు శాపవిహాసన్ను[illegible]బుల్. 2457

క. [illegible] బొందును గాని
[illegible] ఫలకం [illegible]. 2458

గీ. [illegible] గలవు, గాని ప్రబలంబు [illegible] లుసములను
[illegible], నని పయోరుహాస [illegible] మున్న.

వ. మాఘ[illegible] హిమవత్ప్రభృత్తీర్థంబులు సర్వ పాపప్రణాశ[illegible] బదరీవనంబు సర్వపుణ్యాసర్వకామ ఫలంబును [illegible] రుద్రలోకప్రాప్తియును యమునానది సూర్యలోకప్రాప్తియును సరస్వతీనది బ్రహ్మలోకప్రాప్తియును [illegible] సర్వోత్తమఫలంబును నైమిశంబు [illegible] బ్రహ్మసాన్నిధ్యంబును [illegible] మహేంద్ర లోకంబును [illegible] యోగసిద్ధియును [illegible] రుద్రగణత్వంబును దేవకీనది దేవ[illegible] దేహంబును గోమతి [illegible] హేమకూటంబును మహాకాలంబును నోంకారంబును [illegible] నీలకంఠ[illegible] రుద్రలోకావాప్తియును సరయువును గండకియును సింధువును చంద్రభాగయును కౌశికియును దాసియును గోదావరియును భీమయును బయోష్ణియును కృష్ణవేణియును గావేరియును తుంగభద్రయును దదితరసముద్రయా[illegible] నానాకల్మషనాశంబును స్వర్గవాసంబును సర్వనదీ సంగమంబులు సర్వకామావాప్తియును బ్రయాగత్రివేణీతోయంబు సర్వపాపశాప విమోచనంబును సర్వపుణ్యఫలంబునుం బ్రసాదించు. 2460

గీ. కావునఁ బ్రయాగమందు మాఘమున నెపుడు,మాఘ నవగాహనంబు సంప్రాప్త మగునొ
యని సురలు కోరు చుందు రవ్వాహము దివిని, నది సకలఫలదానసమర్థ మగుట.

గీ. బ్రహ్మహత్యాదిఘోరపాపములు గూడ, దగ్ధ మగును బ్రయాగతీర్థంబునందు
స్నాన మొనరించి రేని దినత్రయంబు, మాఘమాసంబునను వేయి మాట లేల. 2462

గీ. క్రతువులను దానములను దీర్థముల నొక్క, ప్రక్కను బ్రయాగమాఘము నొక్కప్రక్క
నుంచి తులఁ దూఁప మున్ను విరించి ముల్లు, వంగెను బ్రయాగమాఘమువైపునంద.

క. వాతాంబుపర్ణభుక్తుల, చేత సరణ్యమునఁ దపముచేసెడివాని
వ్రాతము ప్రయాగమాఘ, స్నాతులకుం గలుగుసుగతి చాలదు చెందఁ 2464

గీ. రాజసూయాశ్వమేధాధ్వరములకంటె, [illegible]
మాసమజ్జనమును వీడు మానవుండు, స్వర్గగతినిక [illegible]. 2465

—. వీరసేనభద్రవృత్తాంతకథనము :—

సీ. విను మొకయితిహాసమును వచించెద నీకుఁ, బూర్వమున [illegible] నొకండు
వీరసేనుం డనువిభుఁడు [illegible] మాలవ, వసుధాధినాథుఁడు [illegible]
నాతఁడు షోడశమహా[illegible]గముల్, రాజసూయాశ్వమేధాదులను [illegible]
ధనరాసులను గోవ్రజంబును సువర్ణంబును, బుధుల కొసగి నిచ్చి [illegible]
ఆ. స్వర్ణయూపములను స్థాపించి నర్మదా, తీరమున [illegible] పేరు [illegible]
నాపురంబునందు [illegible], సవనిసురుఁడు [illegible].
సీ. ఆబ్రాహ్మణుండను బ్రాహ్మణధర్మములు [illegible], [illegible] స్వ[illegible]దయుగను
జలుపరానికార్యములు చేయు చుండెను గాని, జనులు [illegible]
వీరసేనునకుఁ దద్విషయము [illegible], ధర్మజ్ఞుఁ [illegible]
వెడలఁగొట్టించె నావిప్రుని బురినుండి, యనుచితి బగుట బ్రాహ్మణ[illegible]
గీ. భద్రకుం డంతటను బరిభ్రష్టుఁ డగుచుఁ, దిరిగి [illegible]ములను [illegible]
గలసి యొక్కొ ప్రయాగమునకుఁ జేరి, త్రిదినసంగమున మాఘమున [illegible].
గీ. స్నానమాత్రంబుచేతనె సకలపాత, కములు [illegible] మరల స్వగ్రామమునకు
వచ్చి మఱునాఁడె మరణించె స్వర్గ్రహమందు, న[illegible] బ్రమంగె వీరసేనాధిపుఁడును.
సీ. ఒకనాఁడు నేను [illegible]ముగా స్వర్గంబు, నకుఁ బోయి యమరనాయకునిఁ గూడ
భాషించు చుండంగ భద్రకుండను నీర, సేనుండు దివ్యవిమానములను
నధివసించి నవామరాధీశ్వరులో నాఁగ, దివ్యదేహములతోఁ దేజరిలుచు
నరుగుదెంచి సుధర్మయందుఁ గూర్చుండంగ, నాశ్చర్య మొంది నే నాత్మలోన
గీ. ధ్యానదృష్టిని [illegible] గానఁబడియె, వీరసేనకృతానేకభూరిపుణ్య
కార్యములకుఁ బ్రయాగమాఘకృతభద్ర, కాప్లవంబునకును సమ మైనఫలము.
గీ. విప్ర త్రింశద్ధనుర్వ్యాప్తతప్రయాగ, గాంగయామునసలిలసంగమున మాఘ
మాసమజ్జన మొనరించుమనుజుఁ డొకఁడె, పడఁడు దివినుండి పరు లెల్లఁ బడెడివార.
గీ. ఎవరు మాఘంబునను స్పృశియింపఁగలరొ, యసితసితతోయమును ధన్యు లనఁగ వారె
బ్రహ్మహత్యాదిఘోరపాపఘ్ను లనఁగ, వారలను స్పృశియిండెడివారె చూవె.
గీ. వినుఁడు మీ రెల్లవారును విశదముగను, వినిచెదఁ బిశాచమోచన మనెడిపూర్వ
చరితమును దీని విన్నఁ బిశాచములకు, నచిరకాలంబుననె కల్గు నాత్మముక్తి. 2472

—. దేవద్యుతివృత్తాంతకథనము :—

గీ. వసుధలోన లక్షప్రస్రవణవనంబు, నందు సారస్వతతటంబునందు నొక్క—
యాశ్రమమున దేవద్యుతి యనఁగ నొక్క, బ్రాహ్మణుం డుండె మును వేదపారగుండు.

క. ఆతఁడు [illegible] రసనా, పతి యిచ్చినవరములన భ్రమనించినన
తృప్తుఁడు [illegible] వ[illegible], [illegible] వెడలఁబుచ్చి సాగె దినంబుల్. 2474

గీ. [illegible] పదములు సతఁడు గడపి, హాయనసహస్రమును నొకక్క-హరిదినంబు
[illegible] [illegible] జేసి హరిసపర్య, సలుపఁ దొడఁగెను విష్ణుసంస్తవము నిట్లు.

—: యో గి సా ర స్త వ ము :—

సీ. స్తుతియును [illegible] స్తోత్రయు సకలంబు, నీవె కావున శౌరి నిన్ను నేను
[illegible] [illegible] [illegible], యైనను హృదం బుగట భక్తి
[illegible] [illegible] శ్రుతు లన్నియును భవ, న్నిశ్వాస మగుటను నీకు దీన
[illegible] [illegible] సర్వేశ్వర [illegible], లనుకొని యు[illegible]పు మట్టు లేల

గీ. [illegible] [illegible] వాని వేద, వాగతీతుని నిన్ను నావంటివాఁడు
[illegible] [illegible] [illegible] [illegible], పంకజాక్షభక్త్యున్మాదపరవశులకు. 2476

సీ. [illegible] [illegible] [illegible] నీవె, సర్వకారణ మీవె స్రష్ట వీవె
ధర్మం బు నీవె శబ్దబ్రహ్మమును నీవె, సత్యంబు నీవె ప్రజ్ఞాన మీవె
[illegible] నీవె [illegible]ము నీవె, సౌఖ్యసంచయమనీషయును నీవె
నీ [illegible] నిద్రించెదవు నీవె, తనుభావమున మేలుకొనెద వీవె

గీ. పురుషుఁ [illegible] పుత్రాదిభూరినామ, ధేయములచేతఁ బొల్చెడిచాయ నీవె
హరిహరపురించి శైలవృక్షాద్యనంత, నామముల నెల్లు చుందువు నళిననాభ.

గీ. సచ్చిదానందమయముగా జగములందు, భాసిలుచు నుండునట్టిరూపంబు నీవె
యత్పరిజ్ఞానమున సంశయములు గర్మ, ములును బాయునో యాదివ్యమూర్తి నీవె.

క. కానంగరాదు లేశం, బేనియు నీకంటె భిన్న మీశ్వర యెందున్
గానిచిన నీవె సర్వము, నానాత్వము మూఢకల్పనయె యంద్రు బుధుల్. 2479

గీ. ఖగము ఖసమను ఖంబు హృత్ఖగము ఖాది
ఖాధికము ఖక్రియమునునై ఖాది నెల్ల
ననుభవించి తదంతంబునను ఖమూర్తి
యగుచుఁ దేజరిలెడిపరమాత్మ వీవె. 2480

గీ. ఆదిమధ్యాంతవిరహిత మప్రమేయ, మణువుకంటెను నణు వధికాధికంబు
నిర్గుణము నిర్వికారము నిర్వికల్ప, మఖిలమయమును నైన బ్రహ్మంబు నీవె. 2481

సీ. సర్వభూతములందు సద్రూపముగ నుండు, నట్టివానిఁగ యోగులైనవారు
ధ్యానించు చుందురో వేని నెవ్వని నహం, బ్రహ్మాస్మి యనుచును బ్రహ్మవిదులు
భావించు చుందురో పరతత్త్వముగ నెంచి, యెవనిస్వరూపంబు నెఱిఁగికొనిన
జనుల కహంకారమును మమత్వంబును, మాయయు మోహంబు మాయమగునొ

గీ. యత్ప్రబోధంబునను ధన్యు లఖిలవిషయ, వాంఛలను విడనాడి నిర్వాసనముగ
దృశ్య మంతయు నాత్మగా నెంచికొనుచు, సంచరింతురో వాని నే శరణుచొత్తు 2482

గీ. మోహావహ్నిజ్వాలజ్జనవ్యూహమునందు, మున్ను గుదియునమునయము ఘోరంబు
నండగోనుమాసవుండు దగ్ధుండు గాండ్రా, దేనదేనో త్రిభువనము నాయందు నిత్యనాథ.

సీ. ఎవనినామము స్మరియించిన నప్పుడేని, పాపంబు లెల్లను భస్మమగునొ
యెవనినామము స్మరియించిన నప్పుడేని, దారిద్ర్య మను నదిద్రవితము గానునో
యెవనినామము స్మరియించిన నప్పుడేని, దుష్కృతంబు లెల్ల ధ్వస్తంబు లగునో
యెవనినామము స్మరియించిన నప్పుడేని, దుఃఖంబు లన్నియుఁ దొలఁగిపోవునో

గీ. యెవనినామంబుఁ దలఁచిన నిహపరంబు, లందు సిద్ధులు గలుగునో యా మహాత్ముఁ
డాయనాదినిధనుఁ డాయనంతశక్తి, యా సమస్తజగద్యోని యతఁడె నాకు. 2484

ఆ. సకలవేదగదితసరణి జగద్వ్యాప్తి, హరియ యగున దేని యస్మృతీయ
విష్ణుభక్తి సుంతపస్సు మైనను లేని, త్రిమమునిగను బ్రస్మృష్టి గాంచుఁగాక. 2485

గీ. అంబుజాక్షునిపదంబు శబ్దార్థసంపద, ధర్మములు వేలు గాని సత్యంబు దేని
యంగమోక్తి నిజేసి స స్నంట సందంగ, గాని యెప్పుడును సంసారసిద్ధిమునుఁగు. 2486

గీ. బీజమును యోనియును లేనిబీజమందు, జనసంజ్ఞను భాసిల్లుచున దేవుఁ
డాత్మభవబీజమును స్వవిద్యాసిచేత, శీఘ్రముగ ముక్తిముక్తు లు చేయుఁగాక.

క. త్రితనువులఁ దాల్చి సృష్టి, స్థితిలయములు త్రిగుణములను జేసెడిపరమా
ద్భుతనటుఁడు ప్రసన్నుండై, సతతంబును సర్వసంభోగము లొసగుత నాకున్. 2488

క. సురవర్గము ప్రార్థింపఁగఁ, బరిపాలింపంగ ధర్మపథమును ధర్మా
భరమై దశవిధముల నవ, తరించినమహాత్ముఁ డొసఁగు దైవము నాకున్. 2489

గీ. ఒక్కరుండనె నేను బహుత్వ మొందు, వాఁడ నని యెంచికొని లోనెవండు సకల
సృష్టి గావించి యందులోఁ జేరె క్రీడ, లాడుచుండెనో వాని నే నాశ్రయింతు.

ఆ. జగము లెల్ల నెవనిసత్తచే నిలుచునొ, తేజరిలునొ యెవనిదీప్తిచేత
సంతసిలునొ యెవనిసంతోషమున లేని, వయ్యుఁ ద్రిభువనము సతిగఁ గొలుతు.

సీ. కొలుచు చుండెదరు సాంఖ్యులు ప్రధానమునకుఁ, బరుఁడై ప్రకాశించుపురుషునిగను
శ్లాఘించు చుందురు సౌగతుల్ బుద్ధిగాఁ, దర్కోపతర్కవితర్కములను
ధ్యానించు చుందురు జైనశాస్త్రజ్ఞులు, దేహప్రమాణప్రదీపితునిఁగ
వచియించు చుంద్రు చార్వాకులు యోగవి, ద్యాప్రౌఢభూతచైతన్యముగను

గీ. సచ్చిదానందరూపుని జన్మమృత్యు, వర్జితుని భేదశూన్యుని వాస్తవికుని
నౌపనిషదవచోలక్ష్యు మైనవాని, నద్వితీయునిఁ బరుని నవ్యయుని నిన్ను. 2492

క. కొందఱు శబ్దం బందురు, కొందఱు చిద్భక్తి యంద్రు కొందఱు ప్రాణం
బందురు కొందఱు దేహం, బందురు గోవింద యవిదితాత్ములు నిన్నున్. 2493

గీ. ఖాదిభూతంబులును నింద్రియములు విద్య, యును నవిద్యయును శరీరమును స్రుగాది
కరణములు త్వష్టావిపాకములు సుఖము, ఫలము తత్ఫలదాతృభోక్తలును నీవె. 2494

క. యువ...లయెడ ...యువతి ...యు, ...సనములు యువయెడ నెట్టుల్
తనుబునపా ... , ...నుగాగా నాహృదయము ముకుందా. 2495

క. వనజ...డు మొగ్గ ...యుయు, లను ...నీపదప...బులను బట్టినవా
నిని గాల...రులు గనుగ, గ... ...లరు ...ని గుడ్లగూబలువో లెన్. 2496

ఆ. అ...వత...కె ...లన్నియు ...యు, ...వ...కె యఘము లణచివైచు
...నా... ...సంప...పు, డంబుజాతు నీపదాంబుజములు. 2497

క. ...నమి...యు ..., ...లుగును మునిజనమ్ములు యన్యో
ఘమ్ముగ ... సన...గ, త్రిమ్మరి నాసర్వగితునిఁ దలఁచెద నిన్నున్. 2498

క. ...లు, ...వా...సులును స్పృశింపవో యెవనిన్
స్వాతి ...ని స, ...ని ...లుసు ...రాత్మను వానిన్. 2499

గీ. లనఘు ...వార లెన్వని ...ను, వశము గావించుకొని యపవర్గమను
కౌఁగిటను గ్రుచ్చి ...సుఖ...సనుభవింపు చుందురో వాని భావింతు నేను.

గీ. పరిభవంబును గనుచో ...యంబు, కామలోభాదిశత్రుషట్కము మహార్మి
వారమును నా...భావ...కారములును, దరియఁజాలక యెవని నాతని భజింతు. 2501

గీ. కార్యవర్గంబు నెల్లఁ దత్కారణముల, లోన లయ మొనరించుప్రజ్ఞానఘనులు
కార్యకారణవర్జి...కారుఁ ...న, వేనిలోఁ జేరుదురొ నేను వాని నెంతు. 2502

సీ. ఎవనిధ్యానం బనియెడిగండగొడ్డలి, ఖండించునో విషాదకాననంబు
నెవనిధ్యానం బనియెడిమహాగ్రీష్మాత, పం బాఱుచునో సంశయాంబునిధిని
గాల్చునో సకలలోకముల నెవ్వనిధ్యాన, మనియెడిప్రళయకాలానలంబు
హరియించునో యవిద్య యనుతమిస్రంబు నె, వ్వనిధ్యాన మనెడిభాస్వత్ప్రదీప్తి

గీ. యాయనాథశరణ్యుని నాప్రసన్ను, మూర్తి నాస్వామి నాప్రపన్నార్తిహరుని
నాదయాసాగరుని నాసమస్తవస్తు, భాసమానస్వరూపునిఁ బ్రస్తుతింతు. 2503

సీ. వేదంబు లెల్లను విష్ణునిశ్వాసంబు, లనియెడిమాట యథార్థ మేని
యఖిలభూతంబులు హరియుదరంబులో, నివసించు ననుమాట నిక్క మేని
జంగమస్థావరజగము లన్నియుఁ గూడ, శార్ఙ్గి యె యనుమాట సత్య మేని
కర్తయు భర్తయు హర్తయు నిందిరా, దయితుండె యనుమాట తథ్య మేని

గీ. యచ్యుతునిపైని నా కుండినట్టిభక్తి, నిజగురునిమీఁద నుండుట నిజమ యేని
గురుఁడె హరి యనుమాట నిక్కమ యేని, నాకు దర్శనము నొసంగుఁగాక శౌరి.

—: మ హా వి ష్ణు వు దే వ ద్యు తి కిఁ బ్ర త్య క్ష మ గు ట :—

క. అని శపథంబులు పల్కుట, యును దన్నిర్వ్యాజభక్తియోగమునకు హృ
ష్టిని జెంది సపరివారము, గను దేవద్యుతికి శార్ఙ్గి కానంబడియెన్. 2505

సీ. మందహాసప్రభామసృణితాననమువానిఁ, [illegible]
నంభోరుహచ్ఛాయనేత్రములవానిఁ, [illegible]
వైజయంతీలసద్వక్షస్థలమువానిఁ, [illegible]
సముద్గ్రస్ఫురద్[illegible]వాని, [illegible]వాని
గీ. భుజచతుష్టయ[illegible], [illegible]
[illegible]నుసనిసురుఁడు.
క. పులకాంకితగాత్రుం [illegible], [illegible]
న్నులనుండి నేలపైఁ బడి, [illegible]. 2507
గీ. [illegible] నిజహా[illegible], [illegible]
బ్రహ్మభావంబు నొందినసుగిరి [illegible], [illegible].
సీ. అంతట గోవిందుఁ డతని[illegible], [illegible] నిలుగఁ జేసి
భక్తాగ్రగణ్య మద్ధ్యానంబునను నీవు, సర్వ[illegible] సన్యసించి
శరణుచొచ్చితివి నాచరణంబులనె దాసఁ, [illegible] సన్నుఁ ద్వద్వతునిఁ జేసిఁ
ద్వత్కృతస్తోత్రంబువలనఁ బ్రత్యక్షంబు, కాక తప్పదని నేఁ గానఁబడితి
గీ. మత్సగుణరూప మిది దీని మానసమున
ధ్యాన మొనరింప నిజ్ఞాత్మ మగు మఱియు
నిర్గుణాకార మద్ధ్యాన నిజము నెఱిఁగి
ధ్యాత యగువాఁడు నాలోన నైక్య మొందు. 2509
క. మద్దర్శనం బమోఘము, బద్ధాన వరంబు నిన్ను నభిలాషము నీ
కెద్దానఁ గలవొ కోరుము, [illegible]. 2510
క. అనవుడు దేవద్యుతి యి, ట్లనియె విలోకించుచును దదాకారంబుఁ
గనులార దేవ నీద, ర్శనలాభమె సకలవిధవరంబులు నాకుఁ. 2511
సీ. అభిలషించుచు నుందు రనవరతంబును, భవదీయదర్శనభాగ్య మొంద
జలజాసనాదినిర్జరకోటులును గపి, లాదిసిద్ధులు సనకాదిమునులు
నీమంగళాకృతి నిమిషమాత్రము నేత్ర, పర్వంబుగాఁ గానఁబడిరొ నేని
దగ్ధంబు లగు నహంతామమతోపల, బ్ధంబులై నశుభాశుభంబు లెల్లఁ
గీ. గలిగె నాజన్మకర్మబుద్ధులకు ఫలము, కాంచుటను నిన్ను నేఁ డింతకంటె నాకుఁ
బ్రార్థనోచిత మైనవరంబు లేదు, కాన భవదంఘ్రిభక్తిభాగ్యమునె యిమ్ము. 2512

—. యోగసారస్తవమాహాత్మ్యకథనము :—

సీ. అని పల్కుటయును నారాయణుం డంతేని, సంతోషమును జెంది స్వాంతమందు
బ్రాహ్మణోత్తమ నీవు ప్రార్థించినట్టులె, నీభక్తి స్థిరముగా నిలుచుఁ గాక
మఱియును ద్వత్కృత మైనయీనామకస్తోత్రంబుఁ, బఠియించువారు మద్భక్తిచేతఁ
బర[illegible] పదయుగము [illegible]ఐక్యంబుఁ, దుదకు నాలో జన్మదుఃఖ ముడుగ

గీ. నని వచించి యోగాభ్యాస మయ్యె నంత, నాఁడునాఁటికి భక్తి లోనవె నిమగ్నుఁ
డగుచు దేవద్యుతి వసించె నడవియందు, గలుగమిని వాంఛ లోకసంగంబునందు.

సీ. ఆధ్యాత్మయోగతత్త్వాలంకృతము మహా, దయాకరం బఖిలపాతకహరంబు
స్వాత్మబోధప్రదాయకము మోక్షార్థిక, రణ్యవిధాయోగసారస్తవంబు
నైన దీనిముందు దేవద్యుతివలనఁ గై, కొని మున్ను బఠియించుకొనుచు దీని
సకలకార్యములందు జయము మునుమనను నొక, నాఁడు ప్రార్థింపంగ నాకుఁ జెప్పె

గీ. దీనిలోఁ గలమహిమంబు నేను గాంచి, పఠన మొనరించు చుంటిని బ్రతిదినంబు
నిటు పఠించుచు నుండిన నిపుడలోనఁ, బాపబుద్ధి జనింప దెప్పటికిఁ గూడ. 2514

సీ. ఇంద్రియంబులకు దుష్ప్రవృత్తి గల్గదు మాన, సంబు దురాశావశంబు గాదు
కలుగు దీర్ఘాయుష్య గలుగు నారోగ్యంబు, గలుగు నైశ్వర్యంబు గలుగు బలము
బహుపుత్రపౌత్రప్రపౌత్రాదిశాఖలచే, భూషితం బగువంశభూరుహంబు
సకలపాపములు భస్మం బగు ధర్మార్థ, కామమోక్షము లగుఁ గరగతములు

గీ. ప్రేతభూతపిశాచరాత్రించరాది, బాధలును నగ్నిచోరాద్యపాయములును
నఖిలపీడలును దొలంగి సుఖము గొదవ, యోగసారంబు చదివిన నొక్కమాఱు.

గీ. యోగసారంబుఁ జదివిన నొక్కమాఱు, మూఁడుమార్లు చతుర్వేదములను సాంగ
ముగను బారాయణ మొనర్చి పొందుఫలముఁ, బడయఁగావచ్చు నెంతటిపాపి యేని.

క. ఒనగూడు విష్ణుదర్శన, మును జేసెడిభాగ్య మట్టిమాహాత్మ్యన కై
నను యోగసారమును జది, విన వినినను నర్థ మెఱిఁగి విస్పష్టముగన్. 2517

గీ. శ్రద్ధతోడను గంగాదిసకలపుణ్య, తీర్థములలోనఁ బలుమార్లు తీర్థమాడి
నట్టిపుణ్యంబు చేకూరు సార్థముగను, యోగసారంబు వినినను నొక్కమాఱు. 2518

సీ. అట్లు దేవద్యుతి హరిభక్తివివశుఁ డై, యుండ నవ్వనములో నొక్కనాఁడు
వచ్చి యొకపిశాచ మచ్చటి కొకవిధీ, తకవృక్షమును జేరి దానిక్రిందఁ
గూర్చుండి యాఁకలిపేర్చిచ్చు దగ్ధంబు, గావించు చుండఁగఁ గాయ మెల్ల
నేడ్చు గొల్లున వన మెల్ల మాఱ్మ్రోఁగ నా, యార్పు దేవద్యుతి యాలకించి

గీ. యఖిలభూతదయాశాలి యగుటఁ జేసి, యేడ్పు వినవచ్చు చుండెడియెడకు వచ్చి
సత్వరంబుగ నాపిశాచమును జూచి, యెవ్వఁడవొ నీవు విలపింప నేల చెపుము. 2519

వ. అని ప్రశ్నించుటయు నాపిశాచంబు తత్తేజముం గాంచి యాతని మహానుభావునింగాఁ దలంచి దూరంబున నిలువంబడి సవినయంబుగాఁ జేతులు జోడించికొని యిట్లనియె.

—: చిత్రమహారాజవృత్తాంతకథనము :—

సీ. అమలాత్మ నాచరిత్రము నాలకింపుము, విన్నవించెద నీకు విశదముగను
ద్రవిడదేశక్షమాధవుఁడను నేను సో, మాన్వయంబునఁ బుట్టినట్టివాఁడ

ననుఁ జుత్రుఁ డగుదు జను లెల్ల [illegible]
సతతంబు శ్రీజనార్దనుం డై [illegible]

గీ. విష్ణుమహిమంబుఁ [illegible],
బరిభవించుచు నాయెడ్డఁ బరు[illegible], [illegible]. 2521

గీ. అప్పు డెప్పుడు నామంత్రు లరుగు[illegible], [illegible]
నాలుకలు చీల్చి కత్తిచేఁ జిలికలుగఁ, [illegible] నను.

ఆ. అట్లు కొంతకాల మరుగంగ [illegible], [illegible]
ద్వాపరిలుట దాని దాటఁగాఁ గలిప్ర[illegible], [illegible]. 2523

వ. అంతట వేదబాహ్యుండ నై సనాతన వేదో[illegible] నిర్వ
ర్తింపంబడదయ్యె. 2524

సీ. అప్పుడు యమదూత లరుదెంచి కాలపా, శముల[illegible]
బడవైచి కంటకపావక[illegible]జ్వాలాశ్మ, [illegible]
నీడిచికొనిపోయి యేప్పు చుండఁగ నేను, [illegible]
నంతకునిసమక్షమందు నిల్పఁగ నాతఁ, [illegible]

గీ. నంతటఁ గృతాంతభటులు న న్నచటనుండి, [illegible] కోలాహలాది
ఘోరనరకంబులం దెల్లఁ గూల్చి కాల్చి, చీల్చి [illegible] చివర కంత.

వ. కర్మశేషానుభవంబునకై హిమవత్పర్వతంబునఁ బిశాచజన్మంబుం బడసి క్షుత్పిపాసా
పీడితుండ నై తినఁ దిండియు [illegible] లేక పరిభ్రమించుచుండ [illegible] కీయరణ్యా
మునకుం జేరి [illegible] చుంటి. విష్ణు
ద్వేషదోషంబునంజేసి [illegible] నానాఘోరనరక[illegible] లనుభవించి
కడ కపిశాచజన్మంబు సంపాదించుకొంటి. 2526

సీ. ఎవనినామము స్మరియించినంతనె సర్వ, పాతకంబులు గూడ భస్మ మగునొ
యెవఁడు లోకంబుల నెల్లఁ బాలించుచుఁ, జలుపునొ ధర్మసంస్థాపనంబు
నెవఁడు కర్మంబుల కెల్ల ఫలం బిచ్చు, దేవుండు గాఁగఁ గీర్తింపఁబడునొ
యెవని నిత్యము భజియించు చుందురొ బ్రహ్మ, భవమహేంద్రాదిసుపర్వు లెల్ల

గీ. నెవని దర్శింపఁ దాపసు లేండ్లకొలఁది, నవయు చుందురొ ఘోరకాననములందు
నఖిలలోకసమారాధ్యుఁ డైనవాని, పైని ద్వేషంబు గలిగె నాపాపమునను. 2527

గీ. ప్రాగ్భవసహస్రలబ్ధపుణ్యంబువలన, సంభవించినమర్త్యభుజన్మ మెల్లఁ
దగులఁబడిపోయె నకట దైవహతుండ, నైననా కెంకఁ గలుగునె యాత్మశాంతి.

గీ. అనవధికదుఃఖవీచిమాలాకులాఘు, ఘోరసాగరమునఁ బడి కొట్టుకొనెడి
నాకు నేపుణ్యమూర్తి యైనను గరావ, లంబనం బిచ్చువాఁడు గలండొ లేఁడొ.

[illegible] నై [illegible] నైన దాఁటి యావలఁ బడినఁ[illegible]

బాసిపనై చేసిబాహ్య, ధ్యానసపర్యల కొనర్తు నాత్మార్పణముల్. 2530

క. అని పలికి రోష్వ గొల్లుస, విని దేవద్యుతి విమూఢ విష్ణుద్వేషం
బసఁగిను నాత్మద్వేషము, యనుకొను మఖిలాంతరాత్ముఁ డాతఁడె యగుటన్. 2531

గీ. ఎవని కర్పింపఁబడినది యెల్లకర్మ, ములును గాంచునో సాఫల్యమును సమస్త
కర్మఫలదాత యైనయట్టి ఘనుని విడుచు, బుద్ధిహీనుఁడు దుర్గతిఁ బొంద కున్నె.

సీ. కుజనులు కొందఱు నిజబుద్ధిబలముచే, నిగమాగమాచారనియమములకు
విపరీతముగఁ జేసి వివిధవాదముల్, వానిచే బాలిశు లైనజనుల
సమ్మోహించి విష్ణునిందయు వేదనిందయు, భూసురనిందయు బోధపఱుపఁ
బ్రాచీనమార్గముల్ పరిహరించి నవీన, పథములం జిక్కి విభ్రాంతు లగుచుఁ

గీ. దదనుమత్తుల వేదశాస్త్రములకంటె, నధికముగ నెంచికొని యట్లె యాచరించి
ఘనమదాంధులు మూర్ఖులు దగ్ధమతులు, కడుఁ జెడుదురు నీవలె గతులు లేక.

ఆ. నీకు సుగతి గల్గనేరదు కోట్లజ, న్మముల కైనఁ గాని మనసులోనఁ
జలిపినట్టిపనికిఁ గలిగెఁ బశ్చాత్తాప, మందువలన శుద్ధి నొందఁగలవు. 2534

సీ. చని ప్రయాగక్షేత్రమునకుఁ దపోమాస, మున సితాసితతోయమున మునింగి
కర్మదోషవిముక్తిఁ గాంచు ముపాయాంత, రము లేదు నీకు శ్రేయము ఘటిల్లఁ
గావించె ధరణి సపావృతస్వర్గమో, క్షద్వారముగఁ బ్రయాగమును ధాత
పాతకశృంఖలాబంధంబు ఛేదింపఁ, గలకుఠారము ప్రయాగం బొకండె

గీ. జాహ్నవీయమునాజలజ్వాలన మేడఁ, దుష్పాతకఘనసందోహ మేడఁ
దత్పయస్స్పర్శమాత్రపతత్పిశాచ, కాయుఁ డై వసు వమరలోకమున కరిగె. 2535

క. అని నుడువుటయుఁ బిశాచము, వినయంబునఁ జేతు లొగ్గి విప్రోత్తమ నా
మనమునఁ దద్వసువారి, త్రను వినఁగ జనించెఁ గోర్కి దయతోఁ జెపుమా. 2536

—. వసుబ్రాహ్మణవృత్తాంతకథనము .—

సీ. అని వేఁడుటయును నిట్లనియె దేవద్యుతి, వినుము కేరళదేశమునను మున్ను
వేదపారగుఁ డైనవిప్రుఁ డొక్కఁ డుండె, వసునామధేయుఁడు వసుధనుండు
తద్ధనంబును జూచి దాయాదు లోర్వక, బహువిధంబుల వాని బాధపెట్టి
యపహరింపఁగ ద్రవ్య మంతయు నాతండు, నిర్ధనుం డై యూర నిల్వలేక

గీ. పరితపించుచు దేశముల్ తిరిగి తిరిగి, చిట్టచివరకు వింధ్యాద్రిఁ జేరి యచటఁ
దిరుగుచును గాలవశమున మరణ మొంది, యచ్చటనె ప్రేత యగుచు నల్లాడఁ దొడఁగె.

ఆ. అతఁ డదత్తదానుఁ డగుటను దత్కర్మ, ఫలము గాఁగఁ బ్రేతభావ మొదవె
దాన నగ్నతయు క్షుధాతృష్ణలును వాయు, కాయమును వికారగతియుఁ గలిగె.

సీ. ఆత్మవిద్యను జెప్పనట్టివారలు హరి, కాత్మార్పణము సేయనట్టివారు
చకితగోవిప్రరక్షణము సేయనివారు, పుణ్యతీర్థములకుఁ బోనివారు

వీతిహోత్రమును [illegible] వారును, [illegible]
స్వర్ణగో[illegible] [illegible], [illegible] వారు

గీ. తెలుప[illegible] సద్[illegible] చేసి, [illegible] వారలు [illegible]
ప్రేతరూపపిశాచ[illegible]ములను, [illegible]. 2539

వ. మఱియును బ్రహ్మస్వాపహర్తలును స్త్రీ[illegible]లును [illegible]లును [illegible]
కులును [illegible]లును [illegible]లును [illegible]లును [illegible]లును [illegible]
వర్జితులును [illegible] స్త్రీజనులం[illegible] [illegible]లును [illegible]
లును [illegible]లును [illegible] గ్రామ[illegible]లును [illegible]
పత్యకళత్రత్యాగులును [illegible]లును [illegible]లును [illegible]లును [illegible]
ప్రభువును విడిచి [illegible]చువారును [illegible]లును [illegible]లును [illegible]
పకులును దీర్ఘక్షేత్రముల [illegible] ప్రతిగ్రహము సేయువారును [illegible]లును [illegible]
హింసకులును [illegible]లును దేవతాగురునిందకులును [illegible]లును
నవ[illegible] గాఁ బరిగణింపంబడిరి. 2540

క. ఆపాపుల కెల్ల రకము, నేపగిదినైనఁ గాని యిహపరములలోఁ
జూపట్టదు సుఖలవమును, చూపత్రయమునకు [illegible]. 2541

ఆ. కానఁ గర్మగతిని గిమునింగి బుద్ధిమంతులు నిషిద్ధకర్మములను విడిచి
స్వర్గమోక్షములకు సాధనం బగుధర్మ, మాచరించుచుండు టుత్తమంబు. 2542

క. కొందఱు దానము యజ్ఞముఁ, గొందఱు గురుదేవతలను గొందఱు తపముల్
గొందఱు మంత్రముఁ గొందఱు, కొందఱు దీక్షయును గొలిచి పొందుదురు సుఖముల్. 2543

వ. ఆవిధంబున వసువు ప్రేతరూపమై వింధ్యపర్వతంబునందుండె. 2544

సీ. ఒకదివసమున నైవికముగా మార్గము, నందుఁ బోవుచుండెడియొక్క యవనిసురునిఁ
గనుఁగొని తత్క్షణంబున నుష్ణతాండంబుఁ, గాంచి పిపాసచే గాసిలుటను
జని వానిదరికిఁ బ్రాంజలి యయి ప్రార్థించె, జలము చేఁ బ్రాణంబు నిలుపు మనుచు
నంతటఁ బాంథుఁ డిట్లనియె భీకరముగాఁ, గానంగఁబడియెడివానిఁ జూచి

గీ. యెవ్వఁడవు నీవు నీకాయ మిట్లు మాంస
విరహితము గాఁగ నెట్లు జీవించుచుంటి
త్వత్పదంబులు ధరణినిఁ దాఁక వేల
యేల నగ్నుఁడవైతి నా కెఱుఁగఁజెపుము. 2545

వ. అని యడుగుటయు నాతనికిఁ బ్రేత యిట్లనియె. 2546

సీ. స్వామి చెప్పెదను మచ్చరితంబు సర్వంబు, నాలకింపుము దయాశాలి వగుచు
వసుధామరుఁడ నేను వసు వనియెడిపేరి, వాఁడఁ గేరళము మద్వాసభూమి
సాళీరము పరాన్నమునఁ బుష్టంబయ్యె, భుజియింపనైతిని భుక్తి యింట
నీఁగ [illegible] భిక్షుకుల్, పీడించినను భిక్ష పెట్టనైతిఁ

గీ. [illegible] పితరులకును, శ్రాద్ధమును దర్పణంబును జలుపనైతిఁ
[illegible] పానీయ మొసఁగి, తృషితులకు దాహ మైనను దీర్పనైతి. 2547

సీ. [illegible] చేయు ప్రవ్రాజ్యచేతను, ధర యెల్ల నొక్క-తీర్థమున నేని
[illegible] విత్తము శక్తి కాంచియు నొక్క-, దేవత నైనఁ బ్రార్థింపనైతి
[illegible] సన్నిధిక, వసియింపఁ జోటైన నొసఁగనైతి
[illegible] లను, గడగంట నైనను గాంచనైతి

గీ. [illegible] సూపఫంబు, నైన నిప్పింపనైతి వర్షాతపముల
[illegible] ఛత్త్రపాదుకలను, నైన నర్పింపనైతిఁ బాడైతిఁ దుదకు. 2548

సీ. [illegible] పట్టనైతిని నోవు, నకుఁ దిలహోమదానంబు లేని
[illegible] ఫలగ్రములుగఁ జేసితిని సం, క్రాంతిచంద్రార్క-పరాగములును
[illegible] మన్వాదు లష్టకా, ద్యఖిలపర్వములును నఖిలతిథులు
[illegible] సమకూర్చుమాఘమా, సంబున స్నానంబు సలుపనైతి

గీ. స్నాన మొసరించి యూర్జమాసమునఁ దైల, దీపమును వెలిఁగింపనైతిని జ్వాలింపఁ
జేసి యగ్నిని స్నానములశీతబాధ, దీర్పనైతిని మాఘకార్తికములందు. 2549

ఆ. [illegible] పుణ్యమాసంబులందు శీ, తోదకంబు ద్విజుల కొసంగనైతి
బందిలోనఁ బడినప్రాణుల విడిపింప, నైతిఁ బ్రోవనైతి నార్తజనుల. 2550

సీ. రోపింపనైతి న్యగ్రోధపాదపమును, స్థాపింపనైతి నశ్వత్థతరువు
నొకహరిదిన మేని యుపవాస మొనరించి, శౌరికి సంప్రీతి సలుపనైతిఁ
గావించుకొననైతిఁ గాయశుద్ధిని దత్త, కృచ్ఛ్రపారాకాదికృచ్ఛ్రములను
నెట్టిపుణ్యవ్రత మేనియు నొనరించి, పాపవిముక్తిని బడయనైతి

గీ. ఈవిధంబునఁ బ్రాగ్భవం బెల్ల వంధ్య, మగుటను నదత్తదానుఁడ నైతి దాన
నరకనిభ మైనసన్ప్రేతజన్మంబు వచ్చెఁ, బూర్వభవకర్మజనిపాదభోగమునకు. 2551

క. కల వీశైలంబున మధు, ఫలకుసుమమూలములు మధురపానీయనదీ
జలములు వృకాదిహతమృగ, పలలములున్ ద్రావఁ దిన నపారము గాఁగన్. 2552

ఆ. ఐన నేమి నాకు నగపడ దేదియుఁ, బూర్వజన్మపాపమునను జేసి
దాన బ్రతుకు చుంటి దర్వీకరమువోలె, గాలి పీల్చుకొనుచుఁ గడుపు మండ. 2553

గీ. బలము ప్రజ్ఞయు నీతియుఁ బౌరుషమును, ద్రవిణమును విక్రమమును మంత్రమును నిఖల
జనసహాయతయు నొసంగఁజాల వెన్నఁ, డేనియును నరున కలభ్య మైనదాని. 2554

గీ. భోగమున రోగమునను వియోగమునను
మరణమున జననంబునఁ బరిణయమున
లాభమున దుఃఖమునను నలాభమునను
సుఖమునను గారణము కర్మసూత్ర మొకఁడె. 2555

సీ. క్షుద్రదేవతలను [illegible] గొల్చి, [illegible]
కాముల మందుల [illegible], [illegible] ఫలములు [illegible]
నీచస్వభావులు [illegible], [illegible] భవిష్యము [illegible]
దానికి [illegible], [illegible]
గీ. గ్రామమును [illegible], [illegible]
దాటి లగువారల [illegible], [illegible] నిలిచియుంటు.
క. తిలలను గోభూస్వర్ణ, [illegible]
య్యల మందిరముల [illegible], [illegible]. 2557
సీ. [illegible], [illegible] గెలుపు
ప్రాణులఁ జంపు నయ్యవి [illegible], [illegible]
వాసుదేవపదాబ్జ [illegible], [illegible]
హరిభక్తనవముల నంటుఁ [illegible] క్రూరు, [illegible]
గీ. గ్రహములును దేవతలును నక్షత్రములును, బుద్ధ్యవధానుల [illegible]
నీవు వేదంబు సర్వంబు హృదయమునను, విష్ణునామంబు [illegible].
క. నీ వకుతోభయుఁడవు ని, న్నేమియుఁ జేయఁగఁజాల వేనియు నందుకా
గావున భీతిం బొందం, బోవకు మించుకయు నీమ్ము పొంగని నన్నుఁ. 2559

—. వింధ్యాధిపతిరత్నపురోహిత వృత్తాంతకథనము :—

సీ. వినుము వే లోకమాట విన్నవించెద నేను, గన్యాకిత్ర ప్రతికాయమునను
దిరుగుచు వింధ్యభూధరకాననం బెల్ల, నొక్కదినంబున నొక్కచోటఁ
గనుఁగొని ధూసర యనునది నొకదానిఁ, జేరితిఁ దన్నదీతీరమునకు
నపు డొకసారసం బరుదెంచి యచటికి, సలిలాసముగఁ దనచానకోడఁ
గీ. దజ్జలంబును గహాపారఁ ద్రావి తనిసి, పులుఁగుగినిఁ జేరియున్న తిన్నెలినమంను
వరటతోఁ గూడి యలసి స్వవామపక్ష, సిహితశీర్షం బయి బిరాన నిదురవోయె.
గీ. అపుడు తత్తీరగతభూరుహంబునుండి, యొక్కకపి డిగ్గి నిదురించుచున్నదాని
కాళ్లు చేతులతోఁ బట్టఁ గదలకుండ, నెగిరెఁ గలకలఁ గూయుచు ఖగము లెల్ల.
గీ. అంతటను సారసము భయ మావహిల్ల, మేలుకొని కాలమృత్యువువోలె నెదుటఁ
గానఁబడు చున్న క్రోతినిఁ గాంచి ధైర్య, మేర్పడఁగ నాత్మలోపల నిట్టు లనియె.
సీ. వానరంబ పరాపవాదశూన్యులను బ, రప్రాణివృత్తిపరాఙ్ముఖులను
నవపకార్థులను నయాచకులను మాదృ, శులను హింసించుట తెలివి యగునె
శిక్షింపు మపరాధశీలుర దుష్టుల, దండనార్హులను భూధవుఁడువోలెఁ
మామకపూర్వజన్మమున మాఘుస్నాన, మొనగూడుటను నాకు నొక్కనాఁడు
సీ. భూతభవ్యవివేక ముద్భూతమగుట, జ్ఞాతమయ్యె భవత్పూర్వజన్మగాథ
[illegible] నాకు నీవు నే [illegible], [illegible] నన్ను నామాట విశ్వసించి.

క. [illegible] పతిగిపుంగవ నాప్రా
గ్జన[illegible] వచింపు మాయపై విడూతున్. 2564

వ. అని పలుకుటయు సారసము [illegible]ఖండంబున కిట్లనియె. 2565

సీ. [illegible] ప్రాగ్జ[illegible]బునను నీవు, [illegible]వ్యాధిపుఁ డనుపృథ్వీధవుఁడవు
బహు[illegible]యంబున, పుండునట్టిపురోహితుండ నేను
[illegible] తయును జక్క(ఁ)గను దాని వినుము
[illegible] నాభ్రింపఁగఁ దలఁచి మదిని

గీ. [illegible] ప్రజల [illegible], ద[illegible]నానలదాహమునను
[illegible] బహు[illegible], కీలలను గాలి ముప్పదివేలయేండ్లు. 2566

వ. [illegible] భూమిపై వాసరంబుగా జన్మించితివి. 2567

గీ. [illegible], సప్తగెల గాంచి తదనుజ్ఞ వడయకుండ
బలమునంబునఁ గొ[illegible] ప్రాగ్భ[illegible], గపిగ జనియించుటకు నది కారణంబు.

ఆ. పూర్వ[illegible] లై [illegible]ముల, యందు లవము గూడ వ్యర్థముగను
[illegible] సురల [illegible], నింక నరులమాట యెత్తనేల. 2569

గీ. ప్రాప్త [illegible] దేహంబు నాకు, భూతభవ్యపరిజ్ఞానమునను జేసి
[illegible] బ్రాహ్మ[illegible]దోషఫలము, ననుభవించుచు నుంటి నహార్య మగుట.

చ. లనవుడు వాసరంబు విని యంతయు సారసపక్షిరాజ నీ
కొసరెద జ్ఞాన మచ్చరియ ముప్పతిలంగను జేసె నీచరి
త్రను వచియింపు మింక వివరంబుగ నావుడు సారసంబు సి
గ్గునఁ దలవంచి యి ట్లనియెఁ గొంకుచుఁ జెప్పఁగ నాత్మదోషముల్. 2571

సీ. నరవర ముని నీవు నర్మదానదిలోన, స్నానంబు గావించి శ్రద్ధతోడ
ధాన్యఖారీశతంబు ధారవోసితి రవి, గ్రహణవేళను బహుబ్రాహ్మణులకు
నాధాన్య మిప్పించునధికారము పురోహి, తుండ నై ననాకుఁ జెంపుటనుజేసి
యుంచుకొంచుక వారి కిప్పించి మిగిలిన, దంతయు నేఁ గొంటి నాశచేత

గీ. నమ్మహాపాపమునఁ జెప్ప నలవిగాని, కాలసూత్రాదిఘోరదుర్గతులలోనఁ
ద్ర్యయుతవత్సరములు యమయాతనలను, ననుభవించితి నది వైరి కైన వలదు.

క. పౌరోహిత్యంబు మహా, ఘోరంబు స్వభావమునన క్షోణీసురుల కా
పౌరోహిత్యము గతి గాఁ, గూరిచె విధి దాన ద్విజులు కొందు రఘంబుల్. 2573

క. అందును నృపప్రతిగ్రహ, మిందునకును నందునకును నెగ్గుగ ద్విజులన్
గుందువడఁజేయు దానను, గొందురు బ్రాహ్మణులు ఘోరఘోరాఘములన్. 2574

గీ. దారుణాఘౌఘవహ్నినిర్దగ్ధమూర్తు, లై నసామాన్యసర్వాంసహానిమిషుల
ద్రవ్యము హరించుటను బురోధసుఁడు తదఘ, ధారి యై కూలు నరకగర్తములలోన

వ. మహీసురుని స్వప్న[illegible] [illegible]
ఘనోన్నత [illegible] ప్రా[illegible] సదిగాను [illegible]. 2576

గీ. కపికు నే [illegible] పైవయోగసుమ ఘో[illegible], [illegible]
క్షితిని సారసముగను [illegible] గా స్న, [illegible].

వ. నాకొఱకుం బలిన [illegible] బ్రాహ్మ
ణోత్తము [illegible] కొ[illegible]
వుజన్మంబున మన [illegible]
రూపం బను దేశంబునం [illegible] ము
పిమ్మట మనుష్యజన్మంబు నొందఁగలము. 2578

ఆ. ఇట్లు మనము కాక [illegible], [illegible] సనుభ
వించు చుండువారు విశ్వంబునం దని, [illegible]. 2579

క. రాఁగలదు మంచికాలము
పోఁగల వీతుచ్ఛ దేహములు మన మింకన్
లోఁగకు విషాదములకున్
వీఁగక ధృతినూడి వలయు విధిఁ గడవంగన్. 2580

చ. అనుటయు వానరంబు ప్రమదాతిశయంబున ముక్క- సారసం
బునకు మహాత్మ నీవు మునుపోలెఁ బ్రబోధము సేసి యిప్పుడున్
మనమునకున్ ధృతిన్ గొలిపినాఁడవు నీకు శుభంబు గల్గుఁ బో
మ్మని విడనాడి పోయెఁ దన యింత్మను జన్మవిముక్తి గోరుచున్. 2581

మ. విని యాసారసవానరోక్తులను నే విజ్ఞాని నై సాంతతం
బును జింతిల్లక ప్రేతభావమునకున్ మోదంబుతో వింధ్యకా
ననమం దుండఁగ జరించుచున్ వ్యధల నెన్నం డైన నేప్రాణి కై
నను గల్గింపక జన్మముక్తి కయి ధ్యానం బాత్మలోఁ జేయుచున్. 2582

క. నమ్మము నావచనము తో, యమ్మఁ బ్రసాదించి దావ మార్పుము వెసఁ బ్రా
ణమ్ములు రక్షించినపు, ణ్యమ్మును గొను మేల చేసె దాలస్యంబున్. 2583

సీ. అదియును గాక ప్రయాగంబునుండి నీ, వరుగుదెంచుచు నుంటి వనుచుఁ దోఁచెఁ
దత్కారణమునఁ ద్వత్పాత్రస్థ మైనతో, యంబు గంగాతీర్థ మని స్ఫురించె
నది నాకు ముక్తిదం బగు సంశయము లేదు, వచియింతుఁ దత్ప్రభావంబు వినుము
గ్రామయాజకుఁ డై నబ్రాహ్మణుం డొక్కఁ డ, యాజ్యయాజనసంభృతాఘమునను

గీ. బ్రహ్మరాక్షసుఁ డై వింధ్యపర్వతమున, నుండి వర్షాష్టకము తత్సుతుండు తెచ్చి
కలుపఁగఁ దదస్థి లోకనాథుం గంగలోనఁ, దత్క్షణము పోఁగె దివికి నత్యద్భుతముగ.

క. కనులార గనితి యంతయు, గనుఁగొనుటను మున్ను నేను గంగాసలిలం
బునఁ గలుషితమునఁ గంటిని, గనిక ర మిప్పటికి నైనఁ గలిగెనె నీకున్. 2585

గీ. ఇప్పటికి మాఘస్నానఫలంబు గొనఁగ వింధ్య, శైలమున నాకు నీప్రేతజన్మమునను
ఒప్పుడి సముత్థితుని నీవు సిగ్గు విడిచి, కరుణతోడను నిమ్ము గంగాజలంబు. 2586

సీ. అని పలుకుటయును సత్యాశ్చర్య మొదవంగఁ, బాంధుఁడు విని ప్రేతభాషణములఁ
దనమదిలోన నిట్లు తలంచెఁ దోడఁగొ బు, ణ్యాపుణ్యఫలము ప్రత్యక్షముగను
గనఁబడు చుండు లోకమున దేవమనుష్య, దైత్యతిర్యక్కీటతతులవలన
సుఖదుఃఖజన్మ కాలగతిఁ గలిగినయవి, ద్వ్యసుస్మార్తధనిదరిద్రతలవలన

గీ. నిట్లు కనుపడు నింగితి మునుపటి జగము, లందు నుండెడిరీతుల నప్పుడింపఁ
గాఁగ బ్రాహ్మణులు బహువిధదానములను, జేయు మందురు హైన్యంబు చేకుఱమికి.

గీ. కలిగిన సుఖంబు సుఖియగు లోకంబులందు, సౌఖ్య మొందెడికోరిక సలుపవలయు
శక్తి కొలఁదిని జను లెల్ల సకలదాన, ములను సౌఖ్యంబు లెల్లఁ దత్ఫలమ యగుట.

గీ. ప్రాప్త మగు చుండు దత్త మైనదియె భువిని, బ్రాప్తమగు చుండు దత్త మైనదియె భువిని
గాదు ప్రాప్యంబు దత్తము గాని దాన, కేనియును నిహపరములం దెందు నేని.

గీ. ఆయుస్సును విద్యయును ననామయమును యశము
ధనమును బ్రభుత్వమును భోగమును సుఖంబు
దాతృతయు ధర్మబుద్ధియు దక్షతయును
ధైర్యమును మంచి యెల్లను దానఫలము. 2590

సీ. అని తలంచి మనమునందుఁ బ్రేతను గాంచి, కృప యేమతిల్లఁ దా నిట్లు లనియెఁ
గావించి నేను మాఘస్నానమును బ్రయాగ, గమునఁ దెచ్చుచు నుంటి గాంగజలము
భృగుకచ్ఛమున వసియించునాతల్లిదం, డ్రుల కభిషేకంబు సలుప నెంచి
యూర్తుఁడ వై నసీ వాసించితివి మార్గ, మధ్యమం దిదియును మానఁ దగదు

గీ. ప్రాణరక్షణ మఖిలధర్మములకంటె, నుత్తమం బని శ్రుతులయం దుక్త మగుట
మొదట రక్షించి నీప్రాణములను మరల, సలిలమును దెచ్చి పితృపూజ సలుపువాఁడ.

క. అని పలికి గాంగతీర్థం, బును బ్రేతకుఁ బోసె హస్తపుటమునఁ దత్స్ప
ర్శనమాత్రమునను బ్రేతకు, ననిమిషదేహము లభించె నాశ్చర్యముగన్ 2592

సీ. అట్లు సంప్రాప్తదివ్యాకారుఁడై వసు, వాహ్లాద మొందుచు నాత్మలోనఁ
బాంధున కొనరించి ప్రణతి దివ్యవిమాన, మెక్కి శీఘ్రంబుగ నేఁగె దివికి
నంతటఁ బాంధుఁ డత్యాశ్చర్యభరితుఁడై, యప్పుడె మరలఁ బ్రయాగమునకుఁ
జని యథాపూర్వంబుగనె త్రివేణీతీర్థ, మును గొని భృగుకచ్ఛమునకుఁ జనియె

గీ. నని వచించుటయును జిత్రుఁ డతనిపంపు, గైకొని ప్రయాగమునకు మాఘమున నేఁగి
యటఁ ద్రివేణీజలంబున నాచరించి, స్నానమును దివ్యదేహుఁడై చనియె దివికి.

సీ. అని చెప్పి మాఘమునందు స్నానము సేయు, నరుగదు నేను బ్రయాగమునకు
స్నాతోత్థ ఖిన్నార ఖండఖును రం డనుటయు, నాపిశాచములును నాద్విజుండు

సామోదముగను నాలోకమగుముసనెట్టఁ, జని చేరరి [illegible]
లోమశమహాని యాలోకించి వారల, నెల్లరఁ [illegible] నినియ
ఆ. నిదియె తీర్థరాజ మీక్షింపుఁ డివ్వోట, [illegible]
సృష్టికామమునను సృజయించె జగముల, [illegible] 2594
గీ. సంతతమును జ్వలించెడిస ప్తతంతు, [illegible]
జెందినట్టులు సంతృప్తిఁ జెందఁ జేసట, నేనియును [illegible]
సీ. ఆరసాతలజట మైనయాక్షయవట, [illegible]
ప్రళయకాలములందు జలమయం బగు [illegible]
దీనిశాఖాముఖస్థానంబున మృకండ, [illegible]
నీమె శ్రీకంఠునియిల్లాలు లలిత స, [illegible]
ఆ. స్వర్గదాత్రి యైనజాహ్నవి యిది యిది, [illegible]
యేతదుభయసంగ మిది దీనిలో స్నాతు, [illegible] 2596
సీ. నారాయణుం డిట దారకాంక్షను స్నాన, మొనరించి [illegible]
దనుజసంహారవాంఛను నీశ్వరుం డిందు, మునిఁగి [illegible]
బడసె యయాతినిఁ గొడుకుగా సహుష్పుండు, [illegible] స్నాన మిచటఁ
ద్రిదివేంద్రశాపపాతిత యైనయూర్వశి, మునిఁగి యిచ్చట స్వర్గ [illegible]
గీ. ధననిమిత్తము శక్రుండు మునిఁగి యిచట, [illegible]
స్నాన మొనరించి సనకాదిమహాను లిచట, యోగసిద్ధి [illegible] యోగసిద్ధ. 2597
సీ. నారాయణుండును నరుండును నిటఁ దప, [illegible]
కశ్యపుఁ డిచ్చటఁ గావించి తపమును, [illegible]
నణిమాదిసిద్ధుల నందె జైగీషవ్యుఁ, డిచట [illegible] జేసి
తపము నిచ్చట భరద్వాజుండు గావించి, సప్తర్షులం దయ్యె సప్తమర్షి
గీ. యీస్థలంబు ఫలం బిచ్చు నెల్ల కర్మ, ములకుఁ గాని తపోమాసమున నొనర్చు
స్నానమున కిచ్చుఫలము నెన్నంగఁ జాల, స్నాతజనపూరితం బయ్యె స్వర్గ మెల్ల.
గీ. ముక్తి నాసించువారికి ముక్తి నొసఁగుఁ, గామకాముల కొడఁగూర్చుఁ గామములను
సిద్ధులను గోరువారికి సిద్ధు లిచ్చు, తీర్థరాజంబుఁ బోలినతీర్థ మున్నె. 2599
ఆ. మును ఋచీకశాపమున నొక్కగంధర్వుఁ, డొంది కాకరూప మొర్వి బైనిఁ
బడి ప్రయాగమునను బడసె శాపవిముక్తి, మాఘమాసకృతనిమజ్జనమున. 2600

—: గంధర్వకన్యావిప్రశాపమోక్షకథనము :—

క. జ్ఞానాజ్ఞానకృతమార్జిత, నానాపాతకవినాశనం బగు మాఘ
[illegible] ముననుం గొంతెలు దీనక. 2601

గీ. ఆనుటయును నవిశేషపుణ్యము లరయఁ బొంద, నంతవట తాను మకరమునందు స్నాన
మాచరించి వేణీజలమందుఁ బొలఁగి, శాపములు తొలఁచిరి స్వస్వరూపములను. 2602

ఆ. అఘము వేదనిధి మహాతపముఁ బొంది, లోమశుని నుతించి స్వామి వీరి
కేఁ దొసఁగను తీసు మిగుల్చెడమార్గముల, నానతిమ్ము నాగి నమ్మహర్షి. 2603

గీ. బ్రాహ్మణోత్తము నీతనూభవుఁ డనీత, వేదముఁగను సమాప్తనియముఁడు వీరు దేవ
కన్యకలు యోగ్యశీలలు గాగ మర్త్య, లభ్యలైనరు బ్రాహ్మణ్యాలబ్ధలైరి. 2604

ఆ. కాన నీరి నెల్లఁ గైకొని ధర్మసిద్ధి, నమున భార్యలఁగను నడిసికొనుచు
నాగ్రమున ప్రపౌత్రపుత్రులై సత్కర్మంబులు, నీకుమారుఁ డొందుఁగాక శుభము. 2605

క. అని పలికిన మునిమాటకు నౌ, దనిధి తపస్తులను నిగమసమ్మతంబుగఁ గై
కొని తనసుత మారుఁడు నా, వ్వనితలకును ధర్మ్యముగ వివాహ మొనర్చెన్. 2606

ఆ. అప్పు డాకుమారుఁ డానెన్యులును వేద, నిధియు లోమశుఁడును నిరుపమాన
హర్షవార్ధి నోలలాడిరి యోగ్యసం, ఘటన మఖిలహర్షకరము గాదె. 2607

గీ. అంతటను లోమశుఁడు స్వపదాంబుజంబు, లందు వ్రాలినవారల నందఱిను
జూచి దీవెనలును మేరుశైలసుస్థ, మైన స్వాశ్రమమున కేఁగె నాక్షణంబ. 2608

ఆ. అంత వేదనిధియు నాత్మపుత్రస్నుషా, సహితముగను నేఁగి స్వపురమునకు
మును సదుచితలను స్నానముల్ చేసి మా, ఘంబులందుఁ జనియెఁ గడకు దివికి.

వ. మఱియుం గొన్నివిశేషవిధులం జెప్పెద వినుము. మాఘామావాస్యనాఁడు ప్రాతః కాలంబునం జేయుస్నానంబును పిత్రుతర్పణంబును గోదానతిలదానంబులును మాఘ శుద్ధసప్తమియు మన్వంతరంబునందుఁ గావింపంబడుస్నానదానాదులును ననంతఫలప్రదం బులు. మాఘశుక్లసప్తమి సూర్యగ్రహణతుల్యంబు. నాఁడు యవలును నర్కపత్త్రం బులును బుష్పములును బదరీఫలంబులును దండులంబులును సిందూరంబును యజ్ఞో పవీతంబును దామ్రపాత్రమున నుంచి సూర్యనారాయణప్రీతికరంబుగా బ్రాహ్మణున కర్పించి యుపవాసము గావించిన సప్తజన్మార్జితపాపక్షయం బగు. దానంజేసి కోటి దివ్యవర్షంబులు సూర్యలోకంబున మహాభోగంబు లనుభవించి పిదప భూమిపై మహారాజుగా జన్మించి యారోగ్యవంతుండై పూర్వాభ్యాసవశంబున సౌరవ్రతంబు నాచరించి తుదకుఁ బరమపదముం జెందు. మాఘశుక్లపక్షరవివారసప్తమి మహా జయ యనియు మాఘకృష్ణపక్షభానువారసప్తమి విజయ యనియుం జెప్పంబడు. విజయ కోటిలక్షఫలప్రద. మహాజయ యనంతఫలప్రద. అందుఁ గావింపంబడు హయరత్నసువర్ణరక్తవస్త్రధాన్యదానసౌరవ్రతంబులు మహాఫలప్రదంబులు. హయ దాత సప్తసముద్రముద్రితభూమండలాధిపతి యగు. రత్నప్రదాత మహేంద్రుం డగు. స్వర్ణప్రదాత కుబేరుండగు. రక్తవస్త్రధాన్యప్రదాత సకలామరసేవ్యుం డగు. సౌర వ్రతకర్త జన్మరాహిత్యంబు నొందు. ఉత్తరాయణశుక్లపక్షభానువారంబున భరణీనక్ష త్రమునం దర్కసప్తమీవ్రతముం జేయువాఁడు శాశ్వతభానులోకనివాసభాగ్యంబు

నొందు. పంచమినాఁ డేకభక్తమును షష్ఠినాఁడు నక్తమును గావించి సప్తమినాఁ డుపవాస మొనరించి సూర్యుని నారాధించి యష్టమినాఁడు పారణయు బ్రాహ్మణ సంతర్పణంబును గావింపవలయు. ప్రతిమాసంబును భానువారంబులందు సౌరవ్రతంబు గావించువాఁడు సూర్యప్రసాదంబున నారోగ్యైశ్వర్యంబులం బొంది పిదప సూర్య లోకంబునఁ గల్పకోటిపర్యంతంబు నివసించి పిదపఁ బరమపదము నొందఁగలుగు. 2610

—: మాఘమాహాత్మ్య పఠన శ్రవణఫలకథనము —

క. ఈమాఘమాసమహిమము, వేమరు వచియించువారు వినినయట్టివారుక్
షేమములఁ గాంతు రిహపర, ధామంబులలోనఁ గిట్టవచ్చు లేమింజక్. 2611

క. విని యేతద్ధర్మంబులు, వినిచినపౌరాణికునకు వేడ్క జని సత్
గనకాభరణాంబరభూ, ధనగోధాన్యాదు లొసఁగఁజాతలు ఘనుల్. 2612

క. ఆరాధింతురొ యెవ్వరు, పౌరాణికుఁ డైనద్విజునిఁ బహ్మాగ్నిని వా
రారాధించినవారల, వారికి హరి యిచ్చు నఖిలవాంఛితసిద్ధుల్. 2613

క. పౌరాణికుండు సాక్షా, న్నారాయణుఁ డని యెవ్వఁడి సరుఁ డతని నవం
డారాధించునొ వానికి, నారాయణమూర్తి కుందు నదెచుచు నుండుక్. 2614

వ. అని వచించుటయు దిలీపుఁడు మహానందముం బొంది దివ్యభూషణాంబరంబులచే వసిష్ఠుని సత్కరించి తదనుమతిం గొని చనియె. 2615

సీ. అని వచించుటయు ని ట్లనియె శౌనకమహా, ముని సూత నీవు చెప్పినవి యెల్ల
నమృతవర్షంబ భవాగ్నిలోఁ బడి తాప, మునఁ దహాతిహ నొందుజనుల కెల్లఁ
గాని యిం కొకమాట కలదు ని న్నడుగంగ, నఖిలధర్మజ్ఞుఁడ వగుటఁజేసి
సకలమానవులకు సంసారదుఃఖంబు, తొలఁగించి మోక్షంబుగలుగఁజేయ

గీ. సులభ మగుమంత్ర మే దైనఁ గలిగియున్నఁ, దెలుపు ముపకారము సమస్తదేహులకును
జలిపినఫలంబు నొందెదు సత్యముగను, ననుడు ని ట్లను సూతుఁ డామునివరునకు.

చ. అడిగితి వీవు మంచివిషయంబు మునీంద్ర దిలీపుఁ డిట్లు ము
న్నడుగ వసిష్ఠమౌని నతఁ డాతని కి ట్లనియెక్ నృపాల నీ
వడిగినయట్లు మున్ను సనకాదులు బ్రహ్మను గోరఁగా నజుం
డడిగె మురారి నప్పుడు మురారి విరించికిఁ జెప్పె నీవిధిక్. 2617

—: లక్ష్మీనారాయణమంత్రకథనము :—

క. వనజభవ కలదు సర్వుల, కును మోక్షము గల్గఁజేయుగొప్పతనముతోఁ
దనర్చారుమంత్ర మొక్కటి, యనవధికము దానిమహిమ మభివర్ణింపక్. 2618

క. పెకలింపు నఖిలపాతక, నికరము నామంత్ర మొకఁడె నిష్కామముగక్
సకృదుచ్చారణమాత్రన, ప్రకాశనం బవనిజాతపరకష్టులంబోలెక్. 2619

క. నామము [illegible] [illegible] [illegible], ప్రేమ [illegible] సంస్మరించెడివారల్
నామముభ్యబ [illegible], [illegible] [illegible] నాకు కేను జేయుచు నుందుర్. 2620

క. [illegible] [illegible] [illegible] ననియును, [illegible] [illegible] ననియు నేను వచింపన్
నామ [illegible] [illegible], నామీఁదను భక్తి యున్ననరు లధికారుల్. 2621

సీ. [illegible] [illegible] [illegible] [illegible] నైన, వేదశాస్త్రాదిప్రవీణుఁ డైన
[illegible] [illegible] [illegible] నైన, నిగమోపనిషత్పరినిష్ఠుఁ డైన
సర్వసంగపరిత్యాగనిర్వాహకుం డైన, నానావ్రతానుసంధానుఁ డైనఁ
గల [illegible] [illegible] [illegible] నైనఁ, గ్రతుసహస్రములకుఁ గర్త యైనఁ

గీ. [illegible] [illegible] [illegible] నైన, జ్ఞాని యైనను గుణగణస్థాని యైన
[illegible] మద్భక్తి లేనివాఁడు, గాఁడు మంత్రాధికారంబు గలుగువాఁడు. 2622

గీ. [illegible] [illegible] జాలు నొక్కసారి, [illegible] దీఱుచుఁ దదార్తి యాతఁడంబ
త్రిప్తు లగుభక్తులకుఁ బ్రసాదించు ముక్తి, సమ్మహామంత్రమహిమ మత్యద్భుతంబు.

వ. ఈమన్మంత్రంబునకు మంత్రరత్నం బనియును ద్వయ మనియును బ్రపత్తి యనియును శరణాగతి యనియును లక్ష్మీనారాయణమంత్రం బనియును నామాంతరంబులు గలవు. 2624

క. పరిపుష్టిగోలుపంజాలవు, శరణాగతిమంత్రజపముచాయను నా కి
ధ్వారములు దీర్థాటనములు, ధరణీగోతిలహిరణ్యాధనదానములున్. 2625

వ. "శ్రీమన్నారాయణచరణౌ శరణం ప్రపద్యే శ్రీమతే నారాయణాయ నమ" యనుమన్మంత్రరత్నంబునకు గాయత్రి ఛందస్సు. ఋషియును దేవతయును నేన. వర్ణంబులిరువది గ్రేను. పదంబు లాఱు. తత్పదషట్కంబుచేతన షడంగన్యాసంబు గావింపఁజను.

క. కోరికె గలిగి జపించెడి, వారికె న్యాసాదికంబు వలయు నొనర్పన్
గోరికె లేక జపించెడి, వారికె న్యాసాదికంబు వల దొనరింపన్. 2627

క. కోరి ఫలంబును మంత్రమ, వారిగ జపియించునట్టివారలకంటెన్
గోరక ఫలమును సకృదు, చ్చారణ మొనరించువాఁడు సమధికుఁడు సుమీ. 2628

చ. ప్రకటము సేయఁగూడదు పరాకున నేని మదీయమంత్ర మా
స్తికమతి లేనివానికి నదీక్షునకున్ గురుభక్తి లేనివా
నికి నభిమానవంతునకు నీతివిహీనున కాస్థ లేనివా
నికి గుఱి లేనివానికి వినిర్మలచిత్తము లేనివానికిన్. 2629

—: ప్రపన్నస్వరూపకథనము :—

వ. మఱియును మచ్ఛ్రాంకితత్వంబును మదీయారాధనంబును నాయంద సర్వకర్మఫలార్పణంబును నన్నుఁ దప్ప నన్యుని నాశ్రయింపమియును నాయందు మహావిశ్వాసంబును నన్యసాధనప్రయత్నాభావంబును నాత్మీయ మేమియును లే దనునిశ్చయంబును నవై

ష్ణవసంభాషణావచనాదిసర్జనంబును మనుష్యదేవతాస్థానాస్మరణనారాయణస్మరణంబును సర్వ
కాలంబులందును నన్ను స్మరించుటయును విమసర్వస్వంబును నన్నుగా నర్పించి వినియో
గించుటయు ననునీమహాగుణంబులు గలవారలు ప్రపన్నులనం బరగుచుందురు. వారు
మత్ప్రియు లగుటం జేసి వైష్ణవు లని చెప్పంబడుదురు. ప్రపన్నులు శంఖచక్రగదాపద్మ
హస్తంబును వామాంకస్థితరమావిరాజమానంబును పీతాంబరంబును సుందరదివ్య
మంగళవిగ్రహంబును ధ్యానించి నన్నుం బూజించి మంత్రరత్నంబును జపియించుచుందురు.

ఆ. తత్కృతంబులై నధ్యానపూజామంత్ర, జపములనును నేను సంతసించుచు
నేను హర్ష మొంది నిజలలోకములును, హర్ష మొంది ముక్తియుంబు లగుట. 2631

సీ. అని తెల్పుటయును నిట్లనియె నంబుజయోని, స్వామి నా కిప్పుడు వాత్సల్యమునను
మంత్రప్రభావనామంబులం జెప్పితి, ధన్యుండనైతి నీవ నన్నుం జేసి
నీవె తండ్రివి తల్లి నీవె స్వామివి నీవె, గురుండవు నీవె సఖుండవు నీవె
నేను నీదాసుండ నేను నీసుతుండ నీ, భృత్యుండ నేను నీసఖుండ నేను

గీ. శరణువొచ్చితి నే భవచ్చరణములను, దెలిపి నియమంబు లన్నియుం దేటపడంగ
జేసి మంత్రోపదేశంబు శీఘ్రముగను, నుద్ధరింపంగ నను గతి గావింపు నీవ. 2632

వ. అని వేడుటయుం జతుర్భుజుండు చతురాస్యున కిట్లనియె. 2633

క. వనజాసన మన్మంత్రముం, గొన నోచిన మొదట దీక్షఁగొని యిలవలం గ్గ
కొనవలయు మంత్ర మాచా, ర్యునివలనను నెవ్వం డేనియును దరియింపన్. 2634

సీ. బ్రహ్మవిద్యావిశారదుఁ డైనవాఁడును, శమదమాదిగుణంబు లమరువాఁడు
బ్రాహ్మణాన్వయమందుఁ బ్రభవ మొందినవాఁడు, పరమార్థచింత నేర్పడినవాఁడు
వేదశాస్త్రములమర్యాద మీఱనివాఁడు, కామాదులకు లోను గానివాఁడు
నన్యప్రయోజనం బభిలషింపనివాఁడు, విష్ణుభక్తుం డయి వెలయువాఁడు

గీ. సంప్రదాయజ్ఞుఁడును మంత్రసారవిదుఁడు, ధర్మపరుఁడును శుచియు సత్కర్మరతుఁడు
వందనీయుఁడు నగునట్టివైష్ణవుండె, యర్హుఁ డాచార్యపదమున కబ్జజన్మ. 2635

క. ఆచారవంతుఁ డయి తా, నాచారమునందుఁ బ్రజల నందఱ నిలుపం
జూచునతనిఁ గా కన్యుని, నాచార్యుం డనుట హాస యనుటయె బకమున్. 2636

గీ. సప్త ద్వాదశి యేనియు శ్రవణ మేని, విష్ణుభక్తుండు చెప్పినవేళ యేని
తగినయాచార్యుఁ డొదవినతఱిణ మేని, సముచితము చూవె మంత్రదీక్షకు గొనంగ.

—: వైష్ణవమంత్రదీక్షావిధానకథనము :—

వ. సువర్ణంబునం గాని రజతంబునం గాని తామ్రంబునం గాని కాంస్యంబునం గాని నిర్మిం
పంబడినసుదర్శనపాంచజన్యంబులకు నాచార్యుండు పంచామృతశుద్ధోదకంబుల నభిషే
కంబు గావించి మన్మూర్తియెదుట మన్మంత్రంబుచే విధివిధానంబున వాని నర్చించి
స్వగృహోక్తవిధానంబున నగ్నిని బ్రతిష్ఠించి యయ్యగ్నిహోత్రంబున మంత్రరత్నం

బుచే నాజ్యహోమంబులును బురుషసూక్తాదిమంత్రంబులచే ఘృతపాయసహోమంబులును నష్టోత్తరసహస్రంబు గాని యష్టోత్తరశతంబు గాని కావించి పిదప మదీయషడక్షరమహామంత్రంబునఁ బిరువదియా జ్యహోమంబులు గావించి యా వహ్నియందు శంఖచక్రంబులు తప్తంబులొనర్చి వానిం గైకొని శరణాగతిమంత్రంబున శిష్యునకు దక్షిణభుజంబునందుఁ జక్రంబుచేతను వామభుజంబునందు శంఖంబుచేతను నంకనంబు గావించి హోమశేషంబు నిరిసమాప్తి నొందించి పునఃపూజ నొనరించి మంత్రపూతం బగుకలశోదకంబును ద్వయమంత్రంబుచే శిష్యునిశిరంబున నభిషేకంబు గావించి తద్దక్షిణకర్ణంబున మంత్రరత్నోపదేశంబు చేసి మంత్రార్థంబును వృత్తియును నియమంబులును బోధింపవలయు. అంత శిష్యుండు వైష్ణవుం డై కృతార్థుండ నైతి నని భావించికొని యాచార్యుని భక్తిపూర్వకంబుగ గోభూహిరణ్యవస్త్రభూషణాదులచే బహూకరించి సంతుష్టాంతరంగునిం జేయవలయు. ఇది వైష్ణవమంత్రదీక్షావిధానంబు దీనం దప్ప మఱియొకయింట వైష్ణవత్వంబు సిద్ధింప నేర దని మంత్రదీక్షావిధానంబు విశదీకరించి ప్రపన్నుండై సచతుర్ముఖునకు యథావిధిని బ్రపత్తిమంత్రంబు నుపదేశించె. చతుర్ముఖుం డమ్మంత్రంబు నాకును నారదునకును నారదుండు నైమిషారణ్యవాసు లగుమహామునులకును నుపదేశించె. అమ్మహర్షులు మంత్రోపదేశంబు వడసి విష్ణుభక్తిచేఁ బరమపదంబు నొందిరి. నే నమ్మహామంత్రంబు శక్తిపుత్రుం డగుపరాశరున కుపదేశించితి. 2638

క. ఆమంత్రరాజమునకును, నేమంత్రం బేని యన్య మెన గాదు సుమీ
శ్రీమద్వైకుంఠపరం, ధామున కధికుండు దైవతము లేదు సుమీ.

క. కావున నమ్మంత్రంబును, నీ వ్మోవర గ్రహియించి విష్ణుసారూప్యంబుం 2639
గైవసము చేసికొనుమీ, నీవును బహుభాష లేల నీకు వచింపన్. 2640

క. అనుటయు దిలీపవిభుఁ డిట్లనియె వసిష్ఠునకు స్వామి హరిమహిమంబున్
వినినకొలందిని మఱిమఱి, వినుటకు నుత్సాహ ముద్భవించెడి నాకున్. 2641

గీ. భవసమాహ్వయకాననాభ్యంతరంబు
నందుఁ దాపత్రయాగ్నికీలాభితప్తు
లైనవారికి హరిభక్తి యనెడియమృత
సాగరము దప్ప మఱి యొండు శరణు లేదు. 2642

క. జలజాక్షునిసేవ యెటులన్, సలుపఁగవలయునొ సమస్తసంతాపములున్
దొలఁగి సుఖింపఁగ నాకున్, దెలుపు మన వసిష్ఠుఁ డిట్లు తెలుపఁ దొడంగెన్. 2643

క. మనుజాధిప విను మిప్పుడు, నను నీ వడిగినవిధంబుననె కైలాసం
బున మున్ను శివుని గిరిసం, దన యడుగుడు నామె కపు డతం డిట్లనియెన్. 2644

సీ. విష్ణు వనంగను వేదాంతవేద్యుండు, నిత్యుండు సగుణుండు నిర్గుణుండు
సర్వలోకకరుండు సర్వలోకధరుండు, సర్వలోకహరుండు సర్వశక్తి

సర్వాత్మకుండును సర్వేశ్వరుండును, సర్వాంతర్యామియును సర్వసాక్షి
సతతయుఁ బరమాత్మ శంఖచక్రధరుండు, శ్రీసతీయుతుఁడు బ్రహ్మసేవ్యుఁడు

గీ. వానిమహిమంబశేషంబు వాకొనంగ, నేను నాదు బ్రహ్మయు లేరు దగిరు
శైలనందిని యొకమాట యేలకొన్న, మడిగితివి గాన నుడివెద మనముతోడ.

క. నాకును బ్రహ్మాదులకును, నీకును సర్వంబునకును నిక్కమగుచుఁ
దా కలుగు శ్రీకాంతుఁడు సేవ్యుండగు, చేకూర్చు నతఁడు సకలసిద్ధులను ముదమునన్. 2646

గీ. దేవి చెప్పెద వినుము సందేహ ముడిగి, శ్రీహరికిని సకలదేవతలు దాసులును
నఖిలపశువులు నానావిధాదయానులును, హరిని భజియించి నిరతము నరిగె గాదె.

క. గరుడధ్వజసంకీర్తన, పరులను రక్షింప సేయునద్రవ మిసిక
హరిచక్రగదాద్యాయుధ, పరికరములు గాచు మించి బ్రతిదినమునన్. 2648

ఆ. హరినిగూర్చి తీర్థయాత్ర యేనియు వ్రతం, బేని ఫల మిడ నేని దాని మిని
యెట్టిపుణ్యకార్య మేనియుఁ జేయని, పామరులనుఁ గలుగు బాపములెల్ల. 2649

క. ఆపదలు సంభవించును, బాపంబులవలన నట్టిపాపము లెల్లన్
రూపఱు హరికీర్తనమున, నాపద లిడు నెల్ల గలుగు హరిదాసులకున్. 2650

క. హరికృపకుఁ జెంది పాత్రత, తరియింపఁగ నాథ యున్నయనుభావులకున్
హరిసేవ తప్ప నన్యము, శరణము లే దున్నమాట యరసితి నీకున్. 2651

—: వైష్ణవధర్మకథనము :—

ఆ. కల వనేకమార్గములు దాని నొనరింప, నచ్యుతుండు చెప్పిన విధము యాదు
వైష్ణవంబు నాఁగ వఱలెడినొకమార్గ, మది వచింతు ముఖ్య మైన దగుట. 2652

సీ. వినుము కాత్యాయని ద్వివిధంబు వైష్ణవం, బాభ్యంతరంబును బాహ్యంబు నాఁగ
శంఖచక్రాదిలక్షణము బాహ్యము ధన, సదనదారసుతాద్యసంగతయును
సర్వభూతదయయు శాంతియు క్షమయును, ధర్మబుద్ధియు స్వాత్మదర్శనమును
యోగరక్తియుఁ బురుషోత్తమభక్తియు, స్వాంతశుద్ధియును నాభ్యంతరంబు

గీ. బాహ్యవర్జిత మైనయాభ్యంతరమును
నపగతాభ్యంతర మగుబాహ్యమును వితయ
కాన వైష్ణవ ముభయాత్మకంబ లెస్స
దాన వైష్ణవుఁడు తరించుఁ దప్పకుండ. 2653

—: వైష్ణవభక్తిస్వరూపనిరూపణము :—

వ. శంఖచక్రాంకనంబును నూర్ధ్వపుండ్రధారణంబును మంత్రపరిగ్రహంబును నర్చనంబును జపంబును ధ్యానంబును నామస్మరణంబును గీర్తనంబును శ్రవణంబును వందనంబును బాదసేవయును బాదోదకపరిగ్రహంబును నివేదితాన్నభోజనంబును భక్తసేవయును ద్వాదశీవ్రతనిష్ఠయును దులస్యారోపణంబును ననుషోడశవిధంబుల విష్ణుభక్తి యలరారు చుండ్కు..

—: ద్వాదశశుద్ధిస్వరూపనిరూపణము :—

హరిగృహసమ్మార్జనోపలేపనంబును హరియనుగమనంబును హరిప్రదక్షిణంబును పాదశుద్ధులు గను విష్ణుపూజార్థంబు పత్రపుష్పోచ్చయనం బొనరించుట కరశుద్ధిగను శౌరినామ కీర్తనంబును గుణకీర్తనంబును వాక్శుద్ధులుగను కృష్ణకథాశ్రవణంబు శ్రోత్రశుద్ధి గను గోవిందదర్శనంబు నేత్రశుద్ధిగను మాధవపాదోదకనిర్మాల్యమాలాధార ణంబు శిరశ్శుద్ధిగను వాసుదేవనిర్మాల్యపుష్పాద్యాఘ్రాణంబు ఘ్రాణశుద్ధిగను పుండ రీకాక్షస్వామిధ్యానంబు మనశ్శుద్ధిగను పత్రపుష్పాదులు నైవేద్యార్పణంబు గావించుట సర్వశుద్ధిగను చెప్పంబడియె. ఈద్వాదశశుద్ధులును వైష్ణవధర్మంబులుగా నెఱుంగవలెను.

—: పంచవిధవిష్ణుపూజాస్వరూపనిరూపణము :—

మఱియును విష్ణుపూజ యభిగమనం బనియు నుపాదానం బనియు యోగం బనియు స్వాధ్యాయం బనియు నిజ్య యనియుఁ బంచవిధంబులుగాఁ జెప్పంబడియె. దేవతా స్థానమార్జనం బభిగమనంబు. గంధపుష్పాదిచయనం బుపాదానంబు. దేవతాత్మైక్య భావనంబు యోగంబు. అనుసంధానపూర్వకమంత్రజపంబును హరిసంకీర్తనంబును సూక్తస్తోత్రపాఠంబును తత్త్వాదిశాస్త్రాభ్యాసంబును స్వాధ్యాయంబు. దేవతా పూజ యిజ్య యని యెఱుంగవలయు.

—: విష్ణుపూజాఫలకథనము :—

పూజాఫలం బనంతంబున క్రమంబుగా సార్ష్టిసామీప్యసాలోక్యసాయుజ్యసారూప్య ముక్తులు ఫలంబులుగాఁ జెప్పంబడియె. 2654

క. అవగణనము వైష్ణవునకు, నెవఁడును గావింపఁగూడ దెన్నండును వై
ష్ణవుఁడు భువనత్రయంబును, బవిత్ర మొనరించు వర్ణబాహ్యుం డైనన్. 2655

క. ఏయాశ్రమమున నున్నను, బాయక వైష్ణవుఁడు చక్రపరిధారణముం
జేయంగవలయు నది యా, మ్నాయవిహిత మగుటఁజేసి మానఁగ రామిన్. 2656

—: విష్ణుచక్రనామనిరూపణము :—

వ. విష్ణుచక్రంబునకుఁ బవిత్రం బనియును జరణం బనియును నేమి యనియును సుదర్శనం బనియును సహస్రారం బనియును భ్రాతృతఘ్నం బనియును లోకద్వారం బనియును సహస్రధారం బనియును నామంబులు గలవు. తన్నామంబులును తద్ధారణప్రాశస్త్యం బును శ్రుతిస్మృతిపురాణేతిహాసంబులందుఁ జెప్పంబడియె. 2657

—: వైష్ణవచక్రాంకనప్రాశస్త్యకథనము :—

క. హరిచిహ్నంబులు దాల్చి, హరినిఁ గొలిచి రేని భక్తు లవిశంకముగన్
హరిపదము నొందుదురు స, త్వరముగ హర్యుక్త మైనధర్మం బగుటన్. 2658

వ. వైష్ణవుండు తాపనీయవిధానంబునఁ జక్రంబు నేనియు శంఖచక్రంబుల నేనియు విష్ణు పంచాయుధంబుల నేనియుఁ దప్తంబు గావించి తచ్చిహ్నంబుల భుజమూలంబులం దాల్చి విహితకర్మంబు లాచరింపఁదగు. శంఖచక్రగదాఖడ్గశార్ఙ్గంబులు దప్ప నితర వస్తువులు సమాశ్రయణంబున నిర్దిష్టంబులు గావు. సమాశ్రయణంబు వైష్ణవులకు శ్రుతిస్మృతిసమ్మతం బగుటం జేసి యావశ్యకంబు. బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రాదుల కును శంఖచక్రాంకనంబు విహితంబు. చక్రాంకితుండు గాని వైష్ణవుఁ డన సత్కర్మబహిష్కృతుండును నుపదేశానర్హుండును గాన సమాశ్రయణంబు నొసంగి సదధికారి కానేరండు. స్త్రీశూద్రాదులకుఁ జందనంబుచేతఁ జక్రాంకనంబు గావింపవలయు. బ్రాహ్మణునకుఁ దప్తచక్రాంకనంబునఁ దప్ప వైష్ణవత్వంబు సిద్ధింపఁగాలదు. బ్రాహ్మణుండు గాని వైష్ణవుండు చక్రాంకనంబు గావింప ననర్హుండు. 2659

గీ. భవనిమగ్నుల నెల్ల వైష్ణవుఁడు తాప, నీయవిధిచేతఁ జక్రచిహ్నితులఁ జేసి
పంచకర్మాధికార మేర్పఱిచి యుద్ధ, రింపవలయు జనార్దనప్రీతికొఱకు. 2660

ఆ. చక్రచిహ్నితున కొసంగినదానంబు, లుభయవంశములను నుద్ధరించుఁ
జక్రహీనునకు నొసంగినదానంబు, లసురునకు నొసంగినవియ చూవె. 2661

గీ. ఎవనిభుజములు చక్రచిహ్నితము లగునో, యతనిదేహంబునం దుండునఖిలతీర్థ
ములును సర్వాధ్వరక్రియాపుణ్యములును, భువనపావనుఁ డైనవైష్ణవుఁడు వాఁడె.

గీ. చక్రచిహ్నితు లైనవైష్ణవులు విష్ణు, పురమున సుఖించుచుందు రధ్వరశతంబు
సేసినను విద్య లెల్ల నేర్చినను జక్ర, చిహ్నరహితు లధోగతిఁ జెందువార. 2663

గీ. శంఖచక్రాంకనముల భుజంబులందుఁ, దనువునను నూర్ధ్వపుండ్రముల్ దాల్పకుండు
వైష్ణవుని వెడలింపఁగావలయు గార్ద, భమున నెక్కించి పురినుండి పార్థివుండు.

గీ. తనుగతము లైనపాపసంతతుల నెల్ల, దగ్ధ మొనరించుకొనియును దప్తచక్ర
చిహ్నములచేత మరలను జేయరాని, యఘములను జేయువైష్ణవు లధమగతుల.

గీ. చక్రచిహ్నంబు లేనివైష్ణవునియింటఁ, దగదు భుజియింప వైష్ణవోత్తముఁడు శంఖ
చక్రవర్జితుఁ డైనవైష్ణవుని శ్రుతులు, చాటుచుండుటఁ జండాలసన్నిభునిగ. 2666

గీ. శ్రాద్ధమందు నిమంత్రింపఁజనదు చక్ర, వర్జితుని వైష్ణవుం డగువాఁడు శంఖ
చక్రహీనున కొసఁగినశ్రాద్ధభోజ, నంబు గావించుఁ బితరుల నరకగతుల. 2667

గీ. చక్రవర్జిత మైనవైష్ణవునిమేను, పితృవనసమాన మగుటచే నతనిఁ జనదు
ముట్టఁగను గాంచఁగను గూడఁ దుట్టతుదకుఁ,దనకు క్షేమంబు వాంఛించుకొనెడివాఁడు.

క. గళమునఁ దులసీమాలయు, లలాటమున నూర్ధ్వపుండ్రలాంఛనము భుజం
బుల శంఖచక్రచిహ్నం, బులు గలిగినవైష్ణవోత్తములు సంసేవ్యుల్. 2669

క. ఉపనిషదర్థం బగుహరి, నెపుడును ధ్యానించుకొనుచు హృదయములోనన్
వ్యపగతకిల్బిష[illegible]మహా, రపవిత్రుల నుద్ధరింతు రంబుజవదనా. 2670

క. అని వచియింపఁగఁ బార్వతి, యనని ట్లను గౌరి యూర్ధ్వపుండ్రమహిమమున్
వినవేడ్క గలిగె దానిని, వినిపింపుము దేవ నాకు విశదము గాఁగన్. 2671

—. ఊర్ధ్వపుండ్ర మాహాత్మ్య కథనము :—

సీ. అనవుడు శర్వుఁ డి ట్లనియెఁ బార్వతి నిను, నూర్ధ్వపుండ్రమహత్త్వ ముగ్గడింతుఁ
బురుషోత్తముం డూర్ధ్వపుండ్రమధ్యంబున, నధివసించు రమాసమన్వితముగ
నద్దానఁ బుండరీకాక్షమందిర మగు, నూర్ధ్వపుండ్రములతో నొప్పుమేను
దానిచే వైష్ణవోత్తమునకుఁ గావించి, నను వందనము నొనర్చినను బూజ
గీ. సర్వతీర్థఫలంబును సర్వదాన, ఫలము సర్వాధ్వరఫలంబుఁ బడయఁగలుగు
దాన సకలాఘములును దగ్ధములు గాఁగ, నక్షయం బైనసౌఖ్యంబు నందఁగలుగు.

ఆ. సర్వతీర్థమయుఁడు సర్వయజ్ఞమయుండు, సర్వదానమయుఁడు సర్వపుణ్య
కర్మమయుఁడు విష్ణుకరుణావలోకన, పూర్ణకాముఁ డూర్ధ్వపుండ్రధారి. 2673
గీ. యజ్ఞదానతప స్తర్పణాదివిధుల, నూర్ధ్వపుండ్రంబులను దాల్పకుండఁ జేయు
నట్టివైష్ణవుఁ డధమాధమాధముండు, వ్యర్థములు వాఁడు చేయుకార్యంబు లెల్ల.
క. ఒనరించె నేని శ్రాద్ధం, బును వైష్ణవుఁ డూర్ధ్వపుండ్రములఁ దాల్చి క్రమం
బునను గయాశ్రాద్ధఫలం, బును గోటిసహస్రకల్పములవఱ కొందున్. 2675
గీ. శ్రాద్ధమున నూర్ధ్వపుండ్రధారణము సేసి, నట్టివైష్ణవునకు భుక్తి వెట్టె నేని
వైష్ణవుఁడు కల్పశతకోటివఱకుఁ దృప్తిఁ, జెందుదురు వానిపితరు లానంద మొదవ.
గీ. వైష్ణవుం డూర్ధ్వపుండ్రవివర్జితునకు, శ్రాద్ధభోజన మొసఁగిన శాశ్వతముగఁ
బితరులను ఘోరకారవస్థితులఁ జేసి, నట్టివాఁ డయి తా నగు నట్టివాఁడ. 2677
గీ. ఊర్ధ్వపుండ్రవిహీన మై యుండునట్టి, వైష్ణవకళేబరం బొకవల్లకాడ
కానఁ దగ దది పరిశుద్ధు లైనవారు, ముట్టఁగను జూడఁగను గూడఁ దుట్టతుదకు.
క. ధరియించినను ద్రిపుండ్రము, శరీరమున వైష్ణవుండు సరగున వానిన్
బరివర్జింపఁగవలయున్, గరుణింపక బుధులు మద్యఘటముం బోలెన్. 2679
వ. బ్రాహ్మణుండు శుభ్రమృత్తికచే నూర్ధ్వపుండ్రంబును క్షత్త్రియుండు కస్తూరిచే దిలకంబును వైశ్యుండు గంధంబుచేఁ బట్టాకారపుండ్రంబును దాల్పందగు ననువిశేషధర్మంబు లున్నను సామాన్యధర్మం బగునూర్ధ్వపుండ్రధారణం బెవ్వరికిని నిషిద్ధంబు గాదు.
గీ. ప్రోక్త మైనట్టిచక్రాంకనోర్ధ్వపుండ్ర, ధారణములు తిర్యక్పుండ్రధారు లైన
విప్రులకుఁ గావు విహితముల్ విహిత మగుట, వలన శాస్త్రంబులోపల వైష్ణవులకు.

—: ఊర్ధ్వపుండ్ర ధారణ విధాన కథనము :—

క. విను మింకఁ దిలకధారణ, మునుగూర్చి దానిశ్రవణమును గావింపం
గను హరిసారూప్యంబును, గనఁగలుగును జూవె పాపకర్ముల కేనిన్. 2682

వ. వైష్ణవుం డగువాఁడు త్రిసంధ్యంబులను నూర్ధ్వపుండ్రంబులు ధరియించి యుండవలయు. విష్ణుపాదాకారంబు గలిగి సాంతరాళం బగు పుండ్రంబునందు నారాయణుండు లక్ష్మీ సహితంబుగా నుండుంగాన సచ్ఛిద్ర[illegible] [illegible] [illegible] బగు పుండ్రంబు నిషిద్ధంబు. కృష్ణతులసీమూలంబు[illegible] గంగాతీర[illegible]కాని ద్వారవతియం దుండువాసుదేవ[illegible] సర్వ[illegible] [illegible]మూలం బును జలాశయంబును సింధుతీరంబును [illegible] [illegible] శ్రీకూర్మం బును [illegible]గంబును నృసింహాశ్రమం[illegible] [illegible] విష్ణ్వభి షేకజలంబు ప్రవహించెడిస్థలంబు[illegible] [illegible] [illegible] [illegible] ప్రదేశంబునుండికాని గ్రహింపంబడిన[illegible] [illegible] [illegible] ధరించి యూర్ధ్వపుండ్రంబులు దీర్చికొనుట యుక్తం[illegible]. [illegible] [illegible] [illegible] యగ్నిహోత్రభస్మంబున నేని [illegible] [illegible] [illegible]ధ్వపుండ్రంబు [illegible]కరంబు. శ్యామమృత్తిక శాంతికరంబు. రక్తమృత్తిక వశ్యకరంబు. [illegible] [illegible] [illegible]రంబు. శ్వేతమృత్తిక మోక్షకరంబు. వర్తులంబును [illegible] [illegible] [illegible] హ్రస్వం బును దీర్ఘంబును విస్తృతంబును [illegible] [illegible] [illegible] [illegible] గ్రంబును ఛిన్నమూలంబును బద[illegible] [illegible] [illegible] నారక్తం బును నంగుళ్యకల్పితంబును విగంధంబును [illegible] [illegible]పుండ్రం బనర్థకరంబు. నాసికామూలంబు మొదలుకొని లలాటంబు[illegible] [illegible] [illegible]ర్ధ్వపుండ్రం [illegible] దగు. భ్రూమధ్యంబు మొదలుకొని [illegible] [illegible]దగు. [illegible] [illegible] బంగుళ ద్వయప్రమాణంబుగ నుండందగు. పార్శ్వ[illegible] [illegible]మాత్రంబుగా నుండందగు. లలాటంబునఁ గేశవుని నుదరంబున నారాయణుని [illegible] మాధవునిఁ గంఠకూబ రంబున గోవిందుని దక్షిణకుక్షిపార్శ్వంబున విష్ణుని దక్షిణబాహువున మధుసూదనునిఁ గంధరంబునఁ ద్రివిక్రముని వామకుక్షిపార్శ్వ బున వామనుని వామబాహువున శ్రీధరుని శ్రోత్రంబుల హృషీకేశునిఁ బృష్ఠంబునఁ బద్మనాభునిఁ ద్రికంబున దామో దరుని ధ్యానించుచు ద్వాదశోర్ధ్వపుండ్రంబులు ధరియింపఁజను. కుక్షియందును దత్పార్శ్వంబులందును దశాంగుళాయతంబుగను లలాటంబునందును శ్రోత్రయుగ్మంబు నందును బృష్ఠమందును ద్రికంబునందును గంఠకూబరంబునందును జతురంగుళప్రమా ణంబుగను బాహువులందును వక్షస్థలంబునందును నష్టాంగుళపరిమాణంబుగను బుండ్రం బుండవలయు. పుండ్రంబులయంతరాళంబులయందు హరిద్రను లక్ష్మినిగా భావించుచు నుంపవలయు. ఆదర్శంబునంగాని సలిలంబునంగాని చూచుచు నూర్ధ్వ పుండ్రంబులు ధరించుట యుక్తంబు. విప్రులకు దక్షిణకర్ణంబున జలంబును వేదంబులును జంద్రాదిత్యులును వాయువును గంగయును నాసికయందు హుతాశనుండును నుండుం గావునఁ దదుభస్పర్శంబువలనఁ బారిశుద్ధ్యకాంక్షి యగుబ్రాహ్మణుండు శుద్ధిం జెందు. [illegible]పుండ్రంబులు బ్రాహ్మణునకు విహితంబులు. క్షత్రియుండు వాసు

కేశవుని ధ్యానించుచు లలాటంబున నొక్కపుండ్రంబును ప్రద్యుమ్నుని ధ్యానించుచు
వక్షంబున నొక్కపుండ్రంబును పురుషోత్తముని ధ్యానించుచు బాహువు
లందు నొక్కపుండ్రంబులను పార్శ్వంబుల గోవిందుని ధ్యానించుచు లలాటంబున
నొక్కపుండ్రంబును కృష్ణుని ధ్యానించుచు వక్షంబున నొక్కపుండ్రంబును శ్రీ
పాదములందు నారాయణుని ధ్యానించుచు లలాటంబునం దొక్కపుండ్రంబు ధరింప
వలయు. ఎల్లవేళల లలాటంబుమొదలుకొనియే పుండ్రధారణంబు గావింపవలయు
నంతరమున లలాటంబున నూర్ధ్వపుండ్రంబు మొదటిదిగాఁ జెప్పంబడియె. అశ్వత్థ
పత్త్రాకారంబును వేణుపత్త్రాకారంబును బద్మకుట్మలాకారంబునుం గలపుండ్రత్రయంబు
ముఖ్యంబులు. దీపాకారంబుగాని దండాకారంబుగాని కలయూర్ధ్వ
పుండ్రంబు భాగవతులకు సహితంబు.

—: గోపీచందనమాహాత్మ్యధారణవిధికథనము :—

మఱియును గోపీపుష్కరజస్యమ్మృత్తిక గోపీచందనంబు. తదుద్వర్తనంబున సకలవ్యాధు
లును నాశములును నశియించును. గోపీచందన మున్నగృహంబు తీర్థభూత మనియు
సర్పాది సకలభయంబులును శోకమోహంబులును నుండవ వని విష్ణువు భాషించె. సర్వ
కామప్రదంబును మోక్షప్రదంబును నగుగోపీచందనంబు వైష్ణవు లగుభాగవతులకు
సంతతధారణంబు. తత్స్పర్శమాత్రంబుచే నరుండు పవిత్రుండగు. తులసీకాష్ఠగంధం
బును తులసీమూలమృత్తికయును హరిచందనంబును గోపీచందనంబునుం గలిసి లేప
నంబు గావించిన గోవిందుండు సంతుష్టుండగు. గోపీచందనధారి యగువైష్ణవుండు పిత
రులకు గయాశ్రాద్ధంబు గావించినఫలమ్ముం జెందు. లలాటంబున దండాకారంబును
వక్షంబునఁ బద్మాకారంబును బాహుమూలంబున వేణుపత్త్రాకారంబును నన్యప్రదేశం
బులందు దీపాకారంబునుంగా గోపీచందనం బుండందగు. దక్షిణబాహుమూలంబున
మీఁదనాలుగుచక్రంబులును గ్రిందనామముద్రాద్వయంబును వానినడుమ శంఖంబును
పార్శ్వంబులందు రెండురెండుపద్మంబులును వామభుజంబునఁ బూర్వమట్ల నాలుగు
శంఖంబులును నామముద్రాద్వయంబును ధరింపందగు. పార్శ్వంబులందుఁ జక్రంబును
రెండురెండుగదలును ధరియింపందగు. లలాటంబున గదయును హృదయంబున నామ
ముద్రయును మూఁడుమూఁడుచక్రంబులును మధ్యమున రెండురెండుశంఖములును
ధార్యంబులు. హృదయంబునను పార్శ్వమునను స్తనోర్ధ్వప్రదేశమునను బాహువులం
దుంబలె గదాపద్మంబులు ధార్యంబులు. కర్ణమూలద్వయంబున మూఁడుమూఁడు
చక్రంబులును దదన్యతిలకంబులం దొక్కొక్కచక్రంబును ధార్యంబులు. తిలకధారణం
బున బ్రాహ్మణాదిచండాలపర్యంతంబును సర్వవైష్ణవులకును పాపశుద్ధి యగు. శిష్టసం
ప్రదాయంబు ననుసరించి తిలకంబు ధరింపందగు. అన్నియును ధరింపలేనియెడల వీనిలో
నిచ్ఛానుసారంబుగా నేదియొకటి యైనను ధరింపందగు. నియమంబు లేదు. గోపీచందనం

బున శంఖచక్రగదాపద్మనామముద్రలు [illegible] నాయకుం
డుగాఁ జెప్పఁబడియె. తులసీయును హరిపాదోదకంబును [illegible]
మందు గదాహస్తుఁడగును [illegible]
బున నందకహస్తుఁడగును భుజద్వయంబున శంఖచక్రాంకుఁడగును [illegible] యెవ్వాఁడు
భాగవతోత్తముండుగాఁ జెప్పఁబడియెను. గోపీచందనతిలకంబు ధరియించువారలకు దుర్గతి
కలుగనేరదు శంఖచక్రంబులు బాహువులందు ధరియించువారలపుణ్యంబు మోక్షదా
యకంబు. గోపీచందనతిలకధారి [illegible]
రూపుం డై [illegible] జను. శంఖచక్రగదాపద్మనామముద్రాంకితులు తులసీకాష్ఠమా
లాధారులును ద్వాదశతిలకధారులును ముక్తులుగాఁ జెప్పఁబడిరి. 2683

క. ఒనరఁగఁ దాల్చిన సీనిధ, మున [illegible] గోపీచం
దనమున నొనరిచి ధరఁ బ్రా, వనముగఁ బొందుదురు [illegible]. 2684

వ. తులసీమిశ్రితంబును శంఖస్థితంబును నగుసలిలంబున ద్రావునను దేహంబునం బ్రోక్షించి
నను నమస్కరించినను గోటిజన్మపాతకంబులు నశియించు. తద్వ్యాపృతుఁ భూపతితం
బయ్యె నేని యష్టకోటిపాతకంబులు నాశమొందు. జలశంఖంబు శిరంబునం దాల్చి
ప్రదక్షిణంబు గావించి నిత్యంబును బదోదకంబు శిరంబునం బ్రోక్షించుకొనువానిజ
న్మంబు సఫలంబు. గృహమందు శంఖంబును గరుడాన్వితం బగుఘంటయును వాసు
దేవునిపురోభాగంబున నుంపనివాఁడు భాగవతుండు గానేరఁడు.

— ద్వాత్రింశదపరాధస్వరూపకథనము —

యానపాదుకలచే భగవన్మందిరమున కేఁగుటయు దేవోత్సవముల సేవింపకుండుటయు
భగవంతుని యెదుట నమస్కరింపకుండుటయు నుచ్ఛిష్టసమయంబున వందనాదు
లొనర్చుటయు నాశౌచకాలంబునఁ బ్రణామంబు గావించుటయు నేకహస్తప్రణామంబును
భగవత్పురోభాగంబునఁ బ్రదక్షిణంబు గావించుటయు భగవంతునియెదుటఁ బాద
ప్రసారంబును బర్యంకసేవనంబును శయనంబును భక్షణంబును మిథ్యాభాషణంబును
నుచ్చైర్భాషణంబును మిథోజల్పంబును రోదనంబును విగ్రహంబును నిగ్రహంబును
ననుగ్రహంబును క్రూరభాషణంబును గంబలావరణంబును బరనిందయును బర
స్తుతియును నశ్లీలభాషణంబును నపానవాయువిమోచనంబును శక్తి యున్నను గౌణో
పచారంబు గావించుటయును ననివేదితభక్షణంబును దత్తత్కాలోద్భవఫలాద్యనర్ప
ణంబును వినియుక్తావశిష్టప్రదానంబును పృష్ఠీకరించి భుజించుటయును గురుస్తోత్రంబున
మౌనంబును నిజస్తోత్రప్రవృత్తియును దేవతానిందయును నను నీముప్పదిరెండును భగ
వద్విషయకాపరాధంబులుగాఁ జెప్పంబడియె. 2685

క. అపరాధసహస్రము లె, ల్లపుడును గావించు చుంటి నవి యన్నియు న
ప్రపదమున సైఁచి నను నీ, కృపతం బ్రాతునిఁగఁ జేయు మే నీవాఁడన్. 2686

వ. అని ప్రార్థించి సహస్రనామంబు గావించు నేని సర్వాపరాధంబులను క్షమించి నారాయణుండని భక్తిపూర్వకము హస్తావలంబనంబు నొసంగు. 2687

క. ననుఁ బొగడు నెమ్మి గబళం, బునకుం గబళంబునకును భుజియించెడిస
జ్జను లశ్వమేధఫలం, బును బొంద రటంచు మధురిపుండు వచించెన్. 2688

వ. వర్తులంబగు నలాబువును సవల్కలం బగులశునంబును దాళఫలంబును శుక్లవృంతాకంబును వైష్ణవుండు భక్షింపరాదు. వటాశ్వత్థార్కపత్త్రంబులందును గుంభీతిందుక పత్త్రంబులందును గదళీకోవిదారపత్త్రంబులందును వైష్ణవుండు భుజియింపందగదు. శ్రావణమాసంబున శాకంబును భాద్రపదమాసంబున దధియును నాశ్వినమాసంబున దుగ్ధంబును గార్తికమాసంబున నామిషంబును వైష్ణవుండు పరిత్యజింపవలయు. గం[illegible]గునీవారధాన్యంబులును హిలమోచికావాస్తూకమూలకకాలశాకంబులును వైష్ణవుండు వర్జింపవలయు. వైష్ణవుండు హవిష్యాన్నంబు భుజింపందగు. ఇవ్వియెల్ల నగునది హవిష్యాన్నంబుగాఁ జెప్పంబడియె. పుష్కరమాలికయును దులసీమాలికయును నామలకమాలికయును వైష్ణవునకు ధార్యంబులు. తులసికాష్ఠ మాలికాధారుండై చేయుపిత్ర్యదేవతాకార్యంబులు కోటిగుణఫలోపేతంబు లగు. 2689

క. శిరమునఁ దులసీపత్త్రము, ధరియించి యొనర్చుకర్మతతులకుఁ బొందున్
నరుఁ డక్షయ మగుఫలమును, బురుషోత్తమసంప్రసాదమునకున్ గుఱియౌ. 2690

—: న్యాసమంత్రమంత్రార్థకథనము :—

వ. న్యాసంబునందును నర్చనంబునందును నేకమంత్రం బాశ్రయింపందగదు. ద్వయం బేని న్యాసమంత్రం బేని వైష్ణవగురునివలనఁ గైకొనందగు. 2691

గీ. గురుని సేవించి యొక్కవత్సరమువఱకుఁ, బొంది తద్దయ సంస్కారములను జెంది
కైకొనందగు మంత్రయుగ్మమును నితర, విష్ణుమంత్రంబులను గూడ వైష్ణవుండు.

క. మొదట ద్వయంబును గైకొని, పదపడి మంత్రాంతరములఁ బడయఁగ నొప్పున్
మొదటఁ గొనకున్న ద్వయమును, దదితరమంత్రాంతరములఁ దగదు గ్రహింపన్.

క. న్యాసము ముఖ్యము వైష్ణవ, దాసుల కద్దాన శ్రేష్ఠతను వహియించున్
న్యాసపరుం డందఱిలో, న్యాసమనువు దానఁ దగు వినంగను నీకున్. 2694

గీ. న్యాసమంత్ర మష్టాక్షర మగుట దాని, విషయ మంతయు వినిచెద విశదముగను
బ్రణవ ముండుట మొదట స్వభావముననె, యమ్మహామంత్రమునకు శ్రైష్ఠ్యావహంబు.

ఆ. బ్రహ్మరూప మైనప్రణవంబు సర్వమం, త్రములలోన మొదటఁ దగును గూర్ప
మంత్రసిద్ధి గలుగ మంత్రంబుననె యది, యున్నఁ దత్ప్రభావ మెన్నఁదరమె. 2696

గీ. సర్వమంత్రంబులకును నైసర్గికముగఁ, బ్రణవ మొదవమి నష్టాక్షరమునఁబోలె
వాని కన్నింటికిని గూడ దీని కున్న, తేజు లే దనియెడిమాట తేటపడియె. 2697

సీ. అని యో మునులార వినవలెనటు పరమము, మనల సమస్త మునులకును
నయముమీరువాత నారాయణాఖ్య యాయున్న, మంత్ర నామధేయములను ప్రాసలుగ
నష్టాక్షరోపేత సుమహామంత్రంబై యుండు, నామంత్రమున కెల్ల పరమాత్మ ఋషి
నారాయణుండె తన్మంత్రరాజమునకు, దేవత గాయత్రి ఛందసమునిను
గీ. దనరు గాయత్రి ఛందస్సుగను నలరు, బీజము ప్రణవంబు శ్రీ శక్తి
శక్తిగను దాని న్యాసంబు సలిపి సౌఖ్య, మొంది నారాయణుని జపింపవలెను.

వ. ఓంకారాదిక నమస్కారాంత్యంబగు నష్టాక్షర మంత్రంబును బ్రహ్మాక్షరంబునుం
గాఁ జెప్పంబడియె. ఓంకారంబుచే లక్ష్మీశుండును జగన్నియంతయును బరమపురుషుండును
నిర్గుణుండును సగుణుండును జగత్కర్తయును జగత్పాలకుండును జగదీశ్వరుండును నగు
మహావిష్ణుండును మకారంబుచే జగదీశ్వరియును విష్ణుపత్నియు నిత్యానపాయినియును జగ
దాధారభూతయును జగన్మాతయును విష్ణువక్షఃస్థలస్థితయును మహాలక్ష్మియును మకా
రంబుచే క్షేత్రజ్ఞుండును దేహేంద్రియమనః ప్రాణాదులకు భిన్నుండును స్వప్రకాశుండును
భగవచ్ఛేషభూతుండును సచేతనుండును బంచవింశకుండును నిత్యుండును నగుజీవుం
డును జెప్పంబడియె. ఇయ్యది ప్రణవార్థంబు. ఇంక నమశ్శబ్దార్థంబు వివరించెద. మకా
రం బహంకారార్థకంబు. నకారంబు నిషేధార్థకంబు. సమాసించుటయు విసర్గన్యాసంబుచే
మనఃపదం బయ్యె. కావున సహాకారము లేని మనమని భాషింపవలయు నని
భావంబు. అహంకారవిముక్తాత్ముండగుటయె ముక్తిమార్గంబనం బడు. ఇంక నారా
యణపదార్థంబు వివరించెద. నారశబ్దంబునకు నరసమూహంబని యర్థంబు. నరస
మూహం బన జీవసంఘంబు. అయనమనఁ స్థానమని యర్థంబు. జీవసంఘంబునకు
నివాసస్థానమగుటచేతను జీవసంఘంబు నివాసస్థానంబుగాఁగలవాఁ డగుటచేతను నుభ
యవిధంబులను నారాయణుం డని చెప్పంబడియె. మఱియును నారశబ్దంబునకు నర
సమూహం బనియు నయనశబ్దంబునకు గతి యనియు నర్థంబు. జీవసంఘంబున కెల్ల
గతి యొక్కఁడగుటంజేసి నారాయణుం డయ్యె. 2699

సీ. అఖిలలోకేశ్వరుం డఖిలలోకవ్యాపి, యఖిలలోకాతీతుఁ డవ్యయుండు
భూతభవ్యాత్ముండు పురుషుఁ డచ్యుతుండు స, హస్రలోచనుండు సహస్రపదుండు
హరి మహేశ్వరుండు సహస్రశీర్షుండు విరా, ట్స్వరూపుండు వేదనిరూపితుండు
పరమాత్ముండు శివుండు ప్రణవస్వరూపుండు, సవిత యనంతుండు శాశ్వతుండు
గీ. ప్రకృతిపరుఁ డీశ్వరుండు హిరణ్మయుండు, యజ్ఞపురుషుండు యజ్ఞంబు యజ్ఞకర్త
యజ్ఞపతి యజ్ఞఫలదాత యజ్ఞభోక్త, యద్వితీయుండు సాక్షి నారాయణుండు.
గీ. మొదట నొక్కనారాయణమూర్తి దక్క, నీకనంబడు లోకంబు లెవియు లేవు
లేఁడు విధి పంచభూతముల్ లేవు సురలు, లేరు లేరు మహర్షులు లేను నేను. 2701
గీ. అంతటవ్వాని నూర్ధ్వనాభిచందమున లోక, ములను వెడలించుచును వెలుపలికి మరలఁ
గొని తనయందు లోనికిఁ గుతుకత మొదవ, హరి యనెడి పేరు వొందె నారాయణుండు.

వ. నారాయణునకు [illegible] నుండవలెనుగాక దాస్యం బని యర్థంబు. 2703

ఆ. హరికి దాసభావంబె యెంతయు స్వాతంత్ర్యంబు, లేమి జీవు డెదను లేశ మేని
తన స్వభావంబు దాల్పగను నిజబుద్ధిచే, గార్యముల నొనర్పగడగుటయును. 2704

వ. దీనిచే లక్ష్మీనారాయణులు లనపాయు లనియు వారి కిరువురకును జీవుండు నిత్యసన్ని-
-హితుండగు ననియును స్వస్వరూపాహంకారంబు విడిచి సర్వకాలంబులందును లక్ష్మీనారాయణ
కైంకర్యంబు గావించుచుండుటయే మోక్షం బనియును ఫలితార్థంబు. 2705

గీ. ఇట్లు మంత్రార్థమును గ్రహియించి ద్విజుడు
మంత్రనిష్ఠయోగి యౌనట్టి మహిమ మొదవ
[illegible]
[illegible] 2706

వ. అట్టి నారాయణునకు భోగార్థంబు పరమవ్యోమమును లీలార్థంబు సర్వజగంబులును
నేర్పడియె. పరమవ్యోమంబు త్రిపాద్విభూతి యనియు సర్వజగంబులును నేకపాద్వి
భూతి యనియుం బరగె. త్రిపాద్విభూతి త్రిపాదమాత్రంబు నిత్యంబు. ఏకపాద్విభూతి
యేకపాదమాత్రంబు నిత్యంబు. నారాయణుండు భోగవిభూతియందు విహరించునప్పుడు
లీలావిభూతిని దనగిష్టంబునం దాల్చు. 2707

సీ. నారాయణుని బోలె నారాయణియు సర్వ, తోముఖకరాంఘ్రిశీర్షాస్య యగుచు
సచరాచరం బగుసర్వజగంబున, కాశ్రయం బగుచుం దదాది యగుచు
సృష్టిలయంబులం జేయుచు నక్షిమీల, నంబుచేత నిమీలనంబుచేతం
బోషించుచును సర్వభువనంబులను నాత్మ, కరుణాకటాక్షవీక్షణముచేతం

గీ. ద్రిభువనవ్యాప్త యగుచును ద్రిగుణ యగుచు, దీపిలుచును లక్ష్యాలక్ష్యరూపమునను
బరగు చుండుం దదీయరూపంబ సకల, భామినీజనరూపసౌభాగ్య మెల్ల. 2708

క. ఆమెకటాక్షముచేతనె, సామర్థ్యము నొంది రవియు శశియును నమర
స్తోమమును నేను బ్రహ్మయు, నోముచు నుంటిమి జగత్సమూహము నెల్లన్.

సీ. నిత్య భూతేశ్వరి సత్య విష్ణుప్రియ, క్షీరోదతనయ శ్రీ సీత లక్ష్మి
పద్మ సుందరి సతి పద్మాక్షి రుక్మిణి, విష్ణ్వనపాయిని విష్ణుపత్ని
గౌరి సరస్వతి కమల పద్మాలయ, సర్వసుఖప్రద స్వాహ శాంతి
సర్వవేదవతి భూ స్వధ లీల శుభ విద్య, రతి మహాదేవి సర్వగత మాత

గీ. పద్మహస్త హిరణ్మయి భద్రమూర్తి, శోకసంహారిణి యనంత లోకనాభి
రమ దురాధర్ష చంద్ర హిరణ్యవర్ణ, భువననేత్రి నారాయణభోగదాత్రి. 2710

క. అనియెడిలక్ష్మీనామము, లను బ్రాతఃకాలమునం దలంచెడివారల్
ధనధాన్యభోగభాగ్యము, లను జెందుదు రవిరతముగ లక్ష్మీకృపచేన్. 2711

గీ. ఆమహాలక్ష్మి ప్రభవోలె నగ్నియందు, రాజిలుచు నుండు నెవనియురంబునందు
నట్టినారాయణునకు దాస్యంబు సేయు, భాగ్యమునకంటె లే దొండు పరమపదము

వ. నారాయణుండు నిర్గుణుం డనఁ బ్రాకృతహేయగుణరహితుం డనియుఁ బ్రపంచంబు మిథ్యాభూతం బను దృశ్యమానం బగు నేకపాద్విభూతి యసత్యం బనియు నెఱుంగ వలయు. నారాయణుండు ప్రకృతి యగుమహాలక్ష్మియం దు సృష్టిస్థితిలయంబులం గావించు చుండుటం జేసి దాని జగత్ప్రసూతియును మహాలక్ష్మి జగన్మాతయు నయ్యె. స్వభోగార్థంబు నారాయణునిచే మహాలక్ష్మి స్వీకరింపఁబడెను. అవ్యక్త ప్రకృతి మాయ మహావిద్య జగన్మయి యోగనిద్ర మహామాయ త్రిగుణ [illegible] ప్రధానము ననునామంబులచేఁ బరగి మహాలక్ష్మి సృష్టిస్థితిలయ హేతుభూత యయ్యె.

—. ఏకపాద్విభూతిస్వరూపకథనము :—

ప్రకృతినిర్మితం బగు బ్రహ్మాండం బంతయును నేకపాద్విభూతి గాఁ జెప్పంబడియె.

—. త్రిపాద్విభూతిస్వరూపకథనము :—

ప్రధానంబునకును బరమవ్యోమంబునకును నడుమ విరజానది కలదు. అయ్యది వేదాంగ స్వేదజనితతోయప్రస్రావిత యై యుండు. దానిపరపారంబునఁ ద్రిపాద్విభూతి కలదు.

—: వైకుంఠవ్యూహకథనము :—

సీ. అదియె నారాయణపదము బ్రహ్మపదం బ, సంఖ్యంబు శుద్ధంబు స త్త్వమయము
ప్రళయవర్జితము హిరణ్మయం బజరంబు, శాశ్వతం బమృత మక్షరము శుభము
సర్వవేదమయంబు సుపవిత్రమై వైశ్వానర, శతకోటిసమధికచ్ఛవియుతంబు
జ్ఞానదృశ్యంబు బ్రహ్మానందసుఖనామ, ధేయం బనంతంబు దివ్యతమము
ఆ. పరమపదము మోక్షపదము జాగ్రత్స్వప్న, వర్జితము సుషుప్తివర్జితంబు
వేదగోపితం బనాది వైకుంఠంబు, మహిమసంభృతము తమఃపరంబు. 2714

క. ఆవిష్ణుపదము నొందిన, పావనులకు లేదు మరలఁ బ్రభవము వారల్
సేవించు చుందు రచట మ, హావిష్ణుని నిత్యమును మహానందమునన్. 2715

ఆ. అమ్మహాపదంబునందుఁ బ్రవేశింపఁ, గాదు సాధ్యమబ్జజాదులకును
సర్వమును నెఱుంగఁజాలిననాకును, దానిమహిమ మెఱుఁగఁ దరము గాదు. 2716

గీ. శాస్త్రమార్గోపలబ్ధవిజ్ఞానమునను, గాంతు రద్దాని యోగిపుంగవులు రవియు
శశియు నగ్నియు నెట్టితేజంబు గూడఁ, దత్ప్రభాసన్నిధిని బ్రదీప్తములు గావు. 2717

ఆ. ఆత్రిపాద్విభూతియందు హిరణ్మయం, బులును నిర్వికారములును నిత్య
ములును శుద్ధసత్త్వములు వేదమయములు, గల వనేకలోకములు భవాని. 2718

సీ. కానరా వచ్చుటఁ గామంబు క్రోధంబు, మదలోభములు మోహమత్సరములు
విలసిల్లు చుందును వేదరసాంబుపూ, రమనోహరము లై నహ్రదము లచటఁ
బొలుపారు చుందురు పురుషులు స్త్రీలును, నతులితశ్రుతిమయాకృతుల నచటఁ
గావింప చుందురు గల్పకాళ్ల మచ్చోటు, సామగానరవంబు శ్రవణసుఖము

గీ. కలుగఁబడుచు నుండు భావనపావనము లైన
గోవు లచ్చట జనియుచు నాఁగావుఁగాయు
దుఃఖమును సితిబాధలు వంగితములును
నామయంబులును భయమును నచట లేవు. 2719

క. హరినామామృతపానము, నిరతంబును జేయుచుండు నిష్కలుషుల కా
పరమపదము గోచరమగుఁ, బరుల కొసఁగ్చెసను నెట్టిబహుపుణ్యములన్. 2720

వ. అన్యక్షేత్రాంతరప్రాసాదంబులకు బరమపదవిరజామధ్యప్రదేశంబు గమ్యస్థానంబు. 2721

సీ. అనుపమజనసమావ్యాకీర్ణమును మణి, ప్రాకారతోరణరాజితమును
గాంచనప్రాసాదకమనీయమును నవ, రత్నవిమానవిభ్రాజితమును
నిశ్శ్రేయసంబును నిర్వాణమును నైన, మహితవైకుంఠధామంబునం దమరఁ
గలదు దివ్యపురంబొకం డయోధ్య యనంగ, మణిగోపురద్వారమండితంబు

గీ. భానుకోటిసహస్రప్రభావిభాస
మానమును నిత్యకల్యాణమంజులమును
ననితరప్రాప్యమును మహాహ్లాదదమును
సకలసురగణమునిజనసంస్తుతమును. 2722

వ. పంచపంచాశద్యోజనవిస్తారాయామంబును సహస్రయోజనతుంగప్రాసాదకోటివిభూషితంబును నానాహృద్యనిత్యయౌవనదివ్యస్త్రీపురుషశోభితంబును నై యుండు నప్పురంబునకుఁ బ్రాగ్ద్వారంబునఁ జండప్రచండులును దక్షిణద్వారంబున భద్రసుభద్రులును బశ్చిమద్వారంబున జయవిజయులును నుత్తరద్వారంబున ధాతృవిధాతలును ద్వారపాలకులు గను గుముదకుముదాక్షపుండరీకవామనశంకుకర్ణసర్వనేత్రసుముఖసుప్రతిష్ఠితు లష్టదిక్పాలకులుగను నుండి రక్షించు చుందురు. తత్పురమధ్యంబున జగన్మోహనం బగు దివ్యాంతఃపురంబు గలదు. తన్మధ్యంబున మాణిక్యస్తంభసహస్రవిరాజమానంబును రత్నమయంబును నిత్యముక్తసమాకీర్ణంబును సామగానోపశోభితంబును నగునొక్క దివ్యమండపంబు గలదు. తన్మధ్యంబునఁ బాదవిగ్రహులును ఋగ్యజుస్సామాథర్వరూపులును నిత్యులును నగుధర్మజ్ఞానైశ్వర్యవైరాగ్యదేవతలచేతను శక్తి యాధారశక్తి చిచ్ఛక్తి సదాశివ యనుధర్మాదిదేవతాశక్తులచేతను బరివేష్టితంబును నగునొక్క దివ్యసింహాసనంబు గలదు. తన్మధ్యంబున సర్వాక్షరమయం బగుయోగపీఠంబు గలదు. రవియును జంద్రుఁడును వైనతేయుండును వహ్నియును గూర్మంబును నాగేంద్రుండును సర్వమంత్రంబులును సకలచ్ఛందస్సులును దద్యోగపీఠత్వముం జెంది యుండె. తన్మధ్యంబున నుదయార్కసమప్రభం బగునొకయష్టదళపద్మంబు గలదు. తన్మధ్యంబున సావిత్రి యనుకర్ణికయందుఁ గోటిసూర్యప్రకాశమానుం డగునారాయణుండు హిరణ్యవర్ణయును సువర్ణరజతస్రగలంకృతయును సర్వలక్షణసంపన్నయును జతుర్భుజయును గరద్వయగృహీతపద్మయుగ్మయును నితరకరద్వయగృహీతమాతులుంగ

తాంబూలదపాత్రయును నిత్యానపాయినియును [illegible] నాసీనలై మహాలక్ష్మిరూపాంతరంబులుగా స్వపార్శ్వభాగంబులయందు సమాసీనలై భూలీలలును సప్తదిగ్భాగంబులయందుఁ జామరగ్రాహిణు [illegible] క్రియ యోగ ప్రహ్వ సత్య [illegible] యనుసప్తశక్తులును [illegible] పంచ శతిసంఖ్యాకలును నగుదివ్యాప్సరస్త్రీలును [illegible] నిత్య ముక్తు లగునితరభక్తులును బరివేష్టించి [illegible] గేలు చుండు. వైకుంఠలోకంబునకు బ్రాగ్దిక్కునందు వాసుదేవలోకంబును నాగ్నేయ దిక్కునందు లక్ష్మిలోకంబును దక్షిణదిక్కునందు సంకర్షణలోకంబును నైరృతిదిక్కు-నందు సారస్వతలోకంబును బశ్చిమదిక్కునందుఁ బ్రద్యుమ్నలోకంబును వాయువ్యదిక్కు-నందు రతిలోకంబును నుత్తరదిక్కునం దనిరుద్ధలోకంబును నీశానదిక్కునందు శాంతి లోకంబును బ్రథమావరణంబుగను బ్రహ్మాదిమహాభక్తలోకంబులు ద్వితీయావర ణంబుగను మత్స్యకూర్మాదిలోకంబులు తృతీయావరణంబుగను సత్యాచ్యుతానంత దుర్గావిష్వక్సేనగజాననశంఖపద్మనిధిలోకంబులు చతుర్థావరణంబుగను సర్వాత్మ్యయ స్వరూపంబు లగుఋగ్యజుస్సామాథర్వసావిత్రీగరుడధర్మముఖలోకంబులు పంచమా వరణంబుగను సకలశస్త్రాస్త్రయంత్రసంయుతంబు లగుశంఖచక్రగదాపద్మఖడ్గశార్ఙ్గహల ముసలలోకంబులు షష్ఠావరణంబుగను ఇంద్రాగ్నియమనిరృతివరుణవాయుకుబేరే శానలోకంబులు సప్తమావరణంబుగను నుండు. మఱియును వైకుంఠంబునందు విశ్వే దేవసాధ్యమరుద్గణాదినిర్జరు లసంఖ్యాకంబుగా నిత్యులై యున్నవారు. ప్రాకృతస్వర్గ లోకంబునం దుండుమహేంద్రాదినిర్జరు లెల్లరును ననిత్యు లని తెలియందగు. 2723

ఆ. అట్లు నిత్యముక్తు లగుదివ్యభామినీ, దివ్యపురుషు లెల్లఁ దేజరిలుచు
నుండ మోక్షధామ మొప్పారు నుత్తమ, మదికి నందరానిమహిమఁ గోడ. 2724

సీ. అనివచించుటయు ని ట్లనియెఁ బార్వతి నాథ, యకలుషుం డైననారాయణుండు
పరమపదంబున భాసిల్లువాఁ డేక, పాద్విభూతిని నేరుపఱుప నేల
యతనికి ఫల మేమి యద్దానఁ దెలుపుము, నావుడు శర్వుఁడు దేవి వినుము
పరమేశ్వరుండు త్రిపాద్విభూతిపదంబు, నం దుండఁగను మహానందమునను

గీ. ప్రకృతి నుతియించి యాతనిఁ బ్రబలముగను, దేవ జ్ఞానవిహీనులు దిక్కు- లేని
వారు హీనశరీరులు ఘోరదుఃఖ, పతితు లగుజీవు లుండి రపారముగను. 2725

గీ. సర్వశక్తివి సర్వవిజ్ఞాననిధివి, సర్వసంరక్షకుండవు సర్వభూత
హితుఁడవు కృపాంబునిధివి సర్వేశ్వరుఁడవు, వారలను నుద్ధరింపంగవలదె నీకు. 2726

సీ. అని నివేదించుటయును వాసుదేవుండు, ప్రకృతిసంస్థుం డయి ప్రకృతియంద
[illegible] ఘనాదిని గాల్య ముసు ధరువాత్రే సర్జన మొనర్చి

సర్వజగత్సృష్టిసంకల్పమున యోగ, నిద్రతో శయనించె నీట నంత
ముకుళితాస్వీయనాభికమలంబు వికాస, మును జెందఁ గాలసంయోగమునను

గీ. దానిలోనుండి పుట్టె విధాత హరిని, బ్రస్తుతింపంగ లేచి నారాయణుండు
నై జనాభిసరోజమున నె హిరణ్మ, యాండమును సృజియించి తా నందుఁ జేరి.

క. ఒనరంగ మిగుల ధ్యానగ, మును బుట్టె తదీయఫాలమున స్వేదము భూ
మిని బడియె దానిలోపల, జనియించితి నేను శూలసహితము గాఁగన్. 2728

గీ. ఇట్లు జనియించి నేను భయంకరముగ, వినయమున మ్రొక్కి దేవదేవునకు స్వామి
యొనరఁ జెప్పుము చేయంగ నగునొ నాకు, ననుడు నిట్లానతిచ్చె నారాయణుండు.

గీ. మామకమనసంకల్ప కాంశమున రుద్ర, నిన్నుఁ బుట్టించితిని గాన నీవు సేయు
ము జగములలోకసంహారంబు ననుడు నేను, దాల్చినాఁడఁ దదాజ్ఞ నాదలను నంత. 2730

వ. నేత్రంబులనుండి చంద్రసూర్యులను శ్రోత్రంబులనుండి వాయువును దిక్కులను ముఖంబునుండి యింద్రాగ్నులను బ్రాహ్మణులను నాసికారంధ్రంబులనుండి మిత్రావరుణులను బాహువులనుండి యఖిలదేవతలను క్షత్త్రియులను రోమకూపంబులనుండి యోషధివనంబులను త్వచమునుండి శైలసముద్రంబులను దిర్యగ్జాతులను నూరువులనుండి వైశ్యులను పాదంబులనుండి శూద్రులను సృజియించి జగం బంతయును సచేతనంబుగా నుండుటం జేసి విశ్వరూపంబునం దాను దదంతర్యామి యై ప్రవర్తింపఁ జేయం దొడంగె. మఱియును నచ్యుతుండు దాను ద్రిగుణభావంబు వహించి

—: నారాయణాంతర్యామ్యవస్థాకథనము —

ప్రద్యుమ్నాంశంబున విధిప్రజాపతికాలజనాంతర్యామి యై బ్రహ్మకుఁ బురాణేతిహాససహితసాంగవేదంబులం బ్రసాదించి తన్ముఖంబున జగత్సర్గంబును ననిరుద్ధాంశంబున మనుపార్థివకాలజనాంతర్యామి యై మనుముఖంబున జగత్స్థితియును సంకర్షణాంశంబున రుద్రకాలయమసర్వభూతాంతర్యామి యై రుద్రముఖంబున జగత్సంహారంబును గావింపఁ దొడంగె. పరమాత్ముని కవి యన్నియును నంతర్యామ్యవస్థలుగను

—: నారాయణవిభవావస్థాకథనము :—

మత్స్యకూర్మవరాహనృసింహవామనపరశురామరామకృష్ణబుద్ధకల్కిరూపంబులు విభవావస్థలుగను జెప్పంబడియె.

—: నారాయణపరావస్థాకథనము :—

ఇంక నారాయణునిపరావస్థం దెలిపెద వినుము. అయ్యది దీపోత్పన్నదీపంబువంటిది. అందు వైకుంఠలోకంబు విష్ణులోకంబు శ్వేతద్వీపంబు క్షీరసాగరంబు ననునాలుగు వ్యూహంబులు గలవు. పూర్వోక్తం బయినవైకుంఠలోకవ్యూహంబు ప్రథమవ్యూ

హంబు. అచ్చట నుండనూ [illegible]లును
బుసరాన్ని త్రిరిహీలును [illegible]. వారలు తమ కచ్చ
గలిగినప్పుడు సౌమిత్రి భరతసంకర్ష [illegible] సురల నిచ్ఛ
చేతన వైకుంఠంబునకుఁ జేరుచుందురు. వారలకు [illegible]. బ్రహ్మ
లోకాదిసకలలోకంబులును బుసరాన్న త్రిలక్షణంబులును [illegible]బులును
దుఃఖమిశ్రసుఖంబులును భయప్రదంబులును [illegible]యుండు.
అచ్చట నుండు సుఖభోగంబు [illegible]. 2731

సీ. పుణ్యంబు క్షీణత్వమును బొందినంతనె, స్వర్గసంస్థు [illegible]
దప్పుడు కర్మబంధంబున సంసార, పతనం బనిత్య [illegible]
దానికై [illegible]సించి తపియింపక మహాత్ము, [illegible]
పరమపదంబును బడసి శాశ్వతముగా, ననుభవించుచు [illegible]

గీ. నిత్యముక్తు లనంగను నిర్విషాదు
లనఁగ సంసారవర్జితు లనఁగ విష్ణు
సేవకు లనంగ నిర్మలభావు లనఁగ
వైష్ణవోత్తము లనఁగను వార చూవె. 2732

—: విష్ణులోకవ్యాహృతివచనము :—

వ. ఇంక ద్వితీయవ్యాహృతిఁ జెప్పెద వినుము. 2733

సీ. విష్ణులోకంబు నా వెలయు చుండును మహా, లోకంబు నిత్యభోగైకభూమి
సలిలమధ్యప్రదేశమ్మునఁ దన్మధ్య, మున దేవవతి యను పురము గలదు
తన్మధ్యమందు నంతఃపురం బొక టుండు, దివ్యాప్సరస్త్రీప్రదీపితంబు
తన్మధ్యమునఁ గెల్పతరు వుండు సన్నోష్ట, సాధనములగు విద్యాలయములు

గీ. దనరుఁ బద్మాసనం బొండు దానియందు, రాజిలుచు నుండుఁ బుష్పపర్యంక మొండు
దానిపై లక్ష్మితోడ నాసీనుఁ డగుచు, దేవదేవుఁడు సతతంబుఁ దేజరిల్లు. 2734

గీ. కౌఁగిటను జేర్చి బాహుయుగ్మమున లక్ష్మి
నితరభుజయుగ్మమున ధరియించి పాంచ
జన్యచక్రంబులను శౌరి సొరుమీఱు
హ్లాదినీయుతనీలనీరదమువోలె, 2735

వ. అచ్చట రమ రుక్మిణి సీత పద్మ పద్మాలయ శివ సులక్షణ సుశీల యనునష్టశక్తులు
మహాలక్ష్మిరూపాంతరంబులుగా లక్ష్మీనారాయణులం బరివేష్టించి యుందురు. 2736

గీ. శంఖచక్రగదాఖడ్గశార్ఙ్గముఖ్య, హేతిజాలంబు పౌరుషాకృతులఁ దాల్చి
సన్నిహితులై వర్ధకులవోలె, నొక్కటైయుండి విష్ణులోకంబు నొము చుండు. 2737

క. ఆలోచింపుము నిను నేఁగిన్, జాలదు రతిసులభముగను నారాయణమం
త్రాలంబనులగు యోగులు, గాలోకింపఁగను జాల రన్యులు దానిన్. 2738

—. శ్వేతద్వీపవ్యూహకథనము —

వ. ఇంకఁ ద్వితీయవ్యూహముం జెప్పెద వినుము. తోయసాగరోత్తరకూలంబు శ్వేతద్వీపంబుగాఁ జెప్పంబడియె. బ్రహ్మపుత్రు లగుసనకసనంద సనాతన సనత్కుమార జాతవోఢు సనకాదులు మొదలగు సిద్ధయోగీంద్రములు సర్వభోగవిరక్తిం బొంది భగవన్నిత్యసందర్శనాకాంక్షులై నిరాహారులతోడ శ్వేతదీపంబునందు నివసించు చుండ విష్ణుభక్తాగ్రేసరు లగుమహాత్ములకు నిత్యదర్శనం బొసంగ వాసుదేవుండు శ్వేతదీపంబునం బ్రవేశించె.

సీ. రత్నమ్ములచే నొప్పు స్వర్ణరావతి యనుమహా, పురము శ్వేతద్వీపమున నొకండు
తన్మధ్యమందు సంతోషపురం బొకఁ డుండు, రమణీయసౌధవిరాజితంబు
దివ్యమాణిక్య మొండు దీపించు చుండుఁ ద, న్మధ్యంబునందుఁ దన్మధ్యమునను
నొక్క సింహాసనం బుండుఁ దన్మధ్యంబు, నం దుండు నష్టదళాబ్జ మొండు

ఆ. కలదు దానిపైని గర్ణిక యొకఁడు త, త్కర్ణికాసనమునఁ గ్రాలు చుండు
సకలగుణసమేత యగులక్ష్మితోడను, నప్రమేయుఁ డగుజనార్దనుండు. 2740

క. ఒకకేలను వసుపాత్రము, నొకకేలను దర్పణంబు నొకకేలను హే
మకమలము మాతులుంగము,నొకకేలను దాల్చి లక్ష్మి యొప్పుచు నుండున్. 2741

వ. అచ్చట నీళావాస్య మహాదేవి జాహ్నవి కమలాలయ సావిత్రి సర్వగ పద్మ యను శక్తులును శ్రద్ధ మేధ ధృతి ప్రజ్ఞ ధారణ శాంతి శ్రుతి స్మృతి మతి వన్య వృద్ధి వృష్టి మనీషిణి యనుపరిచారికలును లక్ష్మిని సేవించు చుందురు. మఱియును ననంత వైనతేయమరుద్గణాదినిత్యదేవత లందఱును విష్ణునిత్యకింకరు లై యుందురు. 2742

క. హరినామకీర్తనంబును, హరిమంత్రజపంబుఁ జేయునట్టినరుల కా
హరిపదము దొరకు దొరకదు, పరులకుఁ జేసినను నెట్టిబహుపుణ్యములన్. 2743

—: క్షీరసాగరవ్యూహకథనము :—

వ. ఇంకఁ జతుర్థవ్యూహముం దెలిపెద వినుము. 2744

ఆ. క్షీరసాగరమున శేషపర్యంకంబు, నందుఁ బద్మనాభుఁ డధివసించి
యుండు లక్ష్మితోడ నుత్సాహమున దాన, వులను గూల్చి నిర్జరులను బ్రోవ. 2745

గీ. కరయుగంబున హేమపంకజయుగంబుఁ, దాల్చి శౌరి నితరకరద్వయముచేత
గాఢముగ గ్రుచ్చి కౌఁగిటఁ గాంచు చుండు, నమరులను లక్ష్మి సకరుణాపాంగములను.

క. తమ కసురబాధగల్గిన, సమయంబున నెల్ల సురలు శరణార్థులు గాఁ
గమలాక్షుఁ డవతరించుచు, [illegible]మపై నధిగించు చుండుఁ గ్రవ్యాశనులన్. 2747

క. శరణాగతిమంత్రంబును, నిరతంబు జపించుమీను ఇసిద్ధిగాధ్
హరిని భజించుచు నుండిడి, సరులకుం జెప్పినట్టి 2748

వ. ఈవ్యూహంబు లన్నియు నై ... లగుటం జేసి ... లన్నియును
వీనియందునుం గలవు. 2749

ఉ. ఇంకను నేదియైన నిన నిచ్చ జనించినఁ గోరు మీను ని
శ్శంకముగా వచించెదను సర్వము నీకు ... నావుడుఁ
శాంకరి సమ్మదం బెసఁగ నాథ వచింపుము నేఁడు లోకనా
థంకరిలెఁ వినంగ నసురార్యవతారకథాభిధానముల్. 2750

—: దశావతారచరిత్రకథనము :—

సీ. అనవుడు శర్వుఁ డిట్లనియెఁ గాత్యాయని, హరినాభికమలంబు ... యజుండు
సలిపె ముందు నవప్రజాపతిసర్గంబు, నందు మరీచి కశ్యపునిఁ గనియెఁ
గలరు కశ్యపునకు నలువు రదితిదితి, కద్రూవినతి లనుకాంత లందు
నదితికి దేవత లావిర్భవించిరి, సంభవించిరి నిశాచరులు దితికి

గీ. నందు మకరాఖ్యుఁ డొక్క మహాసురుండు, బ్రహ్మలోకంబునకుఁ బోయి పద్మభవుని
వంచితునిఁ జేసి నిజమాయవలన సర్వ, నిగమములఁ గొని మ్రింగి వార్ధిఁ జొచ్చె.

గీ. అంతటను లోక మెల్ల మహాంధకార, బంధురంబుగ ... వర్ణనిబంధనంబు
భ్రష్టమైపోయె నరులకుఁ బశువులకును, గానఁబడదాయె భేదంబు దానివలన. 2752

వ. అది యంతయు సర్వలోకవినాశహేతు వగుటం జేసి చతుర్ముఖుండు సకలదేవతలతోడం
గూడి క్షీరసాగరంబున కరుదెంచి యందు మహాలక్ష్మితోడ ననంతపర్యంకంబునం
బవళించియుండు పుండరీకాక్షునిం గాంచి చేతులు జోడించుకొని నిలువంబడి. 2753

సీ. సర్వవేదాత్మక సర్వేశ యచ్యుత, విశ్వసృష్టిస్థితిలయకారి
సర్వలోకముల కాశ్రయభూతుఁడవు నీవె, పరమేశ్వరుఁడ వీవె భవుఁడ వీవె
త్రిగుణాత్ముఁడవు నీవె భగవంతుఁడవు నీవె, పంచభూతస్వరూపంబు నీవె
త్వత్ప్రేరణమునఁ బ్రవర్తించు సర్వంబు, త్వత్త్యక్తమైన నంతయు నశించు

గీ. దేవ శ్రుతు లెల్ల హరియించి దితిజుఁ డొకఁడు, చొచ్చెఁ గడలిని జగమెల్ల శూన్యమయ్యె
హవ్యకవ్యంబు లాదవమి నమరు లెల్లఁ, బస్తుపడియున్నవారు నీపాదమాన. 2754

గీ. జంగమస్థావరాత్మకజగము లెల్ల, నండగాని వేదముల నిల్చియుండె నట్టి
వేదముల కొడఁగూడె నుచ్ఛేద మిపుడు, విన్నవించితి జరిగినవిషయ మెల్ల. 2755

సీ. అని యూరకుండుటయును హృషీకేశుండు, బ్రహ్మాదివిబుధవర్గమున కెల్ల
నభయం బొసంగి చయ్యన మత్స్యరూపంబు, ధరియించి చొచ్చి సాగరములోన
మకరాసురునిఁ బరిమార్చి చీలిచి వాని, యుదరంబు దానిలో నున్నశ్రుతులఁ,
గైకొనివచ్చి పంకజసంభవున కిచ్చి, జగదార్తిఁ దీర్చి స్వస్థలముఁ జేరె

గీ. సంతతి సన్న్యస్తవిగ్రహంబు లైనవేద, సంతతుల నెల్ల వ్యాసుండు చక్కఁబఱిచి
లోకమునకుఁ బ్రసాదింప లోక మెల్ల, నిలిచి పూర్వస్థితిని బ్రవర్తిలఁదొడంగె. 2756

వ. ఇంకఁ గూర్మావతారవృత్తాంతంబు నెఱింగించెద వినుము. 2757

సీ. అత్రితనూభవుం డైన దుర్వాసుండు, చనుదెంచి యొకదివసమున దివికిఁ
జనుచుఁ గిన్నరు లొసంగినపారిజాతమా, లికను గానుకగ వజ్రికి నొసంగె
నది మహేంద్రుఁ డపుడు గొని యైరావతముమీఁద, వైవంగ దాని నావారణంబు
తొండంబుతో లాగి త్రొక్కి కాలను ద్రెంచి, విసరివైచెను నలుదెసలఁ బడఁగ

గీ. నది గనుంగొని దుర్వాసుఁ డాగ్రహమున, శాపము నొసంగి నశియింప స్వర్గలక్ష్మి
యనియె శీఘ్రముగఁ బోయె వనంబునకు నంత, నుడిగి దివము నంతర్ధాన మొందె లక్ష్మి.

ఆ. అపుడు శ్రీవిహీనత లతిశయిల్లఁగ దేవ, తాగణంబు లెల్లఁ దల్లడిల్లి
భ్రష్టపదులుఁ బోయి శరణాగతులు గాఁగ, వారితోడఁ గూడి వనజభవుఁడు. 2759

క. అరుదెంచి క్షీరవార్ధ్యు, త్తరతటమున కచట విష్ణుదర్శనకాంక్షా
పరుఁడయి సలుపుచు నష్టా, క్షరమంత్రజపంబు ధ్యానసరణిని నుండెన్. 2760

సీ. అపుడు ప్రసన్నుఁడై హరి దర్శనం బిచ్చి, బృందారకుల కెల్ల నిట్టు లనియె
ననిమిషులార మీ కామతిల్లినదుఃఖ, మంతయు విజ్ఞాతమయ్యె నాకు
నత్రిసూనుం డిచ్చినట్టిశాపంబున, సంపూర్ణముగఁ బోయె స్వర్గలక్ష్మి
యదియె లేకుండిన నమరలోకమె కాదు, లుప్తంబులగు సర్వలోకములును

గీ. గానఁ బుట్టింపవలయు నెట్టైన మరల, నాయమను దాని కొక్కయుపాయ మేను
జెప్పెదను మీకు మందరక్షితిధరంబు, కవ్వముగఁజేసి వలయుఁ బాల్కడలిఁ దరువ.

క. దానిం దాల్చెదఁ గూర్మం, బై నేను పయోబ్ధిఁ జొచ్చి యటు నిటుఁ దొలఁగం
గానీక పృష్ఠదేశము, పైనిం దరువుండు మీరు భయపడకుండన్. 2762

క. అని చెప్పి యదృశ్యత్వం, బును జెందఁగ వార లెల్లఁ బోయి రయమునన్
గొనితెచ్చి మందరాద్రిని, నునిచిరి క్షీరాబ్ధిలోన నుత్సాహముతోన్. 2763

గీ. అంతటను గూర్మమై విష్ణు వబ్ధిఁ జొచ్చి, మునిఁగిపోకుండ మందరాద్రిని ధరింప
మందరమునకు శేషదామమును జుట్టి, తరువఁదొడఁగిరి పాలసంద్రమును సురలు.

ఆ. అట్లు త్రచ్చుచుండ హరివాసరంబున, నమరు లెల్లఁ గూడి యంబురాశి
నందుఁ బుట్టె మొదట హాలాహలము పుట్టె, నవల జ్యేష్ఠ పిదప నమృత మొదవె.

వ. అటుతరువాత నైరావతోచ్చైశ్శ్రవోధన్వంతరికామధేనుపారిజాతాదిబహుశ్రేష్ఠ
వస్తువు లావిర్భవించె. 2766

గీ. అంతటను ద్వాదశీదినమందు సూర్యుఁ
డుదయ మగుచుండఁగను లక్ష్మి యుద్భవించెఁ
గరయుగంబునఁ బద్మయుగ్మమును గరయు
గమున వసుపాత్రమాతులుంగములు వెలయ. 2767

క. ఆయమనంటన యమ్మవ, మాయను సులసీగ్రమములు హారిష్టి [illegible]
బై యంతఁ బొంగి రమరులు, సేయఁగ లక్ష్మీస్తవంబు శ్రీనుతిగా [illegible]. 2768

సీ. అపుడు మహాలక్ష్మి యనిమిషస్తోత్రంబు, విని [illegible]
సురలార వరమును వరియింపుఁ డిచ్చెద, ననవుడు నమరు [illegible]
యమ్మ యస్మద్రక్షణార్థంబు హరినెక్కి, మా [illegible]
నని వేఁడుటయు నట్ల యగుఁగాక యని లక్ష్మి, [illegible]

గీ. స్వస్వరూపంబుతోడ దర్శన మొసంగఁ, గురిసె [illegible]
మొరసె దుందుభు లుప్పరంబుననుఁ గంతి, నమరు లత్యంత [illegible].

క. తులసీదళవులచేతను, జలజాక్షున కర్చనంబు సలిపి [illegible]
దెలిసికొని లక్ష్మి నొసఁగిరి, కలకాలముఁ బ్రోవఁగను జగంబుల [illegible]. 2770

ఉ. అంతట శార్ఙ్గి వక్షమున నామెను దాల్చి సుపర్వకోటికి
స్వాంతములందు ధైర్య మొదవంగఁ గరం బభయం బొసంగి లో
కాంతయుఁ గౌతుకంబు జనియింప నదృశ్యత నొందె నంత ని
శ్చింతముగా దివంబునకుఁ జేరిరి నిర్జరు లాప్తకాములై. 2771

వ. ఇంక వరాహావతారవృత్తాంతముం జెప్పెద వినుము. 2772

సీ. మున్ను శ్వేతద్వీపమునఁ జేయుచును విష్ణు, మందిరద్వారసంరక్షణంబు
నుండిరి జయవిజయులు నాఁగ నిరువురు, విష్ణుభక్తులు మహావీర్యయుతులు
హరిదర్శనము సేయ నరుదెంచుసనకాది, మునులను వా రొక్క-దినమునందు
వారించి రడ్డానఁ బౌరికాంతులు శపి, యించిరి వారల నిలను బుట్ట

గీ. నంతటను జయవిజయు లత్యంతశోక, మావహిల్లఁగ నది యెల్ల హరికిఁ జెప్ప
నంబుజాక్షుఁడు వారి కిట్లనియె భృత్యు, లార చేసితి రనివార్య మైనతప్పు. 2773

గీ. తత్ఫలంబు భుజింపక తప్ప దేఁగు, డనుటయును వార లేడ్చుచు నచ్యుతాంఘ్రి
పద్మములపైని బడఁ జక్రపాణి కరుణ, యొడఁదలోఁ గల్గ వారల కిట్టు లనియె.

సీ. సప్తజన్మములు దాస్యము సేయుచును నాతు, నవనిలోపలనుండి యవల మరల
నన్నుఁ జేరుదురొ లేకున్న మద్వైరులై, జన్మత్రయంబును క్షమను గడపి
ఘరుగుదెంతురొ మత్సమక్షంబునకుఁ జెప్పుఁ, డేది యిష్టమొ మీకు నేర్పడంగ
ననవుడు వార లి ట్లనిరి మాధవ చిర, కాలంబు త్వద్వియోగమున నిలను

గీ. నుండఁజాలము రిపులమై యుండి మూఁడు, జన్మముల నెట్టులేని భూస్థలిని గడపి
త్వరితముగను భవత్సన్నిధానమునకు, వచ్చునట్లు కటాక్షింపవలయు మమ్ము. 2775

సీ. అని వేఁడుటయు నట్ల యగుఁగాక పొం డన్న, యంబుజాక్షుం డదృశ్యత్వ మొందె
వారలు దితిగర్భవాసంబునం జేరి, జనియించి రిలను రాక్షసులు నాఁగ

వారిలోపలఁ బెద్దవాఁడు హిరణ్యక, శిపునామధేయంబుచేత నొప్పెఁ
దనరఁగ హిరణ్యాక్షుఁ డనఁ బరఁగెఁ జిన్నవాఁ, డాయిద్దరును నైరి యధికబలులు

గీ. వారిలో నప్రమేయశరీరుఁ డగుట, నమితగర్వంబునను హిరణ్యాక్షుఁ డడరి
గయ్యొనర్చి వసుధనుఁ జాపగా నుర్విఁ జుట్టి, తలపయిం బెట్టికొని రసాతలముఁ జొచ్చె.

సీ. అంతట సనకాదు లతిభయంబున క్షీర, సాగరంబును జేరి సత్వరముగ
విష్ణుసన్నిధిలోన విన్నపం బొనరింప, నాలించి సర్వంబు నచ్యుతుండు
తాల్చె వరాహావతారంబుఁ బాతాళ, మును జొచ్చి రాత్రించరుని వధించి
ధరను లేవఁగ నెత్తి దంష్ట్రిచే నిలిపె య, థాపూర్వముగ నద్భుతంబు దోఁప

గీ. నపుడు బ్రహ్మాదిదేవత లరుగుదెంచి, ప్రస్తుతింపంగ శౌరిని బహువిధముల
నారలకు నెల్ల విష్ణువు వరము లొసఁగి, యెల్లరును జూచు చుండ నదృశ్యుఁ డయ్యె.

వ. ఇఁక నృసింహావతారవృత్తాంతముం జెప్పెద వినుము. 2778

సీ. తమ్ముఁడు మ్రందినసమ్మఁటను హిరణ్య, కశిపుఁడు శౌరినిగ్రహ మొనర్ప
సంకల్ప మొనరించి సత్వరంబుగ మేరు, శిఖరిపార్శ్వంబును జేరి యచట
దివ్యవర్షసహస్రదీక్షఁ గైకొని వాయు, భక్షుఁ డై శైవపంచాక్షరంబు
జపియించుచును ఘోరతపముఁ గావింపఁ ద, త్తపమునకు జగంబు తల్లడిల్లె

గీ. నపుడు దర్శన మొసఁగి నే నాశరునకుఁ, గోర్కి దీర వరం బిత్తుఁ గోరుమంటి
నంతట హిరణ్యకశిపుఁ డాహ్లాద మొదవ, మత్పదాంభోజములకు నమస్కరించి.

వ. దేవాసురమనుష్యదేవయోనిఫణిపక్షిక్రిమిపశుమృగరోగాయుధంబులలో దేనివలనను స్థలజలంబులలో నెచ్చటనుం దనకు మరణంబు లేకుండ వరంబు గోర నే నట్లె వరం బిచ్చి యంతర్ధానంబు నొందితి. 2780

సీ. వాఁ డంతట మదీయవరలబ్ధధైర్యుఁ డై, సులువుగా ముజ్జగంబుల జయించి
త్రైలోక్యనాథుఁ డై తన కెదు లేకుండ, సంచరించుచు నిర్విశంకముగను
నుత్తానపాదున కుద్భవం బైన క, ల్యాణినిఁ గైకొని యాత్మసతి గఁ
బ్రహ్లాదుఁ డనెడిపుత్త్రకుని నొక్కనిఁ గని, యామెయందు జగత్ప్రహర్షకరుని

గీ. జాతకర్మాదివిధులను సక్రమముగఁ, జేసి యుపనయనంబును జేసి యుక్త
కాలమున వేదశాస్త్రాదికళల నెల్ల, నభ్యసింపంగఁ జేర్చె గుర్వంతికమున. 2781

ఆ. అంతఁ గొంతకాల మరుగంగ నొకనాఁడు, దనుజనాథుఁ డాత్మతనయుఁ డఖిల
విద్యలను గ్రహించి విద్వాంసుఁ డై యుండు, నని తలంచి పిలువనంపె నతని. 2782

సీ. అప్పుడు ప్రహ్లాదుఁ డరుదేరఁ దనయొద్ద, కసురాధిపతి మహాహ్లాద మొదవఁ
గొడుకుఁగుఱ్ఱను జేర్చికొని కౌఁగిటను ముద్దు, గొని యంకమున నుంచుకొని కుమార
గురుసన్నిధికిఁ బోయి చిరకాల మాయె నీ, వే మేమి చదివితో యెఱుఁగఁ జెప్పుమ
టన్ని యడుగుటయు నిట్లనియెఁ బ్రహ్లాదుండు, విష్ణుభక్త్యావేశవివశుఁ [illegible]

గీ. జదివితిని నంట్రి సకలశాస్త్రములు గురువు, చెప్పఁగను సక్రమంబుగాఁ జెట్టివిని
తందులోఁ జేల్పట్టి సారాంశ మెఱుఁగు, విష్ణు నొక్కఁడె ద్వైతంబు లేదు లేదు. 2783

ఉ. ఆనవపుష్ప వానిమాటలను నాగ్రహ మేర్పడ నూఱుమారులున్
దనుజవిఘాతుఁడు పుత్త్రు మునినాథుఁ యుష్మత్ప్రియుఁడు వీనికిఁ డెవసి
కనుచితబోధముం జలిపె నాతని నప్పుడు గిట్టి సేసెదన్
గను మని చెప్పుచుం గనియెఁ గన్నుల నిప్పులు రాలు చుండఁగన్ 2784

గీ. అపుడు జనకుని కెంచి ప్రహ్లాదుఁ డిట్లు, లనియె నింద్రాది నిర్జరులు సుగ్రహంబు
గురునిదోషంబు గా దిది హరియె నాకు, ప్రేరకుండయ్యె నాసుబుద్ధికిని దరుణి.

క. హరికంటె నాకు నెవ్వఁడు, గురుఁడును లేఁడెన్న నుడువులు కొలుతలు నిర్గ
తరమును సతతము నగుచును, అరిసర్వసమానుఁ డెలుఁగు చుండును శ్రీలన్.

క. అనుటయు రోషావేశం, బున నంకమునుండి త్రోసి భూమికిఁ బ్రహ్లా
దుని దైత్యవల్లభుఁ డీ, ట్లనియెను నాశంకలు చేసెఁ దన్యుఁడు గలఁడే. 2787

గీ. నన్నుఁ బాలింపు మన్యునినామ మడిగి, సీను సర్వంబు నిచ్చిన నీవ యనుచు
నల్లి చేయుము ప్రహ్లాద యదియె నుతి, నెల్లరకు హిత మని ప్రహ్లాదుఁడు పల్కె.

మ. కని ప్రహ్లాదుఁడు వారి నెల్లరను మహాకాలంబు ప్రార్థించు నే
మనువాదేన్ సకలంబు గుర్తెఱిఁగి ధర్మార్థకర్మములన్ చెప్పఁగ
ల్గినవిద్వాంసులె యిట్లు లోభమునకున్ గోర్గి భాషింప నై
నను గోపించుఁడు లేదె సర్వగతుఁ డన్యాయంబు గోరింపఁగన్. 2789

సీ. నారాయణుండె సనాతనుం డనియును, బద్మనాభుండె పరబ్రహ్మ మనియు
వాసుదేవుండె విశ్వము లెల్ల ననియును, దామోదరుండె జగత్కర్త యనియు
నచ్యుతుండె యథార్థ మగువస్తు వనియును, జక్రహస్తుండె సర్వసాక్షి యనియుఁ
బురుషోత్తముండె సర్వభూతేశుఁ డనియును, హరియె విరంచిహరాత్ముఁ డనియుఁ

గీ. బరమపదము జనార్దనాస్పదమె యనియు
నభయహేతువు విష్ణుదాస్యంబె యనియు
భావనీయంబు శార్ఙ్గిరూపంబె యనియుఁ
జాటు చుండవె వేదముల్ శాస్త్రములును. 2790

క. సనకాదిమహామునులును, ననిశంబును నెవనిఁ గాంచ నాత్మధ్యానం
బున మునిఁగి తేలు చుందురొ, కనుఁగొన నాతండు దైత్యఘాతియ కాఁడే. 2791

గీ. ఎవనిభయమున భూమియు నినుఁడు శశియు
వరుణుఁ డగ్నియు వాయువు వాసవుండు
మృత్యువు హరుండు బ్రహ్మయు స్వేచ్ఛ నుండ
వర్ణకు చుండ్రురో యుత్తముఁ డ్రీవత్సుఁడ కాఁడే. 2792

ఆ. ఎవ్వఁడు రక్షకుండొ యీజగంబుల కెల్ల, నెవని నాశ్రయింప భవపయోధి
గట్టుఁ జేరఁగలరొ యెట్టివా రైనను, నమ్మహాత్ముఁ డొక్కహరియ కాఁడె. 2793

క. అనుఁడు పురోహితు లేమియు, ననఁజాలక యూరకున్న నంతటఁ గ్రోధా
గ్నిని నుడుకు మండ నొడ లె, ల్లను దనుజేంద్రుండు భృత్యులను జూచి వెసన్.

ఉ. కింకరులార వీఁడు రిపుకింకరుఁ డింక నుపేక్షసేయరా
దంకురకాలమందె తెగటార్పఁగ నొప్పు విషద్రుమంబు ని
శ్శంకము గాఁగ నాయెదుటఁ జంపుఁడు వీని నరాతికీర్తనా
పంకమలీమసాకృతి నభాగ్యుని మత్కులకీర్తికర్తనున్. 2795

క. హరి గాచునొ గిరి గాచునొ
దరిసించెదఁగాక వీనిధార్ష్ట్యము నెల్లన్
త్వరితంబుగఁ దఱుగుఁడు మీ
కరవాలంబులను వీనిఁ గడికండలు గాన్. 2796

క. అని యాజ్ఞాపించుటయును, దనుజాధిపభటులు శస్త్రధరు లై పరివే
ష్టన మొనరించిరి ప్రహ్లా, దుని భయదాకృతుల శమనదూతలువోలెన్. 2797

క. అప్పు డష్టాక్షరమంత్రము, జపియించుచుఁ జిత్తమందు శైలమువోలెన్
వ్యపగతచలనుం డై య, స్రపవిభునందనుఁడు నిలిచె సంతోషముతోన్. 2798

ఉ. అంతట దానవేంద్రభటు లాగ్రహ మేర్పడ నొక్కసారి వి
క్రాంతి యెలర్ప శస్త్రనికరంబున వ్రేయఁగ వానిమేన నొ
క్కింతయుఁ గల్గదాయె క్షతి శ్రీశకటాక్షమునన్ శరీర మా
ద్యంతము వజ్రతుల్య మయి యస్త్రము లెల్లను మొక్కవోవుటన్. 2799

ఉ. అప్పుడు యోధు లెల్లరు ద్రపావనతాననులై నిలంబడన్
నిప్పులు రాలఁ గన్నులను నిర్జరవైరివిభుండు చూచుడున్
సప్పములన్ ఫణీశముఖసర్పము లెల్లఁ దదాత్మసూతిపై
గుప్పున దూఁకి కాటు లిడి కోరలు వుల్లఁగ నిర్విషంబు లై. 2800

క. గ్రక్కున గ్రిందంబడియెను, జొక్కుచు సోలుచును నోటఁ జొంగలువారన్
గ్రక్కుచు రుధిరము నది గని, రక్కసిఱేఁ డౌడుగఱచి రక్కొనుకనుకన్. 2801

శా. ఆదేశింపఁగ దిగ్గజంబులను నత్యుద్ధత్వ మేపారఁగా
రోదస్యంతర మెల్ల నిండఁగ మహారోషంబునన్ జేయుచున్
నాదంబుల్ ప్రళయాంబుదంబు లన దిఙ్నాగంబు లేతెంచి ప్ర
హ్లాదున్ ద్రొక్కె మరుద్ధతద్రుమములచాయన్ గూలి నేలం బడెన్. 2802

గీ. అంతట హిరణ్యకశిపుఁ డంతంత కాత్మ, రోషవహ్ని జ్వలింప రుద్రుండువోలె
మండిపడుచుఁ బ్రహ్లాదుని మంటలోన, ద్రాళ్ళతోఁ గట్టి త్రోయించె దారుణ[illegible]

ఆ. అంత వీతిహోత్రుఁ [illegible], [illegible]
వల్లఁబడియె పైనసాహాయ్య మునుండేసి, [illegible]. 2804

చ. అపుడు నిశాటనాథుఁ [illegible] లై నను [illegible]
శపథము సేసి ప్రాణహారి [illegible]
ష్కృపముగి నాకమార్డుఁ [illegible]
ద్రప గెలుగంగ రాత్రిచరరాజన [illegible]. 2805

చ. అది గని దైత్యనాథుఁ [illegible]
బొదలఁగఁ జూచి పుత్రునిఁ గుబుద్ధ యు[illegible]
వదరెడిపల్కె యైనయెడ వాస్తవ [illegible]
యెదుటను వాని నోర్తు వధియించెద ని [illegible]. 2806

వ. అని తర్జించుటయుఁ బ్రహ్లాదుం డాతని కిట్లనియె. 2807

సీ. వాసుదేవుం డయ్యె వసియించుటనుజేసి, సర్వభూతములందుఁ [illegible]
జంగమస్థావరజగములం దెల్లెడ, వ్యాపించుటను విష్ణు వయ్యె [illegible]
హరి కయ్యె నేకాంఘ్రి యఖిలజగంబులు, చరణత్రయం బయ్యెఁ బరమపదము
శ్రీనాథుఁడే సమస్తచిదచిత్పదార్థముల్, తద్భిన్న మగుపదార్థం[illegible] లేదు
గీ. కానఁబడ నెందు నేనియు దానవారి, నీయెదుట నున్న [illegible]నముగఁ
జూడఁగలిగినఁ జూడు మిచ్చోట నుండు, [illegible]

చ. అనవుడు దానవాధిపుఁ డహంకృతి మీఱఁగ నోరి వంశపాం
సన బహుళోక్తు లేమిటికి శార్ఙ్గధరుం డఖిలస్థలంబులన్
గనఁబడు నంచుఁ బ్రేలితి కనంబడునే యిట నంచుఁ గ్రోధ[illegible]
సనుఁ డయి దాఁకె గ్రుద్దెఁ బరిషద్ధరణిం గలయంత కంబమున్. 2809

క. గ్రుద్దినవెంటనె దిక్కులు, దద్దరిలన్ ధరణి వడఁకెఁ దారలు రాలన్
బెద్దరొద పుట్టె గుండెలు, బ్రద్దలుగా నసురులకు సభాస్తంభమునన్. 2810

క. ఆనాదము వినఁబడఁగనె, దానవు లెల్లరును సడల ధైర్యము చేష్టా
హీనముగఁ బడిరి సమితి, స్థానంబున ఛిన్నమూలతరువులుఁ బోలెన్. 2811

సీ. ఆవల నాస్తంభమందు నృసింహుండు, ప్రాదుర్భవించె నాస్యంబునందు
హరిరూపమును మేన నరరూపమును దాల్చి, సవితృకోటిప్రకాశంబుతోడ
నతిఘోర మైనతదాకారముం గాంచి, దడదడ పుట్టంగ నెడఁదలోన
నిశ్చేష్టుఁ డై రజనీచరాధీశుండు, క్షితిపైనిఁ బడియెఁ బర్వతముఁబోలె
గీ. నంతఁ బ్రహ్లాదుఁ డుదితహర్ష బాష్ప, పూరితవిలోచనుం డయి నారసింహ
మూర్తికి నమస్కరించి తన్మూర్తియందు, నఖిలభువనంబులను గాంచి యద్భుతముగ.

క. ఘుర్ఘురస్వనము సర్వస, పరవశభావమున మేను పెరిగి తిపులకాంం
చిత మై పెలయఁ బొడఁగనె, నరహరి సంస్తవముసేయ నానాగతులన్. 2813

ఆ. ఆఘనప్రహ్లాదయోఘు లసగతముూర్ఛు లై, లేచి చూచి ప్రజ్వలించుచున్న
నరమృగాధిపతిని హరి వీఁక కొట్టుచున్, కొట్టుఁ డని వడంకఁ గుతల మార్చి. 2814

ఉ. సాయక పావకలై నిమిరంత లగ్నిపయిం బడి చచ్చునట్లు నా
నాయుధసంతతుల్ దనుజదురాగ్రహ మేర్పడ దూఁకి భస్మ మై
పోయిన నీ నిశాచరకులభూమిపతిభుక్సముదగ్రకీలలన్
నే యని బ్రమాసిలు చుండఁగను నిర్జరదుందుభు లాకసంబునన్. 2815

గీ. లెక్కలేని విస్ఫోటనుండు శస్త్రసంఘము, డై లోగాలున లేచి బిట్టార్చి కేల
ఖడ్గమును బట్టి గూడ లెఱుంగనీసివంబు, తోడ నరసింహమూర్తిపై దూఁకె నంత.

క. హోగి గజము నొడిసి పట్టిన, కరణి నృసింహుండు హిరణ్యకశిపునిఁ గేలన్
బోరిఁ బట్టి తొడపై యూర్వం, తరమునఁ బడనై చికోని ప్రతాప మెలర్పన్. 2817

క. చీలిచి తిమరస్థనలమున్, వాలమ్ముల బోలుకరజవర్గముచే నా
భీలముగ వానిప్రేవులు, దాలిచి ప్రళయాంతకునివిధంబున నొప్పెన్. 2818

సీ. అంతటఁ బద్మభవ మాలోకనముసేయఁ, వరము గామిని దేవతావ్రజంబు
వినుతింప లోకమాతను లక్ష్మి యేతెంచి, నరసింహమూర్తిముందఱను నిలిచె
నిలుచుటయును లక్ష్మి తిలకించి యామెను, బెంది శాంతిని నారసింహమూర్తి
తనయంకమునఁ జేర్చికొని వినోదించుచు, నుండంగ ననిమిషు లొక్కమొగిని

గీ. జయనినాదంబు లొనరించి జగదధీశ, భయద మగు తావకీనరూపమును జూడఁ
జాలకున్నార మిటమీఁద శాంతరూప, మును వహించి భవద్భక్తజనులఁ గనుము.

మ. అని ప్రార్థించుటయున్ నృసింహుఁడు ప్రసన్నాకారముం దాల్చి చ
య్యన వీక్షింపఁ గృపాకటాక్షముల దేవానీకమున్ నిర్జరుల్
గని సంతోషముఁ దత్త్వభావమును సంశ్లాఘింప వేనోళ్ల వా
రిని గావించి నృసింహుఁ డిష్టవరసంతృప్తాత్ములన్ బిమ్మటన్. 2820

క. ఒనరించి దైత్యరాజ్యం, బున కధినాథునిఁగ సురలు పొగడఁగఁ బ్రహ్లా
దునిఁ బొందె నవ్యశ్యత్వం, బును దానవబాధ దొలఁగె ముజ్జగములకున్. 2821

సీ. అంతటఁ బ్రహ్లాదుఁ డాత్మలోపల విష్ణు, భక్తి వర్ధిలఁగ నపారముగను
విష్ణుప్రసాదాప్తవైష్ణవరాజ్యంబు, ధర్మమార్గంబును దప్పకుండఁ
బాలించుచును బహుకాలంబు భగవద, ర్పణముగా వివిధాధ్వరములు సేసి
కని విరోచనుఁ డనుతనయుని స్వసతియం, దంతంబునను జెందె హరిపదంబు

గీ. నీనృసింహమహత్త్వంబు నెవ్వ రేని, వినినఁ బఠియించినను గతవివిధపాప
పంకలేపను లై తుదిఁ బరమపదముఁ, జెందుదురు లేదు దీనిలో సందియంబు. 2822

వ. ఇంక వామనావతారవృత్తాంతముం జెప్పెద వినుము. 2823

క. కలిగెను విరోచనునకున్, బలి యనెడికుమారుఁ డాతఁడు బహుబుద్ధిశ్రీశాలుం-
డెలిసినహరిభక్తుఁడు నై, యొప్పలరన్ రేఁ డయ్యె నతఁడు స్వర్గంబునకున్.

సీ. ఆతఁడు బలశాలి యగుటను దైత్యులు, మెచ్చ ముల్లోకములను జయించి
తనకుఁ గింకరులుగా నొనరించుకొని మహేం, ద్రాదిసమస్తసురనాయకులను
బాలించుచుండఁగఁ బైత్రిలోకములను సస్యము, ఫలసస్యసమృద్ధి యలర ధాత్రి
దున్నకయె ఫలింపఁ దొడఁగె గోవులు బహు, క్షీరప్రదానంబు సేయఁ దొడఁగెఁ

గీ. పాదపము లెల్ల ఫలపుష్పభారమునను, వటిలఁ దొడఁగెను బ్రజ లెల్ల స్వస్వధర్మ
వర్తులై చేయఁ దొడఁగిరి వాసుదేవ, నామసంకీర్తనాభ్యర్చనలు సతంబు. 2825

సీ. అట్టు లుండఁగఁ గశ్యపుఁ డాత్మసుతుఁ డైన, బలచక్రవర్తిరాజ్యప్రభావమునకు
నమరుల కొదవినదైన్యంబునకును లోఁ, జింతించి వారికి క్షేమ మొదవఁ
దపముఁ గావింపఁగఁ దలఁచి కాననము బోయి, ప్రేమమున వేయుసంవత్సరములు
విష్ణురూపధ్యానవివశుఁ డై యీడ్పంగ, నతనిదీక్షకు మెచ్చి యచ్యుతుండు

గీ. వైనతేయాధిరూఢుఁ డై వచ్చి యొక్కఁ-, డాతఁడు కశ్యపునకు దర్శనముఁ బొసంగఁ
గశ్యపుఁడు హర్షపులకితగాత్రుఁ డగుచు, జలజనేత్రుని మనసార సన్నుతించె. 2826

ఉ. అనుతికిన్ జతుర్భుజుఁడు హర్షము నొంది మునీంద్ర కోరు మీ
దేని వరంబు నీ కిపుడె యిచ్చెద నా విని కశ్యపర్షి స్వ
రానను డై జనార్దన మదంతరసంభవ మైనదుఃఖమున్
మాన్పుము మీవు నాయదితిమానినియందు జనించి పుట్టి నై. 2827

సీ. అని వేఁడుటయును జనార్దనుం డట్లులె, యగుఁగాక యని వరం బతని కిచ్చి
పొందె యదృశ్యత్వమును జేరి యదితిగ, ర్భమున సహస్రవర్షంబు లందు
నివసించి యొకశుభదివసంబునను వామ, నాకృతితోడను నవతరించి
యింద్రానుజుండుగా నెసఁగుటను నుపేంద్రుఁ, డనియెడినామధేయంబు వడసి

ఆ. దీర్ఘసత్రయాగదీక్షలో నుండిన, బలిసమక్షమునకు బ్రహ్మచారి
వేషమునను బోవ విష్ణుభావమున న, భ్యాగతునకుఁ బూజ బలి యొనర్చి. 2828

గీ. బ్రాహ్మణోత్తమ తావకార్చనమువలన, ధన్యతను జెందె నాజీవితంబు నీవు
దేనికై వచ్చినాఁడవో తెలుపు మిత్తు, దాని నవిశంకముగను నేతలక్షణంబ. 2829

చ. అనవుడు వామనుండు స్మితమాస్యమునన్ వొలుకాడ నాబలిం
గనుఁగొని యిట్లనున్ మధురకంఠముతో దనుజేంద్ర నేను ని
ర్ధనుఁడను దానపాత్రుఁడను బ్రాహ్మణవర్యుఁడ నగ్నికుండముం
బొనరిచికొంటకై ధరణి మూఁ డడుగుల్ నిను వేఁడ వచ్చితిన్. 2830

గీ. దానములలోన నెల్ల భూదాన ముత్త, మం బగుట దాని నంగుష్ఠమాత్ర మేని
యిచ్చినను బుచ్చుకొన్నను నిరువురకును, శాశ్వతబ్రహ్మలోకవాసంబు గలుగు. 2831

గీ. మఱియును సకంచనుం డైనయస్మాసురునకు, ధాత్రి యేమాత్ర మేనియు దానమిచ్చు
నాతనికి సంపదలెల్లు జన్మాంతరమున, నుర్వి యెల్లను నేలెడియోగ మధిప. 2832

ఆ. ఇంతస్వల్పభూమి నె ట్లిత్తు నని నీవు, సంశయింప వలదు స్వాంతమందుఁ
గలుగు నీకు దీనివలన జగత్త్రయం, బును నొసంగి నట్టిభూరియశము. 2833

క. అని వచియించుచుండు బలి, యనవధికం బైనహర్ష మాతిలంగన్
మనమునఁ నట్టులె యిచ్చెద, నని పల్కె కడంగు చుండ నవని నొసంగన్. 2834

సీ. ఏపెంచి తప్పుగోపాలుఁ డైనశుక్రుఁ డి, ట్లనియె నాతనిఁ జూచి దనుజనాథ
దేవత లెల్లఁ బ్రార్థింపంగ నిన్ను వం, చించి నీమహి యెల్లఁ జేకొనంగ
నరుగుచున్నట్టినారాయణుఁ డితండు, విప్రమాత్రుండు గాఁడు వేగపడకు
త్రిపదభూమి నొసంగఁ ద్రిజగంబుల నితండు, హరియించి నినుఁ గ్రింది కడఁగఁ ద్రొక్కు

గీ. నీయవల న్మొక్క యుపాయ మై నితని కుర్వి, యిచ్చెదవుగాక వఱి యింక నేమి యైనఁ
జెప్పితిని శిష్యుఁడవు గానఁ జెప్పవలసి, నట్టిసమయంబునందు క్షేమార్థ నగుట. 2835

మ. అని బోధింపఁగ నాలకించి బలి శుక్రాచార్య ప్రహ్లాదపౌ
త్రుస బోధము సేయ నొప్పునె భవత్ప్రోక్తప్రకారంబునన్
వనజాక్షుం డగునేని యీద్విజుఁడు సర్వస్వంబుతోఁ బ్రాణ మి
మ్మనినన్ నే నిపు డిచ్చువాఁడ హరి మత్ప్రాణాధికుం డౌటచేన్. 2836

క. అని పల్కుటయును శుక్రుఁడు, విని యూరకయుండె నంత విప్రుని దర్భా
సనమున బలి యుపవిష్టుని, నొనరిచి హరిబుద్ధి నతని కొనరిచి పూజన్. 2837

ఆ. ధారవోసి కలశవారిచే విప్రుని, హస్తమునఁ బదత్రయప్రమాణ
మైనభూమి దక్షిణాన్వితంబుగ మ్రొక్కి, హర్ష మాతిల్ల నాత్మలోన. 2838

ఉ. భూసురవర్య ధన్యతను బొందెను నాజననంబు నీకు నేఁ
జేసినభూమిదానమునఁ జేకొను మింక నభీష్టసిద్ధి గా
నీసకలప్రపంచముల నెం దయినన్ ధర నాఁగ మోమునన్
హాసము గుల్క శౌరి దనుజాధిప చూడుము భూమి గొల్చెదన్. 2839

సీ. అని వచించి త్రివిక్రమాకారమునను మి, న్నంటంగఁ బెరిఁగి యత్యద్భుతముగ
ససముద్రకాననశైలసప్తద్వీప, మును బహువిధజంతుపూరితమును
నతివిశాలమును నత్యాయామయుతమును, నగుధర నెల్ల నేకాంఘ్రిచేత
నాక్రమించి యుడుగ్రహామరబ్రహ్మలో, కాద్యూర్ధ్వపదము నంఘ్ర్యంతరమున

గీ. నాక్రమింపఁగఁ జక్రపద్మాదిచిహ్న, భరిత మగువిష్ణుపదమును బ్రహ్మ చూచి
హర్షమున స్వకమండలుస్థాంబువునను, గడుగ నప్పాదతీర్థ మఱియ్యె మగుచు.

వ. మేరుశిఖరంబునం బడి జగత్పావనార్థంబు నాల్గుదిక్కులకును బ్రవహించి సీత యలక
నంద చక్షువు భద్ర యని యథాక్రమంబుగా నామంబులం దాల్చి మేరువునకు దక్షిణా

భాగంబున నలకనంద యనియును నూర్ధ్వభాగంబున మందాకిని యనియును నధో
భాగంబున భోగవతి యనియును మధ్యభాగంబున వేగవతి యనియును బ్రసిద్ధిం గాంచె.

గీ. అమ్మహాగంగ మేరుమధ్యంబునుండి, ప్రస్రవించుచునుండ మూర్ధమున నేను
దాల్చి దానిని దివ్యవత్సరసహస్ర, మంది పూతత్వము శివుండ [illegible]. 2842

సీ. అంతట గౌతముం డనుమహర్షియు భగీ, రథుం డనెడివసుధాధిపుండు
గంగానిమిత్తంబు గావింపఁగఁ దపంబు, దానికి నేను సంతసము నొంది
సర్వలోకములకు సమకూర భద్రంబు, విడిచితి గంగను జడలనుండి
యది తదుభయసీమ యగుటచే గౌతమి, యనియు భాగీరథి యనియుఁ బరఁగె

గీ. చెప్పితిఁ బ్రసంగవశమునఁ జెప్పవలసి, వచ్చుటను గాంగసంభవవార్త [illegible]
నట్లు విష్ణువు లోకము లాక్రమించి, యంఘ్రియుగ్మముచేత [illegible]. 2843

క. బలి నంటఁగఁ ద్రొక్కి రసా, తలమునకుఁ దృతీయపాదతలమున [illegible]
త్సలుఁ డగుటను యాదఃపతి, పలలాదసమూహములకుఁ బ్రభువుగఁ జేసెన్. 2844

క. అంతట సుర లెల్లరు బహు, సంతోషముతోడఁ బొగడి స్వారాజ్యశ్రీ
కాంతునిఁగఁ జేసి యింద్రుని, నంతర్ధానంబు నొందె హరి చిత్రముగన్. 2845

వ. ఇంకఁ బరశురామావతారవృత్తాంతముం జెప్పెద వినుము. 2846

సీ. కలఁడు విశ్వంభరాతలమున జమదగ్ని, యనియెడిభృగువంశతనయుఁ డొకఁడు
తపము గావింప నాధర్మాత్ముఁ డింద్రునిఁ, గూర్చి గంగానదీకూలమందు
నబ్దసహస్రపర్యంత మచ్చెరువుగా, నమ్ముని కొకదినమందు వజ్రి
ప్రత్యక్షమై ద్విజప్రవర కోరుము వరం, బిచ్చెద ననుడు నాఋషివరుండు

గీ. పాకశాసన కరుణ నాపైన నీకు, నెసఁగునేడఁ గామధేనువు నిమ్ము నాకు
ననవుడుఁ బురందరుఁడుఁ బ్రీతి యావహిల్ల, నిచ్చి సురభిని మౌని కదృశ్యుఁ డయ్యె.

సీ. అంతట జమదగ్ని యమరధేనువుతోడ, నాత్మాశ్రమంబున కరుగుదెంచి
తత్కామధేనుప్రదత్తమహైశ్వర్యుఁ, డై సుఖించుచు హరిహయుఁడువోలె
రేణుకసుత యైన రేణుకాదేవినిఁ, గైకొని పత్నిగాఁ గాంక్షదీరఁ
బౌలోమితో దివస్పతివోలె నామెతో, నతులభోగంబుల ననుభవించి

గీ. పుత్రకామేష్టి గావించి పుత్రకాంక్షఁ, గనియె రేణుకయందు శక్రప్రసాద
మునను విష్ణ్వంశమున నొప్పుపుత్త్రు నొకని, నమితవిక్రమవీర్యబలాభ్యధికుని. 2848

గీ. అంతటను దత్పితామహుం డైనభృగువు, రాముఁ డనుపేరు వెట్టె నారాయణాంశ
భవున కతనికి సకలతాపసవరేణ్య, సంసదంగణమున జగచ్ఛ్లాఘ్యముగను. 2849

గీ. అతఁడు జమదగ్నినందనుం డగుట జామ, దగ్న్యసంజ్ఞయు నతనికిఁ దనరె నతఁడు
శ్రద్ధతో విద్యల నెల్లఁ జదివి తపము, సేయువాంఛ సాలగ్రామశిఖరి కరిగి. 2850

సీ. అచ్చట గశ్యపుం డనెడిబ్రహ్మర్షినిఁ, గని వందనము సేయఁగను నతండు
[illegible]మంత్రంబు, నుపదేశ మొనరింప యుక్తముగను

[illegible] సర్వ, కాలంబులందు నెక్కడనె యుండె
[illegible] హైహయాధీశ్వరుం డగు, కార్తవీర్యుఁడు కొంతకాలమునకు

గీ. [illegible] సైన్యయుక్తి, మునిను జమదగ్ని యాశ్రమంబునకు వచ్చి
[illegible] దగినగౌరవమును జమదగ్ని సేసి. 2851

సీ. [illegible] షడ్రసోపేత, మృష్టాన్నవేయముల్ సృష్టిచేయ
[illegible] హైహయా[illegible] రునకుఁ ద, చ్చతురంగిసేనకుఁ జలిపె విందు
[illegible] మొంట, జమదగ్నికిడ నిల్చి సవినయముగ
[illegible] గాంచి, యుద్భవించెను దాని నొసఁగె దేని

గీ. [illegible] నిచ్చువాఁడ, నెన్నిటని నేని నాయొద్ద నున్నవానిఁ
[illegible] కువలయేంద్ర, తిగను కోరంగ దేవతాధనము నీకు. 2852

క. [illegible] దుగ్రహ మొదవ నొక్కగ్రుద్దున జమద
గ్నిని [illegible] జనియెను దద్ధోపు నాత్మసైన్యములోడక్, 2853

క. [illegible] మది, నప్పటిలఁగఁ గ్రోధ మెంతయును దత్తేనక్
[illegible] గుప్పలుగాఁ గూల్చి చనియె గొబ్బున దివికిన్. 2854

గీ. [illegible] నుపగతాత్మ, సైన్యుఁ డై చేరె వెంటనె స్వపురమునకు
[illegible] నప్పుడు నారాయణుండు, రామునకు స్వస్వరూపదర్శనము నొసఁగి.

సీ. రాము [illegible] మును నీచేసిన, తపమున కేను స్వాంతంబునందుఁ
గాపింప హితమును దేవతలకు ధరి, త్రీభార మెల్లను దీర్చుటకును
నిచ్చితి [illegible] నిప్పుడె నీ కేనిదా, విష్ణుండ నై సర్వదుష్టనృపుల
వధియించి తొలి భూవలయ మంతయు ధర్మ, సంస్థాపనము చేసి జగమునందు

గీ. సర్వు లై నట్టివారి సై నవనిభరము, నునిచి చివరకు మత్పదంబునకుఁ జేరు
మని పలికి పరశువు వైష్ణవాస్త్రములను, నిచ్చి జమదగ్నిసుతున కదృశ్యుఁ డయ్యె.

సీ. అంతట రాముఁడు హర్షమున తోడను, స్వాశ్రమభూమికి నరుగుదెంచి
యాలించి తనతండ్రి హైహయాధిపునిచే, హతుఁ డయ్యె ననెడిదురంతవార్త
ప్రళయాగ్ని యై వడిఁ బ్రజ్వరిల్లుచు రేఁగి, విష్ణుశక్త్యావేశవివశుఁ డగుట
నొకకేలఁ బరశువు నొకకేల వైష్ణవా, స్త్రములను దాల్చి యత్యద్భుతముగఁ

గీ. జలుప నెంచి ధరిత్రి నిఃక్షత్రియముగఁ, బయన మై పోయి హైహయాధిపతిపురంబుఁ
జేరి నిలుచుండెఁ దత్పురద్వారమందుఁ, బండ్లు పటపటఁ గొఱుకుచు భయదముగను.

ఉ. ఆతనిఁ జూచి పౌరులు భయాకులు లై వడి నేఁగి హైహయ
క్ష్మాతలనేతకున్ దెలుపఁగా నతఁ డాగ్రహదుర్నిరీక్షుఁ డై
యాతనిఁ బట్టి తేరఁగ మహాబలశాలులఁ బంప యోధులన్
గాతుక మొప్ప వారు ధృతఖడ్గగదాశరచాపహస్తు లై, 2858

క. చని రాముఁ డస్త్రశస్త్రి, బ్రహ్మర్షిగణమ్ములహితమునిగా
దను గిపిసి గుంభములవా, భస్మం బైతి తపస్వులు సనిచ్చెన్. 2859

క. అది యెఱిఁగి కార్తవీర్యుఁడు, మునిసుతు నాపఁ గొంచెఁ గనిని మనుజునాయుఁకున్
రిపువులు చెలఁగఁ గోపించుచు, సునాయుని జమదగ్నిని రాముఁ డాంగ సంహరించెన్.

క. అరుఁగించిన వానిని గని
హారి గజములు ఘోరములై రాముఁ డపరిగోపమునన్
ధరణిధవాధము లెల్లయు
నరపశుబలి వలయు నాఁడె నగ్రేసరుఁడున్. 2861

సీ. జమదగ్నిసూనుఁడు నొమ్మయుఁగి క్షత్రియ, మనుజుల ద్రుంచెదను రామునిపుడు నేను
నాజనకుని నొంచిన వాని, వధ్య క్షత్రియు లెల్ల నిర్మూలంబు
త్వాచ్ఛిర మాలికలు బిచ్చ కుఠారా, వంటును నేనెంచినాఁడ నిజము
నిలువుము నా పుత్రులు చంపిచి నాపుసిఁ, గార్తవీర్యుని మహాగ్రహముగ్రత

గీ. బ్రాహ్మణాధము సీతఁ బ్రదిపగిరి నీవు
నాకు మొదలుగ నెంచినాఁడ నిజముగఁ
గాల మాసన్న మయ్యెను నీకుయున్నఁ
బ్రేలుమనె కార్తవీర్యుని ప్రాణముల నిల్లు. 2862

క. అని పలికి నీతబాహువు, లను జాపమునందు సంధలఁగఁజేసి తటా
లున నేసె జామదగ్న్యుని, దశసాహస్ర ఫలము నిచ్చుతరుణం బగుటన్. 2863

ఉ. అంతట జామదగ్న్యుఁడు లమోఘతరంగ మిము యిలింత టన్నవి
భ్రాంతిని గిల్లఁజేయుచును బ్రాణుల నెల్లఁ గుఠారధారచే
వింతగఁ గూల్చి రాజభటవీరుల నెల్లను గార్తవీర్యభూ
కాంతుని వేయిబాహులను గి నరుమునన్ మనిమోన్ గలుకుక్కనన్.
 2864

ఆ. అట్లు దునిమి హైహయాధీశ్వరుని రాముఁ, డాగ్రహంబు లోన నాఁగ కునికి
క్షత్రియులను నెల్ల సంహార మొనరింప, నరుగు చుండఁ బ్రళయహరుఁడుపోలె.

గీ. అపుడు రేణుక మార్గమధ్యమున వచ్చి, తండ్రి యిక్ష్వాకువంశ్యులఁ దగదు చంప
వారు నీకు మాతామహవంశ్యు లగుట, ననుచు నర్థింపఁగను రాముఁ డభయ మొసఁగి

గీ. సమధికాటోపమున నేఁగి సకలధరణి, పాలకుల నూఁచముట్టుగాఁ బరశువునను
నణఁచి యిక్ష్వాకువంశభూనాయకులను, భ్రష్టరాజ్యులఁ జేసి చంపక యె విడిచి. 2867

గీ. ఉడిగి యావేశమును శాంతి నొంది సర్వ, వసుమతీచక్రనాథుఁ డై వాజిమేధ
యాగము నొనర్చి దానిలో నవనిసురుల, కందఱకు దక్షిణగ నిచ్చి యఖిలధరణి.

క. చని బదరికాశ్రమమునకు, నొనరింపఁ దొడంగెఁ దపము నుగ్రంబుగ రా
ఘునిమహిమము సంపూర్ణము, గను బ్రహ్మకు నైన నలవి గాదు వచింపన్. 2869

వ. విష్ణుశక్త్యావేశావతారం బగుటంజేసి పరశురామావతారం బుపాసనార్హంబు గాదు. విష్ణుపూర్ణావతారంబు లగురామకృష్ణావతారంబు లుపాసనార్హంబులు గాఁ జెప్పంబడియె. 2870

క. నంతట బ్రహ్మాదు లెల్లరు, సంతసమున రఘుకులాభిజాతు లగువహీ-
కాంతులు వచ్చిరి మేదిని, యంతయుఁ ధర్మమున నేల సానుగ్రహులై. 2871

వ. ఇంక శ్రీరామావతారవృత్తాంతము జెప్పెద వినుము. 2872

సీ. పూర్వము భూతలంబునను స్వాయంభువుం, డనుపేర మను వొకం డవతరించె
నైమిషారణ్యంబునను గోమతీతట, స్థలిని సహస్రవత్సరము లతఁడు
తపము గావింపఁ దత్తపమున కాహ్లాద, మొదవంగ నచ్యుతుం డొక్కనాఁడు
స్వస్వరూపంబున స్వాయంభువునకుఁ బ్ర, త్యక్షమై కోరుకో మ్మనఁగ వరము

గీ. సంతసము నొంది యాతఁడు చక్రపాణి, నాకుఁ బుత్రుండ వగుము జన్మత్రయంబు
వఱకు నినుఁ బుత్రునిఁగఁ బొందువాంఛతోడఁ, జలిపితి సహస్రవత్సరంబులు తపంబు.

సీ. అనవుడు శౌరి యి ట్లనియె స్వాయంభువ, త్వద్వాంఛ నాకు సంతసముగొల్పె
శిష్టరక్షణమును దుష్టశిక్షణమును, గావింపవలసినకాలమందు
నీవు కోరినయట్లు నీకు నే జన్మించి, సలుపుదు ధర్మసంస్థాపనంబు
నని వచించి యదృశ్యుఁ డగుటయు మనువు మ, హానందమును బొందె నాత్మలోన

ఆ. నవలఁ గొంతకాల మరుగంగ రఘువంశ, మునను దశరథుఁడుగ మనువు పుట్టె
నచ్యుతుండు పుట్టె నతనికి మున్ను దా, ననినయట్లు రాముఁ డనెడిపేర. 2874

సీ. ఆరామునిచరిత్ర మాలింపుము వచింతు, నఖిలపాతకహారం బగుటఁ జేసి
ధరను మున్ను పులస్త్యతనయుఁ డొక్కం డుండె, విశ్రవుం డనుపేర విదితయశుఁడు
నెలఁత యయ్యెను నాతనికిఁ గేకశి యనునుసు, మాలిదైతేయకుమారి యొకతె
యామె సంధ్యాకాలమందుఁ గామాంధ్యంబు, నను నిజధవునితోడను రమించి

గీ. కాంచి రావణుఁ డనఁ గుంభకర్ణుఁ డనఁగ, శూర్పణఖ యనఁగను రక్కసులను బిదపఁ
గనియెను విభీషణుని శీలధనుని నొక్క, మంచిమూర్తంబునను దనయుగనిఁ గూడి.

వ. అంతట రావణకుంభకర్ణులు నన్నుం గూర్చి హిమవత్పర్వతంబున ఘోరతపంబు గావించిరి. 2876

సీ. అందు రావణుఁడు సాహసమున మత్పూజ, గావింప నిజశిరఃకమలములను
దానికి నే నద్భుతం బొంది వానికిఁ, బ్రత్యక్షమై స్వరూపంబుతోడ
వరము గోరు మనంగ వాఁడు గోరెను దన, కవధంబు దేవదానవులవలన
వాఁడు గోరినయట్లు వానికి వరము నొ, సంగి చెందితి నదృశ్యతను నేను

గీ. రావణుం డంతటను మద్వరప్రభావ, గర్వితుం డయి మూఁడులోకముల బాధ
పెట్టు చుండంగ సుర లెల్ల భీతితోడ, శరణుచొచ్చిరి హరిని నిశ్శరణు లగుచు. 2877

సీ. అపుడా జనార్దను [illegible] [illegible]
సురలార దశరథనరపతికి నరుండ, నై నేను [illegible]
వధియించువాఁడ రావణుని సమూలంబు, గను బ్రహ్మశాప [illegible]
ధరణిపైఁ బుట్టి వానరులుగా [illegible], [illegible]
గీ. నని వచించి యంతర్ధాన మగుడు నమరు, [illegible]
నపుడు పుత్త్రార్థి యై యజ్ఞ మాచరింప, [illegible]
ఆ. అట్లు దశరథుండు యజ్ఞంబు గావించు, [illegible] యజ్ఞ [illegible]
దెసలు పదియు వెలుఁగ దివ్యతేజంబులో, [illegible] 2879
సీ. వసుమతీంద్ర వరింబు వాంఛింపు మిచ్చెద, నని పల్కి దశరథ [illegible]
ప్రాంజలి యై ప్రమోక్కి యమ్మతి పుత్త్రాంతి, [illegible]
నావుడు నస్మితానను డయి [illegible], [illegible]
దశరథున కొసంగి ధరణీంద్ర యీ పాయసము విభజించి నీసతులకిమ్ము
గీ. పుత్త్రరూపంబునను నేను బుట్టువాఁడ, నని వచించి యంతర్ధాన మయ్యె నంత
దశరథుండు హర్ష మొంది తత్క్షణమున, నరిని [illegible] వి.
గీ. రెండుభాగంబులుగ నొనరించి పాయ, సంబుఁ గౌసల్య [illegible] భాగ [illegible] నొసఁగి
యొక్క భాగంబు గై కేయి కొసఁగి చనియె, నంతలో వచ్చి సుమిత్ర [illegible]
గీ. కోరఁగను బాయసంబును వార లాను, కాత్మభాగంబులం దర్ధ మర్ధ మిడఁగ
నామె భాగద్వయంబును నారగించె, నారగింపఁగ భాగద్వయంబు వారు. 2882
క. అంతట ముప్పురు గూడను, నంతర్వత్నులయి నూత్న మగు తేజముతో
నెంతయును వెలుఁగఁ జొచ్చిరి, సంతస మొదలందుఁ బొదల సకల జనులకున్. 2883
సీ. అట్లు కాలము కొంత యరుగంగఁ జైత్రమా, సంబున శుక్లపక్షంబునందు
దిత్యదితర్క్షసంయుత మైననవమీది, నమున మధ్యాహ్నకాలమునయందు
సర్వశుభగ్రహాసహితలగ్నమునందు, జగదేకపతినిఁ గౌసల్య కనియె
నపుడు చల్లఁగ వీచె ననిలముల్ దెసలును, నదులును సుప్రసన్నంబు లయ్యె
గీ. బ్రోఁగె సురదుందుభులు వ్యోమమున నటించి, రచ్చరలు పాడ గంధర్వు లాకసమున
మునులు బ్రహ్మదులును నభంబున విమాన, గాము లై యుండి పొగడి రక్కటభారి.
సీ. అపుడు కౌసల్య దీపావిర్భవద్దీప, మట్లు విష్ణుండతుం డై నవాని
శంఖచక్రగదాంబుజధ్వజవజ్రల, క్షణలక్షితాంఘ్రిహస్తములవాని
శ్రీవత్సకౌస్తుభశ్రీవనమాలికా, లంకృతవక్షస్స్థలంబువాని
రవికోటిదీప్తివిరాజితుం డగువాని, బ్రహ్మాండపూర్ణోదరంబువాని
గీ. [illegible]ముల వాని ద్వీపశైల, వార్ధిజఘనంబువాని వివస్వదగ్ని
[illegible] మరుతనాసవాని, బ్రహ్మశివకర్ణములవానిఁ బుట్టఁ గాంచె. 2885

గీ. శ్రీతి యై యుట్టె లనియొం గంజాతనేత్ర, ధన్యతను జెందలిని నిన్నుఁ దనయునిఁగను
గనుటచే నింక నీకాపు గాంచెఁజాల, భయముఁ బాపుము పుత్రరూపమున నాకు.

క. అని సేఁడుకొనియును దశ్శ్రణ, మున మాయా మానుషత్వమును నొంది జనా
ర్దనుఁడు శిశుహాసమున రో, దనముం గావించె ముదము దల్లికిఁ గలుగన్. 2887

గీ. అంతట నొసగిచ్చి జాతకర్మాదివిధుల, నఖిలవిదుఁడు వసిష్ఠుఁ డనంతరంబ
యుక్తి మకరుండు శ్రీరాముఁ డనెడిపేరు, వెట్టె శ్రీరమణుం డయినట్టికతన. 2888

క. అంతట దశరథుఁ డెంతయు, సంతోషముతోడ నిచ్చె బ్రాహ్మణసురులకు దై
న్యాంతముగ సుప్రీతిగ భూ, దంతికనకగోధనాదిదానము లెల్లన్. 2889

గీ. ఆపురవాసులు గురుజను లాదరమునఁ, జేసిరి మహోత్సవంబులు చిత్రముగను
దశరథునకు కౌసల్యకుఁ దనయుఁడుగను, బుట్టె ననియొడిసంతోష ముట్టిపడఁగ.

వ. అంత పిమ్మటఁ గైకేయికిఁ బాంచజన్యాంశంబున భరతుండును సుమిత్రకు నంతాంశంబున లక్ష్మణుండును సుదర్శనాంశంబున శత్రుఘ్నుండును బ్రాదుర్భవించిరి. 2891

సీ. వారి లెల్లరును నై వస్వతమనుకులం, బునకు నలంకారభూతులుగను
వృద్ధిని బొందుచు వేదశాస్త్రపురాణ, చాపవిద్యాదుల సారెదీరి
నాఁడునాఁటికి మ హానందంబుగొలుపంగ, సాగిరి చూచెడిజనుల కెల్ల
నటు లుండఁగ నయోధ్య కరుదెంచి కౌశికుం, డనుమునీంద్రుం డొకదినమునందు

గీ. దశరథుఁడు సేసినట్టిసత్కారమునకు, మిగుల సంతోషమును బొంది మేదినీంద్ర
క్రతువు నొనరించు చుండ గంగాతటంబు, నందు సిద్ధాశ్రమంబునయందు నేను. 2892

క. దనుజులు మాంసము రక్తం, బును వైచుచు నగ్నికుండములలో యజ్ఞం
బును బాడుచేయఁ దొడఁగిరి, కనలి శపింపంగఁ దగనికాలం బగుటన్. 2893

క. ఆయసురబాధ తొలఁగం, జేయఁగఁ బంపంగవలయు శ్రీరాముని నా
సాయంబున మీ కెల్లను, శ్రేయంబులు గలుగు నేల చెప్ప బహూక్తుల్. 2894

క. అని వచియింపఁగ దశరథ, మనుజాధీశ్వరుఁడు మాఱుమా టాడక య
మ్మునివెంటఁ బనిచె శ్రీరా, ముని లక్ష్మణసహితముగఁ బ్రమోదముతోడన్. 2895

సీ. అంతటఁ గౌశికుం డానంద మొదవ ను, ల్లమునఁ దోడ్కొని రామలక్ష్మణులను
దనయాశ్రమమునకుఁ జను చుండ మార్గమ, ధ్యంబునఁ బుష్పవర్షంబు గురిసె
నేతెంచి తార్క్ష్యుఁ డదృశ్యరూపమున ది, వ్యాస్త్రంబులను దివ్యశస్త్రములను
నక్షయతూణసాయకముల దివ్యకా, ర్ముకమును నిచ్చి రామునకు నేఁగె

గీ. దాశరథి వానిఁ గైకొని తపసివెంట, నరుగుచును నొక్కవిపినమునందు మాని
యానతిని జంపెఁ దాటక యనెడిక్రూర, రాక్షసిని నొక్కనిశితనారాచమునను. 2896

క. ఆతాటక శ్రీరాముని, చేత నిహత యగుట విడిచి స్వీయతనువు లో
కాతీతదివ్యరూపస, మేతముగను దివికి నేఁగె నెల్లరుఁ జూడన్. 2897

వ. అంతట విశ్వామిత్రమునీంద్రుడు రామలక్ష్మణులతోడ సిద్ధాశ్రమంబునకు జని యట దీక్షితుండై లోకకల్యాణార్థంబు యజ్ఞంబు నారంభించె. 2898

సీ. జరుగు చుండంగ యజ్ఞంబు వైభవమున, పిశితాశనాగ్రణులు బలసి చుట్టు
నరుదెంచి మారీచుఁ డనురాక్షసుండును సు, బాహుఁ డనువాఁడు భ్రాతలతోడ
సవనవిధ్వంసంబు సలుప శిలావర్ష, మును మురియఁ గురియఁగ మునులు భీతి
నాడాడ రాఘవుం డరసి సుబాహుని, నొక్క మార్గణముచే నుర్వి గూల్చి

ఆ. మారుతాస్త్రమునను మారీచుని సముద్ర, మునఁ బడఁగ వైచె మఖము సుగతి
స్పర్శనంబు శతపత్రసంజ్ఞకంబు గోలె, రామభద్రమహిమ యెన్నఁ దరమె. 2899

గీ. అబ్ధిలోఁ బడి మారీచుఁ డట్లు వదల, మొదలఁ బూర్వ యొక్కొక్కొకె ప్రబల తపము
నెవరికిని గానఁబడకుండ నేఁగి తపముఁ, గడఁగ నొనరింప నొక్క-కానలోన. 2900

గీ. అంతటను కౌశికుండు చేసి యజ్ఞపూర్తి, హర్షమున రాఘవుని సత్కృతి సభినుతించి
రాముఁ డనఁగను నాదినారాయణుండె, యని గ్రహింపఁగ నట మునులందఱు నెల్ల.

సీ. అది య టుండఁగ మిథిలాధీశ్వరుఁడు వాజ, పేయయాగంబును బేర్మి నెంచి
యాహ్వాన మంప బ్రాహ్మణులకు రామల, క్ష్మణసమేతంబుగాఁ గౌశికుండు
పయన మై మిథిలకు రయమునఁ జను చుండఁ, గను సమమును నొక్క-వనములోన
నశ్మ మైయున్నయహల్య చిత్రంబుగా, రామపాదము సోఁకి రమణి యయ్యె

గీ. నవల మిథిలాపురంబున జరుగుటయును, గాధిసుతమహర్షి రామలక్ష్మణులతోడ
జనకుఁడు యథావిధిని గౌశికునకుఁ బూజ, సలిపి రామునివదనాంబుజమును జూచి.

క. తనహృదయంబున సతతం, బును ధ్యానంబునను జూచుపురుషోత్తమునిన్
గనినట్టులు ప్రత్యక్షము, గను దనియుచు విని తగీయుకథ మునివలనన్. 2903

ఆ. లక్ష్మిపోలెఁ దనకు లాంగలముఖమున, నవనిలోనఁ బ్రాప్తయైనసీతఁ
బత్నిగా నొసంగ భావంబునఁ దలంచి, యతని కుచితపూజ లాచరించి. 2904

క. శివచాపంబును జూపఁగ, నవనిజను గ్రహించునట్టి యర్హత గిన రా
ఘవుఁ డొకత్రుటిలో దానిని, జివుక్కనను విఱిచి కొనియె సీతను సతిగాన్. 2905

వ. అంతట జనకుఁ డత్యానందముం జెంది యయోధ్యానగరంబునకు విప్రోత్తములం బనిచి సపరివారంబుగా దశరథుని రావించి తత్పుత్రు లగులక్ష్మణభరతశత్రుఘ్నులకు యథాక్రమంబుగాఁ దనపుత్రిక యగునూర్మిళను దనతమ్మునితనూజ లగుమాండవీశ్రుతకీర్తులను నొసంగి వివాహమహోత్సవంబు గావించి యథార్హంబుగా మహర్షులకును మహీపతులకును సకలజనంబులకును సత్కారంబు లొనర్చె. 2906

సీ. అవల దశరథభూవరుండు గ్రహించి, పరిబర్హమును బహుప్రమద మొదవఁ
దనయుస్నుషాబంధుజనపురోహితమంత్రి, పరిజనయుతముగా బయలుదేఱి
చనుదెంచు చుండఁగ స్వపురంబునకు జామ, దగ్న్యుండు ఘోరమధ్యంబునందు
సామర్షమనసింహముఖులతో నెదురుగా, నరుదెంచి నిలిచి భీకరము గాఁగ

గీ. రాఘవ [illegible] వధించి, ధరణి నెల్లను భూసురతతి కొసంగి
[illegible] తపసుంబు, త్వన్మహావీర్యమును నిని వచ్చినాఁడ. 2907

గీ. [illegible], గెలఁడు ధర ననుమాట నాకర్ణములకు
[illegible], మొనరిచినమాత్రమున గర్వ మొందవలదు.

గీ. [illegible] వాలు, నిర్జితుఁడ నయిపోవుదు నేను నీవు
[illegible], గొంచువచ్చి త్యజింపుము శస్త్రములను. 2909

సీ. [illegible], చాపంబు నొసఁగ దాశరథి దానిఁ
[illegible], శక్తియుఁ దచ్ఛరాసనము వంచి
[illegible] సంధానించి, స్మితముఖాననంబునఁ జిందులాడ
[illegible], [illegible] యున్న భార్గవునిఁ జూచి

గీ. [illegible]
[illegible] చెపుమ
[illegible] నొందు
[illegible] గాంచి యాత్మలోన. 2910

సీ. [illegible] మూర్తిగాఁ, దెలిసికొంటిని భవద్వీర్యమునను
నీ వాదిపురుషుఁడ వీ వవ్యయుండవు, నీ వనంతుండవు నీవు హరివి
నీ వచింత్యుఁడవు నిర్గుణుండవు నీవు, సగుణుండ వీవు శాశ్వతుఁడ వీవు
స్రష్టవు నీవు పరాత్పరుండవు నీవు, కర్తవు నీవు సంహర్త వీవు

గీ. ప్రణవమును వేదమును నధ్వరమును గాల
మును బరబ్రహ్మమును నజాండును హరుండు
సకలభువనంబులును దదీశ్వరులు నీవ
యెఱుఁగ నీదివ్యశక్తి నే నెంతవాఁడ. 2911

క. క్షమియింపుము నాయపచా, రము నని ప్రార్థించి తచ్ఛరమునకు స్వస్వ
ర్గముఁ జూపి లక్ష్యముగ స్వా, స్త్రము లెల్ల నొసంగి తపము సలుపఁగ నేఁగె. 2912

సీ. అంతట దశరథుం డానందమున నయో, ధ్యకుఁ జేరి సకలబాంధవులతోడ
స్వతనూజులకు రత్నసౌధంబుల నొసంగి, నివసింప స్వస్వపత్నీయుతముగ
బహుమానమును లొసఁగి బాంధవప్రతతికిఁ, బనుపంగ వా రెల్లఁ జనిరి వేడ్క
నది మొదలుగ ద్వాదశాబ్దముల్ దశరథ, తనయులు స్వస్వకాంతలను గూడి

గీ. యనుభవించిరి సకలసౌఖ్యముల నంత, దశరథుం డొక్కదినమునఁ దలఁచి రామ
చంద్రునకు యౌవరాజ్య మొసంగఁ జాటఁ, బనిచె భటులను నిజరాష్ట్రజనుల కెల్ల.

సీ. అది విని కైకేయి యతిశీఘ్రముగ వచ్చి, దశరథమేదినీధవునిఁ జేరి
దేవ [illegible] నీ విచ్చిన వరమ్ము, వరముల కిప్పుడు తరుణ మొదవె

నాఁడె తప్పనినాఁడ వని యొసఁగె నిచ్చెద, వన్న ధైర్యమున నిన్ను సాగి చూఁచి
రాఘవునకుఁ జతుర్దశవర్షములదాఁక, నడవిలో నివసింప నాజ్ఞ యిచ్చె

గీ. యౌవరాజ్యంబునను నిల్పు మనియె నతని, భరతుని సటంచుఁ గోరె నా భ్రాంతి నొంది
దశరథుండును సత్యబద్ధుం డై యొప్పు కునిక, నానతిచ్చెను రాముని కటవి కేఁగ. 2914

గీ. అంతటను రాఘవుండు రావణాదిదైత్య, వధనిమిత్తము సీతానవోఁదరజుఁడును
బయలుదేఱుటకు నడవికి బయలుదేఱె, నవనిజయు లక్ష్మణుండును సాగివెంట. 2915

సీ. అపుడు సీతాలక్ష్మణాన్వితుండగుచు దాశ, రథి చని గుహునకుఁ జని గంగ దాఁటి
నచ్చటఁ జిత్రకూటాద్రిపై నివసించి, యుండంగ నంత నయోధ్యలోన
రామవియోగదుఃఖామయగ్రస్తుఁ డై, తనువును విడనాడె దశరథుఁడు
భరతుండు రాజ్యంబుఁ బాలింప నొల్లక, భ్రాతృవియోగార్త్యపేతుఁ డగుచు

గీ. నడవి కేతెంచి రామునియడుగులందు, వ్రాలి కన్నీటఁ దత్పాదపద్మములను
గడిగి రాజ్యంబు నర్పింపఁ గైకొనంగ, సమ్మతింపక రాముఁ డాసమయమందు. 2916

క. భరతునకు స్వపాదుకలను, గరుణించి యొసంగ నతఁడు గైకొని వానిన్
మరల నయోధ్యాపురమున, కరుదెంచి నిజాగ్రజాజ్ఞ యవిలంఘ్యము గాన్. 2917

గీ. రామపాదుకలం దుంచి రాజ్యభరము, దాల్చి మునివేషమును భక్తిఁ దాఁకొనంగ
ననుదినముఁ జేయుచును బాదుకార్చనంబు, ప్రజల నేలంగఁ దొడఁగెను భరతుఁ డవ్వేళ.

వ. అది మొదలుకొని పౌరజనులును భరతుని తెఱంగున నియతవ్రతములం బూని రామాగమనముం గోరుచు రామనామసంకీర్తనంబులు గావింపం దొడంగిరి. 2919

సీ. అది యటుండ నరణ్యమందు రాఘవుఁ డొక్క, తఱిని మందాకినీతటమునందు
శయనించి యుండంగ జనకజాంకంబునఁ, గని యింద్రసుతుఁ డైన దనుజుఁ డొకఁడు
జానకీసౌందర్యసమ్మోహితాత్ముఁ డై, కాకరూపమున నక్కడకుఁ బోయి
సంచరించుచును దత్సవిధమం దెగిసి తా, వ్వానఁ జీల్చె మైథిలీస్తనము గోళ్ళ

గీ. నది గనుంగొని రాఘవుం డాగ్రహమునఁ, గుశను మంత్రించి విడువ నాకుశ భయంక
రముగ బ్రహ్మాస్త్ర మై కడుఁ బ్రజ్వరిలుచుఁ, గాకివెంటను బడఁగ నక్కాకి యడలి.

ఆ. తిరిగి తిరిగి సర్వదేశంబులును సర్వ, భువనములును దన్నుఁ బ్రోవఁగలుగు
నట్టివారు లేమి నం దెందునుం గూడ, రామపదములందె వ్రాలెఁ దుదకు. 2921

సీ. అపుడు జానకి కరుణాయత్తచిత్త యై, కావుము నాథ యీకాకి ననుచుఁ
బ్రార్థింపఁగఁ గృపార్ద్రభావుఁ డై రాముఁడు, బ్రదుకుము పొమ్మని వదలె దాని
నవల నావాయసం బవనిజాశ్రీరామ, చరణంబులకు మ్రొక్కి చనియె దివికి
రాఘవుం డంత భరద్వాజముఖతపో, ధనజనకృతసమర్చనల నొంది

గీ. యరిగి యత్ర్యాశ్రమమునకు నచట నొక్క, దినము వసియించి యత్రిపూజను గ్రహించి
తదనుమతిఁ గొని పిమ్మటఁ దాపసాఘు, పూర్ణ మగుదండకారణ్యమ్మునకుఁ జేరె. 2922

గీ. పరిపాలితులు నచట సుప్రవణంబు, సలిపెడి విరాధదైత్యుని సంహరించి
క్రమముగను శరభంగాశ్రమమును జేరి, దర్శనం బీయ శరభంగతాపసునకు. 2923

క. శరభంగమునిని రాముని, దరిసెన మొసరించి దాన ధన్యుం డై న
త్వరితముగ బ్రహ్మపురంబున, కరిగె మునులు చూచు చుండ నాశ్చర్యముగన్. 2924

వ. అంతట రామచంద్రుండును సుతీక్ష్ణాశ్రమంబునకును నగస్త్యాశ్రమంబునకును నగస్త్యభ్రా
తాశ్రమంబునకును నరిగి తన్మహర్షి పూజితుం డై పంచవటికిం జేరి యందు దుష్ట
రాక్షసశిక్షణంబును సుజనతతిరక్షణంబును గావించుచు సీతాలక్ష్మణులతోడఁ
బ్రమోదవశంబుల సుఖంబుగాఁ గడపె. 2925

గీ. అప్పు డచటికి లోకభయంకరముగ, రావణస్వస యైనశూర్పణఖ వచ్చి
మారశతకోటిసుందరాకారుఁ డై న, రాఘవునిఁ గాంచి సంజాతరాగ యగుచు. 2926

ఉ. ఎవ్వఁడ వీవు భీమహరిణేక్షణ యెవ్వతె యీపె ధన్వి వీ
డెవ్వఁడు మీరు వచ్చుటకు నిచ్చటి కేమి హితంబు చెప్పుమా
యుర్వ్విభులాడ మన్నయది యుల్లము నాకు వినంగ నావుడున్
నవ్వుచు రాముఁ డుత్తరము న్యాయ్యముగా వచియించి యాపెకున్. 2927

గీ. అతివ నీ వెవ్వతెవొ యిట కరుగుదేర, నేమి హేతువొ యిపుడు నీ వేమి చేయ
నున్నదానవొ వచియింపు మున్నయట్టి, వాస్తవంబును విన నాకు వాంఛ గలిగె.

చ. అనవుడు నాపె యిట్లనియె నాస్యమునన్ బిఱునవ్వు గుల్కఁగన్
మనసిజరూప శూర్పణఖ నాయభిధానము నేను విశ్రవ
స్తనయను రావణాసురవతంసముచెల్లెల దండకావనం
బున కథనేత్రి నామది విమోహిత మయ్యెను నిన్నుఁ గాంచుటన్. 2929

ఉ. ఈతనుగాత్రి నీకుఁ దగ దింతిగ నుండఁగ దీని క్రమింగి నీ
చేతము పారవశ్యమును జెందఁగఁ జిత్తజకేళిఁ దేల్చెదన్
జూతువుగాక యిప్పు డని క్షోణిజపైఁ బడఁబోవ రాముఁ డా
ఘాతుకురాలిఘ్రాణమును గర్ణములున్ దెగఁగోసెఁ గత్తిచేన్. 2930

క. అంతటను శూర్పణఖ దీ, గ్దంతులు కంపంబు నొందఁగను నేడ్చుచు న
త్యంతజవంబునఁ జని తదు, దంతము నెఱిఁగించె ఖరనిశాటాగ్రణికిన్. 2931

సీ. అది విని ఖరుఁడు మహాగ్రహోదగ్రుఁడై, సకలదానవసైన్యసహితముగను
దూషణత్రిశిరులు తోడుగాఁ బయన మై, రామునికడకు శీఘ్రముగ వచ్చి
నాల్గుదిక్కులను సైన్యముఁ బన్ని రాముని, భూరిసాయకవర్షమునను ముంచె
నంత రాఘవుఁడు కాలాగ్నితుల్యము లైన, శరములు సంధించి చాపమందు

గీ. సులభముగ రాక్షసుల నెల్లఁ బిలుకుమార్చి, దండకారణ్యమును నిరాతంకముగను
జలిపి నిర్విఘ్నముగఁ దాపసులతపంబు, లోముచు సుఖంబుగా నట నుండె నంత

సీ. రావణాసురుఁడు శూర్పణఖపరాభవం, బును ఖరాద్యసురనిర్మూలనమును
నాలించి క్రోధతామ్రాక్షుఁడై మారీచ, సహితంబుగను జనస్థానమునకుఁ
జనుదెంచి రామలక్ష్మణుల మాయించుటకు, మృగరూపమునను మారీచు రంప
నదె సమయం బని యవనిజాతను గొని, పోవుచు నాకసంబునఁ ద్రోవలోన

గీ. రామసౌహార్దమున సంగరంబు సేయఁ, దాఁకగిన జటాయువును దుష్టుఁడాలఁ గొట్టి
యరిగి లంక కశోకవనాంతరమున, నునిచి జనకాత్మజను గృహోన్ముఖుఁ జేరె. 2933

సీ. అంతట మృగరూపుఁడై నమారీచునిఁ, జంపి రాఘవుఁడు స్వస్థానమునకుఁ
జనుదెంచి జానకి కనఁబడమిని సంతాప, మెలమి నొందెను దిక్కులెల్లయరసి
వెదకుచు సీతను విపినంబునం బెల్ల, సౌమిత్రితోడను జనుచుఁ జనుచు
నొక్కచోటను గొనయూపిరితోఁ జటాయు, వు నేలపైఁ బడియుండఁ గాంచి

గీ. కనికరంబునఁ దత్సమీపమున కరిగి
యడుగ నాతనిగాథను నతఁడు సంగ్ర
హముగఁ దనగాథ యెఱిఁగించి యవనిజాత
గాథయు వచించి బాధచేఁ గాయ ముడిగె. 2934

సీ. అంతట రాఘవుం డాగృధ్రమున కంత్య, సంస్కార మొనరించి శాస్త్రవిధిని
బరమపదంబును బ్రాపింపఁగాఁ జేసి, తరువాత పూర్వవద్గిరికిఁ జేరి
తచ్ఛైలమందు మాతంగాశ్రమంబున, ఫలము లీయఁగ మహాభక్తి శబరి
యవి భుజించి యొసంగి వరంబొకటి మోక్షంబుఁ, బదపడి చేరి పంపాసరస్సు

గీ. క్రూరతమునిఁ గబంధునిఁ గూల్చి యచట, నవల గోదావరికిఁ జేరి యమ్మ గంగ
యవనిజను జూచితివె యని యడిగి యంతె, తమముచే నూరకున్నఁ గ్రోధవశుఁ డగుచు

గీ. శాపము నొసంగుటయు రక్తసలిల గాఁగ, గంగ వడఁకుచుఁ జనుదెంచి కాళ్లమీఁదఁ
బడుటయును రాముఁడు కృపార్ద్రభావుఁడగుచు, నాయమను లేవనెత్తి స్వహస్తములను

వ. శార్ఙ్గకోటిచే గోదావరియందు శబరీస్నానస్థలంబున గంగాగయాసమంబును భాగవత తీర్థోదరంబును నగు శబరీతీర్థంబు నేర్పఱిచి యేతత్పుణ్యతీర్థతోయసంగంబున నీకు మచ్ఛాపవిముక్తి యగు నని యనుగ్రహించి యటనుండి ఋశ్యమూకపర్వతంబునకుం జని యచటఁ బంపాసరస్తీరంబున హనూమత్సందేశంబుచే సుగ్రీవస్నేహంబు గావించి తత్ప్రార్థనంబున వానరేశ్వరుం డగువాలిని వధించి కిష్కింధాపురరాజ్యంబునకు సుగ్రీవునిఁ బట్టాభిషిక్తునిం జేసె. 2937

సీ. అంతట సుగ్రీవుఁ డవనిజాన్వేషణంబు, నరయంగ నంచి వానరుల నెల్లఁ
బనుపంగ వారిలోఁ బవమానసూనుఁడు, వాయువేగంబున వార్ధిఁ దాఁటి
లం[illegible]మాడి లంకాపురముఁ జొచ్చి, భూమిజ కెఱిఁగించి రామవార్త
[illegible] వనపాలకులను ఖండించి, సైన్యనేతల సప్తసచివసుతుల

గీ. [illegible] తెమలిచ్చి, ఘోరరణ స్తంభమును గూల్చి యోయక్షోద్భ
వాస్త్రమునను [illegible], కరగి బోధించి సుఖమార్గ మసురపతికి.

గీ. కాల్చి [illegible] లంకాపురంబు, [illegible] మగుచనభిజ్ఞాన మొంది
మరల [illegible], వచ్చి జనకాత్మజాక్షేమవార్తఁ దెలిపె. 2939

క. [illegible], [illegible] ప్లవగసేనాయుతుఁడై
వచ్చి [illegible], నచ్చట సైన్యమును నిలిపె నంబుధి దాటన్. 2940

సీ. [illegible], [illegible] నగ్రజుఁ డగురావణాసురునకు
నిర్భయంబుగఁ జెప్పి నీతివాక్యంబుల, నవమానితుం డయి యతనిచేతఁ
[illegible] రాఘవ, చరణాంబుజంబుల శరణు వేఁడ
[illegible] సైనుఁ బ్రోచువాఁ, డగుట రాముఁడు వాని కభయ మొసఁగి

గీ. యసురరాజానుజుని విభీషణుని సఖ్యుఁ జేసి, పదపడి పయోనిధిని నొక్కబాణమునను
శోషిలఁగఁజేసి శరణుచొచ్చుటయు జలధి, జలము పూరించి వారుణాస్త్రమున మరల.

సీ. నలునిచే సేతువు జలధికిఁ గట్టించి, యవలీలగను దాటి యంబునిధిని
గపిసేనతోఁ లంకను జొచ్చి రాక్షస, వ్యూహంబు నెల్లను నుక్కడంచె
నింద్రజి యపుడు విజృంభించి రామల, క్ష్మణులను నాగపాశములచేత
బంధింప సేవించి పతగినాథుఁడు వాని, ఛిన్నభిన్నము చేసి చెదరఁగొట్టె

గీ. నంతటను వానరులకును నసురులకును, ఘోరసంగ్రామ మగుటయుఁ గుంభకర్ణుఁ
డరుగుదెంచి మహాబలుఁ డగుట రామ, లక్ష్మణులమీఁద వాఁడికోలలను వైచె.

ఉ. అప్పుడు రాముఁ డెంతయును నాగ్రహ మేర్పడఁ గుంభకర్ణునిన్
నిప్పులఁ జిమ్ముబాణముల నిర్గతవీర్యునిఁ జేయ నేలపైఁ
గుప్పునఁ గూలె వాఁడు గిరి కూలినయట్లది గాంచి యింద్రజి
త్తుప్పర మంటఁగాఁ జెరిగి యుగ్రుఁడువోలె భయంకరాకృతిన్. 2943

క. విడువఁగ బ్రహ్మాస్త్రంబును, గడగడ వడఁకుచును గూలెఁ గపిబల మెల్లన్
బుడమిపయి నంత నీఁదర, కొడుకు వెడలి ద్రోణగిరిని గొనితెచ్చి వడిన్. 2944

గీ. ప్రధనభూమిని నిలుప నప్పర్వతమునఁ, గ్రాలుచుండినసంజీవకరణిగాలి
సోఁక నిశ్చేష్టముగ రణక్షోణిపైనిఁ, బడినకపు లెల్ల మేల్కొన్నపగిది లేచి. 2945

చ. దనుజబలంబుతోడఁ బ్రవిదారణముం బొనరించుచుండఁగాఁ
గనుఁగొని రావణాత్మజుఁడు గాల్వ దొడంగె నిశాతబాణవ
హ్నిని గపిసేనఁ గాంచి యది యెల్లను లక్ష్మణుఁ డంతకాలరు
ద్రునిపగిదిన్ జెలంగి యొకరోపమునన్ దెగటార్చె నింద్రజిన్. 2946

సీ. అంతట రావణుం డాత్మజనిధనంబు, నాలించి రోషతామ్రాక్షుఁ డగుచుఁ
జతురంగసైన్యసంయుతముగా యుద్ధరం, గమున కేతెంచి లక్ష్మణునిమీఁద

శక్తి వైచుటయు లక్ష్మణుఁడు [illegible], [illegible] గూలె
నపుడు రాఘవుఁడు కోపారుణనయనుండై, కాలదండోపమ [illegible]

గీ. నాశ మొనరించి పైఁ బ్రయోగ [illegible] వల్ల, [illegible] రావణునకుఁ గల్గఁగా, నాఁడు
విదళితశరీరుఁడై రామవిశిఖహతిని, బలిమి నిజమందిరమునకుఁ జేరెనోలి. 2947

గీ. అపుడు వాయుసుతుండు ద్రోణాచలమును, మరలఁ గొనివచ్చి [illegible] నిలుపఁ
దద్గత [illegible] వాయువు దాఁక లక్ష్మ, ణుండు లేచె [illegible] లేచె. 2948

క. అది చూచి రామచంద్రుఁడు, [illegible]
గడనక్షితి [illegible] జయమాన [illegible] ములన్.

సీ. అంత విశ్రవసుఁ డరిమారణంబునకై [illegible]
[illegible] యాభిచారిక హోమ మాచరించుచు నుండె, నది [illegible]
కావింప హోమభంగంబును బొలస్త్యుఁ, డసురరిపుమిత్త్రకోటి [illegible]
దివ్యరథంబు నధిష్ఠించి బహుళ్రుత్యే, సేనతోడను రణక్షితికి వచ్చె

గీ. నపుడు త్రిదివంబునుండి హర్యశ్వయుక్త, దివ్యరథమును మాతలి తెచ్చి యొసఁగ
రాఘవుఁడు దాని పై నెక్కి రణ మొనర్పఁ, బొచ్చె [illegible] రావణాసురుని తోడ.

ఆ. రామరావణులకు రణ మయ్యె నప్పుడు, విస్మయంబుఁ గొలుప విశ్వ మెల్ల
నేమి చెప్ప నింక రామరావణయుద్ధ, మునకు సాటి దాని కొండు లేదు. 2951

సీ. ఖండించుచుండె రాఘవుఁ డద్భుతంబుగా, నాఁడి కోలను రావణునితలలు
వెంటనె మరల నావిర్భవించుచు నుండెఁ, దన్మస్తకంబు లత్యద్భుతముగ
నెల్లలోకంబులు తల్లడిల్లుచు నుండ, నే ఁ డహోరాత్రంబు లీఁగుటయును
రాముఁ డుపేక్షింపరా దింక నీపాప, నని యెంచి మునిని నత్యాగ్రహమున

గీ. నేసె బ్రహ్మాస్త్రమును గుఱిచేసి వాని, వక్షమును [illegible] నాశనంబు
యరిగి తద్వక్షమును జీల్చి నాశ లదర, నవనిపైఁ గూలి రావణుఁ డసువు లుడిగె.

సీ. అంతట బ్రహ్మాస్త్ర మవనిని భేదించు, కొని పోయి పాతాళమునకు నచట
భుజగాధిపతిచేతఁ బూజితం బయి వచ్చి, జవమునఁ జేరె రాఘవుని కేల
నాకాశముననుండి యపు డద్భుతంబుగాఁ, గురిసె రామునిపైనిఁ గుసుమవృష్టి
సలిపిరి వానరుల్ జయనినాదములను, దిక్కు లన్నియుఁ గూడఁ బిక్కటిల్ల

గీ. సంగరశ్రమ మెడలంగ సౌరభమును, జల్లుచును వీవఁ దొడఁగెను జల్లగాలి
యంతట విభీషణునకు లంకాధిపత్య, మిచ్చి రాఘవుఁ డతనితో నిట్టు లనియె. 2953

చ. దనుజవరేణ్య నాకథయు ధాత్రియు భాస్కరుఁడున్ హిమాంశుఁడున్
దనరెడునంతకాలమును ధర్మము దాఁటక రాజ్య మేలుచున్
దన[illegible] పౌత్త్రులం బడసి త్వత్కుల మభ్యుదితంబు గాఁ దుదిన్
[illegible]గుటకుఁ గూడ లభింపనిష్టధామమున్. 2954

ఆ. అని [illegible] యనిజను గ్రహింప, సంశయించు చున్నసమయమందు
[illegible] రాముని, నెదుట మ్రొక్కి నిలిచి యిట్టు లనిరి.

సీ. [illegible] సర, బ్రహ్మమూర్తివి జగత్పాలకుఁడవు
భువన[illegible] సనాతనిం, చినమహాలక్ష్మి యీజనకజాత
[illegible] మ్రములు, త్వద్ద్వారపాలకుల్ ధాత్రిమీఁద
[illegible] జనించిరి సూరి, నుద్ధరింపఁగ సీమ బద్ధ యయ్యె

గీ. [illegible] లఁ, జంపుటయుఁ జచ్చి వారలు స్వర్గమునకుఁ
[illegible] దేవదేవ, జానకని గైకొనుము నిర్విశంకముగను. 2956

గీ. అని [illegible] సనలశుద్ధ, యైనసీతను గొనివచ్చి హవ్యవహుఁడు
[illegible] భూమిజాత, కైకొనుము నాఁగ నామె రాఘవుఁడు గొనియె.

సీ. [illegible] సంగ్రామమృతు లైనకపు లెల్ల, బ్రహ్మవరంబున బ్రదికి లేవఁ
గపిసేన నెల్లను గనుఁగొని రాముఁ డ, త్యంతహర్షము నొంది యాత్మలోనఁ
బుష్పకంబున నెక్కి భూమిజతోడ ల, క్ష్మణునితోడను విభీషణునితోడఁ
బ్లవగభల్లూకదానవబలంబులతోడఁ, బయన మై సుర లెల్లఁ బ్రస్తుతింప

గీ. మరల వచ్చి భరద్వాజమౌనియాశ్ర, మంబునకుఁ దత్కృతోపచారంబుఁ బడసి
హనుమవలనను భరతవర్తనము నెఱిఁగి, మొదటఁ జేరె నందిగ్రామమునకు నంత.

సీ. ఆరుదెంచి యెదురుగా భరతుండు పురజన, సచివపురోహితసహితముగను
రామచంద్రునకుఁ బ్రణామంబు గావించి, తోడ్కొనివచ్చి సంతోషమునను
నర్పించె రాజ్యంబు నఖిలలోకంబును, మునులును సురలును వినుతిసేయ
నంతట భద్రవాద్యములు మ్రోఁగుచు నుండ, రాముఁడు సపరివారంబు గాఁగ

గీ. వచ్చి సాకేతపురమును జొచ్చె నంత, దాసదాసీజనంబు లుత్సాహముననను
మంగళస్నానముల నొనర్పంగఁజేసి, వారలకుఁ గట్టఁబెట్టిరి వస్త్రములను. 2959

సీ. అపు డొకశుభలగ్నమందు నానారత్న, మండితమాణిక్యమండపమున
హైమభద్రాసనమం దుపవిష్టునిఁ, జేసి దాశరథిని సీతతోడ
వామదేవుండు పర్వతుఁడు నారదుఁడు షూ, ర్కండేయమౌద్గల్యకశ్యపులును
జాబాలియు వసిష్ఠసంయమియును నను, న్నష్టమహర్షు లత్యద్భుతముగఁ

ఆ. బుణ్యతీర్థతోయపూర్ణసువర్ణకుం, భములతోడ వేదమంత్రఘోష
మావరింప నెసల నభిషేక మొనరించి, రఖిలజనులుఁ జూచి హర్ష మొంద. 2960

సీ. ఛత్రచామరములు సౌమిత్రి వహియింప, భరతశత్రుఘ్నులు పార్శ్వములను
దాళవృంతంబులఁ దాల్చి వీచుచు నుండఁ, బవనసుతుండు దీపమును బట్టఁ
గపినాయకుఁడు పూర్ణకలశంబుఁ దాల్పఁ జూ, పింప దర్పణము విభీషణుండు
పుష్పమాలను గంఠమున జాంబవంతుఁడు, వైవ సుషేణుండు ధ్వజము నూన

గీ. విమ్మలాంబును వాలినందనుఁ డొసంగ, నఖిలభూపాలురును సహాయము నీయఁ
బ్లవగదానవబలములు బలిసి గెలిచి, రావణుఁ బరగ జయించు నీవె రామచంద్ర.
గీ. అఖిలమునిజనహృష్టిచెయ్ వై వెలుఁగ
రామచంద్రుఁ డయోధ్యాపురిగనుంటు
నతులయసనాతనపదంబునందు నిత్య
ముక్తిపరివృతుఁ డగుచుణ్ణసుస్థితిపోలె. 2962
ఆ. సమితిలో జయంతసౌరాష్ట్రిరాష్ట్రీన, ధనసుమంత్రసుజయవిజయులాల
సృష్టికోపు లనెడియునుమంత్రి మంత్రులు, గొలువ రాఘవుని గురుముని గాంచె.
సీ. అప్పుడు నేను లో నాఁగి పొరలెడి, హర్షంబు ప్రజ్వలించి గనుంగొనగను
విశ్వరూపంబున వెలిఁగెడిరాముని, మునిగణ దేవుల మ్రొక్కి నిలిచి
సృష్టిస్థితిక్షయహేతవే నిర్గుణో, పాధిరూపాయ నారాయణాయ
విశ్వస్వరూపాయ విష్ణవే సచ్చిదా, నందాత్మనే జగన్నాయకాయ
గీ. బ్రహ్మణే శాశ్వతాయ రుద్రాయ సర్వ
సాక్షిణే వేదవేద్యాయ సాత్త్వికాయ
సాధురక్షణదుష్టశిక్షణపరాయ
భానుకులభూషణాయ తుభ్యం నమోఽస్తు. 2964
ఆ. అని నమస్కరించి హర్షమంతరంగమున, హెచ్చు గాఁగఁ బులకి తెసఁగి మీన
నిట్టు లంటి రామ యిూన్న పంకేరుహా, లోచనుఁడవు సీత లోకమాత. 2965
సీ. సావిత్రి జానకి నీవు విధాతవు, శ్రీకంఠుఁడవు నీవు సీత గౌరి
శతమన్యుఁడవు నీవు జనకజ పౌలోమి, వైశ్వానరుఁడ వీవు స్వాహ సీత
యముఁడవు నీవు సంహారదేవత సీత, రోహిణి సీత చంద్రుఁడవు నీవు
వైదేహి సజ్ఞ దివాకరుఁడవు నీవు, పగలు నీవు ప్రియురాలు యామిని యంతి
గీ. యింక బహుళోక్తులు వచింప నేల దేవ, ముజ్జగంబులలోన స్త్రీమూర్తి యెల్ల
ధరణిజయె పుంస్వరూప మంతయును నీవె, యెంతవారము మీ తత్త్వ మెఱుఁగ మేము.
క. ఎప్పుడును నీతారకమును, జపియించుచు నుందు నేను శర్వాణియు నె
ల్లప్పుడును నీనామంబును, జపియించుచు నుండు మోక్షసాధన మగుటన్. 2967
క. అందునను లోకపూజ్యతఁ. జెందంగలిగితిమి మేము చేకుఱె యుష్మ
త్సందర్శనలబ్ధమహా, నందంబును నాకు నేఁడు నళినదళాక్షా. 2968
క. వారాణసిలోఁ బ్రమండెడి, వారలకున్ బ్రాణములను వదలెడితఱి నీ
తారకమంత్రమును భవా, ద్ధారకముగ నుడువు యోగ్యతయు నా కొదవెన్. 2969
క. అని నేను బహువిధంబుల, వినుతించుచు నుండఁ జూచి విశ్వాత్ముం డై
కనికరముతోడ రాముని భయమున, వనజాసనముఖ్యు లెల్ల వణఁకుచు నుండన్. 1970

సీ. అపుడు రాఘవుఁడు మాయామానుషాకార, మును దాల్చి మరలను బూర్వమట్లు
కానంగఁబడుచు నేత్రానందకరముగా, బ్రహ్మాదిదేవవర్గంబునకును
మునులకుఁ గపులకు జనపతులకు దాన, వులకును సర్వపూజల నొనర్ప
వారు సంతుష్టులై స్వస్వధామంబుల, కరిగిరి పడసి రామానుమతిని
గీ. సంతటను రాముఁ డవనిజాకాంతతోడ, ననుభవించుచు భోగంబు లవని నెల్ల
నేలుకొను చుండఁ గడచె నే యేండ్లు సీత, గర్భవతియును నయ్యె నాకాలమందు.
సీ. దనుజునియింట నుండినజానకిని రామ, చంద్రుఁడు గొనివచ్చి సాహసమునఁ
దనయింటిలో నుంచికొనె నన్నయపవాద, ముద్భవింపంగ నయోధ్యలోన
మానుషధర్మంబు గానంగఁబడ రాముఁ, డవనిపుత్రికి నరణ్యమున కనిచె
నంతట వాల్మీకిముని యాశ్రమంబున సీత, కుశలవు లనుకొడుకులను గాంచె
గీ. రఘువరేశుండు బ్రహ్మాస్త్రనిరతుండుఁ, బూని విశ్వంభరాచక్రమును సమస్త
జనులు గీర్తింపఁగా నేలసాగె రాజ, ధాని యైనయయోధ్యలోఁ దా వసించి. 2972
వ. అంతట శత్రుఘ్నుండు లవణాసురసంహారంబు గావించి యిరువురుపుత్రులం బడసి దేవనిర్మితం బగుమధురాపురంబుం బాలింపం దొడంగె. భరతుండు గంధర్వులను వధించి సింధూభయపార్శ్వంబులందుఁ దనకుమారుల నిరువురను బ్రభువులుగా స్థాపించె. లక్ష్మణుండు మద్రులను వధించి మద్రదేశంబునకుఁ దనపుత్రుల నిరువురను నధిపతులం గావించి తాను సాకేతంబున రామపాదారవిందసన్నిధానంబున నివసించె.
సీ. యపుడు రాఘవుఁడు ధర్మాతిక్రమంబుచే, తను దపియించుశూద్రుని వధించి
మరణించినట్టిబ్రాహ్మణతనూభవుని జీ, వింపఁజేసి యశేషవిబుధు లెన్న
నైమిషారణ్యంబునను గోతమీతీర, మందు మహర్షిసమక్షమందుఁ
గావించికొని స్వర్ణకల్పితం బైనసీ, తామహాదేవిని ధర్మసతిగ
గీ. నయుతహయమేధవాజపేయాయుతముల, విశ్వజిద్యాగగోమేధవివిధసప్త
తంతువులఁ జేసి సంపూర్ణదక్షిణలను, సర్వజనుల సమ్మానించుసమయమందు.
సీ. వాల్మీకి తోడ్కొనివచ్చి సీతను గుశ, లవులను రామునిసవిధమునకు
రామచంద్ర వసుంధరాపుత్రి శ్రీదేవి, భవదేకమానస పరమసాధ్వి
కైకొను మీజగత్కల్యాణదాత్రిని, బూతచరిత్రను బుత్రవతిని
ననవుడు రాముఁ డిట్లనియె మహాభాగ, నీవు చెప్పినమాట నిక్కమంబ
గీ. కాని లోకాపవాద మీఁగంగ నేఁడు, పృథ్విసుత ప్రత్యయము చూపె నేని సకల
జనయుతం బగునీమహాసమితిలోన, గ్రాహ్య యగు లేనియెడలను గ్రాహ్య గాదు.
క. అని పల్కుటయును జానకి, విని రామునివాక్యములను విశదముగ మహా
జను లెల్లఁ జూచు చుండఁగ, వినమితముఖి యగుచు నిట్లు వేఁడె ధరిత్రిన్. 2976
గీ. తల్లి భూదేవి రామునిఁ దక్క నొరునిఁ, దలఁపులో నేని యెపు డేని తలఁప నేని.
సర్వసాక్షిణి వగునీ వఖర్వమహిమ, నిమ్ముగా నిచ్చె వివరమ్ము నిమ్ము నాకు

సీ. అని సభాసదు లెల్ల వినఁ బల్కుటయు ఖగేశ్వరునిఁ గాంచి జనుఁడు ...
సీతను గరములచే నెత్తి తార్క్ష్యవాహనముపై నెక్కఁగ ...
గను చుండ నట నున్న జను లెల్ల దిలకింప, ...
గరుడి జివ్వున నేఁగ గగనమార్గమునందె, ... నై ...
గీ. నంత రాముఁడు ... పనులను గాని ...
వేలు చుండఁగ నిలఁ గొంతకాలమునకుఁ, జనిరి దశరథపత్నులు స్వర్గమునకు.
ఆ. అవలఁ గొంతకాల మరుగంగఁ జావునా, కారణమును ...
దినమునందు రాఘవనృపుఁ గాంచి దీవించి, ... లనియె స్నేహ ... 2979
సీ. రాఘవ ననుఁ బంపె బ్రహ్మ ... వచ్చితి నేనిప్పు ...
నెవఁడైన ... వచ్చిన ...
నుండు రాఘవుఁ డెల్లె యని నియోగించి లక్ష్మణుని ద్వారాధిపతిగఁ జేసి యా
నావార్త నాలింప సభిముఖుం డై యుండ, గాలుఁ డీల్లసిము రాఘవనృపుఁ గాంచి
గీ. రామ పదునొకొండువేలేండ్లు రాజ్య మేల, నసురసంహార మొనరింప నవనిలోన
నవతరించితి వాకార్య మయ్యె నింక, బయలుదేఱుము వైకుంఠభవనమునకు. 2980
ఆ. అని వచించు చుండ నంతలో దుర్వాసుఁ, డరుగుదెంచి ద్వారమందు నిలిచి
ద్వార్థ్ని రామచంద్రదర్శన మొనరించు, వాంఛతోడ నేను వచ్చినాఁడ. 2981
క. అని పలుకుటయును దుర్వా, సున కిప్పుడు రాఘవానుజుఁడు క్రమ్మఱ భయం
బెనయ మది రామదర్శన, మున కిది సమయంబు గాదు మునివర యనియెన్.
సీ. అంతట దుర్వాసుఁ డాగ్రహావిష్టుఁ డై, దర్శింప నీకున్న దాశరథిని
శపియించువాఁడ ని న్నిపుడె నా లక్ష్మణుం, డరిగి యన్నకుఁ దెల్పె నతనిరాక
వీక్షించి వాని నర్పృశ్యుఁ డయ్యెఁ గృతాంతుఁ, డపుడు రాముఁడు మౌని నాదరింప
నానందభరితుఁ డై యరిగె దుర్వాసుండు, సౌమిత్రి రామునిశపథ మెఱిఁగి
ఆ. సత్వరముగ నరిగి సరయూమహానదీ, తీర్థమందు మనుజదేహ ముడిగి
తాల్చి నిజఫణీంద్రతనువు సమానంబు, నెక్కి స్వపదమునకు నేఁగె నంత. 2983
సీ. తమ్ముఁడు చనినయుదంతంబు నిజకర్ణ, తాడితం బగుటయుఁ దత్క్షణంబ
స్వపదంబునకు రామచంద్రుఁ డేఁగఁ దలంచి, కుశవతీపురమును గుశున కొసఁగి
లవున కొసంగి ద్వారవతీపురంబును, రాజధానులు గాఁగ రాజ్య మేల
నభిషేక మొనరించి యఖిలజనంబులు, సమ్మతింపఁగ నిచ్చె స్వధన మెల్ల
గీ. నపుడు తద్భావము నెఱింగి యఖిలజనులు, వచ్చి రాఘవ నీతోడ వత్తువార
మందఱము గూడ మేము నీయట్టిప్రభుని, విడిచి బ్రతుకంగఁజాలము పుడమిలోన.
వ. అని వేఁడుటయు రామచంద్రుండు తదభ్యర్థనంబు నంగీకరించి విభీషణునకు శార్ఙ్గం
బును ... కులదైవతం బగు శ్రీరంగశాయిమూర్తిని నొసంగి హనుమంతునకు

రాక్షసాంతకుం డగు లోకములు దుంచి సంతసంబున భూమండలంబున వసించి యంతం బున నిజపదమునకు నేగుచు నెల్ల వరంబుఁ బ్రసాదించి ద్వాపరయుగంబున భూభార నివారణార్థంబు యదువంశంబునఁ దుదయించి నీతోడ సంగ్రామంబు గావించి నిన్ను ధన్యునిఁ జేయుదు నని జాంబవంతునకుం జెప్పి తాను శుక్లాంబరధరుం డై నిజాలయ మా స్థలంబును గురించి రమాధరణీసమేతంబుగా బయలుదేఱె నంత. 2985

సీ. శ్రీవేదంబు లేవిధ శాస్త్రములు పురాణాలి, హాసాదిసకలవిద్యాగణంబు
సామంత్రియను సశస్త్రాస్త్రకార్ముకమార్గ, ణములును బురుషదేహములతోడ
భరతశత్రుఘ్నులు పురజనులును మంత్రి, వర్గంబులును భృత్యవర్గములును
ఋషివానరనిశాచరులంబులు, జంగమస్థావరసంఘ మెల్ల

గీ. బాయలేక రాముఁ డఖిలసమేతుఁ డై ప్రేమముునను
సగిగి మూఁ డామడలు పశ్చిమాస్య యైన, సరయువును జొచ్చె సోదరసహితముగను.

క. వనజభవుం డపుడు సభం, బుననుండి సుపర్వసహితముగి రాఘవ ధా
త్రిని విడిచి రమ్ము నీపద, మునకుం గృపతోడ శీఘ్రముగ నని వేఁడెన్. 2987

సీ. రాముఁ డు విడిచి మర్త్యశరీరమును స్వకీ, యం బై నవిష్ణుదేహమును దాల్చి
భరతశత్రుఘ్నులు ప్రాపింపఁగను దన్ను, నాత్మీయశంఖచక్రాకృతులను
దీపియుగంబుతోఁ దేజరిల్లుచు దివ్య, యానంబున నధివసించి
సరయూనదీజలస్పర్శోన్నగతదివ్య, కాయు లై ననిజానుగతుల నెల్లఁ

గీ. దనవిమానంబు నెక్కించుకొని విముక్త, జనయుతం బై ననిజధామమునకుఁ జేరె
దేవతాబృంద మెల్ల నుతించు చుండఁ, గురియు చుండంగ దివినుండి కుసుమవృష్టి.

క. ఏతద్రామచరిత్రము, శ్రోతలకును బాఠకులకు సుతధనదార
ఖ్యాతిసుఖారోగ్యములను, బాతకనాశమును బరమపదమును నొసఁగున్. 2989

వ. ఇంకఁ గృష్ణావతారచరిత్రముం జెప్పెద వినుము. 2990

సీ. దేవమీఢుం డనుభూవరుం డొకఁ డుండె,వసుధలో మును యదువంశమందు
నతనికి వసుదేవుఁ డనుసుతుం డొకఁ డుండె, హరిపదాంబుజపరాయణుఁ డతండు
వరగుణ యైనదేవకి నుగ్రసేనపు, త్రినిఁ బెండ్లియాడి యాదేవితోడ
నుగ్రసేనునితనయుం డగుకంసుండు, రథచోదకుండుగా రథము నెక్కి

గీ. రమ్యముగ మధురాపురరాజమార్గ, మందుఁ జను చుండఁ బార్శ్వములందు బంధు
వర్గ మేతేరఁ దద్రాజవైభవంబు, చూచు చుండంగఁ బ్రజ లెల్లఁ జోద్యముగను.

గీ. కంస దేవకియష్టమగర్భముునను, నీకు మరణంబు ప్రాప్తించు నిక్కముగను
ననెడిమాటలు దివినుండి వినఁబడంగఁ, గంసుఁ డది విని వెంటనె ఖడ్గ మెత్తి. 2992

సీ. తనచెల్లె లగుదేవకిని నఱకంగ రా, నప్పుడు వసుదేవుఁ డడ్డగించి
స్త్రీవాలక నిలువుము చన దాఁడుదానిని, జంపంగ నీబోఁటిశౌర్యనిధికి

సీ. అని సభాసదు లెల్ల వినఁ బల్కుటయు ఖగేశ్వరుని [illegible] జను [illegible]
సీతను గిరిముల పై నెత్తి తార్క్ష్యవాహనము పై నెక్కఁ [illegible]
గను చుండ నట జనులెల్ల దివినుండి, కురియుచు [illegible] కుసుమవృష్టి
గరుడుఁ డప్పుడు వేగ గగనమార్గమునుండి, క్షోణిజతోడ [illegible]
గీ. [illegible] రాముఁడు దుఃఖితస్వాంతుఁ డగుచు, [illegible]
[illegible] చుండఁగ నిలఁ గొంతకాలమునకు, జనిరె దశరథపుత్రులు స్వర్గమునకు.
ఆ. [illegible] కొంతకాల మరుగంగఁ దాసనా, కాలమునను వచ్చి [illegible]
దినపకులనాథు రాఘవనృపుఁ గాంచి దీవించి, యిట్టు లనియె స్నేహ [illegible]. 2979
సీ. రాఘవ నను బంప బ్రహ్మ నీదయొద్దను, వచ్చితి నొకగోప్యవార్తఁ [illegible]
నెవఁడైన రాఁగూడ దిటకు నే నున్నంత, వఱకు నచ్చినఁ [illegible] నాసి
ననుడు రాఘవుఁ డట్లె యని నియోగించి లక్ష్మణుని ద్వారాధికారిఁ [illegible]
నావార్త వాలింప సభిముఖుం డై యుండ, గాలుఁ డ [illegible] రాఘవనృపుఁ గాంచి
గీ. రామ పదునొకండువేలేండ్లు రాజ్య మేల, నసురసంహార మొనరింప ననిమిషులకు
నవతరించితి వా కార్య మయ్యె నింక, బయలుదేఱుము వైకుంఠపదమునకును. 2980
ఆ. అని వచించు చుండ నంతలో దుర్వాసుఁ, డరుగుదెంచి ద్వారమున నిలిచి
ద్వార్థ్యు రామచంద్రదర్శన మొనరించు, వాంఛతోడ నేను వచ్చినాఁడ. 2981
క. అని పల్కుటయును దుర్వాసుని కప్పుడు రాఘవానుజుఁడు ప్రణమిల్లి భయం
బెనయ మది రామదర్శన, మున కిది సమయంబు గాదు మునివర యనియెన్.
సీ. అంతట దుర్వాసుఁ డాగ్రహావిష్టుఁడై, దర్శింప నీకున్న దాశరథిని
శపియించువాఁడ నిప్పుడె నా లక్ష్మణుం, డరిగి యన్నకుఁ దెల్పె నతనిరాక
వీక్షించి వాని సద్భక్తిఁ డెయ్యుఁ గృతార్థుఁ డపుడు రాముఁడు [illegible] నాదరింప
నానందభరితుఁడై యరిగె దుర్వాసుండు, సౌమిత్రి రాముని శపథ మెఱిఁగి
ఆ. సత్వరముగ నరిగి సరయూమహానదీ, తీర్థమందు మనుజదేహ ముడిగి
తాల్చి నిజఫణీంద్రతనువు విమానంబు, నెక్కి స్వపదమునకు నేఁగె నంత. 2983
సీ. తమ్ముఁడు చనినయుదంతంబు నిజకర్ణ, తాడితం బగుటయుఁ దత్క్షణంబ
స్వపదంబునకు రామచంద్రుఁడు డేఁగఁ దలంచి, కుశవతీపురమును గుశున కొసఁగి
లవున కొసంగి ద్వారవతీపురంబును, రాజధానులు గాఁగ రాజ్య మేల
నభిషేక మొనరించి యఖిలజనంబులు, సమ్మతింపఁగ నిచ్చె స్వధన మెల్ల
గీ. నపుడు తద్భావము నెఱింగి యఖిలజనులు, వచ్చి రాఘవ నీతోడ వచ్చువార
మందఱము గూడ మేము నీయట్టి ప్రభుని, విడిచి బ్రతుకంగఁ జాలము పుడమిలోన.
వ. అని వేడుటయు రామచంద్రుండు తదభ్యర్థనంబు నంగీకరించి విభీషణునకు శార్ఙ్గంబును [illegible]కులదైవతం బగు శ్రీరంగశాయిమూర్తిని నొసంగి హనుమంతునకు

[illegible] లోకంబు [illegible] భూమండలంబున వసించి యంతం
బున నిజపరమపదము [illegible] వరంబుఁ బ్రసాదించి ద్వాపరయుగంబున భూభార
నివారణార్థం[illegible] దుదయించి నీతోడ సంగ్రామంబు గావించి
[illegible] నని జాంబవంతునకుం జెప్పి తాను శుక్లాంబరధరుం డై
[illegible] పరిగించి రమాధరణీసమేతంబుగా బయలుదేఱె నంత. 2985

సీ. [illegible] శ్రుతులు పురాణాళి, హాసాదిసకలవిద్యాగణంబు
[illegible] కార్ముకమార్గ, ణములును బురుషదేహములతోడ
[illegible] పురజనులును మంత్రి, వర్గంబులును భృత్యవర్గములును
[illegible] లు, జంగమస్థావరసంఘ మెల్ల

గీ. [illegible] బాయలేక, రాముఁ డఖిలసమేతుఁ డై ప్రేమమునను
నరిగి [illegible] పశ్చిమాస్య యైన, సరయువును జొచ్చె సోదరసహితముగను.

కం. వనజభవుఁ డప్పుడు సభం, బుననుండి సుపర్వసహితముగ రాఘవ ధా
త్రిని విడిచి రమ్ము నీపద, మునకుం గృపతోడ శీఘ్రముగ నని వేఁడన్. 2987

సీ. రాముఁ డపుడు విడిచి మర్త్యశరీరమును స్వకీ, యం బైనవిష్ణుదేహమును దాల్చి
భరతశత్రుఘ్నులు ప్రాపింపఁగను దన్ను, నాత్మీయశంఖచక్రాకృతులను
దీప్తియుగంబుతోఁ దేజరిల్లుచు దివ్య, యాప్యయానంబున నధివసించి
సరయూనదీజలస్పర్శనగలదివ్య, కాయు లైననిజానుగతుల నెల్లఁ

గీ. దనవిమానంబు నెక్కించుకొని విముక్త, జనయుతం బైననిజధామమునకుఁ జేరె
దేవతాబృంద మెల్ల నుతించు చుండఁ, గురియు చుండంగ దివినుండి కుసుమవృష్టి.

కం. ఏతద్రామచరిత్రము, శ్రోతలకును బాఠకులకు సుతధనదార
ఖ్యాతిసుఖారోగ్యములను, బాతకనాశమును బరమపదమును నొసఁగున్. 2989

వ. ఇంకఁ గృష్ణావతారచరిత్రముం జెప్పెద వినుము. 2990

సీ. దేవమీఢుం డనుభూవరుం డొకఁ డుండె, వసుధలో మును యదువంశమందు
నతనికి వసుదేవుఁ డనుసుతుం డొకఁ డుండె, హరిపదాంబుజపరాయణుఁ డతండు
వరగుణ యైనదేవకి నుగ్రసేనపు, త్రినిఁ బెండ్లియాడి యాదేవితోడ
నుగ్రసేనునితనయుం డగుకంసుండు, రథచోదకుండుగా రథము నెక్కి

గీ. రమ్యముగ మథురాపురరాజమార్గ, మందుఁ జను చుండఁ బార్శ్వములందు బంధు
వర్గ మేతేరఁ దద్రాజవైభవంబు, చూచు చుండంగఁ బ్రజ లెల్లఁ జోద్యముగను.

గీ. కంస దేవకియష్టమగర్భమునను, నీకు మరణంబు ప్రాప్తించు నిక్కముగను
ననెడిమాటలు దివినుండి వినఁబడంగఁ, గంసుఁ డది విని వెంటనె ఖడ్గ మెత్తి. 2992

సీ. తనచెల్లె లగుదేవకిని నఱకంగ రా, నప్పుడు వసుదేవుఁ డడ్డగించి
బాలిక నిలువుము చన దీఁడుదానిని, జంపంగ నీబోఁటిశౌర్యనిధికి

నదిగాక నీ [illegible] యనువాత లావి హారి, మురిగి [illegible] తెలిసిన [illegible]
భయము నీ [illegible] కాంత భాష [illegible] నేరు, సుజన [illegible] గర్భములు నెల్ల

గీ. సంహరింపుము పుట్టినసమయమందు, యనుచు [illegible]
నుడిగి చెఱసాలలో నవు మంచి వారి, నిరువురిను [illegible] నెల్ల నాసగి.

క. మునులను దేవతలను స, జ్జనులను [illegible] నిశాచర [illegible]
తన కనుచరులై యుండఁగ, [illegible] 2994

సీ. అంతట నొక్కనాఁ డరిగి [illegible] బ్రహ్మ, [illegible] సాఁగి [illegible]
పరమేష్ఠి రాక్షసబాధ నానాఁటికిఁ, బ్రబలంబు [illegible] ప్రజల నెల్ల
సత్యశౌచంబులు సమసె లోకమునందు, [illegible]
నని తెల్పి యరుగంగ [illegible]

గీ. జేరి క్షీరాబ్ధియుత్తరతీరమునకు, బహువిధంబుల శౌరిని బ్రస్తుతించు
నంబుజాక్షుండు ప్రత్యక్షమై పరికించి, [illegible] నెల్ల రా [illegible]

క. [illegible] యదుగుట [illegible] ట్లనియెను [illegible]
దనుజులు పెట్టెడిబాధకు, నవరుచు [illegible] 2996

గీ. అని నివేదించుటయును జనార్దనుండు, [illegible]
నేను యదువంశమందు జన్మించి భారి, [illegible] యనిపి వారి

సీ. కని నిజమాయ ని ట్లనియె [illegible] యెరిగి నీవు
సరగ హిరణ్యాక్షుషట్సుతాభవులను, గ్రమముగా దేవకిగర్భమందుఁ
జొనిపి యనంతాంశమునఁ గల్గు దేవకి, సప్తమగర్భంబు సమయకుండ
నసమయంబున లాగి [illegible] మనపత్ని యై, [illegible] రోహిణిగర్భమందు నునిచి

గీ. నందగోపసతీగర్భమందుఁ జేరి, కంసభగినికి నష్టమగర్భమందు
నేను జనియించువేళను నీవు గూడ, జనన మొందుము నందునిసదనమందు. 2998

క. అటుమీఁదఁ గంసునకు ను, త్కట మగుభయ ముప్పతిల్లగాఁ జేసి మహో
ర్వటి నేఁగి వింధ్య మనియెడి, యటవికి వధియింపు మచటియసురుల నెల్లన్. 2999

వ. అని యాజ్ఞాపించుటయు మాయాదేవి తత్క్షణంబ ధరణి కరుదెంచి హిరణ్యాక్షసుత షట్కంబును గ్రమంబుగా దేవకీగర్భంబునందుఁ బ్రవేశింపంజేసి తజ్జననకాలంబునంద వారల నెల్లరను యథాక్రమంబుగఁ గంసుండు సంహరింపఁ బిదప ననంతాంశసంభూతం బగు దేవకీసప్తమగర్భంబును బలాత్కారంబున లాగి రోహిణీగర్భంబునం దుంచి [illegible] శిశువు పెరిఁగి భాద్రపదకృష్ణాష్టమీదినంబున జన్మించి మాయాసంకర్షితుం డ[illegible] సంకర్షణనామమ్ముం బడసి వర్ధిల్లుచుండఁ దాను నందగోపపత్ని యగు యశోదా[illegible]గర్భమ్ముం జొచ్చె. 3000

సీ. అంతటఁ బుండరీకాక్షుండు సుముహూర్త, మందు దేవకిగర్భమందుఁ జొచ్చి
నిండారఁగాఁ దొమ్మిదినెల లందు వసియించి, పదియవమాసంబు ప్రాప్త మగుడుఁ
బ్రభవించె నర్ధరాత్రమునందు శ్రావణ, మాసకృష్ణాష్టమీవాసరమున
వసుదేవుఁ డప్పుడు భాస్వత్కోటిదేదీప్య, మానవిగ్రహు మధుమథనుఁ జూచి
గీ. సాగి లొగ్గి ప్రణామంబు చేసి పులక, లొలయఁ దైవ కృష్ణ ధన్యుఁడ నైతి నిన్నుఁ
బుత్రునిగాఁ బొందఁగాఁ బ్రాప్తమగుటఁ, గన్నులారంగ నీవిష్ణుతను గనుట. 3001
క. అసి శంఖచక్రములు సంస్తవ, మొసరం బిడు నుండఁ గృష్ణుఁ డుడిగి స్వరూపం
బును మును మానుషరూపంబునఁ, గనఁబడె వసుదేవుఁ డపుడు కని బాలకునిన్. 3002
ఆ. కంసునికి వెరచి యాపాదమార్గంబు, తోఁప కునికి నెడఁదఁ ద్రొక్కటపడ
నప్పుడమ్మాయచేఁ బూడిపోయెఁ దలుపులు, భటులకనులు మూఁతవడియెఁ నంత. 3003
సీ. అనువుగా మునుపటి హస్తంబుల నుంచుచు, కొని బాలకుని గుండె కొట్టుకొనఁగ
నలుగు దిక్కులఁ జూచుచు నాఁగుచు సూర్పుల, నల్లనల్లనఁ గ్రింద నడుగు లిడుచుఁ
జోరుని లెచ్చితెసఁ గారాగృహద్వార, ములను మెల్లఁగ దాఁటి వెలికి వచ్చి
నెవ్వరు నిప్పుడే చొక్కఁగింపరు గాని తలంచి, పురవీథిలోఁ బడి యరిగియరిగి
గీ. చని శీఘ్రముగను పురద్వారమునకుఁ
జొచ్చి వాకిటంబు తెఱచియుంట కాంచి
యున్నతముగఁ దద్భటాలు తమోవివశులుగను
నిద్రయుండఁ దాఁటి సుఖముగా నరుగుచుండె. 3004
వ. మార్గమధ్యంబున వర్షంబు ధారాపాతంబుగాఁ గురియంజొచ్చుటయు నాగేంద్రుండు నిజఫణాసహస్రంబుచే వర్షబిందువునుం బయిం బడకుండ దేవకీనందనుని నాచ్ఛాదించి తత్కృపాపాత్రుండయ్యె. 3005
సీ. అంతట వసుదేవుఁ డధికంబుగాఁ బాఱు, యమునలోపలఁ జొచ్చి యరుగు చుండ
నమ్మహాఘనప్రవాహం బంతయును దగ్గి, తత్క్షణంబున జానుదఘ్న మయ్యె
నది చూచి వసుదేవుఁ డాశ్చర్య మొందుచు, దాఁటి కాళింది నుత్సాహమునను
యమునాతటస్థిత మైనవ్రజంబున, కరిగి నందునినికాయ్యమును జొచ్చి
గీ. మాయచేఁ దద్గృహస్థితమనుజు లెల్ల, మోహమును జెంది నిద్రలో మునిఁగియుండ
బాలుని యశోదప్రక్కలోఁ బవ్వళింపఁ, జేసి తత్కన్యకను గొని శీఘ్రముగను.
గీ. శెల్లవాఱకమున్నె యేతెంచి మధుర, కకుమారిని దేవకిప్రక్కలోనఁ
బండుకొనఁ బెట్ట నప్పు డబ్బాల యేడ్చె, నేడ్పు విని మేలుకొని లేచి యెల్లభటులు.
గీ. చని రయంబునఁ గంసునిసవిధమునకు, దేవ నీశ్వాడ దేవకీదేవి యనుచుఁ
దత్తఱమున నివేదింపఁ దత్క్షణంబ, కంసుఁ డేతెంచి కేల ఖడ్గమును బట్టి. 3008
సీ. దేవకిప్రక్కలోఁ దేజరిల్లుచుఁ బండు, కొనియున్నబాలను గ్రూరముగను
నొకకేలఁ గొనిపోయి యూఱెల్ల వడఁకంగఁ, బెట్టి మారణశిలాపృష్ఠమం[illegible]

ఖండింపఁగా నెత్త ఖడ్గంబు సందిలోఁ, బాలిక చేత [illegible] జారి
దనకాలితోఁ వానితలఁ దన్ని పై కేఁగి, యష్టబాహువుల [illegible] ననలు నిగిడి

గీ. పండ్లు పటపటఁ గొఱుకుచుఁ బ్రళయకాల
పావకజ్వాలవలె మండిపడుచు నోరి
రాక్షసాధమ కంస నారాయణుండు
పుట్టియున్నాఁడు నిన్నుఁ జంపఁ బుడమిలోన. 3010

క. అని చెప్పి మాయయయ్యెను, గనుఁగొని యాకంసుఁ [illegible]
బును జెంది నంతఁ గంసుఁడు, మును [illegible].

సీ. తనయుం డిలలో నున్న దనుజవీరుల నెల్ల, [illegible]
క్షీరసాగరమును జేరి దేవత లెల్ల, నస్మద్విభావంబు హరికిఁ జెప్ప
నతఁడు ధాత్రిని [illegible] పుట్టె, మనకు హాని [illegible]
మీ రింపఁటును [illegible] బలుఁడ, [illegible]

గీ. సంహరింపంగఁ బొండు స్వచ్ఛందముగను, నని నియోగించి [illegible]
దేవకవసుదేవులఁ బోవ విడిచి, చేరఁ దనమందిరమునకుఁ [illegible]. 3011

వ. అంతట వసుదేవుండు రోహిణీగర్భసంభూతుం డగుసంకర్షణుని [illegible] ప్రసవంబునకుం
జని నందగృహంబునం దున్ననిజనందనునిం గాంచి యపరిమితానందభరితమానసుం
డై యశోదం జూచి. 3012

సీ. కల్యాణి వీఁడు సంకర్షణుం డనుపేరు, గలవాఁడు నా పుట్టి కంసభీతి
నిచటికిఁ గైకొని యేతెంచినాఁడ నీ, బిడ్డఁ బోలెను నీవిఁ బెంపవలయు
నని పలుకుటయు నామె యట్ల పెంచెద నని, సంకర్షణునిఁ గొని సంతసమున
సంతట వసుదేవుఁ డాత్మశాంతి ఘటిల్లఁ, జనుదెంచి మధుర కచ్చటనె యుండి

గీ. యాత్మసుతులకు జాతకర్మాదివిధుల, నాచరింపంగ గర్గుని ననుప నాతఁ
డేఁగి ఘోషంబునకు నందునింట నున్న, రాజసుతులకు జాతకర్మంబు సేసి. 3013

వ. జ్యేష్ఠపుత్రునకు రౌహిణేయుం డనియు బలభద్రుం డనియు రాముం డనియుఁ గనిష్ఠ
సూనునకు శ్రీధరుం డనియు వాసుదేవుం డనియుఁ గృష్ణుం డనియు నామకరణంబులం
గావించి యీకుమారులు లోకంబునందు రామకృష్ణు లనుఖ్యాతిం బడయంగల రని
దీవించి నందయశోదాపూజితుం డై తిరిగి మధురాపురంబునకుం జేరె. 3014

గీ. అంతటను గొన్నినాళ్లకు నతిబలిష్ఠుఁ, డైనబాలుఁడు ఘోషమునందు నున్న
వాఁ డని యెఱింగి కంసుఁడు వానిఁ జంపఁ, బనిచెఁ బూతన యనునొకబాలహంత్రి.

క. చని యాపూతన ఘోషం, బున నొక్కనిశీథకాలమున మానవిరూ
పునఁ దనవిషలిప్తస్తన, మును బెట్టెను నోటఁ గృష్ణమూర్తికిఁ గుడువన్. 3016

ఆ. అప్పు డెఱిఁగి కృష్ణుఁ డాపె నాసురిగను, నవ్వి పెట్టికొని స్తనంబు నోటఁ
బాలతో [illegible] బ్రాణంబులను సైత, మంత నాపె యార్చి యవనిఁ గూలె.

సీ. అఘాసురుని నాశంబు నాలించి బిరబిర, వ్రజవాసు లెల్లరు వచ్చి యటకు
వీక్షించి యా క్రూరరాక్షసు శవమును, నందు నాడుచు నున్ననందసుతుని
నాశ్చర్యయుక్తులై చూచి సత్పుణ్యుఁడు తద్దృష్టిదో, షంబును భూతభయంబుఁ బాయ
మంగళంబుగ గోమయంబున మోము గోవాల, మునను యశోద మార్జనము సేసి
గీ. [illegible] శౌరి నుపేంద్రనామ, ములను మార్జించె నందుఁడు మొలకనవ్వు
[illegible] నీక్షించు మంద శార్ఙ్గి, యంత నొకనాఁడు కృష్ణుఁ డత్యద్భుతముగ.

క. [illegible] బున నీడం బడినయస్త్రపుని నొక్కనిఁ బె
[illegible] గాలఁ దన్నిన, దనుజుఁడు బిట్టార్చి కూలి ధరపై మడిసెన్. 3019
గీ. [illegible] చుండె రామ, కృష్ణు లిరువురుఁ గుక్కుటాకృతిని దాల్చి
[illegible] శౌరి కేల, నీడ్చికొట్టంగ వాఁ డార్చి యిలను గూలె. 3020
సీ. సమవయస్కులైన గోపాలుర రామకృ, ష్ణులు చరించుచు నుండఁ గులుకునడలఁ
గృష్ణుఁడు గోపికాగృహములలోఁ జొచ్చి, పాలు మీఁగడ వెన్న గ్రోలఁ దొడఁగె
నది యెల్లఁ దెలుప గోపాంగనలు యశోద, కామె కృష్ణునిఁ బిల్చి యమునయమున
గట్టిగా ఱోలఁ గట్టె దామంబుతో, దధి యమ్ముకొనుటకుఁ దాను బోయెఁ
ఆ. కృష్ణుఁ డంతట ఱోట నీడిచికొని యమ, ళార్జునములమధ్యమందుఁ బోవఁ
దత్ప్రఘాతమునను ధరణీరుహంబులు, పెళ్ళు మనుచు విఱిగి వ్రాలె నిలను.
ఆ. అపుడు గోపు లెల్ల నాశ్చర్యమును జెంది. కాంచు చుండఁ దరుయుగంబు గిన్న
రాకృతులను దాల్చి యభివాదనము కృష్ణు, నకు నొనర్చి చనియె నాకమునకు.
క. దామనిబద్ధుం డగుటను, దామోదరుఁ డనెడిపేరు దాలిచెఁ గృష్ణ
స్వామి మహోత్పాతంబుల, నామూఁడ్కొని నచటఁ గని భయంపడి గోపుల్. 3023
సీ. యమునాతటంబున రమణీయముగ నున్న, బృందావనంబున కేఁగి యచట
వసియించి యుండంగ వత్సపాలయుతంబు, గను రామకృష్ణులు కాన కేఁగి
కాచుచు గోవత్సకంబులఁ దన్మధ్య, దేశంబునం జేరి తిరుగు చుండ
బకరూపమును దాల్చి యొకరాక్షసుఁడు వచ్చి, కృష్ణునిఁ గెడప నుంకించు చుండ
గీ. వాసుదేవుఁ డెఱింగి తద్వర్తనమును, వాని పై నొక్కలోష్టంబు వైచె నగుచు
నంత నాబకదానవుం డార్చి దెసలు, దద్దఱిల నేలపైఁ బడి తనువు విడచె. 3024
సీ. అంతఁ గొన్ని దినంబు లరుగంగ నొకదినం, బున రామకృష్ణులు వనమునందు
గోపబాలురతోడఁ గూడి మేపుచును గో, వత్సంబులను నెండవలన నలసి
శయనించి యజ్ఞవృక్షచ్ఛాయ నిదురింప, వనజోద్భవుఁడు వచ్చి వారిఁ జూచి
తలఁచి తన్మహిమంబుఁ దెలుప లోకుల కెల్ల, గోవత్సయుతముగా గోపసుతుల
గీ. నపహరించి దివంబున కరిగె నవల, మేలుకొని రామకృష్ణులు బాలకులను
ధేనువత్సంబులును నందుఁ గానఁబడమిఁ, గళవళముఁ జెంది రొక్కక్షణకాల

ఆ. అని యెఱిఁగి కృష్ణుఁ డెల్లనెఱిఁగినవాఁడు, నారలఁ దగా దివ్య మాయఁ బెడ్డి యిది
గోపబాలకులను గోవత్సములను సృష్టి, చేసి మహామహిమను క్రమమున. 3026

సీ. అంతట సాయంకాలమున నటు నిజ మాయనారోజు, గోవత్సగోపార్భకులను గూడి
రామకృష్ణులు జనని యనియెడి చేయుచు, వ్రజమునకు జన చేరి గాంచి
కలిగింప నాఁటి కాలము కృష్ణునకు, నిజ బలభద్రులు ప్రజల నెల్ల
జరుగుటయును నొక సంవత్సరము ప్రమ్మ, నిను బంది కృష్ణునిని నేర్పుమానిని

గీ. విరచితాంజలి యై ప్రముఖుఁ గృష్ణుఁ, బరమ పురుషు భవవ్యాపక పురుషుఁ దెలియఁ
బ్రహ్మాభిఖ్యుతుల భూజలసమావాసము, నిగమగోచరము నము త్రిలోకము లను నూతం.

క. పురుషోత్తము నీవ మహా, పురుషుండవు నీవ సర్వపురుషుండవు విభు
పురుషుండవు నీవ సైగము, పురుషుండవు నీవ నీవ భువనము లెల్లన్. 3028

సీ. త్వత్ప్రభావమునఁ బుట్టు వాయువులెల్ల, సర్వగతమై భువనమ్ము లోపల
తేజము వెలలు నీ ప్రసాదంబున వనిలంబ, ప్రభవించి నీ వట రయయు దనమాఁ
ద్వాన్యనసంబున వరుణుఁ డుద్భవ మొందె, నవి యాపె యను నేల నెల్లజగము
ప్రాదుర్భవించె నీయనయనములనుండి, యఖిల సుర నీరు నీయందు తొడవు.

గీ. సకలసంబున నోషధుల నీదు గ్రహము
లంద నక్షత్రములయందు నఖిలజంతు
నివహములయందు నాయందు భవునియందుఁ
దేజరిల్లుచు నుండెడి తేజ నీవ. 3029

గీ. అఖిలవస్తువులందును నన్నియెడల, నిండి యుండెడిబ్రహ్మంబు నీవ జ్ఞాన
మీవ సర్వోపనిషదర్థ మీవ యమృతొ, శబ్దవాచ్యుఁడ వీవ శాశ్వతుండ వీవ. 3030

గీ. నీవ చతుర్మయుండవు నీవ వాఙ్మ, యుండవును నీవ ఛందోమయుఁడవు నీవ
శ్రోత్రమయుఁడవు హంసవాచ్యుఁడవు నీవ, పంచకోశస్థుఁడవు నీవ పరమపురుష.

క. క్షమియింపుము నాయపరా, ధము నని ప్రార్థించి బహువిధంబుల గోవ
త్సములను గోపార్భకులను, సమర్పణముచేసి చనియె స్వపదంబునకున్. 3032

చ. అమరులు పంకజాసనసమర్పితగోశిశుగోపబాలసం
ఘమునకు బాలకృష్ణపరికల్పితగోశిశుగోపబాలసం
ఘమునకు భేద మించుకయుఁ గానఁగరామిని నెందుఁ గూడఁ జో
ద్యము గలుగంగ నాత్మలకుఁ దన్మహిమంబుఁ బొడంగి రెన్నఁగన్. 3033

సీ. అవలఁ గొన్నిదినంబు లరుగంగ నొకనాఁడు, గోపబాలకులతోఁ గూడి శౌరి
లీలమై నరిగి కాళిందీహ్రదమునకు, బాలురు వల దని గోలవెట్ట
నరిగి కల్లోలల దూఁకి యచటఁ గాళియ మను, కాలసర్పంబును గాల నడిచి
నలిపి నిర్వీర్యముగ శరణుపొందఁగ నది, యాత్మీయపుత్రదారాన్వితముగ

గీ. ... సహస్రంబులు ... స్వేదబిందువులు గానంబడ నొత్తి చెదరంగొట్ట
...ప్రాణము విడిచి, తొలంగి తద్బాధ ప్రజలు సంతోషపడంగ.

గీ. ... కృష్ణుండవ ... ప్రాణమునుండిడి, చూడ నల్లడం జల్లనిచూపుతోడ
... భూమిజంబు, లన్నియును బల్లవించె సత్యద్భుతముగ. 3035

సీ. ... గొన్నినా ళ్లరుగంగ నొకనాండు, గోపబాలురతోడం గూడిమాడి
... సన్నలతోడ, వనిజారి యొక తాళవనికి నేగి
... ధేనుకాసురారి యొకం డంధుం, ఖరరూపమును దాల్చి తిరుగు చుండం
... తాళవృక్షమునకు ... గిరగిరం, ద్రిప్పి కొట్టంగం దాళవృక్షమునకు

గీ. ... వాం డార్చి మిన్ను
... గొండ
... మడిసె
... నిర్జరు లెల్లం బొగడ. 3036

వ. ... రామకృష్ణులు గోపబాలురతోడం గూడి భాండీరవటంబునకుం
జని ... నాడుకొను చుండ. 3037

సీ. ... ప్రలంబుం డనుదైత్యుం డొక్కం డ, చ్చటికి నాభీరవేషంబుతోడ
నాడుచు వారితోం గూడి హలాయుధు, నెక్కించుకొని తనపృష్ఠమందు
నెగిగి ... సమున కేంగు చుండంగ వాని, రాముండు గ్రహియించి రాక్షసునిగ
... గుద్దు గ్రుద్దంగ వాండు గుండె చెదరి
ముష్టిచే దనుమ్మూర్థమున గాఢముగి నొక్క, గ్రుద్దు గ్రుద్దంగ వాండు గుండె చెదరి

గీ. భైరవంబుగం జేయుచు నారవంబు, దైత్యరూపంబుతోం గూలి ధరణిమీంద
విడిచెం బ్రాణంబులను నభోవీథియందుం, జేరి సురలు జయధ్వనుల్ చేయు చుండ.

సీ. ... యంతట బృందావనమునకు, రామకృష్ణులు బహుప్రమదమునను
గోపకన్యలతోడం గూడియాడుచు గోవ్ర, జమున నుండం బ్రదోషసమయమందు
నడుగుదెంచి యరిష్టుం డనురాక్షసుం డొకండు, కృష్ణునిం గెడపంగ వృషభ మగుచు
అంకెవేయంగ ... డసల్ అంపిల్ల నాధ్వని, కెల్లగోపాలురుం దల్లడిల్లం

గీ. గృష్ణుం డొకతాళమును బెల్లగించి దాన, నడువం దచ్ఛృంగమధ్యమునందు వాండు
గ్రద్దలయి తల దైత్యరూపమున నార్చి, భూతలంబునం బడి ప్రాణములను విడిచె.

సీ. అంతటం గొన్నినా ళ్ళరుగంగ నొకనాండు, కేశి నాంబడు నొక్కయాశరుండు
గోవ్రజంబున నాడుకొనుచున్నకృష్ణునిం, గెడపంగ ఘోటకాకృతిని వచ్చి
హేషారవంబున నిలయు నాకసమును, బూరింపంగం ద్రిలోకములును బెగడ
గొల్ల లెల్లరును భీతిల్లు చుండంగ వారి, కందఱకును గృష్ణుం డభయ మొసంగి

గీ. ... పెతికి యొక్కమహాశిలపెళ్లు మనంగ, ఘాయముప్పైనైవ నది చూర్ణితాంగ ...
... ఘాసవాకారమున నార్చి ధరను బడియె, నమరజయనాదపూరితం బయ్యె ...

క. శరదరణిని బహాళ్యమై త్త్వా, సీసంబను నిలుకొపియార్చి నిర్భయుటెను సం
శ్లోకములకుఁ గిరుఁడించెను, శ్రీకృష్ణుఁడు బాల్యమునను విచిత్రము గాఁగన్. 3041

వ. అటుపైని రామకృష్ణులు గర్గమహర్షిచే నుపనీతులై సాందీపనియొద్ద సకలవిద్యలను గ్రహించి గురుదక్షిణానుసారంబుగాఁ బంచజనుని ఘాతుకుని లోకాంతరమున నుండి సుతునిఁ దోడ్కొని వచ్చి గురుదక్షిణగా సమర్పించిరి. అంతఁ గోపాలబాలకులతోఁ గృష్ణుఁడు వనం బునకుఁ బోవుచుఁ గానిపింపఁ దొడంగెను. 3042

సీ. శిరమున నెమలిపింఛపుఁ గ్రాల మోముననఁ, గస్తూరితిలకంబు గాలర్పఁ
గర్ణయుగళంబున మకరకుండలములు వొల్ప, గళంబున గ్రైవేయకములు సెలఁగ
వక్షస్థలమున శ్రీవత్సంబు కౌస్తుభం, బును వనమాలికయును సెలఁగ
భుజములఁ గేయూరములు విలసిల్లఁగఁ, గరముల భాసిల్లఁ గంకణములు

గీ. ధర్మచేలంబు కటియందుఁ బదములందు
నూపురంబులు మేనను నూత్నశోభ
మొనయఁ జెలువొందుచును జగన్మోహనముగ
వేణుగానంబు శౌరి గావింపఁదొడఁగె. 3043

సీ. అంతట నాగాన మాలించి వల్లవాం, గన లెల్ల నాత్రాత్రికాలమందు
వ్యాకీర్ణమూర్ధజవస్త్రలై లేచి శ, య్యలనుండి లజ్జాభయంబు లుడిగి
పతిసుతబంధుసంతతులను విడనాడి, గృహసేయక కులగౌరవంబు
దర్పకశరపీడితస్వాంతలై వచ్చి, జవమున వెన్నునిసవిధమునను

గీ. నతని గ్రుచ్చి కవుంగిళులందు నదిమి, కొని యురోజములందును గ్రోలి తదధ
రామృతంబు నతనిఁడును సల్లు చేసి, సురతసుఖమునఁ దేల్పంగ సౌఖ్య- సోని. 3044

క. అనుదినమును నాతీరున, నొనరించుచు సౌఖ్యవార్ధి నోలాడుచుఁ గృ
ష్ణునిఁ బాయలేమి నొకత్రుటి, యును నాతనికడనె యుండి రుడిగి గృహములన్.

క. అని చెప్పుటయును బార్వతి, విని సర్వము నాథ తగునె విశ్వోద్ధారం
బొనరింప నవతరించిన, జనార్దనున కన్యదారసంగము చెపుమా. 3046

చ. అనవుడు నవ్వి శంకరుఁ డగాత్మజ పై కది క్రీడకై వడిన్
గనఁబడుఁగాని మూఢులకుఁ గన్గొన వాస్తవముల్ జగచ్ఛరీ
రునకుఁ బరాత్మభేదము నిరూపిత మెట్లగు నీవె చెప్పు మే
ననుటయె కాదు వాని జగదాత్మునిఁగా శ్రుతు లుగ్గడించెడిన్. 3047

క. అని నుడువుటయును శాంభవి, తనసంశయ ముడుగ సమ్మదము నొందుచు నా
త్మను నాథ యవలిగాథను, వినిపింపుము నాఁగ భూతవిభుఁ డి ట్లనియెన్. 3048

వ. అంతట శరత్కాలంబు సంప్రాప్త మగుటయు నందాదిగోపాలకు లందఱునుం గూడి గోకులంబున మహేంద్రున కుత్సవంబు గావింప నుద్యమింప గోవిందుండు తదుద్యమంబు వలదని గోవర్ధనాద్రిరాజంబునకు నుత్సవంబు నారంభింపఁజేసె. 3049

సీ. [illegible], సన్మహోత్సవము ధ్వస్తంబు సేయ
[illegible] వర్షంబు గురిసె
[illegible], గోవర్ధనాద్రిని గోట నెత్తి
[illegible], నింద్రుండను దమహోత్సవము జరిపె
గీ. [illegible] వృష్టి, నవని కురుపించి నుతియించి హరిని జనియె
[illegible], నల్లఫులతోడఁ గృష్ణుండు వ్రజముఁ జేరె.
సీ. [illegible], నటనేర్పఁగా నెంచి నిపుణముగను
[illegible] కింరాచి, యరిగి కంసునినమె కతనిచేత
[illegible], వాడిగా జరిగినయట్టిగాథ
[illegible], నినిచి బ్రహ్మసుతుఁడమునకుఁ జనియె
గీ. [illegible] వ్రుఁ డావిరించి, నట్టివంచనమును గృష్ణుఁ డాదినుండి
[illegible], నిరుముచెడి గుండెలోపల దిగులువుట్టె.
సీ. [illegible] నిసించి, వారికి నారదవాక్యములను
గృష్ణ[illegible], వచియింపుఁ డనఁగను వార లెల్ల
[illegible] నైనను గోప, కులతోడ రామకృష్ణులను నిటకు
రావించి మ[illegible]వారణమల్లనిహతులఁ, జలుపంగవలె నని తెలియఁజేయ
గీ. నపుడు [illegible] మాచరింపఁ, దలఁచి ప్రకటించి రామకృష్ణులను గోప
సహితముగఁ దోడుకొని రాఁగ సవనమునకుఁ, బ్రాజ్ఞుఁ డైనయక్రూరున కాజ్ఞ యొసఁగె.
సీ. లంతట భాగవతాగ్రేసరుఁ డైన, యక్రూరుఁ డామోద మావహిల్ల
దివ్యభూషణములు దివ్యాంబరంబులఁ, గైకొని వారికిఁ గానుకలుగ
నధివసించి రథంబునందు గోకులమున, కరిగి శతాంగంబు నచట డిగ్గి
పుండరీకంబులుఁబోనికన్నులవాని, మొలకనవ్వులు గులుకు మోమువాని
గీ. గోపభామలతోఁ గూడుకొనినవాని, ధేనుసందోహమధ్యస్థుఁ డైనవాని
సుజనులను బ్రోచుచల్లనిచూపువానిఁ, గాంచి కృష్ణుని హర్షాశ్రుకణము లురల.
గీ. అరిగి యెదురు వజ్రచక్రాబ్జరేఖ, లలరుతత్పాదముల మూర్ధమందుఁ దాల్చి
కన్నులకు నద్దుకొని బ్రమొక్కి గాత్రమందుఁ, బులక లొలయంగ మఱిమఱిఁ జలిపి ప్రణతి.
క. బలరామునకుఁ బ్రణామము, సలిపి నిలంబడఁగ వారిసన్నిధిలో వా
రలు వానిఁ దోడుకొని తమ, నిలయమునకు వచ్చి నందునికిఁ జూపింపన్. 3056
సీ. నందగోపుండు కుహానందంబునను యదూ, త్తమునకు నర్ఘ్యపాద్యము లొసంగి
ప్రణమిల్లి తత్పాదపంకేరుహములకు, నుచితాసనమునఁ గూర్చుండఁబెట్టి
పూజించి వస్త్రములఁ భూషణంబులును స, మర్పింప నక్రూరుఁ డవి గ్రహించి
తాను దెచ్చినపరిధానభూషణములు, ప్రేమతోడను రామకృష్ణులకును

గీ. [illegible] దమకోపదేశ [illegible] నలరి, [illegible]
[illegible] సర్వవృత్తాంత[illegible] వచించి, [illegible] వారు [illegible] నొంద.

సీ. కృష్ణునకు [illegible] కృత్యంబు లెల్లను, [illegible]
[illegible] కంసుఁ [illegible], [illegible] యమునలోన
[illegible]లచేతను [illegible], [illegible] సంహరించి
[illegible] మల్లురను [illegible], [illegible]

గీ. [illegible] రెల్లరును [illegible], [illegible] నిలను
నవతరించిన[illegible], [illegible]. 3057

క. దానవు భూభారంబు జను, [illegible] వచ్చెన్
గాని యిది [illegible], [illegible] నము [illegible].

క. [illegible]ని చెప్పియుదార[illegible]ంటుదు, [illegible] సర్వ[illegible]
బును బెంచు చుండెఁ గృష్ణుఁడు, [illegible] రెల్ల [illegible]. 3059

ఆ. గోపులార మీరు [illegible], వలచిన [illegible]
భూభరంబుఁ దీర్పఁ బోదము [illegible], [illegible]. 3060

చ. అనఘుడు గోపు లెల్లరును [illegible]
[illegible]వచనంబులుఁ దమకు [illegible]
[illegible] మానసంబులను [illegible]
జనుటకు నిశ్చయించుకొని స్వస్వగృహంబుల [illegible]. 3061

సీ. [illegible]నోత్తముఁ [illegible] యక్రూ[illegible], [illegible]
[illegible] రాము, కృష్ణుల[illegible] ప్రీతి యలర
నతఁ డారగించి మహాభాగ్యము లభించె, నని సంతసించుచు నాత్మలోన
హరిభక్తిఁ దగుటచే నారేయి రామకృష్ణుల [illegible] వడినిలయమందుఁ

గీ. బండుకొని యొకశయ్యపైఁ బరవశుండు, గాక తామసనిద్రకుఁ గాంచు చుండఁ
గనఁబడక రామకృష్ణులు కానఁబడియె, శేషతల్పగతుం డైన శ్రీధరుండు. 3062

ఆ. అపుడు పులకరింప నంగంబు లక్రూరుఁ, డమితహర్షమునను నవశుఁ డగుచు
సెజ్జనుండి లేచి శీఘ్రంబుగను శేష, శాయిదరికిఁ జేరి సంభ్రమమున. 3063

సీ. కమలనాభునిపాదకమలంబులను బట్టి, [illegible] నిరుగేల నొత్తు కుండ
నిదియె ధర్మము నాకు నిదియె సామ్రాజ్యభోగము నాకు నిదియె మోక్షంబు నాకు
బ్రహ్మాదులకుఁ గూడ, బడయశక్యముగాని, హరిపదాబ్జములు సంప్రాప్తమయ్యె
సాఫల్య మొదవె నాజన్మంబునకు నేఁడు, నాపూర్వజన్మపుణ్యము ఫలించె

గీ. నని తలంచుచు నెడ నవాఙ్మనసగమ్య, మైనయానందవార్ధి నోలాడు చుండఁ
[illegible] రే యంత [illegible], రామకృష్ణులు [illegible]పర్యంకమందు.

సీ. [illegible], నాశ్చర్యపడి మరి నాతలోన
సమరులు [illegible], నా [illegible]సమునుండి యద్భుతముగ
[illegible] కృష్ణులు లేచి స్నానసంధ్యల నొనర్చి
[illegible] [illegible] యమ్మనఁగఁ బ్రయాణమునకుఁ
గీ. [illegible] [illegible] గన్నీరు, గ్రందఁబడకుండఁగ యశోద ఖేదమునను
[illegible] [illegible] కృష్ణుఁ డనంగఁ గేవలుఁడు గాఁడు.
గీ. [illegible] [illegible] సురలును ద్రిజగ
[illegible] [illegible] ధాత్రిని నెల్లఁ. 3066
గీ. [illegible] [illegible] [illegible]ముగను నధిరోహింపం
గని [illegible] [illegible] తిరుణమునందుఁ. 3067
ఆ. [illegible] [illegible] వచ్చి, కృష్ణ నిన్ను [illegible] యిచట మేము
నిలువ [illegible] [illegible] స్యందనంబు నడ్డి ముందు నిలువ. 3068
మ. [illegible] కృష్ణుఁ [illegible] వ్రజకాంతల భామినులార దుష్టవ
[illegible] [illegible] [illegible] వచ్చెద రేపె మీరు రాఁ
[illegible] బయి [illegible] భూమిఁ నాఁడువార లొ
[illegible] వని చెప్పి వారలు [illegible] మానిచి కాంచె సూతునిన్. 3069
క. సాగిన యంతట రథమును, మారుతవేగమున నిమిషమాత్రములోనన్
[illegible] కాళింద్యుత్తర, తీరమునకు నిలిపె నచటఁ దీర్ఘంగఁ బిధులన్. 3070
వ. అప్పు డక్రూరుండు రథంబు డిగ్గి యమునాజలంబున స్నానంబు గావించి విష్ణుమంత్ర జపంబు సేయుచుఁ దజ్జలంబునందు బలరామకృష్ణులం దిలకించి సంశయించి స్యందనంబుం జూడ నందును వారలు గానంబడుటం జేసి యాశ్చర్యానందభరితుండై మరలఁ దత్తోయంబున మునింగి లేచి చూచుటయు నందు శేషపర్యంకశాయి యగురమాపతి కానంబడియె. 3071
సీ. అక్రూరుఁ డప్పు డత్యానందమును బొంది, కాంచుచు నుండంగఁ గన్నులారఁ
జక్రధరుం డదృశ్యత నొందె నంత న, క్రూరుండు చనుదెంచి తీరమునకు
రథమునం దుండినరామకృష్ణులకుఁ జే, యెత్తి వందనముఁ గృష్ణుఁ డతనిఁ జూచి
విష్ణుభక్తాగ్రణి వీక్షించితివె యేది, యైనవిశేషంబు యమునలోన
గీ. నని యడుగ యాదవోత్తముఁ డంబుజాక్ష, సర్వగతుఁడవు నీవ విశ్వములు నీవ
త్వత్పరం బేదియును లేదు వాస్తవముగ, యమునలోనివిశేష మియ్యదియ చూడ.
ఆ. అని వచింపఁ గృష్ణుఁ డాలించి తద్వాక్య, మొప్పిదముగ నవ్వి యూరకుండె
నంత రథము నెక్కి యాదవాగ్రణి తత్స, మేతముగను మధుర కేఁగుదెంచి. 3073
వ. రామకృష్ణులను బురద్వారభవనంబునం బ్రవేశింపంజేసి తాను రాజభవనంబున కరిగి [illegible] రామకృష్ణాగమనవార్త నెఱింగించి తత్పూజితుండై నిజగృహంబునకుం జేరె.

సీ. అంతట గోపాలు రజకుని [illegible], వస్త్రములు [illegible]
[illegible]ముసుండి [illegible], [illegible]
[illegible]కృష్ణులు [illegible]లో నేఁగుచు, [illegible]
గాని దివ్యవస్త్రంబులను రాజగృహమునకుఁ [illegible]

గీ. వస్త్రములు లీయ మని [illegible], [illegible]
[illegible] కృష్ణుఁ [illegible], [illegible] ప్రముదిత నాఁడు.

ఆ. అంత రామకృష్ణు లావస్త్రముల [illegible], [illegible]
నెల్ల గోపకులకుఁ గొల్లలుగా నిచ్చి, [illegible] 3076

క. [illegible]రుసియు, [illegible]
[illegible], [illegible] సరిముక్తిన్.

సీ. మరల నేఁగుచు రాజమార్గంబునను [illegible], [illegible] నగుచు
ధృతిగంధపాత్రయై యెదురుగాఁ జనుదెంచు, [illegible]
గోరి చందనము నా[illegible] వినమ్రయై, [illegible]
నందులోఁ గలగంధ మంతయు మేనుల, [illegible]

గీ. నావినూపకు దివ్యదేహంబు నొసఁగి, [illegible] నపుడనుండి
చనుచుఁ జనుచును నృపయజ్ఞశాలలోనఁ, [illegible]

గీ. అంతటను కృష్ణుఁ డవలీల నాధనువును, [illegible]
విస్మయం [illegible], [illegible] ధ్వని [illegible].

సీ. అది విని కంసుండు [illegible], మల్లాగ్రగణ్యుల [illegible]
రావించి యెల్లి [illegible] రామకృష్ణుల, సడఁగార్పవలె నని [illegible] నొసఁగి
యనుజమంత్రిసమేతుఁడై మహాప్రాసాద, ము [illegible] జేరి
తన్నికేతన చతుర్ద్వారంబులం దుంచు, వీరమల్లుల మత్తవారణముల

గీ. నది యెఱింగియు నాఁగేయి యజ్ఞశాల
యందు వసుదేవనందను లధివసించి
యుదయ మగుటయు నాఁగేము వదలి గుహను
బాసి వెడలెడిహరులట్లు బయలుదేఱి. 3080

సీ. రాజగృహద్వారరక్షకంబుగ నున్న, దాని మహోన్నత మైనదాని
హిమశైలశిఖరసామ్యమున శోభిలుదాని, సమితమదోత్కటమైనదాని
నైరావతమదంబు నడఁగాఱిచినదాని, నారితేఱినదాని నాజులందుఁ
గువలయాపీడాఖ్య గొన్నదానిని ద్రిలోకములందు విఖ్యాతి గన్నదాని

గీ. గజపతంభము నొకదానిఁ గాంచి రాముఁ, డదను విస్మయపడు చుండఁ గృష్ణుఁ డొగసి
[illegible] గాని దాని తొండంబు గేఁ బట్టి, గిరగిరం ద్రిప్పి పడఁగొట్టి ధరను గడసెఁ. 3081

సీ. [illegible] నాదవి[illegible]బులను గీక, రామకృష్ణులు పరాక్రమము మెఱయ
నరి గుర్వరుసు గొని [illegible]యుధంబులుగ మ, ల్లులతోడ యుద్ధంబు సలుపఁబూని
[illegible] సేయు మల్లులు గుండె, లవిసిపోవఁగఁ దదారవము వినుటఁ
[illegible] స్వస్వసద్మభవనంబులోఁ జొచ్చి, బంధించికొని తత్కవాటములను

గీ. [illegible] నావహావు సెఱఁగి, సత్వరమ రామకృష్ణులు శస్త్రశాల
[illegible] పాటముల్ ఖండములుగఁ, దన్ని పదములచేతను ధరను గూల్చి.

క. [illegible] లో, పల నుండిన దైత్యయోధబలమును బాదం
[illegible], బులచేతను గొడిచి పొడిచి పొడిపొడి గాఁగన్. 3083

ఉ. [illegible] హాస్తిరదంబులఁ గింసపద్మముల్
[illegible] ముల నుగ్గులు సేయుచు నడ్డగింపఁగా
వచ్చిన[illegible]మల్లులను వారణగాజముల గవాటముల్
వ్రచ్చుచుఁ [illegible] పెరలంబుగ. గంసుని మేడలోనికిన్. 3084

ఆ. [illegible] ప్రళయకాలాంతకులువోలెఁ, గాంచి కంసుఁ డడలి కంపిలుదను
[illegible] చాణూరముష్టిక, మల్లవరులఁ జూచి యుల్లమలర. 3085

ఉ. ఇప్పుడె మల్లులార వధియించిన మీరలు రామకృష్ణులన్
దప్పక నీకు నే నొసఁగెదన్ రవిసాక్షిగ నర్ధరాజ్యమున్
జప్పునఁ బట్టుకొండు మనసన్నిధికే రిపు లేగుదెంచి యు
న్నప్పుడు పోవనీయఁదగ దంచు సధైర్యముగన్ వచింపఁగన్. 3086

సీ. సన్నద్ధు లగుటయుఁ జాణూరముష్టికుల్, వాసుదేవులఁ బట్టి వధ యొనర్పఁ
గనిపించెఁ గృష్ణుఁ డాకాలంబునను మహా, మేరువుకై వడి వారలకును
గాలాగ్ని తెఱఁగునఁ గంసునకును బంచ, బాణునివిధమునఁ బడఁతులకును
దలిదండ్రులకు బిడ్డవలె గోపులకుఁ జెలి, తీరున హరివోలెఁ ద్రిదశులకును

గీ. నంతటను గంసుఁ డడలుచు నతనుతాప, మతివ లొందుచుఁ దలిదండ్రు లశ్రుపూర్ణ
నయను లగుచును గోపులు భయముపడుచు,నమరు లానందభరితాత్ము లగుచు నుండ.

గీ. అమ్మహామేరురూపంబు నవగణించి, రాజ్యలోభంబునను జేసి రాజమల్లు
లిరువురును హుంకరించుచు నదిరిపోర, నిలువఁబడుటయు రామకృష్ణులు చెలంగి.

గీ. చేసి యాయోధనంబు విచిత్రముగను, దమకుఁ గలమల్లరణకౌశలము వెలార్ప
శౌరి చాణూరుని వధించె సీరపాణి, ముష్టికుని సంహరించె నక్లిష్టముగను. 3089

క. అంతటఁ గంసుఁడు ధైర్యం, బంతయును దొలంగ భీతి నటు నిటుఁ బోనన్
గంతు లిడుచుండఁగను గా, లాంతకుఁ డనవచ్చి కృష్ణుఁ డతిరభసమునన్. 3090

క. కాలం దన్నఁగ వాని గు, బేలున సౌధంబునుండి పృథ్వీస్థలిపైఁ
గూలి సమీరోన్మూలిత, సాలము తెఱఁగునను వాఁడు సంఙయ మొందెన్. 3091

గీ. [illegible], ప్రబలకోపము [illegible]
వారిప్పై [illegible] నీరధా [illegible], యముని క్రుద్ధున [illegible]. 3092

ఆ. [illegible] రాక్షసాగ్రేసరుల రామ, కృష్ణు [illegible]
దీవరంబుగి దేవదేవసంప్రీతుల, [illegible] వచ్చి [illegible]. 3093

క. [illegible], [illegible]
గను వార్షైని దేవ, [illegible]. 3094

క. [illegible], [illegible]
[illegible]. 3095

ఆ. [illegible] రామకృ, ష్ణుల [illegible]
[illegible] స్వర్గలోకమున కేఁగి [illegible], రామకృష్ణు [illegible]. 3096

వ. కారాగృహంబునకుం జని యచ్చట నిబద్ధు [illegible] సేనుని బంధవిముక్తునిం జేసి [illegible] వ్యసనగ్రస్తునిం గావించి [illegible] కభిషిక్తునిం జేసి యక్రూరప్రముఖయదుశ్రేష్ఠుల మంత్రివర్గంబుగా స్థాపించి నందాది గోపబృందంబున కెల్ల దివ్యాంబరభూషణంబుల నొసంగి [illegible] ద్విజులచే [illegible] హితకృత్యంబులు నిర్వర్తింపఁజేసి [illegible] ధర్మంబు నెలకొల్పి మథురాపురంబునందు నివసించి యుండె [illegible] జరాసంధుండు కంసవధంబు నాలించి [illegible] రామకృష్ణులఁ [illegible] హిణీసహస్రసేనాపరివృతంబుగాఁ జనుదెంచి మథురాపురంబు ముట్టడించె. 3097

సీ. కృష్ణుఁ డప్పుడు స్మరియింపంగ దారుకుఁ, డను నిజప్రియసారథి [illegible]
స్మరణమాత్రంబునఁ జనుదెంచి ధరణిపైఁ, బ్రణమిల్లి కృష్ణునిపాదములకు
దివ్యపుష్పాద్యశ్వదేదీప్యమానంబు, [illegible]
[illegible] నైన సుగ్రీవపుష్పక, స్యందనంబును గదాద్యాయుధములు

గీ. నప్పన మొనర్చుటయును గదాసిశంఖ, చక్రశోభితభుజచతుష్టయసమేత
ముగను గృష్ణుఁడు రాముఁడు ముసలలాంగ,లాయుధయుతంబుగను నెక్కె స్యందనంబు.

క. ద్రుమగుల్మలతాద్యాక్రాం, త మగువనంబునను నగ్ని దార్కొలిపినచం
దమున జరాసంధునిపై, న్యమునఁ జొనిప దారుకుఁడు శతాంగము నంతన్. 3099

క. చెలరేఁగి జరాసంధుని, బలమును సర్వమును నొక్కప్రహారార్థమునన్
బలిపెట్టి యుద్ధభూమికి, నలువుగఁ గృష్ణుండు శంఖనాదము సేయన్. 3100

క. అతికోపంబున బాణ, ప్రతతులఁ గురియించుచును జరాసంధుం డు
ద్ధతితోడం బైకొన న, చ్యుతాగ్రజుఁడు సేసి ఘోరయుద్ధ మతనితోన్. 3101

ఆ. కడకు లాంగలమునఁ బడఁగొట్టి సారథి, తురగయుక్తముగను సరద విలను
బట్టి వానిఁ గేలఁ బలిమిచేఁ దెగటార్ప, నెంచి మదిని ముసల మెత్తుచుండ. 3102

ఉ. ఆసమయంబునందు విదితార్థుఁడు గావునఁ గృష్ణుఁ డన్న యీ
దోసము సైచి ప్రాణములతోఁ ద్యజియింపుము వీని నీపయిన్
జేసిన నిట్టిదోషమును జీలిచివై చెదుగాక నావుడున్
బాసి యమర్షమున్ విడిచె నవ్వుచు రాముఁడు వాని సంతటన్. 3103

సీ. అరిగి జరాసంధుఁ డతిబలుం డగుకాల, యవనునిసన్నిధి కాత్మణంబ
రామకృష్ణులపరాక్రమమును గంసాది, వధమును స్వపరాభవమును దెలుప
వాఁడు క్రుద్ధుఁడయి స్వమ్లేచ్ఛకోటిసె, హాస్రసైన్యముతోడ నద్భుతముగఁ
బ్రసిద్ధుఁగుడై మధురాపురం బరికట్టఁ, దలఁచి కృష్ణుండు పౌరులను గావ

గీ. సగిరిదుర్గమును ద్వారక యనెడిపత్త, నమును గట్టి త్రింశద్యోజనములవిరివి
గలప్రదేశంబునందు సంకల్పమాత్ర, మునన యటఁ జేర్చె నేయి సుప్తులను నెల్ల.

సీ. అంతటను బ్రభాత మగుటయుఁ గొంతసే, పునకు మేల్కొని పురజనము లెల్లఁ
గనుఁగొని రత్నకాంచనగృహప్రాసాద, గోపురప్రాకారకుడ్యములను
ధనధాన్యవైభవంబును గామధేనువు, లనఁ దేజరిలు చుండానాలకదుపు
స్వస్వధర్మములందుఁ జరియించుబ్రాహ్మణ, క్షత్రియోరువ్యజఘన్యజులను

గీ. పొంది యైశ్వర్యమును మహానందమునను
త్రిదివమున దేవతలువోలె దివ్యసుఖము
లనుభవింపఁదొడంగి రెందును గొఱంత
యనెడిమాటయె యా పురమందు లేమి. 3105

గీ. అంతటను రామకృష్ణు లత్యద్భుతముగఁ, గాలయవనునిబల మెల్ల గడియలోన
నాశ మొనరించి రమరు లాకాశమందు, నిలిచి విజయనినాదముల్ సలుపు చుండ.

క. అది చూచి కాలయవనుఁడు, హృదయంబున వేఁడిపుట్టఁ గృష్ణునిమీఁదన్
గదిసి యొనరింపఁదొడఁగెను, గదారణము దేవతలును గంపము నొందన్. 3107

సీ. అతనితోఁ బహుకాల మని కృష్ణుఁ డొనరించి, యుద్ధవైముఖ్యంబు నొంది కడకుఁ
బ్రధనరంగమునుండి పఱచు చుండఁగఁ గాల, యవనుఁడు గద నెత్తి హస్తమునను
నాఁగుమాఁగు మటంచు నార్చుచుఁ బరువెత్తు, చుండ వెంబడిఁబడి యుగ్రుఁ డగుచుఁ
బరువువాఱుచుఁ బట్టుపడకుండఁ జని తటా, లునఁ గృష్ణుఁ డొకగుహాలోనఁ దూఱె

గీ. నప్పు డాతనివెంటనె యరిగి కాల, యవనుఁడును దూఱి గుహాలోన నచట యోగ
నిద్రలో నున్నముచుకుందనృపతివరునిఁ, గృష్ణుఁ డనుభ్రాంతిచేఁ గాల నెగసి తన్నె.

గీ. తత్పదాఘాతమున నవాప్తప్రబోధుఁ, డగుచు ముచుకుందుఁ డాగ్రహం బావహిల్ల
హుంకరించి కనుంగొన నుగ్రముగను, గాలయవనుఁడు భస్మమై నేలఁ గూలె. 3109

వ. అప్పుడు కృష్ణుఁడు విష్ణురూపముం దాల్చి ముచుకుందునకుఁ బ్రత్యక్షంబై తత్రాప్రితం బగుమోక్షముం బ్రసాదింప నారాజర్షి తత్క్షణంబ మానుషదేహముం బరిత్య

[illegible]ంచి యుష్మాసము [illegible] భార్గవ సింహాసనంబు నధిష్ఠించి ఘనుడా [illegible] పురోహితం
బగుపరిమసదముగ [illegible]. 3110

గీ. కృష్ణుఁడు [illegible] సగోత్రస్వాతము గాఁగ, నడచి మధురాపురంబును [illegible] యెల్లఁ
జలధుపు [illegible] జయనాదములను హర్షి, భరతుఁడు [illegible] ద్వారకాపురికిఁ జేరె.

గీ. [illegible] బ్రహ్మఁడు కొస్తుగా [illegible] వాయు, ముఖ్యులును కృష్ణ [illegible] నిర్జరాదులును మరియు
ఛత్రములు చామరములును సుఘటిల్ల, విశ్వకర్మ రచించిన విభుసభ [illegible]. 3112

క. అసమాన [illegible], వసుధను కృష్ణుఁడు గ్రహించి [illegible]
ర్మసభగ ద్వారకలోను, గ్రనేసముఖ్యు లెల్ల సభ్యులుగా [illegible]. 3113

గీ. అంత నిత్యాశి వంశభూకాంతు [illegible], [illegible]వతుఁడు సద్వల [illegible]
[illegible]వతి నిజపుత్రి సచ్ఛత్రాగ్ర, [illegible] కొసంగి పెండ్లిగావించ [illegible]. 3114

క. ఆమెను గొని పత్నిగ బల, రాముఁడు ద్వారవతిలోన [illegible]
లోమిని గొని దారగ ను, బ్రద్యుమ్నుఁడు [illegible]. 3115

వ. జయ విజయులు ద్వాపరయుగంబునఁ జైద్యాన్వయమందు శిశుపాలదంతవక్త్రులుగాఁ బ్రభవించి మహాబలపరాక్రమములతోఁ బ్రవర్తిల్లుచుండ విదర్భదేశాధిపతి యగు భీష్మకునకు రమాంశంబున జన్మించి విష్ణ్వవతారం బగుకృష్ణునకు భార్య గానున్న రుక్మిణీదేవిని భీష్మకమహారాజపుత్రుం డగురుక్మి శిశుపాలున కొసంగఁ దలంచి జనకానుమతిం బడసి సుముహూర్తంబు నిర్ణయించి వివాహప్రయత్నంబు గావించు చుండ. 3116

సీ. బాల్యంబు మొదలుగా బహువిధంబు రాగంబు, తోడఁ గృష్ణునిఁ బెండ్లియాడ నెంచి
కాపాడుచుండు దేవతాపూజలు, దానములు వ్రతములు ధర్మములును
శిశుపాలు నొల్లమిఁ జిత్తంబు భర్తగాఁ, జేకొన రుక్మిణి చింతపడుచుఁ
దమపురోహితునిపుత్రకుఁ [illegible] సద్విప్రునిఁ, బనిచె ద్వారకకుఁ గృష్ణునకుఁ దెలుప

గీ. నంత నతఁ డేగి ద్వారక కామెచింత, యంతయును దెల్పఁ గృష్ణుఁడు కాలకించి
సర్వమును గృష్ణుఁ డగ్రజసహితముగను, దారుకానీత మైనరథంబు నెక్కి. 3117

క. చనుదెంచి విదర్భాపుర, మునకు రయంబునను సకలభూపతులును వెం
డ్లిని జూడవచ్చి మరుగఁగ, గనుచును నెల్లరను నుండి కాలజ్ఞుండై. 3118

ఆ. సాంధ్యకాలమందుఁ జనుచుండ రుక్మిణి, రథము నెక్కి రాజపథమునందు
దుఃఖదుఃఖముగను దుర్గాలయమునకు, నాచరింపఁ బరిణయాదిపూజ. 3119

ఆ. అపుడు శీఘ్రగతిని నరుదెంచి యామెను, గూరుచుండఁ బెట్టుకొని రథంబు
నందుఁ బోవుచుండ నాత్మపురంబున, కచటినృపతు లెల్ల నడ్డగించి. 3120

ఉ. నిలునిలు వాసుదేవ ధరణీధవు లెల్లరుఁ జూచు చుండఁగాఁ
జలుపఁగ నీదుకార్యమును సైతు వె నాపుడు సీతపాణి లాం

గలముసలాయుధంబులను గైకొని డిగ్గి రథంబునుండి రా
ట్కులభవులార శక్తిగలక్షోణివిభుల్ గొనిపొండు రుక్మిణిన్. 3121

చ. అనవుడు రాజు లెల్లరును సాహసముం బొనరింపఁబూనుటన్
గనుఁగొని రేవతీధవుఁడు కన్నులనిప్పులురాల లాంగలం
బున ముసలంబునన్ బ్రధనభూమిని నిల్చినశత్రువర్గముల్
దునుముచు నుండ రుక్మి ధృతితోడను వింటను గూర్చి బాణముల్. 3122

సీ. కృష్ణునిపైఁ బ్రయోగింపంగఁ గృష్ణుఁడు, నవ్వుచు నొకమార్గణమున వాని
ఖండించి మఱియొకకాండంబునను రుక్మి, తురగసారథిరథాదులను గూల్చ
విరథుఁడై రుక్మి సోద్వేగంబుగను నొక్క, కరవాలమును గొని కదిసి రాఁగ
దిగ్గన రథమును డిగ్గి కృష్ణుండు త, త్ఖడ్గంబు నొకసాయకమునఁ దునిమె

గీ. నంతటను రుక్మి యార్చుచు నరుగుదెంచి, కృష్ణునియురంబుపైఁ బిడికిటను గ్రుద్దఁ
బట్టుకొని వానిఁ గృష్ణుఁడు బావ యగుట, క్షురముచేఁ దచ్ఛిరము గొంత గొఱిగి విడిచె.

క. కొందఱు చచ్చిరి పాఱిరి, కొందఱు దిక్కులకు మఱియుఁ గొందఱు శరణం
బొందిరి బలదేవాయుధ, సందళితాంగులయి ఘోరసంగ్రామమునన్. 3124

గీ. అంతటను రుక్మి కృష్ణకృతావమానుఁ, డగుటఁ దలయెత్తికొని యింటి కరుగలేక
యుండె నురగంబువోలె నిట్టూర్పు లిడుచుఁ, గదలకుండంగ నారణాంగణమునందె.

ఆ. అపుడు వాసుదేవుఁ డచ్యుతాగ్రజుడును, స్యందనంబు నెక్కి సంతసమున
రుక్మభూష యైనరుక్మిణితోడను, జనిరి ద్వారవతికి క్షణములోన. 3126

వ. అంతటఁ గృష్ణుండు బృందావనంబునుండి నందగోపయశోదాదిసకలగోపగోపికాబృందంబును ద్వారకకు రావించి వసుదేవబలభద్రోగ్రసేనాక్రూరాదియదుపుంగవులును దేవకీరేవతీరోహిణీప్రముఖయోషిద్బృందంబును నందయశోదాదిగోపబృందంబును సకలరాజబంధువర్గంబునుం గలవివాహమండపంబున నొక్కశుభలగ్నంబునందు. 3127

సీ. అమరు లెల్లరు మహాహ్లాదంబుతోడను, గురియించు చుండఁగఁ గుసుమవృష్టి
దివమున మంగళదేవతాదుందుభుల్, మ్రోఁగు చుండఁగ మారుమ్రోఁగ దెసలు
భూసురాశీర్వాదములు గొల్పు చుండ మ, హానందమును నంతరంగములకుఁ
గావించు చుండంగఁ గర్ణసుఖంబును, వందిమాగధసంస్తవస్వనంబు

గీ. నాడు చుండంగ నచ్చర లందముగను, బాడుచుండ గంధర్వులపారముగను
నందఱును జూచు చుండ నత్యద్భుతముగ, భీష్మకనృపాలపుత్రినిఁ బెండ్లియాడి. 3128

ఆ. అవల బ్రాహ్మణులకు నవనీశ్వరులకును, గోపబృందమునకుఁ గొల్లలుగను
దివ్యభూషణముల దివ్యాంబరంబుల, నుల్లములు చిగుర్ప నొసఁగి పనిచి. 3129

క. ప్రణుతింప నెల్లప్రజలును, గణుతింపఁగ నమరు లెల్లఁ గౌతుక మొదవన్
ఘృణిమయహర్మ్యంబున రు, క్మిణితోడను గూడుకొని సుఖించుచు నంతన్. 3130

వ. దుర్గమమహీధ్రంబులును [illegible] లను [illegible] లం దెక్కి [illegible]
గట్టి తమ్ముల ప్రాప్యయును [illegible] యును [illegible] పాలలనూజ
యును సును సత్యభామను [illegible] నగుకొ
ట్రంటని [illegible] లబ్ధయును నగుమిత్ర
నిందను [illegible]. 3131

సీ. [illegible]
తనత [illegible]
నది గని కృష్ణుఁ [illegible] మ్మని [illegible]
నతఁ డిట్లు లనిదు నియ్యద [illegible]
గీ. గాన నవనికిఁ [illegible]
నావలను [illegible] నంచి.

వ. మృగయు ప్రవీణు [illegible] సేనా [illegible] మహారణ్యమునం
బ్రవేశించి మృగంబుల వేటాడుచుండఁగ. 3133

సీ. ఆపుడు ప్రసేనుం [illegible] నేఁగి యా [illegible] లోన
నొక్క [illegible] వధియించు చుండె [illegible] హర్షంబు [illegible]
చను [illegible]
[illegible] జనుచు నుండె

గీ. జాంబవంతుఁడు దానిని సంహరించి, మానికము గొని తనగుహాలోనఁ దెచ్చి
నంతటను సస్తమింసుగ సర్వము [illegible] జాంబవంతుఁడు [illegible]. 3134

ఉ. అప్పుడు వాసుదేవుఁ [illegible] నను గూడి [illegible]
నుప్పరమందు భాసిలుచునున్న హిమాంశునిఁ గాంచుచుండఁ జనన్
జప్పున వేటలోన్ శ్రమ సర్వము [illegible] పురంబుఁ జేరి తా
నప్పటియట్ల సౌఖ్యమున నింతులతోడను గూడియుండెఁగన్. 3135

క. వనమునునుండి ప్రసేనుఁడు, చను దేఁడమిఁ గృష్ణుఁ డతనిఁ జంపి స్యమంతం
బును గొనె ననునపవాదము, జనియించెను ద్వారకాప్రజావర్గములోన్. 3136

చ. అది విని కృష్ణుఁ డజ్జనులు లాడెడిమాటలకున్ విభీతుఁడై
యదువులతోడఁ గూడి గహనాంతరభూమికి నేఁగి యచ్చటన్
వెదకి వధింప సింహ మవనిం బడియున్న ప్రసేనదేహమున్
బదుగురికిన్ గనంబఱచి ప్రాప్తమనఃపరితాపశాంతి యై. 3137

సీ. అంతటఁ బోక స్యమంతకరత్నంబు, వెదకంగ నెంచి యవ్విపినమందుఁ
జనుచుండ నొకగుహ కనఁబడుటయు నందుఁ, జొచ్చి నిర్భయముగాఁ జూచుచుండ
ధాత్రి డోలను స్యమంతకమణిఁ గట్టి జాం, బవదాత్మజుని నందుఁ బండఁబెట్టి
[illegible] నొక్కబాల [illegible] యే, డ్వకు మీడ్వకుము స్యమంతకము నీదె

గీ. కొనియెం బలచానసము ప్రసేనుని వధించి, జాంబవంతుండు కొనె దాని సంహరించి
యింపుమీరంగ నుమయయ్య యిది యనుచు పాడుచున్న, పాట నినంబడెఁ జెవులకుఁ బ్రమద మొదవ.

గీ. అంతటను వాసుదేవుఁ డత్యద్భుతముగ, శంఖనాదంబు గావించెఁ జదలుముట్ట
దాని విని జాంబవంతుండు తత్క్షణంబ, యాగ్రహంబున గుహనుండి యరుగుదెంచె.

ఆ. అట్టు వారి కయ్యె నాయోధనము పది, దినము లొక్కమొగిని దెలుపిలేక
యవల జాంబవంతు డలిసి తచ్చక్తిశక్తి, సతని నచ్యుతునిగ నాత్మ నెంచి. 3140

సీ. చాలించి యుద్ధంబు స్వామి నీ వెవ్వండ, వేమికార్యంబు నీ కిటకు రాఁగ
నాసతి మ్మనిని కెనయంబున వేడి తె, త్రిభువన్యోత్తరము పని పరమపురుష
ధన్యుఁ గంటి నీదర్శనంబున నేఁడు, రామభద్రావతారమున మున్ను
నాకుఁ జెప్పిన నీ పొంచితివి రణ, స్పృహ తీర్చి మోక్షంబు నీయ నాకు

గీ. నని వచించి తదీయపదాబ్జములను, శిరము సోఁకిన మొనర్చి తనపుత్రి జాంబవతిని
నొసఁగె సలిగి స్యమంతకియు క్తముగను, దానికిఁ బ్రమోదమును బొంది దానవారి.

క. ఆకన్యారత్నంబులఁ, గైకొని వర మిచ్చి ముక్తి గలుగఁగ నాభ
ల్లూకపతి కరుగుదెంచి తా, లోకించుచు నుండ బంధులోకం బెల్లన్. 3142

వ. స్యమంతకమణి సత్రాజిత్తున కొసంగి జనాపవాదవిముక్తుం డయ్యె. సత్రాజితుం
డామాణిక్యంబు తనతనూజ యగుసత్యభామకుఁ బుత్రికాప్రేమంబున నొసంగె.
కావున భాద్రపదశుక్లచతుర్థీదినంబునఁ జంద్రదర్శనంబు మిథ్యాప్రవాదకారణం బగు
టంజేసి వర్జనీయంబయ్యె. 3143

క. ఆనాఁడు చంద్రదర్శన, మైనయెడల నెవని కేని యతఁడు స్యమంతా
ఖ్యానము విననగు దానను, వానికిఁ గలుగదు జనాపవాదం బెపుడున్. 3144

వ. అటమీఁద నొక్కనాఁడు సులక్షణ నాగ్నజితి సుశీల యనుమద్రరాజకన్యకలు
ముగ్గురు స్వయంవరంబున వరింపఁ గృష్ణుండు వారలం బత్నులుగాఁ గైకొని
యష్టమహిషీజనంబులతోడం గూడి నానాభోగంబు లనుభవింపం దొడంగె. 3145

సీ. అటు లుండ భూపుత్రుఁ డగునరకాసురుం, డమితపరాక్రముఁ డగుటఁజేసి
రూడించి యమరుల యుద్ధంబునను దేవ, పతిని సింహాసనచ్యుతునిఁ జేసి
యదితికుండలములు హరియించి ధనదుని, నిధుల నెల్లను గొని నిర్భయముగ
మయవినిర్మిత మైనమాయాపురంబునం, దధివసించుచు గగనాంగణమున

గీ. బాధపెట్టుచు నుండంగఁ బ్రజల నెల్ల, సురలు విచ్చేసి కృష్ణునిదరికి నరక
బాధ తెలిపి సెలింప శౌరి సుపర్వకోటి, కభయము నొసంగి తార్క్ష్యుని నాత్మఁ దలఁచె.

సీ. తలఁచినవెంటనె తార్క్ష్యుఁడు తివ్వనఁ, జనుదెంచి మ్రొక్కె కృష్ణునకు నిలువ
వాసుదేవుఁడు తార్క్ష్యవాహనంబును సత్య, తోడ నధిష్ఠించి తూర్ణముగను
రవిమండలమువోలె దివిని వెలుగుచున్న, రాక్షసపురము చేరంగ నేఁగి
యజముఖాగురులకు నైన భేద్యముగాని, తత్పురావరణసంతతుల నెల్లఁ

గీ. ధరణి నిజదీప్తిచేఁ దమస్తతులఁ గోల్చెఁ, జక్రధారను [illegible]
యంతటఁ దదంతరిక్షస్థితులైన దైత్య, భటులు [illegible] 3147

క. ఒనరించి శౌరితోడను, నని ఘోరంబుగను జక్రహతిచేతను దా
త్తునియలయి కూలి రిలను, దను వజ్రచ్ఛిన్న భూధరములు వోలెన్. 3148

సీ. అంతటఁ బాంచజన్యంబుఁ బూరింపఁగ, [illegible]
నది విని నరకుఁడు దైత్యాటోపమునను [illegible]
రణభూమి కేతెంచి గణనాతీతము లైన, శరములఁ [illegible]
జక్రధరుం డర్ధచంద్రబాణముచేతఁ, [illegible]

గీ. నతనియురమున నొక్కదివ్యాస్త్ర మేయఁ, [illegible]
నపుడు ప్రార్థింప భూదేవి యచ్యుతుఁ [illegible] 3149

సీ. [illegible] వరంబు గోరుము నాఁగ, [illegible]
నీచేతిలో మరణించుట ముక్తిదా, యటు మన్యవర [illegible]
గోరెద నైనను గోరు మంటివి [illegible], సర్వలోక [illegible]
నామృతిదివసంబునను మంగళస్నాన [illegible]

గీ. నిరయసంప్రాప్తిలేకుండ వరము నీయు, [illegible] యనియు శౌరి
యంత నరకుఁడు [illegible] పదములఁ, బ్రాణములు వీడి [illegible] బడసె.

వ. అప్పుడు వాసుదేవుండు నరకాలయంబునకు వచ్చి [illegible] నెల్లఁ గైకొని
తత్తత్స్వాములకొసంగి నరకాసురుండు [illegible] నెల్ల జయించి సర్వరాష్ట్రంబుల
నుండి కైకొనివచ్చి తనయంతఃపురంబున నిరోధించి యునిచిన షోడశసహస్రరాజకన్య
కలను దన్నిరోధవిముక్తలం గావించి. 3151

గీ. అప్పుడా కన్య లెల్ల ననంగతాప, తప్తలై తన్ను వరియింప దారలుగను
నేకలగ్నంబునను వారి నెల్లఁ గొనియెఁ, దాల్చి బహుదేహములను సత్యాద్భుతముగ.

సీ. అయ్యెడ నరకాసురాత్మజు లేతెంచి, శరణుచొచ్చుటయును శార్ఙ్గపాణి
భూదేవిప్రార్థనంబున వారి నెల్లను, స్థాపించి జనకరాజ్యంబునందు
నింద్రవిమానంబు నెక్కించి యారాజ, సుతల నెల్లను ద్వారవతికిఁ బనిచి
తా నెక్కి సత్యతోఁ దార్క్ష్యవాహనమును, దేవమాతను జూడ దివికి నేఁగి

గీ. యదితిసందర్శనము సేసి యామె కీయఁ, గుండలములను నామె యఖండముగను
సంతసించుచుఁ బుత్రవాత్సల్యముననను, నమృతభోజనము నొసంగి యాదరించె. 3153

గీ. అంత నాదిత్యులును మహేంద్రాదిసురులు, వసువులును రుద్రులును గౌరవం బెలర్ప
స్వర్ణపుష్పంబులను బూజ సలిపి హరికిఁ, దన్మహత్త్వంబుఁ బొగడి రత్యద్భుతముగ.

సీ. శచినిఁ జూడఁదలంచి సత్య యంతటఁ దదీ, యావసథంబున కరుగ నామె
సత్యభామను మహాసంతోషమున గౌర, వించుచు నుండ నవ్వేళయందు

పౌలోమి చంద్రహాసు పారిజాతసుమంబు, లనుపంగఁ దనభృత్యజనులవలనఁ
జేకొని వాని గసిగేసి తుఱుముపై, మురియుచుఁ జక్కఁగాఁ గొదవికొనియెఁ

గీ. దన కొసఁగఁ [illegible] తొల్చుకతన, సూనముల నెల్లఁ ద న్మానమానపటిమ
[illegible] సత్య చప్పునను లేచి, వచ్చి యటనుండి శౌరి కావార్తఁ జెలిపె.

సీ. ఆ చెపుబుల నెల్ల నాలించి కృష్ణుండు, తలయూఁచి మదిలోనఁ గలుగఁ గినుక
గరుడ [illegible] నెక్కి, చని నందనోద్యానమునకు వేగ
[illegible] ద్ధ్యని, పై నుంచికొని కడాభ్రమునగను
సరు [illegible] పురికి స్థాపించె నా, పాదపంబును సత్యభామయింట

గీ. నది [illegible] పురందరుఁ డధవసించి, యభ్రమాతంగమును గేల నశనిఁ దాల్చి
యమరియూ[illegible] సరుగుదెంచి, ముట్టడించెను ద్వారకాపట్టనమును. 3156

గీ. [illegible] సస్యరిం నై నసంగ్రామ మయ్యె నందు
శౌరి [illegible] వజ్రంబు రుక్మిణీభుజ[illegible]. 3157

క. [illegible] సురలగిం[illegible] లవియున్
గా[illegible] దేవేంద్రుఁడు గజమునుండి దిగి నమ్రుండై. 3158

క. చను[illegible] బుడఁ గృష్ణుసన్నిధానమునకుఁ బ్రణామం
[illegible] సలిపి సన్నుతి మును జేసి బహుప్రకారముల వినయమునన్. 3159

క. గో[illegible], దేవతలకు నీవె యిచ్చితివి మును దానిన్
[illegible] నేఁడు క్రతుభుజు లెల్లన్. 3160

చ. అని సమ[illegible] కృష్ణుఁడు సురాధిప భూమికిఁ బారిజాతమున్
గొని చను[illegible] మనుష్యమహార్థము నేఁడు నేను భూ
మినిగల[illegible] నిది [illegible] నగు నుంచ నావలన్
గొని చనవచ్చు స్వర్గమునకున్ జనుఁ డిప్పుడు రిత్తహస్తుఁడై. 3161

క. అని చెప్పి [illegible] వజ్రంబును బురుహూతుఁడు ప్రమోదమునఁ గొని దానిన్
జనియెను కృష్ణునిమహిమను, వినుతించుచు సురలతోఁ ద్రివిష్టపమునకున్. 3162

గీ. అంతఁ గృష్ణుఁ డనేకదేహములతోడ, నఖిలభార్యాగృహంబులయందు రేల
వర్తిలుచు సర్వగిత్తుఁ డయి వారి నెల్ల, నంగజసుఖాబ్ధిలో నోలలార్పఁ దొడఁగె.

వ. అట్లు కొంతకాల మరుగుటయుఁ గృష్ణునకు రుక్మిణీదేవియందు మదనాంశంబునఁ బ్రద్యుమ్నుఁ డుదయించి శంబరాసురుని సంహరించె. ప్రద్యుమ్నునకు రుక్మితనూజయం దనిరుద్ధుండు ప్రభవించె. 3164

సీ. బాణాసురునితనూభవ యగునుష యొక, నాఁటిరాతిరిని స్వప్నంబున దు
సుందరుం డగుపురుషుని నొక్కరుని మహా, బాహుని షోడశాబ్దములవానిఁ
గని వానితోడను గామసౌఖ్యాబ్ధిలో, నోలాడి మోహాబ్ధి మేలుకాంచి
స్వప్నలబ్ధుం డైన వాఁడు గానఁగరామిఁ, గందర్పశరవిద్ధగాత్రి యగుచుఁ

గీ. ఇంతలుచు నుండఁ దత్సఖి చిత్రలేఖ, తద్విషాదనిదాన మంతయును నాకు
వలసె నెఱింగి సౌందర్యవంతు లైన, వారలను నెల్లఁ బటమున వ్రాసి చూపె.

క. కని వారల నెల్లర నుష, యనిరుద్ధునిఁ జూచి యితఁడె యతఁ డని చెప్పం
గని చిత్రలేఖ మాయను, తనువున ద్వారకను నేఁగి దానవి యగుటన్. 3166

వ. నిశీథకాలంబున నొక్కయంతఃపురము సొచ్చి యందు మనోజ్ఞపర్యంకంబునం బవ
ళించి నిద్రించుచున్నయనిరుద్ధుని నిజమాయాప్రభావంబునం గైకొనివచ్చి బాణాం
తఃపురచైత్యప్రాసాదంబున నుషాశయ్యాతలంబునం బవ్వళింపఁజేసి చనియె. 3167

సీ. అవలమేల్కాంచి యనిరుద్ధుఁ డతిమనోజ్ఞం బైనశయ్యాతలంబునందుఁ
దనపార్శ్వమునఁ బండుకొని యున్నదానిని, భ్రాజితహేమవర్ణంబుదాని
నీలోత్పలంబుల నేలుకన్నులదాని, సోమునిఁ గేరు మోముమోముదాని
బింబాధరముదాని శంబరారిశరాస, నముఁ గను గేరు కనుబొమలదానిఁ

గీ. ఘనకుచోజములదానిఁ గౌను గలదొ, లేదొ యనుసంశయంబు గల్గించుదాని
బిసమృణాలబాహువులదానిఁ బిన్నదాని, నుదితలక్షణములదాని నుషను గాంచి.

గీ. కామశరతాడితాంగుఁడై గాఢముగను, గౌఁగిటను జేర్చికొని యమ్మగువల నొత్తి
తమినిఁ గ్రోలుచు నధరామృతమును ముదిసి, కేళిసౌఖ్యపయోధిలో నోలలార్చె.

గీ. ఇట్టు లొకమాసము నిరంతరాయముగను
గడవఁగను గోప్యముగ నేమి యిచట గల్గఁ
గలదొ యీవార్త స్వామికిఁ దెలుప కున్న
నని యకలి గొల్లదాసి బాణునకుఁ దెలిపె. 3170

సీ. అంతట బాణుఁ డత్యంతరోషంబున, నంతఃపురద్రోహి యైనవానిఁ
గొనిరండు శీఘ్రంబుగను నుషాప్రాసాద, మున కేఁగి యని చెప్పి యనుప భటులఁ
జని వార లెల్లరు స్వామి చెప్పినయట్లు, సత్వరంబుగ నుషాసౌధమునకు
ననిరుద్ధుని నిబద్ధు నొనరించుకొని పోవఁ, దగినసామగ్రితో దరికి రాఁగ

గీ. నప్పు డనిరుద్ధుఁ డవలీల నచట నున్న, స్తంభమును బెల్లగించి యా దైత్యభటుల
నెల్లరను దాన వధియింప నెఱిఁగి బాణుఁ, డాతనిపరాక్రమముఁ దానె యరుగుదెంచి.

క. అనిరుద్ధుని బంధింపఁగ, గను జూచుచు నుండ నతఁడు గ్రక్కునఁ బరిఘం
బును లాగి త్రిప్పి గిరగిర, దనుజేంద్రునిమీఁద వైచె ధరణి చలింపన్. 3172

వ. అయ్యెడ బాణుం డాపరిఘంబు నొక్కనిశితాశుగంబునం దునిమి యురగాస్త్రంబుచే
ననిరుద్ధుని నిరుద్ధునిం జేసి నిజాంతఃపురంబునం దుంచె. 3173

సీ. నారదుం డంతట ద్వారకాపురి కేఁగి, యనిరుద్ధువార్తఁ గృష్ణునకుఁ దెలుప
వైనతేయుని నెక్కి వాసుదేవుఁడు హలి, ప్రద్యుమ్నసహితుఁడై బలముతోడ
నరుదెంచి బాణునిపురికిఁ దద్ద్వారంబు, నను గావలిగ నున్న నన్నదిర్చి
కావింపఁ దొడఁగ సంగ్రామంబు ఘోరంబు, గను సీరపాణికి గజముఖునకు

ఆ. బాహులేయునకుఁ బ్రద్యుమ్నునకును యా, దవబలంబునకును భవగణంబు
లకును యుద్ధ మయ్యె సకలలోకములును, దల్లడిల్లఁ దత్ప్రతాపములకు. 3174

సీ. ఆయ్యెడ విఘ్నేశుఁ డచ్యుతాగ్రజునిపై, గ్రమమున గాటముగ దంతమునఁ బొడువఁ
దాళధ్వజాంసపు త్రిదశాంబుపైఁ గొట్టె, ముసలాయుధంబున వసుధ యదర
నాగ్రహంబున భగ్నమౌ నటను దంతంబు, దంతిముఖుం డేకదంతుఁ డయ్యె
నావల బలరాముఁ డసురి రుద్రగణంబు, లను బాఱఁగొట్టఁగ లాంగలమున

గీ. మసివిశాలములు చెలఁగి పెల్లాడఁ దొడఁగె, నంత నది యెల్లఁ గాంచి నే నాగ్రహమునఁ
బ్రభవ మొందింపఁ దాపజ్వరంబు దానిఁ, గెడప శీతజ్వరంబుఁ గల్గించె శౌరి. 3175

వ. అట్టి నా జ్వరంబులు రెండును గొట్టుకొని యస్మదాజ్ఞచే మర్త్యలోకంబునం బ్రవేశించె.

సీ. అంతఁ గృష్ణుఁడు మోహనాస్త్రంబు నేయంగ, నాపైకి నది దారుణముగ వచ్చి
నను మోహితునిఁ జేసెను మున్ను బ్రద్యుమ్నునితోఁ జేయుదురము నాపు
క శక్తి నాగ్రహమున శౌరిపై, కేతేరఁగను ఒక జేసెను
వారించి యొక్క హుంకారంబునను వానిఁ, జడలు ముట్టఁగఁ బాంచజన్య మూదె

గీ. క్రోధమునఁ దాఁక నా శంఖరవము విని, కఠినముగ బాణుఁడు సహస్రకరములందుఁ
దాల్చి బహుళాయుధముల స్యందనము నెక్కి, కదనభూమికి సైన్యయుక్తముగ వచ్చి

క. కరియింప శౌరిపై నతఁడు, శరవర్షము నచ్యుతుండు చక్రముచే న
చ్ఛరములన కూల్చి యతని, కరములనం దునిమె ఖండఖండంబులు గాన్. 3178

వ. అట్టిచోట నీ వరుగుదెంచి కృష్ణునకు మ్రొక్కి దేవా పూర్వజన్మంబున నేను నీకు
దాసి నై కౌశలపర్వతంబున నుండి తరుణంబున సుప్రసన్నహృదయంబుతోడ నాకు
శాశ్వతసౌభాగ్యసిద్ధి యగునట్లు నీవు వరం బొసంగుటం జేసి నీనామసహస్రంబులో
గౌరీసౌభాగ్యదాత యనునొక్కముఖ్యనామంబు మహర్షులచేఁ జెప్పఁబడియె.

క. ఆవరము సార్థకంబుగఁ, గావింపఁగ నిదియె తగినకాలం బని వా
పోవఁగను మోహనాస్త్రము, గోవిందుఁడు ద్రిప్పె మేలుకొని నే నంతన్. 3180

సీ. ప్రాంజలి నై కృష్ణపరమాత్మయెదుటను, నిలువంగఁబడి సంస్తుతుల నొనర్చి
యచ్యుత బలిసుతుం డై నయీబాణుండు, నన్నుఁగూర్చి మున్నొనర్చి తపము
నమరణత్వంబును బ్రార్థింపఁగను నట్లె, యితనికి వరము నిచ్చితిని నేను
క్షమియించి మాయపచారంబులను నెల్ల, వదలుము వీని జీవములతోడ

గీ. నని వచింప మదీయవాక్యమునఁ జేసి, వాసుదేవుఁడు బాణుని వదలినైచె
నెఱుకలేదే సతీ యంత వృషభ మెక్కి, యరుగుదెంచితి మీరౌప్యగిరికి నాఁడు.

వ. అప్పుడు బాణాసురుండు సప్రశ్రయంబుగా రామకృష్ణప్రద్యుమ్నుల నిజభవనంబు
నకుం దోడ్కొనిపోయి స్వర్ణసింహాసనంబులం దుపవిష్టులం జేసి పూజించి సుప్రసన్ను
లం గావించికొని తదనుమతిం బడసి తనపుత్రి యగునుష ననిరుద్ధున కొసంగి సర్వ
జనశ్లాఘ్యంబుగా వివాహంబు గావించె. 3182

గీ. అంతఁ గృష్ణుఁ డుపానిరుద్ధాన్వితముగ, స్యందనము నెక్కి యున్నట్టి సుందరుండు
బార్హ్యమున నుండి [illegible] దనుజాలముతోడ, ద్వారకకుఁ జేరె సురలు [illegible] వ[illegible]

వ. పిదపఁ బౌండ్రకవాసుదేవుండు తన కాశీరాజ [illegible] [illegible]పురంబున ద్వాదశవర్షం
బులు [illegible] [illegible] గా [illegible] [illegible] వచే
[illegible] నేను [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మన
వా[illegible] [illegible] [illegible] [illegible] [illegible] సం[illegible]
[illegible]. 3184

సీ. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
వలయు [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
నని [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
నారదు [illegible] [illegible] వచ్చి, [illegible] [illegible]

గీ. [illegible] ద్వారకాపురికి [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] గనియె.

సీ. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
దార్ఢ్య[illegible] [illegible] [illegible] [illegible] [illegible]
ద్వారకాపురముపై దండెత్తి [illegible], [illegible] వచ్చిన శౌరి వచ్చి
సంధించి బాణ[illegible] శార్ఙ్గంబున, బలము నెల్లను నేలపాలు చేసి

గీ. యొక్క శరమున శార్ఙ్గంబు నొక్క కోల, గరుడకేతనమును నొక్క [illegible]ముసను
శంఖచక్రాదులను [illegible], నాల్గుభుజముల [illegible] చేసి. 3186

సీ. వదలంగ జక్రంబు వానిపై నది యేఁగి, తచ్ఛిరంబును ద్రుంచి దాని నపుడె
పడవైచి కాశిలోఁ బౌండ్రకవాసుదే, వాంతఃపురంబున నరుగు దెంచె
నాశీర్షమును జూచి కాశీశ్వరునిపట్టి, యైనమ్మృత్యువు క్రోధ మానసమ్మునఁ
దనతిను[illegible] దైన దండపాణికిఁ జెప్పి, వాసుదేవునిఁ జంపవలయు ననుచు

గీ. నాతఁడు ననుఁ గూర్చి మాహేశ్వరాధ్వరంబు, సలుపఁ గృష్ణునివధియించుతలఁపుఁ దోడఁ
దన్మఖంబున నేను సంతసము నొంది, కృత్య నొకదాని నాతని కిచ్చినాఁడ. 3187

వ. అంతట దండపాణి జ్వాలామాలాపరీతయును సందీప్తసటాకలాపయును బింగళలోచన
యును జ్వలత్కరాళవదనయును ద్రిశూలహస్తయును భస్మభూషితయును నరశిరో
మాలాలంకృతయును సర్వలోకభయంకరాకారయును నగుమాహేశ్వరకృత్యను
గ్రహించి సపుత్రకళత్రబాంధవుం డగువాసుదేవుని దహింపు మని యభిమంత్రించి
విడిచె. 3188

సీ. అంతట నాకృత్య యాత్మతేజంబుచే, దహియించుచును మహీతలము నెల్లఁ
[illegible] గిరిశ గనిపగిదిఁ గఠోరనా, దంబు సేయుచును రోదసులు నిండ

వాయుజవంబున ద్వారకాపురి కేఁగి, చొచ్చు చుండఁగఁ గృష్ణునిగృహంబు
శౌరి తత్క్షణమంద చక్రంబు దానిపై, విడువంగఁ గృత్య యవ్వేళఁ జూచి
గీ. గజగజ వణంకుచును భీతిఁ గదల మరలి, పఱచి కాశికిఁ జని దండపాణిగృహముఁ
జొచ్చుటయు దానివెంబడిఁ జొచ్చి విష్ణు, చక్రము లయానలజ్వాలజ్వాల లొలయ.

క. దహియించి దండపాణిన్, సహపరివారముగ వారణాసీపురమున్
సహసరిపశుఖగపాదప, గృహహర్మ్యసమేతముగ దహించి సకలమున్. 3190

క. ఆరయఁగ వాయుజవమున, హరికరముం జొచ్చె నంత సభాజ్యుండు సో
దరభూప్రాప్తిపాత్ర భార్యా, పరివారసమేతముగను భాసిలుచుండన్. 3191

సీ. మగధదేశాధీశుఁ డగుజరాసంధుఁడుఁ, యుద్ధంబునను క్షత్రియులను నెల్ల
నోడించి కారాగృహంబున బంధులఁ జేసి, వారి నెల్లను బలాత్కారమునను
బ్రతిదినసమును గృష్ణునకుఁ జెప్పుచుండి, నాఁ డొక్కకనిఁ జంపి నాటితోఁ
జప్రమున నిదేవనము సేయుచు ఘోర, వ్రతముఁ బూర్వద్వేషమును జేసి
గీ. ఁగు దవుల నెల్లఁ బట్టెపాలార్చు చుండ, వానిదుర్వర్తనము విని వాసుదేవుఁ
డవనిభారము దీర్పంగ నవతరించి, నట్టినారాయణుం డాట నాగ్రహించి. 3192

వ. జరాసంధుఁడు మద్వారంబున శస్త్రావిధ్యుం డగుటం జేసి మల్లయుద్ధంబునం దక్క నతనిం గెలుప సాధ్యంబు గా దని నిశ్చయించి భీమార్జునలతోడం గూడి కప్రవేశంబునం దత్పురంబుం బ్రవేశించి యాతనికి దర్శనం బీయ జరాసంధుండు వారలకు భక్తిప్రణామంబు గావించి. 3193

గీ. ఉన్నతునిత్తమూలార యుష్మత్పదాబ్జ, రేణుసంస్పర్శమునను మద్గృహముపరమ
పావనం బయ్యె ధన్యతఁ బడసె మిమ్ముఁ, గాంచుటనుజేసి నాజన్మకర్మములును.

క. కోరుండు మీర లెయ్యది, కోరిన నది యిచ్చువాఁడ, గొంకక యనుడున్
స్మితాననంబుతోడను, వారిజనాభుండు చూచి వానిమొగంబున్. 3195

గీ. ఇతఁడు భీముఁడు ఫల్గునుఁ డితఁడు నేను, గృష్ణుఁడను ద్వంద్వయుద్ధార్థ మేఁగుదెంచి
యున్నవారము నీతోడ నొసఁగు మదియె, యిచ్చకోలుదిని మాలోన నెవనికేని.

క. అనుడు జరాసంధుఁడు భీ, మునితోడను మల్లయుద్ధమును ఘోరముగా
నొనరించెఁ బంచవింశతి, దినములు సురలకును గుండె దిగ్గురనంగన్. 3197

గీ. అంతటను గృష్ణచోదితుఁ డై సమీర, సూనుఁ డమ్మగధేశునిమేను రెండు
చీలికలు గాఁగఁ జీలిచి నేలమీఁద, విసరివై చినఁ బ్రాణముల్ విడిచె వాఁడు. 3198

వ. అటుమీఁదఁ గృష్ణుండు జరాసంధనిరుద్ధు లగుపార్థివుల నెల్ల బంధనిర్ముక్తులం జేసి భీమార్జునుల తోడం గూడి యింద్రప్రస్థంబున కరుదెంచి యుధిష్ఠిరునిచే రాజసూయ మహాక్రతువుం జేయించె. 3199

సీ. ఆయధ్వరంబు సమాప్తి నొందినమీఁదఁ, సకలధాత్రీనాథసమితిలోన
శ్రీకృష్ణునకు యుధిష్ఠిరుఁ డగ్రపూజ గాం, గేయానుమతమునఁ జేయు చుండ,

నగ్రపురాజకుఁ గృష్ణుండు పిర్యాదు గాఁ డని, శిశుపాలుఁ డెనుచిలిశిలమువేను
దూషించు చుండంగ రోషంబునను జక్ర, ధరుఁడు చక్రమునఁ దచ్ఛిరముఁ ద్రుంచె

గీ. సంతతంబు [illegible] హాసపదంబుఁ, బెంపె జన్మత్రితయ [illegible] మైనదానవలన
నవలఁ గృష్ణుండు ద్వారక కరిగెఁ జనియె, సకలబంధుమిత్రులును స్వస్వసదనములకు. 3200

గీ. [illegible] దంతవక్త్రుండు శౌరిచేఁ దన్మహాస్త్ర
హతిని [illegible] ప్రాపించి పరమపదమును, దాఁగడ జన్మత్రితయ [illegible] మునులన.

వ. [illegible]
లో [illegible]
న [illegible]
వినుము [illegible]. 3202

సీ. [illegible] గృష్ణుండు [illegible] ప్రమదంబునను [illegible] లసుమ [illegible]
[illegible] తామరసాక్షి, [illegible]
దివ్యభూషణముల గివ్యవస్త్రంబుల, నర్పించి వ్రజవాసు లాదటిని
యమునానదీపులినమునఁ గ్రీడ్రీడ, గావించుచును వ్రజాంగనలఁ గూడి

గీ. యొక్క మాసవ్యయము బట్టు నుండ యచట, నిఖిలజీవుల [illegible] తనిలయమునకుఁ
బనిచి దేవహితనాస్యంబుపైని నమర, వర్గము సుతింపఁగను ద్వారకను జేరె. 3203

వ. [illegible] శ్రీకృష్ణుండు ద్వారకాపురంబున [illegible] సేనల [illegible]
రుద్రాక్షరాణులచేఁ బ్రతిదినంబును బూజింపంబడుచు [illegible] రుం డై య[illegible]
మహిషీ [illegible] దివ్యరత్నమయనానాగృహా [illegible]
లందు సురతిరుసుమసమంచితమృదులపర్యంకంబులందుఁ గుసుమశరకేళీసుఖాంభోధి
నోలలార్చుచు మహానందంబున నుండ. 3204

సీ. ఒకనాఁడు బ్రాహ్మణుం డొకఁడు కుచేలాఖ్యుఁ, డతిదరిద్రుఁడు ద్వారవతికి వచ్చి
తనసతీర్థ్యుం డై న దై త్యారి దర్శింపఁ, దలఁచి శ్రీకృష్ణగృహద్వారమందు
నిలువంగఁబడుటయు జలజాక్షుఁడు గ్రహించి, చనుదెంచి యటకుఁ దోడ్కొని ముందు
కొనిపోయి యాతనిఁ దనచంద్రశాలకు, నుచ్చాసనమునఁ గూర్చుండఁబెట్టి

గీ. కలశముచ రుక్మిణీదేవి జలము వోయఁ, దత్పదంబులు గడిగి మూర్ధమునఁ జల్లు
కొని తదంబుకణంబులు గుశలవార్త, లడిగి యాతని సాతిసంపద నొసఁగె. 3205

వ. తన కర్పింప యాచించి తెచ్చినపృథుకంబు లాతనిజీర్ణవసనంబునం దుండ స్నేహభావం
బున మందహాసంబుఁ జేయుచు నవి స్వయముగాఁ గై కొని భుజించి కుచేలున కరుగ
నాజ్ఞ యొసంగె. 3206

సీ. అప్పుడు కృష్ణుం డీయఁడాయె నేమియు నని, చింత నొందుచును గుచేలుఁ డదను
[illegible] వచ్చి స్వగృహంబునఁ గల్గు ధనధాన్యవస్తుసంతతులఁ జూచి

[illegible] వెంట యని మెల్ల శౌరిద, యానమాగతములె యని మెఱింగి
[illegible] మోటంబు గాంచె దుదకు

గీ. [illegible] నుండు పాండునృపాలసూనులను మాయ
[illegible] నొనర్చి, వెడలఁగొట్టంగి వా రెల్ల నడవి కరిగి. 3207

వ. [illegible] నొక్క-హాయనంబు మత్స్యదేశాధిపతి యగు విరా
[illegible] బును గావించి కృష్ణసాహాయ్యంబున ధార్తరాష్ట్రులతోడ
స [illegible] 3208

సీ. [illegible] శాండవులకు, ధార్తరాష్ట్రులకు యుద్ధంబు జరుగఁ
[illegible] ప్రవేశింపఁజేసి
[illegible] యుతం, బుగను దుర్యోధనముఖుల నెల్ల
[illegible] రాజ్యమునందు, క్షితిభార ముడిపి నిశ్శేషముగను

గీ. [illegible] కుసుమవృష్టి, యాంకసమునుండి తనరినాద హర్షమునను
[illegible] లకెల్ల, సంతసముగొల్పు చుండ నాసమయమందు. 3209

వ. [illegible] నపంచవార్షికబాలకుని నొక్క-నిం గొనివచ్చి కృష్ణ
[illegible] నాపుత్రుని బ్రదికింపకున్న నే నిచ్చోటన ప్రాణం
[illegible] నని యేడ్చు చుండ. 3210

సీ. [illegible] నర్జునుం జేతెంచి, వాసుదేవునిఁ జూచువాఁడతోడ
[illegible] మాలించి నీయర్భ, కుని బ్రతికింతు నే నని వచించి
[illegible] ప్రయోగించి, యవి యెల్ల వ్యర్థంబు లగుటఁజేసి
[illegible] భంగి మొనగూడుటను దాను, మేను వాయుట సిద్ధ్యమించు చుండ

[illegible] ల్యోకంబులో నుండి యరుగుదెంచి, శౌరి దర్శన విూయ నాత్మ్మాసురుండు
కృష్ణ నాపుత్రు లార్వ్వురు మృతిని జెంది, రింక నేను మరణింతు నిటనె యనియె.

క. [illegible] కృష్ణుండు కనికర, మొనయఁగ భూసురవరేణ్యా యేత్వాసను భవ
[illegible] నయుల నెల్ల నొసంగెద, నని యభయము నిచ్చి యతని కతిక్రమముగన్. 3212

గీ. అర్జునినితోడఁ దార్క్ష్యవాహనము నెక్కి-, విష్ణులోకంబునకు నేఁగి విప్రసుతుల
మాధవానజ్ఞఁ జేఁ గొని మహికి వచ్చి, తత్మ్మసురున కిచ్చెఁ బ్రజల కాశ్చర్య మొదవ.

క. అంతట నాబ్రాహ్మణుఁడ, త్యంతామోదమున సుతుల నార్వురఁ గొని దై
త్యాంతకునకు బహుళాశీ, స్సంతతు లొనరించి చనియె స్వగృహంబునకున్. 3214

వ. కృష్ణుండు తనభార్యలయందుఁ బదివేలమందిపుత్రులం గాంచి తత్పుత్రపౌత్రపరంపరచే
మరల భూభారం బగు నని తలంచి యాదవుల నెల్ల ఋషిశాపవ్యాజంబున సంహా
రింప నంతర్భించె. 3215

సీ. అప్పుడు కృష్ణకుమారు లందఱు నర్మదా, తటమున విహరింపఁ దలఁచి యేఁగి
[illegible] నున్న కణ్వునిఁ, గాంచి తచ్ఛక్తిని గాంచ నెంచి

జాంబవతీతనుజన్ముఁ డైనట్టిసాం, బునకు స్త్రీవేషంబు [illegible] చేసి
లోహాయసముసలంబు నతిసుప్తముగఁ [illegible], తత్సంస్థానత్రుంబులోన

గీ. వాని [illegible] [illegible] స్వరూప [illegible], సాత్త్విక యీ గర్భిణి [illegible] పుట్టఁ
గిలఁ [illegible] తెలుపుమనుచుఁ, దెలిసికొని సర్వమును నవ్వ్యవస్థిత [illegible].

సీ. మూఢాత్ములార యీముసలంబె లోహదవా, న్వయవారాశికర మగు నని శపింప
వారలు [illegible] లై ద్వారకఁ [illegible], కృష్ణున [illegible]
నాముసలము [illegible] [illegible] గలిపిన [illegible], [illegible] కృష్ణు [illegible]
సముద్రసలము [illegible] [illegible] మాత్ర శేషము [illegible] [illegible] [illegible] లోన

గీ. దాని [illegible] [illegible] దద్దాని [illegible], వ్యాధుఁ డ సధించి [illegible] నందుఁ [illegible]
నట్టిముసలాగ్ర శేషంబు సాయకాగ్ర, ఫలకముగఁ జేసికొని [illegible] [illegible]. 3217

సీ. [illegible] [illegible] [illegible] గర్వ [illegible], [illegible] [illegible]
[illegible] [illegible] ప్రభూతము [illegible], [illegible] [illegible]
[illegible] [illegible] యుద్ధ మనోవృత్తి [illegible], [illegible] [illegible]
శౌరి [illegible] మానవపరిశ్రాంతుఁ డై [illegible], [illegible] సట్టూర్పు [illegible]

గీ. [illegible] [illegible] [illegible] ముల్ల [illegible]
[illegible] [illegible] నిజమూర్తి [illegible] [illegible]
[illegible] వ్యాధుఁ [illegible] వేట [illegible] వట్టి
దూరమునఁ గాంచి తత్పాదాంభోరుహంబు. 3218

గీ. దాని మృగముగ నెంచి తత్కాలమునందు, చాపమునఁ గూర్చి ముసలశేషంబుఁ గాంచి
[illegible] [illegible] నేసి యతనిఁ గాంచె, శ్రీకృష్ణుఁ గా [illegible] [illegible] [illegible].

[illegible]. [illegible] కృష్ణుని మానస, [illegible] [illegible] పురుషోత్తమ [illegible]
యొనరించినయపరాధం, బును [illegible] [illegible] ప్రమొక్కి [illegible] సిలిశాజా. 3220

గీ. అట్టిమూఢ శౌరి వ్యాధుని నాదరించి, కాల మొనగూడినట్టు నిట్టమైన యొందవెం
జింతిలకు మని పలుకుచుఁ జేత నిమిరి, వానిమేను వైకుంఠంబు వాని కొసఁగె. 3221

గీ. అనల శౌరి మనుష్యదేహంబు విడిచి, యాత్మవిష్ణుస్వరూపంబు నధిగమించి
యష్టమహిషీయుతంబుగా నధివసించి, గరుడిపై నిజవిష్ణులోకమున కరిగె. 3222

సీ. మును దండకారణ్యమున రామచంద్రునిఁ, గామించిన ఋషిప్రకాండు లెల్ల
గోపిక లై పుట్టి గోకులంబున శౌరి, గా నుద్భవిలినరాఘవుని కోడఁ
దమి దీరఁ గూడ కామముచేత మోక్షంబుఁ, జెంది కంసపులు ద్వేషించి హరిని
నెనసిరి ముక్తి నాతనిచేత హతు లయి, కలిగె ద్వేషమున దైత్యులకు ముక్తి

గీ. కామమును ద్వేషమును నరకమునకుఁ గూల్చు, నట్టి వయ్యును భగవదుపాశ్రితంబు
లగుటచే మోక్షసాధన మయ్యె నింక, భక్తియోగంబునను ముక్తిఁ బడయు టరుదె.

వ. అంత బలరామదేహంబుతోడ రేవతియును బ్రద్యుమ్నశరీరంబుతోడ రుక్మిపుత్రియును ననిరుద్ధకళేబరంబుతోడ నుషయును వసుదేవకాయంబుతోడ దేవకియును స్వస్వభర్తృదేహంబులతోడఁ దత్తద్భార్యాదవాంగనలును ద్వారకాపురసర్వజనంబులును నగ్నిప్రవేశంబు గావించి కృష్ణసాన్నిధ్యముం బడసిరి. 3224

గీ. అంతటను వారలకు నెల్ల నాచరించె, నౌర్ధ్వదైహికకర్మంబు నర్జునుండు
చారుసూక్ష్మ నిచ్చి దివ్యరథంబుమీఁద, నునిచికొని పారిజాతంబుఁ జనియె దివికి.

సీ. [illegible] హాసమై ద్వారకాపురం, బుండంగి నందులో నుండలేక
[illegible] శస్త్రములతోడఁ, బార్థుఁ డచ్చటనుండి బయలుదేఱె
[illegible] యంబుధిలో మున్గె, శౌరివియోగార్తి సైఁపలేమిఁ
[illegible] హరిప్రస్థంబునకుఁ బార్థుఁ, డరుగు చుండఁగ మార్గాంతరమునఁ

గీ. చోరు లేతెంచి కొంద ఱర్జునునిఁ గొట్టి, శౌరికాంతలఁ గొనిపోవ సవ్యసాచి
యేమియును జేయఁజాలక యేఁగె శౌరి, తోడనె మదీయబల మని దుఃఖపడుచు.

వ. సాయంసమయమునమార్తండుండువోలె వినష్టతేజుం డై యింద్రప్రస్థంబునకుం జేరె.

సీ. మును దేవగంధర్వవనిత లష్టావక్ర, పారికాంతిని జూచి పరిహసించి
యతఁడు శపింప వేశ్యలు గాఁగి భయపడి, వానిపాదంబులపైని వ్రాలి
యపరాధమును సైఁపు మని వేడి తత్ప్రసా, దమున మాధవునిభర్తగను బడసి
తచ్ఛాపవశమున దస్యులపా లైరి, కలుగదె కీడు పెద్దలను నవ్వ

గీ. శాపఫలమును వార లాచందమునను
ననుభవింపంగ వలసియుంటనె కిరీటి
శక్తియును జాలదయ్యెఁ దస్కరుల గెలువ
నగజ మునులప్రభావ మే మనఁగవచ్చు. 3228

సీ. వేదోక్తవిధులఁ గావించుచుఁ దద్బలం, బునను మహత్త్వమును వహించి
గర్వంబునను గన్ను గానక రాక్షసుల్, బాధించు చుండఁ బ్రపంచములను
బుండరీకాక్షుఁడు బుద్ధరూపంబున, నవనితలంబునం దవతరించి
రచియించి బౌద్ధశాస్త్రమును దానను వారి, కభిరుచి గల్గించి యధికముగను

గీ. ధర్మవిముఖులఁ జేయంగఁ దగ్గిపోయె
స్వల్పకాలంబునను దైత్యశక్తి యెల్ల
నదియె తఱి యని నారాయణాస్త్రమునను
బిలుకుమార్చితి నాదురాత్ములను నేను. 3229

ఆ. జలజలోచనుండు గలియుగాంతంబున, నవతరించి కల్కి యనెడిపేర
క్షితిసురాన్వయమునఁ జెండాడి మ్లేచ్ఛుల, నుర్వీభారంబు నుడుపఁగలఁడు. 3230

క. భగవదవతారచరితము, లగరాజతనూజ సంగ్రహంబుగ నీకున్
మిగులంగనీక చెప్పితి, విగళితమగు నఘము లెల్ల వినుటను వీనిన్. 3231

[illegible] నిచ్చి [illegible] సిరి [illegible]
[illegible] సర్వగము [illegible]
[illegible] వచింప [illegible]
[illegible] వైష్ణవను [illegible] ౹౹ 3232

వైష్ణవసపర్యాప్రకారకథనము —

సీ. [illegible] 3233

వ. [illegible] 3234

క. [illegible] 3235

సీ. [illegible] శ్రీరంగ [illegible] 3236

సీ. [illegible] 3237

గీ. ఉండుదు నేను స్వయంవ్యక్తి మూర్తి [illegible] నర్చ్యార్చ్యల సేయుచు [illegible]
[illegible] సేయువారికి దర్శనంబు, [illegible] 3238

క. [illegible]వున నర్చామూర్తిని, సేవింపఁగవలయును [illegible]
[illegible] సాన్నిధ్యము, గావలయు [illegible] ౹౹ 3239

క. వినవే భరతవర్షం, బున నర్చామూర్తులందుఁ బురుషోత్తముఁ [illegible]
డినపగిది నితరధామం, బున నుండఁడు తత్ప్రభావమును నేమందుఁ. 3240

వ. ఐంద్రద్యుమ్నంబును కౌర్మంబును సింహాద్రియును గరవీరకంబును కాశీప్రయాగ సాలగ్రామంబులును ద్వారవతియును నైమిషంబును బదరికాశ్రమంబును కృతశౌచంబును పౌండరీకంబును దండకారణ్యంబును మాధురంబును వేంకటాద్రియును శ్వేతాద్రియును గరుడాచలంబును గాంచియును ననంతశయనంబును శ్రీరంగంబును భైరవాచలంబును నారాయణాచలంబును సౌమ్యంబును వారాహంబును వామనాశ్రమంబును మున్నగుమహాస్థలంబులు స్వయంవ్యక్తస్థానంబులుగాఁ జెప్పంబడియె. సాలగ్రామశిలార్చనంబు గృహంబులందును విహితంబు. అర్చనంబును మంత్రపఠనంబును యాగంబును యోగంబును నామసంకీర్తనంబును వందనంబును సేవయును భగవచ్చిహ్నాంకనంబును దదీయారాధనంబును ననునవవిధకర్మంబులు వైష్ణవునకు విహితంబులు. తాపాదిపంచసంస్కారియును నవేజ్యాకర్మకారకుండును నర్థపంచకవిదుండును

బ్రాహ్మణుండును నగు వైష్ణవుండు మహాభాగవతుండుగాఁ జెప్పంబడియె. అతండు భగవంతుండువోలె సర్వలోకపూజ్యుం డగుట గురుశబ్దవాచ్యుం డయ్యె. నవకర్మనిష్ఠానియోగంబు క్షత్త్రియునకును భగవద్విగ్రహార్చనంబును సేవయుఁ దదీయారాధనంబును మంత్రరత్నజపంబును నామసంకీర్తనంబును వందనంబును నను షట్కర్మయోగంబు వైశ్యునకును నామసంకీర్తనంబును సేవయుఁ బూజయు వందనంబును తదీయారాధనంబును నను పంచకర్మయోగంబు శూద్రునకును విధియింపఁబడియె. మూఁడు యోగంబు లందఱకును సమానంబు. వర్ణాశ్రమానురూపంబుగా శ్రుతిస్మృత్యుక్తకర్మంబు లాచరించుచు వైష్ణవుండు విష్ణుయాగంబు గావింపం దగు. శ్రుతిస్మృతిపురాణోక్తాచారంబుల నుల్లంఘించిన వైష్ణవుండు పంచపాషండత్వముం జెంది రౌరవనరకంబునం గూలు. 3241

క. శమమును నస్తేయము శౌచమును నహింసయును నామిషత్యాగంబున్
దమమును సత్యముఁ దపమును, సమ సజ్జనులకును ధర్మసాధనము లగున్. 3242

వ. నిశాంతంబున నుత్థితుండై వైష్ణవుండు గురునమస్కారంబును హరిస్మరణంబును గావించి కాల్యకృత్యంబులు నిర్వర్తించికొని తులసీమూలమృత్తికను దత్పత్త్రయుతంబుగా గైకొని మంత్రరత్నంబుచేతను గాయత్త్రిచేతను నభిమంత్రించి మృత్తికామంత్రంబుచే మేను సలుదికొని గంగాజలంబున నఘమర్షణసూక్తంబులచే స్నానంబు గావించి పురుషసూక్తంబున మార్జనంబు చేసికొని మరల మునింగి మూలమంత్రంబు నష్టావింశతివారంబులు గాని యష్టోత్తరశతవారంబులు గాని జపించి మంత్రాభిమంత్రితసలిలప్రాశనం బొనర్చి యాచమించి దేవర్షిపితృతర్పణంబు గావించి ధౌతవస్త్రధరుండై విహితమృత్తికను మూలమంత్రంబుచే నభిమంత్రించి దాన నూర్ధ్వపుండ్రంబులం దాల్చి సంధ్యోపాసనంబు సేసి గృహమునకు వచ్చి విష్ణుమండపముం జొచ్చి ప్రసూనాలంకృతం బగుపీఠంబునందు స్థాపనంబునం గాని స్వయంవ్యక్తంబునం గాని లక్ష్మీనారాయణుని గురూపదిష్టశ్రౌతస్మార్తాగమవిధానంబునఁ గ్రియాలోపంబు లేకుండ యథాశక్తి నారాధింపం దగు. వైఖానసంబు శ్రౌతంబు. వాసిష్ఠంబు స్మార్తంబు. పాంచరాత్రం బాగమంబు. ఆరాధనానంతరంబు వైదికాగ్నియందుఁ బురుషసూక్తశ్రీసూక్తమంత్రంబులచే నాజ్యమిశ్రితనైవేద్యశేషహవిస్సు నష్టోత్తరశతవారంబులు గాని యష్టావింశతివారంబులు గాని హోమంబు గావించి విష్ణునామంబులచేఁ బిదప నొక్కొక్కయాహుతి నుంపవలయు. పిమ్మట భూనీలావిమలాదిశక్తులను ననంతవిహగేంద్రాదులను వాసుదేవాదులను కేశవాదిమూర్తులను సంకర్షణాదిమూర్తులను మత్స్యకూర్మాదులను జక్రాద్యాయుధంబులను గుముదాదులను జంద్రాదిదేవతలను నింద్రాదిలోకపాలురను ధర్మాదిదేవతలను నుద్దేశించి హోమంబును నర్చనంబునుం గావింపవలయు. ఇట్లు నిత్యార్చనంబు గావించువాఁడు భాగవతోత్తముండు. గృహార్చనమునందు గృహద్వారంబునఁ బంచయజ్ఞవిధానంబుచే బలి నొసంగి పిదప నాచ

ఖుంచి కృష్ణా [illegible] తనరంగ
గావించి మూలకము [illegible]
ముఖంబు గావించి [illegible]
బంబులు [illegible]
ప్రభృతులును [illegible]
లయిలం [illegible]
బులు గాని [illegible] గాని [illegible] గావించి [illegible]
గాను లగు వైష్ణవాగ్రణుల నిచ్చించి యాన్నపానాదులచేఁ [illegible]
[illegible] భుజియింపఁ గూడదు. [illegible]
మద్యమాంసస్త్రీసంగము [illegible] తివ
ర్జనంబు గావింపఁ జనదు. తామసదేవతలకును [illegible] నివేదించిన యన్నంబు
దినువాఁడు పూర్వజన్మార్జితంబుల భుజియించినవాఁ డగు. [illegible]
జన్మంబులనుండియు వాఁడు సంపాదించిన పుణ్యంబులును [illegible]
చండాలత్వముం జెందు. విష్ణుభుక్తావశేషాన్నంబున నితరదేవతలకు [illegible]
నను బలిద్వారంబునను బ్రాహ్మణద్వారంబునను సంతృప్తి గావింప జను. విష్ణుని
వేదితాన్నంబు పితృదేవతలకును సంతృప్తిదాయకంబు. [illegible] బలితా
న్నంబును హరికి నివేదింపనియన్నంబును [illegible]
నివేదితాన్నంబును మద్యంబును లశునంబును మూలకంబును [illegible]
బును [illegible] బిల్వంబును [illegible] [illegible]
నభక్ష్యంబు లగుటం జేసి వాని [illegible] వారును [illegible]
ఘోరనరకముం జెందువారు [illegible]
బును నిరయహేతువులుగాఁ జెప్పంబడియె. [illegible]
ద్రవ్యాపహరణంబులు నిరయదాయకంబులు.

— వైష్ణవభక్తదాసైకాంతిపరమైకాంతిస్వరూపనిరూపణము —

వేదవేదాంగపారగుండును బ్రహ్మక్రియారతుండును శంఖచక్రాంకితుండును సత్యశౌచ
క్షాంతియుక్తుండును రాగద్వేషవర్జితుండును నగ్నిహోత్రియును నతిథిపూజకుండును
[illegible] దయాధర్మశీలుండును దులసీమాలాధరుండును విహితతిలక
ధారియును విష్ణువిగ్రహారాధకుండును శివనిందావిముఖుండును నగు బ్రాహ్మణుండు
వైష్ణవుండు. బాల్యంబు మొదలుకొనియును విష్ణుభక్తి గలవాఁడు భక్తుండు. విప్ర
సేవారతుండును విష్ణుపూజకుండును వేదస్మృతిపురాణశ్రోతయును నగు శూద్రుండు
దాసుండు. నారదాదులు వైష్ణవులుగను బ్రహ్లాదధ్రువాంబరీషాదులు భక్తులుగను
విదురాదులు దాసులుగను జెప్పంబడిరి. శాస్త్రదూషణభాషణంబులం బరిత్యజించి

భగవత్కైంకర్యలోలుండై యుండువాఁ డేకాంతి. సమస్తలోకంబును హేయబుద్ధిచేఁ బరిత్యజించి కేవలనారాయణధ్యానవశుండై యుండువాఁడు పరమైకాంతి. పాపముక్తుం డయ్యును వైష్ణవుండు తత్కాలంబును నేకాంతి తద్ధర్మంబును బరమైకాంతి తత్సేవంబును విడువవలయు. కృత్యాకృత్యవివేకంబును పరలోకచింతనంబును తత్ప్రాప్తిసాధనంబును విష్ణుస్వరూపజ్ఞానంబును వైష్ణవునకు నత్యావశ్యకంబులు. చక్రాంకనోర్ధ్వపుండ్రధారణంబును విష్ణుమంత్రజపంబును విష్ణ్వర్చనంబును విష్ణుస్మరణంబును విష్ణుకీర్తనంబును విష్ణుసేవయు విష్ణువందనంబును వైష్ణవారాధనంబును విష్ణుప్రసాదతీర్థసేవయు ననునవవిధభక్తి వైష్ణవునకు ముఖ్యంబు. వైష్ణవుండు నారాయణునిఁ బ్రపత్తిచే శరణుపొందం దగు. ప్రపత్తి సాత్త్వికరాజసతామసరూపంబునఁ ద్రివిధంబు. తత్సిద్ధియుఁ ద్రివిధంబు. వైష్ణవునకు నిత్యనైమిత్తికకామ్యరూపంబునఁ గృత్యంబు త్రివిధంబు. గోవిందుని భక్తిచేఁ ద్రికాలంబులయందును బ్రతిదినంబును నర్చించుట నిత్యంబు. విశేషమాసదినంబులందుఁ జేయువిశేషార్చనంబు నైమిత్తికంబు. కోర్కెచేఁ గావించువిష్ణుకైంకర్యంబు కామ్యంబు. ధనుర్మాసంబునఁ బ్రతిదినంబును నుషఃకాలంబున నుత్పలకరవీరకుసుమంబులచే హరి నర్చించి మాసాంతంబున బ్రాహ్మణసంతర్పణంబు చేయువాఁ డశ్వమేధసహస్రపుణ్యముం బడయు. మాఘమాసంబున భానూదయకాలంబున స్నానంబు గావించి ప్రతిదినంబును నుత్పలాది పుష్పంబులచే మాధవుని నర్చించుచు మాసాంతంబున బ్రాహ్మణసంతర్పణంబు గావించువాఁడు విష్ణులోకముం జెందు. మధుమాసంబున వకుళచంపకంబులచే మాధవుని నిత్యంబును బూజించి గుడాన్నంబు నివేదించుచు మాసాంతంబున విప్రసంతర్పణంబు గావించువాఁడు సహస్రవార్షికపూజాఫలంబుం జెందు. మాధవమాసంబున శతపత్రంబులచే హరిని బూజించి దధ్యన్నంబును ఫలంబులను గుడోదకంబును బ్రతిదినంబును నివేదించుచు మాసాంతంబున భాగవతసంతర్పణంబు గావించువానిసదనంబున నారాయణుండు లక్ష్మీసమేతంబుగాఁ బ్రీతుండై నివసించు. జ్యేష్ఠమాసంబున శుక్లకమలపాటలకుముదంబులచే హృషీకేశుని నర్చించి ప్రతిదినంబును జూతఫలయుతాన్నంబు నివేదించి మాసాంతంబున బ్రాహ్మణసంతర్పణంబు గావించువాఁడు కోటిగోదానంబులు గావించినఫలముం జెందు. ఆషాఢమాసంబున ననుదినంబును శౌరిని శ్రీపుష్పంబులచే నర్చించి పాయసాన్నంబు నివేదించుచు మాసాంతంబున భూసురసంతర్పణంబు చేయువాఁడు షష్టివర్షసహస్రపూజాఫలముం జెందు. శ్రావణమాసంబునఁ గేశవునిఁ బున్నాగకేతకీదళంబులచేఁ బూజించి నిత్యంబును ఘృతశర్కరామిశ్రితాపూపనివేదనంబు గావించుచు మాసాంతంబున బ్రాహ్మణసంతర్పణం బొనర్చువాఁడు జన్మరాహిత్యముం బడయు. భాద్రపదమాసంబునఁ గుందకరవీరంబులచేఁ బుండరీకాక్షునిం బూజించి నిత్యంబును గుడమిశ్రితక్షీరాన్నంబు నివేదించుచు మాసాంతం

గను ద్వాదశసంవత్సరంబు గావించువాఁడు ప్రతిదినంబును గోసహస్రదానంబులు చేసిన ఫలముం బొందును. ఆశ్వయుజమాసంబునఁ బురుషోత్తముని సంతోషింపఁజేయం దలంచి నిత్యంబును సపుష్పమిశ్రితక్షీరనివేదనంబు గావించుచు మాసాంతంబున విప్రసంతర్పణంబు గావించువాఁడు నిజజనసమేతుండై కల్పకోటిసహస్రంబులు వైకుంఠంబునందు నివసించు. కార్తికమాసంబున నఖండదీపంబు నుంచి జాజీపుష్పమాలికలు సువర్ణంబులచే సచ్చిత్తుని బూజించి శర్కరాజ్యశర్కరాసహితమస్తాఘ్నపాయసాపూపనివేదనంబు నిత్యంబును గావించుచు మాసాంతంబున బ్రాహ్మణసంతర్పణంబు చేయువాఁడు విష్ణుసాయుజ్యముం బొందు. మార్గశీర్షమాసంబునందు వైష్ణవగణసహితుండై ప్రాతః వ్యతీపాతచంద్రసూర్యగ్రహణంబులందు సహస్రవిష్ణునామార్చనంబు గావించు వాఁడు సూర్యసంక్రాంతిదివసంబులను జన్మనక్షత్రదినంబులను వైష్ణవుల గావించి వైష్ణవసంతర్పణంబుఁ జేసె నేని వెలకొలఁది పితరుల నుద్ధరించి విష్ణుసాయుజ్యంబు నొందఁగలఁడు. మంత్రరత్నంబుచే సప్తరాత్రంబు లష్టోత్తరసహస్రహవిర్హోమంబులు గావించి యంతంబున వైష్ణవానుజ్ఞానంబుచే నవభృథంబు చేసి మహాభాగవతార్చనసంతర్పణంబులు గావించె నేని వైష్ణవలోకంబున శాశ్వతంబుగా నివసించు. ఈవిధంబుగ సకల యజ్ఞంబును వైష్ణవుండు విష్ణుకైంకర్యంబు యథాశక్తిని గావింపవలయు. విష్ణ్వారాధనంబు కంటె విష్ణుభక్తారాధనంబు పరతరంబుగాఁ జెప్పంబడియె. హరిని బూజించి వైష్ణవార్చనంబు గావింపఁ డేని వాఁడు భాగవతుండు గాక దాంభికశబ్దవాచ్యుండగు. 3243

ఆ. కావున వైష్ణవపూజను, గావింపఁగ వలయు విష్ణుకైంకర్యంబున్
గావించువాఁడె సతతము, గోవిందున కిదియె తృప్తిగోలుపు నుదతీ. 3244

వ. సర్వజగదీశ్వరుం డగునారాయణునికంటె నన్యదేవతల నుత్కృష్టంబుగాఁ జెప్పువారును కపాలభస్మాస్థిధారులును నవైదికలింగధారులును వానప్రస్థాశ్రమస్థులు గాక జటావల్కలంబుల ధరియించువారును నవైదికకర్మకారులును శ్రుతిస్మృతిపురాణోక్తాచారవర్జితులును భగవత్ప్రతికూలురును వేదోక్తకర్మంబులు స్వచ్ఛందంబుగా నాచరించువారును సమస్తయజ్ఞభోక్తయును బ్రహ్మణ్యదైవతంబును నగువిష్ణుని విడిచి యన్యదేవతల నుద్దేశించి హోమంబులును దానంబులును జేయువారును నారాయణుని బ్రహ్మాద్యన్యదేవతాసమానునిఁగా దర్శించువారును జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలయందును మనోవాక్కాయకర్మంబులచేతను నారాయణుని నెఱుంగనివారును పాషండులుగాఁ జెప్పంబడిరి. పాషండవికర్మస్థపతితశ్వపచదర్శనసంభాషణస్పర్శంబులు వైష్ణవునకు నింద్యంబులు. విష్ణుభక్తి లేనివిప్రుండు పాషండుండు. శిఖోపవీతత్యాగి వికర్మస్థుండు. మహాపాతకోపపాతకయుక్తుండు పతితుండు. అంత్యజుండు శ్వపచుండు.

గీ. అని వచించుటయును నిట్టు లనియె గౌరి, స్వామి తమయిూపు మొక్క ప్రశ్నంబు నడుగఁ
దలఁచితిని స్త్రీస్వభావంబువలన నిన్ను, నీవు పాషండుఁడవొ కావొ నిజము చెప్పుమ.

—: ఈశ్వరపాషండవేషహేతుకథనము :—

సీ. అనవుడు శంభుఁ డిట్లనియెఁ గాత్యాయని, నీసంశయము దీర్తు నిజముఁ దెలిసి
ఘోరహాస్యంబు నీ వెవ్వరికినిఁ దెల్పఁ, దగదు సుమీ యెట్టితరుణమునను
నముచిప్రముఖులై నదనుజపుంగవులు స్వా, యంభువాంతరమునయందు మున్ను
శ్రుత్యుక్తవిధులను నిత్యంబుఁ జేయుచు, ధర్మమార్గంబును దప్పకుండ
గీ. సంచరించుచు నుండ నసాధ్యమైన, బలమును బరాక్రమంబును గలిగి వాని
వలన గర్వితులై దేవతల జయించి, యాక్రమించిరి స్వర్గరాజ్యంబు నంత. 3247

సీ. ఇంద్రాదిదేవత లెల్ల భయంబుచే, దైత్యారికడ కేఁగి దనుజబాధ
నెఱిఁగింపఁగను హృషీకేశుఁ డాలోచించి, తత్క్షణంబునయందు తలఁచె నన్నుఁ
దలఁచినంతనె నేను దైత్యారికడ కేఁగ, హరి నన్నుఁ దిలకించి యాదరించి
చంద్రశేఖర నిశాచరులు ధర్మబలంబు, వలన నేఁచుచు నున్నవారు సురల
గీ. వారలను ధర్మబల మున్నవఱకు నేను
సంహరింపఁగఁ జాల నేసరణి నైనఁ
గానఁ దద్ధర్మమునకు సంక్షయము గలుగు
నట్టిపని చేయవలయును మొట్టమొదట. 3248

వ. కావున నీవు దేవతాహితార్థంబు పాషండవేషముం దాల్చి వేదబాహ్యమతంబు నవలంబించి కంకాళశైవపాషండమహాశైవాదిభేదంబులతోడఁ బాశుపతశాస్త్రంబు స్వయముగా నిర్మించి తామసబుద్ధు లగుకణాదగౌతమశక్త్యుపమన్యుజైమినికపిల దుర్వాసోమృకండుబృహస్పతిభార్గవులయందును దదితరతామసమహర్షులయందును భవచ్ఛక్తి నావేశింపంజేసి తామసపురాణంబులును దామసశాస్త్రంబులును దామసస్మృతులును రచియింపంజేసి తద్ధర్మంబులు దానవుల కెల్ల బోధింపుము. తన్మోహంబున వార లెల్లరును దామసులై నిన్నుఁ బరదైవముగా భావించి వేదధర్మచ్యుతు లగుదు రని వచియించె. 3249

సీ. ఆభాషణములు నే నాలించి తాదృశ, పాపకృత్యమునకుఁ బాలుపడఁగ
నంగీకరింపమి నంతరంగము దాఁట, ననుచితం బగుటను నచ్యుతాజ్ఞ
నెటు సేయుటకుఁ గూడ నేమియుఁ దోఁపక, చింతించు చుండంగ శ్రీధరుండు
గ్రహియించి సర్వంబు కైలాసనాథ నీ, వీకార్యమున సంశయింప వలదు
గీ. దేవతాకార్య మగుటను దీన నీకు, స్వార్థ మేమియు లేకుంట నస్మదాజ్ఞ
దాఁటఁ దగమిని నెట్టిపాతకము గూడ, సంఘటిల్లదు నీ కిందు సత్యముగను. 3250

గీ. కలుష మేదైన దీనిలోఁ గలుగు ననెడి, సంశయం బున్నయెడ నీకు సర్వపాప
మథనధృతకంకణం బైనమత్సహస్ర, నామములను జపింపుము క్షేమ మొదవు.

వ. సహస్రనామజపంబు క్లేశసాధ్యంబుగాఁ దోఁచె నేని "శ్రీరామాయ నమః" యను మాతృకషడక్షరమహామంత్రంబు జపింపుము. సర్వదుఃఖంబులును నశేషపాతకంబు

[illegible] ... వైష్ణవునికిని [illegible] నేనును [illegible] రచించిన తామసశాస్త్రములను [illegible] వారు దానవులు [illegible] నరకగతిం జెందువారు. 3252

క. అని చెప్పుటయును బార్వతి, విని సర్వము బ్రాణనాథ వినిపింపుము నీ
వును గౌతమమునులును, బొనరించినయట్టి శాస్త్రములనామములన్. 3253

— తామసశాస్త్రస్మృతిపురాణనిరూపణము —

వ. అని యడిగినయట్టి పార్వతి కిట్లనియె. మొదట నేను పాశుపతాది శైవశాస్త్రంబుల రచియించితి. పిదప గణాదుండు వైశేషికశాస్త్రంబును గౌతముండు న్యాయశాస్త్రంబును గపిలుండు సాంఖ్యశాస్త్రంబును బృహస్పతి చార్వాకశాస్త్రంబును జైమిని నిరీశ్వరవాదంబును రచియించిరి. మఱియును నష్టాదశమహాపురాణములలో మాత్స్యము కౌర్మము లైంగము శైవము స్కాందము నాగ్నేయము ననునాఱుపురాణంబులు తామసంబులు. బ్రహ్మాండము బ్రహ్మవైవర్తము మార్కండేయము భవిష్యము వామనము బ్రాహ్మము ననునాఱుపురాణంబులు రాజసంబులు. వైష్ణవము నారదీయము భాగవతము గారుడము పాద్మము వారాహము ననునాఱుపురాణంబులు సాత్త్వికంబులు. ఇట్టి గౌతమము బార్హస్పత్యము సాంవర్తము యమము శార్ఙ్గము ఔశనసము ననునాఱుస్మృతులు తామసంబులు. యాజ్ఞవల్క్యము నాత్రేయము తైత్తిరము దాక్షము కాత్యాయనము వైష్ణవము ననునాఱుస్మృతులు రాజసంబులు. వాసిష్ఠము హారీతము వ్యాసము పారాశరము భారద్వాజము కాశ్యపము ననునాఱుస్మృతులు సాత్త్వికంబులు. 3254

ఆ. సాత్త్వికములు మోక్షసంధాయకంబులు, స్వర్గదములు రాజసములు తామ
సములు నరకదాయకములు గావున క్షేమ, కామి విడువవలయుఁ దామసముల.

క. అని నుడువుటయును బార్వతి, విని సర్వము నాథ నాకు విష్ణుసపర్యన్
గొనరింప నాంఘ వోడమెడి, ననుమతి యి మ్మనుచు వేఁడ హరుఁ డిట్లనియెన్.
సీ. గౌరి నీకోర్కికిఁ గడు సంతసించితిఁ, బురుషోత్తమునిపూజ పుణ్యదంబు
కృష్ణుని నగునిన్ను వనితఁగాఁ గొనుట నా, చేసినతప మెల్ల సిద్ధి నొందెఁ
దనదు గురూపదేశంబు లేకుండఁగ, నంబుజాక్షునిపూజ యాచరింపఁ
దగ్గదుహ [illegible]ముఁ గైన వామదేవునికడ, కరిగి తదుపదేశ మంది రమ్ము
గీ. నావుడు భవాని మిగుల సంతసము నొంది, వామదేవునికడ కేఁగి వాసుదేవ
మంత్రనామార్చనాదు లవశ్యమని చెప్ప, నంతయు గ్రహించి రజతాద్రి కరుగుదెంచి.
క. ఆగౌరి యఖిలు విష్ణుపూజను, మొదటను గావించి మంత్రమున నామముల్
విడువక జపించుచు నిత్యము, వదలక వైకుంఠభక్తివశ యై యుండెన్. 3258
సీ. అని వచింప దిలీపుఁ డాశ్చర్యమును జెంది, గురువర నేను నీకరుణవలన
వినఁదగినవిశేషవిషయంబులను నెల్ల, నాలించి ధన్యుఁడ నైతి నింక
నొకసంశయముమాత్ర మున్నది మదిలోన, నది తీర్ప దక్షుఁడ వగుదు వీవ
బ్రహ్మవిష్ణుమహేశ్వరత్రిమూర్తులలోనఁ, దథ్యంబుగను బరదైవ మెవరొ
గీ. చెప్పు మనుచు వసిష్ఠుఁడు క్షితివరేణ్య, యడుగఁ దగినరహస్యంబు నడిగి నాకు
సంతసముఁ గొల్పితివి బుద్ధిశాలి వగుదు, వినిచెదను సర్వమును విను విశదముగను.

—: పరదైవనిర్ణయకథనము :—

సీ. మున్ను మందరశైలమునకు స్వాయంభువ, మను వేఁగి బహుతపోధనులతోడ
సంకల్ప మొనరించె జలువ సచ్చట దీర్ఘ, సత్త్రయాగంబు నాసమయమందుఁ
జనుదెంచి రఖిలదేశంబులనుండి వి, ద్వాంసులు యోగులు తాపసులును
నప్పు డాసభలోన నయ్యె వివాదంబు, పరదైవ మెవ రనుప్రశ్న నుండుఁ
గీ. గొందఱు వచించి రజుఁ డని కొందఱాడి
రిందుధరుఁ డని హరి యని కొంద ఱనిరి
యంతయును విని శుద్ధసత్త్వాత్ముఁ డెవఁడొ
యతఁడె పరదైవ మని మను వానతిచ్చె. 3260
గీ. అపుడు ఋషు లెల్ల మను వాడినట్టిమాట, సత్య మని సమ్మతించి తత్సత్త్వగుణము
భృగుమహర్షి యొకండె పరీక్షసేయ, దక్షుఁ డని యెంచి యతనిఁ బ్రార్థనమొనర్ప.
సీ. భృగుమౌని యంగీకరించి తత్ప్రార్థన, కైలాసమునకు శీఘ్రముగ నేఁగి
హరమందిరద్వారమం దుండునందినిఁ, గాంచి గణేశ శంకరునిఁ జూడ
నరుగుదెంచితి భృగు వనుబ్రాహ్మణుఁడ నేను, శివునకు నారాకఁ జెప్పు మనిన
నది విని నంది యనాదరంబున వానిఁ, గానిచి విప్రుఁడ వైన నేమి

గీ. వే[illegible] గా వది [illegible] మూ[illegible]పాణి, కే[illegible] [illegible]
భృగువు [illegible] నహించి యనేక[illegible], [illegible] [illegible] [illegible].

సీ. సర్వజ్ఞుఁ డెయ్యది సర్వుఁ డజ్ఞుఁ [illegible], [illegible]
[illegible] మోహమునఁ గనుఁగొన [illegible] లో, [illegible]
యోనిలింగాకార మొప్పఁ దగ శంభునిఁ, దిట్టి [illegible] [illegible]
శైవుల కెల్లఁ బాషండత్వ మొదవఁగ, [illegible]

గీ. బ్రహ్మలోకంబునకుఁ బోయి బ్రహ్మ [illegible] [illegible]
[illegible] కొంచి [illegible] కేండు, [illegible]. 3263

సీ. విష్ణులోకంబునకు వెంటనే చని శార్ఙ్గి, [illegible]
నారి [illegible] నెవ్వరును [illegible], [illegible]
పద్మ [illegible] [illegible], [illegible]
[illegible] [illegible], [illegible]

గీ. నప్పు [illegible] భ్రమముగ లేచి యచ్యుతుండు, [illegible] ఘనసమ్మదములను
స్వామి [illegible], [illegible] నుచ్చరించెను. 3264

గీ. [illegible] పదవాస్తిహేతువు [illegible]
[illegible] ప్రపాపసద్మ
[illegible] వేని [illegible] వాసి
[illegible] [illegible] తెల్ల. 3265

క. అని పలికి స్వర్ణకలశం, బునను మహాలక్ష్మి జలము [illegible]
గను గడిగి తిప్పదంబులు, తనశిరమునఁ జల్లుకొనియె దజ్జలం[illegible]. 3266

గీ. అది గనుంగొని భృగువు హర్షాశ్రుపూర్ణ, లోచనుం డయి సరసిజలోచనునకు
వందన మొనర్చి శుద్ధసత్త్వప్రధాన, మయినతద్గుణమునకు విస్మయము నొంది. 3267

గీ. ఔర రూపంబు విజ్ఞాన మౌర శాంతి, యౌర క్షమ యౌర కారుణ్య మౌర శుద్ధ
సత్త్వగుణ మౌర కలదె యీశక్తి ముజ్జ, గంబులం దెందు నేని యొక్కనికి నైన.

సీ. అని మెచ్చుకొని పంకజాక్షునిగుణముల, నంతరంగమున నత్యద్భుతముగఁ
దిలకించి శార్ఙ్గి ని దేవాదిదేవ నీ, వంటిదేవుఁడు లేఁడు వాస్తవముగ
బ్రహ్మణ్యుఁడవు నీవు పరమాత్ముఁడవు నీవు, సర్వలోకావనదక్షుఁడ వీవు
సర్వజ్ఞుఁడవు నీవు సర్వశక్తివి నీవు, సర్వబృందారకస్వామి వీవు

గీ. సత్త్వమూర్తివి నీవు నీసత్త్వ మెఱుంగఁ
దలఁచి యపచారమును నేను జలిపినాఁడఁ
దప్పు సైఁపు మ టంచుఁ దత్పదములందు
భక్తిభరితాంతరంగుఁడై పడియె మౌని. 3269

గీ. నిస్పృహాదరమేదురస్వాంతుఁ డగుచు, భృగుమహర్షిని లేవంగ నెత్తి శౌరి
ఋషివతంసమ నీయం దొకింత యేని, నేర మనునది లే దని యూరడించె. 3270

వ. అంతట భృగుమహాముని వాసుదేవానుమతిం గైకొని మందరపర్వతంబున కరుదెంచి మహర్షిజనసభామధ్యంబునం జేరి తపోధనపూజితుం డై యిట్లనియె. 3271

గీ. శంకరుఁడు తామసుఁడు రాజసుఁడు బ్రహ్మ, సాత్త్వికుఁడు వాసుదేవుఁడు సత్యముగను
జని త్రిమూర్తులకడను నే ననుభవించి, తెలిసికొనినట్టి విషయంబుఁ దెలిపినాఁడ. 3272

వ. తామసుం డైన రుద్రుండు మచ్ఛాపంబున యోనిలింగాకారముం బొందె. తద్భక్తు లగుశైవు లెల్లరును బాషండు లై భస్మలింగాస్థిధారణంబుం జేయుచు వేదబాహ్యమతంబుల నవలంబించిరి. రాజసుం డైన బ్రహ్మ మచ్ఛాపంబుచేతన జగంబులందుఁ బూజానర్హుం డయ్యె. సాత్త్వికమూర్తి యగునారాయణుం డొక్కఁడ మత్పూజ్యత్వముం బడసె నని చెప్పుటయు మనువును దపోధనులును సంశయరాహిత్యముం బొంది సాత్త్వికమూర్తి యగువాసుదేవుని నొక్కనినె పరదైవంబుగా నిశ్చయించి విష్ణునైవేద్యతీర్థనిర్మాల్యాదు లన్నియును గ్రాహ్యంబు లనియును మహేశ్వరున కర్పితము లైనవస్తువు లగ్రాహ్యంబు లనియును సిద్ధాంతీకరించి మాధవారాధనంబు గావింపం దొడంగిరి. 3273

క. కావున జనవల్లభ నీ, భావంబునఁ గోర్కి పరమపద మొందంగా
నావిర్భవించు నెడఁ బర, దైవం బగుహరిని గొలిచి ధన్యుఁడ వగుమా. 3274

క. అని నుడువుటయు దిలీపుఁడు, మనమున సంతసము నొంది మాధవుసేవన్
బొనరించుచుఁ గాంచి యిహం, బున సౌఖ్యము లెల్లఁ దుదకు మోక్షము నొందెన్.

క. ఇది పద్మోత్తరఖండము, విదితం బొనరించినాఁడ విశదము గాఁగన్
దుదిది యగుటఁ బాద్మమునకు, గుదిగ్రుచ్చంబడియె నిందు గోప్యము లెల్లన్. 3276

:— పద్మపురాణపఠనశ్రవణాదిఫలకథనము :—

సీ. సాత్త్వికంబును వేదసమ్మితంబును నైన, యీపురాణము నిల నెవ్వ రేని
వినినఁ బఠించిన వివరించినఁ బాత్రు లై, హరికృపాపూర్ణకటాక్షములకు
ననుభవించి యిహంబునందు సౌఖ్యము లెల్ల, నపవర్గ మొందుదు రంతమందు
శ్రవణర్క్షపూర్ణిమాగ్రహణకాలములందు, ద్వాదశియం దమావాస్యయందుఁ

గీ. గాని దినదినంబునఁ గాని దీని నర్థ, పద్యమో పాదపద్యమో భక్తిఁ జదువ
నశ్వమేధసహస్రంబు నాచరించి, నట్టిఫల మొందుదురు సంశయంబు లేదు. 3277

క. కనకకలశసముపేతము, గను బద్మపురాణపుస్తకమును సమర్పిం
చినఁ బౌరాణికుఁ డగువి, ప్రున కెపుడును దాత విష్ణుపురమున నుండున్. 3278

వ. అని వచియించుటయు శౌనకాదిమహామునులు పరమానందముం బొంది సూతున కుచితసత్కారంబు గావించి యథేచ్ఛంబుగం జనిరి. 3279

క. శ్రీనాథహృదయ హృనియ, శ్రీనాథ ముఖార్యభిస్తు విస్మయరూపా
యసంపకానసనాథీ. శానా శ్రీవిశ్వనాథ సద్గురునాథా. 3280

క. స్మరహర కాశీవిశ్వే, శ్వర సంసారవ్యథానివారణనిపుణా
హరివిధిమహేంద్రముఖని, ర్జరకోటికిరీటరత్నరంజితచరణా. 3281


—: వాణీవృత్తము :—

శమధనహృన్నివాస సుఘసన్నుతప్రభావా
కమలజముఖ్యనిర్జరనికాయనుమర్లభావా
సుమశరగర్వనిర్మథనరూప శ్రీతాప
త్రిమిరవిభేదచండకర దేవ విశ్వనాథా. 3282

గద్యము.

శ్రీమచ్చిదంబరకవీంద్రప్రణీతం బైన
శ్రీమదాంధ్రపద్మపురాణంబున
నుత్తరఖండంబు సర్వంబును
సంపూర్ణము.

శ్రీకాశీవిశ్వేశ్వరార్పణమస్తు.



శతావధాని శ్రీ పిసుపాటి చిదంబరశాస్త్రికృతగ్రంథములు

1. శ్రీమదాంధ్రపద్మపురాణము (ప్రథమసంపుటము) క్యాలికొ బైండు 8-0-0
   ,, ,, (ద్వితీయసంపుటము) ,, 4-0-0
   ,, ,, (తృతీయసంపుటము) ,, 5-0-0
   ,, ,, (చతుర్థసంపుటము) ,, 5-0-0
2. హైమవతీవిలాసము (ప్రబంధము) 0-8-0
3. కపోతకిరాతము (ప్రబంధము) 0-6-0
4. శ్రీరామాంజనేయము (నాటకము) 1-0-0
5. శ్రీకృష్ణసందేశము (నాటకము) 0-12-0
6. భారతీయప్రబోధము (నేటిపరిస్థితుల విమర్శించుకావ్యము) 0-6-0
7. పీఠికాపురశతావధానము 0-4-0
8. నబాబుపేటశతావధానము 0-4-0
9. బెజవాడ శతావధానము 0-4-0
10. రాజసభావిహారము (అచ్చు కానున్నది)
11. పంచాయతనపంచశతి (సంస్కృతము) 1-0-0
12. అవధానాదర్శము (సంస్కృతము) 0-2-0
    పి. సుబ్రహ్మణ్యశాస్త్రికృతభావబోధినీవ్యాఖ్యానమలంకృతము
13. రాజధర్మకావ్యము (సంస్కృతము - అచ్చుకానున్నది)
    విద్వాన్ పి. విశ్వేశ్వరశాస్త్రికృతజయవ్యాఖ్యానమలంకృతము

పిసుపాటి సుబ్రహ్మణ్యశాస్త్రికృతులు

14. శంకరవిజయము (గద్యము) 1-8-0
15. త్యాగరాజనాటకము (అముద్రితము)
16. మాయావిలాసము (ప్రబంధము - అముద్రితము)

విద్వాన్ పిసుపాటి విశ్వేశ్వరశాస్త్రికృతులు

17. శ్రీరత్నపాంచాలిక (శ్రీసర్వజ్ఞసింగభూపాలునిసంస్కృతకృతి కాంధ్రీకృతి) 1-8-0
18. దూతవాక్యము (అచ్చుకానున్నది - భాసకృతి కాంధ్రీకృతి)
19. ప్రద్యుమ్నాభ్యుదయము ,, (శ్రీరవివర్మభూపాలునిసంస్కృతకృతి కాంధ్రీకృతి)

వ్యాకరణవిద్యాప్రవీణ, ఉభయభాషాప్రవీణ, సాహిత్యాలంకార

పోతుకుచ్చి సుబ్రహ్మణ్యశాస్త్రికృతులు

20. పాణినీయము—కావ్యవాఙ్మయము 1-8-0
21. ఆంధ్రవాఙ్మయవిమర్శము 0-6-0

ప్రాప్తిస్థానము
శ్రీ చిదంబరగ్రంథమాల
రామారావుపేట
కాకినాడ

ప్రాప్తిస్థానము
విద్వాన్ పి. విశ్వేశ్వరశాస్త్రి
ఆంధ్రాధ్యాపకుఁడు వి. ఆర్. కాలేజి
నెల్లూరు